స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి

నారా చంద్రబాబు నాయుడు

అసెంబ్లీ ప్రసంగాలు

(1995 - 2003)

టి.డి. జనార్థన్

విక్రమ్ పూల

ప్రచురణ

Jayaprada Foundation

Hyderabad

NARA CHANDRABABU NAIDU
ASSEMBLY PRASANGALU (1994 - 2003)

©Jayaprada Foundation, Hyderabad

ISBN: 978-81-963394-8-7 2024

Edited by: TD Janardhan, Vikram Poola

Co-ordination: Venkat Koduri

First Edition: April, 2025

Copies: 1000

Price: Rs. 400 / $ 25

Published by:



3A, Akshara Grand, Spaces & More Business Park,
Gachibowli, Hyderabad, Telangana - 500 032.
Phone: +91-96180 90983, 9885587666,
e-mail: support@jayapradafoundation.org
ntrc1923@gmail.com

Cover Design: Srinivas K.

Layout Design: Prasad Pala

DTP: Ismaiel Baig, Naresh Butta

Printed at: Kala Jyothi Process Pvt. Ltd.
#1-1-60/5, Iftekar Mansion Lane,
RTC Cross Road, Musheerabad,
Hyderabad - 500 020 (T.G.) Ph: 040-2764 5536

Copies Availabile at: Amazon & Navodaya Book Houe

Disclaimer: All rights reserved for Jayapradha Foundation, Hyderabad. This book or parts thereof may not be reproduced in any form, stored in any retrieval system or transmitted in any form by any means electronic, Print, Web Channels, recording or otherwise without prior written permission of the Writer.

దివ్యస్మృతి



శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి తల్లిదండ్రులు


కీ॥శే॥ నారా ఖర్జూరనాయుడు - శ్రీమతి అమ్మణ్ణమ్మ

పుణ్యదంపతులు



కీ॥శే॥ నందమూరి తారక రామారావు
శ్రీమతి బసవతారకం దంపతులు

ఆయన నిర్ణయాలు రాష్ట్ర దశ, దిశను మార్చాయి



పి. అశోక్ గజపతి రాజు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడిన ప్రసంగాలను సంగ్రహంగా రూపొందించిన పుస్తకానికి నేను 'ముందుమాట'ను అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ పుస్తకం ఆయనకు అన్ని ప్రభుత్వ రంగాల పట్ల గల అసమాన అవగాహనకు, వాటిపై వ్యూహాత్మక ప్రసంగాలకు మరియు తెలుగు ప్రజల ఉన్నత భవిష్యత్తు పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా కనిపిస్తుంది, నిలుస్తోంది.

ఆయన చేసిన ప్రసంగాలు తన దార్శనికత మరియు విధానాలను స్పష్టతతో మరియు దృఢ నిశ్చయంతో వ్యక్తీకరించడంలో అసాధారణ సామర్థ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన ప్రసంగాలు స్ఫూర్తినివ్వడమే కాకుండా పారదర్శక పాలన, ఆర్థిక వృద్ధి మరియు సాంకేతిక పురోగతికి మార్గదర్శకంగా నిలిచాయి. ముఖ్యమంత్రిగా శాసనసభలో ఆయన ప్రసంగాలు, చేపట్టిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర దశ, దిశను మార్చడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయమై, పాలన మరియు అభివృద్ధిపై ఆయనకున్న లోతైన అవగాహనను ప్రతిబింబించాయి.

అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల గొంతుకగా ఉంటూ క్లిష్టమైన సమస్యలను తనదైన శైలిలో లేవనెత్తుతూ, ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రశ్నిస్తూ నిర్మాణాత్మక పరిష్కారాలను సూచించేవారు. ఈ సమయాల్లో ఆయన సహనంతో చేసిన ప్రసంగాలు స్థితప్రజ్ఞత, ప్రజాస్వామ్య విలువలు మరియు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడి పాత్రకు ఒక పాఠంగా/ఉదాహరణగా పనిచేస్తాయి/నిలుస్తాయి.

ఈ పుస్తకం విధాన నిర్ణేతలకు, రాజకీయ విద్యార్థులకు, పాలన మరియు నాయకత్వం యొక్క సూక్ష్మ నైపుణ్యాలను తెలుసుకోవాలనుకునే పౌరులకు ఒక అమూల్యమైన సంకలనం. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావాన్ని, విశాల దృక్పథానికి మరియు పాలక నాయకుడిగా, ప్రతిపక్ష గొంతుకగా తెలుగు ప్రజల భవిష్యత్తును రూపొందించడంలో ఆయన పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఈ అంతర్దృష్టితో కూడిన సేకరణను ఒకచోట చేర్చినందుకు రచయితను నేను అభినందిస్తూ మరియు ఇది రాబోయే తరాలకు ప్రేరణగా ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను.

పి. అశోక్ గజపతి రాజు

తెలుగుదేశం పాలిట్‌బ్యూరో సభ్యులు,
మాజీ కేంద్రమంత్రి

దృఢసంకల్పం, క్రమశిక్షణ, నిబద్ధత చంద్రబాబు ప్రధాన శక్తులు



చెన్నమనేని
విద్యాసాగర్ రావు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబునాయుడు** గారితో 10 సంవత్సరాల పాటు శాసనసభలో కలిసి పని చేసే సదవకాశం నాకు కలిగింది. నేను బీజేపీ పక్ష నాయకునిగా ఉన్నప్పుడు, వారు టీడీపీ ఉప నాయకుడిగా, ముఖ్యమంత్రిగా కొనసాగారు. వారు శాసనసభలో పూర్తి సమయాన్ని కేటాయించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య మౌలిక విలువలను కాపాడేందుకు నిరంతరం కృషి చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పరిపాలనాదక్షుడిగా పేరు తెచ్చుకున్నారు. దేశ రాజకీయాలలో కూడా చక్రం తిప్పగల సమర్థుడు అన్న పేరు ఇంకా కొనసాగుతూనే ఉండడం విశేషం.

1999లో నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నప్పుడు, తెలుగుదేశం పార్టీ పొత్తుతో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో గణనీయమైన సీట్లు సంపాదించుకున్నాము. శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారిని ప్రధానమంత్రిగా సమర్థిస్తూ రాసిన లేఖను చంద్రబాబునాయుడు గారు నా ద్వారా పంపించారు. ఇది నాకు మరపురాని సంఘటనగా భావిస్తాను. ఎందుకంటే, వాజ్‌పేయి గారు ఒకసారి ప్రధానిగా 13 రోజులు, రెండవసారి 13 మాసాలు తరువాత, ఒక్క ఓటుతో కూలిపోయిన ప్రభుత్వం తరువాత తిరిగి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు మార్గం సుగమమైన సందర్భం అది.

శాసనసభలో టీడీపీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నాయకులందరిని కలుపుకొని, ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపటంలో సఫలీకృతులు అయ్యారు. ముఖ్యమంత్రిగా అతి తక్కువ సమయంలో తమ పార్టీలోని అంతర్గత సమస్యలను అధిగమించి, దేశవ్యాప్తంగా మంచి పేరు సంపాదించుకున్నారు. హైటెక్ సిటీ అభివృద్ధి, వివిధ పట్టణాలలో

చేపట్టిన కార్యక్రమాల్లో వారి ముద్ర స్పష్టంగా ఉన్నప్పటికీ, 'జన్మభూమి' కార్యక్రమాన్ని విప్లవాత్మకంగా చేపట్టి, ఒకవైపు అధికారులను కార్యోన్ముఖులను చేయడంతో పాటు ప్రజలను భాగస్వాములను చేశారు. రాజకీయాలకతీతంగా నాయకులు, ప్రజలు ఇందులో పాల్గొనడం విశేషం. అనూహ్యమైన అభివృద్ధి కార్యక్రమాల సందడి రాష్ట్రంలోనే కాకుండా విదేశాలలో ఉన్న తెలుగు వారిలోనూ స్ఫూర్తి కలిగించి, ఎంతో మంది మనసులలో సుప్రసిద్ధుడయ్యారు. పాలక పక్షం, ప్రతిపక్షం కొన్ని సందర్భాల్లోనైనా కలిస్తే అది ఉగాది పచ్చడిలా అద్భుతంగా ఉంటుందన్న డాక్టర్ సి. నారాయణరెడ్డి గారి మాటలు నిరూపితమయ్యాయి.

వివిధ నీటి ప్రాజెక్టుల గురించి నిష్పక్షపాతంగా సభలో చర్చించడం వల్ల ఆచరణ యోగ్యమైన ఎన్నో ప్రాజెక్టులు పురుడు పోసుకున్నాయి. వృథాగా సముద్రంలో కలిసిపోయే వేల క్యూసెక్కుల నీటిని తాగు సాగునీటి కోసం మళ్ళించాలనే అంశం అందరినీ ఆలోచింపజేసింది. వివిధ కొత్త ప్రాజెక్టులను రూపొందించడానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

అనుకున్నది సాధించాలనే దృఢ సంకల్పం, క్రమశిక్షణ - నిబద్ధత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ప్రధానమైన శక్తులుగా తోడ్పడ్డాయి. వారు సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రజలకు సేవ చేస్తూ, కలకాలం ప్రజాస్వామ్యం పరిఢవిల్లేవిధంగా, తమ వంతు పాత్రను పోషిస్తారని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను.

చెన్నమనేని విద్యాసాగర్ రావు
పూర్వ గవర్నర్,
మహారాష్ట్ర, తమిళనాడు

పెద్దల అనుభవాల సారం యువతరానికి మార్గదర్శకం కావాలి



యం.ఏ.గఫూర్

చట్ట సభల ప్రమాణాలు పడిపోతున్న కాలాన్ని మనం చూస్తున్నాం. అరుపులు, కేకలు లేదా వాయిదాలతో సభలు ముగిసి పోతున్నాయి. ప్రభుత్వ విధానాలపై అర్ధవంతమైన చర్చలు, నిర్మాణాత్మక విమర్శలు లేకుండా పోతున్నాయి. చివరకు ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే చట్టాలు కూడా ఏ చర్చా లేకుండా మూజువాణీ ఓటుతో ఆమోదింపబడుతున్నాయి. ఈ ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలహీన పరుస్తుంది. పాలకపక్షం, ప్రతిపక్షం తేడా లేకుండా తమ శాసన సభ్యులను ప్రజాసమస్యలపై గళమెత్తేలా, ప్రభుత్వ విధానాలపై చర్చ జరిపేలా ప్రోత్సహించాలి. వారికి తగిన తర్ఫీదు ఇవ్వాలి. ఈ పూర్వరంగంలోనే రాష్ట్రంలో అత్యంత సీనియర్ నాయకుడు గాను, అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా, అలాగే అనేక సార్లు ప్రతిపక్ష నాయకునిగా పనిచేసిన, సుదీర్ఘ కాలం ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న శ్రీ చంద్రబాబు గారి ముఖ్య అసెంబ్లీ ప్రసంగాలను రెండు సంపుటాలుగా ముద్రించటం ఎంతైనా ముదావహం.

నేను 1994-1999 వరకు మరియు 2004-2009 వరకు శాసన సభ్యునిగా ఉన్నాను. 1995-2003 మధ్యకాలంలో శ్రీ చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న సమాచార, సాంకేతిక రంగాలను వినియోగించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే తపన ఆయన ప్రతి ప్రసంగంలో ఉండేది. ఈనాడు హైదరాబాదు ఐటి రంగానికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి కావటానికి, లక్షలాది మంది మన యువతీ యువకులు ప్రపంచ స్థాయి ఉపాధి పొందటానికి శ్రీ చంద్రబాబు దార్శనికతే కారణమని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ఆయన తన హయాంలో ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, శ్రమదానం, పచ్చదనం.. పరిశుభ్రత తదితర కార్యక్రమాలతో పాలనా

యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి ప్రజానీకం వద్దకు కదిలించటం జరిగింది. క్షేత్రస్థాయిలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు ఈ కార్యక్రమాల ద్వారా పరిష్కారం దొరికింది.

2004 సంIIలో తెలుగుదేశం పార్టీ ఓటమి చెందింది. కాంగ్రెస్ పార్టీ బలమైన నాయకత్వం కలిగి ఉండి శాసన సభలో అత్యధిక స్థానాలను కలిగి ఉండింది. ఈ సందర్భంలో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న తెలుగుదేశాన్ని ఏకోన్ముఖంగా నడపటంలోనూ, ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కొనేలా నిలబెట్టటంలోనూ చంద్రబాబు గారి నాయకత్వ పాత్ర కీలకమైనది. అనేక సందర్భాల్లో అసెంబ్లీ చర్చల్లో ప్రతిపక్ష నాయకుణ్ణి పేరుబెట్టి అవమానించేలా అధికార పార్టీ వ్యవహరిస్తున్న సందర్భాల్లో కూడా, ఏ మాత్రం అదరక బెదరక దీటుగా సమాధానం చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆ ప్రసంగాలన్నీ ఈ సంపుటాల్లో మనం చూడొచ్చు.

ప్రస్తుత సంక్లిష్ట రాజకీయ పరిస్థితుల్లో ఒకసారి ఓడిపోయిన పార్టీ తిరిగి అధికారంలోకి రావటం చాలా కష్టంగా మారుతున్నది. అయితే తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన ప్రతి సందర్భంలోనూ పార్టీని చెదరకుండా చూసుకోవటంతో పాటు మరింత ఐక్యంగా పోరాడి తిరిగి అధికారంలోకి వస్తుండటం ఒక ప్రత్యేకతే. పడిన కెరటాన్ని మరింత ఎత్తున ఎగిసేలా చేయటంలో చంద్రబాబు నిర్మాణదక్షత, కార్యసాధనకై పట్టుదలతో చేసిన కృషి రాజకీయాల్లో వున్న ప్రతి యువ కార్యకర్త అధ్యయనం చేయాలి. ఆయన ఉపన్యాసాలు చదివితే సామాజిక, ఆర్థిక, రాజకీయ, సమస్యల పట్ల ఆయనకున్న అవగాహనను అర్థం చేసుకోవచ్చు. మనం ఈ అభిప్రాయాలతో ఏకీభవించినా, ఏకీభవించకపోయినా ఈ ఉపన్యాసాలను అధ్యయనం చేయటం ద్వారా ఈ విషయాలపై మనం ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటాము. ఈ సంపుటాలను సంకలనం చేస్తున్న వారికి అభినందనలు.

యం.ఏ.గఫూర్

మాజీ శాసన సభ్యులు, కర్నూలు

అసెంబ్లీని అద్భుతంగా ఉపయోగించుకొన్న అరుదైన నేత



కె. రామకృష్ణ

75వ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబునాయుడు** గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

ఈ సందర్భంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీలో చేసిన ప్రసంగాల సంకలనంతో పుస్తకాలను ముద్రించడం ముదావహం. రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, రాష్ట్ర విభజనానంతరం నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా, తదుపరి ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలంపాటు శ్రీ నారా చంద్రబాబు నాయుడి రాజకీయ ప్రస్థానం కొనసాగడం అభినందనీయం. జాతీయ రాజకీయాలలో కీలకపాత్ర పోషించి రాజకీయ అనుభవజ్ఞుడిగానూ పేరుగాంచారు.

సుదీర్ఘకాలం అసెంబ్లీలో శాసనసభ్యునిగా కొనసాగే అరుదైన అవకాశం, గౌరవం దక్కినవారు అతికొద్ది మందే ఉంటారు. అటువంటి అరుదైన గౌరవం శ్రీ చంద్రబాబుకు దక్కింది. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ విధానాలను చెప్పి ఒప్పించడంలో, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను ప్రస్తావించి పాలకపక్షాలను నిలదీయడంలో బహునేర్పరిగా శాసనసభను వినియోగించుకున్నారు. నాకు తెలిసినంత వరకు అసెంబ్లీని ఇంతలా ఉపయోగించుకున్న నేతలు కొద్దిమందే!

రాజకీయాల్లో విమర్శలు, ఆత్మ విమర్శలు ఉండాలేగానీ, కక్షలు, సాధింపులు, వ్యక్తిగత దూషణలకు తావుండకూడదనే నిజాన్ని నమ్మిన నేతగా ఆయన ప్రస్థానం సాగింది. శ్రీ చంద్రబాబు రాజకీయాల్లో ప్రత్యర్థులను రాజకీయ ప్రత్యర్థులుగానే చూశారేగాని, కక్షపూరితంగా ఏనాడూ

వ్యవహరించలేదు. పలు అంశాల్లో తన రాజకీయ ప్రత్యర్థుల విధానాలను, చర్యలను వ్యతిరేకించినప్పటికీ, అసెంబ్లీలో మాత్రం మంచి సంబంధాలు కొనసాగించేవారు. కొన్ని సందర్భాల్లో వామపక్షాలతో సఖ్యతగా మెలిగారు. మరికొన్ని సందర్భాలలో బీజేపీ వంటి మితవాద పార్టీలతో కలిశారు. ఎవరితో కలసి ఉన్నప్పటికీ రాజకీయ వ్యవహారాలను సున్నితంగా సాగించారు. ఒకటి రెండు పర్యాయాలు మినహా అసెంబ్లీలో ఆయన ప్రసంగాలు ప్రజా సమస్యలకే పరిమితమై కొనసాగాయనడంలో సందేహం లేదు.

ఏదిఏమైనా, రాజకీయపరంగా ఏళ్లతరబడి ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని శ్రీ చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకున్నారని చెప్పగలం. రాష్ట్ర అసెంబ్లీలో గళమెత్తి బాధ్యతాయుతంగా పనిచేసే అరుదైన అవకాశం దక్కిన అతికొద్ది మందిలో ఒకరిగా శ్రీ చంద్రబాబు పేరుగాంచారు. 9 పర్యాయాలు శాసనసభ్యునిగా గెలుపొందిన రాజకీయ నేత ప్రస్తుత శాసనసభలో శ్రీ చంద్రబాబునాయుడు ఒక్కరే కావడం గమనార్హం.

అభివందనములతో...

కె. రామకృష్ణ

మాజీ శాసన సభ్యులు,

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్

అరుదైన రాజకీయ అనుభవశాలి



కూనంనేని
సాంబశివరావు

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబు నాయుడు** సుమారు ఐదు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాలలో కొనసాగుతున్నారు. ఆయన సుదీర్ఘ ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నే కాకుండా, జాతీయ రాజకీయాలను కూడా ప్రభావితం చేసిన నాయకుడు. అనేక రాజకీయ ఒడిదొడుకులు చవిచూశారు. బహుశా కరుణానిధి తరువాత అటు ముఖ్యమంత్రి, ఇటు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా రెండు హోదాలలో అధిక కాలం కొనసాగిన అనుభవజ్ఞుడు చంద్రబాబునాయుడు గారు. తెలుగు ప్రజలకు ఆరాధ్యులు, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటిన నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీని అనేక ఎత్తుపల్లాల మధ్య ముందుకు తీసుకెళ్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు చాలాసార్లు కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. 1985, 1989, 1994, 2009లో శాసనసభ, 1996, 1998 లోక్‌సభ ఎన్నికలలో కూటమిగా బరిలో దిగాయి. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఏర్పాటైన సందర్భంలో కూడా ఉభయ పార్టీలు సన్నిహితంగా ఉండేవి. ఇక 2009లో టీడీపీ, సిపిఐ, సిపిఐ(ఎం), టిఆర్ఎస్ మహా కూటమిగా ఎన్నికలకు వెళ్ళినప్పుడు, నేను కూటమి అభ్యర్థిగా ఖమ్మం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం నుంచి శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యాను. అప్పుడు సభలో చంద్రబాబునాయుడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. ఆయన ఎప్పుడూ ఖాళీగా కనిపించేవారు కాదు. రోజుకు 18 నుంచి 20 గంటలు అవిశ్రాంతంగా పని చేసేవారు. నిత్య అధ్యయనశీలి, అంకితభావం కలిగిన వ్యక్తి. శాసనసభలో అధికారేతర పక్షాలతో ఫ్లోర్ కోఆర్డినేషన్ చేసేవారు. ఆ సందర్భంలో సిపిఐ శాసనసభా

పక్షం తరపున అనేక మార్లు చంద్రబాబుగారితో చర్చించిన, సహకరించుకున్న సందర్భాలు ఉన్నాయి. నేను ఖమ్మం జిల్లా బయ్యారంలో 1.40 లక్షల ఎకరాల భూములను ఇనుప ఖనిజం తవ్వకం కోసం ప్రవేటు సంస్థకు నాటి ప్రభుత్వం లీజుకు ఇచ్చిన అంశాన్ని ఎమ్మేల్యేగా శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తాను. అది సుదీర్ఘ చర్చకు దారి తీసి, శాసనసభతో పాటు రాష్ట్రాన్ని కుదిపేసింది. అప్పుడు ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఆయన నాకు సంపూర్ణ మద్దతును అందించడం ఇంకా గుర్తు. ముఖ్యమంత్రిగా రోశయ్య గారు ఉండి, ఆ అంశాన్ని కేంద్రానికి నివేదించడంలో, చివరకు ఆ ఒప్పందాన్ని రద్దు చేయించడంలో విజయం సాధించాం. ఆ తరువాత చేసిన పోరాట ఫలితంగా బయ్యారం స్టీలు ఫ్యాక్టరీ అంశం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో చేర్చాల్సి వచ్చింది.

వర్తమాన భారతదేశ రాజకీయాలలో ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా 15 సంవత్సరాల అనుభవం కలిగిన అతి కొద్ది నాయకులలో చంద్రబాబునాయుడు ఒకరు. ఆయన విధానాలపై సిద్ధాంతపరంగా కమ్యూనిస్టు పార్టీగా మేము విభేదిస్తున్నప్పటికీ, ఆయన పరిపాలనను విస్మరించలేము. ప్రతి ఒక్కరి పాలనలో మంచి, చెడు రెండూ ఉంటాయి. వాటికి ప్రజలే న్యాయనిర్ణేతలు. చంద్రబాబునాయుడు పాలనకు సంబంధించిన పుస్తకాల్ని తీసుకువస్తున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి.జనార్ధన్‌ను, సీనియర్ జర్నలిస్ట్ విక్రమ్ పూలను అభినందిస్తున్నాను. చరిత్ర, నాయకులను సమీక్షించేటప్పుడు ఇలాంటి పుస్తకాలు బేరీజు వేసుకునేందుకు తప్పక ఉపకరిస్తాయి.

కూనంనేని సాంబశివరావు

సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

సిపిఐ శాసనసభా పక్ష నాయకులు

అసెంబ్లీ
ఔన్నత్యాన్ని పెంచారు



గుమ్మడి నర్సయ్య

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు **శ్రీ నారా చంద్రబాబునాయుడు** గారి ముఖ్య అసెంబ్లీ ప్రసంగాలను రెండు సంపుటాలుగా వెలువరించడం అభినందనీయం. నారా చంద్రబాబునాయుడు గారు ఓ అరుదైన విజనరీ లీడర్ అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 1989-94 మధ్య ఆయన శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేతగా ఉన్నప్పుడు నేను కూడా శాసనసభ్యుడిగా ఉన్నారు. అలాగే 1995-2003 మధ్య 2 పర్యాయాలు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా నేను శాసనసభ్యుడిగా ఉన్నాను.

చట్టసభల ప్రాముఖ్యత, ప్రాధాన్యతలు చంద్రబాబు గారికి బాగా తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలలోని మంచి చెడులను కూలంకషంగా చర్చించడానికి.. ప్రతిపక్షాలు లేవనెత్తే అభ్యంతరాలను చర్చించడానికి ఎన్నడూ వెనక్కి పోలేదు. ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి ప్రయత్నించలేదు సరికదా.. మాలాంటి వారు చేసే సూచనలను ఎంతో ఆసక్తిగా వింటూ నోట్ చేసుకోవడం కన్పించేది. అంతే కాదు.. మేము చేసిన సూచనల్లో హేతుబద్ధత ఉందని భావిస్తే వాటిని అమలు చేసేవారు. ఆవిధంగా, నారా చంద్రబాబునాయుడు గారు అసెంబ్లీకి, శాసనసభ్యులకు ఎనలేని గౌరవం ఇచ్చేవారు. పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడం, పారదర్శక విధానాలు పాటించడం, బడుగుబలహీన వర్గాలకు మేలు చేసే పథకాలు చేపట్టడం వంటి వాటిని ఎవ్వరైనా అభినందించ వలసిందే. చంద్రబాబునాయుడి గారి ఆలోచనలు, పరిపాలనలోని ప్రత్యేకతలు మొదలైన అంశాలన్నీ ఆయన అసెంబ్లీ ప్రసంగాలలో కనిపిస్తాయి. ఈ ప్రసంగాలు ఎంతో విలువైనవి. వాటిని ప్రతి ఒక్కరూ చదివి.. రాష్ట్రాభివృద్ధిలో చంద్రబాబు గారి పాత్ర ఏమిటన్నది తెలుసుకోవాలి. ఈ పుస్తకాలు రూపొందించిన శ్రీ టి.డి.జనార్ధన్ గారికి, శ్రీ విక్రమ్ పూల గారికి అభినందనలు.

గుమ్మడి నర్సయ్య
మాజీ శాసనసభ్యులు

'Work is workship'... his motto



Kanumuri Bapiraju

I have had the privilege of working alongside Sri Nara Chandrababu Naidu garu since 1978 when we both entered the Andhra Pradesh Legislative Assembly for the first time. Over the decades, I've witnessed his exceptional dedication, visionary thinking, and unwavering commitment to public service. Our journey together in politics has been one of mutual respect and collaboration.

I hold our long-standing association in high regard. Keeping politics aside, Chandrababu Naidu garu has personally helped me on multiple occasions and for that I will always be grateful. I wish for his good health so he can continue to lead and inspire not just our state but our entire nation.

Kind Regards,

KANUMURI BAPIRAJU
Former Minister,
Sr. Congress leader

అసెంబ్లీ వేదికగా చారిత్రక నిర్ణయాలు తీసుకొన్నారు



టి.డి. జనార్థన్

ప్రియతమ నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు **శ్రీ నారా చంద్రబాబు నాయుడు** గారు ఈ ఏప్రిల్ 20వ తేదీన 75వ జన్మదినం జరుపుకొంటున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ముఖ్య అసెంబ్లీ ప్రసంగాలను సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ రచయిత విక్రమ్ పూలతో కలిసి రెండు భాగాలు (1995-2003, 2004-14)గా సంకలనం చేయటం జరిగింది.

రాజ్యాంగ విలువలను ప్రతిబింబిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిపుష్ఠం చేసిన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి అసెంబ్లీ ప్రసంగాలకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రజాశ్రేయస్సే పరమావధిగా వివిధ వర్గాల ప్రజల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల ప్రజల జీవితాలు ఏవిధంగా మెరుగుపడతాయో వివరిస్తూ చేసిన ప్రసంగాలు తొలి పుస్తకంలో, అదేవిధంగా ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రజాపక్షాన నిలిచి, నాడు అధికారంలో ఉన్న వారు తీసుకున్న పలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిలదీస్తూ, ఆయా అంశాలకు సంబంధించి నిర్మాణాత్మక సూచనలు చేస్తూ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేసిన ప్రసంగాలను రెండవ పుస్తకంలో పొందుపర్చటం జరిగింది.

నిరంతర అధ్యయన శీలి, పేదల పక్షపాతి, అభివృద్ధి, సంక్షేమసారథి, ఐటి ఫలితాలను తెలుగు ప్రజలకు ముందుగా అందించిన దార్శనికుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రసంగాలలో నాటి రాష్ట్ర రాజకీయాలు, వివిధ రంగాల స్థితిగతులు, ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిబింబిస్తాయి. అసెంబ్లీ వేదికగా ప్రజల ప్రయోజనాలను ఏవిధంగా కాపాడారో

శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రసంగాల ద్వారా అర్థమవుతుంది. ఆ విశేషాలన్నీ ఈ రెండు పుస్తకాలలో పొందుపర్చడం జరిగింది. ప్రతిపక్ష నేతలను గౌరవిస్తూ, వారు అందించిన పలు సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టే అనేక నిర్ణయాలను శాసనసభ అమోదంతోనే తీసుకున్నారు. శాసనసభ విలువలను, ఔన్నత్యాన్ని పెంచారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి వినూత్న ఆలోచనలు, విధానాలు, దార్శనికత, వ్యక్తిత్వం, నాయకత్వ పటిమలతోబాటు రెండు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు అద్దం పట్టే ఈ పుస్తకాలు ఎంతో విలువైనవి. నాటి సంఘటనలపై అవగాహన పెంచుకునేందుకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయి. చరిత్రను తెలుసుకోవాలనుకొనేవారు వీటిని తప్పక చదవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనానంతరం 2014 తరువాత విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు చేసిన అసెంబ్లీ ప్రసంగాలు, అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, 2024లో ముఖ్యమంత్రిగా అయిన తరువాత అసెంబ్లీలో చేసిన ప్రసంగాలను మరో రెండు సంపుటాలుగా త్వరలోనే అందిస్తాము.

ఈ పుస్తకాల రూపకల్పన యజ్ఞంలో మాకు సహకరించిన వెంకట్ కోడూరి గారికి, 'మనసు' ఫౌండేషన్ శ్రీ రాయుడు గారికి, శ్రీ పారా అశోక్‌కు, శ్రీ కే.వి.ఎస్.మధుసూదనరాజు గారికి, శ్రీ పోశాల విజయ భాస్కర్‌కు, సీనియర్ జర్నలిస్టు శ్రీ గోరంట్ల శివరామకృష్ణకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

టి.డి. జనార్థన్
మాజీ ఎం.ఎల్.సీ,
తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు
మరియు
చైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ & వెబ్‌సైట్ కమిటీ
చైర్మన్ - జయప్రద ఫౌండేషన్

లోపలి పేజీలలో...

సభాపతి ఎన్నిక..

1. సభాపతిగా యనమల రామకృష్ణుడి ఎన్నిక 1
2. సభాపతిగా శ్రీమతి ప్రతిభా భారతి ఎన్నిక..... 3

గవర్నర్‌గారి ప్రసంగాలపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాలు..

1. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తాం! 7
2. ప్రతిపక్షాలు చేసే సూచనల్లో మంచిని స్వీకరిస్తాను 21
3. పేదరిక నిర్మూలన మా ప్రథమ ప్రాధాన్యత 33
4. అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్! 40
5. మానవీయతతో సంస్కరణలు చేస్తున్నాం! 71
6. ఇప్పటి తరంతో పాటు పిల్లల భవిష్యత్‌ను
   దృష్టిలో పెట్టుకున్నాం!..... 92
7. అభివృద్ధితో పాటు రాష్ట్ర, దేశ ప్రతిష్ట
   పెంచడానికి ప్రయత్నిస్తున్నాను 105

ముఖ్యమంత్రి ప్రకటనలు, ప్రభుత్వ తీర్మానాలు..

1. మహిళలకు రేషన్ షాపుల కేటాయింపు 131
2. 'హరిజన్' పదాన్ని నిషేధించుట..... 135
3. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి 136
4. ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంపు వివాదంపై
   కేంద్రం చర్యలు తీసుకోవాలి 142
5. ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు నిరసన..... 146
6. రాష్ట్రంలో అడవుల వృద్ధి - ఉద్యమంగా
   మొక్కలు నాటే కార్యక్రమం 150

7. రిజర్వేషన్ల వర్గీకరణకై స్టాట్యూటరీ కమిషన్ ఏర్పాటు 152
8. ఆడపిల్లల సంరక్షణ పథకం..... 154
9. టెండర్స్ విధానంలో సంస్కరణలు 159
10. రాష్ట్రవ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాలు 163
11. రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ కార్యక్రమం..... 173
12. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు..... 177
13. వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా
బంజరు భూముల సమగ్రాభివృద్ధి!.....184
14. రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య విధానం 189
15. వెనుకబడిన తరగతుల వృత్తి పనివారల
సహాయ కార్యక్రమం 'ఆదరణ' 195
16. ఎథిక్స్ కమిటీ సిఫారసులు..... 202
17. పచ్చదనం – పరిశుభ్రత కార్యక్రమం..... 209
18. స్వర్ణాంధ్రప్రదేశ్ మా ఎజెండా 212
19. అభివృద్ధికి శాంతి భద్రతలు కీలకం..... 216
20. ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలకు
మరిన్ని నిధులు అందించాలి..... 222
21. పేదరికాన్ని పెంచిపోషించే వారికి అధిక నిధూలా?! 230
22. వెనుకబడిన ప్రాంతాలలో అక్షరాస్యత,
విద్యావకాశాలను మెరుగుపరచుట 235
23. అన్ని నగరాలు, పట్టణాలలో ట్విన్స్ ప్రాజెక్టు 240
24. ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను సాధించిన
పుల్లెల గోపిచంద్‌కు అభినందన..... 244
25. 'నీరు – మీరు' కార్యక్రమం విశిష్టత 248

26. జంట నగరాలకు త్రాగునీటి సరఫరా..... 253
27. 'సంపూర్ణ అక్షరాస్యత' కార్యక్రమం – ప్రాధాన్యత, లక్ష్యం..... 262
28. అమెరికాలోని న్యూయార్క్, ఇతర నగరాలపై
ఉగ్రవాదులు జరిపిన ఘాతుక దాడికి ఖండన.....268
29. రాష్ట్రంలో 'వెలుగు' కార్యక్రమం..... 270
30. 'చదువుల పండుగ' కార్యక్రమం..... 280

చర్చలు..

1. శాంతి భద్రతలపై రాజీలేదు..... 287
2. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి..... 292
3. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ..... 304
4. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ (కొనసాగింపు)..... 315
5. అల్ప సంఖ్యాక వర్గాల సమస్యలు మరియు వక్ఫ్ ఆస్తులు..... 321
6. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి..... 327
7. దళితుల పట్ల వివక్ష.. ప్రభుత్వ చర్యలు..... 337
8. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగ మెరుగుదలకు చర్యలు..... 339
9. విద్యుచ్ఛక్తి రంగం మెరుగుదల.. ప్రభుత్వ నిర్ణయాలు..... 348
10. హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు నగరాలకు
త్రాగునీటి సరఫరా – సమగ్ర ప్రణాళిక..... 354
11. రాష్ట్రంలో హెచ్ఐవి (ఎయిడ్స్) నివారణకు
తీసుకున్న చర్యలు.. ఫలితాలు..... 357
12. 'స్మార్ట్ గవర్నెన్స్' అమలు – ఫలితాలు..... 362
13. కృష్ణా జలాల పంపిణీ విషయంలో ట్రిబ్యునల్ ఏర్పాటు..... 367
14. రాష్ట్రంలో మహిళా సాధికారత.. కార్యక్రమాలు..... 369
15. రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం.....373

సంతాప తీర్మానాలు..

1. మరణంలేని మహా మనిషి ఎన్టీఆర్ 379
2. పదవులకు వన్నె తెచ్చిన నేత 384
3. విశిష్ట నాయకుడు, రాజకీయ నీతిజ్ఞులు 386
4. 'ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపం' 389
5. 'గొప్ప స్నేహశీలి, ప్రజానాయకుడు' 392
6. 'పేదప్రజల కోసం పాటుపడ్డారు' 396
7. అందరితో 'పెద్దాయన'గా కొనియాడబడ్డారు 398
8. 'కోనసీమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు' 400
9. 'ఉన్నత విలువలకు పాటుపడ్డారు' 405
10. 'విద్యారంగంలో సంస్కరణలకు ఆద్యులు' 408
11. 'సామాజిక సేవకు ప్రాధాన్యం ఇచ్చిన దేశ భక్తుడు' 410

సభాపతి ఎన్నిక



శ్రీ యనమల రామకృష్ణుడు

సభాపతిగా యనమల రామకృష్ణుడి ఎన్నిక

12 జనవరి, 1995

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు ఈ హౌస్‌కి కాకుండా, ఆంధ్ర రాష్ట్రం గర్వపడే విధంగా, ఒక బి.సి. నాయకుడిని స్పీకర్‌గా ఎన్నుకోవడం జరిగింది. అతి చిన్న వయస్సులోనే వున్న మీరు, ఈ రోజు అత్యున్నత స్థానాన్ని పొందారు. నాకు మీతో 1983 నుండి సంబంధాలున్నాయి. పార్టీ కార్యకర్తగా, జనరల్ సెక్రటరీగా, మంత్రిగా పనిచేసారు. నాకెప్పుడూ మీరంటే చాలా గౌరవము. మీరు ఏ పనులు చేసినా చాలా నిష్టగా క్రమశిక్షణతో పని చేశారు. ఇప్పుడు మిత్రులు విద్యాసాగరరావుగారు చెప్పారు. మా నాయకుడు ముందే చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ప్రతినెలా నాలుగు ఐదు రోజులు పెడతామని.

(రూలింగ్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

వారు ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రములో ఉన్నతమైన సంప్రదాయాలను పెడతామని చెప్పారని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, ఈ రోజు ఒకసారి ఆలోచిస్తే మిత్రపక్షాలు, తెలుగు దేశం పార్టీ కలిసి 253 సీట్లకు పైన గెలిచాము. అయినప్పటికీ, సంఖ్య ముఖ్యము కాదు. ఏ సమస్య వచ్చినా, ప్రజా ప్రతినిధులతో ప్రజా సమస్యలను డిస్కస్ చేసి, వారిచ్చిన సలహాలు మంచివని తోచినప్పుడు ఇంప్లిమెంట్ చేయాలని మాకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. రూలింగ్ పార్టీ అనిచెప్పి ఎక్కువ మాట్లాడడం జరగదు. మేమందరం కూడా తెలుగుదేశం పార్టీ తరపున హామీ

ఇస్తున్నాము. మెంబరుకు ముఖ్యంగా పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. అందరం కలసికట్టుగా పనిచేసి, నూతన సంప్రదాయాలను భారతదేశములోనే ఆదర్శవంతంగా ఉండేట్లు చూడటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఉన్నటువంటి సమయాన్ని వృథాకానివ్వకుండా, అందరి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ విధంగా చర్చించుకోవలెనని, ఆ విధంగా చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. ఈ విషయంలో ఎవరికీ అనుమానము ఉండనక్కరలేదు. ఆల్ పొలిటికల్ పార్టీలను కోరుతున్నాను. ఏమంటే, మనందరం కలసి ఒక నూతన సంప్రదాయాన్ని క్రియేట్ చేద్దాం. భారతదేశములోనే ఆదర్శవంతమైన హౌస్‌గా చేసుకొందాము. అందరినీ కలిసి రావలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు అసెంబ్లీ అంటే మేమేదో ఆన్సర్ చెప్పడం, మీరు క్వశ్చన్ వేయడం కాకుండా, ప్రజలకు ఉపయోగపడేవిధంగా, ఎక్కడ అధికారము మిస్ యూజ్ జరిగినా, ఏ పార్టీ వారయినా సరే మనందరం కలసి యాక్షన్ తీసుకునే పరిస్థితి ఉంది. ఆ విధంగా అందరం కలసి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి చర్చించుకోవలసిన అవసరముంది. ఆ విధంగా చర్చలు జరుగుతాయని నేను ఆశిస్తున్నాను. ఒక ప్రతిపాదన పెట్టారు. మీరు పార్టీ నుండి రాజీనామా చేసి, పార్టీలకు అతీతంగా ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. రాజకీయ పార్టీలు... మీరందరూ ఒప్పుకొని, రాబోయే ఎలెక్షన్స్‌లో మరల ఆయన మీద కంటెస్ట్ పెట్టమని డిసిషన్ తీసుకుంటే, మేము కూడా ముందుకు వస్తాము. మాకు ఏ మాత్రం అనుమానం లేదు.

(రూలింగ్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఏమైనా, ఒక ఉన్నతమైన సాంప్రదాయాన్ని క్రియేట్ చేసిన సంతోషాన్ని తెలియజేస్తున్నాను....

(ఇంటరప్షన్స్)

యునానిమస్ ఎలెక్షన్ అని అందరూ ఇప్పుడే ఎనౌన్స్ చేయాలి. ఇప్పుడు కూడా ఎవరికీ సాధ్యముకాని ప్రోగ్రాము ఒకటి తీసుకోవడం జరిగింది. ఎవరయితే పేదవారుగా ఉన్నారో వారికి అన్నము పెట్టాలనే ఉద్దేశముతో రూ.2లకు కేజీ బియ్యము వీలుకానప్పటికీ కూడా, మా నాయకుడు రూ.2 కేజీ బియ్యం ఎనౌన్స్ చేయడమే కాకుండా, ఇంప్లిమెంట్ కూడా చేస్తున్నారు. అదే విధంగా టోటల్‌గా ప్రొహిబిషన్ పెట్టారు. ఈ రూ.2 కేజీ బియ్యము పథకము భారత దేశములోనే ఆదర్శవంతంగా ఉంది. ఈ రోజు ప్రతి రాష్ట్రములో కూడా అదే పరిస్థితి వచ్చింది. అందరూ రూ.2 కేజీ బియ్యం అడుగుతున్నారు. టోటల్ ప్రొహిబిషన్ పెట్టమని అడిగే అవకాశం వచ్చింది. ఈ హౌస్‌ను హుందాగా నిర్వహించి, ఇంతవరకు ఏ స్పీకర్ కూడా నిర్వహించని విధంగా, బ్రహ్మాండమైన సంప్రదాయాలను నెలకొల్పి మంచి పేరు ప్రతిష్టలను తేవాలని కోరుతున్నాను. మీకు వచ్చే మంచి పేరులో మాకూ షేర్ ఉంటుంది. మేము గర్వపడేవిధంగా మా స్పీకర్‌గారు ఈ విధంగా చేశారని గర్వంగా చెప్పుకొనేలాగ హౌస్‌ను నిర్వహించేవిధంగా సభ్యులందరూ కోపరేట్ చేయవలెనని కోరుతున్నాను. అందరు సభ్యులు సహకరించేలాగ చూడవలసిందిగా వెంకటేశ్వర స్వామిని కోరుతున్నాను. అన్ని విధాలుగా మీకు భగవంతుడు శక్తియుక్తులను, బలాన్ని ఇవ్వాలని కోరుకొంటూ ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.



స్పీకర్ సీటు వద్దకు శ్రీమతి ప్రతిభా భారతి గారిని తోడ్కని వెళ్లిన ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేతలు

సభాపతిగా శ్రీమతి ప్రతిభా భారతి ఎన్నిక

11 నవంబర్, 1999

(సభాపతిగా ఎన్నికైన శ్రీమతి కే. ప్రతిభా భారతి గారిని కరతాళ ధ్వనుల మధ్య ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు మరియు ఇతర పార్టీల నాయకులు సగౌరవముగా తోడ్కొని వెళ్ళి అధ్యక్ష స్థానములో ఆసీనులను గావించారు).

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, స్వాతంత్రం వచ్చిన తరువాత శాసనసభకు ఒక మహిళ స్పీకర్‌గా కావడం అనేది ఇదే మొదటిసారి. ఇది హౌస్‌లో ఉండే మాకందరికీ గర్వకారణం. అంతే కాకుండా, ఈ రాష్ట్రంలో ఉండే మహిళలకు ఒక ఆదర్శం. ఆ విధంగా ఈ రోజు మహిళలు కూడా అన్ని రంగాలలో మగవారితో సమానంగా ముందుకు రావాలి. ఈరోజు జనాభాలో 50 శాతంగా మహిళలు ఉన్నారు. మహిళలు అభివృద్ధి కార్యక్రమాలలో కానీ, వివిధ రంగాలలో కానీ, రాజకీయాలలో కానీ, సామాజిక కార్యక్రమాలలో కానీ ముందుకు రాకపోతే ఈ దేశం ప్రగతిపథం వైపుగా ముందుకు పోలేదని తెలియచేస్తున్నాను. 50 శాతం ఉండే మహిళల యొక్క శక్తిని వినియోగించుకోకుండా, మిగతావారు ఎంత కష్టపడినా, మనం అనుకున్న ప్రగతిని సాధించలేము. మనం ఆ విధంగా అలోచిస్తే, అభివృద్ధి చెందిన అన్ని దేశాలలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు. ఆ రకంగా ఆ దేశాలు అనుకున్న విధంగా ప్రగతిని సాధిస్తున్నాయి. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. ఇప్పుడే కాదు, మొదటి నుంచి

కూడా మహిళలు అన్ని రంగాలలోనూ ముందుకు రావాలి అనేది ఉంది. మహిళల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పెంచాలని ఆలోచిస్తున్నాము.

ఆ విధంగా ఆ రోజున మీ పేరును తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించిందని, అందరూ కూడా యునానిమస్‌గా అంగీకరించారని, ఇది చాలా మంచి పరిణామమని, అందరం సంతోషించే విషయం అని తెలియచేస్తున్నాను. మొట్టమొదటిసారిగా, ఈ దిశలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ విధానాన్ని మహిళలకు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియచేస్తున్నాను. మన నాయకుడు ఎన్.టి.రామారావుగారు ఉండగా మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థలలో మహిళలకు ఆ విధంగా రిజర్వేషన్ తీసుకువచ్చారు. అదే విధంగా ఇటీవల జరిగిన ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ నుంచి మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ విధంగానే 33 మంది మహిళలను శాసన సభ్యులుగా నిలబడేందుకు ఎంపిక చేశాము. అందులో 21 మంది గెలిచారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అసెంబ్లీలో ఇంత పెద్ద సంఖ్యలో మహిళా శాసన సభ్యులు రావడం ఇదే ప్రథమం. మహిళల నుండి అయిదుగురిని మంత్రులుగా ఎంపిక చేశాము. ఆ విధంగా మొదటిసారిగా అసెంబ్లీలో అయిదుగురు మహిళలు మంత్రులుగా ఉన్నారు. క్యాబినెట్ మంత్రులుగాను, ప్రముఖ పోర్ట్ ఫోలియోలతోను ఉన్నారు. నా ఉద్దేశం ప్రకారం, ఇది ఈ రోజున దేశానికే ఆదర్శం అవుతుందని తెలియచేస్తున్నాను.

మీరు చైర్‌లో కూర్చుని ప్రతి రోజూ కనిపిస్తుంటే, మన రాష్ట్రంలోని మహిళల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరుగుతాయి. రాబోయే రోజులలో దీనిని ఆదర్శంగా తీసుకుని అన్ని రాష్ట్రాలు మహిళలనే స్పీకర్‌గా ఎన్నుకునే అవకాశం వస్తుంది.

మీరు చైర్‌లో కూర్చుని ప్రతి రోజూ కనిపిస్తుంటే, మన రాష్ట్రంలోని మహిళల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరిగే విధంగా ఉంటుంది. రాబోయే రోజులలో దీనిని ఆదర్శంగా తీసుకుని అన్ని రాష్ట్రాల శాసన సభలలోను మహిళలనే స్పీకర్‌గా ఎన్నుకునే అవకాశం వస్తుంది. దానికి ఇదే నాంది అవుతుందని తెలియచేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలు చాలాసార్లు చర్చించడం జరిగింది. కొన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించే పరిస్థితికి వచ్చాయి. నిన్ననే కేంద్రంలో క్యాబినెట్‌లో ఫైనలైజ్ చేశారు. రాబోయే సెషన్‌లో బిల్లు పెడతామని అన్నారు. ఇది మనకు సంతోషం కలిగించే విషయం. అక్కడ ఈ సెషన్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చి, రాబోయే కాలంలో ఇదే అసెంబ్లీలో 1/3 వ భాగం, అంటే వంద మంది, మహిళలు ఉంటారనే ఆశ నాకు ఉందని తెలియచేస్తున్నాను. తప్పకుండా ఇది జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నాను. వ్యక్తిగా, స్పీకర్‌గా ఆలోచిస్తే, మీకు ఎంతో అనుభవం ఉంది. మీరు ఎంతో చాకచక్యం, చక్కని పరిజ్ఞానం, వాగ్దాటి కలవారు. ఎం.కాం. చదువుకున్నారు. 1983వ సంవత్సరంలో మీరు ఎం.ఎల్.ఎ. అయినప్పటి నుంచి కంటిన్యుయెస్‌గా ఇప్పటి వరకు ఎం.ఎల్.ఎగానే ఉన్నారు. అధికార పక్షంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నారు. అధికార పక్షం సమస్యలు, ప్రతిపక్షం సమస్యలు, ఏ విధంగా ఉంటాయి అనే అవగాహన కలిగిన వ్యక్తి మీరు. అదే విధంగా ఒక మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చారు.

సంప్రదాయ కుటుంబం నుంచి వచ్చారు. మీ తండ్రి జస్టిస్ కె. పున్నయ్య గారు న్యాయమూర్తిగా ఉన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రగతికి కృషి చేసి, మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ విధంగా వారు పేద ప్రజలకు తమ విలువయిన సేవలను అందించారు.

అదే విధంగా తల్లి లీలావతిగారు మంచి ఆదర్శం గల వ్యక్తి. ఆ దంపతుల మంచి గుణాలను, ఆదర్శాలను మీరు పుణకిపుచ్చుకున్నారు. ఇన్ని మంచి గుణాలు గల మీరు ఈ రోజున స్పీకర్ కావడం మాకందరికీ ఆదర్శం. మీకు అపారమైన అనుభవం ఉంది. మీరు సాంఘిక సంక్షేమశాఖకు మంత్రిగా పని చేశారు. టూరిజం, హౌసింగ్, ఉన్నత విద్యా శాఖ, ఎస్.సి., బి.సి., వికలాంగుల సంక్షేమం వంటి చాలా పోర్ట్‌పోలియోలను నిర్వహించారు. అపోజిషన్‌లో ఉండగా బి.సి. లెజిస్లేచర్ కమిటీలో, ఎస్యూరెన్సెస్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీలలో పని చేశారు. అపోజిషన్‌లో ఉండగా కూడా ఎంతో అనుభవం సంపాదించారు. అసెంబ్లీలో ప్యానల్ చైర్మన్‌గా ఉన్నారు. ఈ రకంగా ఎన్నో పదవులను నిర్వహించి, అపారమైన అనుభవాన్ని సంపాదించారు. అసెంబ్లీలో ఏ విధంగా ఉండాలో మనం వోత్ తీసుకున్నాము. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని ఎన్నో విలువయిన మంచి సంప్రదాయాలతో, హుందాగా నడవడానికి మేమందరం మీకు సహకరిస్తాము. అదే విధంగా భారతదేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని ఒక ఆదర్శవంతమైన చట్టసభగా నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, భగవంతుడు అన్ని విధాలుగా మీకు అండగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

మీరు చైర్‌లో కూర్చున్నప్పుడు రాష్ట్రంలోని ప్రతి మహిళ కూడా ఆలోచించాలని, మీరు ఎంత సమర్థవంతంగా అసెంబ్లీని నడిపారు అనేది చూసి, అన్ని రంగాలలోను మహిళలు ముందుకు రావాలని మరొకసారి తెలియచేస్తున్నాను. ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో మహిళలు ముందుకు రావాలి. అటువంటి కార్యక్రమానికి మీరు ఆదర్శం కావాలని, వారికి మీరు ఒక స్ఫూర్తి కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగాలపై
ధన్యవాదాలు తెలిపే తీర్మానాలు..



క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిశీలన

ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తాం!

గవర్నర్ ప్రసంగానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ

21 మార్చి, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గవర్నర్ అడ్రస్ పైన చాలామంది సభ్యులు మాట్లాడారు. అదే విధంగా ప్రభుత్వ పాలసీ గురించి మేము క్లియర్‌గా చెప్పడం జరిగింది. చాలామంది గౌరవ సభ్యులు ప్రభుత్వం చేసిన కృషిని అభినందించారు, ఒక్క కాంగ్రెస్ పార్టీ వారు తప్ప. రాజకీయ దురుద్దేశ్యంతో ఏ మంచి పని చేసినా దానిని చెడుగా వక్రీకరించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడారు. నా దగ్గర ప్రైవేటుగా మాట్లాడినప్పుడు మీరు మ్యాగ్జిమమ్ చేశారని ఒప్పుకొన్నారు. సభకు వచ్చేటప్పటికి మాత్రం పార్టీ పరంగా మాట్లాడాలి కాబట్టి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఏది ఏమైనప్పటికీ.

(అంతరాయం)

జనార్ధన్‌రెడ్డి గారికి మంచికి, చెడుకి వ్యత్యాసం తెలియదు. నేను ఒకటే రిపీటెడ్‌గా చెబుతున్నాను. గౌరవం ఉండాలి. వారు మాట్లాడినప్పుడు నేను ఏవిధంగా కూర్చున్నానో కూడా వారికి తెలుసు. ఈ రోజు రవీంద్రారెడ్డి గారు చెప్పినవి కూడా విన్నాను. ఈ హౌస్‌లో

హుందాతనంగా డిబేట్ జరగాలి. మనం ఒకరిని ఒకరు గౌరవించుకొనే పరిస్థితి రావాలి, సంప్రదించుకొనే పరిస్థితి రావాలి., ప్రతి దానికీ లేచి మాట్లాడడం, ఇబ్బంది కరంగా మాట్లాడడం, మనుష్యులను టెంప్ట్ చేసే విధంగా మాట్లాడడం మంచిది కాదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ ఆర్గ్యుమెంట్ చెప్పుకోవడం ప్రతిపక్షంగా మీ హక్కు. అది ఎప్పుడూ ఉంటుంది. అయితే సమాధానం చెప్పే హక్కు కూడా మాకు ఉంది. అది వినవలసిన ధర్మం మీ పైన ఉంది.

ఈ రోజుకి నేను ముఖ్యమంత్రి అయి 6 నెలల 20 రోజులు అయింది. 6 నెలల 20 రోజులలో నేను చేపట్టిన కార్యక్రమాలు కానీ, మిగిలిన విషయాలు కానీ మీరు చూస్తే, ఈ రోజు గర్వంగా చెప్పగలను. నేను మొత్తం వ్యవస్థను మార్చగలననో, రాష్ట్రాన్నే మార్చి వేస్తాననో చెప్పడం లేదు. ఒక మంచి బిగినింగ్ చేయాలి, కష్టపడి పనిచేయాలనే ఉద్దేశ్యంతో నేను రాత్రి పగలు పనిచేస్తున్నాను. అందరూ కూడా పనిచేస్తున్నారు. ఒక మంచి సాంప్రదాయానికి నాంది పలికే ఉద్దేశ్యంతో అపోజిషన్ పార్టీ లీడర్సును కూడా అనేక ఇష్యూస్ మీద మొదట వాళ్లు సూచనలు తీసుకోవడం, ఆ సూచనలు పనికి వస్తే వాటిని నేను ఇంప్లిమెంటు చేస్తున్నాను. అదే మాదిరిగా అడ్మినిస్ట్రేషన్‌లో ఒక నీతివంతమైన, సమర్థవంతమైన మార్గంలో ముందుకు పోతున్నాను. రవీంద్రారెడ్డి గారు కలెక్టర్సు కాన్ఫరెన్సు ఎందుకు పెట్టారని అడిగారు. శ్రీ చెన్నారెడ్డి గారి టైములో ఒకసారే కలెక్టర్స్ కాన్ఫరెన్సు పెట్టారు. జనార్ధనరెడ్డి గారి టైములో ఒకసారే కలెక్టర్స్ కాన్ఫరెన్సు పెట్టారు. విజయభాస్కరరెడ్డిగారి టైములో రెండు సార్లు పెట్టారు. అడ్మినిస్ట్రేషన్ టోన్‌అప్ చేయడానికి, ఇంకా స్పీడ్ పొజిషన్ తీసుకురావడానికి ఐదు సార్లు కలెక్టర్స్ కాన్ఫరెన్సు పెట్టాము. మామూలుగా పిలవడం కాదు. టార్గెటు ఫిక్స్ చేసి, ఆ టార్గెట్ వాళ్లు అచీవ్ చేశారా లేదా అనేది నేను రివ్యూ చేస్తున్నాను. డెవలప్‌మెంటు యాక్టివిటిస్ పట్ల ప్రజలకు ఎన్నో ఆశలు కలిగాయి. మొదటిసారిగా ప్రజలలో ఒక అవేర్‌నెస్ క్రియేట్ చేయగలిగాము.

ఇంతవరకు ఉన్న ముఖ్యమంత్రులలో నేను యంగెస్ట్ ముఖ్యమంత్రిగా రావడం ప్రజలలో తిరిగే అవకాశం కలిగింది. నాకే ఒక్కొక్కసారి ఆశ్చర్యం వేస్తుంది. రవీంద్రారెడ్డి గారు కలెక్టర్స్ కాన్ఫరెన్సు ఎందుకు పెట్టారు? రివ్యూ ఎందుకు పెడతారు? అంటారు. జనార్ధనరెడ్డి గారు.. ఊరూరా తిరిగేస్తారు? మీరు ఎందుకు పోతారు? అంటారు. ఇక్కడ కూర్చొవద్దు అని ఇంకొకరు అంటారు. రివ్యూలు పెట్టొద్దని అంటారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు తీర్చడం కోసం నేను ఈ విధంగా పోతున్నాను. ఇవన్నీ మీరు అర్థం చేసుకొని, దీని రిజల్టు ఏవిధంగా ఉన్నాయో ఆలోచించవలసిందని మిమ్ములను కోరుతున్నాను. ఈ రోజు చాలామంది మాట్లాడుతూ, ప్రజల వద్దకు పాలనను అప్రిషియేట్ చేశారు. ఒకరిద్దరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాత్రం మొదటిసారి వాళ్లు కూడా ప్రజల వద్ద పాలనకు పోయారు. రెండో రోజు ఎన్ని సమస్యలు క్రియేట్ చేయాలో అన్నీ చేయడానికి ప్రయత్నం చేశారు. మూడవసారి సమస్యలు క్రియేట్ చేసినా ప్రజలు వినే పరిస్థితిలోలేరు. కాబట్టి మీరు సైలెంటుగా ఉండి, విషయాన్ని మరచి పోయినారని మీకు తెలియచేస్తున్నాను. ప్రజల వద్దకు పాలనలో 58,107 గ్రామాలకు అధికారులు, అనధికారులు పోగలిగారు. అంతేకాకుండా ఫైనాన్సు కమిట్‌మెంటు ఇష్యూస్ 56,702 రాగా, వాటిని ఎస్టిమేట్ చేసి వేరియస్ సోర్సుసెస్ ద్వారా 437 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

నాన్‌ఫైనాన్స్ కమిట్‌మెంటు ఇష్యూస్ 1,34,305 ఐడింటిపై చేసి, వాటిలో 90,650 సమస్యలు పరిష్కారం చేశాము. వీటన్నిటికీ రికార్డు ఇస్తాము. మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు. ఇంకా కొంచెం ఇన్‌ఫర్‌మేషన్ రావాలి. కంప్యూటర్ ప్లాపీలు తెప్పించి, ఏ ఊర్లో ఎక్కడ సమస్య పరిష్కారం చేశామో అవి అన్నీ కూడా మీకు ఇస్తాను. మీరు వెరిఫై చేసుకోండి. ఫ్యామిలీ నీడ్స్ 41,19,931 అర్జీలు వస్తే, 28,50,600 సమస్యలు పరిష్కారం చేశామని గర్వంగా మీకు తెలియచేస్తున్నాను. ఇప్పుడు 30 రూపాయలున్న ఓల్డేజీ పెన్షన్‌ను 75 రూపాయలు చేశాము. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే దానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా వేసుకొని 9 లక్షల మందికి ఇస్తున్నాము. మొదటిసారిగా 450 రూపాయల చొప్పున ఆగష్టు నుంచి గ్రామాల్లో డైరెక్టుగా బెనిఫిషరీస్‌కు అంచేశాము. వారు ఆనందంగా ఉన్నారు. ఈ పెన్షన్ పొందేవాళ్లందరికి సరిగా అందుతుందా లేక కరప్షన్ జరుగుతున్నదా అనే ఆలోచనతో డైరక్టుగా ప్రజల వద్దకు పాలనలో 5 లక్షల 50 వేల మందికి డైరెక్టుగా డిస్ట్రిబ్యూట్ చేశాం. మిగిలిన 3.5 లక్షల మందిలో ఎవరైనా ఎగ్జిస్టింగ్ లేకపోతే అవి క్యాన్సిల్ చేస్తున్నాము వాటిని మిగిలిన వాళ్లకు ఇవ్వమని చెప్పి డెరక్షన్ ఇచ్చాము. 9 లక్షల మందికి డైరెక్టుగా డబ్బులు ఇస్తే, వాళ్లు ఎంత అనందపడతారో మీరు ఆలోచించండి. అదే విధంగా మెటర్నిటి బెనిఫిట్స్, ఇళ్ల పట్టాలు ఇవన్నీ ఇంతకు మునుపు అధికారులు ఎక్కడెక్కడో మిడిల్ మెన్‌కి ఇచ్చేవారు. నేను హైదరాబాద్‌లో చాలా మీటింగులలో చెప్పాను. మీరెవరూ అనధికారులకు, మధ్య దళారీలకు పైసా కూడా ఇవ్వవద్దు. ఇస్తే మీకు క్యాన్సిల్ చేస్తానని బహిరంగముగా చెప్పాను.

జనం దీనిని ఆనందముగా రిసీవ్ చేసుకున్నారు. డైరెక్టుగా బెనిఫిషియరీలకు అసెన్డ్‌లాండ్స్, డెలివరీ ఆఫ్ హవుస్‌సైట్స్ ఇస్తున్నాం. నా ఉద్దేశం ఒక్కటే – దళారీల వ్యవస్థ పోవాలి. నిజమైన పేదవారికి న్యాయం జరగాలి. అధికారులు గ్రామాలకు పోవాలి. ఇంతకుముందు మనకు ఒక సంప్రదాయం ఉంది. ఎన్నికలలో వెళ్లడం, తిరిగి ఎన్నికలు వచ్చాకనే మళ్లీ గ్రామాలకు పోయే సంప్రదాయం ఉంది. నేను ఈ రోజు గర్వముగా చెప్పగలుగుతున్నాను. మా శాసన సభ్యులు, ఎంపిలు, జడ్పీటీసీలు గ్రామాలకు మూడు సార్లు, నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజల దగ్గరకువెళ్లాం. ఒకసారి శ్రమదానం కింద గ్రామాలకు వెళ్లారు. మీరు అధికారములో ఉన్న అయిదు సంవత్సరాలలో ఎన్ని సార్లు ప్రజల దగ్గరకు పోయారు? ఎన్ని సార్లు ప్రజల సమస్యలను పరిష్కారం చేశారని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీరు శ్రమదానాన్ని కూడా క్రిటిసైజ్ చేశారు. నాకు ఆశ్చర్యం వేస్తుంది. ఒక మంచి ఉద్దేశముతో, మంచి మనస్సుతో, ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారంటే దానినీ క్రిటిసైజ్ చేస్తున్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ శ్రమదానములో పార్టిసిపేట్ చేయమని ప్రకటించింది. అయితే కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో పనిచేశారు. నేను వరంగల్లు జిల్లాలో నర్సంపేట వెడితే అక్కడ ఒక కాలేజ్ బిల్డింగ్‌కి ఫౌండేషన్ వేశారు.

(ఇంటరప్షన్స్)

జనగామ, ఇంకా రెండు మూడు దిక్కులకు కూడా వెళ్లాను. నేను అక్కడికి పోతే నాకు ఎంత ఆశ్చర్యం వేసిందంటే.. అన్ని రాజకీయ పార్టీలు ఫ్లాగ్స్, బేనర్స్ కట్టుకొని శ్రమదానం చేశారు. మీ కాంగ్రెస్ వారు కూడా బ్రహ్మాండముగా శ్రమదానం చేయడమే కాకుండా బోర్డు పెట్టుకొని మరీ శ్రమదానం చేశారు. నేను ఎందుకు ఈ విషయం చెపుతున్నాను అంటే అక్కడ శ్రమదానం

చేయకపోతే ప్రజలలో చులకనయిపోతారని, ప్రజలు వారిని బహిష్కరిస్తారనే భయంతో వారు శ్రమదానం చేశారు. మనం హైదరాబాద్‌లో కూర్చుని మాట్లాడతాము గానీ, గ్రామాలలో ఉండే వారు మన కంటె బాగా ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ వారు ఇంకా కొన్ని డౌట్స్ కూడా ఎక్స్‌ప్రెస్ చేశారు. శ్రమదానం గురించి రవీంద్రరెడ్డిగారు మాట్లాడినప్పుడు గ్రామీణ క్రాంతి పథకం లాంటిదే అన్నారు. కానీ, ఇది గ్రామీణ క్రాంతి పథకం మాదిరిగా ఈ కార్యక్రమాన్ని మేము చేపట్టలేదు. ఎవరినీ ఫోర్స్ చేయలేదు. ఎవరిపైనా ఒత్తిడి తేవడం లేదు ఎవరైనా వాలంటరీగా వస్తే వారిచేతే పనిచేఇస్తున్నాము తప్ప ఎక్కడా రికార్డ్స్ కోసం పని చేయించడం లేదు. ఈరోజు రాష్ట్రములో సుమారు 26 వేల పనులు స్టార్ట్ చేశాం. రూ.72 కోట్ల వర్క్ పనులు చేశారు. దీనిలో 50 శాతం ప్రజలే కంట్రిబ్యూషన్ చేశారు. మేము ఎన్నికల కోసం ఇదంతా చేసున్నామనీ ఆరోపించారు. నేను ఒకటే మీకు విజ్ఞప్తి, చేస్తున్నాను. ఎన్నికలు ఏప్రిల్‌కి అయిపోతాయి, మ్యాగ్జిమమ్ మే సెకండ్‌కి అవుతాయి. మే తరువాత శ్రమదానం కార్యక్రమాన్ని, ప్రజల వద్దకు పాలనను మూడు నెలలకు ఒకసారి చేపట్టి తీరతాం. ఇప్పుడే ఎనౌన్స్ చేస్తున్నాను. కెనాల్స్, ఫీల్డ్ – కెనాల్స్, డ్రైయిన్స్ పనులను రైతులందరిని సమీకృతం చేసి శ్రమదానం కింద మే నెలలో చేఇస్తామని హామీ ఇస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఓకె. జూన్‌లో పెడతాము. నేను ఈసారి మాత్రం కాంగ్రెస్ మిత్రులను కూడా పార్టిసిపేట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికైనా మీరు రియలైజ్ అవుతారని అనుకుంటున్నాను. నిన్న చెప్పాను. ఈ సంవత్సరం పంచాంగములో క్లియర్‌గా చెప్పారు. అన్ని రాష్ట్రాలు సుభిక్షముగా ఉంటాయి. కాంగ్రెస్ పార్టీకి ఇక పెద్దగా పని ఉండదు. ఇవాళ అసెంబ్లీలో చాలా మంది మిత్రులు రాలేదు. అంటే వారంతా ముందుగానే రిలాక్స్ అయిపోయినట్లు ఉన్నారు. ఇప్పుడే రెస్ట్ తీసుకునేటట్లు ఉన్నారు. ఆ ఆశలు ఏమీ వద్దు. ఈసారి మీరు వచ్చే అవకాశాలు లేవు, అక్కడా లేదు, ఇక్కడా లేదు, ఎక్కడా ఉండదు. రెస్ట్ మాత్రం పూర్తిగా ఉంటుంది. ఆ బాధ ఏమీ అవసరం లేదు.

(ఇంటరప్షన్స్)

ఈరోజు పెద్దలందరూ చెప్పారు. రెండు రూపాయల కిలో బియ్యం కొరకు, రేషన్ కార్డ్స్ కోసం 12 సంవత్సరాలుగా జనం కోరుతున్నారు. మేము కూడా గతంలో ఏజిటేషన్ చేశాము. ఎన్నో సందర్భాలలో అడిగాము. ఎప్పుడూ మీరు కన్‌సీడ్ చేయలేదు. ఈరోజు, గోపాలకృష్ణారెడ్డి గారు చెప్పినట్లు ఉన్న కార్డులు కొన్ని తీసివేశారు. దీనిపైన ఏజిటేషన్ చేస్తే, తరువాత కొన్ని కార్డులు ఇచ్చారు. మొత్తం మీద రేటు పెంచారు. ఎన్ని చేయాలో అన్నీ చేసి మొత్తం ఆర్థిక వ్యవస్థను, పేదవారిని ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెట్టారు. దీనికి తగిన ఫలితం కూడా అనుభవించారు. ఇప్పుడు మిత్రులు జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ మేము ఎక్కడా కార్డులు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికి 15,01,831 వైట్ కార్డ్స్, పింక్ కార్డ్స్ 56,72,053 ఇచ్చాము. మొత్తము 21,73,844 కార్డ్స్ ఇచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీదే. ఇంకా అనుమానం ఉంటే కంప్యూటరైజ్ చేసి ఏ ఊళ్లల్లో ఎక్కడ ఇచ్చామో టోటల్‌గా అడ్రస్‌లతో సహా అన్ని రాజకీయ పార్టీలకు పంపిస్తాను.నేను ఒట్టి మాటలు చెప్పడం లేదు. ఈ డేటా టోటల్‌గా కంప్యూటరైజ్ చేస్తున్నాము. ప్రజల వద్దకు పాలనప్పుడు కొంతమంది కార్డులు కావాలని అడగడం జరిగింది. ఇన్‌ఫర్‌మేషన్ రెండు, మూడు రోజులలో వస్తుంది. నేను మీకు అందరికీ ఎక్కడెక్కడ ఇచ్చామో

కంప్యూటర్ ఫ్లాపీలో టోటల్ అడ్రసులతో సహా పంపిస్తానని హామీ ఇస్తున్నాను. అదే మాదిరిగా హౌసింగ్ గురించి మాట్లాడారు. నేను ఇదే హౌస్‌లో చెప్పాను. మొదట మూడు లక్షల ఇళ్లు కడతామని ఆ రోజే చెప్పాం. అవిగాక, ఇంకొక 42 వేలు పెంచాము. అర్బన్ హౌసింగ్ కింద 50 వేలు కట్టాము. మొత్తం కలిసి నాలుగు లక్షల ఇళ్లు ఈ సంవత్సరమే స్టార్ట్ చేస్తాం.

(ఇంటరపన్స్)

మీకు కనపడవు. అధ్యక్షా, వీరికి కనపడవు. నేను ఒకే విషయం చెపుతున్నాను. వారు దానిని డిస్‌ప్యూట్ చేస్తారని నాకు తెలుసు. ఆ లిస్ట్ కూడ మీకు సబ్మిట్ చేస్తాను. ఎక్కడెక్కడ ఏ స్టేజ్‌లో ఉన్నాయో కూడా కంప్యూటరైజ్ చేస్తున్నాం. నాలుగు లక్షల ఇళ్లు ఏ ఏ స్టేజ్‌లలో ఉన్నాయో, ఏ ఏ గ్రామాలలో ఉన్నాయో టోటల్‌గా నేను మీ పార్టీకి లిస్ట్ పంపిస్తాను. మిమ్ములను వెరిఫై చేసుకోమని కోరుతున్నాను. ఎందుకంటే నాకు ఒక అనుమానం ఉంది. మీ ఉద్దేశాలను పేపర్స్‌లో స్టేట్‌మెంట్స్‌గా ఇచ్చేసి మళ్లా పట్టించుకోకుండా పోవడం మీకు అలవాటు, నా అలవాటు అది కాదు.

(ఇంటరప్షన్స్)

క్వశ్చన్ అడగడం, సమాధానం చెప్పడం కాదు. లాస్ట్‌లో మీరు అడిగితే చెపుతాను. ఒక పద్ధతి ప్రకారం మనం అసెంబ్లీని నడుపుకోవాలి. మీరు అడక్కుండానే నేను సమాధానం చెపుతాను, నన్ను చెప్పనివ్వండి. ఏమైనా తప్పులు ఉన్నా, డిస్‌ప్యూట్స్ ఉన్నా క్లారిఫికేషన్స్ అడగండి. నేను ఆన్సర్ చేయడానికి సిద్ధముగా ఉన్నాను. ఈ నాలుగు లక్షల ఇళ్ల డేటా కూడా మీకు ఇస్తాను. హౌసింగ్‌సైట్స్ గురించి ఈ హౌస్‌లో చెప్పాను. మొట్టమొదటిసారిగా ఎండోమెంట్స్ లాండ్స్ కూడా అడ్వాన్స్ పొసెషన్ తీసుకొని ఇంటి జాగాలు ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ లాండ్ ఎక్కడ ఉన్నా ఇంటి జాగాలకు పట్టాలు ఇచ్చాము. అంతేకాకుండా అసైన్‌మెంట్‌కు రు. 75 కోట్లు ఖర్చుపెట్టి లాండ్ ఎక్విజిషన్ తీసుకొని ఆ లాండ్‌కి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి 3,90,000 పట్టాలు రాష్ట్రములో డిస్ట్రిబ్యూట్ చేశాము. ఈ నెలాఖరుకల్లా 1,10,000 డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. మొత్తం అయిదు లక్షల ఇంటి జాగాలను ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూట్ చేసిన ఘనత మాకే దక్కింది. దీని కంప్యూటర్ డాటాను వేరిఫై చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు మేము 64,600 ఎకరాల ప్రభుత్వ భూమిని పంచడం జరిగింది. నేను కమ్యూనిస్టు మిత్రులతో కూడా చెప్పడం జరిగింది. సర్‌ప్లస్ ల్యాండ్‌ను 8 వేల ఎకరాలు పంచాం. నిజాం షుగర్స్‌కు సంబంధించిన భూముల విషయంలో ఆందోళన చేశారు. ఎక్ట్రీమిస్ట్స్ కూడా ఆందోళన చేశారు. ఎప్పటినుంచో పెండింగులో వున్న అంశాన్ని సాల్వ్‌చేసి సుమారు 80 కోట్ల రూపాయల విలువచేసే 8 వేల ఎకరాల భూమిని వాళ్లకు ఇచ్చాం. ఆ పనిచేయడానికి మీకు మనసురాలేదు, కానీ మేము ఆ పని చేశామని గర్వంగా చెప్పుకొంటున్నాం.

అదేమాదిరిగా చెన్నమనేని రాజేశ్వరరావుగారి ఊరు. అక్కడ సుమారు 2500 పట్టాలు ఇంటి స్థలాలు ఒకేరోజు పంచాం. ఈ విధంగా రాష్ట్రంలో ఎప్పటినుంచో ఉన్న ఇష్యూస్‌ను ఫైనలైజ్ చేశాం, ల్యాండ్స్‌ను డిస్ట్రిబ్యూట్ చేశాం. ఇక రెగ్యులరైజేషన్ ఆఫ్ హౌస్ సైట్స్ విషయంలో క్లియర్‌గా చెప్పాను. ఇంకా ఎక్కడైనా ఉంటే ఎం.ఎల్.ఏ.లు నా దృష్టికి తీసుకురండి. ఒకవేళ ఎక్కడైనా రెగ్యులరైజ్ కాకుండా ఉండిఉంటే, జెన్యూన్ పార్టీస్ ఉంటే రెగ్యులరైజ్ చేసాము, హౌస్ సైట్స్

మిగిలిఉంటే జెన్యూన్‌గా అర్హులైన పేదవారికి ఇస్తాం. కానీ, గవర్నమెంట్ భూములలో గుడిసెలు వేస్తే వారిని క్షమించే ప్రసక్తిలేదు.

ఇకపోతే ఈ రోజున 35 లక్షల ఎకరాలు జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కిందికి తీసుకువచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇప్పటికి 750 గ్రామాలలో 5 లక్షల 30 వేల ఎకరాలను జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కింద కవర్ చేశాం. వన సంరక్షణ సమితిని కూడా ఫామ్ చేయడం జరిగింది. మా కార్యక్రమాల గురించి చాలామందికి చాలా అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఇంతకుముందెప్పుడూ మీకు ఇంత పెద్ద కార్యక్రమాలను చూసిన అలవాటు లేదు. వాటికి డబ్బులు ప్రొవైడ్ చేస్తున్నాం. వరల్డ్ బ్యాంక్ ఫండ్స్‌ను ఇ.ఐ.ఏ.ఎస్.జె. ఆర్.వై.కి గానీ ప్రభుత్వం ఖర్చు పెట్టే డబ్బును దానికి డైవర్ట్ చేసి ఖర్చు చేస్తున్నాం. రాబోయే సంవత్సరంలో సుమారు 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని ఆలోచిస్తున్నాం. రాబోయే సంవత్సరాలలో జాయింట్ ఫారెస్ట్ మెనేజ్‌మెంట్ కింద కార్యక్రమాలను కంప్లీట్ చేస్తాం. మేము రూల్స్ ప్రకారం పోతున్నాం. కేంద్రానికి ఒక అప్లికేషన్ పంపించడం జరుగుతుంది. నేను కలెక్టర్స్ కాన్ఫరెన్సులో క్లియర్‌గా చెప్పాను. కేంద్ర ప్రభుత్వం ఏ.ఓ.ఆర్ ఫండ్ ప్రకారం పోతున్నాం. రూల్ ప్రకారం పోయినంత వరకూ నేను ఎవరికీ భయపడను. కాబట్టి మీరంతా ఈ మంచిలో పాలుపంచుకోండి. రవీంద్రారెడ్డిగారు నాకు మంచి మిత్రుడు. అయితే ఎలక్షన్స్ వస్తున్నాయి కాబట్టి రాజకీయంగా మాట్లాడుతున్నారు. మంచిని అభినందించడం నేర్చుకొమ్మని వారిని కోరుతున్నాను.

అట్లాగే ప్రొహిబిషన్ గురించి చాలా మంది మాట్లాడారు. ప్రొహిబిషన్ నూటికి నూరుపాళ్లు సక్సెస్ అయిందని నేను ఎన్నడూ చెప్పలేదు. అయితే నేను కొన్ని గ్రామాలకు వెళ్లినప్పుడు ఆ గ్రామాలలో ఇంకా దొంగసారా అమ్ముతున్నారని నాతో చెప్పగా, దానిని అడ్డుకోవలసిందిగా నేను వారిని కోరాను. మొట్టమొదటిసారిగా హెల్త్ పర్మిట్స్‌ను కూడా రద్దుచేశాం, యాక్టును కూడా మార్చాం. ఫస్ట్ టైం ఎవరైనా దొరికితే 3 నుంచి 6 రెట్ల జరిమానా వరకు ఫైన్ వేయాలని, రెండవసారి దొరికితే 6 నుండి 12 టైమ్స్ ఫైన్ వేయమన్నాం. అంతేకాకుండా 23 జిల్లాలలో 106 సబ్ కోర్ట్స్ పెట్టి ఇలాంటి కేసులన్నింటినీ ట్రయల్‌చేస్తున్నాం. సంపూర్ణ మద్యపాన నిషేధం నూటికి నూరుపాళ్లు సక్సెస్ అవుతోందని మేము చెప్పడంలేదు. అయితే మేము సిన్సియర్‌గా చేయవలసింది చేస్తున్నాం, ఎక్కడైనా 5 నుంచి 10 శాతం ఫెయిల్యూర్స్ ఉంటే అసలు టోటల్ ప్రోగ్రామే ఫెయిల్ అయిందని చెప్పడం మంచిదికాదు. మేము సిద్ధాంతపరంగా పోరాడుతున్నాం, దానిలో కొన్ని కష్టాలు ఉన్నాయని అందరికీ తెలుసు....

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్: ప్రొహిబిషన్ టోటల్‌గా అమలు జరుగుతోందా?...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను ఒకటే చెపుతున్నాను. సక్సెస్ అయిందో లేదో ప్రజల్లోకి పోదాం. ఇదివరకు మనం నియోజకవర్గాలలోకి వెడితే పట్టపగలే త్రాగివచ్చేవారు కానీ, ఈనాడు ఒకరో, ఇద్దరో దొంగతనంగా త్రాగవచ్చు తప్ప సంపూర్ణ మద్యపాన నిషేధంవల్ల ఆర్థికంగా ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయి, మహిళలు బాగుపడ్డారు. ఎన్నో గ్రామాలు బాగుపడ్డాయని

మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధం విఫలమైందన్న అభిప్రాయాన్ని కల్పించడానికి కొంతమంది కావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు మన రాష్ట్రానికి అనేక రాష్ట్రాలనుంచి దొంగతనంగా సరకు వస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఎట్టి పరిస్థితులలోనూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కంటిన్యూ చేయాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అయితే, ఈ సందర్భంలో ఎన్ని సమస్యలు ఎదురవుతున్నాయో మీకు తెలుసు. కొంతమంది రాజకీయంగా దీనిని ఫెయిల్ చేయాలని చూస్తున్నారు. అయినా మేము ముందుకుపోతున్నాం. మీరు మద్యపాన నిషేధం ఫెయిల్ అయిందని ఎన్నోసార్లు విమర్శిస్తున్నారు కదా, ఒక్క కేసునైనా పట్టించారా అని అడిగితే రవీంద్రారెడ్డిగారు.. నేను చెప్పాను. కానీ ఏమీ చర్య తీసుకోలేదు. మీరు నాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వండి. నేను హామీ ఇస్తున్నాను, మీరు ఎక్కడికి పొమ్మంటే అక్కడికి పోలీసుల్ని పంపించి, ఏ మనిషి దగ్గరకంటే ఆ మనిషి' దగ్గరకు పంపించి వెరిఫై చేఇస్తాను.

(అంతరాయము)

ఆర్.టి.సి. బస్సులలో రిజర్వేషన్, ఫెయిర్‌ప్రైస్ షాపులకు రిజర్వేషన్స్, అంతే కాదు వీళ్లకు కావలసిన ఆర్థిక సహాయం కానీ, కాలేజీల్లో సీట్లు కానీ నెక్స్ట్ ఎకడమిక్ ఇయర్ నుంచి 33 1/3 వంతు రిజర్వేషన్స్ ఇలా.. అన్నింటికీ జీ.ఓ.లు ఇష్యూ చేశాము.

అదే విధంగా ఉమన్ ఎంపవర్‌మెంట్ గురించి జనార్ధన్ రెడ్డిగారు చెప్పారు. ఊరికే చెప్పారు ఎక్కడ ఉద్యోగాలు ఇస్తున్నారు? అన్నారు. కానీ, ప్రతి దానికీ ఆర్డర్స్ ఇవ్వడం నా అలవాటు. మహిళలకు రిజర్వేషన్స్, ఆర్.టి.సి. బస్సులలో రిజర్వేషన్, ఫెయిర్‌ప్రైస్ షాపులకు రిజర్వేషన్స్, అంతే కాదు వీళ్లకు కావలసిన ఆర్థిక సహాయం కానీ, కాలేజీల్లో సీట్లు కానీ నెక్స్ట్ ఎకడమిక్ ఇయర్ నుంచి 33 1/3 వంతు రిజర్వేషన్స్ ఇలా.. అన్నింటికీ జీ.ఓ.లు ఇష్యూ చేశాము. ఇప్పటికే ఆర్.టి.సి కండక్టర్స్ రిక్రూట్‌మెంట్ 6 జిల్లాలో కంప్లీట్ చేశాము. మొత్తం 900 మందిని చేస్తే, 245 మందిని మహిళా కండక్టర్లుగా రిక్రూట్ చేశాము. వారందరికీ పోస్టింగ్స్ ఇచ్చాము. జీ.ఓ.లు ఉన్నాయి. రేపే ఒక సెట్ మీకు పంపిస్తాను. ఎక్కడ ఏ డిపార్టుమెంట్‌లో ఇంప్లిమెంట్ చేయకపోయినా నా దృష్టికి తీసుకు రండి. వాళ్ల పైన యాక్షన్ తీసుకుంటాం. మాటలు చెప్పడం నా అభిమతం కాదు. ఏదయితే చెప్పానో అది చేసి పంపిస్తాను. మార్నింగ్ జీ.ఓ.లు ఇవ్వలేదని కూడా మీరు అన్నారు. టోటల్‌గా ఆ జీ.ఓ.లు మీకు పంపుతాను. ఈరోజు ఉమెన్ ఎంపవర్‌మెంట్ గురించి ఈ ప్రభుత్వం ఎంతో చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఏమి చేయాలో అది రేపు సవరేట్‌గా మాట్లాడదాము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అన్నిట్లో 33 శాతం రిజర్వేషన్స్ తెచ్చామని నేను గర్వంగా చెబుతున్నాను. మనను చూసి మధ్యప్రదేశ్, కేరళ, కర్ణాటక వాళ్లు కూడా చేశారు. అన్ని రాష్ట్రాలలో 1/3 అమలయ్యే రిజర్వేషన్స్ రోజు దగ్గరలోనే ఉంది. అదే మాదిరిగా, యూత్ పాలసీ గురించి క్రిటిసెజ్ చేశారు. ఒక్కోసారి నాకు బాధ అనిపిస్తుంది. మీ ముఖ్యమంత్రి చెన్నా రెడ్డిగారు ఉన్నప్పుడు సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. కేంద్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి కోటి అన్నారు. అవి అమలు కాలేదు. అందుకని నేను లక్ష ఇస్తాను.. కోటి ఇస్తాను అంటూ ఏమీ చెప్పలేదు. నేను ఏ పని చేయలనో అదే చెప్పాను. నిరుద్యోగ యువత ఇంటర్వ్యూ కోసం ఎక్కడకయినా పోతామంటె ఆర్టీసీ బస్‌లో ఫ్రీగా ఎలా చేస్తాము అన్నాము. దానికి

ఆర్డర్స్ ఇష్యూ చేశాము. అలా వెళ్లినప్పుడు ఖర్చుల కోసం రూ.25లు ఇస్తామని కూడా అన్నాము. దానికీ జి.ఓ ఇష్యూ చేశాము. అదే విధంగా ఏ.పి.పి. ఎస్.సి ఎగ్జామ్ అన్నిటికీ రిజిస్ట్రేషన్ ఫీ తీసేస్తూ జి.ఓ. ఇష్యూ చేశాం. ఈరోజు కేవలం ప్రభుత్వమే ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేయలేదు. అది మీరు కూడా చేయలేదు. కానీ, ఈరోజు 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాము. 13 వేలు బ్యాక్‌లాగ్ ఎస్.సి., ఎస్.టి. పోస్టులు భర్తీ చేశాం. 25 వేల టీచర్ పోస్టులు శాంక్షన్ చేశాము. అరేంజ్‌మెంట్స్ అయ్యాయి. రిటెన్ ఎగ్జామ్ కంప్లీట్ అయింది. ఇంటర్వ్యూలు త్వరలో జరపబోతున్నారు. మీ గవర్నమెంటు హయాంలో ఒక్క టీచర్ పోస్టు అయినా ఇచ్చారా? 5 సంవత్సరాలలో ఒక్కటీ ఇవ్వలేదు.

(చప్పట్లు)

అదే మాదిరిగా యువత కోసం వచ్చే బడ్జెట్‌లో రూ.150 కోట్లు పెట్టాలని ఫస్ట్ టైం తెలుగు దేశం పార్టీ ఆలోచించింది. మీరు ఇలా ఎప్పుడు ఆలోచించ లేదు. గ్రామాలలో యూత్ అసోసియేషన్స్ పెట్టి నిరుద్యోగులంతా వాటిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెబుతున్నాం. రాబోయే రోజులలో గవర్నమెంట్ ఆ యూత్ అసోసియేషన్స్‌ను అండర్‌టేక్ చేసుకునే విధంగా జీవో ఇవ్వబోతున్నాము. బోర్ రిపేర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్స్, రోడ్డు వేయడం వంటి చిన్న చిన్న పనులు గవర్నమెంటు పనులన్నీ వాళ్లకే అప్పచెప్పబోతున్నాము. మొత్తం ఎంప్లాయ్‌మెంట్ ప్రభుత్వమే క్రియేట్ చేయలేదు. అయితే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ మాత్రం క్రియేట్ చేయవచ్చు. అలాగే ఎస్.సి., ఎస్.టి., బి.సి ఆర్గనైజేషన్స్‌కు కూడా 50 శాతం డబ్బు ఇస్తాం. ప్రతి సంవత్సరం అన్ని మండల కేంద్రాలలో, బ్లాకు హెడ్ క్వార్టర్స్‌లో ట్రయినింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్స్ పెట్టి వాళ్లకు ట్రయినింగ్ ఇస్తున్నాం. వీటిని ఇండస్ట్రీస్‌తో టయప్ చేసి ఎంప్లాయిమెంట్ ఇస్తున్నాం. దీనికంటే ఇంకా మంచి పాలసీ ఉంటే జనార్ధన్ రెడ్డిగారు సెలవిస్తే, దానినీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

నేను ఈ పాలసీ ఎనౌన్స్ చేశాను. వారు (కాంగ్రెస్ వారు) ఏ సూచనలూ ఇవ్వలేదు. ఇప్పుడు ఈ పాలసీ మీద మాట్లాడుతున్నారు కాబట్టి ఇప్పుడు మీరు సజెషన్స్ ఇచ్చినా నేను తీసుకుంటాను. ఈ రోజున మైనారిటీలకు కూడా ప్రభుత్వం చేసినంత గతంలో ఎవరూ చేయలేదు. రూ.4 కోట్లు బడ్జెట్‌లో ఉంటే దానిని రూ.25 కోట్లు చేస్తున్నాము. అదే మాదిరిగా వక్ఫ్ ప్రాపర్టీస్ కొరకు ఒక కోటి రూపాయలు పెట్టి వాళ్లు ఏదయినా రిపేర్లు చేసుకోడానికి ఇస్తున్నాము. 10 శాతం ఇళ్లు ఇచ్చాము. హౌస్ సైట్స్ కూడా వాళ్లకు కేటాయించాము. హైద్రాబాద్‌లో ఉర్దూ భవన్ ఇచ్చాము. ఇదే కాదు, మూడు రీజియన్స్‌లో మూడు ఐ.టి.ఐ. కాలేజీలను, మూడు పాలిటెక్నిక్ కాలేజీలను పెడుతున్నాము. ఉర్దూ టీచర్స్‌లో సుమారు 700 పోస్టులకు పైన ఫిలప్ చేస్తున్నాం. ఇదే కాంగ్రెస్ పార్టీనాయకులు అపోజిషన్‌లో ఉన్నప్పుడు "ఉర్దూ బచావో" అని చార్మినార్ దగ్గర, తెలుగుతల్లి విగ్రహం దగ్గర యాజిటేషన్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మరచిపోయారు. 8 జిల్లాలలో ఉర్దూ లాంగ్వేజీని సెకెండ్ లాంగ్వేజీగా చేసిన ఘనత కూడా మాకే దక్కింది. గవర్నర్ ప్రసంగంలో వెనుకబడిన వర్గాల గురించి ఎక్కువగా మెన్షన్ చేయలేదని బోడెపూడి వెంకటేశ్వరరావుగారు అన్నారు. అది నిజం కాదు. గవర్నర్‌గారి ప్రసంగంలో 11వ పేజీ చూస్తే తెలుస్తుంది. వెనుకబడిన వర్గాల వారిలో నేత పని వారు, కుమ్మరులు, దర్జీలు, మత్స్యకారులు గీత పని వారు, గొర్రెల పెంపకందార్లు, కమ్మర్లు, వడ్రంగులు, రాళ్లు కొట్టే వాళ్లు మొదలైన అన్ని

చేతి వృత్తుల వారి గురించి మెన్షన్ చేశాము. మెన్షన్ చేయడమే కాదు, రూ.147 కోట్లు, ఫస్ట్ టైమ్ ఇన్ ద హిస్టరీ, వాళ్ల వృత్తులు చేసుకోవడం కోసం ఆర్థిక సహాయం ఇచ్చాము.

మీకు (కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి) నవ్వుగానే ఉంటుంది. మీరు ఎప్పుడూ చేయలేదు కాబట్టి మీకు అన్నీ ఆశ్చర్యంగానే ఉంటాయి. ఎవ్వరూ చేయరని మీరు అనుకుంటారు. మేము చేస్తూ ఉంటే మీరు చూస్తూ, ఉండండి నవ్వుతూ ఉండండి. మొత్తం ఇంప్లిమెంట్ అవుతాయి. ఏమీ బాధ లేదు. (డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని కాంగ్రెస్ సభ్యులు కామెంట్ చేశారు) డబ్బులు దాని ఇష్ట ప్రకారం వస్తాయి. ఎక్కడి నుంచి వస్తాయో కూడా మీరు చూస్తారు. అవి వచ్చి తీరుతాయి. అదే మాదిరిగా ఈ రోజు రూ.50 కోట్లు ఖర్చు పెట్టి 10 వేల బోర్వెల్స్ బి.సి.ల కోసం వేఇస్తున్నాము. దీనికి డబ్బులు శాంక్షన్ అయ్యాయి. జీ.ఓ. ఉన్నది. ఫండ్స్ ఉన్నాయి. ఇవి కూడా ఖర్చు పెడుతున్నాం.

అదేవిధంగా మిగిలిపోయిన ఇతర వెనకబడిన వర్గాలను ఆదుకోవడం కోసం కూడా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ఫస్ట్ టైమ్ ఈ హౌస్‌లోని వెనుకబడిన వర్గాలు కూడా ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. ఇంతకు మునుపు పోస్టులు ఎప్పటికప్పుడు ఫిలప్ చేసి ఉంటే బ్యాక్‌లాగ్ అనేది ఉండేది కాదు. ఈ రోజు ఎస్.సి., ఎస్.టిలకు రిజర్వేషన్స్ ఏ విధంగా ఇచ్చామో, ఆ విధంగా వెనుకబడిన వర్గాల పోస్టులన్నీ వాళ్లకే పెట్టి, అవసరం అయితే క్యారీఫార్వర్డ్ సిస్టం తెచ్చిన ఘనత మాకే దక్కిందని గర్వంగా చెబుతున్నాను. ఒకప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం లా ఆఫీసర్స్ విషయంలో బి.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు దానిని తీసి వేసింది. అప్పుడు ఇక్కడున్న కాంగ్రెస్ వారు మంత్రులుగానూ ఉన్నారు. మేము ఆరోజు పోరాడినా, వారు సమాధానం చెప్పలేదు. ఆ రోజున వారి మంత్రి 'నో పాజిబిలిటీ ఫర్ రిజర్వేషన్' అని మాట్లాడిన మాటలు ఇప్పటికీ మేము మరచిపోలేదు.

ఆ రోజు బి.సి., ఎస్.సి., ఎస్.టి.లను కించపరిచే విధంగా, వాళ్లకు మెరిట్ లేని విధంగా, వాళ్లంతా పనికిరాని వారు అనే విధంగా వారు మాట్లాడిన మాటలు ఇంకా గుర్తున్నాయి. ఈ రోజు మేము మహిళలనూ లీగల్ ఆఫీసర్స్‌గా పెట్టాం. వాళ్లకు అవకాశం ఇస్తే, మనకంటే తెలివయిన వాళ్లుగా తయారు అవుతారనే ఉద్దేశ్యంతో ఈరిజర్వేషన్స్ పెట్టాం. జుడిషియల్ ఆఫీసర్స్ విషయంలో కూడా రిజర్వేషన్స్ పెట్టాం. లీగల్ ఆఫీసర్లలోనే గాకుండా హైకోర్టు జడ్జిలలో కూడా రిజర్వేషన్ పెట్టాం. అదే మాదిరిగా షెడ్యూల్డ్ కులాల బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్ చేస్తున్నాము. అన్ని జిల్లాలో అంబేద్కర్ భవనాలు కట్టించి వాటిలో కోచింగ్ సెంటర్స్ పెట్టిస్తున్నాం. ట్రైఫెడ్ దగ్గర నుంచి ట్రైబల్స్ కోసం రూ.185 కోట్లు తెప్పించి ఎకనమిక్ యాక్టివిటీస్ మొదలు పెడుతున్నాం. 'హరిజన' అనే పదాన్ని తీసివేసి ఎస్.సి.గా మార్చాము.

అలాగే డ్రైవర్స్‌కు ఇన్యూరెన్స్ పాలసీ పెట్టాము. ఈ రోజు 5 లక్షల మంది డ్రైవర్స్‌కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. ఆ రోజు సైక్లోన్ వస్తే సర్కార్ అంతా తిరిగాము. ఆంధ్ర రాష్ట్రానికి మూడు సార్లు సైక్లోన్ వస్తే, చూడడానికి కూడా ప్రధానమంత్రి రాలేదు. నేను ఇన్‌వైట్ చేసినా ఆయన రాలేదు. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని మాట్లాడారే తప్ప కేంద్రం ఇవ్వలేదని ఒక్క మాట వారు కాంగ్రెస్‌వారు మాట్లాడారా

అని అడుగుతున్నాను. ఇది వారే ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. అదే మాదిరిగా ఈ రోజు నాలుగు జిల్లాలో కరువు వున్నది. వారు అడగకుండానే ఈ నాలుగు జిల్లాలను కరువు జిల్లాలుగా డిక్లేర్ చేసి, డబ్బులు కూడా రిలీజ్ చేయడం జరిగింది. ఈ జిల్లాలో పని కల్పించడం, త్రాగునీటి సమస్యను పరిష్కారం చేశాం. అవసరం అయితే ఎన్ని కోట్లు అయినా ఖర్చు పెట్టి కరువు ప్రాంతాలను ఆదుకొంటాం. డ్రింకింగ్ వాటర్ విషయంలో ఇప్పటికే వారు రిజల్ట్ చూసి ఉంటారు. సమ్మర్‌లో ఎక్కడా బోర్‌లు రిపేర్లకు గురి కాకుండా సర్వే చేయమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడంతోబాటు పైప్‌లైన్ల కోసం, స్పేర్ పార్ట్స్ కోసం ఎంత డబ్బులు అయినా ఇస్తామని చెప్పడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ నుంచి నవ్వులు)

శ్రీ కె. బాపిరాజు: లాస్ట్ టైమ్ ఎంత డబ్బు ఇచ్చారు? డబ్బులు ఎలాట్ చేశామన్నారే కానీ డబ్బులు ఇవ్వలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: చెప్పడం కాదు బాపిరాజుగారూ, చేస్తున్నాము. ఎలక్ట్రిసిటీ విషయంలో నేను గర్వంగా చెబుతున్నాను. ఆ రోజు 9.00 గంటలు కరెంటు ఇచ్చి తీరుతానని చెప్పాను. ఆ విధంగానే కరెంటు ఇచ్చాం. నేను ఒక్కటే వారిని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఎక్కడయినా సరే, కరెంట్ లేకుండా ఒక ఎకరా ఎండిపోయి ఉంటే నేను చర్య తీసుకుంటాను. 16 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చాము. దానిలో 9 వేలో, లేక 10 వేలో ఇప్పటికే డిస్ట్రిబ్యూట్ చేశాము. ఈ రోజు కడప గురించి మాత్రం మాట్లాడారు. 5,195 ట్రాన్స్‌ఫార్మర్స్ ఆ జిల్లాలో ఉన్నాయి. దీనికి రోలింగ్ స్టాక్ నాలుగు శాతం కావాలి అంటే 208 ట్రాన్స్ ఫార్మర్స్ కావాలి. 184 ట్రాన్స్‌ఫార్మర్స్‌కు రోలింగ్ స్టాక్ నా జిల్లాలో ఉందని ఆయన ఫిగర్స్ చెప్పకుండా ఇంకేదో చెప్పి వెళ్లిపోయారు. ఇది ఆయన కూడా ఒప్పుకోవడం జరిగింది. వారు తరతరాలుగా చేసిన పాపం గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. ఇప్పుడు నేను చేసిన పాపం ఏమిటంటే దానిని నా నెత్తిన వేసుకోవడమే. కరెంటు విషయంలో ముందుచూపు లేకపోవడంతో ఈ రోజు రాష్ట్రంలో ఈ పరిస్థితి వచ్చింది. వారు (కాంగ్రెస్ వారు) 5 సంవత్సరాలలో పవర్ ఎక్కడా లేదు అనకుండా చేస్తాము. దేశాన్ని మొత్తం వెలుతురుమయం చేస్తాము. ఒకవేళ 5 సంవత్సరాలలో చేయకపోతే ఈ ఉరితాళ్లతోనే ఉరి వేసుకుంటాను. అవి ఉరితాళ్లు తీసుకువచ్చి ఇదే హౌస్‌లో రోశయ్యగారు గతంలో చెప్పారు.

(తెలుగుదేశం పార్టీ నుంచి చప్పట్లు)

శ్రీ కె. బాపిరాజు: ఇప్పుడు రాష్ట్రంలో కరెంటు పోతూ ఉండడం మీ పుణ్యమే.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు: బాపిరాజుగారూ, ప్రజలు మీకు 5 సంవత్సరాలు అధికారం ఇచ్చారు. కానీ మీరు ఫెయిల్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం నాలుగునెలలలో, సంవత్సరం మూడు నెలలో అయింది. ఈ రోజు విద్యుత్‌ను రెగ్యులరైజ్ చేశాము. ఈ సంవత్సరానికి 2000 మెగావాట్ల విద్యుత్తును అడిషనల్‌గా ఉత్పత్తి చేయాలని అనుకుంటున్నాము. లాంగ్ రేంజ్‌లో ప్లాన్ చేసుకుంటున్నాము. రాబోయే రెండు లేక మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేయాలనే డెడికేషన్‌తో వెడుతున్నాము. దానిని చూసి సహించలేక అన్నిటికీ మీరు ఆరోపణలు చేస్తున్నారు. మినీ పవర్ ప్లాంట్

ఎవ్వరడిగినా ఇస్తామంటే కూడా దానిపై ఆరోపణ చేసే పరిస్థితి వస్తే ఏమి చెప్పాలో నాకు అర్థం కాలేదు. బాపిరాజుగారు మినీ పవర్ ప్లాంట్స్ పెట్టుకుంటామంటే ఇస్తాము. ప్రక్కన వున్న జనార్దన్‌రెడ్డి గారు పెట్టుకుంటే ఇస్తాము.

కాంగ్రెస్ పార్టీలో వున్న 26 మంది పెట్టుకుంటామంటే కూడా 26 మందికీ ఇస్తాం. తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, నేను ఈ విషయంలో ఒకటే కోరుతున్నాను. మినీ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు కోసం ఒక పాలసీని ఎవాల్వ్ చేశాం. దీని కంటే బెటర్ పాలసీ ఉంటే దానివల్ల మంచి రిజల్టు వస్తాయనుకొంటే, అలాంటి అల్టర్‌నేటివ్ చెప్పవలసిన బాధ్యత కూడ వాళ్ల పైన ఉంది. అట్లా కాకుండా, ఇది చెయ్యద్దు, అది చేస్తే నష్టం. కాబట్టి మేము ఒప్పుకోం. అంటే వీలుపడదు. ఒక ప్రక్క ఇండస్ట్రీలు ఇస్తామంటే మీరు వద్దు అంటున్నారు మరి ఏ విధంగా మీరు ఈ రాష్ట్రాన్ని ఆదుకొంటారో మీరే ఆలోచించుకోండి. ఈ సంవత్సరం ఏ.పి.ఎస్.ఇ.టి.కి రూ.1380 కోట్ల నష్టం రాబోతున్నది. అంతేకాకుండా, మన బడ్జెట్ కేటాయింపులు, రాష్ట్ర ఆర్థిక వనరులు మీరు చూస్తున్నారు అటువంటప్పుడు పవర్ ప్రాజెక్టు అన్నీ ఎట్లా పూర్తి చేసుకొంటామో మీరే ఆలోచించండి.

అయినప్పటికీ కొత్తగూడెం పవర్ స్టేషన్‌ను రికార్డు టైమ్‌లో ఈ సంవత్సరంలోనే కంప్లీట్ చేస్తున్నాం. ముద్దనూరు కూడ ట్రై చేస్తున్నాం. శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టు కంప్లీట్ చేయ-ంబోతున్నాం. అయితే మన ప్రొజెక్షన్ ప్రకారం ఇవి చాలవు అందుకొరకు షార్ట్ జెస్టేషన్ పవర్ ప్లాంట్స్‌కు గానీ, లాంగ్ జెస్టేషన్ ప్లాంట్స్‌కు గానీ పోతున్నాం. ఏది పెట్టుకొన్నా, టోటల్‌గా ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తున్నాం. "మీరు ఇది తప్పు చేశారు, ఇతనికి ఇవ్వకుండా, ఇంకొకరికి ఇచ్చారు" అని మీరు ఏదైనా ఉంటే క్లియర్‌గా చెపితే, నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అట్లా కాకుండా, ఊరికే 'ఇవ్వవద్దు' అని చెపితే, ఆపే పరిస్థితే లేదు. రాష్ట్రాభివృద్ధి కొరకు మేము తప్పకుండా ఇస్తాం. పాలసీలన్నీ కేంద్రప్రభుత్వమే ఫైనలైజ్ చేస్తున్నది. కానీ మీరు మమ్మల్నే బ్లేమ్ చేస్తున్నారు. అందువల్ల మీరు కూడ అక్కడకు పోయి, వాస్తవాలు కనుక్కోండి. అధ్యక్షా, పవర్ విషయంలో గవర్నమెంట్ చాల కీన్‌గా, డిటర్‌మినేషన్‌తో ఉంది. తప్పకుండా దానిని సాధించితీరుతాం.

ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఎక్కువగా చెప్పవలసిన పని లేదు. మార్నింగ్ మీరే చూశారు. లోటు బడ్జెట్ పెట్టామనీ అన్నారు. బడ్జెట్ స్పీచ్ మీకు ఇప్పుడు రిలవెంట్ కాదు. అది రేపు చర్చకు వస్తుంది. ఇప్పుడు గవర్నర్స్ అడ్రస్ మీదే చర్చ జరుగుతున్నది. గవర్నర్ స్పీచ్‌లో క్లియర్‌గా చెప్పాం. "మేము చిత్తశుద్ధితో అనేక మార్లు కృషి చేసినప్పటికీ, వివిధ కేంద్ర ఏజన్సీలకు కోరిన సమాచారాన్ని అందచేశాక కూడా పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతి అభించలేదని చెబుతున్నాం. ప్రాజెక్టుల మంజూరులో జరిగే జాప్యం వల్ల దాని వ్యయం పెరుగుతుంది. ఆశించిన ప్రయోజనాలు ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు అందకుండా పోతాయి. అయితే మా మాదిరిగానే ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా మోసపోయారు. సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ రేపో ఎల్లుండో వస్తుంది అనుకొని మళ్లీ స్టేట్‌మెంట్ పెట్టాం. కానీ అక్కడ నుండి రిప్లయ్ రాలేదు. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, రాబోయే ఎన్నికలలోగా ఇవి సాధించలేకపోతే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు. ఇందులో ఏమీ

కన్ఫ్యూజన్ లేదు. మీరు ఏదో పేపర్ స్టేట్‌మెంట్ చూడటం కాదు, మేము క్లియర్‌గా ఉన్నాం. మీరు మహిళల కోసం స్టేట్‌మెంట్ కోరారు. నేను వెంటనే జీ.వో.లు జారీ చేయించాను. అదే మిమ్మల్ని అడుగుతున్నాను. మీ వాళ్లు కూడ కేంద్రలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ, జీ.వో. క్లియరెన్స్ కాపీ ఎక్కడ ఉంది అని మేం అడిగితే సమాధానం చెప్పే ధైర్యం మీకు లేదు. క్లియరెన్స్ కాపీ తెచ్చి, చెప్పండి. నేను కూడ వింటాను. అంతే తప్ప ఊరికే మాటలు మాట్లాడవద్దని కోరుతున్నాను.

అదే మాదిరిగా అధ్యక్షా, రైతుల విషయంలో కూడ మేము చాలా క్లియర్‌గా ఉన్నాం. పత్తి కొనుగోలు విషయంలో కేంద్రప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారం చేసుకొని, మా వాళ్లు చెప్పడం జరిగింది. కానీ మీరు ఇంతవరకు క్లియరెన్స్ ఇవ్వలేదు. ఇచ్చే పరిస్థితి కూడ కనపడటం లేదు. 19వ తేదీన ఎన్నికల తేదీలు అనౌన్స్ చేస్తే, మేము 19వ తేదీనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం. మీరు, 20, 21 తేదీల్లో ఇస్తారనుకొన్నాం. అయితే 19వ తేదీన అనౌన్స్ చేస్తారని తెలుసుకొని మీ వాళ్లు ఆ రోజు సాయంత్రం తొందరగా స్టేట్‌మెంట్ ఇచ్చి ఉన్నారు. ఈ స్టేట్‌మెంట్ ఇచ్చేస్తే మన పని అయిపోతుంది అనుకొనే మీరు స్టేట్‌మెంట్ మాత్రం ఇచ్చి, ఆంధ్రరాష్ట్రానికి మెండి చేయి చూపిస్తున్నారు. అదే మాదిరిగా రైతుల వెల్ఫేర్ విషయం మాట్లాడుకోవాలి. పత్తి కొనుగోలు విషయంలో బోడేపూడిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. కాటన్‌ను ఎక్స్‌పోర్టు చేసేది సి.సి.ఐ. ఈ సంవత్సరం సరిగా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నేను ఇప్పటికి 50 లెటర్స్ వ్రాసాను. ఇంతవరకు సమాధానం లేదు. సి.సి.ఐ. సరుకు కొన్నప్పటికీ, కొంతవరకు మనం కూడ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే మనం కూడ మార్కెట్‌లో ఎంటర్ అయితే ధరలు పెరుగుతాయనీ ఉద్దేశ్యంతో, ఒక్కొక్క బేలుకు రెండు వేల రూ.లకు కొనడానికి డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఆ విధంగా 20 వేల బేళ్ల పత్తి కొనుగోలుకు మార్క్‌ఫెడ్‌కు మనం పర్మిషన్ ఇచ్చాం. నేను ఈ హౌజ్‌లో మీ అందరికి ఒక హామీ ఇవ్వదలచుకొన్నాను. 20 వేల బేళ్ల ప్రత్తిని ఈ తెలుగుదేశం ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించి, ఒక్కొక్క బేలుకు రెండు వేల రూ.ల చొప్పున పే చేస్తామని కూడ ప్రకటిస్తున్నాను.

(అధికార తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలను చరిచారు)

దీని వల్ల కొంత నష్టం వస్తుంది. నాలుగైదు కోట్ల రూపాయల నష్టం రావచ్చు. ఆ నష్టాన్ని "మార్క్‌ఫెడ్" భరిస్తుంది. టెక్స్‌టైల్ మినిస్టర్ వెంకటస్వామిగారు ఏదేదో మాట్లాడుతున్నారు. సి.సి.ఐ. ద్వారానే పత్తి కొనాలని నేను వారికి స్పష్టంగా చెప్పాను.

అదే మాదిరిగా అధ్యక్షా, ఈ రోజు ఇండస్ట్రియల్ పాలసీ గురించి మాట్లాడుతున్నారు. వారు ఏదో ఒక ఇండస్ట్రీ గురించి చెప్పారు. అది ఎక్కడ ఉందో, ఎప్పుడు వచ్చిందో కూడా ఎవరికి తెలియదు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటె, మన రాష్ట్రంలోనే ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి పర్మిషన్లు ఎక్సెలెంట్‌గా ఇస్తున్నాం. అందరూ హైదరాబాద్‌కు రావాలనుకొంటున్నారు. స్టేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ బోర్డు పెట్టి, అందులో నెలకు ఒకసారి డెసిషన్ తీసుకొంటున్నాం. ఏపీకి ఇండస్ట్రీస్ రావాలని ప్రయత్నం చేస్తున్నాం. 5 సంవత్సరాలలో రూ.1000 కోట్లు విలువ చేసే ఇండస్ట్రీస్ గతంలో ఎప్పుడూ రాలేదని, మా ప్రభుత్వంలోనే అది జరిగిందని గర్వంగా చెబుతున్నాను. ఆరునెలల్లో ఒక ఫెర్టిలైజర్ ప్లాంట్ వైజాగ్‌లో వచ్చింది. కృష్ణపట్నంలో షిప్‌యార్డ్ కోసం రెండవది

వస్తున్నది. ఇఫ్‌కో తరపున రూ.500 కోట్లతో ఇంకో ఫెర్టిలైజర్ ప్లాంట్ వస్తున్నది. రూ.800 కోట్లతో కాకినాడ దగ్గర డి.సి.ఎల్. వాళ్లు ఒక ప్లాంట్ పెడుతున్నారు. రూ.700 కోట్లతో ఎల్ అండ్ టి. సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారు. ఇంకా ఇలాంటి ప్రతిపాదనలు ఎన్నో ఉన్నాయి.

అదే మాదిరిగా హైద్రాబాద్‌లో రూ.800 కోట్లతో ల్యాంకో వాళ్లు ఒక ప్రాజెక్టు పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 5 సంవత్సరాలలో ప్రధాని కానీ, ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ ఏపీకి ఒక పెద్ద ఇండస్ట్రీని తెప్పించారేమో చెప్పమనండి. పైగా మేము చేసిన పాలసీని తప్పు అంటున్నారు. ఉదయం రాజేశ్వరరావుగారు చెప్పినట్లు మనం దరిద్రమైన ఆలోచనలలో ఉన్నాం కానీ రాష్ట్రంలో వనరుల కొరత లేదు. ఇన్వెస్ట్‌మెంట్‌కు కొరత లేదు. బ్రహ్మాండమైన అవకాశాలు ఉన్నాయి. వాటిని బాగా ఉపయోగించుకోవాలి. కాంగ్రెస్ వారు ఒక్కటే పని చేశారు. జిందాల్ రిఫైనరీ రూ.4 వేల కోట్లతో పెడతామంటే ప్రధానమంత్రిగారు నూరు శాతం ఎక్స్‌ఫోర్ట్ ఓరియంటెడ్ కింద ఇచ్చారు. ఆ యూనిట్‌ను డొమెస్టిక్‌గా కన్వర్ట్ చేయాలని లెటర్ ఇస్తే, దానిని ఇవ్వకపోగా ఏకంగా యూనిట్‌నే కాన్సిల్ చేశారు. అదే కాంగ్రెస్ చేసిన గొప్ప పని. దీనివల్ల వైజాగ్ జిల్లాకు అన్యాయం జరిగింది. అది కూడా కాంగ్రెస్ పుణ్యమే. అదే విధంగా ఈ రోజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా డెవలప్ చేస్తున్నాం, ఈ రోజు పోర్ట్స్ కానీ, రోడ్స్ కానీ ఎక్కువగా డెవలప్ చేయాలని ఆలోచిస్తున్నాం. ఈ రోజు రోడ్ల కోసం రూ.1400 కోట్లు రెడీగా ఉంచాం. రెండు లేక మూడు నెలల్లో ఈ ప్రాజెక్టు మొదలు కానుంది.

అదే మాదిరిగా, అర్బన్ ఏరియాలో డ్రింకింగ్ వాటర్ కోసం చాలా ఖర్చు పెట్టాలనే ఆలోచిస్తున్నాం. కాంగ్రెస్ వారికి మాకు డిఫరెన్స్ ఇదే. వారు డబ్బులు ఎక్కడ ఉన్నాయంటున్నారు. హైద్రాబాద్‌లో 17 ప్లై ఓవర్స్‌ను ఈ రోజు మేము మొదలు పెట్టాము. వారి పీరియడ్‌లో ప్రతి రోజూ ఓ భూ కుంభకోణం బయటికొచ్చేది. ఆ భూమిని మేము అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి ఇచ్చాము. ఒక నెలలో రూ.45 కోట్లు వచ్చింది. ఇంకో రూ.45 కోట్లు వస్తాయి. ఈ డబ్బులతోనే ప్లై ఓవర్స్ కడుతున్నాం. అదే వారికీ, మాకు వున్న వ్యత్యాసం. ఇక్కడ డబ్బులు కాదు. మనసు ఉండాలి. సిన్సియారిటీ కావాలి.

(అధికార పక్షం నుంచి చప్పట్లు)

విజన్ ఉంటే ఏమయినా సాధించగలుగుతామనటానికి ఒక ఉదాహరణ.

అధ్యక్షా, ఈ రోజు శాంతి భద్రతల గురించి కూడా విపక్షాలవారు చెప్పారు. నేనూ ఒప్పుకుంటున్నాను. అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పారు. నేను ఒక్కటే మిమ్ములందరిని కోరేది. రాష్ట్రంలో ఉండే తీవ్రవాదులు కానీ, అదే మాదిరిగా కమ్యూనల్ పాలిటిక్స్ కానీ, అదే మాదిరిగా ఫ్రాక్షన్ లీడర్స్ విషయంలో కానీ డిటర్మినేషన్‌తో ఉన్నాము. ఎట్టి పరిస్థితిలలో శాంతిభద్రతలను కాపాడుతామని, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ప్రకటిస్తున్నాం. పరిశ్రమలు రావాలని అన్నారు. ఏదయినా డెవలప్‌మెంట్ జరగాలంటే ముందు ప్రశాంతత కావాలి. శాంతి భద్రతలు ఉండాలి. శాంతిభద్రతల విషయంలో ఏ మాత్రం కాంప్రమైజ్ ఉండదు. ఈ సభలో ఉండే శాసన సభ్యులందరం కలసి శాంతిభద్రతలను

కాపాడుదాం. రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నాయి. రెండు జీవనదులు ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం భూములను ఇరిగేట్ చేయవచ్చు. దానికి కావలసిన డబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వెయ్యి కిలోమీటర్ల వరకు సీ కోస్ట్ ఉన్నది. బంగారం పండే భూములున్నాయి.

ఈ రోజు, రాష్ట్రంలో పంటలు పండాలి. మేజర్ పోర్టులు ఉన్నాయి. కష్టపడి పని చేసే ప్రజానీకం ఉన్నారు. మనం వాళ్లను మోటివేట్ చేయగలిగితే, వాళ్లకు డైరెక్షన్ ఇవ్వగలిగితే మంచిది. డబ్బులు సమస్య కాదు. డబ్బులు ఆటోమాటిక్‌గా వస్తాయి. నేను ఒక కొత్త వ్యవస్థను స్థాపిద్దాము అనుకున్నాను. రాజకీయాలు మాట్లాడుకోవడం కాదు, ఈ రోజు ఆరు నెలలలో మా ప్రభుత్వం చేసిన పనులను 5 సంవత్సరాలు పరిపాలించి కూడా కాంగ్రెస్ చేయలేదు. ఆ విషయం వారికీ తెలుసు. ఈ రోజు అడ్మినిస్ట్రేషన్ గురించి చెబుతున్నాను. అధికార యంత్రాంగం కూడా చాలా కో ఆపరేట్ చేస్తున్నది. జిల్లాల్లో కలెక్టర్స్, ఎస్.పి.లు, రాత్రింబ వళ్లు పని చేస్తున్నారు. మనం ఇంకా ఎంకరేజ్‌మెంట్ ఇవ్వగలిగితే ఇంకా బ్రహ్మాండమైన పర్‌ఫార్మెన్స్ వస్తుంది. ఇవన్నీ శాసన సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. నాకు చిన్న వయస్సులో ముఖ్యమంత్రి పదవి సభలోని సభ్యులందరి ఆశీర్వాదంతో వచ్చింది. కానీ దాని గురించి కూడా విపక్షంవారు కామెంట్ చేశారు. నేను అడుగుతున్నాను, కాంగ్రెస్ వారికి బాధ ఉన్నది. ఒక ముఖ్యమంత్రిని మార్చడం కోసం హైద్రాబాద్‌లో కమ్యూనల్ వయలెన్స్ క్రియేట్ చేసిన ఆ కాంగ్రెస్ వారికి నా విషయం మాట్లాడడానికి అర్హత ఉన్నదా అని అడుగుతున్నాను.

ఏదయినా డెవలప్‌మెంట్ జరగాలంటే ముందు ప్రశాంతత కావాలి. శాంతి భద్రతలు ఉండాలి. శాంతిభద్రతల విషయంలో ఏ మాత్రం కాంప్రమైజ్ ఉండదు. ఈ సభలో ఉండే శాసన సభ్యులందరం కలసి శాంతిభద్రతలను కాపాడుదాం.

(కాంగ్రెస్‌పార్టీ నుంచి తీవ్ర అభ్యంతరాలు)

ఇది నేను చెప్పలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్పారు. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డిగారే చెప్పారు. 'నన్ను మార్చడం కోసం మా పార్టీ వాళ్లు కడప నుంచి మనుషులను తెప్పించి 300 మందిని పొట్టన పెట్టుకున్నారని ఇదే హౌస్‌లో, ఇదే సీటులో కూర్చుని చెప్పారు. నా జీవితమే పోరాటం. దేనికీ నేను కాంప్రమైజ్ కాను. దేవుడికి కూడా భయపడను. గుర్తు పెట్టుకో, ఆరోజే చెప్పాను. కేంద్రంతో సఖ్యత పెట్టుకుంటానని చెప్పాను గానీ, మీకు భయపడతానని చెప్పలేదు. కాంగ్రెసుపైన పోరాడితీరతాను. మీకు ఒక్క సీటు కూడా రాదని గుర్తు పెట్టుకోండి. ఈ రోజు దేశం అంతా దివాళా తీసింది. మీ పార్టీ వచ్చే అవకాశం లేదు. హవాలా దెబ్బతో కాంగ్రెసు దివాలా తీసింది. రేపు ఎన్నికలలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. రాష్ట్రాభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తున్నాం. మేము వచ్చి ఆరున్నర నెలలు అయితే ఒక ఆరోపణ కూడా మీరు చేయలేని సమర్థవంతమైన ప్రభుత్వంగా నిర్వహించాం. మీ ప్రభుత్వం 5 ఏళ్లు ఉండి ఎన్ని ఆరోపణలకు గురైంది? అనవసరమైన ఆరోపణలు చేసి ప్రజలలో చులకన కాకండి. ఏదిఏమయినప్పటికీ ఎన్.టి. రామారావుగారి సిద్ధాంతాలను సాధించితీరతామని, మేమందరమూ సమైక్యంగా కృషి చేస్తామని ఏకగ్రీవంగా చెబుతూ ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.



అసెంబ్లీ సమావేశాలలో
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రతిపక్షాలు చేసే సూచనల్లో మంచిని స్వీకరిస్తాను

గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

17 డిసెంబర్, 1997

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గవర్నరు ప్రసంగంపై చాలా మంది మాట్లాడారు. సభ్యులంతా ప్రభుత్వం చేయవలసిన పనులను కొన్నైనా చెపుతారని ఆశించాను. కానీ ఎవరూ అలా చెప్పలేదు. అందరూ ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేస్తున్నారు తప్ప, ప్రభుత్వానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా మాట్లాడలేదు. అందుకు నేను విచారిస్తున్నాను. కొందరు గౌరవ సభ్యులు మూడు రోజులు చర్చ పెడితే బాగుంటుందంటున్నారు. కానీ చర్చ సందర్భంగా ఎంత సమయాన్ని వృధాచేశామన్నది ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. కొంతమంది కొన్ని విమర్శలు చేశారు. రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా ఉందనీ, ఈ సంవత్సరమే మేము ఏమీ చేయలేకపోయినట్లుగా కొందరు చెప్పారు.

బి.ఐ.ఎఫ్.ఆర్.లో కంపెనీలు కొన్ని సిక్ యూనిట్స్‌గా గుర్తించబడినప్పుడు వాటిని రివైవ్ చేయమని చెప్పడం ఎంత కష్టమో, ఇప్పుడు రాష్ట్రప్రభుత్వాన్ని దుస్థితిలోకి నెట్టి అలాంటిదే ఆ మేమేదో చేయలేదు అనడం. ఇక మన రాష్ట్ర జీడీపీ చూస్తే రేషియోను 1980-81లో అది 7.9

శాతంగా, 1987-88కి 10.5 శాతంగా ఉండగా, 1996-97 సంవత్సరానికి 8.7 శాతానికి చేరింది. కర్ణాటక జీడీపీ 1980-81లో 8.5 శాతంగా, 1987-88లో 10.4 శాతంగా, ప్రస్తుతం 12.9 శాతానికి ఉంది. కేరళ 8.8 శాతం నుంచి 1996-97కి 14.3 శాతానికి వచ్చారు. మహారాష్ట్రలో 1980-81లో 7.5 శాతం ఉండగా, 1987-88లో 9.5 శాతానికి పెరిగి, ఇప్పుడు అది 8.5 శాతానికి వచ్చింది. తమిళనాడులో 1980-81లో 8.9 శాతం నుంచి 1987-88లో 3.7 శాతానికి వెళ్ళి ప్రస్తుతం 11 శాతానికి పెరిగింది. ఆ విధంగా మనం ఆలోచిస్తే టాక్స్ జి.డి.పి. రేషియో తగ్గిపోయిందని మనకు అర్థం అవుతోంది. డబ్బులు లేనప్పుడు ఎన్ని మాట్లాడినా, ఎంత ప్లాన్ చేసినా ఇంప్లిమెంట్ చేయటం కష్టం.

అన్ని రాష్ట్రాల్లో జి.డి.పి. గ్రోత్ రేటు 5.2 ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 4.3 ఉన్నది. ఫాస్టు గ్రోయింగ్ స్టేట్స్ అయిన హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడులలో 5.7 ఉన్నది. మనం ఆల్ ఇండియా యావరేజి కంటే కూడా సుమారు 0.9 శాతం వెనకాల ఉన్నాం. పావర్టీ రేషియో కానీ SPP కానీ, క్వాలిటీ ఆఫ్ లైఫ్‌లో కానీ మన రాష్ట్రం వెనకబడింది. ఈ రోజు కేరళలో పర్ క్యాపిటా ఎస్.డి.పి. అంటే కరెంటు ప్రైసెస్ చూస్తే 1993-94లో 6,242 ఉన్నది, ఆంధ్రప్రదేశ్‌లో 6,651, కర్ణాటకలో 7,029, తమిళనాడులో 7,352 ఉన్నది. ఇన్‌ఫెంట్‌లో మోర్టాలిటీ చూస్తే కేరళ 17, ఆంధ్రప్రదేశ్ 71, కర్ణాటక 73, తమిళనాడులో 58 ఉంది. బర్త్ రేటు కేరళలో 17.70 ఆంధ్రప్రదేశ్‌లో 26.6, కర్ణాటకలో 26.3, తమిళనాడులో 20.7 ఉంది. డెత్ రేటులో బ్రహ్మాండంగా ఉన్నాము. కేరళ 8.6, ఆంధ్రప్రదేశ్ 8.9, కర్ణాటక 8, తమిళనాడు 8.2గా ఉంది. లిట్రసీలో కేరళ 89.8 ఉంటే ఆంధ్రప్రదేశ్ 41.1 ఉంది. మనం దానిలో సగము కూడా లేము. కర్ణాటక 56, తమిళనాడు 62.7 శాతంగా ఉంది. These are all the figures of facts. ఆల్ ఇండియా లెవెల్లో కంపైల్ చేసిన ఫిగర్స్. 'క్యాపిటల్ ఎక్సెపెండిచర్ ఒకసారి చూస్తే 1975-79లో 4.5 శాతం 1986-91లో 3.4 శాతం ఖర్చు చేశాం. కానీ, 14 మేజర్ స్టేట్సులో 3.8 శాతంనుంచి 4 శాతానికి పెరిగింది. ఆల్ ఇండియా లెవెల్లో ఆరు రాష్ట్రాల్లో 3.9 నుంచి 4.3 పెరిగింది. ఆల్ ఇండియా ఏవరేజ్, ఆరు స్టేట్స్‌లో పెరిగితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మొత్తం పడిపోయింది. క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ పెరగకపోతే అభివృద్ధి ఏవిధంగా జరుగుతుంది? అదేవిధంగా సబ్సిడీల భారం 1975-79లో 1.2 శాతం కాగా 1986-91లో 3.8 శాతానికి పెరిగింది. కానీ అభివృద్ధి కార్యక్రమాలు చాలావరకు తగ్గిపోయాయి.

మన సొసైటీ బాగుపడాలంటే ఆరోగ్యం, విద్య వంటి ప్రోగ్రాములమీద ఖర్చు పెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1990-95లో 6.7 శాతం హెల్త్‌మీద ఖర్చు పెట్టాము. ఆల్ ఇండియా లెవెల్లో 7.7 శాతం ఖర్చు పెడుతున్నారు. ఎడ్యుకేషన్ పైన 15.4 శాతం మనం ఖర్చు పెడుతున్నాము. ఆల్ ఇండియా లెవెల్లో 17.4 శాతం ఖర్చు పెడుతున్నారు. వెల్‌ఫేర్ ప్రోగ్రాములలో మనం 20.6 శాతం ఖర్చు పెడుతున్నాము, ఆల్ ఇండియా లెవెల్లో 11.5 శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నారు. ఇరిగేషన్‌లో మనం 11.2 శాతం ఖర్చు పెడుతుంటే, ఆల్ ఇండియా లెవెల్లో 18.1 శాతం ఖర్చు

పెడుతున్నారు. విద్యుచ్ఛక్తికి మనం 5.5 శాతం ఖర్చు చేస్తే, ఆల్ ఇండియా లెవెల్లో 7.6 శాతం ఖర్చు పెడుతున్నారు. అగ్రికల్చర్లో 5.2 శాతం మనం ఖర్చు చేస్తే, ఆల్ ఇండియా లెవెల్లో 8.1 శాతం ఖర్చు పెడుతున్నారు. ఈ విధంగా ముఖ్యమైన సెక్టార్లలో మనం డబ్బులు ఖర్చు పెట్టకుండా అభివృద్ధి జరగాలంటే సాధ్యంకాదు. బి.ఐ.ఎఫ్.ఆర్.లో ఏ విధంగా మన రాష్ట్రం సిక్ అయిందో, ఆ విధంగా అన్ని రంగాల్లోనూ మనం చాలా వెనుకబడి ఉన్నాం. అభివృద్ధి కార్యక్రమాల్లో ఏమైతే నార్మ్స్ పెట్టుకొన్నామో ఆ నార్మ్స్ ప్రకారం ముందుకు పోలేకపోయాం. ఈ రాష్ట్రాన్ని రివైవ్ చేయాలని ఏడాదిన్నర కాలంగా మీ అందరి సహకారంతో కృషి చేస్తున్నాం. కొన్ని సందర్భాలలో మీరు కలసి వస్తున్నారు. కొన్ని సందర్భాలలో క్రిటిసైజ్ చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో పార్టిసిపేట్ చేస్తున్నారు బయటకు వచ్చి ఇంకొకటి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి కావడం కోసం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు బ్యాలెన్సు చేసుకోవలసిన అవసరం ఉంది. డబ్బు అంతా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడితే అభివృద్ధి కుంటుపడుతుంది.

కనుక, ఈ రెండు ప్రోగ్రాములను బ్యాలెన్సు చేసుకొంటూపోవాలి. ఈ రాష్ట్రంలో అవినీతి లేకుండా చేస్తానని నేను మాట్లాడను. కొంతమందికి కొన్ని జాక్‌పాట్లు వస్తాయి. ఆ విధంగా జాక్‌పాట్ వాళ్ళు కొంతమంది ఇక్కడ ఉన్నారు. ఎవరేమనుకొన్నా సరే, రాష్ట్రంలో నీతివంతమైన పరిపాలన ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కష్టపడి పనిచేస్తున్నాఎఱ. రాష్ట్రంలో రకరకాలుగా ప్రజలు మాట్లాడుకొంటున్నారు. ఒకప్పటి మాదిరిగా మనం ఏమి చెప్పినా ప్రజలు నమ్ముతారని అనుకోవడం పొరపాటు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎవరికి ఏవిధంగా తీర్పు చెప్పాలో ఆ విధంగానే తీర్పు చెప్పారు. ఒక సమర్థవంతమైన పరిపాలన ఇవ్వాలని, ఒక ట్రాన్స్‌పరెంట్ అడ్మినిస్ట్రేషన్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నాను. తెలుగుదేశంపార్టీని ఏ ఉద్దేశ్యంతో ఎన్.టి. రామారావుగారు పెట్టారో, ఆ పేద ప్రజలకోసం ఈ పార్టీ ఉంటుంది.

అధ్యక్షా, గత సంవత్సర కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎన్నో వచ్చాయి. బడ్జెటులో పెట్టుకున్న పనులన్నీ చేసుకోలేకపోయాము. సేల్స్ టాక్స్ కాని, మిగిలిన టాక్స్‌లు కానీ వీలైనంత సమర్థవంతంగా వసూలు చేశాం. ఈ రోజు సేల్స్‌టాక్స్, మోటార్ వెహికిల్స్ టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్, మైన్స్ అండ్ జియాలాజీ పైన కూడా కొంత టాక్స్ వస్తోంది. ఇవన్నీ కూడా వేరే రాష్ట్రాలకంటే ఇంకా ఎక్కువగానే చేయగలుగుతున్నాము. ఉదాహరణకు మన ఆంధ్రప్రదేశ్‌లో సేల్స్‌టాక్స్ 21 శాతం వసూలు అయ్యింది. ఇది కిందటి సంవత్సరం కంటే ఎక్కువ. తమిళనాడులో 18 శాతం పెరిగింది. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ఆల్ ఇండియా లెవల్లో 11 శాతంగా ఉంటే మన రాష్ట్రంలో 7.9 శాతం మాత్రమే పెరిగింది. అదే విధంగా ఆల్ ఇండియాలో 21 శాతం సేల్స్‌టాక్స్ వసూలు చేసిన ఘనత ఒక్క ఆంధ్రరాష్ట్రానికే దక్కుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు: ఎంత అనుకున్నారు? ఎంత వసూలు చేశారు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: టార్గెట్ ఎక్కువగా పెట్టుకున్నాం. రూ.3,550 కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే 3,450 కోట్లు వసూలు చేయడం జరిగింది. మొత్తం 21 శాతం వసూలు చేశాము.

ఏపీలో తప్ప ఎక్కడా, ఎవ్వరూ ఇంత వసూలు చేయలేదు. అదే మాదిరిగా, 1997-98కి సెంట్రల్ అసిస్టెన్స్ కింద రూ. 3,533 కోట్లు ప్లానింగ్ కమిషన్ ఇవ్వటం జరిగింది. అందులో సెంట్రల్ షేర్ రూ. 2,102 కోట్లు స్టేట్ షేర్ రూ. 1,431 కోట్లు. ఇక కర్ణాటక ప్రభుత్వం రూ. 4,130 కోట్ల ప్లాన్ పెట్టుకుంది. మన కంటే చిన్న రాష్ట్రం అది. వారికి రూ. 9,003 కోట్లు సెంట్రల్ అసిస్టెన్స్ ఇవ్వగా, రూ.3,287 కోట్లు వాళ్ల స్టేట్ రిసోర్సెస్ నుండి మొబిలైజ్ చేసుకోగలిగారు. గుజరాత్ రూ.4,150 కోట్లు ప్లాన్ చూపించి, రూ. 859 కోట్లు సెంట్రల్ అసిస్టెన్స్ పొంది, మరో రూ.3,300 కోట్లు స్టేట్ నుంచి మొబిలైజ్ చేసింది. ఈ ఫిగర్స్ డిప్యూటీ ఛైర్మన్, ప్లానింగ్ కమీషన్ వారు ఇవ్వటం జరిగింది. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ వచ్చి ఏమి చేసిందని చాలామంది అంటున్నారు. అల్మట్టి విషయం కూడా నేను మాట్లాడతాను. తెలుగుదేశం దీనిపై రాజీలేని ధోరణిని అవలంభిస్తున్నది. ఈ రాష్ట్రానికి న్యాయంగా రావలసిన షేర్ రావాలని మొదటినుండి పోట్లాడుతున్నాము. నేషనల్ కలామిటీ ఫండ్ కింద రూ.142 కోట్లు ఉంటే మొత్తం రూ.142 కోట్లు మన రాష్ట్రానికి ఇచ్చారు. అదేవిధంగా హార్టికల్చర్ కోసం రూ. 63 కోట్లు ఇచ్చారు.

యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ వచ్చి ఏమి చేసిందని చాలామంది అంటున్నారు. అల్మట్టి విషయం కూడా నేను మాట్లాడతాను. తెలుగుదేశం దీనిపై రాజీలేని ధోరణిని అవలంభిస్తున్నది. ఈ రాష్ట్రానికి న్యాయంగా రావలసిన షేర్ రావాలని.

ఈ రోజు జి.ఓ. కూడా వచ్చింది. రాబోయే వారం రోజులలో ఏయే జిల్లాలకైతే హామీ ఇచ్చామో వారికి చెక్కుల రూపంలో వాళ్ళ ఎక్కౌంట్‌లలో ఎడ్జస్ట్ చేయమని మంత్రిగారికి చెప్పటం జరిగింది. ఈ విషయంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డైరెక్ట్ చేస్తున్నాం. అదేవిధంగా, జర్మన్ గ్రాంట్ రూ.5 కోట్లు కూడా వస్తుంది. క్రాప్ ఇన్సూరెన్స్ కోసం రూ.32 కోట్లు, కేంద్రం నుంచి హాండ్లూమ్స్‌కి రూ.21 కోట్లు, రూరల్ డెవలప్‌మెంట్‌కి రూ.12 కోట్లు, పి.ఎమ్.ఆర్.ఎఫ్.కి రూ.8.5 కోట్లు, నేషనల్ హైవేలో రూ. 4 కోట్లు వచ్చాయి. ఇది కాకుండా హడ్కో కూడా రూ.140 కోట్లు ఇవ్వటానికి సిద్ధపడింది. అది కూడా తొందరలో వస్తుంది. నాబార్డ్ నుండి రూ.200 కోట్లు ఇరిగేషన్, రోడ్ల కోసం తేవటం జరిగింది. వరల్డ్ బ్యాంక్ కూడా రూ.666 కోట్లు ఇవ్వటానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. వారి టీమ్ కూడా పర్యటించటం జరిగింది. ఎవాల్యుయేషన్ జరుగుతోంది. వీలైనంత తొందరలో అనగా ఒక నెలలో రావడానికి అవకాశం ఉంది. ఇది కాకుండా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కి మొట్టమొదటిసారిగా ఇప్పటికి రూ.62 కోట్లు రావటం జరిగింది. కర్ణాటక కూడా తన వంతు సాయంగా రూ.3 కోట్లు నుండి రూ.3.50 కోట్లు వరకు వసూలు చేసింది. శ్రీ ఎర్రం నాయుడుగారు ఆ డబ్బును తీసుకొని రావటానికి వెళ్లారు. సెంట్రల్ గవర్నమెంట్ ప్లాన్ అసిస్టెన్స్ కింద రూ.636 కోట్లు ఇవ్వమని కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పటి నుంచి అడుగుతున్నాను. ఈ విషయాన్ని నేను అప్పుడూ వదలలేదు, ఇప్పుడూ వదలలేదు.

చివరగా ప్రధానమంత్రిగారు రూ.390 కోట్లు ప్లాన్ అసిస్టెన్స్ కింద ఇవ్వటానికి నిన్న ఒప్పుకున్నారు. అలాగే రూరల్ డెవలప్‌మెంట్ సెస్ కింద పంజాబ్‌కు ఇచ్చినట్లుగానే ఆంధ్రకు

కూడా డబ్బివ్వమని అడిగాను. ఆనాడు ఇవ్వలేదు. కానీ, ఈనాడు అనుకున్న దానికంటే 10 శాతం ఎడిషనల్‌గా తేవటం జరిగింది. దీనివల్ల సంవత్సరానికి రూ. 130 కోట్లు వస్తుంది. కొంత డబ్బు శాంక్షన్ చేశారు. కొంత డబ్బు డ్రా చేసుకుంటున్నాము, అవన్నీ కూడా వసూలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది. నాబార్డు లోన్లు కూడా రావటం జరిగింది. ఇంతేకాకుండా 95 ఎడిషనల్ బాక్స్, ఇ.ఎ.ఎస్. నెం. 95 కింద శాంక్షన్ చేశారు. 10,000ల డ్వాక్రా గ్రూపులు ఇప్పటికే శాంక్షన్ చేయటం జరిగింది. 10,000ల బోర్లు బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా శాంక్షన్ చేశాం. సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఇటువంటి చిన్న చిన్న స్కీమ్స్ ఇంకా ఎన్నో రావటం జరిగింది. నేను ఎప్పుడు ఢిల్లీ పోయివా, యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు కూడా, మంత్రులను కలవడం, అధికారులను పిలిపించుకోవటం చేసి మన రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నాను. ఈవెన్ రూ.2 కోట్లు, రూ.3 కోట్లు రావలసి ఉన్నా, నేనే పోయి వాటిని తీసుకొస్తున్నాను. మా సెంట్రల్ మినిస్టర్స్ మరియు పార్లమెంట్ సభ్యులకు చెప్పి మాగ్జిమమ్ సెంట్రల్ అసిస్టెన్స్ రాబట్టడానికి మా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో ఉండగా కూడా, నేను ప్రధానమంత్రిని, మిగిలిన అందరినీ కలిసాను. కానీ, ఆ రోజు డబ్బు రాలేదు. అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమంటే, ఇప్పుడు కొంతైనా ఇవ్వటం జరుగుతున్నది. అధ్యక్షా, నేను ఏ విషయంలోనూ దాపరికం లేదు. అన్ని విషయాలూ మీకు చెబుతున్నాను. తరచూ పిలిచి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని ఒక్కొక్కసారి కాంగ్రెస్ మిత్రులు అంటున్నారు. ఆల్ పార్టీస్ మీటింగ్‌లు కూడా పెడుతున్నాను. కొన్నిసార్లు మీరు బాయ్‌కాట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. జన్మభూమి కార్యక్రమం గురించి ముందుగానే మీకు చెప్పినా, మాకు చెప్పి నిర్ధారించలేదు కాబట్టి మేము రామని బాయ్‌కాట్ చేశారు. అంటే మీకు కన్వీనియెంట్‌గా ఉంటే వస్తున్నారు. లేకపోతే ఎవాయిడ్ చేస్తున్నారు. కానీ, నా ధర్మంగా నేను అన్ని విషయాలను తెలియపరుస్తున్నాను. ఇదివరకు ఏ ముఖ్యమంత్రీ ఇన్ని ఆల్ పార్టీ మీటింగ్‌లు పెట్టి, వాస్తవాలను మాట్లాడిన సందర్భాలు లేవు. ఏదైనా మంచి విషయం మీకు చెప్పినా తెలుగుదేశం పార్టీకి మంచి పేరొస్తుందని మీరు కావాలని వక్రీకరించటం జరుగుతోంది. కనుక నెలకొకసారి ప్రజలకే చెబుతున్నాను. శ్వేత పత్రాలు పబ్లిష్ చేసి, ప్రతిదీ ప్రజల సమక్షంలో పెడుతున్నాం. కొంతమంది సైక్లోన్ గురించి మాట్లాడారు.

అందరూ మా ప్రభుత్వం బ్రహ్మాండంగా చర్యలు చేపట్టిందని అప్రిషియేట్ చేస్తుంటే, మీరు మాత్రం విమర్శిస్తున్నారు. ఇక, నేను ఏమి మాట్లాడాలో నాకు అర్థం కావడంలేదు. సైక్లోన్ వేళ మాకు వీలైనంతవరకు ఖర్చు పెట్టాము. క్రాప్ ఇన్సూరెన్స్‌కు గానీ, క్రాప్ డామేజ్‌కి గానీ, టెంపరరీ రిలీఫ్ కిందగానీ ఇంత త్వరగా ఎప్పుడూ సాయం అందలేదు. మేము ఫస్ట్ డే, సెకండ్ డే, థర్డ్ డేలలో వీలైనంత సహాయం అందించాము. ఇంతకు మునుపు మధ్యవర్తులు చాలామంది తినేవారు, అట్లకాకుండా టోటల్‌గా ప్రజలకే సాయం అందిన సందర్భం. అన్ని కార్యక్రమాలు చేశాము. ఆ రెండు జిల్లాలలో ప్రజలు కూడా బ్రహ్మాండంగా స్పందించారు. విద్యుత్ పునరుద్ధరణకై తమిళవాడు నుండి మనుష్యులను తెప్పించాము, యుద్ధప్రాతిపదికన పనులు చేయించి మొత్తం సెట్ చేయడం

జరిగింది. ఇంత చేసినా, మీరు మాట్లాడుతున్నారంటే, రాజకీయ దురుద్దేశ్యంతో తప్ప మరొకటి కాదు. బాధితులను ఆదుకోవడానికి మాగ్జిమమ్ డబ్బులు ఖర్చు చేశాము. చాలా రాజకీయ పార్టీలు డబ్బులు, వస్తువులు, బియ్యము సేకరించాయి. మా పార్టీ నేతలు చేస్తుంటే చేయవద్దని చెప్పాను. ఎందుకంటే, చాలా మంది ఇళ్ళలో అలా వసూలు చేసినవి ఇంకా నిల్వపడి ఉన్నాయి. అయితే శ్రీ కోడెల శివప్రసాద రావు తన ఇంట్లో బియ్యం పెట్టుకున్నారని కొందరు ఆరోపించారు. ఆయన నాకు అంతా చెప్పారు. వాటిని కలెక్టరు గారికి అప్పచెప్పమని ఆనాడే చెప్పాను. ఆ విషయాన్ని మీరు రిపీటెడ్‌గా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, సమాజంలో బాగా వెనుకబడిన వారున్నారు. వారికి రిజర్వేషన్ స్కీము పెట్టడం జరిగింది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీల కోసం మొట్టమొదటి సారిగా పాలసీలను అనౌన్స్ చేయడమే కాకుండా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాము. రూల్ ఆఫ్ రిజర్వేషను వయోలేట్ చేయకుండా ఒక బిల్లును ఈ సెషన్‌లోనే తెస్తాము. ఇవే కాకుండా, అన్ని సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌ను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా, కన్వర్ట్ చేయాలని ఒక పథకం చేపట్టడం జరిగింది. బోర్డింగ్ చార్జెస్ కూడా రూ.150 నుండి రూ.210కు పెంచాము. అన్ని జిల్లాలలో అంబేద్కర్ భవనాలు స్టార్ట్ చేయడమే గాకుండా కనస్ట్రక్షన్ స్టార్ట్ అయింది. తమకు అన్యాయం జరిగిందని, మాదిగ దండోరా వంటి సంస్థలు ఫిర్యాదు చేసపుడు ఎ,బి,సి,డి వర్గీకరణకు ఒక కమిషన్ చేశాం.

ఇవేగాకుండా ఎన్.టి.లకు 12 రెసిడెన్షియల్ కాలేజీలను కొత్తగా ఇచ్చాం. ఐదు ఆశ్రమ పాఠశాలలు కూడా మంజూరు చేశాం. రూ.185 కోట్లతో ఐ.ఎఫ్.ఎ.డి. కింద నూతన ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేశాం. ఇవేగాకుండా బీ.సీ.ల కోసం రూ.50 కోట్లు ఖర్చు పెట్టి వృత్తిపరంగా వాళ్ళందరికి ఆర్థిక సహాయం చేస్తున్నాం. 10 వేల బోర్‌వెల్స్‌ను వీళ్ళ కోసం ప్రత్యేకంగా శాంక్షన్ చేశాం. వీరే గాకుండా వాషర్‌మెన్, మత్స్య కార్మికులు, చేనేత కార్మికులు ఇలా పలు వర్గాల పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. ఒవైసీగారు మాట్లాడుతూ, ఉర్దూను రెండవ లాంగ్వేజి చేయమని కోరారు. ఏపీలో 8 జిల్లాలలో 2వ లాంగ్వేజీ కింద ఉర్దూను చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తు చేస్తున్నాం. అలాగే, రూ. 4 కోట్లు బడ్జెట్ ఉంటే 25 కోట్లకు పెంచాము. ఆర్థిక ఇబ్బందులున్నా, ఇటీవలే శాంక్షన్ చేస్తే, ఆ డబ్బులను రూ.10 కోట్లలో మొన్న మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ. 5 కోట్లు, డిపార్ట్‌మెంట్‌కు రూ.5 కోట్లు రిలీజ్ చేశాము.

ఈ సంవత్సరం కూడా మైనారిటీల కోసం రూ. 25 కోట్లు ఖర్చు పెడుతున్నాం. మైనారిటీలను కూడా మెయిన్ స్ట్రీమ్‌లోకి తేవాలనే డిటర్మినేషన్‌తో తెలుగుదేశం ప్రభుత్వం ఉందని, అదే ఉద్దేశంతో ఒక ప్యాకేజీని అనౌన్స్ చేశాము. వక్ఫ్ ప్రాపర్టీ అన్నీ రిపేర్ చేయడానికి డబ్బులు ఇస్తున్నాం. ఫస్ట్‌టైమ్ మసీదుల రిపేర్‌లకు కూడా డబ్బులు ఇస్తున్నాం. వారికి 10 శాతం హౌసింగ్ రిజర్వ్ చేశాము. ఉద్యోగాలలో ఎక్కడైనా సెలెక్షన్ కమిటీ ఉంటే, అందులో 10 కంటే

ఎక్కువ సభ్యులు ఉంటే, ఒక మైనారిటీ ప్రతినిధిని నియమించాం. మైనారిటీ సోదరులను మెయిన్‌స్ట్రీమ్‌కి తేవడానికి అన్ని విధాల ప్రయత్నాలు చేస్తామని ఒవైసీ గారికి, రాష్ట్రంలోని మైనారిటీ సోదరులకు హామీ ఇస్తున్నాం.

అధ్యక్షా, ఇవేగాకుండా ఈరోజు సబ్సిడైజ్డ్ రైస్‌గూడా రూ.3.50 చేశాము. ఒకప్పుడు రూ.85 కోట్లు సబ్సిడీ ఉంటే దానిని రూ.1350 కోట్లు చేశాం. దగ్గర దగ్గరగా రూ.711 కోట్లు ఖర్చుపెట్టి పేదవారికి బియ్యం అందిస్తున్నాం. అలాగే, పేద వాళ్ళకోసం 7 లక్షల ఇళ్ళు కట్టాలని నిర్ణయించి ప్రారంభించాం. అదేమాదిరిగా అధ్యక్షా, ఈ ఒక్క సంవత్సరంలోనే 25 వేల టీచర్ ఉద్యోగాలు ఫిలప్ చేశాం. ఇంకా 10 వేల టీచర్ వేకెన్సీస్ ఉన్నాయి. మార్చి, ఏప్రిల్‌లో కంప్లీట్ చేసి, నెక్ట్ అకడమిక్ ఇయర్‌లో చేస్తాం. అన్నీ స్కూళ్లల్లో మానిటరింగ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ పెట్టాము. టీచర్లకి టార్గెట్స్ పెడుతున్నాం. ఎగ్జామ్స్ రిజల్ట్స్‌లో టీచర్లకు బాధ్యతలిచ్చి పర్సేంటేజ్ తక్కువ వస్తే, వాళ్ళపైన యాక్షన్ తీసుకుంటామని చెప్పాం.ప్రైమరీ హెల్త్‌ను గురించి గూడా చర్యలు తీసుకుంటున్నాం. హాస్పిటల్స్ అధ్వాన్నంగానే ఉన్నాయి. అందుకే జిల్లాకు రూ.50 లక్షలు ఇచ్చాము.

అధ్యక్షా, ఈ రోజు జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కింద 35 లక్షల ఎకరాల భూమిని ఐడెంటిఫై చేశాం. రెండువేల వన సంరక్షణ సొసైటీలను చేశాం. ఈ సంవత్సరం వరల్డ్ బ్యాంక్ ఇచ్చే నిధుల్లో ఎక్కువ వీటికే ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నాం. రాబోయే మూడు సంవత్సరాలలో అటవీ భూమిని పేదలకు తీవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికే ఒక లక్ష ఎకరాల భూములు పట్టాలుగా ఇచ్చాం. హౌన్ సైట్స్ చేసి 2,27,764 మందికి పట్టాలు కూడా ఈ సంవత్సరం ఇచ్చాం. ఇవన్నీ ఒక్క సంవత్సరంలోనే చేశాము. రాష్ట్రంలో భూమి లిటిగేషన్‌ల మీద డ్రైవ్ పెట్టి, అందరికీ పట్టాలు ఇవ్వబోతున్నాం. తెలంగాణ, రాయలసీమ ఆర్.డి.ఓ.లను పంపి డివిజన్‌లలో ఎవరికైతే భూమి సమస్యలున్నాయో, అవన్నీ పరిష్కారం చేయమని ఆదేశాలు ఇచ్చాం. అలాగే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ మీద కూడా కాన్సెంట్రేషన్ చేస్తున్నాం. పవర్, ఇరిగేషన్, రోడ్స్, బ్రిడ్జెస్, కమ్యునికేషన్స్ గురించి చాలా మంది మాట్లాడారు. పవర్ విషయానికివస్తే 1994-95లో 70.11 పర్సెంట్ పి.ఎల్.ఎఫ్. ఉంటే, ఈ ప్రభుత్వం వచ్చాక 1995-96లో దానిని 78.16 పర్సెంట్‌కు పెంచాం. గత సంవత్సరం నవంబరు నాటికి 74.45 పర్సెంట్ పి.ఎల్.ఎఫ్.తో రన్ చేశాం, దానిని డిసెంబర్‌లో 85.48 పర్సెంట్‌కు, జనవరి వచ్చేసరికి 88.53 శాతానికి పెంచాం. ఆల్ ఇండియా లెవల్లో ఎన్.టి.పి.సి. వంటివి కూడా చేయని విధంగా ఈరోజున పవర్ సెక్టార్‌లో చేస్తున్నాం.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి: బాగా వర్షాలు పడ్డాయి, కాబట్టి రిజర్వాయర్లలో నీళ్ళు వచ్చాయి...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇంతకు ముందు నేను మాట్లాడినప్పుడు అసలు పవర్ ఇవ్వలేదు అన్నారు, ఇప్పుడు నేను పి.ఎల్.ఎఫ్. గురించి చెపుతుంటే వర్షాలు పడ్డాయి అంటున్నారు. హైడల్ పవర్ అంటే ఏమిటి? థర్మల్ పవర్ అంటే ఏమిటో కూడా తెలుసుకోకుండా, పి.ఎల్.ఎఫ్. అంటే ఏమిటో కూడా తెలియకుండా మేము ఏం మాట్లాడినా, వ్యతిరేకించాలి గనుక ఏదో ఒకటి మాట్లాడుతున్నారు. ఈనాడు రాష్ట్రం మొత్తం మీద వర్షాలు బాగా పడ్డాయి. అందువల్ల పంటలు

కూడా ఎక్కువగానే వేశారు. బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో కూడా మాగ్జిమం పంటలు వేశారు. ఉదాహరణకు, హైదరాబాద్ సర్కిల్‌లో చూస్తే గత సంవత్సరానికీ, ఈ సంవత్సరానికీ 30 పర్సెంట్ పవర్ డిమాండ్ పెరిగింది. అందువల్ల మ్యాగ్జిమం 9 గంటలపాటు పవర్ సప్లయి చేయాలని ట్రయ్ చేస్తున్నాం కానీ, కొన్ని సమస్యలు వస్తున్నాయి.

అందువల్ల ఇటీవల డొమెస్టిక్ పర్పస్‌కు ఇచ్చే 4 గంటలు పవర్ కట్ చేసి, దానిని రైతులకు ఇస్తున్నాం. దీనివల్ల బోర్డుకు కొంత నష్టం వస్తుంది. ఇండస్ట్రియల్ పర్పస్‌కు డొమెస్టిక్ పర్పస్‌కు ఇవ్వకపోతే పవర్ టారిఫ్‌లో డిఫరెన్స్ వచ్చి 50, 60 కోట్ల మేరకు ఆదాయం తగ్గిపోయే ప్రమాదం ఉంది. అయినప్పటికీ రైతులు వేసిన పంటల్ని కాపాడడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ఈరోజు ఎ.పి.ఎన్.ఇ.బి. కి విపరీతంగా అప్పులు ఉన్నాయి. అలాగే, గత సంవత్సర ఆదాయం రూ.2537 కోట్లు అయితే ఈ సంవత్సరం 3770 కోట్ల రూపాయలవరకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. మరో 700 కోట్ల రూపాయలు టారిఫ్ మీద వస్తుంది. ఎఫిషియన్సీ పెంచుకోవడం, పిల్ ఫరేజ్‌ను అరికట్టడం ద్వారా ఈ అదనపు ఆదాయం సమకూరుతుందని మనవిచేస్తున్నాను. ఇక, రాష్ట్రంలో కొన్ని పవర్ ప్రాజెక్టుల గురించి చాలాసార్లు మాట్లాడుకొంటున్నాం. దానికి కాంప్లికేటెడ్ ప్రొసీజర్ ఉంది. ముందు నెగోషియేట్ చేయాలి. పి.పి.ఎ. ఫైనలైజ్ కావాలి, గ్యారంటీస్ ఇవ్వాలి, ఫైనాన్షియర్స్‌ను చూసుకోవాలి – ఇవన్నీ ఉన్నాయి. వాటిని ఫాలో అప్ చేస్తున్నాం. ఎన్.టి.పి.సి.కి చెందిన వెయ్యి మెగావాట్ల ప్రాజెక్టు విషయం సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ కౌంటర్ గ్యారెంటీ ఇచ్చినవి ఉన్నాయి.

ఆ రోజున ఎన్.టి.పి.సి. వెయ్యి మెగావాట్ల యూనిట్ ఆంధ్రరాష్ట్రంలో పెడతామన్నారు, అయితే మూడు రాష్ట్రాలకూ దానినుంచి పవర్ ఇస్తామన్నారు. అది కూడా వస్తే ఇంకో వెయ్యి మెగావాట్లు వస్తుంది. అంతేకాకుండా బి.పి.ఎల్. యూనిట్ గురించి ఫైనలైజ్ చేశాం. కొందరు తెలంగాణలో ఇవి లేవు అన్నారు. తెలంగాణ, సీమ, ఆంధ్రగానీ, ఈ మూడు ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలను ఈ ప్రభుత్వం విస్మరించదు. గత ప్రభుత్వాలు తప్పులుచేసి ఉండవచ్చు, నేను మొత్తం ఇనఫర్మేషన్ కలెక్ట్ చేస్తున్నాను. విద్య, వైద్యం, ఇరిగేషన్ విషయంలోగానీ జిల్లాలవారీగా సమాచారాన్ని తెప్పించుకొని ఏ జిల్లాలు గతంలో నెగ్లెక్ట్ చేయబడ్డాయో, ఆ జిల్లాలను ప్రత్యేకంగా డెవలప్ చేయడానికి ఆలోచిస్తున్నాం. రాబోయే రోజులలో ఈ ప్రాంతాలలో ఎక్కువ డబ్బులు ఖర్చుపెడతాం. సభను కాన్‌ఫిడెన్సులోకి తీసుకుని తప్పకుండా చేస్తామని హామీ ఇస్తున్నాం. ఇక, మీ నియోజకవర్గాల వాటర్ బిల్లును సభ ముందు పెడుతున్నాను. సజేషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 1976లో ప్రారంభించిన ప్రాజెక్టులు ఇంకా జరుగుతూఉన్నాయి. వెంగళరాయసాగర్ 1976లో ప్రారంభించారు. అది 1989 వరకు స్టార్టు కాలేదు. మనకు 637 కోట్ల రూపాయలు లోన్ వస్తున్నది. 346 కోట్లు నాబార్డు ద్వారా వస్తుంది.

రాబోయే రెండు సంవత్సరాలలో 1.5 లక్షల ఎకరాలు ఎడిషనల్‌గా ఆయకట్టు వస్తుంది. ఇదికాకుండా, రాష్ట్రంలో, నల్లగొండలో శ్రీశైలం, ఎస్ఆర్ఎస్పి తదితర ప్రాజెక్టుల గురించి చాలా

పేపర్లలో వస్తున్నాయి. 20 సంవత్సరాలలో చేసిన అవకతవకలు బయటపడుతున్నాయి. ఎవరినీ వదిలిపెట్టే సమస్యలేదనీ, వీటిపై, ఎంక్వయిరీ చేఇస్తా. ఇండస్ట్రీస్ విషయంలో నేను ముందే చెప్పాను. అన్ని ప్రాబ్లమ్స్‌ను క్లియర్ చేయడం జరుగుతూ ఉన్నది. అదేమాదిరిగా సీఐఐ జాయింటు టాస్క్‌ఫోర్సు కూడా క్రియేట్ చేయడం జరిగింది. కొన్ని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, కొన్ని కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లాసుల్లో ఉన్నాయి. వాటిని రివైవ్ చేయాలని ముందుకు పోతున్నాము. కొన్ని రివైవ్ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాయి. అలాంటివి మాత్రం డిస్‌ఇన్‌వెస్టుమెంటు చేయాల్సిందే. అదేవిధంగా రాష్ట్రంలో డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి 14 స్కీమ్స్‌ను 140 కోట్లతో కొత్తగా కేంద్రప్రభుత్వం శాంక్షన్ చేసింది. ఇవి కూడా గ్రౌండు అవుతున్నాయి. ఇదేకాకుండా, 480 కోట్ల రూపాయల విలువైన ప్రపోజల్స్ పంపించాము. అవి కూడా కన్సిదరేషన్‌లో ఉన్నాయి. సుమారు 60 మునిసిపాలిటీల్లో 250 కోట్లతో డ్రింకింగు వాటర్ స్కీమ్స్ ఈ సంవత్సరంలో కంప్లీట్ అవుతాయి. అందుకు లోన్స్ వచ్చాయి.

ఈ రోజు రాష్ట్రంలో కాటన్, మిర్చి, టుబాకో, షుగర్, ప్రాన్ కల్చరు రైతుల సమస్యలున్నాయి. ఎప్పటికప్పుడు కేంద్రంతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజలవద్దకు పాలనలో ఫైనాన్షియల్ కమ్యూనిటి నీడ్స్ కింద 3,99,433 దరఖాస్తులు రాగా, వాటిలో 70,615 దరఖాస్తులను పరిష్కారం చేశాం. నాన్ ఫైనాన్షియల్ కమ్యూనిటీ నీడ్స్ కింద 1,59,963 దరఖాస్తులు రాగా, అందులో 1,42,178 పరిష్కారం చేశాము. ఫ్యామిలీ నీడ్స్ కింద 49,54,650రాగా అందులో 35,64,035 పరిష్కారం చేశాము. వీటిలో జిల్లా, మండల వారీగా ఇన్‌ఫర్‌మేషన్ వున్నది. జన్మభూమి కార్యక్రమాన్ని విపక్షాలు పార్టీపరంగా వ్యతిరేకించినా, వ్యక్తిగతంగా మాత్రం తమ నియోజకవర్గాలలో నేతలు పని చేశారు. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావుగారు చెరువు గండిని బ్రహ్మాండంగా పూడ్చారు. స్టేడియం కడుతున్నాము: దీనికి పర్మిషన్ ఇస్తే మొత్తం స్టేడియం కట్టి హాండ్ ఓవర్ చేస్తామని ఆయన చెప్పారు.

ఈ రోజు జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకుపాలన కార్యక్రమాలు గ్రామాల్లో చేయబోతున్నాము. ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నాం. శ్రమదానం వంటి కార్యక్రమాలను ఫోర్సుగా తీసుకెళ్ళాలి. మనకు ఇష్టం లేకుండా ఏ కార్యక్రమం చేసినా సక్సెస్ కాదు. ఈరోజు రాష్ట్రంలో 4 లక్షలమంది స్టూడెంట్స్ శ్రమదానానికి ముందుకు వచ్చారు. విద్యాసాగరరావుగారు చెప్పారు, విద్యార్థులకు భోజనం కూడా పెట్టలేదు.. కానీ విద్యార్థులు రాష్ట్రం మొత్తంమీద వాలంటరీగా వచ్చి 140 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే పనులు చేశారు. 48 స్కూలు బిల్డింగ్సుకు వైట్‌వాష్ చేశారు. 26.38 లక్షల హౌసెన్‌కు వెళ్ళి ఎన్యుమరేషన్ డేటా కంప్లీట్ చేశారు. గతంలో ఎన్నో సర్వేలు జరిగాయి కానీ ఇంత పెద్ద ఎత్తున డేటాకలక్షన్ జరగలేదు. ఈ ప్రొగ్రామ్స్‌లో 79,308 ఫైనాన్షియల్ కమ్యూనిటీ నీడ్స్‌ను, 28,204, 2,10,326 ను ఫైనాన్షియల్ నీడ్స్‌ను ఐడెంటిఫై చేశాం. వీలు ఉన్నమేర ఈ సమస్యలను పరిష్కారం చేస్తాం. 'హిందూ' పేపర్‌లో ఆర్టికిల్ వచ్చింది. ఎన్నో సంవత్సరాలనుంచి బ్లైండ్ పీపుల్, కాలనీలో పెద్దగుంత ఉంటే, జన్మభూమి కార్యక్రమంలో ఆ విలేజ్‌లోని స్టూడెంట్స్ దానిని పూడ్చి,

అంధుల కాలనీని బాగుచేశారు. ఇదేకాదు, ఆల్ ఇండియా లెవెల్‌లో ఎన్నో ఆర్టికిల్స్ వచ్చాయి. సెంట్రల్ మినిష్టరుగారు, ఇంకా మహారాష్ట్ర నుంచి చాలా మంది మంచి ప్రోగ్రామ్ జరుగుతూ ఉందని అప్రిషియేట్ చేశారు. బీహార్ నుంచి చీఫ్ సెక్రటరీగారు కూడా ఒక ఆర్టికిల్ వ్రాశారు. ఇది కొత్తగా పెట్టామని చెప్పడంలేదు.

విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఇది సెల్ఫ్‌రిలయెన్సు. కడకు, అక్కినేని నాగేశ్వరరావుగారు వారి గ్రామానికి వెళ్ళి, ఇన్ని రోజులు నేను చేయలేకపోయినా, ఇప్పుడు మా గ్రామానికి వెళ్ళి పని చేస్తాను అని చెప్పారు. ఎంతోమంది అప్రిషియేట్ చేస్తున్నారు. ఈరోజు మన గవర్నమెంటు చేసిన పనులను ఎంతోమంది అంబాసిడర్లు అప్రిషియేట్ చేస్తూ, లెటర్స్ పంపించారు. ప్లానింగు కమిషన్, రిజర్వు బ్యాంకు, వరల్డ్ బ్యాంకు, మీడియా ఆంధ్రప్రదేశ్‌లో మీకు ఫేవర్‌బుల్‌గా ఉందంటారు. ఆల్ ఇండియా లెవెల్‌లో అంటే, మాకు తెలియదంటారు. మంచి పనులు చేస్తే ఎవరైనా వ్రాస్తారు. చెడ్డ పనులు చేస్తే ఎవరిని కూడా మీడియా స్పేర్‌చేయదు. ఇటీవల, జాన్ బాన్ అనే ఆయన హైదరాబాద్‌లో కంపెనీస్ పెట్టడానికి ఇష్టపడుతున్నానని అన్నారు. ఈ విధంగా కాన్‌ఫిడెన్సు క్రియేట్ చేస్తున్నాము. లా అండ్ ఆర్డర్ గురించి చెప్పారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం డిటర్‌మైన్డ్‌గా ఉంది. లా అండ్ ఆర్డర్ ఉంటే తప్ప అభివృద్ధి జరగదు. అది ఎక్స్‌ట్రీమిస్టు కావచ్చు, ఫ్యాక్షన్ వయలెన్సు కావచ్చు. లా అండ్ ఆర్డర్‌ను కాపాడితీరతాం. లా అండ్ ఆర్డర్ చేతిలోకి తీసుకుంటే, ఎవరినీ ఉపేక్షించేది లేదు. ప్రొహిబిషన్ గురించి మాట్లాడారు. వికి ప్రొహిబిషన్ గురించి విపక్ష నేతలు రకరకాలుగా మాట్లాడుతున్నారు. ప్రైవేటుగా ఇది మంచిదని చెపుతున్నారు. పబ్లిక్‌గా ఇంకొకటి చెపుతున్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రొహిబిషన్ పరిస్థితి ఏమిటి? దానిని సరిగా ఇంప్లిమెంటు చేయగలమా? వాస్తవ పరిస్థితులు ఏమిటి? మనకు 5-6 సరిహద్దు రాష్ట్రాలున్నాయి. డబ్బులు ఇవ్వాలని కేంద్రాన్ని అడిగాము. ఆల్ ఇండియా లెవెల్‌లో ప్రొహిబిషన్ పెట్టమన్నాము. పెట్టే పరిస్థితి లేదు. కమీషనరు, ఎస్‌పిలతో మాట్లాడాము. శ్రీ జన్నత్ హుస్సేన్ మంచి సమర్ధవంతుడని వేయడం జరిగింది.

అయినా కూడా బోర్డర్స్ నుంచి కొంత స్మగ్లింగు అవుతోంది. కాంగ్రెస్ నాయకులు మాత్రం స్మగ్లింగ్‌లో మీ వారు ఉన్నారు. మీ మంత్రులు ఉన్నారు. మీ సోదరుడు ఉన్నారని అంటున్నారు. అది నిజం కాదు. మహిళలు ఉద్యమం చేశారని, వారికోసం ప్రొహిబిషన్ పెట్టాము. దొంగసారా తీవ్ర అనారోగ్యం వస్తోంది. అలాగే, స్మగ్లర్స్, బూట్ లెగ్గర్స్ లాంటివారు డెవలప్ అవుతున్నారు. రాబోయే రోజుల్లో వీరు రాజకీయాల్లో వచ్చే అవకాశం వున్నది. మాది రూలింగుపార్టీ కాబట్టి, వారు మావారు అని ఆరోపిస్తున్నారు. ఈ సమస్య మీద ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అందరితో మాట్లాడాక దీనిపై నిర్ణయం తీసుకుంటాను. రిసోర్సెస్ మొబిలైజేషన్ పెద్ద సమస్యగా ఉన్నది. ఈరోజు టాక్సెస్ వేయాలన్నా సమస్యగానే ఉన్నది. ఒక్కరైనా దీనికి సజెషన్స్ చెపుతారేమోనని చూస్తే, ఎవరూ చెప్పలేదు. మీరు ఏమీ చేయకుండా ప్రభుత్వం డబ్బులు ఖర్చుచేయాలని డిమాండు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు కావాలంటున్నారు. డబ్బుల గురించి మాత్రం మాట్లాడరు. రెవెన్యూ రికవరీని టైటెన్ చేయడానికి మీరూ సజెషన్స్ ఇవ్వండి. ఎక్కడెక్కడ టాక్సెస్ పెంచాలో, సిస్టమ్స్

రిక్టిపై చేయాలో చెప్పండి. కొన్ని జిల్లాలలో ఎవరూ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ఇంటర్‌ఫియర్ కాకుండా వాణిజ్య పన్నుల శాఖను స్ట్రెంగ్‌తాన్ చేస్తున్నాము. అయినప్పటికీ, వసూళ్లు అనుకున్నంతగా పెరగడంలేదు. నెక్ట్స్ ఇయర్‌కు సేల్స్‌టాక్సులో 17 శాతం తక్కువ రేటు పెట్టాము. నిజానికి అది 21 పర్సెంటు వచ్చేది, సైక్లోన్ ఇవన్నీ ఉన్నాయని, 17 పర్సెంటే పెట్టాం. ఈ రోజు 567 కోట్ల రూపాయలు డెఫిసిట్ కాకుండా చూపాలి. ఈ సంవత్సరం ఒక నిర్దుష్ట ప్రణాళిక ప్రకారం పోవలసి వున్నది. ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ కొంత ఓవర్ కమ్ చేశాం. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి. రాజకీయాలు పక్కనబెట్టి, గట్టిగా పోవాలనీ, డిటర్‌మెండ్‌గా ఉండాలని విఠల్‌రెడ్డిగారు చెప్పారు. నేను కూడా గట్టిగానే ఆలోచిస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

ఈ రోజు మనకు కావలసింది రాజకీయంకాదు. ఎందుకంటే ఇంకా మూడు ఏళ్ళ తరువాతే, ఎన్నికలు వస్తాయి. పార్లమెంటు ఎన్నికల్లో మమ్మల్ని పూర్తిగా మెజారిటీతో గెలిపించారు. తరువాత బై ఎలక్షన్స్‌లో కూడా గెలిపించారు. నిన్న జరిగిన మూడు ఎన్నికలు లోకల్ బాడీస్‌లోనూ గెలిపించారు. మీరేమో కన్‌విన్సు అయితే ఒకలా లేకపోతే మరోలా మాట్లాడుతున్నారు. జగిత్యాలలో గెలిస్తే ఒకమాట, ఓడిపోతే మాకు తెలియదు అంటున్నారు. మూడు సంవత్సరాల వరకు ఎన్నికలు లేవు. ఈ పరిస్థితుల్లో, కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రజలను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చెబుతున్నాను. ఒక మల్టీపర్పస్ కార్డు పెట్టి డేటా అంతా కంప్యూటరైజ్ చేస్తాం. రెండు, మూడు నెలల్లో ఈ మల్టీపర్పస్ ఐడెంటిటి కార్డులను ఫైనలైజ్ చేస్తున్నాం. లాండు రికార్డు కూడా ఇన్‌క్లూడ్ చేస్తాం. దానిని మల్టీపర్పస్ కార్డుగా, సోషల్ సెక్యూరిటీ కార్డుగా ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆరు నెలల్లో డేటాను కంప్లీట్ చేస్తున్నాము. అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, వెల్‌ఫేర్ ప్రోగ్రామ్స్, డెవలప్‌మెంటు కార్యక్రమాలు, టాక్సేషన్ అన్నిటిపై ఎకౌంటెబిలిటి ఫిక్సు చేయాలని ఆలోచిస్తున్నాము. అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ తెచ్చి, పాలనను డీసెంట్రలైజ్ చేయనున్నాము. గ్రామాలలో జరిగిన కార్యక్రమాలను బోర్డు మీద వ్రాయాలని, ఆఫీసర్సు, ఎన్‌జివోస్ ఆయా గ్రామాల్లో సర్వే చేయాలని భావిస్తున్నాం. దీనిపై విపక్షం సజెషన్స్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. సర్‌ప్రైజ్ విజిట్స్ చేయడాన్ని కొందరు తప్పు పట్టారు. అడ్మినిస్ట్రేషన్‌ను బాధ్యులను చేయాలని, అప్రమత్తం చేయాలని, ఇంకా ఎక్కువగా పని చేయాలనే ఉద్దేశ్యంతో సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్స్‌కు పోతున్నాము.

అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ తెచ్చి, పాలనను డీసెంట్రలైజ్ చేయనున్నాము. గ్రామాలలో జరిగిన కార్యక్రమాలను బోర్డు మీద వ్రాయాలని, ఆఫీసర్సు, ఎన్‌జివోస్ ఆయా గ్రామాల్లో సర్వే చేయాలని భావిస్తున్నాం.

శ్రీ అసదుద్దీన్ ఓవైసి గారు మాట్లాడుతూ, సి.ఎం. ఒక్కరే పని చేస్తున్నారు, అలాగే మిగిలిన వారు కూడా చేయాలని అన్నారు. నాతోబాటు మినిష్టర్సు, అధికారులు, అందరూ పని చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం పెట్టాము. ట్రైనింగ్ అన్ని లెవెల్స్ ప్రోగ్రామ్ పెట్టుకున్నాం. గవర్నమెంటు అధికారులు, సర్పంచులు, సోషల్ వర్కర్స్ ఎం.ఎల్.ఏ.లు ఎం.పీ.టీ.సీ. ఇలా

అందరికీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెట్టి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని భావిస్తున్నాం. ఈ ప్రభుత్వం ఏదీ దాచటం లేదు. కొన్ని నిర్ణయాలు కష్టం అయినా సరే, తీసుకోక తప్పదు. మేము శ్రమదానం చేస్తున్నాము. కొందరు శ్రమదానం వద్దు అంటున్నారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా రాజకీయ పార్టీలు పని చేయవలసిన అవసరం ఉంది. ప్రజలకు వ్యతిరేకంగా పోతే, ఆ పార్టీల మనుగడే ఒక క్వశ్చన్ మార్కు అవుతుంది. వరల్డ్ బ్యాంకు ఏడ్‌కోసం మేం ప్రయత్నం చేస్తున్నాం.

ఈరోజు పనులు జరగాలంటే ఎక్కడ డబ్బు అవసరం. ఆ తెచ్చుకున్న రుణాన్ని దుర్వినియోగం కాకుండా ఉపయోగించుకోవాలి. విఠల్ రెడ్డిగారు మాట్లాడినప్పుడు న్యూక్లియర్ ప్రాజెక్టు పెట్టి ఇంకా పవర్ డెవలప్ చేయాలని చెప్పారు. అయితే ఇటీవల ఇండియాలో ఎక్కడా ఇలాంటి ప్రాజెక్టు రాలేదు. దానిమీద మొన్న కూడా పి.ఎం.తో మాట్లాడిన విషయం కూడా మీకు తెలియజేస్తున్నాను. మీరు సూచనలను దృష్టిలో పెట్టుకుని నేను ఒక్కటే అనుకున్నాను. ఈ రోజు నుంచి అపోజిషన్ పార్టీస్ క్రిటిసైజ్ చేసినా నేను రియాక్ట్ కాను. అయితే, మీరు చెప్పిన దానిలో మంచి ఉంటే తప్పకుండా తీసుకుంటాను. మంచి లేకపోతే మాత్రం విని గమ్మున ఊరుకుంటాను. కానీ, అనుకున్న పని మాత్రం తప్పకుండా చేసి తీరుతాను. రాబోయే మూడు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు తప్ప రాజకీయాలు ఉండవు, ఉండవు, ఉండవు అని స్పష్టం చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.



క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు, ప్రజలతో మమేకమై సమస్యలపై చర్చిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

పేదరిక నిర్మూలన మా ప్రథమ ప్రాధాన్యత

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ

20 మార్చి, 1998

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రభుత్వం యొక్క పాలసీపైన, గవర్నర్ గారి అడ్రస్‌పైన చాలామంది సభ్యులు మాట్లాడారు. అయితే ఇంకా ఎక్కువ మంది సభ్యులు మాట్లాడినట్లయితే బాగుండేది. ప్రభుత్వపు పాలసీని ఈ సంవత్సరం ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయబోతున్నామో, ఏయే కార్యక్రమాలకు ప్రయారిటీ ఇవ్వబోతున్నామో చాలా స్పష్టంగా ఇందులో చెప్పటం జరిగింది. గవర్నర్ అడ్రస్‌లో మా పాలసీని చాలా క్లియర్‌కట్‌గా చెప్పాము. పేదవారికి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ ఒక డైరెక్షన్‌లో ముందుకు వెళుతున్నాము. ఈ ప్రభుత్వపు దృఢసంకల్పం ఈ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనే. రాష్ట్రంలో పనిచేసే సంస్కృతిని తేవాలని, కష్టపడే తత్వం ప్రతి ఒక్కరిలో కల్పించాలని, క్రమశిక్షణ అన్నీ రెవ్యూ చేసుకొని ఒక నూతనమైన పద్ధతిలో, ఇన్నొవేటివ్ మెథడాలజీతో అన్ని కార్యక్రమాలు తయారు చేయాలని ప్రయత్నిస్తున్నాము. ప్రపంచం అంతా ఒక మోడ్రన్ అప్రోచ్‌తో ముందుకు పోతోంది. ఒకప్పుడు శారీరక కష్టం చేస్తే తప్ప తిండి దొరికేది. కానీ ఈ రోజు మనిషి తన మేధాశక్తితో అభివృద్ధి సాధిస్తున్నాడు.

ప్రతి ఒక్క దాంట్లో మోడ్రనైజేషన్ రావాలని, నూతనమైన పద్ధతులు రావాలని, పవర్ టూల్‌కిట్స్, నూతనమైన ఎక్విప్‌మెంట్ రావాలని ఆలోచన చేస్తున్నాము. ప్రభుత్వం కూడా సింపుల్‌గా, మోరల్‌గా, సంస్కరణలు ప్రవేశపెట్టింది. ప్రతి రంగంలో, ప్రతి విషయంలో ఎక్స్‌లెన్స్ సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రావీణ్యత గడించాలని ప్రయత్నిస్తున్నాం. అయితే గవర్నర్ ప్రసంగం సమయంలో ఈ ఆంధ్ర రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఎన్నడూ జరగని సంఘటన జరిగింది. ఒక పెద్ద మనిషిని ఈ రాష్ట్రానికి గవర్నర్‌ను చేయడం జరిగింది. దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ఆర్థికవేత్తగా ఆయనకు గుర్తింపు ఉంది. పైగా, నాన్-పొలిటికల్ మేన్. అలాంటి గవర్నర్ సభలో అడ్రస్ చదువుతున్నప్పుడు మనం ప్రవర్తించిన తీరు చూసి ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రొటెస్ట్ చేయటానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఈ రోజు మీరు 25 నిమిషాలు కావాలనే కాలయాపన చేశారు.

అధ్యక్షా, గవర్నర్స్ అడ్రస్ పైన కొందరు. పాజిటివ్ సజెషన్స్, మరికొందరు కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇచ్చారు. ఇంకొంతమంది కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ చేశారు. కొందరైతే మరీ దారుణంగా మాట్లాడారు. ఇది చాలా విచారించాల్సిన విషయం. 1997-98వ సంవత్సరపు స్టేట్ ప్లాన్ ఔట్‌లెస్ చూసినప్పుడు 3580 కోట్ల రూపాయలున్నాయి. అదే 1990-91 నుండి 1994-95 వరకు సంవత్సరానికి యావరేజ్‌గా 1722 కోట్ల రూపాయలు మాత్రమే ఉండేవి. అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కంటే మా ప్రభుత్వంలో రెట్టింపు ఖర్చు పెడుతున్నాము. అలాగే, జిల్లాల ప్లాన్ ఔట్‌లెస్ చూసినప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల యావరేజ్ 1420 కోట్ల రూపాయలుంటే మా ప్రభుత్వంలో 2265 కోట్ల రూపాయలుంది. కాబట్టి దీనికి వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. అపోజిషన్ పార్టీలున్నాయి. లీడర్లున్నారు. అందరూ గమనించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మన ఇష్టమొచ్చినట్లు రన్నింగ్ కామెంట్రీ చేయడం కాదు. ఐదు సంవత్సరాల్లో జిల్లా ప్రణాళికా సంఘాలకు కేటాయించిన ఖర్చు చేసిన నిధుల వివరాలు చూస్తే కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సంవత్సరానికి యావరేజ్‌గా 1420 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, ఈ మూడు సంవత్సరాల మా ప్రభుత్వ కాలంలో యావరేజ్‌గా 2265 కోట్లు కేటాయించడం జరిగింది. బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కు బాగా ప్రాధాన్యతనివ్వాలని, ఎన్నో ప్రణాళికలు చేపట్టాము. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల్లో 36.34 శాతం టోటల్ ఎలోకేషన్స్ ఖర్చుపెడితే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 43.19 శాతం ఖర్చు పెట్టాము. ఏ ప్రాంతం వెనుకబడి ఉందని ఎన్నో సంవత్సరాలుగా నాయకులు చెబుతున్నారో ఆ ప్రాంతాలకు తప్పకుండా ప్రత్యేక ప్రాంతాల కింద నిధులు సమకూర్చి అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేంతవరకు విశ్రమించబోము. దారిద్ర్య నిర్మూలన కోసం ఐదు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 140 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ రెండు సంవత్సరాల్లో మా ప్రభుత్వం 212 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. సోషల్ కమ్యూనిటీ సర్వీసెస్ కింద ఎడ్యుకేషన్, హెల్త్, హౌసింగ్, యూత్ సర్వీసెస్, ఎస్.సి., ఎస్.టి., బీ.సీ., మైనారిటీ, ఉమెన్ వెల్‌ఫేర్, వాటర్ సప్లయ్, శానిటేషన్ మొదలగు వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం 465 కోట్ల

రూపాయలు సంవత్సరానికి ఖర్చుపెడితే, మా ప్రభుత్వం రూ.796 కోట్ల రూపాయలు సంవత్సరానికి ఖర్చు పెట్టింది. ఎలోకేషన్స్ అన్నీ పెంచాము.

హ్యూమన్ రిసోర్సెస్ మనకుండే ఏకైక సంపద. వాటిని ఉపయోగించుకుంటే ఏదైనా చేయగలుగుతాము. అభివృద్ధి చెందిన దేశాలన్నీ హ్యూమన్ రిసోర్సెస్‌ను డెవలప్ చేసుకునే అభివృద్ధి చెందాయి. హ్యూమన్ రిసోర్సెస్‌ను డెవలప్ చేయకుంటే దారిద్ర్యం తాండవిస్తుంది. భారతదేశంలో లిటరసీ రేటు 54 శాతముంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిటరసీ రేటు 42 శాతముంది. అలాగే మహిళల్లో భారతదేశ లిటరసీ రేటు 39 శాతంకాగా, ఆంధ్రప్రదేశ్‌లో 32 శాతముంది భారతదేశంలో జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమంలో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. కేరళ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండగా, తమిళనాడు రెండో స్థానంలో ఉంది. మూడవ స్థానంలో ఉన్న మనం తమిళనాడు రాష్ట్రం కంటే అభివృద్ధిలో ముందు వెళ్లేందుకు కృషి చేస్తున్నాము. మనకున్న మానవ వనరుల సంపదను ఉపయోగించుకొని కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమం మొదలగు వాటికోసం కృషి చేస్తున్నాము. మానవ వనరుల అభివృద్ధి కోసం ఎడ్యుకేషన్ కోసం మ్యాక్సిమం కాన్‌సన్‌ట్రేట్ చేశాము. ఐదు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక టీచర్‌ను కూడా రిక్రూట్ చేయలేదు. మా ప్రభుత్వంలో 40 వేల మంది టీచర్లను రిక్రూట్ చేశాము. ఇంకా 39 వేల మంది టీచర్లను రిక్రూట్ చేయడానికి ఆర్డర్స్ ఇచ్చాము. ఎలిమెంటర్ స్కూళ్లలో టీచర్లు లేనందువల్ల పిల్లలు స్కూళ్లకు వెళ్లలేని దుస్థితి ఉండేది. రాబోయే జూన్ మాసం లోపల అన్ని స్కూళ్లకు టీచర్లు ఉంటారు. ఒక్కో గ్రామానికి విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నాము. ఈ కమిటీలు ఏర్పడిన తరువాత ఎక్కువ మంది టీచర్లు కావాలనుకున్నప్పుడు వారే నియమించుకునే విధంగా వారికి ఆర్థిక సహాయం చేయబోతున్నాము.

అదేమాదిరిగా చదువు తరువాత ప్రతి ఒక్కరికీ కావలసినది ఆరోగ్యం. మనం చూస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో హాస్పిటల్స్ లేవు. డాక్టర్స్ లేరు, డాక్టర్స్ ఉంటే ఎక్విప్‌మెంట్ ఉండదు. అందుకనే దీనికొరకు ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నాము. ఈ రోజు రూ.600 కోట్లతో 150 రెఫరల్ హాస్పటల్స్ కట్టదలచాము. తరువాత వాటికి మరో 50 యాడ్ చేయదలచాము. రాబోయే రెండు సంవత్సరాలలో 200 హాస్పిటల్స్ పూర్తి చేస్తాము. రాష్ట్రంలో మొత్తం 1,350 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. ఆ బిల్డింగ్స్ రిపేరింగ్ కొరకు, ఎక్విప్‌మెంట్ కొరకు కూడా ఈ రోజు నిధులు ఇస్తున్నాము. ఇందుకొరకు రూ.350 కోట్లతో వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్ కూడా తయారైనది. తొందరలో ఇది కూడా క్లియర్ అవుతుంది. రూ.950 కోట్లతో రాష్ట్రంలో మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా పూర్తి అవుతుంది. ఇదే కాకుండా ఇంతకు మునుపే డాక్టర్స్‌ను రిక్రూట్ చేశాము. ఈ సంవత్సరం కూడా రెండు, మూడు వేల మంది డాక్టర్స్‌ను, పేరా మెడికల్ సర్వీసెస్ వారిని రిక్రూట్ చేస్తాము. జూన్ లోపల ఈ ప్రాసెస్ పూర్తవుతుంది. రాబోయే అకడమిక్ ఇయర్‌కల్లా ఎడ్యుకేషన్ సైడ్‌గాని, హెల్త్ సైడ్‌గాని ఎక్కడా వేకెన్సీస్ లేకుండా చేయటమే కాకుండా, సరిపడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా కల్పిస్తాము. ప్రైమరీ ఎడ్యుకేషన్ అంతా ప్రభుత్వమే చూస్తున్నది. అంతేకాక హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ మీద కాన్‌సన్‌ట్రేషన్, చేయాలని చూస్తున్నాము. ప్రతి ఒక్క రెవెన్యూ డివిజన్‌లో ఒక

టెక్నికల్ కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ రావాలని చెప్పాను. ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఒక ఐ.టి.ఐ. రావాలని ప్రణాళిక వేస్తున్నాము. చాలావరకు ఇచ్చాము. ఈ సంవత్సరం కూడా ఇస్తాము. ప్రతి జిల్లాలో డెంటల్, మెడికల్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రావాలనే ఉద్దేశ్యంతో వీటన్నింటి కొరకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమం తయారు చేసి రాష్ట్రం మొత్తం ఇవ్వబోతున్నాం. ప్రైవేట్ సెక్టార్‌లోగాని, పబ్లిక్ సెక్టార్‌లోగాని వీటిని తేవాలని ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వం వద్ద డబ్బు లేని విషయం మీకు తెలిసిన విషయమే.

అందుకొరకే వీటిని ప్రైవేట్ సెక్టార్‌లోకి తీసుకురావాలని భావిస్తున్నాము. హైకోర్ట్ జడ్జి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ప్రతి ఒక్కరికీ తెలిసే విధంగా ఎక్కడా ఎటువంటి అవకతవకలు లేకుండా ఈ కార్యక్రమం చేయతలపెట్టాము. ఆ విధంగా రాష్ట్రంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు, ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్‌కు, మెడికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు పోతున్నాము. ఈ రోజు రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి., వెనుకబడిన వర్గాలు, మైనారిటీల కోసం ఎన్నో కార్యక్రమాలు పెట్టాము. రాబోయే రోజులలో ఎస్.సి.ల కొరకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతాము. మోడ్రన్ మెథడ్స్‌తో వారందరికీ ఎడ్యుకేషన్ ఇప్పించి ముందుకు తీసుకుపోతాము. స్కూల్స్‌లో డ్రాప్ అవుట్ అయ్యే పిల్లలను తిరిగి స్కూల్స్‌లో చేర్చాలనుకున్నాము. అందుకు అనుగుణంగా 42,000 మంది పిల్లలు స్కూల్స్‌కు పోతున్నారు. షెడ్యూల్డ్ కేస్ట్ వారికే కాకుండా షెడ్యూల్డ్ తెగల వారికీ ఎన్నో కార్యక్రమాలు కల్పిస్తున్నాము.

ఈ సంవత్సరం మొదటిసారిగా రాష్ట్రంలో ఉన్న ఆర్టిజాన్స్ కొరకు భారీఎత్తున నిధులు కేటాయించ బోతున్నాము. వారిని వృత్తి పరంగా, వాణిజ్యపరంగా ఆదుకుంటాము. ఫిగర్స్ బడ్జెట్‌లో పెట్టబోతున్నాము.

వి.ఏ.ఓ. పోస్టులు ఖాళీగా ఉంటే అన్నీ రిక్రూట్ చేయమన్నాము. 3,50,000 మంది ట్రైబల్స్ కొరకు 10,000 హెక్టార్స్‌లో ప్లాంటేషన్స్ వేస్తున్నాము. మధ్యాహ్న భోజన పథకానికి రూ.150 కోట్లు, హైఫెడ్ ప్రాజెక్ట్ కింద రూ.250 కోట్లు ఖర్చు చేస్తున్నాము. విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ట్రైబల్‌నే నియమిస్తున్నాము. 35 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో వీరి కొరకు అంబులెన్స్‌లు ఇచ్చాం. మైనారిటీల కొరకు ఇచ్చాం కొంత ఖర్చు చేశాము. ఈ ఏడూ మరింత డబ్బు ఇస్తాము. మైనారిటీల ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన అవసరాలకు ఏమేమి చేయాలో అన్నీ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సమయం ఎక్కువ లేనందున, ఎక్కువ చెప్పలేకపోతున్నాను. ఈ సంవత్సరం మొదటిసారిగా రాష్ట్రంలో ఉన్న ఆర్టిజాన్స్ కొరకు భారీఎత్తున నిధులు కేటాయించ బోతున్నాము. వారిని వృత్తి పరంగా, వాణిజ్యపరంగా ఆదుకుంటాము. ఫిగర్స్ బడ్జెట్‌లో పెట్టబోతున్నాము. దేశంలో ఏ రాష్ట్రం ఈ విధానం ఇంతవరకు ప్రవేశపెట్టలేదు. వారి స్కిల్స్‌ను కొనసాగించటం కోసం రుణాలు ఇప్పిస్తాము. ఎక్విప్‌మెంట్ అప్‌గ్రేడ్ చేయించదలచాము. మోడ్రన్ పద్ధతులలో వారికి అవసరమైన శిక్షణ, సహకారం అందిస్తాము. ఇండ్ల కేటాయింపుల విషయానికొస్తే భారతదేశం మొత్తంలో 50 లక్షల ఇండ్లు కట్టగా అందులో 29 లక్షల ఇండ్లు మన రాష్ట్రంలోనే కట్టాము. నిరుడు అయిదున్నర లక్షల ఇండ్లు కట్టాము. ఈ

సంవత్సరం 4 లక్షల ఇండ్లు కడతాము. రాబోయే ఏడాది ఇంకా ఎక్కువ కడతాము. ఒక్కో ఇంటి నిర్మాణ ఖర్చును రూ.9,000 నుండి రూ.12,000కు పెంచాము. అవసరమైతే, ఇంకా పెంచటానికి సిద్ధంగా ఉన్నాము. రూ.3.50 కిలో బియ్యం పథకం కింద రూ.320 కోట్లు ఖర్చు చేశాము. వృద్ధులకు, వితంతువులకు, కరువు ప్రాంతంలో ఇచ్చే పెన్షన్స్ కింద రూ.10 కోట్లు ఖర్చుపెట్టాము. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే 10 సంవత్సరాలలో వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రౌండ్ వాటర్‌ను పెంచాలనే, లక్ష్యంతో మొదటి 10 సంవత్సరాలకు రూ.4,000 కోట్లు ఖర్చు చేయదలచాము. ఇందుకొరకు అన్నా హజారే వంటి ప్రముఖ సంఘ సేవలకులను కూడా పిలిపించాము. వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం మరే రాష్ట్రం కంటే ఏపీలో సక్సెస్ అవుతుందని వారు చెప్పారు. డ్రింకింగ్ వాటర్ విషయంలోనూ ఇంతవరకు ఎవ్వరూ చేయని విధంగా చేశాము. గత సంవత్సర కాలంలో ప్రత్యేకంగా ఆర్.డబ్ల్యూ.ఎస్. డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేశాము. స్టాఫ్ పేటర్న్ కూడా సెట్ అయినంది. ఇందుకొరకు రూ.650 కోట్లు ఖరీదు చేసే ప్రాజెక్టులున్నాయి. ఇ.ఎ.ఎస్. స్కీమ్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నాము. లోకల్‌బాడీస్‌ను స్ట్రెంగ్థెన్ చేసి అధికారములు కూడా ఇచ్చాము. మరిన్ని అధికారాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము.

ఇరిగేషన్ కోసం కూడా ఎన్నో నిధులు కేటాయించి పనులు చేస్తున్నాము. మైనర్ ఇరిగేషన్ కొరకు రూ.5,100 కోట్లు ఖర్చు చేశాము. ఎప్పుడో వెంగళరావుగారు ఫౌండేషన్ వేసిన ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాము. రాబోయే రోజుల్లో మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా పూర్తి చేస్తాము. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ 10,000 వరకు ఉన్నాయి. వారికి డబ్బులు ఇస్తున్నాము. డ్రైయిన్స్ రిపేర్ చేసుకోమన్నాము. ఇప్పుడు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో శక్తి వచ్చింది. వెనుక బడిన ప్రాంతాలలో ఎప్పుడో 20,30 సంవత్సరముల నుండి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్స్ అన్నింటికీ డబ్బు కేటాఇస్తున్నాము. ప్రజాస్వామ్యంలో ప్రజల సహకారం కావాలి. డ్వాక్రా కింద లక్ష సంఘాలు ఏర్పాటు చేశాము. 15 లక్షల మంది దాకా ఈ సంఘాలలో పని చేస్తున్నారు. సి.ఎమ్.ఇ.వై, వాటర్ యూజర్స్ అసోసియేషన్, వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్, వన సంరక్షణ సమితి, విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మొదలైన వాటి ద్వారా ఉపాధి కల్పించాలని, పవర్ టూల్ కిట్స్ ఇవ్వాలని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నాము. గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారందరికీ పని కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. గతంలో థర్మల్ పవర్ స్టేషన్స్‌లో పి.ఎల్.ఎఫ్. 60 శాతంగా ఉండేది. తరువాత కాలంలో అది 70.67 శాతానికి పెరిగింది. ఈ సంవత్సరం, ఇప్పటికి క్యుములేటివ్‌గా పి.ఎల్.ఎఫ్. 80.67 శాతంగా ఉంది. దేశంలోని అన్ని పవర్ స్టేషన్స్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని పవర్ స్టేషన్స్ చాలా సమర్థవంతంగా పనిచేసే పరిస్థితి ఉంది.

అదేమాదిరిగా ఈ రెండు సంవత్సరాలలో 1299 మెగావాట్లు అదనంగా జనరేట్ చేశాము. కాంగ్రెసు ఐదు సంవత్సరాలలో తొమ్మిది వందల మెగావాట్లు యాడ్ చేయగలిగింది. రాబోయే ఒకటిన్నర సంవత్సరాలలో ఇంకా జనరేట్ చేయాలని ప్రణాళికలు వేసుకున్నాం. రాఘవరెడ్డిగారు "ఇంతకు ముందు అసెంబ్లీ సమావేశాలలో రోజూ అర్ధగంట లో-ఓల్టేజ్ గురించి చర్చ జరిగేది"

అన్నారు. అయితే మేము ఆ పరిస్థితిని మొత్తం మార్చామని చెప్పడం లేదు గానీ కొంతవరకు మెరుగు చేశాము. ఇంకా చేయవలసింది చాలా ఉంది. ఈరోజు వరల్డ్ బ్యాంకు ద్వారా సైక్లోన్ మిటిగేషన్ దానిపైన 120 కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నాము. రాబోయే 1,2 రెండేళ్ళ కాలంలో ట్రాన్స్‌మిషన్ కానీ, డిస్ట్రిబ్యూషన్ కానీ ఇంకా ఎక్కువ ఇంప్రూవ్ చేసి రైతాంగానికి నష్టం కలుగకుండా, లో-ఓల్టేజ్ లేకుండా చేయాలని అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. ఆ దిశలోనే ఈ కార్యక్రమాలూ చేస్తున్నాము. అదేవిధంగా ఒకప్పటి రోడ్లు, ఇప్పటి రోడ్లు చూస్తే ఎంత ఇంప్రూవ్ చేశామో తెలుస్తుంది.

రాబోయే ఒకటిన్నర సంవత్సరాలలో 3,100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే అవకాశం వచ్చింది. దీంతో సబ్‌స్టేన్షియల్‌గా రోడ్లు అన్నీ ఇంప్రూవ్ అవుతాయి. స్పోర్ట్స్, ఎయిర్‌పోర్ట్స్ మరియు టూరిజం మొదలైన వాటి మీద కాన్‌సెంట్రేషన్ చేస్తున్నాము. టూరిజం మీద మనకు పట్టనట్లు ఉన్నాము. టూరిజం డెవలప్ చేసశ్తే మరిన్నీ ఉపాధి అవకాశాలతో బాటు అనేక, ఆ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. మన రాష్ట్రంలో బృహత్తరమైన టూరిజమ్ స్పాట్సు ఉన్నాయి. ఇటీవల బెంగుళూర్ బేస్డ్ మార్కెట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ గాలప్ ఎన్‌డిఎ వారు చేసిన సర్వేలో మన రాష్ట్రం 1995వ టూరిజంలో సంవత్సరంలో 22వ స్థానంలో ఉంటే ఈ రోజు ఐదవ స్థానంలోకి వచ్చాం. గోల్డ్‌మెన్ సర్వే చేసినప్పుడు he said, 'Andhra Pradesh is the activated State and the Government has taker an innovative approach'. He further said that it is the most beneficial, strongly stable. and reformist Government. ఇటీవల మీరు బిజినెస్‌వీక్‌లో చూస్తే... Hyderabad is one of the hottest destinations for new, investment in the country. బెంగళూరులో టాటా, సింగపూర్, కర్నాటక గవర్నమెంట్ వారు కలిసి కొన్ని వందల కోట్ల రూపాయలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెట్టారు. ముప్పై శాతం అక్యుపెన్సీ వచ్చింది.

ఇటీవల వారు మాట్లాడుతూ ఈ రోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి హైదరాబాద్ సెంటర్‌గా ఉండడంతో బిల్‌గేట్స్‌తో సహా అందరూ హైదరాబాద్‌కు వస్తున్నారు. బెంగుళూర్‌లో కంటే హైదరాబాద్ అనుకూలంగా ఉందని, ఆయన అన్నారు. ఈ పరిస్థితిలోనూ హైటెక్ సిటీని, త్రిబుల్ ఐటీ, కంప్యూటర్లను కానీ గతంలో మీరు ఏ విధంగా అవహేళన చేస్తున్నారో చూస్తున్నాము. ఇకనైనా మీరు ఆలోచించుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. కంప్యూటర్ నాలెడ్జ్ వలనే నాడు ప్రపంచం ముందుకు పోతోంది. ప్రపంచంతో పాటు మీరూ వస్తే అందరం కలిసి ముందుకు పోదాము లేదా వెనుకకు వెళ్లిపోయే ప్రమాదం ఉన్నది. రెండున్నర సంవత్సరాలుగా సకాలంలో జీతాలు ఇవ్వలేక పోయాము. ఈరోజు వరల్డు బ్యాంకు పైన డిపెండ్ కాకుండా పబ్లిక్ ఇష్యూలకు వెళ్లాము. ఈ సంవత్సరం పబ్లిక్ ఇష్యూలో నాలుగు వందల కోట్ల రూపాయలు ఎపిఎస్ఇటికి తెచ్చాము. ఈ ఒక్క సంవత్సరంలో అదనంగా తొమ్మిదివందల కోట్ల రూపాయలు మోబిలైజ్ చేశాము. స్మాల్ సేవింగ్సుకు పోతున్నాము. వనరులను అభివృద్ధి చేసుకుంటున్నాము. ఏ విధంగా చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ డబ్బులు వస్తాయో చూసి, ఆ డబ్బులను తీసుకువచ్చి రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలిస్తున్నాము.

ఈ రోజు గురించి కాదు, రేపటి గురించి, ఎల్లుండి గురించి ఆలోచించాలి. అందుకనే విజన్ డాక్యుమెంటును తయారు చేస్తున్నాము. కానీ వాళ్లు ఎన్నైనా మాట్లాడవచ్చు. మనము శాశ్వతంగా కాదు. మన పిల్లలు, మన నెక్స్ట్ తరాలవారు ఈరాష్ట్రంలో ఉంటారు. అందుకని విజన్ 2020 ఒక డెస్టినేషన్‌గా పెట్టుకొని విజన్ డాక్యుమెంటును తయారుచేస్తున్నాము. ఈ డాక్యుమెంట్సులో, రాష్ట్రంలోని అన్ని రంగాల్లో విజన్ డాక్యుమెంట్లు తయారు చేసుకుంటూ ఫైనాన్షియల్ టార్గెట్సుపెట్టుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ ఆధారంగా వ్యక్తులు, కంపెనీలు, తమ విజన్‌ను సెట్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కడ వస్తుందో మనం క్లారిటీ ఇస్తే చెప్పగలిగితే దానికనుగుణంగా పలువురు ఇండస్ట్రీస్ పెట్టుకుంటారు. అదేవిధంగా, ఒక మంచి పెద్ద రోడ్డు వేస్తే దానివల్ల ఆ ప్రాంతాలన్నీ డెవలప్ అవుతాయి. విజన్ డాక్యుమెంటు గురించి డిస్కస్ చేయాలని శ్రీ రామయ్యగారు కూడ అన్నారు. డాక్యుమెంటు రాగానే అసెంబ్లీలో పెడతాము. ప్రజలతోనూ చర్చిస్తాము. ఈరోజు ఫండ్స్ మోబిలైజ్ చేయగలిగాము. ప్రాజెక్టును కన్సీవ్ చేయగలిగాము. ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఎస్టాబ్లిష్ చేశాము. రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో ఎన్నో మార్పులు వస్తాయి.

ఇంతకుముందు కంటే ఎన్నో మార్పులు తీసుకువచ్చాము. వీటిని ఇంప్లిమెంటు చేయాలంటే అధికార యంత్రాంగంలో కూడ మార్పు రావాలి. అందుకే అడ్మినిస్ట్రేటివ్ రెఫార్మ్స్, ఫైల్స్ క్లియరెన్సులాంటి వినూత్న కార్యక్రమాలు పెట్టాం. ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌ను కూడ పెడుతున్నాము. నిన్న, మొన్న అవినీతిని గురించి మాట్లాడితే క్రిటిసైజ్ చేసే మహానుభావులు ఉన్నారు. ఎందుకంటే బోఫోర్స్ అనే దానిని చూసిన తరువాత కూడా ఈ విషయం అర్థం కావటం లేదు. నీతివంతమైన, సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఇవ్వాలని, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, ఈ కార్యక్రమాలు చేపట్టాము. సమయాభావం వల్ల అన్నీ చెప్పలేకపోతున్నాము. పేదరికాన్ని పోగొట్టాలని, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉన్నవారిని ముందుకు తీసుకువెళ్లాలని ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకు పాలన వంటి వాటిని క్రిటిసైజ్ చేశారు. మీకు శ్రమ అంటే తెలియదు. జన్మభూమి, కార్యక్రమాలలో రాష్ట్రంలోని అన్ని రంగాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తయారుచేయడం కోసం, అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉంచడం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. గవర్నర్ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, వారి ప్రసంగాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.



గవర్నర్ రంగరాజన్‌చే విజన్ 2020
డాక్యుమెంట్ ఆవిష్కరణ

అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్!

గవర్నర్‌గారి ప్రసంగంపై ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

17 నవంబర్, 1999

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఎన్నికలు అయిన తరువాత శాసనసభలో గవర్నరుగారు ప్రసంగించడం అనవాయితీ. మామూలుగా అయితే బడ్జెట్ సమావేశాలలో గవర్నర్‌గారు అడ్రెస్ చేస్తారు. కానీ గవర్నమెంట్ కొత్తగా వచ్చింది. కాబట్టి ఈ సంవత్సరం రెండవసారి గవర్నర్ గారు అడ్రెస్ చేయడం జరిగింది. కొత్తగా ఎన్నికై ఇక్కడకి వచ్చాము కాబట్టి రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏవిధంగా పనిచేయబోతుందో.. భవిష్యత్తు గురించి స్ట్రాటజిక్‌గా చెప్పడం కోసం ప్రయత్నం చేస్తున్నాము.. ఈరోజు చాలా మంది మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో గవర్నర్‌కు కౌన్సిల్ అఫ్ మినిస్టర్స్ అడ్వయిజ్ చేస్తారు. గవర్నమెంట్ హెడ్‌గా ఏ జీవోలయినా గవర్నర్‌గారి పేరుతోనే ఇష్యూ అవుతాయి. అందుకే మనం దూరదృష్టితో ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ముందుకు తీసుకుపోవాలో ఆలోచించి గవర్నర్ అడ్రెస్‌ను క్యాబినెట్‌లో అప్రూవ్ చేయడం జరిగింది. చాలా మంది కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడారు. వాల్యుబుల్ సజెషన్స్ ఇచ్చారు. కొంతమంది మాట్లాడుతూ ప్రసంగంలో అన్నీ మంచి పదాలే ఉన్నాయి కానీ చేతల్లో ఏమీ లేదని విమర్శించారు. ఇంకొంతమంది కేవలం విమర్శ కోసం, కనీసం ప్రజలు ఎన్నుకొని నెలరోజులైనా కాకముందే, కొన్ని రోజులైనా ఓపిక పడదామని లేకుండా మాట్లాడారు.

అవన్నీ కూడా నేను ఎక్కువ మాట్లాడవలసిన అవసరం లేదు. మరికొంతమంది ఎన్నికల గురించి మాట్లాడారు. ఇది ఒక 'అన్‌హోలీ అలయన్స్' అని మాట్లాడారు. ఈరోజు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ అలయన్స్ పెట్టుకున్నది. బీహార్‌లోనూ అలయన్స్ పెట్టుకున్నారు. గతంలో కాంగ్రెస్‌కి 139 పార్లమెంటు సీట్లుంటే ఇప్పుడు అవి 112కు వచ్చాయి. నేను చాలా సందర్భాలలో క్లియర్‌గా చెప్పడం జరిగింది తెలుగుదేశం పార్టీ పుట్టిందే కాంగ్రెస్ పార్టీపై ఫైట్ చేయడానికని. ప్రత్యామ్నాయం కోసమే పెట్టాము, అ పార్టీతో కాంప్రమైజ్ అయ్యే సమస్యే లేదని మేము చాలాసార్లు చెప్పడం జరిగింది.

ఆరోజు ఎన్నికల్లో చాలా స్పష్టంగా చెప్పాం. ఏవైతే కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లున్నాయో ఆ ఓట్లు చీలకుండా సీట్ల అడ్జస్ట్‌మెంట్స్ పెట్టుకున్నాము. మా నిర్ణయం కరెక్టని ప్రజలు నిర్ణయించారు. అందుకే గెలవడం జరిగింది. ఒకసారి మిత్రులు రాజశేఖర్ రెడ్డి గారు అసెస్మెంట్ చెప్పారు. 1996 నుండి అసెస్మెంట్ చూస్తే 1996లో అప్పుడు అలయన్స్‌గా ఉన్న కమ్యూనిస్టు పార్టీతో కలిపి 37.89శాతం ఓట్లు వచ్చాయి. దానివల్ల మొత్తం 19 ఎంపీ సీట్లు గెలిచాము. తెలుగుదేశానికి 16, సి.పి.ఐ.కి. 1, సి.పి.ఎంకు 2 చొప్పున రాగా అదే కాంగ్రెస్ పార్టీకి 39.66 శాతం ఓట్లు వచ్చాయి. అంటే మాకంటే మీకు 1.77 శాతం ఓట్లు రాగా, మాకంటే 3 సీట్లు ఎక్కువ వచ్చాయి. 1998వ సంవత్సరాన్ని అనలైజ్ చేస్తే, తెలుగుదేశం పార్టీకి 38.38 శాతం ఓట్లు వచ్చాయి. అంటే కొంత పెరిగింది. ఆవిధంగా వచ్చినా 12 సీట్లు మాత్రమే గెలిచాము. మిత్రపక్షాలకు వచ్చిన 3 సీట్లతో కలిపితే మొత్తం 15 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 38.43 శాతం ఓట్లు అంటే మాకంటే 0.05 శాతం ఓట్లు ఎక్కువ వచ్చి మాకంటే 7 సీట్లు ఎక్కువ వచ్చాయి. మాకు 15 సీట్లు వస్తే మీకు 22 సీట్లు వచ్చాయి. అవిధంగా 7 సీట్లు మీకు అదనంగా రావడం జరిగింది.

అదేమాదిరిగా మాకు 1996లో టిడిపి మరియు అలయెన్స్ రెండింటికీ కలిపి 49 శాతం ఎక్కువ ఓట్లు వచ్చినా ఆరోజు మాకు నాలుగుసీట్లు పోయాయి, మీకైతే 1.23 శాతం ఓట్లు ఎక్కువ రావడంతో, ఏడు సీట్లు ఎక్కువగా వచ్చాయి. ఈ ఎలక్షన్స్‌లో, అయితే చాలా స్పష్టంగా టి.డి.పి. మరియు దాని అలయన్స్‌కు 50.05 శాతం వచ్చింది. దీనిలో 36 సీట్లు మేము గెలిచాం. అదేమాదిరిగా మీకు 43.05 శాతం వచ్చింది. అంటే గతంలో మాకు వచ్చిన 38.38 శాతం నుంచి 50.05 శాతం వరకు మేము వెళ్లాం, మీరు 38.43 నుంచి 43.05కు వచ్చారు. ఆవిధంగా మీకు అయిదు సీట్లు మాత్రమే వచ్చాయి. మీకు గెయిన్ వచ్చింది 4.62, మా అలయన్స్‌కు గెయిన్ వచ్చింది 11.67 శాతం. దానివల్ల ఈసారి మాకు 21 సీట్లు అదనంగా వచ్చాయి. భారతదేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గెలిచినా 30-35శాతం తోటి గవర్నమెంటును ఏర్పాటు చేస్తున్నారు. అవిధంగా వారు సక్సెస్‌ఫుల్‌గా పరిపాలన చేసే పరిస్థితికి వచ్చారు. ఈరోజు రాష్ట్రంలో చూస్తే మాకు 50.05 శాతం ఓట్లు వచ్చాయి, అంటే పూర్తి మెజారిటీ వచ్చింది. ఇది నెగటివ్ ఓటింగ్ అని మీరు అంటున్నారు. అది నెగటివ్ కాదు, దానికి ఏమాత్రం స్కోప్ లేదు. ఇది టోటల్‌గా పాజిటివ్ ఓటు. ఇదంతా ఒక ఎగ్జాంపుల్ అని మీకు చెప్పడం జరిగింది. ఏది అపవిత్రమైన అలయెన్సో మిత్రులు ఇప్పటికైనా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు మన ఎలక్షన్స్‌కు ఆంధ్రరాష్ట్రమే కాదు, భారతదేశమే కాదు, అంతర్జాతీయంగా కూడా ప్రాధాన్యత

వచ్చింది. దానికి కారణాలు ఎన్నో ఉన్నాయి. నేను మొదటిసారి నుంచి కూడా ఎన్నో సందర్భాల్లో ఈ హౌస్‌లో చెప్పాను, కొంతమంది సభ్యులు కొత్తగా వచ్చారు. పాత సభ్యుల్లో జె.సి. దివాకర్ రెడ్డి గారున్నారు. మేము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం. కష్టపడి ప్రజల కోసం పనులు చేస్తున్నాం, దాని ఆధారంగానే ప్రజల వద్దకు వెళతాను, తప్పకుండా ప్రజల ఆశీర్వాదం, నమ్మకం నాకుందని మొదటి నుంచి చెబుతూనే ఉన్నాను, అది ఈనాడు నిజమైంది.

ఈ రోజు మీరు ఏమీ చేయలేరు. ఒకవేళ ఏదైనా చేస్తే అది కూడా మీలో మీరే చేసుకుంటారే తప్ప మీ సంఖ్య ఎక్కువ ఉన్నంత మాత్రాన మీవల్ల ఏమీ కాదు, మేము తప్పులు చేయనంత వరకు మీరు ఏమీ చేయలేరు. ఇది ప్రజాస్వామ్యం. దానికి అనుగుణంగానే మనం ముందుకు పోతున్నాం. ఈరోజు నేను కొన్ని కొటేషన్స్ చెబుతాను, దేశంలో, ప్రపంచంలో ఏవిధంగా మూడ్ ఉందో ఒకసారి ఎనలైజ్ చేసుకోవాలి. మొట్టమొదటి సారిగా ఎన్నికలకు ముందు ఈ విధంగా చెప్పారు. The Independent London - "But in the large southern State of Andhra Pradesh hope is ranged against despair. The real development is in a fight with the forces of stagnation and regression. If hope wins all India may start change the hope same way." ఎంత స్పష్టంగా చెప్పారో అర్థం చేసుకోవాలి. మీరు డిస్ట్రెస్‌లో ఉన్నారు. మేము హోప్స్‌తో ఉన్నాం. ఒకవేళ తెలుగుదేశం పార్టీ గెలిస్తే, రాష్ట్రం రాబోవు రోజుల్లో అల్ ఇండియాకే మోడల్ అవుతుంది. అదేవిధంగా మీరు గెలిస్తే స్టాగ్‌నేషన్, రిగ్రెషన్ వస్తుంది. అదేవిధంగా మరొక కొటేషన్ చూస్తే.. They have never been asked to make such a stark choice between the short term largesse which Mr. Naidu's Congress opponents are loudly offering and the promises of development search over the next two decades. The decision in Andhra Pradesh is far more important for India's future than the overall national result." This was quoted by The International Herald Tribune, 7th January, 1998.

ఆల్ ఇండియా రిజల్ట్స్ కంటే ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యతను యిస్తూ, ఎవరైతే షార్ట్ టైంలోనే అన్ని పనులు చేస్తామని ప్రామిసులు చేశారో వారికి ఓట్లు వేస్తారా? లేక టూ డికేడ్స్ లాంగ్ రేంజ్ సీజన్ పెట్టుకొని పనులు చేస్తామని ఎవరైతే చెప్పారో వారికి ఓట్లు వేస్తారా? ఇది ప్రజలకు ఒక టెస్ట్ అని 'ది ఇంటర్నేషనల్ హెరాల్డ్ ట్రైబ్యూన్', జనవరి 7వ తేది 1998 నాడు వ్రాయడం జరిగింది - అదేమాదిరిగా, "The State level politics and policy have become evermore significant as engines of liberalisation in the Indian economy. No State exemplifies this better than Andhra Pradesh. The result in Andhra Prdesh will therefore be a significant mile-stone in the reform process." This was quoted by Jordan Fleming Research India Elections Preview, 3rd September, 1999. దీన్ని జోర్డాన్ ఫ్లెమింగ్, రీసెర్చ్ ఆన్ ఇండియా ఎలక్షన్స్ - ప్రివ్యూ సెప్టెంబర్ 3, 1999 నాడు వ్రాశారు. The outcome of the election won't just determine the fate of Naidu's Government. It is also being seen as a referrandum on India's policy to pur-

sue economic reform''Time, 13th September, 1999. అదే మాదిరిగా ఎలక్షన్స్ అయిన తరువాత చూస్తే.. ''Mr. Naidu has provided with the anti-incumbency voter which has under-done the expectations of many politicians. But by giving good governance and a State Government which aims at high, he can still win the support of the poor and the uneducated'' అని ఇండిపెండెంట్ పత్రిక వాళ్లు వ్రాశారు. మీరు ఆశ పడిందేమంటే, ప్రజలకు చదువు రాదు, అమాయకులు, వారికి ఏమీ తెలియదు. కాబట్టి నీట్‌గా ఏదైనా చెబితే నమ్ముతారు.

యాంటీ ఎస్టాబ్లిష్‌మెంట్ ఉంటుందని మీరు అనుకున్నారు, మీ అంచనాలు తారుమారయ్యాయి, ఇది వాస్తవం, ఇది ఒకటి, రెండు రోజుల్లో వచ్చింది కాదు, ఎప్పటినుంచో వస్తోంది. కుల్‌దీప్ నాయర్ మాట్లాడుతూ, 'నేను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని అభినందించడం లేదు, ఆంధ్రప్రదేశ్ ఓటర్‌ను అభినందిస్తున్నాను, ఒక విజ్‌డమ్‌ను వాళ్లు ఎక్స్‌ప్రెస్ చేశారు, చాలా మెచ్యూరిటీ ప్రదర్శించారు. ఇండియన్ డెమోక్రసీలో ఫస్ట్ టైం ఈవిధంగా జరిగింది' అని వారు అప్రిషియేషన్ చేసిన మాట ఎవ్వరూ మరచిపోలేరు. మా మిత్రులు ఎప్పుడూ ఏదో ఒక తప్పు పడుతూనే ఉంటారు, నాకు బాధ లేదు, వీళ్ల కౌంటర్ పార్ట్స్‌కు, పార్టీ నాయకులకు ఏదో ఒత్తిడి ఉండనే ఉంటుంది, వాటిని తట్టుకోలేక అప్పుడపుడు బయట పడుతుంటారు. పోయిన టెర్మ్‌లో కొంతమంది ఇక్కడికి రావాలనుకున్నా, రానీయకుండా అడ్డుపడినా, ఆవిషయంలో నాకు బాధ లేదు. ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. మనం ఏదైతే ఇంప్లిమెంట్ చేశామో, ఆయన దాన్ని అక్కడ స్టార్ట్ చేసి ఇంప్లిమెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఆయన పార్టీ నాయకుడే. 'ఆంధ్రప్రదేశ్ నాకు ఆదర్శం, నేను అక్కడికి వెళతాను, వెళ్లి చూస్తాన'ని ఆయన స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆయనను ఇక్కడకు మీరు రానిస్తారో లేదో నాకు తెలియదు కానీ ఆయన ఇంటెన్షన్ మాత్రం చెప్పారు. ఇండియన్ ప్రైమ్ మినిస్టర్‌గారు కూడా స్పష్టంగా చెప్పారు. The Andhra Prdesh will be a bench-mark for any thing. For development all other states have to follow.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఆయన పార్టీ నాయకుడే. ఆంధ్రప్రదేశ్ నాకు ఆదర్శం, నేను అక్కడికి వెళతాను, వెళ్లి చూస్తానని ఆయన స్పష్టంగా చెప్పడం జరిగింది.

అదేవిధంగా "వాల్ స్ట్రీట్ జర్నల్" వారు కూడా ఈ కింది విధంగా వ్రాశారు. 'Indeed in a straight race that Pandits described Performance Vs. Popularism, the forty nine year old Mr. Naidu has emerged as a model for fellow State leaders'. ఈరోజు ఆల్ ఇండియాలో పొలిటికల్ లీడర్స్ మాట్లాడుతున్నారు. అదేమాదిరిగా దినపత్రిక ఎడిటోరియల్స్‌లో, ఇంటర్నేషనల్ మీడియాలో కూడా చెబుతున్నారు మన రాష్ట్రం గురించి. ఈరోజు బెస్ట్ విజన్ ఉన్న వ్యక్తి ఎవరని అడిగితే, దేశంలో బెస్ట్ విజన్ ఉన్న వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ సి.ఎం. అని స్టూడెంట్స్ కూడా చెప్పే పరిస్థితి ఉంది. ఆవిధంగా ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ఇది నా

గొప్పతనం కాదు, ఈ రాష్ట్ర ప్రజలు మనం తీసుకొచ్చిన పాలసీలను అర్థం చేసుకున్నందువల్లే మనం కొంతవరకు ముందుకు పోగలిగాం, ఒక మంచి రాష్ట్రాన్ని తయారుచేయడమే మన ఉద్దేశ్యం, మేము 'స్వర్ణాంధ్రప్రదేశ్' అని అన్నాం, అదేమాదిరిగా కాంగ్రెస్ పార్టీ వారు 'ఆదర్శ ఆంధ్రప్రదేశ్' అని అన్నారు. మనమందరమూ మంచిని ప్రమోట్ చేయాలనుకుంటే కాంపిటీషన్ మీదే పోవాలే తప్ప వేరే విధంగా పోలేమని తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు నాకు గర్వకారణం, ఎందుకంటే ఒక రీజనల్ పార్టీగా ఉంటూ, ఈరోజు జాతీయ ఎజెండానే డిసైడ్ చేసే పరిస్థితిలో, జాతికి ఒక డైరెక్షన్ ఇచ్చే పరిస్థితిలో ఉన్నాం. ఒకప్పుడు చాలామంది ఏమన్నారంటే, రీజినల్ పార్టీలు అనవసరం, వాటివల్ల ఎన్నో నష్టాలు వస్తున్నాయన్నారు. అది సరికాదు. ఒక మంచి స్ఫూర్తితో పోగలిగితే నేషన్‌కు డైరెక్షన్ ఇవ్వగలమని, రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా తయారు చేసి, ఇతరులకు ఆదర్శంగా నిలబడగలమని, తప్పకుండా దీన్ని రుజువు చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఒక రీజినల్ పార్టీగా, ఆ దిశలో ప్రయాణిస్తున్నందుకు ఎంతో ఎంతో ఆనందం కలిగిస్తోంది. మిత్రులు చాలా ఇష్యూస్ చెప్పారు. ఈ రాష్ట్రంలో హెచ్.ఎమ్.టి; ఎచ్.ఎ.ఎల్; ఐ.డి.పి.ఎల్. సంస్థలే కాకుండా నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్ వంటి ప్రాజెక్టులన్నీ తమ వల్లనే వచ్చాయని, లేకపోతే తిండి ఉండేది కాదని, ఎంప్లాయిమెంట్ కానీ, ప్రాస్పరిటీ కానీ ఉండేది కాదని మిత్రులు చెప్పారు. అందుకని సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు ఒక మాట అన్నారు. **"The little that has been done should not blind us to the vast that remains to be done". This is what he said long back.** ఏదో కొద్దిగా చేశాము, అది మనమే చేశామని కాకుండా ఇంకా చేయవలసింది చాలా ఉందనే విషయాన్ని మరచిపోకూడదని మనవి చేస్తున్నాను.

ప్రపంచంలో చాలా దేశాలు ఉన్నాయి. మనకి మనం కంపేర్ చేసుకోవడం కాకుండా వేరే దేశాలతో కంపేర్ చేసుకోవలసిన అవసరం ఉంది. వారు ఏ విధంగా ముందుకు పోగలిగారు? మనము ఎక్కడ నిలుచున్నాము? సమస్యలు ఎక్కడ వచ్చాయని ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది. నేను కొన్ని దేశాల్ని కంపేర్ చేసి చెబుతాను. మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. జి.డి.పి. పర్ క్యాపిటా ఇన్ రిలేషన్ టు యుఎస్ డాలర్స్‌తో కంపేర్ చేస్తూ చెబుతున్నాను. 1947లో మనకు స్వాతంత్ర్యం వస్తే, 1965లో జి.డి.పి. పర్ క్యాపిటా రేటు 6.5 శాతం అయితే, 1995లో 7.8 శాతం. అంటే 1.3 శాతం మాత్రమే వృద్ధిని అచీవ్ చేయగలిగాము. చైనాకు 1949లో స్వాతంత్ర్యం వస్తే, 1965లో 3.2 శాతం ఉంటే, 1995లో 10.8 జి.డి.పి శాతం ఉంది. ఇప్పుడు పదకొండు, పన్నెండు శాతంలో ముందుకు పోతున్నారు. మలేషియాకు 1957లో స్వాతంత్ర్యం వస్తే 1965లో జి.డి.పి పర్ క్యాపిటా రేటు 14.3 శాతం ఉంటే, 1995లో 36.8 శాతం అంటే మూడింతలు పెంచుకున్నారు. సౌత్ కొరియాకు 1948లో స్వాతంత్ర్యం వస్తే 1965లో జి.డి.పి. పర్ క్యాపిటా రేటు తొమ్మిది శాతం ఉంటే 1995లో 48.8 శాతం ఉంది. తైవాన్‌కు 1950లో స్వాతంత్ర్యం వస్తే 1965లో జి.డి.పి. రేటు 14.2 శాతం ఉంటే 1995లో 56.2 శాతం ఉంది. సింగపూర్ ఒకసారి మలేషియాతో కలిసి మరల డిఫర్ అయింది. 1965లో జి.డి.పి. రేటు 15.9 శాతం ఉంటే 1995లో 85.2 శాతం, అంటే ఏడు, ఎనిమిదిరెట్లు

పెంచుకోగలిగారు. మనది ఈవెన్ పది శాతం కూడా లేదు. కాంపిటీటివ్‌నెస్ చూసుకుంటే 1999లో 59 దేశాల్లో ఇండియా ర్యాంకు 53. మలేషియా 16 థాయ్‌లాండ్ 30, చైనా 32వ స్థానాల్లో ఉన్నాయి. అదే విధం గా 'హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్' చూస్తే, సుమారు 174 దేశాలలో మన దేశం 139వ స్థానములో ఉంది. ఈ 1998వ సంవత్సరం రిపోర్టు ప్రకారం థాయ్‌లాండ్ 59, మలేషియా 60, సౌత్ కొరియా 75, శ్రీలంక 90, ఇండోనేషియా 96, చైనా 106 స్థానములో ఉన్నాయి. మనము ఆ విధముగా వెనుకపడ్డాము మన దేశములో ఇండిస్ట్రియల్ రిసోర్సెస్‌కు భూగర్భ ఖనిజ సంపదకు, మానవవనరులకు కొదువలేదు.

మన భారతీయులు బయటకు పోతే అక్కడ బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. రాజిరెడ్డి గారు ఇక్కడ చదువుకొని వెళ్లి అమెరికా ప్రెసిడెంట్ బిల్ క్లింటన్ దగ్గర 'టుమారో టెక్నాలజీ'పైన అడ్వయిజర్‌గా ఉన్నారు. మన ఇండియాలో అలాంటి క్యాపబిలిటీస్ ఉన్నాయి కానీ, మనం ఇండియాలో చేయలేకపోతున్నాము. మనం ఫెర్‌ఫార్మెన్స్‌లో ఎందుకు ఫెయిల్ అయ్యామని ఎప్పటికప్పుడు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. మన నాయకులు అందరూ ఒక పద్ధతిలో పనిచేయాలి. ఈస్ట్ ఏషియా కంట్రీస్‌లో మనం ఫెయిల్ అయ్యాము. కొన్ని దేశాలు ఇంటర్నేషనల్ బెంచ్ మార్కింగ్‌లో ఎక్స్‌పోర్టు లెడ్ గ్రోత్‌కు వెళ్లారు. ప్రైవేటు సెక్టార్ డెవలప్ చేశారు. ట్రాన్స్‌ఫర్మేషన్ ఇరిగేషన్‌కు, పవర్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. సేవింగ్సు పెంచుకున్నారు. ఇన్వెస్ట్‌మెంట్ పెంచుకున్నారు. పెంచిన ఇన్వెస్ట్‌మెంట్స్‌ను రోడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైన పెట్టారు. ఎడ్యుకేషన్ మీద హెవీ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టారు. ఎస్పెషల్లీ ఫిమేల్ ఎడ్యుకేషన్ మీద పెట్టారు. దానివల్ల ఉద్యోగాలు వచ్చాయి. లేట్ మ్యారేజెస్ అయ్యి, ఫ్యామిలీ ప్లానింగ్ వచ్చింది. చాలా వరకు పాపులేషన్ కంట్రోల్ అయింది. ఆ విధంగా వారి యొక్క శ్రమను బట్టి, వారి శక్తిని దేశం కోసం వినియోగించుకుంటున్నారు.

అందుకని చైనాలో సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ లీడర్ డెంగ్ జీయావోపింగ్ ఒక మాట అన్నారు. He in Vice-Chairman of the communist party. He stated that 'it does not matter whether a cat is black or white so long as it catches mice'. పిల్లి ఏ రకమైనా ఫరవాలేదు, ఎలుకలను పట్టుకునే శక్తి ఉంటే, అది ఏ రంగైనా మనకు అనవసరమని చాలా స్పష్టంగా చెప్పారు. మన దేశంలో కమ్యూనిస్టులు మాత్రం మడి కట్టుకుని కూర్చున్నారు. అంతటా పోయినా, మన దేశంలో పోవడానికి లేదని చాలా గట్టిగా కూర్చుంటున్నారు. అందుకనే ఈ సారి వారికి రెండే సీట్లు వచ్చాయి. ప్రజలు వారితో కలిసి నడిచే సమస్యే లేదని మరొకసారి చెబుతున్నాను. చైనాలో ఎకనమిక్ రిఫార్మ్స్‌లో సగంపైన ఇండస్ట్రియల్ అవుట్‌పుట్, అంతా ప్రైవేటు ఇండస్ట్రీస్ వచ్చాయి. రెండు బై మూడవ వంతు జి.డి.పి. ప్రైవేటు సెక్టారులో వచ్చింది. చైనాలో ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఇవ్వలేదు. ఆ విధంగా వారు ప్రొడక్టివిటీ పెంచుకొని ముందుకు వెళుతున్నారు. మహాత్మాగాంధీ పావర్టీ గురించి ఒక మాట అన్నారు. 'Poverty is the worsty form of violence'. వయిలెన్స్ కంటే పావర్టీ చాలా భయంకరమైనదని, అది పోవాలని చెప్పడం జరిగింది.

'పేదవాళ్లే నాకు దేవుళ్లు వాళ్ల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నా ప్రాణాలైనా ఇస్తాను' అని ప్రతి మీటింగులో చెప్పాను. అందుకని పేదరికాన్ని పోగొట్టడం కోసం ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము. ఈ రాష్ట్రంలో ఉన్న మానవ వనరులను, భూగర్భ ఖనిజ సంపదను, నీటి వనరులను ఉపయోగించుకొని, ప్రపంచంలో ఉన్న ఇన్నోవేషన్స్‌ను, టెక్నాలజీస్ తెప్పించుకొని వీలైనంత త్వరలో పేదరిక నిర్మూలన కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియచేస్తున్నాను. ఇప్పుడే దివాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారిని కంపేర్ చేశారు. వారు చిదంబరంగారిని కంపేర్ చేసి ఉంటే బాగుండేది. ఆయన కూడా పెద్ద రిఫార్మిస్టు. ఆయన ఓడిపోయారు ఒకపార్టీ చేసిన తప్పులకు కింద నుంచి ఇండివిడ్యువల్స్ బలైపోతారు తప్ప మన్మోహన్‌సింగ్ అనే ఆయన ఓడిపోలేదు. కాంగ్రెసు పార్టీ సరిగా లేదు కాబట్టి అటోమాటిక్‌గా మన్మోహన్‌సింగ్ ఓడిపోయారు. వేవ్‌లో ఎంత పెద్ద వ్యక్తులైనా తుడిచిపెట్టుకొని పోతారు. అదే ఆయనకు జరిగింది. చిదంబరం పార్టీ అయితే వాళ్లే తప్పులు చేనుకున్నారు. ఎంత మంచి సంస్కర్త అయినా అడ్రసు లేకుండాపోతారు. అతనికి డిపాజిట్ కూడా గల్లంతు అయింది. రిఫార్మ్స్‌కు హ్యూమన్ ఫేస్ ఉండాలి. రిఫార్మ్స్, వెల్ఫేర్ రెండూ కలిసి ఉంటాయి. అవి ఎప్పుడూ సెపరేట్‌గా ఉండవు. రాష్ట్రంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలు భారతదేశంలోని ఏ రాష్ట్రప్రభుత్వం చేయలేదంటే అతిశయోక్తి కాదని తెలియచేస్తున్నాను. వెస్ట్ బెంగాల్‌లో ఇవ్వడం లేదు. మరొక రాష్ట్రంలో ఇవ్వడంలేదు. కానీ ఏపీలో వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ పెట్టాము.

రెండూ సైమల్టేనియస్‌గా చేసుకుంటూ పోతున్నాము కనుక ప్రజలు అర్థం చేసుకోగలిగారు. ప్రభుత్వాన్ని రెండవసారి ఎన్నుకున్నారు. ఈ రిఫార్మ్స్ వచ్చినప్పుడు పావర్టీ ఎరాడికేషన్‌లో, వుమెన్ ఎన్ఫోర్స్మెంట్ ఇచ్చాము. జనాభాలో వుమెన్ 50 శాతం ఉన్నారు. వారిని విస్మరించి, మిగతా 50 శాతం హ్యూమన్ రిసోర్సెస్‌నే ఉపయోగించుకుంటే అనుకున్న ప్రగతిని సాధించలేము. ఈ రోజున మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చాము. వారు అన్ని రంగాలలో సామాజికంగా, రాజకీయంగా, ఉపాధి కల్పన, ఉద్యోగాలలో, ఎడ్యుకేషన్లో దేనిలోనయినా పురుషులతో సమానంగా పైకి వచ్చేందుకు, వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకుంటే తప్ప మనం అనుకున్న ప్రగతిని సాధించలేము. వారికి కూడా ఆత్మగౌరవం ఉండదు. ఈ రోజు చాలామంది చెప్పవచ్చు. నేను అడుగుతున్నాను. అయిదుగురు మంత్రులను, స్పీకరును ప్రతిపాదించి, మహిళలను నియమించిన రాష్ట్రం ఏదయినా ఉందంటే అది మొట్టమొదటి సారిగా మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే రాజకీయ రంగంలో రిజర్వేషన్ కావాలని ఇదే అసెంబ్లీ నుండి రెండు సార్లు తీర్మానం చేసి పంపాము. 1996లో ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టాము. ఆ తరువాత బి.జె.పి వారు, కాంగ్రెస్ వారు పెట్టారు. ఇది వాస్తవం కాదా అనేది వెరిఫై చేసుకోవాలని కోరుతున్నాను. మొన్న సిన్సియర్‌గా చెప్పాము. అదే విధంగా కాంగ్రెస్ వారు మా కంటే పది సీట్లు ఎక్కువే మహిళలకు ఇస్తామని అన్నారు. ఎన్ని అటంకాలు ఉన్నా, 33 మంది మహిళలకు ఇచ్చాము. 21 మందిని గెలిపించాము. ఈ విధంగా వారిలో అత్మవిశ్వాసాన్ని కల్పించాము. 1/3 వంతు రిజర్వేషన్లను ఎడ్యుకేషన్లో ఎంప్లాయిమెంట్‌లో పెట్టాము. వారు పరిపాలించే రాష్ట్రాలలో పెట్టారా అని ప్రతిపక్షాన్ని అడుగుతున్నాను. వారి పార్టీ ఇంకా పెట్టలేదు. కానీ మేము మనసావాచా పెట్టాము.

అంతేకాకుండా, మహిళలకు సమాన అవకాశాలు వచ్చే వరకూ నిద్రపోకుండా ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పాము. దానిని నిరూపించుకుంటాము. డ్వాక్రా ఉంది. ఇది ఈ ప్రభుత్వ స్కీము కాదని అన్నారు. నేను ఎప్పుడూ అది మా స్కీము అన్ని చెప్పలేదు. సెంట్రల్ గవర్నమెంట్ పెట్టింది, కానీ అంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చేశాము. 2 లక్షల సంఘాలలో 30 లక్షల మంది పని చేస్తున్నారు. మార్చి నాటికి రూ.5 లక్షలు కార్పస్ ఫండ్‌ను రివాల్వింగ్ ఫండ్‌గా అభివృద్ధి చేసుకున్నారు. అదీ డ్వాక్రా. స్ట్రెంగ్త్ ఇంకా ఎన్నో లొసుగులు ఉన్నాయి. టైటన్ చెయ్యాలి. ఈ రకంగా గ్రామీణ ప్రాంతాలలో.. ఉపాధితో ముందుకు పోతున్నారు. మంచి అవగాహనతో ఎన్నో పనులు చేశారు. వారు చేస్తున్న వస్తువులు బ్రహ్మాండంగా అమ్మారు. హైదరాబాద్‌లో, ఒకసారి మార్కెట్ పెడితే రూ.30 కోట్ల విలువ గల వస్తువులను సరిగ్గా ఒక్క నెలలో అమ్మారు. ఆ విధంగా మహిళలను అన్ని రంగాలలో ముందుకు పోయేలా ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టింది. ఇది ఎన్నికల కోసం చెప్పింది కాదు.

ఎన్నికల తరువాత కూడా ఈ 5 సంవత్సరాలలో మహిళాభివృద్ధి, వుమెన్ ఎంప్లాయిమెంట్ ఎట్లా ఉంటుందనేది మీరే చూస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్... ఇన్‌కం జనరేషన్ మీద, పబ్లిక్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ మీద, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పైన, వుమెన్ నీడ్స్ మీద పెట్టాము. అదే విధంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌లో కూడా చాలా స్పష్టంగా ముందుకు పోతున్నాము. ఈ రోజున ఎసెన్షియల్ కమాడిటీస్, పి.డి.ఎస్. కింద ఇస్తున్నాము. పి.డి.ఎస్. సిస్టమ్‌లో ఆంధ్రప్రదేశ్ బెస్ట్‌గా ఉంది. దేశంలో మొదటిసారిగా రూ.2కు కిలో బియ్యం పథకం పెట్టి, పి.డి.ఎస్. క్రియేట్ చేసింది తెలుగుదేశం పార్టీనే. మా నాయకులు ఎన్.టి.రామారావు గారేనని తెలియచేస్తున్నాను. వెస్ట్ బెంగాల్‌లో, మరే రాష్ట్రంలోనూ ఇది లేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అయిదు కమాడిటీస్‌ను తీసుకున్నాము. నిత్యావసర వస్తువులయిన చింతపండు, మిరపకాయలు, ఉల్లిపాయలు, బియ్యం, పప్పు ధాన్యాలు, నూనె వంటి వాటి ప్రొక్యూర్మెంట్ స్టార్ట్ చేశాము. ధరలు అదుపులోకి తెచ్చాము, రైతు బజార్లు పెట్టాము. కూరగాయల ధరలు కంట్రోల్ చెయ్యాలని, దళారుల వ్యవస్థ పోవాలని అనుకున్నాము. మనం పెట్టిన తరువాతే తమిళనాడులో 100 రైతు బజార్లు ప్రారంభిస్తున్నారు, కొన్ని అప్పుడే ప్రారంభించారు. ధరలు కంట్రోల్ చెయ్యడానికి పి.డి.ఎస్.ను ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేస్తున్నాము డ్రింకింగ్ వాటర్, శానిటేషన్, రూరల్ హవుసింగ్, న్యూట్రిషన్ రంగాల జీవన ప్రమాణాలు పెంచాలని ప్రయత్నిస్తున్నాం.

సోషల్ జస్టిస్ కింద డౌన్‌ట్రాడన్ కోసం ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టాము. అవన్నీ ఒకసారి చెబుతాను. అదేకాకుండా ఈ 5 సంవత్సరాలలో మా ప్రాధాన్యత ఉపాధి కల్పన మీద ఉంటుంది. ఎంప్లాయిమెంట్ జనరేషన్ పెరగాలి ఎంప్లాయిమెంట్ జనరేషన్లో కూడా వ్యత్యాసం ఉంది. హయ్యర్ ఫార్మ్ ప్రొడక్టివిటీ కావాలి. ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ రావాలి. ఆ విధంగా అగ్రికల్చర్‌లో ఉపాధి పెంచాలని ముందుకు పోతున్నాము. ఇరిగేషన్ బడ్జెట్లో కానీ, అగ్రికల్చర్లో కానీ చాలా మార్పులు తెచ్చాము. ఉపాధికోసం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ చెయ్యాలని, మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలని అనుకుంటున్నాము. ఇండస్ట్రీస్ ఎక్కువగా రావాలని మీడియం, లార్జ్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మీద పోతున్నాము. ముఖ్యంగా సర్వీస్ సెక్టార్ ఉంది. దీనిలో

ఎంప్లాయిమెంట్ ఎక్కువగా ఉంది. ఆ విధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టూరిజం, హెల్త్ కేర్, ఎడ్యుకేషన్ రంగాలలో వీలున్నంత ఎక్కువ ఎంప్లాయిమెంట్ జనరేషన్ చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నాము. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద గవర్నమెంట్ ఉద్యోగాలే కాకుండా, ఎక్కడ వీలయితే అక్కడ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ని పెట్టి ప్రమోట్ చేస్తున్నాము. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ పెట్టి ప్రజలను భాగస్వాములను చెయ్యాలి. లబ్దిదారులను యాక్టివైజ్ చేసి, సహాయం చేసి, తద్వారా ఆదాయం పెంచుకునే కార్యక్రమం తెచ్చాము.

జన్మభూమి గురించి చెప్పారు. ఎప్పుడు మాట్లాడినా పనుల గురించే మాట్లాడుతున్నారు. జన్మభూమిలో పనులు ఒక భాగం మాత్రమే. జన్మభూమి అసలు స్ఫూర్తి.. అన్ని రంగాలలో ఓవరాల్ ఎక్సలెన్స్ సాధించటం. ఈ నూతన స్ఫూర్తి ఇవ్వాలని, ప్రజలను చైతన్యవంతులను చెయ్యాలని, ప్రజలకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, హెల్త్, ఎడ్యుకేషన్, సోషల్, డిఫరెంట్ ప్రాబ్లమ్స్‌నే రిఫామ్స్ తీసుకుని ప్రజలను సమాయత్తం చేస్తున్నాము. ప్రజలను పాజిటివ్‌గా మోటివేట్ చేస్తున్నాము. జన్మభూమి స్ఫూర్తిని చూస్తే, కొందరికి బాధగా ఉన్నా ఒక నూతన స్ఫూర్తితో ముందుకుపోయాము, పాజిటివ్‌గా ప్రజలను ఆలోచింపచేస్తున్నాము. దాని పర్యవసానంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. మంచి జరిగింది. నూటికి నూరు శాతం మార్చేశామని చెప్పడం లేదు, తప్పులు ఏమీ లేవని చెప్పడం లేదు. ఏ కార్యక్రమం చేసినా పై నుంచి కింది వరకూ కొన్ని సమస్యలు వస్తున్నాయి. ఎక్కడికక్కడ కరెక్ట్ చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదు, మరొకటి కూడా ఆలోచించాలి. సెల్ఫ్ హెల్ప్ ద్వారా పనులు వారికి ఇచ్చి, ముందుకు పోవాలంటే ఇండస్ట్రియల్ రీసోర్సెస్ బిల్డింగ్ కావాలి. దీనికోసం వాటర్ యూజర్స్ అసోసియేషన్, వన సంరక్షణ సమితులు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెట్టాము. ఈ సంవత్సరం వానలు పడక, కరువు వచ్చింది. గత చరిత్ర చూస్తే ఎప్పుడు కరువు వచ్చినా పర్ క్యాపిటా ఇన్‌కం పడిపోతున్నది. ఎన్నో సమస్యలు వస్తున్నాయి.

విపరీతంగా వానలు పడినా, వరదలు వచ్చినా, తుఫాను వచ్చినా ఫైట్ చేయవచ్చు కానీ డ్రౌట్ వస్తే చెయ్యలేక పోతున్నాము. డ్రింకింగ్ వాటర్ సమస్య, పంటలు ఎండిపోవడం, పశువులకు మేత లేకపోవడం, ప్రజలకు ఉపాధి లేకుండా పోవడం ఇట్లా చాలా జరుగుతున్నాయి. దేవుడు ఇచ్చిన మొత్తం వాటర్లో కేవలం 10 శాతమే హార్వెస్ట్ చేస్తున్నాము. 40 శాతం ఎవాపరేట్ కావడం, 40 శాతం సముద్రంలోకి పోవడం జరుగుతోంది. అందుకే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా రైతులకే పెత్తనం ఇచ్చి సీపేజ్ లేకుండా, ఎవాపరేట్ కాకుండా మాగ్జిమం వాటర్‌ను యుటిలైజ్ చేసుకోవాలని సాగునీటి సంఘాలు పెట్టాము. రైతాంగానికి పెత్తనం ఇచ్చాము. బాగా చేసుకున్నారు. 10,50,000 ఎకరాలు అదనంగా ఎక్కడయితే కమాండ్ ఏరియా ఉందో, టెయిల్‌ఎండ్ ఏరియా సమస్యలు ఉన్నా ఈ రెండు సంవత్సరాల్లో పరిష్కారం చేశారు. ఇది నిరంతరాయంగా సాగాలి. వాటర్ షెడ్ డెవలప్మెంట్ ఉంది. మంచి రిజల్ట్స్ వచ్చాయి. దీనిలో దురదృష్టవశాత్తు రాజకీయాలు వస్తున్నాయి. అనంతపూర్ జిల్లాలో వాటర్ షెడ్ కింద రూ.22 లక్షలు ఇస్తున్నామని కొందరు రాజకీయ నాయకులు, ఫ్యాక్షన్ లీడర్స్ వచ్చి ఆ డబ్బు కొట్టేయాలని ప్రయత్నం చేస్తున్నారు. పత్రికలలో వచ్చింది.

అందుకే ఇక్కడ మనం ఇలాంటివి కరక్టు చేయగలగాలి. రాయలసీమ కానీ, తెలంగాణలో కానీ మెట్టప్రాంతాలలో వాటర్‌షెడ్ డెవలప్మెంట్ తప్ప ఈ రాష్ట్రానికి వేరే మార్గం లేదు. ఈవెన్ టుడే, మీరు పోయి చూస్తే అన్నా హజారే చేశారు. 20 సంవత్సరాలు చేశారు. ఈ రోజు అక్కడ రెండువేల ఎకరాలలో 20 అడుగులల్లోనే నీళ్లు ఉన్నాయి. మంచి క్వాలిటీ అఫ్ వాటర్ ఉంది. ఆ స్ఫూర్తితో మనం రాష్ట్రం మొత్తం రూ.4000 కోట్లతో 100 లక్షల హెక్టార్లలో వాటర్‌షెడ్ డెవలప్మెంట్ పెట్టాలని ముందుకు పోయాము. డి.ఎఫ్.ఐ.డి. వారు రూ.320 కోట్లు మొన్న గ్రాంట్‌గా ఇచ్చారు. ఔట్రేట్ గ్రాంట్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ వాటర్‌షెడ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ బ్రహ్మాండంగా ఉందని, ఇది ఒక ఆదర్శమనే ఉద్దేశ్యంతో రూ.320 కోట్లు ఇచ్చారు. ఈ రోజు జర్మన్ గవర్నమెంట్ వాళ్లు మేము కూడా ఇస్తామని అంటున్నారు. వరల్డ్ బ్యాంక్, నెదర్లాండ్ గవర్నమెంట్ కూడా ముందుకు వస్తున్నారు. ఒక గవర్నమెంట్ కాదు. మనసు ఉంటే, కరెక్టుగా కార్యక్రమాలు చేస్తే డబ్బు సమస్య రాదు. రూ.320 కోట్లు ఉచితంగా వచ్చింది. వేరే సాయం కూడా గవర్నమెంట్ నుంచి వచ్చే అవకాశం ఉంది.

నేను దానికి కూడ ఆశపడడం లేదు. వాటర్ షెడ్ డెవలప్మెంట్ చేసి ఈ రాష్ట్రాన్ని సమాయత్తపరచినట్లయితే అన్ని సమస్యలకు ఇది పరిష్కారం అవుతుందని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజున వన సంరక్షణ సమితులు ఉన్నాయి. 40 లక్షల ఎకరాలు డీ గ్రేడ్ ఫారెస్టు ల్యాండ్ లోకల్ కమ్యూనిటీకి ఇచ్చాము. పేదవారికి ఇచ్చాము. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ కూడా పేదవారికి ఏమి ల్యాండ్ ఇచ్చారని మాట్లాడారు. ఈ ల్యాండ్ ఇవ్వడమే గాక ఆర్థిక సహాయం చేస్తున్నాము. ట్రైనింగ్ కూడా ఇస్తున్నాము. తెలంగాణా ప్రాంతంలో బీడీ ఆకులు ఎక్కడ ఉన్నాయో అక్కడ వచ్చే ఆదాయంలో కొంతభాగం వనరక్షణ కోసం ఇస్తున్నాము. వారిని ఆ డబ్బులు పెట్టుకుని డెవలప్మెంట్ చేసుకోమని చెప్పాము. ఆ విధంగా ఈ రోజున వనసంరక్షణ సమితుల వల్ల గ్రీనరీ వస్తుంది. మీకు తెలుసు వనసంరక్షణ సమితులలో అక్కడ కూడ ఈ వాటర్‌షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమం పెట్టుకుని ఈ విధంగా చేయగలిగితే గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది. ఎన్విరాన్మెంట్ పెరుగుతుంది. చెట్లు వస్తాయి. చెట్లు వస్తే మొత్తం వాతావరణం మారుతుంది. అదేవిధంగా రెయిన్ వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్ ఆర్బన్ ఏరియాలో, హైదరాబాద్‌లో చేస్తున్నాము. ఇక్కడ నీళ్లు 500 అడుగులు, 600 అడుగుల కిందకు పోయాయి. అన్ని టౌన్స్‌లో, అర్బన్ ఏరియాల్లో నీళ్లు లేని పరిస్థితి ఉంది. అందుకని రెయిన్ వాటర్‌ని మన బిల్డింగ్‌ల పైన ఉండే రూఫ్ వాటర్‌ని అర్గనైజ్ చేయడం కోసం రెయిన్ వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్ పెట్టాము. రాబోయే రోజులలో మెట్టప్రాంతాలలో ఉండే అన్ని టౌన్స్‌లో, సిటీస్‌లో కూడ రెయిన్ వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్స్ కట్టుకుంటే తప్ప పర్మిషన్స్ ఇవ్వరాదని, చెట్లు పెడితే తప్ప పర్మిషన్స్ ఇవన్నీ కూడ రీస్ట్రక్చర్ చేయాలని, దానిలో ఒక భాగంగా పెట్టాలని ఆలోచన చేస్తున్నాము. ఇది చేయగలిగితే భూగర్భ జలాలు పెరుగుతాయి.

అధ్యక్షా, ఇది కాకుండా ఈ రోజున మనం అందరమూ హ్యూమన్ రీసోర్సెస్ గురించి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున నేచురల్ రీసోర్సెస్ ద్వారా హ్యూమన్ రీసోర్సెస్‌ని ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటున్నామో మనం ఆలోచించుకోవాలి. నేను అందుకే

ఎన్నో సందర్భాలలో చెప్పాను. ఒక దేశానికి కానీ, ఒక వ్యక్తికి కానీ, ఒక సంస్థకు కానీ, ఒక రాష్ట్రానికి కాని విజన్ ఉండాలి. కొంతమంది మిత్రులు మాట్లాడారు. ఇది ఏమి విజన్ అని మాట్లాడారు. వారికి కనపడకపోతే నేను ఏమీ చెప్పలేను. దూరదృష్టి లేకుండా, రియాలిటీస్ లేకుండా, ప్రయారిటీస్ లేకుండా, ఫైర్ ఫెంటింగ్‌తో ఆ రోజుకు పనులు చేసుకుంటూ వస్తే మనం ఏమీ సాధించలేము. నాకు ఒకటే స్ఫూర్తి. ఈ సమాజంలో ఏమీ లేని వ్యక్తులు కొందరు 20, 30 సంవత్సరాలలో పెద్ద పెద్ద కార్పొరేట్ జెయింట్స్‌గా, మల్టీ మిలియనీర్స్‌గా తయారవు తున్నారు. దూరదృష్టితో ఆలోచన చేస్తున్నారు. దానిని సాధించడానికి నిరంతరం పని చేస్తున్నారు. ఈ దేశంలో కానీ, ఈ రాష్ట్రంలో కానీ అన్ని వనరులు ఉన్నా, పేదరికం తాండవిస్తున్నది. కారణం ఏమిటి? అని అడుగుతున్నాను. మనం సక్రమంగా పని చేయనందువల్లనే అని అంటాను. ఈ రోజు 300 మంది ఎం.ఎల్.ఏ.లము ఇక్కడ ఉన్నాము. మనకంటే అమెరికన్స్, సింగపూర్ వారు తెలివైన వారు కాదు. కానీ, నిరంతరం వారందరూ కలిసి తమ కంట్రీని డెవలప్ చేశారు. 20,30 సంవత్సరాలలో అచీవ్ చేశారు. మనం అందరం అలా గట్టిగా పనిచేస్తే, ఆ స్ఫూర్తితో పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ని కూడ ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌కి తీసుకుపోవడం పెద్ద కష్టం ఏమీ కాదు.

ఒక దేశానికి కాని, ఒక వ్యక్తికి కాని, ఒక సంస్థకు కాని, ఒక రాష్ట్రానికి కాని విజన్ అంటూ ఉండాలి. కొంతమంది మిత్రులు మాట్లాడారు. ఇది ఏమి విజన్ అని మాట్లాడారు. వారికి కనపడకపోతే నేను ఏమీ చెప్పలేను.

అందుకని విజన్ తరువాత నేచురల్ రిసోర్సెస్ తరువాత హ్యూమన్ రిసోర్సెస్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము. జనాభా ఎక్కువగా పెరుగుతోంది. పెరిగే జనాభాను ఏ విధంగా అరికట్టాలో ఇంతకు ముందు మనం ప్లానింగ్ సరిగా వేసుకోలేకపోయాము. గడచిన నాలుగు సంవత్సరాలలో కొంతవరకు చేశాము. దానికి ఫలితాలు బాగా వచ్చాయి. ఈ రోజు జనాభా నియంత్రణలో కేరళ, తమిళనాడు తరువాత ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉంది. రాబోయే రెండు సంవత్సరాలలో రెండవ స్థానానికి, 2010 సంవత్సరానికి కేరళ ఏ స్థాయిలో ఉందో ఆ స్థాయిలోకి ఆంధ్రరాష్ట్రాన్ని తీసుకుపోతున్నాము. చాలామంది అంటూ ఉంటారు. కులాలు ఉన్నాయి. మతాలు ఉన్నాయి. ఫ్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంట్ కావడం చాలా కష్టం అంటున్నారు. ఈ రోజు కేరళలో లిటరసీ అవేర్నెస్ పెరిగింది. కులాలకు, మతాలకు అతీతంగా ఫ్యామిలీ ప్లానింగ్ కానీ, ఫ్యామిలీ వెల్ఫేర్‌లో కానీ ముందుకు పోతున్నాము. మన రాష్ట్రం కూడ పాపులేషన్ కంట్రోలు చేసుకుంటే తప్ప రాబోయే రోజులలో మనకు భవిష్యత్తు లేదని తెలియజేసుకుంటున్నాను.

అంతేకాకుండా, ఎడ్యుకేషన్ విషయంలో మనం ఆలోచించుకోవలిసిన అవసరం ఉంది. విద్యలో మనం ఇప్పటికే చాలా వెనుకబడి ఉన్నాము. దీనిని ముందుకు తీసుకుపోవడానికి ఇప్పటికే హయ్యర్ ఎడ్యుకేషన్-బేసిక్ ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద కాన్సన్‌ట్రేట్ చేయాలి. ఈ రోజు రాష్ట్రంలో 80 వేల టీచర్ పోస్టులను రిక్రూట్ చేశాము. 45 వేల మంది విద్యా వాలంటీర్లను పెట్టాము, 36 వేల స్కూల్ బిల్డింగ్స్ కట్టాము. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 5 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఒక్క టీచర్‌ని కూడా నియమించలేక పోయింది. టెక్నికల్ కారణాలు కానీ ఇంకేదయినా

కావచ్చు. ఒక్క పోస్టు కూడా ఫిలప్ చేయలేకపోయారు. బడ్జెటుకు కూడ కొన్ని పరిమితులు ఉన్నాయి. దీనికి ఇన్నోవేటివ్ మెథడ్స్‌లో ఏ విధంగా హండ్రెడ్ పర్సెంట్ లిటరసీ సాధించాలి అనే దానికి క్యాబినెట్ సబ్‌కమిటీ వేశాము. వారు కూడా అలోచిస్తున్నారు. ఆ విధంగా 2005 సంవత్సరం నాటికి 83శాతం లిటరసీ సాధించాలని ఒక కార్యక్రమం పెట్టుకుని ముందుకు పోతున్నాము. 1980 నుంచి 1994-95వరకు ఈ రాష్ట్రంలో 32 ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే ఇప్పటికి 102 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాము. ఆ విధంగా టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చాము.

అదేవిధంగా మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ మనరాష్ట్రంలో ఏ యే క్యాటగిరీలో ఎంత మ్యాన్ పవర్ కావాలో ఎనలైజ్ చేయమంటున్నాము. దీనికి కావలసిన కాలేజీలు ఏ విధంగా తేవాలో ఆలోచిస్తున్నాము. నూరు శాతం లిటరసీకి పోతున్నాము. వొకేషనల్ ఎడ్యుకేషన్‌కు పోతున్నాము. ఇంటర్మీడియట్ చదువుతున్నారు. గ్రామాలకు పోతున్నారు. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఉంది. అదేవిధంగా వొకేషనల్ ఎడ్యుకేషన్ ఉంటే ఇంటికి పోయిన తరువాత కూడా ఆ పని చేసుకునే అవకాశం ఉంటుంది. అందుకని దానిమీద కాన్సన్‌ట్రేట్ చేస్తున్నాము.అదే మాదిరిగా ఈ రోజు మొత్తం 386 కొత్త బి.సి.ఎ. కాలేజీలు ఇచ్చాము. వీటిలో మంచి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ స్టార్ట్ చేశాము. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పెట్టాము. ఇది ఫస్ట్ అందరికీ నోడల్ ఏజెన్సీగా ఉండి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై గైడ్ చేస్తుంది. ఇతర దేశాల యూనివర్సిటీలతో కో ఆర్డినేషన్ పెట్టుకుని ఈ ఇనిస్టిట్యూట్ ప్రమోట్ చేస్తున్నాం. అదే మాదిరిగా, ఇండియన్ బిజినెస్ స్కూల్ పెట్టాము. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ప్రారంభించాము. వీటిని ముందుకు తీసుకుపోయే పరిస్థితికి వచ్చాము. స్వామీ రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ పెట్టి పవర్ టూల్ కిట్స్ ఇచ్చేలా కోసం ఈ ఇనిస్టిట్యూట్‌ను ఎస్టాబ్లిష్ చేశాము. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎ.పి. పెట్టి దీని ద్వారా గవర్నమెంట్ ఎంప్లాయిస్ అందరికీ ట్రైనింగ్ ఇవ్వడానికి ముందుకు పోతున్నాము. దీనికింద ఏవైతే అపెక్స్ ఇన్సిట్యూట్స్ ఉన్నాయో, వాటిలో ట్రైనింగ్ పెట్టి ముందుకు పోయే పరిస్థితికి వచ్చాము.

అదేవిధంగా ప్రతిభ కార్యక్రమం ద్వారా డిఫరెంట్ కోర్సెస్‌లో ఫస్ట్ ర్యాంక్, సెకండ్ ర్యాంక్ వచ్చిన 2 వేల మందికి హయ్యరు ఎడ్యుకేషన్ కోసం ప్రభుత్వం డబ్బులు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. వారు కష్టపడి పనిచేసిన దానికి, వారి మెరిట్ రికగ్నైజ్ చేయడానికి ఈ ప్రతిభ కార్యక్రమం పెట్టాము. విలేజెస్‌లో విలేజ్ కమిటీలు పెట్టుకుని వారి వారి గ్రామాలలో తల్లిదండ్రులు కూర్చుని ఆ కమిటీలను ఆర్గనైజ్ చేసుకోమంటున్నాము. అదేవిధంగా చిన్న పిల్లలకు పౌష్టికాహారం కోసం మదర్ కమిటీస్ పెట్టాము. హాస్పిటల్స్ అన్నిట్లో హెల్త్ అడ్వయిజర్ కమిటీలు పెట్టాము. ఎం.ఎల్.ఏ.ల కాన్‌స్టిట్యూయెన్సీలలో కానీ, హెడ్ క్వార్టర్సులో ఉండే హాస్పిటల్స్ కాని రిఫరల్ హాస్పిటల్స్ కానీ ఉంటే దానిలో మిమ్ములను చైర్మన్‌గా పెట్టాము.

'సుఖీభవ' కార్యక్రమం పెట్టి, దానికింద రూ.300లు హాస్పిటల్ డెలివరీ కోసం అడపడచులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నాము. డ్వాక్రా పథకాలు పెట్టాము. సి.ఎం.ఇ.వై

ఉంది. మొట్టమొదటి సారిగా అకడమిక్ అసిస్టెన్స్ కింద ఎవరైతే యూత్ గ్రామాలలో ఉంటారో వారికి దగ్గర దగ్గర రూ. 200 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కోసం చేశాము. స్మాల్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాము. పవర్ టూల్స్ ఇస్తున్నాము. ఆదరణ కార్యక్రమం ద్వారా చాలావరకు బీ.సి.లకు, ఆర్టిజాన్స్‌కు, అందరికీ స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఆరు లక్షలమందికి టూల్స్ ఇచ్చాము. ఇండియాలో ఉండే పవర్ టూల్స్ ఇవ్వడమే కాకుండా, తైవాన్ తదితర ఇతర దేశాలకు కూడా పంపుతున్నాము. స్మాల్ టెక్నాలజీస్, పవర్ టూల్ గిఫ్ట్ ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంట్రడ్యూస్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పవర్ టెలీ కమ్యూనికేషన్స్, రోడ్స్, పోర్ట్స్ మొదలైన వాటి ఏర్పాటుపైన, ఇరిగేషన్ పైన భారీ ఎత్తున ముందుకుపోయే పరిస్థితి ఉంది. అన్ని ప్రాంతాలలో బ్యాలెన్స్ డెవలప్మెంట్ చేయాలని, అన్ని సెక్టార్స్ బ్యాలెన్స్‌గా ఉండాలని, ఆల్ సెక్షన్స్ సమభావంతో ఉండాలని, రీజనల్ ఇంబాలెన్సెస్‌ను బ్యాలెన్స్ చేయాలని కార్యక్రమాలను పెట్టుకుంటున్నాము, రీసెంట్‌గా ఒక ఎకనమిస్ట్ ఒక విషయం చెప్పారు.

The sort of revolution Mr. Naidu is aiming for Andhra Pradesh is a managerial but not an ideological one. He is exactly doing what India needs. ఊరికే ఔట్ డేటెడ్ సిద్ధాంతాలు మాట్లాడడం కాకుండా, సమాజానికి ఏదయితే కావాలో అదే చేస్తున్నాం. మారిన పరిస్థితులకు అనుగుణంగా ముందుకుపోతూ, ఇవన్నీ చేయనున్నాం. ప్రజల ఆమోదం తెలుగుదేశం పార్టీకి ఉందనే విషయాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ చేస్తూనే మరొక పక్క వెల్ఫేర్ పాలసీస్ విషయంలో ఇనీషియేటివ్ తీసుకున్నాము. షెడ్యూల్డ్ కులాల వారిని ఆదుకోవడం కోసం ముందడుగు పథకం, గిరిజనులకోసం చైతన్యం పథకం తెచ్చాం. వారిలో ఎవేర్నెస్ బిల్డప్ చేసి వారిని ఆదుకోవడం కోసం వీటిని ప్రవేశపెట్టాము. ఇక మైనారిటీ సోదరుల కోసం రోషిణీ పథకం కింద ఎడ్యుకేషనల్, ఎంప్లాయ్మెంట్ అంశాలతో బాటు సామాజికంగా అన్నిరకాలుగా కాన్సన్‌ట్రేషన్ చేయడం జరిగింది. ఆపద్బంధు పథకం ప్రవేశపెట్టి యాక్సిడెంట్‌లో చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇచ్చే వీలు కలిగించాము. చేయూత కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టి వికలాంగులను ఆదుకున్నాము. లక్షలాది మందికి పాసులు ఇచ్చాము. ఎంప్లాయ్‌మెంట్ లేని వారికి పెన్షన్స్ ఇచ్చాము. ఆర్టిఫిషియల్ లింబ్స్, ట్రై సైకిల్స్ ఇచ్చాము. మొట్టమొదటిసారిగా మానవతా దృక్పథంతో వికలాంగులను ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని మనవిచేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఇన్ని ఉన్నా ఇంకా కొన్ని కంప్లయింట్స్ ఉన్నాయి. అన్నీ బాగా చేశాము, అన్నీ ఫర్‌ఫెక్ట్‌గా ఉన్నాయి ఏమాత్రం సమస్యలు లేవని నేను ఎప్పుడూ చెప్పడం లేదు. ఎప్పుడూ కూడా ఒక మంచి కార్యక్రమం తీసుకుంటే కొంతమంది స్వార్థపరులు తయారవుతారు, ఆ కార్యక్రమాన్ని ఏవిధంగా వారికి అనుకూలంగా మలచుకోవాలో, వారు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మేము కూడా ఎప్పటికప్పుడు దాన్ని కరెక్ట్ చేయడం కోసం, తప్పులు దిద్దడం కోసం,

అవకతవకలను సరిదిద్దడం కోసం ప్రయత్నం చేస్తున్నాం. ఈరోజు రూల్స్ ఉన్నాయి. ప్రొసీజర్స్ ఉన్నాయి. వాటిని సంవత్సరాలుగా కాంప్లికేటెడ్ చేసి వొదిలిపెట్టాము. ఎం.ఎల్.ఏలు చాలామంది ఉన్నారు. చాలామంది మంత్రులుగా పనిచేసిన వారూ ఉన్నారు. ఏ రూల్ ఎక్కడుందో, కింది వారు చెబితే తప్ప వారికి తెలియదు. అందువల్ల ఫైళ్లలో ఇబ్బందులు వస్తున్నాయి. దాన్ని ఎలా అధిగమించాలో అలోచిస్తున్నాము. నేను అనేకసార్లు చెప్పాను. మన యింటెన్షన్స్ మంచిగా ఉన్నా, బాగా చేయాలనుకున్నా అడ్మినిస్ట్రేషన్లో డ్రైవ్ తెచ్చి మనం అనుకున్న ప్రయోజనాలు అనుకున్న వారికి దక్కితే తప్ప ఆ ఇంప్యాక్ట్ రాదు. అందులో కొంతవరకు సఫలీకృతం అయ్యాము ఇంకా చేయవలసింది చాలా ఉంది. ప్రజలు అర్థం చేసుకున్నారు కానీ ఇన్ బిట్వీన్ ఉండే రాజకీయ పార్టీలు, నాయకులు, బ్యూరోక్రసీ యింకా వీటిని ట్రూ స్పిరిట్‌తో అర్థం చేసుకొని ముందుకు పోవలసిన అవసరం ఉంది. మేము కాంప్రమైజ్ కావడం లేదు.

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ పెట్టాము. దీనికి సంబంధించిన పేపర్స్ అన్నీ వచ్చాయి. వారు ముందు మహారాష్ట్రకు, ఆ తరువాత తమిళనాడుకు వెళ్లారు. కర్ణాటకకు కూడా వెళ్లారు. తరువాత ఆంధ్ర రాష్ట్రానికి వచ్చారు. ఈ బిజినెస్ స్కూల్ మన రాష్ట్రంలో వస్తే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుంది. మంచి మంచి యూనివర్సిటీస్ వారు టై అప్ అవుతున్నారు. మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందనే ఉద్దేశంతో ఒప్పుకున్నాను. ఫార్చ్యూన్ 500 కంపెనీస్ కలిసి వోవర్ ఎ పీరియడ్ ఇన్వెస్ట్ చేసి ప్రపంచ యూనివర్సిటీ తెస్తారనే ఉద్దేశంతో పెట్టారు. కానీ కొందరు మిత్రులు కోర్టుకు పోయారు. నాకున్న ఇబ్బందులు చెబుతున్నాను. కోర్టులో ఏమన్నారంటే We are of the considered view that the policy of the State for establishing a centre of excellence offering better facilities than the counter-part States at a huge investment of Rs.350 crores by the company with no loss to the public in general rather, if we say is being beneficial not only to the people of the State but of the country by providing education of international standards in collaboration with renowned Universities at the international level is a step forward to achieve the objective of the Directive Principles of the State Policy as enunciated in the Constitution.

చాలా స్పష్టంగా కాన్స్టిట్యూషన్లోని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో చెప్పారని చెప్పారు. అదే మాదిరిగా The Courts should shun the temptations of the litigant to achieve political goals and satisfy the desire and the quest for politics. We may hasten to add that the Petitioner claiming to be a champion of public interest litigation is, in fact, champion of adverse litigation. చాలా క్లియర్‌గా చెప్పారు. దీన్ని మీరు ఆలోచిస్తే, విషయం తెలుస్తుంది. జడ్జిమెంట్‌లో దీనిమీద మరొక మాట చెబుతూ The Proceedings show that there is complete open-ness of discussion and deliberation. Under those circumstances, it cannot be said that there was any collatoral consideration. It was informed and institutional decision అని చెప్పినప్పటికీ

కొంతమంది కోర్టుకు పోయారు, ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టారు. లేనట్లయితే ఇప్పటికి సగం అయిపోయి ఉండేది. అది కానీయకుండా చేశారు. కోర్టు కొట్టివేసిన తరువాత ఫౌండేషన్ స్టోన్ వేసే పరిస్థితి వచ్చింది. ఆరోజు కర్ణాటకలో కాంగ్రెస్ వారు జెహెచ్ పటేల్‌ను తిట్టారు. మహారాష్ట్రలో శివసేన అధికారంలో ఉంటే శివసేనను తిట్టారు. తమిళనాడులో కూడా ప్రభుత్వాన్ని బ్లేమ్ చేశారు. ఇక్కడ కూడా అపోజిషన్ పార్టీల వారు తిట్టారు బిజినెస్ స్కూల్ రానీయకుండా కోర్టుకు కూడా పోయారు. ఫైనల్‌గా రాబోయే నెలలో బిజినెస్ స్కూల్ వస్తుందని తెలియజేసుకుంటున్నాను.

జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను ఒక ఉదాత్తమైన ఉద్దేశంతో చేశాము. కొంతమంది మిత్రులు కోర్టుకు పోయి చిన్న పిల్లలు పనులు చేయకూడదని, రోడ్డు మీదకు రాకూడదని పిటిషన్ వేసి అడ్డుపడడానికి ప్రయత్నం చేశారు. **The Court said that the concept of Janma Bhoomi is well founded and it has worked very well. The same is the policy evolved by the Government for self-help and in fact, it is a contribution of labour by the citizens, students, teachers, officials, politicians and others. This is a kind of discipline which is being infused in all and that is a welcome measure.** ఇంత స్పష్టంగా కోర్టు చెప్పినా అన్ని విధాలా అడ్డుపడడానికి ప్రయత్నం చేశారు. ఇదేకాదు, ఇలాంటి ఇబ్బందులు చాలా ఉన్నాయి. ఒకవైపు అపోజిషన్ పార్టీస్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటూ, మరొకవైపు మా పార్టీలో సమన్వయం సాధించుకుంటూ, నమ్మకం క్రియేట్ చేస్తూ, అధికార యంత్రాంగాన్ని ప్రిపేర్ చేయడం, ఎక్కడెక్కడ లొసుగులు ఉంటే వాటిని కర్బ్ చేయడం, ఫైనల్‌గా హెర్క్యూలస్ టాస్క్‌తో ముందుకు తీసుకుపోవడం మీకందరికి తెలుసు. ఎక్కడా కాంప్రమైజ్ అయ్యేది లేదు. అదేమాదిరిగా, ఈనాడు సెంటర్-స్టేట్ రిలేషన్‌షిప్‌కు సంబంధించి సింగిల్ పార్టీ డామినేషన్ విధానం నుండి టోటల్‌గా మార్పు తెచ్చాము. దీనికి తెలుగుదేశం పార్టీ నాంది పలికినందుకు మాకు ఆనందంగా ఉంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

మొట్టమొదటిగా టీడీపీ నేషనల్ ఫ్రంట్ పెట్టడం, అది అపోజిషన్ పార్టీస్‌ను ఇన్వైట్ చేయడం, రీజనల్ పార్టీస్‌ను ఒక ప్లాట్‌ఫారం కిందకు తీసుకురావడం జరిగింది. వేరియస్ రీజనల్ పార్టీస్ కీలక పాత్ర వహించి ముందుకుపోవడం జరిగింది. యునైటెడ్ ఫ్రంట్ పెట్టడం జరిగింది. మొట్టమొదట నేషనల్ ఫ్రంట్ పెట్టి, దాన్ని లీడ్ చెసిన ఘనత మా నాయకుడు యన్.టి.రామారావు గారికి దక్కింది. అప్పటి నుండి మిగతా పార్టీలు కూడా ఇదే విధానాన్ని మొదలుపెట్టాయి. చాలా స్పష్టంగా రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కావాలని సెంట్రల్ గవర్నమెంట్‌ను కోరాము. ఈనాడు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ వారు డిసైడ్ చేయడం కాకుండా, ఆ అవకాశం రాష్ట్రాలకై ఒదలి పెట్టవలసిందిగా కూడా కోరాము. మా పరిస్థితులు, మా ప్రజల సమస్యలు మాకు బాగా తెలిసినందున ఏవిధంగా చేయాలో ఆలోచిస్తామని చాలా మీటింగ్స్‌లో చెప్పాము. డివొల్యూషన్ ఆఫ్ ఫండ్స్‌కు సంబంధించి 50 శాతం రాష్ట్రాలకు ఇవ్వవలసిందిగా కోరాము. దీని కోసం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఫైట్ చేస్తున్నాయి. కేంద్రం 27 శాతం నుండి 29 శాతం వరకు రాష్ట్రాలకు

ఇవ్వడాన్ని ఒప్పుకోవడం జరిగింది. దాని ద్వారా రూ.500 కోట్లు వస్తుంది. దానికి కూడా కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్స్ కావాలని పెండింగ్ పెట్టే పరిస్థితి ఉంది. గ్రాడ్యువల్‌గా 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

ప్లానింగ్ కమిషన్ వారు ఊరికే అనవసరంగా పిలవడం జరుగుతోంది. డబ్బు ఇవ్వరు. ప్లాన్ సూపర్‌వైజ్ చేస్తామంటారు. దానివల్ల జరిగేదేమీలేదు వారు రాష్ట్రాలను గైడ్ చేయాలే తప్ప పెత్తనం చెయకూడదని చాలాసార్లు చెప్పాము. అదేమాదిరిగా, మార్టిగేజ్ బారోయింగ్స్ రాష్ట్రప్రభుత్వాలే చేసుకోవాలని చెబుతున్నాము. వారి వారి పరిధిని బట్టి ఎక్కడ ఎఫెక్టివ్‌గా ఉంటే అక్కడ బారో చేసుకోవచ్చునని ఆర్టికల్ 356లో ఉన్నట్లుగా స్పష్టంగా చెప్పాము. ఏ ప్రభుత్వం కూడా మిస్‌యూజ్ చేయకూడదని చెప్పడం జరిగింది. ఇక్కడ కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వైఖరిలో ఏమాత్రం మార్పూ లేదు. ఒకప్పుడు రీజనల్ పార్టీస్ ఢిల్లీవైపు చూసేవి. నేడు ఢిల్లీ ప్రభుత్వాలు రీజినల్ పార్టీస్ వైపు చూసే స్థితి ఏర్పడింది.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఏ పార్టీ అయినా సరే, ఇది తప్పని పరిస్థితి. దేశంలో విధిలేని పరిస్థితి ఏర్పడింది. ఇది శుభపరిణామం. అదేమాదిరిగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంటే తప్ప పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదు. అది ఉంటే తప్ప డెవలప్‌మెంట్ జరగదు. పవర్‌కు సంబంధించి 82.35 శాతం వరకు పిఎల్ఎఫ్ చేశాము. కాంగ్రెస్ హయాంలో పిఎల్ఎఫ్ 62 శాతం మాత్రమే ఉండగా ఇప్పుడు 82.33 శాతం పిఎల్ఎఫ్ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది. 62.33 శాతం అన్ని యూనిట్లలో వస్తోంది.

చాలా స్పష్టంగా రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కావాలని సెంట్రల్ గవర్నమెంట్‌ను కోరాము. ఈనాడు సెంట్రల్ స్పాన్సర్స్ స్కీమ్స్ వారు డిసైడ్ చేయడం కాకుండా, ఆ అవకాశం రాష్ట్రాలకై వొదలిపెట్టవలసిందిగా కూడా కోరాము.

ఈరోజు ప్రపంచంలోని అన్ని దేశాల వారు రిఫామ్స్‌కు పోయినారు. ఎవరూ ఆబ్జెక్ట్ చేసే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ వారు ఒరిస్సాలో మొట్టమొదటగా రిఫార్మ్‌కు పోయారు. అదే పార్టీ నేతలు, అంధ్రప్రదేశ్ రిఫార్మ్స్ తీసుకువస్తూ ఉంటే అపోజ్ చేస్తున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వారు రిఫార్మ్స్ గురించి మాట్లాడుతున్నారు. ఇక్కడ వేరే విధంగా ప్రవర్తిస్తున్నారు. మీకే వదిలి పెడుతున్నాను.. ఈ రాష్ట్రంలో లేదా, దేశంలో కానివ్వండి, రిఫార్మ్స్ రాకపోతే డెవలప్‌మెంట్ జరగదు. అందుకే జెన్‌కో, ట్రాన్స్ కో పెట్టాము. టారిఫ్ రెగ్యులేటరీ కమిషన్ పెట్టడం జరిగింది. ఇవన్నీ వర్కవుట్ చేసే పరిస్థితి వస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వారు ఫ్రీ పవర్ అని అంటున్నారు. నేను తప్పుపట్టడం లేదు. ఇప్పుడు కూడా అంటున్నారు 'రూ.150 కోట్లే కదా, ఎందుకు ఇవ్వరు?' అని అడుగుతున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. ట్రాన్స్‌కోను రాబోయే రోజుల్లో రన్ చేయాలనుకుంటున్నారా లేక కన్సెషన్స్ ఇచ్చి ఎవరూ డబ్బు ఇవ్వని స్థితి తెచ్చి మూసివేయాలనుకుంటున్నారా? ఒకసారి అలోచించవలసిందిగా కోరుతున్నాను. నాకు తెలుసు – ఎన్నికలకు ముందు ఫ్రీ కరెంట్ ఇస్తామంటే కోందరు ప్రజలు నమ్మారు. కొంతమంది ఆ గవర్నమెంట్ వస్తే అప్పు పోతుంది, రూ.5,000 లేదా 10,000

బెనిఫిట్స్ వస్తుంది అనుకొని వారికి కాంగ్రెస్ ఓటు వేశారు. నేను బాధపడలేదు. నేను ప్రజలను మోసం చేయను.

పంజాబులో ఫ్రీ కరెంట్ ఇస్తామని పవర్‌లోకి వచ్చి ఫ్రీ పవర్ ఇచ్చారు. పంజాబ్ ఎంత ప్రొగ్రెసివ్ స్టేటో మనకందరికీ తెలుసు. పార్లమెంట్‌కు పోటీ చేసిన బర్నాలాగారి కొడుకు ఓడిపోయారు. 11 సీట్లకు గానూ 10 సీట్లు పోయాయి. లోన్ రాలేదు. గవర్నమెంట్ డబ్బు ఇవ్వలేదు. మొత్తం మునిగిపోయే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు ఆయన అడుగుతున్నారు. 'మీ రాష్ట్రంలో నాలుగు రోజులు ఉంటాను. మీ దగ్గర స్టడీ చేయాలి. మేము తప్పు చేశాము. కరెక్టు చేసుకోవాలి' అని బర్నాలాగారన్నారు. కర్ణాటక ఉంది. వారు ఫ్రీ కరెంట్ ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఇవ్వలేదు. ఆల్ ఇండియా కమిటీ వారు ఎంతో గౌరవంతో రిఫార్మ్స్‌ను మన రాష్ట్రంలో, ఫాలో అఫ్ చేస్తున్నట్లుగా చెప్పారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు ఎగ్జమ్షప్ ఇస్తామని అన్నారు. ఎందుకు అని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ట్రాన్స్‌కో బందయినా ఫరవాలేదు, మునిగిపోయినా ఫరవాలేదు అనే ఉద్దేశంతో మీరు చెప్పారే తప్ప మరేమీ లేదు. ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క పాలసీ ఉంటుంది. రీజనల్ పార్టీకి జిల్లాకు ఒక పాలసీ అంటూ ఉండదు. రాష్ట్రమంతటికీ ఒకే పాలసీ ఉంటుంది. మేము ధైర్యంగా నిలబడ్డాము. ఈ రాష్ట్రం కోసం పోరాడాము. దూరదృష్టితో ఆలోచించి, ఆ రకంగా ముందుకు పోయాము. దీర్ఘ కాలిక ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నష్టపరిచే పరిస్థితి తెలుగుదేశం ప్రభుత్వం చేయదు, చేయబోదు అని మీకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

పేద వారికి సహాయం చేయాలని అంటున్నారు. విద్యుత్తు 50యూనిట్స్ కంటే తక్కువ ఉంటె ఫ్రీగా ఇస్తామని కాంగ్రెస్ వారు అన్నారు. నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 80 పైసలు, వెస్ట్ బెంగాల్‌లో రూ. 1.48 పైసలు, కర్ణాటకలో రూ. 1.45 పైసలు. ఒరిస్సాలో రూ. 1.60 పైసలు, ఇవి 50 యూనిట్స్ కంటే తక్కువ ఉంటే ఉన్న రేట్స్. ఇండస్ట్రియలిస్టులకు రూ. 4.06లు ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. గుజరాత్‌లో రూ. 4.45, మధ్యప్రదేశ్‌లో రూ. 4.32, కర్ణాటకలో రూ. 4.36లు అన్నిచోట్లా మనకంటే హైయెస్ట్‌గా ఉంది. అదేమాదిరిగా ఫిగర్స్ చూసినట్లయితే అగ్రికల్చర్ టారిఫ్, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 150 3 హెచ్‌పీకి ఉంది. వెస్ట్ బెంగాల్లో, రూ. 432, రాజస్థాన్‌లో, రూ. 720, మధ్యప్రదేశ్‌లో రూ. 480, మహారాష్ట్రలో రూ. 500 ఉంది. వారంతా ఎందుకు తగ్గించరు అని అడుగుతున్నాను.

5 హెచ్‌పికి సంబంధించి మన రాష్ట్రంలో రూ. 250, వెస్ట్ బెంగాల్‌లో రూ. 432, రాజస్థాన్‌లో రూ. 720 మధ్యప్రదేశ్‌లో రూ. 600, మహారాష్ట్రలో, రూ. 500 ఉంది. అదే మాదిరిగా 7.5 హెచ్‌పికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో రూ. 350, వెస్ట్ బెంగాల్‌లో రూ. 50 పైసలు, రాజస్థాన్‌లో రూ. 720, మధ్యప్రదేశ్‌లో రూ. 600, మహారాష్ట్రలో రూ. 750 ఉంది. 10 హెచ్‌పి తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ రూ. 400, రాజస్థాన్‌లో రూ. 720, మధ్యప్రదేశ్‌లో రూ. 600, మహారాష్ట్రలో రూ. 750 ఉంది 10 హెచ్‌పి అండ్ ఎబోవ్ విషయంలో, రూ. 400 ఆంధ్రప్రదేశ్‌లో, వెస్ట్ బెంగాల్లో యూనిట్‌కు 50 పైసలు, రాజస్థాన్‌లో రూ. 720, మధ్యప్రదేశ్‌లో రూ. 720, మహారాష్ట్రలో

రూ.1,000 ఉంది. ఒక్క తమిళనాడులో మాత్రం ఫ్రీగా ఇస్తున్నారు. ఆ ఇచ్చేది కూడా చాలా రిస్ట్రిక్ట్ చేశారు. ఒక్క ఇల్లీగల్ కనెక్షన్ కూడా తమిళనాడులో లేదు. ఇంటికి సంబంధించి కరెంట్ బిల్ కట్టకపోయినా, టెలిఫోన్ డిస్కనెక్ట్ చేసిన విధంగా మరునాడే డిస్‌కనెక్ట్ చేస్తున్నారు. వేరియస్ రీజన్స్ వల్ల మనం ఇచ్చినంత కరెంట్ వారు ఇవ్వడం లేదు. తమిళనాడులో 5, 6 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తారు. ఆ రకంగా రిస్ట్రిక్ట్ చేసి ఫ్రీ కరెంట్ ఇస్తున్నారు. మన రాష్ట్రంలో ఎన్ని సర్వీసెస్ ఇస్తున్నామో అందరికీ తెలుసు. అంతేకాకుండా ఈ సంవత్సరం రూ.924 కోట్లు ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ కోసం మనం ఖర్చు చేశాము. 1999-2000 సంవత్సరంలో రూ.1800 కోట్లు ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ కోసం ఖర్చు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈరోజు పవర్ జనరేషన్ కాస్ట్ పెరుగుతూ ఉంది.

ప్రతివారూ యూనిట్స్ గురించి మాట్లాడుతున్నారు. ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్స్ గురించి మాట్లాడుతున్నారు. మనం ఒక్కరమే చేసేది కాదు. దేశం మొత్తం మీద చేస్తున్నారు. ఎవరెవరికి ఎలా వచ్చాయో కంపేర్ చేయవలసిన అవసరం ఉంది. మనం 1750 మెగావాట్ల విద్యుత్తును అదనంగా ఉత్పత్తి చేశాము. అంటే 82 పర్సెంట్ కంటే అదనంగా చేశాము. అదే మాదిరిగా 1991-94 సంవత్సరాల మధ్య 4,565 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేశారు. ఈరోజు పీఎల్ఫ్ 82.33 శాతం ఉంది. వారి కాంగ్రెస్ పీరియడ్‌లో 68.7శాతం పీఎల్ఎఫ్ మాత్రమే ఉంది. పవర్ విషయంలో రూ.2,110 కోట్లు 1998-99 సంవత్సరంలో రైతులకు ఇచ్చిన కరెంట్‌కు ఖర్చవుతుంది. రైతులు నుండి రైజ్ అయింది. రూ.150 కోట్లో, రూ.200 కోట్లో అవుతుంది. రిఫార్స్ చేయాలంటే మనకు డబ్బు కావాలి. రిఫార్మ్ సక్సెస్ కావాలంటే రూ.10,000 కోట్లో, రూ.15,000 కోట్లో కావలసి ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం రూ.1000కోట్లు ఇచ్చినా మిగతా డబ్బును బయట నుండి బారో చేయవలసిన అవసరం ఉంది. రిఫార్మ్‌ను స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తే ఐదు సంవత్సరాల తరువాత ట్రాన్స్‌కోకు వయబిలిటీ వస్తుందని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా 1983-84 సంవత్సరంలో 1,548 మిలియన్ యూనిట్స్ మనం ఉత్పత్తి చేస్తే, యావరేజ్ కాస్ట్ రూ.68.98 పైసలు కాగా రూ.9.21 పైసలకు అగ్రికల్చర్‌కు ఇచ్చాము. 1998-99 సంవత్సరంలో, 9866 మిలియన్ యూనిట్స్ ఉత్పత్తి చేస్తే 230 పైసలు పర్ యూనిట్ అవుతోంది. అగ్రికల్చర్ నుండి వచ్చేది 16.06 శాతం మాత్రమే. కాంగ్రెస్ హయాంలో ఎలా ఇచ్చారో నేను చిన్నప్పుడు చూసేవాడిని. అనాడు కాంగ్రెస్ హయాంలో యూనిటు 16 పైసలు వేశారు అగ్రికల్చర్‌కు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్లాట్ రేట్‌ను తీసుకువచ్చాము. కాంగ్రెస్ వారు ఉన్నప్పుడు యూనిట్ రేటు ఉంది. ప్లాట్ రేట్ పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం 50వేల విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. అందుకోసం కార్యక్రమాలను పెట్టుకొని ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. ఈరోజున జి.వి.కె. ఇండస్ట్రీస్ గురించి క్రిటిసైజ్ చేసి మాట్లాడారు. 1993-94లో మీరే దానిపైన సంతకాలు పెట్టారు. పి.పి.ఎ.లు ఇచ్చారు. దానిని మేము అమెండ్ చేసి 25 కోట్ల రూ. లాభం వచ్చేటట్లుగా ఏప్రిల్ 1996లో, జి.వి.కే.ను ఫైనలైజ్ చేశాం. అదే మాదిరిగా హిందుజా వారితో మీరు 1994లో

అవార్డు పాస్ చేసి, మీరే సైన్ చేశారు. అది ఇంకా డిస్కషన్‌లో ఉంది. ఢిల్లీ నుండి కౌంటర్ గ్యారంటీ రావలసి ఉంది. అయిదేళ్లు అయినా ప్రాజెక్టు మాత్రం రాలేదు ఇంకా డిస్కషన్ స్టేజ్‌లో ఉంది అని తెలియచేసుకొంటున్నాను.

అదే మాదిరిగా ఈ రోజు మీరు లాసెస్ గురించి మాట్లాడారు. 1995-96 మునుపు లాసెస్ ఎస్టిమేట్ వెయ్యకుండా, ఎంత అయితే అంత, ఫలాన ఫిగర్ వస్తే అది చూసుకొని, మిగిలినది అంతా వ్యవసాయ రంగానికి పెట్టాము. అందుకనే నేను అక్టోబర్, 1996 నుండి వ్యవసాయానికి ఎంత ఇస్తున్నాం? ఇండస్ట్రీస్‌కు ఎంత ఇస్తున్నాం? కమర్షియల్‌కు ఎంత విద్యుత్ ఇస్తున్నామో తెలుసుకోవడానికి సెపరేట్ మీటర్లు పెట్టమని, ఆడిటింగ్ పెట్టమని, అవన్నీ ఎస్టాబ్లిష్ చేయమని చెప్పాను. అందువల్లే టెక్నికల్ లాసెస్ 19 పర్సెంట్‌కు వచ్చింది. పవర్ ట్రాన్స్‌మిషన్ చూస్తే కెపాసిటికి మించి ట్రాన్స్‌మిట్ చేస్తే ట్రాన్స్ ఫార్మర్ లాసెస్ ఎక్కువ అవుతున్నాయి. వైర్లు, లైన్లు కాలిపోయే ప్రమాదం ఉంటుంది. ఆ విధంగా పోయినసారి పంటలు కాపాడటం కోసం ట్రాన్స్‌మిట్ చేశాం. అయితే నేను ఎనర్జీ ఆడిట్ పెట్టి వీటన్నింటినీ ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం ఉందని అధికారులకు చెప్పాను. ఏయే లైన్‌లో ఎంతెంత పవర్ లాస్ వస్తున్నది? లో-ఓల్టేజ్ లెక్కలు ఆడిట్లో చూపించమని చెప్పాను. సరైనటువంటి ట్రాన్స్‌మిషన్ లేకపోతే లాసెస్ వచ్చే పరిస్థితి ఉంది. రాబోయే రోజుల్లో ఏయే ప్రాంతాల్లో కమర్షియల్ లాసెస్ ఎంత? టెక్నికల్ లాసెస్ ఎంత? ఏ లైన్ నుండి ఎంత కరెంట్ ట్రాన్స్‌మిట్ అవుతున్నది? అనే విషయాలన్నింటినీ ఎస్టాబ్లిష్ చేసి బుక్స్‌గా ప్రింట్ చేయబోతున్నాం.

దీనివల్ల ఈ విద్యుత్ లాసెస్ అన్నింటినీ ప్రివెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. బలిమెల, జాలాపుట్ ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. ఈ రెండూ కూడా మన రాష్ట్రానికి, ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన ఉమ్మడి ప్రాజెక్టులు. లొకేషన్ అడ్వాంటేజ్ వాళ్లకు ఉంది కాబట్టి వాళ్లు ఒప్పుకొని ఉంటే, ఇన్ని రోజులు పట్టేది కాదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఇందులో ఏ మాత్రం సంబంధం లేదని, ఆ విధంగా మీ ప్రభుత్వం అక్కడ ఉంది కాబట్టి మీరు అక్కడ అడిగితే బెటర్, ఇక్కడ మాత్రం కాదని తెలియజేసుకొంటున్నాను.

అదే విధంగా, ఈ రోజు రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి గురించి రూ.3,800 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఒకరిద్దరు సభ్యులు మాట్లాడుతూ, పూర్తి కాకుండానే రోడ్డు కొట్టుకొని పోతున్నాయని చెప్పారు. నల్గొండ-అద్దంకి రోడ్డు ఫార్మేషన్ స్టార్ట్ అయింది. నేను నిన్ననే తెలుసుకొన్నాను, ఆ రోడ్డు పనిలో భాగంగా ఫస్ట్ ఇయర్ పని మాత్రమే పూర్తి అయింది. రోడ్లు అన్నీ డెవలప్ చేస్తున్నాం. అందుకే ఈ రోజు ఫ్యూయల్ ఎఫిషియెన్సీ పెరిగింది. ప్రయాణీకుల కంఫర్ట్స్ పెరిగాయి. నాలుగు సంవత్సరాలకు ముందు ఉన్న రోడ్లకు, ఈనాడు రోడ్లకు మధ్య ఉన్న తేడాను ఎవరైనా ఒప్పుకోకతప్పదు. అప్పటికీ, ఇప్పటికీ ఎంతో తేడా ఉంది. ఇంకా రోడ్లను ఎంతమేరకు అభివృద్ధి చేయాలో, అంతవరకు చేస్తాము. అదే మాదిరిగా ఆర్.టి.సి. ఛార్జీల పెంపుదల గురించి ఉదయమే మాట్లాడారు. నేను దాని గురించి మాట్లాడదలచుకోలేదు. కొంతమంది సభ్యులు తమిళనాడు రాష్ట్రంతో పోల్చి చెప్పారు. కంపారిజన్ కాదు కానీ, మనం ఏమి చేయాలో చేస్తున్నాం.

అయినప్పటికీ కొన్ని పరిస్థితుల వల్ల ఆర్.టి.సి. ఛార్జీలు పెంచవలసి వచ్చింది. స్ట్రిక్ట్ అకౌంటబిలిటీ పెట్టాం. మూడు నెలలకు ఒకసారి రిజల్ట్స్ పబ్లిష్ చేస్తాం. ఏదయితే టార్గెట్స్ పెట్టామో, వాటిని అచీవ్ చేసిన మూడు నెలల్లో పబ్లిష్ చేస్తాము.

అదే మాదిరిగా, రాష్ట్రంలో ఉన్న పోర్టుల గురించి మాట్లాడారు. కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను ప్రైవేట్ చేశాం. ఈ రోజున దేశమంతటా పోర్టులను ప్రైవేటైజ్ చేస్తున్నారు. బాంబే పోర్టు ఉంది. ఈ రోజున దానిని ప్రైవేటైజ్ చేయడం కోసం టెండరు పిలిచారు. అదే విధంగా కాండ్లా పోర్టులోని బెర్తు నంబరు 6ను ప్రేమ్‌జీ కంపెనీకి ఇచ్చారు. అదే విధంగా హాల్దియా పోర్టును ప్రైవేటైజ్ చేశారు. ఈ రోజు విశాఖపట్టణంలోని ఒక దానిని కోరమాండల్ ఫెర్టిలైజర్‌కు ఇచ్చారు. గుజరాత్‌లోని ముంద్రా, శిక్కా, దహేజ్, మజీరా, ధోలేరా కూడా ప్రైవేటైజ్ చేశారు. మహారాష్ట్రలోని వాద్వా ఏరియాలోని విజయదుర్గ్ పోర్టును ప్రైవేటైజ్ చేశారు. ఒరిస్సాలోని ధర్మ పోర్టును ఇచ్చివేశారు. ఇవన్నీ కూడా ఎం.ఓ.యులతోనే చేశారు తప్ప కనీసం టెండర్లు కూడ పిలవలేదు. మేము ఇంటర్నేషనల్‌గా బిడ్స్ కాల్‌ఫర్ చేసి, టెండర్లు పిలిచి, తరువాత ఫైనలైజ్ చేశాం. 1997-98 సంవత్సరల్లో, కాకినాడ పోర్టుకు 80 షిప్స్ వచ్చాయి. 1998-99లో, 131 వచ్చాయి.

ఇప్పుడు ప్రైవేటైజ్ చేసిన తరువాత ఏప్రిల్ 1999 నుండి సెప్టెంబర్ 1999 వరకు అంటే ఈ 5 నెలల కాలంలో 131 షిప్స్ వచ్చాయి. ఇది గవర్నమెంట్‌కు ఆదాయం తెచ్చి పెట్టింది. ఆ క్లాజ్ పెట్టుకొనే ఇచ్చాం. దీని వల్ల ఈస్ట్ గోదావరి అభివృద్ధి చెందుతుంది. రాబోయే 5 సంవత్సరాల్లో మీరే చూడగలుగుతారు. విశాఖపట్టణం పోర్టుతో సమానంగా కాకినాడ పోర్టు కూడ అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. గంగవరం పోర్టు గురించి మాట్లాడుతూ, ఎందుకు కేంద్రానికి ఇవ్వడం లేదంటున్నారు. నేను ఎందుకు ఇవ్వాలి? అంటున్నాను. ఈనాడు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పోర్టులను కూడ ప్రైవేటైజ్ చేస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అస్తుల్ని కేంద్రానికి ఎందుకివ్వాలి? విశాఖ పోర్టుకు ఆల్టర్‌నేటివ్‌గా గంగవరం పోర్టును అభివృద్ధి చేసే అవకాశం ఉంది. అందుకే టెండర్లు వచ్చినా, మేము తొందరపడలేదు. టెండర్సులో ఒకతను చాలా తక్కువ కోట్ చేయగా, మరొకతను ఎక్కువగానే కోట్ చేశారు. ఎక్కువ కోట్ చేశాడు కదా అని ఆయనకు ఇస్తే, మళ్లీ మాకు గ్యారంటీ ఇవ్వకపోతే ప్రాబ్లమ్ వస్తుంది అని ఇవ్వలేదు. ఇది మంచి పోర్టుగా తయారయ్యే అవకాశం ఉంది కాబట్టి, పోర్టు ట్రస్టుకు చెందిన రెండు వేల ఎకరాలను ఇవ్వమని కేంద్రాన్ని కోరాం. దానికి అల్టెర్నేటివ్‌గా వారికి వేరే ల్యాండ్ ఇస్తామని చెప్పి, ఆ రకంగా పోర్టును అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదని, టోటల్‌గా ట్రాన్స్‌పరెంట్‌గా ఈ ఇష్యూని డీల్ చేస్తున్నానని తెలియచేసుకొంటున్నాను.

ఈరోజు రాష్ట్రంలో ఎయిర్‌పోర్టుల విషయానికి వస్తే, తిరుపతి విమానాశ్రయంలో నైట్ ల్యాండింగ్ ఫెసిలిటీస్ కల్పించాం. అదే మాదిరిగా గన్నవరం ఎయిర్‌పోర్టులో నైట్ ల్యాడింగ్ ఫెసిలిటీస్ కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వమే డబ్బులు ఇచ్చి రన్‌వే తయారుచేయించాం. అదేవిధంగా విశాఖపట్టణం ఎయిర్ పోర్టును డెవలప్ చేయవలసిన అవసరం ఇంకా ఉంది. దానికోసం, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్, డిఫెన్స్ వారితో కోఆర్డినేట్ చేసుకోవాలి. అంతేకాకుండా

మీరు చూస్తే, హైదరాబాద్, విశాఖపట్టణం ఎయిర్‌పోర్టులను ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులుగా డెవలప్ చేయాలని అలోచిస్తున్నాం. అంతేకాకుండా, శంషాబాద్ వద్ద ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తే ఎక్కువగా ఉపయోగపడే అవకాశం ఉంది. దీంతో హైదరాబాద్ నుండి భారతదేశంలోని అన్ని నగరాలకు తక్కువ సమయంలో వెళ్లే అవకాశం ఉంటుంది. దానివల్ల హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందుతుంది. అదే మాదిరిగా విశాఖపట్టణం-కాకినాడల మధ్య మరో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు రాగల్గితే ఈ రెండు సిటీలు సమానంగా డెవలప్ అవుతాయి. తరువాత అతి ముఖ్యమైన ఇరిగేషన్‌ను మనం అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. 1989-1994 మధ్య కాలంలో మీరు రూ.2,517 కోట్లు ఖర్చు పెట్టి, 1,98,671 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 1994-99 మధ్య కాలంలో రూ.3,627 కోట్లు ఖర్చు పెట్టి 3,48,762 ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చాము. అంతేకాదు, ఈ రోజున వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా 10 లక్షల ఎకరాలకు, టెయిల్-ఎండ్ వరకు నీరు ఇచ్చి, సాగునీటి సమస్యను పరిష్కరించాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1956లో ప్రారంభిస్తే, మొన్న కూడ ఎ.ఐ.డి.పి. కింద రూ.100 కోట్లు తీసుకొని వచ్చి టెయిల్ ఎండ్‌లోని లక్ష ఎకరాల వరకు నీటిని అందించేందుకు కాలువలు తవ్వాము. మీరు ప్రాజెక్టులు కట్టారు కానీ, కాలువలు తవ్వలేకపోయారు. అవి ఇప్పటి వరకూ కంటిన్యూ అవుతున్నాయి.

ఎస్.ఎల్.బి.సి. గురించి మీ అందరికీ తెలుసు. ఇన్ కంప్లీట్ వర్క్స్ మొన్నటి వరకు జరుగుతూనే ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు-1, 1962లో కన్‌స్ట్రక్షన్ మొదలుపెడితే 1994 నాటికి కంప్లీట్ అయింది. 32 ఏళ్లు అయినా ఆయకట్టు డెవలప్ చేయలేకయారు. 10 లక్షల ఎకరాలకు నీటి వసతి కల్పించవలసి ఉండగా, నాలుగైదు లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చారు. ఎ.పి.-2 ప్రాజెక్టు కింద వరల్డ్ బ్యాంక్ నుండి ఫండ్స్ తీసుకొని వస్తే, అది కూడ ఖర్చు పెట్టలేని పరిస్థితి. ఆఖరికి ఎ.పి-3 ప్రాజెక్టు కింద రూ.1,200 కోట్లు తీసుకొని వచ్చినందువల్ల ఎస్.ఎల్.బి.సి. ఎస్సారెస్పీ ఈ రెండూ కూడ బాగుపడే పరిస్థితి వచ్చింది. ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కోసం సుమారు 234 కిలోమీటర్లు బియాండ్ ఎఐటిపి కింద శాంక్షన్ చేయించాము. దీనివలన వరంగల్ జిల్లాకు అదనంగా 4 లక్షల ఎకరాల ఆయకట్టు వచ్చింది. తెలుగుగంగ ప్రాజెక్టుకయితే 1994 నుండి 99 వరకు రూ.600 కోట్లు ఖర్చుచేశాము. కర్నూలు జిల్లాలో దీనిద్వారా 38 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరిగింది. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుకు మొత్తం 166 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాలువల విషయం పట్టించుకోకపోతే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్ఎల్‌బీసీకి కెనాల్‌వర్క్స్ ప్రారంభించాము. దీనికి రూ.166 కోట్లు ఖర్చుచేసి ఈ నీళ్లు తేవాలని ఆలోచిస్తున్నాము.

అతి త్వరలో దీనిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇరిగేషన్‌కు కూడా నిధులు భారీఎత్తున మొబిలైజ్ చేశాము. వరల్డ్ బ్యాంకు ద్వారా రూ.1,990 కోట్లు, ఓఇసిఎఫ్ ద్వారా 555 కోట్లు, ఎఐటిపిలో 1090 కోట్లు, ఎ.వి. వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్‌లో 307 కోట్లు. మన బడ్జెట్ కింద రూ.4,994 కోట్లు మొబిలైజ్ చేసే పరిస్థితికి వచ్చాము. ఆ విధంగానే హంద్రీ-నీవా కోసం ముందుకు పోతున్నాము. వెలిగొండ ప్రాజెక్టు, భీమా ప్రాజెక్టుకు కొంత డబ్బుపెట్టి

ముందుకు వెళ్లడం జరిగింది. ప్రయారిటీస్ సెలక్ట్ చేసుకొన్నాము. అల్మట్టి విషయం మాట్లాడారు. అల్మట్టి ప్రాజెక్టుకు రికార్డులు లేకుండా, ఏమి జరిగిందో తెలియకుండా ఉంటే, మనుషులను పెట్టి రికార్డులు ఎస్టాబ్లిష్ చేయించిన తరువాత ఏమి జరిగిందో చూశారు. దానికి చీఫ్ మినిస్టర్లతో కమిటీ వేయడం, మనదే న్యాయం అని చెప్పడంతో బాటు కోర్టుకు కూడా వెళ్లి సమర్థవంతంగా ఫైట్ చేస్తున్నాము. గోదావరి వాటర్ కోసం గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని క్రియేట్ చేశాము. దీనికి ఏ విధంగా ఫండ్స్ మొబిలైజ్ చేయాలో ఆలోచిస్తున్నాము. ఇచ్చంపల్లి, పోలవరం, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, ప్రాణహిత వంటి మేజర్ స్కీములను కన్సిడర్ చేయడం జరుగుతుందని ఎలక్షన్లముందే చెప్పాము.

ఇప్పుడు ఈ వర్క్‌కు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాము. ఫ్లడ్ ఫ్లో కెనాల్స్ గురించి ఎస్.ఆర్.ఎస్.పి-11లో ప్రయత్నించాము. దీనిని త్వరితగతిన పూర్తి చేయడం కోసం ముందుకు పోతున్నాము. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కింద 30వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాము. వంశధార, పోలవరం కంప్లీట్ కావడానికి రూ.10,313 కోట్లు ఇరిగేషన్ బడ్జెట్ పెట్టి 24 శాతం ఆల్ టైం రికార్డు కింద ఈ డబ్బులు ఖర్చు చేశాము. ఎప్పుడో ఫౌండేషన్ వేసిన తాలిపేరు ప్రాజెక్టు 76లో, సాతనాల 77, వెంగళరాయ సాగర్ 77, ఆంధ్ర 87. కోవ్లాస్‌నాలా 85, వట్టివాగు స్టేజి 87, చెలిమెల వాగు 87లో మొదలుపెట్టి వదిలివేస్తే వాటిని కంప్లీట్ చేశాము. 77 ప్రాంతం నాటి చెయ్యేరు కూడా ఇప్పుడు పూర్తవుతోంది. బుగ్గవంక 85, వట్టివాగు స్టేజ్-11 95లో మద్దివలస 85లో స్టార్ట్ చేస్తే దానిని ఇంతకాలానికి కట్టి కంప్లీట్ చేసే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చాము. హౌసింగ్ కింద మాట్లాడవలసి అవసరం లేదు. చాలా స్పష్టంగా ఉన్నాము. మొత్తం ఈ స్కీము కింద 35 లక్షల 25 వేల ఇండ్లు కడితే అందులో 15 లక్షల 35 వేలు గత 5 ఏండ్ల కాలంలో కట్టాము. రేటు కూడా రూ.10 వేల నుండి రూ.17,500లకు పెంచాము. ఆర్బన్ ఏరియాలలో కూడా డబ్బులు పెంచాము. ఆ విధంగా హౌజింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ స్కీములో మన రాష్ట్రం భారతదేశం మొత్తంమీద అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మ్యాగ్జిమం కట్టడం జరిగింది. వ్యవసాయ రంగంలో కూడా కరువు వచ్చినపుడు సిసిఐను పిలిపించి మీటింగ్స్ పెట్టాము. సపోర్టు రేటు 5 శాతం నుండి 10 శాతం వరకు పెంచాము. మిరపకాయల ధర పడిపోయినపుడు కూడా మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసింది. ధరలు పడిపోయినపుడు కూడా ఎ.ఫ్.సి.ఐ., సి.సి.ఐ., ఎ.పి. మార్కెటింగ్ ఫెడరేషన్, నాబార్డులతో మాట్లాడి, రైస్, ప్యాడీ, జ్యూట్, కాటన్, మెయిజ్, సోయాబీన్స్ రేట్లు కాన్‌స్టెంట్‌గా ఉండేట్లుగా మానిటర్ చేస్తున్నాము.

అయితే, ఆల్ ఇండియా లెవెల్లో ధర మన చేతుల్లో ఉండదు. దానికి ఆల్ ఇండియా లెవెల్లో భారతప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పోయిన సంవత్సరం టోబాకో విషయంలో భారత ప్రభుత్వం ముందుకు రాకపోతే హెగ్డేగారిని సంప్రదించి పరిస్థితిని మానిటర్ చేసిన సందర్భం ఉంది. మార్కెటింగ్ కమిటీ క్రెడిట్ 98-99 సంవత్సరానికి 6 వేల కోట్లు ఎక్స్‌పెండిచర్ కింద ఇస్తున్నాము. ఇంటరెస్ట్ రేటు 6.25కు ఇచ్చాము ఇది మాత్రమే కాకుండా లెస్ రైన్‌ఫాల్ కింద 491 మండలాలను డ్రౌట్ మండలాలుగా డిక్లేర్ చేశాము. నిన్ననే నెల్లూరులో మరో 10 మండలాలను

కలిపి మొత్తం 501గా డిక్లేర్ చేశాము. దీనికిగాను, ప్రస్తుతం రూ.131 కోట్లు రిలీజ్ చేశాము. ఈ విషయంలో ఆర్థికసహాయం చేయవలసిందిగా సెంట్రల్ గవర్నమెంట్‌ను కోరుతూ రూ.721 కోట్లు సహాయం కోరాము. డ్రాట్ గురించి ఇప్పుడు మనం మాట్లాడబోతున్నాము కాబట్టి... దీన్లో యింకా డిటెయిల్డ్‌గా పోదాము.

హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ కోసం ప్రాజెక్ట్ ఎడ్వాన్స్ స్టేజిలో ఉంది. వరల్డ్ బ్యాంకుతో నెగోషియేట్ చేస్తున్నాము. దీనిని గవర్నరుగారి అడ్రసులో పెట్టలేదని అన్నారు. ఇది బై మిస్టేక్ జరిగింది గానీ ఇంకొకటి కాదు. దానికి వేరే అర్థాలు తీసుకోవలసిన అవసరం లేదు. దీనికి 3000 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. వారు వయబిలిటీ అడుగుతున్నారు. దానికి వర్కవుట్ చేస్తున్నాము. ఈ డబ్బులు పెట్టిన తరువాత హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఏ విధంగా తిరిగి పే చేస్తుందో చెప్పమనే పరిస్థితికి వారు వచ్చారు. అది కూడా వర్కవుట్ చేస్తున్నాము. వీలయినంత త్వరలో దానికి పరిష్కారం వస్తుంది. అదికాక రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ అభివృద్ధి చేస్తాము. ఇండస్ట్రీస్ విషయానికి వచ్చినపుడు 91-94 మధ్య ఇండస్ట్రీస్‌కు ఆంధ్రప్రదేశ్ అనువైన స్థలంగా భావించి ఇన్వెస్ట్‌మెంటు రూ.35,299 కోట్ల విలువగల 1490 ప్రపోజల్స్ వచ్చాయి. 1995-96 సంవత్సరానికి రూ.74,697 కోట్లు విలువచేసే 1756 ఇండస్ట్రియల్ ప్రపోజల్స్ ఉన్నాయి. 91-96లో 68 యూనిట్లు సుమారు రూ.4,653 కోట్ల విలువ కలిసి, 95-96లో రూ.10,280 కోట్లతో 895 యూనిట్లకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రపోజల్ వచ్చింది. ఇది చాలదు. ఇంకా రెండున్నర రెట్లు ఎక్కువ వచ్చినా చాలదు. ప్రస్తుతం రూ.74,596 కోట్ల ఇండస్ట్రియల్ ప్రపోజల్ ఉంది.

ధరలు పడిపోయినపుడు కూడా ఎఫ్.సి.ఐ., సి.సి.ఐ., ఎ.పి. మార్కెటింగ్ ఫెడరేషన్, నాబార్డులతో మాట్లాడి, రైస్, ప్యాడీ, జ్యూట్, కాటన్, మైజ్, సోయాబీన్స్ రేట్లు కానిస్టెంట్‌గా ఉండేట్లుగా మానిటర్ చేస్తున్నాము.

మెటీరియల్‌తో కలుపుకొని సుమారు లక్ష కోట్లు అవుతుంది. దీనిని కూడా పర్‌స్యూ చేయాల్సిన అవసరం ఉంది. అది చేస్తామని తెలియజేస్తున్నాను. ఎక్స్‌పోర్ట్ ఓరియెంటెడ్ ఇండస్ట్రీస్ విషయానికి వస్తే ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ పర్సెప్షన్ చూస్తే 95-96లో 22వ స్థానంలో ఉంటే 97-98 నాటికి మూడవస్థానంలోకి వచ్చాము. 98లో రెండవ ప్లేస్ వచ్చింది. రాబోయే రోజులలో తప్పకుండా మొదటిస్థానానికి వస్తుంది. వచ్చేవరకు ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను. నాలెడ్జ్ పార్క్ హైదరాబాద్‌లో రావడం జరిగింది. ఐసిఐసిఐ వారు మనం పైసా ఇవ్వకుండా రీసెర్చ్ చేయడం కోసం రూ.27కోట్లతో ఒక ప్రాజెక్టును చేపట్టారు. నాలెడ్జ్ పార్కుకు, బిజెనెస్ స్కూలుకు ఇన్వెస్ట్‌మెంట్ అవసరం లేదు. వారే ఖర్చు చేసుకొంటారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఇటువంటి ఇన్వెస్ట్‌మెంట్ ప్రాజెక్టు వస్తే ఆటోమ్యాటిక్‌గా రీసెర్చ్ డెవలప్‌మెంట్ జరుగుతుంది. హైటెక్ సిటీ గురించి చాలామంది ఎన్నో మాటలు మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు క్రియేట్ చేయాలో అన్నీ చేశారు. ఇప్పుడు ఫేజ్-1లో 90 శాతం ఆక్యుపెన్సీ వచ్చింది. మైక్రోసాఫ్ట్ వచ్చింది. వారికి కూడా కొన్ని ఆలోచనలు ఉన్నాయి. మీరు వీటిపై చేసే ఎటాక్‌లు చూచి వారి నమ్మకం దెబ్బతిని గ్యారంటీ ఉంటుందా అనే పరిస్థితికి వస్తున్నారు. ఒక్కొక్కసారి నెగెటివ్ స్టేట్‌మెంట్స్ వల్ల కూడా వారు

పారిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడింక ఆ పరిస్థితి ఉండదు. ఎందుకంటే ఈ గవర్నమెంట్ శాశ్వతంగా ఉంటుంది అనే ఆలోచనతో చాలామంది వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎలక్షన్ల వరకు ఒక ఫేజ్, ఇప్పుడు ఇంకొక ఫేజ్‌గా ఉంటుంది. తప్పకుండా ఇండస్ట్రీస్ వస్తాయి. మీరు చూడబోతున్నారు.ఐ.టి. రంగంలో పోయిన సంవత్సరాలలో ఎంత ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది?

మా 5 సంవత్సరాలలో ఎంత ఇన్వెస్ట్‌మెంట్ వచ్చిందో లెక్కలున్నాయి. ఈ రోజు వుమన్ కోసం కూడా గాజులరామారంలో ఒక ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను పెట్టడం జరిగింది. పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ గురించి కూడా ఇక్కడ మాట్లాడారు. ఈ రంగంలో ఇప్పటికి గవర్నమెంట్ ఖర్చు పెట్టింది రూ.7,555 కోట్లు. అయితే ఇప్పటికే మనకు రూ.1,720 కోట్లు నష్టం వచ్చింది. ప్రతి సంవత్సరం నష్టం వస్తోంది. మొట్ట మొదటిసారి 1997-98లో రూ.92 కోట్లు లాభం వచ్చింది. ఈ రోజు వి.ఆర్.ఎస్. కింద మనం రూ.133.00 కోట్లు ఎంప్లాయీస్‌కు ఇవ్వడం జరిగింది. We are very clear. ఏ యూనిట్ అయితే కలెక్టివ్‌గా రన్ అవుతోందో. ఆ యూనిట్‌ను మనం ఉంచుకోవడం, ఎవరైతే దానిని కరెక్ట్ చేసుకోలేకపోతారో, దానిని కరెక్ట్ చేసుకోడానికి ప్రయత్నాలు చేయడం, అప్పుడు కూడా కరెక్ట్ చేసుకోలేకపోతే, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వారికి వి.ఆర్.ఎస్. ఇవ్వడం తప్ప మరొక మార్గం లేదు.

ఆ విధంగానే వారికి ఇచ్చాము. ఇంతకు ముందు ఇష్టం వచ్చినట్లుగా ఎంప్లాయిస్‌ను వేసుకుంటూ పోవడం, చైర్మన్ వచ్చినపుడు ఛైర్మన్ తనకు కావలసిన వ్యక్తులను అప్పాయింట్ చేసుకోవడం, గవర్నమెంట్ ఎంప్లాయీస్‌ను వేసుకుంటూ పోవడం జరిగి, కొన్ని వందల కోట్ల రూపాయలను మనం కట్టే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఉద్యోగం కూడా ఎవరికీ అన్‌నెససరీగా మేము ఇవ్వలేదు. మాకూ కోరికలు ఉన్నాయి. మా పార్టీవారిని వేసుకోవచ్చును. కానీ నేను ఒకటే ఆలోచించాను. ఈ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పనిచేయాలి. ఈ రోజు ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. రానురానూ పెన్షన్లు పెరుగుతున్నాయి. రేపు జీతాలకంటే పెన్షన్లు పెరిగిపోయే రోజు త్వరలోనే వస్తుంది. 3,4 సంవత్సరాలలోనే పెన్షన్లు పెరిగిపోయి జీతాలు తగ్గే పరిస్థితి వస్తుంది. ఇటువంటి ప్రమాదాలు ఉన్నాయి. దూరదృష్టితో ఆలోచించి ఈ నిర్ణయాలు తీసుకుంటున్నాము.

అదేవిధంగా, బెరైటీస్ గురించి కూడా మాట్లాడారు. నేను దాని గురించి తక్కువగా మాట్లాడతాను. ఎందుకంటే బెరైటీస్ 5, 6 మంది వ్యక్తులకు సంబంధించింది. ఇది ఇప్పటిది కాదు. మొదటినుంచీ వస్తోంది. ఒకరికి ఇస్తే ఇంకొకరు చెప్పడం, ఇవన్నీ జరుగుతున్నాయి. కమిషన్స్ వేశారు. వాటన్నిటి గురించి నేను మాట్లాడడం లేదు. నేను క్లియర్‌గా చెపుతున్నాను. ఒకసారి గ్లోబల్ టెండర్లు వేసినపుడు ఎవరెవరికి కావాలో వారు వెళ్లి మాట్లాడుకోవాలి కానీ, అన్నీ అయిపోయిన తరువాత మళ్లీ మార్చండని అంటే అది మంచి పద్ధతి కాదు. ఈరోజు ఈ రాష్ట్రంలో టూరిజమ్‌ను భారీఎత్తున డెవలప్‌చేయాలి. ఉపాధి భారీ ఎత్తున రావాలి. రాబోయే రోజులలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ తరువాత బాగా భవిష్యత్తు ఉండే డిపార్ట్‌మెంట్ టూరిజమ్ ప్రపంచం మొత్తం మీద ఎక్కడైతే ఆదాయం పెరుగుతుందో, ఆదాయం పెరిగినపుడు, వారు ఎంజాయ్ చేయడానికి

వీకెండ్‌కు పోవాలంటే, టూరిజమ్‌ను ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల ఎంప్లాయిమెంట్ వస్తుంది. ఆదాయం వస్తుంది. అందుకని హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, నాగార్జునసాగర్, వరంగల్ ఇవన్నీ కొన్ని సెంటర్స్‌లో టూరిజమ్‌ను డెవలప్ చేయబోతున్నాము. నేను ఇంతకుముందు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని గురించి, హైటెక్ సిటీ గురించి చెప్పాను. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వల్ల ఈ ప్రపంచం మొత్తం ఒక గ్లోబల్ విలేజ్‌గా తయారైంది. ఒకప్పుడు మనం అమెరికాతో మాట్లాడాలన్నా, లేకపోతే ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవాలన్నా ఎన్నో రోజులు పట్టే సమస్య నుంచి ఈరోజు చాలా తక్కువ సమయంలో తెప్పించుకునే పరిస్థితికి వచ్చాము. ఇది ఇన్ఫర్మేషన్ స్ట్రెంగ్త్ అని నేను చాలా ఫ్రాంక్‌గా నమ్ముతున్నాను. **Information is everything.** టెక్నాలజీస్ ఎవరైతే ఎడాప్ట్ చేసుకుంటారో, లేటెస్ట్ టెక్నాలజీతో ఎవరైతే ముందుకు వెళతారో, వారు త్వరగా పేదరికం నుండి బయటకు వస్తారు, అభివృద్ధిని సాధిస్తారు. ఎవరైతే టి.వి, కంప్యూటరైజేషన్‌ను వద్దని అనుకుంటారో, వారు ఏదీ సాధించలేరు.

ఈ రోజు ఇన్ఫర్మేషన్ ఉంటే, కరెక్ట్ డెసిషన్ తీసుకుంటాము. ఏ జిల్లాలో ఏమి జరిగింది అనేది మన ఫింగర్ టిప్స్‌మీద ఉంటే, ఈజీగా డెసిషన్ తీసుకోవచ్చు. ఈ రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లోచూస్తే **We have moved from the world where the big eat the small, to a world where the fast eat the slow.** ఒకప్పుడు పెద్దవాళ్లు చిన్నవాళ్లను మింగేస్తున్నారనే పరిస్థితి ఉంటే, ఈ రోజు స్లోగా పోయేవారిని ఫాస్ట్‌గా పోయేవారు మింగేసే పరిస్థితి వస్తోంది. కంపెనీలకు కంపెనీలు ఎక్వైర్ చేసుకునే పరిస్థితికి వస్తున్నారు. చిన్నవారు సర్‌వైవ్ అయ్యే పరిస్థితి కూడా లేదు. అందుకని ఇన్ఫర్మేషన్ ఏజ్లో మనం కూడా ముందుకు పోవలసిన అవసరం ఉంది. అందుకనే ఎ.పి. స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ అన్ని జిల్లాలలో పెట్టాము. వీడియో కాన్ఫరెన్సెస్ పెట్టాము. సెక్రటేరియట్‌లో నెట్వర్క్ పెట్టాము. వీటివల్ల ఇక్కడ కూర్చుని జిల్లాలలో ఎం.ఆర్.ఒ., ఎం.డి.ఒ., జిల్లా ఆఫీసర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్‌ను పెట్టుకుని రివ్యూ చేసే అవకాశం నాకే కాక మంత్రులకు, సెక్రటరీలకు ఉంది.

అదే కాకుండా, ఈ రోజు టోటల్‌గా కంప్యూటరైజేషన్ చేయానులకుంటున్నాము. వైడ్ ఏరియా నెట్వర్క్ వల్ల డాటా కానీ, వాయిస్ కానీ, కమ్యూనికేషన్లు కానీ, ఆన్లైన్ పెట్టుకున్నాము. దీంతో డైరెక్ట్‌గా మాట్లాడే అవకాశం వస్తుంది. పి అండ్ టికి సంబంధం లేదు. అవి డైరెక్ట్ లైన్స్ ఇచ్చారు. కొన్ని సంవత్సరాలు పూర్తిగా ఫ్రీగా ఇచ్చారు. అందుకని ఈ రోజు 'కార్డ్' ప్రాజెక్ట్ పెట్టాము. రిజిస్ట్రేషన్స్ సిస్టమ్ పెట్టాము. పేపర్లలో కొన్ని ఆర్టికల్స్ వచ్చాయి. గతంలో ఒక రిజిస్ట్రేషన్‌కు 3 రోజుల ముందుగా డాక్యుమెంట్లను ఇస్తే, ఇప్పుడు ఒక్క గంటలో జరిగిపోతోంది. చాలామంది, ఇంకా అక్కడ అవినీతి ఉండి, దానిని మీరు కంట్రోల్ చేయలేకపోతున్నారని చెబుతున్నారు. మనం 300 ప్రాంతాలలో ఉంది, రిజిస్ట్రేషన్ ఆఫీసులను నెట్వర్క్ చేస్తే, హైదరాబాద్‌లో ట్రాన్సాక్షన్ చేసుకుంటే కడపలో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. ఎక్కడ అవినీతి ఉందనుకుంటే, అక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా వేరే ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి వస్తుంది. ఒకప్రక్క అవినీతిని కంట్రోల్ చేసుకుంటూనే పద్ధతులను మార్చుకోకపోతే అభివృద్ధి సాధ్యం కాదు.

ట్వీన్స్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో సార్ట్ చేస్తున్నాము. ఒక వారంలో పైలట్ ప్రాజెక్ట్ పెడుతున్నాము. ఈ ప్రాజెక్ట్ వల్ల 6 డిపార్ట్‌మెంట్లలో 18 సర్వీసులను ఒకే కౌంటర్‌లో మీరు పొందే అవకాశం ఉంటుంది. మీరు ఆఫీసుకు పోవలసిన అవసరం లేదు. కరెంటు ఛార్జ్, వాటర్ ఛార్జ్ కావచ్చు. మోటార్ వెహికిల్స్ యాక్సెస్ కావచ్చు. 18 సర్వీసులకు ఒకేచోట పెట్టబోతున్నాము. ఇది కూడా నెట్‌వర్క్ చేస్తే హైదరాబాద్‌లో మీరు ఎక్కడైనా చేసుకోవచ్చు. ఇది వచ్చినపుడు చాలా ఈజీ అవుతుంది. అదేవిధంగా, రాష్ట్రంలో మొత్తం ఎం.పి.హెచ్.ఎస్. డాటా తీసుకున్నాం. మొత్తం రాష్ట్రంలో ఉండే ప్రజలందరి డీటెయిల్స్ అన్నీ కంప్యూటరైజ్ చేస్తున్నాం. ఏ గ్రామంలో ఎంతమంది ఉన్నారో, ఆ వివరాలన్నీ కంప్యూటరైజ్ చేస్తున్నాం. జాగ్రఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌ను తీసుకుని మొత్తం లొకేషన్స్ కానీ, రోడ్లు కానీ. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ కానీ అన్నీ కూడా కంప్యూటరైజ్ చేసే ఏర్పాటు చేశాము. దాదాపు 350 మండలాలలో పని కంప్లీట్ అవుతోంది. ఇంకా కొన్ని మండలాలలో డాటా వెరిఫికేషన్ జరుగుతోంది. అవన్నీ జరిగితే మొత్తం ఇంటిగ్రేట్ చేసి ఏ గ్రామంలో ఎవరెవరు ఉన్నారు? ఏ బెనిఫిట్స్ ఎంతమందికి ఇచ్చాము? ఆ ఊర్లో ఒకే బెనిఫిట్స్ ఎంతమందికి ఇచ్చాము? అవన్నీ ఎనలైజ్ చేసుకునే పరిస్థితి వస్తుంది. ఇవన్నీ నెట్‌వర్క్‌గా పెడుతున్నాము. ఇవన్నీ ఒక స్టేజ్ నుంచి ఇంకో స్టేజ్‌కు వెళుతూ అల్టిమేట్‌గా ఎలక్ట్రానిక్ గవర్నమెంట్‌కు పోవాలనే ఆశయంతో ఉన్నాము. ఒక రకంగా చెప్పాలంటే నేను చాలా గర్వంగానూ, అనందంగానూ చెబుతున్నాను.

భారతదేశంలో మొట్టమొదటగా ఎలక్ట్రానిక్ గవర్నమెంట్‌కు వెళ్లే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే. దీనివల్ల ఫండ్స్ మిస్‌యూజ్ చేయడాన్ని తెలుసుకోవడం గానీ, లబ్దిదారుల ఎంపిక, షాపింగ్ వంటివి చాలా ఈజీ అవుతాయి. అయితే, మరొక ప్రక్కన అడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రీమ్‌లైన్ చేసుకోవాలి. ఇంతకు మునుపులా వ్యక్తులు పనులుచేయడం కాకుండా సిస్టమ్స్ ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. బెటర్ అకౌంటబిలిటీ తీసుకురావాలని, పెర్ఫార్మెన్స్ అప్రైజల్ పెట్టాలని యోచిస్తున్నాం. అదేవిధంగా ట్రాన్స్‌ఫర్స్ అన్నీ కూడా కౌన్సిలింగ్ పెట్టి, ఎవరైతే బాగా పనిచేసారో వారికే ఇవ్వమనే పరిసితులను స్టేజ్ బై స్టేజ్ పెడుతున్నాము. ఇప్పుడు అది టీచర్లకు పెట్టాము. ఇది అన్ని డిపార్ట్‌మెంట్లలో పెట్టాలని కంప్యూటరైజేషన్ స్టార్ట్ చేశాము. ఇది వాస్తవం, చాలావరకు అకౌంటబిలిటీ వస్తుంది. అధికార యంత్రాంగం కూడా పనిచేసే పరిస్థితి వస్తుంది. ఈ విధంగా చేసుకుని 2 నెలల్లో నెక్ట్ మిలినీయంలోకి ఎంటర్ అవుతున్నాము. నాలెడ్జ్ సొసైటీ ఏదైతే ఉందో అది రాబోయే రోజులలో మన భవిష్యత్తును డిసైడ్ చేస్తుంది. ఈ రోజు రాష్ట్రాలకు, రాష్ట్రాలకూ– కాంపిటీషన్ ఉంది. వ్యక్తులకూ వ్యక్తులకూ మధ్య, సంస్థలకూ సంస్థలకూ మధ్య కాంపిటేషన్ ఉంది. ఎవరైతే ఆ టెక్నాలజీని నేర్చుకుని, దానికి యాక్షన్ పెడతారో, వారికి అల్టిమేట్‌గా అడ్వాంటేజ్ వస్తుంది. అది వాస్తవం. ఆ రకంగా కాంపిటీషన్ వరల్డ్‌లో మనం ముందుకు పోవాలి.

ఈ రోజు హెల్త్ విషయానికి వస్తే, మీరందరూ చూస్తున్నారు. రూ.1350.00 కోట్లు ఖర్చుపెట్టి హాస్పిటల్ బిల్డింగులు కానీ, పి.హెచ్.సి.లు కానీ నిర్మించుకుంటున్నాము. కొన్ని కొన్ని తాలూకా హెడ్ క్వార్టర్స్ అసుపత్రుల భవనాలైతే, హైదరాబాద్‌లోని కార్పొరేటు హాస్పిటల్స్ మాదిరిగా కట్టుకున్నాం. వాటిని ఎం.ఎల్.ఎ.లను ఛైర్మన్స్‌గా పెట్టాము. డాక్టర్లను, 10వేల మంది పారా మెడికల్ సిబ్బందిని నియమించడం జరిగింది. మందులను రెగ్యులరైజ్ చేయాలని చాలావరకు

ప్రభుత్వ సింబల్స్ వేసి, సెంట్రలైజ్ ప్రొక్యూర్మెంట్ చేసి ఇండెంట్ ప్రకారం ఇస్తున్నాము. మీరంతా ఇంట్రస్ట్ తీసుకోవాలి. మీ మీ నియోజకవర్గాల ఆసుపత్రులు బాగా పనిచేస్తే మొత్తం సిస్టం అంతా బాగా పని చేస్తుందని తెలియజేస్తున్నాను. దీనికి మీరు కో-ఆపరేట్ చేయాలని కోరుతున్నాను. ఎన్విరాన్మెంట్ విషయంలో ఇంతవరకు హైదరాబాద్‌కైతే క్లీన్‌సిటీ కింద హడ్కో అవార్డ్ ఇచ్చింది. హుడాకి నేషనల్ వృక్ష మిత్ర అవార్డు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఇచ్చింది. శానిటేషన్ విషయంలో చాలా ముందుకు వెళ్లాము.

నిన్నటివరకు 15.2 శాతం ఇండివిడ్యువల్ టాయిలెట్ ఫెసిలిటీలు ఉన్నాయి. కేరళలో చూస్తే, 63.1 శాతం ఉన్నాయి. నార్త్ ఈస్ట్రన్ స్టేట్స్‌లో చూస్తే 68 శాతం ఉన్నాయి. అందుకని శానిటేషన్ డ్రైవ్ పెట్టాము. 15, 16 లక్షల లెట్రిన్స్ ఇచ్చాము. ప్రగతి సాధించాలంటే శాంతి ఉండాలి. శాంతి లేకపోతే ఏదీ సాధించలేము. ఒకవేళ సాధించినా అనర్థం తప్ప ఎవరికీ ఉపయోగపడదు. రాష్ట్ర ప్రజలందరూ శాంతి భద్రతలు ఉండాలని కోరుకుంటున్నారు. వారి వారి కుటుంబాలు ఆనందముగా ఉండాలని కోరుకొంటున్నారు. కులాలు, మతాలు ఎవ్వరికీ అవసరం లేదు. ప్రతిఒక్క కుటుంబం నేను, నా కుటుంబం శాంతితో, సుఖంగా ఉండాలనే కోరుకొంటున్నాయి. కొన్ని విషయాలను పరిశీలిస్తే తీవ్రవాదం, ఫ్యాక్షన్ పాలిటిక్స్ వారసత్వంగా వచ్చాయి. కమ్యూనల్ వయిలెన్స్ వారసత్వంగా వచ్చాయి. మా పరిధిలో ఎంతవరకు కంట్రోల్ చేయాలో అంతవరకు కంట్రోల్ చేస్తున్నాము. కాగ్నిజబుల్ క్రైమ్స్ అల్ ఇండియా ఫిగర్స్‌కి యావరేజీగా కంపేర్ చేస్తూ, చెపుతాను.

ఆంధ్రప్రదేశ్‌లో 156.6 శాతం ఉంటే ఆల్ ఇండియా లెవెల్లో 179.1 టోటల్ క్రైమ్ డివైడెడ్ బై టోటల్ పాపులేషన్ చేసి ఈ ఫిగర్ ఇవ్వడం జరిగింది. మర్డర్స్ విషయం చూస్తే 3.6 పర్ లాక్ పాపులేషన్ మన రాష్ట్రంలో ఉంది. దేశం మొత్తంలో టోటల్ మర్డర్స్ గణాంకాలు పరిశీలిస్తే 1990-94లో 12,789 జరిగితే, 1995-99లో 12,669 జరిగాయి. డెకాయిట్స్ 5 పర్ ల్యాక్ పాపులేషన్ ఉంటే నేషనల్ యావరేజీ 6 శాతం ఉంది. టోటల్ డెకాయిట్స్ 1994-95తో కంపేర్ చేస్తే 3,890 ఉంటే ఈరోజు 2,193కి తగ్గింది. అంటే 44శాతం ఇప్పటికీ తగ్గింది. రాబరీలు 1.1శాతం ఫర్ ల్యాక్ పాపులేషన్ అగైనెస్ట్ నేషనల్ ఆవరేజ్ 2.4 ఉంది. మొత్తం రాబరీలు 1994-95లో 4860 ఉంటే 1993-99లో 3,761 ఉంది. 32 శాతం తగ్గింది. ఆల్ ఇండియా లెవెల్లో 1.1 పర్ ల్యాక్ మన ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే నేషనల్ యావరేజ్ 6 అయ్యింది. ఈ రోజు మనం కంపేర్ చేస్తే మర్డర్స్ సెప్టెంబరు 1998లో 2,149 ఉంటే ఈ సంవత్సరం 1999లో 1,931 జరిగాయి. రెయిడింగ్స్ సెప్టెంబరు 99 వరకు 2,078 ఉంటే గత సంవత్సరం 2,877 ఉండేవి. 26 శాతం తగ్గింది. ఫోర్జరీ కేసులు చూస్తే గత సంవత్సరం సెప్టెంబరులో 17,197 ఉంటే ఈ సంవత్సరం 17,496 ఉన్నాయి.

డెకాయిట్స్ నిరుడు పరిశీలిస్తే 584 ఉంటే ఈ సంవత్సరం 211కి తగ్గాయి. అంటే 45 శాతం తగ్గాయి. గత సంవత్సరం 633 రాబరీలు ఉంటే ఈ సంవత్సరం 540కి వచ్చాయి. అంటే 13 శాతం తగ్గాయి. బర్గ్‌లరీస్ 1998లో 3,991 ఉంటే 1999లో 2543 జరిగాయి. అవి కూడా 5 శాతం తగ్గాయి. తెఫ్ట్స్ 1998లో 10,745 ఉంటే ఈ సంవత్సరం 10,538కి

వచ్చాయి. 2 శాతం తగ్గింది. క్రైమ్స్ అగైనెస్ట్ ఎస్.సి., ఎస్.టి. 1562 ఈ సంవత్సరం ఉంటే గత సంవత్సరం 2,056 ఉండేవి. అంటే వీకర్ సెక్షన్స్‌పై క్రైం రేటు తగ్గింది. ఎక్స్‌ట్రీమిస్ట్స్‌ని ఏ విధంగా కంట్రోల్ చేస్తున్నామో మీరు చూస్తున్నారు. ఈ ప్రభుత్వాన్వానికి ఎవరిపైనా వ్యతిరేకత లేదు. తీవ్రవాదాన్ని, ఫ్యాక్షన్ పాలిటిక్స్, కమ్యూనల్ వయిలెన్స్‌ని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీని విషయంలో ఎంత స్ట్రిక్ట్‌గా ఉండాలో అంత స్ట్రిక్ట్‌గా ఉండడానికి మీ అందరి సహాయాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉండాలనీ, ప్రతి ఒక్కరూ ఆనందంగా బ్రతికే రోజు రావాలని కోరుకొంటున్నాను. ఎవ్వరూ సెక్యూరిటీ లేకుండానే బయటకు వెళ్లే రోజు రావాలని కోరుకొంటున్నాను. వయిలెన్స్ క్రియేట్ చేస్తే రాజకీయాల్లో గెలవము. సభ్యులందరూ లా అండ్ అర్డర్ విషయంలో సహకరించాలని కోరుతున్నాను.

మొదట క్రమశిక్షణ పెట్టుకొని ఎక్కడా టెన్షన్ క్రియేట్ చేయకుండా మిగిలిన వారు ఫాలో అయ్యేట్టు చేయాలని కోరుతున్నాను. కొంతమంది సభ్యులు మంచి సూచనలు చేశారు. మంచి మంచి అధికారులను వేయమని సూచనలు చేశారు. పోలీసు వ్యవస్థలో టోటల్లీ కౌన్సిలింగ్ పెట్టి పోస్టింగ్స్ ఇవ్వాలనే పద్ధతిలో వెళుతున్నాము. ఒక పద్ధతి ప్రకారంగా వెళుతున్నాము. ఈ రోజు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉంటే ఇక మనం వెనక్కి చూడాల్సిన అవసరం లేదు. దీనికిగాను ప్రతి ఒక్కరూ సహకరించాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. విజన్ గురించి కొంత రిమైండ్ చేయాలని అనుకొంటున్నాను. **Our Vision of Andhra Pradesh is a State where poverty is totally eradicated, where every man, woman and child has access not jus to basic needs but all the opportunities to lead a happy and fulfilling life in knowledge and learning society built on the values of work, honesty, discipline and collective sense of purpose.** విజన్ 2020లో ఇలా ఆలోచిస్తున్నాము. అందరం కలిసి హార్డ్ వర్క్ చేస్తే తప్పకుండా సాధిస్తామని తెలియజేస్తున్నాను. కొంతమంది మాట్లాడుతూ, నేను పేర్లు చెప్పడం లేదు, 'కష్టపడుతున్నారు కానీ ఏమి జరిగింది' అన్నారు.

ఒక రోజుతో జరిగితే సమస్య ఉండదు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో సుమారు ఒక కోటి 20 లక్షల మంది విద్యార్థులు, 10 లక్షల మంది ఉద్యోగులు పాల్గొన్నారు. కోటి 20 లక్షల మంది ఇన్ టు 5 గంటల సమయం వేసి లెక్కిస్తే, 6 కోట్ల మ్యాన్ అవర్స్ ఔతాయి. ఎన్ని గంటలు వారు పనిచేయగలుగుతున్నారో ఆలోచించండని అంటున్నాను. ఇంకా కన్‌స్ట్రక్టివ్‌గా ఉపయోగించుకోవాలి. చైనాలో జరుగుతున్న రిఫార్మ్స్ చూసినట్లయితే, కాలేజీలు, యూనివర్సిటీలను క్లోజ్ చేసి విద్యార్థులను గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి డెవలప్మెంట్ యాక్టివిటీలు చేయాలని మోటివేట్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా కాలేజీలు క్లోజ్ చేసిన పరిస్థితులు ఉన్నాయి. మన విజన్‌ని పరిశీలించినట్లయితే యావరేజ్ గ్రోత్ రేటు 11.5 శాతం, 17 నుండి 20 మిలియన్ ఉద్యోగాలు ఇవ్వాలి. **Population over a period of twenty years**లో యావరేజ్‌కు తీసుకురావాలి. ఈ రోజు 1.4 ఉన్నాము. రేపు 4కి వస్తే దానిని యావరేజ్ చేసుకోవాలి. దీని గురించి 12 టాస్క్ ఫోర్సులు వేశాము. నిన్న అసెంబ్లీ నుంచి వెళ్లి 5, 6 గంటల సేపు ఈ విషయమై మంత్రులు, సెక్రటరీతో చర్చించాము.

విజన్ 2020పై డిబేట్ పెడతాము. గ్రామాలలో మైక్రో ప్లానింగ్ తయారుచేయడం, జన్మభూమి హ్యాబిటేషన్స్, విలేజెస్‌లో కానీ, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కి గాను విజన్ తయారు చేసుకోవాలని అంటున్నాము. ప్రతి ఒక్క ఆర్గనైజేషన్‌కి డిఫరెంట్ యూనిట్స్ ఉంటే అన్ని యూనిట్స్‌కి సంబంధించి విజన్ స్టేట్మెంట్ తయారుచేసుకోమంటున్నాము. ఏ విధంగా చేయగల్గుతారు? ప్రభుత్వం ఇచ్చే నిధులే కాకుండా మంచిగా ఎట్లా ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలో అందర్నీ ఆలోచన చేయమని కోరాము. ఏవైతే పాలసీలు ఉన్నాయో ఇవన్నీ ప్రజల దగ్గరకు తీసుకుపోతున్నాము. **What is the philosophy of the Department? What is the philosophy of the Unit?** ఇంకా సమర్థవంతంగా ఈ పాలసీని ఇంప్లిమెంటు చేయాలంటే ఏమేమి చేయాలో చెపుతున్నాము. అనేక విధాల డిస్కషన్స్ చేస్తున్నాము. ఒక పూల్‌ప్రూఫ్ సిస్టంని ఎవాల్వ్ చేయాలని ముందుకుపోతున్నాము. అందుకుగాను ఎన్.జి.ఓ.లను, ఎక్స్‌పర్ట్స్‌ను, బెనిఫిషరీస్‌ను, ఎం.ఎల్.ఏలను ఇన్వాల్వ్ చేస్తున్నాము. లోటుపాట్లు లేకుండా వీలైనంతవరకూ చేయాలని చూస్తున్నాము. మళ్లీ రేపు మీరే అనవచ్చు. లోటుపాట్లు లేవని అసెంబ్లీలో చాలా గట్టిగా చెప్పారు. గతంలో అయినా లోట్లు కొన్ని జరిగాయి. మీరు ఒక విషయం ఆలోచించాలి. ఇంత పెద్ద ఆర్గనైజేషను ఉంటే, తప్పులు జరగకుండా ఉండవు.

విజన్ 2020పై డిబేట్ పెడతాము. గ్రామాలలో మైక్రో ప్లానింగ్ తయారుచేయడం, జన్మభూమి హ్యాబిటేషన్స్, విలేజెస్‌లో కానీ, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కి గాను విజన్ తయారు చేసుకోవాలని అంటున్నాము.

అయితే, అవి జరిగిన తరువాత, ఏవిధంగా కరెక్టు చేసుకుంటున్నాము అన్నది మీరు ఆలోచించాలి. టి.డి.పి. ప్రభుత్వం ముందుకుపోవడం కోసం మ్యానిఫెస్టో చాలా క్లియర్‌గా టార్గెట్స్ పెట్టుకుంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. కన్‌ఫ్యూజన్ లేదు. ఎరాడికేషన్ ఆఫ్ పావర్టీ కోసం ఒక మిషన్‌ను పెట్టి దానిపై కాన్సన్‌ట్రేట్ చేయాలి. 2005 సంవత్సరానికి పాపులేషన్ గ్రోత్‌రేట్ కంట్రోల్ చేయాలని, 1/3 వంతు ఆడపడుచులకు రిజర్వేషను ఇవ్వాలని, 35 లక్షల ఇళ్లు కట్టాలని, 1000 మంది జనాభాగల గ్రామానికి తారు రోడ్డు వేయాలని, వ్యవసాయంలో గ్రోత్‌రేట్ 6 శాతం పెంచాలని, గోదావరి నదీ జలాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, 11 శాతం ఇండస్ట్రియల్ గ్రోత్ రేట్ ఉండాలని, పర్‌క్యాపిటా ఇన్‌కం ఇప్పుడున్న దానికి ఏడు రెట్లు 2020 సంవత్సరానికి చేరుకునేలా ప్లాన్ చేస్తున్నాం. ఎజెండా ప్రకారం ఫ్యూచర్‌ను చూసినట్లయితే, రివ్యూ ఆఫ్ ప్రీవియస్ పాలసీస్ గానీ, ప్రోగ్రెస్‌గానీ, ఎఫెక్ట్స్ అన్ సిస్టంనుగానీ, కన్‌స్ట్రక్షన్స్ లాస్‌గానీ, ఎంఫసిస్ ఆఫ్ బిల్డింగ్స్ కోసం ఇంటర్నేషనల్ బెస్ట్ బిల్డింగ్స్‌గానీ ఇక్కడికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను ఒక రోల్ మోడల్‌గా చేసి ప్రైమ్ రెస్పాన్స్ చేయాలి. స్ట్రాటజిక్ రూల్ ఆఫ్ లా మినిమం డిస్కషన్ ఉండాలనీ, ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలనీ, కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీస్ ఉండాలని, జెండర్ ఈక్వాలిటీ, వీకర్ సెక్షన్స్ ఈక్వాలిటీ ఉండాలనే, టోటల్‌గా అన్ని రంగాలలో అకౌంటబిలిటీ తీసుకురావాలని మేము డిస్కషన్ పెట్టాము. హాస్పిటాలిటీ ఇన్ పబ్లిక్ లైఫ్‌లో వీలయినంతవరకు సింపుల్‌గా ఉండాలని అనుకుంటున్నాను.

ఈ రోజు చాలామంది హంగులతో ఉండాలని అనుకుంటున్నారు. కానీ, నేను సింపుల్‌గా ఉండాలని అంటున్నాను. అందువల్ల పబ్లిక్ లైఫ్‌లో సింప్లిసిటీ కోసం గార్లెండ్స్ గానీ, ఎగ్జిక్యూటివ్ డిన్నర్స్‌ను, అర్చీలు గానీ ఏర్పాటు చేయకూడదని, అవాయిడ్ చేస్తున్నాము. రామకృష్ణుడుగారు ఎథిక్స్ కమిటీని పెట్టారు. దానివల్ల కరప్షన్‌ను కంట్రోలుచేయవచ్చు. ముందు మనం ఉదాహరణగా ఉంటూ, ఆస్తులను కమిటీకి ఇవ్వాలి. ట్రాన్స్‌ఫరెంట్‌గా ఉండాలి. ఒక వ్యక్తికి చెప్పే ముందు మనం ఎథిక్స్‌ను ముందుగా పాటించాలి. దీనికి మహాత్మాగాంధీ కొటేషన్స్‌ను ఒకసారి చూస్తే **"We must become the change we wanted to see"**- ముందు మనం ఒక ఉదాహరణగా ఉంటేనే, అదర్శంగా ఉంటేనే, ఇంకొకరికి చెప్పినా, వాళ్లు వినే పరిస్థితి ఉంటుంది. ఆ విధమైన మార్పులకోసం మనం ముందుకు పోవాలి.

ఈ సందర్భంలో, నేను ఒక విషయం గుర్తు చేస్తున్నాను. ఫండమెంటల్ రైట్స్‌ని గురించి అందరం మాట్లాడుతున్నాము. ఫండమెంటల్ డ్యూటీస్‌ను మాత్రం మరచిపోతున్నాము. దానిని గురించి ఎవరం మాట్లాడటంలేదు. మనకు ఫండమెంటల్ రైట్స్ కావాలంటే, ఫండమెంటల్ డ్యూటీస్ కూడా కావాలి. మనం అందరం ఫండమెంటల్ రైట్స్ గురించే అడుగుతున్నాము, మాట్లాడుతున్నాము. ఫండమెంటల్ డ్యూటీస్ గురించి కూడా గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం మేము 'ప్రజా దీవెన' కార్యక్రమాన్ని పెట్టినప్పుడు దీనివల్ల లాభం ఏమిటని చాలామంది అనుకున్నారు. అయితే దీనివల్ల, ఈరోజు ఎం.ఎల్.ఏ.ల క్వాలిటీ పెరిగింది: ఎం.ఎల్.ఏ.లను గూర్చి అన్ని పార్టీల గురించి చెప్పలేను కానీ టి.డి.పి.లో మాత్రం ఎక్కువ మంది ప్రొఫెషనల్స్ వచ్చారు. ఈరోజు టీడీపీలో ఇంటర్మీడియట్ అండ్ బిలో క్వాలిఫికేషన్ ఉన్న ఎం.ఎల్.ఏ.లు 45 మంది మాత్రమే ఉన్నారు. డిగ్రీ పాస్ అయిన వారు 60 మంది, పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ 26 మంది, ప్రొఫెషనల్స్ 47 మంది ఉన్నారు. ఇంజనీర్స్, లాయర్స్, డాక్టర్స్, ఎం.బి.ఏ. వాళ్లు ఉన్నారు అంటే 178 మందిలో 45 మంది తప్ప మిగిలిన వారంతా బాగా చదువుకొన్నవారే. ఈ విధంగా ఉండటంవల్ల డెసిషన్స్ తీసుకోవడంలో క్వాలిటీ పెరిగే అవకాశం ఉంటుంది. క్వాలిటీ ఆఫ్ లెజిస్లేషన్ పెరుగుతుంది. పార్టీపరంగా మీరు ఎం.ఎల్.ఏ.లను చూసినట్లయితే ఫస్ట్ టైమ్ ఎం.ఎల్.ఏ.గా ఎన్నికయిన వారు కూడా ఇక్కడ సభలో చాలా బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. అందుకు కారణం ఎడ్యుకేషన్ బ్యాక్‌గ్రౌండ్ మాత్రమే. టి.డి.పి.లో ప్రొఫెషనల్ పాలిటిక్స్ వచ్చాయి.

అంతా ఇన్నోవేటివ్‌గా ఒక మంచి ఉద్దేశ్యంతో, మంచి సంప్రదాయంతో ముందుకు పోవాలని, ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలనీ, చిన్న చిన్న పెట్టీ పాలిటిక్స్ కాకుండా, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. అపోజిషన్ పార్టీ లీడర్‌ను కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వారు చాలా క్లియర్ చెప్పారు. మీరు చేసే పనులు మంచివయినట్లయితే కన్‌స్ట్రక్టివ్ డెసిషన్స్ తీసుకునేట్లయితే, సమర్థవంతంగా ఉండేట్లయితే తప్పకుండా సహకరిస్తాం. కనుక వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే ఎం.ఎల్.ఏలు కొన్ని వాల్యూస్‌ను గుర్తించి, మోరల్స్‌ను ప్రాక్టీస్ చేయడంగానీ, వీలైనంతవరకు నిబంధనలు పెట్టుకోగలిగితే, అందరికీ ఆదర్శప్రాయంగా ఉండగలుగుతాము.

ఇది గోల్డెన్ ఆపర్చ్యునిటీ. ఇప్పుడు మనం విజయం సాధిస్తే, బెటర్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇవ్వగలుగుతాము. అందువల్ల, నిబంధనలను ముందు మనం ఫాలో అయితే అది మనకూ, మన రాష్ట్రానికి మంచిదని తెలియజేస్తున్నాను.

అందువల్ల ఎప్పటికప్పుడు క్లోజ్ ఇంటరాక్షన్స్ పెట్టుకోవడం, పొలిటికల్ పార్టీల వారితో మాట్లాడటం, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడటం చేసి, ఏ విధంగా చేస్తే.. ముందుకు పోగలుగుతామన్న విషయాన్ని అలోచిస్తున్నాము. అందువల్ల, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆదర్శ రాష్ట్రంగా తయారు చేయాలని, స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా తీసుకుపొవడానికి ఈ ప్రభుత్వం ముందుకుపోతున్నదని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు స్మార్ట్ స్టేట్ రావాలని **A smart State is a State guided by excellence, powered by knowledge and driven by wisdom. That is our aim.** ఆ విధంగా మనం పనిచేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా నేను స్వామీ వివేకానంద చెప్పిన విషయాన్ని కోట్ చేస్తున్నాను. **"We are responsible for what we are and whatever we wish ourselves to be, we have the power to make ourselves. If what we are now, has been the result of our own past action, it certainly follows that whatever we wish to be in future can be produced by our present action as we have to know how to act.** మనం క్లియర్‌గా ఉండటం వల్ల ఈ స్టేజ్‌కి వచ్చాము. మనం ఈ విధంగా చేయడం వల్లనే దేశ భవిష్యత్తు ఉంటుందని, ఎవరూ ఏమీ చేయలేరని చాలా స్పష్టంగా వివేకానందగారు చెప్పారు. ఇది మనందరికీ వర్తిస్తుంది. అందువల్ల నేను మీ అందరినీ, ముఖ్యంగా, అపోజిషన్ పార్టీ వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. పన్ థర్డ్ సభ్యులు మీరు ఉన్నారు, అందరం కలిసి పాజిటివ్‌గా అలోచిద్దాము. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాము. సమిష్టిగా ముందుకు పోదాము. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి భారతదేశంలోనే ఆంధ్రరాష్ట్రాన్ని అదర్శప్రాయంగా తయారుచేసి, ఇంటర్నేషనల్ లెవల్‌లో ముందుకు పోవడం కోసం మేము మీ అందరి సహాయాన్ని ఆశిస్తున్నాము.

నేను నాలుగు సంవత్సరాలుగా ఒక నిర్ణయానికి వచ్చాను. నిర్దిష్టమైన లక్ష్యాలతో ముందుకు పోతున్నాము. ఎప్పటికప్పుడు ఇబ్బందులు వస్తున్నప్పటికీ, వాటిని అధిగమిస్తూ అశయ సాధనకు భంగం కలుగకుండా చూస్తున్నాము. ఎక్కడా ఈ విషయంలో కాంప్రమైజ్ అయ్యేది లేదు. ఈరోజు మీ అందరి దయవల్ల చిన్న వయస్సులోనే నాకు ఈ అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని తిరిగి రాష్ట్ర ప్రజలందరి కోసం నేను సద్వినియోగం చేసుకోంటున్నాను. ఈ సందర్భంగా మిమ్ములను కోరేది రాష్ట్ర అసెంబ్లీని ఆదర్శంగా నడుపుతూ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతూ పోయేందుకు ముందుకు అందరూ సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మిమ్ములను మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.



పేద వృద్ధురాలికు రేషన్ సరుకులు
అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

మానవీయతతో సంస్కరణలు చేస్తున్నాం!

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

22 మార్చి, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు గవర్నర్స్ అడ్రస్‌పై చాలామంది విపక్ష సభ్యులు మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత కొంతైనా రియలైజేషన్ వచ్చి కొంత మార్పు వస్తుందని ఆశించాను, కానీ అయిదు సంవత్సరాలు చూసిన తర్వాత ఈ లీడర్స్‌ను చూస్తే వారిలో ఏ మాత్రం మార్పు రాలేదు. మార్పు రాకపోవడమే కాదు, వారు చెప్పిన మాటలు వింటుంటే నాకు పాతరోజులు గుర్తుకు వస్తున్నాయి. వారిలో ఎటువంటి మార్పు రాలేదు. మొన్ననే ఎన్నికలు జరిగాయి. ఓవైసీ గారైతే ఆ సీట్లో కూర్చొని 24 గంటలూ 'మీరు ఓడిపోతున్నారు. మీరు ఓడిపోతున్నారు' అని మాకు శాపనార్థాలు పెట్టారు. We are safe and your cursings have become blessings to us. He may be thinking that all the minorities are with them, but in the recently held municipal elections also, it is proved that they are with us. Mr. Owaisi is saying that the Government is not updating its Website. Mr. Sudhakar is here, we have updated it, if you want you can go and check up. Just for the sake of criticism, don't always criticise the Government. You are always talking something against Telugu Desam Party. Don't do all these things, it will spoil your health.

అధ్యక్షా, ఇటీవల జరిగిన ఎన్నికలను చూస్తే, ప్రజలు ఈ రాష్ట్రంలో చాలా స్పష్టంగా తమ మాండేట్ ఇచ్చారు. నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశంలో గవర్నర్స్ అడ్రస్ మీద చాలా క్లియర్‌గా డిస్కస్ చేసుకున్నాం. అదేవిధంగా పోయిన సంవత్సరం ఎలక్షన్స్ అయిన తర్వాత ఇమీడియేట్‌గా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా గవర్నర్స్ అడ్రస్ పెట్టాం, కొత్త ఆర్థిక సంవత్సరం వచ్చింది కాబట్టి ఇప్పుడు కూడా పెట్టుకుంటున్నాం. ఎన్నికల సమయంలో మీరు ప్రజల వద్దకు వెళ్లి ఏమి చెప్పారో అదే ఇప్పుడు ఇక్కడ చెబుతున్నారు, కొత్త మాట ఏమీ లేదు. గోబెల్స్ ప్రచారం చేశారు, ఊరూరికి వెళ్లి చెప్పారు. ఇంతకుముందు మిత్రులు దేవేందర్ గౌడ్ గారు ఒక విషయం చెప్పారు. కోయదొర ఏమి చెప్పాడో అది విని మా మిత్రులు రాజశేఖర్‌రెడ్డిగారు కూడా చాలా గట్టిగా తాము గెలిచిపోతున్నామని చెప్పడం జరిగింది. ఇది విని మా వాళ్లు, 'ఇదేమిటి రాజశేఖర్‌రెడ్డిగారు గెలిచిపోతున్నారట' అని ఆశ్చర్యపోయారు. అయితే చివరికి మీరు కన్‌ఫ్యూజ్ అయ్యారు గానీ ప్రజలు మాత్రం కన్‌ఫ్యూజ్ కాలేదు. మన ప్రయారిటీస్ వేరు, ప్రజల ప్రయారిటీస్ వేరు. మనకు మోటివ్స్ ఉండవచ్చు. వేరే ఉద్దేశాలుండవచ్చు. అయితే ప్రజలకు కావలసింది మంచి పరిపాలన వారికోసం మంచి పరిపాలన అందించే వారికే వారు పట్టం కట్టారు.

మున్సిపల్ ఎలక్షన్స్ గురించి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ బేసిస్ మీద పెట్టాం. మేము ఒక అవకాశాన్ని తీసుకున్నాం, ఒక అవేర్‌నెస్ బిల్డప్ చేయడానికి ప్రయత్నం చేశాం. మున్సిపల్ ఎన్నికల్లో పారిశుద్ధ్యం తదితర విషయాల గురించి ప్రజలకు చాలా స్పష్టంగా చెప్పాం. ప్రజాతీర్పును పొందడానికి ఆ ఎన్నికలను చక్కగా ఉపయోగించుకున్నాం. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఓత్ తీసుకున్నాం. రాబోయే రోజుల్లో మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పి ప్రజలముందే అభ్యర్థుల నుంచి ఓత్ తీసుకొని ఆ విధంగా వారిని ప్రజాసేవలో ఇన్వాల్వ్ చేశాం. దీనివల్ల మాకెంతో లాభం ఒనగూరింది. మీరైతే ముందే ఒక కన్‌క్లూజన్‌కు వచ్చారు. ఓడిపోయేముందు ఎందుకని మీరు ఊరుకున్నారు. కానీ మేము ప్రజల్లోకి వెళ్లి వారిని చైతన్యవంతులను చేసి స్పష్టమైన తీర్పును పొందడం జరిగింది. ఈరోజు మనం రెండు, మూడు విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి.

అధ్యక్షా ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిపోయిందని, చివరికి ఇఫ్‌కో ప్లాంట్‌ను కూడా తేలేక పోయిందని బ్లేమ్ చేశారు. ఆ ప్లాంట్‌ను ఎవరు ఇవ్వాలో కూడా తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని చెబుతూ, ఏమి చెప్పినా జనం నమ్ముతారని అనుకుంటున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఫెయిల్ అయ్యారని చెప్పలేదు. వాట్ హ్యాజ్ హ్యాపెన్డ్ టు ఏ.పి. స్కూటర్స్, రిపబ్లిక్ ఫోర్స్ కంపెనీ, అండ్ అల్విన్ కంపెనీ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అల్విన్‌కు లిబరల్ వి.ఆర్.ఎస్. స్కీమ్‌ను ఇచ్చాము. సిక్ ఇండస్ట్రీ కాబట్టి క్లోజ్ చేశాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమి చేస్తోందో మీరూ చూస్తున్నారు. ఆంధ్రరాష్ట్రంలో ఒక రూలు, మీరు పాలించే రాష్ట్రాలలో ఒక రూలు. మీరు ద్వంద వెఖరి

అవలంభిస్తున్నారు. ఇక్కడ ఒక మాట, ఢిల్లీలో ఒకటి మాట్లాడుతున్నారు. రాజశేఖరరెడ్డిగారు పవర్‌ను ఫ్రీగా ఇస్తామని అంటున్నారు. మీకు రైతుల మీద అంత అభిమానం ఉంటే మీ పార్టీ ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో ఎందుకు ఫ్రీగా ఇవ్వలేదు? అక్కడ గెలుస్తామని హోప్ ఉందని హామీ ఇవ్వలేదు. ఇక్కడ ఓడిపోతామని, టోటల్‌గా ఏమేమి హామీలు ఇవ్వాలో అన్నీ ఇచ్చారు. స్విట్జర్లాండ్ మినిస్టర్ చెప్పిన విషయాలను చెప్పారు. రాజశేఖర్ రెడ్డి గారి హామీలన్నీ ఆయన విని ఉంటే ఆయనకు పిచ్చి వచ్చి హాస్పిటల్లో అడ్మిట్ అయ్యేవాడు. ఈ రోజు అందరూ నామీద పడుతున్నారు. చివరకు శ్రీ నోముల నర్సింహయ్య కూడా నేను ఏమీ తీసిపోలేదని మాట్లాడుతున్నారు.

మీరు చెప్పేది విన్నాను. అపోజిషన్ వారు ఎన్ని శాపనార్ధాలు పెట్టినా విన్నాను. అయిదు సంవత్సరాలు చెప్పాను. మీరు ఎందుకు ఇలా మాట్లాడుతున్నారు? ప్రజల మీద కక్షతో మాట్లాడుతున్నారు. అందుకే మీ పరిస్థితి మొత్తం దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అపోజిషన్ పార్టీలో ఉన్నాం కాబట్టి రూలింగ్ పార్టీని తప్పుపడుతూ, లేనిపోని మాటలతో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల వద్దకు వెళితే క్రెడిట్ వస్తుంది అని అనుకుంటున్నారు. కానీ, సంక్షేమ కార్యక్రమాలు చేస్తేనే ఓట్లు పడతాయి. అయిదు సంవత్సరములు రూలింగు చేసి అపోజిషన్‌కు పోవడం, అలాగే రూలింగ్ పార్టీ తప్పులు చేయడం వల్ల అపోజిషన్ వారు ప్రభుత్వంలోకి రావడం ఇక కుదరదు. ఎవరైతే ప్రజల కోసం పని చేస్తారో, ప్రజలతో సన్నిహితంగా ఉండి, వారి కోసం పనిచేస్తారో ప్రజలు అ పార్టీనే అభినందించి, ఆ పార్టీతోనే ఉంటారు. ఈ విషయంలో నాకు ఏ అనుమానం లేదు.

ఇక్కడ ఉండి మనం తెలివైనవారమని అనుకుంటున్నాము. 'ఎంతోమంది ఇన్వెస్టర్స్ వస్తున్నారు గానీ రాష్ట్రంలో ఇన్వెస్ట్ చేయలేదు. రాష్ట్రం అంతా సర్వనాశనం అయి పోయింది. మా కాంగ్రెస్ హయాంలో చాలా బాగుంది, ఇప్పుడు ఇండస్ట్రీస్ రాలేదు, అభివృద్ధి ఏమి జరుగలేదు' అని అంటున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విషయానికి వస్తే ఒవైసీ మీద నాకు జాలి వేస్తుంది. ఎట్టి పరిస్థితులలో విండోస్ 2000 వద్దని, విజన్ 2020నే కావాలని నేను బిల్‌గేట్స్‌తో అన్నానని ఒవైసీ మాట్లాడటం చూస్తే నాకు చాలా జాలి వేస్తుంది. టెక్నాలజీ ఎక్స్‌పర్ట్‌నని నేను ఎప్పుడూ క్లెయిమ్ చేయలేదు. అయామ్ ఏ మేనేజర్ ఫర్ టెక్నాలజీ. నేను టెక్నాలజీ ఎక్స్‌పర్ట్‌ను అయితే నేనే కంప్యూటర్ కంపెనీ పెట్టుకునేవాడిని. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో ఐ నో వెరీ వెల్.

రాజశేఖర్‌రెడ్డి గారు అయితే రాజీవ్‌గాంధీగారి వల్ల టెక్నాలజీ వచ్చింది అన్నారు. దాని గురించి ఎవరికీ డిస్ప్యూట్ లేదు. అయితే, సోనియాగాంధీగారు కంప్యూటర్ కావాలా? లేక తిండి కావాలా అని అడిగారు. ప్రజలు నమ్మారు. కానీ, మమ్మల్ని ఈ ముఖ్యమంత్రే కరెక్ట్‌గా చేస్తున్నాడని నమ్మి తిరిగి తెలుగుదేశం పార్టీనే గెలిపించారు. ఇకనైనా మన ఆలోచన విధానంలో మార్పు రావాలి. సేమ్ ఇదే విషయం గురించి బిల్‌క్లింటన్ గారు మాట్లాడుతూ '30% సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ ఆర్ ఫ్రమ్ ఇండియా' అని చెప్పారు. ఇండియాలో చాలా ఎక్సలెంట్ బ్రెయిన్స్ ఉన్నాయి.

వారంతా అమెరికాలో పనికి వస్తున్నారు తప్ప ఇండియాలో పనికిరావడం లేదు. మనమంతా దీని గురించి ఆత్మవిమర్శ చేసుకోవాలి. మన సైంటిస్టులు, డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీరుకి ఇక్కడ ఆదరణ లేక వేరే దేశాలకు వెళ్లి, అక్కడ బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. అయిదు సంవత్సరాలూ 'ఈయన పెద్ద హైటెక్ ముఖ్యమంత్రి' అని, ఎగతాలి చేశారు. ఎక్కడ మాట్లాడినా అలాగే మాట్లాడారు. కానీ, నేను తొందరపడలేదు, బాధపడలేదు. కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్రల ముఖ్యమంత్రులు అందరూ హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ క్యాపిటల్ కాదు, తమదేనని అనే పరిస్థితికి వచ్చారు. ఈ అయిదు సంవత్సరాలు నేను ఏది మాట్లాడానో ఫుల్‌స్టాప్, కామాలతో సహా ఈ రోజు అందరూ అదే మాట్లాడుతున్నారు. అది నాకు చాలా సంతోషం. ఈ సిట్యుయేషన్ ఈరోజు కాదు. అయిదు సంవత్సరాల క్రితమే ఆలోచించాను. నేను ఎప్పుడో నమ్మాను. దీనితో అన్నీ అయి పోతాయని నేను అనుకోవటం లేదు. దీనిని ఒక టూల్‌గా ఉపయోగించుకోవాలి. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోవాలి. యాభై సంవత్సరాలనుంచి చూస్తున్నాము. రాజకీయ నాయకులు దేశంలో పేదరికం ఉంటేనే ఓట్లు పడతాయని, చదువు లేకపోతేనే వారిని మోసం చేయవచ్చునని ప్రజలను డార్క్‌లో పెట్టారు. వారిలో చైతన్యం తేవాలని ఎప్పుడూ ఏమీ చేయలేదు.

ఈ అయిదు సంవత్సరాలు నేను ఏది మాట్లాడానో ఫుల్‌స్టాప్, కామాలతో సహా ఈ రోజు అందరూ అదే మాట్లాడుతున్నారు. అది నాకు చాలా సంతోషం. ఈ సిట్యుయేషన్ ఈరోజు కాదు. అయిదు సంవత్సరాల క్రితమే ఆలోచించాను.

ఇవన్నీ చూసినప్పుడు ఒక విషయం చెబుతున్నాను. పేదరిక నిర్మూలన కోసం ప్రపంచంలో డెవలప్‌మెంట్స్ జరిగాయి. వాస్తవం. అలాగే ప్రాక్టీస్ బెస్ట్ ప్రొసీజర్స్, టెక్నాలజీస్.. ఇంక్లూడింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించి ఈ రాష్ట్రంలో పేదరికాన్ని పోగొట్టాలని ఆలోచిస్తున్నాం. 'ఐ.టి. వల్ల కామన్ మెన్‌కు ఏ ఉపయోగం లేదు. ఇది కోటీశ్వరుల కొరకే' అని కొంతమంది అంటున్నారు. మనం ఆలోచించాలి. నేను కొన్ని ఎగ్జాంపుల్స్ చెపుతాను. ఇందాకా రాజశేఖర్‌రెడ్డిగారు 'వ్యక్తులు మారేది వేరు, కంట్రీస్ మారేది వేరు' అని అన్నారు. ఈరకంగా చెప్పి వదిలించుకొంటున్నాం. అయితే ఈరోజున అమెరికా విషయం చూస్తే 8 సంవత్సరాల బిల్ క్లింటన్ అడ్మినిస్ట్రేషన్‌లో 4 శాతం నుంచి 6 పర్సెంట్‌కు గ్రోత్ రేట్ వచ్చింది. ఒకప్పుడు 2015వ సంవత్సరందాకా అమెరికా అప్పులు తీరవనే పరిస్థితిలో ఉంటే, ఇప్పుడు అప్పులు తీర్చి సర్‌ప్లస్‌లోకి వచ్చారు. నేను ఈ విషయం మాట్లాడితే ఇది అమెరికా కాదు అంటారు. అది తప్ప ఇంకో మాట మాట్లాడరు.

అంతేకాదు, మనకు, చైనాకు ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చింది. గతంలో చైనాలో మనకంటే ఎక్కువ పేదరికం ఉండేది. అయితే గత 20 సంవత్సరాలలో చైనాలో గ్రోత్ రేట్ 9, 10 పర్సెంట్‌కు వచ్చింది. ఏం, మనం మనుషులం కాదా అని అడుగుతున్నాను. మనకు ఎందుకు ఈ భావదారిద్ర్యం అని అడుగుతున్నాను. ఎందుకు మనం ఆలోచించలేకపోతున్నాం? నేను చాలాసార్లు రిపీటెడ్‌గా చెపుతున్నాను, నేను కష్టపడతాను. మీరూ కష్టపడండి అని చెబుతున్నాను. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామని చెబుతున్నాను తప్ప ఏదో మ్యాజిక్ చేస్తాము, నేను ఒక్కడినే ఏదో చేస్తాను,

ఎవరో చెప్పినట్టు చేస్తామని ఎప్పుడూ చెప్పలేదు. ఇక రెండవ విషయం అలోచిస్తే, ఈనాడు మనందరం చూశాం, 2000 సంవత్సరంలో అంటే ఈ నూతన దశాబ్దిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీగాని, నాలెడ్జ్ సొసైటీలకుగానీ ప్రాధాన్యత ఉంది. గతంలో శారీరకంగా కష్టపడితే డబ్బు వచ్చేది, అయితే ఈరోజు మెంటల్‌గా పనిచేయవలసిన అవసరం ఉంది. అలాంటి మనుషులు ఈ దేశంలో లేక కాదు, ఈ దేశంలో పుట్టిన వ్యక్తులు అమెరికాకుపోయి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు.

ఈనాడు హాట్-మెయిల్ గురించి, ఇ-మెయిల్ గురించి మాట్లాడుకొంటున్నాం. ఇ-మెయిల్‌ను కనిపెట్టింది బెంగుళూరుకు చెందిన భారతీయ వ్యక్తి శివ అయ్యదురై. ఇక్కడ అతనికి ఒక్క రూపాయి కూడా దొరక్కపోతే అమెరికాకు వెళ్లి అక్కడ వెంచర్ కాపిటల్‌లో డబ్బులు తీసుకొని ఇ-మెయిల్‌ను ఫ్రీగా ఇస్తానని అతను అంటే, పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని అందరూ నవ్వారు. అతను వెంచర్ కాపిటల్‌లో డబ్బు తీసుకొని ఇనెస్ట్రిగేషన్ చేసి తరువాత మైక్రోసాఫ్ట్ బిల్ గేట్స్‌కు అమ్మిన పరిస్థితి, అలాంటి ఇన్నోవేషన్స్ ఎన్నో జరిగాయి. అంటే ఈరోజున న్యూ టెక్నాలజీకి పోయినవారు బాగా ముందుకు వచ్చారు. నేను అది ఆలోచించే ఈ పని చేశాను. మీరు ఒకసారి అత్మ విమర్శ చేసుకోండి. నేను ఈ మాట బాధతో ఎందుకు అంటున్నానంటే నాలుగున్నర సంవత్సరాల క్రితం నేను ఇదే హౌస్‌లో హైటెక్ సిటీని పెడతామంటే ఎన్ని బాధలు పడాలో అన్ని బాధలు పడ్డాం. అ ల్యాండ్‌ను గ్రాబ్‌చేసేసి గుడిసెలు వేసే సైట్‌లో నేను హైటెక్ సిటీని ఏర్పాటుచేశాము. ఇది అంతకు ముందు ఉన్నదే, అయితే ఎవరూ చేయకపోతే నేను హైటెక్ సిటీని ఏర్పాటుచేస్తానని ఎంతో ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవహరించినా ఎన్నో ఆరోపణలు చేశారు! డబ్బులు తీసుకొన్నానన్నారు. హౌస్‌లో రెయిజ్ చేశారు, కోర్టుకు పోయారు.

ఎన్నో ఆరోపణలు చేశారు ఆరోజు గనక నేను భయపడి ఏమాత్రం కాంప్రమైజ్ అయి ఉన్నా ఈరోజు ఏమయ్యేదో మీరు ఆలోచించుకోండి. ఇంకోటి అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎక్కడ ఉంది అన్నారు. మీరు ఏదైనా మాట్లాడవచ్చు. ఈరోజు కర్ణాటకకు, ఆంధ్రకు కంపేర్ చేశారు. అసలు ఆరోజులలో హైదరాబాద్ సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి ఎవరైనా మాట్లాడారా అని అడుగుతున్నాను. ఎవరూ మాట్లాడలేదు. కానీ ఆ రోజున మేము ప్రయత్నం చేశాం. అందువల్ల ఈనాడు హైటెక్ సిటీ వచ్చింది. ఐ.ఐ.ఐ.టి. వచ్చింది. బిజినెస్ స్కూల్ వచ్చింది. ఈ మూడింటికీ ఎన్ని అబ్జెక్షన్స్ పెట్టారు. కోర్టుకు వెళ్లారు. అవి రానివ్వకుండా ప్రయత్నం చేశారు. పర్సనల్‌గా ప్రయత్నాలు చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా మేమైతే ఏమాత్రం డీమోరలైజ్ కాకుండా ఫాలోఅప్ చేశాం. కాబట్టే ఈ రోజున ఈ మూడూ రావడమే కాకుండా ఈరోజున బిల్ క్లింటన్ ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారు. ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, బిల్ క్లింటన్‌ను దేవుడు కూడా సేవ్ చేయలేడు అన్నారు. బిల్ క్లింటన్ డబ్బులు తీసుకువస్తారు. మనకు ఏదో పనులు చేస్తారని కాదు. ఈరోజు బిల్ క్లింటన్ భారతదేశ పర్యటనకు వచ్చారు. ఆయన పర్యటన సందర్భంలో ఢిల్లీలో పొలిటికల్ మీటింగ్ పెట్టారు. ఇక ఎవరు వచ్చినా టూరిజం కింద ఆగ్రాకు, జయపూర్‌కు వచ్చి పోతుంటారు. ఇక ఆ తరువాత బెంగుళూరుకు రావాలా లేక హైదరాబాద్

రావాలా అని చాలా తర్జనభర్జన తరువాత ఆయనకు ఉన్న టైం కన్‌స్ట్రెయింట్ వల్ల హైదరాబాద్‌ను చూజ్ చేసుకొన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, నాలెడ్జ్ సొసైటీ ఉందని ఇక్కడికి వస్తున్నారని మీకు తెలియచేస్తున్నాను. ఇది మనకు గర్వకారణం కాదా అని నేను అడుగుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు: కాదు....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: కాదు, మీకు అవసరం లేదు, రాకూడదు, ఈరోజు రాష్ట్రంలో పేదరికం శాశ్వతంగా ఉంటే మీకు అనందం కానీ పేదరికం పోతే మీరు భరించలేరు. ఆ పరిస్థితిలో మీరు ఉన్నారు. ఇక ఈ రోజున ఫిగర్స్ చూస్తే అమెరికాలోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌లో 30 పర్సెంట్ ఇండియన్సే. క్లింటన్‌గారు కూడా ఇది ఒప్పుకొన్నారు. ఆ 30 పర్సంట్ ఎన్.ఆర్.ఐ.లలో 23 పర్సెంట్ తెలుగువారు ఉన్నారు. అదేమాదిరి అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో 20, 25 శాతం కంపెనీలు ఎన్.ఆర్.ఐ.లవి ఉన్నాయి. ఆ కంపెనీలలో 35 నుంచి 40 శాతం కంపెనీలు మన ఆంధ్రుల కంపెనీలే. అక్కడ గ్రోత్ వస్తే, డబ్బులు వస్తే మనకు ఏం వస్తుందని అనుకోవచ్చు. అయితే అలాంటి వాతావరణాన్ని ఇక్కడ ఆంధ్ర రాష్ట్రంలోనే ఏర్పాటు చేస్తే వారు ఇక్కడికి రావడానికి సిద్ధంగా ఉన్నారు. వారు ఇక్కడికి రాగలిగితే, వారి తెలివితేటల్ని మనం ఉపయోగించుకొంటే మనం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకొనే అవకాశాలు ఉంటాయి.

అందుకనే మేము ఈ విషయాలలో చాలా స్పష్టంగా ఉన్నాము. చాలా మంది ఈరోజున ఎన్నెన్నో మాట్లాడుతున్నారు. విజన్ గురించి ఏదేదో మాట్లాడారు. విజన్ పనికిరాదని డాక్యుమెంట్ అన్నారు. ఇది చెత్త కాగితం అన్నారు. చెత్త బుట్టలో పడవేయమన్నారు. ఇంకా ఏదేదో మాట్లాడుతున్నారు. అలా కాకుండా విజన్‌లో 'ఈ విధమైన లోపాలున్నాయి. మనం ఈ విధంగా చేద్దాము, ఈ విధంగా మార్చు కొందాము' అని ఒక్కరైనా కాంట్రిబ్యూట్ చేయగలిగితే నాకు చాలా సంతోషంగా ఉంటుంది. ఇది ఒక వ్యక్తికి సంబంధించింది కాదు. ఈరోజున కోటీశ్వరులుగా ఉన్నవారు కోటీశ్వరులుగా పుట్టలేదు. ఒక వ్యక్తి పుట్టిన తరువాత దూరదృష్టితో ఆలోచిస్తూ, కాన్‌స్టెంట్‌గా పనిచేస్తే అనుకొన్న లక్ష్యాన్ని సాధించగలడన్న ప్రగాఢ విశ్వాసం నాకు ఉంది. బిల్ క్లింటన్ ఈ రోజున మన దేశానికి వస్తున్నారు. ఆయన సాధారణ కుటుంబంలోనే పుట్టారు, బిల్‌గేట్స్ కూడా సాధారణ కుటుంబంలోనే పుట్టారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ఉన్న రామలింగరాజు గారికి మూడు సంవత్సరాల ముందు ఏమి లేదు. నేను దీని గురించి ఏమీ మాట్లాడను. ఎందుకంటే కొంతమందికి విజన్ విషయంలో భేదాభిప్రాయాలు ఉంటే నాకేం బాధలేదు. మీకు విజన్ అవసరం లేదు, విజన్ లేదు, కానీ నేను విజన్ గురించి స్ట్రాంగ్‌గా నమ్ముతున్నాను. అందువల్ల అనుకొన్న లక్ష్యాన్ని సాధించేవరకు వెనక్కిపోయే సమస్య లేదు.

(అధికారపక్ష సభ్యులనుండి చప్పట్లు)

ఎంతమంది నవ్వినా, ఎంతమంది బాధపడినా, ఎంతమందికి ఓర్వలేని బాధఉన్నా నేను ఏమీ చేయలేను. 'ఐ యామ్ హెల్ప్‌లెస్' అని తెలియచేస్తున్నాను. అదేవిధంగా మేము నాలుగు మిషన్స్ గురించి మాట్లాడాము, వాటిని గురించి వారు ఫలానా విధంగా ఉంటే బాగుంటుంది

అని ఒక్క మాట కూడా చెప్పలేదు. మేము మొట్టమొదట స్టేట్ వాటర్ కన్సర్వేషన్ మిషన్ గురించి చెప్పాం. మనకు భగవంతుడు ప్రకృతిని ప్రసాదించాడు. అయితే మనం ఈనాడు ప్రకృతిని నాశనం చేసుకొంటున్నాం. రాష్ట్రంలో ఈనాడు డ్రౌట్ వచ్చింది. ఈరోజు కొంతమంది మాట్లాడుతూ గ్రోత్ రేట్ ఎందుకు తక్కువ వచ్చిందని అడిగారు. 5 పర్సెంటే వచ్చిందన్నారు. ఈ విషయాన్ని రాజశేఖర్‌రెడ్డిగారు కూడా అడిగారు. ఈనాడు మన ఆంధ్రప్రదేశ్‌లోని 617 మండలాలలో సివియర్ డ్రౌట్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ బేసికల్‌గా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం. ఈనాడు రాష్ట్రంలో 5 పర్సెంట్ గ్రోత్ ఎచీవ్ చేసుకొన్నాం, అట్లాగే సర్వీస్‌లో 9.5 పర్సెంట్ పెరిగింది. ఇక ఇండస్ట్రీలో కూడా 9.5 పర్సెంట్ పెరిగింది. పోయిన సంవత్సరం వానలు బాగా పడ్డాయి. ఇండస్ట్రీస్ బాగా ఉన్నాయి. 1 పర్సెంట్ వరకు గత సంవత్సరం గ్రోత్‌రేట్‌ను సాధించామని మీద్వారా తెలియచేస్తున్నాను.

ఈరోజు రెయిన్ వాటర్ 10 శాతం కూడా ఉపయోగించుకునే పరిస్థితి లేదు. ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి చెప్పారు తప్పకుండా ప్రయారిటీ ఇస్తున్నాం. గోదావరి, కృష్ణా వాటర్‌ను ఉపయోగించుకుని, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌ను నిర్మించడం జరుగుతోంది. అధ్యక్షా, ఎక్కడ మెట్ట ప్రాంతాలు ఉన్నాయో, అక్కడ గ్రౌండు వాటర్ పడిపోతున్నది. 500 అడుగులకు పోతున్నది. ఇంకా ఎక్కువ పడిపోతే త్రాగడానికి మంచినీరు ఉండదు. రాబోయేకాలంలో ఇంకా లోతుకుపోయే అవకాశం ఉంది. అందుకని వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు పథకాలను పెట్టాము. 3 వేలు, 4 వేల కోట్లతో 10 సంవత్సరాలకు గాను వాటర్‌షెడ్ ప్రోగ్రామ్‌ను పెట్టాము. ఇందులో రాజకీయం చేస్తున్నారు. అనంతపూర్‌లో 750 ఎకరాలకు ఒక వాటర్‌షెడ్ ప్రోగ్రామ్ ఇచ్చి, 22.5 లక్షలు డబ్బులు ఇచ్చి, టెక్నాలజీ ఇచ్చి, శిక్షణ ఇచ్చి, ఇవన్నీ చేసుకోమంటే చేసుకోకపోతే, అది రైతుల బాధ్యత కాదా? అడుగుతున్నాను. ఆ విధంగా చేసుకోకుంటే, ప్రతీది గవర్నమెంటు చేయాలంటే సాధ్యమా? ఆలోచించాల్సిన అవసరం ఉంది. కనీసం 25 పర్సెంటు వాటర్‌ను పర్కోలేట్ చేయగలిగితే, వాటర్‌షెడ్‌ను డెవలప్ చేసి, కొంత మెయిన్‌టెయిన్ చేస్తే, రాష్ట్రంలో నీటి సమస్య పోతుంది. ఒకసారి, ఈ నీటి సమస్యపోతే రాష్ట్రం బాగుపడుతుంది. దీని వలన ఎకానమీ పెరుగుతుంది. అగ్రికల్చరుకు బూస్టు వచ్చే అవకాశం ఉంది. దీని గురించి ఒక్కరు కూడా సజెషన్స్ చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: వాటర్‌షెడ్ ఎప్పటినుండో ఉంది. కొత్త ఏమీ కాదు. శ్రీ విజయభాస్కరరెడ్డి గారు ఉన్నపుడు చేశారు. ఇది కంటిన్యుయస్ ప్రాసెస్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: వాటర్‌షెడ్‌ను ఎవరు ప్రారంభించారు? ఎప్పుడు ప్రారంభించారు? అనేది ఇప్పుడు ముఖ్యం కాదు. ఒక కమిటీని వాటర్ కన్జర్వేషన్ మీద వేశాము. అర్బన్ ఏరియాలో గ్రౌండువాటర్ పడిపోతోంది. చెట్లు మొలిచే పరిస్థితి ఉన్నా వాటిని పరిరక్షించుకునే పరిస్థితి లేదు. ఎన్విరాన్‌మెంటును పరిరక్షించుకోవడానికి మనమందరం కలిసి ఒక మంచి యాక్టును తీసుకురావలసి ఉంది. రైతులకు అప్పచెప్పి, టెక్నాలజీ ఇచ్చి, ట్రైనింగ్

ఇచ్చినప్పుడు మెయిన్‌టెయిన్ చేసుకోవలసిన బాధ్యత వారిపైన ఉంది. వారు బాధ్యతగా తీసుకోవాలి. ఆ విధంగా మెయిన్‌టెయిన్ చేయకపోతే వాటిపైన మనం పెట్టింది అంతా నష్టమేనని ఆలోచించాలి. ఈ వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు చేయడానికి మంచి ఉద్దేశ్యంతో పాలసీ చేస్తే, దీనిని ఫుల్‌గా దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా వాటర్‌ను సద్వినియోగం చేసుకుంటే, 25-30 శాతం వాటర్‌ను కన్‌జర్వు చేయగలిగితే ఈ రాష్ట్రంలో ఎప్పుడూ కరువు రాదు. దీనిని పాజిటివ్‌గా ఆలోచించాలని మిమ్మల్ని కోరుతున్నాను.

రెండవ విషయం.. స్టేట్ లెవెల్‌లో టోటల్ లిటరసీ గురించి ఆలోచించాము. కొన్ని కొన్ని దేశాలలో చూస్తే, తెలుస్తుంది. దానికి కూడా కొంతమంది మాట్లాడుతూ, 40 సంవత్సరాలు పడుతుంది అన్నారు. ఈరోజు ప్రభుత్వం చాలా కొత్తగా రంగారెడ్డి జిల్లాలో ఎక్స్‌పెరిమెంటు చేసింది. ఆ విధంగా టోటల్ ఇల్‌లిటరసీ ఎరాడికేషన్ కోసం బాగా పని చేశారు. కొన్ని దేశాల్లో చాలా షార్టెస్ట్ టైమ్‌లో టోటల్ లిటరసీని సాధించారు. మన దేశంలో కేరళ వారు అచీవ్ చేశారు. కేరళ వాళ్లు పాపులేషన్ కంట్రోలులో కూడా ముందుకు పోయారు మనం కూడా చేయాలని ఉద్దేశ్యంతో ఆలోచిస్తున్నాము. స్టేట్ పావర్టీ ఎరాడికేషన్ మీద ఖర్చు పెడుతున్నాము. 50 సంవత్సరాలలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. బర్రెలు, గొర్రెలు, ఇతరత్రా ఇచ్చిన వారికే ఇచ్చాము. మొత్తం కూడా నష్టపోయాము. ఎక్కడా పావర్టీ ఎరాడికేషన్ కాలేదు కాని, డబ్బులు ఖర్చు అయ్యాయి. ఒక మిషన్ ద్వారా పూరెస్టు అఫ్ ది పూర్‌ను ఐడెంటిఫై చేసి, వారికి డబ్బులు ఇవ్వడం కాకుండా, ఆ డబ్బును సద్వినియోగం చేసే మార్గం, ఉపాధికల్పించే మార్గం చూడాలి. సబ్సిడీస్ గురించి ఈ రోజు మాట్లాడుతున్నారు. సబ్సిడీని ఇవ్వాలి. కానీ శాశ్వతంగా ఇవ్వలేము. ఎప్పటికప్పుడు రేషనలైజ్ చేసుకోవాలి. డెవలప్‌మెంటు యాక్టివిటీస్, వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ బ్యాలెన్స్ చేసుకోవాలి. అదే మాదిరిగా ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా శాశ్వతంగా పావర్టీ ఎరాడికేషన్ జరగాలి. కానీ, ఎప్పుడూ సబ్సిడీస్ ఇవ్వడం కాదని తెలియచేసుకుంటున్నాను. అందుకే పావర్టీ ఎరాడికేషన్ మిషన్ పెట్టాము.

ఈ రోజు అగ్రికల్చర్, ఇండస్ట్రీ ఇన్ఫ్రాస్ట్రక్చరు డిపార్టుమెంట్స్ ఉన్నాయి. సెల్ఫ్ ఎంప్లాయిమెంటు ఉంది. దానివల్ల ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయగలుగుతాము ఈ నాలుగు మిషన్లు కూడా టోటల్‌గా ఆలోచిస్తే అటానమస్‌గా పెట్టాలి అనుకుంటున్నాము. కోఆర్డినేట్ చేయవలసిన అవసరం ఉంది. మంచి ఎక్స్‌పర్ట్స్‌ను పెట్టాలి అనుకుంటున్నాము, కాన్స్టిట్యూషన్ లాగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నాం. ఇంకా ఏ విధంగా చేయాలో సూచనలు ఇచ్చిఉంటే నేను చాలా సంతోషించేవాణ్ణి. దీనిపై ఎవరూ కూడా మాట్లాడలేదు. ఈరోజు సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల 30 వేల డ్వాక్రా ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. 40 లక్షల మంది మహిళలు పనిచేస్తున్నారు. 500 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నారు. దానికి రివాల్వింగు ఫండ్ ఉంది. 450 వస్తువులు తయారు చేస్తున్నారు. మొన్న చూశాను. రాజశేఖర్‌రెడ్డిగారు మహిళా సమావేశంలో 'మీరు మారాలి, డ్వాక్రా ప్రోగ్రామ్స్ చేయాలి' అన్నారు. అంటే మీరు కూడా యాక్సెప్ట్ చేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: డ్వాక్రాను స్టార్ట్ చేసింది మేము. దానిని మీరు ఇన్వెంటు చేసినట్లు మాట్లాడుతున్నారు. అది చెప్పవద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇది ఎవరు ప్రారంభం చేసినారని చెప్పడం లేదు – ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా ప్రోగ్రామ్. మీరు పరిపాలించిన సమయంలో ఎక్కడా డ్వాక్రా లేదు. ఇప్పుడు ఒక్క ఆంధ్రరాష్ట్రంలో ఉందంటే దాన్ని బట్టి ఆలోచించుకోవచ్చు. ఎవరు దీనిని చేశారని కాదు. ఎన్ని రాష్ట్రాల్లో ఎన్ని ఉన్నాయి? 50 పర్సెంటు ఒక్క ఆంధ్రరాష్ట్రంలో ఉన్నాయని మీకు తెలియచేసుకుంటున్నాను. ఈరోజు ప్రపంచంలో గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ బంగ్లాదేశ్‌లో ఉంది. దాని తరువాత డ్వాక్రా అంత పెద్ద స్కీమ్ ఏపీలో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదు. కంట్రీ మొత్తంగా చూస్తే, మన దగ్గరే 60 శాతం డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. డ్వాక్రాగానీ, పి.ఎం.ఐ.వై. గానీ, సి.ఎం.ఇ.వై. గానీ, వాటర్ రిజర్వు సోర్సు గానీ, వాటికి సంబంధించి 6-7 కమిటీలను ఏర్పాటు చేశాము. ఇంతకుముందు డి.ఆర్.డి.ఏ. ఇతర స్కీమ్స్ ఉన్నాయి. వాటిలో నేరుగా బెనిఫిషరీస్‌కు ఇచ్చే వారు. డ్వాక్రా సంఘాలకు 50 పర్సెంటు కేంద్రం నుంచి డబ్బులు నేరుగా ఇవ్వాలని ఆర్డర్సు ఇచ్చాను. ఇండివిడ్యువల్‌గా ఇస్తే మిస్యూజ్ అవుతుంది. అదే.. సెల్ఫ్ హెల్పు గ్రూపులకు ఇస్తే చాలా బాగా పని చేసే అవకాశాలు ఉన్నాయి. రేపు రాబోయే రోజుల్లో వ్యక్తిగతంగా కొన్ని విషయాలు ఉన్నాయి. బోర్సుగాని, ఇతరత్రా ఇచ్చి ఉపాధి కల్పించే కార్యక్రమాలు గ్రూప్ యాక్టివిటికి ఇస్తే చాలా లాభాలుంటాయి. గ్రూప్ యాక్టివిటీస్ వల్ల అవేరెనెస్ వస్తుంది. అంతేకాకుండా. 10 మంది కలిసి పని చేస్తారు. గ్రూప్ గ్యారంటీ ఇస్తున్నారు. రిజల్ట్స్ వస్తున్నాయి. వీలైనంత వరకు ప్రభుత్వం ఖర్చు చేసే అన్ని డబ్బులను కూడా సెల్ఫ్ హెల్పు గ్రూపుల ద్వారా ఇవ్వగలిగితే చాలా మంచి ఫలితాలు వస్తాయి. ఈరోజు చాలామంది మాట్లాడినపుడు – నేను పాపులేషన్ విషయం కూడా పెట్టాను. ఒక్కరు అయినా మాట్లాడతారంటే ఎవ్వరూ మాట్లాడలేదు. ఏప్రిల్ మొదటి తారీఖు నుంచి 2001 వరకు ఇద్దరు పిల్లలున్న చిన్న కుటుంబాలకు గవర్నమెంటు ఇచ్చే ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలని ప్రపోజల్స్ పెట్టాము. దీనిమీద కూడా ఎవరూ మాట్లాడలేదు. జనాభాని కంట్రోల్ చెయ్యకపోతే....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఓపెన్ మైండ్‌తో రెండు నిమిషాలు వింటే అర్థం అవుతుంది. 200 రిజిస్ట్రేషన్ ఆఫీసులలో కంప్యూటర్స్ ద్వారా పని జరుగుతోంది. ఎక్కడ జరగడం లేదో చెప్పండి నేను యాక్షన్ తీసుకుంటాను. ఎక్కడ కాదో చెప్పండి. పోదాం రండి. నేను సిద్ధంగా ఉన్నాను. జరగలేదు అంటే ఎట్లా? ట్విన్స్ ప్రాజెక్ట్ జరుగుతోంది. పైలెట్ ప్రాజెక్టులో 18 సర్వీసెస్‌ను ఇస్తున్నాము. అనుమానం ఉంటే ఒకసారి బంజారాహిల్స్ కౌంటర్‌లో ఇస్తున్నాము. చూసుకోండి. ఇదే ఎక్స్‌పెర్‌మెంటును రెండు, మూడు నెలలలో హైదరాబాద్ మొత్తం ఎక్స్‌టెండ్ చేస్తాము రాష్ట్రం అంతా ఎక్స్‌టెండ్ చెయ్యడానికి ప్రోగ్రామ్ తయారుచేశాము. ఈ రోజున 300 మండలాలలో కంప్యూటర్స్ పెట్టాము. 1,100 మండలాలలో జూలై 1వ తేదీలోగా పెట్టబోతున్నాము. ఇటీవల మల్టీపర్పస్ ఐడెంటిఫైడ్ డేటాను రెడీ చేశాము. జి.ఐ.ఎస్.కి ఇన్ఫర్మేషన్ రెడీ అయింది. 1500

మంది ఒకటిన్నర సంవత్సరంపాటు కూర్చుని జి.ఐ.ఎస్. చేశారు. ఈ మధ్యనే హవుస్ హోల్డ్ సర్వే కంప్లీట్ చేశాము. ఆడిట్ చేస్తున్నాము. రెవిన్యూ రికార్డ్స్ ఫైనలైజ్ చేస్తున్నాము.

మే 1వ తేదీ నుంచి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాము. 1 కోటి 40 లక్షల కుటుంబాలకు ఏమేమి ఉన్నాయి అనే డేటా ఉంది. పబ్లిష్ చెయ్యబోతున్నాము. పబ్లిష్ చేసి, ప్రతి ఫ్యామిలీకి ఇచ్చి, ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నారు? ఎంత ఆస్తి ఉంది? ఆ వివరాలన్నీ కరెక్టేనా? ఏదయినా తప్పు ఉందా అనేది చూసి, ప్రతి కుటుంబానికి ఇచ్చి, సంతకం చేయించి, ఏదయినా డిఫర్ అయితే సంబంధిత ఆఫీసర్‌ను మళ్లీ వెరిఫై చెయ్యమని చెప్పబోతున్నాము. మే నెల చివరిలోగా అప్‌గ్రేడ్ చెయ్యబోతున్నాము. ఫోటో ఐడెంటిటీ కార్డ్స్ ఇవ్వబోతున్నాము. ప్రతి ఒక్కరికీ యూనిట్ కోడ్ నెంబరును ఇవ్వబోతున్నాము. ఇవన్నీ ఇస్తూ, సేమ్ డేటాను అధికారులకు ఇస్తాము. మీకందరికి ఇస్తాము. జూలై 1వ తేదీనుంచి రాష్ట్రం మొత్తంలో హవుస్ హోల్డ్ డేటా సర్వే కంప్లీట్ చేసి డేటాను పెట్టబోతున్నాము. నేను చేసేవి చెప్పబోతున్నాను. చెప్పేది వినకుండా, అడ్డం పడితే ఎట్లా? సహకరించాలని కోరుతున్నాను. సహకరిస్తారని ఆశిస్తున్నాను. ఆ డేటా వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ కామన్ డేటాను ఉపయోగిస్తారు. ప్రతి వ్యక్తికి కామన్ కోడ్ నెంబరు ఉంటుంది. దాని ప్రకారం డీటెయిల్స్ ఉంటాయి.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా సామాన్య ప్రజలకు సర్వీసెస్ ఇవ్వాలని అనుకుంటున్నాము. ఒక్క హైదరాబాద్ కాదు, రాష్ట్రంలో అన్ని టౌన్‌ల నుంచి, ఐ.టి. ఎక్స్‌పర్ట్స్ తయారైతే, అక్కడే కంపెనీస్ పెట్టుకుని పనిచేసే అవకాశం ఉంది.

ఆ విధంగా ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో శ్రీకారం చుట్టాము, ఇంటర్నెట్ సౌకర్యాన్ని ప్రతి గ్రామానికి తీసుకుపోవాలని అనుకుంటున్నాను. ఎక్కడో ఊరిలో డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువులు హాంకాంగ్‌లో ఎగ్జిబిషన్‌లో పెడితే, 20 లక్షల రూపాయల మేరకు అర్డర్ వచ్చింది. గ్రామాలలో మహిళలు బ్రహ్మాండంగా చెయ్యగలుగుతున్నారు. ఇ-కామర్స్ ద్వారా బయట అమ్మే అవకాశం ఉంది. ప్రపంచం మొత్తం చాలా ఫాస్ట్‌గా పోతున్నది. దానికి కావలసిన నెట్‌వర్కింగును అలోచిస్తున్నాము. రాష్ట్రం మొత్తం ఫైబర్ ఆప్టిక్ లైన్‌లో ముందుకు పోతామంటే, జి.టి.వి. వస్తామంటే పర్మిషన్ ఇచ్చాము. టాటా రిలయెన్స్ వస్తామంటే వారికీ ఇవ్వమని చెప్పాము. ఫైబర్ ఆప్టిక్ కనెక్టివిటీ గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకుపోగలిగితే, ఇంటర్నెట్ ద్వారా మనం పెట్టిన ఇన్ఫర్మేషన్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. అన్ని విలేజెస్‌ను కనెక్ట్ చెయ్యాలని ఆలోచిస్తున్నాము.

రెండు సంవత్సరాలలో అన్ని విలేజెస్‌ను కనెక్ట్ చెయ్యాలని చూస్తున్నాము. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా సామాన్య ప్రజలకు సర్వీసెస్ ఇవ్వాలని అనుకుంటున్నాము. ఒక్క హైదరాబాద్ కాదు, రాష్ట్రంలో అన్ని టౌన్‌ల నుంచి, ఐ.టి. ఎక్స్‌పర్ట్స్ తయారైతే, అక్కడే కంపెనీస్ పెట్టుకుని పనిచేసే అవకాశం ఉంది. హైదరాబాద్ నుంచి ప్రపంచం మొత్తం అన్ని కంపెనీలలో మన వారు పనిచేసే అవకాశం ఉంది. దీనిని విలేజెస్ వరకూ తీసుకుపోవాలని ఆలోచిస్తున్నాను. మనకి ఇన్ఫర్మేషన్ ఉంటే కరెక్ట్‌గా నిర్ణయాలు తీసుకుంటాము. డోర్ స్టెప్ సర్వీసెస్ ఏవి ఉన్నాయో, వాటిని సమర్థవంతంగా అందించవచ్చు. అధికార యంత్రాంగం ఇబ్బందులు, కరప్షన్

తొలగిపోయే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమాలన్నీ చెయ్యాలని చూస్తున్నాం. "ప్రైసెస్ గురించి చెప్పాలంటే చాలావరకూ కంట్రోల్ చేశాము. నేను ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్‌కి పోను, గవర్నర్ అడ్రస్‌లో ఫిగర్స్ జోలికి పోవడం లేదు. గవర్నర్ అడ్రస్‌లో ఎప్పుడూ కూడా ఒక డైరెక్షన్ ఉంది. మిగతా ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ బడ్జెట్‌లో ఉంటాయి. అప్పుడు మాట్లాడుకుందాము... ధరల నియంత్రణకోసం రాష్ట్రంలో అయిదు, ఆరు నిత్యావసర వస్తువులను ప్రభుత్వం ప్రొక్యూర్ చేసి ఎప్పుడయితే ధరలు పెరుగుతాయో, అప్పుడు మార్కెట్లో రిలీజ్ చేస్తున్నాము. రైతు బజార్లు పెట్టాము. కానీ, కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

ఇప్పుడు మళ్లీ స్ట్రీమ్‌లైన్ చేసి వెజిటబుల్స్‌ను రైతు బజార్ల ద్వారా అమ్మాలని అనుకుంటున్నాము. చౌక ధరల దుకాణాలను పటిష్టం చెయ్యడంకోసం కంప్యూటర్స్ ఉపయోగిస్తున్నాము. అలాగే, ఇరిగేషన్‌లో మార్పులు తెచ్చాము. గతంలో మనం ఒకటి చేస్తే, కాంట్రాక్టర్స్ మరొక పనిచేసే పరిస్థితి ఉండేది. 120 శాతం, 150 శాతం ఎక్సెస్‌నుంచి ఈ రోజు 15 శాతం ఎక్సెస్‌కి టెండర్స్‌ని తేగలిగాము. అన్నిటికంటే బెస్ట్ ఎగ్జాంపుల్ అవుకు రిజర్వాయర్. రూ.82 కోట్ల టెండర్. వరల్డ్ బ్యాంక్ ఫోర్స్ చేసింది. తప్పకుండా ఇది యాక్సెప్ట్ చెయ్యమన్నారు. నాకు చాలా నమ్మకం. దీనిలో కొల్యూజన్ ఉంది అనే ఉద్దేశ్యంతో నేను ఏ మాత్రం ఒప్పుకోకుండా రీ టెండర్స్ పిలిపించాను. వరల్డ్ బ్యాంక్ చెప్పినా నేను ఏదయితే నమ్మానో దానికోసం పోతే, ఈ రోజు రూ.82 కోట్లనుంచి రూ.53 కోట్లకు వచ్చింది. అంటే రూ.25 కోట్లు ఒక్క టెండర్ మీద రాష్ట్రానికి మిగిలింది. అదే మాదిరిగా టన్నెల్ టెండర్ కూడా కొంత తగ్గే పరిస్థితి వచ్చింది.

డా॥ ఎం.వి. మైసూరారెడ్డి: అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీరు కొంచెం సహకరిస్తే తప్పకుండా.... అలగనూర్ అయినా, అవుకు, కె.సి. కెనాల్, కడప, కర్నూలు అన్నీ నాకు సమానమే. ఇలాంటి సమస్యలు ఒక్క రాయలసీమలోనే వస్తున్నాయి. ఇంకెక్కడా రావడం లేదు. దీనినీ మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. రాయలసీమలో కొన్ని ప్రతికూల రాజకీయ పరిస్థితులు ఉన్నాయి. ఎవరెవరు ఉన్నారు. అని చెప్పను కానీ, నాయకులు అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. కేవలం రెండు, మూడు జిల్లాల్లోనే ఈ సమస్యలు వస్తున్నాయి. టెండర్స్‌లో ఎవరు కొల్యూడ్ అయినా సరే వదిలిపెట్టే సమస్యే లేదు.

అదే మాదిరిగా మైనర్ ఇరిగేషన్‌లోకూడా 2,936 మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ రిపేర్ చేయడం కోసం సుమారు రూ.168 కోట్లు వరల్డ్ బ్యాంక్ నుంచి ఇటీవల నిధులు వచ్చినప్పుడు ఏ.పి. ఎకనామిక్ రీస్ట్రక్చర్ ప్రాజెక్టులో పెట్టాము. ఇది కాకుండా ఏ.పి.-111లో రెవిన్యూ సేవింగ్స్ వస్తున్నాయి. ఆ విధంగా రూ.200 కోట్లతో 3,900 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పెట్టాలని ఆలోచన చేస్తున్నాము. ఈరోజు షేర్ హోల్డర్ పార్టిసిపేషన్ కింద ఇరిగేషన్ సిస్టం పెట్టాము. దీనిని ప్రపంచం మొత్తం అప్రిషియేట్ చేస్తోంది. రైతులు వారి కాలువలను వారే తవ్వుకోవడం, నీటిపైన పెత్తనం చేయడం ఈ విధంగా ముందుకు ఈరోజు ఇరిగేషన్ సుమారు రూ.5 వేల కోట్లు ఇరిగేషన్ కోసం

మొబిలైజ్ చేశాము. ఏ.పి.-111లో వరల్డ్ బ్యాంక్ ద్వారా రూ.1900 కోట్లు, ఒ.ఇ.సి.ఎఫ్.కి రూ.550 కోట్లు, నాబార్డ్ ఆర్.ఐ.డి.ఎఫ్. కింద రూ.1047 కోట్లు, ఎ.ఐ.బి.పి. కింద రూ.1095 కోట్లు, ఇరిగేషన్ బాండ్స్ కింద రూ.307 కోట్లు మొత్తం రఫ్‌గా రూ.5 వేల కోట్లు మొబిలైజ్ చేశాము. గతంలో ఇంత పెద్ద ఎత్తున ఎప్పుడూ కూడ మొబిలైజ్ చేయలేదు.

ఈ రోజు గోదావరి వాటర్ సుమారుగా 500 టి.ఎం.సీ.లు వాటర్ సముద్రంలోకి పోతోంది. తెలంగాణ, మిగిలిన మెట్ట ప్రాంతాలకు ఈ వాటర్‌ను ఉపయోగించు కోవవాల్సి ఉంది. అయితే దీనికి లిఫ్ట్ ఇరిగేషన్స్ అవససం. లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఖర్చు ఎక్కువ. కాబట్టి వేరే మార్గంలో ఈ వాటర్ ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. అందుకే, గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని ఏర్పాటు చేశాము. దానిని ముందుకు తీసుకుపోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంద్రసేనారెడ్డి మేము యాజిటేషన్ చేస్తున్నాము కాబట్టే, మీరు ఇదంతా చేస్తున్నారు అన్నారు.. మీరు ప్రాజెక్టు రిపోర్టు ఇస్తే, మేము ఢిల్లీనుంచి డబ్బు తెస్తామనీ అంటున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. ఇనెస్టిగేషన్ పర్పెక్ట్‌గా చేసి రిపోర్టు తయారుచేయడానికి మీతో టచ్‌లోఉండమంటాను. మీకు పూర్తి బాధ్యత అప్పచెబుతాను. ఢిల్లీ వెళ్లి డబ్బులు ఇంద్రసేనారెడ్డి గారిని కోరుతున్నాను.

అదే మాదిరిగా రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, 40 వేల ఎకరాలు మాత్రం ఆయకట్టులోకి తెచ్చారు దానికంటే ఎక్కువ తేలేదు అన్నారు. కానీ, ఈ అయిదు సంవత్సరాలలో 4 లక్షల 20 వేల ఎకరాలను అడిషనల్‌గా ఆయకట్టులోకి తెచ్చాము అదే మాదిరిగా పది లక్షల ఎకరాలలో ఏవయితే కెనాల్స్ ఉన్నాయో, కమాండ్ ఏరియాస్ ప్రాబ్లమ్స్ అన్నీ సాల్వ్ చేసి అక్కడ ఉండే ఇరిగేషన్ కింద అడిషనల్‌గా ఆయకట్టు తెచ్చాము. రాబోయే అయిదు సంవత్సరాలలో 15 లక్షల ఎకరాలకు వాటర్ ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నాము. జూరాల, తెలుగుగంగ, ఎస్.ఎల్.బి.సి, శ్రీరాంసాగర్, సోమశిల, వంశధార, హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలుగోడు ఇంకా మిగిలిన ప్రాజెక్టులు ఏవయితే ఉన్నాయో మీరందరూ సహకరిస్తే, డబ్బులు తెచ్చే మార్గం మీరంతా చెప్పగలిగితే అన్నీ చేయడానికి డిటర్‌మిన్డ్‌గా ఉన్నాము. నేను అందుకనే ప్రయారిటీస్ ఆలోచిస్తున్నాను. ఎక్కడ డబ్బు ఖర్చుపెడితే ఇమీడియట్ రిజల్ట్స్ వస్తాయో, ఎక్కడ డబ్బు పెడితే ముందుకు తీసుకువెళతామో ఆలోచించి చేస్తున్నాము. అదే టైంలో రీజియన్స్, బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ను కూడా బ్యాలెన్స్ చేసుకుని ముందుకు పోతున్నాము.

పవర్ విషయం ఎప్పుడు మాట్లాడినా అధ్యక్షా, ప్రాజెక్టులు రాకూడదు పవర్ మాత్రం ఇవ్వాలి. రేట్లు పెరగకూడదు కానీ ఫుల్‌గా కరెంటు ఇవ్వాలని.విపక్షాలు మట్లాడుతన్నాయి. ఈ హౌస్‌లో అందరూ అదే మాట్లాడారు కానీ, ఏ విధంగా పవర్ వస్తుందో ఎవరూ మాట్లాడలేదు. ఎప్పుడూ మార్చిలో అసెంబ్లీ పెడితే ధర్నాలు అవీ ఉండేవి. అధ్యక్షా, మెదక్ కూడా మీరు చూశారు, ఎన్నో ఇబ్బందులు ఉండేవి. ఈరోజు ఒకసారి ఆలోచించుకోండి. వేరుశనగ పంటలకు గడచిన నాలుగు సంవత్సరాలుగా కొంత నీరు ఇవ్వగలుగుతున్నాము. ఎక్కడైనా టేలెండ్ ఎండిపోతే ఎండిపోవచ్చు కానీ బ్రాడ్‌గా 4 సంవత్సరాలుగా పూర్తిగా రెతులను ఇబ్బందులనుంచి కాపాడిన ఘనత ఈ తెలుగుదేశం పార్టీకే దక్కింది. అందులో సందేహం లేదు. ఈ రోజు మార్చిలో ఉన్నాము. ఇంకో

20 రోజులు పంటలు కాపాడుకోగలిగితే, ఏప్రిల్ 10 వరకు చేసుకోగలిగితే పంటలు బయటపడతాయి. నేను ఆరోజు కూడా వరి వేయవద్దు, మేలో నీళ్లు రావు అని చెప్పాను వాణిజ్య పంటలు అంటే పొగాకు, మిరప, సోయాబీన్, వేరుశనగ, సన్‌ఫ్లవర్ వేయమంటే వేయకుండా వరి పంట పెట్టారు. దానిని కాపాడాలని ముందుకు పోతున్నాము. ఆ విధంగా ఈ సంవత్సరం పంటలు ఎండిపోకుండా కాపాడుకునే అవసరం వస్తున్నది.

నేను వాస్తవాలు చెబుతున్నాను. నీళ్లు లేక ఎండిపోతే ఎవరేమి చేస్తారు? ఇలాంటి రాజకీయాలు చేస్తారనే ఉద్దేశ్యంతోనే నేను 4,800 సబ్‌స్టేషన్స్‌లో మీటర్స్ పెట్టిస్తున్నాము. మల్టీ మీటర్ రీడింగ్ పెట్టిస్తున్నాను. 24 గంటలలో ఎన్ని గంటలు కరెంట్ ఎక్కడ వచ్చింది? ఎంత ఓల్టేజ్ వచ్చింది? ఎంత క్వాంటిటీ కరెంట్ వాడారో తెలుసుకోడానికి ఇప్పటికే 1,600 మీటర్స్ పెట్టాము. ఇంకా మీటర్స్ వస్తున్నాయి. 30, 40 రోజులలో అన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి ఆ డేటా అంతా వారికి ఇస్తాను. వారే చూసుకోవచ్చు. నేను ఊరికే మాటలతో గాకుండా పనులతో ముందుకు పోతున్నాను తప్ప రాజకీయాలు చేయటంలేదు. ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉన్నది. 9 గంటలు కరెంట్ ఇవ్వాలని అనుకుంటున్నాం. ఎన్ని బాధలున్నా, ఎన్ని ఇబ్బందులున్నా కరెంట్ ఇస్తున్నాము. 1999వ సంవత్సరం ఆగస్టునుంచి డిసెంబర్ వరకు ప్రతి రోజూ 100 మిలియన్ యూనిట్లు ఉపయోగిస్తే, అదే ఇప్పుడు 125 మిలియన్ యూనిట్లు ఉపయోగిస్తున్నాము.

ప్రస్తుతం 144.5 మిలియన్ యూనిట్స్ హైయెస్ట్ ఇన్ ద హిస్టరీ వాడామని కూడా తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మహారాష్ట్రనుంచి 200 మెగావాట్స్, గుజరాత్‌నుంచి 100 మెగావాట్స్, ఈస్టరన్ రీజియన్ ఎన్.టి.పి.సి. నుంచి 450 మెగావాట్స్ మనం కొంటున్నాము. ఈ విధంగా పవర్ కొని అవసరమయినప్పుడు ఎక్కడికక్కడ ఏ విధంగా మాట్లాడాలో ఆ విధంగా మాట్లాడి ముందుకు పోయాము. 1300 కోట్ల రూపాయలు డిస్ట్రిబ్యూషన్‌కు ఖర్చు పెట్టాము. ఇవన్నీ ఇచ్చాము కాబట్టేలో ఓల్టేజ్ ప్రాబ్లం కొద్దిగా తగ్గింది.

ఈ మీటర్స్ అన్నీ పెట్టి మనం ముందుకుపోతున్నాము. ఈ మీటర్స్ వలన చాలా వరకు కంట్రోల్ అయ్యే అవకాశం ఉంటుంది. తెఫ్ట్ కూడా చూశాము. చాలామంది ఇక్కడ మాట్లాడుతున్నారు. Sri Asaduddin Owaisi has to cooperate with me. In Hyderabad there is so much of theft. You are asking on one side for quality of power, On the other side you are not supporting me in collecting the money. This is where we are all facing so many problems. That is why I am requesting all the members in the House. నేను అవన్నీ కూడా పబ్లిసైజ్ చేయబోతున్నాను. వారి, వారి నియోజకవర్గాలలో ఎంత తెఫ్ట్ ఉంది. రాబోయే రోజులలో కమర్షియల్ లాస్ ఎంత? ట్రాన్స్ మిషన్ లాస్ ఎంత? పబ్లిసైజ్ చేసే ఇస్తాను. వారు కూడా శ్రద్ధ తీసుకుని మోటివేట్ చేసి కరెంట్ ఛార్జీలు కట్టే విధంగా చూడాలి. ఆ విధంగా కట్టగలిగితే, తెఫ్ట్ ఏమీ లేకపోతే, ఎఫిషియెన్సీ పెరుగుతుంది.

ఇక, హెచ్.టి.రేట్స్ విషయంలో మన రాష్ట్రంలో ఎక్కువగా, కర్ణాటకలో తక్కువగా ఉన్నాయన్నారు. అది కరెక్ట్ కాదు. కర్ణాటక కంటే, మహారాష్ట్ర కంటే, మధ్యప్రదేశ్ కంటే మన రాష్ట్రంలోనే తక్కువగా ఉన్నాయి. పి.పి.ఏ.ల గురించి మాట్లాడారు. ఇంకా నెగోషియేట్ చేస్తున్నారు. చర్చ జరుగుతున్నది. ఎప్పుడు మాట్లాడినా ముందు కాన్సిల్ చేయమని అంటున్నారు. కాన్సిల్ చేసిన తరువాత ఏమిచేయాలో చెప్పమని అంటే ఏది జరగాలో అదే జరుగుతుందని అంటున్నారు. అంటే, ఒక పక్క పవర్ లేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. పవర్ కోసం ప్రభుత్వం ముందుకుపోతూ ఉంటే, లేనిపోని ఆరోపణలు చేసే పరిస్థితికి వచ్చారు. ప్రభుత్వం కూడా 4, 5 సంవత్సరాలుగా ఆలోచించి, నిర్ణయాలు తీసుకుంటున్నది. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంతవరకు మనం నెగోషియేట్ చేస్తామో అంతవరకు చేసి, ఆ ప్రాజెక్ట్స్ రావాలని ప్రయత్నిస్తున్నాం. తప్ప ఇంకొకటి కాదు. అందరూ దీనికి సహకరించాలి. సమ్మర్లో కరెంట్ రాకపోతే యాజిటేషన్ చేయవచ్చని, లేనిపోని ఇబ్బందులు కలిగించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని విపక్షాల నేతలు ప్రయత్నిస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బి.జె.పి. మెయిన్ అపోజిషన్స్. హౌస్‌లో ఉన్న వీళ్లిద్దరూ కూడా ఈ రాష్ట్రంలో పవర్ రిఫార్మ్స్‌ను సపోర్టు చేస్తున్నారు. ఈరోజు కర్ణాటకలో రిఫార్మ్స్ జరుగుతున్నాయి. మొన్న ఒరిస్సాలో జరిగాయి. ఈ రోజు రాజస్థాన్‌లో జరుగుతున్నాయి. యు.పి.లో కూడా పవర్ రిఫార్మ్స్ జరుగుతున్నాయి. అయితే అక్కడొక స్టాండ్, ఇక్కడొక స్టాండ్ తీసుకుంటున్నారు. ఈరోజు ఒక కన్సిస్టెన్సీ ఉండాలి. పద్ధతి ప్రకారం మనం ముందుకుపోవాలి, ఏదో తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనాలు వస్తాయని అనుకుంటే నష్టపోయే పరిస్థితి వస్తుంది. అందుకని ఈ ప్రభుత్వం పవర్ రిఫార్మ్స్ తప్పదని స్పష్టంగా భావిస్తున్నది. అందుకని ట్రాన్స్‌కోను నాలుగు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలుగా డివైడ్ చేశాము. మొదటి కంపెనీలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, రెండవ కంపెనీలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, మూడవ కంపెనీలో కర్నూలు, అనంతపురం, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నాల్గవ కంపెనీలో ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఉన్నాయి. దానిపైన ఏ విధంగా ప్రైవేటైజేషన్‌కు పోవాలనేది కూడా ఆలోచిస్తున్నాము. అల్టిమేట్‌గా సమర్థవంతంగా పనిచేస్తే తప్ప ఈ రోజు ప్రజలఎక్స్‌పెక్టేషన్‌ను మనం కీపప్ చేసుకోలేము. మోడల్స్ అన్నీ వర్క్‌అవుట్ చేస్తున్నాము. రెండు సంవత్సరాలుగా ఈవర్క్‌అవుట్ అంతా జరుగుతోంది.

ఈ రోజు ఇండస్ట్రీస్‌కు పెంచవద్దు. అగ్రికల్చర్‌కు పెంచవద్దు. అగ్రికల్చర్‌కు ఫ్రీగా కరెంటు ఇవ్వాలని, కనెక్షన్స్ ఇవ్వాలని, డొమెస్టిక్‌కు ధర పెంచకూడదని, ఎవ్వరికీ పవర్ స్టేషన్స్ ఇవ్వకూడదని వారు అంటున్నారు. అంతా మనమే పెట్టాలి కానీ కరెంట్ మాత్రం అందరికి ఫుల్‌గా ఇవ్వాలని అంటారు. ఇదెక్కడవుతుందని అంటున్నాను. ఈరోజు ప్రొడక్షన్ కాస్ట్, జనరేషన్ కాస్ట్ పెరుగుతూ ఉన్నది అందుకని ఒక్కటే నేను ఆలోచన చేశాను. టోటల్‌గా ఎనర్జీ ఆడిటింగ్ పెట్టాము. టోటల్‌గా మీటర్స్ పెడుతున్నాము. అవసరం అయితే చాలా ఫర్మ్‌గా డీల్ చేయబోతున్నాము. నేను ఇంకొకటి అలోచించాను. మొత్తం రాష్ట్రంలో ఉండే అన్ని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎవరెవరికి కనెక్షన్స్

ఉన్నాయో నోటిఫై చేయబోతున్నాము. లీగల్‌గా హౌస్ కనెక్షన్స్ ఎన్ని? కమర్షియల్ కనెక్షన్స్ ఎన్ని? పర్మిషన్ లేకుండా ఎవరు తీసుకున్నారు. ఇవన్నీ వారిని కూడా నోటిఫై చేసుకోమంటున్నాను. దానిమీద నేను ఒక పాలసీ తీసుకోలేదు. ఈరోజున ఒక ప్రక్క మనం కనెక్షన్స్ ఇచ్చుకుంటూపోతూ ఉంటే, ఇంకో పక్కన కొంతమంది తగిలిస్తూ ఉండడంతో ఓవర్ లోడ్ అయి ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయే పరిస్థితి వస్తున్నది. పోయిన సంవత్సరం సుమారు 70 వేల కనెక్షన్స్‌లో మొదట 50 వేల కనెక్షన్స్ ఇచ్చాము. తర్వాత ఇంకో 20 వేలు ఇచ్చాము. 30 వేల కనెక్షన్ ఈ సంవత్సరం ఇచ్చాము. ఇంకో 30 వేల కనెక్షన్స్ పూర్తి చేస్తున్నాము. ప్రతి సంవత్సరం 50 వేల కనెక్షన్స్ ఇవ్వాలనే పాలసీ పెట్టుకున్నాము. మొత్తం నోటిఫై చేసి అందరితో మాట్లాడబోతున్నాము.

లోకల్‌బాడీ ఎన్నికలు తెలుగుదేశం ప్రభుత్వమే పెట్టింది. రాజీవ్ గాంధీగారు అధికారంలో ఉన్నప్పుడు కానిస్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ తెచ్చినా, తిరిగి ఎన్నికలు పెట్టిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది తప్ప కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ దక్కలేదు. ఇప్పుడు కూడా మునిసిపల్ ఎన్నికలు పూర్తిచేశాము. అదే మాదిరిగా షుగర్ ఫ్యాక్టరీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి అవుతూనే పంచాయతీ ఎన్నికలున్నాయి. కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ రాగానే ఇవి కూడా పూర్తి చేయబోతున్నాము. అదే మాదిరిగా కరప్షన్ మీద కూడా చాలా క్లియర్‌గా ఉన్నాము. నిన్న కూడా మేము తీసుకున్న యాక్షన్ మీదనే వారు మాట్లాడారు. దానిపైన కూడా ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉన్నది. అదే మాదిరిగా హౌసింగ్ విషయంలో కూడా ఎక్కడా రాజీ లేదు ఐదు లక్షలు లక్ష్యంగా పెట్టము రెండు లక్షలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఐ.ఎ.వై కింద వచ్చినవి కలుపుకుంటే మొత్తం ఏడు లక్షల ఇళ్లు కడుతున్నాము. ఈ సంవత్సరం హౌసింగ్ పాలసీ కింద ఇచ్చిన హౌసెస్‌లో కొంత డబ్బులు పే చేయనివి ఉన్నాయి. కొంతవరకు ఇబ్బందులున్నాయి. అవన్నీ బడ్జెట్లో మాట్లాడుకుందాము. అదే మాదిరిగా యూజర్ ఛార్జెస్ గురించి మాట్లాడారు. ఓవైసీ, ఇంకా మిగతా సభ్యులు మాట్లాడినప్పుడు నాకు ఒక అనుమానం వచ్చింది.

ఈ రాష్ట్రంలో మంచి హాస్పిటల్, మంచి కాలేజ్ ఓవైసీగారు పెట్టుకున్నారు. మహావీర్ హాస్పిటల్‌కు బిల్ క్లింటన్ వస్తారంటే, దాన్ని కూడా తప్పు పట్టే పరిస్థితికి వచ్చారు. అది కూడా ట్రస్ట్ ప్రోగ్రామ్, మనం పెట్టిన ప్రోగ్రామ్ కాదు వారికి అమెరికన్ ఎయిడ్ ఇస్తారు కాబట్టి అక్కడ పెట్టుకుంటామన్నారు. మనది టి.బి. హాస్పిటల్ బాగుంటుంది, రమ్మని అంటే, కాదు మహావీర్ హాస్పిటల్ ప్రోగ్రామ్ పెట్టుకుంటామన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ విషయంలో అంత కంటెమ్ట్ అవసరం లేదు. కాలేజ్ హాస్పిటల్‌ను వారూ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. వేరే వారు మేనేజ్ చేస్తే, ప్రభుత్వం మేనేజ్ చేస్తే, క్రిటిసైజ్ చేసే పరిస్థితి వద్దు. యూజర్ ఛార్జెస్ విషయంలో కామెంట్ చేసే పరిస్థితి కరెక్టు కాదు. యూజర్ ఛార్జెస్ గురించి ఇంతకుమునుపే అనుకున్నాము. హాస్పిటల్స్ కట్టాము, మంచి బిల్డింగ్స్ వచ్చాయి. నేను గుంటూరు పోయి వచ్చాను. ఒక్క సంవత్సరంలో అంజిరెడ్డి అనే వ్యక్తి హాస్పిటల్‌ను పూర్తిగా మార్చారు. ఎన్.ఆర్.ఐ.లు, ఓల్డ్ స్టూడెంట్స్ రూ.2 కోట్లు ఒక్క సంవత్సరంలో మొబిలైజ్ చేసి హాస్పిటల్‌ను బ్రహ్మాండంగా తీర్చిదిద్దారు. ఇచ్చే డబ్బును తగ్గిస్తామని మేము చెప్పలేదు. ఇదేమాదిరి గ్రాంట్స్ ఇస్తూ ఎవరయితే ఎబౌవ్ పావర్టీ లైన్ ఉంటారో వారు

మినిమం ఛార్జెస్ పే చేస్తే అదే హాస్పిటల్‌లో మందులకోసం, డాక్టర్స్ కోసం ఖర్చు చేయడంలో తప్పు లేదు. పేదవారికి మెరుగైన సర్వీసెస్ వస్తాయని మనవి చేస్తున్నాను.

ఈరోజు చాలా పాయింట్స్ చాలామంది మాట్లాడారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ వారు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ఆత్మహత్యల విషయంలో హాస్పిటల్స్‌లో చనిపోయిన వారి లెక్కలలో కలిపి చెప్పారు. అదేమాదిరిగా విజన్ గురించి, కాన్‌స్టిట్యూషన్ గురించి రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. మనం కాన్‌స్టిట్యూషన్‌ను చాలాసార్లు మార్చుకున్నాము. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడిషియరీ, ఎవరెవరు ఏవిధంగా పనిచేయాలో అందులో వ్రాసుకొని ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేసుకున్నాము. మనం లార్జెస్ట్ డెమోక్రసీ ఇన్ ది వరల్డ్‌గా ఉన్నాము. విజన్ వేరు, కాన్‌స్టిట్యూషన్ వేరు. 1975-85 మధ్యకాలంలో పవర్ సర్‌ప్లస్‌గా ఉన్నట్లుగా చెప్పారు. డెవలప్‌మెంట్ ఏమీ చేయకపోతే పవర్ అక్కడే ఉంటుంది. ఇండస్ట్రీస్ పెట్టకపోతే ఎవరికీ బాధలేదు, పవర్ సర్‌ప్లస్‌గానే ఉంటుంది. అప్పటికీ, ఇప్పటికీ జనరేషన్ ఎంతపెరిగిందో మీరు అర్థం చేసుకోవాలి. డెమోక్రసీ గురించి చాలామంది చాలా డిస్కస్ చేయడం జరిగింది. చాలా సంతోషం. డెమోక్రసీలో భిప్రాయాలు ఉండడం చాలా సహజం. డెమోక్రసీలో డిస్కషన్స్ జరిగాక, సూచనలు వచ్చాక మెజారిటీ అభిప్రాయాన్ని గౌరవించడం జరుగుతుంది.

విజన్ డాక్యుమెంట్‌ని ఒకే వ్యక్తి కూర్చొని తయారుచేయరు. ఎక్స్‌పర్ట్స్‌ను పెట్టి, ఇంటర్నేషనల్ ప్రాక్టీసెస్ చూసుకుంటూ, అన్నీ వ్యూలో పెట్టుకొని తయారు చేశాము. ప్రయోజనకరమైన సూచనలు ఇవ్వండి.

అందుకే ఈ రోజు ప్రజలు కూడా ఏ పార్టీ బాగా పనిచేస్తే వారికే అధికారం ఇస్తున్నారు ఆ ప్రజలను దృష్టిలో పెట్టుకొని కొన్ని పాలసీస్ చేస్తాము. దానికి సంబంధించి సజెషన్స్ ఇవ్వవచ్చు కానీ, ఆ సజెషన్స్ బాగుంటే ఇంప్లిమెంట్ చేస్తాము. లేకపోతే వాటిని ఓవర్‌రూల్ చేసి ప్రజల కోసం వెళ్లే పరిస్థితి ఉంటుంది. ఇది మీరు ఆలోచన చేయాలి. ఇంతకంటే ఎక్కువ చర్చ గతంలో ఎప్పుడూ జరగలేదు. మెకన్‌జీ కంపెనీ అల్ ఓవర్ ది వరల్డ్ ఉంది. ఆ కంపెనీని ఆడిట్ చేసేది ఇండియన్. ఒక ఇండియన్ ఆ కంపెనీని ఆడిట్ చేస్తూ రిపోర్టు వ్రాస్తే దాన్ని క్రిటిసైజ్ చేశారు రాజశేఖరరెడ్డిగారు. ఇంకొక విషయం ఆలోచించాలి. విజన్‌కు సంబంధించి 14 టాస్క్ ఫోర్సెస్ వేసి ఎప్పటికప్పుడు కూర్చొని, రెండు సంవత్సరాల కాలం డిబేట్, డిస్కస్ చేసి, మిమ్మల్ని కూడా ఇందులో భాగస్వాములను చేయడం జరిగింది. మీరందరూ డిబేట్, డిస్కస్ చేసిన తరువాత, ఎన్నో మీటింగ్స్ పెట్టి డాక్యుమెంట్ ఫైనలైజ్ చేశాము. అయితే ఇంతకష్టపడి పనిచేసినా దాన్ని గుర్తించకపోగా, చెత్తబుట్టలో పారేయండని చాలా సింపుల్‌గా చెప్పడం జరిగింది. పనికిరాని డాక్యుమెంట్ అని కొట్టివేశారు. విజన్ డాక్యుమెంట్‌ని ఒకే వ్యక్తి కూర్చొని తయారుచేయరు. ఎక్స్‌పర్ట్స్‌ను పెట్టి, ఇంటర్నేషనల్ ప్రాక్టీసెస్ చూసుకుంటూ, అన్నీ వ్యూలో పెట్టుకొని తయారు చేశాము. ప్రయోజనకరమైన సూచనలు ఇవ్వండి. మందుకు పోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేసుకుంటున్నాను. అదే మాదిరిగా జన్మభూమి విషయంలో, గ్రామ సభల విషయంలో ఎవరు వస్తారు? అని కించపరచారు.

ప్రజలు రావాలని కోరుతున్నాను. గ్రామసభలకు ప్రజలు రావాలి ఎవరి కోసం వస్తారు? మహిళలు మంచి ఎండలో మీటింగ్స్‌కు వచ్చారు. ఆ విధంగా ఎండలను కూడా లెక్కచేయకుండా ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర మనం డిబేట్ పెట్టాము. దీనికి మించిన చర్చ ఏముంది? వారు, హౌస్ సైట్స్ కోసం వచ్చారు, పెన్షన్స్ కోసం వచ్చారు, వారు నిజమైన ప్రజలు కాదు అని కించ పరచడం, ఆ రకంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కాంట్రాక్ట్ ఫార్మింగ్ గురించి కొందరు మాట్లాడారు. కాంట్రాక్ట్ ఫార్మింగ్‌లో ఒక పద్ధతి పెట్టాము. కర్ణాటకలో ల్యాండ్ సీలింగ్‌ను కూడా ఎగ్జమ్ట్ చేసి కాంట్రాక్ట్ ఫార్మింగును కార్పొరేషన్‌కు ఇచ్చారు మహారాష్ట్రలో కూడా అదేమాదిరిగా ఇచ్చారు. మన రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల అటవీ భూములను పేదలకు అప్పచెప్పాము. వారిలో యస్.సి.లు, యస్.టి.లు, బి.సి.లు, మహిళలున్నారు. అలాంటి భూములన్నింటినీ వారికి అప్పచెప్పడం జరుగుతుంది.

అందులో చెట్లు పెట్టి, అందులో వచ్చే ఫలసాయం త్వరగా వచ్చే విధంగా చేసి, ఆగ్రో ఇండస్ట్రీస్ పెట్టి ఫుడ్ ప్రాసెసింగ్ చేయడంకోసం కాంట్రాక్ట్ ఫార్మింగ్ పెట్టాము తప్ప మరొకటి కాదు. దీన్ని అపార్థం చేసుకోవలసిన అవసరం లేదు. 40 లక్షల ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ ఉంది. రైతులే షేర్ హోల్డర్స్, వారే పనిచేస్తారు. వారికి ఋణాలు ఇప్పించడం, వారు పండించిన పంటలను ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఇంకా అదాయం వచ్చే విధంగా చేయడం గురించి అలోచిస్తున్నాము. రిలయన్స్ కంపెనీ వారు అదిలాబాద్‌లో 20 ఎకరాల భూమిని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుంటామని అన్నారు. అవి ప్రభుత్వ భూములు. వారికి పట్టా ఇవ్వడం లేదు. రైతులు అక్కడ పనిచేస్తారు. ఇంకా ఏవయినా కంపెనీలు ముందుకు వస్తే వారి ద్వారా పని చేయించుకోవచ్చు. ఏవయినా ఉంటే మీరు కూడా చెప్పండి. పబ్లిసిటీ గురించి కొందరు గౌరవ సభ్యులు మాట్లాడారు. ఎన్నోసార్లు రూ.350 కోట్లు, రూ.350 కోట్లు అని రిపీటెడ్‌గా చెప్పారు. రిపీటెడ్‌గా చెటితే ప్రజలు నమ్ముతారని వారు అలా చెబుతున్నారు.

అధ్యక్షా, అడ్వర్టైజ్‌మెంట్స్ ఎవరూ చదవరు. పేపర్లలో ఆర్టికల్స్ వస్తే అందరూ చదువుతారు. హైదరాబాద్‌లోని కొన్ని పేపర్స్‌ను మేము మేనేజ్ చేసినట్లుగా చెబుతున్నారు. ఆల్ ఓవర్ ది కంట్రీ ఎట్లా మేనేజ్ చేయగలం? మీరు ఎన్నిసార్లు ఢిల్లీలో మాట్లాడినా, ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మాండంగా ప్రభుత్వం నడుస్తోందని అంటే ఎందుకు బాధపడుతున్నారు? ఒకసారి దిగ్విజయ్ సింగ్ తిరుపతికి వచ్చాడు. తిరుపతికి వచ్చి, అన్నీ చూస్తానన్నాడు. రాత్రికి రాత్రి ఫోన్ చేసి వద్దని ఇక్కడి వాళ్లు చెబితే, వెనక్కి తిరిగివెళ్లిపోయాడు. సొంత పార్టీ కాబట్టి ఏమీ అనకుండా వెళ్లిపోయాడు అధ్యక్షా, ఇప్పుడు నాకు అనిపిస్తున్నది, ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులే తెలివైన వారు, ప్రపంచంలో అందరూ అమాయకులు. కాబట్టి మిమ్మల్ని గురించే పత్రికలన్నీ వ్రాస్తున్నాయి. మా గురించి వ్రాయడం లేదని బాధపడుతున్నారు. దానికి నేను ఏమి చేయాలో అర్థం కావడం లేదు ఎక్కడైనా మంచి ఉంటే మంచి ఉందంటారు. నేను పని చేస్తున్నాను అని ప్రజలు గానీ, పత్రికలు గాని నమ్మితే ప్రమోట్ చేస్తారు తప్ప మరొకటి కాదు. ప్రజలు కూడా వాస్తవాల్ని రాసే పత్రికలనే చదువుతారు. అప్పుడే పత్రికలకు క్రెడిబిలిటీ ఉంటుంది. పత్రికలకు క్రెడిబిలిటీ చాలా ముఖ్యం.

తద్వారా వారి సర్కులేషన్ పెరుగుతుంది, ఆ పత్రికలకు ఆదరణ వస్తుందని మనవిచేసు కొంటున్నాను. ఇంకొక మాట చెప్పారు. హైదరాబాద్‌లో బెగ్గర్స్ విషయం గురించి మాట్లాడారు. అధ్యక్షా, దానిని కూడా ఒక ఇష్యూ చేసి మాట్లాడారు. ఎవరయితే బెగ్గింగ్ చేస్తున్నారో వాళ్ల వల్ల ట్రాఫిక్ జామ్ అయి, ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. ఈ రోజున క్లింటన్ వస్తున్నాడని వారిని తొలగించడం లేదు. హోమ్ మినిస్టరుకు ఎప్పుడో చెప్పాను వారిని రిహాబిలిటేట్ చేయమని ఈ రోజున ఎన్‌క్రోచ్‌మెంట్స్ అన్నీ తీసేశాం. ఆ సందర్భంగా షాపులు పోయినవారికి షాపులను, ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించి ఇచ్చాం. అదే మాదిరిగా ఈ బెగ్గర్స్‌ను రిహాబిలిటేట్ చేయాలని చాలా ప్రయత్నాలు చేసున్నాం. ఎలక్షన్స్ సందర్భంగా కొన్ని విషయాలు ప్రజలకు చెప్పిన మాట వాస్తవమే. ఈ సంవత్సరం నేను ఏమీ చేయలేను, వట్టి వట్టి హామీలు ఇవ్వలేను అన్నాను.

మనం కూడ ఫ్రీగా కరెంట్ ఇస్తామని హామీ ఇస్తే ఓట్లు పడతాయని మా పార్టీ నేతలూ సలహాఇచ్చారు. మనం హామీలు ఇవ్వవచ్చు కానీ, తరువాత సమస్య వస్తుంది. కాబట్టి కరెంట్ ఫ్రీగా ఇస్తామని చెప్పను అని చెప్పాను. ప్రచారంలో మీకు "ఫ్రీ కరెంట్ కావాలా", లేక "నో కరెంట్ కావాలా" అని అడిగాను ప్రజలు వాస్తవాలు నమ్మి, మాకు ఓట్లు వేశారు. ఒకవైపు 'మీరు కేంద్ర ప్రభుత్వానికి సపోర్టు చేస్తున్నారు కాబట్టి మీ పలుకుబడి ఉపయోగించి డబ్బులు తీసుకొని రండి' అంటున్నారు, మరొక ప్రక్క గట్టిగా మాట్లాడితే 'మీరు ఢిల్లీని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు' అంటున్నారు. ఇటీవల చూస్తే, ఢిల్లీలో మేము అధికారంలో చేరలేదు, బాల యోగిగారు అంతకుముందే స్పీకర్‌గా ఉన్నారు. కాబట్టి అయినను కంటిన్యూ చేస్తామని ప్రధానమంత్రి అడిగితే దానికి మేము అబ్జెక్షన్ పెట్టలేదు. అధికారం కావాలని మేము ఎప్పుడూ కేంద్రాన్ని కోరలేదు. వ్యక్తిగత సమస్యల గురించి ఎప్పుడూ అడగలేదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు తప్ప, ప్రజల సమస్యలు తప్ప ఇంకొక సమస్యను వాళ్ల దృష్టికి ఎప్పుడూ మేము తీసుకొని పోలేదు. ఇటీవల ఆర్.ఎస్.ఎస్. విషయంలో వారితో డిఫర్ అయ్యాం. బీహార్ ఇష్యూ వచ్చినప్పుడు అది కరెక్టు కాదు అని చెప్పాం. అదే మాదిరిగా కొన్ని సంక్షేమ కార్యక్రమాల్లో రిఫామ్స్ తీసుకొనివస్తే, కొన్ని అభ్యంతరాలు చెప్పడం జరిగింది. ఆ రిఫామ్స్ వల్ల గానీ, లక్డావాలా రిపోర్టువల్ల గానీ రాష్ట్రానికి నష్టం అని ఖచ్చితంగా చెప్పాం. ఆ కమిటీ రిపోర్టులో ఆంధ్రప్రదేశ్‌లో 23 శాతం ఫావర్టీ ఉందని డిసైడ్ చేశారు. దానినే ఇంప్లిమెంట్ చేస్తున్నారు.

దీనివల్ల రూరల్ డెవలప్‌మెంట్ కొరకు వచ్చే డబ్బు, మన రాష్ట్రానికి రావలసిన బియ్యం కోటా తగ్గిపోతుంది. ఒక్క బియ్యం ఇష్యూలోనే 400 కోట్ల రూపాయల ఫైనాన్షియల్ బర్డన్ మన రాష్ట్రం మీద పడబోతుంటే నేను కేంద్రంతో మాట్లాడాను. అలా మాట్లాడితే, బ్లాక్ మెయిల్ చేస్తున్నామంటున్నారు. అడగకపోతే పూర్తిగా అమ్ముడుపోయారని చెపుతున్నారు. మేము కేంద్రంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వంతో చాలా స్పష్టంగా ఉన్నాము. ప్రజా సమస్యల విషయంలో వారితో విభేదించడానికి సిద్ధంగా ఉన్నాం. అదే విధంగా వారితో కార్డియల్ రిలేషన్స్‌తో ముందుకు పోతున్నామని మీకు తెలియచేసుకుంటున్నాను. ఓవైసీగారు మాట్లాడుతూ, ఐ.ఎస్.ఐ. ఎక్స్‌ట్రీమిస్ట్స్ ఇష్యూ గురించి చెప్పారు. హైదరాబాద్‌లో కొందరు ఇటీవల ఆరేడు చోట్ల చిన్న, చిన్న స్మోక్

బాంబులు పెట్టి ప్రజల్ని భయభ్రాంతుల్ని చేశారు. ఆ విధంగా అలజడి సృష్టించడం మంచిది కాదని చెబుతున్నాను. ఈ రోజు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచం మొత్తం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఒక నాలెడ్జి సొసైటీగా గుర్తిస్తోంది. దానివల్ల హైదరాబాద్ వ్యక్తులకు, ఇక్కడ వ్యాపారం చేసుకొనే వారికి వ్యాపారం పెరిగి లాభం వస్తుంది, ఎంప్లాయిమెంట్ పెరుగుతుంది. అలాంటి కీలక పరిస్థితిలో హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడం మన అందరి బాధ్యత. అందుకని ఈ రోజు ఫోటో ఐడెంటిటీ కార్డులను ఈ రాష్ట్ర ప్రజలందరికి ఇచ్చి, ఎప్పటికప్పుడు ఇన్‌స్పెక్షన్ చేయడం చేస్తున్నాం. ఈ తీవ్రవాదాన్ని పూర్తిగా రూపుమాపే వరకు మనం సమైక్యంగా ప్రయత్నం చేయవలసి ఉంది.

ముఖ్యంగా పేదరికాన్ని తీవ్రవాదులు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. కాబట్టి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కొరకు తెలంగాణలోని మహబూబ్‌నగర్, అదిలాబాదు జిల్లాలకు డి.పి.ఎ.పి. కింద స్కీమ్స్‌ను టేకప్ చేస్తున్నాం. ఇంకా అయిదారు జిల్లాల్లో కూడా చేయాలనుకొంటున్నాం. పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ కింద డి.పి.ఎ.పి. స్కీమ్ ద్వారా 486 కోట్ల రూపాయలతో శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, అనంతపురం, మహబూబ్‌నగర్, ఆదిలాబాదు జిల్లాల్లో ఈ సంవత్సరం స్కీమ్స్ గ్రౌండ్ చేస్తున్నాం. ఇది అయిన తరువాత, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో పెట్టాలని ఆలోచిస్తున్నాం. ఈ విధంగా పేదరికాన్ని తగ్గించి వయలెన్స్ మార్గంలో ఉన్నవారికి చెక్ పెడుతున్నాం. అలాగే, సంక్షేమ కార్యక్రమాల్ని పెద్ద ఎత్తున చేపట్టుతున్నాం. డి.ఎఫ్.ఐ.డి.ఎ ద్వారా రూ.330 కోట్లతో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్ని కూడా స్టార్ట్ చేశాం. ఎ.పి.అర్బన్ పావర్టీ ఎరాడికేషన్ కింద రూ.700 కోట్లు 32 క్లాస్-1 టౌన్స్‌కి ఇచ్చి,అక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు కంప్లీట్ చేస్తున్నాం. ఆ విధంగా ఎక్కడికక్కడ డబ్బుల్ని మొబిలైజ్ చేసుకొంటూ పేదరిక నిర్మూలన కోసం ముందుకు పోతున్నాం.

ఇప్పుడే ఎం.ఐ.ఎం. పార్టీ నుంచి ఓవైసీ బ్రదర్స్ వచ్చి కొన్ని విషయాలు చెప్పారు. ఎక్కడా మీకు అన్యాయం జరిగే ప్రసక్తి లేదు అని చెప్పాను. మదర్సా స్కూల్ విషయంలో అనవసరంగా అధికారులు రాత్రనక, పగలనక వేధింపులకు గురి చేస్తున్నారని వారు చెప్పారు. బిల్ క్లింటన్ ప్రోగ్రామ్ అయిన తరువాత మీతో మాట్లాడుతాను, మీరు కూడా కోఆపరేట్ చేయాలని చెప్పాను. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఐ.ఎస్.ఐ., ఎక్ట్రిమిస్ట్స్ గానీ ఇక్కడ వయెలెన్స్ క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేసినపుడు మీరు కూడా సహకరించాలని వారిని కోరాను. వారు కూడా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు ఓవైసీ గారు డ్రింకింగ్ వాటర్ విషయం చెప్పారు. సింగూరు ప్రాజెక్టునుండి వాటర్‌ను పూర్తిగా వాడుకోవాలని, ఏ.పి. ప్రాజెక్టు-111 కింద కృష్ణా వాటర్‌ను హైదరాబాద్‌కు తీసుకొని రావాలని చెప్పారు. కృష్ణా వాటర్‌ను హైదరాబాద్‌కు తీసుకొని రావడం గురించి వరల్డ్ బ్యాంక్‌తో డిస్‌కషన్స్ జరిగాయి. అయితే వరల్డ్ బ్యాంకు రేటు పెంచుకొని వయబుల్ చేయమంటున్నారు. ఒకేసారి రేటు పెంచాలని నెగోషియేట్ చేస్తున్నాము. హైదరాబాద్ ఎం.ఎల్.ఏ.లు అందరితో కలిసి మాట్లాడి ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచన చేస్తామని తెలియచేస్తున్నాను. అదే కాకుండా లా అండ్ ఆర్డర్ గురించి ఓవైసీగారు మాట్లాడుతూ, 'మాధవరెడ్డి

గారిని హత్యచేస్తే కాపాడలేకపోయారు, ప్రజలను ఏ విధంగా కాపాడుతారు' అన్నారు. ప్రపంచమంతా తీవ్రవాదం ఏవిధంగా ఉందో మీరు చూస్తున్నారు. మీ అందరి సహకారం కోరాము. మూడు గంటల డిస్కషన్ పెడదామన్నారు. 24 గంటలూ ఎవరు వచ్చి చంపుతారో? అని అలోచిస్తూ పోతే చాలా కష్టం. మనుషులను చంపడం తప్ప వేరే కార్యక్రమం లేని తీవ్రవాదులను ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించకపోతే ప్రజాస్వామ్యానికే ముప్పు వస్తుంది. గన్‌తో రాజ్యం ఏలుతామనే అవుట్‌డేటెడ్ సిద్ధాంతం పట్టుకొని ముందుకు పోయే వారి విషయంలో కఠినంగా ఉంటున్నాము. ఇలాంటి హింసాత్మక సంఘటనలను సపోర్టు చేస్తే మనం చాలా వెనుకబడి పోతాము. లా అండ్ ఆర్డర్ గురించి మైనారిటీ ఇష్యూల గురించి కొన్ని రెయిజ్ చేశారు. అవన్నీ ఏమి చేయాలో ఆలోచిస్తానని తెలియచేస్తున్నాను.

ఇకపోతే బలిమెల ప్రాజెక్టు గురించి, మూర్తిగారి విషయం గురించి అడిగారు. బలిమెల ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు ఏపీ-ఒరిస్సాకు సంబంధించింది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం చాలాసార్లు వెరిఫై చేసింది. రిపీటెడ్‌గా మళ్లీ మళ్లీ అడుగుతున్నారంటే ఏదో ఒక విధంగా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనో, లేక బురద చల్లాలనో ఉద్దేశం తప్ప ఇంకొకటి కాదు. కృష్ణపట్నం విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాము. రెండు కంపెనీల కొటేషన్ చూచిన తరువాత రాష్ట్రానికి లాభం కలుగుతుందనే ఉద్దేశ్యంతో వారికి ఫైనలైజ్ చేశాము. ఆ కండిషన్స్ ప్రకారమే ముందుకు పోతున్నాము. మనం మెయిన్‌టెయిన్ చేసిన తరువాత ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. రాబోయే రోజులలో బాగా ఇంప్రూవ్‌మెంట్ అయ్యే పరిస్థితి ఉంటుంది.

ఇంద్రసేనారెడ్డిగారు చాలా ప్రజా సమస్యలు చెప్పారు. తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఆదరణ, ముందడుగు, చైతన్యం, చేయూత వంటి ఈ కార్యక్రమాలన్నీ డిస్‌కంటిన్యూ చేశామని అన్నారు గానీ తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తాము. పాలసీల్లోని లొసుగులు అన్ని రెక్టిఫై చేసి ముందుకు తీసుకొని పోతాము. ఈ రోజు వోట్ ఆన్ అకౌంట్ తీసుకొని జీరో బేస్డ్ బడ్జెట్ పెట్టాలని అనుకొన్నాము. ఎందుకంటే ఆర్థిక ఇబ్బందులున్నాయి. ఒకప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు లేవు. ఇప్పుడు మనం చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి. ఈ సంవత్సరం పి.ఆర్.సి.కి 17 వందల కోట్ల రూపాయలు అదనంగా పే చేయాల్సి ఉంది. దేశంలో మనకంటే అధ్వాన్నంగా ఉన్న రాష్ట్రాలు ఉన్నాయి. ఇదే అసెంబ్లీలో కూర్చొని సి.పి.ఎం. వారు పోరాడారు. మరి, వారి వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం పరిస్థితి చూస్తే ఏమైపోతుందో అర్థం కాని భయంకర పరిస్థితి ఉంది. వారు ఏటా 4 వేల కోట్లు స్మాల్ సేవింగ్స్ నుంచీ ఋణం తీసుకుని, 16, 17 శాతం వడ్డీ పే చేయవలసిన పరిస్థితి. అది కూడా ఎలా ఉందంటే అప్పులు తీసుకొని రీపేమెంట్ చేయవలసి ఉంటుంది. దానిని ప్రతిసారి మొబిలైజ్ చేసి కట్టాల్సిన డబ్బులను ఎడ్‌జస్ట్ చేసుకొని తిరిగి డబ్బులు వస్తే ఇస్తారు. అందులో 75 శాతం మనకు ఇచ్చి 25 శాతం కేంద్రం తీసుకొంటారు. అక్కడ క్రైసిస్ డెట్‌ట్రాప్‌కు పడిపోయే పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి డిఫరెంట్‌గా లేదు. మనమంతాకూడా కూర్చొని ఆలోచిస్తే తప్ప ఇందులోనుండి బయటపడే పరిస్థితి లేదు. అందుకని మొట్టమొదటిసారిగా భారతదేశంలో జీరో బేస్డ్ బడ్జెట్ గురించి ఆలోచిస్తున్నాము.

ఈరోజు కేంద్రం కూడా జీరో బేస్డ్ బడ్జెట్ గురించి ఙమాట్లాడినా, ఇంప్లిమెంట్ చేయలేదు. మనం ఈ అసెంబ్లీ సెషన్ కాగానే డిపార్ట్‌మెంట్ వారీగా చర్చించబోతున్నాము. మనకు సుమారు 11 వేల మంది డిస్‌బర్స్‌మెంట్ ఆఫీసర్స్ ఉన్నారు. వీరంతా డిఫరెంట్ ఏరియాలలో తమ సర్వీసులు అందిస్తున్నారు. వీరందరికీ ఎకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని, ఓపెన్‌మైండ్‌తో ఆలోచించి, కార్యక్రమాలు బెటర్ రిజల్ట్స్ ఇస్తాయో వాటిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నిస్తాం. ఇంత ఓపెన్‌గా పాలసీ గురించి చెప్పిన తరువాత గవర్నరుగారి తీర్మానం మీద అపోజిషన్ పార్టీలు అపోజ్ చేయాల్సిన అవసరం లేదు. ఇంతకంటే మంచి ప్రాజెక్టు ఉంటే దీని విషయంలో మీరు డిఫర్ అయితే నాకు సంతోషమే. ఇది కరక్టు డెరెక్షన్ అనుకుంటే గవర్నరుగారి తీర్మానానికి పూర్తి ఆమోదం తెలపండి. దీని తరువాత జీరో బేస్డ్ బడ్జెట్ ఉంది. మీరంతా సహకరించండి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంకోసం మనమంతా ముందుకు పోదాము. దానికి మీరంతా పూర్తిగా సహకరించాలని కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.



పిల్లలు, వారి తల్లిదండ్రులతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి

ఇప్పటి తరంతో పాటు పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకున్నాం!

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం

19 ఫిబ్రవరి, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద 9 మంది సభ్యులు మాట్లాడారు. చివరికి పురుషోత్తమరెడ్డిగారు అందరి స్పీచ్‌ల కంటే బాగా రక్తికట్టించారు. అయితే వారి అనుభవానికి, పనికి వచ్చే సూచనలు ఉంటే తప్పకుండా తీసుకుంటాను. నేను ఎప్పుడూ ఓపెన్ మైండ్‌తో ఉంటాను. కొత్తగా ఎన్నికలు జరిగిన తరువాత ప్రతి సంవత్సరం బడ్జెట్ సెషన్ కంటే ముందు గవర్నర్ గారి ప్రసంగం మీద చర్చ జరగాలి. దీనిలో ప్రభుత్వ పాలసీని ప్రొజెక్టు చేస్తాము. ప్రపంచంలో అందరికి తెలుసు, గవర్నరు స్పీచ్ మీద "రంగరాజన్ గారు చాలా బాధపడిపోయారని" చాలా మంది మాట్లాడుతున్నారు.

ఈ సంవత్సరం ఏమేమి చేయబోతున్నామో ప్రభుత్వం పాలసీని వారు చదివి వినిపించారు. చాలా క్లియర్‌గా ప్రభుత్వపు విజన్, భవిషత్తులో ఏమి చేయబోతున్నాం? త్రస్టు ఏరియాస్ ఏవిధంగా ఉన్నాయి? భవిష్యత్తులో మనం ఏ విధంగా ముందుకు పోవాలనే విషయాన్ని వారు చెప్పడం జరిగింది. పాలసీస్ కానీ, ప్రోగ్రామ్స్ కానీ ప్రొజక్షన్సు కానీ పేదరికాన్ని ఏ విధంగా

నిర్మూలించాలి? రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఏ విధంగా డెవలప్ చేయాలి? వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా ఏ విధంగా అభివృద్ధి చెందాలి? పేదరికాన్ని నిర్మూలించడం కోసం సంక్షేమ కార్యక్రమాలు కాకుండా దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలి? ఇవన్నీ ప్రసంగంలో ప్రస్తావించాం.

దీనిపై చాలా మంది మాట్లాడుతూ వారి పార్టీ పాలసీలు చెప్పారు తప్ప ఫెయిర్‌గా ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై ఎవరూ చెప్పలేకపోయారు. ఓవైసీగారు లండన్‌లో చదివి వచ్చారు కానీ, ఆయన మాట్లాడిన విషయాలు చూస్తే కొన్ని కొన్ని విషయాల్లో కాంటెప్ట డెవలప్ చేసుకున్నారు అనిపిస్తుంది. ఆయన స్పీచెస్ అన్నీ చూశాను, ఆయన ఒకే దారిలో పోతున్నారు తప్ప కొంచెము కూడా బయటకు రాలేకపోతున్నారు. కానీ అది వాళ్ల తప్పు కాదు. వారి ప్రక్కన నరసింహయ్యగారు ఉన్నారు.. నరసింహయ్యగారి ఇన్‌ఫ్లూయెన్స్ వారి మీద పడుతోంది. ఆ ప్రక్కన లక్ష్మణ్ గారు ఉన్నారు. ఇక్కడ మాత్రం అందరూ సయోధ్యగానే ఉంటారు, బయట రాజకీయం చేస్తారు. ఇక, మేజర్ అపోజిషన్ పార్టీని చూస్తుంటే, నాకు ఒక్కొకసారి జాలి వేస్తుంది. ఆ పార్టీ నుంచి పురుషోత్తమరెడ్డిగారు మాట్లాడుతున్నారు. పురుషోత్తమురెడ్డిగారూ అపోజిషన్ పార్టీ లీడరు. ఇక్కడ అసెంబ్లీ జరుగుతూ ఉంటే, ఇక్కడ కూర్చోకుండా. ఒక నియోజకవర్గానికి వెళ్లిపోయి ఏ విధంగా ఆఘాయిత్యాలు సృష్టిస్తున్నాడో ఏమి చేయబోతున్నాడో....

5 సంవత్సరాలు ఈ అసెంబ్లీని నడిపించాను. అప్పుడు మీ లీడర్ ఒకరు ఇక్కడ ఉండేవారు. చేతులు, కాళ్లు ఊపి వారు ఎన్నో సమస్యలపై మాట్లాడారు. ఆవన్నీ న్యూస్‌లో చూపించారు. వారు అడ్రస్ లేకుండా ఓడిపోయారు. మీరు మాట్లాడేది, మేము మాట్లాడేదీ మరియు ఫీల్డ్‌లో జరిగేది ప్రజలు చూస్తున్నారు. ఏది సరైందో వారే నిర్ణయిస్తారు. బై ఎలక్షన్స్ రిజల్ట్స్ ఈ నెలలోనే వస్తాయి. ఎవరేమిటో ఆరోజు చూస్తాము. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు. దానికి మీ మీద నాకు జాలి వేస్తోంది. ఇవన్నీ నేను చెబుతాననే భయంతో ముందుగానే మీరు ప్రిపేరై ఈ విధంగా చేస్తున్నారు. క్రిటిసిజం కోసమే అపోజిషన్ పార్టీలు ఉన్నాయని భావించటం వల్లనే సమస్యలన్నీ వస్తాయి. మేము 14 స్టేటజీలపైన పేపర్స్ ఇచ్చాము. ప్రభుత్వం ఇంత ట్రాన్స్‌పరెంట్‌గా వీటిన్నింటినీ మీ ముందు పెడితే వాటి మీద డిస్కస్ చేయకుండా కౌంటర్‌గా బ్లాక్ పేపర్ పబ్లిష్ చేసే పరిస్థితికి వచ్చారంటే ఏమనాలో నాకు అర్థం కావటంలేదు. మీరు కావాలనుకుంటే 14 బ్లాక్ పేపర్స్ ఇవ్వండి, అభ్యంతరంలేదు. మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో బ్లాక్‌లిస్టులో పెట్టారు, ఇకపై శాశ్వతంగా బ్లాక్‌లిస్టులో పెడతారు. మీ ఆలోచనా విధానమే ఆ రకంగా ఉంది. నేను ఎన్నోసార్లు చెప్పాను.

కనీసం పాజిటివ్‌గా ఆలోచించండి, రాష్ట్రం కోసం ఆలోచించండి, మంచి సూచన ఇవ్వమన్నప్పటికీ ఏవిధంగా మమ్మల్ని క్రిటిసైజ్ చేయాలి? ఏవిధంగా మా స్ఫూర్తికి తూట్లు పొడవాలనే తప్ప మరొకటి కనపడటంలేదు. మీకు పాజిటివ్ దృష్టి వచ్చేవరకు, మీకు మంచి జరిగే అవకాశమే లేదు. కన్‌స్ట్రక్టవ్ క్రిటిసిజమ్ ఉంటుందని అనుకున్నాను, కన్‌స్ట్రక్టవ్ సూచనలు ఇస్తారని అనుకున్నాను, కానీ ఇవ్వలేదు. స్వామి వివేకానంద ఎప్పుడో **we are responsible**

for what we are and whatever we wish ourselves to be. We have the power to make ourselves. However, what we are now has been the result of our past action. It certainly follows that whatever we wish to be in future can be produced by our present actions. So, we have to know how to act. పురుషోత్తమరెడ్డిగారికి చెప్పేదేమంటే ఆరోజు ఆ విధంగా చేశారు కాబట్టే ఈనాడు దేశం, రాష్ట్రం అనుభవిస్తున్నది. ఈరోజు ఇక్కడ కూర్చున్నవారందరూ చైనా, వియత్నాం దేశాలు వెళ్లిరావాలని నేను చాలా సందర్భాలలో చెప్పాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ప్రభుత్వం తరఫున కనీసం ఫ్లోర్ లీడర్సును అయినా తీసుకెళ్లవచ్చు కదా సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నాకేమీ అబ్జక్షన్ లేదు. చైనా, వియత్నాం వంటి కొన్ని కమ్యూనిస్ట్ దేశాలు చూడాలి. వారు ఏవిధంగా చేస్తున్నారు, ఏవిధంగా పోతున్నారని ఒక్కసారి గమనించాలి. 10 సంవత్సరాలలో మన ఇండియాలో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ ఎంతైతే వచ్చిందో, అంత చైనాలో ఆరు నెలల్లో, అంతకంటే తక్కువ రోజుల్లో వచ్చింది. కమ్యూనిస్ట్ ఫ్రెండ్స్ నిన్న మాట్లాడారు. గతంలో వారు చైనా గురించి మాట్లాడని రోజు ఉండేది కాదు. కాని ఇప్పుడు భయపడిపోయి, చైనాగురించి మాట్లాడవద్దని అంటున్నారు. చైనాలో తీసుకుంటున్న చర్యలు ఇక్కడ తీసుకుంటుంటే ఎందుకు భయపడిపోతున్నారు? చైనా మాత్రం అభివృద్ధి కావాలి, భారతదేశం అభివృద్ధి కాకూడదు. మన దేశం మాత్రం పేదరికంలో ఉండాలని వారు కోరుకుంటున్నారు. మీలో మార్పు వచ్చే పరిస్థితి కనపడటంలేదు. ఇటీవల చైనావారు ఉత్పత్తి చేసిన బ్యాటరీలు 60 పైసలకు, 70 పైసలకు, రూపాయికి దొరికే పరిస్థితి వచ్చింది. అన్ని రకాలుగా ఉత్పత్తిని పెంచి, లేబర్‌ను కంట్రోల్ చేసి బ్రహ్మాండంగా అభివృద్ధి దిశలో పోతుంటే ఇంకా ఇండియాలో ఆ పరిస్థితులు కనపడటం లేదంటే నిజంగా బాధాకరం. రాబోయే రోజులలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌కు చాలా ప్రాధాన్యత ఇవ్వాలి. మన కళ్లముందు సంస్థలు, వార్తా పత్రికలు ఎంతో ప్రగతి సాధిస్తున్నాయి. దూరదృష్టితో ఆలోచించినవారే నేడు మనగలుగుతున్నారు. నేను విజన్ 2020 డాక్యుమెంట్ తయారుచేస్తే దానిని కూడా వక్రీకరించే ప్రయత్నం చేశారు. ఒక కుటుంబం, ఒక రాష్ట్రం, ఒక కార్పొరేషన్, ఒక కంపెనీ ఏదైతే దూరదృష్టితో ఆలోచించగలుగుతుందో దానికే భవిష్యత్తు ఉంటుంది. ఎవరికైతే ఆ దూరదృష్టి ఉండదో వారికి సమస్యలు వస్తాయి. ఈ ఉద్దేశ్యంతోనే విజన్ 2020 తయారు చేశాము. ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం విజన్ 2020 తయారు చేసిన తరువాత ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు విజన్ 2020 తయారు చేసే పనిలో కూర్చున్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను విజన్ డాక్యుమెంట్ తయారు చేయమన్నారు. ఇది మాకెంతో గర్వకారణం.

ఈ విజన్ 2020లోని టార్గెట్స్, అప్రోచ్ తప్పు అయితే చెప్పండి అందరం కలసి ఆలోచిద్దాం, కరెక్ట్ చేద్దాం. అలా చెప్పకుండా ఈ డాక్యుమెంట్ అంతా ఫార్స్, దానిని చూడాల్సిన అవసరమే లేదని అంటే అది వితండవాదం తప్ప మరొకటి కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి క్లియర్ కట్ విజన్

ఉంది, దూరదృష్టితో ఆలోచిస్తున్నాము. దూరదృష్టితో ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం అవసరమైతే కొన్ని త్యాగాలు చేయమంటే, దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం మనందరం దూరదృష్టితో సమిష్టిగా ఆలోచించి ఏవిధంగా ముందుకు పోవాలో ఎన్నో సందర్భాల్లో చెప్పాను. విజన్ తరువాత హ్యూమన్ రిసోర్సెస్‌ను డెవలప్ చేసుకోవాలి. నాలెడ్జ్ సొసైటీ వచ్చింది. పాత రోజుల్లోలాగానే ఉండాలంటే కుదరదు. చాలా మార్పులు వస్తున్నాయి. ఎకానమీలో 1950-51 నుంచి 1990-91 మధ్య చాలా మార్పులు వచ్చాయి. ఇటీవల ఇండియా టుడేలోని ఆర్టికల్ చూస్తే అల్ ఇండియా లెవెల్లో జి.డి.పి, కంట్రిబ్యూషన్ 1950-51లో అగ్రికల్చర్ సెక్టార్లో 55.4, ఇండస్ట్రీలో 31.8, సర్వీసెస్‌లో 12.8. అదే 1990-91 వచ్చేసరికి అనగా 40 సంవత్సరాల్లో అగ్రికల్చర్ 30.95, ఇండస్ట్రీ 25.4కు తగ్గగా సర్వీసెస్ సెక్టార్ 43.7కు పెరిగింది. అదే 1999-2000 సంవత్సరానికి వచ్చేసరికి అగ్రికల్చర్ 25.5, ఇండస్ట్రీ 22.1 కాగా సర్వీసెస్ 52.4గా ఉంది. ఇండియాలో జి.డి.పి. కంట్రిబ్యూషన్‌లో 52.4 సర్వీసెస్ కంట్రిబ్యూట్ చేస్తున్నది. ఈ సర్వీసెస్ సెక్టార్‌ను ఉపయోగించుకుని ఏవిధంగా ఎంప్లాయ్‌మెంట్ చేయగలము? ఏవిధంగా వెల్త్ క్రియేట్ చేసుకోగలం? పేదరికం ఏవిధంగా నిర్మూలించగలం? అని ఆలోచించాలి.

విజన్ తరువాత హ్యూమన్ రిసోర్సెస్‌ను డెవలప్ చేసుకోవాలి. నాలెడ్జ్ సొసైటీ వచ్చింది. పాత రోజుల్లోలాగానే ఉండాలంటే కుదరదు. చాలా మార్పులు వస్తున్నాయి.

ఈ విధంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఈ సర్వీసెస్ సెక్టారును ఏవిధంగా ఇగ్నోర్ చేయగలం? ప్రభుత్వం ఆవిధంగా ఆలోచించే ఎడ్యుకేషన్‌కు ప్రిఫరెన్స్ ఇచ్చాము. రాబోయే రోజుల్లో ఏ రాష్ట్రం, ఏ దేశం విద్యాపరంగా ముందుకు పోతుందో వారికే భవిష్యత్తు ఉంటుంది. డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గించాలని, బెటర్ లిటరసి రేటు, బెటర్ ఎన్‌రోల్‌మెంట్ రావాలని ఎన్నో కార్యక్రమాలు చేపట్టాము. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను ఎంత బాగా ముందుకు తీసుకుపోగలిగితే అంత అభివృద్ధి వస్తుందనే ఉద్దేశ్యంతో ఎన్నో వేల మంది టీచర్స్‌ను రిక్రూట్ చేశాము. కాంగ్రెస్ హయాంలో టేకప్ చేయని టీచర్స్ రిక్రూట్మెంట్ మేము టేకప్ చేశాం. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విషయంలో, టీచర్స్ రిక్రూట్మెంట్ విషయంలో క్లియర్ కట్ పాలసీ పెట్టుకుని 5 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలనందరినీ స్కూలుకు పంపించాలనే ఆలోచనతో ముందుకువెడుతున్నాను. వెనుకబడిన ప్రాంతాల్లో ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. జనావాసాలకు ఒక కిలోమీటరు లోపల స్కూల్స్ ఓపెన్ చేయటం, టీచర్స్ సరిగా పనిచేయనట్లయితే వారి పెర్ఫామెన్స్ ఏ విధంగా పెంచాలి?మొదలైనవన్నీ ఆలోచిస్తున్నాము. మండల రిసోర్స్ పర్సన్స్‌ను పెట్టి వీటన్నింటికీ నిర్దిష్టంగా లక్ష్యాలను పెట్టాలని అనుకుంటున్నాము.

అయితే మొత్తం చేశామని మేము ఎప్పుడూ చెప్పడం లేదు. క్వాలిటీ పెరిగిందని చెప్పడం లేదు. ఆ లక్ష్యాలతో ప్రారంభించాం. ఇటీవల అక్షర సంక్రాంతి ప్రోగ్రాంను పెట్టాం. అది నాకు గర్వకారణం. అడల్ట్ ఎడ్యుకేషల్లో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఫలితాలు రాకపోతే

అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల ఈరోజు 60 లక్షల మంది ఎన్యూమరేట్ అయ్యారు. ఇంతకు ముందు ఓవైసీ గారు మాట్లాడుతూ, 'వీళ్లంతా చదువుతారా? సంతకం చేస్తారా?' అని అన్నారు. సంతకం చేయడం, చదవడం, వ్రాయడం రావాలనేదే మన ఉద్దేశ్యం. పోస్ట్ లిటరసీ ప్రోగ్రాం తీసుకోవాలని, వీళ్లను హై లెవల్‌కు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రోగ్రామును స్టార్ట్ చేయడం జరిగింది. వీరు నిజంగా చదువుకుంటున్నారా అని పలుసార్లు పర్యటనలకు వెళ్లినపుడు పరీక్షించాను. వారు బ్రహ్మాండంగా చదివే పరిస్థితికి వచ్చారు.

సుమారు అరవై లక్షల మందిలో మొదటి ఫేజులో నలభై లక్షల మందికి తొమ్మిది కోట్లో, పది కోట్లో ఖర్చు చేసి బ్రహ్మాండంగా ముందుకు పోయేలా చేశాం. డ్వాక్రా గ్రూపుల వారు ఒక్కొక్కరు పది, పన్నెండు మందికి చదువు చెబుతూ, ఒక్క రూపాయి కూడా ఆశించకుండా రోజూ రెండు గంటలపాటు చదువు చెబుతున్నారు. ఈరోజు నలభై లక్షల మందిని తయారు చేయగలిగాం. ఇంకా పదహారు నుంచి యాభై సంవత్సరాల వయసు లోపు వారు ఒక కోటి మంది ఉన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం జరగాలి. దీన్ని మనం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. చదువుకున్న ప్రతి ఒక్కరూ కూడా మరొకరికి చదువు చెప్పాలి, ఆవిధంగా చేసినప్పుడే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఈరోజు కొన్ని దేశాలైతే సైన్స్ అండ్ టెక్నాలజీకి ప్రాధాన్యతను ఇస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి ఈరోజు మన రాష్ట్రంలో 29.3 శాతం మంది గ్రాడ్యుయేట్స్ ఉంటే ఐర్లాండ్ లాంటి చిన్న దేశాలు 60 నుంచి 70 శాతం వరకు వెళ్లాయి. ఈరోజు మన రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీలు ఎందుకు ఓపెన్ చేశారని మాట్లాడుతున్నారు. దీనివల్ల క్వాలిటీ ఇంప్రూవ్ చేశారా? అని అంటున్నారు. తప్పకుండా క్వాలిటీ ఇంప్రూవ్ అవుతుంది, అయి తీరుతుంది. వీటన్నింటినీ మనం ప్రైవేటు సెక్టారులో పెట్టాం. ప్రతి రెవెన్యూ డివిజనులో ఒక ఇంజినీరింగ్ కాలేజీని పెట్టించాం. ఒకప్పుడు రాష్ట్రంలో 30 ఇంజినీరింగు కాలేజీలుంటే సీట్లు దొరకక తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లి కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు. ఈరోజు మన రాష్ట్రంలో 70కి పైగా ఇంజినీరింగు కాలేజీలు వచ్చాయి. ఈవిధంగా రావడం వల్ల ఇక్కడే చదువుకునే పరిస్థితి వచ్చింది. ఇంకా ఎక్కువగా కాలేజీలు రావడానికి అవకాశం ఉంది. ఇది మనకు గర్వకారణం కాదా అని అడుగుతున్నాను. మన దగ్గర మెడికల్ కాలేజీలు లేకుంటే వేరే రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉండేది. అక్కడ చదువుకుని విదేశాలకు వెళ్లారు. ఈరోజు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీని ఇచ్చాం. డెంటల్ కాలేజీలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేశాం. సైన్స్ అండ్ టెక్నాలజీలో ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది. దీనివల్ల ఎన్నో లాభాలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. చాలా మంది మాట్లాడుతూ, వీళ్లంతా ఏమి చేస్తున్నారని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని మనం అయిదు సంవత్సరాల్లో బాగా ప్రమోట్ చేయడం వల్ల మన రాష్ట్రంలో చదువుకుని ఇక్కడి నుంచి చాలామంది విదేశాలకు వెళ్లారు. ఈరోజు సిలికాన్ వ్యాలీలో 2.50 లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుంటే, అందులో 80వేల మంది కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వారంటే అది మనకు గర్వకారణం కాదా? అని అడుగుతున్నాను. వారందరూ ఇక్కడికి రావాలని కోరుకుంటున్నాను. టెక్నాలజీతో, పెట్టుబడితో వాళ్ళు మన రాష్ట్రానికి తిరిగి వస్తారని ఆశిస్తున్నాను.

ఈరోజు హెల్త్‌కు సంబంధించి చాలా ఇబ్బందులున్నాయి. ఈరోజు డాక్టర్లంతా పట్టణాలకు పరిమితమై గ్రామాలకు పోవడం లేదు. దానివల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. రూరల్ ఏరియాస్‌కు, అర్బన్ ఏరియాస్‌కు డిఫరెన్స్ చూస్తే, ఒక లక్ష బెడ్స్ అర్బన్ ఏరియాలో ఉంటే, దానికంటే తొమ్మిది రెట్లు తక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. అర్బన్ ఏరియాల్లో కంటే ఏడు రెట్లు తక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లున్నారు. ఈరోజు మనం రూ.1,350 కోట్లు పెట్టి ఆసుపత్రుల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్టప్ చేశాం.

అన్ని రెఫరల్ హాస్పిటల్స్‌కు ఎంఎల్ఎలను ఛైర్మన్లుగా పెట్టాము. మీరు ఇంట్రెస్ట్ తీసుకొని యూజర్ ఛార్జెస్‌ను కలెక్ట్ చేసి, ఆ డబ్బులను హాస్పిటల్స్ కోసం ఖర్చుపెట్టుకుంటూ సామాన్య మానవునికి కూడా మెరుగైన వైద్య సేవలందించమని కోరుతున్నాను. సామాన్య మానవునికి మెరుగైన వైద్య సేవలందించడానికి మనమంతా కృషి చేయాలి. డబ్బులున్న వారికే కార్పోరేట్ హాస్పిటల్స్ అందుబాటులో ఉండగా, సామాన్య మానవునికి ప్రభుత్వ హాస్పిటల్సే ఆధారం. వాటిని ఇంకా ఇంప్రూవ్ చేయవలసి ఉంది. దానికోసం అన్ని రిసోర్సెస్‌ను మొబిలైజ్ చేసి, యూజర్ ఛార్జీలను కలెక్ట్ చేసి, పలు సర్వీసులను కాంట్రాక్ట్ పద్ధతిన చేయబోతున్నాం.

అధ్యక్షా, పాపులేషన్ కంట్రోలుకు ఒక నిర్దిష్ట పాలసీని పెట్టుకున్నాం. ఈరోజు పాపులేషన్ కంట్రోల్ చేసుకోవలసిన ఆవసరం ఉంది, విజన్-2020లో పాపులేషన్ గ్రోత్ రేటును 0.83 శాతంగా పెట్టుకున్నాము. ఈరోజు 1.30 శాతానికి వచ్చాం. ఆల్ ఇండియా లెవెల్లో కేరళ, తమిళనాడుల తర్వాత మనమే ముందున్నాం. పాపులేషన్ కంట్రోల్ సక్సెస్ కావాలంటే ఇనిస్టిట్యూషనల్ డెలివరీస్‌ను పెంచాలి. స్పేసింగ్ మెథడ్, చైల్డ్ హెల్త్, ఇమ్యూనైజేషన్ లాంటి కార్యక్రమాలు తీసుకోవాలి. అదే విషయాన్ని గవర్నర్స్ అడ్రస్‌లో చాలా స్పష్టంగా చెప్పాం. ఎయిడ్స్ గురించి కూడా చర్యలు తీసుకోవలసి ఉంది. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లోనే ఈ వ్యాధి అధికంగా ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇది ఎక్కువగా ఉంది. దీన్ని కంట్రోలు చేయడానికి నిర్ధిష్టమైన విధానాన్ని పెట్టుకున్నాం. పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం దీన్ని కంట్రోలు చేసే విషయంలో మనం కొంత మెరుగైన పరిస్థితిలో ఉన్నాం. రాబోవు నాలుగైదు సంవత్సరాల్లో దీన్ని పూర్తిగా కంట్రోలు చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాం.

అధ్యక్షా, రాష్ట్రంలో పావర్టీ ఎరాడికేషన్ కోసం ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందని చాలామంది బల్ల గుద్ది మరీ అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఖర్చు చేసే డబ్బులే కాకుండా, మరో రూ.3,350కోట్లు రాబోవు నాలుగైదు సంవత్సరాల్లో ఖర్చు పెడతాం. ఆరు జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం కోసం రూ.550 కోట్లు వచ్చాయి. 32 మున్సిపాలిటీలకు రూ.735కోట్లు శాంక్షన్ చేయించాం. మిగిలిన అన్ని వెనుకబడిన మండలాలకు సుమారు రూ.2 వేల కోట్లు అదనంగా వస్తోంది. ఇవిగాక తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీ వర్గాల కోసం పాటుపడుతోంది. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్సును ఒకసారి ఉదాహరణగా తీసుకుని చూస్తే, ఈ సంవత్సరం ఎస్ఎస్‌సిలో 80 శాతం

ఫలితాలు వచ్చాయి. అదేవిధంగా ఇంటర్మీడియేట్‌లో 62శాతం, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఎస్ఎస్సిలో 72 శాతం ఫలితాలు వచ్చాయి. స్టేట్ యావరేజ్ కంటే బ్రహ్మాండంగా ఫలితాలు వచ్చాయి.

రాబోయే రోజుల్లో విద్యకు ఇంకా ఎక్కువగా ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది. చైతన్యం, ముందడుగు, అదరణ, రోష్ని వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసే సమస్యే లేదు. వీటిని ఇంకా పకడ్బందీగా చేయబోతున్నాం. మైనారిటీలకు సంబంధించిన పథకాలను, కార్యక్రమాలకు గతంలో స్వల్ప బడ్జెట్ ఉండేది. అయితే, మేము దాన్ని పెంచాం. ఇటీవల మన రాష్ట్రంలో రెండు వేల మంది ఉర్దూ టీచర్లను రిక్రూట్ చేశాం. అదేమాదిరిగా 5585 మసీదుల రిపేర్ల కోసం రూ.17కోట్లు ఇచ్చాం. సుమారుగా 304 షాదీఖానాలను శాంక్షన్ చేసుకున్నాం. రూ.10కోట్లు ఖర్చు చేసి హజ్ హౌస్ కట్టాం. నిన్న ఓవైసీగారు అక్కడ ఉన్నారు. ఆయన బయట ఒక మాట, ఇక్కడికి వస్తే మరొకమాట మాట్లాడుతున్నారు. హజ్ పిలిగ్రిమ్స్ అందరూ ఇక్కడి నుంచి నేరుగా వెళ్లడానికి డైరెక్ట్ ఫ్లైట్‌ను ఏర్పాటుచేసి, వారందరినీ మీరాలం ట్యాంక్ దగ్గర ఎకామిడేట్ చేయడం జరిగింది. ఎక్కడా చేయని విధంగా దీనికి మొట్టమొదటి సారిగా ఒక కోటి రూపాయలను ఖర్చు చేశాం. రోషన్‌బేగ్ మాట్లాడుతూ, కర్ణాటకలో రూ.25 లక్షలు ఖర్చు పెడుతున్నారు, అంతకంటే ఎక్కువగా మీరు ఇక్కడ కోటి రూపాయలు ఖర్చు చేశారని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఇది వాస్తవం కాదా? అని అడుగుతున్నాను.

వాస్తవాలు ఈ విధంగా ఉంటే ఏదో ఒకటి మాట్లాడాలని, క్రిటిసైజ్ చేయాలనే విధంగా ప్రవర్తిస్తే ప్రజలు నమ్ముతారని మీరనుకుంటున్నారు. కానీ, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఒవైసీగారికి తెలియ చేస్తున్నాను. మీరాలం ట్యాంకును రాబోయే కాలంలో రు.5 కోట్లు ఖర్చు పెట్టి ట్యాంక్‌బండ్‌లా అభివృద్ధి చేస్తానని, ఇప్పుడు రూ.4 కోట్లు ఖర్చు పెట్టి ఆ ట్యాంకును ఫ్యూరిపై చేస్తామని హామీ ఇస్తున్నాం. బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో చేయాలని స్పష్టంగా ఉన్నాము.

ఈ బడ్జెట్లోనే రూ.3,350 కోట్లు బలహీన వర్గాల వారి కోసం, పేదరిక నిర్మూలన కోసం ఖర్చు పెడుతున్నాము. సుమారు 40 లక్షల కుటుంబాలను రాబోయే ఐదు సంవత్సరాలలో పేదరికం నుండి బయటకు తేవాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. ఇది సక్సెస్ అవుతుందనే ఆశ నాకుంది. పావర్టీ ఎరాడికేషన్, ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్, టోటల్ లిటరసీ మిషన్, వాటర్ కన్జర్వేషన్ మిషన్ అని నాలుగు మిషన్లు పెట్టాము. దేశంలో ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయాలు, అనుభవాలు తీసుకోవాలనేదే ఈ నాలుగు మిషన్ల ముఖ్య ఉద్దేశ్యం. దీనిని కూడా క్రిటిసైజ్ చేస్తున్నారు. ఈ మిషన్ల ఏమౌతుందో, ఏమోనని భయంకరంగా మాట్లాడుతున్నారు. ఈ మిషన్ల వల్ల డబ్బులన్నీ అయిపోయే పరిస్థితికి వచ్చాయంటున్నారు.

వాటర్ కన్జర్వేషన్ గురించి మాట్లాడితే, ఈరోజు వంద లక్షల హెక్టార్ల కోసం వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ యాక్టివిటీ పెట్టాము. గ్రామీణ స్థాయిలో కొంత దుర్వినియోగం జరిగి ఉండవచ్చు, కానీ, కాన్సెప్టును ఎవరూ తప్పు పెట్టలేరు. వాన నీటిలో కనీసం 15 శాతం నీరు కూడా భూగర్భ

జలాలుగా మారటం లేదు. మెజారిటీ వాటర్ సముద్రంలోకి వెళ్లిపోతోంది. అనంతపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో భయంకరమైన పరిస్థితులున్నాయి. అందుకే, వాటర్ కన్జర్వేషన్ కోసం 'నీరు-మీరు' కార్యక్రమం పెట్టి అవేర్నెస్ తేవాలని చూస్తున్నాము. 'నీరు-మీరు' ద్వారా కొన్ని పనులు మూడు నెలలపాటు చేశాము. ఈ కార్యక్రమం వచ్చిన తరువాత ప్రజలే వచ్చి చెరువులు త్రవ్వారు. అవసరమైతే వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ చేశారు. ఎక్కడైతే పనులు జరుగుతున్నాయో అక్కడ మంచి రిజల్ట్స్ వచ్చాయి. ఈరోజు ఒక ప్రక్క మేజర్ ఇరిగేషన్‌ను ఉపయోగించుకుంటూ, ఇంకొక ప్రక్క వాన నీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే తప్ప అభివృద్ధి సాధ్యంకాదని చెబుతున్నాను. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కోసం టోటల్ లిటరసీ మిషన్‌లో దేశంలో అనుభవం ఉన్న వారందరినీ, ఉపయోగించుకుంటూ ముందుకుపోతున్నాము. అదే మాదిరిగా ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్, అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, టూరిజమ్, కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ మొదలైన వాటిలో ముందుకు పోతున్నాము.

ఈ రోజు ప్రభుత్వం వీవర్స్ గురించి శ్రద్ధ తీసుకుంటున్నది. ఇంతకుముందు కొన్ని బకాయిలుంటే, దానికింద రూ.14 కోట్లు డబ్బు రిలీజ్ చేశాము. రూ.51 కోట్ల సరుకు ఉంటే డిస్పోజ్ చేయమన్నాము. అందులో వచ్చిన డబ్బును ప్రైమరీ సొసైటీలకు రిలీజ్ చేయమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఆప్పో బాధలలో ఉంటే సుమారు 454 మందికి విఆర్ఎస్ ఇచ్చాము. ఇంకా 470 మందికి విఆర్ఎస్ ఇవ్వడానికి చూస్తున్నాము. అంతేకాకుండా, ఎవరైతే వీవర్స్ ఉన్నారో దీర్ఘకాలికంగా ఏమి చేయాలో ఆలోచిస్తూ, వారిని రివైవ్ చేయడం కోసం కొన్ని సూచనలను తీసుకొని ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని అనుకుంటున్నాము. ఈరోజు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లో ఒక కాన్సెప్ట్ తెచ్చుకున్నాము. రాష్ట్రంలో 50లక్షల మంది మహిళా సభ్యులు రూ.814 కోట్ల కార్పస్ ఫండ్‌ను డెవలప్ చేశారు. 450 రకాల వస్తువులు తయారు చేస్తున్నారు. మల్టీ నేషన్సుతో కోఆర్డినేషన్ పెట్టుకునే పరిస్థితికి వచ్చారు. స్కిల్స్‌ను ఉపయోగించుకొని ఇంకా వారి పైకి తీసుకువెళ్లదలిచాము, న్యూ కాన్సెప్ట్ తయారైనది. వంద శాతం రికవరీ వచ్చే పరిస్థితికి వచ్చింది. వాస్తవము.

సాగునీటి సంఘాలు, వాటర్ షెడ్ డెవలప్‌మెంట్, డ్వాక్రా గ్రూపులు, సిఎమ్ఇవై, స్కూల్ ఎడ్యుకేషన్, మదర్ కమిటీలు ఆవన్నీ ఏర్పాటు చేశాము. ఇవన్నీ స్వయం సహకారంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించాము. ఈరోజు అగ్రికల్చర్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీవారు ఇంతకుముందు డబ్ల్యుటిఒ ఒప్పందం మీద సంతకం పెట్టారు. అందువల్ల కొన్ని ఇంప్లిమెంటేషన్సు వస్తున్నాయి. కానీ, ప్రజలను ఆ విధంగా ప్రిపేర్ చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీనివల్ల కొన్ని ఇబ్బందులు వచ్చే పరిస్థితి వచ్చింది. వేరే దేశాలలో పాడీ చౌకగా ఇవ్వడం వల్ల ఇంటర్నేషనల్ మార్కెట్ కంపీట్ చేయలేని పరిస్థితికి వస్తున్నాము. రైస్‌లో ధరలు పడిపోతున్నాయి. ఆయిల్ సీడ్స్ ధరలూ విపరీతంగా పడిపోతున్నాయి. ఇలా ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ, రాజీలేని పోరాటం చేశాము. వీటి విషయమై కేంద్రప్రభుత్వాన్ని గట్టిగా అడిగాము. మాయిశ్చర్ 14 నుంచి 15 శాతం వరకు ఇంక్రీజ్ చేయించడం, ఎమ్‌టీఓ 1001ను స్వర్ణ మసూరిని గ్రేడ్-ఎ క్రింద పెట్టడం జరిగింది. ఈ

ధాన్యానికి రూ.540లు మార్చి వరకు ఇస్తూ ముందుకు పోయాము. చాలా వాటిని కొత్తగా తీసుకున్నాము. వ్యవసాయోత్పత్తులన్నీ ఇబ్బంది కలిగించే పరిస్థితిలో ఉన్నాయి. వీటినీ ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నాము. రేపు కేంద్రంలో కూడా ఈ అంశాన్ని రెయిజ్ చేయనున్నాము. ఈ రోజు గ్రౌండ్‌నట్‌కు కూడా ఇబ్బంది ఉంది. కోకోనట్‌ను కొంతవరకు కొనగలిగాము. అయిల్‌ఫామ్ ఇంపోర్ట్స్ వస్తున్నాయి, ధర వచ్చే పరిస్థితి లేదు. ఇప్పుడు నేను ఒక్కటే స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఈరోజు ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడ మెరుగైన పరిస్థితులున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం ఇన్వాల్వ్ అయి, కొన్ని డబ్బులు ఖర్చు పెట్టటమే. గుంటూరులో తడిసిపోయిన ఒడ్లు వస్తే రూ.3.5 లక్షలు నుండి రూ.4లక్షల వరకు ట్రాన్స్‌పోర్టుకు ఖర్చు పెట్టికొన్నాము. ఇంకా గుంటూరులో 7,8 లక్షల టన్నులు ఉంది. వర్షాకాలంలో వాన ముంపునకు గురైనప్పుడు కుప్పలు వేయడం వల్ల ఈ ఇబ్బంది వస్తోంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయాలో అన్నీ చేస్తుంది. క్రిందటి నెలలో అనంతపూర్‌లో ఆయిల్ సీడ్స్ పదిలక్షల మెట్రిక్ టన్స్ వస్తే ఇప్పటి వరకు మొత్తం 22లక్షల టన్నులు కొన్నాము. ఆ మిగిలినవి ఏ విధంగా చేయాలని చూస్తున్నాము. ఈ విధంగా సన్‌ఫ్లవర్‌కైతే రూ.2,750లు సపోర్టింగ్ ప్రైస్ ఇవ్వాలని, రూ.500లు సబ్సిడీ ఇవ్వవలసి వస్తే కేంద్రం రూ.250లు, మనం రూ.250లు ఇచ్చే పరిస్థితికి వచ్చింది. ఇటీవల ఆ స్కీమ్ వదిలిపెడితే మరల మార్చి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఈరోజు రాష్ట్రంలో అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ఇరిగేషన్‌కు డబ్బు ఖర్చు చేస్తున్నాము. మన రాష్ట్రంలో గోదావరి వాటర్, కృష్ణా వాటర్ పూర్తిగా ఉపయోగించుకోవడానికి ఎన్నో కార్యక్రమాలు చేసుకోవాలని తెలియచేసుకుంటున్నాను.

ఈ విధంగా వ్యవసాయరంగంలో ఆల్ ఇండియా లెవల్‌లో ఇబ్బందులున్నాయి. మనరాష్ట్రంలో 37 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్ చేశాము. ధాన్యం పోయిన సంవత్సరం విదేశాలకు 20 లక్షలు టన్నులు, వేరే రాష్ట్రాలకు 8-10 లక్షల టన్నులు పంపించాము. ఈ సంవత్సరం ఆ పరిస్థితి లేదు. ఎఫ్‌సిఐ మీద ఒత్తిడి తెచ్చి కొనిపించాము. ఈరోజు రాష్ట్రంలో ప్రొడక్షన్ పెరిగింది. ఈ సంవత్సరం 155 లక్షల టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ ఉన్నాయి. 1997లో వాటి విలువ 2,174 కోట్లు ఉంటే ఇప్పుడు రూ.6,019 కోట్లు అంటే మూడు రెట్లు పెరిగింది. ఇంకా ఇంప్రూవ్ చేయాల్సిన అవసరం ఉంది. శ్రీ పురుషోత్తమరావుగారు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ గురించి చెప్పారు. వెంగళరాయసాగర్ ప్రాజెక్టును ఇటీవల తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కంప్లీట్ చేశాము. చాలా ప్రాజెక్టులను ఆ విధంగా కంప్లీట్ చేశాము. వట్టివాగు, సాత్నాల, కౌలాస్ నాలా, జూరాల, వెంగళరాయసాగర్, వెలిమెల వాగు, బుగ్గవంక, యోగివేమన, ఇలాంటివి అన్నీ కంప్లీట్ చేశాము.

ఈరోజు అన్ని రాష్ట్రాలకంటే మనం ఇరిగేషన్‌కు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నాము. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా వాటర్ పూర్తిగా ఉపయోగించుకోవడానికి ఎన్నో కార్యక్రమాలు చేసుకోవాలని తెలియచేసుకుంటున్నాను. మన మిత్రులు చెప్పినట్లుగా పెట్టే డబ్బులు చాలా తక్కువ ఉన్నాయి. రాష్ట్రంలో ఖర్చు చేసే దాంట్లో మ్యాగ్జిమమ్ ఇరిగేషన్ కోసం ఖర్చు చేస్తున్నాము. ఈరోజు

పవర్ సెక్టారు తరువాత ఎక్కువగా ఇరిగేషన్‌కు ఖర్చు చేసే పరిస్థితి ఉంది. గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని పెట్టాము. దీంట్లో, మొన్న ఇచ్చంపల్లి, పోలవరం, దుమ్ముగూడెం, ఎల్లంపల్లి, ప్రాజెక్టు గురించి డిస్కస్ చేశాము. వెనుకబడిన ప్రాంతాల కోసం నీరు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏయే ప్రాజెక్టులను ముందు తీసుకోవాలో, డబ్బులు ఏవిధంగా మొబిలైజ్ చేయాలో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాము. నిన్న, మొన్న హైలెవెల్ కమిటీ భువనేశ్వర్ వెళ్లి వచ్చారు. బహుద, వంశధార, ఝంఝావతి గురించి చర్చించి తిరిగి వచ్చారు. తొందరలోనే క్లియర్ అవుతుంది. ప్రాజెక్టువారీగా పోవడం లేదు. ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిస్తున్నాము. ఇక, డ్రింకింగ్ వాటర్ విషయం చూస్తే ఈరోజు 69,732 గ్రామాల్లో 34,367 గ్రామాలు కవర్ అయ్యాయి. పార్షియల్‌గా 21,583 గ్రామాలు కవర్ అయ్యాయి. 13,722 గ్రామాలలో మంచినీరు లేదు. ఇవన్నీ కంప్లీట్ చేయాలంటే, సంవత్సరానికి 5వేల కోట్ల రూపాయలు కావాలి. ఈరోజు చాలా గ్రామాలలో ఫ్లోరైడ్ కంటెంటు ఉంది. బ్రాకిష్ వాటర్ ఉంది. దీనిని కంట్రోలు చేసుకోవాలంటే 5 వేల కోట్లు కావాలి. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో అన్ని రిసోర్సెస్ ద్వారా రు. 2,500 కోట్లు వచ్చే అవకాశం ఉంది. మిగిలిన డబ్బు మొబిలైజ్ చేయాలి. సబ్‌మెర్సిబుల్ ప్రాజెక్టు అయితే 55 ఉన్నాయి. చాలా వరకు 2 వేల గ్రామాలకు కంప్లీటు అయ్యాయి. మిగితావి కంప్లీట్ చేస్తాం. అదే మాదిరిగా ఈరోజు అర్బన్ వాటర్‌లో చాలా మునిసిపాలిటీస్‌ను కవర్ చేశాము.

70 మునిసిపాలిటీల్లో 4-5 సంవత్సరాలలో సుమారు 800-900 కోట్లు ఖర్చు చేసి కంప్లీట్ చేశాము. ఇంకా కొన్ని మునిసిపాలిటీల్లో డ్రింకింగ్ వాటర్ సమస్య ఉంది. దీనికి ఏవిధంగా చేయాలో ఆలోచిస్తున్నాము. డ్రింకింగు వాటర్ ప్రొటెక్ట్ చేసుకోవడానికి ఎ.పి. వాటర్ లాండ్ ట్రీ ఆర్టినెన్స్ 2000 తీసుకు వస్తున్నాము. ఈ సెషన్‌లోనే వస్తుంది. హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి గవర్నరు అడ్రసులో చాలా స్పష్టంగా చెప్పారు. అందుకు డబ్బులు ఏ విధంగా మొబిలైజ్ చేయాలో ఆలోచిస్తున్నాము. వరల్డ్ బ్యాంకుగానీ, ఇంటర్నల్ ఫైనాన్స్ ఏజెన్సీస్ ద్వారా గానీ, మొబిలైజ్ చేయడానికి ఆలోచిస్తున్నాము. ఈ సెషన్‌లో డిస్కషన్ చేసి అందరి సలహాలు తీసుకుని, కృష్ణా వాటర్‌ను హైదరాబాద్‌కు తెచ్చేందుకు తొందరగా వర్కు స్టార్టు చేయడం జరుగుతుంది. ఈరోజు వ్యవసాయ రంగంలో హార్టికల్చరు చూస్తే, ఇండిపెండెంటుగా చేయడానికి డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్ తీసుకోవాలి. ఎంప్లాయిమెంటు జనరేషన్ పరంగా ఎకనమిక్‌గానూ బాగుంది. ఇది ఎకానమిగా ఉంది. మేజర్ రోల్ ప్లే చేసే అవకాశం ఉంది. అందుకని క్రాస్ బ్రీడ్ కోసం ప్రతి గ్రామంలో 'గోపాలమిత్ర' అనే కార్యక్రమాన్ని చేయాలని ఆలోచిస్తే దానినీ వక్రీకరించి మాట్లాడే పరిస్థితి ఉంది. డెయిరీని అభివృద్ధి చేస్తే పేదలకు అదనపు ఆదాయం వస్తుంది. ఈ రోజు గుజరాత్‌లో డెయిరీ వల్ల పేద కుటుంబాలు ముందుకు పోయాయి. రూ. 900 కోట్లతో 5 సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని ఇంప్లిమెంటు చేస్తున్నాము. అదేమాదిరిగా ఈరోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి చెప్పాను. మళ్లీ చెప్పుతున్నాను. ప్రపంచంలో ఈరోజు భారతదేశానికి కాస్తో కూస్తో పేరు ఉంది అంటే అది సాఫ్ట్‌వేర్ వల్లనే ఉంది. ఇండియాకు ఎన్నో అడ్వాంటేజెస్ ఉన్నాయి. ఇంగ్లీషు, మ్యాథమేటిక్స్ గానీ, అదేమాదిరిగా మంచి ఇన్‌స్టిట్యూషన్స్ ఉండటం వల్ల ప్రపంచం అంతా

మంచి ఇమేజ్ వచ్చింది. 1989లో మన ఐటి ఉత్పత్తుల విలువ 50 మిలియన్స్ (యుఎస్ డాలర్స్) అంటే సుమారు 230 కోట్లు. అది ఈనాడు 27,600 కోట్ల రూపాయలు. 2008 నాటికి నాలుగు లక్షల కోట్ల రూపాయల ఐటీ సర్వీసెస్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల 70 లక్షల వరకు ఎంప్లాయిమెంట్ జనరేషన్ అవుతుందని ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. అందుకని మనం కూడా రాబోయే 5 సంవత్సరాలలో వన్ మిలియన్ జాబ్స్ ప్రొవైడ్ చేసే ఉద్దేశ్యంతో ఒక ప్రణాళికను తయారు చేశాము. మరోవైపు ఎంటర్‌టైన్‌మెంట్ రంగం విలువ 16 వేల కోట్లు కాగా, 2005 సంవత్సరానికి రూ. 60వేల కోట్లకు చేరే అవకాశం ఉంది. అలాగే ఐటి ఎనేబ్లింగ్ సర్వీసెస్‌లో ముందుకు పోవాలి అనుకుంటున్నాము. హైదరాబాద్‌లోనే కాకుండా అన్ని జిల్లాలలో ఐటి ఎనేబ్లింగ్ సర్వీసెస్ కోసం ఐటీ పార్కు ఎస్టాబ్లిష్ చేయాలి అనుకుంటున్నాము. దీనిని గవర్నరుగారి అడ్రసులో చెప్పాము. దీనికోసం ఎన్ఎస్ఐ–ఒక ప్రొగ్రామ్‌ను తయారు చేసాము. అన్ని కాలేజీల్లో ట్రయినింగు ప్రోగ్రామ్స్ పెట్టాము.

అధ్యక్షా, దీని తరువాత టూరిజానికి ప్రాధాన్యత ఇచ్చాము. టూరిజం వల్ల కొన్ని దేశాల్లో వెల్త్, ఎంప్లాయిమెంటు క్రియేట్ అవుతోంది. ఆంధ్ర రాష్ట్రంలోని హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, వరంగల్ ఇలా చాలా ప్రదేశాల్లో అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నాము. ఇవన్నీ రావాలంటే, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు బాగా ఉండాలి. రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టు రావాలి. దీనికోసం ఎవరు ముందుకు వస్తారో వారిని ఎంకరేజ్ చేస్తాము. కాంపిటీటివ్ బిడ్డింగ్ ఇస్తున్నాము. స్విస్ ఛాలెంజ్ కింద కాంపిటీటివ్ బిడ్డర్ ఎవరున్నారో, ఒరిజినల్ డెవలపర్స్‌కు రైట్ ఆఫ్ ఫస్టు రెఫ్యూజల్ ఉంటుంది. First mover risk has to be covered. ఎవరైనా తయారు చేసుకుంటామంటే, కంప్లీట్ చెయ్యాలంటే, వారికి కొంత ఇన్సెంటివ్ ఇవ్వడం, వారి హక్కులను ప్రొటెక్టు చేస్తాం. పవర్ విషయంలో ఇప్పటికీ చాలా మంది మాట్లాడుతూనే ఉన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అడుగుతున్నాను. బి.జె.పి ప్రభుత్వాలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వాలున్నాయి. వారు పరిపాలించే రాష్ట్రాలలో కూడా పవర్ సెక్టార్లో రిఫార్మ్స్‌కు పోతున్నారు. అయితే, అక్కడ వారు ఏకీభవిస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం వ్యతిరేకిస్తున్నారు.

ప్రపంచం మొత్తం పవర్ సెక్టార్లో రిఫార్మ్స్‌కు పోతోంది. కనుక ఏ మాత్రం దీనిలో కాంప్రమైజ్ అయ్యేది లేదు. ఈ విషయంలో అన్ని రాష్ట్రాలు మనకంటే వెనుక ఉంటున్నాయి. రెగ్యులేటరీ ఆథారిటీ కమిషను కూడా సెటప్ చేసుకున్నాము. ఎనర్జీ ఆడిటింగ్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ మిషన్, కమర్షియల్ లాసెస్ అన్నీ పెట్టాము. ఇంకా పాత స్పీచెస్ ఇస్తూనే ఉన్నారు. ఎప్పుడు పవర్ పోతుందో, ఎప్పుడు ఉంటుందో తెలియని పరిస్థితి అని మాట్లాడుతున్నారు. నియోజకవర్గాలకు ప్రతి రోజూ ఎంత కరెంటు ఇచ్చాము? ఏ టైంలో ఇచ్చాము? అనేది కావాలంటే రికార్డ్ పంపగల పరిస్థితిలో ఉన్నాము. కంప్యూటరైజ్ చేశాము. ఎవరూ కూడా బుకాయించలేరు. ప్రజలను ప్రక్కదారి పట్టించలేరు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్ విషయంలో కొంత ప్రగతి సాధించాము. ఇంకా ముందుకు పోవలసిన ఆవసరం ఉంది. తప్పకుండా పోతాము. ఈరోజున రోడ్స్, పోర్ట్స్, ఎయిర్పోర్ట్స్ అన్నీ కూడా చాలా స్పష్టంగా పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటున్నాము. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్

ఎయిర్పోర్ట్, విశాఖపట్నం ఎయిర్పోర్ట్, గంగవరం పోర్ట్, మిగతావి కూడా డెవలప్మెంట్ చేసే పరిస్థితికి వచ్చాము. టెలీకమ్యూనికేషన్స్‌కు ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్స్ చేయడం మీద చాలామంది మాట్లాడుతున్నారు. వింటున్నాము. టెలీకమ్యూనికేషన్స్ మీద బ్రహ్మాండంగా వ్యతిరేకత పెంచుకుంటున్నారు. వారికి సెల్ ఫోన్స్ ఉండాలి. రూమ్స్‌లో ఫోన్స్ కావాలి, కానీ సామాన్య ప్రజలకు ఫోన్ పెట్టుకునే అవకాశం ఉండరాదని కోరుకునే పరిస్థితులు ఉన్నాయి. ఫైబర్ ఆప్టిక్ కనెక్టివిటీ వస్తే, అందులో నీరు పంపుతారా అంటున్నారు. పరిస్థితులు మారుతున్నాయి. సివిలైజేషన్ పెరుగుతోంది. మనం కూడా మారాలి. టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి రావాలి.

ఇండస్ట్రీస్ విషయం చూస్తే, ఇటీవల పైప్‌లైన్ ప్రాజెక్ట్స్ కానీ, మొన్న జరిగిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ప్రాజెక్ట్స్ కానీ రూ.1లక్ష కోట్ల విలువ గల ప్రాజెక్ట్స్ వచ్చాయి. ఎం.వో.యులు చూస్తే, రూ.22,577 కోట్ల విలువగలవి ఇచ్చాము. పైప్‌లైన్ ప్రాజెక్ట్స్ రూ.72,959 కోట్లకి ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్స్ ఆన్ ఆఫర్ రూ.22 వేల కోట్లకు తయారు చేశాము. ఎస్క్రో ఆఫీసరును పెట్టాము. చాలా మంది ఇన్ఫర్మేషన్ కావాలని అంటున్నారు. ఇదంతా వెబ్‌సైట్‌లో పెట్టాము. ఏ ఇన్ఫర్మేషన్ కావాలన్నా తీసుకోవచ్చును. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రణాళికాపరంగా ముందుకు పోతున్నాము. ఈ రకంగా పోతున్నా కొన్ని ఇబ్బందులు వచ్చాయి. 11వ ఫైనాన్స్ కమిషన్ నిధులలో 2000-2005 కాలానికి రూ.3,685 కోట్లు తక్కువ వచ్చేట్లుఉంది. ఆ విధంగా చూస్తే, హయ్యర్ ఇన్కం స్టేట్‌కు 3.4 శాతం మైనస్ వస్తే, మిడిల్ ఇన్కం స్టేట్స్‌కు మైనస్ 2.4 శాతం వచ్చింది. మనం కూడా దీనిలో ఉన్నాము. ఈ సంవత్సరం రూ.738 కోట్లు అనుకున్న దానికంటే తక్కువ వస్తోంది. 10వ ఫైనాన్స్ కమిషనుకు, 11వ ఫైనాన్స్ కమిషనుకు రూ.738 కోట్లు మైనస్ అయింది. ఈరోజున కేంద్రం నుంచి మనకు వచ్చే సెంట్రల్ ట్యాక్సెస్ అన్నీ చూస్తే, రెవెన్యూ రిసీట్స్ చూస్తే, జి.ఎస్.డి.పికి కంపేర్ చేస్తే, 1995-96లో 5.19 శాతం ఉంటే, 1999-2000లో 4.69 శాతానికి తగ్గింది. రిలెటివ్ టర్మ్‌లో పెరిగింది కానీ జి.ఎస్.డి.పి ట్యాక్స్‌తో కంపేర్ చేస్తే తగ్గింది.

ఆ విధంగా రిసీట్స్ తగ్గుతున్నాయి. లక్‌డావాలా కమిటీ రిపోర్ట్ వల్ల రూరల్ డెవలప్మెంట్‌లో ఆదాయం బాగా తగ్గింది. 1997-98లో 6.63 శాతం వస్తే, 1999-2000లో 5.64 శాతం అంటే 1 శాతం (రూ.444 కోట్ల నుంచి రూ.294 కోట్లకు) తగ్గింది. రూ.1997-98లో ఇ.ఎ.ఎస్ క్రింద రూ.127 కోట్లు వస్తే, ఈరోజున రూ.60 కోట్లు వస్తోంది. లక్‌డావాలా రిపోర్ట్ వల్ల బియ్యం వంటి వాటికీ ఇబ్బంది కలుగుతోంది. ఫార్ములా డిఫెక్టివ్‌గా ఉండడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఈరోజున మొబిలైజేషన్ ఆఫ్ రిసోర్సెస్ చూస్తే, 4, 5 సంవత్సరాలలో స్టేబుల్‌గా ఉన్నాం. ఈ సంవత్సరం 19 శాతం కమర్షియల్ ట్యాక్సెస్‌లో పెరిగింది. ఓవరాల్ గా చూస్తే, రాష్ట్రప్రభుత్వం పెంచే వనరులలో 16శాతం పెరిగింది. ఆ విధంగా 4,5 సంవత్సరాలలో గుజరాత్, హర్యానా తరువాత ఆంధ్రప్రదేశ్ ఉంది. అడిషినల్ రెవెన్యూ పెరిగినా కేంద్రం నుంచి వచ్చే రెవెన్యూ షేర్ తగ్గింది. యూత్ అండ్ స్పోర్ట్స్ చూస్తే మొదటిసారిగా మనం పాలసీ పెట్టాము. రూ.35 కోట్లకు బడ్జెట్ పెంచాము. దీని ప్రభావం వల్ల స్పోర్ట్స్‌లో యూత్ బాగా కృషి చేశారు. సి.ఎం.ఇ.వై ద్వారా ఇంప్లిమెంట్ చేస్తున్నాము. రాబోయే సంవత్సరంలో హైదరాబాద్‌లో ఆల్ ఇండియా స్పోర్ట్స్ మీట్

పెట్టబోతున్నారు. దీని వల్ల ఇంకా ఇంప్రూవ్ అయ్యే పరిస్థితి ఉంది. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎప్పటికప్పుడు గట్టి ప్రయత్నం చేస్తున్నాము. లా అండ్ ఆర్డర్ ఉంటే తప్ప ప్రగతి సాధించలేము. రాష్ట్రంలో ఒకవైపున ఫ్యాక్షన్ పాలిటిక్స్, ఎక్స్‌ట్రీమిజమ్, కమ్యూనల్ వయొలెన్స్ ఉంది. అయితే, గతంలో కంటే లా అండ్ ఆర్డర్ కొంత మెరుగుపడింది. ఇంకా కంట్రోల్ చెయ్యవలసి ఉంది. ఎక్కడా రాజీలేకుండా, సమర్ధవంతంగా ముందుకు పోతున్నాము. ఈరోజున కరప్షన్ విషయంలో చాలామంది మాట్లాడుతున్నారు. దీని విషయంలో ప్రభుత్వం ఎక్కడా కాంప్రమైజ్ అయ్యే సమస్యే లేదు. ఏ.సీ.బీ, విజిలెన్స్ కమిషన్, డిపార్ట్మెంట్‌లో ఉండే విభాగాలను ఇంకా ఎక్కువగా యాక్టివైజ్ చేస్తున్నాము. సమన్వయం చేస్తున్నాము. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని కూడా టూల్‌గా పెట్టుకుని, దానిని ఉపయోగిస్తూ, ఏ విధంగా న్యాయం చెయ్యాలనేది ఆలోచిస్తున్నాము. ఇందులో ఏమయినా సూచనలు ఇస్తే, వాటిని తీసుకుని, వాటిని ఉపయోగించి, తగు చర్యలను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాము.

అధ్యక్షా, ఇవన్నీ జయప్రదం కావాలంటే ఒక మంచి అడ్మినిస్ట్రేషన్ కావాలి. అందుకని ఇటీవల 4, 5 సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలకు ఎకౌంటబిలిటీ తేవాలని, జిఎస్‌డిపి సెక్టార్‌కు ఏ విధంగా ఉందో లెక్కిస్తున్నాం. గ్రోత్ రేటులో ఏ విధంగా టార్గెట్స్ ఇవ్వాలనే విషయంలో ఫిస్కల్ టార్గెట్ పెట్టుకున్నాము. అదే మాదిరిగా ఎకనామిక్ ఇండికేటర్స్, సోషల్ ఇండికేటర్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండికేటర్స్, చాలా స్పష్టంగా ఇవ్వాలని ఎక్సర్‌సైజ్ చేశాము. ఈరోజు హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏ.పి. పెట్టి దానిలో సీనియర్ బ్యూరోక్రాట్స్, మినిస్టర్స్‌కి గుడ్ గవర్నెన్స్ గురించి ట్రైనింగ్ స్టార్ట్ చేశాము. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఏ విధంగా అడ్మినిస్ట్రేషన్ స్ట్రీమ్‌లైన్ చేయాలో, అడ్మినిస్ట్రేషన్లో అకౌంటబిలిటీ ఏ విధంగా తేవాలో ఎప్పటికప్పుడు ఆలోచన చేస్తున్నాము. అదే మాదిరిగా గుజరాత్ ఎర్త్‌క్వేక్ మీద మనం డిస్కస్ చేశాము. ప్రభుత్వం అన్ని విధాలా సహకరించింది. ఇంకా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. గుజరాత్ ఎర్త్ క్వేక్ విషయంలో మనం మానవతా దృక్పథంతో ఆలోచించి ముందుకు పోవాలి. ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి? పేదరిక నిర్మూలన కోసం ప్రపంచంలో ఉండే ఎక్స్‌పర్ట్స్‌ని, టెక్నాలజీని వాడుకొని పేదరిక నిర్మూలన చేయాలని ప్రయత్నిస్తున్నాం. వెనకబడిన ప్రాంతాల గురించి డిస్కస్ చేసుకోవడానికి ఒక మీటింగ్ పెట్టుకున్నాము. బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ఎలాంటి క్రైటీరియా పెట్టుకోవాలో పెట్టుకుని, ఆ ప్రాంతాలను మండలానికి ఒక యూనిట్‌గా తీసుకోవాలా, డిస్ట్రిక్ట్‌ను ఒక యూనిట్‌గా తీసుకోవాలా అని నిర్ణయించి వాటిని అభివృద్ధి చేయాలి అని డిస్కస్ చేశాము.

అన్ని పాలిటికల్ పార్టీస్ తాము అంతర్గతంగా మాట్లాడుకుని మళ్లీ వచ్చి సలహాలు ఇస్తామని అన్నారు. అవన్నీ తీసుకుని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చేస్తానని, పేదరిక నిర్మూలన కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని మనవి చేస్తున్నాను. గవర్నరు గారి అడ్రసును ప్రాతిపదికగా తీసుకున్నాము. అందులో ఎవరికీ కూడా డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉందని అనుకోను. రాబోయే రోజులలో దీనిని ఒక ప్రాతిపదికగా పెట్టుకుని ప్రతి డిపార్టుమెంటుకు టార్గెట్స్ పెట్టి ఒక నూతనమైన పంథాలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. దీనికి పూర్తిగా సహకరించవలసిందిగా మరొకసారి కోరుతూ, ఆ మేరకు సహకరిస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.



ప్రధాని వాజ్‌పేయి చేతుల మీదుగా లబ్ధిదారులకు సహాయం

అభివృద్ధితో పాటు రాష్ట్ర, దేశ ప్రతిష్ట పెంచడానికి ప్రయత్నిస్తున్నాను

గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

21 ఫిబ్రవరి, 2003

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా! ఈ రోజు చాలామంది గవర్నర్స్ అడ్రస్ మీద మాట్లాడారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో, దేశంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నడూ చూడని కరువు పరిస్థితులు ఉన్నాయి. గత 30,40 సంవత్సరాలను చూసినట్లైతే ఆంధ్రరాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకూ కరువు వస్తున్నది. ఐతే ఈసారి తీవ్రమైన కరువు వచ్చింది. ఆ విధంగా ప్రకృతి మన పట్ల చిన్న చూపు చూసింది. ముఖ్యంగా రైతులు, బలహీన వర్గాలు, పేదలు, బడుగు వర్గాలు ఈ డ్రౌట్ వల్ల చాలా దెబ్బతిన్నాయి. ఈ సమయంలో మనం, పార్టీలకు అతీతంగా కరువు నివారణకు సహాయపడే చర్యలు చేపట్టాల్సి ఉంది.

మనం ఇప్పుడు ఫిబ్రవరి మాసంలో ఉన్నాము. రాబోయే నాలుగు నెలలు అంటే మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసాలలో మంచి నీటి సమస్య, పనులు లేకపోవడం, పశువులకు గడ్డి లేకపోవడం, నిత్యావసరాల కొరత వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. ఈ సమస్యలన్నింటినీ సమిష్టిగా ఎదుర్కోక తప్పదు. కరువు సమయంలో ఉన్న తక్కువ వనరులను

సమర్ధవంతంగా ఉపయోగించుకుని కరువు పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంది. కాబట్టి ప్రభుత్వం అన్ని విధాలుగా ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాయత్తం అవుతోంది. మనం కరువు సమస్యలను పూర్తిగా తొలగించలేము. కాకపోతే మనమంతా సమిష్టిగా ఉంటే కొంతవరకైనా ఆ పరిస్థితులను ఎదుర్కోగలుగుతామని, ఈ హౌస్ ద్వారా మిమ్ములను, రాష్ట్ర ప్రజానీకాన్ని కోరుతున్నాను. అందుకు మీ అందరూ సహకరించాలని, ముందుకు రావాలని కోరుతున్నాను.

అందుకోసం షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ప్రయారిటీస్‌ని పెట్టుకొని రాబోయే రోజులలో శాశ్వతంగా డ్రౌట్ నుంచి బయటపడే విధంగా ఆలోచించవలసి ఉంది. కరువుకు రాజకీయ పార్టీ, వ్యక్తి, నాయకులు అనే భేదం లేదు. అలాగే రిలీఫ్ విషయంలో ఆ తేడా లేకుండా బాధితులందరినీ అదుకోవాలని తెలియజేస్తున్నాను. మళ్లీ మరో 5 లేక 6 మండలాలు ఇందులోకి చేరాయని తెలుస్తుంది. మొత్తం 1,041 మండలాలలో, 22 జిల్లాలలో అన్ని ప్రాంతాలలో కరువు ఏర్పడింది. హైదరాబాద్‌లో త్రాగునీటి సమస్య భయంకరంగా ఉంది.

గత, పది సంవత్సరాలలో ఎప్పుడూ ఇంత తక్కువ వర్షపాతం రాలేదు. వెస్టరన్, నార్త్ ఈస్టర్న్ గానీ రెండూ పూర్తిగా ఫెయిల్ అయ్యాయి. అలాగే కృష్ణా, గోదావరిలో నీరు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందుల పాలయ్యారు. ఈ రోజు ట్రెడిషినల్‌గా శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ వచ్చిన తర్వాత, మనం రబీ పంట పెట్టుకోలేదు. ఖరీఫ్ పంట పెట్టుకునే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. మామూలుగా ఫిబ్రవరి మాసంలోనే 8,291 బోర్స్ ఎండిపోయాయి. అలాగే చాలా గ్రామాలలో కోటీ 18 లక్షల మంది వ్యవసాయ కార్మికులు పని లేక బాధపడుతున్నారు. ఈ ఫిగర్స్‌ను చూసి ప్రతిపక్షనాయకులు ఎప్పటికప్పుడు ఎస్టిమేట్స్ పెరిగాయన్నారు. అయితే, ఎస్టిమేట్స్ పెరగడం కాదు, రబీ సీజన్ ఫెయిల్ అయింది. ఇప్పటికీ భారత ప్రభుత్వాన్ని రిలీఫ్ నిధులు అడిగాం. అది వచ్చిన తర్వాత ఎస్టిమేట్స్ మారాయి. కాబట్టి మరల ఎడిషనల్ రిలీఫ్ రూ.2,373 కోట్లు అడిగాము. 25 లక్షల టన్నుల బియ్యాన్ని అడిగాము. వారు 5 లక్షల టన్నులు ఇచ్చారు. ఇంకా 20 లక్షల టన్నులు ఇవ్వాల్సి ఉంది. దానిని అడుగుతున్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా 1980 సంవత్సరం నుంచి ఎక్కడెక్కడ కరువు వచ్చిందో చూస్తే సుమారు 12 సంవత్సరాలు కరువు వచ్చింది. 1960-61 సంవత్సరం నుంచి 2002-03 వరకు 20 సంవత్సరాలు కరువు వచ్చింది. అంటే 40 సంవత్సరాల కాలంలో 20 సంవత్సరాలు కరువు వచ్చింది. 1980 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఈ 20 సంవత్సరాల కాలంలో 12 సంవత్సరాలు కరువు ఏర్పడింది. ఎన్నడూ రానంతగా 32 శాతం తక్కువగా వర్షపాతం వచ్చింది. పోయిన సంవత్సరం 6 శాతం, అంతకు మునుపు 20 శాతం, అంతకు ముందు 10 శాతం చొప్పున డెఫిసిట్ వచ్చింది. 1998-99 సంవత్సరం తప్ప 1997-98, 1999-2000, 2000-01, 2001-02, 2002-03 మొత్తం 5 సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు కరువు వచ్చింది. ఈ సంవత్సరం ఐతే 32 శాతం తక్కువ రెయిన్ ఫాల్ వచ్చింది. దీనివల్ల పంట 11.7 శాతం తక్కువ పెట్టాము. వేసిన పంటలు కూడా పూర్తిగా ఎండిపోయాయి. మెట్ట పైర్లు పెట్టాము. అవీ రాలేదు. వేరుశనగ పోయింది.. ఆ విధంగా అనేక విధాలుగా మనం దెబ్బ తిన్నాము.

మనకు ఆహారధాన్యాల దిగుబడి 21 శాతం తక్కువ వచ్చింది. 1960-61 నుంచి 2002-2003 వరకు ఇంత కరువు ఎన్నడూ రాలేదు. మనం సమిష్టిగా దీనిని ఎదుర్కోవాలి. తాత్కాలికంగా ప్రభుత్వం ఇప్పటికే 341.55 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసింది. ఇన్‌పుట్ సబ్సిడీ కోసం 113 కోట్ల రూపాయలు, యానిమల్ హజ్‌బెండరీ కోసం 20 కోట్ల రూపాయలు, రూరల్ వాటర్ సప్లయి కోసం 12 కోట్ల రూపాయలు, అర్బన్ వాటర్ సప్లయి కోసం 40 కోట్లు రూపాయలు, కరువు పెన్షన్ల కోసం 21 కోట్లు రూపాయలు, మెటీరీయల్ కాంపొసెంట్ ఫుడ్ ఫర్ వర్క్ కోసం 25 కోట్ల రూపాయలు, ఇలా.. దగ్గర దగ్గర 342 కోట్ల రూపాయలు మనం శాంక్షన్ చేశాము. పోయిన సంవత్సరం ఇబ్బంది పడ్డాము, ఖరీఫ్ లో వర్షం పడలేదు కానీ ఓవరాల్‌గా చూస్తే 6 శాతం వర్షపాతం తక్కువ పడింది. ఖరీఫ్ పూర్తిగా వర్షం పడకుండా, రబీలో కొంత వర్షం పడి రబీ క్రాప్ వచ్చింది. ఈ సంవత్సరం అదీ రాలేదు. ఖరీఫ్, రబీ పూర్తిగా దెబ్బతిన్నాయి. పోయిన సంవత్సరం 31 లక్షల 82వేల మెట్రిక్ టన్నులు బియ్యం తీసుకొనివచ్చాము. దానితో 5 లక్షల 85 వేల పనులు గ్రౌండ్ చేశాము. 5 లక్షల 22 వేల పనులు పూర్తి చేసుకొని 36.89 కోట్ల పని దినాలు మనం కల్పించాము.

ఈ సమాచారం అంతా ఆన్లైన్లో పెట్టాము. ఎక్కడెక్కడ పనులు చేశారో అవీ కూడా ఆన్లైన్లో పెట్టాము. ఈ రోజు ప్రధానంగా రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇంకొక ప్రక్కన చూస్తే త్రాగునీరు పెద్ద సమస్యగా ఉంది. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో పనిలేకుండా అవస్థపడుతున్న వాళ్లకు పని కల్పించవలసిన అవసరం ఉంది. పశువులకు నీరు లేదు. ఇంతకుమునుపు చెరువులు ఉన్నాయి ఈ రోజు చెరువులూ ఎండిపోయాయి. గతంలో ఖరీఫ్‌లో ఏదైనా పంట వేస్తే కొంతవరకు వచ్చేది. అది కూడా పూర్తిగా పోయింది. ఎక్కడెక్కడ గడ్డి తేగల్గుతాము, ఏ విధంగా పశువులను 5,6 నెలలు ఆదుకుంటామో ఆలోచించాలి. ఎక్కడెక్కడైతే గడ్డి ఉందో, ప్రొక్యూర్ చేసుకోమని చాలా స్పష్టంగా చెప్పాము. అటవీ ప్రాంతంలో గడ్డి ఉంటే దానిని కొంత కలెక్టు చేయమని, అంతేకాకుండా గడ్డి విత్తనాలు కొంటున్నాము.

మనకు మొత్తం 35 లక్షల మెట్రిక్ టన్నుల గడ్డి అవసరం ఉంది. గడ్డి విత్తనాలు ఉచితంగా ఇవ్వడం, గడ్డి ఇవ్వగల్గిన వారి దగ్గరి నుంచి గడ్డి కొని పేద వాళ్లకు ఇవ్వడానికి ఈ కార్యక్రమం చేస్తున్నాము. జిల్లాలో గడ్డి లేకపోతే అక్కడకి ట్రాన్సుపోర్టేషన్ చేస్తున్నాం. క్యాటిల్ క్యాంప్సు కూడా పెట్టాము. ప్రతి పంచాయితీలో వాటర్ స్కీమ్ క్రింద బోరు దగ్గర చిన్న తొట్టికట్టి నీళ్లు ప్రొవైడ్ చేయమన్నాము. ఈరోజు రాష్ట్రంలో 2,67,998 బోర్లు ఉన్నాయి. అందులో 30,869 సి.డబ్ల్యు.జి. స్కీమ్స్ ఉన్నాయి. 3,075 కాంప్రహెన్సివ్ ప్రొటెక్టివ్ స్కీమ్స్ ఉన్నాయి. అంతేకాకుండా 8,455 గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడింది. 8,291 బోర్లు ఎండిపోయాయి 304 గ్రామాల్లో ఇప్పటికే డ్రింకింగ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నాము. 349 ట్యాంకర్సు ఇచ్చాము, 414 బోర్లు కొత్తగా వేశాము, ఇంకా ఏ విధంగా సహాయం చేయాలో అన్నీ విధాల చేయడం కోసం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. వాటర్ ఎవైలబుల్టీ లేకపోతే అడిషనల్‌గా బోర్లు లేదా మళ్లీ కావాలంటే లోతు త్రవ్వమని చెప్పాము. కొన్నిచోట్ల హైడ్రో ఫ్యాక్చరింగ్ బోర్వెల్స్ వేసి ఎంతవరకు

చేయగల్గుతామో అది కూడా చేయమన్నాము. ఇది వీలు కాకపోతే, ప్రక్కన ఎక్కడైనా అగ్రికల్చర్ బోరు ఉంటే ఆ బోరు రిక్విజిషన్ క్రింద తీసుకొని వారికి కాంపెన్సేషన్ పే చేసి త్రాగు నీటిని ఇవ్వమని ఆదేశాలు ఇచ్చాము. అప్పటికీ నీరు దొరకపోతే ఎంత దూరమైన సరే ట్రాన్సుపోర్టు చేసి నీళ్లు తెమ్మన్నాము. త్రాగు నీటి విషయంలో డబ్బులు విషయం కాదు, హోం మంత్రిగారు ఒక మాట చెప్పారు. మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది.. రాబోయే భావితరాల వారు అప్రిషియేట్ చేయాలంటే, మన మీద అభిమానం ఉండాలంటే నీటి వనరులను కాపాడుకోవాలి.

ఈరోజు 200, 500, 600 అడుగులకు పోయి అక్కడి నీరు తోడివేస్తున్నాము. రేపు త్రాగే దానికి కూడా నీరు దొరకదు. కొన్నిచోట్ల ఫ్లోరైడ్ కంటెంట్సు వచ్చి చాలా అవస్థపడుతున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా చాలా గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య అలాగే ఉంది. అక్కడి మనుష్యులను చూస్తే వారు వికలాంగులుగా మారి నానా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి కరువు వచ్చినప్పుడు దీనిని ఏ విధంగా ఎదుర్కోవాలో ఆలోచించి సమిష్టిగా పోవాలి. 500 అడుగుల క్రిందకు పోతే మాత్రం చాలా అవస్థలపాలు ఆవుతామని మీకు తెలియచేసుకుంటున్నాను. పట్టణ పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదు. 117 పట్టణాలలో సమస్య పెద్దగా లేదు. 31 పట్టణాలలో 25 శాతం డిఫిషియన్సీ ఉంది. 16 పట్టణాలలో 25 నుంచి 50 శాతం వరకు డెఫిషియన్సీ ఉంది. 14 పట్టణాలలో 50 నుంచి 75 శాతం వరకు డెఫిషియన్సీ ఉంది. రెండు మున్సిపాలిటీస్‌లో అయితే 75 శాతం నుంచి నూరు శాతం డెఫిషియన్సీ ఉంది. పట్టణ ప్రాంతాలలో 580 పనులు ఇప్పుడే తీసుకున్నాము, 429 పనులు పూర్తి చేశాము. రిలీఫ్ క్రింద 35 కోట్ల రూపాయలు ఇచ్చాము. 354 ట్యాంకర్సు ఎంకరేజ్ చేసి తీసుకుపోతున్నాము. నిన్న పేపర్ చూశాము. మొత్తం గండిపేట, హిమాయత్‌సాగర్లలో ఒక్క చుక్క నీరు లేకుండా పోయింది. సింగూరు నుంచి నీరు తెచ్చుకొనే పరిస్థితికి వచ్చాము. అక్కడ కూడా నీళ్లు తక్కువే ఉన్నాయి.

ఇలాంటి కరువు వచ్చినప్పుడు దీనిని ఏ విధంగా ఎదుర్కోవాలో సమిష్టిగా పోవాలి. 500 అడుగుల కిందకు పోతే మాత్రం చాలా అవస్థలపాలు ఆవుతామని మీకు తెలియచేసుకుంటున్నాను.

ఆ విధంగా ఆలోచిస్తే 238 ఎంజిడికి 162 ఎంజిడి మాత్రమే ఇవ్వగల్గుతున్నాము. ఏవిధంగా అయినా అదుకోవాలని కృష్ణ నీటిని మూడు ఫేజ్‌ల్లో తేవాల్సిన అవసరం ఉంది. మొదటి ఫేజ్ క్రింద 875 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించాము. మార్చి 2004 లోపల ఎట్టి పరిస్థితిలోను నీరు తేవాలని చెప్పి దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాము, తెచ్చి తీరుతామని తెలియచేసుకుంటున్నాను. అక్కడ పని చేస్తా ఉంటే ఫౌండేషన్ వేశారు, అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకున్నారని ప్రతిపక్షనాయకులు చెప్పారు. మేము మళ్లీ ఫౌండేషన్ వేయకుండా సిటీ ఎంఎల్ఎలు అందరూ వచ్చారు. పది మందికీ తెలియచేయడం కోసం ఒక అడ్వర్‌టైజ్‌మెంటు ఇస్తే, పైపులకు కూడా ఒక అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చుకున్నారు అని మాట్లాడే పరిస్థితి. ఇక దీనిని

వారి విజ్ఞతకే విడిచిపెడుతున్నాను. వాస్తవాలు సభ దృష్టికి, ప్రజల దృష్టికి తెస్తాను. ఈనాడు విశాఖపట్టణంలో చాలా బాధాకరమైన పరిస్థితి నెలకొని ఉన్నది. విశాఖపట్టణానికి మూడు రోజులకు ఒకసారి నీరిచ్చే పరిస్థితికి వచ్చాము. విశాఖపట్టణానికి నీరివ్వాలనే ఉద్దేశ్యంతో రూ.534 కోట్లతో ఒక ప్రాజెక్ట్ శాంక్షన్ చేశాము. నవంబర్ 30వ తేదీ లోపు నీరు ఇవ్వాలని ప్రభుత్వం ముందుకుపోతున్నది. కొంతమంది ఈ సందర్భంగా ఆందోళన చేస్తూ వారే నీరు తెచ్చామని చెప్పుకుంటున్నారు. ఇది వాస్తవం కాదు. జనవరి, 1998లో ఈ ప్రాజెక్ట్ ఇనెస్టిగేషన్‌కు ఇచ్చాము, మార్చ్, 2001లో డీటెయిల్డ్ ఇంజనీరింగ్ సర్వే చేయించాము. ప్రిపరేషన్ ఆఫ్ కన్‌సెషనల్ అగ్రిమెంట్ ఇప్పించాము. 6-11-02, 17-12-02, 18-01-03,17-2-03, ఈవిధంగా అనేకసార్లు మీటింగ్స్ పెట్టాము. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తికావాలి, విశాఖపట్టణానికి నీటిఎద్దడి వస్తే, స్టీల్ ప్లాంటుకు నీరు రాకపోతే, ఒక్కసారి స్టీల్ ప్లాంట్ ఆపితే మరలా ప్రారంభించటానికి ఒక సంవత్సర కాలం పడుతుంది. తత్ఫలితంగా విపరీతమైన నష్టం వస్తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించటానికి అన్ని చర్యలూ తీసుకున్నాము. దీనిద్వారా విశాఖపట్టణం స్టీల్ ప్లాంటుకు 13 ఎమ్.ఎల్.డి., ఎన్.టి.పి.సి.కి 16 ఎమ్.ఎల్.డి., విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్‌కు 77 ఎమ్.ఎల్.డి. ఇవ్వాలి. ఫేజ్-1 మరియు ఫేజ్-2లను కలిపి వేద్దాం అనుకున్నాము. ఇందుకొరకు రూ.350 కోట్లు అదనంగా ఇవ్వవలసి వస్తే అందులో వి.ఎస్.పి.తో రూ.240 కోట్లు, ఎన్.టి.పి.సి.తో రూ.50 కోట్లు, వి.ఎమ్.పి.తో రూ.60 కోట్లు ఇప్పించి ఈ ప్రాజెక్టును ఇమ్మీడియెట్‌గా ప్రారంభిస్తున్నాము.

కరువు విపరీతంగా ఉంది కాబట్టి నిన్న, మొన్న రివ్యూ మీటింగ్స్‌లో చాలా స్పష్టంగా చెప్పాను. రాబోయే రోజుల్లో కరువు పనులు చేసే బాధ్యత ప్రతి ఒక్క ఊరిలో ఎలక్టెడ్ పంచాయితీలకే ఇవ్వాలని, నామినేషన్ మీద పనులు చేయాల్సి వస్తే లేబర్‌ను పెట్టుకుని, మనుషులను పెట్టుకుని సర్పంచ్ ఆధ్వర్యంలో చేయమని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. పంచాయితీ సెక్రటరి మస్టర్ రోల్ మెయింటైన్ చేసి, ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశాలు ఇచ్చాను. ఏ గ్రామంలోనైనా పనులు లేకుండా ఉంటే దానికి పూర్తి బాధ్యత పంచాయితీ సర్పంచ్, సెక్రెటరీ వహించాలి. వారికి నిధులు, బియ్యం కావాలన్నా ఇవ్వటానికి మరియు ఎన్ని పనిదినాలు కావాలంటే అన్ని పనిదినాలు కల్పించటం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. పంచాయితీలకు రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల వరకు, మండలానికి రూ.5 కోట్లవరకు ఇవ్వండని అంటున్నాము. ఎవరైతే పని లేకుండా ఉన్నారో వారికి పని కల్పించటానికి అవసరమైతే బడ్జెట్‌నైనా డైవర్ట్ చేసి ఈ కార్యక్రమం చేపడతాము. ఎమ్.ఎల్.ఏ.లకు కూడా ఈ ఆదేశాలు సర్క్యులేట్ చేయమని చెబుతున్నాము. సీనియర్ ఆఫీసర్స్, మంత్రులను ఎప్పటికప్పుడు రివ్యూ చేయమని చెప్పాము. గౌరవ శాసనసభ్యులు కూడా రివ్యూ చేయాలి. మంత్రులు కూడా పర్యవేక్షిస్తుంటారు. **Joint Collector is the Drought Commissioner in the district.** ఆయనకు కూడా అధికారాలు ఇచ్చి ఈ పనిలో నియోగిస్తున్నాము.

ఈనాడు 5 ముఖ్యమైన సమస్యలున్నాయి. అందులో త్రాగునీటి సమస్య ముఖ్యమైనది, ఎంత దూరంలో ఉన్నప్పటికీ నీరు ప్రొవైడ్ చేయాలి. జిల్లాలో కంట్రోల్ రూమ్ పెట్టుకుని ఎక్కడికక్కడ

నీరు ఇవ్వమని చెప్పాము. రెండవది పని కల్పించటం. పని లేనివారికి పనులు కల్పించే దాంట్లో భాగంగా వాటర్ కన్జర్వేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి సర్పంచ్‌ల అధ్వర్యంలో చేయమంటున్నాము. ఎక్కడా అవినీతికి తావులేకుండా చేస్తున్నాము. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ.ను ఇన్‌ఛార్జ్‌గా పెట్టాము. గ్రామాల్లో పంచాయితీ అధ్యక్షులు, మండలస్థాయిలో మండలాధికారి రెగ్యులర్‌గా అక్కడ తిరుగుతూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించమని చెప్పాము. జాయింట్ కలెక్టర్‌ను ఫుల్ టైమ్ దీనిపైనే కాన్సన్‌ట్రేట్ చేయమని చెప్పాము. బియ్యం, డబ్బులు ఏవిధంగా ప్రొవైడ్‌చేయాలో ఆవిధంగా ప్రొవైడ్ చేస్తున్నాము. అవసరమైతే అన్ని డిపార్ట్‌మెంట్స్ ప్రయారిటీ క్రింద మిషన్స్ పెట్టుకుని పని కల్పించేవిధంగా ముందుకుపోవాలని చెప్పాము.

ఇటువంటి కరువు సమయంలో ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. మన వద్ద బియ్యం స్టాక్ ఉన్నాయి. బియ్యం ధర ఎక్కువ పెరగదు. ఒకవేళ బియ్యం ధర పెరిగినట్లయితే ఎంత బియ్యం కావాలంటే అంత బియ్యం ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా అందచేయటానికి సిద్ధంగా ఉన్నాము. పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువుల ధరలు మానిటర్ చేస్తున్నాము. కూరగాయల ధరలు వేసవి కాలంలో పెరిగే అవకాశం ఉన్నది. అందుకే ఇంకా ఎక్కువ కూరగాయలు తెప్పించటానికి ఆలోచిస్తున్నాము. అసెంబ్లీ జరుగుతున్నప్పటికీ అవసరమైతే ప్రతిరోజూ గంట లేక అరగంట రివ్యూ చేయాలనుకుంటున్నాను. మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎమ్.ఎల్.ఎ.లు కూడా నియోజకవర్గాలలో, జిల్లాల్లో రివ్యూలు నిర్వహించాలి. 30 సంవత్సరాలుగా ఎప్పుడూ రాని కరువు వచ్చింది. మనందరం ఇప్పుడు బాధ్యత తీసుకుని, ఈ ఈతి బాధలనుండి సామాన్య ప్రజానీకాన్ని ఏవిధంగా రక్షించుకోవాలో ఆలోచించాలి. ఈ కార్యక్రమాలు ఒక ప్రక్క చేస్తున్నా, ఇరిగేషన్ విషయాలపైనా మనందరం దృష్టిపెట్టాలి. 2001-02 ప్లాన్డ్ బడ్జెట్లో 16.7% పెట్టాము. గ్రామాల్లో ఏదైనా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు జరిగాయంటే గత 7 సంవత్సరాల్లోనే జరిగాయి. అవి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని నేను చెప్పవలసిన అవసరంలేదు. మీరు మీమీ గ్రామాలకు వెళ్లి చూస్తే అక్కడ జరిగిన పనులు తెలుస్తాయి. స్కూల్ బిల్డింగ్స్, కాలేజెస్, సిమెంట్ రోడ్స్, మురికి కాలువల నిర్మాణం, వాటర్ స్కీమ్స్, హాస్పిటల్ బిల్డింగ్స్ మొదలైనవన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలో వచ్చాయి తప్ప కాంగ్రెస్‌పార్టీ హయాంలో కాదు. కాంగ్రెస్ పార్టీవారు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. అందుకనే ప్రజలు ఆలోచిస్తున్నారు. 1982లో తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క 5 సంవత్సరాలు తప్పించి మిగిలిన సమయమంతా తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉన్నదంటే కాంగ్రెస్‌పార్టీని ప్రజలు మరచిపోయారు. మీరు ప్రజల్ని మర్చిపోయారు గనుక మిమ్మల్ని ప్రజలు మరచిపోయారు. ఇది వాస్తవం. అందుకనే మా బాధ్యతను మేము ఎప్పటికప్పుడు గుర్తుచేసుకుంటున్నాము. మేము మా బాధ్యతలను ఎప్పుడూ విస్మరించము. నేను, మా కేబినెట్, మా ఎమ్.ఎల్.ఎ.లు ఏవిధంగా కష్టపడాలో, ఏవిధంగా ప్రజలను అదుకోవాలో ఆలోచిస్తూ ముందుకుపోతున్నాము.

ఇరిగేషన్ బడ్జెట్‌ను ఒకసారి పరిశీలిస్తే 2001-02లో 16.7%, 2002-03లో 18.5%, 2003-04లో 20.5% పెట్టటం జరిగింది. అదేమాదిరిగా 1994 నుండి ఇప్పటివరకు

రూ.8,899 కోట్లు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఖర్చుపెట్టాము. కాంగ్రెస్ హయాంలో 1989 నుండి 1994 వరకు కేవలం రూ.2,400 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు.

ఇరిగేషన్ రంగానికి మీ కంటే మేము ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము. అందుకే తెలుగుదేశానికి అధికారమిచ్చారు. మాలో ఏవైనా లోపాలుంటే వాటిని సరిదిద్దుకొని ముందుకుపోతున్నాము. 1995-2003 మధ్య కాలంలో మేము పది లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకురావడం. జరిగింది. అదేవిధంగా 18 లక్షల గ్యాప్ ఆయకట్టును కూడా స్టెబిలైజ్ చేయడం జరిగింది. డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా మొత్తం 28 లక్షల ఎకరాల ఆయకట్టు తీసుకురావడం జరిగింది. ఆ ఘనత తెలుగుదేశానికే దక్కింది. అదే 1989-94 వరకు మీ ప్రభుత్వ హయాంలో ఒక లక్ష 60 వేల ఎకరాలు మాత్రమే ఇచ్చారు. అంటే మీరు ఎప్పుడూ ప్రజల సమస్యలను పట్టించుకోలేదని అర్థమౌతుంది. మేము ఈ 2003-04 ఒక్క సంవత్సరంలోనే ఐదు లక్షల ఎకరాలు అదనంగా ఆయకట్టు తేవాలని, అందుకుగాను 2,177కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించాము. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నాము. అందుకోసం దేవాదుల, ఎల్లంపల్లి, జూరాల ప్రాజెక్టులను కంప్లీట్ చేయడానికి చర్యలు తీసుకుంటన్నాము. అదే విధంగా లింక్ కెనాల్, సంగంబండ, కల్వకుర్తి AMRP, SRSP Stage II ఫ్లడ్ ఫ్లో కెనాల్ వీటన్నిటికి కూడా డబ్బులు పెట్టుకున్నాం. కడప, నెల్లూరు జిల్లాలలో తెలుగు గంగ ద్వారా ఎక్కువ ఆయకట్టు ఇవ్వడానికి కృషి చేస్తున్నాను. గురు రాఘవేంద్ర lift irrigation చేపట్టాలని, చిత్రావతి, గుండ్లకమ్మ, రామతీర్థం ఇవన్నీ కూడా చేపట్టడానికి ఆలోచిస్తున్నాము. ఇంకా coastal areaలో జంఝావతి, వంశధార,తోటపల్లి, తారకరామ lift irrigation, తాటిపూడి lift irrigation, భూపతిపాలెం lift irrigation ఇవన్నీ చేపట్టాలని అనుకుంటున్నాము. వాటికి ఎంత వరకూ వీలైతే అంతవరకూ వనరులను కేటాయించుకుంటూ పోతున్నాము. అదే విధంగా మన రాష్ట్రంలోని మెదక్, రంగారెడ్డి, విజయనగరం, అనంతపూర్, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో మేజర్ irrigation కానీ medium irrigation కానీ లేదు. అలాంటి జిల్లాలలో మైనర్ ఇరిగేషన్ చేపట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. అందుకే ఆ జిల్లాలలో మైనర్ ఇరిగేషన్ పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము.

ఇక వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నాము. వ్యవసాయం కోసం మన రాష్ట్రంలో 22,12,275 పవర్ కనెక్షన్లు ఉన్నాయి. పంపు సెట్లు ఉ న్నాయి. ఈరోజున భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున ఇవ్వలేదు. అయితే ప్రస్తుత పరిస్థితులలో ఇంకా ఎక్కువగా మనం waterను conservation చేసుకోకపోతే త్రాగునీటికి, సాగునీటికి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అందుచేత ఒకవైపు భూగర్భ జలాల గురించి ఆలోచించాలి. మరోవైపు ఉన్న నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకొని రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. అందుకే ఇటువంటి కార్యక్రమంలో భాగంగా 'నీరు-మీరు' కార్యక్రమాన్ని చేపడుతూనే, మరోవైపు ఎక్కడెక్కడ ఇరిగేషన్ తీసుకురావాలో ఆలోచించాలి. నదుల అనుసంధానం ఇందులో ఒక భాగం. గోదావరిలో చాలా నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతుంది.

దానిని పైకి తీసుకురావడానికి ఎక్కువ డబ్బు అవసరం అవుతుంది. కొంతమంది కృష్ణా నదిలో **assured water** ఇవ్వనుని అడిగారు. ఆరోజు **NTR** గారు మీకు **water is assured** అని చెప్పారు. ఈరోజున రాజకీయ ప్రయోజనం కోసం మాట్లాతున్నారు తప్ప మరొకటి కాదు. మెట్ట ప్రాంతాలలో నీరు తీసుకురావడానికి తెలుగుదేశం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. అందుకు గాను కల్వకుర్తి, AMR ప్రాజెక్టును తీసుకురావడానికి ధృఢ సంకల్పంతో కృషి చేసి నీరు ఇవ్వాలని ముందుకు పోతున్నాం.

అధ్యక్షా! ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఎంతవరకూ వీలైతే అంతవరకూ నీరు తీసుకుంటూ అందులో వచ్చే వాటర్ ఎంత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలనే విషయాలను ఆలోచిస్తూ ముందుకు పోతున్నాము. వీటికోసం నీరు – మీరు కార్యక్రమాన్ని చేపట్టి భూగర్భజలాల ద్వారా నీటిని తీసుకురాకపోతే రేపు చాలా సమస్యలు వస్తాయి. అందుకుగాను, చెరువులను, పెర్కొలేషన్ టాంక్స్, కాంటూరు కెంచిలు, చెక్ డామ్స్ ఇవన్నీ చేపట్టి భూగర్భజలాలను పెంచుకొని ఇరిగేషన్ తీసుకువస్తాము. దీనికిగాను ఒక స్ట్రాటజీ ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో మనం నీరు-మీరు మొదటి దశను 1.5.2000లో స్టార్ట్ చేశాము. ఈ రెండు సంవత్సరాల కాలంలో **soil**లో **moisture** తగ్గిపోయి 20, 30 రోజులకే డ్రై స్పెల్ వస్తున్నది. అందుకే నీరు-మీరు వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కొంతవరకు అధిగమించడం జరిగింది. ఇప్పటివరకూ సుమారు 950 కోట్లు ఖర్చు పెట్టి 7,500 వాటర్ షెడ్స్ డెవలప్ చేసుకొని 36,50,000 హెక్టార్లలో వాటర్ షెడ్సును ప్రారంభించాము. అదే విధంగా నీరు-మీరులో రూ.1,626 కోట్లు ఖర్చుపెట్టి మె-త్తం 114 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు చేయడం జరిగింది. కానీ, దురదృష్టవశాత్తు వర్షాలు పడనందున ఆ ఫలితాలు మనకు కనబడలేదు. వర్షాలు వచ్చిఉంటే నీరు బాగా వచ్చేది. ఆ విధంగా భూగర్భ జలాలు పెరిగేవి, అయినప్పటికీ కష్టాలలో ఉన్నప్పుడే స్పష్టత ఉండవలసిన అవసరం ఉంది. 2,581 లక్షల క్యూబిక్ మీటర్ల పనులను 398 కోట్ల రూపాయలతో చేపట్టాలనుకుంటున్నాను. ఇప్పటికే ఫేజ్ 6లో 206 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు రూ. 257 కోట్ల ఖర్చుతో చేపట్టాము. మనము నీటి విలువ, ప్రాధాన్యత గురించి ఆలోచించాలి లేకపోతే చాలా సమస్యలు వస్తాయి.

ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు కూడా తెలియజేయవలసిన అవసరం ఉంది. అలాంటి సందర్భాలలో నీరు-మీరు కార్యక్రమంతో ఏ విధంగా ముందుకు పోవాలో చెప్పాలి. దీని కోసం ఇదే శాసనసభలో మనం లాండ్ వాటర్ ట్రీ యాక్ట్ తెచ్చాము.

ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు కూడా తెలియజేయవలసిన అవసరం ఉంది. అలాంటి సందర్భాలలో నీరు-మీరు కార్యక్రమంతో ఏ విధంగా ముందుకు పోవాలో చెప్పాలి. దీని కోసం ఇదే శాసనసభలో మనం లాండ్ వాటర్ ట్రీ యాక్ట్ తెచ్చాము. అంటే భూమిని, నీటిని మనం సంరక్షించుకోవాలి. ఈ చట్టంలో చాలా క్లియర్‌గా ఉంది. ఈ చట్టంలో గ్రౌండ్ వాటర్‌ను **exploitation** చేయకుండా ఏ రకమైన చర్యలు చేపట్టాలో స్పష్టంగా ఉంది. ఇంకొకవైపు నీరు-మీరు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని ఆ విధంగా అందరూ సహకరించి వాటర్ టేబుల్

లెవల్ పెంచడానికి చర్యలు తీసుకోవాలని, దీనిలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఆ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

దీనిని మనం అనులుచేసుకోవలసిన అవసరం ఉంది. ఈవిషయంలో మీరందరూ కూడా ముందుకు రావాలి. ఈరోజు చాలా మండలాలలో ఒకవైపు మేజర్ ఇరిగేషన్ కాకుండా మరొకవైపు నీరు-మీరు కాకుండా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌ను కూడా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. నేను మొన్న మెదక్‌కు వెళ్లాను. రైతులు అక్కడ వినూత్నమైన రీతిలో ముందుకు వెళ్లారు, వాళ్ళు స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు కేవలం ఆరు వేల రూపాయలు ఖర్చు చేసి ఒక ఎకరానికి వచ్చే నీటితో మూడు ఎకరాలలో పంటలు పండిస్తున్నారు.. ఒకే ఎక్విప్‌మెంట్‌ను మొబైల్ పెట్టి మూడు ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. ఈవిధంగా రాష్ట్రంలో కొన్ని అనుభవాలున్నాయి. ఈరోజు కుప్పంలో డ్రిప్ ఇరిగేషన్ పెట్టాం. మన భారతదేశం మొత్తంలో పది లక్షల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ ఉండగా, ఇందులో ఐదు లక్షల ఎకరాలు మహారాష్ట్రలో, మన దగ్గర ఒకటిన్నర లక్షల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ ఉంది. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కరువు నుంచి అదుకోవాలంటే డ్రిప్ ఇరిగేషన్ చాలా ముఖ్యమనే విషయాన్ని మనం ఆలోచించాలి. ఫేజ్-1 క్రింద సుమారు ఆరు లక్షల ఎకరాల కోసం రూ.1,200 కోట్లతో ఒక ప్రాజెక్టు తయారుచేశాం. డబ్బులు శాంక్షన్ అయ్యాయి. నాబార్డు కూడా ఒప్పుకుంది. అయితే ఇండియాలో ఉండే మాన్యుఫ్యాక్చరర్స్ అందరినీ పిలిపించాను. అందరినీ పిలిపించి మాట్లాడితే నాలుగు వందల కోట్ల కంటె ఎక్కువ తయారుచేసే పరిస్థితిలో పెద్దపెద్ద వాళ్లు కూడా లేరు. బై బ్యాక్ చేసే పెద్ద పెద్ద వాళ్లను కూడా రమ్మంటున్నాం, వాళ్లు వస్తే దాన్ని పెట్టాలనుకుంటున్నాం.

ఈరోజు డబ్బులున్నాయి. ఆరువందల స్ట్రెస్ మండలాలున్నాయి. భూగర్భ జలాలు చాలా లోతుకు పోతున్నాయి. పదిహేను, ఇరవై, ఇరవై అయిదు మీటర్ల వరకు లోపలికి వెళ్లాయి. అలాంటి మండలాలను ఐడెంటిఫై చేసి కనీసం ఒక్కొక్క మండలంలో వెయ్యి ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ పెడితే, అది ఒక అలవాటుగా మారుతుందనే ఆలోచన చేశాం. డ్రిప్ ఇరిగేషన్ పెట్టిన తర్వాత మళ్లీ ఇబ్బందులు లేకుండా మెయింటెనెన్స్ కూడా వాళ్లకే ఐదు సంవత్సరాలు ఇవ్వాలని అనుకుంటున్నాం. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి యాభై శాతం సబ్సిడీ ఇస్తున్నాం, మరో యాభై శాతం మొత్తాన్ని లోను క్రింద ఇప్పిస్తున్నాం. ఆ లోనుకు గ్యారంటీ పెట్టుకుని, ఎక్కడైనా ఫెయిల్ అయితే మనం వాళ్లకు ఇచ్చే డబ్బులో దానికి తగ్గ మొత్తాన్ని కట్ చేసి ఇవ్వడం కోసం ఒక ట్రయాంగిల్ అగ్రిమెంటును చేసుకుని, ఇందులో గవర్నమెంటు, రైతు, డ్రిప్ ఇరిగేషన్ మేనేజ్‌మెంటును పెట్టి ముందుకెళుతూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేసుకుంటున్నాను. ఈనాడు డ్రిప్ ఇరిగేషనే కాకుండా రైతులకు సంబంధించిన లోన్లు కూడా తగ్గవలసిన అవసరం ఉంది. రైతులు తీసుకున్న కోఆపరేటివ్ రుణాలకు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వం ఐదు శాతం వడ్డీ మాఫీ ఇచ్చింది. రూ.4043 కోట్ల కోఆపరేటివ్ రుణాలుంటే దానికి రూ.485కోట్లు వడ్డీ అవుతుంది. అందులో ఐదు శాతం క్రింద రూ.80కోట్లు మాఫీ ఇచ్చాం. ఆవిధంగా రైతాంగాన్ని ఆదుకుంటున్నామని తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు అగ్రికల్చర్ కోసం సుమారు 18 శాతం ప్రయారిటీ సెక్టారు క్రింద లెండింగ్ టార్గెట్ పెట్టారు. కానీ అది రావడం లేదు. బ్యాంకులు తగ్గిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం మానిటర్ చేస్తే తప్ప మనకు వచ్చే అవకాశం లేదు. ఆ విధంగా ఒక మెకానిజాన్ని ఎస్టాబ్లిష్ చేయాలి. ఈరోజు కరువు వచ్చింది. రైతులు తీసుకున్న రుణాలను తిరిగి కట్టలేరు. నష్టం వస్తుందనే ఉద్దేశ్యంతో బ్యాంకర్స్ వెనక్కి పోతున్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం మానిటర్ చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని ప్రధానమంత్రిగారికి కూడా చెప్పాను. 2000-2001లో వర్షాలు బాగా పడడం వల్ల వ్యవసాయం బాగా జరిగింది. వ్యవసాయానికి కావలసింది నీరు. నీళ్లున్నాయి కాబట్టి రైతులు పంటలు బాగా పండించారు. ప్రొడక్షన్లో గాని, ప్రొడక్టివిటీలోగాని మనం ఏమాత్రం తక్కువ లేము. రైస్‌కు సంబంధించి ప్రొడక్షన్‌లో మూడవ స్థానం, ప్రొడక్టివిటీలో మూడవ స్థానానికి వచ్చాం టోటల్ ఫుడ్ గ్రెయిన్స్‌కు సంబంధించి మూడవ స్థానంలో ఉన్నాం. అయిల్ సీడ్స్2, గ్రౌండ్‌నట్1, కాటన్2, సన్‌ఫ్లవర్, ఆనియన్3వ స్థానాలలో ఉన్నాం. ప్రొడక్టివిటీలో గ్రౌండ్‌నట్-2, సన్‌ఫ్లవర్4వ స్థానాలలో వున్నాం. ఒకవైపు వ్యవసాయాన్ని చూసుకుంటూనే, మరొక వైపు వ్యవసాయ అనుబంధంగా ఉండే వాటి గురించి కూడా ఆలోచించాలి. పౌల్ట్రీ, మీట్, సిల్క్ రంగాల్లో రెండో స్థానంలో ఫిష్ ప్రొడక్షన్‌లో 4, మిల్స్ ప్రొడక్షన్ 5 స్థానాలలో ఉన్నాం. అదే విధంగా అక్వాకల్చర్‌లో ఒకటవ స్థానం, మెరైన్ ఫిష్ ప్రొడక్షన్‌లో 5వ స్థానంలో ఉన్నాం. దీన్నిబట్టి అర్థం చేసుకుంటే, మన రైతాంగానికి వనరులు సరిగా ఇవ్వగలిగి వానలు సరిగా వారు బాగా చేయగలుగుతారనడానికి ఇది ఒక ఉదాహరణ. ఈరోజు కేంద్ర ప్రభుత్వం నాలుగు అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ జోన్స్ (ఎస్ఇజడ్) శాంక్షన్ చేసింది. కృష్ణా, చిత్తూరు, హైదరాబాద్‌లలో ఒక్కొక్కటి. మహబూబ్‌నగర్, మెదక్‌లకు కలిపి ఒకటి. అదే విధంగా ఇంకొక ప్రాజెక్టులో భాగంగా కాకినాడలో రూ. 125 కోట్లతో అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ జోన్‌ను శాంక్షన్ చేయించుకున్నాం. నేను మొన్న ప్రధాన మంత్రిని కలిసినపుడు ఒక రిక్వెస్ట్ చేశాను. డబ్ల్యుటిఓ వల్ల చాలా ఇబ్బందులున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను ఎప్పుడు ఎక్స్‌పోర్ట్ చేయాలి? ఎప్పుడు ఇంపోర్ట్ చేయాలి? ఏవిధంగా రెగ్యులేట్ చేయాలనే విషయాన్ని రెగ్యులర్‌గా మానిటర్ చేయమని కోరాము.

ఈరోజు మనం ఇంపోర్ట్ డ్యూటీ వేసుకునే ఛాన్స్ ఉంది. ఒక్కొక్కసారి ఇంపోర్టు డ్యూటీ సరిగా వేయకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయి. ఒకవైపు డబ్ల్యుటిఓ రూల్స్ వల్ల వ్యవసాయ ఆధారంగా ఉండే ఉత్పత్తులు వ్యాల్యూ యాడెడ్ క్రింద పోవాలంటే కొన్ని ఇబ్బందులున్నాయి. ఇది ముందుకు పోవాలంటే 9 డిపార్టుమెంట్లు పర్మిషన్లు ఇవ్వవలసి ఉంది. వీటిని ఒకటి, రెండు డిపార్టుమెంట్లకు తగ్గించమని నేను ప్రధానమంత్రిని కోరాను. డ్రిప్ ఇరిగేషన్ పెద్ద ఎత్తున చేయాలంటే కేంద్ర సహకారం కావాలని కోరాం. ఈరోజు నేచురల్ కెలామిటీస్ వస్తున్నాయి. కరువు వచ్చినపుడు కేంద్రం నుంచి వచ్చే నిధులను పెంచమని, ఆ మేరకు బడ్జెటులో పెట్టమని కోరాము. కేంద్రం నుంచి తీసుకున్న రుణాలను ఈ సంవత్సరం రీషెడ్యూల్ చేస్తున్నట్టు ఎనౌన్స్ చేశారు. వడ్డీ మాఫీ చేస్తామని ప్రధానమంత్రి చెప్పారు. చెప్పిన తర్వాత 20 శాతం, అంటే వడ్డీని కూడా రీషెడ్యూల్ చేసి మొదటి సంవత్సరం మాత్రమే మాఫీ చేస్తున్నట్లు ఆర్డర్స్ వచ్చాయి. దీని విషయంపై ప్రధానమంత్రిని కలిసి చూడమని చెప్పాం. వ్యవసాయానికి సంబంధించి ఒకవైపు

కరువు నుంచి ప్రజలను ఆదుకుంటూనే, మరొక వైపు దూరదృష్టితో వ్యవసాయ రంగాన్ని ఏ విధంగా అదుకోవాలో అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాం. సకాలంలో వర్షాలు పడితే రాబోయే సంవత్సరంలో మళ్లీ రైతులు ముందుకు పోయే అవకాశం ఉంటుంది. వ్యవసాయానికి సంబంధించిన నీటి విషయంలో జాగ్రత్తగాఉండవలసిన అవసరం ఉంది. కరువు వచ్చినపుడు నీటిని పొదుపు చేయడం, సాగునీటి సంఘాలను బలోపేతం చేయడం, సమర్థవంతంగా నీటిని వినియోగించుకుని, డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవడం వంటి విషయాలలో ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఉంది.

వాటర్ విషయంలో రాబోయే రోజుల్లో చాలా సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈరోజు రాష్ట్రంలో ఉండే వనరులన్నింటినీ ఉపయోగించుకుంటూ, రేపు రాబోయే గంగా-కావేరీ వాటర్‌ను రిలీజ్ చేస్తే దాని వల్ల ఎటువంటి లాభాలు వస్తాయో కూడా చర్చించుకుని వాటిని పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరం ఉంది. అయితే, అదేదో వస్తుందని వెయిట్ చేస్తూ మన నీటిని ఉపయోగించుకోకుండా ఉంటే సమస్యలు తప్పవు. అవసరమైన మేరకు వనరులను సమీకరించుకుని, వాటిని సక్రమంగా వాడుకుంటూ రైతాంగాన్ని అదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇటీవల నల్గొండలో అన్ని రాజకీయ పార్టీలు కూర్చుని చాలా చక్కగా చర్చించుకున్నారు. పండ్లతోటలను పెట్టి, మాధవరెడ్డి కెనాల్ ద్వారా వచ్చే నీటితో డ్రీప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పెట్టి ముందుకు పోతే చాలా ఆదాయం వస్తుందనుకుంటూ ముందుకెళ్లారు. వారిని అభినందిస్తున్నాను. ఈ స్ఫూర్తి అంతటా రావాలి. ఈరోజు డ్రిప్ ఇరిగేషన్‌కు నీరు ఇస్తున్నాం, అయితే వరి పంట పెట్టుకుంటే అది ఎట్టి పరిస్థితుల్లో సాధ్యం కాదని, లాభసాటి కాదని తెలియజేసుకుంటున్నాను.

ఏవిధంగా మనం మెట్ట పైర్లకు, పండ్ల తోటలకు పోవాలి? సమర్థవంతంగా నీటిని ఎలా ఉపయోగించుకోవాలి అనేది ఆలోచించగలిగితే కొంతవరకు సమస్యలు పరిష్కారమౌతాయి. అయితే కరువు తాత్కాలిక చర్యలు తీసుకొంటూనే దీర్ఘకాలికంగా కూడా ఆలోచించాలి. ప్రపంచంలో కొన్ని చోట్ల కమ్యూనిజం కొన్ని చోట్ల లిమిటెడ్ డెమోక్రసీ, మరికొన్ని చోట్ల ప్రజాస్వామ్యం ఉన్నాయి, అదేమాదిరి నియంతల క్రింద ప్రపంచంలో చాలా ప్రభుత్వాలు దేశాలు ఉన్నాయి. ఈరోజున చైనాలో కమ్యూనిజం ఉంది, దుబాయికి పోతే రూలర్స్ ఉన్నారు. అదేవిధంగా సింగపూర్‌కు పోతే లిమిటెడ్ డెమొక్రసీ అనుకొంటున్నాం. ఇండియా పార్లమెంటరీ అమెరికాలో ప్రెసిడెన్షియల్ డెమోక్రసీ ఉన్నాయి. అయితే ఈనాడు ప్రపంచం మొత్తం ఎకనమిక్‌గా ఆలోచిస్తున్నారు, రిఫామ్స్ పెడితే తప్ప ముందుకుపోలేమని, పేదరికాన్ని నిర్మూలించలేమని ప్రపంచంలోని దేశాలన్నీ ఒక డైరెక్షన్లో పోతున్నాయి. మొన్నటివరకూ మనం సోషలిజం, కమ్యూనిజం అనీ మాట్లాడే పరిస్థితినుంచి ఈ రోజు ఎకనమిక్ రిఫామ్స్ విత్ హ్యూమన్ ఫేస్ అని మాట్లాడే పరిస్థితికి వచ్చాం.

ఈ రోజు కాంగ్రెస్, బి.జె.పి. వారు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇదే పని చేస్తున్నారు, అయితే ఎక్కడైతే అపోజిషన్‌లో ఉన్నారో అక్కడ మాత్రం విభిన్నంగా ప్రవర్తిస్తున్నారని మనవి చేస్తున్నాను. ఎం.ఎల్.ఏ.లను విదేశాలకు పంపితే వారు అక్కడి వాస్తవ పరిస్థితులను అర్థం

చేసుకొంటారనే ఉద్దేశంతో మీ పర్మిషన్‌తో వారిని స్టడీ టూర్‌కి సింగపూర్, మలేషియా, చైనా, సౌత్ కొరియా, థాయిలాండ్ దేశాలకు పంపాము. అక్కడికి వెళ్లి వచ్చిన తరువాత వారు నా దగ్గరకు వచ్చి 'మీరు చేసింది కరెక్ట్ దీనిలో ఏమీ సందేహం లేదు' అని చెప్పారు. మేము కూడా గుచ్చిగుచ్చి అడిగాం. ఎక్కడైనా కరెంట్ ఉచితంగా ఇస్తున్నారా? అని అడిగితే ఎక్కడా ఇవ్వడం లేదని వారంతా చెప్పారు. వారు గుండె మీద చేయి వేసుకొని అంతరాత్మ సాక్షిగా మాట్లాడారు.

అధ్యక్షా, 1990లో చైనా, భారత్ ఎకానమీలో ఒకే స్థాయిలో ఉన్నాం. వాళ్లకు మన వెనకాలే ఇండిపెండెన్స్ వచ్చింది. అదేవిధంగా వారు 1978లో రిఫామ్స్ స్టార్ట్ చేసారు. మనం 1991లో ఆరంభించాం. వారు ఎన్నో ఎక్స్‌పర్మెంట్స్ చేసారు, కల్చరల్ రెవల్యూషన్ తెచ్చారు, యూనివర్సిటీలను క్లోజ్ చేసారు, స్టూడెంట్స్‌ను గ్రామాలకు పంపించారు. అయితే ఇవి పని చేయలేదు. తరువాత ఎకనమిక్ రిఫామ్స్ తెచ్చారు, ఎకనమిక్ రిఫామ్స్ ఫలితంగా 1990 నుంచి 2000 వరకు చైనాలో సి.ఎ.జి.ఎఫ్. 9 పర్సెంట్ పెరిగింది. కానీ ఇండియాలో మాత్రం 3.6 పర్సెంట్ మాత్రమే పెరిగింది. ప్రపంచంలోని పెద్ద జనాభా గల దేశాలలో చైనా, ఇండియా ముందుతున్నాయి. ఈరోజున మన జనాభా 100 కోట్లకు పైగా ఉండగా, చైనాలో 120 కోట్లకు పైగా ఉంది. ఈరోజున చైనాలో పేదరికాన్ని నిర్మూలించారు, ఇండియాలో పేదవాళ్లు నేటికీ ఎక్కువగానే ఉన్నారు. ఇది మనందరికీ శ్రేయస్కరం కాదని తెలియజేస్తున్నాను. ఇక ఎకానమీని చూస్తే ప్రజలు ఒక రంగంనుంచి ఇంకొక రంగానికి షిఫ్ట్ అవుతుంటారు.

మనలో నూటికి 90 మందిమి వ్యవసాయం కుటుంబాలనుంచే వచ్చిన వాళ్లం. వ్యవసాయ కుటుంబాలలో పుట్టి ఆ తరువాత వివిధ ఆక్యుపేషన్స్‌లో, సర్వీస్‌లోగాని, ఇండస్ట్రీలోగాని, ఉద్యోగాలలోగాని, రాజకీయాలలోగాని సెటిల్ అవుతున్నాం అయితే చైనాలో 1981లో 68 పర్సెంట్ వ్యవసాయంపైన ఆధారపడి ఉంటే 1991 నాటికి ఇది 54 శాతానికి తగ్గింది. అయితే ఇండియాలో 1981లో 69 పర్సెంట్ ఉంటే 1999 నాటికి 62 శాతానికి మాత్రమే తగ్గింది. ఇక్కడ 7 శాతం తగ్గితే అక్కడ 14 శాతం తగ్గిందని తెలియజేస్తున్నాను. ఇక మ్యానుఫాక్చరింగ్ సెక్టార్ నుంచి చైనాలో 35 పర్సెంట్ జి.డి.పి. కాంట్రిబ్యూషన్ ఉండగా, ఇండియాలో 2000వ సంవత్సరంలో 16 శాతం మాత్రమే ఉంది. అంటే అక్కడ మనకంటే రెండున్నర రెట్లు ఉంది. అదేవిధంగా హయ్యర్ గ్రోత్ ఇన్ చైనా ఏవిధంగా పెరిగిందో చూస్తే లేబర్ ప్రొడక్టివిటీ పెరిగింది. పని చేయమంటే నర్సింహయ్యకు కోపం, ఎవరో పని చేసి తమకు డబ్బులిస్తారని అనుకొంటున్నారు. కానీ ఎవరో పని చేయరు, మనమే పని చేయాలి, మనమే సంపదను క్రియేట్ చేసుకోవాలి, మనమే అనుభవించాలి. అంతేకానీ ఎవరో మనకు ఇవ్వరు అని తెలియజేస్తున్నాను. ఈనాడు చైనాలో పర్‌కేపిటా గ్రోత్ రేట్ 9 పర్సెంట్ ఉంటే మనది 3.6 పర్సెంట్ ఉంది. అదేమాదిరిగా ప్రొడక్టివిటీ గ్రోత్ చైనాలో 8.9 పర్సెంట్ ఉంటే మనది 3.2 పర్సెంట్ ఉంది. ఇండస్ట్రియల్ మ్యానుఫాక్చరింగ్ చైనాలో 12 శాతం ఉంటే, ఇక్కడ 2.2 ఉంది. అంటే చైనాలో మనకంటే ఐదు రెట్లు ఉంది.వేరే యాక్టివిటీస్‌లో వారిది 7.4 ఉంటే మనది 3.6 పర్సెంట్ ఉంది. దీనిని మీరు అర్థం చేసుకోవాలి. ఇక్కడ మన లేబర్ ఏవిధంగా పని చేస్తున్నారో మీరు

గుర్తుపెట్టుకోండి. అక్కడ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఎందుకు ఎక్కువగా వస్తోందంటే ఇవన్నీ కారణాలు. ఇంకో ప్రక్క చూస్తే లేబర్ ప్రొడక్టివిటీ – టి.వి. అసెంబ్లింగ్‌లో ఎఫిషియన్సీ ఇక్కడ 8.4 పర్సెంట్ ఉంటే, చైనాలో 9.31, 10 పర్సెంట్‌వరకు ఉంది. ఇక అపెరల్ – గార్మెంట్స్ చైనాకు పోతున్నాయి. దానికి కారణం చూస్తే ఇండియాలో 20 పర్సెంట్, చైనాలో 35 పర్సెంట్– అంటే చైనాలో లేబర్ ప్రొడక్టివిటీ 75 పర్సెంట్ ఉంది.

అదేమాదిరిగా ఫ్యాన్స్ అసెంబ్లింగ్‌లో చైనాలో 53 పర్సెంట్, ఇండియాలో 35 పర్సెంట్ ప్రొడక్టివిటీ ఉంది. ఫుట్‌వేర్ విషయంలో మన దగ్గర 3.6 పర్సెంట్ ఉంటే చైనాలో 11 పర్సెంట్ – అంటే మూడున్నర రెట్లు ఎక్కువగా ప్రొడక్టివిటీ ఉంది. ఈరకంగా ఒక పద్ధతి ప్రకారం వారు అభివృద్ధి చేసుకొంటున్నారు. వారు 1978లో ఎకనమిక్ రిఫామ్స్‌ను ప్రారంభించారు, 1979లో స్పెషల్ ఎకనమిక్ జోన్స్‌ను క్రియేట్ చేసి ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ఎట్రాక్ట్ చేసారు. 1980లో లేబర్ రిఫామ్స్‌ను తీసుకువచ్చారు. లేబర్ రిఫామ్స్ అంటే ఇక్కడి మిత్రులు ఏ విధంగా మాట్లాడుతున్నారో, రాజకీయాలు చేస్తున్నారో మనం చూస్తున్నాం. ఆవిధంగా కూడా ఇబ్బందులపాలు అవుతున్నాం. అదేమాదిరిగా అక్కడ 1992 నుంచి ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రేటును బాగా తగ్గించారు. మన దగ్గర ఇప్పుడిప్పుడే తగ్గుతున్నాయి. అదే మాదిరిగా ఇంపోర్ట్ డ్యూటీస్‌ను బాగా తగ్గించారు. దానివల్ల ఎక్కువ మంది ఇండస్ట్రియలిస్ట్స్ వచ్చి ఇండస్ట్రీస్ పెట్టే అవకాశం ఏర్పడింది. అదేమాదిరిగా ఇన్‌డైరెక్ట్ టాక్సేషన్ కూడా తగ్గించారు.

చైనాలో రిఫామ్స్‌కు పోయారు, సక్సీడ్ అయ్యారు. ఆ స్పిరిట్‌తో గడచిన 7 సంవత్సరాలుగా పని చేస్తున్నాను. కొన్ని కొన్ని విషయాలలో కొంత ఆలస్యం కావచ్చు, కానీ ఒక నిర్దిష్టమైన విధానంతో ఈరోజు రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతున్నది. అందువల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. చైనాలో మొదటి 10 సంవత్సరాలలో రిజల్ట్ రాలేదు. ఒక ఇంజనీరింగు కాలేజీ నుంచి విద్యార్థి రావాలంటే 4 సంవత్సరాలు పడుతుంది ఒక హౌసు సర్జన్‌కు 6 సంవత్సరాలు పడుతుంది. ఇవన్నీ ఆలోచించాలి. ఆఉద్దేశ్యంతో ముందుకు పోయాము. ప్లాన్ ఎక్స్‌పెండిచరు 1994-95లో రూ.2,453 కోట్లు ఉంటే, రూ.10,100 కోట్లకు పెంచుకున్నాము. అందులో ఇరిగేషన్‌కు రూ.1,466 నుంచి 3,000 కోట్లు ఇచ్చాం. అలాగే ట్రాన్సుపోర్టుకు పెంచాము. ఇండస్ట్రీకి 370 కోట్లు పెట్టాము. హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్మెంటు కోసం, ఎడ్యుకేషన్‌కు 1,699 నుంచి 5,206 కోట్లు, హెల్త్‌కు రూ.562 నుంచి రూ.1,509 కోట్లు పెట్టాము. వెల్‌ఫేర్‌కు 536 నుంచి 1,931 కోట్లు పెట్టాము. ఎవరు అయితే వల్నరబుల్ సెక్షన్స్ వారు ఉన్నారో, వారిని ఆదుకోవాలని హౌసింగ్, శానిటేషన్ కోసం రూ.392 నుంచి 1150 కోట్లుకు బడ్జెట్ పెంచాము.

ఆవిధంగా 5 సంవత్సరాలలో, బడ్జెట్‌లో కూడా వీలైనంతవరకు ఏ విధంగా పెడితే పెరుగుతుంది అని ఆలోచించడం జరిగింది. నా దగ్గరికి ఎంఎల్ఎలు వస్తే ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి, ఎక్కువగా అడుగుతున్నారు. కానీ, స్కూలు బిల్డింగ్సు అడగడం లేదు. టీచర్లను అడగడం లేదు. వాటర్ స్కీమ్సు గురించి అడుగుతున్నారు. అనేక కార్యక్రమాలు చేసి మానవ వనరుల అభివృద్ధికోసం ముందుకు పోయాము. స్లోగా మన ఎకనమిక్ సర్వీసెస్ పెరిగే పరిస్థితి ఉంది.

1994-95 నుంచి 2001 వరకు సర్వీసెస్ సెక్టారు 42.35 నుండి 45.25 కోట్లకు పెరిగింది. చైనాలో ఇవన్నీ పెరగాలంటే కొంత టైము పట్టింది. కానీ, మనం 1990-91 నుంచి 1995 వరకు 5.03 పర్సెంటు గ్రోత్ ఉంటే, 1996-2002 కాలంలో 5.54 గ్రోత్ పెంచాము. 1993-94లో ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా లెవల్‌లో 10వ ర్యాంకులో ఉంటే, 1997కు 4వ ర్యాంకు వచ్చింది. అంటే ఈ నాలుగు సంవత్సరాలలో 4వ ర్యాంకుకు వచ్చాము. 1994-97లో 10వ ర్యాంకులో వున్నాము జిఎస్‌డిపీ ఉంటే, ఆల్ ఇండియా లెవెల్‌లో 5.33 పెరిగితే, ఆంధ్రప్రపదేశ్‌లో 5.7 పర్సెంటు పెరిగింది.

ఈరోజు ఇది నేను చెప్పడం కాదు రిసోర్సెస్ ఇండికేటర్స్, ఫిగర్స్ ప్రకారం 1990లో నుంచి ఏ విధంగా గ్రోత్ పెరిగింది అని ఎనాలిసిస్ చేశారు. 1981-82 నుంచి 1994-2000 వరకు రీసెర్చ్ చేశారు. తమిళనాడులో ఇప్పుడు 4.5 గ్రోత్‌రేటు ఉంది. కర్ణాటకలో 1990లో పెరిగింది. తరువాత అట్లాగే ఉంది. తమిళనాడులో 4.2 నుంచి 5.1 అయింది. మహారాష్ట్రలో 3.1 నుంచి 5.1కి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ చూస్తే 2.7 నుంచి 5.7 కు పెరిగింది. అల్ ఇండియా లెవెల్ చూస్తే, 3.2 నుంచి 4.0 పెరిగింది. 12 సంవత్సరాలకు సంబంధించి చెప్పాను. 5 సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు కరువు వున్నా ఈ గ్రోత్ వచ్చింది. అన్నీ బాగుంటే ఈ గ్రోత్ 6.50 నుంచి 7 పర్సెంటు వరకు పెరిగేది. భారతదేశంలోనే అనుకోని విధంగా గ్రోత్ వచ్చింది. 1994లో అధికారంలో వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ కేవలం మధ్యప్రదేశ్, రాజస్తాన్, బీహార్ వంటి బాగా వెనుకబడిన రాష్ట్రాల కంటే, 3 శాతం మాత్రమే ఎక్కువగా ముందు ఉంది. చాలామంది మాట్లాడారు. చాలా ప్రాంతాలలో అభివృద్ధి జరగలేదని అన్నారు.

ఈ రోజు నేను చెప్పక్కరలేదు. మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలలోని అభివృద్ధే దానికి సాక్ష్యం. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, బాగా వెనుకబడిన ప్రాంతాలలో ఏమేమి వనరులు వున్నాయో, అక్కడ ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచిస్తున్నాను. అవసరం అయితే జిల్లా యూనిట్ కాకుండా, మండలాన్ని యూనిట్‌గా తీసకుని అభివృద్ధి చేయాలంటున్నాం. 1996 నుంచి 5 సంవత్సరాలలో జరిగిన గ్రోత్ చెప్పుతున్నాను. అందరూ వినాలి. ఎవరికి తోచిన విధంగా వారు చెప్పుతున్నారు. అది వాస్తవం కాదు. ఇవన్నీ కూడా ఆల్ ఇండియా లెవెల్ ఎవాల్యూయేట్ చేసిన ఫిగర్సు. ఇవి బయాస్‌గా లేవు.

ఎకానమిస్టు కామన్ ఫార్ములాతో గ్రోత్‌రేట్ ప్లానింగు కమిషన్ ఈ సర్వే చేసింది. జిల్లాల గురించి చెబుతున్నాను. మెదక్‌లో 9.91 పర్సెంటు 5 సంవత్సరాలలో పెరిగింది. వరంగల్లు 9.63తో రెండవ ప్లేసులో ఉంది. హైదరాబాదులో 8.60తో మూడవ ప్లేసులో ఉంది. ప్రకాశం జిల్లా 9.7తో 4వ ప్లేసులో ఉంది. వెస్టు గోదావరిలో 7.32తో 5వ ప్లేసు, నల్లగొండ 6.96తో 6వ ప్లేసులో ఉన్నాయి. మహబూబ్‌నగర్ 6.86తో 7వ ప్లేసులో ఉంది. రంగారెడ్డి జిల్లా 6.7తో 8వ ప్లేసులో ఉంది. కడప 6.66తో 9 ప్లేసులో ఉంది, కరింనగర్ 0.32తో 10వ ప్లేసు, నెల్లూరు 6,01తో 11వ ప్లేసులో ఉంది. ఖమ్మం 5.9తో 12వ ప్లేసులో ఉంది. ఈస్టు గోదావరి 5.60తో 13వ ప్లేసులో ఉంది. కృష్ణా 5.6తో 14వ ప్లేసులో ఉంది. చిత్తూరు 5.5తో 15వ ప్లేసులో

ఉంది. శ్రీకాకుళం 5.31తో 16వ ప్లేసులో ఉంది. ఆదిలాబాదు 5.22తో 17వ ప్లేసులో ఉంది. నిజామాబాదు 4.7తో 18వ ప్లేసులో ఉంది. అనంతపూర్ 4.72తో 19వ ప్లేసులో ఉంది. కర్నూలులో 4.8తో 20వ ప్లేసులో ఉంది. విశాఖపట్నం 4.25తో 21వ ప్లేసు, గుంటూరు 4.06తో 22వ ప్లేసు, విజయనగరం 1.90తో 23వ ప్లేసులో ఉన్నాయి. ఇవన్నీ వాస్తవాలు.

ఈ విధంగా రాష్ట్రంలో గ్రోత్‌రేట్ ఉంది. దీనిని ఆధారంగా చేసుకుని, పర్ క్యాపిటా ఇన్కమ్ కూడా కలిపి చేయడం జరిగింది. టోటల్ ట్రాన్స్‌ఫరెంట్‌గా ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చెప్పడానికి వీలు లేదు. ఆల్ ఇండియా లెవెల్‌లో ఈ లెక్కలు వేయడం జరిగింది. ఎకనమిక్ సర్వే చేపడతారు ఆ డీటేల్స్ అందులో ఉంటాయి. రాబోయే రోజుల్లో మండలాన్ని యూనిట్‌గా తీసుకుని, ఆ విధంగా అభివృద్ధి చేయలని ముందుకు పోతున్నాము. వెనుకబడిన ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో అనేదానికి ఇది సూచికగా పనికి వస్తుంది.

అదే విధంగా అపోజిషన్ లీడర్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్ క్రింద 1999-2000లో 20.98 శాతం ఉంటే, ఆల్ ఇండియాలో 19.55 ఉంది. 2000-01లో 20.61 శాతం ఉంటే అల్ ఇండియాలో 19.13 శాతం ఉంది. ఈ ఫిగర్స్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ కానీ నేషనల్ ఎకౌంట్స్ స్టాటిస్టిక్స్ వారివి. ఆ ఫిగర్స్ అన్నీ గౌరవ సభ్యులకు ఇచ్చాము. కరువు పరిస్థితి లేకపోతే ఇంకా చాలా ప్రగతి సాధించుకునే వారము. ఒక వైపున వ్యవసాయం చూస్తూనే, మానవ వనరుల అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. దానిలో చూస్తే, 1990-91లో 2001లో ఆల్ ఇండియా లెవెల్‌లో 12.99 శాతం లిటరసీ రేటు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు వస్తే 17.02 శాతం పెరిగింది. నైబరింగ్ స్టేట్స్ కర్ణాటకలో 11 శాతం, తమిళనాడులో 10.5 శాతం, కేరళలో 11.1 శాతం పెరిగింది. అయిదారు సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతాలలో బ్రహ్మాండంగా చేసుకోగలిగాము. ఈ రోజు చూస్తే ఒక కిలోమీటరుకు ఎలిమెంటరీ స్కూలు, మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూలు, అయిదు కిలో మీటర్లకు ఒక హైస్కూలు ఇచ్చాము. అయిదారు మండలాలలో తప్ప, అన్ని మండలాలలో జూనియర్ కాలేజీలు ఇచ్చాము. ఇంజనీరింగ్ కాలేజీలు రెవెన్యూ డివిజన్‌కు ఒకటి ఇచ్చాము. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మెడికల్, డెంటల్ కాలేజీలను పెడుతున్నాము.

టోటల్ ట్రాన్స్‌ఫరెంట్‌గా ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చెప్పడానికి వీలు లేదు. ఆల్ ఇండియా లెవెల్‌లో ఈ లెక్కలు వేయడం జరిగింది. ఎకనమిక్ సర్వే చేపడతారు ఆ డీటేల్స్ అందులో ఉంటాయి.

ఎప్పుడూ ఊహించని విధంగా పెడుతున్నాము, ఎస్.ఎస్.సి పరీక్షలలో క్వాలిటీ పెంచాను, లిటరసీ రేటు 2000వ సంవత్సరంలో 54.45 శాతం ఉంటే 2002లో 67.89 శాతానికి వెళ్లాము. 2005కు వంద శాతం లిటరసీ రేటు సాధించాలని చదువుల పండుగ పెట్టుకున్నాము. అన్ని మండలాలలో మూవ్‌మెంట్‌గా తీసుకుని ముందుకు పోతున్నాము. మొత్తం 1,86,874 మంది టీచర్స్‌ను అయిదారు సంవత్సరాలలో తీసుకున్నాము. అందులో 62,554 మందిని ఆంధ్రలో పెడితే, 38,982 మందిని రాయలసీమలోను, 85,337 మందిని తెలంగాణాలోను

తీసుకున్నాము. ఎక్కడా టీచర్ లేరు అనుకోకుండా 40 మంది స్టూడెంట్స్‌కి ఒక టీచర్ చొప్పున పెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. కాంగ్రెస్. హయాంలో టీచర్లు, స్కూల్స్, విద్యను నిర్లక్ష్యం చేశారు. వారు చేసిన పనికి ఇంత వెనక్కి పోయాము. ఆరోజునే సక్రమంగా చేస్తే ఆల్ ఇండియా లెవెల్‌లో ఇంత బిలోగాఉండేవారం కాదు. 2005 నాటికి 100 శాతం లిటరసీ సాధించాలని ఉంది. 45 వేల స్కూల్ బిల్డింగ్స్ కట్టాము.

అదే విధంగా ఇటీవల కాలంలో చదువుల పండుగను పెట్టాము. పిల్లలకు చదువు మీద శ్రద్ధ తెచ్చి వారిలో మార్పులు తెచ్చాము. ఆ విధంగా చైల్డ్ లేబర్ కేసులు 4,706 పెట్టించాము. రూ.50 లక్షల పెనాల్టీ కలెక్ట్ చేశాము. విద్యానిధి క్రింద రూ.2 కోట్ల 15 లక్షలు వసూలు చేశాము. రాష్ట్రంలో ఎక్కడ కావాలన్నా స్కూల్ పెట్టి, ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకున్నాము. ఎక్కడయినా టీచర్ లేరంటే హైదరాబాద్‌కు రావలసిన పని లేదు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ వారు నిర్ణయం తీసుకుంటే సరిపోతుంది. వారే చేసుకోవచ్చు. 40 మందికి ఒక టీచర్ ప్రకారం లేకపోతే వెంటనే విద్యా వాలంటీర్లను పెట్టుకుని ముందుకు పోవాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. అనుమానం అవసరం లేదు. ఈ రోజున కరువులో ఉన్నాము. ఎవరయితే పేద ప్రజలు వెనుకబడిన ప్రాంతాలలో ఉన్నారో, వారికి ఒక పూటయినా తిండి పెట్టాలని, చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆర్థిక ఇబ్బందులున్నా, రూ.250 కోట్లు ఖర్చు చేశాము. బియ్యం ఇచ్చాము. అంతే కాకుండా మరొక రూ.250 కోట్లు ఖర్చు చేసి, 75 లక్షల మందికి ఒకేసారి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాము.

చిన్న చిన్న ఇబ్బందులు వస్తే, వాటి గురించి ప్రతిపక్షాల వారు ఏ విధంగా మాట్లాడారో చూస్తుంటే, పిల్లల మీద వారికి అభిమానం లేకపోవచ్చు లేదా ఈ స్కీము బాగా అమలు జరిగితే మంచి పేరు మా ప్రభుత్వానికి వస్తుందని కావచ్చు, గుడ్డు పెడితే సరిపోతుంది.. భోజనం ఎందుకు పెడుతున్నారు? అనే రకంగా మాట్లాడిన వ్యక్తులు కూడా ఉన్నారు. ఆలోచించాలి. సమస్యలు వస్తాయి. మంచి కార్యక్రమాలలో సమస్యలు వస్తే, ప్రజాప్రతినిధులు ఏ విధంగా పరిష్కారం చేసుకోవాలో ఆలోచించాలి. సమస్యలను దూరం చేసుకునే ప్రయత్నం చెయ్యడం మంచిది. మధ్యాహ్న భోజన పథకం తరువాత రిటెన్షన్ పెరిగే అవకాశం ఉంది. అనుకున్న లక్ష్యం చాలా సులువుగా సాధిస్తాము. ఇంజనీరింగ్ కాలేజీలు చూస్తే 32 కాలేజీల నుంచి 217 కాలేజీలు పెట్టాము, ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని పెట్టుకుంది. చిన్న పిల్లలు చదువుకోవాలి. స్కూళ్లలో పూర్తిగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వాలని, మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, అందరినీ విద్యావంతులను చెయ్యాలని, ఎక్కడా ఎవరూ కూడా చదువుకోకుండా ఉండడానికి వీలు లేదని కార్యక్రమాలు పెట్టాము. ఎవరయినా పై చదువులు చదువుకోవాలంటే వారి ప్రాంతంలోనే చదువుకునేట్లుగా ఇంజనీరింగ్ కాలేజీలు 32,217కు పెంచాము. 8 వేల సీట్లను, 62,715 సీట్లకు పెంచాము.

తమిళనాడుతో సమానంగా భారత దేశంలో ఎక్కువ ఇంజనీరింగ్ సీట్లను ప్రొడ్యూస్ చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెబుతున్నాను. ఒక్క ఇంజనీరింగ్లోనే కాదు, 10 మెడికల్ కాలేజీలను 21కి పెంచాము. డెంటల్ కాలేజీలు రెండు ఉంటే 12 చేశాము. పిల్లలు కూడా

బాగా ఉత్సాహంగా ఉండి బిట్స్ పిలానికి పోయే వారిలో 50 శాతం సీట్లు తెలుగువారికే వస్తున్నాయి. ఐఐటిలో బ్రహ్మాండంగా ఉన్నారు. మేము ప్రొడ్యూస్ చేశామని కాదు, వారిలో ఆ కాన్ఫిడెన్స్ పెంచాము. ధైర్యం ఇచ్చాము. ఆ ప్రకారం వారు బ్రహ్మాండంగా ముందుకు పోతున్నారు. ఇది తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన గుర్తింపు, ఎంకరేజ్‌మెంట్ అని తెలియచేస్తున్నాను. బి.ఇడి కాలేజీలు ఎన్ని కావాలంటే అన్ని ఇస్తున్నాము. ఎం.బి.ఎ; ఎం.సి.ఎ. కాలేజీలు పెట్టాము. ఎవరు చదువుకోవాలన్నా అవకాశం ఉంది. ఎస్.సి, ఎస్.టి, బి.సి. వర్గాల వారు, ఆడపిల్లలు చదువుకునే అవకాశం ఎక్కువగా ఇచ్చాము. ఎస్.సి, ఎస్.టీ.లలో బాగా చదువుకునే వారికి ప్రొఫెషనల్ కోర్సులలో పూర్తిగా స్కాలర్‌షిప్స్ ప్రభుత్వం ఇస్తోంది. ఆ విధంగా ఎక్కువగా సీట్లు వచ్చే అవకాశం వస్తోంది. మానవ వనరుల అభివృద్ధికి ప్రయత్నం చేస్తున్నాము.

ఆ రోజున ఇండియన్ బిజినెస్ స్కూల్ తెస్తే ఎన్నో మాట్లాడారు. ఈరోజున విదేశాల్లోని మనవారు ఇక్కడకు రాకపోతే, ఇక్కడ ఎకానమీ పెరగదు. హైదరాబాద్‌లోను, రంగారెడ్డి జిల్లాలోనూ ఎకానమీ పెరిగింది. ప్రజలలో నమ్మకం పెరిగింది. ఎన్నో ఇనిస్టిట్యూషన్స్ వచ్చాయి. ఐ.ఎస్.బి వచ్చింది. మనం ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. బయట నుంచి 500 కంపెనీల వారు కలిసి దానిని పెట్టారు. బయట నుంచి కూడా ఇక్కడ చదువుకోడానికి వస్తున్నారు. బిజినెస్ స్కూల్ ప్రక్కనే డల్లాస్, వాటికన్ యూనివర్సిటీల కొలాబరేషన్‌తో మరో వ్యవస్థ పెట్టారు. ఆంధ్రప్రదేలో చదుపుకోడానికి సీట్లు లేకపోతే కర్ణాటక, మహారాష్ట్రలలో డబ్బు ఖర్చు చేసి చదువుకున్న పరిస్థితి గతంలో ఉంది. నాకెంతో గర్వకారణంగా ఉంది. రాబోయే రోజులలో మెడిసిన్ కానీ ఇంజనీరింగ్ కానీ చదువుకోవాలంటే ఇతర రాష్ట్రాలవారే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఇది గర్వకారణం.

ఆ విధంగా తయారు చేశాము, హైదరాబాద్ చుట్టుప్రక్కల చూస్తే, ట్రిబుల్ ఐటి వచ్చింది. ఒక వైపున ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ వస్తోంది. బయోటెక్నాలజీ పార్క్ వచ్చింది. ఇప్పుడు బ్రహ్మాండమైన ఊపు వచ్చింది. హైదరాబాద్ బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతోంది. రోడ్లు పెరుగుతున్నాయి. చాలా మంది వస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగింది. రైతాంగం ఆస్తి విలువ పెరిగింది. ఇందుకు ఎకనమిక్ యాక్టివిటీనే కారణం. ఫార్ములా-1 వస్తే మాకు ఆనందం అంటున్నారు. నాకు కాదు. హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఫార్ములా-1 వస్తే బయట నుంచి వచ్చి, రెండు, మూడు నెలలు చాలామంది హైదరాబాద్‌లో ఉండే అవకాశం ఉంది. ఆల్ ఇండియా లెవెల్లో వేరే దేశాల నుంచి రేసెస్ చూడడానికి కొన్ని వేల మంది ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది. కొన్ని లక్షల మంది కూడా రావచ్చు. వారంతా వస్తే, హైదరాబాద్‌లో వ్యాపారం చేస్తారు. షాపింగ్ చేస్తారు. హోటల్స్‌లో ఉంటారు. టూరిజం పెరుగుతుంది. సంపద పెరుగుతుంది. అది మరచిపోరాదు. దీనికి కూడా క్రిటిసైజ్ చేసే పరిస్థితి వస్తే, బాధకలుగుతోంది. ఆ రోజున ఐ.ఎస్.బి, ట్రిపుల్ ఐ.టి వస్తే అడ్డం పెట్టారు.

అవన్నీ వచ్చిన దాని వల్ల ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రానికి ఒక రికగ్నైజ్ వచ్చింది. ఇది నా కోసం కాదు. రాష్ట్రం కోసం. నిన్నా, మొన్నా చూశారు. ఓక్స్ వాగన్ వస్తాను అంటే రమ్మని చెప్పి

దావోస్ మీటింగ్‌లో పిలిచి రిక్వెస్ట్ చేశాము. మాకు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ లేదు మీరు రండి, మీకు అన్ని సౌకర్యాలు ఇస్తాము అని అంటే వారి టీమ్ ఇక్కడకు వచ్చారు. ఈ టీమ్ ఇక్కడకు వస్తుంటే, అనేక రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి గారు సపరేట్‌గా ప్లేట్‌ను ఇక్కడకు పంపి వారిని తీసుకు రమ్మని ఒక సెక్రటరీని పంపించారు. ఆ విధంగా రాష్ట్రాలు పోటీ పడే పరిస్థితి వస్తే, ఇది ఏదో నా స్వార్థం కోసం, నా స్వంత పని కోసం చేస్తున్న విధంగా రాజకీయ నాయకులు మాట్లాడడం కరక్టు కాదు, ప్రజల కోసం పని చేస్తున్నాము. ప్రజలను ఆర్థికంగా పైకి తీసుకు రావడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని దేశాలలో మునిసిపాలిటీలు కూడా ఇన్వెస్ట్మెంట్ ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చాయి. దాని వల్ల వారి ఆదాయం పెరిగింది. ఇవన్నీ మనం అర్థం చేసుకోవలసిందిగా మరొకసారి మిమ్మల్ని కోరుతున్నాను.

ఈరోజు కొన్ని కొన్ని విషయాలలో పాపులేషన్ కంట్రోలు గురించి మాట్లాడుకుందాము. మానవ వనరుల అభివృద్ధిలో పాపులేషన్ హెల్త్ కూడా ముఖ్యం. ఈరోజు ఆలోచన దేశంలోనే మనం పాపులేషన్ కంట్రోలు చేయాలని ముందుకు పోతున్నాము. మొదటి స్థానంలో కేరళ ఉంది. రెండవ స్థానంలో ఎప్పటి నుంచో తమిళనాడుఉంది. ఈ రోజు వీరితో సమానంగా మనం ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. 1961-71లో ఆల్ ఇండియాలోపాపులేషన్ గ్రోత్ చూస్తే 24.25 శాతంగా ఉండగా, ఏపీ 20.8 శాతంగా 1971-81 లో ఆల్ ఇండియా 24.6 శాతం, ఏ.పి. 23 శాతం 1981-91లో 23.9 శాతం ఆల్ ఇండియా, 24.3 శాతం ఏ.పి. అదే 1991-2001లో 5 సంవత్సరాలు కాంగ్రెస్ ఉన్నారు. వారు ఏమీ చేయలేదు. నేను వచ్చిన తరువాత, 21.4 శాతం ఆల్ ఇండియాకాగా, ఏ.పి 19.9 శాతంఉంది. అంటే ఆల్ ఇండియా లెవల్లో డికేడల్ పాపులేషన్ గ్రోత్ తగ్గింది. 2.5 శాతం అయితే దాదాపు ఏ.పి. 10.6 శాతం తగ్గించిన ఘనత తెలుగు దేశానికే దక్కింది. ఈ రోజు పాపులేషన్‌ను తగ్గిస్తే దానివల్ల అనేక లాభాలు వస్తాయి. దీనికోసం సుఖీభవ, జనని, ఆరోగ్య లక్ష్మి, స్మాల్ ఫ్యామిలీ నారమ్‌ని ప్రజలలో తీసుకుపోయాము. ప్రజలు కూడా యాక్సెప్ట్ చేశారు. ఇన్సెంటివ్స్, డిజ్‌ఇన్సెంటివ్స్ పెట్టాము, దీని వల్ల ప్రజలు అర్థం చేసుకుని ప్రతి ఒక్కరూ పరిమితమైన కుటుంబంతో ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. ఇది ప్రజలలో తీసుకువచ్చిన సానుకూలమార్పు.

రెండవ పక్క చూస్తే హెల్త్. ఈ రోజు ఎయిడ్స్‌ను కంట్రోల్ చేయాల్సి ఉంది. మొట్టమొదటి సారిగా దీనిపైన అవగాహన గురించి హైస్కూల్స్‌లో అవగాహనా కార్యక్రమం పెట్టాము. 11,340 హైస్కూల్స్ అంటే 7 లక్షల 14 వేల మంది పిల్లలకు 10వ తరగతిలో దీని గురించి చెప్పిస్తున్నాము. 1000 కాలేజెస్‌లో పెట్టాము. 5 లక్షల మంది స్టూడెంట్స్‌ను కవర్ చేస్తున్నాము. 85 వాలంటరీ కౌన్సిలింగ్ సెంటర్స్ పెట్టుకున్నాము. Mother to child transmission కాకుండా ఆ విధంగా ప్రివెంట్ చేయాలని దీనికోసం 39 హాస్పిటల్స్‌లో పెట్టుకుని ఆ విధంగా ముందుకు వెళుతున్నాము. ఒక పక్క ఫ్యామిలీ ప్లానింగ్ పెట్టి ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్స్ పెద్ద ఎత్తున తీసుకువెళుతున్నాము. 1998లో 54 శాతం ఇమ్యునైజేషన్ ఉంటే, ఈరోజు 72 శాతంగా ఉంది. దీనిని 85 శాతానికి తేవాలని పని చేస్తున్నాం..

పల్స్ పోలియో కార్యక్రమం సక్రమంగా చేశాము. దీని వల్ల డిసెంబరు 1999 నుంచి ఏ.పిలో ఒక్క కేసు కూడా లేకుండా పోలియోని నివారించగలిగాము. దేశం మొత్తం 6 వ్యాక్సిన్స్ ఇస్తుంటే, ఈ రోజు ఏ.పిలో హెపటైటిస్-బి కూడా ఇచ్చే పరిస్థితి ఉంది. మొత్తం డిస్పోజబుల్ సిరెంజెస్ ఉపయోగిస్తున్నాము. జి.ఇ, మలేరియా, జె.ఇ., ఇవన్నీ పూర్తిగా కంట్రోలు చేయడానికి ముందుకు పోయి చాలా వరకు నివారించాము. ఆరోగ్య బడ్జెట్ రూ.560 నుంచి రూ.1550 కోట్లకు పెంచాము. రూ.608 కోట్లు ఖర్చు పెట్టి ఆంధ్రప్రదేశ్ హెల్త్ రిఫరల్ ప్రాజెక్ట్ అనేక హాస్పిటల్స్‌లో పెట్టాము. ఈరోజు 192 ఇ.ఎస్.ఐ. హాస్పిటల్స్ ఏపిఆర్పిలో కన్‌స్ట్రక్ట్ చేసుకున్నాము. 627 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ బిల్డింగ్స్ ఈ రోజు ఏసిఆర్పి లో చేశాము. 712 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎ.పి హెల్త్ రిఫరల్ ప్రాజెక్టులో చేశాము. ఈ రోజు అందరికీ తెలుసు. ఏ ఊరిలో హెల్త్ బిల్డింగ్ కట్టినా ఈ 7 సంవత్సరాలలో కట్టాము తప్ప అంతకు ముందు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని పరిస్థితి.

అదే విధంగా వెనుకబడిన ప్రాంతమైన అనంతపురంలో రూ.30 కోట్లు ఇచ్చి మెడికల్ కాలేజీ పెట్టాము. గాంధీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ కోసం రూ.85 కోట్లు ఖర్చు పెట్టాము. ఈరోజు దేశంలోనే ఒక ప్రీమియర్ మెడికల్ ఇనిస్టిట్యూట్‌గా గాంధీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ 32 ఎకరాలలో విస్తరించింది. వరంగల్‌లోని ఎమ్.జి.ఎమ్ కోసం రూ.12 కోట్లు ఖర్చు పెట్టి చక్కగా తయారు చేశాము. ఒకప్పుడు ఎన్ని అవస్థలు పడ్డారో కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏలు చెప్పాలి. ఈ రోజున ప్రజలు ఆ హాస్పిటల్‌కు వెళ్లేట్లు చేశాము. రూ.40 కోట్లు ఖర్చు పెట్టి మిగిలిన అన్ని మెడికల్ కాలేజీ హాస్పిటల్స్‌ని రిపేర్ చేయించాము. అదే విధంగా 1268 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, 2600 మంది పారా మెడికల్ స్టాఫ్‌ను నియమించాము, ఒకప్పుడు రూ.31 కోట్లు మందులకు ఉంటే, రూ.81 కోట్లకు బడ్జెటు పెంచాము. యూజర్ ఛార్జెస్ పెట్టి అడ్వయిజరీ కమిటీలు వేశాము.

కొంత మంది ఎమ్.ఎల్.ఏలు బ్రహ్మాండంగా చేస్తున్నారు. ఆ హాస్పిటల్లో రిజర్వ్ కూడా ఉంది. బాగా క్లీన్‌గా పెట్టి కొంతవరకు మెరుగైన సేవలు ఇవ్వగలుగుతున్నారు. ఇంకా డాక్టర్లలో మార్పు రావాలి.

కొంతమంది ఎమ్.ఎల్.ఏలు బ్రహ్మాండంగా చేస్తున్నారు. ఆ హాస్పిటల్లో రిజర్వ్ కూడా ఉంది. బాగా క్లీన్‌గా పెట్టి కొంతవరకు మెరుగైన సేవలు ఇవ్వగలుగుతున్నారు. ఇంకా డాక్టర్లలో మార్పు రావాలి. డాక్టర్లలో మార్పు వస్తే ఇక్కడ ఉండే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని మెరుగైన సేవలను పేద వారికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇది కాకుండా పేదరికం ఈ రోజు రాష్ట్రంలో మీరు చూస్తే కంబైన్డ్ పావర్టీ రేషియో - ఇది ప్లానింగ్ కమిషన్ ఎస్టిమేషన్ చేసినవి. 1999-2000లో ఏపి 15.77శాతం ఉండగా, ఆల్ ఇండియా లెవల్లో 26.01శాతంగా ఉంది. ఏపీలో 1993-94లో 22.19 శాతం ఉండగా, అది ఇపుడు 15.77శాతానికి తగ్గింది. రూరల్ పావర్టీ చూస్తే ఆల్ ఇండియా లెవల్లో 27.09, గుజరాత్ 19.17, కర్ణాటక 17.38, మహారాష్ట్ర 23,78, తమిళనాడు 20.55, ఏ.పి 11.05 శాతంగా ఉంది. ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలలో

పావర్టీని తగ్గించుకోవడం జరిగింది. అయితే పర్చేజింగ్ కెపాసిటీని పెంచవలసిన అవసరం ఉంది. పర్ క్యాపిటా ఇన్‌కం పెంచి, లివింగ్ స్టాండర్డ్స్ పెంచవలసిన అవసరం ఉంది. అందుకే ఈనాడు డ్వాక్రా పథకం పెట్టాము. డ్వాక్రా ద్వారా 4 లక్షల 36 వేల 579 సంఘాలను పెట్టాము.

ఈరోజు నాకెంతో ఆనందంగా ఉంది. భారతదేశంలో రికార్డ్ స్థాయిలో ఈ సంఘాలు పనిచేస్తూ ముందుకు పోతున్నాయి. సుమారు 56 లక్షల మంది వీటిలో పనిచేస్తున్నారు. ఈ సంఘాలలో రూ.1400 కోట్ల రివాల్వింగ్ ఫండ్ ఉంది.. 450 రకాల వస్తువులను వారు తయారు చేస్తున్నారు. వారు ఎంతో నీతినిజాయితీతో పనిచేస్తూ ముందుకు పోతున్నారు. ఇటీవలి కాలంలో వారు తీసుకున్న డబ్బుల్లో 98 శాతం వరకు బ్యాంకులకు పే చేస్తున్నారు. స్టేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్ వారికి నేను గట్టిగా చెప్పిన తరువాత 9.5 శాతం వడ్డీరేటు కంటే తక్కువ వడ్డీ రేటుకు డ్వాక్రాసంఘాలకు డబ్బు ఇవ్వడం జరుగుతోంది. ఈ సంవత్సరం వారికి రూ.500 కోట్లు ఇప్పిస్తున్నాము. రాబోయే సంవత్సరంలో రూ.1000 కోట్లు రుణం ఇప్పించాలనుకుంటున్నాము. అందుకు ఏమి చేయాలనేది యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాము. ఈ రోజు 'వెలుగు' ప్రాజెక్టు తెచ్చాము. వెలుగు ప్రాజెక్ట్ కంటే ముందు స్వయం సహాయక సంఘాల విషయంలో ఆంధ్ర రాష్ట్రం ముందంజలో ఉంది. వన సంరక్షణ సమితులు 6726 ఉన్నాయి. డ్వాక్రా సంఘాలు 8,992 ఉన్నాయి. త్రిఫ్ట్ క్రెడిట్ సొసైటీలు అర్బన్ ఏరియాస్‌లో 54 వేలు ఉన్నాయి. తల్లుల కమిటీలు చూస్తే ఐసిడియస్‌లు 53 వేలు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీస్ 7,500 ఉన్నాయి. ఈ విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సుకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాము. పేదరిక నిర్మూలన విషయంలో ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట వైఖరి ఉంది. ఈ విధంగా పేదరిక నిర్మూలన కోసం 'వెలుగు' పథకం తెచ్చాము. ఈరోజు ఫేజ్ వన్‌లో 272 బ్యాక్‌వర్డ్ మండలాలలో రూ.594 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఫేజ్ రెండులో 548 బ్యాక్‌వర్డ్ మండలాలలో రూ.1,486 కోట్లు ఖర్చు చేస్తున్నాము. మొత్తం 880 రూరల్ మండలాలను, రాబోయే ఐదు సంవత్సరాల్లో సుమారు 30 లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకురావడం కోసం ఒక కార్యక్రమాన్ని ఆలోచించి ముందుకు పోతున్నాము.

ఈ కార్యక్రమం అన్ని కార్యక్రమాలకంటే మంచి కార్యక్రమం. దీన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ను బలోపేతం చేయడంలో, పేదవారిని అదుకునే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలియజేసుకుంటున్నాను. ఇందులో హ్యూమన్ కెపాసిటీ బిల్డింగ్, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా డిజెబిలిటీస్ ఉన్న వారిని ఆదుకోవడం జరుగుతుంది. స్పెషల్ ఇంటర్వెన్షన్స్ క్రింద త్రిఫ్ట్ ఫండ్ ద్వారా సోషల్ ప్రొటెక్షన్, రైస్ స్కీమ్ ఈ రకంగా అనేకమైన వినూత్న కార్యక్రమాల ద్వారా ముందుకు పోతున్నాం. ఈ కార్యక్రమాల వలన రాబోయే రోజుల్లో 30 లక్షల నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తేవడం జరుగుతుంది, నాకు ఇందులో అనుమానం లేదు. ఇది జయప్రదం అవుతుందని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో రైస్ క్రెడిట్ స్కీమ్ పెడితే ఆ పథకం ద్వారా 24 వేల మెట్రిక్ టన్స్ బియ్యాన్ని 7 లక్షల 75 వేల 340 కుటుంబాల వారు పొందుతున్నారు. అప్పుగా రైస్ తీసుకొని తిరిగి పే చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను. మనం

24 ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము. 36 వేలమంది అడపిల్లలను బ్రిడ్జ్ స్కూల్స్‌లో పెట్టి, వారిని పైకి తీసుకువస్తున్నాము.

మరొక వైపు గ్రామీణ ప్రాంతాలలో "వెలుగు" పెడుతున్నాము. ఈనాడు అర్బన్ పావర్టీ ఎరాడికేషన్ క్రింద రూ.745 కోట్లతో ప్రాజెక్టును తెచ్చాము. 32 క్లాస్ వన్ టౌన్లో దీనిని పెడుతున్నాము. ఆవిధంగా 32 క్లాస్ వన్ టౌన్స్‌లో రూ.745 కోట్లతో మునిసిపల్ రోడ్స్ కానివ్వండి, ఎన్విరాన్మెంట్ కానివ్వండి, సర్‌ఫేస్ కానివ్వండి, సివిల్ సొసైటీని స్ట్రెంగ్తెన్ చేయడం కోసం అనేక కార్యక్రమాలను పెట్టి ముందుకు పోతున్నాం. ఒక పక్క వెలుగు ప్రాజెక్ట్, మరొక పక్క వెల్ఫేర్, వీటిని సమీక్షించుకుంటూ ఎక్కువ డబ్బు పెడుతున్నాము. అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ క్రింద ఎస్సీ వెల్ఫేర్‌లో పెద్ద రాష్ట్రమైన యుపిలో 2001-02 సంవత్సరంలో రూ.732 కోట్లు ఖర్చు చేస్తే, మన రాష్ట్రంలో రూ.644 కోట్లు ఖర్చు చేశాము. కర్ణాటకలో రూ.324 కోట్లు, మహారాష్ట్రలో రూ.284 కోట్లు, తమిళనాడులో రూ.182 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఆ రకంగా ఆంధ్ర రాష్ట్రంలోనే వెల్ఫేర్ కొరకు ఎక్కువ ఖర్చు చేసిన విషయం తెలియజేసుకుంటున్నాను. బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాము. ఎస్సీ హాస్టల్స్ ఆంధ్ర రాష్ట్రంలో 2210 ఉండగా, 2 లక్షల 46 వేలమందికి సీట్స్ ఇస్తున్నాము. మహారాష్ట్రలో 2230 హాస్టల్స్ ఉన్నప్పటికీ, 1 లక్షా 12 వేల 76 మందికి మాత్రమే సీట్స్ ఇస్తున్నారు. తమిళనాడులో 1,076 హాస్టల్స్‌లో 77,509 మందికి, కర్ణాటకలో 1,089 హాస్టల్స్‌లో 64,720 మందికి, రాజస్థాన్‌లో 276 హాస్టల్స్‌లో 9,096 మందికి మాత్రమే సీట్స్ ఇవ్వడం జరిగింది.

అదే విధంగా డబ్బు ఖర్చు విషయంలో ఆంధ్ర రాష్ట్రం హాస్టల్ విద్యార్థుల కోసం రూ.136 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో రూ.56 కోట్లు, మహారాష్ట్రలో రూ.50 కోట్లు, కర్ణాటకలో రూ.30 కోట్లు, తమిళనాడులో రూ.36 కోట్లు, కేరళలో రూ.32 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అదేమాదిరిగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2001-02 సంవత్సరంలో రూ.164 కోట్లు మనం ఖర్చు చేస్తే, కర్ణాటకలో రూ.22 కోట్లు, మహారాష్ట్రలో రూ.9 కోట్లు ఖర్చు చేస్తున్నారు అధ్యక్షా. ఈవిధంగా వెల్‌ఫేర్ కోసం మన రాష్ట్రంలో 2001-02 సంవత్సరంలో రూ.947 కోట్లు ఖర్చు చేస్తే 2003కు రూ.1222 కోట్లకు పెంచాము. అది 2001-02లో 2.28 శాతం ఉంటే 2003 సంవత్సరంలో 2.73 శాతానికి పెంచాము. 2003-04 సంవత్సరంలో 3 శాతానికి పెంచిన విషయం తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, నేను చాలా సందర్భాల్లో చెప్పాను. తెలుగుదేశం ప్రభుత్వం ఎకనమిక్ రిఫార్మ్స్ విత్ హ్యూమన్ ఫేస్ తీసుకువస్తున్నది. హ్యూమన్ ఫేస్ అంటే, బడుగు బలహీన వర్గాలు, పేదల సంక్షేమం కోసం, వారిని నిర్లక్ష్యం చేయకుండా సమర్థత పెంచుకుంటూ పోవడం విషయంలో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రిజల్ట్స్ విషయం చూస్తే 1997-98లో 59 శాతంగా ఉంటే, 90 శాతానికి రిజల్ట్స్ పెంచగలిగాము. ఇంటర్మీడియేట్‌లో 51 శాతంగా ఉన్న రిజల్ట్సును బాగా పెంచుకొని ఈ రోజు ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. వెనుకబడిన వర్గాల కోసం రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతున్నాము. 1422

హాస్టల్స్ పెట్టాము. రూ.100 కోట్లు వాటి కోసం ఖర్చు చేస్తున్నాము. 10వ తరగతి రిజల్ట్స్ చూస్తే మార్చ్ 2002లో 75 శాతం రిజల్ట్స్ వచ్చాయి. అదే మాదిరిగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం రూ.67 కోట్లు ఇస్తున్నాము. 'మెరుగు' కార్యక్రమం క్రింద 1000 మంది బిసిల కోసం రూ.1.5 కోట్లు ఖర్చు చేసి, వారికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేస్తున్నాము. 'ఆదరణ' పథకం క్రింద 55 వేల మంది బెనిఫిషరీస్ కోసం రూ.43 కోట్లు ఖర్చుచేసి రూ.10 కోట్లు బ్యాంక్ రుణం అందజేశాము, వెనుకబడిన వర్గాలవారికి ఎవరైనా ప్రాధాన్యత ఇచ్చారా అంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియజేసుకుంటున్నాను.

ఇంకా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. వారిని మర్చిపోయే సమస్యే లేదు. వెనుకబడిన వర్గాల కోసం మన బడ్జెట్‌లో రూ.256 కోట్లు ఖర్చు పెట్టాము. కర్ణాటక వారు రూ.123 కోట్లు, తమళనాడులో రూ.65 కోట్లు, మహారాష్ట్రలో రూ.28 కోట్లు, మధ్యప్రదేశ్‌లో రూ.41 కోట్లు, ఉత్తరప్రదేశ్‌లో రూ.53 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఆవిధంగా చూసినా భారతదేశం మొత్తంలో వెనుకబడిన వర్గాల కోసం ఎక్కువ డబ్బు పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. అంతే కాకుండా 'వెలుగు' ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తున్నాము. వెలుగు ప్రాజెక్టు ద్వారా పేదవారికి ఎక్కువగా ఇళ్లకోసం డబ్బు ఇచ్చి ఆదుకోవాలని అనుకుంటున్నాము.

గీత కార్మికులను ఆదుకోవడం కోసం, వారికున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నాము. వారు నా దగ్గరకు వస్తే ఇమ్మీడియేట్‌గా వారి సమస్యను పరిష్కారం చేశాను. ఎక్కడా కల్తీ సారా, కల్తీ కల్లు లేకుండా చూసుకోవలసిందిగా వారికి చెప్పాను. వారికి మళ్లీ పర్మిషన్స్ ఇప్పించాము. ఈరోజు వీవర్స్ కోసం పవర్ లూమ్స్ విషయంలో 50శాతం పవర్ కన్సెషన్ ఇచ్చాము. నేత బజార్లను అన్ని జిల్లాలలో పెట్టి, లేటెస్ట్ డిజైన్స్‌ను నిఫ్ట్ ద్వారా ఇప్పించి, నేత పనివారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాకుండా ఆల్టర్నేట్ జాబ్స్ ప్రొవైడ్ చేయాలని అనుకుంటున్నాము. టెక్స్‌టైల్ పార్క్స్, అపరెల్ పార్క్స్ పెద్ద ఎత్తున పెడుతున్నామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా మత్స్య కార్మికుల ఇన్సూరెన్స్ విషయంలో ఇన్సూరెన్స్ మొత్తాన్ని రూ.35 వేల నుండి రూ.50 వేలకు పెంచాము. ఇళ్ల కోసం ఇచ్చే డబ్బును రూ.20 వేల నుండి రూ.40 వేలకు పెంచాము. మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ ఇచ్చాము. అదే మాదిరిగా చెరువుల లీజ్ ఒక సంవత్సరం నుండి 3 సంవత్సరాలు చేశాము. టాడీ ట్యాపర్స్ ప్రతి సంవత్సరం రెన్యూవల్స్ వేయించుకోవలసి ఉండగా ఆ టైమ్ లిమిట్‌ని 5 సంవత్సరాలకు పెంచామని తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా అధ్యక్షా, ఈ రోజు ఇన్‌ఫుట్ సబ్సిడీ క్రింద ఫిషర్‌మెన్‌కు 10 కోట్ల రూపాయలు ఇచ్చాం. షోర్ కమ్యూనికేషన్ సిస్టమ్ క్రింద సబ్సిడీ మీద వైర్‌లెస్ సెట్లను ఇప్పించాం. అట్లాగే రూ.10 లక్షల చొప్పున ఖర్చు పెట్టి కమ్యూనిటీ హాల్స్ కట్టించడమే కాకుండా, బోట్లు ఇచ్చి వారిని ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతున్నది. మైక్రో ఫైనాన్స్ కింద 5 వేల నుండి 45 వేల మందికి 5 వేల రూపాయల చొప్పున ఇచ్చాం. ఎడ్యుకేషన్ లోన్స్ కింద 1,600 మంది స్టూడెంట్స్‌కు రూ.4 కోట్ల 50 లక్షలు ఇచ్చాం. ఈవిధంగా వారి కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టాం.. అదే మాదిరిగా గొర్రెల కాపలాదార్ల మేలు కోసం జన్మభూమి కార్యక్రమం కింద డీ

వర్మింగ్ కార్యక్రమం పెట్టాం. దానివల్ల ఎక్కువ మీట్ వచ్చే అవకాశం ఉంది. వారిని ఇంకా ఆదుకోవలసిన అవసరం ఉంది. వారి సొసైటీలను స్ట్రెంథన్ చేసి, వారికి ఆర్థిక సహాయం చేసి, వారి వృత్తిని ప్రోత్సహిస్తామని తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే ఆలోచిస్తున్నది. ఎవరయితే వెనుకబడిన వర్గాల వారు ఉన్నారో, ఎవరైతే చేతి వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారో వారిని అన్ని విధాలా ప్రోత్సహించాలని, వారికి ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, శిక్షణా కార్యక్రమాలు ఇచ్చి, వారిని ముందుకు తీసుకొని వెళ్లాలనుకొంటున్నాం. రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కొరకు ఐఫాడ్ ప్రాజెక్టు కింద అనేక డబ్బులు పెట్టాం. ఎక్కడయితే గిరిజన ప్రాంతంలో కాఫీ ఏరియా ఉందో, అక్కడ దానిని స్ట్రీమ్‌లైన్ చేసి, 40 కోట్ల రూ.లతో ఒక ప్రత్యేక ప్రాజెక్టు పెట్టాం. అన్ని ప్రాజెక్టులను స్ట్రీమ్ లైన్ చేసి, అన్ని వనరులను పెంచి, వారిని ఏ విధంగా అదుకోవాలో అదుకొంటామని వారిని ఆర్థికంగా ముందుగా తీసుకొని వెళ్లతామని తెలియచేసుకొంటున్నాను. వారికి ఇళ్లు కట్టించి ఇవ్వడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయం మీద కానీ, పెద్ద ఎత్తున కాన్సన్ ట్రేట్ చేస్తున్నాం. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాం. ఈరోజు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నాం. ఈ రోజున 5 వేల 'డ్వాక్రా' గ్రూపులను ప్రమోట్ చేశాం.

అంతేకాకుండా, మహిళా క్రెడిట్ కార్డుల కోసం 10 వేల రూపాయల చొప్పున వారికి ఆర్థిక సహాయం చేశాం. తత్కాల్ స్కీమ్ కింద మైనార్టీల్లో ఎవరయితే విడోస్ ఉన్నారో, అటువంటి వారికి 19,199 మందికి 12 కోట్ల 19 లక్షల రూపాయలు ఇచ్చాం. అంతేకాకుండా, 13 జిల్లాల్లో ఉర్దూను రెండవ భాషగా ప్రమోట్ చేశాం. కేంద్రప్రభుత్వం కూడ కట్టని విధంగా హైదరాబాద్‌లో 10 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, హజ్ హౌజును నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. అదే విధంగా, 381 షాదీఖానాలను నిర్మించాం. దానికి 36 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. వక్ఫ్ బోర్డుకు చెందిన 6,550 వక్ఫ్ ఇనిస్టిట్యూషన్స్‌కు రిపేర్లు చేయించడం కాని, కొత్తవి నిర్మించడం కాని చేయడం జరిగింది. దీనికిగాను 19 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. 22 షాపింగ్ సెంటర్స్ ఓపెన్ చేయించాం. అదే విధంగా ట్యాడీ టాపర్స్ చెట్టు మీద నుండి పడిపోతే వారికి 50 వేల రూపాయల ఇన్స్యూరెన్స్‌తోపాటు ఆపద్బంధు పథకం కింద 50 వేల రూపాయలు, ట్యాడీ ట్యాపర్స్ సొసైటీ నుండి రూ.లక్ష ఇప్పిస్తున్నామని తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మీద కూడ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నది. మొత్తం బడ్జెట్‌లో 527 కోట్ల రూపాయలు పెట్టుకున్నాం. ఆ విధంగా 251 ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టులను 351కు పెంచడం జరిగింది. అన్ని బ్లాకుల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఇచ్చాం. ఆ ప్రాజెక్టులన్నింటికి ఫుడ్ సప్లయ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. 52,947 మదర్స్ కమిటీలు, 10,803 అంగన్వాడీ వర్కర్స్, 16 వేల మంది హెల్పర్స్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ఆ విధంగా అధ్యక్షా, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెడుతున్నదని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఇక ఫించన్ల విషయానికి వస్తే అధ్యక్షా, ఈ రోజున కొద్ది మంది మాట్లాడుతూ, తక్కువ ఇస్తున్నారనే విధంగా మాట్లాడారు. అది వాస్తవం కాదు. భారతదేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 21 లక్షల 50 వేల మందికి ఫించన్లు ఇవ్వడం జరిగింది. ఇంత పెద్దఎత్తున ఫించన్లు చెల్లించిన ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉందంటే, అది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియచేసుకొంటున్నాను. ఇటీవల కాలంలో డ్రౌట్ కింద మరో 4 లక్షల పెన్షన్లు ఇస్తున్నాం. అంతకు ముునుపు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిందే కాకుండా, ఇది మనం సెపరేట్ గా రూ.75లు చొప్పున పెన్షన్స్ ఇస్తున్నాం. పెన్షన్ విధానాన్ని రెగ్యులేట్ చేసి, ఎం.ఆర్.ఓ.లు ప్రతి నెలా విధిగా గ్రామాలను సందర్శించి, లబ్దిదారులకు అందచేయవలసిందిగా స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగింది.

అధ్యక్షా, హౌజింగ్ విషయానికి వస్తే, 1995కు ముునుపు రూరల్ అండ్ అర్బన్ రెండూ కలిసి మొత్తం 19,84,600 ఇళ్లు కడితే, 1995 నుండి 31-1-2003 వరకు 23,04,589 ఇళ్లు అదనంగా కట్టాం. ఇది ఒక చరిత్ర, ఈ రోజు మీరు మాట్లాడవచ్చు. కానీ భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడ ఇంత పెద్ద ఎత్తున ఇళ్లను కట్టలేదు. నేషనల్ లెవల్లో హౌజింగ్ కార్యక్రమం కింద ఎన్నో అవార్డులు మన రాష్ట్ర హౌజింగ్ కార్పోరేషన్‌కి వచ్చాయి. రాబోయే రోజుల్లో 10 లక్షల మందికి ఇంటి జాగాలు ఇవ్వాలనుకొంటున్నాం. ఎవరికైతే ఇంటి జాగాలు లేవో, ఎవరికైతే ఇళ్లు లేవో అటువంటి వారికి ఇంటి జాగాలు ఇవ్వాలనుకొంటున్నాం. ఇప్పటికే 2 లక్షల 50 వేల మందికి ఇచ్చాం. మిగిలిన 7 లక్షల 50 వేల మందికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని వీలైనంత తొందరలో కంప్లీట్ చేస్తాం. ఇక టూరిజం విషయానికి వస్తే, ఇటీవల కాలంలో టూరిజం ప్రాముఖ్యత బాగా పెరిగింది. ఉపాధి రావాలన్నా, సంపద రావాలన్నా ప్రజల్లో మార్పు తీసుకొని రావాలన్నా, మీలో కూడ కొంత మార్పు రావాలన్నా టూరిజం చాల అవసరం. ఒకసారి మీరు టూరిజం సైడ్ వెళ్లినట్లయితే మీలో పాజిటివ్ థింకింగ్ వచ్చి, మీలోఉన్న ఎనర్జీస్ అన్నీ రీ-ఛార్జ్ అవుతాయని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను.

ఈ రోజున టూరిజం కింద కేంద్ర ప్రభుత్వం 14 ఆవార్డులు ప్రకటిస్తే, అందులో 6 మన రాష్ట్రానికే దక్కాయి. బెస్ట్ టూరిజం ఫర్‌ఫార్మెన్స్ అవార్డు, బెస్ట్ సిటీ, బెస్ట్ ఎఫెక్టివ్ యూజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, బెస్ట్ టూరిజం మాన్యుమెంట్స్ వంటి అనేక అవార్డులు వచ్చాయి. ఆ విధంగా రాష్ట్రంలో టూరిజాన్ని పెద్ద ఎత్తున ప్రమోట్ చేయబోతున్నాం. హైదరాబాద్‌లో మంచి హిస్టారికల్ మాన్యుమెంట్స్ ఉన్నాయి. టూరిజం ప్రాజెక్టులు ఉన్నాయి. విశాఖపట్టణంలో కూడ మంచి బీచెస్, సమ్మర్ రిసార్ట్స్ ఉన్నాయి. బెస్ట్ సిటీగా ఉంది. అదే విధంగా **Warangal is also one of the best historical cities.** కాబట్టి వరంగల్‌ను కూడ డెవలప్ చేస్తే, టూరిజం బాగా డెవలప్ చేస్తే, తీవ్రవాదం కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అదే విధంగా తిరుపతి, విశాఖపట్టణాలను కలుపుతూ, సర్క్యూట్ పెట్టుకొని టూరిజాన్ని పెద్ద ఎత్తున ప్రమోట్ చేయాలనుకొంటున్నాం. దాని వల్ల ఉపాధి కూడ వస్తుంది. అదే మాదిరిగా అధ్యక్షా, యూత్‌ను మనం ఆదుకోవలసిన అవసరం ఉంది. వారి ఇమాజినేషన్ ప్రకారం పోతూ, వారిని ఎప్పటికప్పుడు

ముందుకు తీసుకొని పోయి, ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో 33,603 గ్రూపులకు 380 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి, సి.ఎం.ఇ.వై. ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేశాము. చాలా గ్రూపులు బాగా పనిచేస్తున్నాయి. 2002-03 సంవత్సరంలో 8 వేల గ్రూపుల కోసం 160 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం అవసరమైతే, వెలుగు కార్యక్రమం ద్వారా గానీ, ఇతర కార్యక్రమాల ద్వారా కాని ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనుకొంటున్నాము.

అధ్యక్షా, నాకెంతోబాధ కల్గుతున్నది. చైనాను చూస్తే, వాళ్ల దేశంలో ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహించుకోవడానికి గాను పది సంవత్సరాల నుండి ప్రయత్నం చేశారు. దానికోసం ఆఖరుకు పిల్లల్ని కూడ రోడ్డు మీదకు తీసుకొని వచ్చి, తమ దేశంలో ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహించాలంటూ అక్కడి ప్రభుత్వం ప్రచారం చేయించింది. కడకు వారు ఆ గేమ్స్‌ను తెచ్చుకొనే పరిస్థితి వచ్చింది. నేను ఈ పాలసీ మొన్న అనౌన్స్ చేయలేదు. నేను ఈ రాష్ట్రంలో యువకులను, స్టూడెంట్స్‌ను ప్రోత్సహించడానికి, వాళ్లు పెడదారిలో పడకూడదని వారికి స్పోర్ట్స్, గేమ్స్ పెట్టి పాజిటివ్‌గా వారిని తీసుకురావాలని ఆలోచించి ఇక్కడ నేషనల్ గేమ్స్ ఆడిగాము. ఇది మొన్న అడిగింది కాదు. గతంలో చంద్రశేఖర రావుగారు మాతో ఉన్నపుడు నేషనల్ గేమ్స్ కావాలని అడిగారు. కాంగ్రెస్ ఎంపి సురేష్ కల్మాడీ గారు నేషనల్ గేమ్స్ రావడానికి దోహదపడ్డారు. గేమ్స్‌లో రాజకీయాలు వద్దు. ప్రతిరోజూ మనం రాజకీయాలు చేసుకుంటున్నాం గానీ గేమ్స్‌లో రాజకీయాలు వస్తే లేని పోని సమస్యలు వస్తాయి. గేమ్స్, స్పోర్ట్స్ విషయంలో రాజకీయాలకు అతీతంగా పోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఒలింపిక్స్‌లో గోల్డ్ వస్తే రూ.25 లక్షలు, సిల్వర్ వస్తే రూ.15 లక్షలు, బ్రాంజ్ వస్తే రూ.10 లక్షలు ఇస్తామని అన్నాము. ఛాంపియన్‌షిప్ గోల్డ్ కి రూ.16 లక్షలు, సిల్వర్‌కి రూ.7.5 లక్షలు, బ్రాంజ్‌కి రూ.5 లక్షలు. ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్‌కి రూ.10 లక్షలు, సిల్వర్‌కి రూ.7.5 లక్షలు, పార్టిసిపేషన్ చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నాము. నేషనల్ గేమ్స్‌లో గోల్డ్‌కి రూ.3 లక్షలు, సిల్వర్‌కి రూ.2 లక్షలు, బ్రాంజ్‌కి రూ.1 లక్ష ఇస్తామని ఎనౌన్స్ చేస్తే చాలా ముంది ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడుతున్నారని క్రిటిసైజ్ చేశారు. వాళ్లు ఎవరో కాదు వేరే దేశం వాళ్లు కాదు. భారత దేశంలో ఒక భాగం. రూల్స్ పర్మిట్ చేస్తాయి. కల్మాడీ గారే చెప్పారు. కేంద్ర మంత్రి గారు చెప్పారు. ఆ విధంగా ఆడటంలో తప్పు లేదని, మన వాళ్లు వేరే రాష్ట్రాలలో ఆడుతున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 241 మెడల్స్ వస్తే అరువు తెచ్చుకున్నారని విపరీతంగా మాట్లాడుతున్నారు. నాకు అర్థం కాదు. మేము గేమ్స్ ప్రమోషన్ కోసమే ఇలా చేశాము.

కానీ, ఇందిరా గాంధీ గారు కర్ణాటకలోని చిక్‌మగళూరు నుంచి, మన మెదక్ నుంచి కంటెస్ట్ చేశారు. సోనియా గాంధీ గారు బళ్లారికి వచ్చి కంటెస్ట్ చేశారు. పి.వి. నరసింహారావు గారు మహారాష్ట్రలోని రాంటెక్ నుంచి కంటెస్ట్ చేశారు. శివశంకర్ గారు గుజరాత్ నుంచి కంటెస్ట్ చేశారు. ధావన్ గారు అయితే ఇక్కడ ఎలాంటి అడ్రెస్ లేకుండానే ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపి అయ్యారు. మన్మోహన్ సింగ్ గారు అస్సాం నుంచి ఎంపీ అయ్యారు. నేను ఆంధ్రప్రదేశ్ ప్రైడ్ పెంచడం కోసం ఆలోచిస్తున్నాను. మరి వాళ్ల కెప్టెన్ ఎక్కడ నుంచి వచ్చారో అర్థం కావడం లేదు నాకు.

వాళ్లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఆత్మాభిమానం ఎవరికి ఉందో చూడాలి. నేనైతే ఈ భారతదేశం ప్రతిష్ట, ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్ట, ప్రైడ్‌ను ప్రమోట్ చేయడానికి చూస్తున్నాను. మీకు ఆత్మాభిమానం లేదు. మీరు ఎలాంటి క్యాప్టెన్ కింద ఉన్నారో అర్థం చేసుకుంటే అప్పుడు మాట్లాడరు. అది మీరు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, ఇది యంగ్ ఇండియాలో 1927 ఆగస్టులో మహాత్మాగాంధీ చెప్పారు. ఇది అందరికీ వర్తిస్తుంది. **A servant of the people should never fear or give way to bitterness if he finds himself a victim of misunderstanding whether unintentional or wilful. The acts of men who have come out to serve or lead have always been misunderstood since the beginning of the world and none can help it. To put up with this mis-representation and to stick to ones guns come what might. This is the essence of the gift of the leadership.** ఇది మహాత్మాగాంధీ ఎప్పుడో చెప్పారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆ పరిస్థితులలో ఉంది.

ఇది కరక్టుగా మీ లీడర్‌కి వర్తిస్తుంది. ఆ విధంగా ఎన్ని తిట్టినా మేము భరించవలసిన అవసరం ఉంది. ప్రజల కోసం ఇవన్నీ భరిస్తున్నాము. ఇంకా నేను భరించడానికి సిద్ధంగా ఉన్నాను. అధ్యక్షా, ఏదైతే గవర్నరు ప్రసంగం తీర్మానాన్ని పాస్ చేయవలసిందిగా కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

ముఖ్యమంత్రి ప్రకటనలు,
ప్రభుత్వ తీర్మానాలు



మహిళకు రేషన్ బియ్యం
పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రిగారి ప్రకటన

మహిళలకు రేషన్ షాపుల కేటాయింపు

06 డిసెంబర్, 1995

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: రాజకీయ, పరిపాలన ఆర్థిక, సామాజిక రంగాలలో మహిళలకు తగు ప్రాతినిధ్యాన్ని కల్పించి మహిళా శక్తిని వినియోగించుకోవాలన్నదే ఈ ప్రభుత్వ ప్రకటిత విధానం. ఆర్థిక సామాజిక సేవల్లో మహిళలు విస్తృతంగా పాల్గొనే అవకాశం కలగడమే కాకుండా, మహిళల స్థితిగతులను మరింతగా పెంపొందించడానికి ఈ విధానం ఎంతగానో ఉపకరిస్తుంది. కింది స్థాయిలో, అంటే గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ ప్రమేయానికి ప్రతీకలుగా ఉండే అతి ముఖ్యమైన సంస్థలు.. రేషన్ షాపులు. ఇండ్లలో పౌష్టిక ఆహారాన్ని తయారు చేసి అందించేది ప్రధానంగా స్త్రీలే అయినప్పటికీ రేషన్ షాపులను పురుషులే నిర్వహించడం అన్నది సంప్రదాయంగా వస్తున్నది. తరచుగా రేషన్ షాపులకు వెళ్లే మహిళలకు అక్కడ సరి అయిన రీతిలో ప్రత్యుత్తరం అందకపోగా, కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు కూడా గురి అవుతున్నారు. దారిద్ర్య నిర్మూలన కార్యక్రమంలో సబ్సిడీ ద్వారా ఆహారాన్ని అందించడం అన్నది ముఖ్యమైన పాత్ర వహిస్తున్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వ విధానంలో దారిద్ర్య నిర్మూలన ముఖ్యమైన అంశం. ఈ దుకాణాలను మహిళలు చక్కగా నిర్వహిస్తారని ప్రభుత్వం భావిస్తున్నది. కాబట్టి, మహిళలకు ఆ దుకాణాలను ఇవ్వడం మూలంగా వారికి మరింత అవకాశం కల్పించడం, అవి చక్కగా

నిర్వహించబడడం అనే రెండు మంచి పనులు నెరవేరుతాయి. అందుచేత, గిరిజన సహకార కార్పొరేషన్, సహకార సంస్థలు వంటి సంస్థలు నిర్వహించే దుకాణాలు మినహా మిగతా అన్ని రేషన్ షాపులను మహిళలకు కేటాయించాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. అంతేగాకుండా నేను ఇంకా కొన్ని పాలసీలు తీసుకురావడానికి మీతో రేపో ఎల్లుండో మాట్లాడుతాను.

దాపరికం లేదు. అన్నీ చెబుతాను. దాచినా దాగేవి కావు. మీరు స్టేట్‌మెంట్ చదివినట్లు లేదు, బయట నుండి వచ్చారు కాబట్టి, మీరు పెట్టింది ఏమిటంటే, ఈ రోజు నుండి మహిళలకు ఇవ్వాలని మీరు పెట్టుకొన్నారు. దాని ఫలితం ఎలాగుందంటే మొత్తం రాష్ట్రంలో 38,909 షాపులుంటే, 7140 షాపులు మాత్రమే స్త్రీలకు ఇవ్వడం జరిగింది. అయితే ఈ రోజు చేసింది ఏమంటే మిగిలిన షాపులన్నిటినీ కూడా మహిళలకే ఇవ్వాలని డిసిషన్ తీసుకొన్నాము. ఈ రోజు సమాజములో స్త్రీలు 50 శాతం ఉన్నారు. ఇన్ని రోజులు సమాజములో మహిళలకు భద్రత లేదు. వాళ్లు చిన్నప్పుడు తండ్రిపై ఆధారపడటం, ఆ తరువాత భర్తపై ఆధారపడటం, వయసు మీరిన తరువాత పిల్లలపై ఆధారపడుతున్నారు. కాబట్టి మహిళల శక్తిని సమాజములో ఉపయోగించుకొన్నప్పుడే రాష్ట్రము అభివృద్ధి చెందుతుంది. అందువల్లనే మీరు కూడా ఇదివరలో జి.ఓ.లు ఇచ్చారు. అంతకుముందు కూడా జి.ఓ.లున్నాయి. ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు జి.ఓ. ఇస్తే, 30 శాతం మహిళలకు ఇచ్చామని అన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ వారు ప్రభుత్వాన్ని పరిపాలించారు. ఏ ఉద్యోగములోనూ ఆడవాళ్లను రానీయకుండా చేసిన ఘనత. ఆ రోజున్న ప్రభుత్వానికి దక్కింది. ఇప్పుడు మేము రాష్ట్రములో ఉండే అన్ని ఉద్యోగాలలోనూ 30 శాతం రిజర్వేషన్ పెట్టామని తెలియజేస్తున్నాను. ఇది హిస్టారిక్ డిసిషన్ అని చెబుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు: మీ క్యాబినెట్ మంత్రుల గురించి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: బాపిరాజుగారూ, అది కూడా రేపో ఎల్లుండో తెలుసుకుంటారు. మేము అక్కడ కూడా రిజర్వేషన్ అమలు చేయబోతున్నాము. ఈ అసెంబ్లీలో అన్యాయం జరిగింది. 33 శాతం రిజర్వేషన్ చేయబోతున్నామని, రేపో మాపో ఇలాంటి తీర్మానము ప్రవేశపెడతామని తెలియజేస్తున్నాను. తొందరపడవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు: మంత్రి పదవుల్లో స్త్రీలకు ఇచ్చిన వాళ్లు ఎందరున్నారో ఆ విధంగా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మంత్రి పదవుల్లో కూడా ఇస్తాము. ఇంకా చేయవలసినవి చాలా ఉన్నాయి. ఇది మొదలు మాత్రమే. నా ఉద్దేశము ఒకటే. రాష్ట్రములో ఉన్న మహిళా శక్తిని ఉపయోగించుకోవడంలో మీ సహకారము లేకపోతే ఇంట్లో మీకు భోజనము కూడా పెట్టరని మనవిచేస్తున్నాను. దయచేసి ఆలోచన చేయండి. మహిళా శక్తిని రాష్ట్రాభివృద్ధికి, దేశాభివృద్ధికి ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. మెంటల్‌గా గానీ ఫిజికల్‌గా గాని వాళ్లు ఎప్పుడూ వీక్ కాదు. ఫిజికల్‌గా కావాలని మనమే వాళ్లను వీక్ చేశాము తప్ప, ఇంకొకటి కాదని మనవిచేస్తున్నాను. రాష్ట్రములో ఆడవాళ్లు.. బోత్ వెఫ్ అండ్ హస్బెండ్ ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లుగా పనిచేస్తున్నారు. వాళ్లు మగవాళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా పని చేస్తున్నారు. వాళ్లకు

అవకాశమివ్వాలి. అవకాశం ఇస్తే, వారి శక్తిని ప్రూవ్ చేసుకొంటారు. ఈ సెషన్‌లోనే, ఇంకా కొన్ని మార్పులు తీసుకొనివస్తాను, వాటిన్నింటిని ఆమోదించండి.

ఈ సందర్భములో ఎస్.సి., ఎస్.టి., బి.సి. ఉమెన్‌కు రిజర్వేషన్ కావాలని అన్నారు. మైనారిటీలకు కూడా రిజర్వేషన్ కావాలని అన్నారు. అట్లాగే అందరికీ రిజర్వేషన్ ఉంటుందని తెలియజేస్తున్నాను. డ్వాక్రా గ్రూప్స్ ఉన్నాయి. గ్రామాల్లో బ్రహ్మాండమైన లీడర్‌షిప్ ఉంది. ఎక్కడయితే డ్వాక్రా గ్రూప్స్ ఉన్నాయో, అక్కడ అవి బాగా పనిచేసే అవకాశాలున్నాయి. అది కూడా కన్సిడర్ చేస్తాను. బాపిరాజుగారు విడోస్ గురించి చెప్పారు. అది కూడా వ్యూలో పెట్టుకొని, అందరికీ సముచితమైన స్థానం ఏ విధంగా ఇవ్వాలో ఇచ్చి, రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తిని యూజ్ చేసుకోవడంలో ముందుఉంటామని తెలియజేస్తున్నాను.

మహిళలకు రిజర్వేషను కల్పించే విషయంపై (కంటిన్యూ)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నిన్న నేను రేషన్ షాపుల విషయంలో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చెప్పాను. ఈ ప్రభుత్వం మహిళలకు కొన్ని పాలసీలు తీసుకొంటోంది. దాని పైన డెసిషన్స్ తీసుకొంటున్నాము. ఈ సందర్భంగా ఈ రోజు మరో స్టేట్‌మెంట్ చదువుతాను. దీంట్లో రెండు తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతోంది. దీనిని మీరు ఎగ్జామిన్ చేయాలని కోరుతున్నాను. మన దేశజనాభాలో మహిళలు దాదాపు సగభాగం ఉన్నారు. కానీ, చాలాకాలంగా వారిని ఉపేక్షించడం జరిగింది. మానవ వనరులలో దాదాపుగా సగభాగం ఉన్న మహిళా శక్తిని వినియోగించుకోకుండా సంపూర్ణ దేశాభివృద్ధి సాధ్యంకాదు. మహిళల అర్థికాభివృద్ధి ద్వారానే వారికి సామాజిక భద్రతను, సమానత్వాన్ని సమకూర్చగలమని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. శారీరక, విద్యావిషయాల్లో మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోరు. అయినప్పటికీ చాలాకాలంగా వారు మానసికంగా అణచివేతకు గురై ఉన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, అర్థికాభివృద్ధి ద్వారా మహిళలకు అధికారమివ్వాలనే లక్ష్యసాధనకోసం అనేక చర్యలు తీసుకున్నది. ఆ దిశలో, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలోని అన్ని ఉద్యోగాలలో మహిళలకు 30 శాతం రిజర్వేషనును కల్పిస్తూ ఇటీవలనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

అర్థికాభివృద్ధి ద్వారా మహిళలకు అధికారమివ్వాలనే లక్ష్యసాధనకోసం అనేక చర్యలు తీసుకున్నది. ఆ దిశలో, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలోని అన్ని ఉద్యోగాలలో మహిళలకు 30% రిజర్వేషనును కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశాం

అధికార నిర్వహణలో స్త్రీలు కూడా పాల్గొనాలనే లక్ష్యసాధనకు, నిర్ణయాలు తీసుకునేటప్పుడు అన్ని స్థాయిలలో మహిళలు అధికంగా పాల్గొనేటట్లు చేయాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఉదాహరణకు, అఖిలభారత స్థాయిలో 1992 నాటికి ఐ.ఎ.ఎస్. అధికారులలో కేవలం 8.93 శాతం మహిళలు, ఐ.పి.ఎస్. అధికారులలో 18 శాతం మహిళలు ఉన్నారనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభదృష్టికి తెస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 324 మంది ఐ.ఎ.ఎస్.

అధికారులలో కేవలం 29 మంది, 170 మంది ఐ.పి.ఎస్. అధికారులలో కేవలం ఐదుగురు మాత్రమే మహిళా అధికారులు ఉన్నారు. అఖిలభారత సర్వీసుల అధికారుల రిక్రూట్‌మెంటు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. అన్ని అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసులు, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పదవులలో 33.3 శాతం పదవులను మహిళలకు రిజర్వు చేసే విధంగా సంబంధిత కేంద్ర చట్టాలు, నియమావళిలో నిబంధనలు చేసేందుకై కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని ప్రభుత్వం భావిస్తున్నది.

రాజకీయ ప్రక్రియలో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. కానీ, చాలా సంవత్సరాలుగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మహిళల సంఖ్య పెరగలేదు. మహిళా అభ్యర్థులను పోటీలో ఉంచడానికి రాజకీయ పార్టీలకు ధైర్యం లేదు. ఉదాహరణకు, మన శాసనసభలో మహిళా శాసనసభ్యులు 3 శాతం కంటే తక్కువగా ఉన్నారు. అందుచేత, పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలోను మహిళలకు రిజర్వేషను కల్పించడం అవసరమని భావిస్తున్నాను. ఇందుకోసం రాజ్యాంగానికి మరియు సంబంధిత చట్టపరమైన శాసనాలకు కేంద్ర ప్రభుత్వం తగు సవరణలను చేయాల్సి ఉంది. మన దేశంలోని మహిళలకు రాజకీయాధికారాలను సంక్రమింపజేసే ప్రక్రియలో ఈ రిజర్వేషను సదుపాయం మంచి ప్రభావం కలిగి ఉంటుంది. తదనుగుణంగా, నేను ఈ కింది తీర్మానాలను ప్రవేశపెడుతున్నాను.

1. అఖిలభారత సర్వీసులు, కేంద్ర ప్రభుత్వ సర్వసులు మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలోని ఉద్యోగాల్లో మహిళలకు 33.3 శాతం మేరకు రిజర్వేషను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసేందుకు ఈ సభ తీర్మానిస్తున్నది.
2. పార్లమెంటు ఉభయ సభల్లోను మరియు అన్ని రాష్ట్ర శాసనసభల్లోను ఎన్నిక ద్వారా భర్తీ అయ్యే మొత్తం సీట్లలో 33.3 శాతానికి తక్కువ కాకుండా సీట్లను మహిళలకు రిజర్వు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఈ సభ తీర్మానిస్తున్నది.



అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ముఖ్యమంత్రిగారి ప్రకటనలు

'హరిజన్' పదాన్ని నిషేధించుట

19 డిసెంబర్, 1995

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మా ప్రభుత్వం షెడ్యూలు కులాల సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంది. మూడు లక్షల ఇండ్ల స్థలాల్లో 50 శాతం కేటాయించడం. వీరికి రిజర్వు చేయబడి ఎప్పటినుండో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, అత్యాచారాల నివారణ చట్టం కింద కేసులను విచారించడానికి ప్రతి జిల్లాలో. ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడం వంటి అనేక విధాన నిర్ణయాలను నేను ఇటీవలే ప్రకటించాను. షెడ్యూలు కులానికి చెందిన ఒక సభ్యునిపట్ల 'హరిజన్' అనే పదం వాడాటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నది. గత ప్రభుత్వాలు 'హరిజన్' అనే పదాన్ని అధికారిక విషయాలలో వినియోగించడాన్ని తొలగించడానికి విఫలయత్నం చేశాయి. ఎట్టి పరిస్థితులలోను ఆ పదాన్ని అధికారిక విషయాలు, వ్యవహారాలు, ధృవ పత్రాలు మొదలైన వాటిలో లేదా ప్రభుత్వ శాఖలు లేదా ఎవరైనా అధికారులు ఏదైన రీతిలో వినియోగించరాదని నేను తెలియచేస్తున్నాను. ఇందుకు బదులు షెడ్యూలు కులం లేదా దళితులు అనే పదాన్ని వినియోగించాలి. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తాము. పాఠ్యపుస్తకాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాల భవనాలపై, దరఖాస్తులు మొదలైన వాటిలో ఉన్న 'హరిజన్' అనే పదాన్ని తొలగించవలసినదిగా అన్ని శాఖల అధికారులను ఆదేశిస్తున్నాను. ఇకపై అనే పదాన్ని వినియోగించడం పూర్తిగా నిషేధించడమయింది. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, పత్రికలు, రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలందరూ కూడా ఈ నిర్ణయాన్ని పాటించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.



ప్రాజెక్టు పనుల ప్రగతిని
పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి

20 మార్చి, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీ ద్వారా అతి ముఖ్యమైన విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. మన రాష్ట్రం ఇప్పటివరకు వ్యవసాయ రాష్ట్రంగా ఉంది. రాష్ట్రంలో, 2746 టి.ఎం.సి.ల నీటిని మొత్తం ఉపయోగించుకొనే విధంగా గోదావరి, కృష్ణా వంటి ఎన్నో నదులు మన రాష్ట్రంలో ఉన్నాయి. గోదావరిలో 1495 టి.ఎం.సీల నీరు, కృష్ణా నదిలో 811, పెన్నాలో 98 టి.ఎం.సి.లు, వంశధారలో 48, ఎర్రకాలువలో 32, గుండ్లకమ్మలో 20, ఉప్పుటేరులో 17, పాలేరులో 16, స్వర్ణముఖిలో 17, శారదలో 12, తాండవలో 10, మున్నేరులో 11 టి.ఎం.సీలు.. మొత్తం 2746 టి.ఎం.సీ ల నీరు మనకు ఉంది. ఆ మొత్తం నీటిని ఉపయోగించుకోగల్గితే 2092 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొని రావచ్చునని మీకు తెలియచేసుకొంటున్నాను. అయితే మన రాష్ట్రంలో, మొత్తం 121 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉండగా మరో 171 లక్షల ఎకరాలను ఇంకా అడిషనల్‌గా సాగులోకి తెచ్చుకొనే అవకాశం ఉంది. విషయానికొస్తే ఇరిగేషన్ ప్రాజెక్టు సుమారు 17 మేజర్, 10 మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నాయి. గౌరవసభ్యులంతా ఇక్కడే ఉన్నారు. ఈ దేశాన్ని 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ

పరిపాలిస్తున్నది. మన రాష్ట్రంలో 40 సంవత్సరాల నుండి ఆ పార్టీయే అధికారంలో ఉంది. బాపిరాజుగారు మీకు కూడ విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఆయన నన్ను చూసి నవ్వుతున్నారు. నేను చెపుతున్నది వాస్తవం. అవునా, కాదా మీరు ఆలోచించుకోవాలి అని కోరుతున్నాను. 40 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, 45 సంవత్సరాలుగా ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీయే పరిపాలిస్తున్నది. 1978వ సంవత్సరం నుండి అనేక ప్రాజెక్టు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఆ విధంగా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది.

అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఢిల్లీకి ఆరు సార్లు వెళ్ళి, పెండింగ్ ప్రాజెక్టులపై మాట్లాడటం జరిగింది. అక్కడకు మేజర్ ఇరిగేషన్ మినిస్టరును, అధికారులను పంపించాం పోలవరం ప్రాజెక్టు విషయమై 71 సార్లు రిప్లయ్ ఇచ్చాం. తెలుగుగంగకు 43 సార్లు, వంశధార స్టేజ్ -11 కు 41 సార్లు, ఏలేరు ప్రాజెక్టుకు 25 సార్లు, జూరాలకు 23 సార్లు, ఎస్.ఆర్.ఎస్.పి. సెకండ్ స్టేజ్‌కు 9 సార్లు ఎస్.ఎల్.బి.సి.కి 6 సార్లు రిప్లయ్ ఇవ్వడం జరిగింది. నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒక టీమ్‌ను ఢిల్లీలో పెట్టడం జరిగింది. నెలకు 20 రోజులు పాటు ఒక సెక్రటరీ, ఆయన అఫీసర్స్ అంతా అక్కడే ఉంటున్నారు. సి.ఇ (ఇన్‌వెస్టిగేషన్) మొదలు మొత్తం 12 మంది సీనియర్ అధికారులు ఉన్నారు ఈవెన్ టుడే. ఇవన్నీ మానిటర్ చేస్తున్నాం. ఈ సభలో, మిమ్మల్ని కోరేది, ప్రధానమంత్రి పీవీ మనూరే ఇక్కడే ఆయన ఎం.పి. అయ్యారు. వాటర్ రిసోర్సెస్ మినిస్టర్ రంగయ్య నాయుడుగారు ఇక్కడే ఎం.పి. అయినారు. సెక్రటరీ ఎం.ఎస్. రెడ్డిగారు కూడా ఆంధ్ర నుంచి వెళ్లినవారే. ఈ రోజు ఈ పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ కాకపోతే ఎప్పుడవుతాయి? ఈ విషయాన్ని సభ దృష్టిలో ఉంచుకోవాలి.

ఈ ముగ్గురూ ఆంధ్రకు చెందినవారై ఉండీ నేషనల్ వాటర్ రిసోర్సెస్ కౌన్సిల్‌లో వారొక ప్రతిపాదన పెట్టారు. గోదావరి, కావేరి రివర్ బేస్‌లను రెంటినీ కలుపుతామని అన్నారు నేను అపోజ్ చేశాను గంగా, కావేరి నదులను కలపండి కానీ గోదావరి, కావేరీలను కలపడానికి వీల్లేదని అపోజ్ చేశాను. అండర్‌గ్రౌండ్ వాటర్‌ను కన్సిడరేషనులోకి తీసుకుని సర్ఫేస్ వాటర్ మాత్రమే ఎలకేట్ చేస్తున్నారు. కృష్ణా, గోదావరి వంటి 4.5 జిల్లాలలో, అండర్‌గ్రౌండ్ వాటర్ ఉంది. అయితే దానిని ప్రమాణంగా తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నష్టపోతుంది. ఇంతేకాకుండా రివర్ బేసిన్ ఆర్గనైజేషనను ఫార్మ్ చేస్తామని అడిగారు. బచావత్ అవార్డు ప్రకారం 2000వ సంవత్సరం వరకూ మనకు వాటర్ వాడుకునే హక్కు ఉంది.

ఈ రోజు గోదావరిలో 800 టి.ఎం.సీల నీరు ఉంది. దానిని లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా డైవర్ట్ చేయగలిగితే ఎంతో మేలు జరుగుతుంది. పెండింగు ప్రాజెక్టులను క్లియర్ చేయకుండా ఈ రోజు వాటర్‌ను పంచుకోవాలంటే చాలా ప్రమాదకరమైన పరిస్థితి వస్తుంది. ఈ రోజు పులిచింతల ప్రాజెక్టు ఎస్టిమేషన్ విపరీతంగా పెరిగిపోయింది. ఒరిజినల్ రిపోర్టు 1984-85లో అప్పుడది రూ.138 కోట్లు అనుకుంటే ఈ రోజు అది రూ.509 కోట్లకు పెరిగింది. పది సంవత్సరాలైంది 1984-85లో దానిని ప్రతిపాదిస్తే ఇది అవసరమా వద్దా అని నిర్ణయించటానికి కేంద్రానికి 10 సంవత్సరాలు పట్టింది.

ఈరోజు నేను ముఖ్యమంత్రినైనాక డిజైన్సు యాస్పెక్టు 14-9-95 తేదీన పంపించాను. ఇరిగేషన్ ప్లానింగ్ 16-1-96న పంపించాను. వాటర్‌టైట్‌నెస్ రిజర్వాయర్ రిపోర్ట్ 16-2-96న పంపించాను డిజైను యాస్పెక్ట్స్ మళ్ళీ పంపిస్తే తిరిగి 16-2-96న పంపించాం. కలిసి పనిచెయాలనే మేము అనుకుంటున్నాం. ముఖ్యమంత్రిగా నేను 6 నెలల్లో 6 సార్లు ఢిల్లీకి వెళ్లాను. ప్రతిసారీ మంత్రులను, ప్రధానమంత్రిని కలిశాను. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం మా మంత్రులను పంపించాను. టీమ్‌ను అక్కడ పెట్టాం. కానీ కేంద్రంలోని నేతలు కలసి పనిచేయకూడదని ప్రాజెక్టులు ఇవ్వకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నారు. ఏదీ క్లియర్ కాలేదు. ఇప్పటికీ పులిచింతల ప్రాజెక్టుకు టెక్నోఎకనామిక్ క్లియరెన్సు రావాల్సి ఉంది. ఆర్ అండ్ ఆర్ షెడ్యూల్ రావాలి. డీరిజర్వేషన్ ఆఫ్ 960 హెక్టార్స్ ఆఫ్ ఫారెస్టు ల్యాండ్ రావాలి. ఎన్‌విరాన్‌మెంట్ మెనేజ్‌మెంట్ ప్లాను రావాలి. భీమా లిఫ్ట్ ఇరిగేషను ప్రాజెక్టుకు 1986-87లో, రూ.359 కోట్లు అనుకున్నాం. కానీ 1993-94కు ఆ అంచనా వ్యయం రూ.747.52 కోట్లకు పెరిగింది.

ఆరేళ్ళ నుంచి గోదావరిలో ఫ్లోఆఫ్ వాటర్ ఎంత ఉందో, ఇంకా సెంట్రల్ గవర్నమెంటు ఎస్టిమేట్ చేస్తూనే ఉన్నారు. ఎవరిని అడిగినా చెబుతారు గోదావరిలో వాటర్ ఉందని, 800 టిఎంసీల నీటిని మనం ఉపయోగించుకునే రైట్ ఏపీకి ఉంది.

ఇంతే కాకుండా నేను ముఖ్యమంత్రినయ్యాక హైడ్రాలజీ పైన 6-3-1996న పంపించాను. ఇరిగేషను ప్లానింగ్ 28-2-96న పంపించాం. సాయిల్ సర్టిపై రిపోర్టు 14-3-96న పంపించాం. ఎవయిలబిలిటీ అఫ్ వాటర్ నివేదికను 15-3-96న పంపించాం. సిడబ్ల్యుసి ఆంధ్రాకు రైట్ ఉందా లేదా అనేది తేల్చటానికి ఇంతకాలం పట్టింది. ఇంకా టెక్నో ఎకనామిక్ క్లియరెన్సు కావాలి, ఎన్‌విరాన్‌మెంట్ మెనేజ్‌మెంటు ప్లాను రావాలి. మోడర్నయిజింగ్ ఆఫ్ కృష్ణా 1978 నుంచి పెండింగులో ఉంది. ఈరోజుకి అది రూ.655 కోట్లు అయింది. వాటర్ సముద్రంలోకి పోతుందని తెలిసీ వాటర్ ఉందా లేదా అనేది తేల్చటానికి 1978 నుంచి ఇంతవరకూ గడిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో 2-3-96న పంపించాం. హైడ్రాలజీ యాస్పెక్ట్ 6-3-96న పంపించాం. కాస్ట్ ఎస్టిమెట్, 16-3-96న పంపించాం. శ్రీరాంసాగర్ స్టేజ్-2 1984-85లో, రూ.450 కోట్లుగా ఉంటే అది 1991-92కి రూ.716 కోట్లు అయింది. ఇప్పటికి వెయ్యికోట్లకు పైన, 1500 కోట్ల వరకూ పెరిగింది.

వాళ్లు క్లియరెన్సు ఇచ్చేనాటికి రూ.2 వేల కోట్లకు పెరిగినా ఆశ్చర్యం లేదు. మార్చి 1996లో సాయిల్ సర్టిఫికెట్ ఆఫ్ ఎస్.ఆర్.ఎస్.పీ పంపించాం. ఇరిగేషను ప్లానింగ్ రివైజ్డ్ ఫిబ్రవరి 1996లో పంపించాం. ఆరు సంవత్సరాల నుంచి గోదావరిలో ఫ్లోఆఫ్ వాటర్ ఎంత ఉందో, ఇంకా సెంట్రల్ గవర్నమెంటు వారు ఎస్టిమేట్ చేస్తూనే ఉన్నారు. ఎవరిని అడిగినా చెబుతారు గోదావరిలో వాటర్ ఉందని, 800 టిఎంసీల నీటిని మనం ఉపయోగించుకునే రైట్ ఏపీకి ఉంది. దీనికోసం ఎన్నో సంవత్సరాలు పెండింగు పెట్టుకున్నారు. ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ఫ్రం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుది రూ.1334 కోట్లు అని 1992-93లో అనుకున్నాం. ఇప్పటికిది విపరీతంగా పెరిగిపోయింది. దీనికి కూడా క్లియరెన్సు ఇవ్వాలి. దీనికి కావల్సిన సమాచారం అంతా మార్చి 1996లో పంపించాం. కేంద్రం

నుంచి ఎలాంటి ఇన్‌ఫర్‌మేషన్ రాలేదు. ఈ విషయంలో రాష్ట్రం వంచించబడుతోంది. ఇది రాష్ట్ర ప్రజల దృష్టికి తేవాలి. టెక్నోఎకనామిక్ క్లియరెన్సు ఇంకా రాలేదు. ఎన్‌విరాన్‌మెంట్ మేనేజ్‌మెంటు ప్లాను రాలేదు. తెలుగు గంగ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ సమక్షంలో, ఆనాడు ముగ్గురు ముఖ్యమంత్రులు ఫౌండేషను వేశారు. దానికి ఇంతవరకూ క్లియరెన్సు రాలేదు. ఈ ప్రాజెక్టుల గురించి వారు కూడా డిస్‌కస్ చేయాలి. రాష్ట్ర ప్రయోజనాల గుర్తించి మాట్లాడుతున్నాం. వారికి కూడా ఎంత టైము కావాలంటే అంత ఇవ్వాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బ్యాక్ కెనాల్ బాడ్ పొజిషన్‌లో ఉంది. రాఘవరెడ్డి గారు దాని గురించి జీవితాంతం పోరాడుతూనే ఉన్నారు. 83-84 ఎస్టిమేట్ ప్రకారం రూ.480 కోట్లు ఉంటే 90-91 ఎస్టిమేట్ ప్రకారం రూ.1550 కోట్ల పెరిగింది. ఇప్పుడు ఇంకా ఎక్కువ కావాలి.

దీనికోసం ఇన్ఫర్మేషన్ పంపుతూ, కృష్ణా వాటర్ మీద మాకు రైట్ లేదా అని అడిగితే కేంద్రం నుంచి జవాబు లేదు. అన్నింటికంటే పోలవరం ప్రాజెక్టు చాలా ముఖ్యమయింది. ఇది మొత్తం మూడు జిల్లాలకు సంబంధించింది. 84-85 ఎస్టిమేట్ ప్రకారం 1280 కోట్ల రూపాయలు కాగా 89-90 నాటికి ఇది 3030 కోట్ల రూపాయలు అయింది. ఇప్పుడది 6 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. ఇంత పెరిగినా ఈ ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇచ్చే పరిస్థితి లేదు. 12 సంవత్సరాల నుండి ఈ ప్రాజెక్టు కేంద్రం దగ్గర పెండింగ్ ఉంది. దీనికి కావలసిన ఇన్‌ఫర్‌మేషన్ 7-12-95న పంపాము. రీ సెటిల్‌మెంట్, రిహాబిలిటేషన్ కూడా వేసి పంపాము. ఇంత పంపినా ఇంకా టెక్నో ఎకనమిక్ ప్లాన్ లేదు, ఎన్విరానమెంట్ క్లియరెన్స్ లేదు, ఫారెస్ట్ క్లియరెన్స్, ట్రైబల్స్ రిహాబిలిటేషన్ సెటిల్‌మెంట్ రాలేదు.

వంశధార స్టేజీ 11,111 86-87లో, 270 కోట్లు రూపాయల ఎస్టిమేషన్ ఉంటే 94-95కు 710 కోట్లకు పెరిగింది. ఈ ప్రాజెక్టు గురించి ఎంతో ఇంటరెస్ట్‌గా యన్.టి రామారావుగారు. జె.టి. పట్నాయక్ గారు ఇద్దరూ కలిసి అప్పటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వద్దకు తీసుకుపోయి క్లియర్ చేయండని చెప్పారు. బిజూ పట్నాయక్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రానికి వచ్చి.. కాంగ్రెస్ వాళ్లు వచ్చి అడిగితే క్లియర్ చేస్తానని ఆయన చెప్పినా ఎవరూ ఇంటరెస్ట్ తీసుకోలేదు. తిరిగి తెలుగుదేశం వచ్చిన తరువాత పట్నాయక్ గారు దానిని క్లియర్ చేశారు. కానీ, అది 10 సంవత్సరాల నుండి ఒరిస్సా గవర్నమెంట్ వద్దే పెండింగ్‌లో ఉంది ఇంతవరకూ క్లియరెన్స్ రాలేదు. మొన్ననే జె.బి పట్నాయక్‌తో, మాట్లాడితే ఆయన మీ మినిస్టర్ ఒకరిని పంపమన్నారు. పంపుతాను కానీ కేంద్రం ఇనీషియట్ తీసుకోకపోతే ఏ ప్రాజెక్టు రాదని చెప్పాను. మోడరనైజేషన్ ఆఫ్ కడప - కర్నూలు కెనాల్ ఎసిమేట్, 50 కోట్లుగా 90-91లో ఉండగా, 94-95కు అది రూ.724 కోట్లు అయింది. దానికీ టెక్నో ఎకనమిక్ క్లియరెన్స్ ఇవ్వడం లేదు. దీనికంటే ఇంకా ఏమి ఎవిడెన్స్ కావాలి? ఇప్పటికి 10 సార్లు ఇన్ఫర్మేషన్ పంపాము. ఏలేరు రిజర్వాయరు ఎస్టిమేషన్ 79-80లో, 140 కోట్లు ఉండగా, 91-92కి రూ.332 కోట్లు అయింది. 8 సంవత్సరాల నుండి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఇండస్ట్రియల్ వాటర్ ఇవ్వండని అడుగుతున్నాము. అది కూడా ఇవ్వకుండా పెండింగ్ పెట్టారు ఈ విధంగా టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్,

రిహాబిలిటేషన్ క్లియరెన్స్, రీ సెటిల్‌మెంట్ క్లియరెన్స్, ఫారెస్ట్ క్లియరెన్స్ పెండింగ్‌లో పెట్టారు. జూరాల ప్రాజెక్టు 79-80 నుండి ఇప్పటివరకూ పెండింగ్‌లోనే ఉంది. దాని ఎస్టిమేషన్ రూ.96 కోట్ల నుండి 512 కోట్లకు పెరిగింది. దీనికి సెంట్రల్ వాటర్ కమిషన్ పర్మిషన్ ఇవ్వలేదు. ఇచ్చంపల్లి 81-82 లో 1010 కోట్లు రూ.లు ఉంటే ఇప్పుడు రెండు వేల కోట్లు అయింది. తొమ్మిది సంవత్సరాల నుండి టాస్క్‌ఫోర్స్ పెట్టి మిగిలిన స్టేట్స్‌ను కోఆర్డినేట్ చేస్తున్నా కూడా ఇంతవరకూ యాక్షన్ తీసుకొలేదు.

ఇచ్చంపల్లి, చాలా ముఖ్యమయిన ప్రాజెక్టు. ఇది తెలంగాణా ప్రజలకు కావలసిన ప్రాజెక్టు. ఇది కూడా క్లియర్ చేయలేదు. గాలేరు-నగరి 90-91లో రూ.1290 కోట్లు అనుకోగా, ఇప్పుడు దాని వ్యయం 1,600 కోట్లకు పెరిగింది. దీనికి మొన్ననే ఫౌండేషన్ వేశాను. ఈ ప్రాజెక్టుకు కూడా పూర్తిగా అన్ని క్లియరెన్సులు ఇవ్వలేదు. ఇంకా వాటర్ లేదనే సాకు చెబుతున్నారు. పెన్నా ఇరిగేషన్ సిస్టం 93-94లో రూ.120 కోట్లు ఎస్టిమేషన్ అయితే ఇప్పుడు 160 కోట్లు అయింది. గుండ్లకమ్మ రిజర్వాయరు స్కీము 86-87లో రూ.91 కోట్లు కాగా అది 94-95కు 110 కోట్లు అయింది. దానికి కూడా క్లియరెన్స్ ఇవ్వలేదు. గోదావరి బ్యారేజ్ మోడరనైజేషన్‌కు పర్మిషన్ అడిగాము. దాని కాస్ట్ విపరీతంగా పెరిగింది. ఈ విధంగా 17 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇంతవరకూ క్లియరెన్స్ రాలేదు. ఈ ప్రాజెక్టులకు ఒకప్పుడు రూ.8,300 కోట్లు అవుతుంది అనుకొంటే ఇప్పుడు రూ.20 వేల కోట్లు అవుతుంది. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుల విషయంలో బచావత్ అవార్డు ప్రకారం ఆంధ్ర రాష్ట్రానికి క్లియర్‌గా రైట్ ఉంది. గోదావరి ట్రిబ్యునల్ ప్రకారం 800 టి.ఎం.సీలు వాడుకోడానికి రైట్ ఉంది. రాష్ట్రంలో కరువు విపరీతంగా ఉంది. పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ చేయకపోతే యాజిటేషన్ చేస్తామని కాంగ్రెస్ వాళ్లు ముందుకు వస్తున్నారు. రాష్ట్రం ఈ మాదిరిగా ఉంటే కేంద్రంలో, ఈ ప్రాజెక్టుల పట్ల వివక్షత చూపుతూ ఇవన్నీ వీటిని చేయడంలేదు.

ఒక విషయం చూస్తే, కేంద్రం ఇటీవల ఒక ప్రైస్ సేట్‌మెంట్ ఇచ్చింది. ప్రైస్‌రిలీజ్ ఇచ్చారు తప్ప దానిమీద ఫాలో అఫ్ ఆర్డర్స్ క్లియరెన్స్ ఏమీ లేదు. ఈ పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ చేయడమే కాకుండా ఇండస్ట్రీస్ కోసం ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా అప్పు చేయమని కేంద్రం సూచిస్తోంది. పవర్ ఇండస్ట్రీ పెట్టినా, ప్రాజెక్టు పెట్టినా, మేజర్ ఇండస్ట్రీ పెట్టినా ఇతరదేశాల నుండి డబ్బులు బారో చేసే అవకాశం ఉంది. వేరే దేశాలనుంచి బారో చేసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుతున్నాను. మనం ఇప్పుడు ఎన్నికలకు పోతున్నాము. ఇంకా కేంద్రం నుండి ఈ ప్రాజెక్టులకు క్లియరెన్స్ రాకపోతే ఆంధ్రరాష్ట్రం భారీగా నష్టపోతుంది. ఈ 5 ప్రాజెక్టులకు ఇంకా క్లియరెన్స్ రాలేదు. ముఖ్యమంత్రిగా అందరికీ ఈ విషయాన్ని తెలియజేసి అందరం కలిసి కేంద్రాన్ని డిమాండ్ చేయాలనే ఉద్దేశ్యంతో, ఈ రోజు ఈతీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. గౌరవసభ్యులు తమ సహకారం అందించవలసిందిగా కోరుతున్నాను.

"ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాగునీటి పెండింగు ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడంలో, కేంద్ర ప్రభుత్వం చూపుతున్న అసాధారణ జాప్యం పట్ల ఈ సభతీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తోంది. అంతేకాక, ఐదు భారీ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం వాస్తవంగా అనుమతిని గానీ,

లాంచన ప్రాయమైన ఆమోదాన్ని గానీ తెలుపకుండా ఆ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చినట్లు పత్రికా ప్రకటన ఇవ్వడం పట్ల సభ వ్యాకులత చెందుతున్నది. కేంద్రప్రభుత్వం జారీ చేసిన పత్రికా ప్రకటనలో ఆమోదించినట్లు చెప్పబడిన పులిచింతల, కృష్ణా డెల్టా ఆధునీకరణ, భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం, శ్రీరామ్‌సాగర్ రెండవదశ ప్రాజెక్టు వరదప్రవాహ కాలువ ప్రాజెక్టు వంటి ఐదు భారీ సాగునీటి పథకాలకు వెంటనే లాంచన ప్రాయమైన, సమగ్రమైన ఆమోదాన్ని తెలియజేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేయాలని ఈ సభ తీర్మానిస్తున్నది.

అంతేకాకుండా, మిగిలిన భారీ–మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే తగు ప్రభుత్వ ఉత్తరువులు, సాంకేతికపరమైన ఆమోదంతో కూడిన సమగ్రమైన అనుమతిని ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యాలని కూడా ఈ సభ తీర్మానిస్తున్నది. అపార్థం కలిగించే పత్రికా ప్రకటనలు మావి. అపోహలకు తావులేకుండా ఆ ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం వాస్తవమైన అనుమతులను మంజూరు చేస్తుందని ఈ సభ చిత్తశుద్ధితో, ఆశిస్తున్నది. చివరగా, ఈ ప్రాజెక్టులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి వీలుగా ఇతర విషయాలతోపాటు, విదేశీ ఏజెన్సీల నుండి నేరుగా రుణం పొందడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వాలని కూడా ఈ సభ తీర్మానిస్తున్నది.”

అధ్యక్షా, నేను అందరిని కోరేది ఈ పెండింగ్ ప్రాజెక్టులు మన రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, కాంగ్రెస్ బెంచెస్ సభ్యులతో, సహా అందరూ ఆమోదించవలసిందిగా కోరుతూ, కేంద్రం వద్ద నుండి ఈ ప్రాజెక్టుల క్లియరెన్స్ రావాలని డిమాండ్ చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.



ఆల్‌మట్టి డ్యామ్ అంశంలో
అఖిలపక్షంతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి

ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంపు వివాదంపై కేంద్రం చర్యలు తీసుకోవాలి

22 మార్చి, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను గౌరవసభ్యులందరి దృష్టికి ఆల్‌మట్టి ప్రాజెక్టుకు సంబంధించిన కొన్ని కీలక విషయాలను తీసుకువస్తున్నాను. ఈ రోజే కర్ణాటక గవర్నమెంట్ ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చింది. ఆ కాపీలు తమకు పంపుతున్నాను అదే విధంగా ఫ్లోర్ లీడర్స్‌కు పంపుతున్నాను. కర్ణాటక రాష్ట్రం వారు 19. 48 పర్సెంట్ ఇంటరెస్టుతో బాండ్స్‌కు పోతున్నారు. ఈక్విటీ విషయానికి వచ్చినప్పుడు రూ.3080 కోట్ల ఈక్విటీ కోసం ఈ బాండ్స్ రెయిజ్ చేస్తున్నారు. దురదృష్టం ఏమిటంటే యిటువంటి ముఖ్య విషయాలను గురించి చర్చించేటప్పుడు కాంగ్రెస్ వారు లోపలికి కూడా రారు.

(ఈ దశలో శ్రీ కె. బాపిరాజు సభలోకి ప్రవేశించారు)

మీరు ఒక్కరే వస్తున్నారా? మీకు ఇది ముఖ్య సమస్య కాదు. మీ దృష్టిలో ఇది సమస్యే కాదు. అధ్యక్షా, ఇది ఈ రోజు అతి ముఖ్య సమస్య. రాబోయే రోజుల్లో మన రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అంశం కూడా. కర్ణాటకలో ఇప్పటికే కృష్ణానది పైన హిప్పరిగి బ్యారేజ్, నారాయణ్ పూర్ డ్యామ్. ఆల్‌మట్టి డ్యామ్‌లకు మిగతా 155 టీఎంసీల నీరు కేటాయించడం జరిగింది. బచావత్ అవార్డ్

ద్వారా 160 టీఎంసీల జలాలను మూడు ప్రాజెక్టుల కోసం కేటాయించారు ఒరిజినల్‌గా 160 టీఎంసీ జలాలకు ప్లస్ 1690 యఫ్‌టి లెవెల్‌లో వారు డ్యామ్ కట్టాలి. ఆల్‌మట్టి దగ్గర ప్రారంభించిన డ్యామ్‌ను చూసినట్లయితే 227 టీఎంసీ కొరకు, హైట్‌ను ప్లస్ 1720 యఫ్‌టి దగ్గర కడుతున్నారు. న్యాయంగా చూసినట్లయితే 160 టీఎంసీ వాటర్ స్టోరేజ్‌కు సంబంధించి మాత్రమే వారు రిజర్వాయర్లు కట్టుకోవాలి. వారు ఈనాడు కన్‌స్ట్రక్ట్ చేస్తున్న ఆల్‌మట్టి డ్యామ్‌ను చూసినట్లయితే 400 టీఎంసీ వాటర్ స్టోర్ చేయడానికి చూస్తున్నారు. అంటే 245 టీఎంసీల ఎక్సెస్ కెపాసిటితో 24.5 లక్షల ఎకరాలు అదనంగా సాగు చేసుకునేందుకు కడుతున్నారు.

ఈ ప్రాజెక్టు కంప్లీట్ అవుతే మనకు రాబోయే రోజుల్లో కృష్ణా నుంచి జూన్, జూలై, ఆగస్టు నెలలో నీరు రాదు. అటు నాగార్జునసాగర్‌లలో పవర్ జనరేట్ అయ్యే అవకాశం కూడా ఉండదు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో సకాలంలో పంట వేసే అవకాశం లేదు. ఇప్పటికే కర్ణాటక గవర్నమెంట్ చాలా ఫాస్ట్‌గా చేపడుతోంది. 3080 కోట్ల విలువ గల ల్యాండ్ ఇష్యూ చేయడానికి రంగం సిద్ధ: చేశారు. ఇది కంప్లీట్ అవుతే రాబోయే రోజుల్లో ఆంధ్రరాష్ట్రం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుంది ఈనాడు 'సెబి' కూడా పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. 2000 సంవత్సరంనాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఆ లోపల కంప్లీట్ చేస్తే బచావత్ అవార్డ్స్ ట్రిబ్యునల్ ప్రకారం తమకు ఆ నీటిపై రైట్ వస్తుందని భావించి ఫండ్స్ మొట్‌లైజ్ చేస్తూ, ప్రొజెక్టు కంప్లీషన్ కొరకు వారు ముందుకు వెడుతున్నారు. ఈ సందర్భంగా మిమ్ములను ఒక్క విషయం అడగదలచుకున్నాను. ఆంధ్ర రాష్ట్రం నుండి వచ్చిన ప్రధానమంత్రి కేంద్రంలో ఉన్నారు. వాటర్ రిసోర్సెస్ మంత్రిగారు ఆంధ్రరాష్ట్రం వారే. సెక్రటరీ యం.యన్. రెడ్డిగారూ తెలుగువారే. నిన్న నా స్పీచ్ పేపర్స్ తమకు పంపించాను. ఇటీవల వారు పెట్టిన ప్రతిపాదనలు చూస్తే గ్రౌండ్ వాటర్‌ను కన్సిడరేషన్‌లోనికి తీసుకొని, సర్ఫేస్ వాటర్ అంటే కృష్ణా, గోదావరుల వాటర్‌ను ఎలకేట్ చేస్తామని, అవసరమైతే రీఎలకేట్ చేస్తామని కేంద్రం వారు ప్రపోజల్ పెట్టారు. దాన్ని నేను అపోజ్ చేశాను. కోబేసిస్ ఆర్గనైజేషన్ అనేదాన్ని పెట్టి, కృష్ణా రివర్ ఆర్గనైజేషన్ పెట్టి వాటర్‌ను ఎలకేట్ చేయాలని కూడా వారన్నారు.

ఆంధ్ర రాష్ట్రం నుండి వచ్చిన ప్రధానమంత్రి కేంద్రంలో ఉన్నారు. వాటర్ రిసోర్సెస్ మంత్రిగారు ఆంధ్రరాష్ట్రం వారే. సెక్రటరీ యం.యన్. రెడ్డిగారూ తెలుగువారే. నిన్న నా స్పీచ్ పేపర్స్ తమకు పంపించాను.

ఇది కాకుండా గోదావరికి, కావేరికి కూడా లింక్ పెట్టడం జరిగింది. ఈ మూడూ, నేను అపోజ్ చేశాను. కేంద్రానికి తెలియకుండా వీళ్లకు పర్మిషన్ రాకుండా, వీళ్లు ఏ విధంగా పబ్లిక్ ఇష్యూకు పోతున్నారని అడుగుతున్నాను. దీన్ని గురించి అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా పబ్లిక్ ఇష్యూకు పోయే పరిస్థితి వచ్చినప్పుడు కేంద్రం ఈ ప్రాజెక్టును నిలుపుదల చేయడం కోసం యాక్షన్ తీసుకుంది. ఈనాడు తెలుగుగంగ, యస్‌యల్‌డితో సహా

పెండింగ్ ప్రాజెక్టులు ఏవయితే ఉన్నాయో వాటికోసం మనం పబ్లిక్ ఇష్యూకు పోలేని పరిస్థితి ఉంది. ఇంతకుముందు కూడా పర్మిషన్ వచ్చింది. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తిరుపతిలో ఒక మీటింగ్ పెట్టి ప్రతిపాదించుకోవాలని ప్రతిపాదన పెట్టగా, దానిని మేము అపోజ్ చేశాము. రాష్ట్రంలో యాజిటేషన్ వచ్చినప్పుడు ఆయన భయపడి విత్‌డ్రా చేసుకున్న సందర్భాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. విజయభాస్కర రెడ్డిగారు కూడా మీటింగ్ పెట్టి తాను దీనికే ఉన్నానని, ఎటువంటి పరిస్థితులోను ఒప్పుకునేది లేదని చెప్పారు.

అవసరమైన కృష్ణా సర్‌ప్లస్ వాటర్స్‌ను పంచుకుందాము కానీ, తెలుగుగంగకు క్లియరెన్స్ కావాలంటే ఆల్‌మట్టి డ్యాం నిర్మాణానికి ఒపుకోండి అని కేంద్రం ఒత్తిడి తెస్తూ ఆల్‌మట్టి డ్యాం నిర్మాణానికి సహకరిస్తోంది. డైరెక్టుగా అన్ని విధాలుగా, మోరల్‌గా కూడా సహకరిస్తోంది కనుకనే ఈ ప్రాజెక్ట్‌ను వారు కట్టగలుగుతున్నారు. నేను ఈ ప్రాజెక్టు విషయంలో కర్ణాటక ముఖ్యమంత్రిని 6.1.95 తేదీన హైదరాబాద్‌లో కలిసి మాట్లాడాను. బెంగుళూరులో కూడా చూశాను. ఆయన వాదన ఏమంటే, తాము రిజర్వాయరు కట్టినప్పటికీ, తమ వాటాకు కావలసిన నీటిని మాత్రమే స్టోర్ చేసుకుంటాము అనేది. మనం ఒక విషయం ఆలోచించాలి. పైన పెద్ద రిజర్వాయరు కట్టి నీటిని స్టోర్ చేస్తే నీరు మనకు వస్తుందా? మా వాటర్‌ను మేము స్టోర్ చేసుకొని మీ వాటర్‌ను మీకు రిలీజ్ చేస్తాము అనే విధంగా కర్ణాటక ప్రభుత్వం మాట్లాడుతోంది కావేరి డిస్‌ప్యూట్ ఏ విధంగా ఉందో, రేపటి రోజు అదే పరిస్థితి ఇక్కడా వస్తుంది. మనం నీటికి కర్ణాటక ప్రభుత్వం పైన ఆధారపడవలసిన పరిస్థితి వస్తుంది. రాబోయే రోజుల్లో మొత్తం కృష్ణా డెల్టా ప్రమాదంలో పడే పరిస్థితి కనిపిస్తోంది. ఈ సంవత్సరం వానలు లేవు. గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు నీరు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం మామూలు వానలు పడితేనే రిజర్వాయర్లు, నిండని పరిస్థితి ఉంటే, రేపు రాబోయే రోజుల్లో కర్ణాటక ప్రభుత్వం ఆల్‌మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచి, అదనంగా 240 టీఎంసీల నీటిని స్టోరేజ్ చేసుకోవడం వల్ల, కృష్ణా ప్రాజెక్టులు ఏమవుతాయో మీరందరూ ఆలోచించాలి.

అందుకనే ఈ విషయంలో కేంద్రప్రభుత్వం మనకు సహకరించవలసిన అవసరం ఉంది. కేంద్రం ఈ విధంగా మనకు ఎందుకు అన్యాయం చేస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. గౌరవ సభ్యులందరూ నేను చెప్పింది వాస్తవమో, కాదో ఆలోచించాలి. నేను చెప్పింది వాస్తవం అయితే, కేంద్ర ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోలేదు అని నేను అడుగుతున్నాను. ఒకవేళ కేంద్రానికి తెలియకుండా కర్ణాటక రాష్ట్రం ఎత్తు పెంచి, ఆనకట్ట కట్టుకొంటూ ఉంటే, కేంద్రం ఎందుకు యాక్షన్ తీసుకోదని నేను అడుగుతున్నాను మీ అనుమతితో మనమందరం కూడ ఒక తీర్మానాన్ని యునానిమస్‌గా పాస్ చేయడమే కాకుండా, అవసరమయితే ప్రజల్ని చైతన్యవంతులుగా చేసి, ఆంధ్రరాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం పోరాడదాం. అక్కడ ప్రాజెక్టు కట్టేసిన తరువాత మనం ఏజిటేషన్ చేస్తే ఉపయోగం ఉండదు. అందుకని ఈ రోజు తీర్మానం పాస్ చేసుకొందాం. ఆల్‌మట్టి ప్రాజెక్టు కనుక పూర్తయితే, మన రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, రాయలసీమ, తెలంగాణాల్లోని అనేక జిల్లాలు సఫర్ అయ్యే పరిస్థితి వస్తుంది. మన రాష్ట్ర హక్కులను కాపాడటం

కోసం మనం పోరాడవలసిన అవసరం ఉంది. కొంత మంది రాజకీయ నాయకులు వాళ్ల అధికారం కోసం, పదవుల కోసం రాష్ట్రాన్ని, రాష్ట్ర హక్కుల్ని తాకట్టు పెట్టే పరిస్థితి కూడ రావచ్చు. దానిని ప్రతిఘటించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. కాబట్టి గౌరవసభ్యులందర్ని నేను కోరేది – ఈ తీర్మానాన్ని యునానిమస్‌గా పాస్ చేయడమే కాకుండా, మీరు కూడ సూచనలు ఇచ్చి, ఏ విధంగా మన హక్కుల్ని కాపాడు కోగల్గుతామో సజెస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

This House expresses its deep concern over the reported efforts of Government of Karnataka to construct Almatti Dam to a height of plus 1720 ft. (524.26M) elevation and to provide for a pondage of 227 TMC. This is in gross violation of KWDT Award which allocated only 155 TMC. The additional storage would invariably delay river inflows into Andhra Pradesh and adversely affect power production at Srisailam and Nagarjunasagar and cause delay in the commencement of agricultural operations in the Jurala, Nagarjunasagar and Krishna Delta commands.

This House also expresses its utmost anguish at the flotation of irrigation bonds by Karnataka Government for funding the unauthorised Almatti Project. This House is also dismayed at the Government of India ignoring such flagrant violation by the Government of Karnataka.

This House demands the Hon'ble Prime Minister and the Government of India to intervene immediately in the matter and stop the unauthorised construction of the Almatti dam by the Government of Karnataka and thus protect the legitimate rights of Government of Andhra Pradesh in Krishna basin.

Mr. Speaker: Resolution moved.



ఆల్‌మట్టి డ్యామ్ అంశంలో
అఖిలపక్షంతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి

ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు నిరసన

17 జూలై, 1996

Sri N. Chandrababu Naidu: Sir I beg to move:

"That this House expresses its deep distress over the continuing efforts of Government of Karnataka to construct an oversized reservoir, with a height of 528 metres, at Alamatti over river Krishna, with utter disregard to the ilegitimate rights of Andhra Pradesh over the Waters of river Krishna.

This House takes a grim view of the reported statement made by the Major Irrigation Minister of Karnataka in their legislature on 16th July, 1996, justifying the unauthorised construction, more so, after the Chief Minister of Andhra Pradesh having personally brought to the notice of the Prime Minister on 5th July, 1996 that the construction of the dam was in gross violation of the KWDT award.

This House reiterates its demand that the Prime Minister and the Government of India should intervene in the matter immediately and stop such unauthorised construction forthwith and protect the legitimate rights of Andhra Pradesh in Krishna Basin.

The House further resolves that Government of India should immediately depute a technical team on Central Water Commission to visit the project and examine the present status of construction of Alamatti Dam, and to report whether such construction of over-sized reservoir with facility of generation of Hydro power is in confirmity with KWDT award and that pending receipt of the report of the technical team, Karnataka Government may be instructed not to proceed with further construction detrimental to the interests of Andhra Pradesh.

The House strongly feels that such an immediate intervention by the Prime Minister alone would assure the people of Andhra Pradesh that their rights over the waters of river Krishna are not adversely affected in any way.''

Mr. Speaker: Resolution moved.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇక్కడ గౌరవసభ్యులందరూ ఉన్నారు. మీరు డిస్కస్ చేయండి. డిస్కస్ చేశాక ఈ ఇష్యూ మీద అందరం కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు అన్యాయం జరగకుండా ఏకగ్రీవ తీర్మానం పాస్ చేసుకొందాం. రాజకీయ లబ్ధి పొందడం కోసం, అది ఎవరు చేసినా, ప్రజలు మనల్ని క్షమించరు. కాబట్టి అందరూ కూడ ఈ ఇష్యూలో దయచేసి యునైటైడ్‌గా ఉందాం. కలిసి పనిచేద్దాం. అవసరమయితే ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం మనమందరం ఏ త్యాగానికి అయినా సిద్ధంగా ఉండాలని మిమ్మల్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

ఫ్లోర్ లీడర్స్ అందరూ ఇక్కడే ఉన్నారు. ఆ రోజు కేంద్రంలో మీ గవర్నమెంటు ఉంది, కర్ణాటకలో కూడా మీ గవర్నమెంటే ఉంది. కానీ, ఆ రోజు మీరు ఏమీ యాక్షన్ తీసుకోలేదు. నేను మెరిట్స్, డీ-మెరిట్స్ అన్ని ముందే చెప్పాను. దయచేసి రాజకీయం చేయవద్దని కూడా చెప్పాను. వారు బాండ్లు విడుదల చేస్తున్నారు. ఆ బాండ్లు విడుదలను నిలిపివేయమని పి.వి. నరసింహా రావుగారికి ఒక తీర్మానం చేసి, ఎలక్షన్లకు ముందు పంపించాము. వారు బాండ్లు విడుదల చేస్తే, వారికి డబ్బులు వస్తాయి, డబ్బులు వస్తే డ్యామ్‌పై ఖర్చు పెడతారు. మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తింటాయని తీర్మానం చేసి పంపాము. అయితే దానిపై కేంద్రం ఏమీ యాక్షన్ తీసుకోలేదు. ఇక్కడ ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. వారు నా దగ్గరకు వచ్చారు. మీరు ఎందుకు వచ్చారని నేను అడిగానని చెబుతున్నారు. మరీ మనం దిగజారిపోయి అక్కడ ఒకటి జరిగితే, ఇక్కడ ఒకటి చెప్పి, రాజకీయాలకోసం ఉపయోగించుకునే పరిస్థితి వస్తే అది చాలా దారుణం. విషయాన్ని గురించి మీరు డిగ్నిఫైడ్‌గా మాట్లాడి, ఏమి చర్య తీసుకోవాలో చెబితే బాగుంటుంది కానీ, జరిగిన విషయాలను వక్రీకరించి మాట్లాడితే మంచిది కాదు. దీనివల్ల మీకు రాజకీయ లబ్ధి వస్తుందనో, లేక ఛాంపియన్లము అయిపోతామనో అనుకోవడం మంచిది కాదు, ప్రజలు క్షమించరు. దయచేసి మీరు సజెషన్స్ ఇవ్వండి. రాజకీయం చేస్తే, చాలా కాంట్రవర్సీ అవుతుంది, అది మంచిది కాదు. There is a history, there are precedents.. హిస్టరీని, రికార్డులనూ ఎవరూ మార్చలేరు.

తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృష్ణా రివర్‌పై కన్‌సిస్టెంట్‌గా పోరాడుతూనే ఉంది. ఈ రోజు తెలుగుగంగ ప్రారంభించాం, ఎస్.ఎల్.బి.సి., వెలుగోడు ప్రాజెక్టులు ప్రారంభించాము. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ఏమీ చెయ్యలేదు. ఇప్పటికైనా పొలిటికల్‌గా పోకుండా, మీ పార్టీ ప్రయోజనాలకు దీనిని ఉపయోగించుకోకుండా రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా మాట్లాడండి. ఆ విధంగా మాట్లాడితే మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, సుమారు 30 మంది సభ్యులు మాట్లాడడం జరిగింది. అందరూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. ఎట్టి పరిస్థితిలోనూ మన రాష్ట్ర ప్రయోజనాలను మనం కాపాడుకోవాలి. ఆల్‌మట్టి డ్యామ్ కన్‌స్ట్రక్షన్ వెంటనే ఆపడానికి ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం రామస్వామిగారు సభలో లేరు ఇప్పుడు ఎంత వరకూ కట్టారని అడిగారు. నావద్ద ఉండే సమాచారం ప్రకారం స్పిల్‌వే 1,670 అడుగుల వరకూ రెయిజ్ చేశారు. ప్రక్కనున్న ప్లాంక్స్ 1,730 అడుగులవరకూ రెయిజ్ చేయడం జరిగింది. ఈనాడు చాలామంది హౌజ్‌లోని సభ్యులు ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా కాపాడడం కోసం యునానిమస్‌గా తీర్మానం చేయడం, అదేకాకుండా ఏమి చేయడానికయినా సిద్ధంగా ఉన్నారు. వారంతా ప్రభుత్వంతో సహకరిస్తున్నామని అన్నారు. మనస్ఫూర్తిగా వారిని అందరిని అభినందిస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోనైనా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవలసిన అవసరం ఉంది. పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ నేను గతంలో ఎంత స్పీడ్‌గా ఉండేవాడినో, ఇప్పుడంత స్పీడ్‌లో లేనని అన్నారు. నేనొక హామీ ఇస్తున్నాను.

మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితివస్తే నేను ఏ త్యాగానికయినా సిద్ధంగా ఉన్నాను. ఈ విషయంలో ఏ మాత్రం అనుమానం వద్దు. నేను ఎన్నోసార్లు చెప్పాను. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టిన పార్టీ.

మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితివస్తే నేను ఏ త్యాగానికయినా సిద్ధంగా ఉన్నాను. ఈ విషయంలో ఏ మాత్రం అనుమానం వద్దు. నేను ఎన్నోసార్లు చెప్పాను. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టిన పార్టీ. 14 సంవత్సరాల నుండి ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాము. మా శక్తి ఎంత ఉంటే అంతవరకూ పోరాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ వస్తున్నాము. నేను ఎవరినీ బ్లేమ్ చేయడం లేదు. బాల్‌రెడ్డి గారు మాట్లాడారు. వంకా సత్యనారాయణగారు ఒక మాట చెప్పారు. బి.జె.పి స్టాండ్‌లో ఏమయినా మార్పు ఉందా? కర్ణాటకకే ఏమయినా సపోర్ట్ చేస్తున్నారా అని అన్నారు. ఒక విధంగా ఆలోచిస్తే నేను తప్పు పట్టడం లేదు. ఈరోజు ఉదాహరణగా చెప్పుకుంటే కర్ణాటక కౌన్సిల్‌లో ఈ ఇష్యూని అడ్జర్న్‌మెంట్ మోషన్ ద్వారా రెయిజ్ చేసింది అక్కడి అపోజిషన్ పార్టీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ వ్యక్తే. ఇంతకుముందు గఫూర్‌గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. మీరు కూడా మీ పార్టీలో డిస్కస్ చేయండి. అవసరమయితే ప్రెషర్ తీసుకురండని అన్నారు. ఆ విధంగా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనం రైపేరియన్ స్టేట్‌లో ఉన్నాము. మన హక్కులు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. నిరుడు, ఈ సంవత్సరం మనకు నీరు ఎక్కువగా రాలేదు. ఆల్‌మట్టి డ్యామ్ కట్టకపోయినా, వర్షాలు లేక మొత్తం పవర్

జనరేషన్ పడిపోయింది. ఈనాడు ఖమ్మం, నల్గొండ, గుంటూరు జిల్లాల పంటలకు నీరు ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. ఆగష్టు నెలకు వచ్చేస్తున్నాము. పైన వర్షాలు పడని కారణంగా శ్రీశైలంలో నీరు లేకుండా పోయింది. మామూలుగా అయితే 40, 50 ఇది మిలియన్ యూనిట్స్ విద్యుచ్ఛక్తి జనరేట్ చేసే సమయం. కానీ, 5, 6 ఒక్కోసారి 7, 8 మిలియన్ యూనిట్స్ మాత్రమే జనరేట్ చేస్తున్నాము. అప్పర్ సీలేరు, లోయర్ సీలేరులో చేస్తున్నాము తప్ప నాగార్జు నసాగర్, శ్రీశైలంలో బొత్తిగా లేదు. అందుకని వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేకపోతున్నాము. థర్మల్ జనరేషన్ ద్వారా వచ్చే విద్యుత్ మరియు సెంట్రల్ వారు ఇచ్చే షేర్ తప్ప హైడల్ ద్వారా విద్యుత్ అధిక మొత్తంలో రాదు. ఇక ఆల్‌మట్టి డ్యామ్ వస్తే పూర్తిగా నీరు వచ్చే అవకాశం లేదు. ఒక వేళ రెగ్యులరైజ్ చేసి, వాటర్ వదిలిపెట్టినా శ్రీశైలం డ్యామ్‌కి నీరు రాదు. పైగా మెయిన్ గ్రిడ్ కూడా పోయే ప్రమాదం ఉంది. బచావత్ అవార్డ్ కాగితాలు ఫ్లోర్ లీడర్లందరికి పంపిస్తాను. మీరు వాటిని క్షుణ్ణంగా స్టడీ చేసి నాకు సూచనలు ఇవ్వండి. ఆ సూచనల ప్రకారం మనం వెళదాం.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, ప్రధానమంత్రికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులనూ, మంత్రులనూ పిలిపించి మాట్లాడేలా చేయమనండి, వెంటనే అక్కడ జరుగుతున్న పనిని ఆపమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను అసెంబ్లీకి చెప్పాను. వారు 15 సంవత్సరాలుగా రాజకీయాలకు పరిచితులు, వారికి రాజ్యాంగం గురించి బాగా తెలుసు. సెంట్రల్ ప్రొసీజర్ ప్రకారం పని చేయాల్సి ఉంటుంది. ఒక పద్ధతి, విధానం ప్రకారం చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు చేయండి అనగానే చేయడానికి వీలవదు. వీలును బట్టి ఇక్కడ నుంచి ముగ్గురిని, అక్కడ నుంచి ముగ్గురిని, ఇరిగేషన్ మినిస్టర్స్‌ను కూడా పిలవాల్సి ఉంది. ఆల్ ఫ్లోర్ లీడర్స్ నుంచి వారి ఉద్దేశ్యాలను తెలుసుకుని వాటికనుగుణంగా ఏమి చేయాలన్నది నిర్ణయిద్దాం. ఈ విషయంలో ఫ్లోర్‌లీడర్స్, అన్ని పార్టీల సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరుతున్నాను. అప్పుడే మన సమస్య పరిష్కారం అవుతుంది.



రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమ స్థాయిలో ప్రారంభించిన ముఖ్యమంత్రి



రాష్ట్రంలో అడవుల వృద్ధి - ఉద్యమంగా మొక్కలు నాటే కార్యక్రమం

30 ఆగస్టు, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: I Appeal To Every Citizen Of The State Through This Message To Involve Himself Or Herself Fully In This Mass Movement Of Afforestation And Environment Conservation.

అధ్యక్షా, 6, 7వ తేదీలలో శాసన సభని వాయిదా వేయమని మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాం. మీరు అంగీకరించారు. మన రాష్ట్రములో వర్షాలు బాగా కురుస్తున్నాయి. కాబట్టి 5, 6, 7వ తేదీలో పెద్ద సంఖ్యలో చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరడం జరిగింది. మీరు, ప్రతిపక్ష పార్టీల వారు ఒప్పుకొన్నారు. చాలా సంతోషం. రాష్ట్రంలో ప్లాంటేషన్ చేయడం మనందరి బాధ్యత. దీనిని ఒక ఉద్యమంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. రాబోయే సంవత్సరాలలో అడవులలో సీడ్స్ వేసేసి అంతటా చెట్లు పెరిగేలా కార్యక్రమాలను చేయాలనుకొంటున్నాము. నేను చాలా ప్రోగ్రాంలు చేపట్టాను. శ్రమదాన కార్యక్రమంలో కొంతమంది పార్టిసిపేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంతమంది పాల్గొంటారో తెలియదు కానీ ఇది అందరి బాధ్యత. ఆక్సిజన్‌ని అందరం తీసుకొంటున్నాము. ఎన్విరాన్‌మెంట్ బాగుంటేనే వర్షాలు పడతాయి. ఎన్విరాన్‌మెంట్‌ని ప్రొటెక్ట్

చేసుకోవడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమాజంలోని అందరి ఆరోగాన్ని బాగుచేయడానికి ఈ ప్రోగాంలో అందరూ కలిసి పనిచేయాలి. నేను రిక్వెస్ట్ చేయడం లేదు. డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరినీ డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే పబ్లిక్ ప్లేసెస్ ఉన్నాయో, ఎక్కడైతే గేట్లు లేవో అక్కడ గేట్లు లేక ఫెన్సింగ్ పెట్టించాలనుకొంటున్నాను. అవసరమైన చోట్ల బోర్స్ వేసి నీరు అందించి మొక్కలను పెంచడానికి చర్యలు తీసుకొంటాము. ఈ రోజు మొక్కలను నాటడమే కాదు వాటిని కాపాడడానికి కూడా హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ వారు బాధ్యత వహించాలని చెప్పాను. టైం టు టైం మంత్లీ రివ్యూ చేయాలని అనుకొంటున్నాము. ఆరు నెలల తరువాత ఇవాల్యుయేషన్ చేసి మొక్కలు ఎంతవరకు ఎదిగాయో, ఎన్ని మొక్కలు చనిపోయాయో, చనిపోవడానికి కారణాలు ఏమిటి అనేవి కూడా పరిశీలిస్తాము.

శ్రీ కె. బాపిరాజు: ఎవరు మొక్కలు ఎక్కడ పెట్టారో, వారే అవి బ్రతికాయా లేదా అనేది కూడా చూడాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎవరైతే మొక్కలు నాటుతారో వారే వాటిని బ్రతికించుకోవాలి. అలాగే అర్బన్ ఏరియాలలో ఇళ్లు నిర్మించుకోవడానికి అప్రూవల్ తీసుకోవడానికి ఎవరైతే అధికారుల దగ్గరికి వస్తారో అదే సమయంలో వారు నిర్మించుకొనే ఇంటి స్థలంలో తప్పక చెట్టు నాటాలనే రూల్‌తో ఒక బిల్లు తీసుకురావాలనుకొంటున్నాము. స్వచ్ఛంద సంస్థల వారు కూడా ముందుకు వచ్చి ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో చేయూత నివ్వాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజానీకం ఏడు కోట్లు ఉండగా, ఈసారి నాలుగు కోట్ల మొక్కలను నాటాలనుకొంటున్నాము. కనీసం ఒక వ్యక్తి, ఒక చెట్టునైనా కాపాడగలిగితే మంచిది. ఈ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి. ఈ మంచి కార్యక్రమానికి సహకరించవలసినదిగా, సపోర్ట్ చేయవలసినదిగా మీ ద్వారా అందరినీ కోరుతున్నాను.



ఎస్సీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడానికి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

షెడ్యూలు కులాలలోని సబ్‌కాస్ట్స్ ఆధారంగా

రిజర్వేషన్ల వర్గీకరణకై స్టాట్యూటరీ కమిషన్ ఏర్పాటు

02 సెప్టెంబర్, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, In the recent months, there have been persistant demands from a certain section of persons belonging to Scheduled Castes that a disproportionately large number of benefits have gone to a particular Sub-Caste among Scheduled Castes and thereby demanding for categorisation of Sub-Castes among Scheduled, Castes into A, B, C and D. In view of the persistant demands raised, Government after careful consideration decided to set up a Statutory Commission under The Commission of Enquiries Act, 1952 headed by a retired High Court Judge to go into this matter and to suggest suitable remedial measures. The Commission shall submit its report within three months.

The terms of reference of Commission are as follows:

The Commission will go into all aspects of reservation in employment and reservation in admission to educational institutions now available to

Scheduled Castes and examine

(a) Whether a disproportionately large number of benefits have gone to any particular sub-caste of Scheduled Castes; and

(b) If so, to indicate all such steps as are required to be taken to ensure that the above benefits are equitably distributed among the various sub-castes of Scheduled Castes.

శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్): అధ్యక్షా, హరిజనులలో చాలా కాలం నుంచి అసంతృప్తిగా ఉన్న కొన్ని ఉప కులాల వారు చేసిన డిమాండ్లపై ముఖ్యమంత్రి గారు స్పందించారు. అన్ని కులాల వారికి న్యాయం చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఎస్సీలను ఎ.బి.సి.డి. గ్రూపులుగా చేసి పరిష్కరించాలని తీసుకున్న నిర్ణయానికి వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. మా కులాల వారం, సదా వారి వెంట ఉంటామని తెలియజేస్తూ, మా కులాల తరఫున వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అందరూ అన్నీ చెప్పారు. ప్రభుత్వం సిన్సియర్‌గా, చిత్తశుద్ధితో పనిచేయాలనే ఉద్దేశ్యంతో కమిషన్‌ను వేస్తోంది. ఒకరిద్దరు డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. కానీ అన్ని విషయాలూ కమిషన్ వారు చర్చించి, దానికి రెమిడియల్ మెజర్స్ ఇస్తారని ఆశిస్తున్నాను. బ్యాక్‌లాగ్స్ గురించి చెప్పారు. లీగల్ ఇంప్లికేషన్స్ స్టడీ చేసి తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహులు: అధ్యక్షా, లక్షలాది మంది హైదరాబాద్‌కు వచ్చారు. వారు సంతోషంగా వెళతారు. దయచేసి మీరు... చేయాలనుకున్నారు, చేశారు. అందుకు ధన్యవాదాలు. విషయం క్లియర్‌గా ఉంటే బాగుంటుంది. బ్యాక్‌లాగ్స్ ఒక మూడు నెలలు ఆపండి, దానివల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. ఎ.బి.సి.డి.లు క్లియర్‌గా వర్గీకరిస్తున్నామని చెబితే బాగుంటుంది. పాపులేషన్ ఎవరిది ఎంత ఉన్నది. ఎవరికి ఎంత భాగం ఉండాలనే విషయాలను కమిషన్ ఆలోచిస్తుంది. అది తప్ప మిగతావన్నీ ముఖ్యమంత్రిగారే చేయాలి. దయచేసి ఎ.బి.సి.డి.ల విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయించాలి. ఇంక రెండో విషయం బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీని 3 నెలలు ఆపడంవల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. ముఖ్యమంత్రిగారు సహృదయంతో ఆలోచించి యువకులను ఉత్సాహపరిచే విధంగా వారి నిర్ణయాన్ని తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నేను క్లియర్‌గా చెప్పాను. సబ్ డివైడ్ చేయాలంటే ఎ.బి.సి.డి.లా? లేక 1.2.3.4 ఉండాలా అనేది ఆలోచించాలి. అందరికీ న్యాయం చేయాలంటే, ఏ విధంగా ఉండాలో ఆ విధంగా కమిషన్ వారు సజెషన్స్ ఇస్తారు. ఇంక రెండో విషయం జనాభా కూడా కన్‌సిడర్ చేస్తారు. బ్యాక్‌లాగ్స్ గురించి చెప్పారు. టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. ఇప్పటికే విద్యాప్రమాణాలు బాగా పడిపోయాయి 30,000 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవన్నీ స్టడీ చేసి, మిగతా విషయాలు అన్నీ ఆలోచిస్తాము.



బాలికల, మహిళల
సాధికారతకు తోడ్పాటు

ఆడపిల్లల సంరక్షణ పథకం

10 సెప్టెంబర్, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నారు. అయితే, ఏదో ఒక రూపంలో, మన సంఘంలో లింగవివక్షణ కొనసాగుతూనే ఉంది. ఈ పక్షపాత వైఖరి లేనప్పుడే, న్యాయమైన, సమతుల్యమైన, ప్రగతి శీలకమైన సమాజం ఏర్పడుతుంది. మహిళలను పరిపాలక, సామాజిక స్రవంతిలోకి తీసుకురావాలనే ధృడ నిశ్చయంతో ఉన్న మా ప్రభుత్వం ఆడపిల్లలకు ప్రాధాన్యతను ఇవ్వాలనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తూ 'ఆడపిల్లల సంరక్షణా పథకం'ను ప్రవేశ పెడుతోంది. అన్ని రకాల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషను కల్పించడం, రాష్ట్ర స్థాయిలో మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేయడం, స్త్రీల, కుటుంబ న్యాయస్థానాలలో 10 మంది మహిళా న్యాయ మూర్తుల పదవులను ఏర్పాటు చేయడం వంటి అనేక విధానవరమైన నిర్ణయాలను చేపట్టాం.

గ్రామీణ ప్రాంతాలలో 'డ్వాక్రా' వధకం కింద ప్రయోజనాలను మరింతగా విస్తరింపజేసి, పట్టణ ప్రాంతంలోని మహిళలు కూడా ప్రయోజనం పొందేందుకుగాను అదే విధమైన పథకాన్ని పట్టణ ప్రాంతలలో మా ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతున్నది.

ఆడపిల్లల సంరక్షణ పథకం ప్రధాన లక్ష్యాలు

ఆడపిల్ల పేరుమీద ఒక దీర్ఘకాలిక డిపాజిట్‌లో ప్రభుత్వమే నేరుగా పెట్టుబడి పెట్టి, ఆడపిల్లల పట్ల చూపుతున్న వివక్షను తొలగించడం. పాఠశాలల్లో ఆడపిల్లలను చేర్పించడాన్ని ప్రోత్సహించడం, కనీసం సెకండరీ స్థాయి వరకు ఆమె, తన విద్యను కొనసాగించేటట్లు చూడడం. 18 సంవత్సరాల తరువాతనే ఆడపిల్లలకు వివాహమయ్యేటట్లు చూడడం, ఆడపిల్లల సంరక్షణా పథకం అమలుకోసం ప్రస్తుతం సంవత్సరంలో రూ. 25.00 కోట్ల మొత్తాన్ని కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రూ. 11,000/- లకు మించని వార్షిక ఆదాయం ఉన్న నిరుపేద కుటుంబాలలోని 60,000 మంది ఆడపిల్లలకు ఈ పథకం ఉపకరించగలదు. అనాథలు, బసవినులు, జోగినులు, అత్యాచార బాధితులు, వితంతువుల బిడ్డలకు ప్రాధాన్యతనిస్తూ, షెడ్యూలు కులాల వారికి కనీసం 15 శాతం, షెడ్యూలు తెగలవారికి 6 శాతం, వెనుకబడిన తరగతులవారికి 25 శాతం, అల్పసంఖ్యాక వర్గాలవారికి 10 శాతం, వికలాంగులైన పిల్లలకు 3 శాతం కేటాయించడం ద్వారా బలహీనవర్గాలవారికి ఈ పథకాన్ని విస్తరింపజేస్తాం.

ఈ పథకం నమోదు సమయంలో ఆమెకు ఒక సంవత్సరంలోపు వయస్సు ఉన్నట్లయితే రూ. 3,550/- రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నట్లయితే రూ. 3,975/-, మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నట్లయితే రూ. 4,450/-లు ఉంటుంది. ఈ మొత్తాన్ని ఒక జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగుతుంది. ఈ పథకాన్ని ఆ బ్యాంకు ద్వారా అమలు చేయడం జరుగుతుంది.

ప్రతిపాదించిన నిధుల విడుదల పద్ధతి ఈ కింది విధంగా ఉంది:

1.	ఈ పథకంలో ఆమెను చేర్చుకున్న తర్వాత రాబోయే పుట్టినరోజు (కనీసం ఒక సంవత్సరం తర్వాత)	500.00
2.	ప్రాథమిక పాఠశాలలో చేరినపుడు	500.00
3.	6వ తరగతిలో చేరినపుడు	500.00
4.	8వ తరగతి నుండి గ్రాడ్యుయేషను వరకు 8 సంవత్సరాలపాటు సంవత్సరానికి రూ. 1,000/-ల చొప్పున	8000.00
5.	20వ సంవత్సరం పూర్తి అయిన తరువాత, బాలిక పై చదువు కోసం లేదా జీవితంలో స్థిరపడడం కోసం	20,000.00
	మొత్తం	**29,500.00**

ఆడబిడ్డను భారంగా భావించే సమాజం వైఖరిలో ఒక మౌలిక మార్పును తీసుకురావడానికి, ఈ పథకం గొప్ప మార్పు తేనుంది. సమాజంలోని బూజుపట్టిన భావాలకు ఇది ఒక విరుగుడు చర్య కాగలదని మేము నమ్ముతున్నాం. ఈ పథకం ద్వారా ఆడపిల్ల ఒక ధృఢమైన నిశ్చితమైన, ఆత్మ విశ్వాసంతో కూడిన మహిళగా రూపొందడానికి మేము వీలు కల్పిస్తున్నాం. దానివల్ల ఆమె

సమాజంలో సమాన హోదాను, గౌరవాన్ని పొందుతుంది. మన జనాభాలో సగభాగమైన మహిళల్లో ఉన్న ప్రతిభా పాటవాలను మనం పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలలో వినియోగించుకోవడం లేదు. ఈ రంగంలో మా ప్రభుత్వం తీసుకుంటున్న విధాన నిర్ణయాల వల్ల మన దేశ నిర్మాణ కృషిలో మహిళలు పూర్తిగా పాల్గొనే అవకాశం కలుగుతుందని ధృఢంగా విశ్వసిస్తున్నాను.

అంతేకాకుండా, గవర్నమెంటు ట్రెజరీలో ఉంచితే సమాజానికి డబ్బులు ఇవ్వరని, ఒక నేషనలైజ్డ్ బ్యాంకులో డిపాజిట్ చేస్తున్నాము. ఎంఆర్వో, ఆర్డీవో దగ్గరికి పోకుండానే మొత్తం బెనిఫిట్ వచ్చే విధంగా చేశాము. బ్యాంకు వారు కూడా ఒప్పుకున్నారు. ఇంకా కొంతమందికి అనుమానం ఉండవచ్చు - ఇంకా ఎక్కువ. డబ్బులు పెడితే బాగుంటుందని. ఈ బడ్జెట్ - స్కీము ఫలితాలను చూసి ఎక్కువ పెట్టడానికి తప్పక ఆలోచిస్తాం. ఈ రోజు రాష్ట్రంలో 44 శాతం లిటరసీలో మగవారు 55 శాతం మహిళలు 32.7 శాతంగా ఉన్నారు. ప్రైమరీ స్కూల్సులో ఎన్రోల్మెంటు బాయ్స్ 75.6 శాతం కాగా, అమ్మాయిలు 67.7శాతంగా ఉన్నది.

ఉమెన్ లిటరసీ నేషనల్ ఏవరేజ్ 39 శాతం ఉండగా మన రాష్ట్రంలో ఇప్పటికీ అది 32.7 శాతమే. ఆర్టిసిలో అందుకోసం మేం మహిళలకు కండక్టర్సుగా జాబ్స్ ఇచ్చాం. ఈ రోజు కండక్టర్సును ట్రాన్స్ఫర్ చేస్తున్నాము. పోలీసు కానిస్టేబుల్స్లో ఉమెన్ను వేస్తున్నాం. హైకోర్టు చీఫ్ జస్టిన్ 10 మంది మహిళా జడెస్ కావాలంటే ఇమీడియేట్గా పోస్టులు లేకున్నా ఎడిషనల్గా ఇచ్చి పది మందిని, డిస్ట్రిక్టు జడ్జెస్గా ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, మహిళలలో చాలా అవేర్నెస్ వచ్చింది. మన రాష్ట్రంలో 'డ్వాక్రా' పద్ధతి ఉంది. ప్రతి జిల్లాలో ఎకనమిక్ ఎక్టివిటీస్ స్టార్టు చేశారు. స్త్రీలు పొదుపు చేస్తున్నారు. 10 కోట్లు 20 కోట్లు సేవింగ్స్ చేయడం జరిగింది. ఇంకా ఎక్కువ అభివృద్ధి పధకాల వల్ల మహిళలు ఇంకా ముందుకు పోతారు. 33.3 శాతం మహిళలకు చట్టసభలో రిజర్వేషన్ పెట్టాలని తీర్మానం పాసు చేశాము. దాని ఫలితమే యునైటెడ్ ఫ్రంటు గవర్నమంటు ఈ రోజు టేకప్ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో చట్టసభల్లో మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్ రాబోతోంది. దీనిని మొదట తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో శాసనసభలో ప్రవేశపెట్టింది. మన తరువాత బి.జె.పి. గవర్నమెంటు దానిని టేకప్ చేసింది. దేశంలో మహిళలు అన్ని ఫీల్డులలో మగవారితో సమానంగా ముందుకు రావాలని అందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని విశ్వసిస్తున్నాను.

అధ్యక్షా, ఈ స్కీమ్ను చాల సిన్సియర్గా ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే డిటైల్స్ అన్నీ వర్కవుట్ చేశాం. గవర్నమెంట్తో సమస్యలు వస్తాయి అనే ఉద్దేశ్యంతోనే ఈ వధకం బాధ్యతను బ్యాంక్లకు అప్పజెప్పాము. గవర్నమెంట్ నేరుగా బ్యాంకులకు డబ్బు కడుతుంది. ఒక నమ్మకం క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే గవర్నమెంట్తో నిమిత్తం లేకుండా ఈ స్కీమ్ను టేకప్ చేశాము. ఇంతకుముందు జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ విమర్శించారు. మంచి పనినీ వాళ్లు డైజెస్టు చేసుకోలేకపోతున్నారు. లోకల్ బాడీస్లో 9 శాతం బీ.సీ. రిజర్వేషన్ తొలిసారిగా దేశంలో అమలుచేసింది తెలుగుదేశం ప్రభుత్వమే. రాజ్యాంగ చట్ట సవరణ లోకల్ బాడీస్లో వారికి 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరిగింది. గతంలో పీ.వీ. నరసింహారావుగారిని కూడ కలిసి

చెప్పాను. మేము ఇక్కడ రిజల్యూషన్ పాస్ చేస్తున్నాం, మీకు కూడ మంచి పేరు వస్తుంది. లెజిస్లేచర్‌లో కూడా 1/3 మహిళల రిజర్వేషన్ అమలు చేయమని. నంద్యాల మీటింగ్‌లో కూడా ఆయన్ని డిమాండ్ చేశాము. కాని మంచి పేరు తెచ్చుకోవడం మీకు ఇష్టం లేదు. మీరు ఏమి చేయలేరు. మేము చెప్పన తరువాతనే మీరు మొన్న ఎలక్షన్స్ మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారు. ఆ తరువాత బి.జె.పి. గవర్నమెంట్ వచ్చింది. మేము కూడ రిజర్వేషన్ అమలు చేసామన్నారు. కానీ చేయలేకపోయారు. యునైటెడ్ ఫ్రంట్ వచ్చిన తరువాత లెజిస్లేచర్‌లో కూడా 1/3 మహిళా రిజర్వేషన్‌ను తెచ్చిన ఘనత ఒక్క యునైటెడ్ ఫ్రంట్ గవర్న్‌మెంట్‌కే దక్కింది...

అధ్యక్షా, ఇంకా కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, ఫ్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంట్ చేస్తే ఈ పథకం అమలు బాగుంటుందని అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబాలకే ఈ పథకం వర్తిస్తుంది. పేద వాళ్లకోసం ఈ పథకం స్టార్ట్ చేస్తున్నాం. భారతిగారికి ఒక డౌట్ వచ్చింది. ఇంతకు ముందు 5 వేల రూ.లు ఇస్తామన్నారు, అది ఏమైందని అడిగారు. ఆ అయిదు వేల రూ.ల్లో కాస్త తగ్గించాం. తగ్గించింది మనం కాదు. అందుకనీ ఈ స్కీమ్‌లో 25 వేల రూ.లు పెట్టాం. బ్యాంక్ ఇంటరెస్టు అన్నీ క్యాలిక్యులేట్ చేసుకుంటే, 20 సంవత్సరాల తరువాత ఒక్కొక్క ఆడపిల్లకు రూ.29,500 లు వస్తుంది.. ఈ డబ్బు అంతా కుడ అనేక సైజెస్‌లో ఇవ్వడం జరుగుతుంది. డిటైల్స్ అన్నీ ఇచ్చాం. అదే విధంగా, పట్టాలు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఫేర్ ప్రైస్ షాప్స్ మొదలైన డిఫరెంట్ ఎకనామిక్ ప్రోగ్రామ్స్ అన్నీ కూడ మహిళల పేరుతోనే ఇవ్వాలనే డెసిషన్ తీసుకున్నాం. వారైతే సిన్సియార్టీ ఉంటుందనే ఉద్దేశ్యంతోనే ఇవన్నీ చేస్తున్నాం.

పట్టాలు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఫేర్ ప్రైస్ షాప్స్ మొదలైన డిఫరెంట్ ఎకనామిక ప్రోగ్రామ్స్ అన్నీ కూడ మహిళల పేరుతోనే ఇవ్వాలనే డెసిషన్ తీసుకున్నాం. వారైతే సిన్సియార్టీ ఉంటుందనే ఉద్దేశ్యంతోనే ఇవన్నీ చేస్తున్నాం.

పోతే, ఇంకొక విషయం – ఆడ పిల్లలకు 18 ఏళ్లు దాటిన తరువాతనే పెళ్లి చేయాలనే నిబంధన పెట్టుకున్నాం. కానీ వాస్తవానికి అది ఇంప్లిమెంట్ కావడం లేదు. 16 సంవత్సరాల లోపలే 50 శాతం ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నాం. ఈ వయోపరిమితిని పెంచాలి. ఇంతకంటే మించి పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీము చేయడం జరిగింది. నేటికీ లింగ వివక్ష ఉంది. దీనికి బిల్ కావాలని అన్నారు. మహిళా కమిషన్ బిల్ ఈ సెషన్‌లోనే వస్తుంది. విద్యాసాగర్ రావుగారు చెప్పినట్లు ఈ బిల్ కూడా తేవాలి. ఆధునిక ప్రపంచంలో వివక్ష మంచిది కాదు. ఈ డౌరీ కేసులు పరిశీలించాలని కొందరు చెప్పారు. ఏవిధంగా చేస్తే బాగుంటుందో మీరు సజెషన్స్ ఇస్తే, దానిపైన కూడా యాక్షన్ తీసుకొంటాము. డౌరీ డెత్స్, చీటింగ్, అవమానం చేయడం.. ఇవన్నీ మహిళలు మగవారితో సమానంగా ఆర్థికంగా పైకి వచ్చిన రోజు, 100 మంది మగవారితో, కనీసం 50 మందయినా మహిళలు తిరిగితే ఈ సమస్యలు రావని మనవిచేస్తున్నాను. అన్ని కాలేజీలలో కూడా మూడవ వంతు రిజర్వేషన్ ఇచ్చినా దాదాపు 50 శాతం క్రాస్ కావడం జరిగింది. కొన్ని కాలేజీలలో 60 శాతం వరకు కూడా ఉన్నారు. అందుకనే జిల్లాకు బాలికల రెసిడెన్షియల్ స్కూల్ పెట్టాలని డెసిషన్ తీసుకొన్నాము.

అది కూడా త్వరలోనే వస్తుంది. ప్రతిభా భారతి గారు బ్యాక్‌లాగ్ గురించి చెప్పారు. ఎక్కడయ–ంతే మహిళలు ఈ బ్యాక్‌లాగ్ కాక ఇంకా ఎక్కువగా అక్కడ లేరో, మళ్లీ సెలక్ట్ చేస్తామని తెలియజేస్తున్నాము. రత్నకుమారిగారు మాట్లాడుతూ కేజీహెచ్ హాస్పిటల్లో చాలా అనాగరికంగా వర్జినిటీ టెస్ట్ చేశారన్నారు. అది కూడా లేడీ డాక్టర్లే చేశారు. ఏది ఏమయినా వారిని సస్పెండ్ చేయడం జరిగింది. అది ఈ రోజు 304 లో వస్తుంది. మీరందరూ ఆలోచించి ఏ నిర్ణయం తీసుకోమన్నా తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిని కాన్‌స్టిట్యూషనల్‌గా తీసుకురావాలనే ఆలోచనతో సర్టిఫికెట్లు ఇష్యూ చేసేటప్పుడు కూడా ఇబ్బంది లేకుండా చేయాలనే నిర్ణయంతో, అన్ని జిల్లాలకు కూడా మల్టీపర్పస్ సర్టిఫికేట్ ఎస్.సి.గానీ, నేటివిటీ గానీ, డేట్ ఆఫ్ బర్త్ కానీ ఈ మూడు కలిపి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలా ఇస్తే ఇక మార్చవలసిన అవసరం ఉండదు. ఊరుమారితేనే మార్చవలసి ఉంటుంది. కాబట్టి ఆర్.డి.వోలకు ఆ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ఇకనుండి నేటివిటీ, క్యాస్ట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్లు ఆ విధంగానే మహిళలకు అన్ని కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏమన్నా లోటుంటే చెప్పండి అదికూడా ఇంప్లిమెంట్ చేద్దాము. దీనిపై ఇంతకుముందే జీ.వో. ఇష్యూ చేశాము. రేపటినుండే అమలులోకి వస్తుందని తెలియజేస్తున్నాను. ముందు 2 కోట్లు పెట్టాము. చాలదు కాబట్టి తరువాత 25 కోట్లకు పెంచాము. అందుకు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను కూడా ఎమెండ్ చేయడం జరిగిందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.



టెండర్స్ విధానంలో
సంస్కరణలకు శ్రీకారం

ముఖ్యమంత్రి గారి ప్రకటన

టెండర్స్ విధానంలో సంస్కరణలు

28 సెప్టెంబర్, 1996

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇంతకుముందు ఈ సభలో గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. ఎక్కడయితే అవినీతి, లేక పబ్లిక్ మనీ దారిమళ్లుతుందో.. ఆ సిస్టం మార్చాలి. దీనివలన వీలయినంత కరప్షన్ తగ్గుతుంది. కరప్ట్ ఫ్రీ అని చెప్పలేను గానీ దీనిని వీలయినంత మినిమైజ్ చేయాలని ఈ చర్యలు తీసుకుంటున్నాం. అదేవిధంగా అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ అంటే సిస్టంలో మార్పులు చేర్పులు తెచ్చి ఎఫిషియంట్‌గా పనిచేసే బెటర్ సర్వీస్ ఇవ్వాలని..

ముందుగా పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో, తాజాగా ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేస్తున్నాము. దీనికి కాంప్రహెన్సివ్ రూల్ తేవాలని డిపార్ట్‌మెంట్ వారిగా స్ట్రీమ్‌లైన్ చేయాలనేది ఆలోచిస్తున్నాము. ఇందులో సబ్‌స్టాన్షియల్ డిలే అవుతోందని అందరికీ తెలుసు. పనులు సకాలంలో కాకపోవడమే కాకుండా విపరీతమయిన కాస్ట్ ఇన్వాల్వ్స్ అవుతోంది. ఎక్స్‌పెండిచర్ కూడా వృధా అవుతోంది. కాంట్రాక్టర్స్ అందరూ కొల్యూడ్ కావడం, రింగ్ కావడం డిక్టేట్ చేసి ఎక్సెస్ కోట్ చేయడం కూడా జరుగుతోంది. వర్క్ చూస్తే లో క్వాలిటీ. దీనిపై సరైన సూపర్ విజన్ కూడా లేకపోవడంతో మనం దెబ్బతింటున్నాము. ఇదేకాకుండా కోర్టుకు వెళ్ళి

అనెవాయిడబుల్ లిటిగేషన్ పెట్టి సంత్సరాల తరబడి గడువు పెంచడం వలన కాస్ట్ విపరీతంగా పెరుగుతోంది. మాల్‌ప్రాక్టీస్ చేయడం, బయటనుండి ఇన్‌ఫ్లూయన్స్ చేసి టెండర్లు ఫలానా వారికి ఇవ్వండని చెప్పడం జరుగుతోంది. ఇది కాకుండా, టెండర్స్‌లో ఉండే, కొన్ని డిఫెక్ట్‌లను పట్టుకొని ఒక్కొక్క వర్క్‌కు ఒక రేటు ఉంటుంది కాబట్టి బాగా ప్రాఫిట్ వచ్చే పనులు చేసి, లాభం లేని పనులు వదిలిపెట్టడం జరుగుతోంది. ఇవన్నీ ఆలోచించి ఒక కాంప్రెన్సివ్ పాలసీ తీసుకొని రావాలని నిర్ణయించాము.

ఆ ప్రకారంగానే ఈరోజు కాంట్రాక్టర్స్ అందరినీ పిలిచి మాట్లాడాను. ఇంజనీర్స్‌ను కూడా పిలిపించి మాట్లాడాను. ఆఫీసర్స్‌తో మాట్లాడాము. పబ్లిక్‌తో మాట్లాడాలని అనుకొంటున్నాము. మీకు తెలపడం జరిగింది. థరో డిస్కషన్ జరిగిన తరువాత, మీ అందరితో మాట్లాడిన తరువాత దీనిపై డెసిషన్ తీసుకొంటాము. ఈరోజు కాంట్రాక్టర్లకు ఎస్టిమేట్ లేకుండా వర్క్ శాంక్షన్ చేస్తున్నాము. తరువాత ఎస్టిమేట్ తయారుచేసి కంట్రాక్టరును కూర్చోబెట్టి ఎస్టిమేట్స్ తయారుచేసే పద్ధతులు తయారయినాయి. అందువలన దీనికి రెండు స్టేజ్‌లు పెట్టుకొని మొదటి సేజ్‌లో డీటెయిల్డ్ ఇనెస్టిగేషన్ చేయడం, ల్యాండ్ ఎక్విజిషన్ చేయడం, క్లియరెన్స్ ఇవ్వడం, ప్రిపరేషన్ ఆఫ్ డిజైన్ డ్రాయింగ్ తయారుచేసి ఆ తరువాత సెకండ్ స్టేజ్‌కు వెళుతున్నాము. ఇందులో అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ శాంక్షన్ చూచి టెండర్స్ పిలవడం జరుగుతుంది. ఇక రేట్ల విషయం వస్తే స్టాండర్డ్ షెడ్యూల్డ్ రేట్లు రియలిస్టిక్‌గా లేవు. మార్కెట్‌లో ఉన్నరేట్లు కాకుండా ఒక పద్ధతిగా చేసేందుకు స్కోప్ ఇస్తున్నాం. ఈ వర్క్ సిస్టం చూసుకొని వాటర్ వయబిలిటీ వచ్చే విధంగా జనవరిలో రెడీచేసి టెండర్స్ పిలిచి వానాకాలం పూర్తికాగానే వర్క్ స్టార్ట్ చేయాలనే, దీనిని వాటర్ ఇయర్ కింద పెట్టాం. డెలిగేషన్ ఆఫ్ పవర్స్ చూస్తే 80 సంవత్సరాల క్రితం ఏవయితే ఉన్నాయో అవే ఇప్పుడూ ఉన్నాయి. కాస్ట్ ప్రొడక్షన్, దాని ప్రకారం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ పెంచలేదు. అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ పవర్స్ ఎక్కువ రియలిస్టిక్‌గా ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. అదేవిధంగా రిజిస్ట్రేషన్ రూల్స్ కూడా ఎప్పుడో తయారుచేశారు. అవి కూడా ఈ మధ్య అప్‌డేట్ చేయలేదు.

టెండర్స్‌లో ఉండే, కొన్ని డిఫెక్ట్‌లను పట్టుకొని ఒక్కొక్క వర్క్‌కు ఒక రేటు ఉంటుంది కాబట్టి బాగా ప్రాఫిట్ వచ్చే పనులు చేసి, లాభం లేని పనులు వదిలిపెట్టడం జరుగుతోంది. ఇవన్నీ ఆలోచించి ఒక కాంప్రెన్సివ్ పాలసీ తెస్తున్నాం.

వాటిని 1984లో తయారు చేశారు. కనుక అవి కూడా రివైవ్ చేస్తున్నాము. అంతేకాకుండా వారు కట్టవలసినటువంటి డిపాజిట్ కూడా తక్కువగా ఉంది. దానిని రెండు నుంచి ఐదు రెట్లు, ఆ టెండర్ వాల్యూనిబట్టి పెంచాలని నిర్ణయించాం. ఇన్నేళ్లలో ఎప్పుడూ ఒక కాంట్రాక్టర్ని కూడా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన పాపాన పోలేదు. మంచివాడు కానీ, చెడ్డవారు కానీ అందరిని సమానంగా చూస్తున్నాము. అందుకని చెడ్డవారు ఎక్కువ అవుతున్నారు. మంచివారు కనుమరుగైపోతున్నారు. అందుకని ఇంజనీర్ ఇన్ ఛీఫ్ ఇకపై కాంట్రాక్టర్లు బాగా పనిచేయకపోతే వీడింగ్ ఔట్, డిమోషన్, బ్లాక్ లిస్టింగ్.. ఇలా పీరియాడికల్‌గా చర్యలు తీసుకోవాలని చెబుతున్నాం. అలాగే, డిఫాల్ట్

లయబులిటీ. ఈరోజు పనిచేస్తున్నారు, మూడు నెలల్లో ఆ వర్క్ పోతోంది. దానిని అడిగే నాథుడు లేడు. ఇప్పుడు ఉన్న టెండర్లలో మాత్రం ఆరునెలలు గ్యారెంటీ ఇస్తున్నారు. అయితే, ఈ రోజు పనిచేసిన తరువాత' ఒక సంవత్సరం లోపల పని బాగా లేకపోయినా, ఇన్‌ఫీరియర్ క్వాలిటీ ఉన్నా, లేకపోతే డ్యామేజెస్ వచ్చినా టోటల్‌గా రికవరీ చేసే క్లాజ్ కూడా పెడుతున్నాం. అదేమాదిరిగా డిస్కౌంట్ ఆఫ్ టెండర్స్ - ఈ రోజు కొంతమంది లెస్ కోట్ చేసేస్తున్నారు. లెస్ కోట్ చేసి పనితీసుకుని, ఒకటి రెండు బిల్స్ తీసుకొని పారిపోతున్నారు. మినిమమ్ 50 శాతం డిపాజిట్ చేయమని చెపుతున్నాము. ఈరోజు పెర్‌ఫార్మెన్స్ బాండ్‌తో ఎవరయితే ఉన్నారో వారికి రూ.40 లక్షల పైన పని ఉంటే, కంపల్సరీగా 15 శాతం బ్యాంక్ గ్యారంటీ ఇవ్వమని చెబుతున్నాం. దానికి ఎస్టిమేట్స్ ఇచ్చి రేట్స్ ఇస్తున్నారు. ఏ రేట్స్ వయబుల్‌గా ఉంటే ఆ రేట్స్‌ది మాత్రమే చేస్తున్నారు. ఏదయితే నష్టం వస్తుందని అనుకుంటున్నారో దానిని తప్పించుకొని వెళ్ళిపోతున్నారు. ఆ విధంగా కాకుండా ఒకపని వచ్చినట్లయితే మొత్తం రేట్స్ కాలిక్యులేట్ చేసి, టోటల్ వాల్యూ ఆఫ్ ది టెండర్ ఎంత ప్లస్ వచ్చారో, ఎంత మైనస్ వచ్చారో చూసుకొని కంప్లీట్‌గా వర్క్ కంప్లీట్ చేయాలనే క్లాజ్ పెడుతున్నాము. దీని వల్ల మొత్తం పని పూర్తయ్యే అవకాశం ఉంటుంది.

అదేవిధంగా, మెటీరియల్స్, సిమెంట్ మనము ఇస్తున్నాము. ఇసుకను కాంట్రాక్టర్లనే తెచ్చుకోమంటున్నాము. అయితే, ఒక్కోసారి మనం సకాలానికి ఇవ్వలేక పోటీ, ఆన్‌కాస్ట్ ఎస్కలేషన్ కింద కాంట్రాక్టర్లు మళ్ళా క్లెయిమ్ చేసుకొని, కోర్టుకి పోయి డబ్బులు కలెక్ట్ చేసుకొనే పరిస్థితి ఉంది. అందుకే సిమెంట్, స్టీలు, తారు ఇవన్నీ వారే తెచ్చుకొనేలా రూల్ పెడుతున్నాము. దానివల్ల కాస్ట్ ఎస్కలేషన్ తలనొప్పి ఉండదు. అదే మాదిరిగా ప్రైస్ ఎస్కలేషన్ క్లాజ్ ప్రకారం.. ఎవరికి అంటే వారికి ఇచ్చేస్తున్నాము. అట్లా కాకుండా రెండుకోట్లు మినిమమ్ ఉండి, 18 నెలలు అంటే బియాండ్ గవర్నమెంట్ తప్పువల్ల పోతే తప్ప మిగిలిన వారికి కాస్ట్ ప్లస్ ఎస్కలేషన్ క్లాజ్ వర్తించదని స్పష్టం చేస్తున్నాం. వర్క్ కూడా డీ సెంట్రలైజేషన్‌కి ఛాన్స్ ఇవ్వాలనుకుంటున్నాము. ఒకోసారి పని మధ్యలో ఆగిపోతోంది. కింది అధికారులకే అధికారం ఇచ్చి ఆ రేట్స్‌కి ఇమీడియెట్‌గా కంప్లీట్ చేయించడం, కొంతమంది మధ్యలో వదిలిపెట్టిపోతే ఇమ్మీడియట్‌గా ఎన్ఎన్ఆర్ రేట్స్, ఆ ప్రజంట్ రేట్స్ తీసుకొని ఎస్టిమేట్స్ తయారుచేసి వర్క్ కంప్లీట్ చేయమంటున్నాం. టోటల్ కాంట్రాక్టర్స్ అందరినీ కూడా కంప్యూటరైజ్ చేసి వారి ఫెర్‌ఫార్మెన్స్ చూసుకుంటూ, డిఫాల్టర్స్‌ని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డెసిషన్ తీసుకోవాలని అనుకుంటున్నాము. అందరికీ ఐడెంటిటీ కార్డ్స్ ఇస్తున్నాం. దీనివల్ల ఎవరు పోతున్నారో? ఎవరు టెండర్ బాక్స్‌లో వేస్తున్నారో? అవన్నీ తెలుస్తాయి.

అదేవిధంగా కోటి రూపాయల పనిని రూ.25 లక్షలకు చేస్తామంటే మనము సంతోషిస్తున్నాం. కానీ, రూ.25 లక్షలకు ఏ కాంట్రాక్టరు స్వంత డబ్బులు పెట్టి చేయరు. పైగా నాసిరకంగా చేస్తారు. లేకపోతే సగముచేసి వదలిపెట్టి వెళ్ళిపోతారు. కాబట్టి రియలిస్టిక్ రేట్స్ ఇస్తున్నాము. దీనికంటే బెటర్ సిస్టమ్ ఉంటే సజెషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. అదే మాదిరిగా ఫార్మర్స్ అందరినీ మోటివేట్ చేసి, వాటర్ యూజర్స్ అసోసియేషన్ తయారుచేసి, ఈ కెనాల్స్ కానీ డ్రెయిన్ కానీ రైతులకు అప్పచెప్పాలనుకుంటున్నాము. అదేవిధంగా అన్ని గ్రామాలలో శ్రమదానం కింద

ఎవరయితే ఫిషరీస్ ఉన్నారో వారు ముందుకు వస్తే పనులు అన్నీ వారికే ఇవ్వాలని అనుకుంటున్నాము. అయితే, పెర్ఫార్మెన్స్ క్వాలిటీ దగ్గర మాత్రం కాంప్రమైజ్ లేదని స్పష్టం చేస్తున్నాం. అంతేకాకుండా, దీనికి డిటెయిల్డ్‌గా ఈరోజు ఇంకా మొత్తం డాక్యుమెంటు ఉంది. సాయంత్రం లోపల మెంబర్స్ అందరికీ సర్క్యులేట్ చేస్తున్నాము. మీరు స్టడీ చేయండి, కొంతమంది ఇంజనీర్స్ ఉన్నారు, కొంతమంది లాయర్స్ ఉన్నారు. లిటిగేషన్ ఎట్లా ఎవాయిడ్ చేయాలో అని స్టడీ చేయండి. కాంట్రాక్టర్స్ కూడా ఉన్నారు. మీ లాభాల కోసం కాకుండా గవర్నమెంట్‌కు లాభం వచ్చేలా కంట్రాక్టర్స్‌ని ఆలోచించమని చెపుతున్నాను. నా ఉద్దేశం ఒకటే. మనము ఖర్చుపెట్టే ప్రతి ఒక్క పైసా కూడా ఆ వర్క్ మీదే ఖర్చు పెట్టాలి. మ్యాగ్జిమమ్ వర్క్ జరగాలి. టాక్స్‌పేయర్స్ కట్టే సొమ్ముకు న్యాయం జరగాలి. అవసరం అయితే ఏటా దీనిపై డిస్‌కస్ చేసుకుంటూ ఇంకా ఇంప్రూవ్‌మెంట్స్ తేగలిగితే మంచిది. 1976లో కొన్ని, 1984లో కొన్ని రూల్స్ చేశాము. తరువాత ఎవరూ పట్టించుకోలేదు. ఇవన్నీ సరిచేసేందుకే దీనిని ప్రవేశపెడుతున్నాం. ఇంకా మిగిలిన డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. వాటికి నిబంధనలు తొందరలోనే నేను మీ ముందుకు తెస్తానని తెలియజేసుకుంటున్నాను. మీ సజెషన్స్ ఇచ్చి ఒక మంచి కార్యక్రమానికి సహకరించాలని అందరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.



జన్మభూమి జెండా ఆవిష్కరణ

ప్రభుత్వ ప్రకటన

రాష్ట్రవ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాలు

29 జూలై, 1997

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: 'జన్మభూమి' కార్యక్రమాన్ని ఈ సంవత్సరం జనవరి, మే నెలల్లో సభ్యులందరి సహకారంతో రెండుసార్లు విజయవంతంగా నిర్వహించిన సంగతి గౌరవనీయులైన సభ్యులందరికీ తెలిసినదే. "జన్మభూమి" 3వ విడతగా 1997 ఆగస్టు 1 నుండి ప్రారంభించాలని నిర్ణయించాము.

ఈ సందర్భంగా 'జన్మభూమి' కార్యక్రమంలో మనం సాధించిన కొన్ని విజయాలను సభముందు ఉంచుతున్నాను. రాష్ట్ర ప్రజలంతా ఎంతో ఉత్సాహంతో, ఉత్తేజంతో, అంకిత భావంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 'జన్మభూమి'లో మౌలిక విలువలైన స్వయం సహాయం (Self Help), కష్టించి పనిచేయడం (Hard Work), సహకారం, సంఘీభావం (Team Work)తో కలిసి పనిచేయడం. నిజాయితీ వంటి విలువలను ప్రజలంతా ప్రదర్శించారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం విషయంలో పరిపాలనా వ్యవస్థ. డెలివరీ సిస్టమ్ కూడా పటిష్టంగా, సమర్ధవంతంగా పనిచేశాయి. ఏ దాపరికం లేకుండా పారదర్శకంగా, జవాబుదారీగా పని చేశారు. 'జన్మభూమి' స్ఫూర్తిని ఆచరణలోకి పెట్టడంలో స్థానిక సంస్థలు పెద్ద ఎత్తున కృషి

చేశాయి. 'జన్మభూమి' అద్భుత విజయాన్ని సాధించడానికి యువజనులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, మౌలికస్థాయి సంస్థలన్నీ అవిశ్రాంతంగా కృషి చేసి ఈ కార్యక్రమాలను జయప్రదం చేశాయని సభకు తెలియజేయడం నాకెంతో ఆనందాన్ని కల్గిస్తోంది.

ఎంతోమంది దాతలు అభివృద్ధి పనులకోసం నగదు రూపంలో, వస్తురూపంలో, శ్రమదానం రూపంలో అమూల్యమైన విరాళాలు అందించడం ఎంతైనా ప్రశంసనీయమని సభకు తెలియజేస్తూ, ఆ దాతలందరికీ నా అభినందనలను తెలుపుకుంటున్నాను. ప్రజలే కేంద్రంగా, ప్రజాసమక్షంలోనే, వ్యక్తిగత, కుటుంబ, సామాజిక అవసరాలను తీర్చటమే 'జన్మభూమి' ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటన్న సంగతి గౌరవ సభ్యులకు తెలిసినదే. 'ప్రజలవద్దకు పాలన', 'శ్రమదానం', 'జన్మభూమి' ప్రారంభించిన తరువాత, వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు చెందిన 53,24,398 విజ్ఞప్తులు, ఆర్థికేతర సామాజిక అవసరాలకు చెందిన 2,04,788 విజ్ఞప్తులు స్వీకరించాము. వీటిలో ఇంతవరకు 39,17,883 కుటుంబావసరాలకు చెందిన విజ్ఞప్తులను 1,76,436 ఆర్థికేతర సామాజిక అవసరాలను పరిష్కరించడం జరిగింది. ప్రతి ఒక్క గ్రామంలో, ప్రతి వార్డులో గ్రామ సభలు నిర్వహించి, ఈ విజ్ఞప్తులను స్వీకరించాము. ప్రజలకు జవాబుదారిగా ఉంటూ, వారి అవసరాలకు స్పందించే సేవలతో కృషి జరిగేందుకు శ్రద్ధ వహించాము. నోడల్ ఆఫీసర్లు తాము తీసుకొన్న చర్యలను గురించి ఒక నివేదికను సమర్పిస్తారు. ప్రజా సమస్యలను, పరిష్కరించిన వివరాలను గ్రామ సభకు తెలియజేస్తారు. పెండింగ్‌లో వున్న సమస్యల విషయంలో ఎందుకు చర్య తీసుకోలేదో, ఆ వివరాల్ని కూడా తెలియజేస్తారు.

'జన్మభూమి' కార్యక్రమాల ద్వారా రెండు విధాలుగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని మా లక్ష్యం. ఒకటి పౌరసదుపాయాలను కల్పించడం. రెండవది స్థానికంగా ఆర్థికరంగం పుంజుకునేందుకు వనరులను పెంపొందింపజేయడం. మొత్తం విధానంలో గ్రామసభకే పెచ్చు ప్రాధాన్యత ఉంటుంది. గ్రామసభలే కీలకపాత్ర వహిస్తాయి. గత 2 సంవత్సరాలలో, 'ప్రజలవద్దకు పాలన', 'శ్రమదానం', 'జన్మభూమి' ప్రారంభించిన తరువాత, రూ.1244.35 కోట్ల అంచనా ఖర్చుతో 1,50,903 పనులను చేపట్టాము. వీటిలో, రూ.413.98 కోట్ల విలువైన 63,838 పనులు పూర్తి అయ్యాయి. ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పనులన్నీ వారే చేశారు. ఈ పనులలో వారు కాంట్రాక్టర్ల, మధ్య దళారీల ప్రమేయం లేకుండా చేశారు. ప్రభుత్వ మద్దతుతో తమ పనులు తామే చేసుకోగలమనే నమ్మకం ప్రజలకు కలిగింది. గత 50 సంవత్సరాలలో ప్రజలు దీనిని పొందలేకపోయారు. ప్రజలకు, సమాజానికి సాధికారత కల్పించడమే జన్మభూమి ఉద్దేశం. అభివృద్ధి పనులు ఇంకావేగంగా పూర్తిచేసేందుకు ప్రజలు చురుకుగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వారిని ప్రోత్సహించాలని, గౌరవ సభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రతిపాదించిన పనుల్ని వెంటనే అమలు చేయడానికి ప్రోత్సహించాలని కూడా కోరుతున్నాను.

ఆగస్టు నెల 'జన్మభూమి' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విస్తారంగా మొక్కలు నాటే ఉద్యమాన్ని సంకల్పించాము. అలాగే పరిశుభ్రతకు ప్రతీకగా ఉండేట్లు గ్రామాలు, పట్టణాలు

రూపుదిద్దుకోవాలనే ఉద్దేశంతో పారిశుద్ధ్య ఉద్యమం తలపెట్టాము. అదేవిధంగా, పిల్లల్ని బడిలో చేర్పించడం, అర్ధాంతరంగా బడి మానివేసిన వారిని తిరిగి చేర్పించడం, చిన్న కుటుంబం ధృక్పథాన్ని అందరిలో కల్పించడం కూడా ఈసారి 'జన్మభూమి'లో ప్రధానాంశాలుగా ఉంటాయి. దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేందుకు (Individual Sanitary Latrines) నిర్ణయించాము. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి గానూ రూ. 500 నుండి రూ. 1000 వరకు తాము భరించగలిగితే, అటువంటి కుటుంబానికి ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని కలుగజేస్తుంది. అంతేకాక, ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం తరపున అందించే సబ్సిడీ మొత్తాన్ని కూడా రూ. 1600 నుండి రూ. 2000కు పెంచింది.

ఆగస్టులో నిర్వహించే "జన్మభూమి" కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేటట్లు తమ ప్రాంత ప్రజల్ని ప్రోత్సహించాలని గౌరవ సభ్యులందరికీ ప్రత్యేకించి విజ్ఞప్తి చేస్తున్నాను. అన్ని రంగాల్లో అద్భుత వికాసాలను, తద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని సాధించేందుకు 'జన్మభూమి' ఒక్కటే ఏకైక సాధనమని మన ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోంది. ప్రతి ఒక్కరిలో 'జన్మభూమి' చైతన్యం రావాలనే పవిత్ర ఆశయంతో, జన్మభూమి జెండాను, జన్మభూమి ప్రబోధగేయాన్ని, జన్మభూమి సిద్ధాంత పత్రాన్ని (డాక్యుమెంట్‌ను) రూపొందిస్తున్నాము. 'జన్మభూమి' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలందరికి ఈ పవిత్ర సభాప్రాంగణం ద్వారా హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

"జై జన్మభూమి"

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, అడిగిన దానికి సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను. ఒక పవిత్రమైన ఉద్దేశంతో కాంట్రాక్ట్ వ్యవస్థ పోవాలని, దళారులు లేకుండా ప్రజలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా పనులు చేసుకోవాలని ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాము. వాస్తవంగా చెప్పాలంటే భారతదేశం అంతా కూడా ఈ కార్యక్రమాన్ని అప్రిషియేట్ చేస్తున్నారు. ఎక్కడ చూసినా కూడా ఇదే డిస్కషన్. వేరే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జన్మభూమి కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నాయి. ఆ విధంగా ప్రజలను ఇన్‌వాల్వ్ చేయకుండా 50 సంవత్సరాలుగా ఎన్నో ప్రణాళికలు వేసుకొని అమలు జరిపినా కాంట్రాక్టర్ల పరమైంది కానీ, తగిన రిజల్ట్స్ రాలేదు. అందుకే ప్రజల భాగస్వామ్యముంటే తప్ప ఏ ప్రణాళికా సక్సెస్ కాదని అందరూ ఒప్పుకుంటున్నారు. కాబట్టి ప్రజల భాగస్వామ్యంతో అలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకుంటున్నాము. ఇటీవల నాకు చాలాబాధ కలిగింది. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ మెంబర్స్ అందరూ ఇ.ఎ.ఎస్. గైడ్‌లైన్స్‌ను వయొలేట్ చేశామని, కేంద్ర నిధులన్నింటిని జన్మభూమి కార్యక్రమానికి ఖర్చు పెడుతున్నామని మాట్లాడారు. నేను చాలా సందర్భాలలో చెప్పాను. ఇ.ఎ.ఎస్. గానీ, మిగిలిన పథకాల గైడ్‌లైన్స్‌ను ఏ మాత్రం వయొలేట్ చేయలేదని. అంతకుముందు వయొలేట్ చేశారు తప్ప ఇప్పుడు కాదని, ఒక స్ఫూర్తితో ఈ పనులు చేస్తున్నామని చాలా సందర్భాలలో

చెప్పాను. వారు పెట్టిన లిటిగేషన్స్‌లో ఇ.ఎ.ఎస్. గైడ్‌లైన్స్‌ను వయొలేట్ చేసి, జన్మభూమి కార్యక్రమంలో కంట్రిబ్యూషన్ అడుగుతున్నారని. నేను ఫ్లోర్ లీడర్స్ అందరికీ గైడ్‌లైన్స్ పంపిస్తున్నాను. ఒకసారి వాటిని చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఆ గైడ్‌లైన్స్ అందరికీ తెలుసు. మాకు కూడా తెలుసు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఈ జన్మభూమి కార్యక్రమంలో 70:30 గాని, 50:50 గాని తీసుకుంటున్నాము. పేజి నెం.10 పేరా నెం.7.5లో... **D.R.D.A., on behalf of the District Level Implementation Authority can also accept donations, either to expand the programme or to ensure the durability of the assets requiring funds or to meet non-wage expenditure. Contributions by the village committees may also be accepted for similar purpose. Funds available from other sources like Market Committees, Co-ope- ratives or other Charitbale Institutions, individuals, could also be diverted with the E.A.S. for similar purpose. However, funds so as to have from these sources may not be used as a substitute for development funds of different departments, and agencies. It should be clear additionally to the normal State Plan for different Central Activities for the district.** దీనిలో క్లియర్‌గా చెప్పిందేమిటంటే ఇ.ఎ.ఎస్. గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసినప్పుడే పబ్లిక్ డొనేషన్స్ తీసుకొని నాన్‌వేజ్ కాంపోనెంట్ కింద, ఎసెట్ క్రియేషన్ కింద ఇండివిడ్యువల్స్ కాని, మార్కెట్ కమిటీస్ కానీ, కోపరేటివ్స్ నుండి కానీ డబ్బులు తీసుకొని మ్యాచింగ్ పెట్టి ఎడిషనల్ ఎసెట్స్ క్రియేట్, చేసుకోమని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశారు. వీటిని ఈ ప్రభుత్వం కాదు సెప్టెంబరు 1993లో కాంగ్రెస్ పార్టీ వారే ఇష్యూ చేసారు. వారు పెట్టిన మరో ఎలిగేషన్ ఏమిటంటే...

శ్రీ గాదె వెంకటరెడ్డి: స్కోప్ ఆఫ్ ఇ.ఎ.ఎస్. చదవండి. అందులో క్లియర్‌గా ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: చాలా క్లియర్‌గా ఉంది. ఎక్కడా డూప్లికేషన్ లేదు. మీరందరూ చదువుకోవచ్చు. ఒకవేళ మీకు అర్థం కాకపోతే ఎవరితోనైనా చదివించుకోవచ్చు.

(అంతరాయం)

సోషల్ ఆడిట్ కాన్‌సెప్ట్ కూడా ఇందులో ఉంది. గ్రామసభలు పెట్టి..

(అంతరాయం)

గ్రామసభలు పెట్టి ఫైనలైజ్ చేయమన్నారు. ఇంతకుముందు గ్రామసభలు పెట్టి చేసింది లేదు. ఫస్ట్ టైం అధికారులను మూడు నెలలకొకసారి గ్రామస్థులను గ్యాదర్ చేసి, గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో హ్యాబిటేషన్ కమిటి వెళ్లి, అక్కడొక టీం లీడర్‌ను పెట్టి చేపట్టవలసిన పనులను వారే ఐడింటిఫై చేయడం. అలా ఐడెంటిఫై చేసిన పనులనే జన్మభూమిలో చేస్తున్నాము. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఇ.ఎ.ఎస్. పనులు ఏఏ రాష్ట్రాలలో ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించడానికి భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ గుజరాత్ ప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీ అయిన శ్రీ డేవిడ్ అనే అధికారితో ఒక కమిటీ ఏర్పరచింది. "The David Com-

mittee appointed by the Govem- ment of India in the Ministry of Rural Development had recommended incorporation in the E.A.S. guidelines the growth and execution of these works have followed in Andhra Pradesh in a participatory and people's centred approach and execu- tion of works through self-less groups eliminating interme- diaries." Sir, it is very clear. ఆంధ్రప్రదేశ్‌లో పనులను ప్రజల భాగస్వామ్యంతో చేఇస్తున్నారు.

ఆ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకోవాలని ఆ కమిటీ ఒక నివేదిక ఇచ్చింది. అది కూడా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఎన్.ఆర్.ఐ.లు కూడా ఫస్ట్ టైం డబ్బు కాంట్రిబ్యూట్ చేయడానికి ముందుకొస్తున్నారు. జన్మభూమి కన్నతల్లి లాంటిది. కన్నతల్లి ఋణాన్ని తీర్చుకోవడానికి, తమ గ్రామాలను బాగు చేసుకొనడానికి ముందుకొస్తున్నారు. రాజకీయ నాయకులే కాదు, ప్రైవేట్ వ్యక్తులు కూడా ఎప్పుడో తమ గ్రామాలను వదిలి, ఎక్కడో సెటిల్ అయినా, తిరిగి తమ గ్రామాలకు సేవచేయడానికి ముందుకు వస్తున్నారు. వారంతా స్కూల్ బిల్డింగ్స్ గానీ, కాలువల నిర్మాణం కానీ, రోడ్లు వేయించడానికి గానీ ముందుకొచ్చి చేఇస్తున్నారు. ఈ విధంగా అందరూ జన్మభూమిలో ఉత్సాహంగా పనులు చేయడానికి ముందుకొస్తుంటే మీరు కావాలని, దానిని దెబ్బతీయాలని వక్రభాష్యం చెబుతున్నారు. నేను ఒక విషయం గుర్తుచేస్తున్నాను. అనంతపురం జిల్లాలో, ఒక అనంతపురం జిల్లాలోనే కాదు చాలా జిల్లాలలో కూడా.. మూడు సంవత్సరాల పనులను ముందుగానే కంప్లీట్ చేశారు.

జన్మభూమి కన్నతల్లి లాంటిది. కన్నతల్లి ఋణాన్ని తీర్చుకోవడానికి, తమ గ్రామాలను బాగు చేసుకొనడానికి ముందుకొస్తున్నారు. తమ గ్రామాలను వదిలి, ఎక్కడో సెటిల్ అయినా, తిరిగి సేవ చేయడానికి వస్తున్నారు.

అధ్యక్షా, చాలా మంది క్లారిఫికేషన్స్ అడిగారు. కొంతమంది జన్మభూమిని క్రిటిసైజ్ చేసిన పెద్దలున్నారు. ఏది ఏమైనప్పటికీ, మనం చేసే అన్ని పనులు మంచివా, చెడ్డవా అనేది ప్రజలే నిర్ణఇస్తారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి: ఎ.సి.డి.ఎఫ్. గురించి అడిగాం కదా సార్. దానికి క్లారిఫికేషన్ చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఏమి మాట్లాడుతున్నారో కూడ తెలియకుండా మాట్లాడుతున్నారు. ఒక్కొక్కరు అడిగిన దానికి వివరణ ఇస్తున్నాను. వద్దంటే, మీకు ఏది కావాలో అది వ్రాసి పంపండి. దానికే సమాధానం పంపుతాను. ఒక పద్ధతి ప్రకారం అసెంబ్లీని రన్ చేసుకోవాలి. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున మాట్లాడుతూ మొత్తం ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? లేకపోతే జన్మభూమికి డబ్బులు ఎక్కడ నుండి వచ్చాయని అడిగారు. జన్మభూమి కింద ప్రజలు పనులు చేస్తే, అది అడిషనల్ టాక్సెస్ వేసినట్లుగా కూడ వర్ణించారు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల): ఎక్కడ చేస్తున్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎక్కడ చేస్తున్నారో, ఎక్కడ చేయడం లేదో ఇక్కడ కూర్చొని మాట్లాడటం కాదు. 50 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించి, నాశనం చేశారు.

ఇంకా నాశనం చేయాలని చూస్తున్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 275 కోట్ల రూపాయలు కేటాయించాం. జన్మభూమి కింద 200 కోట్ల రూపాయలు, మైక్రో ప్లానింగ్ కింద 75 కోట్ల రూపాయలు, మొత్తం బడ్జెట్‌లో 275 కోట్ల రూపాయలు జన్మభూమి కింద స్పెషల్‌గా పెట్టి, మిగిలిన డబ్బు ఏదయితే ఉంటుందో దానిని కూడ ఖర్చు పెట్టాలని, గవర్నమెంట్ పనులన్నీ కూడ ఎవరయితే ముందుకు వస్తారో వారికే జన్మభూమి కింద ఇవ్వాలనుకొన్నాం.

'ప్రజల వద్దకు పాలన' కార్యక్రమం ప్రవేశపెట్టినపుడు, సుమారు 42 లక్షల సమస్యలు మా దృష్టికి వచ్చాయి. ఏ సమస్యకు ఆ సమస్య ఉంది. కావాలంటే మీ అందరికీ నియోజకవర్గాల వారీగా కంప్యూటర్ ఫ్లాపీస్ కూడ ఇస్తాను. మీరు చెక్ చేసుకోవచ్చు. అదేవిధంగా అధ్యక్షా, సత్యనారాయణగారు మాట్లాడుతూ, ఈ జన్మభూమి కార్యక్రమం కింద వనసంరక్షణ సమితులను ఏర్పాటుచేసి, తద్వారా చెట్లు పెంచే కార్యక్రమం ఏర్పాటు చేస్తారా అని అడిగారు. నేను స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. భారీ ఎత్తున ఈ కార్యక్రమం తీసుకోవాలని చెప్పాను. దీనికోసం నిధులే కాకుండా చెట్ల పెంపకం, నిర్వహణ కూడా చేపడుతున్నాం. మీరు కూడ సహకరించండి. భారీ ఎత్తున ఈ కార్యక్రమాలను టేకప్ చేస్తామని మీకు హామీ ఇస్తున్నాం. బోడేపూడి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఎస్.సి, ఎస్.టి. ఏరియాల్లో 85 శాతం ఇస్తారా అని మళ్లీ అడిగారు. నేను అప్పుడే ఆదేశాలిచ్చాను. తప్పకుండా ఎస్.సి., ఎస్.టి. ఏరియాల్లో 85 పర్సెంట్ జన్మభూమి కింద ఇస్తాం. మిగిలిన 15 పర్సెంట్ వారు పెట్టుకుంటే సరిపోతుంది.

అదేవిధంగా, విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ.. ఆయన శైలే వేరు. దానికి ఎవరూ ఏమీ చేయలేరు. ఆయన అన్నిటిని అప్రిషియేట్ చేస్తూనే మరో సైడ్ క్రిటిసైజ్ చేస్తున్నారు. ఒక విధంగా ఆలోచిస్తే అధ్యక్షా, ఇక్కడ ఆయన అన్ని మాటలు మాట్లాడుతున్నారు. ఆయన నియోజకవర్గంలోనే మ్యాగ్జిమమ్ వర్క్ ఈ జన్మభూమి కింద చేయించుకున్నాడని ఆ జిల్లాకు చెందిన రాజమల్లు, రాంకిషన్‌రావులు చెపుతున్నారు. జిల్లాలో ఆయనే ఫస్ట్ వస్తాడని, ఆ విధంగా జన్మభూమి కార్యక్రమాన్ని ఆయన మ్యాగ్జిమమ్ ఉపయోగించుకోవడం జరిగింది అని. ఇంకా కొంతమంది మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి గవర్నమెంట్, అధికారులే చేయూత ఇస్తే సరిపోదు, ప్రజలు కూడ భాగస్వాములు అవ్వాలని చెప్పారు. మన అందరికీ అలవాటు అయిపోయింది. 30 సంవత్సరాలుగా ఎక్కువగా మాట్లాడటం, రాజకీయాలు చేసుకోవడం, ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం తప్ప ఇంకొక పని చేయకపోవడం. అందుకని మీరు చెప్పినట్లుగా పార్టీలకు అతీతంగా ఒక ఫ్లాగ్ తయారుచేయడం జరిగింది. బి.జె.పి., కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన ఫ్లాగ్స్ కాకుండా, వాటన్నింటికి అతీతంగా ఒక ఫ్లాగ్ కింద మనమందరం ఐకమత్యంగా పనిచేయాలని చెప్పేందుకు పార్టీకి సంబంధం లేని ఫ్లాగ్ తయారు చేశాం. మీరందరూ వస్తాం అంటే ఈ మధ్యాహ్నమే మీకు ఆ ఫ్లాగ్ చూపించి రిలీజ్ చేద్దామనుకొంటున్నాం..

శ్రీ కె.బాపిరాజు: తయారు చేయక ముందే చెప్పాలి. కానీ తయారు చేసిన తరువాత సజెషన్స్ ఇవ్వమంటే.. ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: తయారుచేయడమే అయింది. మీరు సజెషన్స్ ఇస్తే దానిని బట్టి మార్పులు చేయవలసి వస్తే చేసి రిలీజ్ చేస్తాం. రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధే ధ్యేయంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంలో ఫ్లాగ్ తయారుచేశాం. ఎందుకంటే అక్కడ పార్టీలను ఐడెంటిఫై చేయడం కరెక్టు కాదు. దానివల్ల లేనిపోని అపోహలు వస్తాయి. కాబట్టి పార్టీలకు అతీతంగా జన్మభూమి కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఫ్లాగ్ తయారుచేశాం. రెండవది జన్మభూమికి సంబంధించిన సాంగ్ గురించి చెప్పారు. వర్క్ కల్చర్ పైన సాంగ్ తయారుచేశాం. అసలు వర్క్ కల్చర్ గురించి మనం మరచిపోయాం. దానికి కూడా మీరు సూచనలు ఇవ్వండి. ఈ రాష్ట్రంలో కానీ, దేశంలోగానీ ఎక్కడయినా సరే ఈజీగా మాట్లాడితే డెవలప్‌మెంట్ సాధ్యం కాదు. కష్టపడితేనే డెవలప్‌మెంట్ సాధ్యం అవుతుంది. అది ప్రపంచమంతటా ప్రూవ్ అయింది. ఊరికే మాటలు చెప్పి సాధిద్దామంటే జరగని మాట. కృషి, నీతి నిజాయితీలపైన నిలబడి ఉండాలనే ఉద్దేశ్యంతో సాంగ్ తయారు చేశాం.

చాలామంది సభ్యులు థీమ్ పేపర్ గురించి కూడ మాట్లాడారు. మనం ఎన్నో సాంగ్స్, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ల్లో చెప్పాలని అనుకొన్నాం. మోరల్ వాల్యూస్, ఎథికల్ వాల్యూస్, హార్డ్ వర్క్, ఆనెస్టీ వీటి గురించి వివరిస్తూ థీమ్ పేపర్ తయారు చేశారు. ఇందులో ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్సెస్ జోడించాం. ఆ విధంగా చేస్తే ఈ రాష్ట్రం బాగుపడుతుందనే ఉద్దేశ్యంతో థీమ్ పేపర్ తయారుచేశాం. ఈ మూడింటిలో కాంట్రవర్సీ గానీ, పార్టీల ప్రమేయం గానీ, వ్యక్తుల ప్రతిష్ట పెంచుకోవడంగానీ జరగదు. ఇవన్నీ కూడ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతోనే తయారుచేస్తున్నాం. మీరు కూడ సజెషన్స్ ఇవ్వండి. లక్ష్మీపార్వతిగారు మాట్లాడుతూ ఎక్కువ ఎక్స్‌పెండిచర్ పెట్టేస్తున్నారని అన్నారు. రాజకీయాలలో మీకు అనుభవం తక్కువ. 50 సంవత్సరాలు అయింది. ఏ పనులూ జరగడం లేదు. 50 సంవత్సరాలుగా జరగని పనులు ఈ కార్యక్రమంలో చేస్తున్నాం. ఎక్స్‌పెండిచర్ పెట్టడం లేదు. మీరు ఆలోచిస్తే, ఒక న్యూ ఇన్స్‌పిరేషన్‌తో ప్రజలను చైతన్యవంతులను చేయాలని పోతున్నాం. ఇంతకుముందు గవర్నమెంటులో పనులు చేయకుండా పెద్దపెద్ద పేజీలలో ఫొటోలు వేసుకునేవారు. ఈ రోజు వేసుకోవడానికి లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఇప్పుడూ ఫొటోలు వేయించుకుంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: పనిచేస్తే నీ ఫొటో కూడ వేస్తారు. బాగా పని చేస్తే మిమ్మల్ని కూడా ఆదర్శంగా పెట్టుకుని నీ ఫొటో కూడా వేస్తారు.

ఇందాక మిత్రులు మాట్లాడుతూ గ్రేస్ మార్కుల గురించి మాట్లాడారు. నిన్న కూడా నేను ప్రజలతో ముఖ్యమంత్రి కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులతో మాట్లాడితే, తాము కూడా జన్మభూమిలో పాల్గొనాలని అనుకుంటున్నామని, అవకాశం కల్పించాలని అన్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అనేది పిల్లలలో చిన్నప్పటి నుంచే అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. గ్రేస్ మార్కులు కాకుండా సర్టిఫికేట్స్ ఇస్తే ఎట్లాఉంటుందని ఆలోచిస్తున్నాము. ఈ సంవత్సరం ఒక నిర్ణయం తీసుకుంటాము. గతంలో ఎన్.ఎస్.ఎస్. ఉంది. ఎన్.సి.సి. ఉంది. ఇలాంటి

కార్యక్రమాలతో సమానంగా జన్మభూమి కార్యక్రమాలలో వారు పాల్గొంటారు. దానిని ఏ విధంగా అమలుచేయాలో ఆలోచిస్తున్నాం. మీ సజెషన్స్ కూడా తీసుకుని ఇది కూడా ఫ్రేం చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ డి.నాగేందర్: ఇప్పుడు చేసిన వాళ్ల సంగతి చెప్పండి. ఇక్కడ కూర్చుని అనుకుంటున్నారు. బయట ప్రజలను అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: చేసినవాళ్లు గర్వంగా ఫీలవుతున్నారు. ప్రతి పనికీ క్రెడిట్ అడగటం రాజకీయ నాయకులకు బాగా అలవాటు అయిపోయింది. ప్రజలకు స్వార్థం లేదు. వాళ్లు పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మనకు ఇష్టం లేదు వాళ్ల చేత పనిచేయించుకోవడం.పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ఐ.సి.డి.ఎఫ్. ఎప్పుడిస్తారని అడిగేరు. నేను స్పష్టంగా చెప్పాను. జన్మభూమిని దెబ్బతీసే విధంగా నియోజకవర్గం ఫండు ఇవ్వకూడదని నా ఉద్దశం. దీనికి గైడ్‌లైన్స్ ఫ్రేం చేస్తున్నాం. ఈరోజు జరిగే కార్యక్రమాన్ని డైల్యూట్ చేయకుండా ఉండే విధంగా నియోజకవర్గ అభివృద్ధి ఫండును ఇవ్వాలని. దీనికి కూడా త్వరలోనే గైడ్‌లైన్స్‌ను ఫ్రేం చేసి ఆర్డర్సు ఇస్తాం.

ఇ.ఎ.ఎస్. డబ్బులలో వేజ్ కాంపొనెంటు ఉంది. దానిని వేజ్ కాంపొనెంటుగానే ఖర్చు చేయాలి. మిగిలిన ఫండ్స్ ఎక్కడా అడ్డంకులు లేకుండా రిలీజ్ చేస్తున్నాం. ఎవరైతే డబ్బులు కలిగి ఉన్నారో, ఆ ఏరియాలలోనే పనులు జరుగుతున్నాయని అన్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు అందరూ మాట్లాడటానికి ప్రయత్నించారు)

You are more worried about Assembly Constituency Fund and we are more worried about Janmabhoomi Programme. That is the difference. What can we do? నేను క్లియర్‌గా చెప్పాను జన్మభూమి కార్యక్రమంలో ఎవరికి ఎన్ని పనులు కావాలన్నా ఇస్తున్నారు. ఇక్కడ రాజకీయాలు అవసరం లేదు. పార్టీలు, ఎం.ఎల్.ఏలు, మినిస్టర్ల రికమండేషన్సు అవసరం లేదు. ఎవరికి ఏ ఊర్లో కావాలన్నా పదిమంది కలిసి మేము ఈ పని చేసుకోవాలనుకుంటున్నామంటే చాలు, స్టార్ట్ చేస్తున్నారు. ఇంతకన్నా ఏం కావాలి? పెత్తనం చేసే రోజులు పోయాయి. ఇక ప్రజలే పెత్తనం చేస్తారు.

అదే మాదిరిగా పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ, వేజ్ కాంపొనెంటును ఎలాంటి అడ్డంకులూ లేకుండా పే చేయాలని అన్నారు. అయితే ఒక్క విషయం ఇ.ఎ.ఎస్. డబ్బులలో వేజ్ కాంపొనెంటు ఉంది. దానిని పేజ్ కాంపొనెంటుగానే ఖర్చు చేయాలి. మిగిలిన ఫండ్స్ ఎక్కడా అడ్డంకులు లేకుండా రిలీజ్ చేస్తున్నాం. ఎవరైతే డబ్బులు కలిగి ఉన్నారో, ఆ ఏరియాలలోనే పనులు జరుగుతున్నాయని అన్నారు. అది తప్పు. ఎస్.సి, ఎస్.టి.లకు 85 శాతం, నోటిఫైడ్ ఏరియాలలో ఎస్.టి.లకు 100 శాతం ఇస్తున్నాం. ఇది రివ్యూ చేయడం జరిగింది. బ్యాక్‌వర్డ్ ఏరియాలనుంచే ఎక్కువమంది రావడం జరిగింది. పేదవాళ్లే వాళ్ల కనీస అవసరాలకు ఎక్కువ పని చేసుకుంటున్నారు. ఆ విధంగా కంట్రిబ్యూషన్స్ వచ్చాయి. ముత్తా గోపాలకృష్ణగారు

మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో డబ్బులున్నాయి గానీ, పట్టణ ప్రాంతాలలో డబ్బులు, ఫండ్స్ లేవని, వాటికి హెల్ప్ చేయాలని అన్నారు. అందుకనే జన్మభూమిలో అర్బన్ ఏరియాలలో మాగ్జిమం వర్క్స్ టేకప్ చేశాము.

ఇటీవల సెంట్రల్ గవర్నమెంట్ ఒక జీ.ఓ. పంపించింది. The Central Government is hereby requested all the State Governments including Union Territories to issue necessary instructions to all the concerned to involve, the Grama Sabhas. and Pancha- yats in the selection of beneficiaries and other works of J.R.Y. and E.A.S. as per the guidelines mentioned in the J.R.O. Circular No. 24011/34/71, dt. 28.12.1996 ఈ స్పిరిట్‌తో గ్రామ సభలు పెట్టి, మొట్టమొదటసారిగా భారతదేశంలో గ్రామ సభలలో అన్ని పనులూ డిసైడ్ చేస్తున్నాం. కొంతమంది మాట్లాడుతూ పెట్టిన చెట్లను కాపాడాలని అన్నారు. మునిసిపాలిటీలలో ట్రీ గార్డుల కోసం జన్మభూమి ద్వారా 70 శాతం ప్రభుత్వం నుంచి, 30 శాతం ప్రజల కంట్రిబ్యూషన్ నుంచి ఇవ్వడం జరుగుతోంది. మార్కెట్ యార్డులలో ఫుల్‌గా చెట్లు పెట్టాలని చెప్పడం జరిగింది. మార్కెట్ కమిటీలకు ఎగ్జంప్షన్ ఇచ్చాం. వాళ్లే ఈ పనులు టేకప్ చేయవచ్చు. కొంతమంది ఎన్ని పనులు జరిగాయని అన్నారు. నేను చెప్పాను. నవంబరు 1995 నుంచి 63.838 పనులు కంప్లీట్ అయ్యాయి. అయితే 13.98 కోట్ల రూపాయల విలువైన పనులు ఇప్పటికే కంప్లీట్ అయ్యాయి. ఇందులో ప్రజల కంట్రిబ్యూషన్ రూ.122 కోట్లు. ఈ మొత్తం ప్రజలు ముందుకువచ్చి వాలంటరీగా కంట్రిబ్యూట్ చేసినదే. పని చేసి, శ్రమదానం చేసి, డబ్బులు వస్తు రూపంలో ఇచ్చినవి.

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి: అధ్యక్షా, డిస్‌కషన్ పెడితే పెట్టండి. ఇట్లా ముఖ్యమంత్రిగారు ఉపన్యాసం ఇస్తూ పోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: మీరు అడిగినదానికి క్లారిఫికేషను ఇస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మంచి పని జరిగితే చూడలేరు. చూసి సహించేది లేదు. రానురాను మీకు అసహనం పెరుగుతోంది. 155 బ్లాక్సు ఒకప్పుడు ఉంటే మీ జగన్నాథ్‌మిశ్రాగారు ఆరోజు నాకు ఫోను చేసి ఆంధ్రప్రదేశ్ నుంచి 60-70 బ్లాకులను ఇన్‌క్లూడ్ చేశాము. ప్రైమ్ మినిస్టర్‌గారు పెండింగు పెటారు,అని చెప్పారు. ఈ రోజు ఈ గవర్నమెంటు వచ్చాక 155 నుంచి 330 బ్లాకుల వరకూ ఇ.ఎ.ఎస్. కింద ఇన్‌క్లూడ్ అయ్యాయి అని చెబితే కూడా మీరు వినలేని పరిస్థితిలో ఉన్నారు. ఈరోజు ఇక్కడ రాజకీయ నాయకులు ఎన్ని మాట్లాడినా, కార్యకర్తల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు కలిసే పని చేసుకొంటున్నారు. వారిని ఎవరూ ఆపలేరు. మొన్న బెస్ట్ మునిసిపల్ చైర్మన్ అవార్డులు ఇచ్చినప్పుడు ఫస్ట్‌ప్రైజ్ భారతీయ జనతాపార్టీకి చెందిన నిర్మల్ మునిసిపల్ చైర్మన్‌కు వచ్చింది. అక్కడ అందరూ కలిసే ఉన్నారు. ఎందుకంటే ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నారు. ఫీల్డ్‌లో మరొకరకంగా చేస్తున్నారు. పార్టీలో ఒకరకమయిన స్టాండ్, వ్యక్తిగతంగా ఒక స్టాండ్, ఎం.ఎల్.ఏగా ఒక స్టాండ్‌లో ఉంటున్నారు.

జన్మభూమి కింద జరిగే ఇ.ఏ.ఎస్.కు సంబంధించి సోషల్ అడిట్ చేయబోతున్నాము. ఏఏ గ్రామంలో ఏ పని జరిగిందో, ఆ గ్రామంలో రాయడం జరుగుతుంది. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. మనం మంచి పనులు చేస్తే ప్రజలు సమర్థిస్తారు. మంచిపనులను చెడ్డగా వక్రీకరిస్తే ప్రజలే దానిపై నిర్ణయం తీసుకొంటారు. 50 సంవత్సరాల నుండి రాజకీయాలు చేశారు. ఇక్కడ ఒక మంచి కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగింది. ఇక్కడ రాజకీయాలు లేవు. రాజకీయ పార్టీలు లేవు. అందరం కలిసి జన్మభూమి కార్యక్రమం కింద పనులు చేయడం తప్ప మరొక కార్యక్రమం లేదు. మన ప్రజాశ్రేయస్సుకు ఎన్ని మంచిపనులు చేస్తే అంతముందుకు పోతాము. పనులు చేయనివారు ప్రజలకు దూరం అవుతారు. దీనిని అర్థం చేసుకొని ముందుకు వచ్చి జన్మభూమి కార్యక్రమం చేపట్టాలని, దీనిని మనస్ఫూర్తిగా సమర్థించమని, అప్పుడే ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.



రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ కార్యక్రమానికి శ్రీకారం

ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ కార్యక్రమం

24 నవంబర్, 1997

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రభుత్వ యంత్రాంగంలో సమర్థతను పెంచాలని, అదేవిధంగా వారు నీతి, నిజాయితీగా పనిచేయాలని, ఒక బాధ్యతాయుతమైన పరిపాలన రావాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలను తీసుకురావడం జరిగింది. నూతన పద్ధతిలో పరిపాలనను తీసుకురావాలని, ఒక ఆదర్శవంతమైన ప్రభుత్వాన్ని ఇవ్వాలని కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. పేదవారికి సంబంధించిన ఫైల్స్ అన్నీ ఒక టైం బౌండ్ కార్యక్రమం కింద క్లియర్ కావాలని చెప్పి ఆ దిశగా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ప్రజల వద్దకు పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం. అందులో 54 లక్షల సమస్యలు ప్రభుత్వానికి వస్తే దాదాపు 32, 33 లక్షల సమస్యలను పరిష్కరించడం జరిగింది. అదేవిధంగా పరిపాలనలో పూర్తిగా సంస్కరణలు తేవాలని, వికేంద్రీకరణ జరపాలనే ఉద్దేశంతో పరిపాలనా సంస్కరణలు తీసుకొస్తున్నాము. అందులో భాగంగా, సెక్రటేరియట్‌లో గానీ, మరెక్కడైనా గానీ పైళ్లను ఆరేడుమంది లేక పదిమంది అధికారులు చూడడం వల్ల అనవసరం జాప్యం జరుగుతున్నందున అన్ని డిపార్ట్‌మెంట్లలో ఫైళ్లు డిస్పోజ్ చేయడానికి టైమ్‌ఫ్రేం ఫిక్స్ చేసి, టార్గెట్ కూడా పెట్టుకోవడం జరిగింది. అనవసర రూల్స్, ఎక్స్‌ఫైర్ అయిన రూల్స్‌ను మార్చివేసి పూర్తిగా వాటిని అప్‌డేట్

చేయడానికి ఆదేశాలివ్వడం జరిగింది. జిల్లాలలో కంప్యూటరైజేషన్ ప్రారంభించడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ఫెసిలిటీ, ఆన్‌లైన్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ డేటా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వినియోగం, డెలిగేషన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, డెలిగేషన్ ఆఫ్ ఫైనాన్స్ పవర్స్ ఏయే స్థాయిలలో ఇవ్వాలనే విషయాల గురించి, సోషల్ ఆడిట్ కాన్‌సెప్ట్ కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు డిజైన్ చేస్తున్నాం.

రాబోయే రోజులలో వారి పెర్ఫార్మెన్స్‌ను, ఆబ్జెక్టివ్ ఎసెస్మెంట్‌ను ఆధారం చేసుకొని ప్రమోషన్లు ఇవ్వాలనే ఆలోచనలతో ఉన్నాం. ఇవన్నీ సమర్థవంతంగా జరగాలంటే ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ పెట్టుకోవలసిన అవసరముంది. ప్రభుత్వోద్యోగులందరికీ ఒక వారం రోజులు ట్రైనింగ్ ఇచ్చి లేటెస్ట్ రూల్స్ రెగ్యులేషన్స్ మీద అవగాహన కల్పించడం జరుగుతుంది. ఎలక్ట్రానిక్ ఫ్లాపీస్ వల్ల ఏ సమాచారం కావాలన్నా, ఏ జి.ఓ. కావాలన్నా ఎక్కడ అవసరమైతే అక్కడ తీసుకోవడం జరుగుతుంది. ఎఫ్.ఎస్.ఐ. గురించి డిస్కస్ చేసే అవకాశం ఇంకా రాలేదు. ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలు పెట్టుకుంటూ ముందుకు పోతున్నాం. వీటన్నింటినీ చూస్తే కొంతవరకు కరప్షన్, వృధావ్యయం కంట్రోలు అయ్యే అవకాశం ఉంది. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లు క్వాలిటీ ఆఫ్ గవర్నెన్స్ పెరుగుతుంది. క్విక్ డిస్పోజల్‌కు అవకాశం ఉంటుంది. ఫైల్స్ డిస్పోజల్ వీక్ కింద సెప్టెంబర్ 15 నుంచి 21 సెప్టెంబర్ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో మీరు చూస్తే, ఆ రోజుకు సెక్రటేరియట్‌లో 1,65,232 ఫైల్స్ ఉన్నాయి. ఆ వారంలో 32,255 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది. హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ వద్ద, 4,09,157 ఫైల్స్ ఉండగా, వాటిలో 1,29,402 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లాల్లో 19,32,201 ఉంటే అందులో 8,48,488 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది.

ఒక సంవత్సరం పైబడినవిగా ఆ ఫైళ్లను విభజించడం జరిగింది. ఈవిధంగా విభజించి జి.ఏ.డి.లో ఒక సెల్‌ను పెట్టి, ప్రతి వారం జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుంచి, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ నుంచి సెక్రటేరియట్ నుంచి ఫైళ్లను ఈ సెల్‌కు పంపించడం జరిగింది.

ఈ విధంగా టోటల్ చూస్తే, 25,11,590 ఫైల్స్ ఉంటే 10,09,142 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది. కొన్ని ఫైల్స్ 20, 30 సంవత్సరాల నుంచి కూడా ఉన్నాయి. వీటిలో పేదల సమస్యల ఉన్నాయి. ఫైళ్లు, కోర్టులు సర్వీసు మ్యాటర్స్‌కు సంబంధించినవీ. అదేమాదిరి టైము చూసినట్లయితే, మూడు నెలలకు తక్కువగా వున్నవి, మూడు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు వున్నవి ఒక సంవత్సరం పైబడినవిగా ఆ ఫైళ్లను విభజించడం జరిగింది. ఈవిధంగా విభజించి జి.ఏ.డి.లో ఒక సెల్‌ను పెట్టి, ప్రతి వారం జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుంచి, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ నుంచి సెక్రటేరియట్ నుంచి ఫైళ్లను ఈ సెల్‌కు పంపించడం జరిగింది. అదేవిధంగా రాబోవు జనవరి 1వ తేదీ నాటికి ఈ ఫైళ్లలో 1/3 వంతు ఫైళ్లను క్లియర్ చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ఇపుడున్న కరెంట్ ఫైల్స్‌గాకుండా, పాత బ్యాక్‌లాగ్ ఉంటే 1/3 వంతు వాటిని క్లియర్ చేయడానికి ఒక కార్యక్రమం పెట్టాం. వచ్చిన ఫైల్స్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నారు. చీఫ్ సెక్రటరీ కూడా మానిటర్ చేస్తున్నారు. 15 రోజులకొకసారి కేబినెట్ మీటింగ్

పెట్టి ఫైళ్లను మానిటర్ చేస్తున్నారు. అదేవిధంగా అన్ని ఆఫీసులలో శనివారం రోజు మధ్నాహ్నం విజిటర్స్‌ను అలౌచేయడం లేదు. ఏ విధంగా, అయితే బ్యాంకులు తమ అకౌంట్లను ప్రతివారం క్లోజింగ్ చేసుకుంటారో, అలాగే వారంలో ఎన్ని ఫైళ్లను క్లోజ్ చేశారు?. ఎన్ని వచ్చాయి? అనే విషయంపై ఒక అబ్‌స్ట్రాక్ట్‌ను తయారు చేయమని చెప్పాం.

రివ్యూ చేసిన తర్వాతనే అధికారులు యింటికి వెళుతున్నారు. దానిని సోమవారం ఉదయం హెడ్‌ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సంబంధిత అధికారిని పిలిపించుకొని, ఆ వారంలో ఏ పనులు చేయాలో ఆదేశాలు ఇస్తున్నారు. ఇటీవల మీరు చూసినట్లయితే 15-11-97 నుంచి 21-11-97 వరకు ఒక వారం రోజుల ఫైళ్లను చూస్తే, సెక్రటేరియల్‌లో 1,32,977 పాత ఫైల్స్ ఉన్నాయి. ఈ వారంలో 4,90,054 వచ్చాయి. 39,427 ఫైళ్లను డిస్పోజ్ చేశారు. హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్ వద్ద 2,79,755 ఫైల్స్ ఉన్నాయి. కొత్తగా, 1,47,210 ఫైల్స్ వచ్చాయి. ఇందులో 1,32,009 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది. మొత్తం అన్ని జిల్లాల్లో 10,88,716 ఫైల్స్ ఉన్నాయి. అందులో, కొత్తగా 7,19,294 ఫైళ్లు వస్తే 6,38,703 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది. టోటల్‌గా 9,15,558 ఉంటే 8,10,223 ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగింది. 22-9-97 నుంచి 15-11-97 వరకు ఈ రెండు నెలల్లో 8 లక్షల ఫైళ్లను డిస్పోజ్ చేయడం జరిగిందిజ వచ్చిన ఫైల్స్ 9 లక్షల 15 వేలు.

ఈ వారంలో అంటే.. 15-11-97 నుంచి 22-11-97 వరకు సెక్రటేరియట్‌లో 8,920 ఫైల్స్ వస్తే, 7,699 ఫైళ్లను డిస్పోజ్ చేశారు. అదేవిధంగా హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ల నుంచి 25,682 ఫైల్స్ వస్తే 22,791 ఫైళ్లను డిస్పోజ్ చేశారు. ముందు వారంలో 9-11-97 నుంచి 15-11-97 వరకు 1,45,441 వస్తే 1,37,687 ఫైళ్లను క్లియర్ చేశారు. మళ్లీ బ్యాక్‌లాగ్‌లో పడుతున్నాం. ఓల్డ్ ఫైల్స్ అలాగే ఉంటాయి.అలా జరిగితే ఫైల్స్ పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే కరెంట్ ఫైళ్లను డిస్పోజ్ చేస్తూ, బ్యాక్‌లాగ్ ఫైల్స్‌ను ఒక పర్సంటేజి తీసుకొని క్లియర్ చేయాలని ఆదేశాలు ఇచ్చాము. ఈ ఫైల్స్ డిస్పోజ్ వీక్‌లో నేను కొన్ని జిల్లాలకు వెళ్లాను. హైదరాబాద్ ట్రైబల్ వెల్ఫేరు డిపార్ట్‌మెంట్‌లో ఒక ఆఫీసర్ పైన 77లో ఎసీబీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి ఇంతవరకు అతనిపైన యాక్షన్ తీసుకోలేదు. అదేవిధంగా కాకినాడ ప్రభుత్వ కళాశాలలో అటెండర్‌గా పని చేస్తున్న వ్యక్తి పే ఫిక్సేషన్ గురించి 1976లో అప్లై చేస్తే, ఈ ఫైల్ క్లియరెన్స్‌లో క్లియర్ అయింది. 1986లో గుంటూరులో మూడు సెంట్ల స్థలాన్ని రిజిస్టర్ చేసినపుడు అక్కడి ఆఫీసు రూ.180 ఇవ్వవలసివచ్చింది. రూ.180 లను క్లెయిమ్ చేస్తూ, కరస్పాండెన్స్ గురించి, యితర విషయాలకు గవర్నమెంట్ కానీ, అధికారులు గానీ ఆరువందల రూపాయలు ఖర్చుచేయడం జరిగిందిజ ఎర్రమంజిల్‌లోని ఆర్.అండ్.బి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు వెళితే అక్కడ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఫైళ్లను ఐడెంటిఫై చేసే పరిస్థితి లేదు. దీనికి సంబంధించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చాలా వరకు ఫైళ్లను మెయిన్‌టెయిన్ చేయడం లేదు. ప్రాపర్ అడ్మినిస్ట్రేషన్ లేదు. వాటన్నింటిని స్ట్రీమ్‌లైన్ చేయాలని ఆదేశించాం.

కండలేరు పుండికు సంబంధించి ఒక రెగ్యులేటర్‌కు జిఎస్ఐ తెప్పించడం కోసం ఒక సంవత్సరం ఆలస్యం అయింది. ఈ డిలే వల్ల కాంట్రాక్టర్ క్లెయిం కింద రూ. 4 కోట్లు అడిషనల్‌గా పే చేయమని కోరాడు. ఇపుడు పేద ప్రజలకు సంబంధించిన ఫైళ్లే కాకుండా ఏదయితే ప్రభుత్వం వల్ల డిలే జరిగిందో దానికీ విపరీతంగా డబ్బు పే చేయవలసిన అవసరం వస్తోంది.

ఒక డాక్టర్ నాలుగు రోజులు పనిచేసి, 9 సంవత్సరాలు హాస్పిటల్‌కు రాకుండా 1988 నుంచి ఇప్పటివరకు ఆబ్స్కాండ్ అయ్యారు. దానికి సంబంధించిన ఫైలు పెండింగ్‌లో ఉంది. ఖమ్మంలో (ఫైల్ నెం.ఎ)/1028/76 సివిల్ సప్లైస్ ఎరియర్స్‌కు సంబంధించి వేములపల్లి బుచ్చిబాబు రూ. 11,174.96 పైసలు గవర్నమెంట్‌కు పే చేయవలసిఉండగా, దానికి సంబంధించిన ఫైలు కూడా పెండింగ్‌లో ఉంది. ఈ విధంగా గవర్నమెంట్‌కు రావలసిన ఆదాయానికి సంబంధించిన ఫైళ్లు, పేద ప్రజలకు సంబంధించిన ఫైళ్లు, కరెంట్ ఫైళ్లు వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటిని క్లియర్ చేయాలనే రివ్యూ చేస్తున్నాం. సెక్రటేరియట్‌లో చాలా వరకు యితరులకు ప్రవేశం లేకుండా (ఎం.ఎల్.ఏ.లు తప్ప) రిస్ట్రిక్షన్స్ మీరు కూడా కోఆపరేట్ చేస్తే ఎక్కువ ఫైళ్లను డిస్పోజ్ చేయగలం. అదేవిధంగా పాలనా సామర్థ్యం పెంచవచ్చు. రాబోయే రోజుల్లో వీలైనంతవరకు పెండింగ్‌ను తగ్గించాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాం. అందరూ కూడా సహకరించాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.



మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో
ముఖ్యమంత్రి సమావేశం

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు

24 మార్చి, 1998

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అమెరికాలో మైక్రోసాఫ్ట్ కంపెనీ గురించి తెలియని వారు లేరు. 20 ఏళ్ల క్రితం బిల్‌గేట్స్ ఈ కంపెనీని పెట్టి ఈరోజు ప్రపంచంలోనే అతి ధనవంతుడిగా పేరు గడించారు. అదేవిధంగా, ఆ కంపెనీలో చాలామంది భారతీయులు పనిచేస్తున్నారు. వారిలో కొందరు తెలుగువారూ ఉన్నారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ విస్తరణ ఉద్దేశంతో వారు అనేక దేశాలను పరిశీలిస్తూ, మన దేశంలోని మద్రాసు, బొంబాయి, బెంగళూరు మొదలైన ప్రాంతాలను వారు పరిశీలించారు. అయితే, ఒక్క హైదరాబాద్ మాత్రమే తమ కేంపస్ స్టార్ట్ చేయడానికి అనుకూలంగా ఉంటుందని గుర్తించి హైదరాబాద్ వచ్చారు.

మా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నేడు హైదరాబాద్‌లో ఒక గొప్ప మార్పు రానుండి. హైదరాబాద్‌ను నాలెడ్జి సొసైటీగా తయారు చేయాలనే నా కోరిక సఫలం అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అందుకే మైక్రోసాఫ్ట్ కంపెనీని మనస్ఫూర్తిగా ఇక్కడికి ఆహ్వానిస్తున్నాం.

శ్రీ జక్కా వెంకయ్య: ఎంత పెట్టుబడి పెడతారో, ఎంత మొత్తాన్ని దోచుకుపోతారో ఆ విషయం కూడా చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: మన ఆలోచనలు చాలా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరు. మన ఆలోచనల్లో మార్పు రావాలి. గతంలో శారీరకంగా కష్టపడితేనే తిండి దొరికేది. ఈరోజు శారీరకంగా ఎంత కష్టపడినా, పెద్దగా లాభం లేదు. మన ఫ్యూచర్ జనరేషన్స్ గురించి మనం ఆలోచించాలి. లేటెస్ట్ టెక్నాలజీలు వస్తున్నాయి. ఎన్నో ఇన్వెన్షన్స్ వస్తున్నాయి. వీటిని ఉపయోగించుకోకుంటే తప్పు మన ఫ్యూచర్ జనరేషన్ బాగుపడదు. మన హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ రంగంలో రెండున్నర లక్షల వేకెన్సీలు ఉన్నాయి. కేవలం సాఫ్ట్‌వేర్ రంగంలో 4 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందనే వాస్తవాన్ని దీన్ని మనం అర్థం చేసుకోవాలి.

బయోటెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి వాటిని ఉపయోగించుకుంటున్నారు రెవల్యూషనరీగా ఉండిపోతున్నారు. ఒక కంపెనీ వచ్చి, నాలుగు మంచి పనులు చేసినట్లయితే ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి. ఈనాడు మేము తీసుకున్న నిర్ణయం వల్ల హైదరాబాద్‌లో కంప్యూటర్ కోర్సు పూర్తి చేసిన కొన్ని వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చుచేసి, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను ఏర్పాటు చేసినప్పటికీ, మనకు ఎంప్లాయిమెంట్ రావడం లేదు. పైపెచ్చు అవి సిక్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇండియాలో పొటెన్షియల్ ఉందనే, మొదటిసారిగా మైక్రోసాఫ్ట్ వారు హైదరాబాద్‌కు వచ్చారు. విదేశాలలో పనిచేసే కంప్యూటర్ ఇంజనీర్ల చాలామంది భారతీయులే ఉన్నారు. సిలికాన్ వ్యాలీ చూసినట్లయితే, ఇండియా నుండి ఆంధ్రులే ఎక్కువగా ఉన్నారు. ఇండియాలోని కంప్యూటర్ ఇంజనీర్లలోనూ 30%-40% ఆంధ్ర ప్రదేశ్ వారే. మన రాష్ట్రంలోని మార్పుల వల్ల ప్రపంచంలోనే పెద్ద పెద్ద కంపెనీలు మరికొన్ని ఇక్కడకు వచ్చే అవకాశం ఉంది. వారు మనకు ఇచ్చే బెనిఫిట్స్ కంటే, ఆంధ్ర దేశానికి వారు రావడమే ఒక శుభ పరిణామం.

ఈ విధంగా పెద్ద కంపెనీలు స్థాపించవస్తే మన ఫ్యూచర్ జనరేషన్స్ బాగుపడే అవకాశం ఉంటుంది. మనల్ని చూసి ఈరోజు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు గవర్నమెంటు ల్యాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈరోజు ఐ.ఐ.ఐ.టిలో ఐబీఎం స్కూల్, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్ కార్యకలాపాలు మొదలు పెట్టాయి. ప్రపంచంలోనే కంప్యూటర్ కంపెనీలన్నీ హైదరాబాద్‌కు వస్తామని, ట్యాక్స్ మినహాయింపు ఇవ్వమని కోరుతున్నాయి. ఆ విషయాలన్నీ కూడా మీకు సర్క్యూలేట్ చేస్తాను. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోకుండా, రాజకీయం చేయాలనుకోవడం మంచిది కాదు. ఫ్యూచర్ జనరేషన్స్ కోసమైనా, సరే దయచేసి మీరందరూ ఈ విషయంలో సహకరించవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ పి.నాగేశ్వరరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక ముఖ్యమైన, విలువైన విషయాన్ని సభ ముందు ఉంచారు. హైదరాబాద్‌కు ఒక పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీను తీసుకురావడం హర్షించదగిన విషయమే. ఆయన చెప్పినట్లు ఈ ప్రపంచం నిజంగా చాలా వేగంగా మూవ్ అవుతోంది. సైన్స్

అండ్ టెక్నాలజీ రెవల్యూషన్‌లో మనం కూడా భాగస్వాములం కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలను రాజధానికి తీసుకురావడం అభినందించదగ్గ విషయం. ఎలా శాస్త్రసాంకేతిక రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అనుకుంటున్నారో, అలాగే రాష్ట్రంలోని పేదప్రజానీకం కోసం, వారి జీవన ప్రమాణాలను పెంచడానికీ ప్రయత్నం చేస్తే బాగుంటుంది. కేవలం ధనిక వర్గాలకే ఉపయోగపడే చర్యలు తీసుకోకుండా పేదవారికోసం వారి స్థితిగతులను మెరుగుపరచడం కోసం, పావర్టీ లైను కిందనున్న వారిని. పైకి తీసుకురావడానికి, మ్యాన్‌పవర్‌ను సక్రమంగా ఉపయోగించుకునేవిధంగా ఈ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీని తీసుకవచ్చి నట్లయితే బాగుంటుంది.

శ్రీ జక్కా వెంకయ్య: అధ్యక్షా, మన దేశాన్ని ఆధునీకరించడానికి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని, యితర ఆధునీకరణ పద్ధతులను ప్రవేశపెట్టటం మంచిదే. అయితే మన దేశంలో తమ హోల్డ్ కోసం మాత్రమే అటువంటి టెక్నాలజీని పెట్టడం మాత్రం దేశానికి మంచిదికాదు. దీనివల్ల మన జి.డి.పి. పెరుగుతుంటుందేగానీ, లాభాలు విదేశాలకు వెళ్లిపోతాయి. అప్పుడు ఇండోనేషియా, సౌత్ కొరియా, థాయిలాండ్ దేశాలకు పట్టిన గతే మనకు పడుతుంది. కనుక, మల్టీనేషనల్ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించడం మంచిది కాదని, దీనికి అనుభవం అవసరమని, మా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం.

శ్రీ బద్ధం బాల్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కు తరలించామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో తెలియజేశారు. ఆ విషయంపై మాకు భేదాభిప్రాయం లేదు. ఈ దేశం పేదది. మన రాష్ట్రం కూడా పేద రాష్ట్రం. ఈ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పేదవాళ్లకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందా? ముఖ్యమంత్రిగారు చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మన భారతదేశంలో చాలామంది ఇంజినీర్లు విదేశాలలో పనిచేస్తూ, వారి ప్రతిభాపాటవాలను నిరూపిస్తూ, దేశ గౌరవాన్ని కాపాడుతూ ఖ్యాతిని ఆర్జిస్తున్నారు. ఎంతోమంది కంప్యూటర్ ఇంజినీర్లు, డాక్టర్లు విదేశాలలో తమ తెలివితేటలతో భారతదేశానికి కీర్తిని సంపాదిస్తున్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ వచ్చినప్పుడు ఆనాడు మన దేశం బానిసగా మారింది. ఇప్పుడు మల్టీనేషనల్ కంపెనీలను ఆహ్వానించడం వల్ల అదే పద్ధతి ఏర్పడడానికి అవకాశం ఉంది. ఈ మైక్రోసాఫ్‌లు కంపెనీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందా? మన రాష్ట్రానికి ఆ కంపనీపై పెత్తనం ఉండేవిధంగా చూస్తారా లేదా స్పష్టంగా తెలియజేయాలి. ఈ కంపెనీ కేవలం ధనార్జనకు మాత్రమే ఉండకూడదు. అది మనకు అనుకూలంగా ఉండే పరిస్థితి కావాలి. ఇక్కడ వున్నటువంటి నిరుద్యోగ సమస్యను తొలగించే విధంగా ఉండాలి. నానాటికీ పెరిగిపోతున్న పోటీని తట్టుకునే విధంగా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి ఎటువంటి చర్యలు తీసుకున్నా అందులో తప్పేమీ లేదు. కేవలం విదేశీయులు ధనార్జన కోసమే వారు ప్రయత్నాలు చేస్తే మాత్రం ఆ విషయాన్ని మనం వ్యతిరేకించవలసి వస్తుంది.

Sri Asaduddin Owaisi: Madam, the Micro Soft Company has decided to set up its Software Development Centre in Hyderabad. I think that it is a gift

and honour for the Hyderabad. And to State of Andhra Pradesh. The Micro Soft Company does not have any Software Development unit anywhere in the world. This will be the second Centre. We indeed derive pleasure if the Micro Software Company starts Software Development Centre. I wish to make a small proposal. As a layman I don't know whether it is feasible or not. We are observing that the Centres which are coming up in the private sector are charging very heavily and those who are rich are able to go and study the courses. If one goes there, he is charged Rs. 50,000/- or so.

I request the State Government to start such centres with the recognition being given by the State Government by charging reasonable rates so that the students belonging to SC/ST/BCS and also Minorities will be benefited. The students who have come out of these centres may be accommodated in the jobs in these institutions. It is a great honour to this State and thousands of youth will be given employment and therefore the State Government should take initiative in that direction. As there is no budget allotted for the same, there may be a lot of problems. I don't know how it is possible. It should be given its due priority. I am sure that the poor people will be benefitted if it is given a practical colour.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నేను అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒవైసీగారు చెప్పినట్లుగా ఫస్టు టైము ఆపరేషన్సుకు మైక్రోసాఫ్ట్ వారు ఇక్కడికి వస్తున్నారు. ఇది చాలా ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్. మీకు తెలవకపోతే, మీ పిల్లలను అడిగితే వారు చెబుతారు. దీని ఫ్యూచర్ చాలా బాగుంటుంది. మీరు సహకరించకపోతే ఫర్వాలేదు గానీ, కాంట్రవర్సీ చేయవద్దు. అమెరికా వెళ్లే ఇండియన్సుకు వీసా లిబరల్‌గా ఇవ్వనప్పుడు.. తన కంపెనీ హెడ్ క్వార్టర్సును ఇండియాలో పెడతానని బిల్‌గేట్స్ అన్నారని పేపర్‌లో కూడా వచ్చింది. ఇలాంటి ఒకటి రెండు కంపెనీలు వస్తే ఇండియా బాగుపడుతుంది. దీనిని విమర్శించవద్దు.

శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి: అధ్యక్షా, సాఫ్ట్‌వేర్ కంపెనీని హైదరాబాద్‌లో ఎస్టాబ్లిష్ చేయాలని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం అందరం హర్షించవలసిన విషయం. కొంతమందికి టెక్నాలజీ గురించి అర్థం కావడం లేదు. ఇటీవల కొన్ని పత్రికలలో వ్రాశారు. ఫార్చ్యూన్ అనే పత్రికలో It is written "CM's initial tives are nothing short of revolutionary. బిజినెస్ వరల్డ్‌లో మనం 22వ స్థానం నుండి ఐదవ స్థానానికి వచ్చామని వ్రాశారు. గోల్డ్ మెన్‌సాథ్సే writes: "A.P. is the progresstive State with stable and strong Government." బయటివారు మన దగ్గర ఇన్వెస్ట్ చేస్తూ ఉంటే, విపక్షాలు అవహేళనగా మాట్లాడే పద్ధతి బాగాలేదు. ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం చాలా హర్షించదగ్గ విషయం.

శ్రీ గాదె వెంకటరెడ్డి: మేడం స్పీకర్, అమెరికాలో మన రాష్ట్రం నుంచి అనేక మంది కంప్యూటర్ సంబంధిత ఉద్యోగాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి గారు మనవి చేశారు. There is no dispute

about that. ముప్పై శాతం ఇండియా వాళ్ళు అమెరికాలో సెటిల్ అయ్యారని ఈమధ్య ఒక స్టేట్మెంట్ కూడా వచ్చింది. ఈమధ్య ఆంధ్రప్రదేశ్ లో హెచ్-1 వీసా మీద కొన్ని కంపెనీల వారు రెండు మూడు లక్షల రూపాయలు వసూలు చేసి, ట్రైనింగ్ ఇచ్చి అమెరికాకు పంపించే ఏర్పాటు చేస్తున్నారు. చాలా కంప్లయింట్స్ వస్తున్నాయి. The companies are telling: "We will pay for your services for two or three months only. You have no regular job here." This is the situation for the people who are going there. దీనిని కూడ దృష్టిలో పెట్టుకోవాలి. How many people they can employ? What is the total cost of the project? What is our share? అనేది కూడ మనం కొంత చూసుకోవాలి. దీని గురించి కూడ డిటేల్స్ ఇస్తే బాగుంటుంది. We are not criticising anybody in this respect. If we are given the details, then we come out with our opinion because number of issues have been raised by various parties. అప్పట్లో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు కూడ మామూలుగానే వచ్చారు. అందువల్ల వాటినన్నింటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి. విదేశీయుల చేతుల్లోకి పోతున్నామేమోననే అభిప్రాయం సామాన్య ప్రజానీకంలో ఉంది. అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ముందుకు పోవాలి. We will definitely appreciate the spirit of the Government in this regard.

రతన్ టాటా గారు మొన్ననే ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. బెంగళూరులో కట్టే దాని కంటే హైదరాబాద్‌లో పెట్టబోయేది చాలా గొప్పదని ఆయన అన్నారు. మనం ఎంత గొప్ప స్థాయికి ఎదిగామో ఆలోచించాలి.

శ్రీ పి. కేశవ్: మేడం స్పీకర్, ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం తెలుగు జాతికి పురస్కారంగా భావించవలసిన అవసరం ఉంది. యువకుడు, తెలివిగలవాడు ఈ శాసనసభకు వచ్చారు. వారికి ఈ సంస్థ యొక్క పరిమితి తెలుసు. ఇది ఒక మల్టీ నేషనల్ కంపెనీ. మన రాష్ట్రంలో కంప్యూటర్ రంగాన్ని విస్తరింప చేస్తున్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ కష్టించే వారి గురించి కూడా ఆలోచించాలని అన్నారు. డబ్బు ఉన్నవారు ఉన్నతరంగాలలోకి పోగలిగిన నాడు మనకు పోటీ తగ్గుతుంది. కింది స్థాయిలో వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుంది. కర్ణాటక ప్రభుత్వం సింగపూర్ రతన్ టాటా కలిసి ఒక జాయింట్ వెంచర్ 5వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వం, బెంగళూరులో ఒక ప్రాజెక్టు స్థాపించారు. ప్రపంచంలోనే సిలికాన్ వాలీకి దీటుగా బెంగళూరును వారు తయారు చేస్తున్నారు.

ఆ పథకాన్ని ప్రారంభించిన రతన్ టాటా గారు మొన్ననే ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. బెంగళూరులో కట్టే దాని కంటే హైదరాబాద్‌లో పెట్టబోయేది చాలా గొప్పదని ఆయన అన్నారు. మనం ఎంత గొప్ప స్థాయికి ఎదిగామో ఆలోచించాలి. గత ప్రభుత్వాలు కంప్యూటర్ టెక్నాలజీ గురించి ఆలోచించక పోయినా మన ముఖ్యమంత్రిగారు రెండు, మూడు సంవత్సరాలలోనే ఇంత గొప్ప స్థాయికి తీసుకువచ్చారు. మన పెద్దలు అక్షరాస్యత లేని వారు ఇప్పుడు అక్షరాస్యతా ప్రోగ్రామ్ ద్వారా ఏ విధంగా చదువు నేర్చుకుంటున్నారో అదేవిధంగా కంప్యూటర్ రంగానికి ఇప్పుడు గనుక

సరైన ప్రాధాన్యం ఇవ్వకపోతే, అక్షరాస్యతా ప్రోగ్రామ్‌లాగానే భవిష్యత్తులో పెట్టవలసిన పరిస్థితి వస్తుంది. ముఖ్యమంత్రిగారు ఎంతో తెలివైన నిర్ణయం తీసుకున్నారు. దీనిని అందరూ హర్షించాలి.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి): మేడమ్ స్పీకర్, ఒక ప్రధానమైన నిర్ణయం గురించి ముఖ్యమంత్రిగారు సభలో చెప్పడం జరిగింది. ఈ మధ్యకాలంలో నేను అమెరికా వెళ్లాను. అక్కడ న్యూయార్క్, న్యూజెర్సీ, లాస్‌ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కో మొదలైన చోట్ల ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారతీయులందరూ హర్షించడం గమనించాను. అక్కడ ఉద్యోగావకాశాలు లేకనే తాము ఇక్కడకు (అమెరికాకు) వచ్చామని, ఇక్కడే స్థిరపడుతున్నామని చాలా మంది నాతో చెప్పారు. తమ పిల్లలు కూడ ఇక్కడే ఉండే పరిస్థితి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో కనుక తమకు ఉన్నట్లయితే ఇలాంటి కొలవు తాము అక్కడే ఉండే వారమనీ అన్నారు.

ఈ పరిస్థితులలో మైక్రోసాఫ్ట్‌వేర్‌ను మనం ప్రోత్సహించాలి. కంప్యూటర్ కోర్సుల్లో మన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వాలి. అభ్యర్థులంటే కేవలం ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసిన వారే కాదు, గ్రాడ్యుయేషన్ చేసిన వారికి కూడా పి.జి. లేవల్లో గానీ, లేక సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో గానీ, వారికి ట్రయినింగ్ ఇస్తే ఎంతో మందికి అవకాశం వస్తుంది. మన రాష్ట్రంలో డిగ్రీలు తీసుకొని ఎంతో మంది ఖాళీగా ఉంటున్నారు. వారంతా ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. మిత్రులు చెప్పారు, ఇక్కడ కొన్ని కంపెనీలు వచ్చాయి, ట్రైనింగ్ ఇస్తామని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. దానివల్ల అభ్యర్థులు నష్టపోతున్నారని చెప్పారు. అలాంటి వాటిని పరిగణలోకి తీసుకోవాలి, వాటిపై చర్య తీసుకోవాలి. అయితే ఇక్కడికి మంచి కంపెనీలు వచ్చి ట్రయినింగ్ ఇవ్వడమే కాకుండా అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ కూడా ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్‌వేర్‌లాంటి కంపెనీ సాఫ్ట్‌వేర్‌ను డెవలప్‌చేసి ఇక్కడి నుంచి గనక ఎక్స్‌పోర్ట్ చేయగలిగితే కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభించి అందులో వాటాగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా కొంత లభించే అవకాశం ఉంది. అందువల్ల బయటి దేశాల నుంచి, బయటి రాష్ట్రాల నుంచి ఇక్కడికి ఏమైనా కంపెనీలు వస్తే మనం ఇక్కడ వివాదాలను సృష్టిస్తే మాత్రం, అది మరొక తెలుగుగంగ మాదిరిగా అయ్యే ప్రమాదం ఉంది. మన వ్యవహారం వల్ల తెలుగుగంగ ఆంధ్ర రాష్ట్రానికి సమస్యగా పరిణమించి నష్టపోయాం. ఇకముందు అలా కాకుండా ఇలాంటి కంపెనీలు ఇక్కడకి వచ్చేటప్పుడు మనం వివాదాలను సృష్టిస్తే ఇలాంటి గొడవలు మనకెందుకు అని వారు ఇక్కడికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. కాబట్టి, అలా కాకుండా చూసి, వారికి మనం కొన్ని రాయితీలను కల్పించాలి. అందువల్ల ఈ విషయంలో అనవసర అపోహలు లేకుండా మనం దీనికి మద్దతు ఇస్తే అంతా విజయవంతం అవుతుంది. ముఖ్యంగా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చేసిన కృషికి వారికి అభినందన తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మేడం స్పీకర్, నాగేశ్వరరావుగారు, జక్కా వెంకయ్యగారు, ఓవైసీగారు, కేశవ్‌గారు, చంద్రశేఖర్‌రెడ్డిగారు, బుచ్చయ్య చౌదరిగారు, వెంకటరెడ్డిగారు – వీరంతా చెప్పారు. ఇంతకు ముందు ఓవైసీగారు చెప్పినప్పుడు నేను క్లారిఫై చేశాను. ఈ రోజు మన ఇన్వెస్ట్‌మెంట్ లేకుండానే ఇలాంటి కంపెనీలు ఇక్కడకు వస్తే మనకు ఇక్కడ ఎంప్లాయ్‌మెంట్‌గానీ,

కొంత టెక్నాలజీగానీ వస్తాయి. ఇదివరలో మనం చూశాం, ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లవాడు డాక్టరో, ఇంజినీరో కావాలని కోరుకొనే వారు. అదేమాదిరిగా ఈ రోజు ఏ తల్లిదండ్రులైనాసరే తమ పిల్లాడు కంప్యూటర్ ఇంజినీర్ అయితే బాగా ఆదాయం వస్తుంది, బాగా బ్రతుకుతాడు అనే పరిస్థితి వచ్చింది. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్. అందుకే ఇంజినీరింగ్ కాలేజీలలో కంప్యూటర్ కోర్సులకే విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే వెంకటరెడ్డిగారు చెప్పినట్లు ఎక్కడైతే మంచి డెవలప్‌మెంట్ అవుతుందో అక్కడ కొన్ని సమస్యలు కూడా వస్తాయి. ఒకటి, రెండు చెడ్డ కంపెనీల విషయం నా దృష్టికి కూడా వచ్చింది. నేను ఇమ్మీడియట్‌గా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సెక్రెటరీని ఎలర్ట్ చేయశాను. ఈ రోజు భారతదేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి ఒక సెక్రెటరీని నియమించి, దానిపై పని చేస్తున్నాం. రూల్స్ కూడా రూపొందిస్తున్నాం. ఎందుకంటే ఈనాడు హైదరాబాద్‌లోని రెండు రిజిస్ట్రేషన్ ఆఫీసులు కంప్యూటర్‌తో పని చేస్తున్నాయి.

గతంలో ఒక డాక్యుమెంట్‌ను రిజిస్ట్రేషన్ చేస్తే ఏడవ రోజున ఆ డాక్యుమెంట్‌ను ఇచ్చేవారు. ఇప్పుడు అలా కాకుండా ఒక గంట లోపలే ఇచ్చే పరిస్థితి ఉంది. రామస్వామిగారు కూడా వచ్చి చూశారు. వారి నియోజకవర్గంలోనే రిజిస్ట్రేషన్ ఆఫీసు ఉంది. హాఫెన్ అవర్ నుంచి వన్ అవర్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నారు. అందువల్ల రాష్ట్రంలోని దాదాపు 212 ఈ ఆఫీసులను, 15 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆరు నెలల లోపల కంప్యూటరైజ్ చేస్తున్నాం. అదేవిధంగా ఎం.ఆర్.ఓ. ఆఫీసులకు కాస్ట్ సర్టిఫికేట్, నేటివిటీ సర్టిఫికేట్, ఇన్‌కం సర్టిఫికేట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ కోసం పోతే ఎంత డబ్బు తీసుకుకొంటున్నారో, ఏ విధమైన పద్ధతులను అవలంభిస్తున్నారో మనం చూస్తున్నాం. అలాకాకుండా కంప్యూటరైజ్ చేస్తే, కామన్‌మన్ అప్లికేషన్ పెట్టి ఏ సర్టిఫికేట్ అడిగినా ఐదు నిమిషాలలో ఇచ్చేట్టు చేస్తున్నాం. ఇవన్నీ నేను ఆలోచించుకొనే ముందుకుపోతున్నాను కాబట్టే చాలా మంది ఇనెస్టర్లు విదేశాల నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది నేను చెప్పడం కాదు, రతన్ టాటా చెప్పారు. బెంగుళూరులో ఆయన కంపెనీకి చెందిన కాంప్లెక్స్‌ను కడితే 30 పర్సెంటే ఆక్యుపెన్సీ వచ్చింది. అక్కడ 30 పర్సెంట్ ఆక్యుపెన్సీ వచ్చింది. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కేపిటల్‌గా హైదరాబాద్ మారిపోయింది. అందుకే అందరూ అక్కడికి వెళ్లిపోతున్నారు, ఇంక్లూడింగ్ బిల్‌గేట్స్ కూడా అక్కడికి పోతున్నారు అందుకే బెంగుళూరుకు ఎవరూ రావడం లేదు అన్నారు. ఆయన ఎగ్జాక్ట్‌గా ఏమన్నారంటే 'వాటీజ్ దేర్ టు కం టు బెంగుళూర్' అని వ్యాఖ్యానించారు.

కాబట్టి, మంచి హృదయంతో ఆలోచించమని మిమ్మల్ని కోరుతున్నాను. ఇక ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి మనం బడ్జెట్ సమయంలో డిస్కస్ చేసుకొంటున్నాం. అర్జిజాన్స్ గురించి, ఇతర అనేక అంశాల గురించి మాట్లాడుకొంటున్నాం. ఇరిగేషన్, ఇతర శాఖలకు సంబంధించి మనం ఏ విధంగా రీ ఎడ్జస్ట్‌మెంట్ చేసుకోవచ్చో అలా చేస్తారు. ఇక ఓవైసీగారు మాట్లాడినప్పుడు, ఇక్కడ ఒక సెంటర్‌ను ఏర్పాటు చేసి స్టేట్ గవర్నమెంట్ కొంత ఫైనాన్స్ ఇస్తే బాగుంటుందన్నారు. అన్నీ పాజిబిలిటీస్‌ను ఎగ్జామిన్ చేస్తున్నాం. ఒక్క హైదరాబాదే కాదు, ఆంధ్రప్రదేశ్ మొత్తం లేటెస్ట్ టెక్నాలజీతో ముందుకు పోవడానికి ఎన్ని చర్యలూ తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకొంటామని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి రావాలని మనస్ఫూర్తిగా సహకరించాలని, ఇది రాష్ట్రానికి శుభ పరిణామమని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.



వాటర్ షెడ్ల ద్వారా వెనుకబడిన ప్రాంతాలలో జలకళ

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బంజరు భూముల సమగ్రాభివృద్ధి!

07 ఏప్రిల్, 1998

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మన రాష్ట్రంలోని ఎక్కువ ప్రాంతాలు తరచుగా అనావృష్టికి గురి అవుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలవలన అందుబాటులో ఉన్న వర్షపు నీటి వినియోగం అతి తక్కువగా ఉంది. కొన్ని సమయాలలో విపరీతంగా నేల కోతకు దారితీసి, సాగునీటి వనరులలో ఒండ్రు చేరి, అకస్మాత్తుగా వరదలు వస్తున్నాయి. అదేవిధంగా నీటిమట్టం క్షీణించి బోరుబావులు, బావులు, ఇతర సాగునీటి వనరులు ఎండిపోయి, వేసవి కాలంలో అనేక గ్రామాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. తక్కువ స్థాయిలో వర్షపు నీరు భూమిలోనికి ఇంకడం, వర్షపు నీరు వృధాగా పోవడం, ఆవిరై పోవడం ఇందుకు ప్రధాన కారణాలు. మన రాష్ట్రంలో స్థానిక ప్రజల బాగస్వామ్యంతో చేపట్టిన వాటర్ షెడ్ కార్యక్రమాలు మంచి ఫలితాలనిచ్చాయి. ఉదాహరణకు అనంతరపురం జిల్లాలో వంజవంక వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమం వల్ల అక్కడ సంవత్సర వర్షపాతం 300 మిల్లీ మీటర్లు మాత్రమే ఉన్నప్పటికీ, పచ్చదనం (వెజిలేన్ ఇండెక్స్) 50 శాతం పెరిగింది, మరియు వ్యవసాయ ఉత్పాదకత పెరిగింది. అదే విధంగా, కర్నూలు జిల్లాలోని ఎస్.రంగాపురం వాటర్‌షెడ్‌లో కూడా నీటి మట్టం పెరిగింది.

అక్కడ ఒక పంటకు బదులుగా రైతులు సాగునీటి బావులద్వారా రెండు పంటలు వేస్తున్నారు. ఆ ప్రాంతంలో అనావృష్టి పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో పంటల దిగుబడి ఈ గ్రామంలో పెరిగింది. దీనితోపాటు, గడచిన కొన్ని సంవత్సరాలలో అనంతపురం జిల్లాలో దాదాపుగా 2,500 నీటిని నిలుపే కట్టడాలను (వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను) చేపట్టడం జరిగింది. ఈ వనరుల చుట్టుపక్క ప్రాంతాలలో నీటిమట్టం పెరిగినట్లు రుజువు అవుతున్నది. రాష్ట్రమంతటా ముఖ్యంగా అనావృష్టి పీడిత ప్రాంతాలలో, ఎక్కువగా ఈ చర్యలను చేపట్టవలసిన అవసరం ఉంది. అందుకే ప్రభుత్వం వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. మన రాష్ట్రంలో మొత్తం 274 లక్షల హెక్టార్ల భూమి ఉండగా, అందులో దాదాపుగా 100 లక్షల హెక్టార్ల భూములు క్షీణదశలో ఉన్నట్లుగా ఉపగ్రహ పరిశీలన వాస్తవ తనిఖీలవల్ల తెలిసింది. ఈ భూములలో ఎక్కువ భాగం నిస్సారం అయ్యాయి. తగిన చర్యలు చేపట్టనందువలన భూమి కోతకు గురి అవుతున్నది. ఉత్పాదకత కూడా తగ్గుతోంది. సంఘ సేవకులు, ప్లానర్లు సూచించిన ప్రకారం ఈ భూములను సరైన రీతిలో అభివృద్ధి పరచిట్లయితే ఈ భూములను సస్యశ్యామలంచేసి, ఉత్పాదకతను పెంపొందింప చేయవచ్చు.

వాటర్‌షెడ్ కార్యక్రమాలలో పాల్గొనడానికి గత సంవత్సరం ప్రముఖ సంఘసేవకులైన శ్రీ అన్నా సాహెబ్ హజారే, ప్రముఖ ప్లానర్ అయిన శ్రీ మోహన్‌ధారియాలను ఆహ్వానించాము. అన్నా హజారే గారి వంటి మార్గదర్శకుల అనుభవాలను ఆధారంగా చేసుకొని, రాష్ట్రంలోని అన్ని బంజరు భూములకు వర్తించే విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాబోయే పది సంవత్సరాలలో దాదాపుగా 100 లక్షల హెక్టార్లను ప్రజల భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించడమయింది. సమగ్ర వాటర్‌షెడ్ పద్ధతి ద్వారా ట్రీట్‌మెంట్ కొరకు ప్రతి సంవత్సరం 1/10వ వంతు ప్రాంతం అభివృద్ధికి వనరులు సమకూర్చాలని నిర్ణయించడమయింది. 10 సంవత్సరాల కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని అన్ని బంజరు భూములకు దీనిని వర్తింపచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రూ.3718 కోట్లు ఇందుకు ఖర్చు అవుతుందని అంచనా. దీనికి కావలసిన నిధులు సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1997-98 సంవత్సరానికి అవసరమైన అదనపు నిధులను ఇప్పటికే సమీకరించడం జరిగింది.

తమ గ్రామాన్ని అభివృద్ధి పరచుకొనడానికి గ్రామంలోని ప్రజలందరూ పాల్గొనేటట్లుగా వాటర్ షెడ్ పద్ధతి ద్వారా బంజరు భూముల అభివృద్ధి సమగ్ర విధాన కార్యక్రమాన్ని డిజైన్ చేశాం. ఉపాధి కల్పనలో భాగంగా, భూమిలేని ప్రజలు ఉపాధి పొందుతారు. వ్యవసాయ భూములు, బీడు భూముల ఉత్పాదకత కూడా పెరుగుతుంది. వాటర్‌షెడ్ అభివృద్ధిని చేపట్టడం కొరకు గ్రామీణాభివృద్ధి శాఖ సమగ్ర బంజరు భూమి అభివృద్ధి కార్యక్రమం (ఐడబ్ల్యుడిసి) అనావృష్టి పీడిత ప్రాంత కార్యక్రమం (డిపిఎపి), ఉపాధి హామీ పథకాన్ని (ఇ.ఎ.ఎస్.)లను కూడా ప్రవేశపెట్టింది. ప్రతి వాటర్‌షెడ్‌ను నాలుగు సంవత్సరాలలో అమలు చేయడం కొరకు ఒక సూక్ష్మ ప్రణాళికను తయారు చేశాం. ప్రణాళికలో ప్రజలు పాల్గొనడం, నిర్వహణ, వనరుల యాజమాన్యం మొదలైన అంశాలు ఉంటాయి. ఒక్కొక్క వాటర్‌షెడ్ పెట్టుబడి రూ. 20.00 లక్షలు, 500 హెక్టార్ల

ప్రాంతానికి నాలుగు సంవత్సరాల కాలంలో ఈ మొత్తాన్ని వినియోగిస్తాం. భూసార మరియు తేమ పరిరక్షణ, వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్లు, సామాజిక అటవీ పెంపకం, పండ్లతోటల పెంపకం మొదలైన కార్యక్రమాలను చేపట్టాము.

కేంద్ర గ్రామీణ ప్రాంతాలు, ఉపాధి కల్పనా శాఖ జారీ చేసిన వాటర్‌షెడ్ అభివృద్ధి నూతన మార్గదర్శక సూత్రాల ప్రకారం రాష్ట్రంలో బంజరు భూముల అభివృద్ధి కార్యక్రమంలోని ముఖ్యమైన పనులను గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేసింది. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలన్నింటి కింద 1994-95 వరకు మొత్తం 4.19 లక్షల హెక్టార్ల భూమిని అభివృద్ధి చేశాం. నూతన మార్గదర్శక సూత్రాలు జారీ చేసిన తర్వాత ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అమల్లోని వచ్చింది. రెండు సంవత్సరాలలో అంటే 1995-96 మరియు 1996-97 సంవత్సరాలలో రూ.418.00 కోట్ల వ్యయంతో 10.45 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మరో 2090 వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము. 10 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా 1997-98 సంవత్సరంలో రూ.285.00 కోట్ల వ్యయంతో 7.13 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మరో 1425 వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఏకీకరణ మరియు ఎంట్రీ పాయింట్ యాక్టివిటీ వంటి ప్రధాన కార్యకలాపాలు చేపట్టారు. భూగర్భ జలాలను రీచార్జి చేసే కార్యక్రమంలో భాగంగా మరో 10,000 వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్లను ప్రారంభించాం. ఇందులో 6,000 స్ట్రక్చర్లు పూర్తయ్యాయి. రూ.43.62 కోట్లు ఖర్చు అయ్యే ఈ స్ట్రక్చర్లు 1998 జూన్ నాటికి పూర్తి అవుతాయి. అదేవిధంగా రాగల నాలుగు సంవత్సరాలలో రూ.80.00 కోట్ల వ్యయంతో 2.0 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, 800 వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాము.

ఈ కార్యక్రమంలో సామాజిక ఏకీకరణ మరియు ఎంట్రీ పాయింట్ యాక్టివిటీ వంటి ప్రధాన కార్యకలాపాలు చేపట్టారు. భూగర్భ జలాలను రీచార్జి చేసే కార్యక్రమంలో భాగంగా మరో 10,000 వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్లను ప్రారంభించాం.

1997-98 సంవత్సరంలో మన గణనీయమైన కృషివల్ల రూ.140.00 కోట్ల అంచనాతో (ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా రూ.70.00 కోట్లు) అదనంగా 700 వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను మరియు రూ.25.00 కోట్ల వ్యయంతో బంజరు భూముల అభివృద్ధికి చెందిన 5 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రకాశం, విజయనగరం, చిత్తూరు, అనంతపురం, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలలో 1998-99 సంవత్సరంలో రూ.210.00 కోట్ల అంచనా వ్యయంతో విదేశీ సహాయం కింద మరో 6 ప్రాజెక్టులను మంజూరు చేయవలసినదిగా కోరడమైనది. దీన్ని ఒక ఉద్యమంగా చేపట్టడానికి వీలుగా దేశం మొత్తం మీద చురుకైన సాంఘిక కార్యకర్తలను ఆహ్వానిస్తున్నాం. దీనివల్ల చేకూరే ప్రయోజనాలను తెలియచెప్పేందుకు రాష్ట్రమంతటా శిక్షణా తరగతులు నిర్వహించబడుచున్నవి. ప్రముఖ సంఘసేవకులు శ్రీ అన్నా సాహెబ్ హజారే స్పందించి, ఇప్పటికే 7 జిల్లాలలో పర్యటించి క్షేత్రస్థాయి

అధికారులు, వాటర్‌షెడ్ కార్యదర్శులు మొదలగు సిబ్బందితో మాట్లాడారు. మరియు మన రాష్ట్రాన్ని ప్రతినెలా కనీసం రెండు రోజులు సందర్శించడానికి అంగీకరించారు. ప్రతి వాటర్‌షెడ్ అభివృద్ధి బృందంలో నుండి ఒక సభ్యుడు, మన రాష్ట్రంలోని, మహారాష్ట్రలోని అన్ని వాటర్‌షెడ్ ప్రాంతాలను సందర్శించారు. ఈ ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలో ముమ్మర శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టడమైనది. 10 సంవతసరాలలో రాష్ట్రంలోని అన్ని బంజరు భూములను ఈ పరిధి కిందకు తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని ఆరంభించింది. వాటర్‌షెడ్ అభివృద్ధి ద్వారా సరైన రీతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను, ఉపాధి సౌకర్యాలను పెంచి రాష్ట్రంలోని అన్ని గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడానికి గౌరవ శాసనసభ్యులు సహకారం అందించాలని ప్రభుత్వం కోరుతోంది.

రాష్ట్రంలో ఏటా విపరీతంగా కరువు, వరదలు వస్తున్నాయి. నీరు ఎక్కువ కావడం వల్ల పంటలు సరిగా పండటం లేదు. వంజవంక వాటర్‌షెడ్ అనంతపూర్‌లో ఉంది. చాలా మంది గౌరవ సభ్యులు చూశారు. మీరు కూడా విజిట్ చేశారు. 12 నుంచి 13 వేల హెక్టార్ల వరకు ఈ వాటర్‌షెడ్ కింద డవెలప్ చేశాం. అయిదు మీటర్ల గ్రౌండ్‌వాటర్ పెరిగింది. కర్నూలు జిల్లా డోన్ వద్ద ఎస్.రంగాపూర్‌లో ఒక వాటర్‌షెడ్ ఉంది. 830 హెక్టార్లలో కార్యక్రమాన్ని చేపట్టారు. మూడు నుంచి నాలుగు మీటర్ల వరకు గ్రౌండ్ వాటర్ పెరిగింది. గుంటూరు జిల్లా వినుకొండలో అయిదు గ్రామాలలో వాటర్‌షెడ్ ప్రోగ్రాముల కింద కేవలం రూ.55 లక్షలు ఖర్చు చేశాము.

ఈరోజు అక్కడి రైతులకు రూ.1.25 కోట్లు ఆదాయం వస్తోంది. రాష్ట్రంలో కోటి హెక్టార్ల వేస్ట్‌ల్యాండ్ వున్నది. అయితే అది వేస్ట్‌ల్యాండ్ కాదు. మనకు అవగాహన లేక, ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోలేక దాన్ని పనికి రాని భూమి అంటున్నాం. అయితే, దాన్ని పనికి వచ్చేలా చేసుకోవచ్చు. అందుకే 10 సంవత్సరాలకు సంబంధించి యాక్షన్‌ప్లాన్ తయారు చేశాం. రెండు సంవత్సరాల డిటెయిల్స్‌ను మీకు ఇస్తాను. కొన్ని ప్రాంతాలలో ఎక్కువ భూమిని అభివృద్ధి చేయడం కోసం తీసుకున్నాం. మరికొన్ని ప్రాంతాలలో తక్కువగా తీసుకున్నాము. కోటి హెక్టార్లు ఏఏ మండలాలల్లో ఉన్నాయో గుర్తించమని ఆదేశించాలి. అన్ని మండలాల్లో యూనిఫార్మ్‌గా 10 శాతం తీసుకుంటున్నాం. రాబోయే రోజుల్లో ఎంతభూమి ఉంటే అంత భూమిలో 10 శాతం తీసుకొని 10 సంవత్సరాల్లో కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం. దీనికి రూ.3,718 కోట్లు ఖర్చు అవుతుంది. ఇంటిగ్రేటెడ్ వేస్ట్‌ల్యాండ్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాం, ఎంప్లాయిమెంట్ ఎస్యూరెన్స్ ప్రోగ్రాం, ఎక్స్‌టర్నల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం, ఏ.పి.ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం, నేషనల్ వాటర్‌షెడ్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రాం ఫర్ రెయిన్‌షెడ్ ఏరియా తదితర ఎనిమిది ప్రోగ్రాములున్నాయి. వీటిని ఇంటిగ్రేట్ చేస్తున్నాము. నాలుగు సంవత్సరాలలో రూ.20 లక్షలు ఖర్చు పెట్టి అయిదు వందల ఎకరాలలో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఆ విధంగా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ముందుకు పోతున్నాము. ఈ పనులవల్ల సాయిల్ కన్జర్వేషన్, మాయిశ్చర్ కన్‌జర్వేషన్‌కు వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్స్‌కు అవకాశం ఏర్పడుతుంది. అదేవిధంగా, సోషల్ ఫారెస్ట్ పెడుతున్నాము. హార్టికల్చర్‌ను అభివృద్ధి చేస్తున్నాము. డ్రిప్ ఇరిగేషన్,

స్ప్రింక్లర్స్‌ను పెట్టి నీటివినియోగం చేస్తూ సాగుభూమిని అభివృద్ధి చేస్తున్నాము. ప్రతి వాటర్‌షెడ్‌కు రూ. 20 లక్షలు ఖర్చు పెడుతున్నాం. దీనివల్ల ఎంప్లాయిమెంట్ జనరేషన్, ప్రొడక్టివిటీ పెరుగుతుంది. వాతావరణం కూడా బాగుపడడానికి అవకాశం ఉంది. దీనిని 1994-95లో రూ. 175 కోట్లతో 4.19 లక్షల హెక్టార్లలో మాత్రమే స్టార్ట్ చేయగా, 1995-96, 1996-97కు సంబంధించి సుమారు 10.45 లక్షల హెక్టార్లకు రూ. 418 కోట్లు శాంక్షన్ చేశాం. 1997-98కుగాను 7.13 లక్షల హెక్టార్లకు రూ. 285 కోట్లు కేటాయించాం. ఈ సంవత్సరం 3.25 లక్షల హెక్టార్లకు రూ. 165 కోట్ల ఖర్చు రానుంది. అంతాకలిపి రూ. 868 కోట్లను ఈ ప్రోగ్రాము కింద ఖర్చు పెడతాం. ఇదికాకుండా రూ. 175 కోట్లు బ్యాక్‌లాగ్ కింద వస్తుంది. దీంతో సుమారు వెయ్యి కోట్ల రూపాయలను ఈ ప్రోగ్రాము కింద ఖర్చు పెడుతున్నాం. ఈ వెయ్యి కోట్ల రూపాయలను 25 శాతం చొప్పున నాలుగు సంవత్సరాలలో ఖర్చుపెడుతున్నాము. 1998-99కుగాను ఆరు జిల్లాల్లో ఆరు ప్రాజెక్టులను రూ. 211 కోట్లతో చేపట్టడం జరుగుతుంది. అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం.

భారతదేశంలో మన రాష్ట్రాన్ని ఆదర్శవంతమయిన రాష్ట్రంగా తయారు చేయడానికి కృషి చేస్తున్నాము. ఎవరి ప్రాంతంలో వారు బ్రహ్మాండంగా ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నారు. అన్ని జిల్లాల్లో ట్రైనింగ్ ప్రోగ్రాములు పెడుతున్నాం. 1997-98 సంవత్సరంలో చేపట్టే 700 వాటర్‌షెడ్స్‌కు రూ. 140 కోట్లు అవుతుంది. దేశానికంతటికీ కలిపి 853 వాటర్‌షెడ్స్ ఇస్తే, మన ఒక్క ఆంధ్రరాష్ట్రానికి 700 వాటర్‌షెడ్స్‌ను తెచ్చుకున్నాం. దేశం మొత్తానికి రూ. 170 కోటు ఇస్తే, రూ. 140 కోట్లు ఒక్క ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చుకున్నాము. నా అప్పీలు ఒక్కటే, ఇంతకంటే వేరే మార్గం లేదు. వాటర్ స్ట్రక్చర్స్‌ను కట్టాం. దానివల్ల నీటిమట్టం పెరిగింది. దీంట్లో డ్రింకింగ్ వాటర్‌కు, బోర్‌వెల్స్‌కు ఇబ్బంది ఉండదు. ఈ సంవత్సరం ఎక్కడయితే బోర్‌వెల్స్‌ను ఇస్తున్నామో, అక్కడ వాటర్ స్ట్రక్చర్స్‌ను పూర్తి చేస్తున్నాము. రాబోవు సంవత్సరాల్లో కూడా ఎక్కడ బోర్‌వెల్స్ వేస్తారో, అక్కడ వాటర్ స్ట్రక్చర్స్‌ను ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో దాని కోసం దీర్ఘకాలిక ప్రణాళికలను తయారుచేసుకోవాలి. ఈ రోజు అన్నా హజారే గారిని మన రాష్ట్రానికి పిలిపించాం. వారంతా ఆంధ్రప్రదేశ్ ఆదర్శ రాష్ట్రమని అభిప్రాయపడుతున్నారు. బిల్‌గేట్స్‌ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి మన రాష్ట్రానికి ఇన్‌వైట్ చేశాం. రాష్ట్రానికి కావలసిన టెక్నాలజీస్‌ను తెప్పించుకొని, కంప్యూటర్ రంగంలో ముందుకుపోతున్నాము. రాష్ట్రానికి పనికొచ్చే ఏ కార్యక్రమమయినా, రాష్ట్రాభివృద్ధి కోసం ఎవరు ముందుకొచ్చినా వారి సర్వీసులను ఉపయోగించుకుంటున్నాం. సెంట్రల్ గవర్నమెంట్, ప్లానింగ్ కమిషన్‌కోఆపరేట్ సైంటిఫిక్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఎన్.ఆర్.ఐ.లు, సోషల్ యాక్టివిటీస్ విషయంలో అన్నా హజారే మరియు మోహన్ ధారియా, మన డిపార్టుమెంట్లు బ్రహ్మాండంగా సర్వీసు చేస్తున్నారు. ఈ రోజు దేశంలో ఉండే వాటర్ షెడ్ డెవలప్‌మెంటులో సుమారు 40 నుండి 45 శాతంవరకు ఆంధ్ర రాష్ట్రంలోనే ఉన్నాయి. అది మనందరికీ గర్వకారణం. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ మీద మీమీ నియోజకవర్గాల్లో ఈ ప్రోగ్రామ్స్ ఉన్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం, కరువు రాకుండా ఉండాలంటే ప్రజలందరినీ చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉంది. దీని గురించి డిటెయిల్స్ అన్నీ మీ వద్దకు పంపుతారు. దాని ప్రకారం ప్రజలలో చైతన్యం తేవాలని కోరుకుంటూ మీ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను.



రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య విధానం

18 ఏప్రిల్, 1998

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు ఆరోగ్య విధానానానికి సంబంధించిన స్టేట్‌మెంటును ఇస్తున్నాను. ఈ ప్రభుత్వం మానవ వనరులు, విద్య, ఆరోగ్య రంగాలకు చాలా ప్రాముఖ్యత ఇస్తున్నదని మీకు తెలుసు. విద్యారంగంలో, చాలా మార్పులు తీసుకొని వచ్చినట్లుగానే, వైద్యరంగంలోనూ చాలా మార్పులు తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో ఒక పాలసీ స్టేట్‌మెంట్‌ను మీ ముందు పెడుతున్నాను.

గడిచిన 15 ఏళ్లలో వైద్య రంగంలో మన రాష్ట్రంలో గణనీయమైన మార్పుల్ని తీసుకొని రాగలిగాం. అందుకే జీవితకాలం 58.4 సంవత్సరాల నుండి 64.5 సంవత్సరాలకు పెరిగింది. అధ్యక్షా, డెత్‌రేటు15 సంవత్సరాల మునుపు ప్రతి 1000 మంది 10.4 ఉంటే ఈ రోజు 8.3కు తగ్గింది. బర్త్ రేటు ప్రతి 1000 మంది ప్రజలకు 30.8 నుండి 22.7 కు తగ్గిపోయింది. ఈ విషయంలో మనం దేశంలో మూడవ స్థానంలో ఉన్నాం. వివరాలు నేను ఇంతకు ముందే మీకు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 1,338 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 10,568 ఉపకేంద్రాలు ఉన్నాయి. 140 సివిల్ ఆసుపత్రులు ఉన్నాయి. సెకండరీ రంగంలో చూస్తే, 17 జిల్లా ఆసుపత్రులు,

11 ఏరియా ఆసుపత్రులు, 113 సామాజిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. రాష్ట్రంలో 7వేల మంది డాక్టర్లు ఉండగా, వారు 1.5 లక్షల మందికి నిత్యం చికిత్స చేస్తున్నారు. ఇంకా పకడ్బందీగా మంచి క్వాలిటీతో వైద్యం ఇవ్వాలనే ఉద్దేశంతో అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్సులో రిలయబుల్ ప్రైమరీ హెల్త్ కేర్ ఉండాలని, మంచి బిల్డింగ్సు, ఎక్విప్‌మెంట్‌తో అప్‌గ్రేడ్ చేయాలని అనుకుంటున్నాం. క్వాలిఫైడ్ డాక్టర్సును పెట్టి ఆ కార్యక్రమాన్ని చాలా ముందుకు తీసుకుపోతున్నాం. 1995-97ల మధ్య 32 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను ఇచ్చాం. 1998-99లో ఇప్పటికే బడ్జెటులో 20 సెంటర్స్ పెట్టగా, మరో 10 ప్రైమరీ హెల్తు సెంటర్స్ తీసుకొస్తున్నాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రైమరీహెల్త్ సెంటర్స్‌లో, ఆసుపత్రుల్లో క్లీనింగ్ లేదు. వైట్స్‌వాష్, సరైన బెడ్స్, మంచాలు, ఎక్విప్‌మెంట్ లేక అవన్నీ చాల దయనీయమైన పరిస్థితిలో ఉండేవి. జిల్లాకు కోటి రూపాయలు ఇచ్చి కొన్ని రిపేరు చేయగలిగాము. అదే మాదిరిగా ఈరోజు 100 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో రౌండ్ ది క్లాక్ సర్వీసు పెట్టి, మహిళలకు, డెలివరీ కేసులలోను, ఎమర్జెన్సీ కేసుల్లోనూ ట్రీట్‌మెంట్ ఇవ్వడం కోసం రూ.3 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఇవి ఇమ్మీడియట్‌గా వస్తాయి. వీటిని అసుపత్రులు లేని రిమోట్ ఏరియాస్‌లో ఇస్తున్నాం. 1995-97లో 7 వేల మంది ప్రభుత్వ డాక్టర్స్ ఉండగా, 818 మంది డాక్టర్స్‌ను కొత్తగా రిక్రూట్ చేసుకున్నాం. 640 మంది ఎఎన్ఎంలను రిక్రూట్ చేశాం. ఈ సంవత్సరంలోగా 1,007 డాక్టర్లను రిక్రూట్ చేస్తున్నాము. జూన్ లోపల 2,952 మంది పారా మెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేస్తున్నాం. రెండూ ఒకేసారి చేస్తే సుమారు 4 వేల మంది డాక్టర్స్, పారా మెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేసినట్లవుతుంది.

ప్రస్తుతం టీబీ విపరీతంగా స్ప్రెడ్ అవుతోంది. చాలామంది బాధపడుతున్నారు. టీబీ నివారణ ప్రోగ్రాం కోసం యు.కె.ఎయిడ్ వచ్చింది. అది ఈ సంవత్సరమే లాంచ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమాలకు రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. మలేరియా కింద 10 జిల్లాలను ఐడెంటిఫై చేశాము. ఈ జిల్లాలలో రూ.60 కోట్లు ఖర్చుచేస్తున్నాం. ఈ సంవత్సరం నుంచే అది స్టార్టు చేస్తున్నాం. అడవులు ఎక్కువగా ఉన్న శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కర్నూలు, ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్, మహబూబునగర్, జిల్లాలలో మలేరియా ఎక్కువ వస్తోంది.

ఎన్ని డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేసినప్పటికీ, జనాభాను కంట్రోల్ చేయాల్సి ఉంది. 1951లో ఉమ్మడి మద్రాసఱ రాష్ట్ర జనాభా 5.7 కోట్లు కాగా, నేడు తమిళనాడులో 6 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 7.6 కోట్ల జనాభా ఉంది. జననాలను కంట్రోల్ చేయడానికి ఈ సంవత్సరం రూ.17 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కేంద్రంనుంచి వచ్చే డబ్బుతోబాటు, మరింత ఖర్చుచేసి పాపులేషన్ కంట్రోల్ చేయాలని భావిస్తున్నాం. 1997-98లో 6.3 లక్షల స్టెరిలైజేషను ఆపరేషన్సు జరిగాయి. గతంలో రూ.120 చొప్పున ఒక్కొక్క బెనిఫిషరీకి ఇచ్చేవారు. మేం ఆ మొత్తాన్ని రూ.500లకు పెంచాము. ఇప్పుడు 5, 10 నిముషాల్లో ఆపరేషను చేసే అవకాశాలున్నాయి. 1998-99లో రాష్ట్రంలో 7.5 లక్షల స్టెరిలైజేషను ఆపరుషన్స్ టార్గెట్‌గా పెట్టుకున్నాం. దీని కోసం, స్టేట్ లెవెల్, జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు వేశాం. ఈ రోజు బర్త్ రేటు 22.7/100 కాగా, ఈ

సంవత్సరంలో దానిని 21.7కి తగ్గిందాలని అనుకుంటున్నాం. ఇదే రేషియోలో పెరిగితే 2010వ సంవత్సరానికి ఏపీ జనాభా 10 కోట్లకు, పెరుగుతుంది. కానీ ఈ విధంగా కంట్రోల్ చేసుకోగలిగితే 8.3 కోట్ల వద్దనే ఉంటాం. అలా రాబోయే 12 సంవత్సరాలలో 1.7 కోట్ల జనాభాను తగ్గించే అవకాశాలున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు సహకరించి ప్రజలకు ఆదర్శంగా ఉంటూ ఫ్యామిలి ప్లానింగ్ ఇంప్లిమెంటు చేస్తూ, సమాజంలో అందరికీ ఎగ్జాంపుల్‌గా ఉండాలని, చట్టం తీసుకువస్తున్నాం. మండల ప్రజా పరిషత్తులో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉండకూడదని, ఉంటే డిస్ క్వాలిఫై అవుతారని చట్టం తెస్తాం. ఇది రెట్రాస్పెక్టివ్ కాదు. ప్రాస్పెక్టివ్‌గా వస్తుంది. ఇంకా డిసిప్లిన్ పెట్టుకుంటే బాగుంటుంది

ఫ్యామిలీ ప్లానింగులో భాగంగా, తల్లీ, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. అందుకే రీ ప్రొడక్టివ్ చైల్డ్ హెల్త్ కింద రూ 219 కోట్లు ఖర్చుపెడుతున్నాం. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ మోడరయిజేషన్ వాటికి అడిషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎ.ఎన్.ఎం. సెంటర్స్, సబ్‌సెంటర్స్‌లో రూమ్స్ నిర్మాణం, డెలివరీ రూమ్స్ కటించడం వంటివి చేస్తున్నాము. కొన్ని సెంటర్సు రిమోట్ ఏరియాస్‌లో నిర్మిస్తున్నాం. ఇవిగాక, 1,350 ప్రైమరీ హెల్త్, సెంటర్స్‌లో బిల్డింగ్స్ కట్టడానికి, ఎక్విప్‌మెంట్ అప్‌గ్రేడ్ చేయడానికి, ఇంకా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలంటే ఇవ్వడానికి రూ.250 కోట్లు, వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టులో పెట్టాము. అది ఇప్పటినుంచే స్టార్ట్ చేస్తున్నాము. ఇంకా ఎక్కువ డబ్బులు కావాలంటే ప్రొవైడ్ చేస్తాం. ఇక జన్మభూమి కార్యక్రమంలో, సబ్‌సెంటర్స్ అన్నీ రూ.34 కోట్లు ఖర్చుచేసి బిల్డింగ్స్ నిర్మించాం. ఈ సంవత్సరం ప్రైమరీ హెల్త్ కేర్ కోసం రూ.850 కోట్లు దగ్గరదగ్గరగా ఖర్చు చేస్తున్నాము. కొన్ని ప్రాంతాలలో డాక్టర్స్ హెడ్ క్వార్టర్స్‌లో ఉండటం లేదు. ఆసుపత్రులకు సరిగ్గా రావడం లేదు. సెపరేట్ రూల్సు ఫ్రేం చేసి అవసరమైతే ఒక యాక్టు తీసుకువచ్చి డాక్టర్స్ అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటాము. ట్రైబల్ హెల్త్ సెంటర్స్‌లో డాక్టర్స్ యాక్టివ్‌గా ఉండటం కోసం, అక్కడే ఉండే నిమిత్తం నెలకు రూ.1500 అదనంగా ఇచ్చే సౌకర్యం కల్పిస్తున్నాము.

ఇక సెకండరీ హెల్త్ విషయానికి వస్తే, హైదరాబాద్ నిమ్స్, ఉస్మానియాలకు ఎక్కువగా రోగులు వస్తున్నారు. సెకండరీ హెల్త్‌లో, 162 ఆసుపత్రులలో రూ.608 కోట్లు ఖర్చు చేస్తున్నాము. 2000 నాటికి మరో 40 కొత్త ఆసుపత్రులు నిర్మిస్తాం. చాలా నియోజకవర్గాలలో రూ.2 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకూ దీనిపై ఖర్చు చేస్తున్నాము. ఆసుపత్రులలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బిల్డింగ్స్ ప్రొవైడ్ చేస్తున్నాము. సుమారు 1200 మెడికల్, పారా మెడికల్ సర్వెంట్స్‌ను తీసుకుంటున్నాం. దీనివల్ల అడిషనల్‌గా బెడ్స్ 5వేల బెడ్స్ వస్తాయి. 200 బెడ్స్‌కు మించిన ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేటర్‌ను పెట్టాలని అనుకొంటున్నాము. ఇప్పటివరకూ ఈ బాధ్యతను డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్లు చూస్తున్నారు. పని ఒత్తిడితో వారు అడ్మినిస్ట్రేషన్ చేయలేకపోతున్నారు. అందువలన ఈ నిర్ణయం తీసుకొన్నాము. పెద్ద పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెట్టి డబ్బున్న వారి నుంచి నామినల్ ఫీజ్ వసూలు చేసి, దానితో పేదలకు ఉచిత వైద్యం అందిస్తాం. ప్రతి హాస్పిటల్లో వచ్చే డబ్బును పేదల ట్రీట్‌మెంట్ కోసమే వాడుతాం. ఇదంతా కంప్యూటరైజ్ చేస్తాము.

మానిటరింగ్ ఇంప్రూవ్‌మెంట్ సిస్టం పెట్టి పర్యవేక్షిస్తాం. తాలూకా హెడ్ క్వార్టర్సులోని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను స్ట్రెంగైన్ చేసి స్పెషలిటీస్‌కు కావలసిన ఎక్విప్‌మెంటు కూడా ఇస్తాము. కొన్ని ముఖ్య కేంద్రాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, ప్రైవేటు రంగంలో ఉన్నాయి. వారికి సహాయం చేయాలను ఉద్దేశ్యంతో స్పెషాలిటీస్ కేర్ కింద 34 టీచింగ్ హాస్పిటల్స్‌ను ఇంప్రూవ్ చేస్తున్నాము. దీనికోసం 8 కోట్ల 50 లక్షలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. కేన్సర్ కోసం ఎం. ఎన్.జె. ఇనిస్టిట్యూషన్‌ను హైదరాబాద్‌లో అటానమస్ బాడీగా చేశాము. అక్కడ టెలికోబాల్ట్ మిషన్‌కు కోటి రూపాయలు ఇచ్చాము. మంగళగిరిలో యార్లగడ్డ వెంకన్నచౌదరి కేన్సర్ హాస్పిటల్‌ను ఒకప్పుడు ప్రైవేటుగా పెట్టాలని ఆలోచించి, చేయలేమని గవర్నమెంటుకు చెప్పారు. అక్కడ ఒక టెలి కోబాల్ట్ మిషన్ ఎలాట్ చేశాము.

ఈ నెల నుండి వారు పని ప్రారంభిస్తారు. ఏ.పి. వెలెనెస్ బోర్డుకు కేంద్రం 10 కోట్లరూపాయలు, రాష్ట్రం పది కోట్ల రూపాయలు పెట్టాలని అనుకొన్నాము. ఇప్పుడు రాష్ట్రం ఇవ్వాల్సిన 10 కోట్లు ఇచ్చాము. కేంద్రం నుండి ట్రై చేస్తున్నాము. హార్ట్, పెద్ద పెద్ద జబ్బుల చికిత్సకు ఈ డబ్బు వాడుతాము. పెద్ద పెద్ద టీచింగ్ హాస్పిటల్స్‌ల్లో బెడ్స్ సంఖ్య పెంచాం. సూపర్ స్పెషాలిటీ బెడ్స్ 25 వేలు, ఎక్యూట్ మెడికల్ కేర్, ఇన్సింటివ్ కేర్ బెడ్స్ 30 వేలకు పెంచాం. రాష్ట్రంలో మొత్తం 10 వేల బెడ్స్ నుండి 30 వేల బెడ్స్‌గా పెంచాం. డైట్ ఛార్జీలు 10 రూపాయలు ఉండేవి. అధ్యక్షా, కొన్ని మంచి పనులు చేస్తే కొందరికి వినపడదు, కొంతమందికి అర్థం కాదు. ఆ ఛార్జీలను రూ.10 నుండి 15కు పెంచాము. ఉస్మానియా హాస్పిటలో, కార్డియాటిక్ సర్జరీ కిట్స్‌కు రూ.35 లక్షలు ఇచ్చాం. ఉస్మానియా, కర్నూలు హాస్పిటల్‌లోని స్కానింగ్ యంత్రాలకు రూ.2 కోట్లు ఇచ్చాము. నిమ్స్‌కు రూ.5 కోట్లు ఇచ్చి 50 ఎడిషనల్ పేయింగ్ రూమ్స్ ఇస్తే వయబుల్ అవుతుందని రూ.5 కోట్లు ఇచ్చాము. హెల్త్ రంగంలో ఈ మార్పులు తీసుకొని వచ్చాము. హెల్త్ ఎడ్యుకేషన్ గురించి ఆలోచిస్తే, 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఒక్క మెడికల్ సీటు కూడా పెరగలేదు. మేం కొత్తగా 120 మెడికల్ సీట్లు యాడ్ చేశాము.

తిరుపతిలో ఈ సంవత్సరం అదనంగా 50 సీట్లు వస్తాయి. పారా మెడికల్ సర్వీసులు చూస్తే, రూల్స్ లేవు. రెగ్యులేషన్స్ లేవు. గైడ్‌లైన్స్ లేవు. దీనికి జస్టిస్ రామచంద్రరాజు కమిటీ వేసి రూల్స్, రెగ్యులేషన్స్ ఫైనలైజ్ చేసి, ఈ సంవత్సరం ఎంత డిమాండ్ ఉందో పరిశీలించి ఈ ఏడాదిలోగా ప్రైవేటు సెక్టారులో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. పోస్టు గ్రాడ్యుయేట్లకు కూడా అడిషనల్ సీట్ల అవసరం ఉంది. ట్రాన్స్‌పరెంట్‌గా, అందరికీ ఆమోదయోగ్యమయిన పరిధిలో మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు ఇవ్వాలని జస్టిస్ మారుతిని ఛెర్మన్‌గా చేసి, నిమ్స్ డైరెక్టర్, ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్లతో ఈ త్రీ మెంబర్ కమిటీని వేసి నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నెల్లూరు, ఏలూరులలో కొత్త కాలేజీలు ఇస్తున్నాము. డెంటల్ కాలేజీలు నల్గొండ, వరంగల్, తిరుపతి, విజయనగరం, ఒంగోలులో ఇస్తున్నాము. అనంతపూర్ మెడికల్ కాలేజీని వేరే సొసైటీ కింద పెట్టాము. దానికి అన్ని సదుపాయాలు ఇస్తున్నాము. కాబట్టి ఈ సంవత్సరం 5 మెడికల్ కాలేజీలు, 5 డెంటల్ కాలేజీలు వస్తాయి. రాబోయే రోజులలో

జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజీ ఫేజ్ మ్యానర్‌లో వస్తాయి. రాష్ట్రంలో డ్రగ్‌పాలసీ కూడా మారుస్తున్నాము. హాస్పిటల్స్ సిబ్బందికి 5, 6 వందల కోట్ల రూపాయలు జీతాల రూపంలో ఖర్చు చేస్తున్నాము. సుమారు 30 కోట్ల మందులకు ఇచ్చాము. మొదటిసారిగా దీనిని 30 కోట్ల నుండి 60 కోట్లకు పెంచుతున్నాము. అవసరం అయితే ఇంకొక 20 కోట్లు పెంచుతాం. మెడిసిన్స్ డస్ట్రిబ్యూషన్, వినియోగంలో కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి.

అందుకే దీనిని స్ట్రీమ్‌లైన్ చేశాం. క్వాలిటీ మెడిసిన్స్, టైంలీ రిక్వయిర్‌మెంట్ డ్రగ్స్ కావాలని అనుకొన్నాము. గతంలో ఏపిలోని హాస్పిటల్స్‌కు ఎన్ని మందులు కావాలో, అవన్నీ హైదరాబాద్ నుండే పంపేవారం. ఈ సంవత్సరం ఆ పద్ధతి మార్చి వారికి ఒక పాస్‌బుక్ ఇచ్చి ఏ హాస్పిటల్‌కు ఎంత ఎలిజిబిలిటీ ఉంటుందో ఇచ్చి పాస్‌బుక్‌లో ఎంట్రీ చేశాం. అన్ని ప్రాంతాల్లో గోడౌన్లులో మెడిసిన్స్ పెట్టి కంప్యూటర్‌కు లింక్ చేసి మానిటర్ చేసి, బార్‌కోడ్ ఇచ్చి గవర్నమెంట్ ఎంబ్లమ్ పెట్టి బయట అమ్ముకొనే విధానం లేకుండా చేస్తున్నాను. ప్యాకింగ్స్ పైన కూడా కోడ్ ఉంటుంది. ఈ పద్ధతి వలన జిల్లాలో ఎన్ని మందులు ఉన్నాయో తెలుస్తుంది. టైం టు టైం ఆ మందులు పంపడానికి అందుబాటులో ఉంచుతాము. హాస్పిటల్స్‌లో మందులు లేకుంటే బయటనుండి కొనుక్కోవాలని పేషెంట్లకు చెబుతున్నారు. దీనివలన కొన్ని అపార్థాలు వస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలతో మేము ఇచ్చిన మందులు కాకుండా కొత్త మందులు వాడాలంటే 10 శాతం డిస్‌క్రిషన్ పవర్ సూపరింటెండ్‌కు ఇస్తున్నాము. ఇమ్మీడియట్‌గా కొనే అధికారం వారికి ఇచ్చా. ఇది త్వరలోనే అమలవుతుంది. ఇవన్నీ చేసినా, హాస్పిటల్స్ క్లీన్‌గా లేకపోతే, శానిటేషన్ ప్రాపర్‌గా లేకపోతే, రోగాలు పెరిగే ప్రమాదం ఉంది. హాస్పిటల్స్‌లో క్యాంటీన్, సైకిల్‌స్టాండ్, మెడికల్ షాపులు పెటుకోవాలంటే నామినేషన్‌పైన ఫేవరిజం ఇచ్చారు. అది క్యాన్సిల్ చేసి ఆక్షన్‌పెట్టి వచ్చిన డబ్బును హాస్పిటల్స్‌కు ఇస్తున్నాము. ఇది గాక, యూజర్ ఛార్జీలు వసూలు చేసి, ఆ డబ్బుతో ఆసుపత్రులు చాలా క్లీన్‌గా పెట్టాలని ఆలోచిస్తున్నాము.

హాస్పిటల్స్ క్లీన్‌గా లేకపోతే, శానిటేషన్ ప్రాపర్‌గా లేకపోతే, రోగాలు పెరిగే ప్రమాదం ఉంది. హాస్పిటల్స్‌లో క్యాంటీన్, సైకిల్‌స్టాండ్, మెడికల్ షాపులు పెటుకోవాలంటే నామినేషన్‌పైన ఫేవరిజం ఇచ్చారు.

ఇప్పటికి చాలావరకు ఇంప్రూవ్ చేశాము. ఒకవేళ స్టాఫ్ చాలకపోతే, కాంట్రాక్ట్ బేసిస్ మీద పెట్టుకొనైనా, ప్రభుత్వ హాస్పిటల్స్ పరిశుభ్రంగా ఉంచాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము ఇవన్నీ ఎడ్వయిజరీ కమిటీ అలోచిస్తుంది. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అన్నింటికీ ఎం.పి.పి.లను కమిటీ ఛైర్మన్‌గా, సెకండరీ హాస్పిటల్స్‌కు ఎం.ఎల్.ఏలను, డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు జిల్లా కలెక్టరు, టీచింగ్ హాస్పిటల్‌కు సూపరింటెండెంట్‌ను పెట్టి ఈ కార్యక్రమం చేయాలని ఆలోచిస్తున్నాము. మెంబర్స్ కాంషోజిషన్ త్వరలోనే ఫైనలైజ్ చేస్తాం. మనం రూ.850 కోట్లు ప్రైమరీ హెల్త్‌కేర్‌కు సుమారు రూ.600 కోట్లు సెకండరీ హెల్త్‌కేర్‌కు, సూపర్ స్పెషాలిటీస్ మీద సుమారు రూ.40-50 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఈ ఖర్చు సద్వినియోగం కావాలంటే, ప్రజలు, ప్రజా ప్రతినిధులూ సహకరించాలి. అందుకే అడ్వైజరీ కమిటీలను వేస్తున్నాము. 'మే'లో జన్మభూమి కార్యక్రమాన్ని

పెట్టాము ఇందులో హెల్త్‌ను ఉధృతంగా ముందుకు తీసుకుపోవాలని, ప్రజలలో చైతన్యం రావాలని, టి.బి., బ్లైండ్‌నెస్‌ను పూర్తిగా ఎరాడికేట్ చేయడానికి ఒక ప్రోగ్రామ్ తెస్తున్నాం.

డాక్టర్లు జనరల్ హెల్త్ చూడడమే కాకుండా, టి.బి., బ్లైండ్‌నెస్ ఉందేమో కూడా ఐడెంటిఫై చేయాలి. వారికి అవసరమైతూ రూ.20, 30 కోట్లు ఎక్కువ అయినా, పర్మినెంట్ ట్రీట్‌మెంట్ ఇస్తాము. అవసరమైతే ఆపరేషన్స్ చేఇస్తాము. రేపు జరగబోయే జన్మభూమి కార్యక్రమంలో 3,000 మంది డాక్టర్లు టీమ్‌గా వెళుతున్నారు ఆ డాక్టర్లను లీడ్ చేస్తూ ఒక స్పెషల్ హెల్త్ క్యాంప్ పెడతాం. టి.బి, బ్లైండ్‌నెష్‌ను స్క్రీనింగ్ కోసం రాష్ట్రం మొత్తం 13,000 పారా మెడికల్ టీమ్స్ వెళుతున్నాయి. వీరు ఐడెంటిఫై చేసిన వారికి పి.హెచ్.సి.లలో మెడిసిన్స్ ఇస్తాం. ఆపరేషన్స్ కోసం వారికి సెకండరీ హాస్పిటల్స్‌కు కానీ, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌కు కానీ, సూపర్ స్పెషాలిటీస్‌కు కానీ పంపించి సర్జరీ చేఇస్తాం. ఈ విధంగా హెల్త్ సెక్టార్‌లో చాలావరకు మార్పులు తీసుకువస్తున్నాం. ఈ మార్పులు వస్తే, కొంతవరకూ పరిస్థి బాగుపడుతుంది. ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బును సద్వినియోగం చేసేందుకు, స్ట్రీమ్‌లైన్ గురించి ఆలోచించి, అందరూ పూర్తిగా సహకరించాలని కోరుకుంటున్నాను. శాసనసభ్యులు కూడా మీ మీ పరిధిలో సహకరించాలని కోరుకుంటూ మీ అందరి దగ్గరా సెలవు తీసుకుంటున్నాను.



'ఆదరణ' కార్యక్రమం ప్రారంభ సందర్భంగా

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

వెనుకబడిన తరగతుల వృత్తి పనివారల సహాయ కార్యక్రమం 'ఆదరణ'

23 నవంబర్, 1998

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజున 'ఆదరణ' అనే కార్యక్రమం కింద చేతి వృత్తుల వారికి భారీ ఎత్తున ఆర్థిక సహాయం చేసి వారి జీవన ప్రమాణాలను పెంచాలని, లెటెస్ట్ టెక్నాలజీతో వారిని ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. అలాగే గ్రామ స్థాయిలో ప్రజలకు అధికారం ఇవ్వాలనే ఉద్దేశంతో సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి, నీటిమీదగానీ, కాలువలు రిపేర్ చేసుకొనే విషయంలోగానీ వారికి అజమాయిషీ ఇచ్చాం. అదేవిధంగా, వాటర్‌షెడ్ డెవలప్మెంట్ ద్వారా రాబోయే 10 సంవత్సరాలలో కోటి హెక్టార్లను సస్యశ్యామలం చేయాలనే కార్యక్రమం చేపట్టాం. అదేవిధంగా 40 లక్షల ఎకరాల ఫారెస్ట్ భూములిని వన సంరక్షణ సమితులకు అప్పగించి, ప్రజలచే చెట్లు పెట్టించి, తద్వారా వచ్చే ఆదాయాన్ని వారికి ఇవ్వాలని నిర్ణయించాం. అదేవిధంగా గ్రామాలలోని పాఠశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, క్వాలిటీని పెంచుకొనేందుకు అక్కడి విద్యార్థుల, తల్లిదండ్రులకు అధికారం ఇచ్చేవిధంగా, గ్రామ విద్యా కమిటీలను ఏర్పాటు చేశాం.

అదేవిధంగా మహిళల అభ్యున్నతికోసం 'డ్వాక్రా' గ్రూపుల్ని ఏర్పాటు చేశాం. మరోవైపు, యువకులకు ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయాలన్న ఉద్దేశంతో సి.ఎం.ఇ.వై. కింద గ్రూపుల్ని ఏర్పాటుచేసి, కొన్ని వేల గ్రూపులకు ఆర్థిక సహాయం అదించాం. వెనుకబడిన తరగతులకు చెందిన ఆర్టిజాన్స్‌కు అంటే.. ఎవరైతే చేతి వృత్తులు చేసుకొంటున్నారో వారి కోసం ఈనాడు 'ఆదరణ' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం పేదరికంలో ఉన్న ఆర్డిజాన్స్‌ను ఆర్థికంగా పైకితేవాలని, వారికి ఇంప్రూవ్ టూల్ కిట్స్ ఇప్పించి ప్రొడక్టివిటీని పెంచాలనేది దీని ప్రధాన ఉద్దేశం. పనికిరాని పనిముట్లతో పని చేయడంవల్ల వారి శక్తి సామర్థ్యాలు వృధా అవుతున్నాయి. అందుకే, మేలైన పనిముట్లద్వారా వీలైనంతవరకు తక్కువ శక్తితో ఎక్కువ ఉత్పత్తి చేయొచ్చు. అదేవిధంగా చేతి పరిశ్రమలలో తయారయ్యే వస్తువులకు దేశంలోనే కాకుండా విదేశాలలోనూ ఉంది. కాబట్టి క్వాలిటీ ఇంప్రూవ్ చేసినట్లయితే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఈ రోజున ఆంధ్ర రాష్ట్రంలో 7 కోట్ల 64 లక్షల జనాభా ఉంది. 1992 లెక్కల ప్రకారం 2.83 కోట్ల బీసీలుండగా, వారిలో 1.87 కోట్ల మంది చేతి వృత్తుల వారున్నారు. వారంతా ఈ 63 వృత్తిపరమైన గ్రూపుల కిందికి వస్తారు. ఏపీలో 35 లక్షల మంది చేతి వృత్తుల కుటుంబాలలోని వారు కాగా, వీరిలో 18 లక్షల మంది నేటీకి చేతి వృత్తులు చేసుకొంటూ జీవనోపాధి పొందుతున్నారు. వీరిలో 1998-99లో 4 లక్షల మందికి, 1999-2000లో 6 లక్షల మందికి ఆర్థిక సహాయం చేయాలనే కార్యక్రమం పెట్టుకొన్నాం. గత 50 సంవత్సరాలుగా చూస్తే, 2.72 లక్షల మంది చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం చేస్తే, రాబోయే రెండేళ్లలో10 లక్షల మందికి సహాయం చేస్తున్నాం.

35 లక్షల మంది చేతి వృత్తుల కుటుంబాలలోని వారు కాగా, వీరిలో 18 లక్షల మంది నేటీకి చేతి వృత్తులు చేసుకొంటూ జీవనోపాధి పొందుతున్నారు. వీరిలో 1998-99లో 4 లక్షల మందికి, 1999-2000లో 6 లక్షల మందికి ఆర్థిక సహాయం అందిస్తాం.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అదేవిధంగా, యూనిట్, కాస్ట్ గురించి కూడా బ్రేకప్ ఇచ్చాము. 2500 యూనిట్ కాస్ట్ ఉన్న పనిముట్లకు పదవవంతు అంటే 250 రూపాయలు ఆర్టిజాన్ తన షేర్ కింద పెట్టుకొంటే, పదోవంతు అంటే మరో 250 రూపాయలు లోన్ కింద ఇచ్చి మిగతా 80 పర్సెంట్, అంటే 2,000 రూపాయలు పూర్తిగా సబ్సిడీ ఇస్తున్నాం.

(అధికార పక్ష సభ్యులనుండి చప్పట్లు)

యూనిట్ కాస్ట్ 2501 రూపాయల నుంచి 5 వేల రూపాయలున్న దానిని రెండవ కేటగిరీ కిందికి తీసుకు వచ్చాం. అందులో 10 పర్సెంట్, అంటే 500 రూపాయలు వారు పెట్టుకొంటే, 20 పర్సెంట్ లోన్ కింద, 70 పర్సెంట్ సబ్సిడ్ కింద ఇప్పిస్తున్నాం. అంటే 3,500 రూపాయలు సబ్సిడీ వస్తుంది. ఇక 3వ కేటగిరి కింద రూ.5001 నుంచి రూ.10,000ల వరకు యూనిట్ కాస్ట్ ఉన్న పనిముట్లు వస్తాయి. అందులో ఆర్టిజాన్ షేర్ కింద 1500 రూపాయలు పెట్టుకొంటే, 35 పర్సెంట్ అంటే రూ.3,500లు లోన్ ఇస్తున్నాం. 50 పర్సెంట్, అంటే 5 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నాం. రూ.10,001ల నుంచి 20 వేల రూపాయల వరకు యూనిట్ కాస్ట్ వున్నవి

4వ కేటగిరి కిందికి వస్తాయి, అందులో 15 పర్సెంట్ ఆర్టిజాన్ షేర్ కింద, అంటే 3 వేల రూపాయలు పెట్టుకొంటే, 50 పర్సెంట్ అంటే 10 వేల రూపాయలు లోన్ ఇస్తారు. 35 పర్సెంట్, అంటే 7 వేల రూపాయలు సబ్సిడీ వస్తుంది. అయితే ఎవరైతే నిజమైన ఆర్టిజాన్స్ ఉన్నారో, వారే ఈ సహాయం పొందడానికి అర్హులు. బిలో పావర్టీ వున్న వృత్తిపనివారు 500 రూ.ల వరకు సహాయానికి అర్హులు. అట్లాగే, ఫ్యామిలీ ప్లానింగ్ పాటిస్తున్నవారికి, పిల్లలను స్కూళ్లకు పంపుతున్నవారికి, పచ్చదనం, పరిశుభ్రత, ఇతర సామాజిక అభివృద్ధి పనులలో పాల్గొంటున్నవారికి, జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నవారికి కూడా ప్రిఫరెన్స్ ఇస్తాము.అబ్దిదారుల సెలెక్షన్‌కు సంబంధించి గ్రామసభలు పెడుతున్నాము. ప్రతి గ్రామంలో పెట్టలేకపోతే, 3, 4 గ్రామాలకు కలిసి ఒక గ్రామసభను పెడుతున్నాము.

ఈ మధ్య టెక్నాలజీ బెటర్‌మెంటు టూల్స్ కింద ఒక ఎగ్జిబిషన్‌ను పెట్టాము. 23 జిల్లాలలో ఈ ఎగ్జిబిషన్‌ను పెట్టాము. ఒక్కొక్క ఎగ్జిబిషన్‌కు 15 వేల నుంచి 60 వేలవరకు ప్రజలు వచ్చారు. మొత్తం 7 లక్షల 50 వేల మంది అటెండ్ అయ్యారు. అదేవిధంగా, టెక్నాలజీ పనిముట్ల విషయంలో కొందరు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. మాన్యుఫ్యాక్చరింగు విషయంలో గవర్నమెంటు ఏ విధంగా చేయాలో ఆలోచిస్తోంది. ప్రతిజిల్లాలో టెక్నాలజీ కమ్ ట్రైనింగ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పెట్టాం. జిల్లాల్లోని ప్రదర్శన కమిటీలు పనిముట్ల పెట్టడం, స్మాల్ ఏజెన్సీస్ పెట్టడం, స్థానికంగానే రా మెటిరియల్‌ను ఐడెంటిఫై చేసుకుని, ట్రైనింగ్ ఇస్తున్నాం. ఆల్ ఇండియా లెవెల్లో మంచి పవర్ టూల్‌కిట్స్‌ను కూడా తెప్పిస్తున్నాము. కమిటీని థాయిలాండు పంపించాము. వారు కూడా టెక్నాలజీని తీసుకువచ్చారు. దీన్ని కూడా ఎగ్జామిన్ చేసి ప్రపంచంలోనే మెరుగైన రీతిలో పవర్ టూల్ కిట్స్‌ను పేదవారికి ఇప్పించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. హైదరాబాద్‌లో ఒక పెద్ద టెక్నాలజీ కమ్ ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ కింద ఎగ్జిబిషన్ పెడుతున్నాము. అందులో టెక్నాలజీ, పవర్ కిట్స్ ఉంటాయి. పరిశ్రమలను కూడా చూసే అవకాశం ఉంటుంది. 3-4 గ్రామాలకు కలిపి, లేదా మండలంలోని ఆర్టిజాన్స్‌ను రమ్మంటున్నాము. బృందాలుగా ఈ ఎగ్జిబిషన్‌కు గైడ్‌లైన్స్ ప్రకారం వారిని సెలెక్టు చేస్తాం. సర్పంచ్, స్థానిక సంస్థల వారిని సెల్ఫ్ హెల్ప్ ప్రోగ్రామ్‌లో ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. డిసెంబరు నెలలో వీరిని సెలెక్టు చేస్తాం. కలెక్టర్లు అందరికీ గైడ్‌లైన్స్ పంపిస్తున్నాము. తరువాత పవర్ టూల్ కిట్స్, ఎంపికలో లబ్దిదారుడికే ఆ విషయంలో ఛాయిస్ ఇస్తున్నాము. కొన్ని కొన్ని పనిముట్లు మళ్లి ఇన్‌ఫీరియర్ క్వాలిటీతో వస్తున్నాయి.

వీటిని కంట్రోలు చేయడానికి పర్‌ఫార్మెన్స్ గ్యారంటీ వన్ ఇయర్ ఇస్తున్నాం. ఒకవేళ ఎక్కడైనా, దెబ్బతిని, పనికి రాకుండా ఉంటే వాటిని రీప్లేస్ చేస్తారు. అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేస్తున్నాం. మొత్తం 4 లక్షల మందికి 1998-99లో మొత్తం రూ.251 కోట్లు ఖర్చు అవుతుంది. సబ్సిడీ కింద 100 కోట్లు ఖర్చు చేస్తున్నాము. లోన్స్ కింద రూ.80 కోట్లు, సైక్లోన్ రీహాబిలిటేషన్ కింద రూ.40 కోట్లు, బెనిఫిషరీస్‌కు రూ.32 కోట్లు మొత్తం రూ.251 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు చేస్తాం. వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో రూ.377 కోట్లతో 6 లక్షల మందిని కవర్ చేస్తాం. మొత్తం రూ.620 కోట్లు 12 నెలల్లో ఖర్చు చేసి ఈ ఆర్టిజాన్స్‌ను

అదుకొంటాం. ఇదేకాకుండా, 'డ్వాక్రా, సి.ఎం.ఇ.వై ప్రోగ్రామ్ కింద ఆర్టిజాన్స్ ప్రోగ్రామ్ మీద ఖర్చు చేసి. గ్రామాల్లో ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తున్నాం. ఎక్కడైనా మార్కెటింగ్ సమస్య ఉంటే, దీనిపై వర్కుషాప్ పెడుతున్నాం. ఈ మూడు గ్రూపులకు కలిపి ఏదైనా, ఇండస్ట్రియల్ గ్రూప్, లేదా మంచి ఏజెన్సీస్ వస్తే మార్కెటింగ్ చేయడానికి అవకాశం ఇస్తాం. చేతి వృత్తులను రాష్ట్రంలోనే కాకుండా, విదేశాలకు మార్కెట్ చేసే వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. థాయిలాండులో ఇది చాలా బాగా పనిచేస్తున్నది. మొరాకోలోని ఆర్టిజాన్స్ తయారు చేసిన వస్తువులకు మంచి క్వాలిటీ ఉండడం, వారు ఇంటర్నెట్‌లో పెట్టి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మనమూ అలా చేయగలగాలి ఆర్టిజాన్స్ ఎంపిక, శిక్షణను అన్ని నియోజకవర్గాల్లో స్టార్టు చేస్తాము. డిసెంబరు నుంచి మార్చి 30 వరకు మొదటి నాలుగు నెలల్లో 4 లక్షల మందికి సహాయం చేస్తున్నాం. పూర్తిగా ఇన్‌వాల్వ్ కావాలి. ఇక్కడి నుంచి స్టేట్ లెవెల్లో, జిల్లా లెవెల్‌లో మానిటరింగు చేయబోతున్నాం. వర్కింగ్ క్యాపిటల్ ఇప్పించడానికి, రుణాలు ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నాము. దీనిపై ఇంకా ఏమైనా సజెషన్స్ ఇస్తే తీసుకుంటాం. ఆక్యుపేషన్స్ విషయంలో మొత్తం కమ్యూనిటీస్‌ను తీసుకున్నామని ఇంతకు ముందే చెప్పాను. 33 యాక్టివిటిస్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. మిల్కు వైండింగ్, క్రీమ్ సెపరేటింగ్, స్వీట్ మేకింగ్, ఊలు స్పిన్నింగ్, గోల్డు స్మిత్, లాండ్రీగాని ఇలా 33 యాక్టివిటీస్‌ను ఐడెంటిఫై చేశాం.

యాదవ, గౌడ, అగ్నికుల క్షత్రియులు, పద్మశాలి, వడ్డెర, రజక, విశ్వబ్రాహ్మణ, దూదేకుల, కుమ్మరి, నాయీబ్రాహ్మణ, గాండ్ల, ఆరెకటిక, మేదర, పూసల, రంగరేజ్ ఇలాంటి కులాలను 15 గ్రూపులుగా ఐడెంటిఫై చేయడం జరిగింది. ఇందులో సబ్‌గ్రూపులు ఉన్నాయి. వీటిని కన్‌సిడరేషన్‌లోకి తీసుకుని ఏఏ జిల్లాలో ఎంతెంత జనాభా ఉందో, చూసి జిల్లాల వారీగా బ్యాలెన్సు చేస్తున్నాము. మన రాష్ట్రంలోని ఈ ప్రోగ్రాంను తమ రాష్ట్రాల్లో కూడా స్టార్టు చేయాలని ఆ ప్రభుత్వాల నుంచి ఎంక్వయిరీస్ వస్తున్నాయి. వారు కూడా టీమ్స్‌ను పంపిస్తున్నారు. కొంతమందికి ఇప్పుడే బాధకలుగుతున్నది.

అధ్యక్షా, ఇంట్రోడక్షన్‌లో చెప్పాను. చాలా ప్రాముఖ్యం కలిగిన విషయం కనుక స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఏపీలో బీసీ 2.83 కోట్ల మంది ఉండగా, వారిలో ఆర్టిజన్స్ సంఖ్య 1.87 కోట్లు. వీరికి బడ్జెటులో రూ.100 కోట్లు కేటాయించాను. ఇదంతా వచ్చే ఎలక్షన్ కోసం అంటున్నారు. ఒక సంవత్సరం తరువాత ఎలక్షన్ ఉంటే ఈ సంవత్సరం పెర్‌ఫాం చేయకూడదా? బడ్జెట్ ఫిగర్స్ కూడా ఇంప్లిమెంట్ చేయవద్దు అని విపక్షాలు మాట్లాడుతుంటే దానికి ఏం చెబుతాం? దీనికి బడ్జెట్ కింద రూ.100 కోట్లు ఇచ్చి ఖర్చు పెడదామని 6 నెలల నుండి ప్రిపరేటరీ వర్క్ చేస్తున్నాం. ఎగ్జిబిషన్ విజయవాడలో పెడితే వెళ్లాను. 23 జిల్లాల్లో కూడా ఎగ్జిబిషన్ పెట్టాము. ఇండియాలోని అన్ని ప్రాంతాల నుండి సమాచారం తెప్పించాము. ఎక్స్‌పర్ట్స్‌లను పిలిపించాము. వారితో డిబేట్, డిస్కషన్ చేసి, మన ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకొన్నాము. 12 నెలల్లో 625 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 10 లక్షల మంది ఆర్టిజన్స్‌కు ఆర్థిక సహాయం చేయాలనే కార్యక్రమం పెట్టుకొన్నాము. దీని కోసం బ్యాంకులతో టైఅప్ చేసుకుంటున్నాం. చిన్న వాళ్లకు సబ్సిడీ ఎక్కువ

ఇచ్చాం. పెద్ద గ్రూపులకు సబ్సిడీ ఇచ్చినా, దానికి ప్రపోర్షనేట్‌గా బ్యాంకు లోన్స్ కూడా టైఅప్ చేశాము. 4.00 లక్షలలో 2 లక్షల మందికి బ్యాంకుకు వెళ్లే పనిలేకుండా నేరుగా బి.సి. కార్పొరేషన్ వారే లోన్స్‌ను గ్రౌండ్ చేస్తారు. ఇంకొక 1.5 లక్షలు మందికి మాత్రం బ్యాంకులతో టైఅప్ చేస్తున్నాము. ఎప్పటికప్పుడు అన్ని బ్యాంకులకు టార్గెట్లు పెట్టాం. డిస్ట్రిక్ట్, స్టేట్ లెవల్‌లోనూ బ్యాంకర్ల మీటింగులు పెట్టాం.

ప్రొసీజర్ సింప్లిఫై చేయమని చాలా మంది చెప్పారు. వీలున్న మేరకు సింప్లిపై చేస్తున్నాము. డిపార్ట్‌మెంట్స్ వారినీ పిలిచి ఎక్కడా హెరాస్‌మెంట్ లేకుండా, ఎటువంటి ఆరోపణలు రాకుండా లోన్స్ ఇవ్వమని క్లియర్‌గా డైరెక్షన్స్ ఇచ్చాము. 2.5 లక్షల మందికి రూ.77 కోట్లు ఖర్చు పెడుతున్నాము. మిగిలింది మార్జిన్ మనీ కింద వస్తుంది. అదేవిధంగా 1.5 లక్షల మందికి రూ.173 కోట్లు ఖర్చు పెడుతున్నాము. కొన్నికొన్ని పవర్‌టూల్స్ వేరే రాష్ట్రాల నుండి తెప్పించాము. జర్మనీ, జపాన్, అమెరికా టెక్నాలజీలను తెప్పించి ఎగ్జిబిషన్స్ పెట్టారు. వాటికి బ్రహ్మాండమైన ఆదరణ వచ్చింది. కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి అధికారులు ఇక్కడకు వచ్చి వాటిని చూశారు. అదేవిధంగా దూదేకుల వంటి మైనారిటీ కులాలను కూడా పథకం కింద కవర్ చేశాం. ఈ క్రమంలో మైనారిటీ కార్పొరేషన్‌కు నిధులను రూ.2 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచాము. ఈ రూ.10 కోట్లకు ఆర్టిజన్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు ఖర్చుపెట్టబోతున్నాం. ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్ల ద్వారా ఖర్చు చేసే దాంట్లో చాలామంది ఆర్టిజన్స్ కవర్ కాలేదు. వారికీ బి.సి. కార్పొరేషన్ల ద్వారా లోన్స్ ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నాము. వృత్తి పనులను చేసుకునే ఆర్టిజన్స్‌ను ఈ పథకం ద్వారా కవర్ చేసి మిగిలిన వారిని ఆయా సంబంధిత కార్పొరేషన్ల ద్వారా కవర్ చేయడం జరుగుతుంది.

ఆర్టిజన్లకు చేయూతనిచ్చే కార్యక్రమాలను పకడ్బందీగా చేస్తున్నాం. దేశం మొత్తం మీద 2.5 లక్షల మందికి సంవత్సరానికి పవర్ టూల్ కిట్స్ ఇస్తే, ఏపి ఒక సంవత్సరానికి 4.00 లక్షల మందికి పవర్ టూల్‌కిట్స్ ఇచ్చింది.

వికలాంగుల కార్పొరేషన్‌లో మొన్న సబ్ స్టాండర్డ్ పనిముట్లను తెప్పించారు. అందుకే వెంటనే ఆ ఎం.డి.ని సస్పెండ్ చేసాము. ఆర్టిజన్లకు చేయూతనిచ్చే కార్యక్రమాలను పకడ్బందీగా చేస్తున్నాం. దేశం మొత్తం మీద 2.5 లక్షల మందికి సంవత్సరానికి పవర్ టూల్ కిట్స్ ఇస్తే, ఏపి ఒక సంవత్సరానికి 4.00 లక్షల మందికి పవర్ టూల్‌కిట్స్ ఇచ్చి చేతివృత్తి పనివారలను ఆదుకోగలిగాము. అలాగే, వీవర్స్ విషయం చెప్పారు. వీవర్స్ విషయంలో, ఆప్కో సంస్థకు రిబేటు కింద రూ.10 కోట్లు రిలీజ్ చేసాము. వీవర్స్ కోసం ఒక్కొక్క ఇంటికి రూ.25,000/- చొప్పున 25,000 ఇళ్లు శాంక్షన్ చేశాం. అదేవిధంగా 'రిలీజ్ ఆఫ్ మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్' కోసం అడ్వాన్స్ రూ.3 కోట్లు రిలీజ్ చేశాం. ఇది కాకుండా షేర్ క్యాపిటల్ కంట్రిబ్యూషన్ కింద రూ.15 కోట్లను ఆప్కోకు రిలీజ్ చేసామని జక్కా వెంకయ్యగారికి తెలియజేసుకుంటున్నాను. మీరు నిధులు ఇవ్వమని అడిగారు. అదనంగా నిధులాచ్చి ఇచ్చి చేనేత కార్మికులను ఆదుకోవడంకోసం ఈ కార్యక్రమాలను స్టార్ట్ చేసాము.

కొంతమంది కొన్ని వ్యక్తిం చేశాం. పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ 4 నెలలలో కంప్లీట్ చేయాలని అన్నారు. హోం వర్క్ కంప్లీట్ చేసాము. యాక్షన్ ప్లాన్ రెడీగా ఉంది. 4 నెలల్లో టూల్ కిట్స్ ఇవ్వడానికి, ప్రతి నెల రూ.1.00 లక్ష కాని, రూ.1.25 లక్షలు కాని ఇవ్వడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసాము. దీనికి కావలసిన పనిములు ఎక్కడెక్కడ ఉన్నాయో చూసి టైఅప్ చేస్తాము. జనవరి నుండి నెలకు రూ.1.25 లక్షలు ఇచ్చి, తరువాత రూ.1.00 లక్షల చొప్పున 10 నెలలలో 10 లక్షల మందికి ఇస్తాము. చాలా మంది మాట్లాడుతూ, వేరే వృత్తుల వారినీ. కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలని అన్నారు. గొర్రెల పెంపకందారులు వంటిరికీ హెల్ప్ చేయాలన్నారు.అది కూడా కన్‌సిడర్ చేస్తాం. రాజేశ్వరరావుగారు చాలా రిలవెంట్ పాయింట్ మాట్లాడారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్ కింద, గ్రామీణ ప్రాంతాలలో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయడానికి వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఈ కార్యక్రమం కింద రూ.250 కోట్లు ఈ సంవత్సరం, రాబోయే రోజులలో రూ.400 కోట్లు మళ్లీ మళ్లీ ఖర్చు పెట్టినపుడు వీరికి ప్రాపర్‌గా ట్రైనింగ్ ఇచ్చి, మార్కెటింగ్ ఎస్టాబ్లిష్ చేసి, నాణ్యత గల వస్తువులను తయారు చేసేవిధంగా వారిని తయారు చేయాలి. అందుకనే జిల్లా లెవెల్‌లో ట్రైనింగ్ కం టెక్నాలజీ సెంటర్‌ను ఓపెన్ చేస్తున్నాము. అక్కడ అన్ని పనిముట్లనూ పెడుతున్నాము. ట్రైనర్లను పెడుతున్నాము ఎవరైనా సరే, ఈ కార్యక్రమంలో చేరితే ముందుగా ఆ ట్రైనింగ్ సెంటర్‌లో క్షుణ్ణంగా ట్రైనింగ్ తీసుకున్న తరువాతనే లోన్స్ గ్రౌండ్ చేస్తాము. మళ్లీ టైమ్ టు టైమ్ అవసరమైనపుడు ఈ ట్రైనింగ్ సెంటర్‌ను ఉపయోగించుకుంటాము.

అదే కాకుండా డ్వాక్రా, సి.ఎం.ఇ.వై పథకాల ద్వారా ఆర్టిజన్లకు కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. వారు తయారుచేసిన వస్తువులను లోకల్ బజారులోకానీ, లేక వాటిని చక్కగా పాకింగ్ చేసి బయట ఎక్కడైనా మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉంది. దీనిపైన వర్క్ షాప్స్ పెడుతున్నాము. ఈ రకంగా బయట వారితో టైఅప్ పెట్టి ఎవరికైతే లోన్స్ ఇస్తున్నామో వారికందరికీ టైఅప్ పెట్టి మంచి మార్కెటింగ్ కల్పించడానికి ట్రై చేస్తున్నాము. అదేవిధంగా న్యూ డిజైన్ పెడితే బాగుంటుందని కొందరు చెప్పారు. వాటినీ క్షుణ్ణంగా పరిశీలించి రాబోయే రోజులలో అమలుచేస్తాం. గవర్నమెంట్ దీనిని ఇప్పుడే స్టార్ట్ చేసిందని కొందరు అంటున్నారు. ఇది వాస్తవం కాదు. ఎందుకంటే. 1985లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాలకోసం మొట్టమొదటగా 20 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా టాడీ టాపర్స్, చేతి వృత్తుల వారు, గీత కార్మికులు, చాకలి, కుమ్మరి, మంగలి వృత్తి పని వారలకు ఎన్నో కార్యక్రమాలు చేసాము.

ఈ రోజు ఓ విషయం ఆలోచించాలి. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ పెట్టాము. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ద్వారా 10 సంవత్సరాలలో కోటి హెక్టార్ల భూమిని అభివృద్ధిలోకి తేవాలని రూ.3,781 కోట్లతో ఒక కార్యక్రమం పెట్టుకున్నాము. కొంతమంది ఇవన్నీ జరుగుతాయా అన్నారు. రూ.847 కోట్లు ఈ కార్యక్రమానికి కేటాయించాము. ఈ రోజు రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. నూటికి 70 నుండి 80 శాతం వరకు వాటర్ షెడ్ డెవలప్‌మెంట్‌లో

పేదవారే ఉన్నారు. అలాగే సి.ఎం.ఇ.వై. పథకం కింద రూ.70 కోట్లు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం రూ.200 కోట్లు ఖర్చు పెడుతున్నాం. 20,000 గ్రూపులకు ఇస్తున్నాము. డ్వాక్రా పథకంలో అయితే 20 లక్షల మంది మహిళలున్నారు. అందులో 80 శాతం మంది దళితులు, వెనుకబడ్డ వర్గాలవారు, మైనారిటీలు, సమాజంలో అట్టడుగున ఉన్నవారు ఉన్నారు. అవసరమైతే మీరు ఒకసారి వెళ్లి చెకప్ చేసుకోవచ్చు. వన సంరక్షణ సమితుల ద్వారా ఈనాడు 15 లక్షల చెట్లను పెట్టాలని అనుకుంటున్నాము. సోషల్ వెల్‌ఫేర్ బడ్జెట్‌ను 146 శాతం పెంచాము. అదే విధంగా ఎడ్యుకేషన్ రంగంలో కూడా నిధులను పెంచాము. నేను ఆ ఫిగర్స్‌లోనికి వెళ్లడం లేదు.

ఈ ప్రభుత్వం మొదటి నుండి పేదవారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే చేస్తున్నది. నేను ఫిగర్స్ చెప్పాను. నూటికి నూరు శాతం ఇంప్లిమెంట్ అయితీరుతుంది. దీనికి ఆ పేరు కూడా అందుకే పెట్టాము. ఎన్నో దశాబ్దాలుగా కుల వృత్తులు నిరాదరణకు కనుక 'ఆదరణ' అని పేరు పెడితే, ఈ హౌస్‌లో మాత్రం నిరాదరణ తప్ప ఆదరణకు కరువయింది. స్వాతంత్ర్యం వచ్చిన 5 దశాబ్దాల నుండి వీటిని పూర్తిగా నెగ్లెక్ట్ చేశాము. ఈ విషయాన్ని ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలియచేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలు ఏ విధంగా మాట్లాడారు, కాంగ్రెస్ వారు ఏ విధంగా మాట్లాడారో చూస్తే తెలుస్తుంది. ఇన్ని సంవత్సరాలు నెగ్లెక్ట్ చేయబడిన ఈ విషయాల మీద నిరాదరణ చూపకుండా ఆదరణ చూపవలసిందిగా కాంగ్రెస్ పార్టీవారిని కోరుతూ, ఈ కార్యక్రమం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తు సెలవు తీసుకుంటున్నాను.



ఎథిక్స్ కమిటీ ఛైర్మన్‌గా
స్పీకర్ యనమల రామకృష్ణుడు

ఎథిక్స్ కమిటీ సిఫారసులు

28 నవంబర్, 1998

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు హౌజ్‌లో మనమందరం కూడా శాసనసభ్యులందరికి ఎథిక్స్ వర్తింపజేయాలని, శాసన సభలో కానీ, శాసన సభ బయట కానీ ఏవిధంగా మనమందరమూ ఎథిక్స్‌కు కట్టుబడి పనిచేయాలని సుదీర్ఘంగా చర్చించుకున్నాము. ఈ సమావేశం ఒక ప్రత్యేకమైన సమావేశం. ఈ కార్యక్రమంలో సహకరించిన అడ్వొకేట్ జనరల్ గారు, పొత్తూరి వెంకటేశ్వరరావుగారు, జస్టిస్ పాండురంగారావుగారు అందరియొక్క ప్రసంగాలు విని, శాసన సభ్యులు ఏ విధంగా స్పందిస్తున్నారో ఆలోచిస్తున్నారు.

ఇలాంటి సబ్జెక్ట్ రాజకీయాలకు అతీతంగా చర్చించుకోవాలి. చాలా మంది మాట్లాడారు. నేను గౌరవ సభ్యులందరిని అభినందిస్తున్నాను. ఎవరు మాట్లాడినా మనమందరం మన గౌరవాన్ని కాపాడుకుంటూ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. వారందరి అభిప్రాయాలతో నేను మనస్ఫూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ రోజు ఇక్కడ సమావేశమై మనమందరం కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రజలకు ఒక మంచి నాయకత్వాన్ని ఇవ్వవలసిన బాధ్యత అందరి మీదా ఉంది. నాయకత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఏదైతే మనం చెబుతున్నామో, దానిని మనం ఆచరించడం, ఒక ఎగ్జాంపుల్‌గా, ఎగ్జెంప్లరీ లైఫ్‌ను లీడ్ చేస్తూ ప్రజలను ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మనం ఆలోచించినపుడు ఇవన్నీ కూడా వ్యక్తులకు

కానీ, గ్రూపులకు కానీ, రాజకీయ పార్టీలకు కానీ అతీతంగా చేసి కొత్త పద్ధతులను ప్రవేశపెట్టాల్సి ఉంది. కొంతమంది సభ్యులైతే చాలా డిటేయిల్డ్‌గా, ఒక విధంగా చెప్పాలంటే హిస్టారిక్‌గా కొన్ని ఈవెంట్స్‌ను తీసుకుని, ప్రపంచంలో జరిగే ఈవెంట్స్‌ను కోట్ చేస్తూ, ఏ ఏ దేశాలలో ఇటువంటివి పెట్టారో చెప్పారు. మనిషి సైకాలజీ చూస్తే, ఒక్కొక్కసారి జీవితంలో తప్పటడుగులు వేసే అవకాశంఉంటుంది. ఎప్పటికప్పుడు మనసును ప్రక్షాళన చేసుకుంటూ తప్పులు జరగకుండా జాగ్రత్త పడుతూ ముందుకు పోతే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలం.

మనలో చాలామంది బాధ కలిగినపుడు టెంపుల్‌కు వెళ్లి దేవుడ్ని దర్శించి, మన తప్పులు చెప్పుకుని, క్షమించమని కోరుకుంటున్నాము. కొంతమంది రెలిజియస్ లీడర్స్ దగ్గరకు వెళుతున్నారు. సభలో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు కానీ, రెలిజియస్ లీడర్ దగ్గరకు పోయినపుడు అహాన్ని చంపుకుని, తాను చేసిన తప్పులను చెప్పుకుంటున్నారు. అక్కడ కూడా వారికి క్రమశిక్షణతో ఉండాలని, నిజాన్ని మాట్లాడమని, పేదవారికి సహాయం చేయాలని, మనస్సాక్షిగా ఉండాలనే చెబుతున్నారు. మనం అటువంటివి చాలా శ్రద్ధగా వింటున్నాం. మనశ్శాంతి లేనపుడు అక్కడకు వెళుతున్నాము, తిరిగి ఇక్కడకు వస్తున్నాం. మొత్తం మారామని చెప్పడంలేదు కానీ, కొంత మారుతున్నాం. మళ్లీ ఇక్కడ మామూలుగానే ఉంటున్నాం. మళ్లీ బాధ వేస్తే మళ్లీ గుడికో, గోపురానికో లేకపోతే రెలిజియస్ లీడర్స్ దగ్గరకో వెళుతున్నాం. ఇది నిరంతరంగా జరుగుతున్నది. ఈ రోజు సమాజంలో చూస్తే, మీరందరూ చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. రాజకీయ విలువలు పడిపోయాయి. స్వాతంత్ర్యం కోసం మన నాయకులు ఏ విధంగా పోరాడారో అవన్నీ గుర్తు తెచ్చుకోవడం, ఇప్పటికీ మాట్లాడుకోవడం చేస్తున్నాము. ఆనాటి నాయకుల స్ఫూర్తిని ప్రతిక్షణం జ్ఞాపకం చేసుకుంటున్నాము. అయితే రాను రాను రాజకీయ విలువలు పడిపోతున్నాయి. అలాగే ఇన్‌స్టిట్యూషన్స్ దెబ్బతిన్నాయి. ప్రభుత్వాలు దెబ్బతిన్నాయి. అదే విధంగా శాసన సభలో విలువలు పడిపోయాయి. ఈ రోజు చాలా మంది మాట్లాడారు. తాత్కాలికంగా ఆలోచిస్తే, ఎవరో ఒకరిద్దరు దౌర్జన్యంగా గెలుస్తున్నారని, మనం కూడా అలాగే చేయడం సరికాదని మాట్లాడడం జరిగింది. అయితే వెంటనే అలా కాదని కొంతమంది ఖండించడం కూడా జరిగింది. డబ్బులతోనే రాజకీయం ముడిపడితే, ఇక కొంతమంది కోటీశ్వరులే రాజకీయాలు చేస్తారు. అదే విధంగా రౌడీయిజంతో రాజకీయాలు చేసే మాటైతే కొంత మంది రౌడీలు పెత్తనం చేసే పరిస్థితులు వస్తాయి. కొంతమంది డ్రిఫ్ట్ అయ్యే పరిస్థితులున్నాయి.

కొన్ని రాష్ట్రాలలో ఇంకా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలుగుతున్నాము. అయితే, ఈ రోజు ఆలోచిస్తే, సరియైన సమయంలో ఈ డిస్కషన్‌ను మీరు పెట్టారని భావిస్తున్నాను. ఎందుకంటే ఇంకా ఫర్దర్‌గా డ్రిఫ్ట్ కాకుండా ఇవన్నీ స్టాప్ చేయాలి. నైతిక విలువలు పూర్తిగా పతనం అయ్యేలా ఉన్నాయి కాబట్టి ఇక్కడ దీని గురించి మాట్లాడుకోవడం చాలా అవసరం. ప్రజలను ఆ దారిలో తీసుకుపోవడం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉపయుక్తంగా ఉంటుంది. రాజకీయాలు కలుషితమయ్యే పరిస్థితులున్నాయి. రాజకీయాలలో క్రిమినలైజేషన్ పెరుగుతోంది. అవినీతి ఆరోపణలూ వస్తున్నాయి. అందుకే ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఇటీవల వేరే

దేశాలలో కూడా ప్రజల అభిప్రాయాలు మారుతున్నాయి. ఉదాహరణకు, యు.కె.లో 1985లో ఒక సర్వే చేస్తే, ఎం.పీ.లు బాగా ఆనెస్ట్‌గా ఉన్నారా అంటే 46 శాతం మంది చెడ్డవారున్నారని. 42 శాతం మంది నీతి నిజాయితీలకి కట్టుబడి పనిచేస్తున్నారని చెప్పారు. 46 శాతం మంది. **Most of the M.P.s make a lot of money by using public offices improperly.** 1994 నాటికి 42 శాతం కాస్తా, 28 శాతానికి పడిపోయింది. యునైటెడ్ స్టేట్స్ చూసినట్లయితే 1960లో 80 శాతం ప్రజలు ప్రభుత్వం బాగా ఉన్నదని చెబితే, 1990కి వచ్చేసరికి 15 శాతం మాత్రం ప్రజలే ప్రభుత్వాలు బాగా పనిచేస్తున్నాయనే పరిస్థితి వచ్చింది. ప్రపంచ మొత్తం విలువలు పడిపోతున్నాయి. అందుకే పార్లమెంట్‌లో, శాసన సభలో విలువలు ఏ విధంగా కాపాడాలి అనే ప్రయత్నం జరుగుతోంది. ఈనాడు అందరం డబ్బులు సంపాదిస్తున్నాము. కానీ, ఇది శాశ్వతం కాదని అందరికీ తెలుసు. కానీ, తాత్కాలిక ప్రలోభాలకు గురవుతున్నాము. ఈనాడు చాలా మంది మాట్లాడుతూ, మన పెద్దలందరిని స్మరణకు తెచ్చారు. మంచిపని శాశ్వతంగా ఉంటుంది గానీ తాత్కాలిక ప్రయోజనం కోసం చేసేది ఉండదు. సెల్ఫ్‌లెస్‌నెస్‌ని ప్రమోట్ చేయాలని, ఇంటిగ్రిటీ, ఆబ్జక్టివిటీ, అకౌంటబిలిటీ, ఓపెన్‌నెస్, హానెస్టీ, లీడర్‌షిప్ పెంచుకోవాలని నోలాన్ కమిటీలో స్పష్టంగా చెప్పారు. దానిమీద ఆలోచిస్తే, ఇంకా ఏమి చేయాలనేది తెలుస్తుంది.

అంటే ఒక మంచి విషయంలో అందరూ ఒకటిగానే మాట్లాడుతున్నాము. ప్రతిపక్ష పార్టీ వారయినా, రూలింగ్ పార్టీవారయినా అందరమూ ఒకటే మాట్లాడుతున్నాము. వ్యక్తిగతంగా మాత్రం చాలా డ్రిఫ్ట్ అవుతున్నాము.

ఎం.ఎల్.ఏ.లను ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ఒపీనియన్ అడిగితే 216 మందిలో 200 మంది వరకు డిస్‌కషన్ వద్దు అని అన్నారు. 85 శాతం మంది అది మంచి పద్ధతి కాదని అన్నారు. అంటే ఒక మంచి విషయంలో అందరూ ఒకటిగానే మాట్లాడుతున్నాము. ప్రతిపక్ష పార్టీ వారయినా, రూలింగ్ పార్టీవారయినా అందరమూ ఒకటే మాట్లాడుతున్నాము. వ్యక్తిగతంగా మాత్రం చాలా డ్రిఫ్ట్ అవుతున్నాము. స్వార్థం మూలంగా గతంలో చెప్పిన మాటలు పోతున్నాయి. నేను నచ్చినట్లు చేస్తాను, మిగిలినవారంతా మాత్రం నీతిగా ఉండాలని కోరుకొంటున్నారు. అది మనం కంట్రోల్ చేస్తే, చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈనాడు యాంటీ సోషల్ ఎలిమెంట్స్, రౌడీయిజం, రేప్‌లు చేసే వ్యక్తులు, ఒకశాతమో, రెండు శాతమో ఉంటారు.

కానీ, వారిని కంట్రోల్ చేయలేకపోతున్నాము. అందుకే ఇవన్నీ ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. ఏ విషయంలోనూ దెబ్బతినే పరిస్థితి లేకుండా ఎథిక్స్‌ని ప్రమోట్ చేయాలి. ఇది చాలా ముఖ్యం. 50 సంవత్సరాలుగా రూల్స్ రెగ్యులేషన్ కాంప్లికేట్ చేసుకుంటూ వచ్చాము. డిస్‌క్రెషనరి పవర్స్ ఉపయోగించుకుంటూ వచ్చాము. ప్రజలకు మనం ట్రాన్స్‌పరెంట్‌గా ఏమీ చెప్పలేక పోతున్నాము. ప్రొసీజర్స్‌ని సింప్లిఫై చేసి ట్రాన్స్ పరెంట్‌గా ప్రజలకు చెప్పగలిగి, మెరిట్‌ని ప్రమోట్ చేయాలి. ఎం.ఎల్.ఏలు కొంత మంది మాట్లాడుతూ చాలావరకు మా సమస్యలు పరిష్కారం కాలేదు.

దీని వల్ల బాధగా ఉందని అన్నారు. అందుకే అసెంబ్లీలో చెబుతున్నామని అన్నారు. సమయం ఎక్కువ కావాలని అంటున్నారు. ఇది వాస్తవం. రెండు, మూడు నెలలు అసెంబ్లీ సమావేశాలు జరుపుతాము. అయితే, బయట కూడా మనం పర్ ఫార్మెన్స్ చేయాలి. లేకుంటే ఆ సమస్యలు పరిష్కారం కావు. ఈ రెండిటనీ బ్యాలెన్స్ చేసుకోవాలి. కొన్ని దేశాల్లో నేను చూస్తున్నాను. అభివృద్ధి చెందిన దేశాలలో అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజా ప్రతినిధులు అడగడం లేదు. అధికార యంత్రాంగమే అన్నీ చేస్తున్నారు. డ్రైనేజ్, వాటర్, రోడ్ మొదలగు పనులన్నీ వారే నిర్వహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు మంచి యాక్ట్స్ తీసుకు రావడం, పబ్లిక్ రిలేషన్స్ పెట్టుకోవడం, తప్పులేమయినా ఉన్నట్లయితే పార్లమెంట్‌లో, లెజిస్లేచర్‌లో చర్చించడం జరుగుతుంది. ఇక్కడ రానురానూ ప్రతి పనినీ మినిస్టర్ చేయాలనే అభిప్రాయానికి వచ్చాము. వాల్యూస్ అన్నీ పడిపోవడానికి ఇదొక కారణం. లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారి వారి పనులు వారు చేసుకునేలా చేయాలి.

ఈనాడు కానీ, నేడు ప్రతి పనికి అందరూ నాయకుల వద్దకు వచ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రజలలో ఎక్స్‌పెక్టేషన్స్ పెంచాము. మనం చేయలేని పనులు నెత్తిన పెట్టుకునే పరిస్థితి వచ్చింది ఇదంతా మనం ఆలోచించాలి. వీలయినంతవరకూ మనం సన్మానాలు, పెద్ద పెద్ద పూలమాలలు, బ్యానర్స్ కట్టడం, లావిష్ డిన్నర్‌లు, పార్టీలు ఇటువంటివి తగ్గించాలి. ఎవరో ఒకరు వీటికి డబ్బులు ఖర్చు పెట్టి. మన నుంచి ఏదో ఒక లాభాన్ని ఆశిస్తారుతప్ప మరొకటికాదు. చాలా మంది ఎం.ఎల్.ఏలు తాము అసెంబ్లీ ఎన్నికలకు బాగా ఖర్చుపెట్టి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని చెప్పారు. నేటి ప్రతిపక్ష పార్టీ మరొకసారి ఎన్నికలలో గెలవడం, రూలింగ్ పార్టీలు విపక్షానికి రావటం జరుగుతోంది. డబ్బే ప్రధానం అనుకుంటే, రూలింగ్ పార్టీ శాశ్వతంగా రూలింగ్ పార్టీగానే ఉండాలి. అపోజిషన్ పార్టీ అపోజిషన్‌లోనే ఉండాలి. అయితే మనం ఎక్కువగా ఆత్రపడి ఇంకా పది, ఇరవై లక్షలు ఎక్కువ పెడితే ఓట్లు ఎక్కువగా వస్తాయనే ఆలోచనతో డబ్బులు విపరీతంగా ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చాము. ప్రజలు నీతి నిజాయితీగా ఉన్నారని కొంతమంది అన్నారు. అవును ప్రజలు మారలేదు. ఎక్కడో ఒకరో, ఇద్దరో తాత్కాలికంగా డబ్బులు తీసుకొని ఓటు మాత్రం వారికి ఇష్టం వచ్చినవారికి వేసే సందర్భాలు ఉన్నాయి. మనమే టెమ్ట్ అవుతున్నాము. ఆవేశం వస్తోంది. కొంత ఆశ పెరుగుతోంది. ఈ డబ్బుని వృధా చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. మంచి సంప్రదాయాలను ప్రవేశపెడితే ప్రజలలో గౌరవం పెరుగుతుంది.

ఈనాడు ఇటువంటి సంప్రదాయాలను పిల్లలకు ముందు నుండే అలవాటు చేయాలి. మనం వాల్యూస్ పెంచితే అవి వారి మనసులో నాటుకుని తప్పకుండా సమాజంలో మార్పు వస్తుంది. దానికి మనం నాంది పలకాలి. ఆ విధమయిన మోరల్ వాల్యూస్‌ని తీసుకుని రావాలి. ఇక్కడ 294 మంది ఎం.ఎల్.ఏస్ ఉన్నారు. మనం మారితే అధికార యంత్రాంగం మారుతుంది. చాలామంది నా వద్దకు వచ్చి నాకు 'అవుట్ ఆఫ్ ది వే' పనులు చేసిపెట్టమని అంటారు. కొంతమంది ఎం.ఎల్.ఏలు మేము లెటర్స్ పెట్టకపోతే ఎలా అని అంటున్నారు. వాస్తవంగా వత్తిడి అనేది ఉంటుంది. ఇచ్చే లెటర్ ఏ పనికి ఇస్తున్నామో ఆలోచించాలి. వ్యక్తిగతంగా జెన్యూన్ ప్రాబ్లమ్ అయితే కాదనము. కొంతమంది రికమెండేషన్స్ తీసుకువచ్చి రూల్స్‌ని వయిలేట్ చేయమంటే

అప్పుడు ఆలోచించాలి. చాలా మంది ఫండమెంటల్ రైట్స్ గురించి మాట్లాడారు. కానీ, ఫండమెంటల్ డ్యూటీస్ గురించి అందరమూ మర్చిపోయాము. పాపులారిటీ కోసం రైట్స్ గురించి మాట్లాడితే ప్రజలు కొంత కాలం మాత్రమే సపోర్ట్ చేస్తారనేది వాస్తవం.

అధ్యక్షా, ఫండమెంటల్ డ్యూటీస్, ఫండమెంటల్ రైట్స్‌ని మన పెద్దవాళ్లు ఆలోచించే రాజ్యాంగములో నిర్వచించారు. ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలని ఫండమెంటల్ డ్యూటీస్‌లో తెలిపారు. ఇంతకుముందు శ్రీ పీ.వీ. రంగారావుగారు చాలా చక్కగా మాట్లాడారు. ఆయన ఇంట్లో వేదాలు, పురాణాలు, రామాయణం, భారతం చదివారేమోగాని చాలా చక్కగా ప్రతి పాయింట్ అనలైజ్ చేసి చెప్పారు. రాజులు ఆ రోజుల్లో ఎలా పరిపాలించింది, ప్రజలకు అనుకూలంగా ఏవిధంగా చేసింది చెప్పడం జరిగింది. ఇటువంటివే మనరిలిజియన్ లీడర్స్ కూడా చెబుతున్నారు. ఖురాన్, బైబిల్, రామాయణం ఇటువంటివన్నీ మంచి చేయమనే చెప్పాయి. నేను వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ రోజు మనం చర్చించిన అంశాలన్నీ ఆదర్శంగా తీసుకోవాలి. కొన్ని సమయాల్లో ఇబ్బందులు వచ్చినా వెనుకాడకుండా మనసాక్షిగా పనిచేయాలి. మనం ఎం.ఎల్.ఎ.లుగా, మంత్రులుగా ఉన్నాము. బాధ్యతతో బయటకు వెళుతున్నాము. హౌజ్‌లో ఎట్లా ఉండాలి? బయట ఎట్లా ఉండాలి? ఏ వాల్యూస్ మనం అనుకొంటున్నామో అవి మనసావాచా నిర్వహిస్తే తప్ప ఈ మార్పు సాధ్యం కాదు. ప్రతి మనిషిలోనూ, మంచి, చెడు రెండూ ఉంటాయి. మంచి చెపుతూ ఎవరైనా తప్పుచేస్తుంటే ఒకటికి 10 పర్యాయాలు చెప్పి వారి దారిని మళ్లించాలి. దురదృష్ట మేమంటే, ఎవరైతే చెడుచేస్తున్నారో వారే అగ్రెసివ్‌గా మాట్లాడుతున్నారు. మంచి మాట్లాడేవారు 90 శాతం ఉన్నా, వారిని మాట్లాడనివ్వడం లేదు. చెడుచేసే వారు రెండు, మూడు శాతం ఉన్నా, వారే అగ్రెసివ్‌గా మాట్లాడుతుంటే ప్రజలలో ఒక నెగిటివ్ అట్మాస్ఫియర్ క్రియేట్ ఔతోంది.

మంచిని ఎంత ఎక్కువగా ప్రోత్సహించితే, అతంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడగలము. రాఘవ రెడ్డిగారు మాట్లాడుతూ మనం చూస్తుండగానే కొందరు కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని, వారిని చూసి మరి కొంతమంది టెంప్ట్ అవుతున్నారని చెప్పారు. ఎక్కడెతే ఇల్లీగల్‌గా మనీ సంపాదిస్తున్నారో అటువంటివారిని చేయాలి. అటువంటి వ్యక్తులపై కన్నువేయాల్సి ఉంది. అది చేయగల్గినప్పుడే కొంతవరకు మనం కంట్రోల్ చేయగలుతాము. మనం ఈ ప్రొసీడింగ్స్‌ని లైవ్ టెలికాస్ట్ చేస్తున్నాము. దీనివల్ల మంచి ఉంది, చెడూ ఉంది. ఒక మంచి ఉద్ధేశ్యంతో మనం దీనిని పెట్టాము. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, 'అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ని చూసి' అసెంబ్లీలోనే ఈ విధంగా కొట్టుకొంటున్నారు, మేమూ పంచాయితీ లెవెల్లో అలానే చేస్తాం అని కొందరు భావించే ప్రమాదవ ఉందన్నారు. నేడు సమాజంలో మంచి సినిమాలు వస్తున్నాయి, చెడు సినిమాలూ వస్తున్నాయి, చెడు సినిమాలు చూసిన తరువాత పిల్లలు వయిలెన్స్, క్రైమ్, సెక్స్ తదితరాలకు అలవాటుపడే ఛాన్స్ ఉంది. టి.వి.ల వల్ల కూడా మంచీ, చెడూ రెండూ ఉన్నాయి. వీటిని పరిశీలించినప్పుడు ఏ విధంగా చేస్తే, బాగుంటుందనేది మీరు మానిటర్ చేయాలని కోరుతున్నాను. చాలామంది సభ్యులు మాట్లాడుతూ 'ఇగో' విషయం చెప్పారు.

ఆ ఇగోతోనే మనం పోతున్నామని చెప్పారు. మన జీవితాలు శాశ్వతం కాదు. పోయేటప్పుడు మనం సంపాదించింది తీసుకుపోవడం లేదు. ప్రజాప్రతినిధులుగా మనం సబ్మిసివ్‌గా ఉంటేనే రాణించగలుతాము. సింప్లిసిటీతో, క్రమశిక్షణతో మనం ప్రజలకు సేవ చేయాలని కోరుతున్నాను. ఈ సభలో చాలామంది ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకొని, ఎన్నికల్లో డబ్బులు ఎక్కువగా ఖర్చుపెట్టకుండా ఎన్నికైనవారు చాలామంది ఉన్నారు. శ్రీ యతిరాజారావుగారు 28 సంవత్సరాలుగా ఎం.ఎల్.ఎ.గా ఉన్నారు. శ్రీ విఠల్‌రెడ్డిగారు 5 పర్యాయాలు ఎం.ఎల్.ఎ.గా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. వారికి వయస్సుమీద పడుతున్నప్పటికీ, నేటికీ ఉత్సాహంగా ఒక మంచి ఉద్దేశ్యంతో ప్రజలకు మేలు చేస్తున్నారు. ఇటువంటి వ్యక్తులను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు. శ్రీ గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, కులం తదితరాలు చెప్పడం జరిగింది. తాత్కాలికమైన రాజకీయాల కోసం ఏదో నాలుగు ఓట్లు పడతాయని కుల మీటింగ్స్ పెట్టడం, వారిని రెచ్చగొట్టడం తదితరాలు చేస్తే సమాజంలో డివిజన్స్ వస్తాయి.

దీనిని కంట్రోల్ చేయాలి. సామాజిక న్యాయం చేయడం మనందరి బాధ్యత. కానీ, కొంతమంది ఇలా చేసి పబ్బం గడుపుకొందామని అనుకోవడం మంచిది కాదు. కొందరు ఎలక్ట్రోరల్ రిఫామ్స్ తేవాలని చెప్పారు. అది వాస్తవం. నేడు మూడు నాలుగు నెలలకొకసారి బై ఎలక్షన్స్ వస్తున్నాయి. నేను ముఖ్యమంత్రి అయిన పిదప మూడు సంవత్సరాలలో రెండుసార్లు పార్లమెంట్ ఎలక్షన్స్ వచ్చాయి. ప్రతి ఎలక్షన్స్ మూడు, నాలుగు నెలలు జరుగుతుంది. ఓట్లు వస్తే మెజారిటీ పెరిగిందినీ, ఓట్లు తగ్గితే ప్రజాభిమానం కోల్పోయారని డిస్కషన్స్ వస్తున్నాయి. ఈ ఎలక్షన్స్ తరచూ రావడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించి పోతున్నాయి. జిల్లా యంత్రాంగం సరిగా పనిచేయలేకపోతోంది. కంప్లీట్‌గా డీవియేషన్ వస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రపోర్షనేట్ రిప్రజంటేషన్ కావాలనీ, కొందరు చెప్పారు. 50 సంవత్సరాలుగా మనం ఒక పద్ధతి ప్రకారంగా రాజకీయాల్లోకి వెళ్లాము. కానీ కొన్ని అడ్డంకులు, ఇబ్బందులు వచ్చాయి.

వాటిని అధిగమించి ఎలా ముందుకు పోతామన్నది ఆలోచించాలి. సభ్యులు డి.ఎల్. రవీంద్రరెడ్డి మాట్లాడుతూ, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి గురించి చెప్పారు. వారు తన బట్టలను సంచిలో పెట్టుకొని నియోజకవర్గం అంతా తిరిగి చేసినప్పుడే ఆయనకు డిపాసిట్ దక్కనివిధంగా పరాజయం పొందాడని చెప్పారు. కానీ, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారికి ఉన్న ప్రజాదరణ, సింప్లిసిటీ, ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ మనందరికి గుర్తుంటాయి. గెలుపు ఓటములు వేరియస్ ఫ్యాక్టర్స్‌పై ఆధారపడి ఉంటాయి. వ్యక్తిత్వం మాత్రమే శాశ్వతంగా ఉంటుంది. వెంకటరామరాజుగారు చాలా డిఫిడెంట్‌గా మాట్లాడారు. ప్రజలందరూ కరెక్ట్ అయినారని చెప్పారు. మనం పనిచేసినా లాభం లేదన్న విధంగా చెప్పారు. ఇది వాస్తవం కాదు. కానీ ఒక్కోసారి అనిపిస్తుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. వెంకటరామరాజు: సార్, నేను ఆ విధంగా చెప్పలేదు. ఎలక్షన్స్ వచ్చినప్పుడు వారు ఆ విధంగా కోరుకొంటున్నారని చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మనం ప్రజలను ఆ మాదిరిగా తయారుచేశాము. ప్రజలకు, నాయకులు డబ్బులు ఇచ్చినా, వారు అవి తీసుకొని ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తున్నారు మనం డబ్బులు ఇచ్చి తృప్తి పడుతున్నాము. ఓట్లు పడితే అవి, డబ్బు వల్లే అని అనుకొంటున్నాము. కానీ ఇది వాస్తవం కాదు. కోదండరెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం హడావిడిగా బిల్స్‌పాస్ చేసుకొంటోంది అన్నారు. అవును మనం అటువంటి పరిస్థితి తెచ్చుకొంటున్నాము. మనం ప్రతి అంశానికీ కేటాయించుకొంటున్నాము. కానీ అయినప్పటికీ దానిని ఫాలో కావటం లేదు. మనం సక్రమంగా డిస్కస్ చేసుకొంటే ఈ సమస్యలు రావు. ఎవరెవరు ఎంతెంత సమయం తీసుకొన్నదీ గౌరవ స్పీకర్ గారి దగ్గర రికార్డులు ఉన్నాయి. పరిశీలించండి. బిల్లులపై మనం ఎక్కువ సమయం కేటాయించుకోలేకపోయాము. మనం మంచి పనులు చేస్తే, మంచి ఫలితం ఉంటుంది. మంచి అడ్మినిస్ట్రేషన్ వస్తుంది. రూల్స్ అన్నీ కరెక్టుగా వస్తాయి. దానివలన ప్రజలకు కూడా మంచి ఫలితాలు వస్తాయి. కానీ, మనం అలాచేయడం లేదు.

అందువలన మనం అలాచేసేందుకు ఆలోచించాలనీ, కొంచెం మనల్ని మనం బ్యాలెన్స్ చేసుకోవాలని కోరుతున్నాను. నేనూ మీలాంటి వ్యక్తినే. మార్పు నా దగ్గరనుంచే రావాలి. మన అందరిలోనూ రావాలి. తప్పు జరిగితే, దానిని సరిదిద్దుకోవాలి. వాస్తవానికి రాజకీయాల ప్రక్షాళన గురించి వాస్తవాలను మాట్లాడాలి. ఈ రోజు రాజకీయాలన్నీ కలుషితమై, ప్రజలలో రాజకీయాలంటే అసహ్యం ఏర్పడే పరిస్థితి వచ్చింది. కనుక మనమందరం డిసిప్లిన్‌ను అలవరచుకోవాలని, అందుకు ఈ ఎథిక్స్ కమిటీ ఒక నాంది కాగలదు. ప్రపంచంలోనే ఇండియా అతి పెద్ద డెమొక్రాటిక్ కంట్రీ. ఈ రోజు రెగ్యులేటెడ్ మార్కెటు ఉంది. ఈ రోజు ఈస్ట్ ఏషియన్ ఎకానమీస్‌ను కొలాప్స్ అయినాయి. చైనా, ఇండియా ఎకానమీస్ మాత్రమే స్టేబుల్‌గా ఉన్నాయి. మన దగ్గర రాజకీయ సమస్యలు ఉన్నా, మన స్ట్రెంగ్త్ వల్ల గ్రోత్ రేట్‌లో ముందుకు పోయాం. మనకు బిగ్గెస్ట్ మార్కెట్ ఉంది. వనరులు ఉన్నాయి. హ్యూమన్ రిసోర్సెస్ ఉన్నాయి. ఏ దేశానికీ లేని వనరులు మనకు ఉన్నాయి. మనం ఆలోచిస్తే, కష్టపడి ఆదర్శప్రాయంగా ఉండి పని చేయాలి.

ఈ దేశ పురోభివృద్ధికి కృషిచేయాలి శాసనసభ్యులు అందరం క్రమశిక్షణతో ఆదర్శప్రాయమైన లైఫ్‌ని లీడ్‌చేసి రాష్ట్ర నాయకత్వాన్ని పటిష్టం చేసినట్లయితే ప్రజాలంతా మనల్ని ఫాలో అవుతారు. పేర్లు చెప్పను గానీ, అలాంటివారు ఈ శాసనసభలో చాలామంది ఉన్నారని తెలియజేస్తున్నాను. ఈ రోజు వారు, తమ నియోజకవర్గాలలలో ఏది చెప్పినా నమ్మే పరిస్థితులు ఉన్నాయి. కానీ, ప్రజలు ఎప్పుడూ మంచిని మంచిగా, చెడును చెడుగా చూస్తున్నారు. కొన్ని కొన్ని సందర్భాలలో మంచిని ప్రోత్సహించాలన్నా, అల్టర్నేటివ్ లేక పరిస్థితులు తారు మారయి ఆ వ్యక్తి, ఓడిపోవడం జరుగుతుంది తప్ప మంచిని మంచిగానే చూసే పరిస్థితే ఉంది. ప్రజలు ఎప్పుడూ తప్పుచేయరు. మనమందరం ప్రజాస్వామ్యంలో ఉన్నాము కనుక ప్రజాస్వామ్యం కొరకు, ప్రజలకొరకు పనిచేసి, దేశ పురోభివృద్ధిని, పురోగతిని చూడవలసిన బాధ్యతను కలిగి ఉన్నాము. ఈ ఎథిక్స్ కమిటీని అసెంబ్లీలో పెట్టినందుకు మనస్ఫూర్తిగా మీ అందరినీ అభినందిస్తూ, ఈ కార్యక్రమానికి సహకరించినందుకు ప్రభుత్వం తరఫున నా అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.



మొక్కలు నాటే
కార్యక్రమ ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమం

17 మార్చి, 1998

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అందరికీ యాక్సెప్టబుల్‌గా ఉంటే చెప్పండి. 20వ తేదీ నుండి 'క్లీన్ అండ్ గ్రీన్' అనే కార్యక్రమం పెట్టాము. ఇది పాలసీ కాదు. మిమ్ములను అపీల్ చేయాలని అనుకొన్నాను. మీరు ఒప్పుకొంటే చేస్తాను.

అన్నిటికంటే ముఖ్యంగా శానిటేషన్ చూసినట్లయితే ఇండివిడ్యుయల్ లెట్రిన్స్ లేనందువల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కొన్ని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా కోస్టల్‌లో అయితే అక్కడి మహిళలు ఎంతో అవస్థపడుతున్నారు. అందుకే ఈ పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో శానిటేషన్ కింద మొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపడుతున్నాం. ఈ రోజు రాష్ట్రమంతటా 12,77,608 మరుగుదొడ్లను నిర్మించాలనే కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. రూరల్ ఏరియాలో 2,56,049 కంప్లీట్ చేశాం, అర్బన్ ఏరియాస్‌లో 63,402 కంప్లీట్ చేశాం, మొత్తం కలిపి 3,19,451 మరుగుదొడ్లను కంప్లీట్ చేశాం. దీనికి ఎక్స్‌పెండిచర్ రూరల్‌కు రూ. 70 కోట్లు రిలీజ్ చేశాం. అర్బన్ ఏరియాకు రూ. 21.33 కోట్లు రీలీజ్ చేశాం. టోటల్‌గా రూ. 91.33 కోట్లు రిలీజ్ చేశాం. మొత్తం ఈ కార్యక్రమం కింద రూ. 319 కోట్లు డబ్బు శాంక్షన్ చేశాం. ఈ

మరుగుదొడ్ల కార్యక్రమాన్ని రాబోయే ఆరు నెలలలో కంప్లీట్ చేయాలని, రూ.319 కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయించాము. ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని పట్టణాలలో కానీ, టౌన్స్‌లో కానీ, మేజర్ పంచాయతీలలో కానీ చేస్తున్నాం. మనకు మంచి వాటర్ బాడీస్ ఉన్నాయి. గతంలో వాటిని మనం డ్రింకింగ్ వాటర్ కొరకు ఉపయోగించే వారం.

ఈరోజు అవన్నీ పొల్యూట్ అయిపోయాయి. ఎందుకంటే మరుగుదొడ్ల నుండి, డ్రైయిన్స్ నుండి కనెక్ట్ చేయడం వల్ల అవి పొల్యూట్ అయి, ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. ఇవన్నీ కూడా ప్యూరిఫై చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆ చెరువులన్నీ రిపేర్ చేయడానికి కూడా ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. చెట్లు నాటే కార్యక్రమాన్ని భారీ ఎత్తున తీసుకుంటున్నాం. పోయిన సంవత్సరం 18 కోట్ల నర్సరీలను డెవలప్ చేశాం. ఈ సంవత్సరం 28 కోట్ల నర్సరీలను డెవలప్ చేయడానికి ఒక కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. స్టూడెంట్స్ తదితరులు, ఒక ర్యాలీని కాండక్ట్ చేస్తున్నారు. ఆవిధంగా వాళ్ల ప్రాంతాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవడమే కాకుండా ఆ ప్రాంతంలోని ప్రజలందరినీ చైతన్యవంతులను చేయడం జరుగుతోంది. 90 వేల ర్యాలీస్‌ను ఇప్పటివరకు కండక్ట్ చేశాం. దీనికి ఒక నిర్దిష్టమైన టార్గెట్‌ను పెట్టుకుంటున్నాం. ఈ కార్యక్రమం ప్రకారం, మనం నెక్ట్స్ మిలీనియంలోకి ఎంటర్ అవుతున్నాం. కాబట్టి రాబోయే 2000 సంవత్సరం నాటికి రాష్ట్రమంతా పరిశుభ్రంగా ఉండాలి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప, ఇది సాధ్యం కాదు. అందుకే ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొనాలని, ప్రజాప్రతినిధులకు లీడరిషిప్ ఇవ్వాలని, అధికారులు ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధిగా ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. పిల్లలకు ఇప్పటికే పచ్చదనం-పరిశుభ్రత పైన కొన్ని పాఠ్యాంశాలు చేర్చాం. బుక్స్ కూడా ప్రింట్ చేసి ఇచ్చాం. ఒక్క గవర్నమెంటు బిల్డింగ్ గతంలో స్కూల్ బిల్డింగ్ కానీ, వైట్ వాష్ చేసే పరిస్థితి లేకపోతే, ఇప్పుడు అన్ని బిల్డింగ్స్ వైట్ వాష్ చేయించాం. ప్రతి సంవత్సరం జనవరి మొదటివారంలో ఈ బిల్డింగ్స్ అన్నీ వైట్‌వాష్ చేయమన్నాం. ఒకవేళ ఎక్కడయినా కొన్ని మిగిలిఉంటే రాబోయే ఏప్రిల్ జన్మభూమిలో అవన్నీ కంప్లీట్ చేస్తున్నాం.

పచ్చదనం-పరిశుభ్రత పైన కొన్ని పాఠ్యాంశాలు చేర్చాం. బుక్స్ కూడా ప్రింట్ చేసి ఇచ్చాం. ఒక్క గవర్నమెంటు బిల్డింగ్ గతంలో స్కూల్ బిల్డింగ్ కానీ, వైట్ వాష్ చేసే పరిస్థితి లేకపోతే, ఇప్పుడు అన్ని బిల్డింగ్స్ వైట్ వాష్ చేయించాం.

ఈ కార్యక్రమాలన్నీ పెట్టుకుంటూ మనం ముందుకు పోయాం. పెద్దపెద్ద హాస్పిటల్స్‌లో కూడా గార్బేజ్, హాస్పిటల్ వేస్ట్ వంటివి డిస్పోజ్ చేయడానికి కొన్ని ప్రొబ్లమ్స్ వస్తున్నాయి. వాటి డిస్పోజ్ కోసం ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని తయారుచేస్తున్నాం. వెహికల్స్ పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోతున్నది. దీనివల్ల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి వస్తోంది. ఈ వెహికల్స్ కాలుష్యాన్ని నివారించడం కోసం తనిఖీలు చేయించడం, ఎక్కడయితే అటువంటి వెహికల్స్ ఉన్నాయో వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేయిస్తూ ముందుకుపోతున్నాం. అన్ని జిల్లాలలో కూడా కలెక్టర్లకు కోటి రూపాయలు ఇచ్చి ఎక్కడ ఈ కార్యక్రమాలకు డబ్బు అవసరమయితే ఆ డబ్బు

ఖర్చు పెట్టమని చెప్పాం. అర్బన్ ఏరియాస్‌లో గ్రౌండ్ వాటర్ టోటల్‌గా డిప్లీట్ అయ్యే పరిస్థితి వచ్చింది. అందుకే యూనివర్సిటీస్ గానీ, పెద్ద పెద్ద ఏరియాస్‌లో గానీ వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ తీసుకోమంటున్నాం. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ తీసుకొని ఇంప్రూవ్ చేయగలిగితే గ్రౌండ్‌వాటర్ పెరుగుతుంది. దీనివల్ల గ్రీనరీ వచ్చే అవకాశముంటుంది. మిగిలిన ప్రాంతాల్లో కూడా రెయిన్‌వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను బిల్డప్ చేయమంటున్నాం. రోడ్డు కానీ, కామన్ ఏరియాలు కానీ, చిన్నచిన్న ప్రదేశాల్లో ఈ కార్యక్రమాన్ని చేయమంటున్నాం. ఇండివిడ్యుయల్ హౌసెస్‌లో కూడా రెయిన్ వాటర్ హారెస్టింగ్ స్ట్రక్చర్స్ చేయమని ప్రోత్సహిస్తున్నాం. పోయిన సంవత్సరం ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేశాం కానీ, ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఇంకా పెద్ద ఎత్తున తీసుకోవాలని ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని తయారుచేసుకుంటున్నాం. నేచర్‌ను మనం ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరముంది. భావితరాలకు మనం ఎంత సంపద ఇచ్చామని కాదు, వారందరూ ఆరోగ్యంగా ఉండే మంచి సమాజం, మంచి వాతావరణాన్ని మనం ఇవ్వవలసిన అవసరముంది. ఈ కార్యక్రమానికి కావలసిన నిధులను ప్రొవైడ్ చేశాం.

కానీ, నిధుల కంటే ముఖ్యంగా ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరముంది. అది వస్తే చాలావరకు ఈ సమస్య పరిష్కారమవుతుంది. ఈ కార్యక్రమానికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నది. అందుకనే ప్రతి నెలా ప్రజలకు గుర్తుండే విధంగా మేము వారికి మళ్లీ రిమెండ్ చేయాలనే ఉద్దేశంతో ఈ మూడవ శనివార రోజున ఈ కార్యక్రమాన్ని భారీయెత్తున నిర్వహిస్తున్నాం. దీనివల్ల ఫలితాలు కుడా బాగా వస్తున్నాయి. అయితే మనం సక్సెస్ సాధించామని చెప్పలేను గానీ, ఇప్పటికయితే ఒక ట్రెండ్‌సెట్ అయింది. అన్ని స్కూల్స్, కాలేజీలు బాగవుతున్నాయి. ఈరోజు ఎల్‌మెంటరీ స్కూల్స్ బిల్డింగులు అన్నిటికీ కాంపౌండ్‌వాల్స్ కట్టమన్నాం. దానికి క్యాటిల్ ట్రాప్స్ పెట్టి, పశువులను లోపలికి రానివ్వకుండా చర్యలు తీసుకోమన్నాను. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కానీ, కమ్యూనిటీ రెఫరల్ హాస్పిటల్స్ అన్నింటికీ కాంపౌండ్ వాల్స్ కట్టి క్యాటిల్ ట్రాప్స్ పెట్టమన్నాం. హైదరాబాద్‌లోని కార్పోరేట్ హాస్పిటల్స్ అన్నింటిలో కూడా గార్డెన్స్ పెట్టడం కోసం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకిచ్చాం.

ఆ విధంగా మిగిలిన సిటీస్‌లో కూడా ఎక్కడ టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయో వాటన్నిటినీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌కు ఇచ్చి గార్డెన్స్ పెట్టడం, ల్యాండ్ స్కేపింగ్ చేయడం చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనే కాకుండా, ప్రైవేట్ పీపుల్‌ను కూడా మోటివేట్ చేసి వారిలో కొంత చైతన్యం తెచ్చి ఈ పచ్చదనం-పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. గౌరవ శాసనసభ్యులు మీమీ నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాలు డెవలప్ చేయాలని, ప్రజలందరిలో చైతన్యం తీసుకురావాలని, రేపు రాబోయే 20వ తారీకు మూడవ శనివారం రోజున మీరందరూ ఇందులో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. లోకల్ బాడీస్, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, విద్యార్థులు, ఎంప్లాయిస్, ప్రజలు, ఇండస్ట్రీస్ వీరంతా కదిలి చేపట్టాలని ఈ కార్యక్రమాన్ని తమ కార్యక్రమంగా భావించి ఒక ఉద్యమ స్ఫూర్తితో విజ్ఞప్తి చేస్తూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.



స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలను
వివరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

స్వర్ణాంధ్రప్రదేశ్ మా ఎజెండా

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

15 నవంబర్, 1999

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు స్వర్ణాంధ్రప్రదేశ్ ఎజెండాకు సంబంధించి ఇస్తున్నాము. ఇందులో విజన్ 2020 డ్రాఫ్ట్ డాక్యుమెంట్, 1999 జనవరి స్టేట్‌మెంట్ నెలలో దీనిని రిలీజ్ చేయడం జరిగింది. ఈ విజన్ డాక్యుమెంట్ చూస్తే చాలా క్లియర్‌గా ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలన కోసం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ఉద్దేశించిన డాక్యుమెంట్ ఇది. ఇందులో హానెస్టీని, డిసిప్లిన్‌ని, హార్డ్‌వర్క్‌ను ప్రమోట్ చేస్తూ నెక్స్ట్ మిలినియంలో ఒక నాలెడ్జ్ సొసైటీని తయారు చేయడం కోసం ఏ విధంగా పని చేయాలో స్పష్టంగా చెప్పడం జరిగింది. అందరూ కలిసికట్టుగా, టీమ్ స్పిరిట్‌తో పని చేసి ఈ విజన్‌ను ఎచీవ్ చేయాలని అనుకోవడం జరిగింది. ఎన్.ఆర్.ఐ.లు అల్ ఓవర్ ద వరల్డ్ చాలా బాగా పని చేసుకుంటూ పేరు ప్రతిష్టలే గాకుండా డబ్బులు సంపాదించుకుంటున్నారు. వేరే దేశాల వారితో సమానంగా, వారికంటే ఇంకా బాగా పని చేసే పరిస్థితిలో ఉన్నారు.

ఆ విధంగా మన దేశంలో కూడా ఒక మంచి వాతావరణాన్ని క్రియేట్ చేయగలిగితే తప్పకుండా స్వర్ణాంధ్రను ఎచీవ్ చేయగలుగుతామనే ఉద్దేశ్యంతోనే విజన్ 2020ని తీసుకురావడం జరిగింది. విజన్ 2020లో చాలా స్పష్టమైన ఫెనాన్షియల్ టార్గెట్స్ పెట్టుకున్నాము.

అంతేగాకుండా, ఈ రోజు ప్రపంచం మొత్తం ఎన్నో ఇన్నోవేషన్స్, వస్తున్నాయి. టెక్నాలజీస్ మారుతున్నాయి. మారిన పరిస్థితుల దృష్ట్యా ఒక సంవత్సరం కరువు, ఒక సంవత్సరం వరదలు, ఒక సంవత్సరం నార్మల్ రెయిన్‌ఫాల్ వస్తున్న వాటిని దృష్టిలో పెట్టుకుని మనం అనుకున్న టార్గెట్‌ను ఏ విధంగా ఎచీవ్ చేయాలనేది చర్చించుకుని ప్రజలను సమాయత్తం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ విజన్ 2020 డాక్యుమెంటు తయారు చేయడం జరిగింది. ఇదే గాకుండా గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలను జన్మభూమి కార్యక్రమం కానీ, ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో, ప్రైమరీ హెల్త్‌లో ఏ విధంగా సర్వీస్ పెంచాలనే విషయాల మీద ఎన్నో కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది.

అదే మాదిరిగా ఈ రోజున స్వయం సహాయక సంఘాల ద్వారా ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో వాటర్ రివర్స్ ఇనీషియేషన్ కానీ, వన సంరక్షణ సమితులు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలు, డి.ఆర్.డి.ఎ, డ్వాక్రా, సి.ఎం.ఇ.వై. స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీలు, మదర్స్ కమిటీలు, ఇలాంటివన్నీ కూడా ప్రమోట్ చేసి బెనిఫిషరీస్‌ను ఇన్వాల్వ్ చేసి డబ్బులు మిస్‌యూజ్ గాకుండా త్వరితగతిన రిజల్ట్స్ తెచ్చుకోవడం కోసం ఏర్పాటు చేశాము. అదే మాదిరిగా ఈరోజు వీకర్ సెక్షన్స్ మహిళల కోసం చేయూత, దీపం, ఆదరణ, ముందడుగు, ఆపద్బంధు అనే కార్యక్రమాలు పెట్టుకుని ముందుకుపోతున్నాము. అదే మాదిరిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని కూడా భారీ ఎత్తున అన్ని రంగాలలో ఉపయోగించుకుని ఎకౌంటబిలిటీ తేవడం, అదే మాదిరిగా త్వరితగతిన ఇన్ఫర్మేషన్‌ను గ్యాదర్ చేసుకుని ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని తీసుకుంటున్నాం. ప్రపంచమంతా కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వచ్చిన తరువాత గ్లోబల్ విలేజ్‌గా తయారు అయింది.

1. A draft Vision 2020 document was released in January this year. It is the culmination of our desire to make our state the foremost state in the country in terms of growth, equity and quality of life. It is the reflection of our dream that our state should be a state where poverty is totally eradicated that every man, woman and child in the state should have access not just to basic minimum needs but to all the opportunities to lead a happy and fulfilling life and that Andhra Pradesh people must emerge as a knowledge and learning society, built on values of hard work, honesty, discipline and collective sense of purpose. This is a formidable challenge and the Government is deeply conscious of it. However, I strongly believe that if there is a shared vision, and the people work unitedly with sincerity of purpose, any goal can be achieved. Our own sisters and brothers, non-resident Indians have proved that, given an opportunity, Indians are second to none in the world in achievement. There fore, I am confident that we can attain the standards of living and quality of life of some of the developed countries of today, if only the people have a shared vision.

2. The basic thrust of the Vision document is to make develorment totally sustainable Over the last four years Government have launched sev-

eral initiatives. The Janmabhoomi Programme embodies the priciples of voluntarism, participation, transparency, accountability and promotes excellence in all walks of life. The quality and the reach of our primary education and primary health care delivery systems have been improved. Self-help groups in many sectors have been actively promoted and expanded. The developmental effort of the Government has a distinct bias in favour of women and disadvantaged groups. The use of Information Technology in Government to deliver a transparent, accountable and responsive interface to the common man has been deepened and broadened. However, several sweeping changes of a fundamental nature are redefining the context and challenge of development. Globalisation is throwing up exciting opportunities for development initiatives. Information Technology is shrinking distances and croding borders and time. With the advent of the knowledge society the remotest village has the possibility of tapping a global store of knowledge beyond the dreams of any one living a century ago, and more quickly and cheaply than any one imagined possible only a few decades ago, Distance education offers the potential to extend learning opportunities to millions who would otherwise be denied a good education.

3. Vision 2020 has set ambitious goals for us. It tries to telescope into one generation what it took decades and possibly centuries, for other societies and other countries to achieve. But the new technologies of today, be it in the field of information and communication, biotechnology, delivery of health and education, or in a variety of other fields, provide opportunities that earlier societies did not have. Besides, learning from the experiences of others, it is possible to leapfrog over several stages of development. What is needed is a paradigm shift in thinking of growth and development. The future need not, indeed cannot, be allowed to be a linear extrapolation of the past. The Government does not wish to limit achievement by not dreaming big and not aspiring high.

4. While policies pursued so far have yielded good results in the past. In the present context, they require to be analysed and refined further. Concurrently, new programmes and policies are to be formulated with timebound action plans. All departments have to clearly articulate their departmental policy. Policies in the fields of agriculture and live stock, information technology, sanitation and safe drinking water, rural road development, sports etc., have to be formulated. Zero-based budgeting and rationalisation of tax structure need to be implemented. Keeping the Vision 2020 document and the promises made to the people as goal, departmental plans and village/habitation-wise Plans, require to be developed with full participation of all

stakeholders in a totally transparent manner. This way the whole state would be inspired and stirred to action.

5. With Vision 2020 as the instrument, Janmabhoomi as the spirit and Swarna Andhra Pradesh as the goal, to analyse current programmes and policies and to articulate new departmental policies and programmes with Lime bound action plans in the above context, Government have coustituted 12 Cabinet Sub Committees. These Cabinet Sub-Committees will deal with people's participatory programmes, Natural Resource Development, Human Resource Development. Employment Generation Schemes, Welfare Schemes, Women Empowerment policy, Prices of essential commodities and disaster Management, strengthening of local bodies, Reforms for Infrastructure Development, Peace and harmony, Use of electronic Media, and Administrative reforms. A conference with all ministers, senior officers was held recently. Another workshop with the members of Cabinet sub-committee and convenors was also conducted in the state Institute of human resource Development. Each Department covered by the above sub committees will prepare a working paper which will be discussed with all their functionaries working at various levels and finally incorporate their suggestions in that a status paper.

   The status paper will be placed before the stake holders, elected representatives, citizen groups, concerned experts in the field, voluntary organisations the and local bodies for debate and discussions. The suggestions received in different forums will be incorporated and each department will prepare five year action plan keeping the State Vision in view with a separate annual action plan indicating the goals to be achieved under each parameter, and establish mechanism for monitoring and evaluation of such achievements. Micro-Plans will be prepared involving students and faculty members from the Colleges and Universities for each habitation and ward having more than two hundred population indicating the present situation, the natural and human resources available and target for achievement under each parameter annually and quarterly which will enable achieving the goals set in Vision 2020. The above exercise will be completed within the coming 4 to 6 weeks.

I request all the members to actively associate themselves in this exercise and give their valuable suggestions. Let us commit ourselves to this Agenda of Swarna Andhra Pradesh. Jai Hind Jai Janmabhoomi.



లొంగిపోయిన తీవ్రవాదులతో
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అభివృద్ధికి శాంతి భద్రతలు కీలకం

రాష్ట్రంలో తీవ్రవాదుల కార్యకలాపాలపై వివరణ

03 ఏప్రిల్, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్ర శాసనసభలో తీవ్రవాద సమస్య గురించి మనం సపరేట్‌గా మాట్లాడుకోవడం జరిగింది. ఈ సమస్య ఈ రోజు వచ్చింది కాదు. గడిచిన 30, 35 సంవత్సరాలుగా ఈ సమస్య ఉంది. ఇప్పుడే హోం మినిస్టరుగారు మొత్తం డిటెయిల్స్ చెప్పారు. ఇక్కడ ఉన్నటువంటి గౌరవ శాసనసభ్యులు డీటెయిల్స్ అన్నీ మాట్లాడారు. ఈ రోజు ఒకసారి చూస్తే ఈ సమస్య ఒక రాజకీయ పార్టీ, సమాజంలో కొంతమంది వ్యక్తులకు సంబంధించినది కాదు ఇది మొత్తం సమాజానికి సంబంధించినది. అందరమూ ఉదయం నుంచి సాయంత్రం వరకు లా అండ్ ఆర్డర్ ఉంటేనే రాష్ట్రం ప్రగతిని సాధిస్తుంది. లా అండ్ ఆర్డర్ లేకపోతే, రాష్ట్ర ప్రగతి సాధ్యం కాదు అని అందరం మాట్లాడుతున్నాము. ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలు ఏవయితేఉన్నాయో ఆ ప్రాంతాల్లో ఈ సమస్యను సోషియో ఎకనమిక్ ప్రాబ్లంగా ట్రీట్ చేసి, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం గురించి మాట్లాడతారు. పేదరికం ఉండే ప్రతిచోటా తుపాకీతో రాజ్యం వస్తుందనుకుంటే, పేదరికాన్ని ఏ విధంగా నిర్మూలించాలనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాలలో తిరగకుండా ఉంటే, ఏ విధంగా సమస్యలు పరిష్కారం అవుతాయో ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఎవరయినా మంచి ఎం.ఎల్.ఏ, మంచి ప్రజాప్రతినిధి ఆ ప్రాంతంలో మంచిపేరు తెచ్చుకుంటే వారిని చంపుతున్నారు ఆ ప్రాంతానికి ఎవరూ రాకపోతే మేము ఇక్కడ వున్నాము అని వారు చెప్పే పరిస్థితి వస్తోంది. 1990 నుండి 2000 సంవత్సరం వరకు 20 మంది బిజెపి నాయకులను, కార్యకర్తలను వారు చంపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు 67 మందిని, తెలుగుదేశం పార్టీకి సంబంధించి 48 మందిని చంపారు. సి.పి.ఐ వారిని తొమ్మిది మందిని, సి.పి.ఐ (యం) వారిని 12 మందిని, అదర్స్ 72 మందిని చంపడం జరిగింది. మొత్తం 226 మంది ముఖ్యమైన నాయకులను ఈ మధ్యకాలంలో చంపడం జరిగింది. అదే మాదిరిగా కులవివక్షతను కూడా మనం ఎనలైజ్ చేయవలసిన అవసరం ఉంది. ఇంతకు మునుపు వారు మాట్లాడినట్లు భూస్వాములను, పెద్ద పెద్ద వారిని మాత్రమే చంపుతున్నారనడం వాస్తవం కాదు. గత పది సంవత్సరాల కాలంలో షెడ్యూల్డ్ కులాలవారిని 116 మందిని, షెడ్యూల్డ్ తెగలవారిని 158 మందిని చంపారు, బీసీలను 1,298 మందిని, ఓసీలను 433 మందిని మొత్తంమీద 2,010 మందిని గత పది సంవత్సరాల్లో చంపడం జరిగిందని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఆస్థుల విధ్వంసం విషయం తీసుకుందాము. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ప్రజలందరూ ట్యాక్స్ కడుతున్నారు. ట్యాక్స్‌ల ద్వారా వచ్చే డబ్బుతో ప్రభుత్వ ఆస్తులను మనం పెంపొందించుకుంటున్నాము. ఒకవైపు పేదరికం గురించి మాట్లాడుతూ, పేదరిక నిర్మూలన కోసం పాటుపడతామని చెప్పిన వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే తిరిగి ప్రజలే ట్యాక్స్ చెల్లించవలసి ఉంటుంది. దీనివల్ల పేదరికం పోతుందా అని వారిని అడుగుతున్నాను. గత పది సంవత్సరాల్లో 748 ఆర్.టి.సి. బస్సులను తగలబెట్టారు. ఆర్.టి.సి. బస్సులలో ఎవరు తిరుగుతున్నారంటే పేదలు తిరుగుతున్నారు. రేపు ఆర్.టి.సి. బస్సు ఛార్జీలు పెరిగితే, పేద ప్రజానీకమే కట్టే పరిస్థితి ఉంది. బస్సులు లేకపోతే పేదలే అవస్థ పడతారనే విషయం తెలియజేసుకుంటున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో టెలీ కమ్యూనికేషన్స్ కోసం టెలిఫోన్ ఎక్సేంజెస్ డెవలప్ చేస్తే. 183 ఎక్సేంజెస్‌ని ధ్వంసం చేశారు మొత్తం 3,358 ఆస్తులను ధ్వంసం చేశారు. ఆ ఆస్తుల విలువ రు.112.17 కోట్లు. ఈ ధ్వంసం చేసినవన్నీ ప్రభుత్వ ఆస్తులనే విషయం తెలియజేసుకుంటున్నాను. 1990 నుండి 2000 సంవత్సరం వరకు గడచిన పదేళ్ల కాలంలో 1,557 మంది నక్సలైట్లు చనిపోయారు ఈ మధ్య ల్యాండ్‌మైన్స్ పెడుతున్నారు. మాధవరెడ్డి గారిని చంపింది రిమోట్ కంట్రోల్ గల ల్యాండ్‌మైన్ ద్వారానే. కొన్ని కొన్ని ప్రాంతాలలో రోడ్డు వేసేటప్పుడే ల్యాండ్‌మైన్స్ పెట్టి ముఖ్యమైన నాయకులు ఆ రోడ్డు గుండా పోతే చంపే పరిస్థితికి వస్తున్నారు. దీనిపై ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలకు వీరు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యం పోతే తిరిగి ఎలాంటి అరాచకాలు వస్తాయో ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే మనం యిక్కడ కూర్చున్నాము. ముఖ్యమంత్రిగానీ, మంత్రులుగానీ, ఎవరు తప్పుచేసినా నిలదీసే పరిస్థితిలో ఉన్నాము. ప్రజాస్వామ్యం ద్వారా కాకుండా తీవ్రవాదుల చర్యల వల్ల ఏ విధంగా ఎకౌంటబిలిటి వస్తుందని అడుగుతున్నాను. డెమోక్రసీలో తప్పు జరిగితే అడిగే అవకాశం ఉంది.

ఆ విధంగా నిలదీసి అడిగే అవకాశం ఉన్నా ఇంకా తప్పులు జరుగుతున్నాయి. గత పది సంవత్సరాల్లో ల్యాండ్‌మైన్స్ పేల్చిన ఇన్సిడెంట్స్ 109 జరిగాయి. వీటిమూలంగా 178 మంది పోలీసులు చనిపోయారు, 222 మందికి గాయాలయ్యాయి, సివిలియన్స్ 50 మంది చనిపోగా, 59 మందికి గాయాలయ్యాయి. ఈ విధంగా తీవ్రవాద కార్యకలాపాలు రాష్ట్రంలో విపరీతంగా పెరుగుతున్నాయి. మాధవరెడ్డి గారిని మొదలుకొని గత శాసనసభలో సభ్యునిగా ఉన్న పురుషోత్తమరావుగారిని కూడా వీరు చంపడం జరిగింది. ఆయన చాలా బాగా పనిచేసిన వ్యక్తి, శ్రీపాదరావుగారు ఇక్కడ స్పీకర్‌గా ఉన్నారు. ఆయన ఎవరికీ ఎలాంటి హానీ తలపెట్టలేదు. అటువంటి వ్యక్తిని చంపారు. మాగుంట సుబ్బరామిరెడ్డి ఎం.పి.గా ఎన్నో మంచిపనులు చేస్తూ ముందుకుపోతూ ఉంటే ఆయన్ను చంపారు.

బుడ్డా వెంగళరెడ్డిగారు, ఎక్స్ ఎం.ఎల్.ఏ.ను చంపారు హయగ్రీవాచారిగారిని అంత పెద్ద వయసులో చంపారు. నర్సయ్యగౌడ్‌ను, మైసయ్యగౌడ్‌ను (బి.జె.పి. ప్రత్యేక కార్యదర్శి)ని చంపారు. పోలీసు ఆఫీసర్స్‌ను చంపారు, పరదేశీ నాయుడిని, ఉమేష్ చంద్రను, బుచ్చిరెడ్డిని, బాల సుబ్రహ్మణ్యంను, ఈ రకంగా ముగ్గురు డి.యస్.పి.లను, ఇద్దరు యస్.పి.లను, ఒక డిఐజిని చంపారు. ఇప్పుడే ఆర్మూర్ ఎం.ఎల్.ఏ. గోవర్ధన్‌గారు మాట్లాడారు వారిమీద రెండుసార్లు ఎటాక్ జరిగింది. గోవర్ధన్ గారూ, మీ నియోజకవర్గంలో పనులు జరగలేదని కాదు. మీ నియోజకవర్గంలో గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో రు.46 కోట్లతో పనులు ప్రారంభించాము. కరెంట్ విషయం మీరు చెప్పారు 220 కె.వి. సబ్‌స్టేషన్ భీమగల్‌లో పనిచేయడం జరుగుతోంది. రామారంలో 220 కె.వి. సబ్‌స్టేషన్ పని జరుగుతోంది. 33/11 కె.వి. సబ్‌స్టేషన్స్ చంగల్, వోచర్, నడిగూడ, గోనుగుప్ప, రామన్నపేట, దుబ్బాకలో ఐదు ఉన్నాయి. రు.33 కోట్లు ఇరిగేషన్ కొరకు ఖర్చు చేస్తున్నాము. ముత్యాలవాగు రిజర్వాయర్ ఒక కోటీ 36 లక్షల రూపాయలకు, వుప్పిడి వాగు రు.78 లక్షలకు కంప్లీట్ చేయడం జరిగింది. పంచాయతీరాజ్ రోడ్స్ పని చాలావరకు జరిగాయి. రు.2 కోట్లతో ఇరిగేషన్ వర్క్స్, పంచాయతీరాజ్ రోడ్స్‌కు రు.10 కోట్లు, డ్రింకింగ్ వాటర్ కొరకు రు.4 కోట్లు. ఇవి కాకుండా చాలా డెవలప్‌మెంటల్ వర్క్స్ మీ నియోజక వర్గంలో జరుగుతున్నాయి.

ఒక విధంగా ఆలోచిస్తే ఆర్మూరు కాస్తో, కూస్తో మెరుగైన నియోజకవర్గంగా భావించవచ్చు. అక్కడ చెతన్యవంతమైన రైతాంగం ఉన్నారు. భారతదేశం అంతటికీ కూరగాయలు రవాణా చేసే పరిస్థితి ఆర్మూరులో ఉంది. అభివృద్ధి కార్యక్రమాలు లేకుంటే ఇవన్నీ జరుగుతున్నాయా? నక్సలైట్లు కేవలం సాకుగా ఉపయోగించుకుంటున్నారు. మనం సరిగా మాట్లాడలేకపోతున్నాము, సరిగా చెప్పలేక పోతున్నాము. అభివృద్ధి కార్యక్రమాలు జరిగేవరకు ఈ దమనకాండ జరగవలసిందేనా? అని అడుగుతున్నాను. 30 సంవత్సరాలుగా జరుగుతోంది మీరందరూ చూశారు. మాధవరెడ్డి గారిని చంపారు. మాధవరెడ్డిగారికి, వారికి వ్యక్తిగతంగా ఏమి సంబంధం అని అడుగుతున్నాను. ఆయన ఒక మంచి వ్యక్తి, 24 గంటలు పేద ప్రజల కోసం పనిచేశారు. నేను చెప్పిన వ్యక్తులందరూ ప్రజల కోసం పనిచేశారు. వారందరినీ చంపారు. ప్రజలకోసం ఎవరు పని చేస్తారో, ప్రజలతో ఎవరు సన్నిహిత సంబంధాలు పెటుకుంటారో వారందరినీ, ఈ విధంగా హత్య చేస్తూ

భయభ్రాంతులను చేస్తూ ఉన్నారు. ఈ విషయం మీద ఈ హౌస్‌లో మన మందరం ఆలోచించవలసిన అవసరం లేదా అని మీ అందరినీ అడుగుతున్నాను. వారు చెప్పినట్లు వినకపోతే చంపుతామంటున్నారు. మీరూ ఆలోచించండి. నాకు, వారికీ విరోధం ఉందా? అద్వానీకి వారికి విరోధం ఉందా? మేము ఎందుకు హిట్ లిస్టులో ఉన్నామని అడుగుతున్నాను. రాంజీ అనే వ్యక్తి హిట్ లిస్టులో బాబు, అద్వానీ ఉన్నారు, వారిని చంపుతాము అనే పరిస్థితి వస్తే ఏమి చేయాలని అడుగుతున్నాను. మాకు ఎవరిమీదా కోపం లేదు ద్వేషం లేదు. ఆయన కేంద్రంలో హోంశాఖా మంత్రి. నేను రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నాను.

ఈ రాష్ట్రంలో, దేశంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయాలి. పేద ప్రజలకు శాంతిభద్రతలు ఇవ్వాలి. అప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయనే ఉద్దేశంతో వున్నాము. ఈ రోజు ప్రపంచం మొత్తం మీద ప్రజలు శాంతిని కోరుతున్నారు. అభివృద్ధి కోరుతున్నారు. ప్రజలకు భద్రత ఇవ్వవలసిన బాధ్యత, అభివృద్ధిపర్చవలసిన బాధ్యత మనందరి పైన లేదా అని అడుగుతున్నాను. ఈ రోజు కొంతమంది వ్యక్తులను చంపుతున్నారు. కొంతమందిని చంపుతామని పేపర్ స్టేట్మెంట్స్ ఇస్తున్నారు. ఏదైనా మాట్లాడితే చంపుతామని అంటున్నారు. ఆ విధంగా భయభ్రాంతులను చేస్తున్నారు. మాట్లాడే వ్యక్తులను కూడా మాట్లాడకుండా చేసే పరిస్థితి తెస్తున్నారు. ఇది మంచిదా అని అడుగుతున్నాను. తుమ్మలపైన గురి పెడితే తప్పించుకున్నారని మాట్లాడుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు ఏవయితే ఉన్నాయో అక్కడంతా, ఈ సమస్య ఉంది. ఈ రోజు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైనఉంది. ప్రజా ప్రతినిధులైన అందరిపైన ఈ బాధ్యత ఉంది. ఇదే సందర్భంలో ఎక్కడ ఫేక్ ఎన్‌కౌంటర్ జరిగినా తప్పు అని ఖండించవలసిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఈ రోజు చాలామంది మాట్లాడారు. 'లా' తప్పకుండా యాక్ట్ చేయవలసిన అవసరం ఉంది. ఎవరు తప్పు చేసినా లా ఉంది.

ఈ రాష్ట్రంలో, దేశంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టేయిన్‌చేయాలి పేదప్రజలకు శాంతిభద్రతలు ఇవ్వాలి. అప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయనే ఉద్దేశంతో ఉన్నాము. ఈ రోజు ప్రపంచం మొత్తం మీద ప్రజలు శాంతి కోరుతున్నారు.

ఈ రోజు ప్రభుత్వం తప్పు చేసినా కోర్టులు ఉన్నాయి. హ్యూమన్ రైట్స్ కమిషన్ ఉంది. వీరు ఎప్పటికప్పుడు చెక్ చేసి, యాక్షన్ తీసుకునే పరిస్థితిలో ఉన్నారనే విషయం తెలియజేసుకుంటున్నాను. వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో ఒక్కొక్క జిల్లాలో రూ.100 కోట్లు రోడ్ల కోసం ఇచ్చాము. ఈ మూడు జిల్లాలలో పనులు జరగనీయకుండా తీవ్రవాదులు అడ్డుపడుతున్నారు. ఈ రోజు వన సంరక్షణ సమితుల క్రింద డబ్బు ఇచ్చి పనులు చేయండి అంటే అవి కూడా జరగకుండా చేస్తున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ పెట్టాము. వాటిద్వారా ప్రజలే అధికారం వహిస్తారు వారిని ఎంపవర్ చేయాలని ముందుకు వస్తే, వారి యాక్టివిటీస్ జరగకుండా అడ్డంపడే పరిస్థితికి వస్తున్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని ఎన్నోసార్లు బాయ్‌కాట్ చేయవలసిందిగా పిలుపునిచ్చారు. అధికారులు పనులు చేస్తూ ఉంటే కొట్టి తిప్పి పంపించారు. ఈ విధంగా అడ్డు పడుతూ ఉంటే

రాష్ట్రాభివృద్ధి ఎలా సాధ్యమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడయినా ఇండస్ట్రీస్ రాకపోతే బాధపడుతున్నాము. తెలంగాణాలోఉన్న వనరులు ఎక్కడా లేవు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉంది. కాని లిఫ్ట్ ద్వారా తెచ్చుకోవాలి. మన రాష్ట్రంలో ఖనిజ సంపద కూడా పుష్కలంగా ఉంది. సిమెంట్ ఉత్పత్తికి అవసరమైన లైమ్ స్టోన్ అదిలాబాదులో ఉంది. కాని ఇండస్ట్రీస్ రావడం లేదు. ఎవరూ హైదరాబాద్ ఒదిలిపెట్టి తెలంగాణాలోని మారుమూల పల్లెలకు పోయే పరిస్థితిలో లేవు. ఆ విధంగా భయపడే పరిస్థితిలో ఉన్నారు. ఎం.ఎల్.ఏ.లు తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో తిరగాలంటే భయపడుతున్నారు. ప్రతి ఒక్కరూ ప్రాణభయంతో ఉన్నారు ఈ రోజు వరకు ఎకౌంటబిలిటీ ఉంది. ప్రజలకు పనులు చేయాలి వారికి జవాబుదారీగా ఉండాలి. రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. ఎక్స్‌ట్రీమిస్టులకు ఒకటే పని. ఎవరు పని చేస్తున్నారో వారిమీద ఎటాక్ చేయడం, అదేపని.

ఒవైసీగారు మాట్లాడుతూ మావో గురించి చెప్పారు. నిన్న చైనా నుండి డెలిగేట్స్ వచ్చారు. మన ఎం.ఎల్.ఎ.లు ఇద్దరు, ముగ్గురు బి.జె.పి. ఎం.ఎల్.ఏ.లు కూడా ఉన్నారు. చైనాలో మనకంటే బ్రహ్మాండంగా రిఫార్మ్స్ తెచ్చి పేదరికాన్ని నిర్మూలించారు. చైనాలో పొలిటికల్ రిఫార్మ్స్ లేవు, వారు ఎకనమిక్ రిఫార్మ్స్ చేశారని తెలియజేసుకుంటున్నాను. మావో పుట్టిన దగ్గర ఇవి లేవు, కమ్యూనిస్టు ఉద్యమాలు వచ్చిన దగ్గర ఇవి లేవు, ఇక్కడ మాత్రం తీవ్రవాదులు అన్నీ అపోజ్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇంకా హుజూరాబాద్ మాజీ ఎం.ఎల్.ఏ. డి.వెంకట్రావు గారిని చంపారు. ఆ విధంగా ఇంకా చాలామందిని వీరు చంపడం జరిగింది. ఈ ఒక్క సంవత్సరంలోనే చాలామందిని చంపారు. మన రాష్ట్రంలోనే కాదు. మధ్యప్రదేశ్‌లో ఎక్స్‌ట్రీమిస్ట్ యాక్టివిటీస్ ఉన్నాయి. ఒరిస్సాలో, బీహారులో, అదే మాదిరిగా ఇంకా కొన్ని రాష్ట్రాలలో తీవ్రవాదం స్ప్రెడ్ అవుతోంది. మరిన్ని రాష్ట్రాలకు ఇది స్ప్రెడ్ అయ్యే పరిస్థితి వచ్చిందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. పేదరిక నిర్మూలన కోసం ఈ ప్రాంతాలలో ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. ఇంకా కొన్ని కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అదేమాదిరిగా ఎక్స్‌ట్రీమిస్టులను కోరుతున్నాను. వారు ఆలోచించవలసిన అవసరం ఉంది. తుపాకీ ద్వారానే, వయొలెన్స్ ద్వారానే, మేము సామ్రాజ్యాన్ని ఎస్టాబ్లిష్ చేస్తాము అని, మేము సాధిస్తామని వారు మాట్లాడుతున్నారు. అది సాధ్యమా అని అడుగుతున్నాను. సాధ్యం కాని పనులవల్ల వారు అనందంగా లేరు, వారు తమ సిద్ధాంతాలతో అడవుల్లో ఉన్నారు. పోలీసులతో పోరాడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ ప్రాంతాలలో అభివృద్ధి సాధ్యం కాకుండా చేస్తున్నారు. ఈ రకంగా ఈ రోజు మనం ఈ సమస్యను లా అండ్ ఆర్డర్ సమస్యగా కాకుండా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది ఎవరయినా సరే, ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా, తుపాకి ద్వారానే రాజ్యాన్ని ఏలతామంటే తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య వాదులందరూ ఒకటిగా కలవవలసిన అవసరం ఉంది. మనందరం కలిసి ఈ సమస్యను ఖండించడం, అదే మాదిరిగా ఈ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి, పేదరిక నిర్మూలనకు

ఏయే కార్యక్రమాలు చేపట్టాలో ఆ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ సమస్య వల్ల కొంతమంది మంచి వ్యక్తులను పోగొట్టుకుంటున్నాము. కానీ, ప్రజాస్వామ్యమే అంతిమంగా ఉంటుంది. ఈ ఉద్యమాల వల్ల ఏమీ జరగదని నేను తెలియజేసుకుంటున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉంది. ప్రతి ఒక్కరూ వారి అభిప్రాయాలను తెలుపవచ్చు. ప్రజలను చైతన్యవంతులను చేయవచ్చు. వారి ఆశయాల కోసం, వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలను చైతన్యవంతులను చేసి, ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో నిలబడి వస్తే మనమందరం సంతోషిస్తామని తెలియజేసుకుంటున్నాను. నేను మరలా ఒకసారి ఈ సభ ద్వారా ఎవరయితే తీవ్రవాదులున్నారో వారికి పిలుపునిస్తున్నాను. మీరంతా మెయిన్ స్ట్రీమ్‌లోకి రావాలని, జన జీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నాను. మనందరం కలిసి రాష్ట్రాభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది.

ఇప్పుడే ఓవైసీ గారు చెప్పారు విజన్ 2020 గురించి. 8, 9 శాతం వరకు గ్రోత్‌ను ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోతున్నాము. చైనానుండి వచ్చిన డెలిగేషన్‌లోని మంత్రిగారితో నేను మాట్లాడాను చైనాలోని కొన్ని ప్రాంతాలలో 13 నుండి 14 శాతం వరకు గ్రోత్ రేటు ఎఛీవ్ చేశారు. రాబోయే పది సంవత్సరాల్లో 7 నుండి 8 శాతం వరకు మినిమం గ్రోత్ రేట్‌కు పోవాలని వారు నిర్ణయించుకున్నారు. పేదరిక నిర్మూలనకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పేదరిక నిర్మూలన చేస్తూనే శాంతిభద్రతలను కాపాడడానికి అందరి సహకారాన్ని కోరుతున్నాము. అందరం కలిసి పనిచేద్దాము, ఇది ప్రజా సమస్యం. ఇది మొత్తం సమాజం సమస్య, అన్ని రాజకీయ పార్టీల సమస్య, దేశ సమస్య అని తెలియజేస్తూ అందరూ కలిసి రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.



ప్రగతి సాధిస్తున్న సీఎం చంద్రబాబుకు
'ఇండియా టుడే' అవార్డును
బహూకరిస్తున్న కేంద్ర మంత్రి అద్వానీ

ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాలకు మరిన్ని నిధులు అందించాలి

పదకొండవ ఆర్థిక సంఘం సిఫారసులు - చర్చ

19 ఆగస్టు, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు పదకొండవ ఆర్థిక సంఘం వల్ల రిఫామ్స్ అమలు చేసే రాష్ట్రాలకు బాగా నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. మన దేశంలో ఎకనమిక్ రిఫామ్స్‌ను 1991లో ప్రారంభించడం జరిగింది. అంతకు ముందే కొన్ని రాష్ట్రాలు ఈ ఫెర్ఫామెన్స్‌లో ముందుకు పోవడం జరిగింది. ఫస్ట్ జనరేషన్ రిఫామ్స్ ఢిల్లీలో ప్రారంభమయినాయి. సెకండ్ జనరేషన్ రిఫామ్స్ కోసం రాష్ట్రాలు లీడ్ తీసుకోవాలని చెప్పి ముందుకు పోతున్నాము. ప్రపంచమంతా రిఫామ్స్‌ని సమర్థవంతంగా ఎచీవ్ చేస్తే తప్ప పావర్టీ ఎరాడికేషన్ చేయలేమని ముందుకు వెళ్లడం జరిగింది. రిఫామ్స్ ఉన్నప్పుడు కొన్ని కష్టాలు, కఠిన నిర్ణయాలు తీసుకొనే పరిస్థితికి మనం వచ్చాము. ఆ విధంగానే ప్రధాని, ఆర్థిక మంత్రి, ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ రిఫామ్స్‌ని ఇంప్లిమెంట్ చేస్తేనే తొందరలో పేదరికాన్ని నిర్మూలించగలుగుతామని, ఆ రకంగానే ప్రజలకు సంపద గానీ, ఉపాధి గానీ కలిగించగలుగుతామని అనేక పర్యాయాలు చెప్పారు. చైనా దేశంలో పొలిటికల్ ఫ్రీడం లేకపోయినా, ఒకే పార్టీ డామినేషన్‌లో ఉన్నప్పటికీ ఎకనమిక్ రిఫామ్స్‌కి వెళ్లారు. ప్రపంచ దేశాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్స్‌ని అట్రాక్ట్ చేశారు.

ఈ రోజు ఆంధ్ర రాష్ట్రములో బాధపడుతున్నామంటే కారణం పదవ మరియు పదకొండవ ఆర్థిక సంఘం సిఫారసులే. గడచిన 5 సంవత్సరాలలో మనము అనేక రిఫామ్స్ తీసుకువచ్చి, పేదరిక నిర్మూలనకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇప్పుడిప్పుడే వాటి ఫలితాలు కొద్దిగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే 11వ ఆర్థిక సంఘం వచ్చింది. దీనివల్ల ఏపి నష్టపోవడమే కాకుండా, రిఫామ్స్ ద్వారా ఫర్‌ఫార్మెన్స్ సాధిస్తున్నామో దానికి విఘాతం కలిగే పరిస్థితి వచ్చింది. కేంద్ర రాష్ట్రాల ట్యాక్స్ రెవెన్యూ అలకేషన్స్, గ్రాంట్స్-ఇన్-ఎయిడ్, కన్సాలిడేటెడ్ ఫండ్స్ మొదలగునవి లోకల్‌బాడీస్‌కి ఇవ్వాలా వద్దా? అలాగే వేజెస్ అండ్ మీన్స్ తదితర అంశాలపై పదకొండవ ఆర్థిక సంఘం వేయడం జరిగింది. పదకొండవ ఆర్థిక సంఘాన్ని 1998 జూలై మాసంలో ఏర్పాటు చేయగా, 7 జూలై, 2000లో అది తన రిపోర్ట్‌ని ఇచ్చింది. ఆ రికమండేషన్స్‌లో మెయిన్‌గా చెప్పింది 28శాతం నెట్ సెంట్రల్ ట్యాక్స్ రెవిన్యూని రాష్ట్రాలకు ఇవ్వాలనీ, 1.5 శాతం నెట్ సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీస్ ఏవైతే ఉన్నాయో (షుగర్, టొబాకో, టెక్స్‌టైల్స్ తదితరాలు) వీటన్నిటిని రాష్ట్రానికి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ విషయంలో ఆంధ్రరాష్ట్రాన్ని చూస్తే, 9.5 శాతంలో 7.701 శాతం మనకు వస్తుంది. పదవ ఆర్థిక సంఘం, పదకొండవ ఆర్థిక సంఘం రికమండేషన్స్‌ని పరిశీలించినప్పుడు కొన్ని సమస్యలు వచ్చాయి. పేజీ నెం. 4.లో పదవ ఆర్థిక సంఘం క్రైటీరియా ఎట్లా తీసుకొన్నదీ, పదకొండవ ఆర్థిక సంఘం క్రైటీరియా ఎట్లా తీసుకొన్నదీ చూస్తే జనాభాకి 20శాతం పదవ ఆర్థిక సంఘం తీసుకొంటే పదకొండవ ఆర్థిక సంఘం 10శాతం వెయిటేజ్ అని పెట్టారు. ఆ విధంగా మన దగ్గరకి వచ్చినప్పుడు 25 శాతం తీసుకోవాల్సినదిగా మనం విజ్ఞప్తి చేశాము, జనాభా నియంత్రణకు ఏప్రియల్ ఒకటవ తేదీ, 2000 సంవత్సరం నాడు కఠిన నిర్ణయాలు తీసుకొంటామనీ, రాష్ట్రములో ప్రభుత్వం ఇచ్చే అన్ని ఇన్సెంటీవ్‌లని, ఫ్యామిలీ ప్లానింగ్‌కి లింక్ చేయడం జరుగుతుందని చెప్పాము. ఈ విషయం సభలో ఉన్న సభ్యులందరికీ జ్ఞాపకం ఉండే ఉంటుంది. భారత ప్రధాని దేశ ప్రజలనుద్దేశించి జనాభా నియంత్రణ గురించి మెసేజ్‌లు ఇచ్చారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన నివేదికలోని పేజీ నెం.4లో 10వ ఆర్థిక సంఘం 20 శాతమనీ, 11వ ఆర్థిక సంవత్సరం 10శాతమని ఉంది. మనం రికమండ్ చేసింది 25 శాతమా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఔను. మన దగ్గరకి డిస్కషన్స్‌కి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు 25 శాతం వెయిటేజీ ఇస్తే బాగుంటుందని చెప్పాము. వారు 1971 సెన్సెస్‌ని సీలింగ్‌గా పెట్టుకొన్నారు. రాష్ట్రములోనే కాకుండా దేశంలో కూడా ఏ కార్యక్రమాలు తీసుకొన్నా 1971 జనాభా తీసుకొంటే ఆక్కడికి ఫ్రీజ్ అయిపోతుంది. అది కటాఫ్ డేట్ కానీ, వీరు 1971ని కూడా తీసుకొన్నట్లు లేదు. 1994-95 పర్ క్యాపిటా తీసుకొన్నారు.

పాపులేషన్ తీసుకుని 1971 కటాఫ్ డేట్ పెట్టుకున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఏ కార్యక్రమాన్ని తీసుకున్నా పాపులేషన్ గురించి అప్పుడు మనం బాదర్ కాలేదు. తరువాత మనమంతా

అవేర్ అయి, పాపులేషన్‌ను తగ్గించాలనుకొన్నాము. అప్పుడు యూనిఫార్మ్‌గా ఉంది కాబట్టి, కటాఫ్ డేట్ 1971 తీసుకుని, అన్ని ప్రోగ్రాములను తీసుకున్నాము. అయితే ఇపుడు వెయిటేజ్ 10శాతం ఇచ్చారు. 10వ ఫైనాన్స్ కమీషన్‌లో 20శాతం ఇచ్చారు. ఈసారి పావర్టీకి, ఏరియాకు ప్రాధాన్యత పెంచారు.

ఏరియా ప్రకారం 5శాతం 10వ ఫైనాన్స్ కమిషన్ ఇస్తే, ఇప్పుడు 7.5 శాతానికి 11వ ఫైనాన్స్ కమిషన్ పెంచింది. అంటే ఇపుడు పెద్ద రాష్ట్రాలకు ఎక్కువ, చిన్న రాష్ట్రాలకు తక్కువ నిధులు ఇస్తున్నారు. పావర్టీ డిస్టెన్స్ 60శాతం అదివరకు ఉంటే ఇప్పుడు 62.5 శాతానికి పెంచారు. ఈ విధంగా చేయడం ఏ రాష్ట్రాలు పావర్టీ తగ్గించేందుకు కష్టపడి పనిచేస్తాయో ఆ నిధులు తగ్గాయి. ఇక్కడ మనం పేదరికానికి వ్యతిరేకమని కాదు. పావర్టీ నిర్మూలన కోసం మనం పనిచేయాలి. ఆవిధంగా పని చేస్తున్నపుడు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదు. ఇప్పుడు 25 శాతం తగ్గించమని అడిగాము. అయితే వాళ్లు 62.5 శాతం చేశారు. ×అటఖీర్‌తీబఖీబతీవ 5 శాతం ఉంటే 7.5 శాతం చేశారు. మనం 10 శాతం అడిగాము. టాక్స్ ఎఫెక్ట్స్ 10 ఉంటే, ఇప్పుడు 5కి తగ్గించారు. మనం 15 శాతం అడిగాము. టాక్స్ ఎఫర్ట్స్ పెంచి ఉంటే అన్ని రాష్ట్రాలూ టాక్స్‌లు పెంచడానికి ప్రయత్నించేవి. అదేవిధంగా ఫిసికల్ డిసిప్లిన్‌కు అంతకు ముందు లేదు. 7.5 శాతం పెట్టారు. ఈవిధంగా వేరియస్ డెసిషన్స్ తీసుకున్నారు.

అందువల్ల మన ఈ నార్మ్స్‌కు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెడుతున్న రిఫార్మ్స్‌కి, ప్లానింగ్ కమిషన్ రిఫార్మ్స్‌కి విరుద్ధంగా ఉండే పరిస్థితి వచ్చింది. దీనివల్ల ఏ రాష్ట్రంలో అయితే ప్రభుత్వం కష్టపడి పని చేస్తుందో అక్కడ నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. అందుకని 4వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ లేట్ జస్టిస్ సి.వి. రాజమన్నార్ ఒక మాటన్నారు. The Chairman of the Fourth Finance Commission, Late Justice P.V.Rajamannar described the choice of the criteria as a gamble of the personal views of five persons or majority of them." ఐదుగురు కలిసి తీసుకున్న ఈ డెసిషన్స్‌పైన 5 సంవత్సరాలు ఆధారపడవలసిన పరిస్థితి వస్తుంది. అయితే ఈరోజు ఇవి తీసుకోవడం వల్ల first tabular కాలమ్స్ మీరు చూసినట్లయితే, Transfer of Annexure 1-A. The total shares in central tax, statutory grants, transfers under finance commissions, plan grants, discretionary grants and other grants etc., గమనిస్తే మొత్తం 1990-91 నుంచి 39.88 శాతం, 1991-92లో 39.48 శాతం, 1992-93లో 40.49 శాతం, 1993-94లో 44.06 శాతం, 1994-95లో 36.27 శాతం, 1996-97లో 36.08 శాతం, 1997-98లో 37.12 శాతం, 1998-99లో 32.52 శాతం, 1999-2000లో 34.75 శాతం ఉంది.

ఇప్పుడు ఈ రిపోర్టులో 37.5శాతం ఔటర్ సీలింగ్ పెట్టారు. మనకు ఇచ్చే టాక్సెస్ అన్నీ డీవాల్యూషన్‌తో సహా ఇంకా పెంచాలని over a period of time 50 శాతం ఇవ్వాలని మనం డిమాండు చేస్తూ ఉంటే, ఒకసారి 44.06 శాతం ఇచ్చి, ఈరోజు ఈ రిపోర్టులో ఔటర్ సీలింగ్ అని పెట్టడం జరిగింది. అదేవిధంగా వేరియస్ కమిషన్స్ ఏవిధంగా తగ్గిందో కూడా ఎనెక్సర్ 2

చూస్తే తెలుస్తుంది, **share of States in the central tax under various finance commissions** పెరిగిందా, తగ్గిందా? ఫస్ట్ నుండి 10 వరకు చూసినట్లయితే బేసిక్ ఎక్సైజ్ డ్యూటీస్ ఏవిధంగా పెరిగాయో, తగ్గాయో డీటేల్స్ ఇచ్చారు. అయితే ఈరోజు ఆల్ టాక్సెస్ 29.5 శాతానికి కలిసాయి కాబట్టి 11వ ఫైనాన్స్ కమిషన్‌కు సెపరేట్‌గా లేదు. అదే విధంగా తరువాతి పేజ్ 13, ఎనెక్సర్ థర్డ్ అండ్ ఫోర్త్ చూస్తే క్రైటీరియా ఆఫ్ టాక్సెస్ అండర్ ఫైనాన్స్ కమిషన్ అని ఇచ్చారు. ఇది కొంచెం రిలవెంట్‌గా ఉంది. **At page 13, Annexure IV, if we see the statement showing the percentage of inter se devolution of taxes on total transfer made by the Tenth Finance Commission and Eleventh Finance Commission.** ఇప్పుడు ఇవి తీసుకోవడం వల్ల ఇందులో నాలుగు రకాలుగా విభజించారు, మొదటిది హయ్యర్ ఇన్కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలు. అందులో గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, పంజాబ్, గోవాలు ఉన్నాయి.

ఈరోజు **difference of all these things** ఇవన్నీ క్లియర్‌గా ఎంతెంత వస్తుందో ఇచ్చారు. మధ్యలో మీరు చూసినట్లయితే, మిడిల్ ఇన్కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్ ఉన్నాయి. అదేవిధంగా మూడవ రకమైన లోయర్ ఇన్కం గ్రూపుకు చెందిన బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లు ఉన్నాయి. ఇక ప్రత్యేక కేటగిరీకి చెందిన కింద అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ అండ్ కాశ్మీర్, మిజోరం, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపురలు ఉన్నాయి. 10వ ఫైనాన్స్ కమిషన్‌లో ఏవైతే గ్రూప్స్ ఉన్నాయో అందులో హయ్యర్ ఇన్కం గ్రూపు వారికి 13.06 శాతం నిధులు ఉంటే వాళ్లకు ఇపుడు అది 9.62 శాతానికి తగ్గింది. మిడిల్ ఇన్కం గ్రూపు వారికి 28.63 శాతం ఉంటే అది 27.56 శాతానికి తగ్గింది. అయితే ఇక్కడ గమనించినట్లయితే, ఆంధ్రప్రదేశ్ -మిడిల్ ఇన్కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలలో నంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ మిడిల్ ఇన్కమ్ గ్రూపులో బాగా బెనిఫిట్ అయింది పశ్చిమ బెంగాల్. వారి నిధుల వాటా 6.61శాతం నుంచి 8.10 శాతానికి పెరిగింది. స్పెషల్ క్యాటగిరీ స్టేట్స్‌కు సంబంధించి 15.17శాతం ఉంటే అది 13.48శాతానికి తగ్గింది. ఏయే రాష్ట్రాలలో రిఫామ్స్ చేశారో వారికి బాగా తగ్గే ప్రమాదం ఉంది. ఇవి అన్నీ కూడా సోషనల్ ఫిగర్స్ బేసిస్‌లో తీసుకొన్నాము. పదవ ఆర్థిక సంఘంలో వచ్చిన నిధుల శాతం పదకొండవ ఆర్థిక సంఘంలో వచ్చిన శాతం మధ్య ఎంత డిఫరెన్సు ఉన్నదో క్యాలిక్యులేట్ చేశాము.

ఆ విధంగా మొత్తం మీద హయ్యర్ ఇన్కమ్ స్టేట్స్ చూస్తే గుజరాత్ మైనస్ 5031.12, హర్యానా మైనస్ 1153.92, మహారాష్ట్ర మైనస్ 6918.81, పంజాబ్ మైనస్ 1459.29, గోవా మైనస్ 372.47 కోట్ల రూపాయలలో ఉన్నాయి. మిడిల్ ఇన్కమ్ స్టేట్స్ లూజింగ్ చూస్తే ఆంధ్రప్రదేశ్ 7.70 నుంచి 7.13 వస్తుంది కాబట్టి 368 కోట్లు మనకు తక్కువ వస్తుంది. కర్ణాటక మైనస్ 496.40, కేరళ మైనస్ 2500.63, తమిళనాడు మైనస్ 4036.12, పశ్చిమ బెంగాల్

ప్లస్ 6473.98 కోట్ల రూపాయలు – వీరికి బాగా పెరుగుతుంది. లో ఇన్కమ్ స్టేట్స్ మీరు ఒకసారి చూస్తే మధ్యప్రదేశ్ ప్లస్ 4115.72, ఒరిస్సా ప్లస్ 2128.64, రాజస్థాన్ ప్లస్ 1,711.54, ఉత్తర ప్రదేశ్ ప్లస్ 9124.10 కోట్ల రూపాయలు, స్పెషల్ కేటగిరి స్టేట్స్ చూస్తే అరుణాచల్ ప్రదేశ్ మైనస్ 1,078.12 కోట్లు, అస్సాం మైనస్ 2,699.80, హిమాచల్ప్రదేశ్ మైనస్ 1,676.70, జమ్మూ అండ్ కాశ్మీర్ ప్లస్ 2,377.91, మణిపూర్ మైనస్ 884.04, మేఘాలయ మైనస్ 663.10, మిజోరామ్ మైనస్ 922.60, నాగాల్యాండ్ మైనస్ 909.79, సిక్కిమ్ ప్లస్ 292.82, త్రిపుర మైనస్ 1,152.35 కోట్ల రూపాయలు రాబోతున్నాయి. 10వ ఫైనాన్స్ కమిషన్‌కు, 11వ ఫెనాన్స్‌కు కమిషన్‌కు మధ్య తేడాగా ఈ ఫిగర్సు వస్తున్నాయి. మనం పేదరికానికి వ్యతిరేకం కాదు. మనం పేదరికాన్ని నిర్మూలించాలన్నా, పేదరికాన్ని పెంచిపోషించే వాళ్లకి ఎక్కువ డబ్బులు వచ్చే పరిస్థితి వస్తే అది సరైన పద్ధతి కాదు. రిఫామ్స్ తీసుకొని పేదరికాన్ని నిర్మూలించడం కోసం మనం ముందుకు పోతున్నాము. చాలా అప్పులు తీసుకొచ్చాము, అప్పులు ఖర్చు పెట్టాము, పర్‌క్యాపిటా ఇన్కమ్ పెంచాము. కొంత వరకు రిఫామ్స్ చేస్తూ ఫిసికల్ డిసిప్లేన్ పెట్టుకొని ముందుకు పోయే పరిస్థితిలోకి వచ్చాము. ఈ రోజు ఆ మార్గంలో మనం ఉన్నాము.

మనం పేదరికానికి వ్యతిరేకం కాదు. మనం పేదరికాన్ని నిర్మూలించాలన్నా పేదరికాన్ని పెంచిపోషిస్తే వాళ్లకి ఎక్కువ డబ్బులు వచ్చే పరిస్థితి వస్తే అది కూడా కరక్టు కాదు. రిఫామ్స్ తీసుకొని పేదరికాన్ని నిర్మూలించడం కోసం మనం ముందుకు పోతున్నాము.

ఈరోజు మీరు చూస్తే సౌత్ ఇండియాలో ఎప్పుడూ మనం లోయస్టులో ఉన్నాము. ఎనక్జర్ 5లో వివరంగా చెప్పడం జరిగింది. సెంట్రల్ టాక్స్, డ్యూటీస్, రెవెన్యూ గ్యాప్, గ్రాంట్సు ఇన్ ఎయిడ్ ఆల్ దీజ్ థింగ్సు చెప్పడం జరిగింది. 10వ ఫైనాన్సు కమిషన్‌కి, 11వ ఫైనాన్సు కమిషన్‌కి కంపారిజన్ ఇవ్వడం జరిగింది. **Annexure -V-A indicates Transfers to Andhra Pradesh under E F C for 2005.** ఏ విధంగా రాబోయే 5 సంవత్సరాలలో వచ్చే మొత్తం ఫిగర్స్ ఇచ్చాము. ఈ 5 సంవత్సరాలలో 31,011.93 కోట్ల రూపాయలు వస్తే ప్రతి సంవత్సరం ఏ విధంగా వస్తుందనే బ్రేకప్ కూడా ఇవ్వడం జరిగింది. 11వ ఫైనాన్సు కమిషన్ ఫిగర్సు బడ్జెటులో పెట్టిన ఫిగర్సు కూడా ఇచ్చాము. రెవెన్యూ గ్యాప్ గ్రాంట్సు అండర్. ఇ.ఎఫ్.సి. ఇది కూడా చాలా ముఖ్యం 35,359.07 కోట్ల రూపాయలు రెవెన్యూ గ్యాప్ క్రింద స్టేట్స్‌కు ఇస్తున్నారు. మనకు 10వ ఫైనాన్స్ కమిషన్స్‌లో 686.45 కోట్ల రూపాయలు వచ్చింది. మనకు 11వ ఫైనాన్స్ కమిషన్‌లో ఒక్క పైసా కూడా రావడంలేదు. 35,359.07కోట్ల రూపాయలలో ఆంధ్రప్రదేశ్‌కు ఏమిరాలేదు, మిగిలిన స్టేట్స్ అన్నీ ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ చూస్తే 1,026.74 కోట్లు, పశ్చిమ బెంగాల్ 3,246.09 కోట్ల రూపాయలు. రెవెన్యూ డిఫిసెట్లో కూడావాళ్లు ముందున్నారు. ఆ విధంగా రెవెన్యూ డెఫిసెట్ గ్యాప్‌ని పెంచినా 3,246 కోట్ల రూపాయలు వాళ్లకి వస్తున్నాయి.

ఇన్ని సంవత్సరాలు మీరందరూ కూడా క్రిటిసైజ్ చేసినా డెఫిసిట్ లేకుండా ఫైనాన్షియల్ డిసిప్లేన్ తేవడం కోసం కొంతవరకు ప్రయత్నం చేశాము. మన ఇబ్బందులు మనకు ఉన్నాయి.

అయినా కొంత ప్రయత్నం చేశాము. కానీ అంతలోనే మనల్ని దెబ్బతీసే పరిస్థితులు వచ్చాయి. పేజి 19లో చాలా స్పష్టంగా ఇవ్వడం జరిగింది. డెట్ జి.ఎస్.డి.పి.లో 1998-99లో ఆంధ్రప్రదేశ్ 20.29, గుజరాత్ 18.13, కర్ణాటక 17.48, కేరళ 27.13, మధ్యప్రదేశ్ 18.63, మహారాష్ట్ర 13.08, రాజస్థాన్ 28.85, తమిళనాడు 16,41, ఉత్తర ప్రదేశ్ 27.97, పశ్చిమ బెంగాల్ 26.19 ప్రక్కన ఇంకో కాలమ్‌లో టాక్స్ జి.ఎస్.డి.పి. రేషియో యావరేజ్ ఆఫ్ 1994-95 టు 1996-97లో ఆంధ్రప్రదేశ్ 5.45 అన్ని రాష్ట్రాల వివరాలు ఇచ్చాము. ప్రభుత్వం వారు తీసుకొన్న బారోయింగ్స్ ఇక్కడ ఇన్‌క్లూడ్ చేశారు. పవర్ కార్పొరేషన్ ట్రాన్స్‌కో, కార్పొరేషన్స్ కానీ అన్నీ తీసుకోలేదు. మనకు పర్చేజింగ్ కెపాసిటీ ఉందని బయట మార్కెట్ మొబిలైజ్ చేయగల్గుతామని కొన్ని బారోయింగ్స్ ఔటుసైడు తీసుకొన్నాము అని కాలిక్యులేట్ చేశారు.

దీనివల్ల మనం కొంత నష్టపోయాము. అల్టిమేట్‌గా ఈ రోజు ఒకసారి చూస్తే ఫైనాన్స్ కమీషన్ 29.5 శాతం మొత్తం టాక్స్ పెడితే డివాల్యుయేషన్ చేయడం జరిగింది. రెవెన్యూ డిఫిసెట్ ఉన్నవారికి 35,359 కోట్ల రూపాయలు ఇస్తే, ఆర్టికల్ 275 (1) క్రింద మనకు ఏ మాత్రం రావడంలేదు. మనకు వచ్చిన దాంట్లో కూడా స్పెషల్ ప్రాబ్లమ్ గ్రాంట్సులో 972 కోట్ల రూపాయలు ఉంటే ఆంధ్రప్రదేశ్‌కి 285 కోట్ల రూపాయలు వచ్చింది. లోకల్ బాడీస్‌కి 2000-2005 వరకు 10వేల కోట్ల రూపాయలు వస్తుంది. కెలామిటీస్ రిలీఫ్ ఎక్స్‌పెండిచర్ క్రింద 8,257 కోట్ల రూపాయల్లో 820 కోట్ల రూపాయలు వస్తుంది. ఈరోజు చూస్తే మొత్తం ట్రాన్స్‌ఫర్ రిసోర్సెస్ ఆల్ ఇండియా లెవెల్లో 2000-2005లో 4,34,905 కోట్ల రూపాయలు ఉంది. టాక్స్ డివాల్యుయేషన్ క్రింద 3,76,318 కోట్ల రూపాయలు ఇస్తున్నారు. అదర్ గ్రాంట్సు రిలీఫ్ ఎక్స్ పెండిచర్ క్రింద 58,587 కోట్ల రూపాయలు. అదే మాదిరిగా ఇంప్లికేషన్స్ ఫర్ ఆంధ్రప్రదేశ్ మీరు చూస్తే పదవ ఫైనాన్సు కమిషన్‌లో 28,980 కోట్ల రూపాయలు మనకు వచ్చింది. ఆ రోజు మనకు 7.91 శాతం ఇవ్వడం జరిగింది. పదవ ఫైనాన్స్ కమిషన్ 7.98 శాతం ఉంటే 11వ ఫైనాన్స్ కమిషన్లో 7.13 శాతం మనకు వస్తుంది.

2000-2001లో బడ్జెట్ ఎస్టిమేటు పెట్టింది 736 కోట్ల రూపాయలు. నోషనల్ లాస్‌లో 10వ ఫైనాన్స్ కమిషన్‌కు 11వ ఫైనాన్స్ కమిషన్‌కు కంపేర్ చేసుకొంటే 951 కోట్ల రూపాయలు మనకు నష్టం వస్తుంది. 11వ ఫైనాన్స్ కమిషన్‌లో 3,687 కోట్ల రూపాయలు నోషనల్ లాస్ మనకు వచ్చే అవకాశం ఉంది. 11వ ఫైనాన్స్ కమిషన్‌ను 10వ ఫైనాన్స్ కమిషన్‌తో పోల్చిచూసుకుంటే మనం దీనివల్ల సుమారు రూ.3,685 కోట్లు నష్టపోయే పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టిన దానికంటే కూడా ఫైనాన్స్ కమిషన్‌వారు తక్కువగా ఇచ్చారు.

ఈవిధంగా మనం ఆలోచిస్తే గడచిన 5 సంవత్సరాల్లో ఎన్నో రిఫామ్స్ కష్టపడి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవటం ద్వారా రాష్ట్రాన్ని గాడిలో పెట్టాము. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుని ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌గాని, బారోయింగ్స్ గానీ తెచ్చుకున్నాము. ఆ డబ్బంతా ఇన్వెస్ట్ చేసి మనం ముందుకుపోతున్నాము. దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా ముందుకుపోయే


పరిస్థితికి వచ్చాము. ఈ సందర్భంగా మీ అందరినీ కోరుతున్నాను. ఇక్కడ మనం రాజకీయాలు చేయటంలేదు, ఆర్థిక సమస్యలపైన మాట్లాడాము.

ఏపికి ఆర్థికపరమైన ఇబ్బందులు తొలగించుకోవటానికి, మన రాష్ట్రానికి నిధులు వచ్చేవిధంగా మనం ప్రయత్నం చేయాలి. అంతేకాకుండా ఏ రాష్ట్రాలైతే ఫెర్ఫార్మెన్స్‌లో, రిఫామ్స్‌లో ముందుకు పోతున్నాయో, వారికి చేయూత ఇస్తే తప్ప, మనం అనుకున్న ప్రగతిని సాధించలేము. ఈరోజు ప్రపంచం అంతా కాంపిటేటివ్ స్పిరిట్‌తో ఉంది. ప్రగతివైపు పయనిస్తున్న రాష్ట్రాలను డిస్కరేజ్ చేయకుండా ఎంకరేజ్ చేస్తూ వాటిని ముందుకుపోవటానికి సహకరించకపోతే అవి అనుకున్న ప్రగతిని సాధించలేవు. ఈ విషయాలన్నీ డిస్కస్ చేయడం కోసమే అసెంబ్లీ సమావేశం అయిపోయిన మొదటి రోజునే బి.ఎ.సి.లో చెప్పాము. ఆరోజున అన్ని రాజకీయ పార్టీల వారు ఒప్పుకున్నారు. 16వ తేదీన ఈ ఇష్యూని పెట్టమని కోరటం జరిగింది. ఆరోజున మీటింగ్ పెడితే కాంగ్రెస్, కమ్యూనిస్టులు తప్పితే మిగిలినవారందరూ వచ్చారు, అందరితో మాట్లాడాము. ఎల్లుండి 20వ తారీఖున ఢిల్లీలో మీటింగ్ పెట్టాము. నష్టపోయిన రాష్ట్రాల తరపున ఫైనాన్స్ కమిషన్‌ను, ప్రధానమంత్రిని, ఫైనాన్స్ మినిష్టర్‌ను కలుస్తాము. అందరం కలసి ఏవిధంగా సహాయంచేయగలరో ఆవిధంగా సహాయం చేయమని కోరతాము. ఆ విధంగా మనం ప్రయత్నం చేస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఈరోజు సభలో లేకుండా పోవటం బాధాకరం.

కేంద్రం నుండి రావాల్సిన వనరులు వస్తే తప్ప రాబోయే సంవత్సరాలలో ప్రగతిని సాధించలేము. రేపు సభముందు డిమాండ్స్ పెట్టబోతున్నాను, అందరూ ఆలోచించండి. 37.5% సీలింగ్ సరైనది కాదు. దీనిని 40%కు గానీ అవసరమైతే ఇంకా ఎక్కువగాగాని తీసుకుపోవాలి. మరొక ముఖ్య విషయం ఏమంటే 11వ ఫైనాన్స్ కమిషన్‌వారు 1971 జనాభా లెక్కల ప్రాతిపదికగా కాకుండా వేరే లెక్కలు ప్రాతిపదికగా తీసుకున్నారు. అన్నింటికీ 1971 ఫిగర్స్‌నే ప్రాతిపదికగా తీసుకుంటారు. అదేవిధంగా వీరు కూడా ఈ ఫిగర్స్‌ను ప్రాతిపదికగా తీసుకోవాలి. దీనిపైన నేషనల్ డిబేట్ జరగాలి. ఎన్.డి.సి., ఇంటర్ స్టేట్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ప్రధామంత్రిని కోరుతున్నాము. రాష్ట్రంలో ప్రత్యేకమైన పరిస్థితుల వల్ల పేదరికం నెలకొని ఉన్న విషయాన్ని మనం విస్మరించలేము. పేదరికాన్ని పెంచి పోషించే పరిస్థితిలో కాకుండా పేదరిక నిర్మూలన జరగాలి. దీనిపై కూడా నేషనల్ లెవెల్లో చర్చ జరిగి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం ఒక కటాఫ్ డేట్ పెట్టుకుని సక్రమంగా అందేట్లు చేసినట్లయితే బాగుంటుందనే అభిప్రాయం ఉ ంది. దీనికై ప్రయత్నం చేయాలి. ఫైనాన్స్ కమిషన్‌వారు రిపోర్ట్ ఒకటి ఇచ్చారు. ఇంకా ఇంటరిమ్ రిపోర్ట్ ఇస్తామని చెబుతున్నారు. ప్రోగ్రెసివ్ స్టేట్స్, నష్టపోయిన స్టేట్స్ కొరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ లేక మరొక ఫండ్ ఏదైనా క్రియేట్ చేసి, ఒక ఫార్ములా ఇవాల్వ్ చేసినట్లయితే ఈ రాష్ట్రాలు కూడా ఆర్థికంగా ముందుకు పోవటానికి సహకరించినట్లవుతుందని కేంద్రానికి తెలియచేస్తున్నాము. బారోయింగ్స్‌పైన కూడా ఈరోజు కండిషన్స్ పెట్టారు. ఆర్థిక వనరుల మీద సీలింగ్‌పెట్టి, బారోయింగ్స్ కూడా పూర్తిగా రానివ్వకుండా చేస్తే అభివృద్ధి ఏవిధంగా సాధ్యమో ఒక్కసారి మెంబర్స్ ఆలోచించాలి. రిలీఫ్ స్కీమ్స్ చేపడుతున్న స్టేట్స్‌కు ఇన్సెంటివ్స్ ఇచ్చి, ఇంకా ఎఫెక్టివ్‌గా

పనిచేయటానికి సహకరించాల్సిందిగా కేంద్రాన్ని కోరుతున్నాము. రిఫామింగ్ స్టేట్స్, పెర్ఫామింగ్ స్టేట్స్‌కు డెట్ రీషెడ్యూల్మెంట్ కన్సిడర్ చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాము. రిఫామ్స్ మీద మనం ముందుకుపోతుంటే ఈరోజు ఇంత పెద్ద నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. రూ.3,685 కోట్ల గురించి కేంద్రం, ఫైనాన్స్ కమిషన్ పునరాలోచించకపోతే మనం దెబ్బతింటాము. మనం పవర్ మీద ఎక్కువ డబ్బులు పెడుతున్నాము.

ఈ విషయాన్ని బడ్జెట్‌లో మీరు గమనించే ఉంటారు. రూ.2,364 కోట్ల సబ్సిడీ ఇస్తున్నాము. రూ.3,350 కోట్లు ఒక్క పవర్ సెక్టార్లోనే పెట్టాము, ఈరోజు మన బడ్జెట్ రూ.3,500 కోట్లు డెఫిసిట్లో ఉంది. రూ.736 కోట్లు బడ్జెట్‌లో షార్ట్ ఫాల్ వచ్చింది, అది ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ విధంగా మనకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఆర్థికంగా డబ్బు లేకపోతే ఏ పనీ చేయలేము. గత సంవత్సరం బారోయింగ్స్ పెంచటంవల్ల వడ్డీ పెరుగుతోంది. పర్‌క్యాపిటా ఇన్కం పెరగటం, ఎకనమిక్ డిసిప్లైన్ పెరగటంవల్ల నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయి. ఇవన్నీ ఫైనాన్స్ కమిషన్ కన్సిడర్ చేయాలి. ఈ విషయాలన్నీ చర్చించుకోవటం కోసం అందరం ఈరోజు సమావేశమయ్యాము. ప్రతిఒక్కరూ మీ అమూల్యమైన సలహాలను, సూచనలను ఇవ్వాలని కోరుతూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.



ప్రగతి సాధించే రాష్ట్రాలకు
ప్రోత్సాహకాలు ఇవ్వాలని
కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి

పేదరికాన్ని పెంచిపోషించే వారికి అధిక నిధులా?!

పదవకొండవ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులు - చర్చ

23 ఆగస్టు, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, 11వ ఫైనాన్సు కమిషను గురించి ఈ హౌసులో థరోగా చర్చించాము. దీనివలన ఏ విధంగా ఎఫెక్టు అయినామనే విషయంలో ఢిల్లీలో ప్రధానమంత్రి గారిని, ఫైనాన్సు మినిస్టరు గారిని, 11వ ఫైనాన్సు కమిషన్‌ను కలుస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా 20వ తేదీన 12 రాష్ట్రాలకు సంబంధించిన ఫైనాన్స్ సెక్రటరీస్ కలసి మీటింగు పెట్టడం, తర్వాత డ్రాఫ్ట్ మెమోరాండం తయారు చేయడం జరిగింది. అందులో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, హర్యానా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, పంజాబ్, తమిళనాడు మొదలైన 13 రాష్ట్రాలకు సంబంధించిన సెక్రటరీస్ కలిశారు. కలసి ఒక రోజు చర్చించేక, ఒక కన్‌సెన్సెస్‌తో రిపోర్టు తయారు చేశారు. 21వ తేదీన ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, పంజాబ్, కేరళ, మణిపూర్, తర్వాత వచ్చి కలిసిన గోవా – ఈ విధంగా ఏడుగురు ముఖ్యమంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్, తమిళనాడు లా మినిస్టర్ అంతా 9 రాష్ట్రాల వారు కలసి థరోగా 3 – 4 గంటలు చర్చించేక యునానిమస్‌గా

కన్‌సెన్స్‌కు రావడం జరిగింది. 11వ ఫైనాన్స్ కమిషన్ నిర్ణయం వల్ల ఏ రాష్ట్రమూ నష్టపోని రీతిలో నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని కోరాము. ఏదైతే సెంట్రల్ ఫిస్కల్ ట్రాన్స్‌ఫర్స్ రికమెండు చేశారో అదే మాదిరిగా 1990-95లో 38.72 శాతం నుంచి 44.06 శాతం వరకూ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఆలోచించినపుడు ఇది ఎట్టి పరిస్థితులలోనూ, ఎన్నోసార్లు డిమాండు చేస్తున్నట్లుగా, 50 శాతానికి తీసుకోవాలని కోరాం. అప్పుడే ఒక క్వశ్చన్ వచ్చింది.

ఆ విధంగా మొత్తం రిసోర్సెస్ తీసుకుని, అన్ని ఫూల్ చేసుకున్నాక, రాష్ట్రాలకు 50 శాతం బదలాయించాలని ఎప్పటినుంచో కోరుతున్నాం. అందుకనే ఈరోజు 37.5 శాతం మినిమం ఉండాలని కోరాము. ఏవైతే సెంట్రల్ టాక్సెస్ ఉన్నాయో, అందులో స్టేట్స్ షేర్స్ 29.5 శాతం అని ఇచ్చారు. కానీ, గతంలో ఫైనాన్సు మినిస్టరు గారు 33 శాతానికి ఒప్పుకున్నారు. ఆ విధంగా 33.5 శాతం ఉండాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈరోజు టాక్సు డివల్యూషన్ ఇ.ఎఫ్.సి. రికమెండేషన్ ప్రకారం 91 శాతం గతంలో ఉంటే, అది 86.5 శాతానికి తగ్గింది. ఇవన్నీ చూస్తే, ఎట్టి పరిస్థితులలోనూ 33 శాతం ఇవ్వాలని మనం కోరాము. ఇదే కాకుండా రెవెన్యూ డెఫిసిట్ గ్రాంట్సు ఉన్నాయి. దీని వల్ల చాలా వరకూ అన్‌రియలిస్టిక్‌గా పెట్టుకోవడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రానికే కాకుండా చాలా రాష్ట్రాల మీద ఎఫెక్ట్ పడుతోంది. ఇదే కాకుండా పాపులేషన్ 1971 బెంచ్ మార్క్ పెట్టుకుని, పాపులేషన్‌ను అంతా ఫ్రీజింగ్‌గా పెట్టుకుని అక్కడ నుంచి ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా కేంద్రంలో ఇచ్చే గ్రాంట్స్‌కి, ఎయిడ్‌కి, ట్యాక్సులకి అన్నింటికీ ఇదే బెంచ్ మార్కుగా పెట్టుకున్నారు.

అయితే ఇక్కడ మాత్రం 94-95, 95-96, 96-97, ఈ మూడు సంవత్సరాలకు యావరేజ్ తీసుకొని పర్‌క్యాపిటా క్యాలిక్యులేట్ చేస్తూ, 1991 పాపులేషన్ ఫిగర్స్ కాకుండా, పైన చెప్పిన సంవత్సరాల నుండి తీసుకోవడం జరిగింది. పావర్టీకి కూడా బెంచ్ మార్క్ తీసుకొంటే బాగుంటుంది. లేకపోతే పేదరికాన్ని పెంచి పోషించే రాష్ట్రాలకు ఎక్కువ ప్రయోజనం కలిగే పరిస్థితి వస్తున్నది. అన్ని రాష్ట్రాలను కన్సల్ట్ చేసి అందరు ముఖ్యమంత్రులతో మాట్లాడి ఒక కటాఫ్ డేట్ పెడితే సరిపోతుంది. డెట్ రిలీఫ్ ఫండ్ గురించి ఏదయితే ఇ.ఆర్.సి ఇచ్చారో దానిని ఇన్‌క్లూడ్ చేయకూడదనీ, రెవిన్యూ రిసీట్స్ ఆర్టికల్ 275 ప్రకారం, రెవిన్యూ డెఫిసిట్స్‌ను గ్రాంట్ల కింద. ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. దీనిని తీసివేయాలని చెప్పాము. అసిస్టెన్స్ ఫ్రం సెంట్రల్ గవర్నమెంట్ నుండి చూచినపుడు, స్పెషల్ క్యాటగిరీ స్టేట్స్‌కు లిబరల్‌గా ఇవ్వాలని, చెప్పడం జరిగింది. ఇది కాకుండా 2000-2001 సంవత్సరానికి మనమంతా ఆ సంవత్సరపు ఫిగర్స్ పెట్టుకున్నాము. 11వ ఫైనాన్స్ కమిషన్ నుండి మనకు రూ.736 కోట్ల రూపాయలు వస్తాయని ఆశపెట్టుకున్నాను. అలాగే రీషెడ్యూల్ చేయాలని రిక్వెస్ట్ చేశాము. స్పెషల్ కేటగిరీ స్టేట్స్‌ను లిబరల్‌గా కన్సిడర్ చేసి, ఈ విధంగా ఆర్థిక సహాయం చేయాలని చెప్పాము. లోకల్‌బాడీస్ డీవాల్యుయేషన్ ఫండ్ ఎక్కువ ఇవ్వాలనీ, 11 ఫైనాన్స్ కమిషన్ ఎనామలీస్‌ను కరెక్టు చేయాలని కమిషన్‌ను కోరడం జరిగింది. కేంద్ర 37.5 శాతం తీసుకొంటే మనకు ఇప్పుడు ఎలకేట్ చేసిన ఫండ్స్‌లో రూ.22,571 కోట్లు ఇంకా మిగిలే అవకాశం ఉంది.

ఆ డబ్బును బాగా ఫెర్ఫార్మెన్స్ చేసే రాష్ట్రాలకు ఇవ్వమని కోరాము. ఈ విషయంలో 11వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌ను, సభ్యులను కలవడం జరిగింది. 'రిఫామ్స్‌తో ముందుకు పోతున్నాము, అభివృద్ధి జరగాలంటే రిఫామ్స్ ముందుకు పోవాలి. 11వ ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్ల వలన ఇబ్బందుల పాలయే అవకాశం ఉంది అని' స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ హౌస్‌లో వచ్చిన ఫీలింగ్స్‌నే ఎకనామిస్టులు కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. 11వ ఫైనాన్స్ కమిషన్ ఈ విషయంలో కొంత సుముఖంగా ఉన్నట్లు కనిపించింది. ఏపీకి జరిగే నష్టం గుంచి ఫైనల్‌గా 10 రోజులలో ఒక రిపోర్టు ఇవ్వబోతున్నాము. రాష్ట్రాల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని తప్పకుండా న్యాయం చేస్తామని కేంద్రం హామీ ఇవ్వడం జరిగింది. ఏపీ టీం దీనిపై కొంతవరకు కన్విన్స్ చేయగలిగింది. మనం వెనుకబడిన రాష్ట్రాలకు వ్యతిరేకం కాదు. మనకున్న ప్రత్యేకమయిన పరిస్థితులలో రిఫామ్స్ చేసుకొంటూ కొంతవరకు కంట్రోల్ చేయగలిగాము.

మీరు ఇచ్చిన రికమండేషన్స్ వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని ప్రధానమంత్రిగారిని, ఫైనాన్స్ మంత్రిగారిని కలిసినప్పుడు చెప్పాము. అవసరమయితే ఒక డెవలప్‌మెంట్ ఫండ్ క్రియేట్ చేసి, ఏ రాష్ట్రాలయితే నష్టపోతున్నాయో వాటికి ఈ ఫండ్ నుండి ఇవ్వాలని కోరాము. దేశంలో మొట్టమొదటిసారిగా 11వ ఫైనాన్స్ కమిషన్ మీద చర్చ జరిగింది. అన్ని రాష్ట్రాలు ఆలోచిస్తున్నాయి. ఏవిధంగా రిఫామ్స్ చేసే రాష్ట్రాలకు నష్టం లేకుండా చేయాలి? వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం ఏవిధంగా ఇవ్వాలి? ఒకసారి సహాయం వచ్చిన తరువాత వారు ముందుకు పోవడం కోసం ఏవిధంగా ప్రయత్నం చేయాలనేదానిపైన కూడా చర్చ జరపాలని తెలియజేస్తున్నాను. 10 రోజులలో 11వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు ఇచ్చిన తరువాత, ప్రధాని, ఫైనాన్స్ మంత్రి ఆలోచించి ఏమిచేయాలో చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశంపై గతంలో చర్చించినపుడు కూడా మీరంతా సహకరించారు. మీ సహకారాన్ని తీసుకొంటూ, కేంద్రంతో మాట్లాడి, మన రాష్ట్రానికి న్యాయం జరగడం కోసం ప్రయత్నం చేస్తానని తెలియజేస్తూ, మీ అందరి సహకారానికి మనస్ఫూర్తిగా, అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, నేను 11వ ఫైనాన్స్ కమిషన్ మీద మాట్లాడినప్పుడు ఒకవిషయం చెప్పడం జరిగింది. ఒకవైపు ఫైనాన్స్ కమిషన్ డెవలప్ అయిన రాష్ట్రాలకు తక్కువ కేటాయింపులు చేసింది. మరి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, మీరు డెవలప్‌మెంట్ సరిగా చేయలేదు, ఎలివేషన్ ప్రోగ్రాం సరిగా చేయలేదని గ్రాంటు ఆపివేయడం జరిగింది. ఈ రెండింటి సమన్వయం మాకు అర్థం కాలేదని మేము చెప్పడం జరిగింది. ఫైనాన్స్ కమిషన్ పెరామీటర్స్, నామ్స్ చర్చించడం జరిగింది. ప్రస్తుతం రూ.25 వేల కోట్ల రూపాయలు ఇంకా డిస్ట్రిబ్యూట్ చేయవలసి ఉంది. వీటిని కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం ఇస్తుందా? పాత గైడ్‌లైన్స్ ప్రకారం ఇస్తుందా? వివరించాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: గైడ్‌లైన్స్ చూచినపుడు, 10, 11 ఫైనాన్స్ కమిషన్లలో తేడా ఉంది. పాప్యులేషన్‌కు 10వ ఫైనాన్స్ కమిషన్ వారు 20 వెయిటేజీ శాతం పెట్టారు. 11వ

ఫైనాన్స్ కమిషన్ 10 శాతం పెట్టారు. ఏరియా 10వ ఫైనాన్స్ కమిషన్ 11పెట్టగా, 11వ ఫైనాన్స్ కమిషన్ 7.5 శాతం పెట్టారు. పావర్టీ క్యాలిక్యులేట్ చేసినప్పుడు భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయితే ఎక్కువ పర్‌క్యాపిటా ఇన్‌కమ్ వస్తుందో, వాటిని 94-95, 95-96, 96-97 వరకు తీసుకొని వాటికి మూడు రాష్ట్రాలను తీసుకొని ప్రధానంగా గోవా, పంజాబు, మరొక రాష్ట్రాన్ని తీసుకొన్నారు. అందులో మూడు సంవత్సరాల యావరేజ్ తీసుకొని పర్ క్యాపిటా సీలింగ్ పెట్టుకొని, అక్కడనుండి మూడు సంవత్సరాల యావరేజ్ అన్ని రాష్ట్రాల నుండి తీసుకొని ఆ తేడాను బట్టి 62.5 శాతం టోటల్ వెయిటేజి ఇచ్చారు. ఈ విషయాన్ని 11వ ఫైనాన్స్ కమిషన్‌ను అడిగాము. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా, ప్రతి సంవత్సరానికి పావర్టీ తగ్గాలి గానీ, మీరు పేదరికానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు దానికి కారణం చెప్పమని గట్టిగా అడిగితే, గత మూడు నాలుగు సంవత్సరాలలో పేదరికం పెరిగిందని చెప్పారు.

పెరిగిన పేదరికాన్ని ఏ విధంగా కంట్రోల్ చేయాలని ఆలోచించకుండా మీరు వెయిటేజ్ ఇచ్చుకుంటూ పోతే, ఎవరైతే పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారో, వారికే ఊతం ఇచ్చినట్లవుతుంది, ఇది మంచి పద్ధతి కాదని చెప్పాము. ఈరోజు వెస్ట్ బెంగాల్, బీహార్, యు.పి. కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ వనరులు లేవు. వారు ఎన్నో చెప్పారు. ఎన్నో ఆర్టికల్స్ చూశారు. ఈ రోజు 'పెర్ఫార్మింగ్ స్టేట్స్', 'రిఫార్మింగ్ స్టేట్స్' వారికి ఇనెస్ట్రిమెంట్ ఎక్కువ వస్తోంది. వరల్డ్ బ్యాంక్ వారు అప్పు ఇస్తున్నారు. ఇంటర్నేషనల్ ఏజన్సీస్ నుంచి వనరులు ఎక్కువగా వస్తున్నాయి, మీకు రిసోర్సెస్ ఎక్కువగా ఉన్నాయి. పేద రాష్ట్రాల వారికి ఇవి రావడం లేదు. కాబట్టి వారికి ఎక్కువ సాయం ఇచ్చాము అని ఫైనాన్స్ కమిషన్ వాళ్లు అంటున్నారు. అయితే, మనకు ప్రత్యేకమైన సమస్యలు ఎన్నో ఉన్నాయి. తీవ్రవాద సమస్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు, ముఠా సమస్యలు ఎన్నో ఉన్నాయి. సబ్సిడీలు ఎక్కువగా ఇచ్చుకుంటూ, అన్నీ రేషనలైజ్ చేసుకుంటూ, ఈ రోజు పేదరికాన్ని నిర్మూలించడం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము.

పెరిగిన పేదరికాన్ని ఏ విధంగా కంట్రోల్ చేయాలని ఆలోచించకుండా మీరు వెయిటేజ్ ఇచ్చుకుంటూ పోతే, ఎవరైతే పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారో, వారికే ఊతం ఇచ్చినట్లవుతుంది, ఇది మంచి పద్ధతి కాదని చెప్పాము.

ఈరోజు మన రాష్ట్రాన్ని చూస్తే, మనం పెద్దగా మిగులులో లేము. సౌత్ ఇండియాలో మనం వెనుక ఉన్నాము. అయితే, నార్త్ ఇండియాకంటే ముందర ఉన్నాము. కష్టపడి ఒక డైరక్షన్ ఇవ్వగలిగాము. ఒక డైరక్షన్ ఇచ్చినందువల్ల మనకు ఇబ్బంది వచ్చింది. ఇది మంచి పద్ధతి కాదని స్పష్టంగా చెప్పాము. ఒక మంచి గవర్నెన్స్ ఇచ్చి, ఆ గవర్నమెంటు ద్వారా అక్కడ ఉండే వనరులను ఉపయోగించుకుని పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలి కానీ, పేదరికాన్ని పెంచకూడదని అందరూ చెప్పిన తరువాత, కమిషన్ సభ్యులు చాలావరకు కన్విన్స్ అయ్యారు. అయితే వారికి ఈ రోజు ఉన్న ప్రధాన సమస్య ఫస్ట్ రిపోర్ట్, సెకండ్ రిపోర్ట్ అనేవి వారు అదే చెప్పారు. మేము ప్రిలిమినరీ రిపోర్టును జనవరిలో ఇచ్చాము, తరువాత సెకండ్ రిపోర్టును ఇచ్చాము. ఎ.టి.ఆర్.ను కూడా తయారు చేసి క్యాబినెట్‌కు సబ్మిట్ చేసాము.

ఈ దశలోలో మేము వెనక్కి పోలేము అని చెప్పారు. అయితే, ఫైనల్ రిపోర్టు 10 రోజులలో ఇవ్వబోతున్నాము, మీరు సరైన సమయంలో వచ్చారని చెప్పారు. మేము మీరు చెప్పింది ప్రతి దానినీ విన్నాము, న్యాయం చేయడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తాము, ఫైనల్ రిపోర్టులో ఏ రాష్ట్రంలో అయితే ఎకనామిక్ రిఫార్మ్స్ వున్నాయో, బాగా పనిచేసే రాష్ట్రాలు ఏవైతే ఉన్నాయో, వాటికి ఏ విధంగా వెయిటేజ్ ఇవ్వాలో, ఆ విధంగా ఇస్తామని చెప్పారు. ఆ సందర్భంలో మేము చెప్పింది ఏమిటంటే, 35.7 శాతం మినిమమ్‌గా పెట్టుకుంటే, మీరు ఇప్పటికే అలకేట్ చేసిన రిసోర్సెస్ పోను రూ.22,571.00 కోట్లు తేడా ఉంటుంది. డబ్బులను రీఫార్మింగ్ స్టేట్స్‌కు ఒక ఫార్ములా పెట్టుకుని ఇవ్వగలిగితే కొంతవరకు ఉపయోగపడుతుంది. ఇది కాకుండా మీరు ఏ విధంగా చేయగలుగుతారో ఆలోచించమని చెప్పాము. 1990-95లో ఒకసారి 38 శాతం నుంచి 44 శాతం వరకు ట్రాన్స్‌ఫర్ చేశారు. సీలింగ్ పెట్టడం కరెక్ట్ కాదని కూడా చెప్పాను. దాని మీద కొంత వరకు కన్విన్స్ అయినట్లు కనపడ్డారు. ఏమి చేస్తారో చూడాలి. ఫైనాన్స్ మినిష్టర్, ప్రధాన మంత్రిగారితో మాట్లాడినపుడు ఒకవేళ ఫైనాన్స్ కమిషన్ వారు రిపోర్టు ఇస్తే ఇది కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ కాబట్టి దీనిని మార్చలేమని అంటున్నారు. దానికి మేము, మీరు ఒక డెవలప్‌మెంట్ ఫండ్‌ను క్రియేట్ చేసి, ఏ రాష్ట్రాలైతే నష్టపోయాయో ఆ రాష్ట్రాలకు ఇవ్వగలిగితే మేము ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. మీరు డబ్బులు ఇవ్వలేకపోతే ఆ రాష్ట్రాలు పూర్తిగా నష్టపోవడమే కాకుండా మధ్యలో ఆగిపోతాము. రిఫార్మ్స్ తీసుకొస్తున్నాము కాబట్టి ఈ రిఫార్మ్స్ మధ్యలో ఒదిలిపెడితే అటూ కాకుండా, ఇటూ కాకుండా మేము కూడా వెనుకబడే పరిస్థితి వస్తుంది. కాబట్టి మమ్మల్ని ముందుకు పోనీయండి అని కోరాము. ఈ విషయంలో సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నాం. ఈ అంశంపై మీ సహకారానికి ధన్యవాదములు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.



అక్షరాస్యత పెంపుదలకు
దృఢసంకల్పంతో కార్యక్రమాల అమలు

వెనుకబడిన ప్రాంతాలలో అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరచుట

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

09 సెప్టెంబర్, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా! నిన్న ఇంటర్నేషనల్ వరల్డ్ లిటరసీ డే సందర్భంగా నిన్న మీటింగ్ పెట్టుకొన్నాము. అసెంబ్లీ జరుగుతోంది కాబట్టి ప్రపంచ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా హౌస్‌లో చెప్పకుండా అనౌన్సు చేస్తే బాగుండదని ఉద్దేశ్యంతో నిన్న చేసిన నిర్ణయాల స్టేటుమెంటు మీ ముందర పెడుతున్నాను. ఈ రోజు ప్రపంచం మొత్తం చదువుకు ప్రాధాన్యత నిస్తోంది. సెల్ఫ్ రెస్పెక్టు, డిగ్నిటీ, సెల్ఫ్ కాన్ఫిడెన్సు, సివిక్‌సెన్సు వాల్యూస్‌తో కూడిన పార్టిస్పేటరీ డెమోక్రసీ బలపడాలంటే చదువు చాలా అవసరం. ఈ రోజు నాలెడ్జి సొసైటీకి 21 సెంచరీలో ఎంతో ప్రాధాన్యత ఉన్నది. 1991 సెన్సెస్ ప్రకారం లిటరసీ 44 శాతం ఉంటే, 1997 నాటికి అది 54 శాతానికి వచ్చింది. దానిని 95 శాతం చేయాలనే ఆలోచన ఉన్నదని మీకు తెలియచేస్తున్నాను. అది జరగాలంటే రాష్ట్రంలోని 5 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు కంపల్సరీగా పిల్లలను స్కూలుకు పంపించాలి. ఈ రోజు రాష్ట్రంలో ఆ వయస్సులో ఉన్న పిల్లలు కోటి 75 లక్షల మంది పిల్లలు ఉన్నారు. అందులో కోటి 35 లక్షల మంది స్కూలుకు పోతుండగా,

40 లక్షల మంది స్కూలు బయట ఉన్నారు. ఇటీవల 'చదువుకుందాం రా' అనే కార్యక్రమం పెట్టి 7 లక్షల మంది పిల్లలను మళ్లీ స్కూలుకు తీసుకొచ్చాము.

ఇంకా సుమారు 33 లక్షలమంది స్కూలుకు దూరంగా ఉన్నారు. 15-30 సంవత్సరాల మధ్య వయస్సుల గల వారిలో సుమారు కోటిమంది చదువురాని వారు ఉన్నారు. వారి మీద శ్రద్ధ తీసుకోవాలి. 5-14 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలను స్కూలుకు పంపాలని, 15 - 30 సంవత్సరాల మధ్య వయసున్నవారికి వయోజన విద్య ద్వారా విద్య ఇప్పించాలని చూస్తున్నాము. దీనిపై ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకుపోతున్నాము. ఈరోజు 80,000 మంది టీచర్స్‌ను గడచిన నాలుగు సంవత్సరాలో రిక్రూట్ చేశాము. 34,200మంది విద్యా వాలంటీర్లను అపాయింట్ చేశాము. 100, 200 పాపులేషన్ ఉన్న చోట కూడా 'మాబడి' కార్యక్రమం పెట్టి పిల్లలందరినీ స్కూలుకు పంపిస్తున్నాము. 313 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఇప్పుడు రన్ చేస్తున్నాము. ఇంకా ముందుకుపోవాలనే ఉద్దేశ్యంతో మరికొన్ని స్కూల్స్ తీసుకున్నాము. 100 లేక 200 జనాభా ఉండి ఒక కిలోమీటరు దూరంలో స్కూలు లేకపోతే అలాంటిచోట స్కూల్ శాంక్షన్ చేస్తున్నాము.

ఆవిధంగా రాష్ట్రంలో 7,350 స్కూల్స్ శాంక్షన్ చేశాము. సుమారు 200 మండలాల్లో లిటరసీ రేటు తక్కువగా ఉంది. అవి తీసుకున్నాము. అటువంటి చోట్ల ఎక్కువ స్కూల్స్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో 7,351 ప్రైమరీ స్కూల్స్ శాంక్షన్ చేస్తున్నాము. శ్రీకాకుళంలో 486, విజయనగరంలో 339, విశాఖపట్నంలో 1546, ఈస్ట్ గోదావరిలో 215, వెస్ట్ గోదావరిలో 105, కృష్ణాలో 14, గుంటూరులో 38, ప్రకాశంలో 94, నెల్లూరులో 99, చిత్తూరులో 759, కడపలో 385, అనంతపూర్‌లో 170, కర్నూలులో 23, మహబూబ్‌నగర్‌లో 306, రంగారెడ్డిలో 150, మెదక్‌లో 98, నిజామాబాద్‌లో 125, ఆదిలాబాద్‌లో 362, కరీంనగర్‌లో 240, వరంగల్‌లో 503, ఖమ్మంలో 696, నల్గొండలో 598, మొత్తం కలిపి 7351 ప్రైమరీ స్కూల్స్ కొరకు ప్రయత్నం చేస్తున్నాము.

5వ తరగతి వరకు చదుకున్నవారు కొందరు 6వ తరగతికి పోవటంలేదు. ఇటువంటి వారి కోసం అక్కడి ప్రైమరీ పాఠశాలలను అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని సంకల్పించాము. సుమారు 4,352 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను ఈ సంవత్సరమే స్టార్ట్ చేస్తున్నాము. శ్రీకాకుళంలో 65, విజయనగరంలో 283, విశాఖపట్నంలో 370, ఈస్ట్ గోదావరిలో 65, గుంటూరులో 109, ప్రకాశంలో 152, చిత్తూరులో 22, అనంతపూర్‌లో 44, కర్నూలులో 218, మహబూబ్‌నగర్‌లో 762, రంగారెడ్డిలో 174, మెదక్‌లో 522, నిజామాబాద్‌లో 261, ఆదిలాబాద్‌లో 522, కరీంనగర్‌లో 348, వరంగల్‌లో 152, ఖమ్మంలో 174, నల్గొండలో 109, మొత్తం కలిపి రాష్ట్రంలో 4,352 అప్పర్ ప్రైమరీ స్కూల్సును ఈ సంవత్సరం మనం స్టార్ట్ చేస్తున్నాము. 1985 నుండి 1995 వరకు హైస్కూల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వకుండా వారినే అందుకు కావాలసిన డబ్బులు సమకూర్చుకుని వాడుకోమన్నాము. 5 సంవత్సరాల తరువాత స్కూల్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పాము. కానీ చేయలేదు. హెడ్ మాస్టర్స్, టీచర్స్ లేకుండా,

కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా 1648 హైస్కూల్స్ క్వాలిటీ లేకుండా దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఆ 1648 స్కూల్స్‌ను గవర్నమెంట్ టేకప్ చేసి, గ్రాంట్ ఇచ్చి అప్‌గ్రేడ్ చేస్తున్నాము. ఇందుకు రూ.10.50 కోట్లు ఖర్చవుతుంది. అంతేకాకుండా 40 రెసిడెన్షియల్ స్కూల్సును శాంక్షన్ చేశాము. శ్రీకాకుళంలో 4, విజయనగరంలో 4, ప్రకాశంలో 1, విశాఖపట్నంలో 1, చిత్తూరులో 4, అనంతపూర్‌లో 4, కర్నూలులో 1, ఆదిలాబాద్ 4, మహబూబ్‌నగర్‌లో 4, మెదక్‌లో 1, నిజామాబాద్ 2, కరీంనగర్‌లో 2, వరంగల్ 2, నల్గొండలో 2, రంగారెడ్డిలో 1, ఖమ్మంలో 1, మొత్తం 40 రెసిడెన్షియల్ స్కూల్సును ఈ సంవత్సరం ప్రారంభించాలనుకుంటున్నాము. ఇందుకు రూ.100 కోట్లు ఖర్చవుతుంది. ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నాము.

2005 సంవత్సరానికల్లా టోటల్ లిటరసీ సాధించాలనే లక్ష్యం పెట్టుకున్నాము. దీనికి లిటరసీ మిషన్ ఒకటి కాన్‌స్టిట్యూట్ చేసుకున్నాము. దానికి ఈరోజో, రేపో పేరు ఫైనలైజ్ చేస్తాము. అక్టోబర్ 2, గాంధీ జయంతి నాడు ఈ లిటరసీ మిషన్‌ను ప్రారంభిస్తాము. మూడు నెలల్లో 15-30 సంవత్సరాల మధ్య వయసున్నవారిని, ముఖ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వారందరినీ ప్రోత్సహించిచదువుకునేలా కార్యక్రమం తీసుకుని, నెలనెలా మానిటర్ చేస్తాము.

ఇటీవల వెస్ట్ గోదావరిలో ఒక ఎక్స్‌పెరిమెంట్ చేశారు, చాలా బ్రహ్మాండంగా చేశారు. 36వేల మంది మహిళలకు చదువు చెప్పాలనే కార్యక్రమాన్ని పెట్టుకుని మూడు నెలల్లో కంప్లీట్ చేయగలిగారు. 29 వేల మంది చదవడం, వ్రాయడం నేర్చుకోగలిగారు. ఇక్కడ ఖర్చు జరిగింది కూడా ఏమీ లేదు. రూ.10 నుంచి రూ.12 పుస్తకాలకు మాత్రమే ఖర్చు చేశారు. వేరే ఖర్చు ఏమీ లేదు. అక్కడ ఉండే చదువుకున్న మహిళలే పదిమందికి చదువు రాష్ట్రంలో మూడు నెలల్లో 60 లక్షల మందికి చదువు చెప్పాలనే టార్గెట్ పెట్టుకుని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగానీ, సిఎంఇవై గ్రూపులు గానీ, ఇతర గ్రూపులలో ఉన్న వారిని 60 లక్షల మందిని లిటరేట్స్‌ని చేయడానికి ఈ కార్యక్రమం పెట్టడం జరిగింది.

అదేమాదిరిగా వచ్చే సంక్రాంతిని "అక్షర సంక్రాంతి"గా జరుపుకోవాలని, అంత లోపల ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని చెప్పి ముందుకు పోతున్నాం. గత 50 సంవత్సరాల్లో చేసిన కార్యక్రమాలను, మనం అయిదారు సంవత్సరాల్లో భారీ ఎత్తున చేయాలనుకున్నపుడు రిసోర్సెస్‌ను చూసుకోవాలి. ఇటీవల 27 వేల మంది టీచర్స్‌ను నియమించాం. వీరుగాకుండా ఈ కార్యక్రమం కింద రూ.30కోట్లు ఖర్చు చేసి 50 వేల మంది విద్యా వాలంటీర్లను నియమించబోతున్నాం. టోటల్ లిటరసీ ప్రోగ్రాం కింద వయోజన విద్య కోసం రూ.21కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఈ సంవత్సరం ప్రైమరీ స్కూల్సును అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేయడం కోసం రూ.11.50 కోట్లు ఖర్చు పెడుతున్నాం. హైస్కూల్స్ అప్‌గ్రెడేషన్ చేశాం, దానికి రూ.10.50కోట్లు ఖర్చు పెట్టాము. అంతేగాకుండా 40 రెసిడెన్షియల్ స్కూల్సును ఒక స్థాయికి తీసుకురావాలంటే వంద కోట్ల రూపాయలవుతుంది. కావున వీటన్నింటిని చేయడానికి రూ.203 కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం ఉంది.

ఈరోజు మనం డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చేయాలి. అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించాలంటే డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఏకైక మార్గం. ఇందుకోసం 'కె.యు. బ్యాండ్'ను ఇస్రో నుంచి తీసుకున్నాం, 'సి' బ్యాండ్ కూడా ఈరోజు తీసుకున్నాము. ప్రతి స్కూలులో ఒక టీవీ పెట్టుకోగలిగితే ఈ బ్యాండ్స్ ద్వారా మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇచ్చే అవకాశం ఉంటుంది, దాన్ని ప్రాసెస్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. హైదరాబాద్ నుంచి కంటెంట్స్‌ను తయారు చేసుకోగలిగితే, అక్కడి నుంచి నేరుగా అన్ని స్కూల్సుకు ఈ కంటెంట్ పోయే అవకాశం ఉంటుంది, రెగ్యులర్ నెట్‌వర్క్ కేబుల్ ఆపరేటర్స్, దూరదర్శన్ సేవలను మనం ఉపయోగించుకోవచ్చు. దూరదర్శన్ టి.వి. అయితే ప్రతి రిమోట్ ఏరియాకు పోయే అవకాశం ఉంది. ఈరోజు కేబుల్ నెట్‌వర్క్ కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉంది. ఈ రెండింటి గురించి ఆలోచిస్తున్నాం.

అదేవిధంగా 'సి' బ్యాండ్ ద్వారా అన్ని ప్రాథమిక స్కూల్స్‌కు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా రీచ్ కావాలని అనుకుంటున్నాం. టీచర్సును ఇవ్వలేకపోవచ్చు గానీ, టీవీలు చాలావరకు ఉపయోగ కరంగా ఉంటుంది. టి.వి.సెట్సును గవర్నమెంట్ సప్లై చేస్తే వాటిని సరిగా మెయిన్‌టెయిన్ చేయరనే బాధ వస్తుంది కాబట్టి మండలాలుగా, జిల్లాల వారీగా ఆ పనిని కాంట్రాక్టర్స్‌కు ఇచ్చి, సంవత్సరానికి ఇంత అని పే చేసి వాళ్లనే మెయిన్‌టెయిన్ చేయమని, హైదరాబాద్‌లో టివి టెలికాస్టును మెయిన్‌టెయిన్ చేయగలిగితే కంటెంట్స్ ఈజీగా పోతాయి. ఈరోజు మనకు కె.యు. బ్యాండ్ ఇచ్చారు. దీని ద్వారా అన్ని హైస్కూల్స్‌కు మనం కంటెంట్స్ పంపించవచ్చు.

ఈరోజు మనం డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చేయాలి. అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించాలంటే డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఏకైక మార్గం. ఇందుకోసం 'కె.యు. బ్యాండ్'ను ఇస్రో నుంచి తీసుకున్నాం, 'సి' బ్యాండ్ కూడా ఈరోజు తీసుకున్నాము.

అయితే దీనికి ఒక యాంటెనా యాడ్ చేసుకోవాలి, రూ.80 వేలు అవుతుంది. మూడు కిలోమీటర్ల ఏరియాలో ఎన్ని టీవీలు కావాలంటే అన్ని పెట్టుకోవచ్చు. అదేవిధంగా కె.యు బ్యాండ్ ద్వారా యాంటెనా పెట్టుకుని సుమారు 8వేల హైస్కూల్స్‌లో డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను ప్రమోట్ చేయాలని అనుకున్నాం. ఒక యాంటెన్నా పెట్టుకుంటే అదే స్కూల్లో నాలుగైదు టీ.వీ.లు కూడా పెట్టుకొని, ఒకేసారి నాలుగైదు క్లాసు రూములు రన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కడైనా టీచర్స్ లేకపోయినా కె.యు.బ్యాండ్ ద్వారా టీచింగ్ తీసుకోవచ్చు. సప్లిమెంటేషన్ కావాలంటే స్థానికంగా ఉండే టీచర్స్ ఇస్తారు. దానికి ఒక సెట్ ఆఫ్ బాక్స్ యాడ్ చేసుకుంటే అందులో ఆటోమేటిక్ గా టూ-వే కమ్యూనికేషన్ వస్తుంది. ఎప్పటికపుడు ఏమైనా డౌట్స్ ఉంటే వైర్లెస్ ద్వారా, ఫ్యాక్స్ ద్వారా అడిగి తెలుసుకుని క్లియర్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఒక్క హైస్కూల్స్‌లోనే కాకుండా పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కాలేజీల్లో కూడా ఈ కె.యు. బ్యాండును ఉపయోగించుకోవడానికి ఆలోచిస్తున్నాం. ఈసభలో ఉండే అందరినీ కోరుతున్నాను, ప్రాథమిక విద్య కోసం డబ్బులు ఖర్చు చేసి ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, హైస్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంటును కూడా ప్రోత్సహించి ముందుకు పోవాలసుకుంటున్నాం. గడిచిన నాలుగైదు సంవత్సరాల్లో 65

ఇంజినీరింగ్ కాలేజీలను మనం పెట్టుకున్నాం, మళ్లీ ఈ రోజు 45 ఇంజినీరింగ్ కాలేజీలకు అప్లికేషన్స్ పెట్టుకోనున్నాం.

అధ్యక్షా! నేను ప్రతిపక్ష సభ్యులందరినీ కోరుతున్నాను. ఇది లిటరసీ ప్రోగ్రామ్ కాబట్టి రాజకీయాలకు అతీతంగా మనం కలిసి చేయాలి. టీచర్స్ ట్రాన్స్ఫర్స్‌కు కూడా కౌన్సిలింగ్ పెట్టాము. దానికి నార్మ్స్ ఎస్టాబ్లిష్ చేశాము. అందరు ఎమ్.ఎల్.ఎ.లు కాన్‌స్టిట్యూయెన్సీల వారిగా ఏయే స్కూల్సున్నాయో? ఎంతమంది పిల్లలున్నారో? ఎంతమంది పిల్లలు స్కూలుకు వస్తున్నారు? ఎంతమంది స్కూల్సుకు రావడం లేదు? మీ నియోజకవర్గాలలో ఎంత లిటరసీ రేటు ఉంది? ఆ విధంగా అన్ని విషయాలు మూడు నెలలకు ఒకసారి రిపోర్టు ఇస్తామంటే, అందరికీ పంపిస్తాను. అందరూ లిటరసీ పైన కాన్సన్‌ట్రేట్ చేస్తే తప్ప మనం ప్రగతి సాధించలేము. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టిగా పని చేయాలి. ఎక్కడైనా తప్పులుంటే చెప్పండి. అల్టిమేట్‌గా పిల్లలందరికీ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇప్పించాలి. నూటికి 95 శాతం లిటరసీ రేటును సాధించే విధంగా కృషి చేయాలి. దీనిలో చదువుకున్న వారందరూ పాల్గొనాలి. ఎన్‌జిఒలు, సోషల్ వర్కర్స్ అందరూ పిల్లలకు చదువు చెప్పగలగాలి. అలాగే చదువుకున్న ప్రతి వ్యక్తి 5 లేక 10 మందికి చదువు చెప్పగలిగితే ఈ సమస్యను పరిష్కరించగలుగుతాము. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను. లిటరసీ డే నిన్న అయినా, ఆ సందర్భంగా నేను చేస్తున్నాను. ఆ విధంగా ఐదు సంవత్సరాలలో ముందుకుపోదాము. రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.



ట్విన్స్ ప్రాజెక్టు అమలుతో
సులభతరమై పౌర సేవలు

అన్ని నగరాలు, పట్టణాలలో ట్విన్స్ ప్రాజెక్టు

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

17 ఫిబ్రవరి, 2001

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: I am very happy. అధ్యక్షా!, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం ఏవిధంగా చేయాలని చెప్పి క్వశ్చన్ వేశారు. హైదరాబాద్‌లో ఎక్స్‌పెరిమెంటల్‌గా ట్విన్స్ ప్రాజెక్టు కింద ఒక కౌంటర్ ఓపెన్ చేశాం. చాలా సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. ఇందులో మీరు చూస్తే, యుటిలిటీ పేమెంట్స్ ట్యాక్స్ పేమెంట్స్ స్టాట్యూటరీ కింద ఏమేమి సర్టిఫికెట్స్ ఇవ్వడానికి అవకాశం ఉందో వాటన్నింటినీ జారీ చేయడం జరుగుతుంది ఈ కౌంటర్ ద్వారా Electricity Bills, water and sewerage bills, property tax, registration of birth, registration of death, issue of birth certificates, issue of death certificates and also encumberance certificates. These are various services which we are providing through computer. Permits and Licences are there. Trade licences are there. Issue of learning licence, issue of renewal of driving licence in respect of transport vehicles. Registration of new vehicles in non-transport is there. If you see Procedure of transport department you find the details of several permits issued like

market value assistance. So, facilitates like change of address and other particulars are also there in every department. If you give the details, it will go to all the departments. Details like Transfer of ownership of non-transport vehicles are there. For example, with regard to APSRTC bus tickets, we are also working with the Railways. In the case of flight reservation, if somebody will go Delhi and if there is no retum flight reservation and even if there is no train reservation, he can avail bus service. That is like all integrated towards extension service.

అధ్యక్షా, ఈ ట్విన్స్ ప్రాజెక్టు ద్వారా 31-1-2001 నాటికి 57,689 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. జనవరిలో పర్ డే 400 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. టోటల్ కాస్ట్ ఆఫ్ పైలట్ ప్రాజెక్టు రూ.90 లక్షలు. అదే మాదిరిగా ఇక్కడ పనిచేసే సిబ్బంది-1400 మంది ఆపరేటర్స్, ఒక సీనియర్ ప్రోగ్రామర్, ఇద్దరు అకౌంటెంట్స్, ఒక అటెండరు, ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్, యావరేజ్ మంథ్లీ ఎక్స్‌పెడేంచర్ వచ్చి ఒక లక్ష రూపాయలు అవుతుంది. టోటల్ కలెక్షన్స్ యాజ్ ఆఫ్ నౌ, 6.83 కోట్ల రూపాయలు అయితే, అధ్యక్షా, టు స్టార్ట్ విత్ హైదరాబాద్‌లో 18 సెంటర్సు పెట్టి 150 కౌంటర్లు ఏర్పాటు చేయాలనుకున్నాం. వీటన్నింటినీ 'బి.ఓ.టి.' పద్ధతిలో M/s. CMS RAM Informatics Hardware వాళ్లకే ఇచ్చాం. వాళ్లు వర్క్ మైన్‌టెయిన్ చేస్తున్నారు. యుటిలిటీ పేమెంట్స్ 3.6 లక్షల వరకు ట్రాన్సాక్షన్స్ ఉంటాయి. దీనిపైన రూ.4.75 ఫర్ ట్రాన్సాక్షన్‌కు ఖర్చు అవుతుంది. 3.6 లక్షల కన్నా ఎక్కువ ట్రాన్సాక్షన్స్ అయితే, రూ.3.95 అవుతుంది. అంటే నాలుగు రూపాయల కన్నా తక్కువవుతుంది. After 18 months, it will be stabilished to Rs.3.95. ఇవేకాకుండా సేల్స్ ఆఫ్ టిక్కెట్స్ విషయానికి వస్తే, పర్ టికెట్ 8 రూపాయలవుతుంది. In respect of e-mail payments it is Rs.20/- per transaction. అదేవిధంగా అడిషనల్ సర్వీసెస్ - టెలిఫోన్ బిల్లుల చెల్లింపు, రిసీట్ ఆఫ్ పాస్‌పోర్టు అప్లికేషన్స్ వంటి సేవలను కూడా ఇక్కడ అందజేయడం జరుగుతున్నది. అయితే పూర్తి స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకోవడానికి కొంత సమయం పడుతుంది. మిగతా సర్వీసులన్నీ కూడా ఏప్రిల్ నాటికి స్టార్ట్ అవుతాయి. 18 చోట్ల 150 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఇది అయినాక చాలా మంది అడుగుతున్నారు. ఏవిధంగా చేయాలని, రాష్ట్రమంతా ఏం చేయబోతున్నారని అడుగుతున్నారు. మండలాల్లో ఏమి చేయాలని అడుగుతున్నారు. ఈరోజు రాష్ట్రం మొత్తం చూస్తే 1100 మండలాల్లో కంప్యూటర్స్ పెట్టాం. ఇప్పటికే 77 మిలియన్స్, అంటే, 7.7 కోట్ల జనాభా వివరాలను కంప్యూటర్‌లో పెట్టి, మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డు కంప్లీట్ చేశాం. ఇవన్నీ ఏప్రిల్ నాటికి చేయమంటున్నాం. వెరిఫికేషను అయినాక, డాటా తీసుకుని, అన్ని సర్వీసులు మండల్ హెడ్ క్వార్టర్స్‌లో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇటీవల మండలాల్లో ఇంటర్‌నెట్ పెట్టడానికి అవకాశాలు వచ్చాయి. అన్ని మండలాల్లో ఎమ్మార్వో ఆఫీసుల్లో ఎక్కడైతే కంప్యూటర్స్ ఉన్నాయో, వాటికి ఎటాచ్డ్‌గా ఇంటర్‌నెట్ యాక్సెస్ ఇస్తున్నాము. ఆఫీసుకు పోయే పని లేకుండా,

ఆ సర్వీసులను తీసుకునే అవకాశం ఉంటుంది. ఇంతే కాకుండా జిల్లా లెవెల్లో ఈరోజు చూస్తే కంప్యూటర్స్ పెట్టి ఆన్‌లైన్ ట్రాన్స్‌మిషన్ జిల్లా నుంచి రాష్ట్రానికి 2 ఎంబి కెపాసిటీ మనం అప్డేట్ చేసుకున్నాం. మండల్ నుంచి జిల్లాకు as on today డెడికేటెడ్ లైన్సు లేవు. ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కింద పెద్ద ఎత్తున రిలయెన్సు one tegabite to one pegabite per second పోతోంది. మనం జిల్లా వరకూ వీడియో కాన్ఫరెన్సు, డాటా ట్రాన్స్‌మిషన్ అంతా 1000 ఎంబి కలిపి ఒక గిగాబైట్ అవుతుంది. 1000 గిగాబైట్స్ కలిపి ఒక టెరాబైట్ అవుతుంది. రాష్ట్రం అంతా ఇది వస్తే వాళ్లు ఏది ఉపయోగించాలి, ఎప్పుడెప్పుడు ఏ విధంగా చేయాలి అనే దాని విషయంలో వాటిని ఉపయోగించుకోవడానికి లైన్సు ఎస్టాబ్లిష్ చేస్తున్నారు.

ఇప్పటికే 2000 కిలోమీటర్లు కంప్లీట్ చేశారు. ఇంకా చేసుకోగలిగితే, ఆ కెపాసిటీ, ఆ బ్యాండ్ విడ్త్ ఉపయోగించుకుని హైస్కూల్సు, హాస్పిటల్స్, ఆఫీసెస్ కనెక్టు చేసుకోగలిగితే ఆన్లైన్ కమ్యూనికేషన్‌తో చాలా ఎఫెక్టివ్‌గా ఉంటుంది. We are working out all these things through internet services. ఏదైతే మండలాల నుంచి జిల్లాకు వచ్చి, జిల్లా నుంచి స్టేట్‌కు వస్తుందో, ప్రతిరోజూ ఆ ఇన్ఫర్మేషన్ అప్డేట్ చేసి స్టేట్ లెవెల్లో ఒక పోర్టల్‌ను ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. ఇది కంబైండ్ పోర్టల్, ఇంతవరకూ ఇటువంటి పోర్టల్స్‌ను సింగపూర్ గవర్నమెంటు, అమెరికా గవర్నమెంటు చేశారు. డెవలప్డ్ కంట్రీస్‌లోనూ కొన్ని కంట్రీస్‌లోనే చేశారు. ఈ విధంగా పోర్టల్ పెట్టి వాటి ద్వారా ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ చేయాలనుకుంటున్నాము. ఇప్పటికే కొన్ని డిపార్టుమెంట్సు కంప్యూటరైజ్ చేశారు. ఇంకా కొన్ని చేయాలి. 2001-2002 సంవత్సరంలో మాగ్జిమమ్ అన్నీ చేయాలను కుంటున్నాము. ఆ విధంగా స్కీము పెట్టుకున్నాము. ఆ విధంగా స్కీము పెట్టుకున్నాము. ఏ డిపార్టుమెంట్సు అయితే కంప్యూటరైజేషన్ కంప్లీట్ చేశారో అక్కడ పోర్టల్‌లో ఇంటిగ్రేట్ చేసి త్రూ ఇంటర్‌నెట్ సర్వీసెస్ వెళతాయి. ఒకసారి పోర్టల్‌కి వచ్చాక పోర్టల్ నుంచి నేరుగా ఇంటర్‌నెట్‌కి వెడుతుంది. ఇంటర్నెట్ ఎవరైనా పెట్టుకోవచ్చు. ఎమ్మెల్యేలు ఇంట్లో ఉండి They can have all these services. లేకపోతే ఇక కమ్యూనిటీ ఇంటర్నెట్స్, ఈరోజు రిలయెన్సు అయితే 7,500 కమ్యూనిటీ ఇంటర్నెట్స్ పెడతామని పచ్చారు. మండల్ హెడ్ క్వార్టర్సులో ఒకటి రెండు నెలల్లో 1100 ఇంటర్నెట్ కనెక్షన్లు వస్తున్నాయి. ఇది కాకుండా అన్‌ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ గానీ, ఎవరైనా గాని పెట్టుకుంటే ఎక్కడ కావాలంటే అక్కడ ఇవ్వగలిగితే, కనెక్టివిటీ ఉంటే ఆటోమెటిక్‌గా All services are available at that place.

ఏ డిపార్టుమెంట్సు అయితే కంప్యూటరైజేషన్ కంప్లీట్ చేశారో అక్కడ పోర్టల్‌లో ఇంటిగ్రేట్ చేసి త్రూ ఇంటర్‌నెట్ సర్వీసెస్ వెళతాయి. ఒకసారి పోర్టల్‌కి వచ్చాక పోర్టల్ నుంచి నేరుగా ఇంటర్‌నెట్‌కి వెడుతుంది.

ఇప్పుడు ఏదైతే చెప్పామో ఈ సర్వీసుల విషయంలో ఆఫీసుల వద్దకు పోయే పని లేకుండా నేరుగా పొందే పరిస్థితి త్వరలో వస్తుంది. దీనివల్ల స్వగ్రామంలోనే వారికి సేవలందించే అవకాశం వస్తుంది. రెండవ విషయం పేమెంట్స్. కమర్షియల్ టాక్సెస్, యుటిలిటీ పేమెంట్స్ అన్నీ

ఆటోమేటిక్‌గా బ్యాంకులో తీసుకునే విధంగా చేస్తున్నాము. అన్ని మునిసిపాలిటీలలో ఈ ఏర్పాటు చేసేలా ఆలోచిస్తున్నాము. ఈ విధంగా వేరియస్ సర్వీసెస్‌ను కంప్యూటరైజ్ చేయడం వల్ల ఎకౌంటబిలిటీ వస్తుంది. అంతేగాక బెటర్ సర్వీసెస్ వస్తాయి. ప్రజలకు హెరాస్‌మెంటు ఉండదు. మళ్లీ రావాల్సిన పని ఉండదు. అలాగే డూప్లికేషన్ ఆఫ్ వర్క్ ఉండదు.

ఈ విధంగా వేరియస్ అప్రోచెస్ తీసుకుని రాష్ట్రం అంతా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకుంటున్నాం. వీలైనంత త్వరలో ఈ సర్వీసెస్ కింది స్థాయి వరకూ రీచ్ కావడానికి ఆలోచిస్తున్నాము, అయితే దీనికి మైండ్ సెట్ కావాలి, అందరూ మారాలి. దీనికి కొంత సమయం పడుతుంది. అలవాటు కావాలి. అందుకనే, మొన్న మీరు చెప్పారు, ఎమ్మెల్యేలకు, మా వాళ్లకు చెప్పాము. ట్రైనింగ్ పెట్టమన్నాము. ట్రైనింగ్ తీసుకుని ఎమ్మెల్యేలు 30-40 గంటలు వర్కు చేయగలిగితే, మీరే ఆపరేట్ చేసుకోగల పరిస్థితి వస్తుంది. అది చేయమని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. మీ సెక్రటరీ గారికి కూడా చెప్పాము. మీరు ఇమీడియెట్‌గా ఓ.కె. అంటే సోమవారం నుంచి పెట్టడానికి అవకాశం ఉంటుంది. లాంగ్ సెషన్ ఉంటుంది కాబట్టి చాలా మంది మెంబర్సు ఈ ఫెసిలిటీని ఉపయోగించుకునే అవకాశం వస్తుంది. రెండవది, ప్రభుత్వోద్యోగులు. 19 మంది ఎగ్జిక్యూటివ్స్‌ని మొన్న 6 నెలల ట్రైనింగుకు పంపించాము. మద్రి చెన్నారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్‌లో రాష్ట్రంలోని 11 లక్షల మంది ఉద్యోగులలో లాస్ట్ కేటగిరీ అయిన అటెండర్సు, ఫ్యూన్సును తీసి వేస్తే, కంప్యూటర్ అవేర్నెస్ ఎవరికి అవసరమో వారికి టైం బౌండ్ పెట్టుకుని, సీనియర్ సెక్రటరీస్ నుంచి కింది స్థాయి వరకు ట్రైనింగ్ ప్రోగ్రాముకు చార్ట్ ఇచ్చాము. ఇది హెచ్‌ఆర్‌డీ ఇనిస్టిట్యూట్ వాళ్లు కోఆర్డినేట్ చేస్తున్నారు. అది కూడా ఇంప్లిమెంట్ చేయబోతున్నాం. ఇవన్నీ పద్ధతి ప్రకారం చేయడానికి వేరియస్ యాస్పెక్ట్స్‌తో ముందుకు పోతున్నాం. అపోజిషన్ పార్టీల వారు ఇంటి దగ్గర గానీ, ఇక్కడ గానీ ఇన్ఫర్మేషన్ తీసుకునే అవకాశం ఉంది. అయితే కొన్ని డిపార్టుమెంట్సు ఇంకా పర్‌ఫెక్షన్ పొందవలసిన అవసరం ఉంది. అది వచ్చేవరకు వదలిపెట్టం. తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.



ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పుల్లెల గోపిచంద్‌కు సత్కారం

ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను సాధించిన పుల్లెల గోపిచంద్‌కు అభినందన

12 మార్చి, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇటీవల ఒలింపిక్స్‌లో సాధించిన కరణం మల్లీశ్వరి విజయంలో మనందరం భాగం పంచుకున్నాము. ఆ విధంగా ఆమె దేశానికి, రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టారు. అయితే, ఆమె బాటలోనే మరొక తెలుగు తేజం, తెలుగు బిడ్డ పుల్లెల గోపీచంద్ ఈరోజు మన రాష్ట్రానికి మళ్లీ మంచి పేరు తెచ్చారు. ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఈసారి గెల్చి తీరుతాననే, కాన్ఫిడెన్సుతో గోపీచంద్ ఇక్కడ నుంచి వెళ్లాడు, ఆ స్ఫూర్తితోనే ఆయన ఆడడం, అనుకున్నదానిని సాధించగలగడం మనకు ఎంతో ఆనందం. గోపీచంద్ ప్రకాశం జిల్లాలో పుట్టాడు. కొన్ని రోజులు ఆర్.టి.సిలో ఉద్యోగం చేయడం, దాని తరువాత ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో ఉద్యోగం చేస్తూ ఈరోజు అంతర్జాతీయ టైటిల్‌తోబాటు 5 జాతీయ ఛాంపియన్స్ టైటిల్స్‌ను సాధించడం మనందరికీ గర్వకారణం. ఆ విధంగా చాలా బాగా అడుతూ భారతదేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చినటువంటి గోపీచంద్‌ను ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అతను ఒక పట్టుదలతో, నిరంతర కృషితో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాడు. అతని కోచ్‌లు కూడా చాలా బాగా పని చేశారు, వారినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు కూడా చాలా ఎంకరేజ్మెంటు ఇచ్చారు. వారినీ మనందరి తరుపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. రాష్ట్రంలో ఉండే యువతకు గోపీచంద్ ఒక స్ఫూర్తి. శ్రీమతి మల్లీశ్వరి ఒకస్ఫూర్తి. వీళ్లు రాష్ట్రానికి మంచి పేరు తేవడమే కాకుండా దేశానికి మంచి పేరు తెచ్చారు. రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ పర్సన్స్ అందరికీ ఒక స్ఫూర్తిదాయకంగా వారు ముందుకు పోయారు. చాలా ఉత్సాహాన్ని ఇచ్చారు. వారిద్దరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2000 సంవత్సరంలో క్రీడా విధానంలో ప్రభుత్వం ఒక పాలసీ తీసుకొచ్చింది. ఆ పాలసీలో చాలా స్పష్టంగా రాష్ట్రంలో స్పోర్ట్సును ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఆ పాలసీలో ఒలిపింక్స్‌లో గోల్డ్‌మెడల్ వస్తే రూ.25 లక్షలు, సిల్వర్ మెడల్‌కి రూ.16 లక్షలు బ్రాంజ్ మెడల్‌కి రూ.10 లక్షలు ఇస్తాము. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో గోల్డు మెడల్ వస్తే రూ.16 లక్షలు, సిల్వర్ మెడల్‌కి రూ.7.5 లక్షలు, బ్రాంజ్ మెడల్ వస్తే రూ.5 లక్షలు ఇస్తాము. ఏషియాడ్ గేమ్స్‌లో గోల్టు మెడల్ వస్తే రూ.10 లక్షలు, సిల్వర్ మెడల్ వస్తే 7.5 లక్షల రూపాయలు, బ్రాంజ్ మెడల్‌కి రూ.5 లక్షలు ఇస్తాము. నేషనల్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్‌కి రూ.3 లక్షలు, సిల్వర్ మెడల్‌కి రూ.2 లక్షలు, బ్రాంజ్ మెడల్‌కి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి స్పోర్ట్స్ పర్సన్స్ ఒలింపిక్స్, వరల్డ్ చాంపియన్‌షిప్‌కు వెళితే ప్రభుత్వంలో రూల్సు ఎగ్జెమ్ట్ చేసి ఫస్టు గ్రేడ్ గెజిటెడ్ ఆఫీసరుగా ఉద్యోగం ఇస్తున్నాము. ఏషియాడ్‌లో గోల్డు మెడల్ వస్తే అలాంటి వ్యక్తులందరికీ ఫస్టు ప్రమోషన్ లెవెల్లో బిలో గెజిటెడ్ ఆఫీసర్సు కింద రూల్సు అన్నీ ఎగ్జెంప్టు చేసి ఉద్యోగాలు ఇస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ నుంచి యాన్ ఏషిగేమ్స్ మెడల్ వస్తే పోలీస్ డిపార్టుమెంటులో రూల్సు అన్నీ ఎగ్జెంప్టు చేసి వారికి ఎస్.ఐ. ఉద్యోగాలు ఇస్తున్నాము. ఎవరైనా టీమ్ ఏషియాడ్, కామన్‌వెల్త్, ఎస్.ఐ.ఎఫ్ గేమ్స్‌లోని వారికి హైస్కూల్‌లో క్లాస్ 3 పిఇటి పోస్టు కూడా ఇవ్వాలని అనుకున్నాము.

2000 సంవత్సరంలో క్రీడా విధానంలో ప్రభుత్వం ఒక పాలసీ తీసుకొచ్చింది. ఆ పాలసీలో చాలా స్పష్టంగా రాష్ట్రంలో స్పోర్ట్సును ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఇది కాకుండా, ఆంధ్రప్రదేశ్ సీనియర్ నేషనల్ లెవెల్లో ఒక మెడల్ వస్తే వారిని ఎంకరేజ్ చేయడం కోసం భవిష్యత్తులో బిల్డ్‌అప్ చేయడం కోసం ఇండస్ట్రీస్ సెక్రటరీ ద్వారా ప్రైవేటు ఇండస్ట్రీస్‌లో అది టేకప్ చేశాము. ఇవే కాకుండా రెండు శాతం ఉద్యోగాలు వీరికోసం రిజర్వు చేశామని మీకు తెలియచేస్తున్నాను. నగదు, ఫైనాన్స్ ఇన్సెంటివ్స్ కాకుండా వారు జీవితంలో సెటిల్ కావడానికి ఉద్యోగాలు కూడా రిజర్వు చేశాము. కొత్త పాలసీ కింద 6 నుంచి 16 సంవత్సరాల వయస్సు వారికి 3 రీజినల్ స్పోర్ట్సు రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టి అందులో వీరందరినీ అడ్మిట్ చేస్తున్నాము. రాబోయే అకడమిక్ ఇయర్ నుంచి మూడు ప్రాంతాలలో మూడు రెసిడెన్షియల్ స్కూల్సు ఏర్పాటు చేయడం, అక్కడ ఎడ్యుకేషన్‌తో సమానంగా స్పోర్ట్సుకి తర్ఫీదు ఇవ్వడం, అక్కడ ఎడ్యుకేషన్ మీద కూడా, అయితే, కాన్సన్‌ట్రేట్ చేస్తామని మీకు

తెలియచేసుకుంటున్నాను. అకాడమీస్‌కు కొన్ని ఎస్టాబ్లిష్‌మెంటు చేశాము. ఆ అకాడమీస్‌కు అందరినీ పంపిస్తున్నాము.

అధ్యక్షా, మన క్రీడాకారులు దేశానికి ప్రతిష్ట తెచ్చారు. ఆల్ ఇండియా లెవెల్లో మీరు చూస్తే 21 సంవత్సరాల తరువాత ఈ గౌరవం వచ్చింది. అలాంటివి వచ్చినప్పుడు స్ఫూర్తిదాయకంగా అందరినీ ఎంకరేజ్ చేయడం కోసం మాట్లాడుకోవడంలో తప్పులేదు. నేను చాలా తక్కువ సమయం తీసుకొని ఇవి చెబుతున్నాను. తూర్పు గోదావరి జిల్లాలో ఖోఖో అకాడమీ, కబ్బడీ అకాడమీ, కృష్ణా జిల్లాలో బ్యాడ్మింటెన్ అకాడమీ, మెదక్‌లో బాక్సింగ్ అకాడమీ, అథ్లెటిక్ అకాడమీ, నిజామాబాద్‌లో ఆర్చరీ అకాడమీ, కరీంనగర్‌లో సైక్లింగ్ అకాడమీ, వరంగల్‌లో జిమ్నాస్టిక్స్ అకాడమీ, హైదరాబాద్‌లో హాకీ అకాడమీ, కడపలో హ్యాండ్‌బాల్ అకాడమీ పెడుతున్నాము. మొత్తం 13 అకాడమీలు పెడుతున్నాము. మనకు 2002 సంవత్సరంలో నేషనల్ గేమ్స్ వస్తున్నాయి. హడ్కో ద్వారా 150 కోట్ల రూపాయలు లోన్ తీసుకున్నాము. 125 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కొత్త స్టేడియంలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నాము. 25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇప్పుడు ఉన్నటువంటి వాటిని స్ట్రెంథెన్ చేస్తున్నాము. పనులు అన్నీ ముమ్మరంగా జరుగుతున్నాయి. కరణం మల్లీశ్వరి స్టార్ట్ చేశారు, ఈరోజు గోపీచంద్ బలపర్చారు. ఇంకా రాబోయే రోజుల్లో బ్రహ్మాండంగా ముందుకు పోయే అవకాశాలు ఉన్నాయి. కరణం మల్లీశ్వరికి సిడ్నీ ఒలింపిక్స్‌లో 2000 సంవత్సరంలో బ్రాంజ్ మెడల్ వచ్చింది. జాతీయ మహిళా బ్యాడ్మింటన్ డబుల్స్ విజేతలు మిస్ శ్రుతి, మిస్ జ్వాలలకు ఫిబ్రవరి, 2001లో మెడల్స్ వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 35 కోట్లరూపాయలు బడ్జెట్‌లో క్రీడలకు కేటాయించింది.

నా ఉద్దేశ్యం ఒక్కటే. రాబోయే 10-15 సంవత్సరాలు గట్టిగా ట్రైనింగ్ ఇస్తే వీరందరూ ఒలింపిక్స్‌లో గొప్పగా గెలిచే అవకాశం ఉంటుంది. రాబోయే 15 సంవత్సరాలలో ఒలంపిక్స్ విజేతలు ఆంధ్రప్రదేశ్ నుంచి రావాలని కోరుతున్నాం. గోపీచంద్‌కు రూ.5 లక్షలు ఒలింపిక్స్‌లో పార్టిసిపేట్ చేసేందుకు ఇచ్చాము. ముఖేష్‌కు మూడుసార్లు పార్టిసిపేట్ చేసినందుకు రూ.5 లక్షలు ఇచ్చాము. హైదరాబాద్‌లో నేషనల్ అకాడమి కావాలని అడిగితే ఇచ్చేందుకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా సుముఖంగా ఉంది. రీజినల్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ కింద ఒక 50 ఎకరాలు ఇచ్చాము. దీనికి కూడా సెంట్రల్ గవర్నమెంటు సుముఖంగా ఉంది. కొంత మంది మన రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రానికి పోయి అక్కడ ఉద్యోగాలు చేసుకుని ఉంటున్నారు. ఇక్కడ ఢిఫరెంటు డిసిప్లిన్స్‌లో నేషనల్, ఇంటర్నేషనల్ మెడల్ విన్నర్స్ ఎవరున్నారో వారందరినీ తిరిగి ఇక్కడికి రమ్మని అడుగుతున్నాము. అవసరం అయితే ఎంప్లాయిమెంటు ఇస్తున్నామని తెలియచేసుకుంటున్నాను. నేను ఎందుకు ఇది చెప్పానంటే, ఇది నాంది మాత్రమే.

ఈరోజు కరణం మల్లీశ్వరి - మామూలుగా పాలసీ ప్రకారం అయితే ఒలింపిక్స్‌లో ప్రపంచ మెడల్ వస్తే రూ.10 లక్షలు చేశాము. కానీ, రూ.25 లక్షలు ఇచ్చాము. మొదటిసారిగా 10 లక్షలు ఇచ్చాము. తరువాత 25 లక్షలు ఇచ్చాము. ఈరోజు గోపీచంద్ మన పేరు ప్రతిష్టలు పెంచినందుకు రూ.25 లక్షల రూపాయలు క్యాష్ ఇస్తున్నాము. అదేమాదిరిగా, ప్రభుత్వం ఇంతకు

ముందు చెప్పినట్లుగా ఎక్కడ అయినా వారు కోరుకుంటే అక్కడె హౌసు సైట్‌ను వారికి అప్పచెప్పుతున్నాము. బ్యాడ్మింటన్ క్రీడలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి, శ్రీ గోపీచంద్‌తో మాట్లాడి వారి సలహాలు తీసుకుని అకాడమీకి వారిని ఆనరరీ కింద, వారి ఆధ్వర్యంలో దీనిని ప్రమోట్ చేయాలని అనుకుంటున్నాము. ఇక్కడ మంచి స్పోర్ట్స్ అవకాశాలు లేకుంటే, కర్ణాటకకు పోయే పరిస్థితికి వచ్చారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ప్రాక్టీస్ చేయడానికి ఏవిధంగా చేయాలో వారితో మాట్లాడతాము. మెయింన్‌టనెన్స్ వారికి అప్పచెప్పి, ఏ విధంగా చేయాలో యాక్షన్ ప్లాను తయారు చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇంకా వారి సూచనలు తీసుకుని, ఆంధ్రరాష్ట్రంలో ఏ విధంగా ముందుకు పోవాలోనో, స్పోర్ట్సు గురించి ఆలోచిస్తామని తెలియచేసుకుంటున్నాను. కాబట్టి, అధ్యక్షా, అసాధారణ ప్రతిభతో ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌ను పుల్లెల గోపీచంద్ స్వంతం చేసుకోవటం. భారత బాడ్మింటన్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అసాధారణ ప్రతిభ చూపిన పుల్లెల గోపీచందు ఈ సభ మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఈ కింది తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా మిమ్ములందరిని కోరుతున్నాను.

"అసాధారణ ప్రతిభచూపి ఆల్ ఇంగ్లండ్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ టైటిల్‌ను కైవసం చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ఎగుర వేసిన పుల్లెల గోపీచంద్‌ను ఈ సభ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నది".



జల చైతన్యం
కార్యక్రమంలో ముఖ్యమంత్రి

'నీరు - మీరు' కార్యక్రమం విశిష్టత

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

28 మార్చి, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: 'నీరు-మీరు' కార్యక్రమానికి సంబంధించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈరోజు మీ ముందుకు వచ్చాం. సమ్మర్ వస్తోంది, రెండు, మూడు నెలల్లో 'నీరు-మీరు' కార్యక్రమాన్ని మళ్లీ ఒకసారి చేస్తే తప్ప రాబోవు రోజుల్లో ఇబ్బందుల నుంచి తప్పించుకునే అవకాశం లేదు. రాష్ట్రంలో మొత్తం 275 లక్షల హెక్టార్ల భూమి ఉంది. ఇందులో వేస్ట్ అండ్ డీగ్రేడెడ్ ల్యాండు 115 లక్షల హెక్టార్లలో అంటే 42శాతం ఉంది, రాష్ట్రంలో 896 మిల్లీమీటర్ల సగటు వార్షిక వర్షపాతం ద్వారా మొత్తం 24,44,000 లక్షల క్యూబిక్ మీటర్ల వాన నీరు లభిస్తోంది. ఇందులో 41 శాతం ఎవాపరేషన్, 40 శాతం సర్ఫేస్ రన్ ఆఫ్ ద్వారా సీలోకి పోతోంది. కేవలం పది శాతం మాత్రం సాయిల్ మాయిశ్చర్ కింద కన్వర్ట్ అయ్యే అవకాశం ఉంది. గ్రౌండ్ వాటర్ కింద మరో 9శాతం రీఛార్జ్ అవుతోంది.

ఈరోజు మనం పది సంవత్సరాల వాటర్‌షెడ్ డెవలప్‌మెంటుకు సంబంధించి ఒక యాక్షన్ ప్లాను తయారు చేశాం. దీన్ని 1997లో ఎనౌన్స్ చేశాం. వంద లక్షల హెక్టార్లలో వాటర్‌షెడ్

డెవలప్‌మెంట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని అనుకున్నాం. ఇప్పటికి 5,472 వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేశాం. వీటి క్రింద 27లక్షల హెక్టార్ల బీడు భూములను, బంజరు భూములను కవర్ చేయడం జరిగింది. 6,647 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేసి 16.60 లక్షల హెక్టార్ల ల్యాండును కవర్ చేయాలని అనుకున్నాం. వాటర్‌షెడ్ పథకం ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని వాటర్ కన్జర్వేషన్ కమిషన్‌ను పెట్టాం.

ఈనాడు ఒక హోలిస్టిక్ అప్రోచ్‌తో తీసుకెళ్లాలని యూనిఫార్మ్‌గా, అన్ని డిపార్టుమెంట్లను కలిపి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ మిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో దేశంలో ఎవరెవరైతే ఎక్స్‌ఫర్ట్స్ ఉన్నారో వారు మెంబర్స్‌గా ఉన్నారు. అన్నాహజారే, చాందీ ప్రసాద్‌భట్, శ్రీ సి.హెచ్.హనుమంతరావు, శ్రీ విలాసరావు సోలంకీ, శ్రీ రాజేంద్రసింగ్, శ్రీ టి.హనుమంతరావు మొదలైన ఎమినెంట్ పర్సన్స్ మెంబర్స్‌గా ఉన్నారు. వీళ్లు కొన్ని జిల్లాలను కూడా ఎడాప్ట్ చేసుకున్నారు. చిత్తూరు, నల్గొండ జిల్లాలను అన్నా హజారేగారు ఎడాప్ట్ చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను ఆర్.ఎన్.అధవాలే ఎడాప్ట్ చేసుకున్నారు. టి.హనుమంతరావు రంగారెడ్డి జిల్లాను ఎడాప్ట్ చేసుకున్నారు. ఈవిధంగా జిల్లాలను ఎడాప్ట్ చేసుకుని డీటెయిల్డ్ పరిశీలన చేస్తూ, ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. రెగ్యులర్ మీటింగులు పెడుతున్నారు. పరిస్థితులను పర్సనల్‌గా చూసిన తర్వాత వాటికి సంబంధించి రెమెడియల్ మెజర్స్ గాని, ఇంప్రూవ్‌మెంట్స్‌కు సంబంధించి ఎప్పటికపుడు సూచనలు చేస్తున్నారు. ఈ 'నీరు-మీరు' కార్యక్రమాన్ని ఇంకా పటిష్టపరచడం కోసం జిల్లా, మున్సిపాలిటీ, మండల, పంచాయితీ స్థాయిల్లో కూడా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఒక క్యాంపెయిన్ మోడ్‌గా తీసుకెళ్లాలని, ప్రజలకు అర్థం కావాలని, ప్రజలకు నీటి ప్రాముఖ్యత తెలిసే విధంగా, వారిలో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో 12వ జన్మభూమిలో మే 01, 2000నాడు ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేశాం. 'నీరు-మీరు' కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్, ఫారెస్ట్, మైనర్ ఇరిగేషన్, రూరల్ వాటర్ సప్లై, మేజర్ ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్స్ అన్నీ ఇంటెన్సివ్‌గా పార్టిసిపేట్ చేయాలని, అంతేగాకుండా అన్ని డిపార్ట్‌మెంట్స్ వారివారి ఆఫీసుల్లో, వారివారి పరిధుల్లో ఈ నీరు-మీరు కార్యక్రమంలో ఇన్వాల్వ్ కావాలని చెప్పడం జరిగింది. అదే మాదిరిగా ఇందులో వీలైనంత వరకు కాంట్రాక్టర్స్‌ను అవాయిడ్ చేయడానికి సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్, విఎస్ఎస్‌లు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలు, సాగునీటి సంఘాలు, డ్వాక్రా గ్రూపులు, సిఎంఇవై, ఆయకట్టుదారుల కమిటీలను ఇన్వాల్వ్ చేశాం. గ్రామ స్థాయిలో సర్పంచులను కూడా ఇన్వాల్వ్ చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులచే పనులు చేయించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.

ఈ కార్యక్రమం క్రింద భారీ ఎత్తున రెయిన్ వాటర్‌ను హార్వెస్ట్ చేసి, గ్రౌండ్ వాటర్‌ను డెవలప్ చేయాలని వేరియస్ స్ట్రక్చర్స్‌ను ప్రపోజ్ చేయడం జరిగింది. ఎక్కడైనా ట్యాంక్స్ బ్రీచ్ అయి ఉంటే ఆ బ్రీచెస్‌ను క్లోజ్ చేయమన్నాం. ఫీడర్ ఛానల్‌ను రిపేర్ చేయమన్నాం. చెరువులను డీసిల్టింగ్ చేయమన్నాం. గ్యాబియన్ స్ట్రక్చర్లు, గల్లి కంట్రోల్ వర్క్స్, స్మాల్ పెర్కొలేషన్ ట్యాంక్స్, డ్రింకింగ్ పాండ్స్, డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ ఉన్న దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్స్ ఎక్కువగా కట్టమని

చెప్పాం. పెర్కొలేషన్ ట్యాంక్స్ మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను కన్వర్ట్ చేయనున్నాం. ట్యాంక్ బండ్స్‌ను ఇంప్రూవ్ చేయనున్నాం. కాలువల రిపేర్లను ప్రయారిటీ బేసిస్ మీద ఇంప్రూవ్ చేయమన్నాం.

ఈ 'నీరు-మీరు' కార్యక్రమం మొదటి దశను 31.10.2000 వరకు అమలు చేయడం జరిగింది. ఇందులో రూ.190.17 కోట్లను ఖర్చు చేసి దాదాపు 4,23,976 పనులను చేయడం జరిగింది. ఈ విధంగా చేయడం వల్ల 801.42 లక్షల క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని సాధించాము. ఈ పనులు చేసిన తర్వాత గ్రౌండ్ వాటర్ లెవెల్ బాగా పెరిగింది. ఈ సంవత్సరం రెండు మాన్సూన్లను చూస్తే 7శాతం డెఫిసిట్ రెయిన్ ఫాల్ వచ్చింది. ఓవర్ ఆల్ రాష్ట్రమంతటా చూస్తే మే నుంచి డిసెంబర్,2000 వరకు మొత్తం ఎనలైజ్ వేస్తే 0.19 నుంచి 6.34 మీటర్లకు గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగింది. 7శాతం రెయిన్ ఫాల్ తక్కువ వచ్చినా, యావరేజ్ కన్నా తక్కువ వచ్చినా, ఈరోజు గ్రౌండ్ వాటర్ బాగా పెరిగింది. యావరేజ్ స్టేట్ అంతా చూస్తే 3.35 మీటర్లు గ్రౌండ్ వాటర్ పెరిగిందని తెలియచేస్తున్నాను. కోస్టల్ ఆంధ్రలో 2.67 మీటర్లు, రాయలసీమలో 3.5 మీటర్లు, తెలంగాణాలో 3.97 మీటర్లు పెరిగింది. ఆ విధంగా కొన్ని జోన్స్ పెట్టి రెయిజ్ చేస్తున్నాము. మెయిన్ వాటరే కాకుండా సర్ఫేస్ వాటర్‌లో కూడా ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. ఈ ఎక్స్‌పీరియన్స్ చూసిన తరువాత ఈ కార్యక్రమాన్ని ఒక సీజన్లోనే కాకుండా కంటిన్యూగా చేయాలని ఫేజ్-2 కార్యక్రమాన్ని 1-11-2000 నుంచి 30-4-2001 వరకు ప్రారంభించాము.

గ్యాబియన్ స్ట్రక్చర్లు, గల్లి కంట్రోల్ వర్క్స్, స్మాల్ పెర్కోలేషన్ ట్యాంక్స్, డ్రింకింగ్ పాండ్స్, డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ ఉన్న దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్స్ ఎక్కువగా కట్టమని చెప్పాం. పెర్కొలేషన్ ట్యాంక్స్ మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను కన్వర్ట్ చేయనున్నాం.

ఇందులో రూ.239 కోట్లు ఖర్చు పెట్టి నవంబర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 900 లక్షల క్యూబిక్ మీటర్స్ పని చేయాలని నిర్ణయించాం. ఇప్పటి వరకు రూ.113.5 కోట్ల విలువైన 378.9 లక్షల క్యూబిక్ మీటర్ల పని అయింది. ఇప్పటికి మొత్తం 1,97,802 పనులు అయ్యాయి. ఎప్పటికప్పుడు వీటిని మెజర్ చేసి గ్రౌండ్ వాటర్ ఎస్టిమేట్ 97 నార్మ్స్ ప్రకారం ఇంప్లిమెంట్ చేస్తున్నాము. దీని ప్రకారం 390 స్ట్రెస్ మండలాలు లెక్క తేలాయి. అటువంటి మండలాలను కంటిన్యూగా మానిటర్ చేస్తున్నాము. ఈ మండలాలకు ప్రయారిటీ ఇచ్చి ఎక్కువ పనులు టేకప్ చేయమన్నాము. ఈ మూడు నెలలు అంటే వంద రోజులలో పనులు చేయాలి. కాబట్టి రాష్ట్రం మొత్తం మరల కొన్ని వనరులు మొబిలైజ్ చేశాము. ఏడు డిపార్ట్‌మెంట్స్‌లో ఎక్కువగా నిధులు మొబిలైజ్ చేయడం జరిగింది. ఇంతకుముందు రూ.239 కోట్లు ఫేజ్-2 క్రింద పెట్టింది కాకుండా అదనంగా కొంత మొబిలైజ్ చేశాము. ఈ రోజు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్ఐడిఎఫ్‌లో రూ.21 కోట్లు వస్తుంది. మైనర్ ఇరిగేషన్‌లో ఎపిఇఆర్సిలో రూ.163 కోట్లు, ఆర్‌డిఎఫ్-7 క్రింద రూ.117కోట్లు వస్తుంది. సెంట్రల్ మార్కెట్ ఫండ్ నుంచి రూ.11కోట్లు ఇచ్చాము. మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్ క్రింద వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు రూ.90కోట్లు వస్తుంది. వంద రోజులలో రూ.402 కోట్లు పనులు చేసే అవకాశాలున్నాయి. ఈరోజు మన రాష్ట్రంలో పదకొండు వేల మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి.

ఇందులో 4,908 స్కీమ్స్‌ను టేకప్ చేసే అవకాశం ఉంది. పంచాయతీరాజ్‌లో ఏడువేల ట్యాంక్సు అర్‌డిఎఫ్-7 క్రింద టేకప్ చేసే అవకాశం ఉంది. పదకొండవ ఫైనాన్సు కమిషన్‌లో రూ. 17కోట్లు వచ్చింది. ఎక్కడైనా ఈ డబ్బులు అందుబాటులో లేకపోతే కొన్ని ఏరియాస్ కవర్ కాకపోతే మార్కెట్ కమిటీల నుండి డబ్బులు ఇచ్చే అధికారం కలెక్టర్‌కు ఇచ్చాము. ఆ విధంగా డబ్బులు ఉపయోగించుకోవచ్చని తెలియచేస్తున్నాను.

మండల్ జనరల్ ఫండ్సు నుంచి 50 శాతం ఉపయోగించుకోవడానికి అవకాశం ఇస్తున్నాము. బడ్జెట్‌లో 2000-01లో రూ. 50 కోట్లు 'నీరు-మీరు'కు పెట్టాము. అంతేకాకుండా హైదరాబాద్‌లో నెదర్లాండ్ ప్రాజెక్టు క్రింద టాంక్స్ రిపేర్ చేయడం కోసం, మోడ్రనైజ్ చేయడం కోసం రూ. 160 కోట్లు ఇచ్చారు. ఇప్పటికే పని ప్రారంభించడం జరిగింది. రూ. 10 కోట్లతో ఇమీడియట్‌గా స్టార్ట్ చేస్తున్నారు. ఇవి కాగానే మిగిలిన రూ. 150 కోట్లు పనులు స్టార్ట్ చేస్తారని తెలియచేస్తున్నాను. నేను ఇచ్చిన రెండు బుక్స్ చూస్తే **little drops make an ocean**లో ఆ ఊరిలో వరంగల్, కరీంనగర్ ప్రజల యొక్క ఫీలింగ్సు సెంటిమెంట్సు ఏ విధంగా ఎక్స్‌ప్రెస్ చేశారో వాటిలో ఇచ్చాము. 'నీరు-మీరు- క్రింద ఏ విధంగా స్ట్రక్చర్స్ వస్తాయో, డీటెయిల్స్ ఏ విధంగా ఉంటాయో ఇవ్వడం జరిగింది. ఈ రెండు బుక్సులో మీకు ఇచ్చిన తరువాత, చాలామంది స్పందిచారు.

ఈ రోజు వరంగర్ జిల్లాలోని నెమలికొండ గ్రామంలో ఈ పథకం పెట్టకముందు, పెట్టిన తరువాత చాలా మార్పు వచ్చింది. గతంలో కొండ నుంచి వచ్చే నీటి వల్ల ఊరంతా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. ఇది వేసిన తరువాత వరదలు రాకుండా ఆగిపోయాయి. ప్రతి సంవత్సరం జనవరి నాటికి వ్యవసాయ బావులు ఎండి పోయేవని, ఈ రోజు అన్నీ సమృద్ధిగా ఉన్నాయని చెప్పారు. ప్రతి సంవత్సరం ఒక పంట మాత్రమే వేసే వారని, ఇప్పుడు రెండు పంటలు వేస్తున్నారని తెలియచేస్తున్నాను. ఆ విధంగా నాలుగు వేల నుండి అరు వేలకు ఆదాయం పెరిగింది. వరంగల్‌లోని గాంధీనగర్ విఎస్ఎస్‌లో నిరుద్యోగ సమస్య ఉండేది. 11వందల పనులు కల్పించబడ్డాయి. కానీ, తాజాగా నేను వాటి గురించి ఎక్కువగా చెప్పనవసరం లేదు. అందరికీ తెలుసు. ఏ విధంగా కాస్ట్ ఎఫెక్టివ్ చేయగలుగుతామో ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలగాలి. ఈరోజు అందరూ అసెంబ్లీలో ఉన్నారు. తరువాత మీ నియోజకవర్గాలకు వెళ్లిన తరువాత ప్రతి ఒక్క నియోజకవర్గంలో నీరు-మీరు కార్యక్రమాన్ని భారీయెత్తున చేపట్టాలి. జిల్లా లెవెల్లో మంత్రులతో, ఎమ్.ఎల్.ఎలతో ఒక కమిటీ వేశాము. మండల్ లెవెల్లో, గ్రామ స్థాయిలో వేశాము. 'నీరు-మీరు' కార్యక్రమంలో కాంటూర్ ట్రెంచెస్ బాగా ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నాయి. కాస్ట్ ఫర్ క్యూబిక్ మీటర్స్‌కు రూ. 21.92 అవుతుంది.

అధ్యక్షా, ఏదైతే ఈ 'నీరు-మీరు' కార్యక్రమం ఫేజ్-2 కాకుండా, ఇంకా కొంత అదనంగా నిధులు కేటాయించడం జరిగింది. ఆ విధంగా రూ. 402 కోట్లు ఈ డిపార్ట్‌మెంట్‌లో నిధులు కేటాఇస్తున్నాము. అదేవిధంగా ఈరోజు ఏపీ వాటర్ ల్యాండ్ అండ్ ట్రీస్ అథారిటీస్ క్రింద ఒక బిల్లు తీసుకురావడం జరిగింది. ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి రిఫర్ చేశాము. తొందరలోనే ఈ బిల్లు కూడా వస్తుందని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఈ రాష్ట్రంలో 'నీరు-మీరు'

కార్యక్రమాన్ని ఒక హోలిస్టిక్ అప్రోచ్‌లో ఏదో కరువు వచ్చినపుడు బాధపడటం కాకుండా వర్షం వచ్చినప్పుడల్లా, ఆ జలాలను భూగర్భజలాలుగా మార్చుకుని ఈ రాష్ట్రంలో కరువు లేకుండా చూసుకోవాలి. అందుకొరకు ఈ కార్యక్రమాన్ని తయారు చేస్తున్నాము. రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. నిధులు కేటాయించాము. కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత అందరిదీ. అలాగే గ్రామాలలో గానీ, మండలాలలో గానీ, జిల్లాలలో గానీ అక్కడ ఉండే పరిస్థితులను బట్టి నిధులను సద్వినియోగం చేయవలసిందిగా ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. ఆ విధంగా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించి ఎవరెవరి గ్రామాలలో, ఎవరెవరి ప్రాంతాలలో వారు 'నీరు-మీరు' కార్యక్రమాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తితో తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

రాబోయే 100 రోజులూ చాలా కీలకమైనవి. ఆ వంద రోజులూ కష్టపడగలిగితే అక్కడ కొంత వేజ్ ఎంప్లాయిమెంట్ వస్తుంది. అంతేగాక, లాంగ్ రేంజ్‌లో ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు వచ్చేవిధంగాను, శాశ్వతంగా కరువు సమస్యను పరిష్కరించేందుకు కూడా అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఖర్చు పెట్టిన డబ్బులకు కాకుండా ఇంకా మనం చూస్తే రూ.520 కోట్లు దగ్గర దగ్గరగా జిల్లాలలో అందుబాటులో ఉంది. ఆ డబ్బును ఖర్చు పెట్టుకోవలసిందిగా అదేశాలిచ్చాము. అంతే కాకుండా ఈరోజు వాటర్ కన్సర్వేషన్ మిషన్ ద్వారా ఈ కార్యక్రమాలను చేస్తున్నాము. డబ్బులు సద్వినియోగం కావడం కోసం, ఈ కాంకరెంట్ ఆడిట్ కోసం చెపుతున్నాను. ఏదో విధంగా ఎప్పటికప్పుడు ఏజీ ద్వారా కాంకరెంట్ ఆడిట్ చేయించాలి. ఈ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జయప్రదం చేయాలని దయవేసి ఇక్కడి ప్రజలను, శాసన సభ్యులను దయచేసి బాధ్యతగా తీసుకుని వారి కర్తవ్యంగా భావించి, రాష్ట్రాన్ని శాశ్వతంగా కరువు నుంచి బయట వేయడం కోసం అందరూ ముందుకు రావాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.



జంట నగరాల ప్రజల దాహార్తిని
తీర్చడానికి సమగ్ర ప్రణాళిక

జంట నగరాలకు త్రాగునీటి సరఫరా

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

29 మార్చి, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ గురించి నోట్ అందరికీ సర్కులేట్ చేశాము. దాంట్లో కొన్ని ఫ్యాక్ట్స్ చెప్పిన తరువాత డౌట్స్ క్లారిఫికేషన్స్, గౌరవ సభ్యులు అడగవచ్చునని తెలియచేసుకొంటున్నాను. నిన్న సాయంత్రం ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్సుతో మీటింగ్ పెట్టుకున్నాము. మీటింగ్‌లో ఈ విషయాలు చర్చించిన తరువాత ఇప్పుడు ఈ నోట్ సర్కులేట్ చేశాము. ఈ రోజు హైదరాబాద్‌లో ఎన్నో రోజుల నుంచి డ్రింకింగ్ వాటర్ సమస్య పరిష్కారం కాకుండా పెండింగ్‌లో పడి ఉన్నది. 2000 సంవత్సరం నాటికి హైదరాబాద్, సరౌండింగ్ మునిసిపాలిటీల్లో సుమారు 6.05 మిలియన్ల జనాభా ఉన్నారు. వీరందరికీ 90 లీటర్ల చొప్పున నీరు ఇవ్వాలంటే సుమారు 200 ఎమ్.జి.డి. కావాలి. ఎమ్.జి.డి. అంటే మిలియన్ గ్యాలన్స్ పర్ డే అని అర్థం. 17 ఎమ్.జి.డి.లు ఒక సంవత్సరానికి 1 టి.ఎం.సి. అవుతుంది. హైదరాబాద్‌కు 200 ఎమ్.జి.డి. నీరు సరఫరా చేసినట్లయితే సుమారు 60 లక్షల మంది జనాభాకు ఆ నీరు సరిపోయే అవకాశం ఉన్నది. ఈనాడు 170 ఎమ్.జి.డి.ల నీరు అందుబాటులో ఉన్నది. ఉస్మాన్‌సాగర్ రిజర్వాయర్ నుండి 25 ఎం.జి.డి.లు, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ నుంచి 15 ఎం.జి.డి.లు, మంజీరా బ్యారేజ్ నుండి 45 ఎం.జి.డి.లు, సింగూరు

రిజర్వాయరు నుండి 60 ఎం.జి.డి.లు, గ్రౌండ్ వాటర్ అనగా బోర్లు మొదలైనవి వేసుకోవటం ద్వారా 25 ఎమ్.జి.డి.లు, మొత్తం కలిపి 170 ఎం.జి.డి.ల నీరు ప్రస్తుతం లభ్యమవుతున్నది. అనగా ఇంకా 30 ఎం.జి.డి.ల షార్ట్‌ఫాల్ ఉన్నది. నగరంలో నానాటికీ జనాభా పెరుగుతోంది. నగరానికి మైగ్రేట్ అయి వచ్చే వారి సంఖ్య పెరిగిపోతున్నది. రాబోయే రోజుల్లో 2001 సంవత్సరానికి 230 ఎం.జి.డి.లు, 2006 సంవత్సరానికి 290 ఎం.జి.డి.లు, 2021 సంవత్సరానికి 400 ఎం.జి.డి.ల నీటి అవసరాలు ఉన్నాయి. షార్ట్‌టర్మ్‌గా ఏమిచేయాలి? శాశ్వతంగా ఏమిచేయాలి? అని ఆలోచిస్తున్నాము.

ప్రస్తుతానికి మంజీరా బ్యారేజ్, సింగూరు రిజర్వాయర్లలో నీటిని మనం పూర్తిగా ఉపయోగించుకోవటంలేదు. మంజీరా బ్యారేజ్ ద్వారా మనం 51 ఎం.జి.డి.ల నీటిని ఉపయోగించుకోవటానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం 45 ఎం.జి.డి.లు మాత్రమే ఉపయోగించుకుంటున్నాము. బ్యాలెన్స్ 6 ఎం.జి.డి.ల నీటిని మనం వాడుకోవచ్చు. సింగూరు రిజర్వాయరు నుండి 68 ఎం.జి.డి.లు ఉపయోగించుకోవటానికి అవకాశం ఉండగా 60 ఎం.జి.డి.లు మాత్రమే ప్రస్తుతం ఉపయోగించుకుంటున్నాము. 8 ఎం.జి.డి.లు అదనంగా మనం వాడుకోవటానికి అవకాశం ఉంది. ఈ రెండు ప్రాజెక్టులకుగాను 119 ఎం.జి.డి.లు వాడుకోవటానికి అవకాశం ఉండగా ప్రస్తుతం 105 ఎం.జి.డి.లు మాత్రమే మనం వాడుకుంటున్నాము, 14 ఎం.జి.డి.లు మనం అదనంగా వాడుకునే అవకాశం ఉన్నది. ఇన్ని రోజులుగా పూర్తి స్థాయిలో మనం వాడుకోలేక పోవటానికి పైప్‌లైన్స్ సరిగా లేకపోవటం, ట్రీట్‌మెంట్ ప్లాంట్ సరిగా లేకపోవటం వంటి కారణాలు అనేకం ఉన్నాయి. హడ్కో ద్వారా రూ.150 కోట్లు లోన్ తీసుకుంటున్నాము. లోన్ శాంక్షన్ అయింది. ఇందులో రూ.120 కోట్లు హడ్కో ఇస్తుండగా మిగిలిన రూ.30 కోట్లు మెట్రో వాటర్ వర్క్స్ వారు పెట్టుకోవలసిన అవసరం ఉన్నది.

ఆ విధంగా రూ.150 కోట్లు ఖర్చుచేయటం ద్వారా ఇమీడియెట్‌గా ఆ 14 ఎం.జి.డి.ల నీటిని వాడుకోవటానికి అవకాశం ఉన్నది. పైప్‌లైన్స్ రిపేర్ చేసి, లీకేజెస్‌ను అరికట్టి, ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టుకుని, డిస్ట్రిబ్యూషన్ చేయటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. శంకరపల్లి నుండి లింగంపల్లి వరకు, ఆల్వాల్ నుండి మౌలాలి వరకు పైప్‌లైన్స్ ఉన్నాయి. ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ పెట్టుకోవలసిన అవసరం ఉన్నది. ఎనర్జీ ఎఫిషియెన్సీ పెంచుకోవాలి. మెషిన్స్ చాలా పాతవి కావటంవల్ల కరెంట్ ఎక్కువ ఖర్చవుతున్నది. వాటర్ ఆడిటింగ్ కూడా కొంతవరకు పెట్టుకున్నాము. డబ్బులు కూడా శాంక్షన్ అయ్యాయి కాబట్టి ఈ సమ్మర్ నుండి వచ్చే సమ్మర్ లోపల ఈ పనులన్నీ కంప్లీట్ చేయాలని అనుకుంటున్నాము. 12 నెలలు యాక్షన్ ప్లాన్ పెట్టుకుని కంప్లీట్ చేస్తాము. ఈ కార్యక్రమం కంప్లీట్ చేసిన తరువాత శాశ్వతంగా హైదరాబాద్‌కు నీటి కరువు తీరుతుంది. ఇందుకొరకు కృష్ణా నుండి నీరు తీసుకురావాలని ఆలోచిస్తున్నాము. ఆ విధంగా చేయాలంటే రూ.680 కోట్లనుండి రూ.800 కోట్లవరకు ఖర్చవుతుంది. అక్కడ ఉన్నటువంటి కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకుని అక్కంపల్లి నుండి తెచ్చినట్లయితే రూ.680 కోట్లు ఖర్చవుతుందని, అదే నాగార్జునసాగర్ నుండి తీసుకురావాలంటే రూ.800 కోట్లు ఖర్చవుతుందని

ఒక అంచనా వేశాము. దీనిద్వారా 90 ఎం.జి.డి.ల. నీటిని తీసుకురావాలని, ఫస్ట్ ఫేజ్‌లో 45 ఎం.జి.డి.లు తీసుకురావాలని అనుకుంటున్నాము.

ఇందుకొరకు ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, పంపింగ్ స్టేషన్స్ పెంచుకోవలసిన అవసరం ఉన్నది. దీని విషయమై ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేశాము. వరల్డ్ బ్యాంక్ లోన్ కొరకు కూడా పెట్టాము. ప్రాజెక్ట్ రిపోర్ట్‌లో రూ. 2,600 కోట్లు కావాలని పేర్కొంటూ కిలో లీటరుకు రూ. 46.50 పైసలు చొప్పున ప్రపోజల్స్ కూడా తయారుచేశాము. కిలో లీటరుకు రూ. 24 ఖర్చుపెట్టి కృష్ణా నుండి నీరు తీసుకురావాలంటే సుమారు రూ. 680 కోట్లు అవుతుందని అనుకున్నాము. ఈ మధ్య కాలంలో కొన్ని పనులు చేశాము. రూ. 2,600 కోట్లలో కొన్ని డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్రీట్మెంట్ ప్లాంట్స్, మేజర్ లైన్స్ అన్నీ పెట్టుకోవటం జరిగింది. మెగాసిటీ ప్రాజెక్ట్ కింద రూ. 130 కోట్లు వచ్చాయి. ఈ డబ్బుతో 9 మునిసిపాలిటీలను, సిటీలో కొంతవరకు వాటర్ లైన్స్ strength చేయటం జరిగింది. తద్వారా మనకు ఇన్వెస్ట్‌మెంట్ కొంత కలసి వస్తోంది. ఇటీవల గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా నేషనల్ రివర్ కన్జర్వేషన్ యాక్షన్ ప్లాన్‌లో రూ. 295 కోట్లు sewerage treatment కోసం ఇవ్వటం జరిగింది. దీనిని మూసీ రివర్ ట్రీట్మెంట్ కోసం ఖర్చుచేస్తాము. రెండు ప్రాజెక్టుల కింద మొత్తం సుమారు రూ. 430 కోట్లు వస్తాయి. మూసీ నదిలోని domestic sewerage, Industrial effluents శుద్ధిచేయాలని అనుకుంటున్నాము. ఇందుకు అయ్యే ఖర్చులో 70% గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు, 30% మనం భరాయించాలి. రాబోయే 4, 5 సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ కంప్లీట్ అవుతుంది.

మెగాసిటీ ప్రాజెక్ట్ కింద రూ. 130 కోట్లు వచ్చాయి. ఈ డబ్బుతో 9 మునిసిపాలిటీలను, సిటీలో కొంతవరకు వాటర్ లైన్స్ strength చేయటం జరిగింది. తద్వారా మనకు ఇన్వెస్ట్‌మెంట్ కొంత కలసి వస్తోంది.

ఇందులోని కాంపోనెంట్స్ ఏమంటే upgradation of existing Amberpet primary sewerage treatment plant. Construction of new secondary sewerage plant at Amberpet with 150 M.L.D, construction of new secondary sewerage treatment plant at Nagol with 35 M.L.D, construction of new secondary sewerage treatment plant at Nalla Cheruvu with 50 M.L.D, and construction of new territory sewerage treatment plant at Picket with 10 M.L.D. మెంబర్స్‌కు తెలియచెప్పాలనే ఉద్దేశ్యంతోనే ఫుల్ డీటెయిల్స్ ఇస్తున్నాము. ఇచ్చిన నోట్‌లో మూసీ రివర్ ప్రాజెక్ట్ వరకే పెట్టటం జరిగింది. Laying of new treatment trunk sewerage at a distance of 36.5 kilometres. మనం మూడు సంవత్సరాల్లో రూ. 300 కోట్లతో వీటన్నింటినీ కంప్లీట్ చేసుకోవటానికి మూసీ నదిపై ఈ ప్రాజెక్ట్స్ తీసుకోవటం జరిగింది. రాయల్ నెదర్లాండ్స్ ఎంబసీ వారు గ్రీన్ హైదరాబాద్ ప్రాజెక్ట్ కింద మనకు సుమారు రూ. 159 కోట్లు ఇవ్వటానికి ముందుకువచ్చారు. రెండవ విడతగా రూ. 14.60 కోట్లు విడుదలచేశారు. ఇవి రెండూ కలిపితే రూ. 173 కోట్లు దీనికింద ఖర్చుపెట్టటానికి అవకాశం ఉన్నది. 13,400 హెక్టార్లలో 1,26,00,000

చెట్లు నాటటం కోసం ఈ డబ్బు ఖర్చుచేయటం జరుగుతుంది. **Integrated Lake Treatment and Conservation category-1** కింద 18 లేక్స్ పెట్టాము. ఇందుకొరకు రూ.60 కోట్లు ఖర్చుపెడుతున్నాము. కేటగిరి 2 కింద 67 లేక్స్ పెట్టాము. వీటికొరకు రూ.17.70 కోట్లు ఖర్చుపెడుతున్నాము.

ఆవిధంగా లేక్స్ ట్రీట్మెంట్ కొరకు సుమారు రూ.78 కోట్లు ఖర్చుపెడుతున్నాము. మూడు ప్రాజెక్ట్స్ వచ్చాయి. రూ.130 కోట్లతో మెగాసిటీ ప్రాజెక్ట్ కింద మొత్తం అర్బన్ ఏరియాలోని మునిసిపాలిటీల కొరకు కేటాయించాము. నేషనల్ రివర్ కన్జర్వేషన్ యాక్షన్ ప్లాన్ కింద వచ్చిన రూ.300 కోట్లు మూసీ నదిపైన ఖర్చుపెడుతున్నాము. ఇవికాకుండా సుమారు రూ.175 కోట్లు రాయల్ నెదర్లాండ్స్ ఎంబసీ మనకు ఫ్రీగా గ్రాంటు రూపేణా ఇస్తున్నారు. ఈ మూడు ప్రాజెక్టులను చేపట్టటం ద్వారా రూ.2,600 కోట్లలో కొంత మొత్తం తగ్గించుకోవచ్చని తెలియచేస్తున్నాను. ఎగ్జిస్టింగ్ లైన్స్ అన్నీ సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాము. ఆవిధంగా పయోగించుకున్నట్లయితే డిస్ట్రిబ్యూషన్ కొంతవరకు కలసి వస్తుంది. దానివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది. రాబోయే రోజుల్లో అవసరమైతే 45 ఎమ్.జి.డి.ల నీటిని నాగార్జునసాగర్ ద్వారా తీసుకురావచ్చు. అలా తెచ్చినట్లయితే 2010 సంవత్సరం వరకు మేనేజ్ చేసుకోవచ్చు.

ఈ విధంగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్కీమ్‌ను హైదరాబాద్ నగరంలో ఇంప్లిమెంట్ చేయడం, లేక్స్‌ను ఇంప్రూవ్ చేయడం, రీసైక్లింగ్ మెథడ్‌ను ఉపయోగించడం, తద్వారా ఎప్పటికప్పుడు మనం కొంత ముందుకు పోగలిగితే చాలా సమస్యలు పరిష్కారమౌతాయి. కానీ ఇవన్నీ చేయాలంటే ఎవరైనా డబ్బు ఇవ్వాలి. హడ్కో దగ్గరకు వెళ్లి వీటన్నింటికి 150 కోట్ల రూపాయలు కావాలన్నప్పుడు, వారు కూడా మీరు రిఫామ్స్‌కు వెళ్లాలని, అలా వెళ్లకపోతే తిరిగి పే చేయలేరని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా రేట్స్‌ను కూడా పెంచమని కోరారు. పైలట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన సర్వీస్ మేనేజిమెంట్ కింద కూకట్‌పల్లిని ప్రైవేటైజ్ చేస్తున్నాము. దానిమీద కొంత లోన్స్ తీసుకుంటున్నాము. అదేవిధంగా వాటర్ రేట్స్‌ను కొంత పెంచుకుంటే తప్ప రాబోయే రోజుల్లో లోన్స్ వచ్చే అవకాశాలు లేవు. కాబట్టి ప్రైవేట్ వారికి కూడా పర్మిషన్ ఇచ్చి వీలైనంత త్వరలో ఫైనాన్షియల్ క్లోజర్ లోపల చేయగలిగితే అక్కడి నుండి రెండు సంవత్సరాల లోపల ఈ వాటర్ తెచ్చే అవకాశముంటుంది. అక్కంపల్లి దగ్గర నుండి వాటర్ తేవాలని ముందుగా అనుకున్నాము. హెడ్‌వర్క్స్‌కు, ట్రీట్‌మెంట్‌కు కావలసిన స్థలాలు కూడా అక్వైర్ చేశాము. ల్యాండ్ రెడీగా ఉంది. ఈ వాటర్ అంతా కూడా రోడ్డు పక్కనుండే వస్తుంది కాబట్టి దానికి అడిషనల్‌గా ల్యాండ్ అక్విజిషన్ కూడా అవసరం లేదు. కాబట్టి ఇమ్మీడియట్‌గా తేవడానికి అవకాశముంది. ఫైనాన్షియల్ క్లోజర్ కాగానే ఇమ్మీడియట్‌గా ఈ పనిని ప్రారంభించడం జరుగుతుంది. మీకు తెలుసనుకుంటాను. నిన్ననే మీకు ఎక్స్‌ప్లెయిన్ చేశాను. ఇంకా ఏమైనా డౌట్స్ ఉంటే క్లారిఫై చేస్తాను.

అధ్యక్షా, ఇంతకు మునుపే నేను చాలా క్లారిటీ ఇచ్చాను. అయినప్పటికీ సభ్యులు కొన్ని ప్రశ్నలు అడిగారు. అవన్నీ ఒకసారి చూస్తే ముఖ్యంగా అడిగింది రూ.150 కోట్లు అంటున్నారు.

దీనికి సంబంధించి సర్వే ఉందా? ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు? ఏమిటని చాలామంది అడిగారు. అందులో టాటా కన్సల్టెన్సీ ఉంది. ఉస్మాన్ సాగర్ నుంచి ఆసిఫ్ నగర్ వరకు కండక్టర్స్ రిపేర్స్ వేయాలనీ, అలాగే ఆల్వాల్, మౌలాలీ పైప్‌లైన్స్ రిప్లేస్‌మెంట్ చేయాలని. సింగూరు, లింగంపల్లి పైప్‌లైన్స్ రిప్లేస్ చేయాలనీ నిర్ణయించాం. ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంప్రూవ్ చేయడం కోసం, మెషీన్స్ కొన్ని సరిగా లేవనీ, వాటిని ఇంప్రూవ్ చేయాలని, అదే విధంగా కొత్తగా బల్క్ మీటర్స్ అన్నీ ఇన్‌స్టాల్ చేయాలనీ చెప్పారు. సజెషన్స్ తీసుకున్న తరువాతనే ఈ ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేశారు. అది రెడీ అయింది. వెంటనే ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం ఉంది. నేను ఇంతకు ముందే చెప్పాను. ఒక సంవత్సరంలో దీనిని కంప్లీట్ చేయవచ్చు. శ్రీనివాస్ గారు, కిష్టారెడ్డి గారు చాలా మంది మాట్లాడటం జరిగింది. 5వ లైను వేస్తారనే అపోహ ఉంది.

అది లేదు కాబట్టి, మనకు అబ్జెక్షను లేదు. ఏ విధంగా అయితే హైదరాబాద్‌కు కేటాయించిన వాటర్‌లో 14 ఎమ్‌జిడి మనం తెచ్చుకోగలిగి, లీకేజెస్‌ను టైటన్ చేసుకోగలిగితే షార్ట్‌టైములో అది ఇంప్రూవ్ అవుతుందని తెలియజేస్తున్నాను. ఇదే విధంగా ఇంకా చాలా డిటైల్స్ అడిగారు. ఇప్పుడు 35 శాతం లీకేజెస్ ఉన్నాయి. అనగా సుమారు 65 శాతం, అది కూడా జిఐ పైప్స్ లేకుండా ఆ విధంగా ఎమ్‌డిపి పెట్టుకుని చేస్తున్నారు. వీటిని టైటెన్ చేస్తే 10 శాతం లీకేజీలను తగ్గించే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా నాగేందర్ గారు మాట్లాడుతూ బిల్స్ చూపించారు. సమస్యలు చూపించారు. అయితే మనం ఆలోచించుకోవలసినది, రూ.40 కోట్లకు బిల్లులు వేయలేదు. కొత్త ఎమ్‌డి వచ్చిన తరువాత ఆ బిల్స్ వేస్తున్నారు. అదేవిధంగా 44 వేల మంది హైదరాబాద్‌లో రూ.30 కోట్లు విలువ చేసే నీటికి ఇంతవరకు డబ్బులు పే చేసిన పాపాన పోలేదు. ఎవరయితే కట్టలేదో అందులో చిన్న వాళ్లు కొంత అయినా పే చేయాలి. పెద్ద వాళ్లు, బల్క్ కన్స్యూమర్స్ ఎక్కువ మొత్తంలో పే చేస్తే తప్ప ఇది రన్ అయ్యే పరిస్థితి లేదు. అది గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈరోజు ఇవే కాకుండా ఇంకా చాలామంది మాట్లాడుతూ ఒక ఫిక్స్‌డ్ డేట్ చెప్పాలని అడిగారు.

ఈ రెండు ప్రాజెక్టులు వస్తాయా రావా? వస్తే ఎప్పుడు వస్తాయని అడిగారు. నేను స్పష్టంగా చెప్పాను. ఒవైసీ గారు ఇంద్రసేనా రెడ్డి గారు ఎమ్‌ఎల్‌ఏలు అందరూ మాట్లాడారు. నాగేందర్ గారు కొంచెం అటూ ఇటూగా చెప్పారు తప్ప మిగిలిన వారంతా ఒకే మాట చెప్పారు. రియలిస్టిక్ అప్రోచ్ తీసుకుని మీరు ఎక్కువ పెంచకండి. ఎబ్ నార్మల్‌గా వెళ్లవద్దు, దానివల్ల లేనిపోని ఇబ్బందులు వస్తున్నాయి. రిఫార్మ్ అంటున్నారు. కొంత వయబిలిటీ కావాలి అంటున్నారు. రీజనబుల్‌గా పెంచండి. ఆ విధంగా మీరు ముందుకు పోతే మా అందరి సహకారం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం కూడా 4 సంవత్సరాలుగా పెంచలేదు. కాబట్టి ప్రపంచ బ్యాంకు ముందుకు వచ్చింది. ఆరోజు రూ.2,600 కోట్లు అయింది. ఈ రోజు రూ.680 కోట్లతో కంప్లీట్ చేసే అవకాశం వస్తున్నది. ఒకవేళ సెపరేట్ పంపు కావాలంటే రూ.100 కోట్లు యాడ్ అవుతుంది. రేపు మళ్లీ మీరు రూ.680 కోట్లు అన్నారు, పెరిగింది అనకుండా ముందే చెబుతున్నాం. మొత్తంగా మనం రూ.780 – రూ.800 కోట్లతో కంప్లీట్ చేసే అవకాశాలున్నాయి. అయితే మనం ఆలోచించవలసినది, వయబిలిటీ. అది ఉంటే తప్ప డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు.

ఇటీవల హడ్కోతో మాట్లాడినపుడు వయబిలిటీ రావాలి, లేకపోతే ప్రాబ్లం ఉంటుందని అన్నారు. ఈ వయబిలిటీ రావడం కోసం కొంత మనం పెంచగలిగితే, ఆటోమేటిక్‌గా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒక ప్రాజెక్టు అయితే వెంటనే వర్క్ స్టార్ట్ చేస్తాము. పైప్‌లైన్ కొంత రీ ఆర్గనైజ్ చేయాలి. ఎంత పెంచుతామో నేను చెప్పను గానీ మెట్రో వాటర్ వర్క్స్ విషయంలో అవసరం అయితే మళ్లీ మీటింగ్ పెట్టి మీ అందరితో, మంత్రిగారితో మీటింగ్ పెట్టి ఎంత రీజనబుల్ అన్నది ఆలోచించుకుని ఎంత కంప్లీట్ వేయగలిగితే అక్కడ నుంచి మనం చేయవచ్చు. ఒవైసీ గారు 2, 3 అనుమానాలను వ్యక్తం చేశారు. అందులో ఐఎల్ఎఫ్ఎస్ పెద్దగా ఉపయోగం ఉండదు. హడ్కోలో ఇంటరెస్ట్ ఎక్కువ ఉంటుంది. డిఎఫ్ఐడి ద్వారా పోతే ఇంట్రస్ట్ తక్కువ ఉంటుందన్నారు. అయితే డిఎఫ్ఐడి ద్వారా పోవాలంటే చాలా ప్రాజెక్టులు వాళ్లు ఇచ్చారు. ఈరోజు అర్బన్ ఏరియాలో రూ.750 కోట్లు జెట్ రైట్ గ్రాంట్ ఇచ్చారు. రూ. 360 కోట్లు వాటర్ షెడ్ డెవలప్‌మెంటుకు ఇచ్చారు. చాలా ప్రాజెక్టులకు ఇప్పటికే వారు కమిట్ అయ్యారు. అదే విధంగా మనం బడ్జెటు సపోర్ట్‌లో కూడా రూ.300 కోట్ల నుంచి రూ.350 కోట్లు రాబోయే 4, 5 సంవత్సరాలలో జెట్‌రౌట్‌గా గ్రాంట్ ఇవ్వడానికి వాళ్లు ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్టుకు ఇస్తారో లేదో తెలియదు. కానీ మనం అప్రోచ్ అవడానికి అవకాశం ఉంది. వీళ్లే కాకుండా ఇంటర్నేషనల్ ఏజన్సీలు ఇన్‌స్టిస్ట్యూషన్స్‌తో మాట్లాడి ఎక్కడ మనకు కాస్ట్ ఎఫెక్టివ్ ఉంటే అక్కడ ఆలోచించవచ్చు. ఇమీడియెట్‌గా మనం వయబిలిటీ తేగలిగితే బ్యాంకులు ఫైనాన్సు క్లోజరు కోసం తొందరలో ఏ ఏ బ్యాంకులు ఫైనాన్షియల్ క్లోజరు చేయగలిగితే ఆరోజు నుంచి రెండు సంవత్సరాల కాలంలో హైదరాబాద్‌కు నీరు ఇస్తామని తెలియజేసుకుంటున్నాను.

మళ్లీ ఒకసారి చెబుతున్నాను, హైదరాబాద్ ఎమ్ఎల్ఎల సహకారం కోరుతున్నాను. ఫైనాన్షియల్ క్లోజర్‌కు ఎవరైతే విల్లింగ్ నెస్ ఇస్తారో ఆ రోజు నుంచి ఎగ్జిక్యూషన్ రెండు సంవత్సరాలలోపు, అవసరం అయితే 3,4 మాసాల ముందుగానే హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్ తెచ్చి తీరుతామని తెలియజేస్తున్నాను. మొత్తం రూ.2,600 కోట్లు అన్నపుడు భయపడ్డాము. కిలో లీటర్‌కి రూ.46 అంటే చాలా వరకు భయం వేసినా, ఈరోజు కిలో లీటరు రూ.24 పడుతుంది. అది కాకుండా ఏవైతే 40, 45 ఎమ్‌జీడిలు తెస్తున్నామో, సుమారు 160 ఎమ్‌జీడీలు రూ.9 చొప్పున ఇప్పుడు వస్తున్నది. ఇంకా కొద్దిగా పెరిగి 10, 11 రూపాయలు అవుతుంది. దీనిపై యావరేజ్ సబ్సిడీ ఇస్తే కొంత వయబిలిటీ ఉంటుంది. ఆ యాంగిల్‌లో ఆలోచిస్తున్నాము. అదేవిధంగా ఈరోజు ఎగ్జిస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి లక్ష్మణ్ ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడుతూ, ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకోవడంలేదని అన్నారు. దీనికి రూ.135 కోట్లు ఖర్చు చేశాము. దీనిని కొత్తలైన్ నాగార్జునసాగర్ నుండి తీసుకునేప్పుడు ఉపయోగించుకునే అవకాశం ఉంది. అలాగే ఓల్డ్ సిటీలో, న్యూ సిటీలో కట్టిన రిజర్వాయర్లు ఉపయోగపడతాయి. ఆ విధంగా నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒవైసీగారు మాట్లాడుతూ, రిఫార్మ్ అంటే ఏ విధంగా చేస్తారు? వాటర్ రేటు ఏ విధంగా పెంచుతారు? స్టేట్ ప్లాన్‌లో ఎంత పెడతారు? అని అడిగారు. ఏ ప్రభుత్వానికయినా డబ్బులు ఇవ్వాలంటే అల్టిమేట్‌గా రాష్ట్రప్రభుత్వం గ్యారంటీ ఇస్తే తప్ప డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. ఆవిధంగా గ్యారంటీ ఇచ్చి ఏవిధంగా వయబిలిటీ తేవాలో

ఆవిధంగా తెచ్చేదానికి ప్రయత్నం చేస్తాము. చాలామంది సభ్యులు బాబానగర్‌లోను, ఓల్డ్ సిటీలోనూ వాటర్ ఇవ్వలేకపోయారు అన్నారు. దీనికి నిన్ననే ఆదేశాలు ఇచ్చాము, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. కొంతమంది హైదరాబాద్ కార్పొరేషన్, మెట్రోవాటర్ వర్క్స్ కలపమన్నారు. దీనిని ఒకే ఆర్గనైజేషన్‌గా చేస్తే బాగుంటుందని అన్నారు. దీనివలన లేనిపోని ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉంది. మనం ఈ విధమైన రిఫామ్స్‌కు పోతే తప్ప రాబోయే రోజుల్లో శాశ్వతంగా నీటి ఎద్దడి నివారించలేము. నర్సింహయ్య గారికి సంబంధం లేదు కాబట్టి చాలా ఉదారంగా మాట్లాడారు. నల్గొండ కాబట్టి హైదరాబాద్‌లో ఉన్నప్పుడు నీళ్లు త్రాగుతున్నారు, మిగిలిన రోజుల్లో నల్గొండ వెళ్లిపోతున్నారు, కాబట్టి లిబరల్‌గా మాట్లాడుతూ, వేయకపోయినా ఫరవాలేదు అనేవిధంగా మాట్లాడడం జరిగింది. నల్గొండకు మాత్రం చాలా కాంక్రీట్ ప్రపోజల్ చెప్పారు. మేము చాలా స్పష్టంగా చాలా క్లియర్‌గా ఈ కాంక్రీట్ ప్రపోజల్ అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

మామూలుగా రూ.2వేల కోట్లు అంటే ఎవరూ నమ్మేవారు కాదు గానీ, దీనికి రూ.680 నుండి రూ.780 కోట్లు కాబట్టి తప్పకుండా ఫైనాన్స్ చేస్తారు. ఇవ్వడానికి వీలుంటుంది. 45 ఎంజిడి అవసరం అయితే మరొక 45 ఎంజిడి యాడ్ చేసుకుని ఒకేసారి 90 ఎంజిడి పైప్‌లైన్ వేసుకుందాము. మనకు కావలసిన పంపుసెట్లు పెట్టుకుంటే ఆటోమ్యాటిక్‌గా యాడ్ చేసుకునే అవకాశం ఉంది. శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ 35 శాతం లీకేజిని కంట్రోల్ చేయాలనీ, వాటర్ ఆల్టర్నేటివ్ రోజులలో ఇస్తూ సరిగా సమయం కూడా చెప్పడం లేదని, దీనివలన ఇబ్బంది కలుగుతోందని అన్నారు. నిన్ననే ఖచ్చితమైన టైమింగ్స్ ఇచ్చి ఎంతవరకు సమ్మర్‌ను మేనేజ్ చేస్తామో చేయాలని ఆదేశాలు ఇచ్చాము. చాలావరకు రిజరాయర్ల గురించి చెప్పారు. మనకు 14 ఎంజిడి వాటర్ నాగార్జునసాగర్ నుండి వస్తే తప్ప ఉపయోగించుకోలేమని తెలియజేస్తున్నాను. సాయన్న గారు కంటోన్మెంట్ వాటర్ గురించి చెప్పారు. అక్కడ వాటర్ లేకపోతే అక్కడ కూడా ఇవ్వడం జరిగింది. మంజీరా వాటర్ వారికి కూడా కొంచెం ఇచ్చాము. హైదరాబాద్ కంటే కూడా సరౌండింగ్ మునిసిపాలిటీల గురించి చెప్పారు. చాలా వాస్తవం. లక్ష్మణ్ గారు చెప్పినట్లు హైదరాబాద్‌లో మీరు చేసే పొల్యూషన్ వలన సరౌండింగ్ మునిసిపాలిటిలలో నీళ్లు త్రాగే పరిస్థితి లేదు. కొన్ని మునిసిపాలిటీలలో పొల్యూషన్ వలన వ్యవసాయం జరగని పరిస్థితి ఉంది.

దీనిని చాలావరకు కంట్రోల్ చేయవలసిన పరిస్థితి ఉంది. నీళ్లు లేవు కాబట్టి 9 మునిసిపాలిటీలకు రూ.110 కోట్లు పనులు చేశాము. కొంతవరకు నీళ్లు ఇవ్వగలుగుతున్నాము. హైదరాబాద్ వారు రూ.4 పే చేస్తుంటే, వారు రూ.100 పే చేస్తున్నారు.. పైప్‌లైన్ కూడా వాళ్ళే వేసుకుంటున్నారు. నీళ్లు ఇస్తున్నా కూడా కలుతమైన నీళ్లు వచ్చే ఇబ్బంది ఉందని తెలియజేస్తున్నాను. రాథోడ్ గారు మాట్లాడుతూ కొన్ని ప్రత్యేకమైన మిషన్స్‌ను ప్రతి నియోజకవర్గానికి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం త్వరలోనే 3 యాడ్ చేస్తున్నాము. అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ 25, 30 సంవత్సరాల నుండి ప్రామిస్ చేస్తున్నారు తప్ప ఓల్డ్‌సిటీకి వాటర్ ఇవ్వడం లేదు, పైప్‌లైన్లు డ్రైనేజీ కలిసి పొల్యూషన్ అవుతోందని అన్నారు. ట్యాంకులు ఫిలప్ చేయడంలేదు, కట్టిన ట్యాంకులకు రిపేర్ వస్తుందని చెప్పారు. తప్పకుండా దీనిపై చర్యలు

తీసుకుంటాము. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లు మూడు లక్షల జనాభాకు ప్లాన్ చేయబడినవి. ఇప్పుడు 60 లక్షల జనాభా ఉంది. దీనికోసం దూరదృష్టితో ఆలోచన చేయాలి. ఇంద్రసేనా రెడ్డిగారు పైప్‌లైన్ గురించి చెప్పారు. దానికి ఏవిధంగా చేయాలో చేయడం కోసం ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. శ్రీనివాస్ గారు మెదక్, నిజామాబాద్ గురించి చెబుతూ, అక్కడి రైతాంగం నీళ్లు రావడానికి దోహదం చేశారు. వారికి ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ఇది వాస్తవం. సింగూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కింద నిజాంసాగర్-ఘనపూర్ లైన్ వేసి వారికి హక్కులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మీరు చెప్పినట్లు రాబోయే రోజుల్లో ఎక్కువ నీళు తేవడం లేదు. ఏదయితే ఎలొకేషన్ చేశారో అదే తెస్తున్నారు. ఒకానొక పరిస్థితిలో నిజాంసాగర్ పూడిపోయి, ఒకసారి నీళ్లు లేని సందర్భంలో ఇబ్బంది పడిన పరిస్థితి ఉంది. సింగీతం, కల్యాణి ఫ్లడ్ వాటర్ కోసం హెచ్ఎంసి మెయిన్ కెనాల్ డైవర్షన్ జరిగింది. ఇది కాకుండా కౌలసనాల నుండి ఫ్లడ్ వాటర్ నిజాంసాగర్‌కు డైరెక్టుగా తేవడానికి ఒక సర్వే చేఇస్తున్నాము. సర్వే అయితే సర్‌ప్లస్ వాటర్ వస్తుంది. ఆ వాటర్ అంతా నిజాంసాగర్‌కు వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా 1,2 టిఎంసిలు నిజాంసాగర్ క్యాచ్‌మెంట్ నుండి డైవర్ట్ చేసే అవకాశం ఉంది. అది కూడా ఆలోచిస్తున్నాము. సత్యనారాయణగారు, కృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, మెదక్‌కు 2 టిఎంసి వాటర్ కావాలని అన్నారు. మెదక్‌లో కూడా చాలా టౌన్లకు నీళ్లు ఇచ్చాము. మెదక్‌లో సంగారెడ్డి, సదాశివపేటలలో చాలా ఇబ్బంది ఉంటే 9 గ్రామాలకు నీళ్లు ఇచ్చాము. పటాన్‌చెరు ప్రాంతం పూర్తిగా 211 గ్రామాలకు నీళ్లు ఇవ్వడం జరిగింది. ఇక జహీరాబాదుకు సంబంధించి రూ.25 కోట్లతో హడ్కోకు ప్రపోజల్ పంపడం జరిగింది.

సింగూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కింద నిజాంసాగర్-ఘనపూర్ లైన్ వేసి వారికి హక్కులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మీరు చెప్పినట్లు రాబోయే రోజుల్లో ఎక్కువ నీళ్లు తేవడం లేదు. ఏదయితే ఎలొకేషన్ చేశారో అదే తెస్తున్నారు.

నేను ఎప్పుడు జహీరాబాద్ వెళ్లినా ఇమీడియట్‌గా నీళ్లు కావాలని అడుగుతారు. ఆ ప్రాంతంలో వాటర్ ఇవ్వగలిగితే కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. ఆవిధంగా ఎంప్లాయిమెంట్ జనరేషన్ అవుతుంది. అది కూడా ఆలోచిస్తున్నాము. ఇంకా 2 టిఎంసి నీళ్లు కావాలంటే తొందరపడి కమిట్ అయితే లేనిపోని ఇబ్బంది వస్తుందని ఆలోచిస్తున్నాం. డ్రింకింగ్ వాటర్ కాబట్టి 1,2 సంవత్సరాలు రిజర్వు కింద కూడా చూసుకోవాలి. ఒకసారి 3, 4 సంవత్సరాలు కంటిన్యూగా వర్షాలు రాకపోతే ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. అయితే ఇవన్నీ చేయాలంటే రిఫామ్స్ చాలా ముఖ్యం. చాలామంది. ఎటువంటి రిఫామ్స్ పెడతారని అడిగారు. ఇది కూడా సభ్యులకు సుస్పష్టంగా చెప్పాలని నాకుంది. ఎలక్ట్రిసిటీలో రిఫార్మ్ పెట్టినప్పుడు కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. ఒకసారి రిఫామ్స్ తెచ్చుకోవడంలో తాత్కాలిక ఇబ్బందులు వచ్చినా శాశ్వతమైన లాభాలు వస్తాయి. భారతదేశంలో పవర్ సెక్టారులో రిఫామ్స్ చేస్తున్నారు.. మొదటిసారి మనం తెచ్చుకున్నప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తే గవర్నమెంట్ ట్రాన్స్‌కోకు ఇచ్చిన రూ.500 కోట్ల ఖర్చు తగ్గించారు. అదే కాకుండా పబ్లిక్ హియరింగ్స్ పెట్టారు. కంజూమర్స్‌తో మాట్లాడారు, ట్రాన్స్‌కోతో మాట్లాడారు. పొలిటికల్ పార్టీస్‌తో మాట్లాడారు. ఎన్నో హియరింగ్స్ పెట్టి సంవత్సరమంతా ఎక్సర్‌సైజ్ చేసి ఎక్కడెక్కడ అనవసరమైన

ఖర్చులను తగ్గించగలుగుతారో, అవన్నీ కూడా తగ్గించారు. అవన్నీ చూసుకుంటే, రాష్ట్రానికి రెగ్యులేటరీ కమీషన్ వల్ల చాలా లాభాలు వస్తాయి. ఈరోజు మనం ఏర్పాటు చేసుకున్న తరువాత, భారతదేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ముందుకు పోతున్నారు, అందరూ రెగ్యులేటరీ కమిషన్స్‌ను సెటప్ చేసే పరిస్థితి వచ్చింది.

ఈ రోజు మనం వాటర్‌ను ఆడిట్ చేసుకోవలసిన అవసరం ఉంది. రూ.24 లకు మనం కృష్ణ నుంచి తేబోతున్నాము. ఇక్కడ రూ.9 అవుతోంది. కానీ 35% నీరు మీటర్స్ లేకుండా వేస్టేజ్ కానీ, పేమెంట్స్ లేకుండా కానీ పోయే పరిస్థితి వస్తోంది. ట్రాన్స్‌మిషన్ ఎఫిషియన్సీ కానీ, కాస్ట్ తగ్గించడం కానీ, అన్ అకౌంటెడ్ వాటర్‌ను తగ్గించడం కానీ, ఆర్గనైజేషన్ సమర్ధతను పెంచడం కానీ, మెట్రో వాటర్ బోర్డుకు అటానమస్ స్టేటస్ ఇవ్వడం కాని చేయవలసి ఉంది. అవసరమైతే ప్రైవేట్ పార్టిసిపేషన్ తేవడం, కస్టమర్స్ ఆలోచనలను తీసుకోవడం, సిటిజన్స్ ఛార్ట్ తీసుకురావడం, ఫైనల్‌గా ఫైనాన్షియల్ వయబిలిటీ తీసుకురావడం, ఇవన్నీ చాలా ముఖ్యమని చెబుతున్నాను.

కొంతమంది రిఫార్మ్ అంటే ప్రైవేటైజ్ చేయడం, రేట్లు పెంచడమని. అది వాస్తవం కాదు. రిఫార్మ్ అంటే, సమర్ధత పెంచడం, ఖర్చు తగ్గించడం, సిటిజన్స్ బాధలు తెలుసుకోవడం. ఈరోజు నాగేందర్ గారు రూ.10,000 వేసారు, రూ.8,000 వేసారు, సమాధానం కూడా చెప్పడం లేదని అన్నారు. రేపు రెగ్యులేటరీ కమిషన్ ఉంటే, కంపల్సరీగా ప్రతి ఒక్క విషయాన్ని చర్చించే అవకాశం వస్తుంది. చర్చించడమే కాదు, ఎంత ఖర్చయింది? ఏ విధంగా ఖర్చయింది? మైన్యూట్ డీటెయిల్స్‌లోకి పోయే అవకాశం ఉంది. నేను ఈ సభ ద్వారా మిమ్మల్నందర్నీ కోరుతున్నాను. పవర్ తరువాత చాలా ముఖ్యమైంది నీరు. నీరు కావాలి, క్వాలిటీ మంచినీరు కావాలని అందరూ అడుగుతున్నారు. అందుకని, ఇందులో కూడా రిఫార్మ్ తప్పవు. అందుకనే రెగ్యులేటరీ కమిషన్‌ను కూడా తప్పనిసరిగా సెటప్ చేసుకుంటున్నాము. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని, ఒక రెగ్యులేటరీ కమిషన్‌ను పెట్టుకోగలిగితే, అవసరమైతే ఎంతవరకు సబ్సిడీ ఇవ్వగలుగుతామో అంతవరకు ఇస్తాము. పవర్ సెక్టార్‌లో పోయిన సంవత్సరం రూ.1,600 కోట్లు ఇచ్చాము, ఈ సంవత్సరం 1,600 కోట్లు ఇస్తున్నాము. ఇంకా రాబోయే సంవత్సరాలలో కూడా ఇవ్వబోతున్నాము. ఎక్కడికక్కడ అకౌంటబిలిటీ వస్తోంది, బాధ్యత పెరుగుతోంది. ఈ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను. ఆ విధంగా మీ అందరితో మాట్లాడి, ఈ రేట్ల విషయంలో ఒకసారి ఆలోచించుకుని, తరువాత ఒక నిర్దిష్టమైన టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం ఈ కార్యక్రమం తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. సిటీ ఎం.ఎల్.ఎ.లు రూ.5 కోట్లు మాత్రమే ఇచ్చారు, ఇంకా కావాలని అడిగారు. ఒక్కొక్కరు అయితే, విపరీతంగా అడిగారు. అందరి కంటె ఒవైసీగారు చాలా రీజనబుల్‌గా రూ.10 కోట్లు ఇవ్వమని అడిగారు. తప్పకుండా, ముందర రూ.5 కోట్లు ఇచ్చి, తరువాత ఇంకొక రూ.5 కోట్లు ఇచ్చి మొత్తం రూ.10 కోట్లతో కార్యక్రమాలను చేపడతాము. ఇవన్నీ అయిపోయిన తరువాత ఇంకా ప్రాబ్లమ్స్ ఉంటే, మీతో మాట్లాడతానని తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.



పిల్లలు ఉండాల్సింది
బడిలోనే.. అనేదే లక్ష్యం

'సంపూర్ణ అక్షరాస్యత' కార్యక్రమం - ప్రాధాన్యత, లక్ష్యం

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

29 మార్చి, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: విజన్ 2020లో భాగంగా 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించడం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్న లక్ష్యాల్లో ప్రధానమైనది. 2001 జనాభా లెక్కల ప్రకారం 61.11 శాతం అక్షరాస్యత మాత్రమే ఉన్న రాష్ట్రంలో ఇటువంటి లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం ఒక బృహత్తర కార్యక్రమమే అవుతుంది. 1991 జనాభా గణన ప్రకారం, ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత కేవలం 44.08 శాతం. జిల్లాలో జరిగిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమాల వల్ల 1997 నాటికి అది 54 శాతం చేరింది. 'అక్షర సంక్రాంతి' కార్యక్రమం మూలంగా మహిళా అక్షరాస్యత కూడా పెరిగింది. దీని ఫలితంగా సంపూర్ణ అక్షరాస్యత 2001 జనాభా గణన ప్రకారం 61.1 శాతం చేరింది. దీనిలో పురుషుల అక్షరాస్యత 70.85 శాతం నమోదు కావడంతో 1991 స్థాయిపై 15.7 శాతం పెరుగుదల కనిపిస్తుంది. అట్లే, మహిళా అక్షరాస్యత 15.1 శాతం కాగా, 1991 నాటి అంకెలపై 18.5 శాతం పెరుగుదల ఉంది. ఈ దశాబ్దపు అక్షరాస్యత 17 శాతం కాగా, ఇది రాష్ట్ర చరిత్రలోని రికార్డుగా నిలిచింది. రాష్ట్రంలో కుటుంబ సంక్షేమ కార్యక్రమం విజయవంతమవడంతో జనాభా పెరుగుదల రేటు తగ్గడంతో ఇది అక్షరాస్యత పెరుగుదలకు దోహదం చేసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జ్ఞానాత్మక సమాజంగా మార్చాలని ప్రభుత్వ లక్ష్యంగా ఎంచుకొన్నది. పౌరులందరికి జీవితాంతం నిరంతర అభ్యసనాన్ని పెంపొందించాలన్న భావనను ప్రభుత్వం ధృఢంగా నమ్ముతోంది. సార్వత్రిక అక్షరాస్యతను సాధించడంలో సార్వత్రిక ప్రాథమిక విద్య, వయోజన విద్య ఆధారమవుతున్నాయి. ఎలిమెంటరీ విద్యా స్థాయిలో ఏర్పరచే దృఢమైన పునాది, జ్ఞానాత్మక సమాజ రూపకల్పనలో చాలా కీలకమైనది. రాష్ట్ర బాధ్యతగా నిర్వహించబడే ప్రాథమిక విద్యారంగానికి ప్రైవేట్ నిధులతో కూడా నడిచే ఉన్నత విద్యారంగం కంటే పెద్దపీట వేశాము. ప్రభుత్వం బాలల పెరుగుదల, వికాసం, విద్యార్జన ధ్యేయంతో సమగ్ర రీతిలో పని చేస్తోంది. టీకాలు, పౌష్టికాహారం వంటి వానిని ప్రధానాంశాలుగా చేర్చడం, అలాగే బాలకార్మిక నిర్మూలనతో బాలలందరిని బడికి చేర్చి కొనసాగేలా చూడడం ప్రభుత్వ విధానంలో భాగంగా ఉంది. సార్వత్రిక అక్షరాస్యతను ఒక ప్రధాన వ్యూహంగా ఎంచుకొని పేదరిక నిర్మూలన కార్యక్రమంగా పట్టణ ప్రాంతాల్లో చేపట్టబడిన డిపిఐపి మరియు పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు ప్రారంభించడిన ప్రాజెక్ట్‌లో కూడా సార్వత్రిక అక్షరాస్యత సాధన అంతర్భాగంగా ఉంది.

విధానపరమయిన నిర్ణయాలు:

సార్వత్రిక అక్షరాస్యతను సాధించడానికి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తున్నది. ఈ సమస్యను సంయుక్తంగా ఎదుర్కొనవలసిన ఆవశ్యకతను గుర్తించి అందరికీ విద్యను అందించుటకు ఒక మిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సార్వత్రిక అక్షరాస్యతలో భాగాలైన ప్రాథమిక విద్య మరియు వయోజనుల అక్షరాస్యతకు సంబంధించిన అన్ని అంశాలను చేపట్టడానికి ఈ మిషన్‌కు అధికారాలు ఇవ్వబడ్డాయి. ఇప్పటికి ఈ మిషన్ రెండు పర్యాయాలు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశాల్లో దేశ నలుమూలల నుండి వచ్చిన విద్యారంగంలో నిష్ణాతులైన సభ్యులు అత్యంత విలువైన సూచనలు, సలహాలు అందించారు.

ప్రాథమిక విద్యను సార్వజనీకరించుట, వివిధ రూపాల్లో ఉన్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించుటతో ముడిపడిఉన్నదన్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం బాలకార్మిక పునరావాస కార్యక్రమాన్ని విద్యాశాఖ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఇలా చేయడం వల్ల పిల్లల హక్కులను పరిరక్షించుటకు ప్రభుత్వం చేపడుతున్న వివిధ చర్యలను సమన్వయపరచుటకు సాధ్యపడుతుంది. పాఠశాల స్థాయిలో అన్ని పాఠశాల కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో 50 శాతం అధ్యక్ష పదవులను స్త్రీలకు కేటాయించడం జరిగింది.

ప్రాథమిక విద్యను సార్వజనీకరించుట:

పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టపరచుటకు గత కొద్ది మాసాలుగా అనేక చర్యలు చేపట్టడం జరిగింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో 23,036 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. దీనితో గత 6 సంవత్సరాలలో నియమించిన ఉపాధ్యాయుల సంఖ్య 1,05,052కు పెరిగింది. ఇదే సమయంలో పాఠశాల కమిటీల అభ్యర్ధన మేరకు ప్రస్తుతమున్న బోధనా సిబ్బందిని పెంచడానికై అవసరమున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో 50,000 మంది విద్యా వాలంటీర్లను నియమించుకొనుటకు ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి.

జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం కింద ప్రాథమిక స్థాయిలో పాఠశాలల మౌలిక వసతులు చెప్పుకోదగిన స్థాయిలో మెరుగుపరచడం జరిగింది. ఇప్పటి వరకు 18,980 నూతన భవనాలు మరియు అదనపు తరగతి గదులు నిర్మించడం జరిగింది. 4,898 భవనాలు నిర్మాణంలో ఉన్నవి.

ప్రభుత్వం గత కొద్ది నెలల్లో అనేక ఇతర కార్యక్రమాలను కూడా ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా 7,351 నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించడం జరిగింది. 4,352 ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేయబడినవి. ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయబడిన పాఠశాల వసతులను మెరుగుపరచడం జరిగింది. 40 ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించడం జరిగింది. ప్రత్యేకించి ఈ కార్యక్రమాల కోసం వచ్చే సంవత్సరం బడ్జెటులో రూ. 30 కోట్లు కేటాయించడం జరిగింది. దీనితోబాటు ప్రభుత్వం ప్రాథమిక స్థాయినుండి ప్రాథమికోన్నత స్థాయికి, ప్రాథమికోన్నత స్థాయి నుండి ఉన్నత పాఠశాల స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తున్నాము. దీనికోసం కార్పస్ ఫండ్‌ను సమాజ ప్రమేయంతో ఏర్పాటు చేశాం.

ఆర్.టి.సి బస్సుల్లో బాలికలకు ఉచితముగా ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేశాము. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనిదే గుణాత్మక విద్యను మారుమూల ప్రాంతాల్లో బాలలకు అందిచలేమన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది.

పై కార్యక్రమాలతోపాటు, బాలికా విద్యపై ప్రత్యేక దృష్టిని సారించుటకు అనేక స్వల్ప, దీర్ఘకాలిక బ్రిడ్జి కోర్సులను నిర్వహించుటకు ప్రతిపాదించాము. ఇటీవల ఆర్.టి.సి బస్సుల్లో బాలికలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేశాము. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనిదే గుణాత్మక విద్యను మారుమూల ప్రాంతాల్లో బాలలకు అందిచలేమన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ కారణంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా గుణాత్మక విద్యను పెంపొందించుటకు ప్రభుత్వం చొరవచూపి స్తున్నది. 'సి' మరియు 'కె.యు.' బాండ్ ప్రసారాల ద్వారా ఉన్నత పాఠశాలలలోని విద్యార్థులకు విద్యనందించుటకు మరియు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చుటకు ప్రతిపాదించబడింది. ఈ సంవత్సరం ఉగాది నుండి ప్రయోగాత్మకంగా ప్రారంభించబడిన ఈ కార్యక్రమము కింద ఇప్పటి వరకు 56 పాఠశాలల్ని గుర్తించడం జరిగింది. దశల వారీగా ఈ కార్యక్రమం అన్ని ఉన్నత పాఠశాలలకు విస్తరించబడుతుంది.. ఇదే విధంగా ప్రతి జిల్లాలో ఒక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ విద్యనందించే కార్యక్రమం అమలులో ఉన్నది. ఈ కార్యక్రమం క్రమంగా వెయ్యి పాఠశాలలకు విస్తరించబడుతుంది.

వయోజన అక్షరాస్యతను సార్వజనీకరించుట:

రాష్ట్రంలో అక్షరాస్యతా స్థాయిని పెంపొందించడం, ప్రత్యేకించి స్త్రీల అక్షరాస్యతా స్థాయిని పెంపొందించడం గత కొద్ది నెలలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక కీలకమైన కార్యక్రమం. 60 లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులను అక్షరాస్యులుగా చేసేందుకై అక్షర సంక్రాంతి కార్యక్రమం అక్టోబర్ 2, 2000 నాడు ప్రారభించబడింది. 2001 సంక్రాంతి పండుగ నాటికి

అభ్యాసకులందరు మొదటి వాచకం పూర్తి చేయాలనేది ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉద్దేశించబడింది. ఈ కార్యక్రము పనితీరును పర్యవేక్షించుటకు అనేక కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. గత అసెంబ్లీ సమావేశంలో గౌరవసభ చేసిన సిఫారసుల మేరకు స్థానిక శాసనసభ్యుని నాయకత్వంలో నియోజకవర్గస్థాయి కమిటీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమాల గురించి ఆలోచన చేస్తే ఒకప్పుడు అభ్యాసకునికి రూ.90లు ఖర్చు అయ్యేది, నేడు రూ.30లతో చేశారు. మొత్తం దీనికై రూ.11.05 కోట్లు ఖర్చు చేశాము. భారతదేశంలో 90 నుండి 120 రోజుల్లో 30 లక్షల మందిని ఎడ్యుకేట్ చేసిన చరిత్ర మన రాష్ట్రానిదేనని తెలియజేస్తున్నాను. తక్కువ కాలములో బ్రహ్మాండముగా చేశామని తెలియజేస్తున్నాను. మిగిలిన నిరక్షరాస్యులను రాబోయే నాలుగు సంవత్సరాలలో అక్షరాస్యులుగా చేయుటకు ఒక సమగ్ర కార్యక్రమం రూపొందించబడింది. ఈ కార్యక్రమం తర్వాతి దశలో నిరంతర విద్య బలోపేతం చేయాలని సంకల్పించబడింది. నిరంతర విద్యాకేంద్రాలను ఏర్పాటు చేసి సార్వత్రిక పాఠశాల / విశ్వవిద్యాలయ (Open School University) విధానములో అభ్యాసకులందరూ తమ విద్యా స్థాయిని పెంపొందించుకొనేందుకు ప్రోత్సాహమందించబడుతుంది. సభ్యులకు క్లారిటీ కావాలంటే ఏదైతే మొదటి వాచకం కంప్లీట్ చేశారో, రెండవ వాచకం కంప్లీట్ చేసిన తరువాత అవసరమైతే వారికి లిటరసీ పెంచి వారికి 5వ తరగతిలో కామన్ పరీక్ష పెడతాము. అందులో వారు పాస్ అయిన తరువాత 7వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు పెడతాము.

నేను అనేక ప్రదేశాలకు వెళ్లినప్పుడు ఆయా ప్రాంతాల్లో ఉండేవారు తమకు 16,18 సంవత్సరాలు వచ్చినా చదువుకోలేకపోయామని, ఇప్పుడు చదువుకోవాలని ఆశగా ఉందని, మా సామర్థ్యంని పెంచడానికి మీరు ఆలోచించండని చెప్పారు. ఆ విధంగా వారు ఆలోచిస్తున్నారు. ఓపెన్ స్కూల్ కాన్సెప్ట్ ద్వారా వారి కెపాసిటీ పెంచడానికి ఈ కార్యక్రమాన్ని కంటిన్యూ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. దీనికి డబ్బు కావాలి. ఈ డబ్బులను పోయినసారి బడ్జెటు కంటే నేటి బడ్జెటులో ఎక్కువగా పెట్టగలిగాము.రూ.396.54 కోట్ల నుండి రూ.3112.09 కోట్లకి ప్రతిపాదనలు చేపట్టాము, ఏదైతే ఎక్సైజ్ పన్ను ద్వారా పది శాతం కలెక్ట్ చేసి ఆ డబ్బుని ఈ విద్య కోసం ఖర్చు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. దీని వల్ల రాష్ట్రములో రూ.250 కోట్లు వస్తుంది. దీన్ని మ్యాచింగ్ గ్రాంటుగా డిపార్ట్మెంట్ వారు పెట్టుకొని, అవసరమైతే ఇండస్ట్రియలిస్టులను, ప్రైవేటు వ్యక్తులను, దాతలను, ఎన్.జి.ఓ.లను ఎవరెవరు ఈ కార్యక్రమానికి ముందుకు వస్తే వారందరితో ఆలోచన చేసి మరో రెండు, మూడు వందల కోట్లను సమీకరించి ఈ డబ్బుని ఖర్చు చేయాలని కోరుతున్నాను.

ఆ విధంగా 5 సంవత్సరాలలో ఈ మొత్తం కలిపి రాష్ట్రంలో 16 సంవత్సరాల పైబడిన వారు, లోపు వారు అందరూ చదువుకొనేట్లు చేయాల్సిన అవసరం ఉంది. ఫ్యామిలీ ప్లానింగ్ వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. భారతదేశంలో ఏ రాష్ట్రములో రాని విధంగా మన రాష్ట్రములో ఫలితాలు వచ్చాయి. percentage of decadal growth rate చూస్తే All India levelలో 23.86 ఉంటే అది నేడు 21.34 పర్సెంటేజీకి వచ్చింది. ఆంధ్ర రాష్ట్రములో చూస్తే 24.20 నుండి 13.86కి అంటే సుమారు 10 శాతం తగ్గిందని తెలియజేస్తున్నాను. ఒక ఎగ్జంప్లరీ పర్ఫామెన్స్ ఫ్యామిలీ

ప్లానింగ్‌లో చేయగలిగాము. ఒక ప్రొజెక్టెడ్ సర్వే చూస్తే 5-18 సంవత్సరాల వయస్సు ఉన్న వారు 1996-2001 సంవత్సరాలతో కంపేర్ చేస్తే 5 సంవత్సరాల వయస్సు ఉండే వారు 1996లో 19 లక్షల 43 వేలుగా ఉంటే, 2001వ సంవత్సరానికి 13లక్షల 98వేలు మాత్రమే ఉన్నారు. సుమారుగా 5,6 లక్షల మంది తగ్గారు. ఇప్పుడు క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి అవకాశం వస్తుంది. వంద శాతం అక్షరాస్యతని సాధించడానికి అవకాశం వస్తుందని తెలియజేస్తున్నాను.

సభ్యులందరూ, తమ తమ నియోజకవర్గాలలోని 5-14 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందర్నీ పాఠశాలలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఇది ప్రధానమైన బాధ్యత. ఎక్కడైనా ఒక కి.మీ. లోపు పాఠశాల లేకపోతే వెంటనే అక్కడ ప్రైమరీ స్కూల్‌ని ఓపెన్ చేఇస్తాము. టీచర్స్, స్కూల్స్ సమస్యలు లేకుండా ఉండడానికి స్కూల్ ఎడ్యుకేషన్ శాఖకి డబ్బు కేటాఇస్తాము. మంత్రి గారిని కోరేదేమంటే మీరు బాగా కష్టపడి పనిచేయాలి. 5-14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు స్కూల్‌కి వెళ్లకపోతే, వారికి బ్రిడ్జ్ స్కూల్ ద్వారా చదువు చెప్పించడం, వారందర్నీ స్కూల్‌కి తేవడం, ఎవరైతే చైల్డ్ లేబర్ ఉన్నారో వారందరిని స్కూల్ నెట్‌వర్క్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. చైల్డ్ లేబరు అంశం ఇది వరకు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఉండేది. వాటిని నేడు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చాము. ఎవరైతే తప్పు చేస్తే ప్రాసిక్యూషన్ అధికారాలు, ఆ యాక్ట్ ఇంప్లిమెంటేషన్ చేసే అధికారం ఈరోజు స్కూల్ ఎడ్యుకేషన్‌కి ఇస్తున్నాము. వారు చూస్తారన్న నమ్మకం నాకు ఉంది. **Integrated approach** తీసుకొన్నామని తెలియజేస్తున్నాను. స్కూల్‌కి వెళ్లాల్సిన వయస్సులో ఉన్న వారు 40 లక్షల మంది ఉన్నారు. వారిని రెండు, మూడు మాసాల్లో స్కూల్‌కి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకొని వారు చదువుకొనే విధంగా చేయాలని కోరుతున్నాను. అలాగే 16 సంవత్సరాల పైబడిన ఒక కోటి 9 లక్షల మంది చదువుకోవాలన్న ఇంట్రస్ట్ చూసిస్తున్నారు.

ఇప్పుడైతే 40 లక్షల మందిని ఎన్‌రోల్ చేశాము. రాబోయే సంవత్సరంలో 25 లక్షల మందిని, 2002వ సంవత్సరం నాటికి 20 లక్షల మందిని, 2003-04వ సంవత్సరం నాటికి 24 లక్షల మందిని ఆ విధంగా వచ్చే మూడు సంవత్సరాల్లో మొత్తం అందరికీ విద్య నేర్పించడానికి కన్సాలిడేటెడ్ ప్రోగ్రామ్ తీసుకొన్నాము. ఆ విధంగా అక్షర సంక్రాంతి ఫేజ్ కంప్లీటయ్యింది. ఫేజ్-2 టేకప్ చేయబోతున్నారు. రెగ్యులర్‌గా ఈ కార్యక్రమాన్ని టేకప్ చేసి రాష్ట్రములో ప్రతి ఒక్కరూ చదువుకొనే వరకు ఈ కార్యక్రమాన్ని జరపమని తెలియజేస్తున్నాను. అవసరమైతే రాష్ట్రములో ఉన్న స్కూల్ పిల్లలు ఎందరు? టీచర్స్ ఎంతమంది? అని చూసి ఏ విధంగా రేషనలైజేషన్ చేయాలో చేస్తాము. అదే మాదిరిగా కొన్ని మునిసిపాలిటీలలో గానీ, గవర్నమెంటు స్కూల్సులో గానీ, గ్రామీణ ప్రాంతాలలో గానీ కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చరు లేదు. దీని కోసం స్పష్టమైన ఆదేశాలిచ్చాము.

ఈ విధంగా 7,351 ప్రైమరీ స్కూల్స్‌ను, 4,352 అప్పర్ ప్రైమరీ స్కూల్సును, అవసరమైతే ఇంకా ఎక్కడైనా సరే స్కూల్సు కావాలంటే తీసుకోవడం జరుగుతోంది. 24 రెసిడెన్షియల్ స్కూల్స్ శాంక్షన్ చేశాం. ఇంకా 16 స్టార్టు కావలసినవి ఉన్నాయి. 1648 హైస్కూల్సు ఇస్తున్నాము. ఈ విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాము. ఇక అప్పర్ ప్రైమరీ స్కూలు పెట్టాలన్నా, హైస్కూలు

పెట్టాలన్నా కార్పస్ ఫండ్ అవసరం లేదు. దీనిని వెయివ్ చేసి, స్కూల్సు ఓపెన్ చేస్తున్నాము. ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచించి ముందుకు వచ్చాము. 1991 సెన్సెస్ ప్రకారం 41 శాతం లిటరసీ ఉంది. 2001కి చూస్తే 61 శాతానికి వచ్చాము. ఆ విధంగా అక్షరాస్యత శాతం పెరిగింది. భారతదేశంలోనే ఈ విధంగా పెరిగిన రెండు రాష్ట్రాలలో మనది ఒకటి. 1995-96 నుంచి బాగా పెరిగింది.

ఇటీవల అక్షర సంక్రాంతిలో చాలా బాగా చేశారు. నేను కోరేది ఒక్కటే. మనకు ఇంటెలెక్చువల్స్ ఉన్నారు. పెన్షన్సు తీసుకుంటూ ఇంటి వద్ద ఉండే వారున్నారు. చదువుకున్న వారు, స్టూడెంట్స్ ఉన్నారు. మనమందరం ప్రతి ఒక్కరం ఇద్దరు ముగ్గుర్ని చదివించడం, చదువు చెప్పడం చేస్తే, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి వచ్చి ముందుకు పోగలుగుతాము, ఆ విధంగా రాబోయే 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో అందరూ చదువుకుని నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ఈనాడిచ్చిన రూ.250 కోట్లు ఈ సంవత్సరానికే పరిమితం కాదు, రాబోయే సంవత్సరాలలో కూడా ఇస్తున్నాము.

ప్రత్యేకంగా నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు, 5-14 సంవత్సరాల మధ్య బాలబాలికలు స్కూలుకు పోయే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. నేను మరొకసారి ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను కోరుతున్నాను. మీ మీ నియోజకవర్గాలలో ప్రతి ఒక్క స్టేజిలోనూ మానిటర్ చేయండి. ప్రతి 3 నెలలకు మీ మీ నియోజకవర్గాల ఇన్ఫర్మేషన్ మీకు పంపించడానికి సిద్ధంగా ఉన్నాము. గ్రామాలలో ఎంతమంది పిల్లలు స్కూళ్లకు వస్తున్నారు? ఎందరు రావడం లేదు? ఎందరు బాల కార్మికులు ఉన్నారు? ఇటువంటి సమాచారం ఎప్పటికప్పుడు మీ ముందు పెడతాము. దీనిని ప్రతి ఒక్కరూ సమాజ బాధ్యతగా తీసుకుని, ఉద్యమ స్ఫూర్తితో ముందుకు పోయి, నూటికి నూరు శాతం లిటరసీని సాధించడానికి సహకరించవలసిందిగా మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.



మంటల్లో న్యూయార్క్ ట్విన్ టవర్స్

అమెరికాలోని న్యూయార్క్, ఇతర నగరాలపై ఉగ్రవాదులు జరిపిన ఘాతుక దాడికి ఖండన

ప్రభుత్వ తీర్మానము

13 సెప్టెంబర్, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రపంచం మొత్తానికి షాక్ కలిగే విధంగా, ప్రపంచం మొత్తం కంపించే విధంగా ఈ ఎటాక్ జరిగింది. ఇది ఎవ్వరూ ఊహించనటువంటిది, ఎవరి ఊహకు అందని ఎటాక్ ఇది. మనం చరిత్రలో, పుస్తకాలలో, సినిమాలలో కూడా చిత్రీకరించలేనటువంటి విధంగా జరిగింది. అది ఇండియన్ టైమ్ ప్రకారం 7.15 నిమిషాలకు – అమెరికన్ టైమ్ అయితే, 8.45 నిమిషాల టైమ్‌లో మొదటి దాడి జరిగింది. అది కూడా న్యూయార్క్‌లో, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఎటాక్ చేయడం జరిగింది. 9.00 గంటలకు మళ్లీ రెండవ దాడి ఇంకో టవర్‌పై దాడి చేయడం జరిగింది. 9.45 గంటలకు పెంటగాన్‌పై దాడి చేయడం జరిగింది. 10.00 గంటలకు మొత్తం వరల్డ్ ట్రేడ్ సెంటర్ కుప్పకూలిపోవడం జరిగింది.

వైట్ హౌసు, హోంశాఖ, న్యాయశాఖ, సుప్రీంకోర్టు, పెంటగాన్ ఇవన్నీ కూడా వెకేట్ వేసి, బయటకు వెళ్లే పరిస్థితి వచ్చింది. అంతేకాకుండా రెండవ భవనం కూడా 10.30 నిమిషాలకు కూలిపోవడం జరిగింది. ఐక్యరాజ్యసమితి మొత్తం వెకేట్‌చేయడం ఇవన్నీ ఆలోచిస్తే ఈ టెర్రరిజం

అనేది ఎంత భయానకంగా తయారైందో తెలుస్తున్నది. ఈరోజు మానవజాతికి ఏవిధంగా ఇది ముప్పు తెస్తున్నది అనే విషయాన్ని మనమందరం గుర్తించి, ఖండించవలసిన అవసరం ఉంది. దాడి సమయంలో అమెరికన్ ప్రెసిడెంటు కూడా వైట్ హౌసులో ఉండలేని పరిస్థితి ఉంది. డిఫెన్సు మినిస్టరు కూడా అక్కడ ఉండలేని పరిస్థితి ఫ్లైట్స్‌లో ఎవరు ఉన్నారో, వారందరినీ ఎక్స్‌పోజ్ చేయడం జరిగింది. వరల్డ్ ట్రేడ్ సెంటరులో 50 వేల మంది సుమారుగా పనిచేస్తున్నారు.

ప్రతిరోజు ఒక లక్ష 50 వేల మంది టూరిస్టులుగాని, ఇతరులుగాని, విజిటర్సు గానీ ఉండేవారు. అంతేకాకుండా ఈ వరల్డు ట్రేడ్ సెంటరులో ఇండియన్స్ కూడా సుమారు 15-20 శాతం ఉంటారని అంచానా. నిన్న, ఈరోజు టోటల్‌గా, చూస్తే, ఇవన్నీ ఏవిధంగా జరిగాయో తెలియడం లేదు. ఇదమిద్దంగా ఎంత మంది చనిపోయారు? వారిలో ఇండియన్స్ ఎంతమంది? అనే వివరాలు ఇంకా తెలియవు. నేను కూడా నిన్న ప్రధానమంత్రిగారితో మాట్లాడాను. వారితో మాట్లాడినప్పుడు, ఆయన కూడా కోఆర్డినేట్ చేసుకుని, ఇండియన్స్ పరిస్థితిపై ఆరా తీస్తామన్నారు. టోటల్ ఇన్సిడెంటును మనం కండెమ్ చేస్తున్నప్పటికీ మనవారిని మనం కాపాడుకోవలసిన అవసరం ఉంది. ప్రధానమంత్రిగారు మాట్లాడినప్పుడు, తాను బుష్‌తో మాట్లాడి ఎప్పటికప్పుడు కోఆర్డినేట్ చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఏమైనా ఈ ఇష్యూ అంతా చూసినప్పుడు ఉగ్రవాదులు ఎలాంటి దారుణలకైనా సిద్ధపడారని స్పష్టంగా అర్థమవుతోంది. కొంత మంది ఉగ్రవాదులు ప్రపంచం మొత్తాన్ని భయభ్రాంతులను చేయడం జరిగింది. అమెరికన్ సెక్యూరిటీ బెటర్ అనీ, అన్ని దేశాల కంటే, అమెరికాలో అయితే చాలా సేఫ్టీగా ఉంటుందని ఇప్పటి వరకూ అందరూ అనుకున్నది తప్పని తేలిపోయింది.

ఈ రోజు అలాంటి దేశంలో కూడా, ఎవరి ఊహకూ అందనివిధంగా ఎయిర్ క్రాఫ్ట్‌ను హైజాక్ చేయడం, ఎటాక్ చేయడం ఎవరూ ఊహించనది. ఎంత ప్రాణనష్టం జరిగిందో చూసినప్పుడు బాధకలుగుతోంది. అక్కడ పనిచేసే ఒక ఎగ్జిక్యూటివ్ తన ఇంటికి ఫోన్ చేసి, 'ఈ బిల్డింగు ఎటాక్ చేసే అవకాశం ఉంది, నేను ఏమి అవుతానో' అని భార్యకు ఫోన్ చేసి చెప్పడం, మధ్యలో ఫోన్ కట్‌కావడం జరిగింది. అలాంటి సంఘటనలు కోకొల్లలుగా జరిగాయి. ఎంత బాధాకరం అంటే ఇది మానవత్వానికే ముప్పు అని తెలియచేసుకుంటున్నాను. ఈరోజు ప్రజాస్వామ్యంలో మనమందరం ఉన్నాం. ప్రజల ఆస్థిపాస్తులను కాపాడడం, మానప్రాణాలను కాపాడే బాధ్యత మనమీద ఉంది. ప్రపంచం మొత్తంలో తీవ్రవాద సమస్య పెరగడం ఆందోళనకరం. ఈ తీవ్రవాద సమస్య ఎక్కడకి దారి తీస్తుందో ఎవరికీ తెలియదు. ఇది మానవ మనుగడకే ముప్పు తెచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి, ఈరోజు దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ, ప్రపంచం మొత్తం ముక్తకంఠంతో కండెమ్ చేయాల్సిన అవసరం ఉంది. మానవత్వంతో ప్రతివారు పూర్తిగా ఖండించవలసిన అవసరం ఉంది. మళ్లీ ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రపంచం మొత్తం జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. విజ్ఞతతో ప్రతిఒక్కరూ మానవత్వాన్ని కాపాడుకోవాలి. ఆ విధంగా అలాంటి టెర్రరిజాన్ని ప్రతిఒక్కరూ కండెమ్ చేయాలని మరొక్కసారి కోరుకుంటూ, ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.



పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన
'వెలుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి

రాష్ట్రంలో 'వెలుగు' కార్యక్రమం

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

23 జూలై, 2002

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఎన్నికలలో చెప్పాము. రాబోయే 5 సంవత్సరాలలో తదుపరి ఎలక్షన్స్‌కు పోయేనాటికి 40 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి పైకి తేవాలని ఆరోజు హామీ ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా ఈరోజు కొన్ని కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఉమన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మిగిలిన గవర్నమెంట్ ఏజెన్సీలు, డిఆర్‌డిఏ ద్వారా వచ్చిన డబ్బులు ఇవన్నీ ఖర్చు పెట్టుకుని ఇంకా పెద్ద ఎత్తున ఈ పేదరిక నిర్మూలన చేస్తేనే మనం అనుకున్న ప్రగతి సాధించగలుగుతాము. ఈరోజు వెలుగు ప్రాజెక్టు తెచ్చాము. రూ.590 కోట్లతో 6 జిల్లాల్లో దానిని ప్రారంభించడం జరిగింది. అదే మాదిరిగా రూ.2,416 కోట్లతో మిగిలిన జిల్లాల్లో అంటే సుమారు 500 మండలాల్లో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నాము. ఇంకో పక్క రూ.750 కోట్లు ఖర్చు పెట్టి డిఎఫ్ఐడి ద్వారా క్లాస్-1 మునిసిపాలిటీస్ ఏవైతే ఉన్నాయో ఆ 32 మునిసిపాలిటీలలో కూడా డిఎఫ్ఐడి ప్రాజెక్ట్స్ ప్రారంభించాము. దాని ద్వారా పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం ముందుకు పోతున్నాము. ఇక్కడ ఈ కార్యక్రమంలో ఒకసారి చూసినప్పుడు దీనిలో 1999-2000లో రూరల్ పావర్టీ రేషియో స్టాటిస్టిక్స్ మనకు వచ్చాయి.

2001 నాటి నేషనల్ హ్యూమన్ డెవలప్మెంట్ సర్వేలో ఆంధ్రప్రదేశ్‌లో 11.05 శాతం బిపిఎల్ ఫ్యామిలీస్ ఉన్నాయి. అదే మాదిరిగా తమిళనాడులో 20.55 శాతం, కర్ణాటకలో 17.38 శాతం, గుజరాత్‌లో 13.17 శాతం, బీహార్‌లో 44.3 శాతం, ఒరిస్సాలో 48.01 శాతం బీపీఎల్ కుటుంబాలున్నాయి. ఆ విధంగా రాష్ట్రాల కంటే పలు గ్రామీణ పేదరికంలో మనం బెటర్‌గానే ఉన్నాం. వేరియస్ టైమ్స్‌లో ఈ సర్వే చేసినప్పుడు 1993-94 సంవత్సరములో ఆల్ ఇండియా లెవల్లో 37.27 శాతం ఉంటే 1999-2000 సంవత్సరంలో 27.09 శాతం అయింది. ఈ కాలంలో, ఆంధ్రప్రదేశ్‌లో 16 శాతం నుంచి 11 శాతానికి పేదరికం తగ్గింది. ఈ రూరల్ పావర్టీ తగ్గడమే గాకుండా ఈ సమాజంలో పేదరికం పూర్తిగా పోవాలంటే మానవ వనరులు బాగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉన్నది.

ఆ విధంగా ఈరోజు రాష్ట్రంలో 500 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. ఆ స్కూల్స్‌లో బ్రహ్మాండమైన రిజల్ట్స్ వస్తున్నాయి. 1997-98వ సంవత్సరములో 59 శాతం రిజల్ట్ ఉంటే ఈ రోజు 89.69 శాతం వరకు రిజల్ట్స్ పెరిగింది. ఆ విధంగా ఒక ప్రక్క పేదరిక నిర్మూలన చేస్తున్నాము. ఇంతకు ముందే లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు వారికి ఏదో గొర్రెలు, బర్రెలు పంచి ఇవ్వడమే గాకుండా వారి జీవన ప్రమాణాలు పెరగాలంటే పూర్తిగా పరిస్థితులను మెరుగుపరచాలంటే మానవ వనరులను అభివృద్ధి చేయాలి. వారి పిల్లలకు బాగా చదువు చెప్పిస్తే తప్ప నెక్ట్స్ జనరేషన్ ముందుకు రాదనే ఉద్దేశ్యంతో 500 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాము. 'వెలుగు' ప్రాజెక్ట్ కింద 64 రెసిడెన్షియల్ స్కూల్స్ కొత్తగా ఇచ్చాము. ఆ విధంగా మనం ముందుకు వెళ్లాము. భారత దేశంలో పేద మరియు బడుగు వర్గాల పిల్లల కోసం ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయో అందులో 75శాతం ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే ఉన్నాయని తెలియజేసుకుంటున్నాను. ఇది గర్వకారణం. ఈ రోజు ఎస్.సి, ఎస్.టి., మరియు వెనుకబడిన వర్గాల పిల్లలకు బాగా చదువు చెప్పిస్తూ సమాన అవకాశాలు ఇస్తే బ్రహ్మాండంగా చదువుకోగలరనే దానికి ఇది ఒక నిదర్శనం. ఈ సంవత్సరం 89 శాతం నుంచి 95శాతం వరకు రిజల్ట్స్ వస్తాయని ఆశిస్తున్నాము.

రాబోయే రోజులలో ఇంప్రూవ్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఒక ప్రక్క ఇల్లిటరసీ తగ్గిపోయిందనుకుంటున్నాము కానీ పేద పిల్లలు చదువుకోవడం లేదు. గిరిజన ప్రాంతాలలోని పిల్లలు, ఎస్.సి. పిల్లలు, మరియు మహిళలు చదువుకోవడం లేదని గుర్తించి, ఇటీవలి కాలంలో దానిపైన కూడా శ్రద్ధ చూపించాము. ఆ విధంగా భారతదేశం మొత్తం మీద 1991-2001 సంవత్సరానికి 12.99 శాతం లిటరసీ రేటు పెరిగింది. కేరళలో హై లిటరసీ రేటు ఉన్నది. ఈ పదేళ్లలో వారు 11.1 శాతం పెంచారు. తమిళనాడులో 10.51 శాతానికి పెంచారు. కర్ణాటకలో 11 శాతానికి పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాలు మేము కష్టపడ్డాము. గత రెండు సంవత్సరాలు సరిగ్గా చేయలేకపోయాము. కాంగ్రెస్ హయాంలో ఒక్క టీచర్‌ను కూడా రిక్రూట్ చేయలేకపోయారు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు లక్షల మంది టీచర్లను నియామకం చేసి స్కూల్ బిల్డింగ్స్ కట్టి అన్ని విధాలా ముందుకు వెళ్లామని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు 17.20 శాతం లిటరసీరేటు పెరిగిందంటే అది తెలుగుదేశ

ప్రభుత్వ ఘనతే అని గర్వంగా చెప్పగలుగుతున్నాము. 10 సంవత్సరాల ముందే గనుక చేసి ఉంటే ఇంకా ఏ విధంగా ఉండే వాళ్లమో దీనిని బట్టి స్పష్టమవుతోంది.

ఇంకో ప్రక్కన జనాభా నియంత్రణ చేయాలని ఉన్నాము. 1981-1991 సంవత్సరాలలో ఆల్ ఇండియా లెవల్లో 23.9 శాతం గ్రోత్ రేటు ఉన్నది. 1991-2001 సంవత్సరములో ఏపీలో 13.9 శాతం గ్రోత్ రేటు ఉంటే ఆల్ ఇండియా లెవల్లో 21.4 శాతం ఉన్నది. అంటే ఆ డికేడ్ గ్రోత్ రేటులో ఆల్ ఇండియా లెవల్‌లో కేవలం 2.5 శాతం తగ్గితే ఆంధ్ర రాష్ట్రంలో 10.5 శాతం మెర తగ్గించిన ఘనత తెలుగుదేశ ప్రభుత్వానిదేనని తెలియజేసుకుంటున్నాను.. ఈ విధంగా అనేకమైన అప్రోచ్‌లు తీసుకున్నాము. జనాభా నియంత్రణ చేయాలని, అందరికీ చదువు చెప్పించాలని, పేదరిక నిర్మూలన చేయాలని కార్యక్రమాలు తీసుకున్నందు వలన ఈ రోజు మంచి ఫలితాలు వచ్చాయని తెలియజేసుకుంటున్నాను. వెలుగు ఫేజ్ వన్ మరియు ఫేజ్ టు ప్రాజెక్టును కన్సీవ్ చేసుకున్నాము. ఇంతకు ముందు మిత్రులు చాలా విషయాలు చెప్పారు. వెలుగు ప్రాజెక్టు ఫేజ్ వన్‌లో 180 మండలాలు కవర్ అవుతున్నాయి. 180 మండలాల్లో 593.12 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అయితే ఈ 180 మండలాల్లో ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, అనంతపురం, చిత్తూరు, విజయనగరం మరియు శ్రీకాకుళం, ఈ ఆరు జిల్లాల్లో బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఉన్నాయి. ఆ రోజు మాత్రం 180 మండలాలను తీసుకున్నాము. ఇవి గాక ఇంకా 500 మండలాలను కూడా ఒక పథకం ప్రకారం తీసుకున్నాము. ఆ విధంగా పేదరికం ఉన్న 15, 16 జిల్లాలను కూడా వెలుగు ప్రోగ్రాం కింద తీసుకున్నాము. ఫస్ట్ ప్రాజెక్ట్ కాబట్టి కొంత వరకు తీసుకోలేకపోయాము. ప్రపంచ బ్యాంకును రిక్వెస్ట్ చేశాము. ఫేజ్ వన్ మరియు ఫేజ్ టు రెండూ కలిపి ఈ ఆరు జిల్లాలు బ్యాక్‌వర్డ్ ఏరియాస్ గాకుండా పూర్తిగా అన్ని మండల్స్‌ను కవర్ చేయాలని చెప్పడం జరిగింది.

జనాభా నియంత్రణ చేయాలని, అందరికీ చదువు చెప్పించాలని, పేదరిక నిర్మూలన చేయాలని కార్యక్రమాలు తీసుకున్నందు వలన ఈ రోజు మంచి ఫలితాలు వచ్చాయని తెలియజేసుకుంటున్నాను.

ఆ విధంగా అన్ని మండలాలు కవర్ చేస్తారని తెలియజేసుకుంటున్నాను. ఇందులో డబ్బులు ఏ విధంగా ఖర్చు పెట్టాలనేది చాలా స్పష్టంగా తీసుకున్నాము. ఇంతకు ముందు చంద్రశేఖర్ గారు, ఇంకా కొంత మంది మిత్రులు చెప్పారు. ఈ రోజు మనం గుడ్డిగా డబ్బులు ఖర్చు పెట్టడం కాదని, కరెక్ట్‌గా ఖర్చు పెట్టాలని నోముల నర్సింహయ్యగారు చెప్పారు. మనకు కొన్ని సమస్యలున్నాయి. మన రాష్ట్రంలో ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఆ కార్యక్రమానికి భారత దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలను ఆర్గనైజ్ చేశాము. ఆ విధంగా 4,23,366 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులున్నాయి. ఇందులో ఎస్.ఇ.జి. 2,37,016, డ్వాక్రా 1,86,350, ఇందులో 56,45,000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. అంతేగాకుండా ఇది ఒక వినూత్నమైన ఎక్స్‌పెరిమెంట్. మే నెల వరకు రూ.1200 కోట్లు రివాల్వింగ్ ఫండ్ వచ్చింది. ఇప్పుడు రూ.100 కోట్లు పెరిగింది. రూ.1,300 కోట్లు వారి దగ్గర రివాల్వింగ్ ఫండ్ ఉన్నది.

భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఎన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఉన్నాయో దానికి డబుల్‌గా ఆంధ్ర రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలున్నాయని తెలియజేసుకుంటున్నాను. చంద్రశేఖర్‌గారు చాలా సజెషన్స్ ఇచ్చారు. సంతోషం. పార్థసారథిగారు, చంద్రశేఖర్ గారు సబ్జెక్ట్ మీద చాలా బాగా చెప్పారు. పార్థసారధిగారు కొన్ని డిమాన్‌స్ట్రేషన్స్ చెప్పారు. ఆయన అనుభవంలో డ్వాక్రా సంఘాలు ఏ విధంగా పని చేస్తున్నాయో చాలా క్లియర్‌గా ఎగ్జాంపుల్స్ ఇవ్వడం జరిగింది.

ఆంధ్ర రాష్ట్రంలోనే డ్వాక్రా సంఘాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాలలో కూడా డ్వాక్రా సంఘాలు ఎఫెక్టివ్‌గా లేవు. ఎవరు ప్రారంభించినా ఈరోజు ఆ సంఘాలు బాగా అభివృద్ధి అయ్యాయంటే ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను. డ్వాక్రా సంఘాల గురించి మనం నేర్చుకోవలసిన లెసన్స్ ఉన్నాయి. ఇదంతా ఆరు సంవత్సరాలలో అభివృద్ధి అయింది. గ్రామీణ ప్రాంతాల కోసం సహకార రంగంలో మనం ఆప్కాబ్ ఇవన్నీ డెవలప్ చేశాము. ఆ విధంగా డెవలప్ చేసి ఈరోజు రాష్ట్రం మొత్తం కలిపితే రూ.3,646 కోట్లు షార్ట్ టర్మ్ లోన్స్ కానీ, లాంగ్ టర్మ్ లోన్స్ కానీ ఇస్తున్నాము. ఇవన్నీ నాబార్డ్ ద్వారా బ్యాంకుల నుంచి తీసుకున్న డబ్బులు. ఇందులో రూ.312 కోట్లు మాత్రమే రైతుల షేర్ క్యాపిటల్ ఉన్నది, లేకపోతే లబ్దిదారుల షేర్ క్యాపిటల్ ఉన్నది. డ్వాక్రాకు సంబంధించి ఆరు సంవత్సరాలలో రూ.136 కోట్ల మేరకు అభివృద్ధి అయింది. ఈ సంవత్సరం ఇంకా రూ.300 కోట్లకు పెరిగింది. అంటే సుమారు రూ.1,600 కోట్ల మేరకు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రివాల్వింగ్ ఫండ్, కార్పస్ ఫండ్ ఉన్నది. ఇందులో సుమారు రూ.700 కోట్లు దిన దినం ఒక రూపాయి చొప్పున వారు పొదుపు చేస్తున్నారు.

ఈనాడు రోజుకు ఒక్కొక్కరు ఒక్కొక్క రూపాయి చొప్పున పొదుపు చేసి, 56 లక్షలమంది రు. 56 లక్షలు ప్రతి రోజూ పొదుపు చేసి డబ్బు పెంచుకుంటున్నారు. వారు తమ డబ్బును తమలో తాము రొటేషన్ చేసుకుంటూ మైక్రో క్రెడిట్ ఇవ్వబోతున్నారు. బ్యాంక్స్ రన్ చేస్తున్నారు. బ్రహ్మాండమైన స్ఫూర్తితో ముందుకు పోతూ మంచి ఆర్గనైజేషన్‌గా తయారైనారు. నాకు ఏమాత్రం అనుమానంలేదు. 'వెలుగు' పూర్తయ్యేలోపు డ్వాక్రా సంఘాల దగ్గర కార్పస్ ఫండ్ రూ.5,000 కోట్లు అయినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. వారు ఆ స్ఫూర్తితో నడుపుతున్నారు. మొత్తం 4 లక్షల 23 వేల సంఘాలలో 'ఎ' కేటగిరీ సంఘాలు ఒక లక్షా 33 వేలు ఉన్నాయి. 'బి' కేటగిరీ సంఘాలు ఒక లక్షా 66 వేలు ఉన్నాయి. ఈ రెండూ కలిసి 71 శాతం ఉన్నాయి. 'సి' కేటగిరీ సంఘాలు ఒక లక్షా 24 వేలు, అంటే 29 శాతం ఉన్నాయి. 'సి' కేటగిరీ సంఘాలను కూడా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఈ సంఘాలను అభివృద్ధి చేయాలి. ఎవరయినా సరిగా రాకపోతే ఆ సంఘాలను రద్దుచేసి కొత్త సంఘాలను ఏర్పాటు చేస్తాము. ఎవరూ మిస్‌యూజ్ చేయకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇటీవలి కాలంలో నేను బ్యాంకర్స్ అందరినీ పిలిపించాను, వెలుగు ప్రాజెక్ట్ కింద ఏ విధంగా టై అప్ చేయాలనే అంశానికి సంబంధించి ఐదారు మీటింగ్స్ పెట్టాము. ఆవిధంగా మీటింగ్స్ పెట్టి రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కోసం, స్వయం ఉపాధి కోసం ఎస్‌జియస్‌వై సెల్ఫ్ హెల్ప్

గ్రూప్స్, డ్వాక్రా, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, కెవిఐబి, సియంఇవై, డిజేబుల్డ్ వెల్ఫేర్, ఇండస్ట్రీస్‌కు సంబంధించి పీయంఆర్‌వై, ఇవన్నీ కలుపుకొని నాలుగు లక్షల యూనిట్స్ లాంచ్ చేయాలని రూ.1800 కోట్లు ఖర్చు చేయాలని, ఆవిధంగా ఈ డబ్బుతో ఈ రాష్ట్రంలో 10 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలని ఒక కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఆవిధంగా ఈ సంవత్సరం పది లక్షల మంది నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం ఈ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలుచేయాలని నిర్ణయించడం జరిగింది. వెలుగు ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని సూచనలు వచ్చాయి. ఇంతకు మునుపు మిత్రులు చాలా మంది మాట్లాడారు. వెలుగు ఏ విధంగా ఇంటిగ్రేట్ చేయాలనేది చెప్పారు.

ఇందులో కొన్ని కాంపొనెంట్స్ పెట్టుకున్నాము. రాష్ట్ర స్థాయిలో ఒక సొసైటీ పెట్టాము. ఇంతకుముందు మిత్రులు చంద్రశేఖరరావు, పార్థసారధి గారు మరికొందరు మాట్లాడారు. సంఘాలు పెట్టడం తప్పు అని మనం అనలేము, ఎన్జీవో ఆర్గనైజేషన్స్ అన్నీ తప్పుడువి అని కూడా అనలేము. సమాజంలో మంచి, చెడూ రెండూ ఉంటాయి. ఆ విధంగా రెండూ ఉన్నప్పుడు మంచి ఎన్జీవోస్‌ను ఉపయోగించుకోవడం, మంచి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్పును ప్రమోట్ చేయడం కంటిన్యుయస్‌గా చేయవలసిన అవసరం ఉంది. ఇంతకుమునుపే మిత్రులు లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ గారు బ్యాంకులను నేషనలైజ్ చేశారని, 20 పాయింట్ ఫార్ములా పెట్టారని చెప్పారు. అన్నీ కరెక్టే. కానీ అవి ఆచరణలోకి రాలేదు. అవి ఆచరణలోకి వచ్చి ఉంటే ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో పేదరికం ఉండేది కాదు. మన దేశం విదేశాల మాదిరిగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరిపోయేది. ఈ డైనమిక్ సిట్యుయేషన్‌లో అందరం మారకపోతే మనం ఇక్కడే ఉంటాము. గతంలో ఏమి చేశామనేది చెప్పడం కాదు. గతంలో చైనాలో మావో నెలకొల్పిన కమ్యూనిజం వచ్చింది. తరువాత చైనాలో అది పోయింది. బహుశా నోముల నర్సింహయ్యగారు కొన్ని విషయాలు ఒప్పుకోకపోవచ్చు, ఇండియాలో మాత్రం గట్టిగా కమ్యూనిజాన్ని పట్టుకొని కూర్చొన్నారు.

హోంశాఖ మంత్రిగారు చైనాకు పోయి మా వాళ్లు ఇక్కడికి వచ్చి ఏమి మాట్లాడతారు అని హోం మినిస్టర్ గారు అడిగితే మా దేశంలో మావో కమ్యూనిజాన్ని ప్రవేశపెట్టారు. మేము పేదరికాన్ని నిర్మూలిస్తున్నాము. మాకు కమ్యూనిజం అవసరం లేదు అని నిరూపిస్తున్నాము అని చైనాలో చెప్పే పరిస్థితి ఉంది. నర్సింహయ్యగారూ, మీరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. మావో పుట్టిన దగ్గర, మావో ప్రవేశపెట్టిన దగ్గర కమ్యూనిజం పరిస్థితి ఏమిటో ఆలోచించవలసిన అవసరం ఉంది. చైనాలో డెంగ్‌జియావో పింగ్ పిల్లి నల్లదైనా, తెల్లదైనా ఫరవాలేదు. ఆ పిల్లి సమర్థవంతంగా ఎలుకలను పట్టగలుగుతే చాలు అని చెప్పారు. చైనాకు మీరందరూ పోయివచ్చారు. మీరంతా మారతారని అనుకున్నాను. మీరంతా మార్పుకు దగ్గరలో ఉన్నారు. కానీ, ఇంకా మారవలసిన అవసరం ఉంది. ఈ రకంగా మనం ఆలోచించినప్పుడు కొన్ని మార్పులు చేర్పులు చేస్తున్నాము. గవర్నమెంట్ బాధ్యతల నుండి తప్పించుకోవడం కోసం సొసైటీ పెట్టడం లేదు. ఇంకా సమర్థవంతంగా పనిచేస్తుందని, అటానమస్ ఇనిస్టిట్యూషన్‌గా సొసైటీని

ఏర్పాటు చేశాము. దీన్ని వేరే రాష్ట్రాలు ఎప్రిషియేట్ చేసే పరిస్థితి ఉంది. దీనికి జిల్లా లెవెల్ మంత్రి చైర్మన్, వర్కింగ్ చైర్మన్‌గా జిల్లా కలెక్టరును పెట్టాము, డిఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కన్వీనర్. జిల్లా స్థాయిలో కన్వర్జెన్స్ తెచ్చి డూప్లికేషన్ లేకుండా చేయాలని అనుకుంటున్నాము. ఏ ప్రాంతంలో ఏయే వనరులు ఉన్నాయనేది చూడాలి. జిల్లాకు, జిల్లాకు తారతమ్యం ఉంది. రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 700 వెరైటీస్ ఆఫ్ టెక్నాలజీస్ డెవలప్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని వనరులను ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధిని సాధించడం కోసం వీటిని తయారు చేశారు. నేను బ్యాంకర్స్‌తో మాట్లాడినప్పుడు ఒకటే చెప్పాను. చాలావరకు ట్రైనింగ్ ఇవ్వకుండానే స్కీమ్స్ గ్రౌండ్ చేస్తున్నాము.

అందువల్ల తయారుచేసిన వాటికి సరియగు క్వాలిటీ లేకుండా, మార్కెట్ లేకుండా చాలావరకు నష్టపోతున్నారు. అందువల్ల బ్యాంకర్స్‌తో మాట్లాడిన తరువాత, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కు 3 శాతం గవర్నమెంట్ ఇస్తే, రెండు శాతం బ్యాంకర్స్ ట్రైనింగ్ కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అంటే వంద రూపాయలు మొత్తం ఖర్చు చేయాలనుకుంటే అందులో ఐదు రూపాయలు ట్రైనింగ్ కోసం ఖర్చు చేయవలసి ఉంటుంది. అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఈ రకంగా ట్రైనింగ్ ఇవ్వాలని, గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ మరియు బ్యాంక్స్ కలిసి ఈ ట్రైనింగ్ ఇవ్వాలని అనుకొని ముందుకు పోతున్నాము.

అదే మాదిరిగా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ 2004 ఎలక్షన్స్ కొరకు ప్రిపేర్ అవుతున్నామని అన్నారు. ఆ రకంగా ప్రిపేర్ కావలసిన పని మాకు లేదు. మంచి పనులు చేస్తే ప్రజలే ఓట్లు వేస్తారు. ఎలక్షన్స్ వస్తే ప్రచారం చేయడం, ఎలక్షన్స్ అయిన తరువాత గమ్మున ఉండడం కాకుండా మేము నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండడం నేర్చుకున్నాము. మంచి పనులు చేసినంతవరకు ప్రజలు మాతో ఉంటారనే విశ్వాసంతో ముందుకు పోతున్నాము. ఆవిధంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ కార్యక్రమం కూడా మీరు చెప్పినట్లు రాజకీయ లబ్ధి కోసమే కావచ్చు, రాజకీయ లబ్ధి కోసం చేసినా, మంచి పనులు చేస్తే ప్రజలు మరలా ఓట్లు వేస్తారు. మీరు మేము ఏదయినా తప్పు చేస్తే ఎక్స్‌పోజ్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటారు. ఎక్కడా తప్పు చేయకుండా ప్రజల మన్ననలను పొందడానికి మేము 24 గంటలు ఆలోచిస్తాము. ఇందులో తప్పు లేదు. సియం ఫోటో వేస్తున్నారని మీరు అంటున్నారు. మీరు ఒక విషయం అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలు, మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి, ప్రజలకు ఎప్పటికప్పుడు ఏమి చేస్తున్నామో చెప్పవలసిన బాధ్యత మాకు ఉంటుంది. నేను పబ్లిసిటీ గురించి ఆలోచించడం లేదు. ప్రజలకోసం మంచి పనులు చేస్తాము తప్ప, ఫోటోలు వేసుకోవలసిన అవసరం మాకు లేదు. ప్రతి రోజూ మంచి పనులు చేస్తూ ఉంటే మా ఫోటోస్, మీ ఫోటోస్ కూడా పేపర్లలో వస్తూ ఉంటాయి. మంచి పనులు చేస్తే మంచిగా వ్రాస్తారు, ఫోటోస్ వేస్తారు. నేను ఇంతకుమునుపే చెప్పాను. 'ఆదరణ స్కీమ్' మాడిఫై చేశాము. 'ముందడుగు', 'ఆదరణ' 'చైతన్యం' 'రోష్ని', ఏ కార్యక్రమం కూడా రద్దు చేసే పరిస్థితి లేదు. అవన్నీ ఇంటిగ్రేట్ చేసుకుంటున్నాము. సియంఇవై, డ్వాక్రా, వీటన్నింటికి ఆయా డిపార్ట్‌మెంట్స్ ద్వారా వచ్చే డబ్బు

కాకుండా వెలుగు ద్వారా ఎక్కువ డబ్బు పెట్టాలని అనుకుంటున్నాము. వెలుగు ప్రాజెక్ట్ ఉద్దేశం ముఖ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపును యింటిగ్రేట్ చేయాలనేది. వారు పకడ్బందీగా చేస్తారనే ఉద్దేశంతో ఇంటిగ్రేట్ చేయండని అంటున్నాము. లైవ్ డిపార్ట్మెంట్స్ తీసివేయడం లేదు. పర్ఫెక్ట్‌గా ఇంటిగ్రేషన్ రావాలంటే ఎక్కడికక్కడ అనుసంధానం చేయడం కోసం వెలుగు ప్రాజెక్ట్ పనికివస్తుంది. రెగ్యులర్ ప్రాజెక్ట్స్ అన్నీ ముందుకు పోతున్నాయి.

అయితే ఆ రెగ్యులర్ ప్రాజెక్ట్టును సప్లిమెంట్ చేయడానికి ఈ వెలుగు ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. అక్కడ పెట్టే డబ్బులే కాకుండా, అదనంగా ఈ డబ్బులు ఖర్చు పెట్టి, ఏ విధంగా ముందుకు పోవాలో ఆ విధంగా ముందుకు పోతున్నాం. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఇండివిడ్యుయల్ బెనిఫిట్స్ రెండూ కూడ ఉంటాయి. పార్థసారధిగారు మంచి సజెషన్ ఇచ్చారు. టోటల్‌గా ట్రాన్స్‌పరెన్సీ రావాలి, ఏ కార్యక్రమం జరగాలన్నా ట్రాన్స్‌ఫరెన్సీ అవసరం, సమాచారం అందరికీ ఇవ్వాలన్నారు. దాని గురించి కూడా ఆలోచిస్తున్నాం. అదే మాదిరిగా నెలకు, పదిహేను రోజులకొకసారి అందరికీ ఇన్ఫర్మేషన్ ఇవ్వగలిగితే చాలా ఈజీగా ఉంటుందని చెప్పారు. అది కూడ ఆలోచిస్తున్నాం. ఈ రోజున డ్వాక్రా సంఘాలు బ్రహ్మాండంగా ఉన్నాయంటే, వాటిలో రాజకీయ నాయకుల ఇంటర్ఫియరెన్స్ తక్కువుగా ఉండటమే. అందులో కూడ మనం రాజకీయం జొప్పిస్తే అవి కూడ ఎప్పుడో మునిగిపోయి ఉండేవి. ఈ రోజు రూలింగ్ పార్టీ కూడ వాటిలో ఎక్కువుగా ఇంటర్ఫియర్ కాలేదు. అందుకనే సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు బాగా పనిచేస్తున్నాయి. ఈ ప్రోగ్రామ్‌లో కూడ మీ ఫీడ్ బ్యాక్ కావాలి, మీ భాగస్వామ్యం కావాలి, మంచి ఆలోచనలు రావాలి. అయితే ఈ ప్రోగ్రామ్ కూడా పూర్తిగా రాజకీయం చేస్తే మాత్రం మనకు మంచి రిజల్ట్ రావు, దానిని మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. మంచీ ఉంది, చెడూ ఉంది. ఈ రెండింటినీ ఏ విధంగా ఇంటిగ్రేట్ చేసుకోవాలో చేసుకొంటూ ఉన్నాం. వారు, ఒక ఎగ్జాంపుల్ చెప్పారు.

ఒక మహిళ 25 లక్షల రూపాయల టర్నోవర్ చేస్తున్నదని, ఇటువంటి ఇన్స్పైరింగ్ ఎగ్జాంపుల్స్ చాలా ఉన్నాయి. ఈ రోజున పెద్ద పెద్ద వాళ్లు, ఇండస్ట్రిలిస్ట్స్ బ్యాంకుల నుండి ఒకసారి డబ్బు తీసుకొంటే, మళ్ళీ కట్టని పరిస్థితి ఉంది. కానీ ఈ డ్వాక్రా సంఘాలు 100కి 98 శాతం డబ్బును తిరిగి కట్టి, మళ్లీ రెగ్యులర్‌గా లోన్స్ తీసుకొంటున్నారు. డ్వాక్రా సంఘాలకు ఎంత డబ్బు అయినా ఇస్తాము, మీరు ప్రోగ్రామ్స్ పెట్టుకోండని బ్యాంకులు ముందుకు వచ్చే పరిస్థితి వచ్చింది. దానికి కారణం ఈ సంఘాలన్నీ ఒక పద్ధతిలో చాలా చక్కగా పనిచేస్తూ ముందుకు పోవడమే. ఈ రోజున రాష్ట్రంలో రెగ్యులర్ బడ్జెటే కాకుండా వెలుగు పథకం ద్వారా కూడా కొంత డబ్బు వచ్చింది. అదే విధంగా గ్రాస్ రూట్స్‌లో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులున్నాయి. బాగా వృత్తి పనులు చేసే వారు కొందరు ఉన్నారు. ఇండివిడ్యుయల్స్‌కు కొంత ఇచ్చినా, సంఘాలకు ఎక్కువ ఇవ్వగల్గితే చాలా వరకు గ్రాస్‌రూట్లో డబ్బు సద్వినియోగం అయ్యే పరిస్థితి వస్తుంది. అక్కడ దుర్వినియోగం అయ్యే పరిస్థితి లేదు, ఇక్కడ మీరు ఒక విషయం గుర్తుపెట్టుకోవలసిన విషయం ఉంది. ఎక్కడయితే ఉచితంగా డబ్బులు ఇస్తున్నాం అంటామో, అక్కడే మిస్ యూజ్ జరుగుతోంది. ఆ విధంగా కాకుండా, ఒక పద్ధతి ప్రకారం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం, వారికి ఉపాధి కల్పన కోసం మనం

సహాయం చేస్తే వారు తప్పకుండా అభివృద్ధి అయ్యే అవకాశం వస్తుంది. ఆవిధంగా చేయడంలో ఈ డ్వాక్రా గ్రూప్స్ మేజర్ రోల్ ప్లే చేస్తున్నాయి. 276

ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో మంచి వనరులున్నాయి. మనం ఆర్థిక సహాయం చేయగల్గుతాం. ట్రైనింగ్ ఇవ్వడం పెద్ద సమస్య కాదు. చిన్న, చిన్న టెక్నాలజీస్ అన్నింటినీ కలెక్టు చేశాం, డాక్యుమెంటేషన్ చేశాం, ట్రైనింగ్ మాడ్యూల్స్ తయారుచేశాం. అయితే అవన్నీ ఇంప్లిమెంట్ చేసినప్పటికీ, మార్కెటింగ్ వ్యవస్థ పటిష్టంగా చేయకపోతే, కొన్ని సమస్యలు వస్తాయి. ఆ వ్యవహారమే ఆలోచిస్తున్నాం. ఏ ప్రాంతంలో ఎలాంటి వనరులున్నాయి, ఏ ప్రాంతంలో ఎలాంటి మానవ వనరులున్నాయి? ఎలాంటి వస్తువులు ఉత్పత్తి చేస్తున్నారు? వారు ఉత్పత్తి చేసిన వస్తువులను ఎవరు తీసుకొంటున్నారు? మార్కెటింగ్ నెట్‌వర్క్‌ను ఎట్లా స్ట్రెంథన్ చేయాలి? జిల్లాలో కానీ, రాష్ట్రంలో కానీ, దేశవిదేశాలకు ఏ విధంగా వాటిని పంపించాలి? అని ఆలోచన చేస్తున్నాం. హిందుస్థాన్ లివర్, ఫుడ్ వరల్డ్ వంటి మల్టీనేషనల్ కంపెనీలు దీకిని ముందుకు వచ్చాయి. వారు ఒక ప్రాంతాన్ని తీసుకొని, ఆ ప్రాంతంలో ఏ వస్తువును ఎవరి దగ్గర తయారు చేయించాలి? అనేది విచారించి, తయారయిన వస్తువుల్ని ఇక్కడ మన భారతదేశంలోనే తమ అవుట్లెట్స్ ద్వారా అమ్ముకుంటామని ముందుకు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఒక మంచి అనుభవం.

ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో మంచి వనరులున్నాయి. మనం ఆర్థిక సహాయం చేయగల్గుతాం. ట్రైనింగ్ ఇస్తాం. చిన్న, చిన్న టెక్నాలజీస్ అన్నింటిని కలెక్టు చేశాం, డాక్యుమెంటేషన్ చేశాం, ట్రైనింగ్ మాడ్యూల్స్ తయారుచేశాం.

ఆ విధంగా ఆలోచించుకొని, ఎక్కడికక్కడ ఎలా ఇంటిగ్రేట్ చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అవసరమయితే ప్రతి జిల్లాలో ఉన్న జిల్లా కమిటీకి స్వేచ్ఛ ఇస్తాం. వాళ్లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఏ జిల్లాలో ఎలాంటి స్వయం ఉపాధి ఇవ్వాలి? ఎటువంటి వస్తువులు తయారు చేయించాలి? ఏ జిల్లాలో ఏ వస్తువుకు మార్కెటింగ్ ఉంది? వంటివన్నీ కమిటీ వారు తెలుసుకొంటారు. ఒక్క ప్రొడక్ట్స్ మాత్రమే కాదు, సర్వీసెస్ కూడా ఇందులో ఉంటాయి. ఆ విధంగా జిల్లాల్లో ఒక్కొక్క మార్కెటింగ్ కన్సల్టెంట్‌ను పెట్టాం. ఆ జిల్లాలో ఉండే ఒక యూనివర్సిటీని తీసుకోమన్నాం. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలో వర్కవుట్ చేస్తున్నాం. మనం గృహమిత్ర కూడ ఏర్పాటు చేసుకున్నాం. వీలయితే అన్ని ఫెయిర్ ప్రైస్ షాపుల్లో కూడ డ్వాక్రా సంఘాలు తయారుచేసిన వస్తువుల్ని అమ్మించాలనుకొంటున్నాం. ఆ విధంగా అమ్మగల్గితే, చాల కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది.

అదే విధంగా సూపర్ బజార్ల ద్వారా అమ్మించాలని ఆలోచన చేస్తున్నాం. అదే మాదిరిగా ఇంకా కొన్ని పాయింట్స్ చూస్తే, ప్రోగ్రామ్స్ ఎప్పుడూ కూడ పై నుండి ఇంపోజ్ చేయడం కరెక్టు కాదు. ఇక్కడ నుండి మనం గైడెన్స్ ఇచ్చి, టెక్నాలజీ మనం ప్రొవైడ్ చేసి, వారికి ఫ్రీడమ్ ఇచ్చి, ఎలాంటివి తయారు చేయగల్గుతారో ఆ డైరెక్షన్‌లో వారు ముందుకు పోయే విధంగా ఫ్రీడమ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. వాళ్ల గ్రూపులోనే అయిదు, పది మంది కూర్చొని, వారేమి చేయగల్గుతారో వారే నిర్ణయించుకొని, నేరుగా నిర్ణయం తీసుకొంటున్నారు. అందుకే అది సక్సెస్

అయింది. అంతేకాకుండా, ఈ రోజు మనం ఒకసారి ఆలోచిస్తే, ఎప్పుడూ కూడ స్టాటిక్‌గా కాకుండా, డైనమిక్‌గా ముందుకు పోవలసిన అవసరం ఉంది. నెగిటివ్, పాజిటివ్ ఫోర్సెస్ ఎప్పుడూ ఉంటాయి. చంద్రశేఖర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము మంచి చేయాలని అనుకొంటుంటే, రాజశేఖర్‌రెడ్డిగారు దానిని నెగటివ్ డిబేట్‌గా మార్చాలని అనుకుంటున్నారు, ఇటువంటి ఫోర్సెస్ ఎప్పుడూ ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడ ఎవరికైనా మంచి ఋణాలు వస్తున్నాయంటే, వాటిని ఏ విధంగా రానీయకుండా చేద్దామా? వాటిని ఏ విధంగా స్పిండిల్ చేద్దామా? అని నెగిటివ్ ఫోర్సెస్ ఆలోచిస్తుంటాయి. రాజకీయం రాజకీయంలోనూ, అడ్మినిస్ట్రేషన్లోనూ, చివరకి జనాల్లోనూ ఉంటుంది. కాబట్టి, పాజిటివ్, నెగిటివ్‌లను ఓవరాల్‌గా బ్యాలెన్స్ చేసుకొంటూ ముందుకు ఎట్లా పోవాలో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

అదే మాదిరిగా ప్రాపర్ స్టాటిస్టిక్స్ కావాలి. అవసరం కూడా. ఈ రోజున ప్రాపర్ స్టాటిస్టిక్స్ లేనందువల్ల చాల ఇబ్బందులపాలవుతున్నాం. అందుకే, గవర్నమెంట్ స్టాటిస్టిక్స్ మొత్తం బిల్టప్ చేస్తున్నాం. డైనమిక్ సిట్యుయేషన్‌లో ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ బిల్డప్ చేసుకొని ఆ విధంగా ముందుకు పోవాలని ఆలోచిస్తున్నాం. అదే విధంగా అసైన్డ్ లాండ్స్. వాటిని ఏ విధంగా ఉపయోగిస్తున్నామనే విషయాలు వారు చెప్పారు. దాని మీద కూడా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం. ల్యాండ్ బేస్డ్ యాక్టివిటీస్ ఏమి చేయగల్గుతాం? ఎంత ల్యాండ్ పేద వాళ్ల చేతుల్లో ఉంది? దానిని ఏ విధంగా అభివృద్ధి చేయగల్గుతాం? అనే విషయాలను కూడా ఆలోచించాలి. అదే మాదిరిగా కొన్ని కొన్ని గ్రామాల్లో పేద వాళ్లకు ల్యాండ్ ఇస్తే తప్ప అభివృద్ధి అయ్యే అవకాశం లేదు. అవసరమయితే ఈ స్కీమ్‌లో ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ పెట్టి భూమికొని వారికి అందిస్తాం. మల్టీ పర్పస్ కార్డు డేటా, ఇంకా మిగిలిన డేటా అధారంగా గ్రామాల్లో 'ది పూరెస్టు ఆఫ్ పూర్' ఉన్నారో అనలైజ్ చేస్తున్నాం. గవర్నమెంట్ అవకాశాలను ఎవరు ఇప్పటివరకు ఉపయోగించుకున్నారు? ఎవరు ఉపయోగించుకోలేకపోయారు? వాటిన్నింటినీ ఎవాల్యూయేట్ చేస్తున్నాం. ఒకవేళ ఎవరైనా డ్వాక్రా గ్రూపుల్లో కానీ సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో కానీ మెంబర్ కాకపోతే, కొత్తగా ఒక గ్రూపును క్రియేట్ చేస్తున్నాం. ఇండివిడ్యుయల్ ఓరియంటెడ్ లోన్స్ ఇప్పిస్తున్నాం. ఆ విధంగా పేదల్లో అతిపేదలు, నిరుపేదల మీద కాన్సన్‌ట్రేషన్ చేస్తున్నాం.

ఇంకొక సజెషన్ కూడ చేశారు. కొన్ని యాక్టివిటీస్‌ను ఇలాంటి పేదవారికి రిజర్వు చేస్తే బాగుంటుందన్నారు. డబ్బులు పెట్టడమే కాకుండా, వారికి కొన్ని స్కీమ్స్ రిజర్వు చేయవచ్చునని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా, లోకల్ బాడీస్‌ను స్ట్రెంథెన్ చేయవలసిన అవసరం ఉంది. ఎక్కడికక్కడ లోకల్ బాడీస్‌ను స్ట్రెంథెన్ చేసి, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయితీ లెవల్లో స్థానికంగా ఉండే సర్పంచుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ చేయాలనుకొంటున్నాం. అదే మాదిరిగా ఐడింటిఫికేషన్ ఆఫ్ బెనిఫిషరిస్ ఏ విధంగా చేయాలో వర్కవుట్ చేస్తున్నాం. అన్నింటి కంటే ముఖ్యంగా ఈ కార్యక్రమాల్లో పెద్దఎత్తున ఆలోచించవలసింది కెపాసిటీ బిల్డింగ్. ట్రైనింగ్ కార్యక్రమాలు ప్రతి రోజూ చేయాలి. ఈ రోజున వెలుగు మండలాలు ఉన్నాయి, కొన్ని నాన్ వెలుగు మండలాలు కొన్ని ఉన్నాయి. ఈ అన్ని మండలాల్లో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసం ఈ

కార్యక్రమాలన్నింటికి ట్రైనింగ్ ఇవ్వాలని, దానిని ఈ వెలుగు పథకం ద్వారా చేయాలనుకొంటున్నాం. ఇది నిరంతరం కొనసాగుతుంది. ఇంకా నేను డిటేల్స్‌లోకి పోదలచుకోలేదు. చాల వరకు డిటేల్స్ ఇచ్చాం. రాబోయే రోజుల్లో దేనికి ఎంత ఖర్చు పెట్టబోతున్నామో రఫ్‌గా అనుకున్నాం. ఈ వెలుగు ప్రాజెక్టు ఫేజ్-2ను వచ్చే ఆరు సంవత్సరాల్లో మనం పూర్తి చేసుకొంటాం. రూ.2416 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. స్ట్రెంథెనింగ్ ఆఫ్ సోషల్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్‌కు రూ.360 కోట్లు, అంటే 15 శాతం, కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ కోసం రూ.1320 కోట్లు అంటే 55 శాతం, సపోర్టు పైలెట్ ప్రోగ్రామ్స్‌కు రూ.72 కోట్లు అంటే 3 శాతం, సపోర్ట్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ చైల్డ్ లేబర్‌కు రూ.449 కోట్లు, అంటే 19 శాతం, సపోర్టు ఫర్ పర్సన్స్ విత్ డిజెబిలిటీస్‌కు 73 కోట్ల రూపాయలు, అంటే 3 శాతం, ప్రాజెక్టు మేనేజ్మెంట్, మానిటరింగ్ ఎవాల్యూయేషన్‌కు అండ్ స్పెషల్ స్టడీస్ కోసం 142 కోట్ల రూపాయలు అంటే 5 శాతం.

ఈ విధంగా రఫ్‌గా అనుకున్నాం. దానికి కావాలంటే మార్పులూ చేర్పులూ చేసుకోవడం పెద్ద సమస్య కాదు. డి.పి.ఐ.పి.లో డబ్బు ఖర్చు చేసేటప్పుడు కొత్తగా ఆలోచిస్తున్నాం. ఉచితంగా ఈ డబ్బును ఇవ్వడం కంటే సాఫ్ట్‌లోన్‌గా ఇవ్వాలని, ఆ విధంగా నామినల్ ఇంట్రెస్టుకి ఇస్తే డబ్బు ఖర్చు చేసుకుని, వాళ్లు డబ్బు సంపాదించుకుని తిరిగి పే చేస్తారు. ఈ డబ్బు సొసైటీ కిందనే ఉంటుంది, ఎక్కడైనా యూనిట్ సిక్ అయితే దానిని ఏ విధంగా రెవైవ్ చేయాలో ఆ విధంగా వేయడం, పేదవాళ్లుంటే వాళ్లపై కాన్సన్‌ట్రేట్ చేసి, పేదరిక నిర్మూలన కోసం ఈ ఫండును ఉపయోగించబోతున్నాం. ఈ విధంగా అనేక ఇన్నోవేటివ్ మెథడ్స్‌తో ముందుకు పోతున్నాం. ఈ ప్రాజెక్టు కంప్లీట్ చేసే స్థితిలో ఫేజ్ వన్ గాని, ఫేజ్ టు గానీ శ్రద్ధ తీసుకుంటే ఈ రాష్ట్రంలో పేదరికం దాదాపుగా మనం నిర్మూలించే శక్తి వస్తుంది. ఆ విధంగా చేయడంలో మీరందరూ పూర్తిగా సహకరించాలని కోరుకుంటూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.



పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని కలిగించిన ముఖ్యమంత్రి

'చదువుల పండుగ' కార్యక్రమం

ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

24 జూలై, 2002

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇది అందరికీ సంబంధించిన సబ్జెక్ట్, గౌరవ శాసన సభ్యులందరినీ ఈ కార్యక్రమంలో వారి వారి నియోజకవర్గాల్లో భాగస్వాములు కావాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. వచ్చే నెల రెండవ తారీకు నుండి 11వ తారీఖు వరకు చదువుల పండగ అనే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని గ్రామాలన్నిటి లోనూ పిల్లలను చదువుకోడానికి తప్పనిసరిగా స్కూళ్లకు పంపించే కార్యక్రమాన్ని చేపట్టబో తున్నాము. రాబోయే రోజులలో ఎవరైతే బాగా చదువుకుంటారో వారికి అవకాశాలు మెండుగా ఉంటాయి. ఎక్కడైతే లిటరసీ బాగా ఉంటుందో అక్కడ డెవలప్‌మెంట్‌కు ఎక్కువ అవకాశాలుంటాయి. గత దశాబ్దానికి సంబంధించిన వివరాలు ఒకసారి చూసినట్లయితే భారతదేశ స్థాయిలో అక్షరాస్యతను 12.99 శాతం పెంచగలిగితే, మన రాష్ట్రం 17.02 శాతం పెంచగలిగాము. కర్ణాటక 11శాతం, తమిళనాడు 10.81 శాతం, కేరళ 1.11 శాతం పెంచడం జరిగింది.

ఆవిధంగా చూసినట్లయితే సదరన్ స్టేట్స్‌లోనే కాదు భారతదేశంలో కూడా మన రాష్ట్రమే అధికంగా అక్షరాస్యతను పెంచుకోగలిగింది. నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించాలన్న

లక్ష్యంలో భాగంగా ఈనాడు మనం 61 శాతం సాధించడం జరిగింది. దీనిని 2005 నాటికి 95 శాతానికి చేర్చాలని విజన్ 2020 కింద టార్గెట్ పెట్టుకున్నాము. అయితే 2010 నాటికి వంద శాతం సాధించాలనుకొని దీనిని ప్రీపోన్ చేసుకుని ముందుకుపోతున్నాము. అందుకే ఈ చదువుల పండుగను ఒక స్ఫూర్తిగా, ఒక ఉద్యమంగా తీసుకున్నాం.

అధ్యక్షా, పోయిన సంవత్సరం 4.5 లక్షల మంది వాలంటీర్స్ ఈ లిటరసీ కార్యక్రమంలో, ముఖ్యంగా అడల్ట్ లిటరసీ ప్రోగ్రాములో ఇన్వాల్వ్ అయ్యారు. 1991 సెన్సెస్ ప్రకారం 20 శాతం కంటే తక్కువ లిటరసీ ఉన్న మండలాలు 41 ఉన్నాయి. అయితే 2001 నాటికి కేవలం ఒక మండలం మాత్రమే ఆవిధంగా ఉందని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు 20 శాతం కంటే ఎక్కువ లిటరసీ అన్ని మండలాల్లో ఉంది. ఎక్కడా కూడా లెస్ దేన్ 20% లేదు. 1991లో 20శాతం కంటే తక్కువ ఫిమేల్ లిటరసీ ఉన్న మండలాలు 445 ఉంటే, ఈరోజు ఆవిధంగా ఉన్న మండలాలు కేవలం 14 మాత్రమే ఉన్నాయి. ఫిమేల్ లిటరసీ బాగా పెరిగింది. పోయిన సంవత్సరం మనం ఈ లిటరసీ ప్రోగ్రామును అక్టోబర్ నుంచి ఏప్రిల్. 2001 వరకు చేశాం. అక్షర సంక్రాంతి ప్రోగ్రాములో 29 లక్షల మందిని చదువుకున్న వాళ్లుగా తయారుచేశాము. అదే విధంగా 2001-02లో ఫేజ్-2 ప్రోగ్రామును తయారు చేసి 22 లక్షల మందిని అక్షరాస్యులుగా చేయగలిగాము. ఒక రెండు సంవత్సరాలలో 51 లక్షల మంది **adult literates**ను తయారు చేయగలిగాము. ప్రధానంగా డ్వాక్రా సంఘాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నాయి. వాళ్లే వాలంటరీగా ముందుకు వచ్చి నిరక్షరాస్యులను చదివించారు. ఇటీవలి కాలంలో తక్కువ ఖర్చుతో చదువు చెప్పింది డ్వాక్రా సంఘాల మహిళలేనని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్రంలో 15-30 సంవత్సరాల వయసుండి, చదువుకోని వారు 1.10 లక్షల మంది ఉన్నారు. అందులో 51 లక్షల మందిని ఇప్పటికే కవర్ చేశాం. ఇంకా 55 లక్షల మందిని కవర్ చేయవలసిన అవసరం ఉంది. కంటిన్యూగా స్కూల్స్‌ను పెట్టి, ఎడ్యుకేషన్ ఇచ్చి ఎప్పటికప్పుడు నియో లిటరసీని తయారు చేసే కార్యక్రమం గురించి ఆలోచించాం. 14,283 సెంటర్ల ద్వారా 20 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఎవరైతే చదువుకున్నారో, వారు వ్రాయడం, సంతకం చేయడమే కాకుండా వారి స్కిల్స్‌ను పెంచడానికి ఓపెన్ స్కూల్స్, ఓపెన్ యూనివర్శిటీ ద్వారా కంటిన్యూగా ఎడ్యుకేషన్ ఇస్తూ వారిని ఇంకా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచన చేస్తున్నాం. ఈరోజు మనం రాష్ట్రంలో 15-35 సంవత్సరాల వయసుండే 59 లక్షల మందిని కవర్ చేయాలి. దీనికి సంబంధించి రాబోయే రెండు సంవత్సరాలకు కార్యక్రమం పెట్టుకున్నాం. అంతేగాకుండా. ఈ సంవత్సరం 25 లక్షల మందిని కవర్ చేయాలని, రాబోయే సంవత్సర కాలంలో పూర్తిగా కవర్ చేయాలని ప్రోగ్రాము పెట్టుకున్నాం.

ఈరోజు రాష్ట్రంలో స్కూలుకు రావలసిన పిల్లలు 29 లక్షల మంది ఉన్నారని రఫ్‌గా ఎస్టిమేట్ చేశాం. వీళ్లందరినీ స్కూలుకు తీసుకురావలసిన అవసరం ఉంది. మరొక వైపు ఒకటి నుంచి పదవ తరగతుల వరకు చూసినపుడు 6.98శాతం ఎన్‌రోల్‌మెంటు పెరిగింది. పోనుపోను మూడు, నాలుగు తరగతులకు సంబంధించి ఎన్‌రోల్‌మెంటు బాగా పెరుగుతోంది. మొదటి తరగతిలో

సంఖ్య తగ్గుతోంది. మనం అయిదారు సంవత్సరాలుగా కుటుంబ నియంత్రణపై దృష్టిని సారించాం. దాని పర్యవసానంగా ఒకటవ తరగతి అడ్మిషన్స్ తగ్గాయి. రెండవ తరగతి నుంచి ఎక్కువ ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోంది. ఎవరైతే **out of schools** ఉన్నారో వారందరినీ స్కూల్స్‌కు తీసుకొస్తున్నాం. ఒకటవ తరగతిలో ఇంకా లక్షమంది వచ్చినా అయిదారు శాతం ఎన్‌రోల్‌మెంట్ తక్కువే ఉంది. రెండవ తరగతికి సంబంధించి 1.38 శాతం, మూడవ తరగతిలో 11.16 శాతం, నాలుగవ తరగతిలో, ముందు సంవత్సరంతో కంపేర్ చేసుకుంటే 7.23 శాతం, ఐదవ తరగతిలో 4.90 శాతం, ఆరవ తరగతిలో 13.14 శాతం, ఏడవ తరగతిలో 12.79 శాతం, ఎనిమిదవ తరగతిలో 16.78 శాతం, తొమ్మిదవ తరగతిలో 21.75 శాతం, పదవ తరగతిలో 12.87 శాతం చొప్పున ఎన్‌రోల్‌మెంట్ పెరిగింది. ఈరోజు మొత్తం ఒకసారి ఆలోచిస్తే, పోయిన సంవత్సరం 1,30,71,518 మంది పిల్లలుంటే, ఈ సంవత్సరం 1,39,83,583 మంది పిల్లలు ఎన్‌రోల్‌మెంట్ అయ్యారు. పోయిన సంవత్సరం కంటే ఇప్పుడు 6.98 శాతం పెరిగింది. ఇంకా పెరిగే అవకాశాలున్నాయి.

చిన్న పిల్లలతో పనులు చేయించినట్లయితే స్కూల్ ఎడ్యుకేషన్, లేబర్ డిపార్ట్మెంట్ వారికి కేసులు బుక్ చేసే అవకాశం కల్పించాము. పిల్లలను ఎంగేజ్ చేస్తే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం రూ.20 వేలు ఫైన్ కలెక్ట్ చేసే అవకాశం ఉంది.

ఎమ్.ఎల్.ఎ.లు, కార్పొరేట్ బాడీస్, స్టేక్ హోల్డర్సు అందరినీ కూడా ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున ఇన్వాల్వ్ చేయాలని చూస్తున్నాము. బాలకార్మికుల గురించి అసెంబ్లీలో చర్చించుకుంటున్నాము. 5 నుండి 14 సంవత్సరాల వయస్సు ఉండే పిల్లలు ఉండే చోటు స్కూలు తప్ప ఇంకొకటి కాదు. పొలాలకు వెళ్లడం, పనులు చేయించడం నేరం అవుతుంది. చదువుల పండుగ కార్యక్రమంపై పూర్తిగా శ్రద్ధ పెట్టాలి. చిన్న పిల్లలతో పనులు చేయించినట్లయితే స్కూల్ ఎడ్యుకేషన్, లేబర్ డిపార్ట్మెంట్ వారికి కేసులు బుక్ చేసే అవకాశం కల్పించాము.

ఆ విధంగా పిల్లలను ఎంగేజ్ చేస్తే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం రూ.20 వేలు ఫైన్ కలెక్ట్ చేసే అవకాశం ఉంది. వారి మీద ప్రాసిక్యూషన్ లాంచ్ చేసే అవకాశం కూడా ఉంది. వారు ఎన్ని సంవత్సరాలు పని చేయించారో అన్ని రోజులకు మినిమమ్ వేజెస్ ప్రకారం డిఫరెన్స్ ఆఫ్ అమౌంటును వర్క్ అవుట్ చేసి వచ్చిన డబ్బును, రూ.20 వేలను ఆ పిల్లవాని రిహాబిలిటేషన్‌కు ఖర్చు పెడుతున్నాము. లేదంటే ఆ డబ్బును ఆ పిల్లవాని పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పెద్దయ్యాక వాడుకునేలా చేయాలని చెబుతున్నాము. చాలావరకు పిల్లలను స్కూలులో చేర్చిస్తున్నారు. కానీ, వారు మధ్యలో ఆగిపోతున్నారు. అందువల్ల సమస్యలు వస్తున్నాయి.

అందువల్ల పిల్లలు 15 సంవత్సరాల వరకు స్కూలులో ఉండేలా చూస్తున్నాము. క్లాసు స్టేజిని బట్టి బ్రిడ్జి స్కూల్స్ పెట్టి స్పెషల్ కోచింగ్ ఇచ్చి, ఆ వయస్సు ప్రకారంగా బ్రిడ్జి స్కూల్సుకు పంపిస్తున్నాము. బ్రిడ్జి ఈ సంవత్సరం 64, పోయిన సంవత్సరం 17 స్కూల్స్ స్టార్ట్ చేశాము. అందరికీ చదువుకోవడానికి అవకాశం ఇవ్వాలి. రాష్ట్రం మొత్తం ప్రతి కిలోమీటరుకు ప్రైమరీ స్కూల్ పెడుతున్నాము. ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూలు, ఐదు కి.మీ.లకు

హైస్కూల్ పెడుతున్నాము. 2001-02లో 7,351 ప్రైమరీ స్కూల్స్‌ను ఓపెన్ చేశాము. దీనివల్ల రాష్ట్రం మొత్తం ఒక కి.మీ.కు ఎలిమెంటరీ స్కూల్ కవర్ అయింది. 2001-02లో 22,180 మంది టీచర్ పోస్టులను రిక్రూట్ చేశాము. 50 వేల మంది విద్యా వాలంటీర్లను ఇచ్చాము. 4,352 ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేశాము. 1,137 సెకండరీ స్కూల్స్‌ను గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేయించాము. ఎస్.ఎస్.సి సక్సెస్‌ఫుల్‌గా చేయాలని 15,968 ఎస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి, స్కూల్ అసిస్టెంట్స్ కింద కన్వర్ట్ చేశాము.

ఈ సంవత్సరం 35,960 పోస్టులను మరల ఫిలప్ చేస్తున్నాము. విద్యా వాలంటీర్లను 25 వేల మందిని కొత్తగా నియమిస్తున్నాము. వీటి వల్ల రాష్ట్రం మొత్తం 1:40 టీచర్సు, స్టూడెంట్సు రేషియో వస్తుంది. ఆ విధంగా అనేక చర్యలు తీసుకున్నాము. రాష్ట్రంలో ఒక లక్ష స్కూల్ కమిటీలున్నాయి. వారందరికీ ఎప్పటికప్పుడు ట్రైనింగ్ ఇస్తున్నాము. ఆ విధంగా వారిని యాక్టివేట్ చేసి పిల్లలను బడికి తీసుకురావడం, టీచర్స్ టైంకి స్కూల్‌కు వచ్చే విధంగా చేయడం, క్వాలిటీ ఎడ్యుకేషన్ మెయింటెయిన్ చేయడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుండే విధంగా అనేక చర్యలు ఇసుకేనులా స్కూలు కమిటీలను యాక్టివేట్ చేస్తున్నాము. స్కూలు కమిటీలు యాభై శాతం మహిళలకు ఇచ్చాము. డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఈ కమిటీలు చాలా బాగా పని చేస్తున్నాయి.

స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీలు యాభై శాతం మహిళలకు ఇచ్చాము, మైనారిటీల ఎడ్యుకేషన్ కోసం తొమ్మిది ఐడెంటిఫైడ్ బ్లాక్స్ తీసుకొని రు.20కోట్లు ఖర్చు పెడుతున్నాము. హైదరాబాద్‌లో ఓల్డ్ సిటీలో ఇంకా కొన్ని ప్రాంతాలలో మైనారిటీలు చాలామంది ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు మాత్రమే చాలా మంది చదువుకుంటున్నారు. ట్రైబల్స్ వలే మైనారిటీలు కూడా సరిగా చదువుకోవడం లేదు. దాని కోసం ఒక ప్రాజెక్ట్ ఫైనలైజ్ చేశాము. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ మాడ్యూల్‌లో 115 స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నాము. ఈ సంవత్సరం తొమ్మిది వేల స్కూల్స్‌కుగానూ వెయ్యి స్కూల్స్‌లో కంప్యూటరైజేషన్ స్టార్ట్ చేస్తున్నాము. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ గ్రీన్ కోర్ ఇచ్చారు. దానిని స్ట్రెంతెన్ చేస్తున్నాము. చెట్లు పెట్టే కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత ఈ పిల్లలకు అప్పచెబుతున్నాము. ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్నాము. అన్ని గ్రామాలలో బాలమిత్ర మండల్స్‌ను క్రియేట్ చేసి వారిని యాక్టివేట్ చేయాలని అనుకుంటున్నాము. ఈ సంవత్సరం 20 లక్షల మందిని కొత్తగా స్కూలుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాము.

రాష్ట్రం మొత్తం మానిటరింగ్ చేస్తున్నాము. మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డులో ఎవరెవరు ఉన్నారో 5 నుండి 14 సంవత్సరాల వయస్సుండే పిల్లలు ఎంతమంది ఉన్నారో ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. ఏయే స్కూల్సులో ఎంతమంది ఉన్నారో, ప్రైవేటు స్కూల్సులో, వెల్ఫేర్ స్కూల్సులో, రెసిడెన్షియల్ స్కూల్సులో ఎంతమంది ఉన్నారో అన్నీ ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. 5 నుండి 14 సంవత్సరాల వయస్సుండే పిల్లలందరూ ఎక్కడెక్కడ ఉన్నారో, ఎక్కడెక్కడ చదువుతున్నారో నేమ్ వారీగా ప్రాసెస్ చేస్తున్నాము. 15 రోజులకు ఒకసారి ఈ డేటా అంతా అప్‌డేట్ చేస్తున్నాము. రాష్ట్రంలో మూడు వేల ఎమ్.ఆర్.పి.(మండల రిసోర్స్ పర్సన్)లు ఉన్నారు. వారిని యాక్టివేట్

చేస్తున్నాము. వారు ప్రతి ఒక్క స్కూల్‌కు వెళ్లి విద్యార్థుల అటెండెన్సు తీసుకొని ఎన్ని రోజులు వచ్చారో, ఎన్ని రోజులు రాలేదో అనలైజ్ చేసి మండలాలకు వచ్చి కంప్యూటర్‌లో ఫీడ్ చేస్తే ఆటోమాటిక్‌గా స్టేట్‌కు, జిల్లాకు ఇన్ఫర్మేషన్ వస్తుంది. ఆ విధంగా విద్యాకమిటీలకు, టీచర్సుకు అకౌంటబిలిటీ ఫిక్స్ చేస్తున్నాము. ఒకసారి విద్యార్థి స్కూల్‌కు రావడమే కాకుండా అతను స్కూల్‌లో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని చూస్తున్నాము.

ఆ విధంగా ఆలోచించి 29 లక్షల మందిలో 20 లక్షల మంది పిల్లలను, 58 లక్షలలో 25 లక్షల మందికి అడల్ట్ లిట్రసీ వారికి చదువు చెప్పించాలని అనుకుంటున్నాము. ఇది పెద్ద కార్యక్రమం 45 లక్షల మందిని ఈ సంవత్సరం చదువుకునేవారిగా చేయవలసిన అవసరం ఉంది. స్కూల్సులో ఎన్విరాన్మెంట్ మార్చాలని చూస్తున్నాము. పిల్లలకు ఇంట్రెస్టు వచ్చే విధంగా మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టీచింగ్ ప్రాసెస్ మార్చి, ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ తీసుకురావాలని చూస్తున్నాము. ఈ కార్యక్రమాలను ఆలోచించినప్పుడు కొన్ని కొన్ని జిల్లాలలో చాలా బాగా నడుస్తున్నాయి. జన్మభూమి కార్యక్రమంలో ప్రతి ఒక్క ఊరిలో ఓత్ తీసుకున్నాము. ఉదాహరణకు రాష్ట్రంలో వంద శాతం ఎన్రోల్మెంట్ సాధించిన 8,882 హాబిటేషన్సు ఉన్నాయి.

నిజామాబాద్‌లో వేల్పూరు, ఎడపల్లి, రెంజల్ మూడు ముండలాలలో వంద శాతం ఎన్యూమరేషన్ వచ్చింది. ఆ మండలాలలో ఉన్న వారిని, అడ్మినిస్ట్రేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వారంతా ఎట్టి పరిస్థితులలో ఎన్యుమరేట్ చేయాలని ఉద్యమ స్ఫూర్తితో బ్రహ్మాండంగా చేయగలిగారు. కొన్ని కొన్ని మున్సిపాలిటీలను చూశాను. తణుకు మున్సిపాలిటీ వంద శాతం అచీవ్‌చేయడం కోసం ఒక ప్రోగ్రామ్ పెట్టుకున్నారు. వెస్ట్ గోదావరి జిల్లా పోయిన సంవత్సరం బ్రహ్మాండంగా లిట్రసీ సాధించింది. వారికి ఆల్ ఇండియా లెవెల్‌లో అవార్డు వచ్చింది. అక్కడ అందరు ఎమ్.ఎల్.ఎ.లు ఈవినింగ్ ఒక గ్రామానికి వెళ్లి వయోజన విద్యా కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసి ఆ విధంగా వారిని యాక్టివేట్ చేసి గ్రామాలలో బాగా పని చేశారు. వెస్ట్ గోదావరి జిల్లాలో పని చేసిన ఎమ్.ఎల్.ఎ.లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

మంచి పని చేస్తుంటే మీకు బాధగా ఉంటుంది, మంచి పని చేయాలంటే కష్టంగా ఉంటుంది. చెడు పని చాలా ఈజీగా చేయవచ్చు. ఇది మీకు అలవాటు అయిపోయింది, మేము ఏది మాట్లాడినా మీరు నెగెటివ్ చెప్పడం. ఇక లిటరసీ విషయం చూస్తే అన్నిటికంటే మెదక్ జిల్లాలో బాగా చేసారు. ఒక వెనుకబడిన జిల్లాగా ఉండి 10 సంవత్సరాలలో 20.83 శాతం మేర సాధించి రాష్ట్రంలోనే మెదక్ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలియజేస్తున్నాను. టోటల్ లిటరసీ 53.24 ఉంది. ఆ విధంగా 32.41 నుంచి 53.24కు వెళ్లారు. వెస్ట్ గోదావరి జిల్లాలో 20.57 ఎచీవ్ చేసారు. ఆ విధంగా 73.95కు రీచ్ కాగలిగారు. అదిలాబాద్ జిల్లాలో 20.5 ఎచీవ్ చేసి 53.51కి చేరుకొన్నారు. నల్లగొండలో 19.24 ఎచీవ్ చేసి 57.24కు వచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో 19.24 సాధించి 55.94కు వచ్చారు. ఇక నాగేందర్ గారు ఊరికే అరుస్తున్నారు కానీ హైదరాబాద్‌లో అన్నింటికంటే లోయెస్ట్ ఉంది. హైదరాబాద్‌లో లాస్ట్ వన్ డికేడ్‌లో సాధించింది 7.52. హైదరాబాద్‌లో మైనారిటీలు ఉన్నారు, స్లమ్ ఏరియాస్ ఉన్నాయి.

ఇక విశాఖపట్టణంలో 13.94, కర్నూలులో 14.46, అనంతపురంలో 14.51, కడపలో 15.90 సాధించడం జరిగింది. ఈరోజు ఆలోచించవలసిన అవసరం ఉంది, మైసూరారెడ్డిగారు ఇక్కడ ఉన్నారు, ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. ఈ జిల్లా కూడా వెనుకబడి ఉంది. మీరు కొంచెం కాన్సన్‌ట్రేట్ చేయాలి.

నా ఉద్దేశ్యం ఏమిటంటే, అన్నిటికంటే డెవలప్‌మెంటులో ముఖ్యమైన కార్యక్రమం లిటరసీ. ఏ రాష్ట్రం అయినా, ఏ దేశం అయినా, లిటరసీ ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలలో అవేర్నెస్ పెరుగుతుంది. డెవలప్‌మెంటు బాగా జరుగుతుంది. రాబోయే రోజులలో నాలెడ్జి సొసైటీ వస్తే తప్ప అనుకున్న ప్రగతిని సాధించలేము. మా ఎమ్మెల్యేలకు చెప్పుతున్నాను. మీ అందరి సహకారం అడుగుతున్నాను. శ్రీనివాసు గారు రాజకీయాలకు అతీతంగా మాట్లాడడం లేదు. ఎక్కడ అయినా మంచి జరిగితే అక్కడ మంచి జరిగిందని చెప్పుతున్నాను. ఎక్కడ అయినా చెడు జరిగితే అక్కడ చెడు జరుగుతున్నదని చెప్పుతున్నాను. మీ అందరి సహకారం కావాలి. చాలా సందర్భాలలో 'నీరు-మీరు' కార్యక్రమం గురించి మాట్లాడినా, చదువుకుందాం కార్యక్రమం, ఫ్యామిలీ ప్లానింగు కార్యక్రమం, ఎయిడ్స్ కార్యక్రమంలో మొట్టమొదట రెస్పాన్సు మీ దగ్గర నుండి వస్తుందని ఆశించాను. అదే ప్రాబ్లమ్, అప్పుడు అప్పుడు రిమైండు చేయడం తప్ప చేయగలిగేది ఏమీ లేదు.

ఇంటరెస్టు జనరేట్ చేయడానికి అయినా చెప్పాల్సి వస్తున్నది. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ మంచి కార్యక్రమానికి సహకరించదని చెబుతున్నాను. ఇప్పుడు 2001కి సంబంధించి లిటరసీ రేటును చదువుతున్నాను. అందరు ఎంఎల్ఏలకు రిక్వెస్టు చేస్తున్నాను. ఏ జిల్లాలో తక్కువ ఉందో అక్కడ ప్రత్యేకంగా కాన్సన్‌ట్రేట్ చేయాలని చెప్పుతున్నాను. ఆ విధంగా నాలుగు సంవత్సరాలలో 95 పర్సెంటు కావాలని ఆలోచించాలి. మెదక్ జిల్లాలో 53.26, వెస్టు గోదావరిలో 73.85, ఆదిలాబాదులో 53.51, నల్లగొండలో 51.12, శ్రీకాకుళంలో 55.94, వరంగల్‌లో 58.41, నిజామాబాదులో 53.26, కరీంనగర్‌లో, నెల్లూరులో 69.20, చిత్తూరులో 67.46, విజయనగరంలో 45, ప్రకాశంలో 57.51, రంగారెడ్డిలో 66.31, ఖమ్మంలో 57.72, కృష్ణలో 69.91, ఈస్ట్ గోదావరిలో 65.56, గుంటూరులో 62.50, మహబూబ్‌నగర్‌లో 45.53, కడపలో 64.02, కర్నూలులో 43, విశాఖపట్నంలో 59.45, హైదరాబాద్‌లో 79.04 ఉంది.

కాబట్టి, అధ్యక్షా, నేను రిక్వెస్టు చేసేది ఏమిటంటే, అందరు ఎంఎల్ఏలు కూడా ఇంటరెస్టు తీసుకుంటే, ఎంతో బాగుంటుంది. ఈ కార్యక్రమం చాలా ముఖ్యమైంది. రాబోయే, రోజుల్లో లిటరసీ రేటు పెరిగితే తప్ప ప్రగతి సాధించలేమని అన్ని స్కూల్సుకు టీచర్సును ఇచ్చాము. ఒక 10 రోజుల కార్యక్రమం పెద్ద ఎత్తున పెట్టి రాష్ట్రం మొత్తంగా చదువు పండుగ కింద పిల్లలను స్కూలుకు తేవాలని, అవేర్నెస్ క్రియేట్ చేయాలని, పూర్తిగా బాల కార్మికుల వ్యవస్థను రద్దు చేయాలని ఉంది. మీ నియోజకవర్గంలో స్కూలుకు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ, ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

చర్చలు



ముఖ్యమంత్రి సమక్షంలో
తీవ్రవాదుల లొంగుబాటు

శాంతి భద్రతలపై రాజీలేదు

04 డిసెంబర్, 1995

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా ఒక మంచి వ్యక్తిని, అజాత శత్రువుని కారణాలు లేకుండా అతి దారుణంగా చంపడం జరిగిందని అందరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఒక ఏకాభిప్రాయానికి రావడం జరిగింది. కొంతమంది గౌరవ సభ్యులు కొన్ని కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఆయనను ఉగ్రవాదులు చంపారా? లేక ఇతర రాజకీయ కారణాల వల్ల చంపారా? లేక ఏమైనా కాన్స్పిరసీ ఉందా? అని అడిగారు. పతంగి వెంకట బాల గణేష్ అనే అతను దొరక్కపోయి ఉంటే ఆ అనుమానాలకు కాస్తో, కూస్తో, ఆధారాలు ఉండేవి. ఈరోజు ఆ అనుమానాలకు ఏ మాత్రం స్కోప్ లేకుండా ఇది క్లియర్‌గా తీవ్రవాదులు చేశారని ఎస్టాబ్లిష్ అయినది. నన్ను కూడా కొన్ని ప్రశ్నలు అడిగారు. దీనికి రాజకీయ కారణాలు ఏమైనా ఉన్నాయా? ఇంటర్ పాలిటిక్స్ ఉన్నాయా? అది అడిగారు. దయచేసి ఈ విషయంలో ఎవరూ రాజకీయాలు జోడించవద్దని తెలియజేస్తున్నాను. ఎందుకంటే క్లియర్‌గా ఎస్టాబ్లిష్ అయిన కేసుని మళ్లీ రాజకీయాలు జోడించుకొంటూ మాట్లాడుకొంటూ పోతే నష్టపోయేది రాష్ట్రమే. మనమందరం కూడా నష్టపోతామని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్ బెంచీల నుంచి కొంత మంది చాలా క్లియర్ కట్‌గా ఏ మాత్రం రాజకీయం లేకుండా స్పష్టంగా మాట్లాడారు. చాలా సంతోషం. కేవలం ఒకరిద్దరు దీనిని కూడా రాజకీయం చేయాలని మాట్లాడారు. దీనిని రాజకీయం చేసేందుకు

ప్రయత్నిస్తున్నందుకు నేను బాధ పడుతున్నాను. కొన్ని కొన్ని విషయాలు రాజకీయం చేసుకోవలసిన అవసరం ఉంది. వి ఆర్ ఆల్ పొలిటీషియన్స్ కానీ లార్జర్ ఇంట్రస్ట్‌గా వచ్చినప్పుడు స్టేట్ ఇంట్రస్ట్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు, మనుగడకు ప్రమాదం వచ్చినప్పుడు మాత్రం ఎవరూ రాజకీయం చేసినా ప్రజలు క్షమించరని చెపుతున్నాను. అందుకని ఒక కార్యక్రమంలో యునానిమిటీకి అందరం రావలసిన అవసరం ఉంది.

ఈ రోజు మాట్లాడిన వ్యక్తుల అభిప్రాయం తీసుకొంటే చాలా వరకు యునానిమిటీకి వచ్చారు. దానికి ప్రభుత్వం తరఫున నా ధన్యవాదాలు. అయితే మనం ఈ రోజు గమనించవలసింది పోలీసులు ఏవిధంగా వ్యవహరించారన్నది. ఈ సంఘటన 1.30 నిమిషాలకు జరిగింది. సుబ్బరామి రెడ్డిగారు ఎప్పుడూ ఎవరితోనైనా మాట్లాడడానికైనా జంకేవారు కాదు. వారు 1.30, 1.45కు కాబోలు పత్రికలవారితో చెప్పడం జరిగింది. వారు ఈ సంఘటన జరుగుతుందని ఉహించలేదు. సాధారణంగా వారు ఏవిషయంలో అయినా అందరికంటే ముందు వచ్చేవారు. అలాగే అప్పుడూ వచ్చారు. అప్పుడు వారిని రెండు చేతులూ పట్టుకుని బయటకు తెచ్చారు. సీలింగ్‌పై కాల్పులు జరిపారట. అప్పుడు కూడా వారు నవ్వుతూ, 'ఏమిటి మీరు చేసేది, నవ్వులాటకా' అని అడిగారట. తర్వాత సెక్యూరిటీని కాల్చారట. నిజానికి సెక్యూరిటీని సేవ్ చేయాలని ఆయన పోగా వారు కాల్పులు జరిపారు. వెంటనే ఆయన గన్‌మెన్, అక్కడే ఉన్న సుబ్బారెడ్డి, పెంచల రెడ్డి మొదలైన వారిని వెళ్లిపోమన్నారు. అయితే వారందరిపైనా దుండగులు కాల్పులు జరిపారు. ఇంకా అక్కడవున్న 50 మంది వ్యక్తులు ప్రాణ భయంతో పారిపోయారు.

వి ఆర్ ఆల్ పొలిటీషియన్స్ కానీ లార్జర్ ఇంట్రస్ట్‌గా వచ్చినప్పుడు స్టేట్ ఇంట్రస్ట్ ఇన్‌వాల్వ్ అయినప్పుడు, మనుగడకు ప్రమాదం వచ్చినప్పుడు మాత్రం ఎవరూ రాజకీయం చేసినా ప్రజలు క్షమించరని చెపుతున్నాను.

అయితే దుండగులు వారిని కాల్చి వెంటనే కర్నూలు రోడ్డులో పారిపోయే ప్రయత్నాలు చేశారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు వారిని ఛేజ్ చేసే ప్రయత్నంలో పడ్డారు. మొత్తం రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది. వెంకటరెడ్డి గారితో నేను మాట్లాడాను. సంఘటన 1.45కు జరిగితే, పోలీసులకు మొత్తం ఇన్ఫర్మేషన్ ఇవ్వడం చేశాము. మొత్తం జిల్లాలో అన్ని రహదారులూ, రోడ్లపైనా వారిని పట్టుకునేందుకు పోలీసును ఎలర్ట్ చేయడం జరిగింది. మొత్తం ఒక గంటలోపుగా వారిని పట్టుకునేందుకు పోలీసులు సిద్ధం చేయబడ్డారు. దాంతో వారు గుంటూరు రోడ్లపై పోకుండా, చినగంజాం కడవకుదురు ప్రాంతంలో 40 కి.మీ దూరంలో వారి వెహికిల్‌ను పోలీసులు పట్టుకోవడం జరిగింది. దాని ఆధారంగా పోలీసులు, అక్కడి ప్రజల సహకారంలో ఒక వ్యక్తి రక్తం కారుతూ ఉండగా తిరిగినట్లుగా గుర్తించి అతనిని పట్టుకోవడం జరిగింది. ఆ పట్టుకోబడిన వ్యక్తి గణేశ్ సాయంత్రం 5 గంటలకల్లా అతనిని పట్టుకున్నట్లుగా మనకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. అతను యింకా హాస్పటల్‌లో బెడ్‌పై ఉన్నాడు. ఆక్సిజన్ ఇవ్వడం జరుగుతోంది. ఎంక్వయిరీ అతను పూర్తిగా కోలుకుంటేగానీ చేయడానికి వీలవదు. ఎంక్వయిరీ జరుగుతూనే ఉంది. ఈరోజు పోలీసులు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం ఐదుగురు దుండగులున్నారనీ, అందులో

గణేశ్, వెంకటేశ్వర రావులు కూడా ఉన్నారనీ, ఒకరి దగ్గర 1.45 పిస్తోలు, 1800 రూపాయల క్యాష్ దొరికిందని తెలిసింది. అతని నుండి వెపన్స్ కూడా సీజ్ చేయడం జరిగింది. ఇందులో ఒకరు 1987 నుంచీ అండర్ గ్రౌండులో ఉన్నారనీ, ఇతనిని పట్టుకుంటే 50 వేల రూపాయల రివార్డు ఇవ్వాలని కూడా ప్రకటించి ఉందనీ కూడా తెలిసింది. వీరు 10 రోజులుగా రెక్కీచేసి ఒక పథకం ప్రకారమే దీనిని చేశారని అంటున్నారు. అయితే చాలా మంది సభ్యులు ఇంటలిజెన్స్ విభాగం ఏమి చేస్తోందని కూడా అడుగుతున్నారు. అది వాస్తవమే అయితే శ్రీమతి ఇందిరాగాంధీని ఆమె ఇంట్లోనే, ఆమె సెక్యూరిటీ గార్డులే చంపారు. రాజీవ్‌గాంధీని కూడా, అక్కడ సెక్యూరిటీ లేక కాదు. సెక్యూరిటీ ఉన్నావారు చంపడం జరిగింది. మనం ఈ రోజు ఆలోచిస్తే, మనం మనం ఏదో ఆలోచిస్తూ నడచి వెళుతూ ఉంటే మన ప్రక్కన ఉన్న వారే కాల్చివేసినా ఏమీ చేయలేని పరిస్థితులున్నాయి. కనుక ఈ పరిస్థితుల పరిష్కారం, సమస్యా పరిష్కారం మనం చేయాల్సి ఉంది. మనందరికి తెలుసు. ఈనాడు పరిస్థితులెలా ఉన్నాయంటే అజాత శత్రువైన సుబ్బరామిరెడ్డి గారిని బలిగొన్నారు. వెంకటరెడ్డి గారు మంత్రులు, ఇతర ఎం.ఎల్.ఏలు అందరూ ఆయనను అజాత శత్రువుగా చెపుతున్నారు.

ఆయన రాజకీయాలకతీతంగా పాటుపడ్డారని చెబుతున్నారు. మేము బాధ్యత నుంచి పారిపోవడం లేదు. అయితే ఈ రోజు ఒక్కరోజులో ఇది జరిగేది కాదు. గాదె వెంకట రెడ్డి గారన్నట్లుగా ఈ విషయంలో చెన్నా రెడ్డిగారు బ్యాన్ లిఫ్ట్ చేశారు. ఎందుకు చేశారు? జనార్ధన రెడ్డిగారు, విజయభాస్కర రెడ్డిగారు మళ్లీ బ్యాన్ పెట్టారు. మళ్లీ ఎన్.టి.ఆర్ గారు బ్యాన్ లిఫ్ట్ చేశారు. అయితే సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రజలందరి సహకారం కూడా ఎంతో అవసరం. ఈనాడు కూడా వీరి హత్యోదంతంలో ప్రజలు తెలపడం వల్లనే వారిని పట్టుకోవడం సంభవించింది. కనుక ఈ విషయంలో ప్రజలందరినీ కూడా ఎడ్యుకేట్ చేయాల్సి ఉంది. మనం అంతా ఒక త్రాటిపై లేకపోతే రక్షణ సమస్య సాధ్యం కాదు. దామోదర రెడ్డి గారొక విషయం చెప్పారు. నేను ఎట్టి పరిస్థితులలోనూ బాధ్యతల నుండి తప్పించుకోను. మా ప్రభుత్వం కూడా చేయదు. అనేక కేసులలో ఈ విషయం రుజువైంది. గుత్తిలో సంఘటన, కరీంనగర్‌లో సంఘటన, ఆదిలాబాద్‌లో జరిగిన సంఘటనల విషయంలో నిందితులను ఛేజ్ చేయడం జరిగింది. సమాజం నుంచి సంఘ విద్రోహకర శక్తులను మనందరం కలసి ఏరిపారేయాలి. డెమోక్రటిక్ నార్మ్స్ ప్రకారం మనం పనులు చేయాల్సి ఉంది. దేనినీ రాజకీయం చేయము. ఇప్పుడు నేను ఏ సంవత్సరంలో ఎన్ని కేసులు జరిగాయో మీకు తెలియజేస్తాను.

1993లో మన రాష్ట్రంలో 143 మర్డర్స్ జరిగాయి. చాలా ఎక్కువగా జరిగాయి. అదే 1994లో 103 హత్యలు జరిగాయి. 1995లో 75 హత్యలు జరిగాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 1-1-95 నుంచి 30-8-1995 వరకూ 42 హత్యలు జరిగాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 26 హత్యలు జరిగాయి. మేము వేటినీ వదలడం లేదు. మీరు ఆలోచించండి. గుంటూరులో జరిగింది ఎక్స్‌ట్రీమిస్ట్‌ల చర్య, సుబ్బిరామిరెడ్డి గారి హత్యలో జోక్యం వున్నదన్న వారిపై అనుమానించి ఐదు గురిని అరెస్టు చేయడం జరిగింది. వెంకట రెడ్డి,

మార్కండేయ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వీరారెడ్డి, నర్సారెడ్డి మొదలైన వారిపై ఎంక్వయిరీ పెట్టాము. సంపూర్ణంగా వీరిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా ఇందులో ఏమాత్రం సందేహం లేదు. ఈ హౌస్‌లో మీ అందరి సహకారం కావాలి. పొలిటికల్ పార్టీస్‌ను కూడా మనం ఇన్‌వాల్వు చేద్దాం. సింగిల్ వాయిస్‌తో మనమందరం మాట్లాడగల్గితే ఈ సమస్యలే ఉండవు. వీటిని మనం సమర్ధవంతంగా ఫేస్ చేయాలి. ఇవి కనుక ఫేస్ చేయలేకపోతే ఏ గవర్నమెంటు అయినా సరే నిన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉండవచ్చు, ఈ రోజు మేము ఉండవచ్చు. రేపు వేరే గవర్నమెంటు రావచ్చు, ఛాలెంజ్‌గా మిగిలిపోతుంది. శ్రీ వితల్‌రెడ్డిగారు మాట్లాడుతూ కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ వేయమన్నారు. కొంతమంది జుడిషియల్ ఎంక్వయిరీ వేయమన్నారు. ఈ విషయాలు అన్నీ పెద్ద మనస్సుతో ఆలోచించాలి. ఓపెన్‌గా ఉన్న ఎవిడెన్సు ఎక్కడా లేదు. గణేష్ అనే వ్యక్తి దొరికాడు, అతని ద్వారానే మొత్తం ఇన్‌ఫర్‌మేషన్ వాళ్లు కలెక్టు చేస్తున్నారు. కిడ్నాప్ చేయాలని లేకపోతే పేపర్ తగాదాలు ఉన్నాయని, ఇంటర్‌పార్టీ రైవలరీ ఉందని ఇవి అన్నీ మీరు రెయిజ్ చేస్తున్నారు. దయచేసి ఈ స్టేజిలో రెయిజ్ చేయడం మంచిది కాదు. మొత్తం ఇన్‌వెస్టిగేషన్ అయిన తరువాత ఈ హౌస్‌లో పెట్టి చర్చిద్దాము.

ఆ రోజు సంఘటన జరిగిన వెంటనే శ్రీ మాధవరెడ్డిగారిని, సి.బి.సి.ఐ.డి. అడిషనల్ ఐ.జి గారిని నేను అక్కడికి వెళ్లమన్నాను. మరుసటి రోజు అక్కడకు పోయే వరకు వాళ్లు ఇద్దరు అక్కడే ఉన్నారు. ఐ.జి లా అండ్ ఆర్డర్ కూడా అక్కడే ఉన్నారు. టాప్ ఆఫీసర్లను పంపమని మీరు చెప్పారు. దీనివల్ల లాభాలు ఉంటాయి అని అంటే పట్టింపులు లేవు. దానికి కూడా నేను ఒప్పుకొంటున్నాను. శ్రీ పి. జనార్దనరెడ్డి గారు మాట్లాడుతూ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, సహాయం చేయాలని చెప్పడం జరిగింది. ఈ విషయంలో కానిస్టేబుల్‌కు వెంటనే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తాము. ఒక లక్ష రూపాయలు ఇన్‌సూరెన్సు వస్తుంది. ఆయన ఎప్పుడు రిటైరు అవుతాడో అంతవరకు వచ్చే జీతం అంతా కూడా వాళ్ల బంధువులకు ఇస్తారు. ఒక ఉద్యోగం కూడా వెంటనే వాళ్ల ఫ్యామిలికి ఇవ్వడం జరుగుతుంది. వాళ్లకు ఒంగోలులో ఒక సైటు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మీకు తెలియచేస్తున్నాను.

ఇవన్నీ నేను ఇప్పిస్తాను కానీ పరిష్కారం ఇది కాదు. ఒక వ్యక్తికి సహాయం చేయాలి. ఎందుకంటే బ్రేవ్‌గా నిలబడి ఉన్నాడు, బోల్డుగా చేశారు. శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు మాట్లాడినప్పుడు బ్యాన్ ఒక్కటే సొల్యూషన్ కాదు డిటర్‌మెంట్‌గా యాక్టు చేయాలి అని వారు చెప్పడం జరిగింది. శ్రీ వెంకటరెడ్డి గారు, దామోదరరెడ్డి గారు మాట్లాడినప్పుడు మీరు బ్యాన్ పెట్టారు. యాక్షన్ తీసుకోకపోతే ఏమీ మిగలదని క్లియర్‌కట్‌గా చెప్పారు. అన్నీ పొల్టికల్ పార్టీస్ రేపో, ఎల్లుండో కూర్చొని చర్చించిన తరువాత మీకు తెలియచేస్తాను. అయితే బ్యాన్ పెట్టినా, పెట్టక పోయినా యాక్షన్‌లో మాత్రం ఏమాత్రం లోపం ఉండదు. అన్ని విధాల యాక్షన్ తీసుకొంటామని మాత్రం నేను క్లియర్‌గా చెబుతున్నాను. లా అండ్ ఆర్డర్‌లో మాత్రం ఎలాంటి కాంప్రమైజ్ ఉండదు అని నేను స్పష్టంగా చెబుతున్నాను. దాంట్లో సందేహం లేదు.

(అంతరాయం)

లా అండ్ అర్డర్ మెయిన్‌టెయిన్ చేయడం నా రెస్పాన్సిబులిటీ, తప్పకుండా మెయిన్‌టెయిన్ చేసి తీరుతాము. ఎవరైనా సరే యాక్షన్ తీసుకొని తీరుతామని నేను మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, శ్రీ పురుషోత్తమ రావుగారు మాట్లాడుతూ సోషియో ఎకనమిక్ గురించి చెప్పారు, ఈ రోజున రెండు పోయాయి, వాళ్లు చెప్పిన పనులు మనం చేస్తున్నాము. అయినా కూడా ఇప్పుడు సుబ్బరామిరెడ్డిని చంపడంలో ఆయనకు వ్యక్తిగతంగా విరోధులు ఎవరూ లేరు. ఆయన చెడ్డ చేసింది లేదు. ప్రస్తుతం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నీ కూడా మార్చి లోపల పేద వాళ్లకు పంచాలని నిర్ణయం తీసుకొన్నాము. మార్చి నెల లోపల పంచకపోతే పేపర్లో అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చి డైరెక్టుగా నేను సూపర్‌వైజ్ చేసి పంచుతానని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. 40, 50 లక్షల హెక్టార్లు మనకు మొత్తం ఫారెస్టు ల్యాండు ఉన్నది. ఈసారి ఈ బిల్లు మీద డిస్‌కస్ చేయబోతున్నాము. జాయింటు ఫార్మర్సు సోసైటీ పెట్టి హార్టికల్చర్ మొదలైన వాటికి ఇవ్వాలని అనుకొంటున్నాము. ఆ సమస్య అయితే మనం పరిష్కారం చేయవచ్చు. దానిపై మనం చర్చిద్దాం.

అధ్యక్షా, ఏవైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో అవి అన్నీ పంచుతామని అన్నాము. వాళ్ల అనుభవంలో ఉండే భూములు కూడా ఇస్తాము. వారి విషయం వేరని మీకు తెలియచేస్తున్నాను. చాలా వరకు ఎవరు మాట్లాడినా జనరల్‌గా కండెమ్‌చేసి దీనిపైన క్లియర్ కట్‌గా చెప్పడం జరిగింది. ఈ విషయంలో మాత్రం కాంట్రడిక్షన్ లేకుండా రాజకీయాలకు అతీతంగా ఒక మాట మీద పోతే తప్పకుండా దీన్ని అణచడంకోసం ప్రభుత్వం అన్ని విధాల పనిచేస్తుందని, పనిచేసి ప్రభుత్వ నిజాయితీని నిరూపించుకొంటామని మీకు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.



సంస్కరణలకు శ్రీకారం చుట్టి, విద్యుత్ రంగాన్ని మెరుగుపరిచిన ముఖ్యమంత్రి

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి

19 డిసెంబర్, 1995

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు కొందరు సభ్యులు మాట్లాడుతూ పవర్ విషయంలో మనం వెనక్కు పోతున్నామని అన్నారు. 1983-84వ సంవత్సరంలో 30.6 మిలియన్ యూనిట్స్ పవర్ ఉత్పత్తి అయ్యే పరిస్థితి ఉంటే 1989-90 నాటికి 52.2 మిలియన్ యూనిట్స్ ఉత్పత్తి అయ్యే పరిస్థితి ఉంది. 1994-95 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 82.5 మిలియన్ యూనిట్స్ ప్రొడ్యూస్ చేసే కెపాసిటీకి చేరింది. ఇంతకుముందు చెప్పినట్లుగా నవంబర్ 1989 నుండి నవంబర్ 1994 వరకు 906 మెగావాట్స్ మాత్రమే ఆ ఐదు సంవత్సరాల్లో యాడ్ చేయగలిగారని తెలియచేసుకుంటున్నాను. నేను క్రిటిసైజ్ చేయడం లేదు. ఈ విషయాలన్నీ మనం దృష్టిలో ఉంచుకుంటూ ఇంకా ఏ విధంగా చేయాలో ఆలోచించుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. చాలామంది సభ్యులు మాట్లాడుతూ ఏయే సెక్టార్స్‌కు ఎంత ఇచ్చిందీ, ఏవిధంగా చేయబోతున్నదీ తెలియజేయవలసిందిగా అడగడం జరిగింది. నోట్ ప్రకారం చూసినట్లయితే అగ్రికల్చర్‌కు టోటల్‌గా 34 మిలియన్ యూనిట్స్ విద్యుత్తు అవసరం ఉంది. గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ పవర్ రిస్ట్రిక్షన్ పెట్టినప్పటికీ 34 మిలియన్ యూనిట్స్ కావలసి వస్తున్నందున, రిస్ట్రిక్షన్ ఎందుకు ఎత్తివేయకూడదని అడిగారు. మనం ఆలోచించినట్లయితే టోటల్‌గా పీక్ పీరియడ్ చూసినట్లయితే డొమెస్టిక్ యూజ్ కొరకు సాయంత్రం 6 గంటలు నుండి 10 గంటల

వరకు పవర్ కావలసి ఉంటుంది దానికి 20 మిలియన్ యూనిట్స్ విద్యుత్తు కావాలి. ఆ విధంగా మనం ఆలోచించినా మనం జనరేట్ చేసే మొత్తం పవర్ రాత్రులు ఓన్లీ ఫర్ డొమెస్టిక్ యూజ్ ఇచ్చినా ఎడ్జస్ట్ కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో 3,800 మెగావాట్స్ విద్యుదుత్పత్తి చేస్తున్నాము. ఆ ఉత్పత్తి చేసే మొత్తం విద్యుత్తును ఓన్లీ డొమెస్టిక్ అండ్ కమర్షియల్ యూజ్‌కి ఇచ్చినా టోటల్‌గా ఎడ్జస్ట్ కావడం లేదు. అందువల్ల సమస్యలు వస్తున్నాయని తెలియచేస్తున్నాను. 9 గంటలు విద్యుచ్ఛక్తిని ఇస్తున్నప్పటికీ వినియోగం తగ్గడం లేదు. అందరూ మోటర్స్ వేసుకొని ఉన్న వాటర్‌ను లిఫ్ట్ చేసుకుంటున్నారు. 34 మిలియన్ యూనిట్స్ కంజూమ్ అవుతోంది. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. ఈనాడు రైతాంగానికి ఒక అదృష్టం, ఒక దురదృష్టం కలిగింది. అదృష్టం ఏమిటంటే రాష్ట్రం అంతటా వానలు పడి గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగింది. దురదృష్టం ఏమిటంటే నాగార్జునసాగర్‌లో, శ్రీశైలం క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు పడలేదు తత్ఫలితంగా రిజర్వాయర్లలో గత ముప్పది సంవత్సరాలుగా ఎన్నడూ లేనంత తక్కువ నీరు వచ్చింది. అందువల్ల పవర్ జనరేషన్ దెబ్బతిన్నది. నల్గొండ, గుంటూరు జిల్లాలలో నాగార్జునసాగర్ కెనాల్స్‌ను మూసివేయటం జరిగింది. కెనాల్స్ రిపేర్లు చేస్తున్నాము.

నేను ఇంతకుముందు చెప్పినట్లు అన్‌రిస్ట్రిక్టెడ్ అయితే మనకు 103 మిలియన్ యూనిట్స్ విద్యుచ్ఛక్తి కావాలి. రిస్ట్రిక్టెడ్ అయితే 93 మిలియన్ యూనిట్స్ కావాలి. అగ్రికల్చర్‌కు రిస్ట్రిక్టెడ్‌గా 9 గంటలు ఇచ్చి, డొమెస్టిక్ యూజ్‌కు 5 గంటలు పవర్ కట్ చేసి, హెచ్‌టికి 2000 కెవిఎ పైన వాడే పరిశ్రమలకు విద్యుత్ కోతను 40 నుండి 60 శాతానికి, 500 నుండి 2000 కెవిఎ పరిశ్రమలకు 30 నుండి 50 శాతం కోత, 75 నుండి 500 కెవిఎ విద్యుత్తును వాడే పరిశ్రమలకు 40 శాతం కోత విధించాం. మొత్తం లెక్క చూస్తే అగ్రికల్చర్‌కు 34 మిలియన్ యూనిట్స్ కేటాఇస్తున్నాము. డొమెస్టిక్ అండ్ అదర్ యూజ్‌కు 23 మిలియన్ యూనిట్స్ అవసరఉండగా, 5 గంటల పవర్ కట్ చేసి 20 మిలియన్ యూనిట్స్ ఇస్తున్నాము హెచ్‌టికి 14 ఎంయు కావలసి ఉండగా 40 శాతం పవర్ కట్ వల్ల 10 మిలియన్ యూనిట్ వాడుతున్నాము. ఎస్సెన్షియల్ సర్వీసెస్ అంటే రెల్వేస్, హాస్పిటల్స్ మొదలైన వాటికి 9 మిలియన్ యూనిట్స్ కావాలి. కనుక కంపల్సరీ 9 మిలియన్ యూనిట్స్ ఇస్తున్నాము. ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. ట్రాన్స్‌మిషన్ లాసెస్ సబ్ స్టేషన్స్‌లోని మెషీన్స్ ఆపరేట్ చేయడం కోసం 23 మెగావాట్ల విద్యుత్తు కావలసి ఉండగా కంపల్సరీ 23 మెగావాట్స్ ఇస్తున్నాము.

మనం అందరం ఆలోచించినట్లయితే అగ్రికల్చర్‌లో కట్ చేయలేము. డొమెస్టిక్ యూజ్‌ను అసలు కట్ చేయలేము. ఎస్సెన్షియల్ సర్వీసెస్‌కు కట్ చేయలేము. యాన్సిలరీస్‌కు కట్ చేయలేము. 93 మిలియన్ యూనిట్స్‌లో 10 మిలియన్ యూనిట్స్ వోతే 83 మిలియన్ యూనిట్స్ కమిట్ అయి ఉన్నాము. 10 మిలియన్ యూనిట్స్‌ను ఏమైనా చేయాలి. 40 శాతం పవర్‌కట్ హెచ్‌టి కంజూమర్స్‌కు పెట్టాము. మరో 20 శాతం పెంచినా మరొక 40 మిలియన్ యూనిట్స్ సేవ్ అవుతుంది. ఇది కన్సిడరేషన్‌తో పెట్టాము. ఆలోచిస్తున్నాము. అగ్రికల్చర్ విషయానికి వచ్చినప్పుడు అంధ్రప్రదేశ్‌లో 39.40 శాతం పవర్ ఉపయోగిస్తున్నాము. తమిళనాడులో 25.50

శాతం మాత్రమే అగ్రికల్చర్‌కు వాడుతున్నారు. కర్ణాటక వారు 36.30, మహారాష్ట్ర వారు 27 శాతం, వెస్ట్ బెంగాల్‌లో 7 శాతం, మధ్యప్రదేశ్‌లో 22.60 శాతం వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారనే విషయం మీకు తెలియజేసుకుంటున్నారు.

ఈ లెక్కన మనం జనరేట్ చేసే పవర్‌లో మేక్సిమం అగ్రికల్చర్‌కే వాడున్నట్లుగా తెలుస్తుంది. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూసినప్పుడు ఈనాడు మన రాష్ట్రంలో 16.5 లక్షల పంప్ సెట్స్ ఉన్నాయి. ఒక పంప్‌సెట్ ద్వారా 4 ఎకరాల భూమికి నీరు అందుతుందనుకుంటే ఖరీఫ్ సీజన్‌లో 65 లక్షల ఎకరాలు, రబీ సీజన్‌లో 49 లక్షల ఎకరాలు, కరెంట్ ఉపయోగించుకొని పంట పండిస్తున్నాం. ఈ రోజు విద్యుత్ ఉత్పత్తి తక్కువ కావడానికి గల కారణాల గురించి చాలా మంది చెప్పారు. నేను దానికి రెండు, మూడు కారణాలు చెప్పడం జరిగింది. మనం థర్మల్ విద్యుత్‌ను 45 నుంచి 55 శాతం ఉపయోగించుకొంటున్నాం. నాగార్జునసాగర్‌లో వాటర్ లేనందువల్ల అన్ని యూనిట్స్ క్లోజ్ చేశాం. అదే మాదిరిగా ఎన్.టి.పి.సి. విషయం గురించి కూడ మీకు తెలియాలి. మనకు రావలసిన షేర్ వాళ్లు మనకిస్తున్నారు. ఆ షేరే కాకుండా, పి.ఎల్.ఎఫ్. 70 శాతం వరకు ఉండేటట్లు వారు ఆపరేట్ చేస్తున్నారు. వాళ్లకు ఇచ్చిన కోల్ లింకేజ్ కూడ 70 శాతం వరకు ఉండేటట్లు ఇవ్వడం జరిగింది. వారికి అడిషనల్‌గా కోల్ కావాలంటే, మన సింగరేణి కాలరీస్ నుండి ఇవ్వమని చెపుతున్నారు. ఆ విధంగా మనం సప్లయ్ చేస్తే,

వారు జనరేట్ చేసి, తమిళనాడు, మహారాష్ట్రాలతో బాటు మనకూ భాగం ఇస్తారు. ఒక్క ఎన్.టి.పి.సి వల్లే కాకుండా, నైవేలి వంటి ప్రాజెక్టులను కూడ కలుపుకొని, ఆ అధిక షేర్ వస్తుంది. అందుకనే ఈ మధ్యకాలంలో మనం కోల్ ఇవ్వకపోవడం వల్ల 700 మెగావాట్స్ యూనిట్స్‌ను వారు క్లోజ్ చేసుకొన్నారు. ఈరోజు కనీసం టన్నుకు 200 రూపాయలు ఎక్కువ ఇవ్వమని కేంద్రానికి వ్రాస్తే వారు దానికి ఒప్పుకోలేదు. కోల్ మినిస్టర్ గారు ఒప్పుకొన్నారు కానీ, ఎనర్జీ మినిస్టర్ ఒప్పుకోలేదు. ఈ క్రైసిస్ చూసిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనైనా పవర్ జనరేషన్ చేసి తీరాలనే ఉద్దేశ్యంతోనే ఒరిజనల్‌గా 24,000 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉంటే, ఈ రోజు 31, 32 వేల మెట్రిక్ టన్నుల బొగ్గును సప్లయ్ చేసి పి.ఎల్ ఎఫ్. 85 నుండి 87 వరకు వెళ్లాము. నిన్న, మొన్న గనుక మీరు ఆలోచించినట్లయితే, 850 మెగావాట్‌లు డ్రా చేస్తే, ఈ రోజు 1200 మెగావాట్స్ డ్రా చేస్తున్నాం. అందులోనే సుమారుగా 5, 6 మిలియన్ యూనిట్స్ డ్రా చేసుకొంటున్నాం. ముద్దనూరు గురించి చాల మంది పెద్దలు చెప్పారు. అక్కడ 210×2 మెగావాట్‌ల సామర్థ్యం గల యూనిట్స్‌ను ఇనాగరేట్ చేయడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, బాయిలర్స్‌లో టెక్నికల్ ప్రాబ్లమ్స్ రావడం వల్ల బ్రేక్ డౌన్ అయింది. నిన్ననే రిపేర్ చేసి, ఈవెనింగ్‌కల్లా సింక్రోనైజ్ చేశాం. అక్కడ ఇప్పుడు 360 మెగావాట్‌ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. అది రానురాను 400 వరకు పోనుంది.

అదే విధంగా, శ్రీశైలం చూసినట్లయితే, దాని వాటర్ లెవెల్ 865 అడుగులు ఉండేటట్లు చర్యలు తీసుకొంటున్నాం. కొంతమంది చెప్పారు. తమిళనాడు గురించి ఆలోచించకండి, ముందు మన పంటలు కాపాడమని చెప్పి చాలామంది చెప్పారు. టెక్నికల్‌గా సోమశిల వరకు నీళ్లు పోవాలంటే, శ్రీశైలంలో ఆ లెవెల్ మెయిన్‌టెయిన్ చేయాలి. అందువల్ల డిసెంబరు నెలనుండి

జనవరి 1వ తేదీ వరకు ఆ లెవెల్ మెయిన్‌టెయిన్ చేయాలని చెప్పి అనుకోవడం జరిగింది. దానివల్ల కూడ పవర్ జనరేట్ చేయలేకపోతున్నాం. ఇక నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయానికి వస్తే, నల్గొండ, గుంటూరు కాలువలు కట్టేశాం. కృష్ణా డెల్టాకు మాత్రమే వాటర్ ఇచ్చాం. అది కూడ ఎందుకు ఇస్తున్నాం అంటే వి.టి.పి.ఎస్.లో పవర్ జనరేట్ చేసుకోవాలని చెప్పి, వాటర్ రిలీజ్ చేయడం జరిగింది. ఇంతకుముందు రెండు యూనిట్స్ నడిచేవి. ఎమర్జెన్సీలో రన్ చేయడంకోసం మూడవ యూనిట్‌ను కూడ రన్ చేస్తున్నాం. ఏదైనా, కొంత వాటర్ స్పిల్ ఓవర్ అయి, సముద్రంలోకి పోతున్నది.

ఈ రెండున్నర నెలల్లో 9 గంటలకు తగ్గకుండా విద్యుత్ ఇవ్వగలిగాం. కానీ ఇటీవల 15 రోజులుగా, అనుకోని పరిణామలవల్ల కొంత దెబ్బతిన్న మాట వాస్తవమే. అయితే వాటన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం వాటి రిజల్ట్ ఒకసారి ఆలోచిస్తే, ఈ విధంగా ఉన్నాయి. 1.12.1995వ తేదీన 80.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ చేశాం 2వ తేదీన 80.7, 3వ తేదీన 61.5, 4వ తేదీన 79.4, 5వ తేదీన 80.7, 6వ తేదీన 79.5, 7వ తేదీన 79.5, 8వ తేదీన 81.5, 9వ తేదీన 87.9, 10వ తేదీన 87.1, 11వ తేదీన 84.5, 12వ తేదీన 81.6, 13వ తేదీన 80.5, 14వ తేదీన 78.0, 15వ తేదీన 79.9, 16వ తేదీన 83.6, 17వ తేదీన 87.0, నిన్న (18వ తేదిన) 89.5 మిలియన్ యూనిట్స్ విద్యుత్ జనరేట్ చేశాం ఈ విధంగా ఫ్రీక్వెన్సీ ఎక్కడయితే పడిపోయిందో అప్పుడు ఆఫ్ లోడ్ చేయకపోతే మొత్తం గ్రిడ్ స్లిప్ అయ్యే ప్రమాదం ఉంది దానికొరకు అక్కడ కొన్ని చర్యలు తీసుకోవడంవల్ల కొన్ని ఇంటరప్షన్స్ వచ్చాయి. అంతేకాకుండా 132 33/11 కె.వి. సబ్-స్టేషన్స్‌లోని ఫీడర్స్‌లో చాలా సమస్యలు వచ్చాయి. అయితే రెండు రోజుల నుండి చాల ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోవడం జరిగింది. వీలైనంతవరకు 9 గంటలు తక్కువ కాకుండా ఇస్తున్నాం.

ఫ్రీక్వెన్సీ ఎక్కడయితే పడిపోయిందో అప్పుడు ఆఫ్ లోడ్ చేయకపోతే మొత్తం గ్రిడ్ స్లిప్ అయ్యే ప్రమాదం ఉంది దానికొరకు అక్కడ కొన్ని చర్యలు తీసుకోవడంవల్ల కొన్ని ఇంటరప్షన్స్ వచ్చాయి.

ఎక్కడైనా 33/11 కె.వి. సబ్-స్టేషన్స్‌లో సమస్యలు వచ్చి, ప్రాబ్లమ్స్ వచ్చినా బై అండ్ లార్జ్ నేను అన్ని జిల్లాలకు కరెంట్ ఇవ్వగలుగుతున్నానని మీకు తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా మీరు ఎఫిషియన్సీ గనుక చూసినట్లయితే వి.టి.పి.ఎస్ లోని ఫస్ట్ యూనిట్‌లోని మొత్తం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో 97.8 శాతం సాధించాం. రెండవ యూనిట్‌లో 78, మూడవ యూనిట్‌లో 101.4 శాతం సాధించడం జరిగింది. అదే విధంగా కె.టి.పి.ఎస్.లో 48 శాతం ఉత్పత్తి ఎప్పుడూ క్రాస్ కాలేదు. కానీ, ఈ సంవత్సరం 75.2 శాతం యూనిట్-ఎలో, యూనిట్-బిలో 45.5 మరియు యూనిట్-సిలో 54 శాతం సాధించడం జరిగింది. దానిని ఇంకా ఇంప్రూవ్ చేయాలని ప్రయత్నిస్తున్నాం.

అదే విధంగా ముద్దనూరులో కూడ 420 మెగావాట్ల మ్యాగ్జిమం ఎఫిషియంట్‌గా రన్ చేయగలమో అంతవరకు ఉత్పత్తి చేయాలని మేము ప్లాన్ చేసున్నాం. అదే మాదిరిగా కోల్

విషయానికి వస్తే, నేను ఇంతకుముందే చెప్పాను. మనకు కొన్ని సమస్యలున్నాయి ఒక్క వి టి పి ఎస్ కే నాలుగున్నర ర్యాక్‌లు ప్రతి రోజూ కావాలి. నేను ఇటీవల మంత్రితో మాట్లాడాను. ప్రతి రోజు ఆరు ర్యాక్‌లు ఇస్తామన్నారు. ఇంతవరకు ముద్దనూరు విషయంలో మనకు టి2-అవి లేకుండా ఉంది. ఈ రోజు సింగరేణి కాలరీస్ నుండి ముద్దనూరుకు రెండు ర్యాక్‌లు పర్ డే ఇస్తున్నారు. దానివల్ల కె.టి.పి.ఎస్.లో 1,17,317 మెట్రిక్ టన్నుల కోల్ ఉంది. వి.టి.పి.ఎస్.లో ఈ రోజు ఆరు ర్యాక్‌లు వచ్చినప్పటికీ 1,07,121 టన్నుల బొగ్గు మాత్రమే స్టాక్ ఉంది కాబటి ఒక్క ర్యాక్ రాకపోయినా జనరేషన్ పడిపోయే ప్రమాదం ఉంది. అదే మాదిరిగా, ఆర్.టి.పి.సి.కి ప్రతి రోజు 5 వేల మెగావాట్ల బొగ్గు, కావలసి వస్తే, 15,386 టన్నులు అంటే మూడు రోజులకు సరిపడ బొగ్గు మాత్రమే స్టాక్ ఉంది ఆర్.టి.పి.సి.లో 5,721 మెగావాట్లు, ఎన్.టి.ఎస్.లో 2,700 మెగావాట్ల స్టాక్ ఉంది. ఈ విషయంలో కూడ మళ్లీ కేంద్ర మంత్రితో మాట్లాడటం జరిగింది. రేపు కూడ నేను కలుస్తాను. ఇంకొక ర్యాక్ కనుక మనకు ఇచ్చినట్లయితే, సింగరేణి కాలరీస్ నుండి వి.టి.పి.ఎస్.కు అడిషనల్‌గా ఒక ర్యాక్ తీసుకొని, ముద్దనూరు నుండి సింగరేణి వరకు కూడా పెటుకొని, మనం బఫర్ బిల్డప్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

రోడ్ ట్రాన్స్‌పోర్టు విషయానికి వస్తే, ఎన్ని లారీలు తోలగలమో అంతవరకు బఫర్ బిల్డప్ చేయమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం. మన దగ్గర ఉన్న రిసోర్సెస్ అన్నిటినీ ఉపయోగించుకొని, ఎంత మ్యాగ్జిమమ్ ఉత్పత్తి చేయగలిగితే అంతవరకు జనరేట్ చేయడానికి ప్రికాషన్స్ తీసుకొంటున్నాం. అదే మాదిరిగా ఇంకొక విషయం మీకు చెప్పాలి. మనం బయట రాష్ట్రాల నుండి మ్యాగ్జిమమ్ 250 మెగావాట్లు మాత్రమే తెచ్చుకొనే అవకాశం ఉంది. ఎందుకంటే ట్రాన్స్‌మిషన్ లైన్స్ లేవు. ఇటీవలనే నేను ఒరిస్సా ముఖ్యమంత్రితో మాట్లాడితే, ఆయన 250 మెగావాట్లు ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. బలిమెల (అప్పర్ సీలేర్) నుండి 150 మెగావాట్లు తెచ్చుకొనేందుకు ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఉన్నాయి. 145 మెగావాట్లు, వరకు మనం డ్రా చేసుకొన్నాం. మిగిలినది డ్రా చేసుకోవాలంటే ఒరిస్సా నుండి మధ్యప్రదేశ్‌లోని గ్రిడ్‌కు వెళ్లుతుంది కాబట్టి, అక్కడ నుండి మన ఆంధ్రప్రదేశ్‌కు రావాలి. మధ్యప్రదేశ్‌లోని బర్‌సూరు నుండి ఆ కరెంట్ లోయర్ సీలేరుకు 100 మెగావాట్ల వస్తుంది. ఈ 100 మెగావాట్ల సప్లయ్ గురించి నేను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో మాట్లాడితే, ఆయన ఒప్పుకొన్నారు, కాని అక్కడి అధికారులు మాత్రం మాకే డిమాండ్ ఉంది పీక్ అవర్స్‌లో కాబట్టి ఇవ్వలేం అని చెబుతున్నారు.

నేను మళ్ళీ వారితో మాట్లాడతాను. మనకు 250 మెగావాట్ల పవర్ ఫర్ డే తప్పక వస్తుంది. అయితే వాళ్లు పీక్ అవర్స్‌లో ఇవ్వరు మిగతా టైమ్‌లో ఇస్తారు. అదే మాదిరిగా ఎన్.టి.పి.సి.కి సింగరేణి కాలరీస్ ద్వారా టన్నుకు 200 రూ.ల చొప్పున బొగ్గు ఇస్తే, మనకు 13 కోట్ల రూ.లు నష్టం వస్తుంది. 13 కోట్ల రూ.లు నష్టం వచ్చినప్పటికీ, కావాలంటే గవర్నమెంట్ నుండి సబ్సిడీ ఇచ్చుకొందాం. మనం క్రైసిస్‌లో ఉన్నాం. దానిని ఎట్లా అయినా సాధించాలంటే సింగరేణిలో ఒక యూనిట్‌ను పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌కు డెడికేట్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాం. అది గనుక ఇచ్చినట్లయితే ఆ కోల్ మొత్తం మనమే ఉపయోగించుకొని, విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. అదే మాదిరిగా, చాలా

మంది ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి, డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడారు. ఈ సంవత్సరం 14,500 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చే కార్యక్రమం పెట్టుకొన్నాం. 1984 సంవత్సరంనుండి ఇంత భారీ మొత్తంలో ఎప్పుడూ ఇచ్చిన సందర్భాల్లేవు. ఈ నెలాఖరుకల్లా 500 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వగలుగుతామని మీకు తెలియచేసుకొంటున్నాను. మనం ఇంకా కొంత కష్టపడినట్లయితే, 2000 ట్రాన్స్‌ఫార్మర్స్ కూడ వచ్చే అవకాశం ఉంది. మార్చిలోపల మాక్జిమం ఒక పదివేల ట్రాన్స్‌ఫార్మర్ల వరకూ మీట్ చేయగలుగుతాం. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో మొన్ననే ఒక డెసిషన్ తీసుకోవడం జరిగింది. చాలా మంది కండక్టర్స్ కావాలని, ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలని అడిగారు. ఇప్పుడున్న స్టాండింగ్ క్రాప్‌ను కాపాడు కోవలసిన బాధ్యత మనమీద ఉంది. వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లను వచ్చినట్లు ఏయే జిల్లాలలో రోలింగ్ స్టాక్ లేదో, ఏయే జిల్లాలలో హెవీ కన్‌సంప్షన్ ఉందో వారికి పంపిస్తున్నాం.

రోజుకి 50 ట్రాన్స్‌ఫార్మర్లు వస్తున్నాయి. వాటిని ఒక్కొక్క జిల్లాకు పంపిస్తున్నాం. ట్రాన్స్‌ఫార్మర్లను గంటలలోపే బాగు చేయాలని ఆదేశించడం జరిగింది. ఇదివరకు చాలా ఆలస్యం జరిగేది. కొంత ఇన్‌ఫర్‌మేషన్ వచ్చింది. ఏలూరు నుంచి తెప్పించిన సమాచారం ప్రకారం 72 గంటలలో ట్రాన్స్‌ఫార్మర్లను రిప్లేస్ చేస్తున్నామని చెప్పారు. విజయవాడలో 48 గంటలలోను, గుంటూరులో 72 గంటలలోను రీప్లేస్ చేస్తున్నారని సమాచారం వచ్చింది. డబ్బులు లేవంటే, అవసరమైతే సర్వీసు సెంటర్స్ పెట్టుకుని చేయమని ఎస్.ఇ.లకు డబ్బులు ఇవ్వడం జరిగింది. అవసరమైతే వేరే గ్రాంట్సు కింద ఖర్చు పెట్టి రీయింబర్సు అడగమని కలెక్టర్సుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. నా ఉద్దేశం, రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకుని ఎక్కడైతే సమస్య వచ్చిందో ఆ ట్రాన్స్‌ఫార్మర్స్ ఆ రోజు సాయంత్రానికో, లేక రోజున్నరలోపునో మార్చగలిగితే చాలావరకు ఉపయోగంగా ఉంటుందని కొన్నిచోట్ల ఆయిల్ లేదని, ఫీజులు లేవని చెప్పడం జరిగింది. నేను కోరేది, మీ ఎం.ఎల్.ఏ.లందరూ సబ్‌స్టేషన్ కమిటీలో ఛైర్మన్లే దయచేసి, ఆర్డర్సు కావాలంటే కాపీ ఇస్తాం. రేపు పంపిస్తాం. ఈ ఆర్డర్సు పట్టుకుని మీ మీ నియోజకవర్గాలలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే, వాళ్లు చేయకపోతే, మీరు ఈ ఆర్డర్సు చూపించి చేయించుకోవాలలి.

అవసమైతే రిప్లేస్ చేయించాలి. ఎవరైనా అధికారులు కోఆపరేట్ చేయక పోతే, వారితో మాట్లాడి కోఆపరేట్ చేయించండి. 14 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తున్నాం. ఏయే జిల్లాకు ఎన్ని ఇస్తున్నామో కూడా లెక్క చెప్పగలం. ప్రతినెలా 2000 లేక 2500 వస్తాయి. అంతకంటే ఉత్పత్తి సామర్థ్యం కూడా లేదు. మీరు కూడా కోఅపరేట్ చేస్తే, క్వాలిటీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఉంటే ఆ రేటుకి తీసుకుంటాం ప్రాబ్లం కూడా లేదు. మీరు కూడా ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వండి. మాగ్జిమం ఉండే ట్రాన్స్‌ఫార్మర్స్ అన్నింటినీ వినియోగించాలని చూస్తున్నాం. అదే మాదిరిగా, 132 కె.వి. సబ్‌స్టేషన్స్‌కు సంబంధించి ప్రతిరోజూ నాకు ఉదయం ఇన్‌ఫర్ మేషన్ వస్తుంది. రాష్ట్రంలో ఉన్న 132 కె.వి. సబ్‌స్టేషన్స్ అన్నింటి గురించి, ఇంటరప్షన్స్ ఎప్పుడెప్పుడు వచ్చాయో, వాటిని ఏ విధంగా కాంపెన్‌సేట్ చేశారో, టోటల్ ఇన్‌ఫర్ మేషన్ నాకు పెట్టమన్నాను. అదే మాదిరిగా 33 కె.వి. సబ్‌స్టేషన్స్ జిల్లాలవారీగా ఉండేవి ఏ విధంగా పవర్ సప్లయి చేస్తున్నారో, రోజుకి 9 గంటలు ఇచ్చారో, లేదో సమాచారం తెప్పిస్తున్నాం. 11 కె వి. ఎక్కడైనా ఫెయిల్ అయితే అల్టర్‌నేట్

పవర్ ఇచ్చారో లేదో ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వమన్నాను. టోటల్‌గా ప్రతిరోజు ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకుని, ఎక్కడైనా రాష్ట్రంలో ఫెయిల్ అయితే ఆ రాత్రికి గాని, మార్నింగ్‌కి గాని సబ్‌స్టిట్యూట్ చేస్తున్నాం. మీ నియోజకవర్గంలో ఇన్‌ఫర్‌మేషనుంటే పాసాన్ చేయండి, నేను క్రాస్‌చెక్ చేసుకోడానికి అది ఉపయోగపడుతుంది. రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను మాగ్జిమం పెట్టిస్తున్నాం వాటికి అవసరమైన రిపేర్స్‌కు ఫండ్సు ప్రొవైడ్ చేశాం. కలెక్టర్స్‌ను ఆధరైజ్ చేశాం. నియోజకవర్గాలలో మీరు మానిటర్ చేస్తే, కలెక్టరును, ఎస్.ఇ.ని ప్రతిరోజు మానిటర్ చేయమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. స్టేట్ లెవెల్‌లో కమిటీ పెట్టి సి.ఇ.ని అదే మాదిరిగా మెంబర్, జనరేషన్‌ను, మెంబర్ డిస్ట్రిబ్యూషన్‌ను, మెంబర్ సెక్రటరీని, మెంబర్స్‌ను పెట్టి ప్రతిరోజు రాష్ట్ర పరిస్థితి మానిటర్ చేస్తున్నాం. అంతేకాకుండా నేను క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఏ జిల్లాకు ఎంతెంత పవర్ ఇచ్చామో మానిటర్ చేస్తున్నాం. కొన్ని కొన్ని జిల్లాలకు మాగ్జిమం పవర్ ఇస్తున్నారని కొన్నిటికి ఇవ్వలేదంటారని, ఎన్ని మిలియన్ యూనిట్స్ వాళ్ళు కన్‌స్యూం చేస్తున్నారో లెక్కలు తెప్పించార ఉదాహరణకు, శ్రీకాకుళం జిల్లాకు ఈ 16వ తేదీన 0.66 మిలియన్ యూనిట్స్, 17వ తేదీన 0.62 18వ తేదీన 0.56 మిలియన్ యూనిట్స్ ఇచ్చాం ఈ వేరియేషన్స్ కూడా తీసుకుని ఒకవేళ ఏ జిల్లాకైనా తక్కువ వస్తే కూడా దానిని సెట్ చేస్తున్నాం. ఈ ఇన్‌ఫర్‌మేషన్ ఎందుకిస్తున్నామంటే, సబ్‌స్టేషన్స్ కాకుండా జిల్లాల వారీగా, ప్రతిరోజు ప్రతివారం ఎన్ని మిలియన్ యూనిట్లు వినియోగించుకున్నారో, ఫర్ ఏ పిరియడ్ ఆఫ్ టైమ్ వాడుకున్న పవర్ వివరాలను మెటిక్యులస్‌గా మానిటర్ చేసున్నాం.

అదే మాదిరిగా, ఈ రోజు కొందరు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. ఓవైటి పద్ధతి రద్దు పెండింగ్ పెట్టాలని సజెషన్స్ ఇచ్చారు. నేను తెలియచేసేదేమంటే అందరు సభ్యులూ కావాలనుకుంటే, అవసరమైతే పెట్టుకోవచ్చు. కానీ అందరూ ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టించుకుని, అందరికీ పవర్ కావాలంటే ఇచ్చే పరిస్థితి లేదు.కండక్టర్సు, ట్రాన్స్‌ఫార్మర్స్ యాడ్ చేసి వాళ్లు మెషిన్సు పెట్టి అడిషనల్ ఆయకట్టు వేస్తే మనకు వచ్చే పవర్ తక్కువగా ఉంది.

ఇంత కంటే కుడా ఏమీ చేయలేము. ఇప్పుడు వేసుకున్న పంటని కూడా కాపాడుకోలేం. ఈ విషయంలో ఆలోచించి, ఫ్యూచర్‌లో కావాలనుకుంటే చేసుకోవచ్చు కానీ, ఇప్పుడు అడిషనల్ లోడును పెంచకుండా ఉంటె మంచిదని, దీనిమీద ఆలోచించాలని తెలియచేసుకుంటున్నాను. ఇంతకు ముందు నేను చెప్పినట్లు 200 కె.వి. పైన 40 నుంచి 60 శాతం పవర్ కట్ పెట్టాలని ఆలోచిస్తున్నాం 501 నుంచి 2000 కె.వి. వరకు 30 నుంచి 50 శాతానికి పెంచాలని ఆలోచిస్తున్నాం. అలాగే 75 నుంచి 500 కె.వి. వరకూ 40 శాతం పవరకట్ పెట్టాలని ఆలోచిస్తున్నాం అది ఇంకా ప్రకటించలేదు, ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది. రాజిరెడ్డి గారు మాట్లాడుతూ షాపు అన్నీ క్లోజ్ చేస్తున్నారని చెప్పారు. క్లోజ్ చేస్తారని నేను చెప్పలేదు. ఆల్బర్‌నేట్ సజెషన్సులో మీకు ఇచ్చాం. ఎందుకంటే 6 నుంచి 10 గంటల టైములో పీక్‌లోడ్ ఉంది, కనీసం అరగంటో, ఒక గంటో పవర్ కట్ చేయకపోతే మొత్తం పవర్‌కు ఇబ్బంది వస్తుందని సజెషన్సులో ఇది కూడా ఒకటి ఇచ్చాం స్ట్రీట్ లైట్స్ ఆల్టర్‌నేట్‌గా చేస్తే బాగుంటుందని కొంతమంది సజెస్ట్ చేశారు. కొంతమంది తెల్లవారాక 10 గంటల వేళ కూడా లైట్సు ఉన్నాయని, యాక్షను తీసుకోమని

అన్నారు. మీకందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. 'సేవ్ ఎనర్జీ కాంపైన్' అందరూ చేయాలి. మీ ఇళ్లల్లోనూ పాటించాలని కోరుతున్నాను.

ప్రజాప్రతినిధులం మనం మాట్లాడితే, అందరిచేత ఎనర్జీ సేవ్ చేయించగలిగితే, అది ఒక కనస్ట్రక్టివ్ పర్పస్‌కి రైతాంగానికి ఉపయోగపడుతుంది. తర్వాత, ఇల్యూమినేషన్‌ని కూడా స్టాప్ చేయడం జరిగింది. డెకరేటివ్ లైటింగ్స్‌ని బంద్ చేయాలని కూడా కోరుతున్నాను. దీనిమీద సజెషన్స్ తీసుకుంటున్నాం. ఇల్లీగల్ కనెక్షన్స్ ఉన్నాయని, అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయని, వాటిని రెగ్యులర్ చేయాలని కోరారు. డిపార్టుమెంటు అసమర్థత అని బ్లేమ్ చేశారు. ఒప్పుకుంటాను. అయితే, మీరందరూ సహకరించకపోతే ఆ పనిని గవర్నమెంటు ఒక్కటే చేయలేదు. ఈ రోజు చూస్తున్నాం. ఏ చిన్న ఇష్యూ జరిగినా మనం పోయి రెచ్చగొడుతున్నాం. అలాంటి సందర్భాలలో కనస్ట్రక్టివ్‌గా ఆలోచించకుండా గవర్నమెంటు ఒక్కటే చేయాలంటే, బ్లేమ్ అంతా ప్రభుత్వమే తీసుకోవాలంటే అది కరెక్ట్ కాదు. రైతులు బాధలలో ఉన్నారు. మళ్లీ ఇల్లీగల్ అని పెరికేస్తే చాలా సమస్యలు వస్తాయి. ఒకటి మాత్రం స్పష్టం చేయదలచుకున్నాను. ఈ ఇల్లీగల్, అనాథరైజ్డ్ కనెక్షన్సును లీగలైజు చేయాలి. దానికి సభ్యులు కూడా సహకరించాలి. మన సభ్యులు కంటిన్యూగా 9 గంటలు పవర్ యిస్తే బాగుంటుందని చెప్పారు. అయితే మీరందరూ ఒప్పుకుంటే నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను. దీనివలన లాభనష్టాలు ఉన్నాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఒక ఫీడర్ ఆల్టర్‌నేటివ్‌గా రాత్రి 11 నుండి ఉదయం 8 వరకు రెండవ ఫీడర్. ఇలా ఒకవారం ఒకరికి, రెండవవారం ఇంకొకరికి ఇవ్వవచ్చు. దీనికంటే వేరేమార్గం లేదు. మనం ఇంతకంటే చేయగలిగింది లేదు. లేకపోతే ఇప్పుడు ఉండే సిస్టం కంటిన్యూచేయడం అంటే ఆరు ప్లస్ మూడు గంటలు చేయడం తప్ప వేరే మార్గం లేదని తెలియచేస్తున్నాను. ఈసారి రిపీట్ చేస్తున్నారు. సీరియస్‌గా ఆలోచించండి. 5 నుండి 11 వరకు, మరల రాత్రి 2 నుండి 11 వరకు రొటేషన్ పద్ధతిలో ఇవ్వడం జరుగుతుంది. ఉదయం 8 నుండి సాయంత్రం 5 వరకూ కంటిన్యూగా, రాత్రి 11 నుండి ఉదయం 8 వరకు కంటిన్యూగా ఇవ్వాలని అనుకొన్నాము. అయితే ఈ రెండు స్లాట్స్ వారానికి ఒకసారి రొటేషన్ పద్ధతిగా మారుతుంది. దీనికి మీరంతా ఒప్పుకుంటే ఇంప్లిమెంట్ చేస్తాం. దీనికంటే మార్గం లేదు. కంటిన్యూగా వస్తుంది.

శ్రీ వంకా సత్యనారాయణ: అధ్యక్షా, రైతులు తెల్లవార్లూ పొలాల్లో ఉండవలసి వస్తోంది. రైతాంగానికి ఇబ్బందిలేకుండా చూడాలి. ఆలోచించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: సత్యనారాయణగారూ, మనకుండే పవర్ సాయంత్రం 6 నుండి 10 వరకూ డొమెస్టిక్‌కు వెళ్లిపోతుంది. మిగిలిన సమయం ఆల్టర్నేటివ్‌గా మనం ఇస్తున్నాము. ముందుగా ఉండే సిస్టం ప్రకారం పగలు రాత్రి ఇచ్చాము. ఇప్పుడు పగలు ఒకటి, రాత్రి ఒకటి ప్లాన్‌గా తీసుకొని రొటేషన్ పద్ధతిగా వారానికి ఒక ప్లాన్ మారుస్తున్నాము. ఇది మాగ్జిమం చేయగలిగిన పని వద్దు అనుకుంటే ఇప్పుడు ఉండే సిస్టమే ఉంటుంది. ఎవరికీ ఏమీ బాధ లేదు. అధ్యక్షా, మళ్లీ ఫ్లోర్ లీడర్స్ అందరూ సాయంత్రం 4. 00 గంటలకు కలుస్తున్నారు. మళ్లీ అలోచించండి. మీరు చెప్పగలిగితే, మీ సజెషన్స్ తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఒకరికి 11 నుండి, మరొకరికి 2 నుండి 6 గంటలవరకు, మరల సాయంత్రం 5 నుండి 11 వరకు వేరొకరికి, 11 నుండి 3 వరకు ఇవ్వండి. దీనివలన ఒకరికి 9 గంటలు మరొకరికి ఆరు ప్లస్ 3, 9 గంటలు వస్తుంది. దీనిని రొటేట్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎక్కువగా కన్‌ఫ్యూజ్ చేయడం కరెక్టు కాదు. రెండు ఆల్టర్‌నేటివ్‌లు వర్కవుట్ చేశాము. ఇది బాగుంటే దీనిపై సూచనలు చేయండి. లేకపోతే సాయంత్రం ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్‌లో చెబితే పైనలైజ్ చేస్తాము లేకపోతే మేము ఇచ్చిన ప్రకారమే డిసైడ్ చేస్తాము. ఎంత ఎనర్జీ ఉంటుందో నోటిఫై చేస్తాము. జిల్లాలలో మీరు ఇంకా పొదుపుచర్యలు తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి: మీరు 5 గంటలు డొమెస్టిక్‌కు అంటూ 10 గంటలు తీసి వేస్తున్నారు. 14 గంటలు అగ్రికల్చర్‌కు అంటూ 15 గంటలు తీసివేస్తున్నారు. మీరు చెప్పిన మాట మీద ఆఫీసర్స్ నిలబడడం లేదు.

ఎవరినయినా సరే ప్రజలు స్క్రూటినైజ్ చేస్తారు. మిమ్ములను గానీ, మమ్ములను గానీ, మనం ఏమి అర్న్ చేసినా అక్కడ తెలుస్తుంది. మళ్లీ ఎలక్షన్ వస్తోంది. మీ పెర్‌ఫార్మెన్స్, మా పెర్‌ఫార్మెన్స్, ఇంకొకరి పెర్‌ఫార్మెన్స్ వాళ్లు డిసైడ్ చేస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: జనార్ధనరెడ్డిగారూ, ఈ రాష్ట్రాన్ని సుమారు ఎంతో కాలం కాంగ్రెస్ పార్టీనే పరిపాలించింది. మేము వచ్చి మూడు నెలలు అయింది. ఇంతకు మునుపు 26 సీట్లు వచ్చాయని తమరే ఒప్పుకున్నారు. ఎవరినయినా సరే ప్రజలు స్క్రూటినైజ్ చేస్తారు. మిమ్ములను గానీ, మమ్ములను గానీ, మనం ఏమి అర్న్ చేసినా అక్కడ తెలుస్తుంది. మళ్లీ ఎలక్షన్ వస్తోంది. మీ పెర్‌ఫార్మెన్స్, మా పెర్‌ఫార్మెన్స్, ఇంకొకరి పెర్‌ఫార్మెన్స్ వాళ్లు డిసైడ్ చేస్తారు. ఏమీ తొందర లేదు. టోటల్‌గా నేను చెప్పిన టైమ్ ప్రకారమే ఇస్తున్నానని చెప్పడం లేదు. ప్రయత్నం చేస్తున్నాము. ప్రతిరోజూ రెవ్యూ చేస్తున్నాము. రోజుకు గంట తక్కువ కాకుండా రెవ్యూ చేస్తూ, పేపర్‌కు ఇస్తున్నాము. ప్రజలకు తెలియజేస్తున్నాము. రేపటి నుండి రెండు, మూడు రోజులకు ఒకసారి ఎంత జనరేట్ చేశాము? ఎంత డిస్ట్రిబ్యూట్ చేశాము? ఏయే జిల్లాలకు ఇచ్చామనే వివరాలు ప్రజలకు ఇస్తాను. మీకు కూడా ఒక కాపీ ఇస్తాను. నాకు ఏమీ బాధ లేదు.

ఇక పవర్ జనరేషన్‌పై కూడా కొన్ని సూచనలు చేశారు. రాఘవరెడ్డి గారు మాట్లాడుతూ, ఏఏ స్టేషన్లు ఎప్పుడు వస్తాయని అడిగారు. జేగురుపాడు పవర్ ప్రాజెక్టు మే 96కు మొదట వస్తుంది. రెండవ యూనిట్ 138 ఎం.వి. ఆగస్టు 96కు వస్తుంది. కాకినాడ పవర్ స్పెక్ట్రం గ్యాస్ ఆధారంగా నడిచే 95 ఎం.వి. మొదటిది యూనిట్ సెప్టెంబరు 96 నాటికి. రెండవ యూనిట్ డిసెంబరు 96కు వస్తుంది. ఇక రాయలసీమ యూనిట్ 11 నవంబరు 95కు వస్తుంది. ఇది కమెన్స్ చేశామని తెలియజేస్తున్నాను. కె.టి.పి.సి. స్టేజ్ 4లో యూనిట్-1 200 ఎం.వి. సెప్టెంబరు 96 వరకు వస్తుంది. విండ్‌పవర్ 90 ఎం.వి. డిసెంబరు 96 నాటికి వస్తుంది. మినీ హైడల్ 21.25 ఎం.వి.

డిసెంబరు 96 నాటికి వస్తుంది. కో జనరేషన్ 43.5 ఎం.వి. ప్లాన్ చేస్తున్నాము. ఇది డిసెంబరు 96 వరకు వస్తుంది. కెపాసిటీని బట్టి ప్లాన్ చేస్తున్నాము. జూలై 96 కెపాసిటీని బట్టి 50 ఎం.వి. పవర్ సేవ్ చేయాలని నిర్ణయించాము. అది కూడా ఫైనలైజ్ చేస్తున్నాము. కె.టి.పి.ఎస్ ఇంప్రూవ్‌మెంట్ చేస్తూ, ప్లాంట్ లోడ్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. 100 ఎం.వి. పెరగాలి. ఇప్పటికి 60 నుండి 70కి పెంచాము. వచ్చే సంవత్సరం చివరి నాటికి 100 ఎం.వి. పెరుగుతుంది. విజ్జేశ్వరం గ్యాస్‌తో 20 ఎం.వి. ప్లాన్ చేస్తున్నాము. ఇది డిసెంబరు 96 వరకూ వస్తుంది.

మన పవర్‌ప్లాను డిసెంబరు 96 వరకూ ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయాలని అనుకొంటున్నాము. దీనిపై ఇంకా ఎక్కువ అప్లికేషన్స్ వస్తున్నాయి. మొత్తం 210 ఎం.వి. వచ్చే విధంగా కృషి చేస్తాం. ఈ జెస్టేషన్ పీరియడ్‌కు 300 ఎం.వి.కి ప్లాన్ చేస్తున్నాము. ప్రాసెస్ అవుతోంది. డిసెంబరు 96 నాటికి పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాము. ఇక హిందూజా, విశాఖపట్నంలో ఇంతకు మునుపే ఎం.ఒ.యు. అయింది. దీనిపై నెగోషియేషన్ జరుగుతోంది. దానివలన 1000 ఎం.వి వస్తుంది. ఎన్.టి.పి.సి. రెండవ యూనిట్ 685 ఎం.వి. హైదరాబాద్‌లో 1000 ఎం.వి. యూనిట్ వైజాగ్‌లో ప్లాన్ చేశాము. హైదరాబాద్ వారు కొంత ముందుకు వెళ్లారు. వైజాగ్‌లో కూడా స్టార్ట్ చేయాలని కోరాము. రామగుండంలో బి.పి.ఎల్. ఇంతకుముందే 500 ఎంవి స్టార్ట్ అయింది. 500 ఎం.వి. కృష్ణపట్నంలో జి.వి.కె.కి ఇచ్చింది క్యాన్సిల్ చేశాము. ఇంకా ఎడిషనల్‌గా 500 ఎంవి. ఉంది. ఈ 4, 5 కూడా ఫాస్ట్‌ట్రాక్ ప్లాన్స్‌లో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఫైనాన్షియల్‌గా టైఅప్ చేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా కౌంటర్ గ్యారంటీకి ఒప్పుకున్నారు. ఇవి కాకుండా ఇంకా లాంగ్ టరమ్ ప్లాన్స్ కూడా తయారు చేసుకుంటున్నాము. అవి కూడా త్వరలో తయారతాయి. ఈ విధంగా రాబోయే రోజులలో ప్లానింగు కోసం కూడా ప్రభుత్వం ఉంది.

విద్యాసాగరరావుగారు, ఇంకా చాలామంది సభ్యులు చెప్పారు. మీరు ఏమైనాసరే ముందుకు పోయి పవర్ ప్లాంటులు తీసుకురావాలని చెప్పడం జరిగింది. సరే, దురదృష్టం నేను ఎక్కువ మాట్లాడను. మినీ పవర్ ప్లాంట్స్ ఎన్ని కావాలంటే అన్నీ ఇస్తున్నాము. ఎవరు అప్లికేషన్ పెడితే వారికి ఇవ్వమని అన్నాను. మిత్రులు జనార్ధన్‌రెడ్డి గారు చెప్పారు. దీంట్లో రూ.100 కోట్ల కిట్-బ్యాగ్స్ వచ్చాయని. నేను అంటున్నాను. రేపు మీరు అప్లికేషను పెట్టంది. ఎన్ని వందల కోట్ల రూపాయలు తీసుకుంటారో తీసుకోమని చెబుతున్నాను. ఎందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తారని అడుగుతున్నాను. మనం మాట్లాడుకుంటే మాట్లాడుకోవచ్చును కానీ, ప్రజలు ఉన్నారు. వారే చెబుతారు. రాజకీయాలు చేసి, రాష్ట్రాన్ని పాడు చేయవద్దు. రాష్ట్రాభివృద్ధికి అడ్డు పడవద్దు. దయచేసి ఆలోచించండి. ఇంతకుముందు ఎం.ఓ.యు.లు నేను క్యాన్సిల్ చేశాను. మిమ్మల్ని అందరినీ అడిగిన తరువాత, మీకంటే ముందే నేను క్యాన్సిల్ చేశాను. కృష్ణపట్నం ఇష్యూ కూడా నేను క్యాన్సిల్ చేశాను. ఈ రోజు మీరు మాట్లాడుతున్నారు. నాకు ఏమాత్రమైనా కూడా ఇందులో...

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి: క్యాన్సిల్ చేయమని మేమే చెప్పాము.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నువ్వు మాట్లాడవద్దు, కూర్చో. ఇదే హౌస్‌లో మేము అపోజిషన్‌లో

కూర్చున్నప్పుడు చాలా క్యాన్సిల్ చేయమని చెప్పాం. మీరు డబ్బులు తీసుకున్నారు కనుక క్యాన్సిల్ చేయలేదు. మాకు అన్నీ తెలుసు. మాకు ఇందులో సంబంధం లేదు కాబట్టి మేము ధైర్యంగా క్యాన్సిల్ చేశాము. నేను పౌరుషంగా మాట్లాడలేదు. నాకు ఆ అవసరం లేదు కూడా. కానీ, వాస్తవాలు అర్థం చేసుకుని మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగం ఉంటుంది. ప్రతి ఒక్కటీ రాజకీయం చేయాలని మాట్లాడితే నేను ఏమీ మాట్లాడలేను, సమాధానం కూడా చెప్పలేను. అదే విధంగా కొంతమంది గరిపిడి విషయం, వి.బి.సి. విషయం, నవభారత్ విషయం కూడా చెప్పారు, వాటన్నిటికీ ఎన్.టి.పి.సి. నుంచి సెంట్రల్ గవర్నమెంటు కరెంటు అలాట్ చేసిందని చెప్పారు. అవి క్యాన్సిల్ చేయాలని కూడా చెప్పారు. నేను లెటర్ వ్రాసాను, మళ్లీ పర్‌సూ చేస్తాను. ఎవరో చేసిన దానికి కూడా మాకే అట్రిబ్యూట్ చేయవద్దు. మీరు చేసిపోయిన దానికి కూడా మోటివ్స్ అట్రిబ్యుట్ చేస్తే ఇంక ఆ దేవుడే కాపాడాలి. మీరు ఆ రోజు చేసిపోయారు. ఎందుకంటే, అక్కడ మీ కేంద్ర ప్రభుత్వం ఉంది. మీ కేంద్ర ప్రభుత్వం మీద మీరు మోటివ్స్ పెట్టుకునే పరిస్థితి వస్తే నేను ఏమీ చెయ్యలేను. నేను మళ్లీ లెటర్స్ వ్రాస్తాను, మళ్లీ మాట్లాడతానని మనవి చేసుకుంటున్నాను.

విఠల్‌రెడ్డి గారు మాట్లాడుతూ, ఇంకా వాటిని ఉన్నాయి. ఈ బకాయిలు వసూలు చేయాలని చెప్పారు. ఈ రోజు మీరు చెప్పినట్లుగా రూ.900.00 కోట్లు కాదు కానీ, రూ.577 కోట్లు బకాయిలు ఉన్న మాట వాస్తవం. వీటిని వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రూ.180.00 కోట్లు బకాయిలు కోర్టులో ఉన్నాయి. రూ.124.00 కోట్లు రన్ అవుతున్న యూనిట్ల నుంచి కలెక్టు చేయాలి. డిస్‌కనెక్ట్ చేసినవి రూ.90.00 కోటు, ఉన్నాయి. ఇంకా కొన్ని సర్వీసులు రావాలి. ఇవన్నీకూడా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా పెడుతున్నాను. ప్రతి నెలా నేను మానిటర్ చేస్తున్నాను. అన్నిటిలో యాక్షన్ తీసుకుంటాను.

రవీంద్రారెడ్డి గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ప్రతాపరెడ్డి గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. అవసరం అయితే వెలుగోడుకు ఇవ్వవలసిన నీరు ఇవ్వకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో పవర్ జనరేట్ చేయండి. రైతులను ఆదుకోమని చెప్పారు. నిజంగా నేను వారిని అభినందిస్తున్నాను. రవీంద్రారెడ్డిగారు చాలా కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇచ్చారు. నేను అనేది ఏ పార్టీ అయినా సరే, క్రైసిస్ వచ్చినపుడు మనం పాజిటివ్‌గా తీసుకోగలిగితే ఇవన్నీ ముందుకు పోతాయి. వారు చెప్పినట్లు పవర్ విషయంలో 103 మిలియన్ యూనిట్లు కావాలి. థెఫ్ట్ కూడా ఎక్కువ అవుతోందని వారు చెప్పడం జరిగింది. పిల్‌ఫరేజెస్ కానీ, ట్రాన్స్ మిషన్ లాసెస్ కానీ, అన్ని కలుపుకుంటే 103 మిలియన్ యూనిట్లు వచ్చాయి. అదే విధంగా పవర్ పాలసీ గురించి మాట్లాడారు. నేను ముందే చెప్పాను. ఇవన్నీ వర్క్‌ఔట్ చేస్తున్నాను. ఇమ్మీడియట్‌గా షార్ట్ టెర్మ్‌లో చేసుకునేవి తీసుకున్నాము. లాంగ్ టెర్మ్ చేసుకునే వాటిని ఆలోచిస్తున్నాను. కె.టి.పి.ఎస్. స్టేజ్-111 తీసుకున్నాము. జూలై 1995 నాటికి పూర్తిచేయాలని అనుకుంటున్నాము. అదే విధంగా రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్ కానీ, యూనిట్-4 కానీ ఈ రెండూ ఆలోచిస్తున్నాము. కొంతమంది ఫెనాన్షియర్స్ ముందుకు వస్తామంటున్నారు.

అదికూడా నెగోషియేట్ చేస్తున్నాము. ఎ.పి.ఎస్.ఇ.టి. ఎన్ని తీసుకోగలిగితే, అన్నీ

తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. మొత్తం డిమాండు ఆలోచిస్తే, ప్రైవేటు ఇన్‌వెస్టిమెంటు రాకపోతే, మనం మొత్తం డిమాండును మీట్ చేసే పరిస్థితులలో లేము కొంతమంది ఏమన్నారంటే, మొత్తం ఇండస్ట్రీస్ అన్నీ ప్రైవేటు వారికి ఇచ్చి, అగ్రికల్చర్ మాత్రం ఎ.పి.ఎస్.ఇ.టి.కి ఇస్తే ఏమవుతుందని అడిగారు. నేను ఒకటే చెబుతున్నాను. అంతా మనం చేయడం లేదు. కొంత జనరేషన్ కూడా వస్తే, ఆ జనరేషన్‌తో ఇండస్ట్రీస్ వస్తాయి. ఇండస్ట్రీస్ వస్తే, ఆదాయం కూడా వస్తుంది. ఆ ఆదాయం ఎ.పి.ఎస్.ఇ.టి.కి కనుక సప్లిమెంట్ చేయగలిగితే, అడిషనల్ ఇండస్ట్రీస్ వచ్చే అవకాశంఉంది. ఇది ఒక క్రిటికల్ సైకిల్. కానీ అట్లా కాకుండా ప్రైవేటు వద్దే వద్దు, ఎ.పి.ఎస్.ఇ.టి.తో మాత్రమే చేద్దాము అనుకుంటే మాత్రం రాబోయే రోజులలో రాష్ట్రం నష్టపోతుంది. ఈరోజు ఉన్న పరిస్థితి ప్రకారం, మొత్తం బడ్జెట్ మనం ఆలోచిస్తే, ఈ సంవత్సరం బడ్జెట్ రూ.2,500 కోట్లని అనుకున్నాము. రూ.3,159 కోట్ల నుండి రూ.2,500 కోట్లకు వచ్చాము. ఒక్క ఎ.పి.ఎస్.ఇ.టి.లాస్ రూ.1,350.00 కోట్లు. వారు ఇచ్చిన ప్రొజెక్షన్స్ ఇంకా వేరే విధంగా ఉన్నాయి. మామూలుగా ఆలోచిస్తే, ఎ.పి.ఎస్.ఇ.టి.కి రూ.1,350 కోట్లు నష్టం వస్తోంది. మనం కిలో రూ.2.00లకే బియ్యం, టోటల్ ప్రొహిబిషన్ వంటి వెల్‌ఫేర్ ప్రోగ్రామ్స్ అమలుచేస్తున్నాము. రోడ్లు వేస్తున్నాము. అవి లేకుండా మొత్తం అంతా తెచ్చి దీంట్లో పెడదామా అనేది ఆలోచించవలసిందిగా కోరుకుంటున్నాను. అందుకని, ఎ.పి.ఎస్.ఇ.టి. ఎంత చేయగలిగితే అంత చేస్తుంది. మిగిలినవి ప్రైవేటు వారికి ఇచ్చే విధంగా పవర్ జనరేట్ చేసుకోగలిగితే రాష్ట్రం బాగుపడుతుంది. ఆ విషయం కూడా ఆలోచించమని కోరుకుంటున్నాను.

చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, ఒ.డి.ఎ. ప్రాజెక్టు – జూరాల విషయం రిఫర్ చేశారు. జూరాల విషయంలో ఒ.డి.ఎ. ఒప్పుకున్నమాట వాస్తవం. ఎగ్జామిన్ చేస్తున్నారు. అయితే, అంతకుమునుపే, జూరాల ప్రాజెక్టు కట్టడం కోసం చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అగ్రిమెంటు చేసుకున్నారు. 50:50 మనకు, కర్ణాటకకు పవర్ షేర్ చేసుకోవడానికి అగ్రిమెంటు చేసుకున్నారు. కాబట్టి ఈరోజు కర్ణాటక ఒప్పుకుంటేనే మనం ముందుకు పోగలుగుతాము. ఆవిధంగా అగ్రిమెంట్లు ఉన్నాయి. ఆ విషయం కూడా నేను కర్ణాటక వారితో చర్చించాను. అది మీ ముందు పెడతాను. సూచనలు ఇవ్వమని కోరుకుంటున్నాను. పువ్వాడ నాగేశ్వరరావుగారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. వారు అన్నట్లు ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా, చెడ్డ పేరు రావాలన్నా, పవర్‌తోనే సంబంధం ఉంది. రాష్ట్రంలో ప్రజలందరూ ప్రతిరోజూ వెయ్యి కళ్లతో పవర్ కోసం ఎదురు చూస్తున్నారు. నేను మిమ్మల్ని అందరినీ కోరేది, ఎనర్జీ సేవ్ చేయడం కోసం మీ వంతు కర్తవ్యం మీరు నిర్వర్తించాలి. మీరు సహాయం చేయండి. ఆ విధంగా రాష్ట్రంలో ఉన్న క్రూషియల్ స్టేజ్‌ను అధిగమించడానికి ప్రతి ఒక్కరి సహకారాన్ని అర్థిస్తున్నాను. ఆ విధంగా అందరూ కలిసి పని చేద్దాము. రైతాంగం పంటలు పెట్టుకున్నారు. వారి పంటలను కాపాడడం కోసం కృషి చేస్తానని మీకు మనవిచేసుకుంటున్నాను. నియోజకవర్గం లెవెల్‌లో మీరు మానిటర్ చేసి, ఏదైనా ఇన్‌ఫర్‌మేషన్ ఉంటే పాస్ ఆన్ చేయండి. ఆ విధంగా రాబోయే 3 నెలలు రైతాంగపు పంటలను కాపాడడానికి చర్యలు తీసుకుంటానని మనవిచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడానికి నిరంతర సమీక్షలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ

18 జూలై, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన చర్చించడం కోసం ప్రత్యేకంగా ఒక సెషన్ పిలవాలనే ఉద్దేశంతో తమను రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఇప్పుడు విద్యాసాగరరావుగారు కొన్ని విషయాలు చెప్పారు. నేను టెక్నికల్‌గా పోవడం లేదు. కాస్టిట్యూషనల్‌గా పోవడం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గురించి చర్చించుకొని, తగు విధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం సలహా, సూచనల కోసం సమావేశం ఏర్పాటు చేస్తే అసలు సమావేశం పెట్టాలా, వద్దా అని డిబేట్ చేసే పరిస్థితి రావడం శోచనీయం. మనం ఎక్కడికి పోతున్నామో ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఆర్‌బిఐ ఎక్స్ గవర్నర్ శ్రీ యస్. వెంకటరమణన్‌గారు రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయినారు. ఆయన ఒక ఆర్టికల్ వ్రాశారు, 'ది స్టేట్ అఫ్ ఫైనాన్స్' అని దీనిలో ఆయన ఆర్టికల్ చివరలో కన్‌క్లూజన్ చెబుతూ "The paper presents a formidable set of issues. The good news is the willingness of the A.P. Government and the Chief Minister to place them before the public for discussion. A better grasp of facts should enable a quicker resolution of the problems of A.P's fiscal decline. The example set by A.P. with its frank and open discussion on fiscal

issues should be a model for other States, most of which are in a worse situation.'' That is what he said. నేను కావాలంటే ఆయన వ్రాసిన సజేషన్స్ పంపుతాను. చదవమనండి.

మీ అందరికీ తెలుసు. భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా డిటెయిల్డ్‌గా, ఫ్రాంక్‌గా డిస్కషన్ పెట్టిందీ అంటే అది.. మన ప్రభుత్వమే. నేను ఏ విషయం కూడా దాచిపెట్టడం లేదు. విద్యాసాగర రావుగారికి నేను తెలియజేసేది ఏమంటే, వారిని కూడా ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ ఉంటే ఆదాయం, ఎక్స్‌పెండిచర్, లాభనష్టాలు సంవత్సరానికి ఒకసారి తెలియజేస్తున్నారు. మనమందరం కూడా యిన్నాళ్లూ ఈ వ్యవహారాలేవీ ప్రజలకు తెలియజేయకుండా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అంటే సీక్రెట్ ప్లేస్ అన్నట్లు, గవర్నమెంట్ అంటే ఏదో పదిమందికే పరిమితం అయినట్లుగా రాష్ట్ర ప్రజలను కాన్‌ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా, వారి పార్టిసిపేషన్ లేకుండా చేస్తూ వచ్చాము. ప్రజలకు అడ్మినిస్ట్రేషన్‌లో పార్టిసిపేషన్ ఎప్పుడూ ఇవ్వలేదని గుర్తు చేస్తున్నాను. ఎన్నికలప్పుడే ప్రజల దగ్గరకు పోవడం కాకుండా, సమస్యలు వచ్చినప్పుడు, ప్రతి కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. మీ అందరి సహాయసహకారాలు కోరడం కోసమే ఈ ప్రత్యేక సమావేశం పెట్టడం జరిగింది. మనకు ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క ఫిలాసఫీ ఉన్నది. కొన్ని పార్టీలు ప్రభుత్వంలో కొంత కాలం ఉంటాయి. మనం ప్రభుత్వంలో ఉన్నప్పుడు కొన్ని సమస్యలను పరిష్కరించగలిగాము. కొన్నింటిని పరిష్కరించలేకపోయాము. ఇక్కడ రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. అలాగే తాత్కాలిక ప్రయోజనాల కంటే భావి ప్రయోజనాలు చాలా ముఖ్యం. ఈ రోజు దీనికి నేను ఎవరినీ బాధ్యులంటూ బ్లేమ్ చేయడం లేదు. ఏ వ్యక్తులనో. లేక ఏ ప్రభుత్వాన్నో బ్లేమ్ చేయలేదు. వాస్తవాలను మీ ముందు పెట్టి, మీరంతా సజెషన్స్ ఇస్తే, తీసుకొని, ప్రభుత్వం పెర్‌ఫార్మెన్స్ ఏ విధంగా ఇంప్రూవ్ చేయాలో, ఏ విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలో ఆలోచిద్దాం.

ఈనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రిటికల్‌గా ఉంది. ఓవర్ పీరియడ్ ఆఫ్ టైమ్.. కంపేరిటివ్ ఫిగర్స్ కొన్ని చూద్దాం. కేంద్రప్రభుత్వంలో కూడా ఈనాడు ఆర్థిక సమస్యలు ఉన్నాయి. అందువల్ల గత ఐదు సంవత్సరాలుగా లిబరలైజేషన్ పాలసీని స్టార్ట్ చేశారు. అది కొంతవరకు సక్సెస్ అయింది. అయితే రాజకీయపార్టీల వారు వివిధ కోణాల్లో డిఫర్ అవుతున్నారు. ఈనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఈ విధంగా కావడానికి అనేక కారణాలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, అనుకున్న అభివృద్ధిని సాధించుకోలేకపోయాం. మనతోబాటు స్వాతంత్ర్యం వచ్చిన చాలా కంట్రీస్ అభివృద్ధి చెందాయి. 1948లో సౌత్ కొరియాకు స్వాతంత్ర్యం వచ్చింది. ఆ దేశం యిప్పుడు ఎంతో అభివృద్ధిని సాధించింది. 1948 నాటికి మనకున్న కండిషన్సే వారికీ ఉన్నాయి. అక్కడా మతాలు న్నాయి. మన రాష్ట్రానికి ఆ దేశానికి చాలా పోలికలు ఉన్నాయి. మన రాష్ట్రంలోని 1/2 వంతు ఏరియాలో ఆ దేశం ఉండగా, మన ఏపీ జనాభాలో 2/3 వంతు అక్కడ ఉంది. డెన్సిటీ ఆఫ్ పాపులేషన్ మన కంటే అక్కడే ఎక్కువ ఉంది.

1948లో వారి పర్ క్యాపిటా ఇన్‌కం కూడా అప్పట్లో ఇదే రేషియోలో ఉంది. ఈనాడు వారి పర్ కాపిటా ఇన్‌కం 13 వేల డాలర్లు కాగా మనది 1,350 డాలర్స్ మాత్రమే. వారి బడ్జెట్ మన దేశ బడ్జెట్ అంత ఉంటోంది. మన రాష్ట్ర బడ్జెట్ చూసినట్లయితే అప్పులతో, విపరీతమైన నష్టాలలో ఉన్నాము. ఆ దేశాలు ప్రగతిబాటలో సాగుతుంటే మనం ఎందుకు వెనుకబడి పోతున్నాము అనే విషయం మనం ఆత్మవిమర్శ చేసుకోవాలి. గత పదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగింది గానీ రెవిన్యూ మాత్రం పెరగలేదు. ఇంటరెస్ట్ బర్డెన్‌ను 1984-85 సంవత్సరంలో రూ.153 కోట్లు ఉండగా 1995-96 సంవత్సరం నాటికి అది రూ.1,520 కోట్లు అయింది. 1996-97 నాటికి అది రూ.2,262 కోట్లు అవుతుంది. ఈ పదేళ్లలో సబ్సిడీలు విపరీతంగా పెరిగాయి. శాలరీస్, పెన్షన్స్, ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యయం 1984-85లో రూ.1,080 కోట్లు ఉంటే 1996-97 నాటికి అది రూ.5,410 కోట్లకు పెరిగింది. అంటే ఐదింతలు పెరిగింది. అదే మాదిరిగా వాటర్ రేట్, విద్యుత్ ఛార్జీలు, మిగిలినవి స్టాగ్నేషన్‌లో ఉన్నాయి. వీటి ధర పెరగలేదని తెలియజేస్తున్నాను. ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ చూసినట్లయితే మనకు వచ్చే ట్యాక్సెస్, నాన్‌ట్యాక్సెస్ 1985-86లో 71.30 శాతం ఉంటే 1995-96 నాటికి 88.92 శాతానికి పెరిగింది. అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్, ఫెనాన్స్ కమిషన్ ఇచ్చే డబ్బు తగ్గింది.

ఆ విధంగా వోవర్ సెంట్రలైజేషన్ వచ్చింది. బాగా ఆదాయం వచ్చే డిపార్ట్‌మెంట్స్ సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉన్నాయి. మన దగ్గర చాలా వరకు ఎక్కువ ట్యాక్సెస్ రానివి, ట్యాక్సెస్, పెరిగినవి ఉన్నాయి. అంతే కాకుండా మనం రెండు రూపాయలకు కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాము. మరోవైపు కేంద్రం నుండి అనుకున్న సహాయం రావడం లేదు. ఇక, 1995-96లో డైరెక్ట్ సబ్సిడీస్ రూ.1,343 కోట్లుగా ఉండగా, హిడెన్ సబ్సిడీస్ రూ.6,251 కోట్లుగా ఉంది. పబ్లిక్ డెట్ రూ.4122 కోట్ల నుండి మరో రూ.372 కోట్లకు పెరిగింది. డెట్ సర్వీస్ చూస్తే 4.63 నుండి 8.67కు పెరిగింది. ఈ సంవత్సరం ఇది 9 క్రాస్ కాబోతోంది. ఎడ్యుకేషన్ మీద మనం రూ.1,897 కోట్లు ఖర్చు చేస్తున్నాము ఇందులో గ్రాంట్ యిన్ ఎయిడ్ కింద లోకల్ బాడీస్‌కు, ప్రైవేటు వారికి, యూనివర్సిటీలకు, కాలేజెస్‌కు రూ.1,610 కోట్లు ఇస్తున్నాం. క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎలా ఉందన్న విషయం మనందరికీ తెలుసు. కొన్ని స్కూల్స్ పనితీరు చూస్తే బాధ వేస్తుంది. కొన్ని కాలేజెస్‌లో నాలుగేళ్లుగా వరుసగా జీరో పర్సెంట్ వస్తోంది. కొన్ని స్కూల్సు అలాగే ఉన్నాయి. ప్రభుత్వం ఇంత డబ్బు ఖర్చు చేసినా వారు ఎగ్జామ్స్ కండక్ట్ చేయడం లేదు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్నా తరగతుల్లో కేవలం 7వ తరగతికి, 10వ తరగతికే పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంఎల్ఎలు అందరిరూ గుండె మీద చేయి వేసుకొని చెప్పండి.

మనలో ఎందరు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివిస్తున్నాం? మన పిల్లలను కాన్వెంట్స్‌లో పెట్టి, ప్రతి నెలా పరీక్షలు పెట్టించి ప్రోగ్రెస్ రిపోర్టులను ప్రతి నెల మనం చూస్తున్నాము. ప్రజల పిల్లలకు అలాంటి పరీక్షలు పెట్టే పరిస్థితిలో మనం లేము. అందేరూ క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ దిగజారిపోయింది. ఈనాడు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. మొత్తం పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు

కలిపి రూ.3,259 కోట్లు ప్రభుత్వం ఇన్‌వెస్ట్‌మెంట్ చేసింది. ఇందులో 39 పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ కాగా, వాటిలో 21 ఎంటర్‌ప్రైజెస్ రూ.1,066 కోట్ల నష్టాలతో నడుస్తున్నాయి. 9 ఎంటర్‌ప్రైజెస్‌లో గ్రోత్ రేట్ నెగెటివ్‌గా ఉంది. కంట్రిబ్యూషన్ లేదు. కొన్ని సంస్థలు కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్నాయి. డైరీ, షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్ కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్నాయి. ఇవి కూడా లాస్‌లో రన్ ఉన్నాయి. కొన్ని సంస్థలు తప్ప మిగతావన్ని నష్టాల్లోనే ఉన్నాయి. పవర్ విషయం గురించి ఆలోచిస్తే, ఓవర్ ఏ పీరియడ్ ఆఫ్ టైమ్. అగ్రికల్చర్‌కు ఎక్కువ సబ్సిడీస్ ఇవ్వడం జరిగింది. అగ్రికల్చర్ డిమాండ్ పెరగడం, సర్వీస్ కాస్ట్ పెరగడం, హైడల్ జనరేషన్ ఒక్కొక్కసారి ఫెయిల్ కావడం జరుగుతోంది.

అంతేకాకుండా నాన్ రివిజన్ ఆఫ్ టారిఫ్.. టైమ్ టు టైమ్ చేయకుండా వదిలిపెట్టడం వల్ల, ఈ రోజు విపరీతమైన నష్టాల్లోకి విద్యుత్ బోర్డ్ వచ్చింది. ఏ గవర్నమెంట్ అయినా, సబ్సిడీస్ ఇస్తే.. తిరిగి గవర్నమెంట్ సబ్సిడైజ్ చేయాలి. గ్రాంట్స్ ఇవ్వాలి. కానీ, అలా జరగలేదు. దీంతో సుమారు రూ.2233 కోట్లు ఏపీయస్ఇబి బకాయిలు లెక్కతేలాయి. డొమెస్టిక్ యూజ్‌కు వాడే విద్యుత్తుకు జనరేషన్ కాస్ట్ మీద యూనిట్‌కు 77 పైసలు సబ్సిడీ ఇస్తున్నాము. అగ్రికల్చర్‌లో నామినల్‌గా మనకు ఆదాయం వస్తోంది. ఓవర్ ఏ పీరియడ్ ఆఫ్ టైమ్ అన్ని గవర్నమెంట్స్ 3 శాతం రిటన్స్ చూపించవలసి ఉంటుంది. మూడు శాతం రిటన్స్ చూపించడం కోసం, ఇచ్చిన లోన్స్‌ను ఈక్విటిగా కన్వర్ట్ చేస్తున్నాము. కొన్నిసార్లు సబ్సిడీ ఇచ్చాము. ఇటీవల రైట్ ఆఫ్ చేశాము. ప్రభుత్వం ఇచ్చిన లోన్స్ కన్వర్ట్ అయినాయి ఈ సంవత్సరం మూడు శాతం రిటన్స్ చూపడం కోసం అది కన్వర్ట్ చేశాము. ఏపీయస్ఇటిలో గవర్నమెంట్ షేర్స్ గానీ, లోన్స్ గానీ ఏమీ లేవు. ఈక్విటీగా కన్వర్ట్ చేయడమో చేస్తున్నాం. మరోవైపు అగ్రికల్చర్ టారిఫ్ కర్ణాటకలో హెచ్‌పికి రూ.300కి పెంచారు. అది ఒకటి నుండి పది హెచ్‌పి వరకు. 10 హెచ్‌పి నుంచి పైన యూనిట్‌కి 50 పైసలు పెట్టి అక్కడ కలెక్టు చేస్తున్నారు. మన రాష్ట్రంలో మొత్తం ఎలక్ట్రిసిటీలో 52 శాతం రైతులకు ఇస్తున్నాము. అదే కర్ణాటకలో 43.3 శాతం, తమిళనాడులో 27 శాతం మాత్రమే రైతులకు ఇచ్చి మిగతాది ఇండస్ట్రీస్‌కు ఇస్తున్నారు. అందులో వచ్చే డబ్బును అగ్రికల్చర్‌కు సబ్సిడైజ్ చేస్తున్నారు. తమిళనాడులో 10 సంవత్సరాలుగా వెయిటింగ్ లిస్టులో వున్న వారికి కూడా అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వడం లేదు.

పవర్ విషయం గురించి ఆలోచిస్తే, ఓవర్ ఏ పీరియడ్ ఆఫ్ టైమ్. అగ్రికల్చర్‌కు ఎక్కువ సబ్సిడీస్ ఇవ్వడం జరిగింది. అగ్రికల్చర్ డిమాండ్ పెరగడం, సర్వీస్ కాస్ట్ పెరగడం, హైడల్ జనరేషన్ ఒక్కొక్కసారి ఫెయిల్ కావడం జరుగుతోంది.

ఇక.. మహారాష్ట్రలో 10 హెచ్.పి.వరకు రూ.400 వరకు, ఆపైన యూనిట్‌కి 50 పైసలు చొప్పున అదనంగా కలెక్టు చేస్తున్నారు. వెస్ట్ బెంగాల్‌లో రూ.425 చొప్పున ఫ్లాట్ రేట్ పెట్టారు. అక్కడ మొత్తం విద్యుత్‌లో కేవలం 10.3 శాతం మాత్రమే అగ్రికల్చర్‌కు ఇస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో అయితే రూ.240, రూ.300, రూ.480, రూ.600లు చొప్పున వివిధ శ్లాబ్ రేట్స్ పెట్టి కలెక్టు చేస్తూ, 10 హెచ్.పి. దాటితే 50 పైసలు అదనంగా కలెక్టు చేస్తున్నారు. వీరి అగ్రికల్చర్

వినియోగం కూడ 27.7 శాతం మాత్రమే. ఇక, పంజాబ్‌లో రూ.780 చొప్పున ఫ్లాట్ రేట్ పెట్టి, 10 హెచ్.పి. దాటితే, 50 పైసలు చొప్పున అదనంగా కలెక్టు చేస్తున్నారు. వీరి అగ్రికల్చర్ వినియోగం 37 శాతంగా ఉంది. ఈ ఫిగర్స్ అన్నీ ఎందుకు చెపుతున్నానంటే, దేశంలో ఏ రాష్ట్రంలోనూ 50 శాతానికి మించి వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగించుకోవడం లేదు. కానీ, మనం 52 శాతం వినియోగిస్తున్నాం. మిగతా రాష్ట్రాలు మన కంటే హెవీ ట్యారిఫ్ కలెక్టు చేస్తున్నాయి. కర్ణాటకలో రెండు రూ.ల కిలో బియ్యం పథకం గానీ, ప్రొహిబిషన్ కానీ లేదు. కానీ పవర్ జనరేషన్ నుండి వచ్చే ఆదాయంతో వారు ఆ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకొంటున్నారు. మహారాష్ట్రలోని బాంబేలో వచ్చే ఆదాయం మనకి ఎవరికీ రావడం లేదు. అయినా, పవర్ రేట్స్ పెంచి, ఆ డబ్బును డెవలప్‌మెంట్ కొరకు ఖర్చుపెడుతున్నారు. అది చెప్పడం కోసమే మీకు ఈ విషయాలు చెబుతున్నాను.

హైడల్ పవర్ జనరేషన్ వల్ల విద్యుచ్ఛక్తి బోర్డుకు లాస్ వస్తున్నది. నిరుడు మనకు అసలు హైడల్ పవర్ జనరేషనే లేదు. దీంతో రూ.250 కోట్ల నష్టం వచ్చింది. అదే హైడల్ పవర్ అడిషనల్‌గా జనరేట్ చేసుకొని ఉంటే ఆ నష్టం తప్పేది. పి.ఎల్.ఎఫ్. చూసినట్లయితే మ్యాగ్జిమమ్ ఆపరేట్ చేస్తున్నాం. థర్మల్ కేంద్రాల్లో బ్రహ్మాండంగా ఆపరేట్ చేయగల్గుతున్నాం. 1993-94 సం.లో ఆంధ్రప్రదేశ్ 68.70 శాతం, కర్ణాటక 66, తమిళనాడు 69, ఒరిస్సా 35, మహారాష్ట్ర 64, మధ్యప్రదేశ్ 56 శాతం థర్మల్ విద్యుత్ జనరేట్ చేయగా, దేశం మొత్తం మీద 61 శాతం జనరేట్ కాగా, మనం 68 శాతం వరకు జనరేట్ చేయగలిగాం. ఎన్.టి.పి.సి. జనరేషన్ 76.9 శాతం. 1994-95 లో ఆంధ్రప్రదేశ్ 70.20 శాతం, కర్ణాటకలో 64.80 శాతం, తమిళనాడులో 68 శాతం, ఒరిస్సాలో 29 శాతం, మహారాష్ట్రలో 61 శాతం, మధ్యప్రదేశ్‌లో 58 శాతం ఎన్.టి.పి.సి. ద్వారా జనరేట్ కాగా, మనం 70 శాతం వరకు జనరేట్ చేయగలిగాం. 1995-96 సంవత్సరం ఫిగర్స్ ఇంకా రాలేదు. మన రాష్ట్రంలో 70 నుండి 78 శాతం వరకు రీచ్ అయ్యాం. 1995-96 లో మనం ఎన్.టి.పి.సి. కంటే ఎక్కువ జనరేట్ చేసుకోగలిగాం. జనవరిలో 83 శాతం, ఫిబ్రవరిలో 84 శాతం, మార్చిలో 86.84, ఏప్రిల్‌లో 87.76 శాతం, మేలో 86.17 శాతం, జూన్‌లో వర్షాల వల్ల వెట్ కోల్ వల్ల 78 శాతం మాత్రమే జనరేట్ చేసుకోగలిగాం. అయినప్పటికీ ఈ రోజు ఆర్థికంగా బాగా లేకపోవడం వల్ల అప్పులు విపరీతంగా ఉన్నాయి. నైవేలి ప్రాజెక్టుకు మనం అప్పులు చెల్లించవలసి ఉంది. వేరే రాష్ట్రాల నుండి మనం పవర్ కొనుక్కొన్నాం కాబట్టి వారికి అప్పులు కట్టాలి. ఇప్పటి వరకు మనం వారిని రెక్వెస్ట్ చేస్తూ మేనేజ్ చేస్తున్నాం.

చాలా మందికి అనుమానాలున్నాయి. డిస్ట్రిబ్యూషన్ థెఫ్ట్ గానీ, పిల్‌ఫరేజ్ గాని జరుగుతున్నది అనే విషయాన్ని నేను యాక్సెప్ట్ చేస్తాను. ఇంతవరకు ఎప్పుడూ మీటర్లు పెట్టలేదు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత, జనరేషన్ దగ్గర నుండి డిస్ట్రిబ్యూషన్ వరకు మీటర్లు పెట్టి అనలైజ్ చేస్తున్నాం. 133 కె.వి. సబ్-స్టేషన్‌లో వచ్చిన పవర్ ఎంత? అక్కడ నుండి 33 కె.వి. సబ్-స్టేషన్‌కు వచ్చింది ఎంత? అక్కడ నుండి 11 కె.వి. సబ్ స్టేషన్‌కు వచ్చిన పవర్ ఎంత? అక్కడ నుండి డొమెస్టిక్ కనెక్షన్‌కు ఎంతెంత పవర్ వచ్చింది? మీటర్లు పెట్టి మానిటరింగ్

చేస్తున్నాం. రాష్ట్రం అంతటా ఒకేసారి మీటర్లు పెట్టాలంటే కుదరదు. అందుకని హైదరాబాద్‌లో ఎక్కడయితే మీటర్లు పెట్టకుండా దౌర్జన్యాలు చేస్తున్నారో, ఎక్కడయితే 60 నుంచి 70 శాతం వరకు పిల్‌ఫరేజ్ జరుగుతున్నదో అక్కడ మీటర్లు పెట్టి, కొంతవరకు కంట్రోల్ చేయగలిగాం. ఓవర్ నైట్ ఇవన్నీ చేయలేము. దానికి కొంత సమయం పడుతుంది. హైదరాబాద్‌లో మొత్తం మీటర్లు పెట్టాం. పిల్‌ఫరేజ్ చేస్తున్న వారిని అరెస్టు చేశాం. దాని వల్ల ఒక నెలలో నాలుగు కోట్ల రూ.లు అదనంగా ఆదాయం వచ్చింది. అంటే సంవత్సరానికి 48 కోట్ల రూ.ల వరకు ఆదాయం వస్తుందన్నమాట. ఈ విషయంలో సంబంధిత ఆఫీసర్స్ మీద బాధ్యత పెట్టాం. దొంగచాటుగా విద్యుత్ వాడుకొంటున్న వారిమీద సీరియస్ యాక్షన్ తీసుకోవాలనే ఉద్దేశ్యం కూడ ఉంది. మొత్తం సిస్టమ్ అంతా సెట్ చేయబోతున్నాం. ఇలా చేసి ఈ సంవత్సరం 250 కోట్ల రూ.ల అదనపు ఆదాయాన్ని తేవాలని అనుకొంటున్నాం. రెవెన్యూ లాసెస్ 1550 కోట్ల రూ.లు అయితే, అక్యుమలేటెడ్ లాసెన్, 2200 కోట్ల రూ.ల పైనే ఉంది. టోటల్‌గా ఏవరేజ్ డేటా పెడుతున్నాను. కలెక్షన్స్ స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం. కొన్ని కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. దాని మీద యాక్షన్ తీసుకొంటున్నాం. ఎవరయితే బిల్లులు చెల్లించరో వారి మీద ఫోర్స్ తెచ్చి కలెక్షన్స్ చేస్తున్నాం. అవసరమయితే, ప్రతి నెల నేను ఎ.పి.ఎస్.ఇ.బి. ఫైనాన్సియల్ ఎక్విజిషన్ గురించి ప్రజలకు, మీకు తెలియచేస్తాను. కాబట్టి ఈ విషయంలో మీరందరూ కోఆపరేట్ చేయాలి. పిల్‌ఫరేజ్, థెఫ్ట్ గురించి గౌరవ సభ్యులు కూడ తెలియజేస్తూ సహకరించాలి. అనాథరైజ్డ్ కనెక్షన్స్ వలన కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టినా 100 హెచ్.పి.ల వివియోగం దాటాక, ట్రాన్స్‌ఫార్మర్ ఆటోమేటిక్‌గా ట్రిప్ అప్ అయిపోతోంది. పవర్ డిపార్టుమెంట్‌ను స్ట్రీమ్‌లైన్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ చర్యలు అయితే, తీసుకుంటున్నాం. మీ సహకారం లేకపోతే ఏమీ చేయలేము.

ఇకపోతే, ఇరిగేషన్ డిపార్టెమెంట్ గురించి ఇంతవరకు ఇరిగేషన్ రంగానికి ఖర్చు చేసినది రూ.5250 కోట్లు. ఇందులో వరల్డ్ బ్యాంక్ నుండి వచ్చింది రూ.691.4 కోట్లు. మనం ఖర్చు పెట్టింది చూస్తే మొదటి ప్లాన్‌లో రూ.21 కోట్లు, రెండవ ప్లాన్‌లో 65, మూడవ ప్లాన్‌లో రూ. 124 కోట్లు, నాలుగవ ప్లాన్‌లో రూ.124 కోట్లు, 5వ ప్లాన్‌లో రూ.1456 కోట్లు, ఆరవ ప్లాన్‌లో రూ.867 కోట్లు, ఏడవ ప్లాన్‌లో రూ.1434 కోట్లు, 8వ ప్లాన్‌లో రూ.2154 కోట్లు కేటాయించాం. తమిళనాడు తన వాటా కింద ఇవ్వవలసిన దాంట్లో రూ.115 కోట్లు ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. బాపిరాజు: మీరు ఖర్చు పెట్టింది చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇదంతా ఖర్చు పెట్టిందే. డిఫరెంట్ పీరియడ్స్‌లో డిఫరెంట్ ప్లాన్స్‌లో ఖర్చు పెట్టింది మీకు చెపుతున్నాను. ప్రాజెక్టులన్నీ కంప్లీట్ కావాలంటే ఇంకా రూ.16 వేల కోట్లు కావాలి, ఈ రోజు ఉన్న ధరల్ని బట్టి, 40 సంవత్సరాలపాటు చేసినా, ఆ రూ.16 వేల కోట్లు సమకూర్చుకోలేం. బచావత్ అవార్డు ప్రకారం 2000 సంవత్సరం నాటికి కృష్ణా నది జలాల ఆధారంగా నిర్మించే ప్రాజెక్టులు పూర్తి కావాలి. మరి 40 సంవత్సరాల కాలం ఆ డబ్బును సమకూర్చుకోలేని దుస్థితిలో ఉన్నాం. ప్రతి సంవత్సరం రూ.133 కోట్లు నాన్-ప్లాన్‌మేయింటెనెన్స్‌కు, ఇరిగేషన్ స్టాఫ్ పైన రూ.194 కోట్లు ఖర్చు పెడుతున్నాం. అంతేకాకుండా, వాటర్

సెస్‌ను ఫస్ట్ క్రాప్‌కు రూ.40, సెకండ్ క్రాప్‌కు రూ.60 వసూలు చేయాలి. కానీ టోటల్‌గా రూ.40 మాత్రమే వస్తున్నది. అదీ మనం కలెక్టు చేయలేకపోతున్నాం. కనీసం కెనాల్ మెయిన్‌టెనెన్సుకి కూడా డబ్బులు కలెక్టు చేయలేని స్థితిలో ఉన్నాం. వరల్డ్ బ్యాంకు ఒప్పుకుందా? ఇస్తారా? అని విద్యాసాగరరావుగారు, నాగేశ్వరరావుగారు అనడం నాకు వినిపించింది. వరల్డ్ బ్యాంకు వారు ఒప్పుకోలేదు. ఏపీ 3కి ఇన్-ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు. రోడ్స్‌కి రూ.1400 కోట్లు ఇస్తామని అన్నారు. మీ ఆర్థికపరిస్థితి బాగుచేసుకోకపోతే డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని నిన్న నేను వరల్డ్ బ్యాంకు టీమ్‌తో మాట్లాడినపుడు స్పష్టంగా చెప్పారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఇందాక ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రిగారు లేరు అధ్యక్షా. ఇరిగేషను మంత్రిగారు సమాధానం చెబుతున్నపుడు నేను అడిగాను. ఏపి 3 విషయంలో మన ఆర్థిక పరిస్థితి బాగాలేదని వరల్డు బ్యాంకు వారు రుణాలు ఇవ్వడానికి సుముఖంగా లేరని పేపర్లో చూశాను. మీరు వచ్చిందని చెబుతున్నారేమిటి? ఏది నిజం? క్లారిఫికేషను కన్‌సిస్టెంట్‌గా ఉండాలని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ప్రతి సీఎం రాష్ట్రానికి డబ్బు రావాలనే అనుకుంటారు. కానీ, డబ్బులు ఇచ్చేది ఫైనాన్సు. నేను మొన్న మీ పరిమిషన్లతో వరల్డ్ బ్యాంకు టీము వద్దకు వెళ్లాను.

శ్రీ కె. బాపిరాజు: ఇవి టెంపరరీ అరేంజిమెంట్సా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నాట్ లైక్ దట్ వరల్డ్ బ్యాంకుతో మాట్లాడింది యింకా డిపార్టుమెంట్సుకి సర్క్యులేట్ కాలేదు. అప్పటి నుంచి డిస్కషన్సు అవుతున్నాయి. వాళ్లు వస్తాయని అనుకుంటున్నారు. తాము ఏ.పీ. ఎకానమీ మీద స్టడీ చేస్తున్నామనీ, స్టడీ పూర్తి అయినాక పరిస్థితులు చూసుకుని రిలీజు చేస్తామని వరల్డ్ బ్యాంకు వారు అన్నారు. ఇవాళో మాట రేపు ఒక మాట కాదు. వాస్తవాలు చెబుతున్నాను. అన్నీ స్ట్రీమ్‌లైన్ చేసి కొంతైనా తిరిగి పే చేసే పరిస్థితి వస్తే ఎ.పి.ఎస్.ఇ.బి.కి కూడా ట్రాన్స్‌మిషనుకు, డిస్ట్రిబ్యూషనుకు రూ.3 లేక 4 వేల కోట్లు ఇస్తామని చెబుతున్నారు. మాకు నమ్మకం కుదరాలంటున్నారు. ఏపీలో మంచి పొటెన్షియాలిటీ, రిసోర్సెస్ ఉన్నాయని అందుకని కన్సిడర్ చేస్తామని అంటున్నారు. రాజస్థాన్, కర్ణాటక, ఆంధ్ర, వెస్ట్ బెంగాల్ వంటి నాలుగైదు రాష్ట్రాలను వరల్డ్ బ్యాంకు వారు సెలక్టు చేసుకున్నారు. ఫాలో అప్ చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు బాగుంటే ఇస్తామంటున్నారు.

లేకపోతే వారు మరో రాష్ట్రానికి పోయే పరిస్థితి ఉంది. ఇక వెల్ఫేర్ స్కీమ్సు విషయానికి వస్తే వీటి నిమిత్తం ఒక దశాబ్దంలో 521 శాతం ఖర్చు పెరిగింది. 1984-85 లో 390 కోట్లుంటే 1996-97కి రూ.2,263.56 కోట్లు, వెల్ఫేర్ మీద ఖర్చు చేశాం. ఇందులో ట్రైబల్ వెల్ఫేర్, ఎస్‌సి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం ఖర్చులు కూడా ఉన్నాయి. హౌసింగ్ మీద గత 10 సంవత్సరాలలో 435 శాతం అధికంగా ఖర్చు చేశాం. ఈ సంవత్సరం ఇంకా పెంచాలని అనుకుంటున్నాం. హౌసింగుకు డిమాండు ఉంది. ప్రజలలో రెస్పాన్సు కూడా ఉంది. వాళ్లు కూడా కొంత డబ్బులు వేసుకుంటున్నారు.

రూరల్ డెవలప్‌మెంటుకు ఒక దశాబ్దంలో 167 శాతం మేర ఖర్చు పెరిగింది. కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రారంభించినప్పుడు 1982-83లో రూ.4 కోట్లు అయింది. అది 1983-84లో రూ. 95.75 కోట్లు, 1984-85లో రూ.137 కోట్లు, గత సంవత్సరం రూ.1143 కోట్లు, కాగా ఈ సంవత్సరం ఎస్టిమేట్స్ ప్రకారం రూ.1308 కోట్లు కానుంది. ఎలక్షన్ కోసం కాంగ్రెసు గవర్నమెంటు ఇష్యూ ప్రైస్ పెంచలేదు. ఒక రూపాయి పెంచినా రూ.1800 కోట్లో లేక రూ.1900 కోట్లో అవుతుంది. పర్సంటేజ్‌వైజు చూస్తే, 1983-84 నుంచి 1996-97కి 1366 శాతం మేర వ్యయం పెరిగింది. ఇది అత్యధికంగా పెరిగిన వ్యయం. మరోవైపు టాక్సు రెవెన్యూలు, స్టేట్ ఎక్సైజ్, మోటార్ వెహికిల్ టాక్సు, రిజిస్ట్రేషను మరియు స్టాంపులు, ల్యాండు రెవెన్యూ, వాటర్ మొదలైన వాటి పైన ఎక్కువగా ఆదాయం పెరగడం లేదు కేంద్రంలో అయితే ఇన్‌కం టాక్సు, కార్పొరేట్ టాక్సు, ఎక్సైజ్, కస్టమ్స్ డ్యూటీ ఉన్నాయి. కేంద్రానికి ఆదాయం పెరుగుతుంటే మనకు మాత్రం పెరగడం లేదు. మనకు లిమిటేషన్సు ఉన్నాయి. సేల్స్‌టాక్స్ విపరీతంగా పెంచితే ట్రేడ్ డైవర్షన్ వచ్చే ప్రమాదం ఉంది. వచ్చే టాక్సులు కూడా రావు. ఇంకా మనకు మినరల్సు, ఫారెస్టులలో కొంత డబ్బు వస్తుంది.

ఈ రోజు వేరే రాష్ట్రాలలో కూడా ట్యాక్సు కలెక్టు చేస్తున్నారు. ఎస్.డి.పి. రేషియో ఇండికేటర్ ప్రకారం పన్నులను మానిటర్ చేస్తారు. దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 8.6 శాతం, తమిళనాడులో 10.8 శాతం, కర్ణాటకలో 12.6 శాతం, కేరళలో 12.5 శాతం, ఆల్ ఇండియా స్థాయిలో 14.2 శాతం ఉంది. టాక్స్ కలెక్షను విషయంలో మనమే లోయెస్ట్. ఏపీలో 1984-85లో మన టాక్స్‌లు రూ.1173 కోట్లు ఉంటే 1985-86లో రూ. 4,067 కోట్లకు పెరిగింది. పర్సంటేజ్ ఆఫ్ గ్రోత్ చూస్తే ఇది 346 శాతం. ఇక తమిళనాడులో అయితే రూ.1297 నుంచి రూ.5,694 కోట్లు అయింది. అంటే 438 శాతం పన్ను పెరిగింది. కర్ణాటక రూ.991 కోట్లు ఆ రోజున ఉంటే అది ఈ రోజు రూ. 5,116 కోట్లు. అంటే గ్రోత్ రేట్ 552 శాతం. కేరళలో రూ.621 కోట్లు ఉండే టాక్స్‌లు రూ.2,859 కోట్లకు చేరాయి. గ్రోత్ రేటు 459 శాతం. మహారాష్ట్రలో రూ.1966 కోట్లు ఉండేది రూ.9.530 కోట్లకు పెరిగింది. గ్రోత్‌రేటు 484 శాతం.

ఇక, కాంగ్రెసు, తెలుగుదేశం పాలనలో మన ట్యాక్సులు చూస్తే 1984 నుంచి 1995-96 కు సేల్సు ట్యాక్సు రూ.610 కోట్లు ఉండేది రూ. 2900 కోట్లు అయింది. అంటే 474 శాతం పెరిగింది. ఎక్సైజ్, ప్రొహిబిషను వల్ల రూ.351 కోట్లు ఉండే పన్ను ఈ రోజు రూ.77 కోట్లకు పడిపోయింది. అంటే.. మైనస్ 452 శాతం. మోటారు వెహికిల్ టాక్సు రూ. 93 కోట్ల నుంచి రూ.461 కోట్లకు పెరిగింది. 495 శాతం గ్రోత్‌రేటు. స్టాంపులు, రిజిస్ట్రేషను రూ.53 కోట్లు ఉండేది రూ.325 కోట్లు అయింది. 614 శాతం వచ్చింది. ల్యాండు రెవెన్యూ రూ. 17 కోట్లు ఉండేది రూ. 57 కోట్లుకు పెరిగింది. అంటే 325 పర్సంట్. దీనిలో 11.40 బకాయిలు ఉంటున్నాయి. ఇది కూడా కలక్ట్ చేయలేకపోతున్నాము. ఇవన్నీ చూసినప్పుడు అనుకొన్నంతగా ట్యాక్సెస్ పెరగలేదు. ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగింది. ఏ విధంగా దీనిని సెట్ చేస్తామో ఆలోచించాలి. అందుకనే నేను ఈ రోజు వైట్‌పేపర్‌పై ఇంత చెప్పవలసి వచ్చింది. దీనిపై

ఆలోచించాల్సిన బాధ్యత అందరిదీ దీనిపై రిమిడీ స్టెప్స్ తీసుకోకపోతే, ఇంకా రాష్ట్రం క్రైసిస్‌లో పడే ప్రమాదం ఉంది. అందుకే స్టేట్ ఫైనాన్స్ మీద, రెవిన్యూ రిసీట్స్ మీద, ఎస్టాబ్లిష్ ఎక్స్‌పెండిచర్ మీద, కోపరేటివ్ సెక్టారు, పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్, ఏ.పీ.ఎస్.ఇ.బి. ఇరిగేషన్, వెల్ఫేర్ స్కీములు ఇలా ఏమేమి చేస్తున్నాయో ఆ డీటెయిల్స్ ఇవ్వడం జరిగింది. దీనిపై డెమొక్రటిక్‌గా డిస్కస్ చేసుకోవాలి. న్యూ డైరెక్షన్‌లో ఆలోచించాలి. ఏ రాష్ట్రంగానీ, దేశం గానీ బాగుపడాలంటే ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్, సబ్సిడీస్‌ని, డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌ను బ్యాలెన్స్ చేసుకోవాలి. మనం కేవలం 900 కోట్ల రూపాయలే క్యాపిటల్ ఎసెట్స్‌గా ఖర్చుపెడుతున్నాము. కానీ, లక్షల కోట్ల రూపాయలు మనకు ఖర్చు అవుతోంది. ఈ ఇష్యూ మీద మీరు చాలా క్షుణ్ణంగా డిస్కస్ చేయాలి. నేను వివిధ రంగాల వ్యక్తులతో మాట్లాడాను. ప్రైవేటు పెట్టుబడిదారులు, ఎడిటర్స్, జర్నలిస్టులు, అఫిషియల్స్, ఎన్.జి.వోలతో, పొలిటికల్ పార్టీలతో, ఇండస్ట్రియలిస్ట్‌లతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడాను.

ఇవన్నీ మీరు చూచే ఉంటారు. దీనిపై ప్రజలు ఎలా రియాక్ట్ అవుతారో, ఈ సలహాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో చూడవలసి ఉంది. అంతేకాకుండా, కొంతమంది లెటర్లు రాశారు. సుమారు కొన్ని వేల లెటర్లు వచ్చాయి. కొన్ని సజెషన్స్ వచ్చాయి. అడ్మినిస్ట్రేషన్‌ను స్రీమ్‌లైన్ చేయాలనే కాకుండా, కొంతమంది దీనిపై సర్వే చేశారు. సబ్సిడీని రేషనలైజ్ చేయాలని చెప్పారు. రెవిన్యూ లాసెస్ ఉన్నాయి. అవన్నీ టైటెన్ చేయమని, లీకేజి ప్లగ్ చేయమని చెప్పాను. అడ్మినిస్ట్రేషను స్రీమ్‌లైన్ చేసి ఫెక్టివ్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తే బాగుంటుందని చెప్పారు. కరప్షన్‌ను ఎరాడికేట్ చేయాలని కొందరు, న్యూ సిస్టంను బిల్డప్ చేసి, ఇప్పటి సిస్టంను బాగా ఇంప్రూవ్ చేయాలని కొందరు సజెషన్స్ ఇచ్చారు.

ఏ రాష్ట్రంగానీ, దేశం గానీ బాగుపడాలంటే ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్, సబ్సిడీస్‌ని, డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌ను బ్యాలెన్స్ చేసుకోవాలి. మనం కేవలం 900 కోట్ల రూపాయలే క్యాపిటల్ ఎసెట్స్‌గా ఖర్చుపెడుతున్నాము.

ఈ రోజు పవర్ సిస్టమ్స్ అన్నీ స్ట్రీమ్‌లైన్ చేయాలని ఆలోచిస్తున్నాము. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, రోడ్ సర్వీసెస్‌కు సంబంధించి కూడా ఆలోచన చేస్తున్నాము. మనకు 4400 కిలోమీటర్ల ఆర్ అండ్‌బిరోడ్డు ఉంది. కిలోమీటరుకు రూ.40,000 ఖర్చు పెడుతున్నాము. మళ్లీ రైనీ సీజన్ వచ్చేనాటికి రోడ్డు పోతుంది. ఆ రోడ్లు మళ్లీ వేస్తున్నాం. గత సంవత్సరం మెయిన్‌టెన్స్‌కు రూ. 61.15 కోట్లు కేటాయించాము. మొత్తం మార్క్ చేశామని చెప్పినా మన రోడ్స్ కండిషన్ ఇంప్రూవ్ కొంత ఇంప్రూవ్ అయింది. ఈ సంవత్సరం ట్రాన్స్‌ఫోర్స్ వేసి ప్రతి కిలోమీటరుకు కంప్యూటర్ మార్క్‌పెట్టి, ఎంత ఖర్చుపెడుతున్నాం? రిపేర్లకు, మెయిన్‌టెన్స్‌కు, రెన్యూవల్స్‌కు ఎంత కన్సర్న్ ఇంజనీర్స్ ఎవరు? కంట్రాక్టరు ఎవరు? అనేది కూడా మానిటర్ చేయదలచుకున్నాము. గ్యారంటీ పిరియడ్‌లో ఆ రోడ్డుపోతే కాంట్రాక్టర్ దానిని బాగుచేసే బాధ్యత ఆయనపైనే పెట్టాలని అనుకొంటున్నాము. అది చేయకపోతే అతనిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని భావిస్తున్నాము.

శ్రీ కె. బాపిరాజు: మీరు కంప్యూటరైజ్ చేస్తామని చెబుతున్నారు. చాలామంచిదే. కానీ, అది డబ్బు ఉన్నప్పుడే జరుగుతుంది. కంప్యూటరైజ్ చేస్తాము. వర్క్ చేస్తారు. వచ్చే సంవత్సరం బిల్

వస్తుంది. ఇది ప్రాక్టికల్‌గా వర్కవుట్ కాదు. ముందు ప్రొవిజన్స్‌కు డబ్బు అరేంజ్ చేసుకొని, దానికి తగ్గ పని ప్రారంభం చేసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: డబ్బులు లేకపోతే చేయలేము. నిజమే, అయితే ఎకౌంటబిలిటీ తెస్తే, ఖర్చుపెట్టిన దానికి లెక్క కనిపిస్తుంది. హైదరాబాద్‌కు ముందు కంప్యూటరైజ్ చేయాలని అన్నాము. డెవలప్‌మెంటుపై ఎన్నో రకాలుగా డబ్బు ఖర్చు చేస్తాము. కనుక రికార్డులేనిదే ఇవన్నీ చేయలేము. ఒక్క నెలలోనే మొత్తం చేయ లేము. పై నుండి కింది స్థాయివరకు ఫేజ్డ్ మ్యానర్‌లో పెట్టుకొని మానిటర్ చేసుకొంటే సక్రమంగా వస్తుంది. దానిని వెరిఫై చేసుకొనే అవకాశం ఉంటుంది. ఇవన్నీ ఇంటర్‌లింక్డ్. ఎకౌంటబిలిటికీ సంబంధించిన వాచింగ్ అనేది వస్తే కింది వాళ్లు భయపడతారు. డివిజనల్‌కు ఒక కంప్యూటర్ పెట్టకపోయినా ఎస్.ఇ. లెవెల్లో, సి.ఇ. లెవెల్లో పెట్టినా 50 శాతం వరకు కవర్ అవుతుంది. మానిటర్ చేస్తున్నారనే భయం ఉండి చాలావరకు కంట్రోల్ అవుతుంది. ఇన్ఫర్మేషన్ తీసుకొని ఫీల్డ్ మీదకు కూడా పోతున్నాము. మా మంత్రులు కూడా ఫీల్డ్ వర్క్ చేయడం జరుగుతోంది. ఇంకా ఇందుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై ఈ సెషన్ అయిన తరువాత ఒక మీటింగ్ పెడతాము. అందులో మీ సజెషన్స్ ఇవ్వండి. అడ్మినిస్ట్రేషన్‌ను ఇంప్రూవ్ చేయడానికి, ఎఫిషియెన్సీని పెంచడానికి అది ఉపయోగపడుతుంది.

ప్రైవేటు ఎంటర్‌ప్రైజెస్ అయితే ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పెట్టుకొని అందులో ఎప్పటికప్పుడు కాలిక్యులేట్ చేసుకొని, దాని రెమిడీకి మెజర్స్ తీసుకొంటున్నారు. మన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో 5, 6 సంవత్సరాల నుండి ఆడిట్ చేయలేదు. ఎకౌంట్స్ లేవు. మొత్తం స్ట్రీమ్‌లైన్ చేయాలి. చాలా ఈజీగా. ఐపోతుందనీ, ఓవర్‌నైట్ మార్పు చేస్తామనీ, రాష్ట్ర డైరెక్షన్ మార్చి ఏదో చేస్తామని చెప్పడం లేదు. ప్రజలవద్దకు పాలన పెట్టడం, శ్రమదాన కార్యక్రమం పెట్టడంతో, బాగు అయింది అని చెప్పడం లేదు. కొలనుపాక వద్ద రామమోహన రావుగారు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. అక్కడ 30 గ్రామాలు సబ్‌మెర్జ్ అవుతాయి. 20 వేల ఎకరాలు సబ్‌మెర్జ్ అవుతుంది కాబట్టి ఈ కాలువ రిపేర్ చేయాలని అన్నారు. అది ఎస్టిమేట్ చేస్తే రూ. 6 కోట్లు అయింది. ఇంత డబ్బు ఎట్లా పెడతాము అని అన్నాను. డిలే చేశాము. అక్కడ గ్రామాలవారు ముందుకు వచ్చి శ్రమదానం చేస్తున్నారు. ఆ పనిమొత్తం కేవలం రూ 60 లక్షలలోనే ఆ గ్రామస్థులు చేశారు. 60 లక్షలతో పని అయింది. కావాలంటే వెళ్లి చూడండి. ఎం.ఎల్.ఏ. సీతాదేవీగారున్నారు. 80 కిలోమీటర్ల డ్రెస్సుకు పని చేయించారు. దానికి కావలసిన మిషను, కాస్ట్ ప్రొక్షెమ్ ఇచ్చాము. బాపిరాజుగారు కూడా నర్సాపూర్‌లో చేశారు.

శ్రీ కె. బాపిరాజు: లాస్ట్ ఇయర్ చేసిన బిల్సు ఇంతవరకు ఇవ్వలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: బాపిరాజుగారు చెప్పింది నిజమే. ఇది ఒక సమస్యగానే ఉంది. వెస్ట్ గోదావరి మంత్రులు ఇది నా దృష్టికి తెచ్చారు. రూ. 40 లక్షలు కావాలన్నా రిలీజ్ చేస్తాము. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా శ్రమదానం కోసం ఎవరు ముందుకు వచ్చినా ఆ పనులకు డబ్బులు ఇస్తాం. మీరు కూడా రండి. ఇమీడియట్ ఇప్పిస్తాము. ఈరోజు కాంట్రాక్టరు వ్యవస్థ చూస్తే 30,

40 రూపాయల పనిని వారు రూ. 100కి గానీ చేయరు. అదే శ్రమదానంలో గ్రామస్థులు ఇన్వాల్వ్ అయితే, రూ.100 రూపాయలు ఇస్తే రెండు మూడు వందల విలువగల పని చేస్తున్నారు. ఈ మధ్య సికిందరాబాద్ కాన్స్టిట్యూయెన్సీకి వెళ్లాను. ఆ కాలనీ అసోసియేషన్ వారు చెప్పారు. వాస్తవంగా మీరు కూడా వెళితే చూసుకోండి.

అక్కడ ఒక డ్రైయిన్ కావాలని అడిగారు. ఎస్టిమేట్స్ తయారు చేయమంటే. డిపార్టుమెంటు వారు రూ.64.00 లక్షలకు ఎస్టిమేషన్స్ తయారుచేశారు. కాలనీ వారు, మీరు డిజైన్ ఇస్తే మేమే పని చేసుకుంటామని అడిగారు. వారికి డిజైన్స్ ఇస్తే రూ. 4.50 లక్షలతో పనులు చేయించారు. నాలుగైదు టైమ్స్ వర్క్ జరిగి ఉంటుంది. మా అధికారులు కూడా దానిపై కామెంట్ చేయలేదని చెబుతున్నాను. ప్రజలను భాగస్వాములను చేస్తే తప్ప, ప్రజలు ఇంటరెస్టు తీసుకుంటే తప్ప, 'నాది' అనే భావన వస్తే తప్ప మార్పురాదు. అన్నీ గవర్నమెంట్లే చేయలేదు. ఆ డైరెక్షన్‌లో, ముందుకు పోవాలి. ఏ గ్రామంలో, అయినా ప్రజలు ముందుకు వస్తే, శ్రమదాన కార్యక్రమంలో వారిని ఇన్వాల్వ్ చేస్తున్నాము.

ప్రజలు ముందుకు వచ్చి పనులు చేస్తున్నారు. ఈరోజో, రేపో, మొత్తం అంతా మార్చేస్తానని, చేయించేస్తానని నేను చెప్పడం లేదు. సమస్యలున్నాయి, బాధలున్నాయి. ఇది ఈజీ ఎక్సర్‌సైజ్ కాదు. ఈజీ అయితే నేనే కూర్చుని మొత్తం అంతా చేసేవాడిని. కానీ, ప్రజలను ఎడ్యుకేట్ చేసి, మీ అందరితో కలిసి ఈ కార్యక్రమం చేయాలనే ఉద్దేశ్యంతో మీ దగ్గరకు వచ్చాను. మిమ్మల్ని అందరినీ కోరేది, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఎక్కడెక్కడ లీకేజెస్ ఉన్నాయో, ఏ విధంగా ఈ వ్యవస్థను మార్చాలో, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలో సూచనలు ఇస్తే వాటిని అన్నిటినీ పరిగణనలోకి తీసుకొని రాష్ట్రాభివృద్ధి కోసం పని చేద్దాం. ధన్యవాదాలు.



రాష్ట్రఆర్థిక పరిస్థితిపై
సమీక్ష సమావేశాలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ (కొనసాగింపు)

19 జూలై, 1996

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన రాష్ట్ర ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు ఒక అవగాహనకు రావాలని చెబుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం కోసం కొన్ని సూచనలు చేస్తున్నాం. నిషేధం ఉన్నప్పుడు త్రాగిన పద్ధతి వేరు, త్రాగినవారు ఇప్పుడు జాగ్రత్తగా ఉంటున్నారు. చట్టానికి దొరికిపోతామనే భయంతో భద్రంగా ఉంటున్నారు సాంఘిక భద్రత కల్పించబడింది. సాంఘిక భద్రతను సడలించే చర్యలు తీసుకోవద్దని చెబుతున్నాను. పోలీసు కేసులు తగ్గాయి. హెరాస్‌మెంట్ తగ్గింది. మహిళలను అవమానించడం తగ్గింది. ఇంతకుముందు స్త్రీలు అనేక అవమానాలకు, ఇక్కట్లకు గురయ్యారు.

ఈవాళ అటువంటి పరిస్థితులు లేవు. త్రాగి తప్పు చేశాడు అనేది. బహిరంగంగా చెప్పే పరిస్థితి లేదు. స్త్రీ రాత్రిపూట ఇంటికి క్షేమంగా రాగలుగుతోంది. గాంధీగారు కన్న కలలు కొన్నయినా ఫలించాయని చెబుతున్నాను. మద్య నిషేధాన్ని కానీ, కిలో రెండు రూపాయల బియ్యాన్ని కానీ సడలించడం సరియైంది కాదని నా అభిప్రాయం. సడలించవద్దని స్ట్రాంగ్‌గా చెప్పదలచుకున్నాను. 23వ తేదీన జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఈ 2 విషయాల మీద ఎటువంటి నిర్ణయాలూ చేయవద్దని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నిన్న, ఈ రోజు, చాలామంది శాసనసభ్యులు, ప్రతిపక్షనాయకులు, స్టేట్ ఫైనాన్స్ మీద, అదే మాదిరిగా ఏ ఏ అంశాలపై వైట్ పేపర్స్ ఇచ్చామో వాటి అన్నిటిపై చాలా క్షుణ్ణంగా డిస్కస్ చేశారు. ఈ రోజు ఈ డిస్కషన్ అంతా చూసిన తరువాత, చాలా ఎడ్యుకేటివ్‌గా చాలా విషయాలు రాబోయే జనరేషన్‌ను, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చాలామంది మాట్లాడా రనిపించింది. వారందరికి మనస్ఫూర్తిగా నా ధన్యవాదాలు. ఒకరిద్దరు అయితే పొలిటికల్‌గా మాట్లాడారు. దానికి కూడా నాకు బాధలేదు. వారి సిద్ధాంతపరంగానో లేక తెలుగుదేశం అంటే వ్యతిరేకభావన వలనో వారు అలా మాట్లాడారు. దానికీ బాధ లేదు. వారి అభిప్రాయాలు వారు చెప్పారు.

అధ్యక్షా, ఈ రోజు నేను చేస్తున్న మార్పులు ఆనందంగా చేస్తున్నానని అనుకోవడం లేదు. విధిలేని పరిస్థితిలో ఇది చేయకపోతే భావితరాలు మనలను క్షమించవని, రాష్ట్ర భవిష్యత్తు, అంధకారం అవుతుందని, కొంత బాధతోనీ ఈ డెసిషన్ తీసుకుంటున్నాను. కొంతమంది మిత్రులు మాట్లాడుతూ, ధైర్యంగా చేయండి. భయపడడం ఎందుకని చెప్పారు. నేను భయపడడం లేదు. ఏదయినా డెసిషన్ తీసుకోవలసి వస్తే గట్టిగా ఆ డెసిషన్ తీసుకుంటాను. ఇప్పుడు తీసుకోబోయే డెసిషన్ మీద ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది. నా కుటుంబానికి సంబంధించినది అయితే ఎవరినీ అడగకుండా తీసుకోవచ్చు. రాష్ట్ర భవిష్యత్తు కాబట్టి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నాను.

ఇంతకుముందు గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడారు. కేంద్రంలో పెట్రోల్ ధర పెంచారు. మొన్ననే రెల్వే బడ్జెట్ పెట్టారు. మనందరం వ్యతిరేకించాము. అయినా కేంద్రం వారు ధైర్యంగా చేశారు. కనుక మీరు ఎందుకు ఈ విషయంలో ఆలోచిస్తున్నారని వారు అడిగారు. నేను ఎవరినో బ్లేమ్ చేయడం లేదు. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ రాజకీయ నాయకులే దీనికి బాధ్యులు. వారివల్లనే ఈ విధంగా జరిగిందని చెప్పారు. ఫైనాన్షియల్ డిసిప్లిన్ పెట్టాలని లేకుంటే, రాబోయే రోజులలో ఏపీ అంధకారం అవుతుందని వారు చెప్పారు. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్‌ఫియర్ కావాలని, ఈ ప్రభుత్వం మీద చర్య తీసుకోవాలని రాజకీయంగా ఆయనేదో చెప్పారు. జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ మళ్లీ ఎన్నికలు పెట్టాలన్నారు. ఆనాడు రెండు రూపాయలకు కిలోబియ్యం ధరను మీరు మూడున్నర కిలో చేసినప్పుడు ఎన్నికలు పెట్టలేదే? ఆర్.టి.సి, పవర్ రేట్స్ పెంచారు. అప్పుడు ఎన్నికలు పెట్టలేదే? ఎలక్షన్ మ్యానిఫెస్టోలో రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. కేంద్రంలో కోటి ఉద్యోగాలిప్పిస్తామన్నారు. అందరికీ ఉద్యోగం అన్నారు. కానీ, ఇప్పించలేకపోయారు.

సురేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఏ పార్టీ అయినా ఎలక్షన్ మ్యానిపెస్టో ఇచ్చేటప్పుడు ఇది సాధ్యమా, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెడుతున్నామా లేక ఓట్లకోసం పెడుతున్నామా అనేది ఆలోచించుకోవాలని చెప్పడం జరిగింది. అందుకుగాను వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈనాడు మనం కాంపిటిషన్‌లో పోతున్నాము. సి.పి.యం. మిత్రులు మాట్లాడారు. కేరళకు సంబంధించి మాట్లాడితే నిన్న నయనార్‌గారి ప్రభుత్వం ఒక్క రూపాయి మాత్రమే సబ్సిడీ ఇవ్వడం

జరిగింది. అది మనం మరచిపోతున్నాము. వెస్ట్ బెంగాల్‌లో సబ్సిడీ లేదు. ఈనాడు నేను ఎంతో బాధతో మాట్లాడుతున్నాను. రాష్ట్రానికి ఏదో చేయాలనే తపనతో ఉన్నాను. నేను కూడా 3 సంవత్సరాల కాలం గడుపుకోవాలంటే వీరంతా చెప్పింది ఒప్పుకుని కాలం గడుపుకోడానికి అవకాశాలు ఉన్నాయి. రేపు కరెంటు రాదు. రాకపోయినా ఫరవాలేదు: ఈ మూడు సంవత్సరాలు కాలం గడపవచ్చు. అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవచ్చు. అయినా నేను ఉండవచ్చు. భగవంతుడు ఈ వయస్సులో నాకీ అవకాశం ఇచ్చాడు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, చేతనయినంత సేవ ఈ రాష్ట్రానికి చేయాలనే ఉద్దేశ్యంతో నేను ముందుకు వచ్చాను.

రైతులకు సంబంధించి కరెంటు ఛార్జెస్ 52 శాతం చూపించినప్పుడు, మా అధికారులతో నేను అది తప్పని చెప్పాను. 52 శాతంలో ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉన్నాయి. ఇంకా ఎన్నో ఉన్నాయని చెప్పాను. ఇంతకుముందు బాపిరాజుగారు ఈ విషయమై మాట్లాడుతున్నప్పుడు నేను మాట్లాడాలని నిలబడితే తరువాత చెప్పమని కూర్చోమని అన్నారు. ఇది ట్రాన్స్‌మిషన్ లాసెస్ కాదు. 20 శాతమని అన్నారు. అలా క్యాలిక్యులేట్ చేసే మెథడ్ లేదని తమరిని, మమ్మల్ని అందరినీ బుకాయించారు. థర్మల్ స్టేషన్ నుండి డిస్ట్రిబ్యూషన్ వరకు మీటర్స్ లేవు. అందుకే అనాడు చెప్పడం జరిగింది. ఇందులో తెఫ్ట్, ఫిల్‌ఫరేజ్ ఉంది. 52 శాతం చూపించడం అన్యాయమని వారు అన్నారు. వాస్తవాలు తెలుసు, తెలిసినా విషయాలను వక్రీకరించి మాట్లాడుతున్నారు. అందుకే నేను బాధ పడుతున్నాను. ఇక్కడ తప్పు ఉంది. అని, రెక్టిఫై చేయమని గట్టిగా అడిగినా నేను ఆనందంగా రెక్టిఫై చేసేవాణ్ణి. వీరందరూ సూచనలు చెబుతారని, ఆ సూచనలు విని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో నేను కూర్చున్నాను. లోపల కూర్చున్నా కూడా కోదండరెడ్డి గారు మాట్లాడినది విన్నాను. వారు కొన్ని మంచి విషయాలు చెప్పారు. పార్టీలో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ లేదు. 200 ఎం.ఎల్.ఏ.లు ఉన్నాము. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ వారు 25 మంది, మిత్రపక్షాలు 54 మంది ఉన్నారు. రాజకీయంగా మూడున్నర సంవత్సరాలు కంటిన్యూ కావడానికి దేవుని దయవల్ల ఏమీ బాధ లేదు. కానీ ఈనాడు నేను ఎందుకు తపన పడుతున్నాను. గంటల తరబడి కూర్చుంటున్నాను. వీరందరి సూచనలు ఎందుకు వింటున్నాను? ఒకసారి ఆలోచించాలి.

రాజకీయంగా మూడున్నర సంవత్సరాలు కంటిన్యూ కావడానికి దేవుని దయవల్ల ఏమీ బాధ లేదు. కానీ ఈనాడు నేను ఎందుకు తపన పడుతున్నాను. గంటల తరబడి కూర్చుంటున్నాను. వీరందరి సూచనలు ఎందుకు వింటున్నాను?

నిన్ననే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు లెటర్ పంపించారు. ఒకసారి మీటింగ్‌లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌ని ఒక స్టేజ్‌లో కోపడ్డాను. మా రాష్ట్రం అంటే డిస్క్రిమినేషన్ ఎందుకని నిలదీసాను. మీరు ఎన్నిచెప్పినా మేము వినము. మీరు మా బకాయిల డబ్బిస్తే తప్ప వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బులు రావనే మాట వారు చెప్పారు. అప్పుడు నేను ఓ వారం, పది రోజులలో మేము కొద్దిగా పెంచుతాము. గ్రాడ్యుయల్‌గా అడ్జస్ట్ చేస్తాము. కె.టి.పి.ఎస్. ప్రాజెక్ట్ డబ్బులు లేకఆగిపోతోంది. కొంత అడ్వాన్స్ ఇవ్వమని అడిగాను. వారు ఇవ్వలేదు. గట్టిగా ప్రెషరైజ్ చేస్తే,

కొంచెం కోప్పడితే ఇన్ ప్రిన్సిపల్ ఒక శాంక్షన్ లెటర్ పంపించారు. వారు ఆ లెటర్‌లో మూడు కండిషన్స్ పెట్టారు. Clearance of debt and repayment of the dues. ఇంతవరకూ మనం ఇవ్వవలసినది రీపే చేసి అవి క్లియర్ చేయమని ఒకటి. Adequate positive sanction limit by achieving required DFCR through payment of subsidies etc., for 1995-96. అది ఫైనలైజ్ చేయమని Adequate tariff revision taking place for all consumers in the State so as to enable the APSEB to prescribe for 3%, మూడుశాతం రిటర్న్‌ని పెట్టుకుని, ఇవన్నీ పెంచితే మీరనుకున్న రూ. 500 కోట్లు ఇస్తామన్నారు. రూ. 500 కోట్లు వస్తేనే కె.టి.పి.ఎస్. 9, 10 మనం పూర్తి చేస్తాము. ఏప్రిల్‌లో 500 మెగావాట్స్ ఉత్పత్తి చేయగలుగుతాము. వానలు లేక శ్రీశైలం ప్రాజెక్ట్‌లో నీరు లేదు. 90 శాతం పవర్‌ని ఈనాడు థర్మల్ నుండి రన్ చేస్తున్నాము. రైతులకు ఇది తెలియదు. వారు వర్షాకాలం సీజనుకు పంటలు వేశారు. వారికి కరెంటు కావాలి. అది లేకపోతే వారికి పంటరాదు. అందుకుగాను తమిళనాడును రిక్వెస్ట్ చేశాము. వారు లేదని అన్నారు. ఒరిస్సాని రిక్వెస్ట్ చేస్తే 10 కోట్ల రూపాయలు కడితే ఒక మిలియన్ యూనిట్స్ ఇస్తామన్నారు. మనం తీసుకున్నాం. 1 మిలియన్ యూనిట్‌కి ఏదో అదుక్కునే పరిస్థితిలో ఉన్నాము. ట్రాన్స్‌ఫార్మర్స్‌కి రూ. 100. కోట్లు ఖర్చుపెట్టాము.

అదే మాదిరిగా మీరూ అనుకొంటున్నారు ఈజీగా అయిపోయిందని. తాల్చేరు నుండి బొగ్గుని దిగుమతి చేసుకొన్నాము. కాబట్టి పవర్‌ని మేనేజ్ చేయగలిగాము. 90 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్స్‌లో చేయగలుతున్నాము. ఈరోజు వరల్డ్ బ్యాంక్ టీం రిప్రజెంటేటివ్ వర్జీన్ వచ్చి మన రాష్ట్రంలో చూశారు. అతను క్లియర్‌గా చెప్పాడు. ఆ విషయాలన్ని ప్రెస్‌లో వచ్చాయి. ఆయనే కర్ణాటక వెళ్లి ఆల్‌మట్టి డ్యాం చూశారు. ఫెనాన్స్ చేయడానికి... అది బాధాకరమైన విషయం– మీరు ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవడం లేదు. మీరందరూ 'ఈ పనులన్నీ మీరే చేయాలి. చేయకపోతే లాభం లేదు' అని అంటున్నారు. నేను చాలా బాధ పడుతున్నాను. 1300 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. మన కాంట్రాక్టర్లు ఏ విధంగా ఉన్నారో మీకందరికి తెలుసు. కొన్ని చోట్ల వీరు రాస్తా రోకోలు చేస్తున్నారు.

కొంత మంది కాంట్రాక్టర్లు మన రాష్ట్రం వదిలిపెట్టి పోయారు. శ్రీ గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ 200 కోట్ల రూపాయలు వేస్ అండ్ మీన్స్‌గా తీసుకువచ్చి కొంతైనా పే చేయాలని చేయకపోతే ఇబ్బంది అని చెప్పారు. శ్రీ చిదంబరంగార్ని రిక్వెస్ట్ చేస్తే 250 కోట్ల రూపాయలు ఇస్తామని ఒప్పుకొన్నారు. 230 కోట్ల రూపాయల వరకు ఇప్పుడు ఇచ్చారు. శ్రీశీచురల్ కెలామిటీ ఫండ్‌ని సెకండ్ క్వార్టర్‌గా ఇవ్వాలంటే వాయిదా వేసుకొని తెచ్చాము. పైసా, పైసా ఈ రోజు ఎక్కడ నుంచి రావాలో అక్కడ నుండి తెచ్చి ఖర్చు పెడుతున్నాము. ఇంకా కొంతమంది కాంట్రాక్టర్లు కొన్ని కొన్ని విధాలుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అవినీతితో దెబ్బతీసే పరిస్థితిలో ఉన్నారు. నేను ప్రజలవద్దకు వెళ్లినప్పుడు రెండు రూపాయల కిలో బియ్యం సక్రమంగా అందుతోందా అని అడిగాను. వారు అందుతోందని చెప్పారు. అలాగే పవర్ పొజిషన్ గురించి అడిగాను బ్రహ్మాండంగా ఉందని తెలిపారు. ప్రొహిబిషన్ సక్రమంగా అమలౌతోందా? అని అడిగితే సారా వస్తోంది అని చెప్పారు.

నేను ఏ విషయాన్నీ దాచటం చేయడం లేదు. అది నేను ఒక్కణ్ణే ఇంప్లిమెంట్ చేసేది కాదు. చేతకాకపోతే మీరు ఎందుకు ఉన్నారని కొందరు అంటున్నారు. మీ క్రెటిసిజంను నేను స్పోర్టివ్‌గా తీసుకోవాలి. చిత్తూరు జిల్లాకి 280 కిలోమీటర్ల బార్డర్ ఉంది. మద్యం తెస్తున్నారు. ఒక బాటిల్ మూడు వందల రూపాయల నుంచి నాలుగు వందల రూపాయలకు అమ్ముకొంటున్నారు. మద్యనిషేధాన్ని సక్రమంగా అమలు చేయాలనే ఉద్దేశంతో, త్రాగి వచ్చిన వారికి మీరు ఎందుకు అన్నం పెడుతున్నారని, ఎందుకు అడ్డు చెప్పడం లేదని అనేకసార్లు మహిళలను నేను రెచ్చగొట్టడం జరిగింది. వారు కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. నేను ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుటకు ఎంతవరకు చేయాలో అంత వరకు చేసి తీరుతానని తెలియజేస్తున్నాను.

(సభలో చప్పట్లు)

శ్రీ కె. బాపిరాజు: గతంలో అలానే చప్పట్లు చరిచి ఆయన్ని పంపారు...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: బాపిరాజుగారూ, వాస్తవం చెపుతున్నాను. నేను పొగడ్తలకు ఆనందించే వాడినికాను. అధికారంలో ఉంటే మునగ చెట్టు ఎక్కించే వారూ ఉంటారు, అందితే లాగేవారూ ఉంటారు. ఈరోజు మీరు ఇచ్చిన సూచనలతో ప్రభుత్వ ఫాలసీలను రెవ్యూ చేసుకోవడానికి, ఎక్కడెక్కడైతే తప్పులు ఉన్నాయో వాటిని ఫీడ్ బ్యాక్‌గా తీసుకొని స్ట్రీమ్‌లైన్ చేస్తానని చెపుతున్నాను. ఇప్పుడు కొంతమంది మాట్లాడుతూ కాంట్రాక్ట్స్ 45 నుంచి 50 శాతం ఎక్సెస్‌కి ఇస్తున్నారని తెలిపారు. 50 శాతం ఎక్సెస్‌కి ఇవ్వాలంటే ఎస్టిమేట్స్ వేసిన ఇంజనీర్ల తప్పైనా అయి ఉండాలి లేదా టెండర్ కాల్‌ఫర్ చేసే ఇంజినీర్స్ అయినా కుమ్మక్కై ఉండాలి. మొత్తం టెండర్స్ సమాచారం తెప్పించి అన్ని పార్టీలవారితో మాట్లాడి పకడ్బందీగా చేయాలని ఆలోచిస్తున్నాం. కొంతమంది సభ్యులు డ్యూస్ గురించి చెప్పారు. ఎ.పి.ఎస్.ఇ.బి. నుంచి, కమర్షియల్ ట్యాక్స్ నుంచి డబ్బులు రావాలి. ఇంకా పెద్ద పెద్ద వారి నుంచి కూడా రావాలి. వీటన్నిటినీ కలెక్ట్ చేయాల్సిన అవసరం ఉంది. విద్యుత్ ఛార్జీలు చెల్లించనందుకు కరెంట్ డిస్‌కనెక్ట్ చేస్తే కొంతమంది కోర్టుకి పోతున్నారు.

గతంలో కొంతమంది సభ్యులు మాట్లాడుతూ డిస్‌కనెక్ట్ చేస్తే వారు కోర్టుకి వెళ్లడానికి వీలు లేదని చెప్పారు. దానికి సంబంధించిన విషయాలను మేము స్టడీ చేశాము. కొన్ని లీగల్ లూప్‌హోల్స్ ఉన్నాయి. అవి ఎగ్జామిన్ చేస్తున్నాం. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంటులో కొన్ని సమస్యలు ఉన్నాయి. అందుకు ఆ రేట్లను కంప్యూటరైజేషన్ చేశాము. కమాడిటీవారీగా, సర్కిల్‌వారీగా మానిటర్ చేస్తాము. అంతే కాకుండా కొత్త డైరెక్ట్ రిక్రూటీలకు చెక్ పోస్టులలో ఫస్ట్ టైం పోస్టింగ్స్ ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. వారు కనీసం రెండు మూడు సంవత్సరాలైనా హానెస్ట్‌గా పని చేస్తారని ఆశిస్తున్నాను. అదే మాదిరిగా విజిలెన్స్‌లో ఎస్.ఐ, డి.ఎస్.పి.లకు ఫస్ట్ పోస్టింగ్ ఇస్తే వారూ రెండు మూడు సంవత్సరాలు నీతిగా ఉంటారని అనుకొంటున్నాను. ఇంతకుముందు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ, 30 శాతం అయినా సరే ప్రొడక్షన్ క్యాపిటల్ ఎక్సెపెండిచర్ పెట్టాలని అన్నారు. అది కరెక్ట్ అయిన డెసిషన్. దాని గురించి ప్రయత్నం చేయాలి.

మరి కొంతమంది సభ్యులు మాట్లాడుతూ మీరు శ్వేతపత్రం పెట్టి, పేదవారికి వ్యతిరేకంగా, మహిళలకు వ్యతిరేకంగా, రైతులకు వ్యతిరేకంగా, ఉద్యోగులకు వ్యతిరేకంగా, ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్‌లకు వ్యతిరేకంగా అని డైరెక్ట్‌గా చెప్పకుండా ఇన్‌డైరెక్టుగా ఎత్తి పొడిచినట్లు మాట్లాడారు. ఈ శ్వేతపత్రం వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజెప్పడం కోసం మాత్రమే. టోటల్ ఫ్యాక్ట్స్ ఇవ్వడానికి నేను ఎప్పుడూ భయపడను. మనమందరం చర్చించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి చర్యలు గైకొనాలని సూచిస్తున్నాను. గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకోబోయే డెసిషన్స్‌ని అనౌన్స్ చేస్తే బాగుంటుందని కోరారు. ఈ చర్చకి సంబంధించిన వివరాలు క్యాబినెట్‌లో చర్చించాలి.

మీ అందరి దగ్గరా ఫీడ్ బ్యాక్ ఎందుకు విన్నానంటే ఒక ప్రిన్సిపుల్ ప్రకారం చేయాలని ఎవరి వద్దనైతే డబ్బులు ఉన్నాయో, ఎవరైతే పే చేయగల కెపాసిటీ ఉందో వారిపైనే పన్నులు వేయాలనే ఉద్దేశ్యంతోనే. సభ్యులు చెప్పడం జరిగింది. ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా అదేనని తెలియజేస్తున్నాను. పేదవారికి రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. 7 వేల కోట్ల రూపాయలు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కి ఇచ్చాక ఏ విధంగా ఎకానమీని బాగుచేస్తామని అడుగుతున్నాను. సబ్సిడీకి, వెల్ఫేర్ ప్రోగ్రామ్‌లకి నిధులు ఇస్తూనే ఎస్టాబ్లిష్‌మెంట్‌కి, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కీ బ్యాలెన్స్ చేసుకోవలసిన అవసరం ఉంది. తాత్కాలికంగా పేదవారిని ఆదుకోవడం, శాశ్వతంగా పేదరికాన్ని తొలగించడం... ఈ రెంటినీ బ్యాలెన్స్ చేసుకొన్నప్పుడే రాష్ట్రం బాగుపడుతుంది. వాటర్ రేటు విషయం చెప్పారు అది ఆలోచిస్తాను. రైతులకు కాలువలను అప్పజెప్పే విధంగా యూజర్స్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తూ, స్టాచుటరీ పవర్స్ ఇస్తూ, వచ్చే డబ్బులో ఎంత ఇవ్వాలో రేషియో ఇస్తే, వారే చూసుకొంటారని భావిస్తున్నాం. రాబోయే సమావేశాలలో ఆ బిల్లు తేవడం జరుగుతుంది. రెండో విషయం శ్రమదానం కార్యక్రమం. చాలామంది దానిని అపహాస్యం చేశారు. ఎక్కడైనా సరే శ్రమదానం గురించి ఫోర్స్ చేయవద్దు. వాలంటరీగా వచ్చిన వారిని చేయనివ్వండి. దీనిని ఎక్కడా కూడా. మిస్‌యూజ్ చేయకండి. అలా జరిగినట్లు తెలిస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము. ఈ కార్యక్రమాన్ని శాశ్వత కార్యక్రమంగా చేద్దాము. ఈ విషయంలో ముందుకు వచ్చిన గ్రామాలకు వీలైనంతవరకూ వసతులు కల్పించడానికి కూడా ఈ ప్రభుత్వం రెడీగా ఉంది. ఆ విధంగా మోటివేట్ చేయడానికి ఆలోచిస్తున్నాము. ఎక్స్‌పెండిచర్ గురించీ చాలమంది సభ్యులు చెప్పారు. అన్‌ప్రొడక్టివ్ ఎక్సెపెండిచర్ ఉందని, దుబారా ఖర్చులు చేస్తున్నామని కూడా అన్నారు. రిసోర్స్ మొబిలైజేషన్ అండ్ ఎక్సెపెండిచర్ కంట్రోల్ కొరకు ఒక సెక్రటరీని పెట్టి, టోటల్‌గా ఇవన్నీ ఎనలైజ్ చేసి, ఆ డీటైల్స్ అన్నీ క్యాబినెట్‌కు తెప్పించే ఎక్సర్‌సైజ్ చేస్తాం. సిక్స్ పాయింట్స్ ఫార్ములా గూర్చి కార్పొరేషన్స్ గురించి చెప్పారు. కొన్ని డిపార్ట్‌మెంటులలో ఎంప్లాయిస్‌ను సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నాం అని చెప్పారు. ఇలాటి వాటన్నింటినీ ఎప్పటికప్పుడు కంపేర్ చేసుకుంటూ ప్రతి క్యాబినేట్‌కూ ఆ డీటైల్స్ ఇవ్వడం కొరకు ఈ సెక్రటరీ, రిసోర్స్ మొబిలైజేషన్ అండ్ ఎక్స్‌పెండిచర్ కంట్రోల్ పనిచేయడం జరుగుతుంది. ఈ రోజు మీరు ఇచ్చిన సూచనలకు మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.



మైనార్టీల సమస్యలపై విజ్ఞాపన పత్రాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి

అల్ప సంఖ్యాక వర్గాల సమస్యలు మరియు వక్ఫ్ ఆస్తులు

24 ఫిబ్రవరి, 1997

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మైనారిటీ వెల్‌ఫేర్ మీద అన్ని పార్టీల వారూ మాట్లాడారు. ముఖ్యంగా బి.జె.పి సభ్యుడు బాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ బాగా సపోర్ట్ చేశారు. కానీ, అప్పుడు విద్యాసాగరరావుగారు సభలో లేరు. మైనారిటీ వెల్‌ఫేర్ అన్నా, మైనారిటీస్ అన్నా బి.జె.పి.కి జ్ఞాపకం వచ్చేది పాయింట్ ఆఫ్ ఆర్డర్ మాత్రమే. అధ్యక్షా, ఈ రోజు మైనారిటీస్ విషయం ఆలోచించినప్పుడు ముస్లింలు, క్రిస్టియన్స్ ఇంకా అదర్ మైనారిటీస్‌ను మెయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అన్ని రంగాలలో వారిని ప్రోత్సహిస్తే వారు కలవలేరు. ఆర్థికంగా, సాంఘికంగా, విద్యాపరంగా మైనారిటీస్ చాలా వెనుకబడి ఉన్నారు. మైనారిటీ మహిళలు చదువు విషయంలో చాలా వెనుకబడి ఉన్నారు. ఈ ఇన్ బ్యాలెన్స్‌ను, బ్యాలెన్స్ చేయవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నది. అయితే ఈ రోజు కాంగ్రెస్ సభ్యులు, మిగతా పార్టీల వారందరు కూడా మాట్లాడుతున్నారు. గతంలో వారు దీనిపై ఏమీ చేయకుండా, ఈ రోజు మేము ఏమీ చేయలేదని దీనిగురించి నిందిస్తూ మేము మట్లాడకమునుపే వారు వాకౌట్ చేయడమో లేకపోతే ఆ సమస్యపైన సమయం వేస్ట్ చేయడం తమరు చూస్తున్నారు. మైనారిటీ వెల్‌ఫేర్ బోర్డ్‌కి

1993-94వ సంవత్సరంలో కాంగ్రెస్ వారు రూ.2కోట్లు, 1994-95వ సంవత్సరంలో రూ.1కోటి 87 లక్షలు ఖర్చు పెట్టారు. రెండు సంవత్సరాలలో వారు ఖర్చు పెట్టింది రూ.3 కోట్ల 94 లక్షలు మాత్రమే. మా తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1995-96లో రూ.5 కోట్ల 10 లక్షలు ఖర్చు పెట్టాము. 1996-97లో రూ.24 కోట్లు బడ్జెట్‌లో ఇచ్చి రూ.13 కోట్లు ఇప్పటికే రిలీజ్ చేశాము.

ఈ విధంగా రూ.18.10 కోట్లు ఈ రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టడం జరిగింది. 1984 నుండి 1994 వరకు కాంగ్రెస్ వారు ఖర్చు పెట్టింది రూ.10.80 కోట్లు. వారు అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీలకు ఏమీ చేయలేదు. అందుకని నేను ముఖ్యమంత్రి అయిన తరువాత మైనారిటీలకు ఒక పాలసీని ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని దీనిని అనౌన్స్ చేశాం. ఈ రోజు ఓవైసీగారు, అమానుల్లాఖాన్ గారు ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలని అడుగుతున్నారు. ఈ సంవత్సరం మనకు ఆర్థిక ఇబ్బందులున్నాయి. ఇప్పటికే రూ.13 కోట్లు రిలీజ్ చేశాము. ఇంకా ఎక్కువ రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా ఒక నెల సమయం ఉన్నది. రాబోయే సంవత్సరంలో రూ.25 కోట్లే గాకుండా ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తాను.

అదేవిధంగా మైనారిటీలకు 10 శాతం హౌసింగ్ ఇంప్లిమెంట్ చేసి తీరుతామని చెబుతున్నాను. ఒకవేళ ఏ నియోజకవర్గంలో అయినా సరే మైనారిటీస్ లేకపోతే తప్ప, వీలైనంతవరకు తప్పనిసరిగా 10 శాతం ఇంప్లిమెంట్ చేయాలని మరల ఆదేశాలు ఇస్తాను. ఇక వక్ఫ్ బోర్డు గురించి మాట్లాడారు. ఈ రోజు వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించి 35 వేల ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. 1.33 లక్షల ఎకరాల ఖరీదైన భూమి వక్ఫ్ బోర్డు కింద ఉన్నది. ఈ ప్రాపర్టీ అంతా అన్యాక్రాంతం అవుతూ ఉన్నది. దీనిని కాపాడాలనే నిశ్చయంతో ఉన్నాము. అందుకని ఎండోమెంట్స్ యాక్ట్ ప్రకారం ఈ యాక్ట్ తేవాలని ఆలోచిస్తున్నాం. యాక్ట్ రెడీగా ఉన్నది. రేపే ఆసక్తి ఉన్న మైనారిటీ సభ్యులు కూర్చుని 'ఒకే' అంటే నెక్స్ట్ డే ఈ హౌస్‌లో పెడతాము. అది కూడా ఇమ్మీడియట్‌గా ఫైనలైజ్ చేస్తాం. వక్ఫ్ ట్రిబ్యునల్ గురించి చెప్పారు. ఆ విషయానికి సంబంధించి నేను ఇప్పుడే సంతకం పెట్టాను. ఇది కూడా కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. ఎవరైనా ఈ ప్రాపర్టీస్ మిస్ యూజ్ చేస్తే ట్రిబ్యునల్‌కు ఇమ్మీడియట్‌గా పోవడం కోసం దీనిని ఫైనలైజ్ చేశాము. అది ఇమ్మీడియట్‌గా అమల్లోకి వస్తుంది.

అదే మాదిరిగా, ఓల్డ్ సిటీలోని మీరాలం దర్గా కోసం రూ.35.00 లక్షలు ఖర్చుపెట్టి పని చేఇస్తున్నాము. అదే కాకుండా ఇంతకు ముందు సభ్యులు మాట్లాడినప్పుడు ఇంకొక దర్గా అన్యాక్రాంతం అవుతోందనే విషయం ఒవైసీ గారు చెప్పారు. దానిమీద నేను కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాను. అక్కడ కొంతమంది ఇళ్లు కట్టుకున్నారు. ఇంకా కొంత ప్రాపర్టీ ఉంది. అది ప్రొటెక్ట్ చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నాము. అత్తాపూర్ విలేజ్, రాజేందర్ నగర్‌లో మొత్తం 400 ఎకరాలు ఉంది. అక్కడ ఇప్పటికే ల్యాండ్ గ్రాబర్స్ 1664 మంది ఎన్‌క్రోచ్ చేశారని తెలిసింది. వీరిపై యాక్షన్ తీసుకుని, మిగిలిన ప్రాపర్టీని ప్రొటెక్ట్ చేయడం కోసం ఇమ్మీడియట్ యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నాను. గుట్టల బేగంపేట విషయంపైన కూడా.. again lam telling

that lam very firm on the issue and there is no question of going back. అదేవిధంగా సెకండ్ లాంగ్వేజ్ గురించి చెప్పారు. నేను ఎప్పుడో చెప్పాను. అది ఇంప్లిమెంట్ అవుతోంది. ఇంకా కొన్ని జిల్లాలలో బాగా ఇంప్లిమెంట్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎక్కడ ఇంప్లిమెంటేషన్ జరగడం లేదో మీరు చెబితే దానిమీద యాక్షన్ తీసుకొంటాను.

కొన్ని జిల్లాలలో ఉర్దూను 2వ లాంగ్వేజ్‌గా, డిక్లేర్ చేయమని కోరుతున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా, ఇంకా కొన్ని తెలంగాణా జిల్లాలలో దీనిని డిక్లేర్ చేయమని అన్నారు. ముందు ఇది స్టెబిలైజ్ చేసిన తరువాత వాటి గురించి ఆలోచిద్దాం. మొట్ట మొదటిసారిగా హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీ వస్తోంది. నేను మొన్న మినిష్టరుగారితో మాట్లాడాను. నేషనల్ లెవెల్‌లో మొదటిసారిగా ఉర్దూ యూనివర్సిటీని తెచ్చిన ఘనత యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి, తెలుగు దేశం ప్రభుత్వానికి దక్కింది. కాంగ్రెస్ వారు ఆ రోజులలో 'ఉర్దూ బచావో' అని ఎలక్షన్ల ముందు గుర్తుకు తెచ్చుకుని, ఎలక్షన్లు అయిపోయిన తరువాత మరచిపోయారు. ఇంక మీకు ఆ సమస్యలేదు. ఇంక మీకు 'బచావో' గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని చెబుతున్నాను.

(నవ్వులు)

మా మిత్రులు కాంగ్రెస్ బచావో గురించి చెబుతున్నారు. కానీ నేను మాట్లాడడం లేదు. ఇప్పుడే చాలా మంది మిత్రులు చెప్పారు. ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకునేటప్పుడు, సమస్యలు వినాలని అన్నారు. ఉర్దూ టీచర్ పోస్టులు కొన్నిఖాళీగా ఉన్నాయి. అది మీరు చెబుతున్నట్లుగా 1,400 పోస్టులు కాదు. 800 మాత్రమే మాకు దాపరికం లేదు. ఇంతకు ముందు రెహమాన్‌గారు ఇంకా కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు చెప్పారు. ఇంటర్వ్యూలలో కానీ, రిటెన్ ఎగ్జామ్స్‌లో కానీ 'కట్ ఆఫ్' మార్కులు తీసుకున్నారు కాబట్టి చాలా మంది రావడం లేదని చెప్పారు. అందుకని మేము ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీని తీసుకుని మే నెలలోపల 800 పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. వచ్చే అకడమిక్ ఇయర్ లోపలే పోస్టింగులు ఇవ్వడం జరుగుతుంది.

(చప్పట్లు)

ఈరోజు ఎడ్యుకేషన్ విషయంలో కొన్ని డెసిషన్స్ తీసుకోవడం జరిగింది. నెక్ట్ ఆకడమిక్ ఇయర్ లోపల 3 పాలిటెక్నిక్ కాలేజీలను కర్నూలు, వికారాబాదు, తెనాలి లోస్టార్ట్ చేస్తున్నాము. నంద్యాల, గుంటూరు, నిజామాబాదులో 3 ఐ.టి.ఐ.లను స్టార్ట్ చేస్తున్నాము. 4 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను జూనియర్ కళాశాలలుగా హైదరాబాద్, కర్నూలు, గుంటూరు, నిజామాబాదులలో అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అదేవిధంగా 3 న్యూ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను కూడా స్టార్ట్ చేస్తున్నాము. అవి రంగారెడ్డి, మెదక్, కడప జిల్లాలలో స్టార్ట్ చేస్తున్నాము.

శ్రీ ఎస్ నరసింహారెడ్డి: సర్, మీరు నల్గొండలో ఒకటి ఇస్తానని గతంలో ప్రామిస్ చేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఓ.కె. నల్గొండకు ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను అదనంగా ఇస్తున్నాము. మొత్తం 4 రెసిడెన్షియల్ స్కూల్స్ ఇస్తాము. అదేవిధంగా షాదీఖానా కింద ఫస్ట్ టైమ్ రూ. 2.00 కోట్లు రిలీజ్ చేశాము. ఎక్కడైతే మైనారిటీ సోదరులు ఎక్కువ ఉన్నారో, అక్కడ

షాదీఖానాల ఏర్పాటుకు ఆర్డర్స్ పాస్ చేశాము. వర్క్ స్టార్ట్ చేయమని చెప్పాము. అమానుల్లా ఖాన్ గారు మాట్లాడినపుడు హజ్ హౌస్ ఎందుకు నిలిచిపోయిందని అడిగారు. దానికి రూ. 25 లక్షలు. మంజూరు చేశాము. హైకోర్టులో స్టే వచ్చింది. స్టే వెకేట్ చేయించడానికి ప్రయత్నిస్తున్నాము ఆ రూ. 25 లక్షలూ చాలకపోతే, ఇంకా ఎక్కువ కావలసి వస్తే, అది కూడా ఇచ్చి, హజ్ హౌస్ కనస్ట్రక్ట్ చేఇస్తాము.

మైనారిటీ కమిషన్ గురించి హోం మినిస్టర్‌గారితో మాట్లాడాము. మళ్ళీ లెటర్ వ్రాస్తున్నాము. ఫాలో అప్ చేస్తున్నాము. వీలైనంత త్వరలో తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. సెలక్షన్ కమిటీలో ప్రాతినిధ్యం గురించి జీ.ఓ ఇష్యూ చేశాము. అన్ని డిపార్ట్‌మెంట్లనూ, దానిని ఇంప్లిమెంట్ చేయమంటున్నాము. 10 ఉద్యోగాల కంటే ఎక్కడైనా ఎక్కువ అవసరం ఉంటే రిక్రూట్‌మెంట్ బోర్డులో మైనారిటీ సభ్యుడిని పెట్టమని ఆర్డర్స్ ఇష్యూ చేశాము. అది కంటిన్యూ అవుతుంది. కొంతమంది మాట్లాడినపుడు మైనారిటీ వెల్‌ఫేర్ కమిటీ గురించి చెప్పారు. లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ గురించి అడిగారు. అది స్పీకరు గారు చేయాలి. నేను కూడా మీ అందరి తరపున మైనారిటీ వెల్ఫేర్ కమిటీ వేయాలని స్పీకరు గారిని కోరుతున్నాను. తప్పకుండా వేస్తారనే ఆశ నాకుంది. అలాగే జి.ఎ.డి కింద అకౌంటు ఉందని చెప్పారు. దానిని మార్చవలసిన అవసరం ఉంది.

కొంతమంది మాట్లాడినపుడు మైనారిటీ వెల్‌ఫేర్ కమిటీ గురించి చెప్పారు. లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ గురించి అడిగారు. అది స్పీకరు గారు చేయాలి. నేను కూడా మీ అందరి తరపున మైనారిటీ వెల్ఫేర్ కమిటీ వేయాలని స్పీకరు గారిని కోరుతున్నాను.

ఈ రోజు ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ పెట్టాము. కానీ ఆ అకౌంట్‌ను అలాగే ఉంచారు. ఇకపైన మైనారిటీ వెల్ఫేర్ కిందనే ఆ అకౌంట్ వస్తుంది. కొంతమంది మాట్లాడుతూ ప్రజెంట్ ఇన్‌కమ్ లెవెల్ రూ. 6,000 ఉంది. దానిని రూ. 12,000/- చేయమని అన్నారు. ఆల్‌వెల్‌ఫేర్ ప్రొగ్రామ్స్‌కు రూ. 11,000 గాపిక్స్ చేశాము. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్‌కి ప్రస్తుతం రూ. 18,000గా ఉంది. దీనిని రూ. 24,000/- చేయమని అన్నారు. అది తప్పకుండా రూ. 24,000 చేస్తామని చెబుతున్నాను. మైనారిటీలలో చాలామంది పేదవారున్నారు. బాగుపడాలి. చాలా మంది మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్‌గారు మైనారిటీస్‌కు చెందిన వారు, ఒక మంత్రిగారు ఉన్నారు. ఒక రాజ్యసభ ఎం.పి ఉన్నారు.

యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా ఒక మైనారిటీ సోదరుని నియమించాలనే ఉద్దేశ్యంతో మేం రికమండ్ చేయడం జరిగింది. మా పార్టీ జనరల్ సెక్రటరీ మైనారిటీస్‌కు చెందిన వారే, ఇంతకంటే ప్రాతినిధ్యం ఎక్కడుంటుంది ? పాపం కాంగ్రెసు వారిని చూస్తే నాకు బాధేస్తుంది. మా సైడు సి.పి.ఎం. సైడు మైనారిటీలు ఎమ్మేల్యేలుగా ఉన్నారు. కానీ ఇంత పెద్ద పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ వారికి ఒక్క మైనారిటీ ఎం.ఎల్.ఎ కూడా లేరు. ఈ రోజు ఇదేకాకుండా ఇంకా కొన్ని పాయింట్స్ గౌరవ సభ్యులు చెప్పారు. ముస్లిమ్స్ రిజర్వేషన్ల గురించి చెప్పారు. పుట్టు స్వామి కమిషన్ రిపోర్టు రాగానే, ఆ రిపోర్టులో ఎటువంటి సిఫార్సులు వస్తే వాటిని ఇంప్లిమెంట్ చేస్తాం.

అలాగే డైరెక్ట్ లోన్ బ్యాంకింగ్ ద్వారా ఇవ్వాలని అనుకున్నాము. నేషనల్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి డబ్బు తెచ్చి డైరెక్ట్ లోన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. ఇంత డబ్బు అని చెప్పలేను. రూ. 10,000 సీలింగ్ పెట్టి డైరెక్ట్ లోన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. ఎడ్యుకేషన్‌కి సంబంధించి సెక్రటరీని వేసాము. ప్రీ సెక్రటరీ రిపోర్ట్ ఇచ్చారు. క్యాబినెట్ మినిష్టర్‌ని పరిశీలించమన్నాము. నాగేందర్ గారు ఉత్తర్వు గురించి మాట్లాడారు. ఉత్తర్వు ఇచ్చాము, దానిని అమలు చేయలేదని అన్నారు. ఉత్తర్వులన్నీ వారు ఇచ్చి ఉన్నట్లయితే తప్పకుండా వాటిని గుర్తు పెట్టుకుంటాము. సుబ్బరాజు గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఇవి కాకుండా చాలామంది సభ్యులు విజయవాడ ఇంజనీరింగ్ కాలేజీ విషయం చెప్పారు. మైనారిటీ కాలేజ్ గురించి ఆలోచిస్తున్నాము. ఏ జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజ్ లేదో అక్కడ మైనారిటీ కాలేజీలు ప్రొవైడ్ చేస్తాము,

గవూర్ గారు మాట్లాడుతూ గట్టిగా చెప్పారు. చేసిన పనులు సమర్ధించారు. చాలా వరకు వారు చెప్పింది ఇంతకు ముందు మాట్లాడేటప్పుడు కవర్ చేసాను. యునాని కాలేజ్ కర్నూలుకి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్నాను. అది అడ్మిట్ చేస్తాను. లిట్రసీ గురించి చెప్పాలంటే ఎక్కువ ఉర్దూ పాఠశాలలను పెంచి లిట్రసీని పెంచడానికి ప్రయత్నం చేస్తాను. బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇక్కడ కూడా మైనారిటీ ఉమెన్ కోసం మాట్లాడినారు. ఆయన డ్వాక్రా టైప్‌లో అడిగారు. అర్బన్ ఏరియాలో ఒక స్కీమ్ అన్నారు. అది మైనారిటీలకు కూడా ఉపయోగ పడుతుంది. కేంద్రానికి దీనికి సంబంధించి వ్రాశాము. వీలయినంత త్వరలో ఇస్తామని అంటున్నారు. అర్బన్ ఏరియాలో డ్వాక్రా టైప్‌లో మహిళల కోసం ప్రోగ్రామ్‌ని ఆలోచిస్తున్నాము. వెంటనే ప్రభుత్వ ఫండ్స్‌తో ప్రారంభిస్తాము. గ్రేవ్ యార్డుల గురించి కూడా చెప్పారు. వీటన్నింటికీ కాంపౌండ్ వాల్స్ కట్టమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టి హైదరాబాద్‌లో వీటన్నింటికి కాంపౌండ్ వాల్స్ కట్టిస్తాము.

ఒవైసీగారు మాట్లాడుతూ డాక్టర్స్ విషయం డైరెక్ట్స్ లోన్స్, టూడా విషయాలను రిఫర్ చేశారు. టూడా విషయంలో స్పష్టంగా చెప్పను. కానీ, మొత్తం రివ్యూ చేఇస్తాను. కేసులు ఎన్ని ఉన్నాయో రివ్యూ చేయించి అనవసరమైన కేసులు విత్‌డ్రా చేయడానికి ప్రయత్నం చేస్తాను. వొకేషనల్ ట్రైనింగ్ గురించి చెప్పారు. నాకు వచ్చిన సమాచారం ప్రకారం చాంద్రాయణ గుట్ట, హబీబ్‌నగర్, సనత్‌నగర్, గంగానగర్, ఇమ్లీబన్ మొదలైన చోట్ల చాలావరకు ట్రైనింగ్ కండక్ట్ చేశారు. అది వీరి నోటీసుకి వచ్చినట్లు లేదు. వీటన్నింటికి వారంతా కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను. మైనారిటీ వెల్ఫేర్ అధికారులను వేయలేదని అన్నారు. వాస్తవం కాదు.

హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలో పోస్ట్ చేశాము. మిగిలిన 5 జిల్లాల్లో ఒకటి రెండు రోజుల్లో పోస్ట్ చేస్తాం. సెపరేట్ బడ్జెట్ అని చెప్పాను. వక్ఫ్‌బోర్డ్ కోసం ఒక రూల్ చేశారు. మసీదు రిపేర్స్ మొదటి సారిగా నిధులిచ్చారు. ఇంతవరకు ఎప్పుడూ మసీదులకు సంబంధించి డబ్బులు ఇచ్చేవారు కాదు. మేం వీటికి డబ్బు కేటాయించాము. రెహమాన్ గారు, ఖలీల్ భాషాగారు చాలా విషయాలు చెప్పారు. వక్ఫ్‌బోర్డుని స్ట్రీమ్‌లైన్ చేయమన్నారు.

ప్రాపర్టీస్ ప్రొటెక్ట్ చేయడానికి సూచనలు ఇచ్చారు. వీరిని పిలిపించి రేపో, ఎల్లుండో సూచనలు తీసుకొని ఆ బిల్లుని ఫైనలైజ్ చేయాలి. తెలుగుదేశం పార్టీ మైనార్టీ వెల్‌ఫేర్‌కు కట్టుబడి ఉంది. లా అండ్ ఆర్డర్ విషయం గురించి చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా కమ్యూనల్ వయొలెన్స్ రాకుండా కమ్యూనల్ హార్మొనీ కోసం కృషి చేస్తున్నాము. ఎవరయినా కమ్యూనల్ వయిలెన్స్ క్రియేట్ చేయాలని చూస్తే ఎంత పెద్దవారయినా నిర్ధాక్షిణ్యంగా వారిపై చర్య తీసుకొంటాము. ఈ ప్రభుత్వం మైనారిటీల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి, వారిని ముందుకు తీసుకు రావడానికి కృషి చేస్తోంది. ఇందుకుగాను, అందరూ సహకరించి ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం సహకరించాలని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.



వెనుకబడిన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

26 ఫిబ్రవరి, 1997

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ అంశంపై దాదాపు 9 గంటల సేపు సభ్యులు మాట్లాడడం జరిగింది. నా సమయాన్ని కూడా శ్రీ కోదండరెడ్డిగారే తీసుకున్నారు కాబట్టి చాలా బ్రీఫ్‌గా చెపుతాను. ఎటువంటి దాపరికాలు లేకుండా నోట్స్ క్లియర్‌గా ఇచ్చాము. ప్రభుత్వానికి ఏ విషయంలోనూ దాపరికం లేదు. మొత్తం సమాచారం ఇక్కడ పెడతాము. ప్రతి విషయం గ్రామ స్థాయిలో ప్రజల వద్ద పెట్టాలని అనుకొంటున్నాము. ఇంతకు ముందు శ్రీ కోదండరెడ్డి గారు మాట్లాడుతూ రెండు, మూడు అంశాలు ఇక్కడ డిస్కస్ చేశామని చెప్పారు. అది వాస్తవం. తెలుగుదేశం పార్టీ, లెఫ్ట్ పార్టీలు మొదటి నుంచి బ్యాక్‌వర్డ్ ఏరియాల గురించి చర్చించాలని అంటూనే ఉన్నాము. మీరు మాత్రం అధికారం ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనప్పుడు ఒక విధంగా చెపుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు: నో ప్రొవోకేషన్స్.....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: నేను ప్రొవోక్ చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా బ్యాక్‌వర్డ్ ఏరియాల విషయమై కట్టుబడి ఉంది. అందరం కలిసి కట్టుగా పనిచేద్దాము. ఈ హౌజ్‌లో కొంతమంది సభ్యులు మాట్లాడారు. దీనికి నా విచారం వ్యక్తం చేస్తున్నాను. అయితే ఈ ప్రభుత్వం

బ్యాలెన్స్‌డ్ డెవలప్‌మెంట్‌కి కట్టుబడి ఉంది. ఒక సిద్ధాంతపరంగా సోషల్ జస్టిస్‌గా చేయాలనుకొంటున్నాము. ఏవైతే బ్యాక్‌వర్డ్ ఏరియాలున్నాయో, అన్నిటినీ బ్యాలెన్సింగ్ చేసుకొంటూ ఇంతవరకు ఎక్కడైతే అన్యాయం జరిగిందో ఆ అన్యాయాన్ని రెక్టిఫై చేస్తూ ముందుకు పోతున్నాం. ఒకప్పుడు వెల్‌ఫేర్ ప్రోగ్రాంలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల డెవలప్‌మెంట్ దెబ్బతింది.

అందుకనే ఇటీవల చాలా సందర్భాలలో చెప్పాను. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బ్యాలెన్స్ చేసుకుంటూ బ్యాక్‌వర్డ్ ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. ఈ సందర్భంగా ఆలోచిస్తే కొన్ని ప్రాంతాలు కొన్ని సంవత్సరాలుగా నెగ్లెక్ట్ కాబడ్డాయి. దానికి కొన్ని చారిత్రక సాంఘిక కారణాలున్నాయి. జియోగ్రాఫికల్‌గా మరికొన్ని దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాలు రిసోర్సెస్ ఎక్కువగా లేకపోవడం వల్ల ఎకనమిక్‌గా స్ట్రెంథన్ లేదు. కొన్ని ప్రాంతాలు అడ్మినిస్ట్రేటివ్ కాన్‌సెన్‌ట్రేషన్ లేకపోవడం వల్ల అభివృద్ధి కాలేదు. కొన్ని ప్రాంతాలలో రాజకీయ కారణాల వల్ల అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయి. ఈరోజు నేనెవర్నీ బ్లేమ్ చేయడం లేదు. మీరు ఒక మాట అంటే మేము వేరొకటి అనుకుంటూ పోతే అసలు సమస్య డైవర్ట్ అవుతుంది.

అందుకని మనమందరం పోస్ట్‌మార్టం చేయడం కాకుండా రాబోయే రోజుల్లో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి? వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూ ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ చేసుకుంటూ బ్యాక్‌వర్డ్ ఏరియాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అనుకొంటున్నాము. చాలామంది చాలా విషయాలు చెప్పారు. బ్యాక్‌వర్డ్ ఏరియాల క్రైటీరియాలను చూసినప్పుడు 'బిలో ది పావర్టీ లైన్' పాపులేషన్ చూసినప్పుడు 1987 నుంచి 1993 వరకు రూరల్ అండ్ అర్బన్ కలిపి 5 సంవత్సరాల ఫిగర్స్ తీసుకున్నాం. ఈ జాబితాలో అనంతపూర్‌లో 41.77 శాతం మహబూబ్‌నగర్‌లో 41.61 ఉంది. శ్రీకాకుళంలో 41.04 శాతం వరంగల్‌లో 39.64 శాతం తరువాత విజయనగరంలో 34.99 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు.

అధ్యక్షా, ఎస్.సి. ఎస్.టి. జనాభా ఈ రోజు ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ , నెల్లూరు జిల్లాల్లో ఎక్కువగా ఉంది. లిటరసీ ప్రకారం మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, విజయనగరం బాగా వెనకబడ్డాయి. ప్రైమరీ స్కూల్స్ విషయంల నిజామాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ నల్గొండ, మెదక్ జిల్లాలు వెనకబడగా, హైస్కూల్స్ విషయంలో విశాఖపట్టణం, విజయ నగరం, అనంతపూర్, శ్రీకాకుళం, అనంతపూర్, కర్నూలు, బ్యాక్‌వర్డ్‌గా ఉన్నాయి. జూనియర్ కాలేజీల విషయం చూస్తే ఆదిలాబాద్, శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు, నిజామాబాద్ జిల్లాలు బ్యాక్‌వర్డ్‌గా ఉన్నాయి. రూరల్ వాటర్ సప్లయి కింద 'నో సోర్స్ విలేజస్' తీసుకొంటే విశాఖపట్టణం, విజయనగరం, చిత్తూరు, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలు వెనకబడ్డాయి. దీనికి కారణం ఎక్కువ హ్యాబిటేషన్స్ ఉండడం. అందుకే కొన్ని గ్రామాలకు నీరు ఇవ్వలేకపోవడం జరిగింది. పంపు సెట్స్ ఎనర్జి విషయం చూస్తే విజయనగరం జిల్లా అన్నిటికంటే ఎక్కువ బ్యాక్‌వర్డ్‌గా ఉంది. శ్రీకాకుళం ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డిలు ఆర్డర్

ఆఫ్ ప్రయారిటీలో తక్కువగా ఉన్నాయి. రోడ్ల విషయంలో కర్నూలు, ఆదిలాబాద్ ఖమ్మం, ప్రకాశం, వరంగల్ జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. వైద్య సదుపాయాల కొరత విజయనగరం, ప్రకాశం, ఖమ్మం వరంగల్ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. ఇంపార్టెంట్ పారా మీటర్స్ ప్రకారం చూసినప్పుడు మహబూబ్‌నగర్ అనంతపూర్, విజయనగరం ఇవి అన్నీ టాప్‌లో ఉన్నాయి. తర్వాత మెదక్, ఆదిలాబాదు. నిజామాబాదు, కర్నూలు, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. నేను ఇచ్చిన ఫిగర్సు అన్నీ ఉన్నాయి. విద్యాసాగరరావుగారు అవసరమైతే స్టడీ చేస్తారు. అవసరం కాకపోతే స్టడీ చేసే సమస్యే లేదు. మాట్లాడకుండా ఎవాయిడ్ చేస్తారు. అది ఆయన కన్వీనియన్సు. కెన్సాల్స్ ఇరిగేషన్‌లో మెదక్, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, కడప, విజయనగరం జిల్లాలు బాగా వెనుకబడ్డాయి. మెదక్, రంగారెడ్డి జిల్లాలో 768 హెక్టార్లు మాత్రమే ఇరిగేటు అవుతుంది. ఎక్కడా చెక్ డ్యామ్స్ కట్టకుండా మొత్తం డ్రింకింగ్ వాటర్ హైదరాబాద్‌కు తెప్పించుకుంటున్నాం. దానిని డెవలప్‌మెంటుతో కాంపెన్‌సెట్ చేయవలసిన అవసరం ఉంది.

మహబూబ్‌నగర్ 6.202 హెక్టార్లు, వరంగల్ 3,235 హెక్టార్లు, ఆదిలాబాదు 17, 695 హెక్టార్లు, కడప 18,095 హెక్టార్లు విజయనగరం 33, 232 హెక్టార్లు ఉంది. వచ్చే ప్రాజెక్టు వస్తే అడిషనల్ ఆయకట్టు వస్తుంది. అందుకని తెలుగుదేశం ప్రభుత్వం ఈ బడ్జెటులో ఎస్ఆర్ఎస్పి కింది 108 కోట్లు పెట్టడం జరిగింది. ఎస్ఆర్ఎస్పి స్టేజ్-2 కింద 20 కోట్ల రూపాయలు కేటాయించాము. పాకాల మోడరైజేషన్‌కి రూ.577 కోట్లు నాబార్డు ద్వారా పెట్టడం జరిగిందని తెలియచేసుకుంటున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టుకు బడ్జెటులో 18 కోట్ల రూపాయలు పెట్టాము. నాబార్డు కింద 26 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టులు క్లియర్ చేయడానికి 100 కోట్ల రూపాయలు పెట్టాము. కొన్ని ప్రాజెక్టు 20,30 సంవత్సరాలు అయినా పూర్తి కాలేదని మాట్లాడుతున్నారు. ఒఇసిఎఫ్ కింద కెసి కెనాల్ మోడరనైజేషన్‌కు రాబోయే 3,4 సంవత్సరాలలో 500కోట్లు రూపాయలు ఖర్చు పెట్టాలని ఆలోచిస్తున్నాం. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అయిన శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ 83 కోట్లు, తెలుగు గంగ ప్రాజెక్టుకు 100కోట్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు 50 కోట్లు, హంద్రీ నీవా, సుజల స్రవంతికి 20 కోట్లు, వెలుగోడుకు 10 కోట్లు, గాలేరు-నగరి ప్రాజెక్టుకు 25 కోట్లు రూపాయలు పెట్టడం జరిగింది.

కెన్సాల్స్ ఇరిగేషన్‌లో పలు జిల్లాలు బాగా వెనుకబడ్డాయి. మెదక్, రంగారెడ్డి జిల్లాలో 768 హెక్టార్లు మాత్రమే ఇరిగేటు అవుతుంది. ఎక్కడా చెక్ డ్యామ్స్ కట్టకుండా మొత్తం డ్రింకింగ్ వాటర్ హైదరాబాద్‌కు తెప్పించుకుంటున్నాం.

ఇంకా ఎక్కువ డబ్బులు పెట్టాలని కొంతమంది చెప్పారు. రిసోర్సెస్ మొబిలైజ్ చేయండి ఇంకా ఎక్కువ పెట్టమని చాలామంది సలహా ఇచ్చారు. నేను అందరితోను ఏకీభవిస్తున్నాను. మనందరం కూడా డిటర్‌మినేషన్ తో ముందుకు పోవాలి. పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ మా జిల్లాలో పనులు ఏమీ జరగడం లేదని చెప్పారు. వట్టివాగు ప్రాజెక్టు 1977 లో స్టార్ట్ చేశారు. ఇటీవలనే నాబార్డు కింది 19.60 కోట్లు పెట్టాము. అదే మాదిరిగా చలిమల వాగు 1987లో

స్టార్ట్ చేస్తే 26 కోట్లు ప్రాజెక్టు అయితే 13 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు 13.23 కోట్లు రూపాయలు పెట్టి పూర్తి చేస్తున్నాము. సాత్నాల ప్రాజెక్టు 1976 లో స్టార్ట్ చేశారు. ఇది 25.27 కోట్ల రూపాయల ప్రాజెక్టు కాగా ఇప్పుడు 10కోట్లు రూపాయలు దగ్గర దగ్గర పెట్టి మొత్తం పూర్తి చేస్తున్నాము. ఈ మూడు ప్రాజక్టులకు టైము బౌండు ప్రొగ్రాము పెడుతున్నాము.. కొన్ని వచ్చే జూన్‌కి అయిపోతాయి. నిజామాబాదు జిల్లాలో కోత్సాహల ప్రాజెక్టు 27 కోట్లు రూపాయలు. 1985 లో స్టార్టు అయింది. ఇప్పుడు 14 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి కంప్లీట్ చేస్తున్నాము. ఖమ్మం జిల్లాలో తాలిపేరు 44 కోట్లు రూపాయల ప్రాజెక్టు. ఇప్పుడు 13 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పూర్తి చేస్తున్నాము. శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టుకు 20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. విజయనగరం జిల్లాలో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెంగళరాయ సాగర్‌ని 1977లో స్టార్ట్ చేశారు. దీని ఖరీదు 48 కోట్లు రూపాయలు. ఇన్నిసంవత్సరాలైనా 24 కోట్లు రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు.

మా ప్రభుత్వం మారింది మీ ప్రభుత్వం వచ్చింది. అందరం కలిసి 24 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. ఇప్పుడు 24 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి వచ్చే డిసెంబరులో కానీ మార్చి / ఏప్రిల్‌లో కానీ మొత్తం పూర్తి చేస్తున్నాం. అంధ్ర ప్రాజెక్టు 1983లో స్టార్ట్ అయినది. దీని ఖర్చు 34 కోట్ల రూపాయలు. ప్రభుత్వాలు మారినా 17 కోట్ల రూపాయలే ఖర్చు పెట్టారు. ఇప్పుడు 17కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. రాబోయే సంవత్సర కాలంలోపూర్తి చేయబోతున్నాం. నేను కొన్ని గైడ్ లైన్సు క్రైటీరియా చెప్పాను. ఏ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు ఉన్నాయో అవి అన్నీ కంప్లీట్ చేయిండి అక్కడ ప్రజానీకాన్ని పైకి తేవాలనే ఉద్దేశ్యంతో ఇవి అన్నీచేపడుతున్నాం. అనంతపురం జిల్లాలో మద్దిలేరు ప్రాజెక్టు 1989లో స్టార్లు అయినది. దీని ఖరీదు 46 కోట్లు రూపాయలు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. నాబార్డు ద్వారా 23 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. మొదటిసారిగా టెండరు వేస్తే హయ్యస్ట్ టెండరు వస్తే క్యాన్సిల్ చేశాము. మళ్ళీ టెండర్సు పిలిచినప్పుడు 23శాతానికి ఫైనలైజ్ చేశాము. మూడు సార్లు పిలిచినా రావడం లేదు. నాబార్డులో డబ్బులు క్యాన్సిల్ అవుతాయని ఖర్చుపెట్టలేమనె ఉద్దేశంతో ఫైనలైజ్ చేశాము. దివాకరరెడ్డిగారు ఆ టైమ్‌లో మీరు కొటేషన్సు వేస్తే తప్పకుండా ప్రొటక్షన్ ఇస్తాము, బుగ్గవంక ప్రాజెక్టు 1985 లో స్టార్ట్ అయినది. దానిఖర్చు 35 కోట్లు రూపాయలు అయితే ఇప్పటికీ పూర్తి కాలేదు.

ఇప్పుడు నాబార్డు కింద 17 కోట్ల రూపాయలు పెట్టి టైము బౌండు ప్రోగ్రాము ప్రకారం పూర్తి చేస్తున్నాం. కర్నూలు జిల్లాలో వరదరాజుల స్వామి గుడి ఇప్పటికీ నాకు జ్ఞాపకం. ఒక పెద్దాయన ఆ ప్రాజెక్టు పూర్తి అయితే తప్ప గడ్డం తీయనని ఎన్.టి ఆర్. గారి దగ్గరకి తిరిగాడు. ఇప్పుడు మా దగ్గరకి తిరుగుతున్నాడు. 1985లో అప్పుడు తెలుగుదేశం పార్టీ స్టార్ట్ చేసింది 10.5 కోట్ల రూపాయలు పెట్టి ఆ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి చేస్తున్నాము. ఒక టైము బౌండు ప్రోగ్రామ్ పెట్టుకుని ప్రతి ఒకనెలా మానిటర్ చేస్తూ ఆఫీసర్సును ఇన్‌ఛార్జ్‌గా పెట్టాము. క్లియర్‌కట్‌గా టార్గెటు పెట్టి పూర్తి చేస్తున్నాం. నేను ఇప్పుడు మాట్లాడుతుంటే కొంతమంది ఇంతేనా పెట్టేది. ఇంకా డబ్బుల్లేవా అని చాలా బాధపడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 10 సంవత్సరాలుగా

ఏవిధంగా దిగజారిపోయిందో మీ అందరికి తెలసు. ఈ రోజు మనం అంతా ఎక్సెపెండిచర్ పెంచుకొన్నాము. రెవిన్యూ తగ్గిపోయింది. పెట్టే ఎక్స్‌పెండిచర్ అంతా అన్‌ప్రొడక్టివ్ మీద ఖర్చు పెట్టుకొంటూ వచ్చాము. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గిపోయింది. గడిచిన 10 సంవత్సరాలలో ఆదాయం కూడా తగ్గిపోయింది. ఈ రోజు అప్పులపైన వడ్డీ చూస్తే 1984-85లో 153 కోట్లు ఉంటే 1996-97లో 2262 కోట్ల రూపాయలు అయినది. 1985-86లో మనం అప్పులు మీద కట్టిన ఇంట్రస్ట్ చూస్తే రూ.153 కోట్లు.

అది ఈనాడు 1996-97లో రూ.2,262 కోట్లుగా పెరిగింది. ఎన్నిరెట్లు పెరిగిందో ఆలోచించండి. మన బడ్జెట్ అంతా కలిసి సుమారు రూ.3,500ల కోట్లుగా ఉంది. దీనిలో మనం పే చేస్తున్న వడ్డీచూస్తే రూ.2,260 కోట్లు అదేవిధంగా శాలరీస్, పెన్షన్స్ 1984-85 లో రూ.1,020 కోట్లు కాగా, 1996-97లో రూ.5.410 కోట్లు. యూజర్ ఛార్జెస్ సాగ్నేషన్‌లో ఉన్నాయి. ఇవి పెరగలేదు. సబ్సిడీలు విపరీతంగా పెరిగిపోయాయి. డైరెక్ట్ సబ్సిడీలు వచ్చి 1995-96లో రూ.1,345 కోట్లు. ఇన్‌డైరెక్ట్ సబ్సిడీలు, రైస్ స్కీమ్ మీద కూడా ఎంతో ఖర్చుపెడుతున్నాము. రెండు రూపాయల కిలో బియ్యంపై 1984-85లో రూ.137 కోట్లు ఖర్చు పెడితే, 1995-96కి 1,308 కోట్లు ఖర్చుపెట్టాము. చాలామంది ఆ ప్రైస్‌కే ఇవ్వమంటున్నారు. రెండు రూపాయలు కిలో బియ్యం ప్రొహిబిషన్ పెట్టుకుంటే అభివృద్ధి గురించి మాట్లాడవలసిన పనిలేదు. మనం అసెంబ్లీకి రావలసిన పని లేదు. డబ్బులే లేవు కాబట్టి డిమాండ్స్ గురించి చర్చించాల్సిన పనిలేదు.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి: ఎలక్షన్స్‌కు ముందు ఈ విషయం గుర్తుకు రాలేదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎలక్షన్స్‌లో మేము చెప్పి ఉండవచ్చుగానీ, ఇవి చెప్పకుండా ఎన్నికలకు పోయినా, మీరు చేసిన పనులకు మీ కంటే ఎక్కువ సీట్లే గెలిచేవాళ్లం. 1985-86లో ఉన్న డెట్ మొత్తం రూ.4,122 కోట్లు కాగా 1995-96 లో అది రూ.17.372 కోట్లకు పెరిగింది. ఇవి కాకుండా ఎ.పి.ఎస్.ఇ.బి 1995-96లో రూ.1,125 కోట్లు డిఫిసిట్‌లో ఉంది. ఇప్పటికీ అప్పులు చూస్తే 2, 233 కోట్ల పే చెయ్యవలసి ఉంది. అగ్రికల్చర్‌కి పీరియడ్ ఆఫ్ టైమ్ డిమాండ్ పెరిగింది. 1985-86లో 23.6 శాతం ఉంటే 1995-96లో 50.87 శాతం కనజంప్షన్ పెరిగింది. దీనిలో ట్రాన్స్‌మిషన్ లాసెస్ కూడా ఉన్నాయి. దీనిని కూడ మనము లెక్క వేయలేకపోతున్నాము.

రాబోయే రోజులలో మీటర్స్ పెడితే తప్ప వాస్తవ పరిస్థితులు రావు. 5 ఏళ్ళలో ఇరిగేషన్‌పైన మనం ఖర్చు చేసినది కేవలం రూ.250 కోట్లు మాత్రమే. ఈరోజు శాంక్షన్ అయిన ప్రాజెక్టులకు మాత్రము రూ. 16.000 కోట్లు పెట్టాలి. ఇచ్చంపల్లి ప్రాజెక్టును తీసుకుంటే దీనివల్ల తెలంగాణాలోని చాలా జిల్లాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. దానిని ప్రారంభించాలంటే చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఈ ప్రభుత్వం ఇచ్చంపల్లి ప్రాజెక్టును స్టార్ట్ చేయడం కోసం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలియ చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు గురించి ఆలోచించినట్లయితే, పెరిగిన

వేల్యూ ప్రకారం అది రూ.10,000 కోట్లు అవుతుంది. ఈ ప్రాజెక్టులన్నీ చూస్తుంటే ఎన్నివేల కోట్లు అవుతాయో ఆలోచించండి. ప్రాజెక్ట్ పైన ఆదాయం చూస్తే మెయిన్‌టెనెన్స్‌కు కూడా సరిపోవడం లేదు. ప్రతి సంవత్సరం రూ.60 కోట్లు వాటర్ ఛార్జ్ మీద వస్తుంది.

అయితే నాన్-మెయిన్‌టెనెన్స్ గ్రాంట్‌కి రూ.133 కోట్ల ఖర్చు పెడుతున్నాము. వచ్చే డబ్బులు - మెయిన్‌టెనెన్స్‌కు గానీ, చిన్నచిన్నపను కోసంకానీ సరిపోవడం లేదు. లిటరసీలో చూస్తే సౌత్ ఇండియాలోనే లోయస్ట్‌గా మనము ఉన్నాము. కేరళ, కర్ణాటక, తమిళనాడు తర్వాత మనము ఉన్నాము. రూ.1,900కోట్లు ఎడ్యుకేషన్ మీద ఖర్చు పెడుతున్నాము. రూ.1,610 కోట్లు గ్రాంట్ ఇన్‌ఎయిడ్ కింది ఇస్తున్నాము. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లో రూ.3,260 కోట్లు ఇన్‌వెస్ట్ చేశాము. ఇంత ఇన్‌వెస్ట్ చేస్తే నష్టాలు తప్ప లాభాలు రావడం లేదు. మెయిన్‌టెనెన్స్ వచ్చే పరిస్థితి లేదు. అవన్నీ పిక్ అయిపోయాయి. ఆ ఉద్యోగులందరిని గవర్నమెంట్‌లోకి తీసుకోమని మీరే అడుగుతున్నారు. ఏవో కొన్ని తప్ప డెయిరీలు, స్పిన్నింగ్ మిల్స్ మొదలైనవి లాసెస్‌లో నడుస్తున్నాయి. వెల్ఫేర్ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగింది. హౌసింగ్ మీద 435 శాతం పెరిగింది. రూ.390 కోట్ల నుండి రూ.2,269 కోట్లకు పెరిగింది. హౌసింగ్ మీద 435 శాతం పెరిగింది. ఒకప్పుడు చాలా తక్కువ ఉండేది.

ఈరోజు రూ.227 కోట్లు మనం ఖర్చు పెడుతున్నాము. ఇక, ఇన్‌కమ్ టాక్స్, కార్పొరేట్ టాక్స్, బేసిక్ ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్స్ డ్యూటీ వంటి ఆదాయం వచ్చే మార్గాలన్నీ కేంద్రం వద్ద ఉన్నాయి. మనకు ఉండేది సేల్స్ టాక్స్, మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్, మైన్స్‌కు సంబంధించిన 4 టాక్స్‌లే మేజర్ ఆదాయం వచ్చే శాఖలు. సేల్స్ టాక్స్ మాగ్జిమమ్ వెళ్లాము. ఇంతకంటే ఎక్కువపోతే ట్రేడ్‌డైవర్షన్ వచ్చే ప్రమాదముంది. దీనివల్ల మన రాష్ట్రంలో కొనకుండా సి.ఎస్.టి.లు పెట్టుకొని ప్రక్క రాష్ట్రములలో కొంటారు. ఇండస్ట్రియలైజేషన్ విషయానికి వస్తే, కాంపిటీషన్ విపరీతంగా పెరిగిపోయింది. వేరే రాష్ట్రాలలో చూసినప్పుడు స్పెషల్ ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నారు. ఎబ్రాడ్ వెళ్ళి మీరు వచ్చి ఇండస్ట్రీస్ పెట్టమని కంపీట్ చేస్తున్నారు. టయోటా ఫ్యాక్టరీ వస్తుందంటే నేను కూడా ఢిల్లీ వెళ్ళి మా రాష్ట్రంలో పెట్టమని, అన్నివసతులు కల్పిస్తానని చెప్పాను.

అయితే వస్తుందో రాదో తెలియదు. తమిళనాడుకు అగ్రికల్చర్ ఇన్‌కమ్ లేదు. ఇండస్ట్రియల్ ఇన్‌కమ్ మనకంటే ఎక్కువ వస్తుంది. కర్ణాటక మనలో 2/3 ఉంటుంది. వారు ప్లాన్ సైజ్ రూ.4,250 కోట్లకు వెళ్లారు. ఇంత పెద్ద రాష్ట్రమై కూడా మనము అంత బడ్జెట్ పెట్టుకోలేకపోతున్నాము. టాక్స్ జి.డి.పి రేషియో చూస్తే పీరియడ్ ఆఫ్ టైమ్ డిమాండ్ తగ్గిపోయింది. 1985-86లో 10.95 శాతం ఉంటే, 1995-96 నాటికి 8.81 శాతానికి తగ్గింది. ఇదే కర్ణాటక 10.42 నుండి 11.68 కి పెరిగింది. కర్ణాటకలో 8.8 శాతం నుండి 9.87 శాతానికి పెరిగింది. రాజస్థాన్ 7.38 నుండి 9.10 శాతానికి పెరిగింది. మన రాష్ట్రంలో ఈ విధంగా టాక్సేషన్ పెరిగిపోవడం, ఆదాయం పెరిగిపోవటం, వెల్ఫేర్ ఎక్స్‌పెండిచర్ పెంచటం వలన ప్రాజెక్టులకు గానీ, సోషల్ సర్వీసెస్‌కు గానీ, హెల్త్ మరియు ఎడ్యుకేషన్‌లకు గానీ బడ్జెట్‌లో తగ్గించామని తెలియచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేటు 4.6 శాతం. ఆల్ ఇండియా లెవల్లో

5.2 శాతం. ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్స్ అయిన హర్యానా, పంజాబ్, రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర మొదలగు వాటిలో 6.8 శాతం. దీనికి ఎవరినీ నిందించను గానీ మన రాష్ట్రం వెనుకబడిపోతుంది అనటానికి ఈ ఫిగర్సే సాక్ష్యం అని మాత్రం చెప్పగలను.

(అంతరాయం)

అందుకనే వెంకటరెడ్డిగారు చెప్పినట్లు మనము ఎంత మాట్లాడినా మన వద్ద డబ్బులు ఉంటే తప్ప ఏ పనీ చేయలేము. ఇది వాస్తవం. వరల్డ్ బ్యాంక్ గురించి మాట్లాడుతున్నామన్నారు. చాలామంది వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ గురించి ప్రస్తావించారు. నేను ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఇండియాకు వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు రావాలని అనుకోలేదు. కానీ, కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఎ.పి.ఎస్.ఆర్.టి.సికి రూ.1,806 కోట్లు, ఎస్.ఆర్.ఎస్.పికి రూ.925 కోట్లు, ఎస్.ఆర్.బి.సికి రూ.881 కోట్లు రాయలసీమ మరియు తెలంగాణా మొత్తానికి కలిపి రూ.1,806 కోట్లు, స్టేట్ హైవేస్‌కి రూ.1,400ల కోట్లు, సైక్లోన్ ప్రాజెక్ట్‌కి రూ.700 నుండి రూ.8000 కోట్లు, రాష్ట్రంలో పావర్టీ ప్రాజెక్ట్ కింద రూ.665 కోట్లు, కోదండరెడ్డి గారు అడిగిన కృష్ణా వాటర్ ప్రాజెక్టుకు రూ.1,488కోట్లు అవసరం ఉంది. ఈ ప్రాజెక్టులన్నీ పెండింగ్‌లో ఉంటే కనీసం ఆంధ్ర రాష్ట్రానికి వారు వస్తే మొత్తం కూడా ఎక్స్‌ప్లెయిన్ చేద్దామని తొందరగా క్లియర్ చేయమని అడుగుదామని అనుకుంటే, వారు ఒరిస్సాకు పోవటం, కర్ణాటక, మహారాష్ట్రలు చూసుకుని ఢిల్లీకి వెళ్ళారు. నేను కూడా ఢిల్లీకి వెళ్లాను. నా కోసం కాదు. రాష్ట్రంకోసం వెళ్ళాను. వాస్తవాలన్నీ ప్రిపేర్ చేసుకుని వెళ్లాను, డబ్బులిస్తే ప్రాజెక్టులన్నీ ఏవిధంగా కంప్లీట్ చేయగలుగుతాం? తిరిగి ఏవిధంగా ఆ డబ్బు పే చేయగలుగుతాం? అని వంటి వివరాలతో కూడా ఒక ప్రెజంటేషన్ ఇచ్చాను.

మేము కూడా డెవలప్‌మెంట్‌ని పెంచుకుంటున్నామని వెల్ఫేర్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకుంటున్నామని. ఆంధ్రప్రదేశ్ ఫిసికల్ కండిషన్ కూడా ఇంప్రూవ్ చేస్తున్నామని చెప్పాను. అది చెప్పిన తరువాతే సైక్లోన్ ప్రాజెక్టుకు వారు రూ.756 కోట్లు డబ్బు ఇస్తామన్నారు. సుమారు 750 కోట్లు రూపాయలు ఇప్పుడు వచ్చే అవకాశముంది. అదేమాదిరిగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గానీ, ఎ.పి-3 గానీ క్లియర్ చేసే అవకాశం వచ్చింది. హైవే ప్రాజెక్ట్ కూడా క్లియర్ చేస్తున్నారు. ఆరోజు చాలామంది మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. వరల్డ్ బ్యాంకు కండిషన్లు పెడుతుందన్నారు. ఒకసారి మనం ఆలోచిస్తే వరల్డ్ బ్యాంక్ కండిషన్స్ ఏమీ లేవు. మనం శ్వేత పత్రంలో ఏ విషయాలు చెప్పుకున్నామో ఆ విషయాలే వరల్డ్ బ్యాంక్ చెప్పింది. మీరందరు కూడా ఓపెన్ మైండ్‌తో కూర్చుని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎనలైజ్ చేయగలిగితే మీకు కూడా అవే ఐడియాలు వస్తాయి. రాజకీయాలు జొప్పించి, 'మీరు ఏమి చేస్తారో మాకు తెలియదు. మీరేం చేసుకున్నా మాకు అనవసరం' అంటే మాత్రం ఎవరూ ఏమీ చేయలేం. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్‌ను ఎవరూ మార్చలేరు. మేము ఎనలైజ్ చేసినా, మీరు ఎనలైజ్ చేసినా, కామన్ మ్యాన్ ఎనలైజ్ చేసినా వరల్డ్ బ్యాంక్ ఎనలైజ్ చేసినా ఉన్న ఫిగర్స్‌ను పెట్టుకొనే చేస్తారు.

అందుకే మీరు గానీ, కొన్ని స్ట్రక్చరల్ ఛేంజెస్ చేసుకోగలిగితే కొంత డబ్బు ఇస్తామన్నారు. ఎంప్లాయ్‌మెంటుకు గానీ రోడ్ల అభివృద్ధికి గాని దేనికైనా ఖర్చు పెట్టుకోవచ్చన్నారు. ఆయన చెప్పిందే ఇప్పుడు నేను చెప్పాను. ప్రాజెక్టులకు గాకుండా ఇతరత్రా రంగాలకు మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టుకోగలిగితే ఎనిమిది వేల నుంచి తొమ్మిది వేల కోట్ల రూపాయలు ఇస్తామని ముందుకు వచ్చారు. ఆ డబ్బు కూడా అడిగాను. మన కండిషన్స్ ప్రకారం ఇంతకుముందు వరల్డ్ బ్యాంక్ కండిషన్స్ చూశాము. డబ్బు తెస్తున్నాం. అదంతా టెండర్స్‌కే ఖర్చు పెట్టే పరిస్థితి ఉంది గవూర్ గారు చెప్పినట్లు 50 మిలియన్ డాలర్లు జన్మభూమి కార్యక్రమానికి ఇవ్వమన్నాము. మొట్టమొదటి సారిగా వాళ్ల నార్మ్స్ వదులుకొని జన్మభూమి కార్యక్రమానికి డబ్బు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. మీ గ్రామాలకు వెళ్లాం, అక్కడ చేసిన ఈ కార్యక్రమం బాగుంది. కన్విన్స్ అయ్యాము అన్నారు. అదేమాదిరిగా మిగిలిన డబ్బులు కూడా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుకుంటాము. రోడ్లపైన పెడతాము. ఎంప్లాయిమెంటు జనరేషన్‌కు పెట్టుకుంటామని చెబితే వాళ్ళు ఒప్పుకున్నారు. మన కండిషన్స్‌కు ఎవరైనా డబ్బు ఇచ్చేటప్పుడు తిరిగి ఏ విధంగా ఇవ్వగలరని ఆలోచించి ఇస్తారు. ఇక్కడ చాలామంది ఉన్నారు. ఎవరైనా నాకు లక్ష రూపాయలు ఇస్తారా? అని నేను అడుగుతున్నాను. నా దగ్గర తిరిగి చెల్లించే శక్తి ఉంటేనే ఇస్తారు. మనం చేయగలుగుతామనే ఉద్దేశంతోనే వీరు ప్రోగ్రామ్స్ మనకు వదిలి పెట్టారు.

రుణం ఇస్తామని చెప్పి, ఫస్ట్ టైం బ్యాంకు వైస్ ప్రెసిడెంటును డైరెక్ట్‌గా పంపించారు. ఒకటి రెండు నెలల్లో సైక్లోన్ ప్రాజెక్టు క్లియర్ చేస్తారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు కూడా ఫస్ట్‌టైం వాషింగ్టన్ వెళ్లి క్లియర్ చేసుకొస్తే, నేను ఢిల్లీలో కలిశాను.

శ్రీ కె. బాపిరాజు: శక్తి లేకపోయినా, ఒక్కొక్కసారి క్యారెక్టర్‌ను చూసి కూడా ఇస్తారు.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు: కరెక్ట్‌గా చెప్పారు. ఈరోజు మన దగ్గర డబ్బు లేదని వరల్డ్ బ్యాంకుకు తెలుసు. బాపిరాజు గారు చెప్పినట్లు నమ్మకంతో పని చేస్తాననే వారు రుణం ఇస్తున్నారు. ఆయన ఓపెన్‌గా చెప్పారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గానీ, ఎవరు వచ్చినా కూడా **Andhra Government is capable of doing this.** రుణం ఇస్తామని చెప్పి, ఫస్ట్ టైం బ్యాంకు వైస్ ప్రెసిడెంటును డైరెక్ట్‌గా పంపించారు. ఒకటి రెండు నెలల్లో సైక్లోన్ ప్రాజెక్టు క్లియర్ చేస్తారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు కూడా ఫస్ట్‌టైం వాషింగ్టన్ వెళ్లి క్లియర్ చేసుకొస్తే, నేను ఢిల్లీలో కలిశాను. తరువాత రెండు మూడు నెలల్లో క్లియర్ చేశారు. ఇంతరవకు డైరెక్ట్‌గా ఒక రాష్ట్ర ప్రభుత్వానికి స్ట్రక్చరల్ చేంజెస్‌కు డబ్బు ఇవ్వలేదు. ఏరాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై ఎప్పుడూ వరల్డ్ బ్యాంక్ ఎనలైజ్ చేయలేదు. సెంట్రల్ గవర్నమెంటుకు మాత్రమే ఇస్తారు. ఫస్ట్‌టైం ఒక రాష్ట్రప్రభుత్వానికి స్ట్రక్చరల్ ఛేంజెస్ కోసం ఫెక్సిబిలిటీ ఇచ్చింది ఒక ఆంధ్రప్రదేశ్‌కే. మీరు మెరిట్స్ డిస్కస్ చేయండి. మనమందరం డిస్కస్ చేద్దాం.

ఈరోజు చాలమంది ఆవేదన చూపించారు. ప్రాజెక్టులు రావాలన్నారు. రోడ్లు రావాలన్నారు. వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఇవన్నీ అభివృద్ధి చేయాలంటే మాటలు కాదు. ఇంతకు ముందు పెండింగ్ ప్రాజెక్టుల వివరాలు కట్టలు కట్టలుగా బీరువాలో ఉన్నాయి

చూడమన్నారు. చూసినా, మళ్ళీ కట్టలు కట్టి పెట్టవలసి వస్తుంది తప్ప డబ్బు లేకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. డబ్బుంటే అన్ని పనులు చేసుకోవచ్చు. దీనికి కూడా అవకాశముంది. దయచేసి వరల్డ్ బ్యాంక్.. వరల్డ్ బ్యాంక్ అని హేళన చేయకుండా మన రిసోర్సెస్‌ను పెంచుకోవాలి. పది రూపాయలు తీసుకొచ్చి, ప్రొడక్టివిటీ చూపించి, తెచ్చిన డబ్బు ఒక్కరూపాయి కూడ దుర్వినియోగం కాకుండా రిసోర్సెస్‌ను పెంచుకొనేలా మిమ్మల్ని ఆలోచించమని కోరుతున్నాను. చాలా సందర్భాలలో చెప్పాను. తెలుగుదేశం ప్రభుత్వం చాలా స్పష్టమైన నాలెడ్జితో ఉంది. అవగాహన ఉంది. డైరెక్షన్ ఉంది. అనుమానమొద్దు. అందరూ కలిసి పని చేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మేమున్నాము.

ఈరోజు మీరు చాలామంది మాట్లాడుతున్నప్పుడు చాలా విషయాలు చెప్పారు. బ్యాక్ వర్డ్ ఏరియాస్‌ని అభివృద్ధి చేయాలనీ, ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. కొంతమంది కొన్నిఏరియాలలో రిసోర్సెస్ లేవని మాట్లాడారు. నేను ఒక్క విషయం చెబుతున్నాను. అయితే కొంతమంది అప్పుడప్పుడు అంటుంటారు. మేం మలేషియా గురించి మాట్లాడితే మలేషియా గురించి, కొరియా గురించి మాట్లాడితే కొరియా గురించి, సింగపూర్ గురించి మాట్లాడితే సింగపూర్ గురించి మాట్లాడుతున్నానని అంటారు. అయితే, ఏవిధంగా ఆ దేశాలు డెవలప్ అయ్యాయో చూడండి. దీనిమీద ఒక పేపర్లో లెటర్స్ టు ది ఎడిటర్‌లో ఒక ఆర్టికల్ కూడా వచ్చింది. ఎం.ఎల్.ఏలు ఆదేశాలు చూసి ఏంచేస్తారట? డబ్బు వేస్ట్ అని రాశారు. అంటే మన మీద అది రాసిన వారికి నమ్మకాలు లేవు. అంటే మనం ఆ దేశాలను చూసి నేర్చుకోకుండా ఏదో చేస్తామనే విధంగా రాయడం జరిగింది. ఆ దేశాలలో వనరులు లేవు. మలేషియా 20 సంవత్సరాల కిందట ఇండియా కంటే వెనుకబడి ఉంది. మన దగ్గర అప్పు తీసుకున్నారు. వాళ్లకు డెడికేషన్ ఉంది. డిటర్మినేషన్ ఉంది. హానెస్టీ ఉంది. చేయాలనే తపన ఉంది. 15, 20 సంవత్సరాల్లో డెవలప్ చేశారు. ప్రజలను రెయిజ్ చేశారు. ఈరోజు అక్కడ రా మెటీరియల్స్‌ను ఇంపోర్ట్ చేసుకొని, వాటితో మాన్యుఫ్యాక్చరింగ్ చేసి మళ్ళీ ఎగుమతులు చేస్తూ బహ్మాండంగా డెవలప్ అయ్యారు.

ఇంతరవరకు ఏదో తమాషాగా మాట్లాడుకున్నాం. దానిని వదిలిపెట్టితే, జన్మభూమి చూశారు. శ్రమదానం చూశారు. ప్రజలవద్దకు పాలన చూశారు. రేపో మాపో వాటర్ రిసోర్సెస్ ప్రోగ్రాం పెట్టబోతున్నాం. సోషల్ ఆడిట్ పెట్టబోతున్నాం. నేను మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. పాత పద్ధతులు విడిచి పెట్టాలి. కొత్త ఆలోచనలు లేకపోతే అభివృద్ధి కాదు. కొన్ని ఉదాహరణలు తీసుకోండి. ఈ రోజు పెద్ద పెద్ద ఎంప్లాయిస్‌ను క్రియేట్ చేసేవారు ఒకప్పుడు చాలా చిన్నవారుగానో పేదవారుగానో పుట్టారు. 20 సంవత్సరాల్లో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందారు. రాష్ట్రంలో ఎన్నో వనరులున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వనరులు ఏ దేశంలో, ఎక్కడా లేవు. మలేషియాలో లేవు. సౌత్ కొరియాలో లేవు. జపాన్‌లో లేవు. ఇన్ని వనరులు ఉన్నా మనం నాయకత్వాన్ని సమర్ధ డైరక్షన్‌ని ఇవ్వలేకపోయాము. అందరం కలిసి ఆ డైరెక్షన్‌ను ఇద్దాం. మన నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోడానికి అందరూ ముందుకు రావలసిన అవసరముంది. నేను ఇంకొక హామీ ఇస్తున్నాను.

తెలుగుదేశం పార్టీకి మెజారిటీ ఉంది మిత్రపక్షాలున్నారు. కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా 25, 26 మంది ఉన్నారు. నేను బలం గురించి మాట్లాటంలేదు. అందరం కలిసి అభివృద్ధి చేయాలి. ఎవరు బాగా చేస్తే వారికి ఓట్లు వేస్తారు. నేను మీ అందరినీ కోరేది ఒక్కటే. ఈ మూడు సంవత్సరాలు రాజకీయాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలకు అందరం కంకణం కట్టుకొని పని చేద్దాం. మీరందరూ ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. కోదండరెడ్డిగారు మాట్లాడారు. ముత్యంరెడ్డి గారు ఒక మాట చెప్పారు. మనమందరం కూడా మండలాలను, నియోజక వర్గాలను, డివైడ్ చేసి ఎక్కడెక్కడ అభివృద్ధి జరగలేదో నార్మ్ ఫిక్స్ చేసుకొని, కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకొని ఆరు నెలలకొకసారి ఏం చేశాము? ఏ ప్రాంతం ఏవిధంగా అభివృద్ధి అయిందో విచారించుకుంటే.. ఏ ప్రాంతాలు బాగా వెనుకబడి ఉన్నాయి? ఎక్కడ వనరులు బాగున్నాయి? ఎక్కడ అభివృద్ధి చేసుకుంటే ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవచ్చు? ఇవన్నీ నిర్ణయించుకోవచ్చు. దీనికోసం తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టుకొని చిత్తశుద్ధితో పని చేస్తుంది.

నేను అందరినీ కోరుతున్నాను. అందరం కలసి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములం అవుదాము. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదాం. ఎప్పుడైనా సరే అభివృద్ధి జరగకపోతే, రాష్ట్రంలో ఫీలింగ్సు పెరుగుతాయి. సెంటిమెంట్సు, బాధలు అందులోంచి వయొలెన్స్ వస్తుంది. ఈరోజు మావోయిస్టులను చూస్తున్నాం. ఇవుడే గవూర్‌గారు, వరదరాజులురెడ్డి గారు కూడా చెప్పారు. అందరం కలుద్దాం. పేదరికాన్ని నిర్మూలిద్దాం. మనప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందాం. కలసి ముందుకు రమ్మని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, కలసి వస్తారని ఆశిస్తూ మీ అందరి దగ్గరసెలవు తీసుకుంటున్నాను.



దళితుల సాధికారతకు
పలు కార్యక్రమాల అమలు

దళితుల పట్ల వివక్ష.. ప్రభుత్వ చర్యలు

22 మార్చి, 1999

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు చాలామంది ఈ సబ్జెక్టు మీద మాట్లాడారు. అంటరానితనం, కుల వివక్షత ఎక్కడ చూపిస్తున్నారో దాని మీద అందరం కలిసి పోరాడవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలయినా ఇంకా కుల వివక్షత, అంటరానితనం సమాజంలో ఉండడం చాలా బాధాకరమయిన విషయం. దీనిని ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. సమాజంలో కొందరు కరడుకట్టిన భూస్వాములు, ట్రెడిషనల్‌గా ఇంకా సుపీరియారిటీ ఉన్నవారు, 'మనుషులందరూ సమానం' అనే ఆలోచన లేకుండా 'మేము గొప్పవాళ్లం, పుట్టుకతోనే గొప్పగా పుట్టాము' అని భావిస్తున్నారు. దీనిని సమాజం ఏకకంఠంతో ఖండించి, అలాంటి వారికి పనిష్‌మెంట్ ఉంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. ఇలాంటి మంచి సబ్జెక్టు మనం 304 కింద తీసుకొని డిస్కషన్ చేశాము. ఇటీవల మన రాష్ట్రంలో కొన్నిచోట్ల హోటల్స్‌లో దళితులకు కాఫీ, టీలు వేరే గ్లాసులలో ఇచ్చే పరిస్థితి వచ్చింది. మనం ఎటు పోతున్నామో అర్థం కాని పరిస్థితి. నోడల్ ఆఫీసర్స్ జన్మభూమి కార్యక్రమంలో దీనిని టేకప్ చేయాలని అన్నాము. వీరిని చాలా కఠినంగా పనిష్ చేయాలి.

ఈ కార్యక్రమంలో కొన్ని సజెషన్స్ వచ్చాయి. 1.జన్మభూమి కార్యక్రమంలో ఒక స్పెషల్ క్యాంపెయిన్ చేయాలి. రాబోయే జన్మభూమిలో మహిళా సనుస్యలకు పోతున్నాము. ఆ తరువాత

వచ్చే జన్మభూమిలో సామాజిక సంస్కరణలకు సంబంధించిన ఈ అంశాన్ని ప్రజల దగ్గరకు తీసుకొని పోవడం జరుగుతుంది. ఈ కేసులు 9 జిల్లాలలో చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ ఎట్రాసిటీ కేసులకు సంబంధించి స్పెషల్ సెషన్స్ కోర్టులు పెట్టి, డిస్‌పోజ్ చేయాలని అన్నారు. ముఖ్యంగా నెల్లూరు. కర్నూలు, కడప, మెదక్, కరీంనగర్, కృష్ణా, నిజామాబాద్, మహబూబ్‌గర్, గుంటూరులలో ఈ కేసులు ఎక్కువగా ఉన్నాయి. వీటిని పరిష్కరించడం కోసం స్పెషల్ సెషన్స్ కోర్టు ఏర్పాటుచేయడానికి హైకోర్టు వారు అనుమతి ఇవ్వవలసి ఉంది. వారు ఒప్పుకుంటారనే ఆశ ఉంది. దీనిపై మేము హైకోర్టుకు రాయడం జరుగుతుంది. ఎంప్లాయిమెంట్ వంటివి ఇవ్వకుండా ఎవరినైనా ఇబ్బందిపెడితే, వారికి స్పెషల్ ఫండ్స్ ద్వారా పని కల్పించడానికి చర్యలు తీసుకొంటాము. వారిని ఆదుకొంటాము.ఇది గాక, రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఎడ్యుకేషన్‌లో దీనిని పాఠ్యాంశంగా తీసుకొని చిన్నతనం నుండే దీనిని పిల్లలకు తెలియజేయాలని అన్నారు. ఈ ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. సిలబస్‌లో పోర్షన్‌గా పెట్టడానికి ఆలోచిస్తాము. వెంకటరెడ్డిగారు చెప్పినట్లు బడుగు బలహీన వర్గాలపైన అత్యాచారాలు చేయడానికి కుల వ్యవస్థ బలం పుంజుకోవడమే ముఖ్యకారణమని అన్నారు.

మనం కూడా కులసంఘాలను ప్రోత్సహించకుండా దానిని కూడా కండెమ్ చేస్తే బాగుంటుంది. సమాజంలో కులం పేరుతో జరిగే కార్యక్రమాలను అరికట్టాలని అన్నారు. వీటిని ఎసర్టయిన్ చేయడానికి పర్మినెంట్‌గా కమిషన్ కావాలని అన్నారు. మనకు పర్మినెంట్‌గా కమీషన్ కావాలని నేషనల్ కమిషన్‌ను అడగాలి. ఇప్పుడు టెంపరరీగా ఒక కమిషన్‌ను వేసి 3 నెలలోగా రిపోర్టు ఇవ్వాలనీ, ఆ సిఫారసుల ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇది సమ్మతమే. కమిషన్‌కు మేము ఒప్పుకొంటున్నాము. దీనిని మనమందరం ఏకగ్రీవంగా ఖండిస్తూ, కుల వివక్షత లేని సమసమాజస్థాపనకు అందరికీ సాంఘిక న్యాయం అందించడానికి, దళితులపైన అత్యాచారాలు నివారించడానికి అంటరానితనం రూపుమాపడానికి నిరంతరం మనమందరం కలసి కృషి చేయాలని పిలుపునిస్తు ఈ కింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. "కుల వివక్షత లేని సమసమాజ స్థాపనకోసం, అందరికీ సాంఘిక న్యాయం అందించేందుకు, దళితులపై అత్యాచారాలను నిరోధించేందుకు, అంటరానితనం రూపుమాపేందుకు నిరంతరం ఐక్యంగా కృషి చేద్దామని తీర్మానించడమైనది". శాసనసభ్యులం అందరం యునానిమస్‌గా ఈ తీర్మానం పాస్ చేయాలని కోరుతున్నాను. దీనిని అందరం ఒక మువ్‌మెంట్‌గా తీసుకొని పోయినపుడే సాధించగలమని తెలపుతూ, సెలవు తీసుకొంటున్నాను.



విద్యుత్ రంగ ఉన్నతాధికారులతో
ముఖ్యమంత్రి సమీక్ష

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగ మెరుగుదలకు చర్యలు

16 ఆగస్టు, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా ఈ రోజు ఎంతో ముఖ్యమైన సబ్జెక్టు. పవర్ మీద మనం మాట్లాడుకుంటున్నాం. ఈ పవర్ సెక్టార్, రాష్ట్ర భవిష్యత్తుకు ఆధారమైనది. ఈ సబ్జెక్టు మీద చాలామంది సూచనలు ఇచ్చారు. చర్చతో భాగంగా ఉదయం నుంచి 2 గంటల సమయం వృధా అయినప్పటికీ, ఈ రోజు మనం ఆలోచిస్తే ఈ సబ్జెక్టు మీద బాగా డిస్కస్ చేసి, వాల్యూబుల్ సజెషన్సు ఇస్తే మనం వాటిని ఇంప్లిమెంటు చేయడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు రవీంద్రనాథ్ రెడ్డి గారు కొన్ని సజెషన్సు ఇచ్చారు. కొంతమంది నుంచి తప్ప, పెద్దగా సజెషన్సు రాలేదు. అయితే గవర్నమెంటు ఆబ్జెక్టు అలోచిస్తే, ఈరోజు ఓవరాల్‌గా జీవనప్రమాణాలు ఏ విధంగా పెంచాలి? పేదరికాన్ని ఏ విధంగా తొలగించాలి? ఆర్థికాభివృద్ధి ఏ విధంగా సాధించాలి? అనేవి ప్రభుత్వం ప్రయారిటీగా పెట్టుకుంది. అందుకని ఈరోజు మనం ఆలోచిస్తే, భారతదేశంలోనే కాకుండా ఎక్కడెక్కడ మంచి ఆలోచనలు వచ్చినా, అక్కడ నుంచి ఆ ఆలోచనలను తీసుకోవడం, అదే మాదిరిగా రిఫామ్స్‌లో రాజీలేని పోరాటం చేస్తూ ముందుకు పోతున్నామని మీకు తెలియజేసు కుంటున్నాను. రిఫామ్స్ కేంద్రంలో 1991లో ప్రారంభమైతే 6-7 సంవత్సరాల తర్వాత రాష్ట్రాలలో మొదలయ్యాయి. మన ఆంధ్రరాష్ట్రం ప్రజలు ముందుకు పోతున్నాం. ఈ రిఫామ్స్ వల్ల లాభం జరుగుతుందని నమ్మి, ఏపీ ప్రజలు చాలా స్పష్టంగా, క్లియర్‌గా మొన్న ఎన్నికలలో మాన్‌డేట్

ఇచ్చారు. ఇదే హౌసులో రిఫామ్స్‌కు వ్యతిరేకంగా కొందరు మాట్లాడారు. అవి పనిచేయవని చెప్పి కొందరు నేతలు ఊరూరికీ తీసుకుపోయి చెప్పినప్పటికీ, ప్రజలు నమ్మకుండా మాకు క్లియర్ మాన్‌డేట్ ఇచ్చారు. రిఫామ్స్ ద్వారా ఒక్కసారిగా రిజల్టు వస్తాయని కాదు. కొన్ని సంవత్సరాలు సమస్యలు ఫేస్ చేసినా, ఈ ప్రపంచానికి రిఫామ్స్ తప్ప వేరే మార్గం లేదు. ముఖ్యంగా, ప్రభుత్వాన్ని ట్రెడిషనల్‌గా రన్ చేయకుండా, ఇన్నోవేటివ్‌గా పాలనలో ప్రజలను భాగస్వాములను చేయటం వంటి విధానాలతో ముందుకు సాగాము.

పోయిన 5 సంవత్సరాలలో సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు బ్యాలన్సు చేస్తూ, పేదవారిని అన్ని విధాలా అదుకుంటూ, తాత్కాలిక ప్రయోజనాలే ప్రధానంగా కాకుండా దీర్ఘకాలికంగా, ఈ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ముందుకు పోయాము. ఆ విధంగా పోతూ, పవర్ రిఫామ్స్ అమలు చేశామ్. ఈ సందర్భంగా చూస్తే, **according to the labour leader, Paul Keating, Australian Prime Minister from 1991 to 1996, leadership is not about being nice, it is about being right and being strong. That is what he said and exactly that is what we are doing in Andhra Pradesh.** ఏవో హామీలు చేయడం కాకుండా, ఏదైతే చేయగలుగుతామో, ఏదైతే చేస్తామని అనుకుంటామో అదే చేస్తున్నాము. ఏదైతే చేయలేమో దానిని నిర్మొహమాటంగా చెప్పాము.

అధ్యక్షా ఈ రోజు విద్యుత్ అభివృద్ధికి మూలం. పవర్ లేకపోతే అభివృద్ధి లేదు. ఎలక్ట్రిసిటీ ఓవరాల్ అభి వృద్ధి కోసం, ఓవరాల్ డెవలప్‌మెంట్ కోసం, మనం ఆర్థికంగా డెవలప్ కావాలన్నా, ఇండస్ట్రీలు కావాలన్నా, వ్యవసాయం జరగాలన్నా సర్వీసు సెక్టారు అభివృద్ధి కావాలంటే పవర్ లేకపోతే ఏమీ జరగదు అని తెలియజేస్తున్నాను. ఆవిధంగా ఆలోచిస్తే....

(అంతరాయం)

వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఓపిక ఉండాలి. దేశాల అభివృద్ధికి వాడే అక్కడ విద్యుత్ ఎంత అనేది ఒక కొలమానం. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా చూస్తే, అభివృద్ధి చెందిన దేశాలు, చెందుతున్న దేశాలు వాడుతున్న పవర్ గనునించినపుడు, కెనడా 17,347 కెవి, యూఎస్ఏ 12,305 కెవి, అక్కడి ప్రజలు 1784 కెవి, సౌత్ కొరియాలో 1649 కెవి, ఈ రకంగా వాడడం జరుగుతోంది. మన దేశంలో చూస్తే ఈరోజు మిత్రులు చాలా మాట్లాడుతున్నారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాకంటే లోయెస్ట్ కరంటు వాడేది వెస్ట్ బెంగాల్. వీరు కేవలం 197 కెవి మాత్రమే వాడుతున్నారు. రాజస్థాన్‌లో 295 కెవి, కర్ణాటకలో 332 కెవి, మధ్యప్రదేశ్‌లో 365 కెవి, ఒరిస్సాలో 447 కెవి, తమిళ నాడులో 449 కెవి, హర్యానాలో 508 కెవి, మహారాష్ట్రలో 557 కెవి, గుజరాత్‌లో 686 కెవి, పంజాబ్‌లో 790 కెవి, (కేరళలో కూడా చెబుతాను). ఆంధ్రప్రదేశ్ 480 కెవి. వెస్ట్ బెంగాల్, కేరళలో ఏ విధంగా ఉందో ఎన్నిరోజులు చెప్పించుకున్నా తీరేది కాదు. కేరళలో 1996-97 లెక్కల ప్రకారం 241 కెవి కరంటు వాడుతున్నారు వారికి వ్యవసాయం లేదు, పరిశ్రమలు లేవు హైడల్ జనరేషన్ ఇండ్లకు వాడడం తప్ప దేనికీ వాడే పరిస్థితి లేదు. కేరళ, వెస్ట్ బెంగాల్లో ఇండస్ట్రీలు పెట్టాలంటే ఎవరూ అడుగు కూడా పెట్టరు. ఆ బాధ లేదు. భయపడవద్దు. వినాలి.

అధ్యక్షా, 1994 కంటే ముందు పి.ఎల్.ఎఫ్. థర్మల్ లోడ్ స్టేషన్ల కెపాసిటీ చూచినపుడు, ఇంకా కొంచెం క్లారిటీ కావాలంటే 93-94లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 345 కెవి ఉండగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అయిదు సంవత్సరాలలో దీనిని 480కి పెంచాము. 135 యూనిట్లు పర్ క్యాపిటా కన్‌జప్షన్ పెంచడం జరిగింది. 1994 కన్నా ముందు చూసినట్లయితే ప్లాంట్ లోడ్ ఫాక్టర్ 68.7శాతం ఉండింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ 1986 మేలో ప్రారంభించబడింది. అంతకుముందే పర్మిషన్స్ అన్నీ ముందే తీసుకోవడం, ఆ విధంగా ఈ ప్రాజెక్ట్ అంతా సరయిన పద్ధతిలో పెట్టలేనందున ఈనాడు ఆ ప్రాజెక్ట్ రివర్సబుల్ పంప్స్ పెట్టి, కొన్ని వేల కోట్లు పెట్టి ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ అంతాపోయి అప్పులు మిగిలాయి. ఈనాడు పీక్ అవర్స్‌కే ఆఫీస్ మేనేజ్‌మెంట్ పనికొస్తోంది. ఇంకోదానికి కాదు. దానికే ఆరోపణ పెట్టారు. గత అసెంబ్లీ కాలంలో ఇక్కడ నుండి ఒక హౌస్ కమిటీని అక్కడికి పంపించాను.

ఆ విధంగా విధి లేని పరిస్థితిలో ఆ ప్రాజెక్ట్‌ని కంటిన్యూ చేసే పరిస్థితికి వచ్చాము. ఈనాడు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ని చూసినట్లయితే అది సరయిన పర్మిషన్స్ లేకుండా పెండింగ్‌లో ఉండడంవల్ల మనం అనుకొన్న అభివృద్ధి సాధించలేర పోయాము. టోటల్‌గా చాలా పూర్ ప్లానింగ్. ఆ విధంగా ఫండ్స్ సరిగ్గా పెట్టకపోవడం, తక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టడం అంటే 1994-95కి రూ.940 కోట్లు పెట్టడం వల్ల వోల్టేజ్ రావడం, మిషన్ కాలిపోవడం, ఫ్రీక్వెంట్‌గా పవర్ ఫెయిల్యూర్ కావడం, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను వారాల తరబడి ఎక్కడికక్కడ రిపేర్స్ చేయకుండా 10 రోజులు, వారం రోజులు, రెండు వారాలు రిపేర్లు చేయని పరిస్థితి ఆనాడు ఉండింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పవర్ కట్ వచ్చిందని మాట్లాడుతున్నారు. అందరూ గ్రామాల నుండి వచ్చారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పవర్ కట్ ఎక్కువగా ఉండింది. ఎప్పుడు పవర్ వస్తుందో, ఎప్పుడు పవర్ పోతుందో తెలిసేది కాదు. అప్పుడు అసెంబ్లీ జరిగే సమయంలో సగం రోజులు లో వోల్టేజ్ మీద, పవర్ కట్ మీద రాష్ట్రంలో యాజిటేషన్స్ చేసిన పరిస్థితి ఉండింది.

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ 1986 మేలో ప్రారంభించబడింది. ఈ ప్రాజెక్ట్ సరయిన పద్ధతిలో పెట్టలేనందున ఈనాడు ఆ ప్రాజెక్ట్ రివర్సబుల్ పంప్స్ పెట్టి, కొన్ని వేల కోట్లు పెట్టి ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ అంతాపోయి అప్పులు మిగిలాయి.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎన్నో పనులు జరిగాయి. గత 5 సంవత్సరాల్లో క్వాలిటి ఇంప్రూవ్ చేయడం కోసం, క్వాంటిటీ పెంచడం కోసం, రియలబుల్ పవర్ ఇవ్వడం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఈ 5 సంవత్సరాల్లో 1943 మెగావాట్ల పవర్ ఉత్పత్తి మన రాష్ట్రంలో జరిగింది. భారతదేశంలోనే ఇది అత్యధిక ఉత్పత్తి. ఈ ఘనత ఆంధ్ర రాష్ట్రానికే దక్కిందని సగర్వంగా చెబుతున్నాను. ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పబ్లిష్ చేయడం జరిగింది. ఈవిషయంలో ఎవరికీ భేదాభిప్రాయాలు అవసరంలేదు. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ని 68.7 శాతం నుండి 85.4 శాతానికి పెంచాము. యావరేజ్‌గా అల్ ఇండియా లెవెల్లో ఎన్.టి.సి.సి కన్నా, వేరే ఎలక్ట్రిసిటి బోర్డ్స్ కన్నా రాష్ట్రంలో ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము. ఈ సంవత్సరం

92 శాతం యావరేజ్‌గా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ఉందని తెలియచేస్తున్నాను. ఈ 5 సంవత్సరాల్లో రూ.7,000కోట్లు ఈ సెక్టార్ మీద ఖర్చు పెట్టాము. 400 కెవి ట్రాన్స్‌మిషన్ లైన్స్ మొదటిసారిగా ఇంట్రడ్యూస్ చేసాము. స్టేట్ సెక్టార్ కింద తీసుకువచ్చాము. ఈనాడు సబ్ స్టేషన్స్ 1,545 నుండి 2,012కి పెంచాము.

డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 1,31,692 నుండి 1,92,507 అంటే మేము 35 శాతం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెంచాము. కన్జూమర్స్ కోటికన్నా పెరిగారు. 5 లక్షల అగ్రికల్చరల్ కనెక్షన్స్ పెరిగాయి. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ కింద రూ.1400 కోట్లు రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టాము. ఆ విధంగా స్టెబిలైజ్ చేసాము. 1999-2000కి కూడా 30 శాతం అడిషనల్ పవర్‌ని ట్రాన్స్‌మిట్ చేయగలిగాము. ఆ విధంగా 30 శాతం సప్లయి చేశాము. ఈనాడు అగ్రికల్చర్ ప్రొడక్షన్ చూసినట్లయితే, పోయిన సంవత్సరం కరువు వచ్చింది. 689 మండలాలకి కరువువస్తే రూ.388 కోట్లు ఈ కరువు నివారణ కింద ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ఈ సంవత్సరం 132 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ చేశాము. 1998-99లో ఫుడ్ గ్రెయిన్స్ ఉత్పత్తి బాగా ఉండగా 149 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేశాము. ఈ సంవత్సరం కరువు ఉన్నా 139 లక్షల మెట్రిక్ టన్నులు చేయగలిగాము. ఈ సంవత్సరం 164 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ ఉత్పత్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నాము.

ఇవన్నీ ఏ విధంగా వచ్చాయి. ఇరిగేషన్ డెవలప్ చేయకుండా, పవర్ ఇవ్వకుండా ఉంటే ఇదంతా ఏ విధంగా జరిగింది. ఆలోచించాలి. పవర్ హ్యాండ్లింగ్‌కి సంబంధించి మాట్లాడుతున్నారు. 1994 నుండి 2000 వరకు ఈ విషయంలో చూసినట్లయితే, 40.52 శాతం ఎక్కువగా వచ్చాము. ఈనాడు వ్యవసాయానికి, పరిశ్రమలకు, ఇళ్లకు పవర్ ఇవ్వకుండా ఉండేట్లయితే ఎక్కడా కొనే అవసరం లేదు. ఉన్నదానితోనే అడ్జస్ట్ అయ్యేవారము. కానీ, మేము ఎన్నడూ మా బాధ్యత నుండి వెనుకకు పోలేదు. వేరే రాష్ట్రాల నుండి కొన్నాము. ఇతర రాష్ట్రాల సంగతి చూసినట్లయితే, కర్ణాటక 5 సంవత్సరాలలో 10.50 శాతం అడిషనల్ పవర్‌ని హ్యాండిల్ చేశారు. మహారాష్ట్ర 20.67 శాతం, పశ్చిమ బెంగాల్ 10.11 శాతం అంటే 10 శాతం మధ్యప్రదేశ్ 23శాతం. ఈ విధంగా చూస్తే, మొత్తం దేశం అంతా చూసినట్లయితే ఈ హైయస్ట్ పవర్ హ్యాండ్లింగ్ పి.ఎల్.ఎఫ్ పెంచాము. కొంత జనరేట్ చేశాము. అదీ చాలక వేరే రాష్ట్రాల నుండి కొన్నాము. ఐదు సంవత్సరాల్లో ఒక్క ఎకరం వంట కూడా ఎండిపోకుండా చేశాము.

ఫిగర్స్ అన్నీ నా ఇష్టం వచ్చినట్లు చెప్పడం లేదు. అథెంటికేటెడ్‌గా చెపుతున్నాను. కావాలంటే మీరు వెరిఫై చేసుకోండి. ఈ సంవత్సరం 689 మండలాలలో కరువు వచ్చింది. ఆ మాట వాస్తవమా కాదా? రాష్ట్రం మొత్తంలో ఈ పరిస్థితులు వచ్చాయి. 385 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చాము, కరువు నివారణ పథకాలు చేపట్టాము. ఈ సంవత్సరం ఫుడ్ గ్రెయిన్స్ 132 లక్షల మెట్రిక్ టన్నులు ప్రొడ్యూస్ చేశాము. ఈ సంవత్సరం ఎఫ్.సి.ఐకి 54 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను మొట్టమొదటిసారిగా ప్రొక్యూర్‌మెంటుకు ఇచ్చాము. ఇప్పటికీ 10 లక్షల సర్‌ప్లస్ ఉంది. ఆవిధంగా కరువు ఉన్నా హైయ్యెస్ట్ ప్రొడక్షన్ వచ్చింది. ఆ విషయాన్నే నేను

చెబుతున్నాను. దానికి బాధపడితే నేను ఏమీ చేయలేను. రాష్ట్రం మొత్తం ప్రొడక్షన్ లిబరలైజ్ చేశాము. ఎగుమతులకు పర్మిట్స్ ఇచ్చాము. ఇన్ని చేసినా సర్‌ప్లస్ ఉంది. కరెంటు సరిగా ఇవ్వకపోయినట్లయితే, పంటలు బాగా వేసుకోగలరా? ఇంకా ఏమి చెప్పాలో నాకు అర్థం కావడంలేదు. ఇంతకు ముందు పంటలు పండలేదు అన్నారు. ఇప్పుడు పంటలకు గిట్టుబాటు ధరలు లేవు అంటున్నారు. దీనిని బట్టే అర్థం అవుతోంది మీలోనే ఎన్నో కన్ఫ్యూజన్స్ ఉన్నాయి. కానీ, వాస్తవాలను ఎవరూ దాచలేరు.

అధ్యక్షా, వ్యవసాయంలో ఏయే రాష్ట్రంలో ఏ విధంగా ఇస్తున్నారో అన్నీ ఫిగర్సు చెబుతున్నాను. మహారాష్ట్రలో 22,08,738 ఆంధ్రప్రదేశ్‌లో 18,84,571, కర్ణాటకలో 11,41,524, కేరళలో 3,53,405, మధ్యప్రదేశ్‌లో 12,74,873, రాజస్థాన్‌లో 5,90,119, పశ్చిమ బెంగాల్లో 1,07,238 కనెక్షన్స్ ఉన్నాయి. ఒక్కొక జిల్లాలో లక్షా 73 వేలు, 75 వేల కనెక్షన్స్ ఉన్నాయి. నేను చెప్పిన ఫిగర్సుకి ఐ స్టాండ్ బై ఇట్. మీదగ్గర కరెక్టు ఫిగర్సు ఉంటే కరెక్టు చేయండి అంతేగానీ ఫిగర్సు వాస్తవం కాదని చెప్పడం కరెక్టు కాదు. నేను చెప్పిన ఫిగర్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియా పబ్లిష్ చేసినవే తప్ప కల్పితం కాదు అని తెలియచేసుకొంటున్నాను.

ఈ రోజు జనరేషన్ కెపాసిటీ గురించి చెప్పాలంటే 1951 నుంచి 1982 వరకు కాంగ్రెస్ గవర్నమెంటులో 2,706 మెగావాట్లు ఉత్పత్తి జరిగితే, 1983 నుంచి 1989 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో 1,274 మెగావాట్లు జరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాలకు పవర్ ఇవ్వగలిగాము. బీహార్‌లో చూస్తే 19,668, మధ్యప్రదేశ్‌లో 3,267, రాజస్థాన్‌లో 2,952, పశ్చిమ బెంగాల్లో 8,508 గ్రామాలకు పవర్ లేని పరిస్థితి ఉంది. ఇవి కూడ గవర్నమెంటు ఆఫ్ ఇండియా లెక్కలే తప్ప నావి కావని తెలియచేసుకొంటున్నాను. రాష్ట్రం మొత్తంలో కన్‌జ్యూమర్స్ అన్ని కేటగిరిస్ కలుపుకొని 2000 సంవత్సరం కోటి 10 లక్షల 86 వేలు. ఇవి కాకుండా 19 లక్షలు డొమెస్టిక్ కనెక్షన్స్. అగ్రికల్చర్‌లో రెండు లక్షల 86వేలు కనక్షన్స్. ఇవి అన్నీ చూస్తే కోటి 36 లక్షల పైమాటే ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. పవర్ సెక్టారులో రిఫామ్స్ ప్రపంచం అంతా తీసుకొన్నారు. కన్‌జ్యూమర్స్‌కు సక్రమంగా పవర్ ఇవ్వాలంటే రిఫామ్స్ తప్ప వేరే మార్గంలేదు. అందుకే డెవలప్డ్ కంట్రీస్, డెవలపింగ్ కంట్రీస్ కడకు ఇండియాలో అన్నీ రాష్ట్రాలలో రిఫామ్స్ తీసుకోవడం జరిగింది. యునైటెడ్ స్టేట్సులో పవర్ సెక్టారులో ప్రైవేటైజేషన్ ఎప్పుడో తీసుకొన్నారు. యు.కె.లో 10 సంవత్సరాలకు మునుపే స్ట్రీమ్‌లైన్ చేశారు. పేద దేశాలైన కొలంబియా, పెరు, అర్జింటీనా, చిలీ ఇలాంటి దేశాలన్నీ పవర్ రిఫామ్స్‌కు వెళ్లారు.

అధ్యక్షా, చైనాలో అయితే చాలా స్పష్టంగా Through twenty years of reform and opening the electricity industry of China has carried out reforms in its power sector. The reform has pushed forward the development of the industry. China has recently formed a structure in which a company generates the power while the government manages the power grid. ఆవిధంగా పవర్ గ్రిడ్ మాత్రమే వారు మేనేజ్ చేసి ముందుకువెళుతున్నారు. In West Bengal, the measure initiated by the West Bengal State Electricity Board and the West

Bengal Power Development Corporation, includes seeking the help of the Power Finance Corporation to chose a consultant and identify and evaluate the West Bengal State Electricity Board assets, issuing circular to 38000 employees on re-organisation in the power sector and amending the SEB rules to make voluntary reforms easier. SEB communication dated May 22, is being seen by its employees as a pre-curser to the announcernent of VRS. It may be mentioned that with regard to two other recommendations, setting up of rural electrification outfit and constituting State Regulatory Commission రీసెంట్లీ వెస్ట్ బెంగాల్ నుండి ఇక్కడకు వచ్చి స్టడీచేసి వెళ్లారు.

అధ్యక్షా, పవర్ రీఫార్మ్స్‌ను ఒక నేషనల్ ఎజెండాగా తీసుకోవడం, పవర్ సెక్టార్ రీఫార్మ్స్‌ను గ్లోబల్ ఫినామినాగా తీసుకుని, నేషనల్ కాన్సెన్సెస్‌తో డిబేట్ చేయడం జరుగుతోంది. డిమాండ్ బాగా పెరిగి సప్లై తగ్గిపోతోంది, దీన్ని ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలని చెప్పి, ఆ రోజు 1996లో అక్టోబర్, డిసెంబరు మాసాలలో రెండుసార్లు, ఛీఫ్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌ను ఢిల్లీలో పెట్టడం జరిగింది. ఆ మీటింగులో కూడా ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్ల పార్టిసిపేషన్ ఉండాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్‌లో రావాలి, జనరేషన్‌లో అంతకుముందే వచ్చింది. అదేవిధంగా స్టేట్స్‌లలో కూడా రెగ్యులేటరీ కమిషన్స్ ఏర్పాటు చేయాలని, సెంట్రల్ కూడా రెగ్యులేటరీ కమిషన్‌ను పెట్టాలన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ టారిఫ్ చేయాలని, ఆవిధంగా ఎప్పటికప్పుడు అగ్రికల్చరల్ టారిఫ్‌తోబాటు అన్ని టారిఫ్‌లను రేషనలైజ్ చేయకపోతే, దేశంలో ఉత్పత్తి తగ్గి ఇబ్బందులు వస్తాయని ఆరోజు అందరూ ఛీఫ్ మినిస్టర్స్, కమ్యూనిస్ట్ ఛీఫ్ మినిస్టర్స్ కూడా ఉన్నారు. అందరూ కలసి డెసిషన్ తీసుకుని, నేషనల్ ఎజెండాను ఫైనలైజ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారైతే విద్యుత్‌కు సంబంధించి ఎలక్షన్ మేనిఫెస్టోలోనే పెట్టారు, 1998 లోక్‌సభ ఎన్నికల్లో చాలా స్పష్టంగా చెప్పారు.

ఈ విషయాలన్నీ చూసినపుడు పవర్ విషయంలో పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఇంకా ఇంప్రూవ్‌మెంటు కావడానికి ఏయే మార్గాలు ఉన్నాయో తెలుసుకునేందుకు అన్ని రాష్ట్రాల పవర్ గురించి కంపేర్ చేస్తున్నాము. రెండున్నర గంటలు కూర్చున్నాము. చెప్పింది వినకుంటే ఎట్లా? దయచేసి వినండని విజ్ఞప్తి చేస్తున్నాను. కర్ణాటక ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, విద్యుత్ రంగాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రైవేటీకరించే విషయంలో ప్రపంచ బ్యాంకు నిపుణుల సలహాలను స్వీకరించాలని, తమ ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు. ఈ విధంగా కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎం. కృష్ణ, స్వయంగా ముఖ్యమంత్రుల సమావేశంలో చెప్పారు. విద్యుత్ రంగంలో అభివృద్ధికి ప్రపంచబ్యాంకు సలహాలను, సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేటీకరణ చేయడంలో మంచి ఫలితాలు ఇస్తున్నదని వారు అన్నారు. విద్యా సంస్కరణలను కొనసాగిస్తానని క్లియర్‌గా చెప్పారు.

కర్ణాటక గవర్నమెంటు ఎం.ఓ.యు మినిస్ట్రీ ఆఫ్ పవర్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా, చాలా క్లియర్‌గా వ్రాసుకున్నారు as to separation of assets and liabilities of KPTCL and VVNL by 30th April, 2000 notification, the effective date of transfer of assets and liabilities by 30th April, identification and separation of distribution

functions by 31st March, incorporation of Distribution Companies by 31st December notification, the effective date of transfer and commencement of newly formed Distribution Companies by 31st December, privatisation of Distribution Companies by 31st December, 2001 అని చాలా క్లియర్‌గా వ్రాసుకొని, వరల్డ్‌బ్యాంకు దగ్గర డబ్బులు తీసుకొంటున్నది. గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు ఎం.ఒ.యు. పెట్టారు. మనం ఏది అయితే చేశామో దాని కంటె ఎక్కువ చేయడానికి వారు ముందుకు పోతున్నారు. అదే మాదిరిగా.....

Madhya Pradesh Legislature proposes to bring into Electricity Regulatory Commission presently functioning under the Central Law under the ambit of making provisions for selection process and eligibility and qualifications for appointing the Chair Person, Members of the Commission they are going forward with reforms. అని చెప్పి వాళ్లు కూడ రీఫామ్స్ పెట్టి ముందుకు పోతున్నారు. మహారాష్ట్ర అయితే మూడు కార్పొరేషన్లుగా విద్యుత్ బోర్డును డివైడ్ చేసుకుంటూ పోయారు. అదే మాదిరిగా మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు చూస్తే the Government which has already made a committment to the World Bank has reiterated its move to expedite power sector reforms with an emphasis on unbundling the privatisation of Distribution Companies అంటే క్లియర్ కట్‌గా మహారాష్ట్ర ప్రభుత్వం కూడా – వరల్డ్ బ్యాంక్‌కు కమిట్ అయ్యాము, మేము రిఫామ్స్ తెస్తాము. దీనిలో మేము వెనుకకు పోము అని క్లియర్‌కట్‌గా చెప్పారు. మధ్యప్రదేశ్‌లో ఇంకో స్టెప్ ముందుకుపోయారు. In Madhya Pradesh, the Cabinet, on Saturday, gave green signal to a legislation of gradually phasing out power subsidies to agriculture and domestic consumers and restructuring the State Electricity Board అని చెప్పి చాలా క్లియర్ కట్ ముందుకు పోతున్నారు. రాజస్థాన్ ప్రైవేటీకరణ దశలో విద్యుత్ బోర్డు 'ఎస్మా' అని కూడ పెట్టి ఎవరైతే ఎంప్లాయీస్ వ్యతిరేకంగా పని చేస్తున్నారో వారిపై ఎస్మా ఉపయోగిస్తామని చెప్పి ముందుకు వెళ్లారు.

ఒకప్పుడు హైడల్ ఏదయితే ఉన్నదో దానిని మనం మాక్జిమమ్ ఉపయోగించు కోగలిగాము. చాలా చౌకగా పవర్ వచ్చింది. అక్కడ నుంచి థర్మల్‌కి వెళ్లాము. థర్మల్ కాస్ట్ పెరిగింది. ఆ విధంగా రేషనలైజేషన్ సమస్యలు వచ్చాయి.

మన రాష్ట్రంలో ఇవన్నీ చూసినప్పుడు ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఏ విధంగా అయితే రెగ్యులేటరీ కమిషన్ తెచ్చామో రిఫామ్స్‌కు పోయామో అదే మాదిరిగా ఈ రోజు 16 రాష్ట్రాలలో ముందుకు పోతున్నారు. ఇది ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాదని తెలియజేసుకుం టున్నాను. ఈ రేట్లు పెరగడానికి కారణం ఒకసారి ఎనలైజ్ చేస్తే హైడ్రోథర్మల్ మిక్స్ ఇంబ్యాలెన్స్ అయింది. ఇందాక రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెబుతూ దీనిని బ్యాలెన్స్ చేయాలని అన్నారు. బ్యాలెన్స్ చేయడం మన చేతులలో లేదు. ఎందుకు ఈ మాట అంటున్నాను అంటే

ఒకప్పుడు హైడల్ ఏదైతే ఉన్నదో దానిని మనం మాక్జిమమ్ ఉపయోగించు కోగలిగాము. చాలా చౌకగా పవర్ వచ్చింది. అక్కడ నుంచి థర్మల్‌కి వెళ్లాము. థర్మల్ కాస్ట్ పెరిగింది. ఆ విధంగా రేషనలైజేషన్ సమస్యలు వచ్చాయి. ఈ రోజు చూస్తే ఏ.పి.లో హైడల్ అండ్ థర్మల్ 1998-99లో 23.70 శాతం, 16.50 శాతంగా ఉంది. అదే మాదిరిగా కర్ణాటకలో చూస్తే 60 శాతం హైడల్, 39 శాతం థర్మల్, మధ్యప్రదేశ్‌లో 13శాతం హైడల్, 86 శాతం థర్మల్, మహారాష్ట్ర, 6.50 హైడల్ 72 శాతం థర్మల్. రాజస్థాన్ 16 శాతం హైడల్, 84 శాతం థర్మల్, వెస్ట్‌బెంగాల్ 2.30 హైడల్, థర్మల్ 66.50 శాతం, ఇవన్నీ ఎందుకంటే ఎక్కడైతే థర్మల్ ఎక్కువ వాడకం ఉన్నదో అక్కడ కాస్ట్ ఎక్కువ ఉంది. అక్కడ ఇబ్బందులు వస్తున్నాయి. ఈ విధంగా ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైం హైడల్ అండ్ థర్మల్ ఇంబ్యాలెన్సెస్ ఉన్నాయి అని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా రాష్ట్రాలకు, రాష్ట్రాలకు డిఫరెన్సెస్ వస్తున్నాయి. అదే మాదిరిగా కేరళ చూస్తే 95.8 శాతం హైడల్, ఓన్లీ 3.60 శాతం థర్మల్.

అదే మాదిరిగా అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ చూస్తే ఏ.పి.లో అగ్రికల్చర్ 36 శాతం, 28 శాతం ఇండస్ట్రీస్. కర్ణాటకలో 49% అగ్రికల్చర్, 69% ఇండస్ట్రీస్. ఎం.పిలో 39-19. మహారాష్ట్ర 32-33. వెస్ట్ బెంగాల్ 16-25. కేరళలో 4% అగ్రికల్చర్, 35% ఇండస్ట్రీస్. ఈ విధంగా థర్మల్-హైడల్ మిక్స్ కానీ, ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చర్ కానీ దీని వల్ల మనకు తక్కువ ఆదాయం వస్తున్నది. ఇలాంటి ఇబ్బందులు ఉన్నాయని మీకు తెలియజేసుకుంటున్నాను. దీని వల్ల మనం చూసినప్పుడు ఏ.పి.లో హైడల్ అండ్ థర్మల్ మిక్స్ చూస్తే 1994-95లో 34-66 శాతం ఉంటే 2000-2001లో 18-82 వచ్చింది. హైడల్ మిక్స్ మీరు చూసినప్పుడు 34శాతం 1994-95లో ఉంటే అది 18కు శాతం తగ్గింది. అదే థర్మల్‌కు వచ్చి 66 నుంచి 82 శాతానికి పెరిగింది. దీని వల్ల కాస్ట్ కూడ బాగా పెరిగింది. అదే మాదిరిగా ఈ రోజు అగ్రికల్చర్ విషయంలో కూడ నేను ఇంతకు ముందే సబ్సిడీస్ అవన్నీ చెప్పాను. అదే మాదిరిగా రెయిజింగ్ కాస్ట్ ఆఫ్ థర్మల్ పవర్ కూడా. 28 శాతం కోల్ కాస్ట్, 18 శాతం రైల్వే ఛార్జెస్. ఇవన్నీ గడచిన 5 సంవత్సరాలలో పెరిగాయని తెలియజేసుకుంటున్నాను. ఇది కాకుండా పర్ క్యాపిటా కన్జంప్షన్ ఆంధ్ర రాష్ట్రంలో పెరగటం మీరు చూశారు. అదే కాకుండా ఈ రోజు చూస్తే మొత్తం రెగ్యులేటరీ కమిషన్ ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, ఏ విధంగా చేయాలి అనుకున్నప్పుడు, మొత్తం రెవిన్యూ రిక్వైర్‌మెంట్ వచ్చి ఏ.పి.ఎస్.ఇ.బి ఇచ్చింది కాకుండా రూ.8,366 కోట్లుగా డెఫిసిట్ వస్తోంది. రెవిన్యూ ఎట్ ప్రెజెంట్ టారిఫ్ రూ.5,480 కోట్లు. అదే మాదిరిగా ఎస్టిమేటెడ్ డెఫిసిట్ రూ.2915 కోట్లు వస్తోంది. దీని పైన ఈ రోజు రాష్ట్రంలో చూస్తే ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ ఇన్‌టెల్ ఎఫీషియన్సీ కింద రూ.500 కోట్లు.

అదే మాదిరిగా టారిఫ్ రివిజన్ కింద రూ.792 కోట్లు అడిషనల్‌గా సబ్సిడీ ఇచ్చిన తరువాత, ఇవన్నీ చూసిన తరువాత గవర్నమెంట్ సబ్సిడీ రూ.1,626 కోట్లకు పెరిగింది. రూ.1,626 కోట్లు ఇక్కడ ఇవ్వడమే కాకుండా ఆన్ గోయింగ్ వర్క్స్ కాని, డెట్ సర్వీసింగ్, ఇంట్రెస్టు పేమెంట్ కలిసి రూ.738 కోట్లు అవుతోంది. ఒకసారి వేరే రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఏపీలో 50 యూనిట్స్ వాడీ

కన్స్యూమర్స్ 62 శాతం. ఇందులో 52 లక్షల మంది జీరో నుంచి 50 యూనిట్ల వరకు వాడతారు. ఈ రేట్లు ఒకసారి చూస్తే ఏ.పి మొత్తం 135 పైసలు కాకుండా మినిమమ్ ఛార్జెస్ అన్నీ కలుపుకుంటే 141 పైసలు 50 యూనిట్ల వరకు ఉంది. కర్ణాటకలో 160 పైసలు, ఎం.పి లో 157 పైసలు, పంజాబ్‌లో 156 పైసలు, యు.పిలో 239 పైసలు, రాజస్థాన్‌లో 210 పైసలు, ఒరిస్సాలో 165 పైసలు, గుజరాత్‌లో 252 పైసలు, హర్యానాలో 235 పైసలు, వెస్ట్‌బెంగాల్లో 158 పైసలు, మహారాష్ట్రలో 200 పైసలు, అస్సాంలో 165 పైసలు ఉంది. ఈ రోజు ఏ.పి.లో మనం అన్నీ కలుపుకుని చూస్తే మనకంటే ఎక్కువ వసూలు చేస్తున్న రాష్ట్రాలు చాలా ఉన్నాయి.

వీరిలో 30 లక్షల మంది 37 యూనిట్స్ వాడుతున్నారు. వారికి ఒక్క పైసా కూడా పెరగలేదు. 50 నుంచి 100 యూనిట్ల వరకు వాడే వారు 22 శాతం ఉన్నారు. ఇది కూడ చూస్తే ఏపీలో 221 పైసలు ఉంటే రాజస్థాన్‌లో 243 పైసలు, గుజరాత్‌లో 293 పైసలు, హర్యానాలో 270 పైసలు, మహారాష్ట్రలో 232 పైసలు ఉంది. ఆ విధంగా చూసినప్పుడు నాలుగు రాష్ట్రాలు మన పైన ఉన్నాయి. అదే మాదిరిగా ఈరోజు రాష్ట్రంలో 100 నుంచి 200 యూనిట్ల వరకు చూస్తే 11శాతం, 10 లక్షల నుంది ఉన్నారు. మన రాష్ట్రంలో 261 పైసలు ఉంది. గుజరాత్‌లో 310 పైసలు ఉంది. హర్యానాలో 297 పైసలు ఉంది. మహారాష్ట్రలో 284 పైసలు ఉంది.. అదే మాదిరిగా ఈ రోజు 200 నుంచి 300 యూనిట్ల వరకు వాడకం 3 శాతం ఉన్నది. మూడు లక్షల మంది అలా వాడుకుంటున్న వారు ఉన్నారు. ఈ రోజు గుజరాత్‌లో యూనిట్ రూ.3.70 పైసలుగా ఉన్నది.

అధ్యక్షా ఈ చర్చ మీద చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. ఏ పరిస్థితులలో పెంచవలసి వచ్చిందో, వేరే రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నాయో, మన ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో మొత్తం అన్నీ చెప్పేక అడిగితే బాగుంటుంది. ఫిగర్సు తప్పు అంటున్నారు. అవసరమైతే ఈరోజు ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు వాయిదా వేసి, అందరు ఎమ్మెల్యేలు ఐదారు రాష్ట్రాలు తిరగండి. అవాస్తవాలు అయితే మళ్లీ రండి, ఇక్కడే మాట్లాడుకుందాము. ఈరోజు మీ భయం ఏమిటంటే, వాస్తవాలు బయటకు వస్తే ప్రజలు నమ్మరనే భయంతో, అడుగడుగునా అడ్డుపడుతున్నారు. ప్రతివారూ ప్రతిపక్షనాయకులకు అపీల్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిగా, మీరు సభలో మాట్లాడినపుడు తెలుగుదేశం పక్షం వారు కూర్చున్నారు. మీరిపుడు ఒక నూతన సాంప్రదాయాన్ని క్రియేట్ చేస్తున్నారు. పోడియం వద్ద వారి సభ్యులు కూర్చున్నపుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం ఫస్టు టైం శాసనసభలో చరిత్రలో జరుగుతోంది. కావాలని ఒక ఇన్‌డిస్‌ప్లేన్‌ను క్రియేట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. అందుకు తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా లేదు. సభ్యులను కంట్రోల్లోనూ, క్రమశిక్షణలోనూ పెట్టుకుని సభను హుందాగా నడుపుకుందామని ప్రతి పక్షనాయకులను కోరుతున్నాను. ఫిగర్సు తప్పయితే కౌంటర్ వేయండి. ఎన్ని గంటలయినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నేను చెప్పిన ఫిగర్సుకి స్టాండు అవుతున్నానని తెలియజేసుకుంటున్నాను.



విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి, మంత్రులు

విద్యుచ్ఛక్తి రంగం మెరుగుదల.. ప్రభుత్వ నిర్ణయాలు

చర్చ (కొనసాగింపు)

18 ఆగస్టు, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఏ విధంగానైనా సరే మొత్తం పవర్ సెక్టార్‌ను రిఫార్మ్ చేయాలని, ఈ రిఫామ్స్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని చేయడం జరిగింది. అయితే ఈరోజు రాష్ట్రంలో చూస్తున్నాము. 70-80 రోజులుగా దీని మీద ఆందోళన చేయడం జరిగింది. ఆందోళన చేస్తే ఎవరికీ అబ్జెక్షను లేదు. ప్రజాస్వామికంగా ఆందోళన చేస్తే ఎవరికీ బాధ లేదు. కానీ హింసను ప్రోత్సహించే విధంగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. నేను ఇవన్నీ చెప్పకూడదనుకున్నాను. ప్రతిపక్షం లేకుండా చెప్పడం కరెక్టు కాదనుకున్నాను. ప్రజల వద్దకు వాస్తవాలు వెళ్లవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజలంతా దీనిని టీవీల ద్వారా వాచ్ చేస్తున్నారు. నేను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఈ విషయాలు విజ్ఞప్తి చేస్తున్నాను. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. కాశ్మీరులో హింస విపరీతంగా ఉంది. ఐఎస్ఐ గాని, మిలిటెంట్లు గానీ విపరీతంగా హింసకు పాల్పడి అక్కడి ప్రజానీకానికి చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు. బోర్డరులో ఉన్న హింసాత్మక పరిస్థితి వలన అక్కడి సెక్యూరిటీకి ఎన్నో

ఇబ్బందికర పరిస్థితులున్నాయి. ఆ విధంగా దేశంలో అభద్రతాభావంతో బాధపడుతున్నప్పుడు అది చాలదన్నట్లు, ఇంటర్నల్‌గా విభేధాలు సృష్టిస్తూ, సమస్య పరిష్కారం కానివిధంగా, చర్చిలలో, మసీదులలో, దేవాలయాలలో బాంబులు పెట్టి మత విద్వేషాన్ని, అదేవిధంగా కులాలపట్ల, మనుషుల పట్ల భేదాభిప్రాయాలు సృష్టించి అరాచకం సృష్టించడానికి విపరీతంగా ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాలు చూస్తే చాలా భయంకరమయిన పరిస్థితి, రాష్ట్రంలో చూస్తే తాడేపల్లిగూడెంలో, మచిలీపట్నంలో 6, 7 చోట్ల బాంబులు పెట్టడం జరిగింది. వాటన్నింటినీ పట్టుకోవడం కోసం ప్రభుత్వం అప్రమత్తమై చాలా చాకచక్యంగా చర్యలు చేపట్టినా వారు తప్పించుకొన్న పరిస్థితి చాలా ఇబ్బంది కలిగించింది.

ఇంతలో కొంతమంది వేరే మతాల వారిపై విద్వేషం కలిగించే విధంగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం జరిగింది. కడకు బెంగుళూరులో వాళ్లు పెట్టుకొన్న బాంబు ఎక్స్‌పోజ్ అయి, ఒకరిద్దరు చనిపోయి, మిగిలినవారిని పట్టుకొంటే, అప్పుడు వారి గుట్టు రట్టుకావడం, వారంతా పాకిస్థాన్‌లో ట్రైనింగ్ అయి ఈ దేశంలో విధ్వంసం సృష్టించాలని ప్లాన్ చేసినట్లు స్పష్టమయింది. పరిస్థితులు ఇలా ఉంటే, ఆగస్టు 15వ తేదీ ఏ విధంగా జరిగిందో మీరంతా చూచారు. అంతకుమునుపే కొన్ని రైళ్లలో బాంబులు పెట్టి, విమానాలను సీజ్ చేయడం. అంటే, స్వాతంత్ర్య దినోత్సవం స్వేచ్ఛగా జరుపుకోలేని పరిస్థితి ఉందంటే, ఎంత బాధాకరమో ఒకసారి ఆలోచించాలి. మన రాష్ట్రంలో ఒకవైపు తీవ్రవాదులు, మరొకవైపు ఎక్స్‌ట్రీమిస్టులు ఫలానావారిని చంపుతాము, ఫలానా మంత్రిని చంపుతాము, ఫలానా ఎంఎల్ఏను చంపుతాము, ముఖ్యమంత్రిని చంపుతాము అని స్టేట్‌మెంట్లు ఇవ్వడం, దానిగురించి చూస్తే ఈజీగా తీసుకోలేని పరిస్థితి ఉంది. మాధవరెడ్డిగారు వస్తుంటే ఊహించనివిధంగా నడిరోడ్డుమీద బాంబులుపెట్టి చంపగలిగారు. ఇది ఒకవైపు భయపడవలసిన పరిస్థితి. చిన్న చిన్న బాంబులు పెట్టి మైన్ బ్లాస్ట్ చేస్తున్న పరిస్థితి ఉంది. ఇది గాక, ముఠా నాయకుల పరిస్థితి చూస్తే ఇండ్లలో బాంబులు పెట్టుకొని విధ్వంసం సృష్టించే పరిస్థితి ఉంది. ఇవన్నీ రాష్ట్రానికి సవాలుగా తయారయినాయి. ఎక్కడయితే శాంతి ఉంటుందో, ఎక్కడయితే భద్రత ఉంటుందో, అక్కడ ప్రోగ్రెస్ ఉంటుంది. అక్కడే అభివృద్ధి జరుగుతుంది దేశంలో గానీ, ప్రపంచంలో గానీ 95 శాతం మంది శాంతి కావాలని కోరుకొంటున్నారు. పేదరికం కావాలని కోరుకోవడంలేదు హింస కావాలని కోరుకోవడంలేదు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛకావాలని, వారి కుటుంబసభ్యులతో స్వేచ్ఛగా బ్రతకాలని కోరుకొంటున్నారు.

80 రోజులుగా ఏమి జరుగుతోంది? ఎన్ని మాటలు మాట్లాడుతున్నారు? ఎక్కడకు ముఖ్యమంత్రి పోయినా, ఎటు మంత్రులు పోయినా, ఎంఎల్ఎలు, అధికారులు పోతే ఘెరావ్ చేసే పరిస్థితి. గోదావరి వరదలు వస్తే నిజంగా నేను భయపడ్డాను. ఇంకా వానలు వస్తే ఎటువంటి పరిస్థితి ఉంటుందని. తుమ్మల నాగేశ్వరరావుగారిని వరద సహాయకచర్యలు పర్యవేక్షించమని హెలికాప్టర్ ఇచ్చి పంపడం జరిగింది. ఆయన అక్కడకు వెళ్లేది కూడా ఎవరికీ తెలియదు. ఆయన వెళితే ఇమీడియట్‌గా వచ్చి ఆయన్ను ఘెరావ్ చేశారు. ఇది ఎంతవరకు సబబు? రాష్ట్రం మొత్తం మీద ఎక్కడకు వెళ్లినా అక్కడ వెయ్యి, పదిహేను వందల మంది ఉంటారు. వారిలో ఒక ఐదుమంది

లీడర్లు లేచి గొడవ సృష్టించడం, వారు తీవ్రవాదులా? లేక పార్టీ కార్యకర్తలా? ఎవరు వచ్చారు? ఏవిధంగా చేయబోతున్నారు? వచ్చినవారు ఏమి చెబుతున్నారు అని అర్థం చేసుకొనే పరిస్థితి లేదు. లేనిపోని యాజిటేషన్ సృష్టించడం జరుగుతోంది. గడిచిన 80 రోజులుగా ఈ రాష్ట్రంలో యాజిటేషన్ పేరుతో విధ్వంసం సృష్టించడం జరుగుతోంది. ఇది ఎంతో బాధాకరం. కొన్నిచోట్ల నేను పోతుంటే, ఒక ఐదుమంది వచ్చి కారుకు అడ్డంగా పడిపోవడం, వారు తీవ్రవాదులు అనుకోవాలో, పొలిటికల్ పార్టీ కార్యకర్తలనుకోవాలో అర్థం కాని సరిస్థితి, ఎవరికీ తెలియని పరిస్థితి ఉంది.

రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రం మొత్తం మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, లేనిపోని ఇబ్బందులు కలిగించాలనీ చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏమిచేసినా అభ్యంతరం లేదు. కమ్యూనిస్ట్ పార్టీలు చూస్తే ఇంకొక విధంగా బాధాకరం. చాలాసార్లు పోలీసులకు చెప్పాను, మీరు చాలా ఓపికగా ఉండండి, వారు ఏమిచేసినా ఓపికగా ఉండాలని చెప్పాను. వారు పోలీసులపై దాడిచేస్తే ఎస్ఐకి తీవ్రగాయాలు, కలెక్టరు కార్యాలయం గేటు దూకే ప్రయత్నంలో ఫలానా సిఎల్పీ ఉపనాయకుడు, యాజటేషన్ చేస్తున్న సమయంలో వారి దౌర్జన్యం ఆపడం కోసం పోలీసులు కూడా డెస్పరేట్‌గా మారి లాఠీచార్జి చేయడం, కొంతమంది పత్రికా విలేఖరులు న్యూస్ కలెక్ట్ చేసుకోడానికి పోతే వారిపై లాఠీచార్జి చేయడం అలాంటి బాధాకరమయిన సంఘటనలు జరిగాయి. పత్రికలవారికి నేను అపాలజీ చెప్పాను. ఇది ఎంతో బాధాకరమైన పరిస్థితి. ఈ యాజిటేషన్‌లో 'పోలీసులా, దేశం ఏజంట్లా?' 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ అంతు చూస్తాం', అంటూ వైఎస్ పోలీసులపై నిప్పులు చెరిగినారు. అధ్యక్షా 4 సంవత్సరాల తరువాత అధికారంలోకి రావచ్చు, రాకపోవచ్చు. కానీ, పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతినేవిధంగా మాట్లాడడం మంచిదా అని అడుగుతున్నాను. 'పోలీసు సంఘాలు తొత్తులు' అని వైఎస్ గారు మాట్లాడడం, తొత్తులు అని విమర్శిస్తే ఉలుకెందుకు? అంటూ వైఎస్ ఎదురుప్రశ్న వేశారు. పోలీసు సంఘాలను క్షమాపణ కోరడం అర్థరహితం అని మాట్లాడుతున్నారు. పోలీసులను, అడ్మినిస్ట్రేషన్‌ను, ప్రభుత్వాన్ని ఎన్నివిధాల రెచ్చగొట్టాలో అన్ని విధాలుగా రెచ్చగొట్టారు. చాలా సహనం పెట్టుకొని మనం కార్యక్రమాలు చేస్తున్నాము. కొన్ని సమస్యలు వస్తాయి. ఓపిగ్గా ఎదుర్కోవడం తప్ప వేరే మార్గం లేదని చెప్పాను.

ఈ సందర్భంలో వరంగల్ కలెక్టరు కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, లెఫ్ట్ పార్టీ నేతలు పికెటింగ్ చేశారు. అక్కడ అరెస్ట్ చేయడం జరిగింది. చేసిన తరువాత కలెక్టరు కార్యాలయం దగ్గరనుండి పోలీసుస్టేషను వరకు నడిచిపోతున్నారు. పీసీసీ ప్రెసెడెంట్‌గారికి అంతకుముందే ఆరోగ్యం బాగాలేదు. పోతుంటే దారిలో గిడ్డినెస్ వచ్చి పడిపోతే, తెలుగుసేన వచ్చి కొట్టారని, తెలుగుదేశం పార్టీవారు వచ్చి కొట్టారని ఇమ్మీడియట్ ఆరోపణ చేయడం జరిగింది. అక్కడ తెలుగుసేన గానీ, కార్యకర్తలు గానీ కొన్నివందల మంది ఉన్నా ఆ విధంగా జరిగే అవకాశం లేదు. పోలీసులు అక్కడే ఉన్నారు. మేము కొట్టామా అని పోలీసులను అడిగితే లేదని అన్నారు. అంతమంది ముందు పిసీసీ అధ్యక్షుడు దారిలో వెళుతుంటే, వేరే వాళ్లు ఏవిధంగా కొడతారు? కొంతమంది రాయితో కొట్టారని అన్నారు. వేస్తే తెలియదా అని అడుగుతున్నాను.

అక్కడి నుండి హాస్పిటల్లో చేర్చి, హైదరాబాద్‌కు తెలుగుసేన వాళ్లు రాయితో కొట్టారని ఫోన్ చేయటం, ఇక్కడినుండి అన్ని జిల్లాలకు మెసేజ్ ఇచ్చి బస్సులు తగలబెట్టమనండి అని చెప్పడం జరిగింది. హైదరాబాద్‌లో బస్సులు ధ్వంసం చేశారు. వరంగల్‌లో చేశారు 'మమ్ములను పోలీసువారు కొట్టారు, టీడీపీవాళ్లు కొట్టారు' అని మొత్తం పీసీసీ నాయకులు, సిఎల్పీ నాయకులు కండెమ్ చేశారు. నేను పరామర్శించాను, ఏమైనా కావాలా అని అడిగితే కావాలంటే చెబుతానని అన్నారు. రెండు రోజులు ఈ విషయం చెప్పాను. తరువాత ఎవరూ మాట్లాడడం లేదు. ఎవరయినా కొట్టి ఉంటే కాంగ్రెస్ నాయకులు వదిలిపెట్టేవారా? కొట్టనిదానికే ఇంత చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు నిజంగా పీసీసీ నేతను కొడితే వదిలిపెట్టేవారా? ఎంత బాధతో చెబుతున్నానంటే ఒక సమస్యను తీసుకొని దానిని జటిలం చేసి ఉద్రేకాలను రెచ్చగొట్టేవిధంగా ప్రజలలో విద్వేషాన్ని రగిలిచటం ఎంతవరకు సబబు? రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి. ఒకవేళ జరగరానిది జరిగితే, టీడీపీ వాళ్లు చేశారనీ, ఇంకొకరు చేశారనీ కావాలని విద్వేషాన్ని రెచ్చగొట్టడమే కదా? అని అడుగుతున్నాను.

రాజకీయ పార్టీలు ప్రవర్తించవలసిన తీరు ఇదా? అని అడుగుతున్నాను. అందుకని ఈరోజు ప్రతి ఒక్క పార్టీ కూడా విధ్వంసాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం ఎక్కడా చేయకుండా ముందుకు పోవలసిన అవసరం ఉంది. నేను ఎన్నో సందర్భాలలో చెప్పాను, తెలుగుసేన లేదని, తెలుగుసేనను ఏర్పాటే చేయలేదని దానిని క్యాన్సిల్ చేశామని చెప్పాను. ఆ లేనటువంటి ఆర్గనైజేషన్‌ను పట్టుకుని తెలుగుసేన వారే చేసారు అని ప్రతిరోజూ మాట్లాడుతూ ఉంటే, ఎంత బాధాకరమో మీరే ఆలోచించమని కోరుతున్నాను.

ఈరోజు ప్రతి ఒక్క పార్టీ కూడా విధ్వంసాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం ఎక్కడా చేయకుండా ముందుకు పోవలసిన అవసరం ఉంది. నేను ఎన్నో సందర్భాలలో చెప్పాను, తెలుగుసేన లేదని, తెలుగుసేనను ఏర్పాటే చేయలేదు

ఈ రోజు మహిళల కోసం జన్మభూమిని పెడితే వారం రోజులు దానికి ఎన్ని విధాలుగా అడ్డుపడాలో, అన్ని విధాలుగా అడ్డుపడి, అక్కడ కూడా హింసను ప్రోత్సహించి, హింసాత్మక సంఘటనలకు పాల్పడ్డారు. ఇది చాలా బాధాకరం. వారు ఇక్కడ లేరు కాబట్టి నేను ఆ స్టేట్‌మెంట్స్ చదవడంలేదు. వారు ఆ రకంగా చేస్తే లేడీస్ కూడా తిరగబడ్డారు. కానీ, ఆడపడుచులు అడ్డుపడ్డారు. జన్మభూమి కార్యక్రమాన్ని వారే చేసుకున్నారు. ఘర్షణకు దిగిన వారిపై వారు తిరగబడ్డారు. 'చెప్పులు చూపించిన మహిళలు' అని, 'ప్రతిపక్షాల నిరసనను ప్రతిఘటించిన మహిళలు' అని 'కరెంటు ఉద్యమకారులపై తిరగబడ్డ మహిళలు' అని పత్రికలలో చాలా వచ్చాయి. మహిళల కోసం పెట్టిన కార్యక్రమాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మంచిది కాదని నేను తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ చూసిన తరువాత చాలా క్లియర్‌గా ఆంధ్రరాష్ట్రంలో ఎవరయినా పెట్టుబడులు పెట్టాలంటే మూడు, నాలుగు సార్లు ఆలోచన చేసే పరిస్థితికి వచ్చారు. ఈ విధంగా జరుగుతూ ఉంటే మనం ఏమి చేయాలనేది ఆలోచించి ముందుకు పోవాలి. నేను రాష్ట్ర ప్రజానీకానికి, అపోజిషన్ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనం

చాలా డ్యామేజ్ చేసుకున్నాము. రాష్ట్ర ప్రయోజనాలను ఆలోచించాలి. ఇవాళ హౌస్ కమిటీని వేయనున్నారు. నేను రెకమెండ్ చేసాను. ఈ కమిటీ ద్వారా ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా ఉందనేది చూడవచ్చు. బి.జె.పి నాయకులు ఇంద్రసేనారెడ్డిగారు సజెస్ట్ చేశారు. ఈ కమిటీ ద్వారా ఇంకా మెరుగైన సేవలు అందించడం కోసం రాష్ట్ర ప్రజానీకాన్ని అదుకోవడానికి ఏ విధంగా ముందుకు పోవాలో అలా పోవాలి.

రాజకీయాలు చేసి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీయడం కరెక్ట్ కాదు. నేను కూడా ప్రజలను దూరం చేసుకోవడానికి సిద్ధంగా లేను. గడచిన 5 సంవత్సరాల్లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి వచ్చింది. అలా నిర్ణయాలు తీసుకుంటేనే కొన్ని ఫలితాలు వచ్చాయి. కానీ ఫలితాలు వచ్చే లోపల 11వ ఫైనాన్స్ కమిషన్ వచ్చి దెబ్బతినే పరిస్థితికి వచ్చాము. దీనిపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో, సదరు కమిటి ఛైర్మన్‌తో మాట్లాడుతున్నాము. కొంత మంచే జరుగుతుందని ఆశిస్తున్నాను. మనమంతా ప్రజాప్రతినిధులుగా, నాయకులుగా ఉన్నాము. ప్రజలలో ఉండే అపోహలు తొలగించి వారిని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలా అనేది ఆలోచించేదిపోయి, ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేయడం ఏ మాత్రం సబబు? ఈ రాష్ట్రంలో కరెంటు కొరత ఉండరాదనీ, క్వాలిటీ ఆఫ్ పవర్ ఉండాలనీ, అందరికీ పవర్ కనెక్షన్ ఉండాలని అనుకుంటే ఈనాడు ఎలక్ట్రిసిటీని మరింత ఉత్పత్తి చేయడం ఎంతో అవసరం. ఈనాడు పవర్ కట్ ఉన్నట్లయితే, పరిశ్రమల్లో పని చేసేవారికి, వ్యాపారస్థులకు, గృహస్తులకు అందరికీ ఇబ్బందే. కాబట్టి ఇలా కాకుండా అన్నింటికీ మేలుతరమయిన విద్యుత్‌ని ఏ విధంగా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ రిఫార్మ్‌కి పోయాము. గడచిన వారం రోజుల నుండి మనం చూస్తున్నాము. వారు అడిగినదంతా ఒకటే. 'రోల్ బ్యాక్', బంద్‌లు చేయడం, ధర్నాలు చేయడం, ఘెరావులు చేయడం, గొడవలు చేయడం, ఈ విధంగా చేస్తూ ఉంటే చాలా బాధాకరంగా ఉంది.

వారు లేనప్పుడు వారి గురించి మాట్లాడడం సరయినది కాదు. ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని కోరేది ఏమిటంటే, దయచేసి మంచి మనుసుతో అర్థం చేసుకోమని కోరుతున్నాను. స్లాబ్స్ విషయానికి వస్తే, 4 నుండి 6స్లాబ్స్ చేయడం కోసం రెగ్యులేటరీ కమిషన్ దృష్టికి తప్పకుండా తెస్తాను, దానికి సంబంధించి ఆల్ పాలిటికల్ పార్టీస్ హియరింగ్స్ కూడా ఉంటాయి. మళ్లీ కన్సిడర్ చేసే అవకాశాలు ఉన్నాయి. వేరే రాష్ట్రాలలో ఏ విధంగా హైడల్, థర్మల్‌కి సంబంధించి విద్యుదుత్పత్తి ఉన్నదో, వారు ఏ రేట్లకి చేస్తున్నారో, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఏ విధంగా ఉన్నాయో వారి అనుభవాల దృష్ట్యా మన రాష్ట్రంలో మెరుగయిన విద్యుత్‌ని ఏ విధంగా చేయాలనీ, తక్కువ ఖర్చుతో ఎలా చేయాలని మనం ఆలోచించే అవకాశాలు కమిటీ ద్వారా వస్తాయని తెలియచేస్తున్నాను. ఈనాడు విద్యుత్ అనేది చాలా ఖర్చుతో కూడుకొన్నది. ఒకప్పుడు హైడల్ పవర్ 30 పైసలకు వచ్చేది. ఈనాడు థర్మల్ పవర్ రూ. 1.80 పై.లు అవుతుంది. సంవత్సరం, సంవత్సరం బొగ్గు ధర పెరుగుతోంది. రైలు ఛార్జీలు పెరుగుతున్నాయి. అందుకని ఖర్చు ఎక్కువ. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. పెరిగే ధరల ప్రకారంగా వాడకం ఉండాలి. ఎనర్జీ సేవింగ్ గురించి

ఆలోచించాలి. విద్యుదుత్పత్తి చేయకుండా విద్యుత్‌ని ప్రజలకు అందుబాటులో తీసుకురాలేక పోతే మనం అభివృద్ధిని సాధించలేము. కాబట్టి ఈ రోజు నిర్ణయం బాధాకరమయినా, కొన్ని నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఆవిధంగానే తీసుకున్నాము. **Winston Churchil once told, As long as I am fighting for a cause,I am not afraid of anything.** ఒక మంచి పని చేస్తున్నప్పుడు ఒకరిద్దరు అపార్థాలు చేసుకున్నా, ఇబ్బందులు కలిగినా వాటిని అధిగమించాలి. మనం అలా అధిగమించాము తప్ప ఇంకోటి కాదు. ఈనాడు విద్యుత్ ఛార్జీలను పెంచడం నాకు ఆనందం కాదు. ప్రజలు బాధపడితే మనం ఆనందంగా ఉండలేము. రేపు వేసవి కాలంలో లేనిపోని ఇబ్బందులను ఎదుర్కోవడం కన్నా ఇప్పుడే దూరదృష్టితో ఆలోచించి ముందుకు పోవాలి.

ఈనాడు శ్రీశైలం, నాగార్జునసాగర్‌పైన క్యాచ్‌మెంట్‌లో వర్షాలు లేక నీటి లభ్యత తగ్గింది. ఈసారి హైడల్‌పవర్ తగ్గే ప్రమాదం ఉంది. మొన్ననే 143 మిలియన్ యూనిట్స్‌ని వాడాము, దినదినానికి వాడకం పెరుగుతోంది. ఉత్పత్తి పడిపోతోంది. ఈ సందర్భంగా ఆలోచిస్తే, ఈ థర్మల్ తప్ప మరో మార్గం లేదు. ఈనాడు ఎనర్జీ సేవింగ్ చేసుకొని ఏవిధంగా ముందుకు పోవాలో అన్నది ఆలోచిస్తున్నాము. ఈరోజు తీసుకొన్న నిర్ణయాలు రాష్ట్ర ప్రయోజనాలకోసమే తప్ప మరొకటి కాదు. కొంత మందికి బాధ కలగవచ్చు. కొన్ని దీర్ఘకాలిక ప్రయోజనాల నిమిత్తం, రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నాము. మంచి హృదయంతో ప్రజలు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. నేడు తీసుకునే నిర్ణయం రాబోయే రోజులలో మంచి ఫలితాలు తెస్తుంది. డిస్ట్రిబ్యూషన్, జనరేషన్‌లో రిఫార్మ్స్ కంటిన్యూ అయితే మెరుగయిన విద్యుత్‌ని తీసుకురావచ్చు. ఎక్కువ విద్యుత్ అందుబాటులో ఉంటుంది. మెరుగయిన కరెంటుతో అన్ని పనులు చేసుకోవడం సులభమవుతుంది. దీనిని మంచిగా అర్థం చేసుకోవాలి. మరొకసారి ప్రజానీకానికి, కాంగ్రెస్, బి.జె.పి, ఎం.ఐ.ఎం., కమ్యూనిస్టు, పాలకపక్ష ప్రజాప్రతినిధులకు అందరూ అర్థం చేసుకోవాలనీ, సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.



జంట నగరాలలోని
చెరువుల సందర్శన

హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు నగరాలకు త్రాగునీటి సరఫరా - సమగ్ర ప్రణాళిక

18 సెప్టెంబర్, 2001

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, జంట నగరాలకు త్రాగునీటి సరఫరా గురించి ఇటీవలే ఆల్ పార్టీ మీటింగ్‌లో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. షార్ట్ టర్మ్ కింద సింగూరు నుండి, మంజీరా నుండి వచ్చే పైప్‌లైన్లన్నీ లీకేజీలన్నీ అరికట్టేవిధంగా రిపేర్ చేయగలిగితే కొంతవరకు ఉపయోగపడుతుంది. దీనివల్ల 14 ఎమ్.జి.డి. అదనంగా వచ్చే అవకాశముంది. అందువల్ల పైప్‌లైన్లన్నీ రిపేర్లు చేయడానికి, లీకేజీలు లేకుండా టైటెనింగ్ చేయడానికి వందా యాభై కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఇది చేయగలిగితే నవంబర్ లేదా డిసెంబర్ నాటికి ఈ 14 ఎమ్.జి.డి.ల నీరు ప్రస్తుతం మనకు వస్తున్న నీటికి అదనంగా యాడ్ అయ్యే అవకాశముంది. ఆ విధంగా రావడానికి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 120 కోట్ల రూపాయలను హడ్కో నుండి టైయప్ చేశాం. స్టేట్ గవర్నమెంటు నుండి ఏడున్నర కోట్ల రూపాయల ఫస్ట్ ఇన్‌స్టాల్మెంట్ కూడా రిలీజ్ చేయడం జరిగింది. టైమ్ బౌండ్ ప్రకారం పనులు జరుగుతున్నాయి. ఇకపోతే జంట నగరాలకు కృష్ణా నీటిని తీసుకురావడానికి మొదట రూ.2,600 కోట్లు ఖర్చవుతుంది అని వర్కవుట్ చేసుకున్నాం. ఫైనల్‌గా అక్కంపల్లి నుండి మాధవరెడ్డి కెనాల్

నుండి తేవాలని కూడా అనుకున్నాం. దానికి రూ.680 కోట్లు, 2000 సంవత్సరం ప్రైసెస్ ప్రకారం అవుతుందనుకున్నాం. తరువాత ప్రస్తుత నీటి కొరతను అధిగమించడానికి గాను ట్రీట్మెంట్ మాత్రమే చేసి 90 ఎమ్.జి.డి. తేవాలని, ట్రీట్మెంట్ పంపింగ్ మాత్రం ఎమ్.జి.డి. ఫస్ట్ ఫేజ్ కింద చేసుకుంటూ సెకండ్ ఫేజ్ కింద మళ్లీ అదనంగా మిగతా 45 ఎమ్.జి.డి. తీసుకుంటాము, డీటెయిల్స్ అన్నీ ఆవిధంగా వర్కవుట్ చేయడం జరిగింది.

వీలైనంత త్వరలో ఫైనలైజ్ చేస్తాం. ఈ విషయంలో మేము చాలా క్లియర్‌గా ఉన్నాం. 150 కోట్ల రూపాయలు టైయప్ చేశాము. ఎవరికీ ఏ విధమైన అనుమానం ఉండనవసరం లేదు. ఇక డబ్బు మొబిలైజ్ చేసుకోవాలి. ఏవిధంగా డబ్బు మొబిలైజ్ చేయాలో కూడా స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఆల్ పార్టీ మీటింగ్‌లో అపోజిషన్ లీడర్స్ అంతా ఒప్పుకున్నారు. వారు టోటల్‌గా కన్విన్స్ అయ్యారు. కానీ ఇప్పుడు పబ్లిక్ కన్జంప్షన్ గురించి మాట్లాడుతున్నారు. ఇందులో ఎవరికీ ఏ అనుమానాలు అవసరం లేదు. హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్ గురించి అన్నీ ఫైనలైజ్ అయ్యాయి. పనులు కూడా ముమ్మరంగా టైమ్ బౌండ్ ప్రకారం చేయించడం జరుగుతుంది. హైదరాబాద్‌కు డ్రింకింగ్ వాటర్ రావాలంటే కృష్ణా వాటర్ తప్ప వేరే మార్గం లేదు. ఇందులో కన్ఫ్యూజన్ ఏమీ లేదు. మీరు కన్ఫ్యూజ్ కాకండి. దీనిని కూడా మీరు రాజకీయం చేయకండి. ఇందులో రాజకీయాలకు ఏ మాత్రం తావు లేదు.

అధ్యక్షా. మీటింగులో కూర్చుని ఈ విషయం గురించి అందరితో స్పష్టంగా డిస్కస్ చేశాం. ఒరిజినల్ ప్రాజెక్టు ప్రకారం అయితే రూ.46.50 పైసలు పర్ కిలో లీటర్ అవుతుంది. రివైజ్డ్ ప్రాజెక్టు ప్రకారం అయితే రూ.24లు పర్ కిలో లీటర్ అవుతుంది. దీని టోటల్ కాస్ట్ రూ.680కోట్లు అవుతుంది, అది కూడా 2000 ఇయర్ ప్రైస్ ప్రకారం. మిగతా ఎక్స్‌పెండిచర్ తీసుకుంటే రూ.840 - 875 కోట్లు దగ్గర దగ్గర అయ్యే అవకాశం ఉంది. పని ఒకసారి చూస్తే, హడ్కో లోను తీసుకుని, గవర్నమెంటు డబ్బులు ఇచ్చి, రూ.150 కోట్లు ఖర్చు చేసి, సింగూరు నుంచి వస్తున్న దాన్ని స్ట్రీమ్‌లైన్ చేయడం, లీకేజీలను అరెస్ట్ చెయ్యడం వల్ల 14 ఎంజిడిను నవంబర్ నాటికల్లా ఎట్టి పరిస్థితుల్లోనూ తేవాలని టైమ్ బౌండ్ పెట్టుకుని దాని ప్రకారం ముందుకు పోతున్నాం. రూ.875 కోట్లు ఖర్చు చేసి మూడేళ్లలో హైదరాబాద్‌కు కృష్ణా వాటర్ తేవాలని అవుటర్ లిమిట్ పెట్టుకున్నాం, దాని ప్రకారం ముందుకు పోతున్నాం. వీలైతే ఇంకా ముందు తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం. అవుటర్ లిమిట్ మూడేళ్లు పెట్టుకున్నాం. ఇప్పుడే ఓవైసీగారు చెప్పినట్లు ఇంతకుముందు హైదరాబాద్ సిటీలో డ్రింకింగ్ వాటర్‌కు డబ్బులు ఇచ్చాం. ఇంకా ప్రాబ్లమ్స్ వస్తున్నాయంటున్నారు కాబట్టి మరో రూ.5 కోట్లు ఖర్చు చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ, టోటల్ ఎంత పెడతారో ఇప్పుడు చెప్పండని అన్నారు.

ఎంత ఖర్చు చేస్తారో చెప్పమంటే, రెవెన్యూ రిసీట్స్ తెలుసుకోకుండా చెప్పడం కరెక్టు కాదు. ఈ సంవత్సరమే వీలైనంత త్వరగా పనులు ప్రారంభం చేస్తున్నాం. ఏవిధంగా పూర్తి చేయాలనే విషయంపై డిపార్టుమెంట్ వాళ్లతో మాట్లాడతాను. టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించమని చెబుతున్నాం.. ఏవిధంగా రిసోర్సెస్ మొబిలైజ్ చేయాలో, హడ్కో నుంచి తీసుకోవాలా? బాండ్స్

రెయిజ్ చేయాలా? డిపార్టుమెంటు ఎంత ఇవ్వాలనే విషయాలను వర్కవుట్ చేసి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవడమే కాకుండా టోటల్ ఫైనాన్సెస్‌ను టైఅప్ చేసుకుని ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఇక్కడికిక్కడ ఎనౌన్స్ చేయడం కరెక్ట్ కాదు. మనం ఇంప్లిమెంట్ చేస్తామనే సిన్సియారిటీ ఉండాలే కానీ ఏదో అయిదు, పది కోట్లు ఇస్తామని కాదు. రూ.875కోట్లు తొందరగా టై ఆఫ్ చేసి టెండర్లు పిలవమని చెబుతున్నాను. వర్క్ స్టార్ట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇక్కడ రాజకీయం కోసం వాకౌట్ వేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. నేను చాలా విచారం వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే సిటీ ఎమ్ఎల్ఎలను పిలిచి, వారితో మాట్లాడి రూ.150 కోట్లు ఖర్చు పెట్టి 14 ఎమ్.జి.డి సింగూరు పైప్‌లైన్లు లీకేజెస్‌లు అన్నీ చేశాము. అది ననంబర్‌కు ఇస్తున్నాము. మీరు ఊహించలేని విధంగా రూ.10 కోట్లు ఇచ్చాము. ఇప్పుడు రూ.5 కోట్లు ఇచ్చాము. 14ఎమ్.జి.డి నవంబర్ నాటికి రావాలని చెప్పి స్పష్టంగా ఆదేశాలు ఇచ్చి ఆ కార్యక్రమం చేశాము. అది చేస్తూనే కృష్ణా నది విషయంలో అనుమానాలు లేకుండా చేశాము. అది రూ.2,600 కోట్లు ఉండేది. దానిని రూ.680 కోట్లకు తగ్గించాము. అన్ని ఖర్చులు కలిపితే రూ.875 కోట్లు అవుతుందని వాటిని ఏ విధంగా ఖర్చు పెట్టాలో, ఆ విధంగా ఖర్చు పెట్టి, ఇమ్మీడియట్‌గా టెండర్లు పిలిపించి, ఫైనాన్స్ టై అప్ చేసి, ఏ విధంగా చేయాలో వారితో కూర్చుని మొత్తం టై అప్ చేయమని చెప్పాను. త్వరలో ఆ వర్క్ కూడా జరుగుతుంది. అంతేకాకుండా నిర్దిష్టమైన టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని నీళ్లు తెప్పిస్తామంటే, రాజకీయం చేస్తూ, కావాలని రాజకీయ లబ్ధి కోసం వీళ్లు వాకౌట్ చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. హైదరాబాద్‌కు మంచినీళ్లు కావాలనే ఉద్దేశ్యం ఉన్న వాళ్లు ఈరోజు నన్ను అభినందించాలి. తప్పకుండా నగరానికి వాటర్ వస్తుంది. వాకౌట్ చేయడం వల్ల మాత్రం కాదు. ఇది తెలుగుదేశం పార్టీ కమిట్మెంట్‌తో తప్పకుండా నీళ్లు తెచ్చి తీరుతుంది. ఆ విధంగా చేసి నిరూపించుకుంటామని తెలియచేసుకుంటున్నాను.



ఎయిడ్స్ నివారణపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమంలో ముఖ్యమంత్రి

రాష్ట్రంలో హెచ్ఐవి (ఎయిడ్స్) నివారణకు తీసుకున్న చర్యలు.. ఫలితాలు

26 డిసెంబర్, 2001

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, చాలా మంది మాట్లాడారు అది కాకుండా, కొన్ని మంచి సజెషన్స్ కూడా వారు మాట్లాడినప్పుడు వచ్చాయి. ఈ సజెషన్స్ అన్నీ ఉపయోగపడతాయి. మినిష్టర్‌గారు చాలావరకు డేటా ఇచ్చారు. అయితే, ఎయిడ్స్ కేసులను ఎనాలిసిస్ చేశాము. వేల మంది చనిపోవడం జరుగుతున్నది. ఇప్పటికి అయితే డ్రగ్స్ లేవు. ఉన్నాయని చెప్పి కొందరు పబ్లిసిటీ ఇచ్చుకొని మోసం చేయడం జరుగుతున్నది. ఆల్ ఇంటర్వెన్షన్ పెట్టి కంట్రోలు చేస్తే తప్ప దీనిని ఏ మాత్రం ఆపలేము. మల్టిపుల్ ఎపిడమిక్ అవుతున్నది. ఒక జిల్లాలో ఉంది, ఒక జిల్లాలో లేదు అని కాదు. స్లోగా అది స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది. ఇంతకు ముందు శ్రీ రెడ్యానాయక్ చెప్పినట్లు, తండాల్లో కూడా స్ప్రెడ్ అయ్యే పరిస్థితి ఉంది, ఎస్‌టిడి అయితే (సెక్సువల్ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్) లేటెస్టుగా ఆంధ్ర మెడికల్ కాలేజీలో అగస్టు, అక్టోబరులో ఎనాలిసిస్ చేస్తే 250 మందిలో 96 మందికి ఉంది. అంటే, 38.4 పర్సెంట్ ఉంది. ఎస్.వి. మెడికల్ కాలేజీ పరిధిలో 12.9 పర్సెంట్ ఉంది. ఉస్మానియా మెడికల్ కాలేజీ పరిధిలో 41.6 పర్సెంట్ ఉంది. నూటికి 42 మంది ఎవరైతే ఉన్నారో.. వారు ఈ సెక్స్ వర్కర్స్ కావచ్చు, మరెవరైనా కావచ్చు.

కొంత మందికి అలవాటు అయిపోయి ఉండవచ్చు. వేరే ఆల్టర్నేటివ్ లేదు. దీనిని ప్రమాదం చేస్తున్నారు.

దీనిని ఎనాలసిస్ చేయవలసిన అవసరం ఉంది. వంద మంది ప్రెగ్నెంటు లేడీస్‌ను టెస్టు చేస్తే 5.25 ఉంది. అంటే, ఇది చాలా సీరియస్ సమస్యే అదేమాదిరిగా, రంగరాయ మెడికల్ కాలేజీలో 4 పర్సెంట్, అనంతపూర్‌లో 2 పర్సెంట్, ఈ విధంగా అన్ని జిల్లాలలో కూడా ఇది ఎక్కువగా ఉంది. కౌన్సెలింగ్ గురించి, టెస్టింగ్ సెంటర్స్ గురించి చాలా మంది అడిగారు. ఇది ఎనాలసిస్ చేస్తే చాలా జిల్లాలలో హై రేటులో ఉంది. ఎవరు అయితే డౌట్ వచ్చి, తమకు ఎయిడ్స్ ఉందని, టెస్టు చేసుకుని, డిస్కస్ చేసుకున్నది తక్కువే. శ్రీకాకుళంలో ఇలాంటి వారు 30.79 పర్సెంట్ ఉన్నారు. విశాఖపట్నంలో 38.46, ఈస్టు గోదావరిలో 52.89 పర్సెంట్, కృష్ణాలో 46.51, గుంటూరులో 46.91, ఖమ్మంలో 36,73, కరీంనగర్‌లో 43.0 పర్సెంట్ ఉన్నారు. హైదరాబాద్‌లో 388 మందికి టెస్టు చేస్తే 165 మందికి ఉంది. 42.33 పర్సెంట్ వచ్చింది. అదేమాదిరిగా, 146 బ్లడ్ బ్యాంక్స్ పున్నాయి. శ్రీకాకుళంలో వాలంటరీగా ఇచ్చే బ్లడ్‌లో 4.45 ఉంది. శ్రీకాకుళంలో 472 కేసుల్లో 121 పాజిటివ్ ఉంది. అంటే 4.45, ఈస్టు గోదావరిలో 2.43, కృష్ణాలో 1.12, గుంటూరులో 1.56, ప్రకాశంలో 1.59 ఉంది. అదేమాదిరిగా, కడపలో 1.07, కర్నూలులో 3.39, చిత్తూరులో 1.64 ఉంది. ఖమ్మంలో 1.13 ఉంది బ్లడ్‌కు వచ్చే వారిలో 2001లో ఇది 1 పర్సెంటు ఉందని తేలింది. ఇవన్నీ ఎనాలిసిస్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యమైన సమస్య.

మనం మర్చిపోవొచ్చు గానీ, సమస్య మాత్రం మర్చిపోదు, చాపకింద నీరు లాగా ఉంది. ఇది ఒక ఎగ్జాంపుల్‌గా తీసుకుంటే, సౌత్ ఆఫ్రికాలో 5 సంవత్సరాలు ఇగ్నోర్ చేశారు. అప్పుడు 5 సంవత్సరాలో మల్టిప్లై అయింది. 3 పర్సంటు నుంచి 20కి రీచ్ అయింది అంటే, 100 మందిలో 20 మందికి వచ్చింది. ఇంతకు ముందు మినిస్టరుగారు చెప్పారు. నలుగురిలో ముగ్గురు మగవారు, ఒక లేడీ ఉంది. ఇది సుడాన్, ఉగాండా, కెన్యా, దేశాలలో చాలా ఉంది. దీనిని రివర్సులో ఆలోచిస్తే, అరికట్టలేము. కానీ మనం దీనిని కంట్రోలు చేయడానికి అవకాశం ఉంది. ఈరోజు థాయిలాండులో 3 పర్సెంటుకు రీచ్ అయింది. 3 పర్సెంటుకు రీచ్ అయినా కూడా 100 పర్సెంటు కండోమ్స్‌ను ప్రమోట్ చేశారు. అందరూ మాట్లాడారు, చర్చించారు, డిస్కస్ చేశారు – అక్కడ పొలిటికల్ పార్టీస్ అందరూ కూడా దీనిని ఒక ఉద్యమంలాగా తీసుకుని కంట్రోల్ చేయగలిగారు. దానిని రెండు శాతానికి కంట్రోల్ చేశారు. సేమ్ ఎక్స్‌పెరిమెంట్స్ ద్వారా కంబోడియా వారు కూడా 2 పర్సెంటుకు తెచ్చుకోగలిగారు. ఇవన్నీ చూసినప్పుడు, తమిళనాడు వాళ్లు ముందుగానే డిస్కస్ చేశారు. మనకంటె ఎక్కువగా వారు చేసినా, ఎన్‌జీఓ, గవర్నమెంటు గానీ, ఎస్‌టిడి కేర్ గానీ, కండోమ్ గానీ వీటితో ముందుకు పోయారు. ఈరోజు కంట్రోల్ చేయగలిగారు. రెండు పర్సెంట్‌లో ఉన్నారు.. మహారాష్ట్రలో 2 పర్సెంట్ కంటే ఎక్కువగా ఉంది. మనం కూడా 2 పర్సెంట్‌కు రీచ్ అయ్యాము. కర్ణాటకలో కూడా బిలో 2 పర్సెంటు ఉన్నారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, నేషనల్ హైవేస్ ఎక్కడెక్కడ ఉన్నాయో, అక్కడ బాగా స్ప్రెడ్

అయ్యే ప్రమాదం ఉంది. ఇంతకు ముందు మినిస్టరుగారు చెప్పారు. 14 సంవత్సరాల కంటేలోపు ఉన్న వారికి 3-3.5 శాతం వస్తోంది. 15 నుండి 40 సంవత్సరాల వారికి 87 పర్సెంట్, ఏజ్ గానీ, ప్రొడక్టివిటీ ఏజ్ గానీ, సెక్స్ యొక్క సామర్థ్యాన్ని గాని, తీసుకుంటే, 80 పర్సెంటు వస్తుంది. దిస్ ఈజ్ ది బిగ్గెస్టు కన్సర్న్. మంచి శక్తివంతంగా ఉంటారు. దేశానికి ప్రొడక్టివిటి పర్పస్‌లో ఉంటారు. జాతి నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది. ఇది అందరూ ఆలోచించాలి. దీనిని ఏ విధంగా అరికట్టాలో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయాలు చూస్తే, ఏ విధంగా స్ప్రెడ్ అవుతోంది అని చూస్తే, హెటిరో సెక్సువల్స్ 82.5 పర్సెంటు కారణం ఒక మాట చెప్పాను. 100 పర్సెంట్ కండోమ్స్ వాడితే దీనిని 82.5 పర్సెంట్‌కు తగ్గించే అవకాశం ఉంది.

అదే మాదిరిగా రాష్ట్రంలో146 బ్లడ్ బ్యాంక్స్ ఉన్నాయి. వీటిలో ఈ రోజు గవర్నమెంట్ లెవెల్లో 46 ఉన్నాయి. ఛారిటబుల్ అండ్ ఆల్సో గవర్నమెంటాఫ్ ఇండియా రెండూ చూస్తే 11 ఉన్నాయి. ప్రైవేట్‌వి 89 ఉన్నాయి. హైదరాబాద్‌లో 12 ఉన్నాయి. అన్ని డిస్ట్రిక్ట్స్ కలిపి 34 ఉన్నాయి. ఇవి కూడా కంట్రోలు చేయగలిగితే 5 శాతం కంట్రోల్ చేసుకునే అవకాశం ఉంది. డ్రగ్స్ వాడుతున్న వారిలో 4.5 శాతం, షేవింగ్ చేయించుకునే వారికి, సిరంజెస్, నీడిల్స్ ద్వారా ఇంజెక్షన్స్ వివ్వటం వల్ల కూడా స్ప్రెడ్ అవుతున్నది. మదర్ టు చైల్డ్ వల్ల మొత్తం 8 శాతం స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది. ఇంతకు ముందు రవీంద్రనాథ్ రెడ్డి గారు మంచి పాయింట్ చెప్పారు. చాలా సంతోషం, మదర్ అండ్ చైల్డ్ నీ ఐడెంటిఫై చేయాలి. ప్రెగ్నెంట్ లేడీని ఐడెంటిఫై చేసి ఈరోజు సౌత్ ఆఫ్రికాలో 30 నుంచి 12 శాతానికి వచ్చారు. ఈ క్యాటగిరీలో మనం తేవచ్చు. కానీ ఓవరాల్‌గా ఆల్ ఇంటర్వెన్షన్స్ అవసరం. అయితే మీరు చెప్పిన దాని ప్రకారం ప్రివెంటివ్ డ్రగ్ చైల్డ్‌కి, మదర్‌కి కూడా ఇవ్వడం కోసం ఎగ్జామిన్ చేయడం కొంచెం కాస్ట్ అవుతోంది. అయినా కూడా ఎగ్జామిన్ చేసి **we will implement it. It is a very good suggestion. I thank him.** సెక్స్ గురించి మాట్లాడారు.

ఈ సెక్స్ వర్కర్స్‌పై చట్టం కూడా సరిగా యాక్ట్ చేయలేకపోతున్నదనే అభిప్రాయం ఉంది. దీనిని చర్చించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే సెక్స్ వర్కర్‌ను ఒక ప్లేస్ నుంచి ఇంకో ప్లేస్‌కు మార్చినంత మాత్రాన, అరెస్టు చేసినంత మాత్రాన వీరి యాక్టివిటీ ఆగడం లేదు. యాక్టివిటీ ఆగకపోగా డిసీజ్ ట్రాన్స్‌ఫర్ అవుతున్నది. ఒక ప్లేస్ నుంచి ఇంకో ప్లేసుకు తీసుకుపోతే అక్కడ కూడా అర్ధం కాకుండా స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉంది. దీనిని ఏ విధంగా ఆలోచన చేయాలన్నప్పుడు ఇంతకు ముందు మంత్రి గారు చెబితే చాలా మంది నవ్వారు కానీ, ఎవరైతే సెక్స్ వర్కర్స్ ఉన్నారో, వారు సెంట్ పర్సెంట్ కండోమ్స్ ఉపయోగించాలి. అదర్‌వైజ్ ఎలా చేయకపోతే చాలా వరకు కంట్రోలు చేసే అవకాశం ఉంటుంది. దానిని చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. పోలీసులు హెరాస్ చేయడం, అక్కడ నుంచి తెచ్చి వేరేచోట వదిలిపెడితే దాని వల్ల సమస్య తగ్గక పోగా పెరుగుతోంది. అదే మాదిరిగా వేణుగోపాలరెడ్డి గారు స్టిగ్మా గురించి మాట్లాడారు. దీనికి ఏ విధంగా పబ్లిసిటీ ఇవ్వాలో చెప్పారు. సుల్తాన్ గారు ఎంత ఖర్చు పెట్టారు? అని అడిగారు. రూ. 21.71 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఐఇసి కింద రూ. 2.6

కోట్లు ఖర్చు పెడుతున్నాము. హయ్యర్ ఎయిడెడ్ గ్రూప్స్ కింద రూ.10.6 కోట్లు ఖర్చు పెడుతున్నాము. బ్లడ్ సేఫ్టీ కింద రూ.2.09 కోట్లు ఖర్చు పెడుతున్నాము. నేను ఒక్కటే ఆలోచిస్తున్నాను.

దీని మీద ఎంత ఖర్చు పెట్టినా ఇది అవసరం. ఎందుకంటే ఒక్కసారి ఎపిడిమిక్ పెరిగిపోయిన తరువాత ఎవరమూ కంట్రోల్ చేయలేము. రాబోయే బడ్జెట్‌లో ఎంత డబ్బు కావాలన్నా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిని ఏ విధంగా కంట్రోలు చేయాలో ఆలోచించండి.. ఇంటర్వెన్షన్స్, హండ్రెడ్ పర్సెంట్ కండోమ్స్ ప్రమోట్ చేయడం కానీ ఇవన్నీ చేయాలని చెప్పడం జరిగింది. ఇవన్ని వర్కవుట్ చేస్తున్నామని తెలియజేసుకుం టున్నాను. రెడ్యానాయక్ గారు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు లెవెల్లో డయాగ్నస్టిక్ సెంటర్స్, పిహెచ్‌సీలో పెడతారా అని అడిగారు. అవును, **We want to start at the District Head Quarters.** అప్పుడైతే కొన్ని లిమిటెట్‌గా ఉన్నాయి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో సార్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాను.

దీని మీద ఎంత ఖర్చు పెట్టినా ఇది అవసరం. ఎందుకంటే ఒక్కసారి ఎపిడిమిక్ పెరిగిపోయిన తరువాత ఎవరమూ కంట్రోల్ చేయలేము. రాబోయే బడ్జెట్‌లో ఎంత డబ్బు కావాలన్నా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

జిల్లాల వారీగా యాంటీ నేటల్ సెంటర్స్ పెట్టి ప్రివెంట్ చేయడానికి అన్ని జిల్లాల్లో దీనిని స్టార్ట్ చేయవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా కౌన్సిలింగ్ అండ్ టెస్ట్ సెంటర్స్ 26 మాత్రమే ఉన్నాయి. వీటిని ఎనలైజ్ చేసుకుని కనీసం నియోజకవర్గాలలో ఉండే రిఫరల్ హాస్పిటల్స్ లేదా మేజర్ పిహెచ్‌సీలలో పెట్టగలిగినా, అలాగే ప్రతి కానిస్టిట్యూయెన్సీలో ఒక సెంటర్ పెట్టగలిగినా డేటా వస్తుంది. కానిస్టిట్యూయెన్సీకి ఒక సెంటర్ పెట్టడానికి నిర్ణయం తీసుకుంటున్నాము. అదే మాదిరిగా బ్లడ్ బ్యాంక్స్ 146 ఉన్నాయి. అన్ని జిల్లాల్లో ఉన్నాయి. లోకల్ బాడీస్, జడ్పీటీసీలను, పీహెచ్‌సీలలో ఉన్న డాక్టర్లను, ఎఎన్ఎమ్‌లను అందరినీ సెన్సిటైజ్ చేయవలసిన అవసరం ఉంది. ఇటీవల డయల్ యువర్ సిఎమ్ ప్రోగ్రామ్‌లో చాలా మంది రెస్పాండ్ అయ్యారు. సమస్య తీవ్రతను వారు గుర్తించారు. కానీ దీనిపైన అడిషనల్‌గా ఇంకా సమాచారం కావాలన్న పరిస్థితికి వచ్చారు. బ్రోచర్స్, పాంప్లెట్స్, ఇన్ఫర్మేషన్ కాని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావలసిన అవసరం ఉంది. అందుకే ప్రభుత్వం కూడా ఆలోచించింది. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో డిస్పోజబుల్ నీడిల్స్‌ను ఉపయోగించమన్నాము. అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆలోచన చేస్తే 70, 80 పైసలవుతుంది. అయినా కూడా ఫర్వాలేదు. ఎంత చేయగలిగితే అంతా చేస్తే చాలా వరకు కంట్రోలవుతుంది అనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం కూడా తీసుకున్నామని తెలియజేస్తున్నాను.

పంచాయతీరాజ్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్స్, స్కూల్స్, యూనివర్శిటీస్‌ను, కాలేజీలను సెన్సిటైజ్ చేయడం కోసం పెద్ద ఎత్తున ప్రోగ్రామ్ తీసుకోవాలని అనుకుంటున్నాము. అదే విధంగా ప్రిజన్స్‌లో ఉండే వారిలో అవగాహన కలుగజేయాలి. కమర్షియల్ సెక్స్ వర్కర్స్‌లో కూడా దీనిపైన అప్రోచ్ తీసుకురావలసిన అవసరం ఉంది. వారిని ఊరికే హెరాస్ చేస్తే కాదు. వారి యొక్క

ఓరియెంటేషన్‌లో మార్పు తీసుకురావాలని, వారు కండోమ్స్ ఉపయోగించుకునే విధంగా దానిని కూడా ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. రెలిజియస్ లీడర్స్ మాట్లాడితే ఉపయోగపడుతుంది. ప్రజలు నమ్ముతారు. అన్నిటికంటే ముఖ్యంగా పాలిటికల్ పార్టీ లీడర్స్, ఎమ్-ఎల్ఎలు, ఎంపీలు ప్రతి మీటింగ్‌లో లాస్ట్‌లో రెండు నిమిషాలు దీని గురించి మాట్లాడగలిగితే బ్రహ్మాండమైన మెసేజ్ పోతుంది. నేను మిమ్ములను అందరినీ కోరుతున్నాను. ఇది మన బాధ్యతగా తీసుకుందాము. ఇది స్ప్రెడ్ అయిన తరువాత ఎవరూ కాపాడలేరు. దీనిని పెద్ద ఎత్తున మనం ప్రోగ్రామ్ తీసుకోవలసిన అవసరం ఉంది. మీకు అందరికీ లిటరేచర్ టైమ్ టు టైమ్ పంపిస్తాము. దయచేసి మీరు కూడా దానిని గురించి మాట్లాడవలసిందిగా మిమ్మల్ని కోరుకుంటున్నాను.

అదే మాదిరిగా ఈరోజు వాలంటరీ ఎన్‌జీఓస్ కానీ ఇంకా మిగిలిన వారిని కూడా ప్రమోట్ చేయాలనుకుంటున్నాము. వారిని ప్రమోట్ చేసి ఈరోజు ఇన్ఫర్మేషన్ కూడా ఎనలైజ్ చేస్తున్నాము. ఫోర్ టైప్స్ ఆఫ్ క్యాటగిరీస్ నేను ఇంతకు ముందు చెప్పాను. మొత్తం ఇన్ఫర్మేషన్ గ్యాదర్ చేసి ప్రతి నెలా మానిటర్ చేయాలి. అవసరం అయితే ఎమ్ఎల్ఎలకు బ్రోచర్స్ పంపిస్తాము. మీ మీ నియోజకవర్గాలలో మీకు ఐడియా ఉంటుంది. మీ ప్రాంతంలో ఏ విధంగా ఉందీ తెలుసుకుని మీ ఆలోచనలతో ప్రజలను చైతన్యవంతం చేయవచ్చు. చాలా మంది చాలా సూచనలు చేశారు. నేను కూడా ఈ సభ ద్వారా కోరుతున్నాను. అవసరం అయితే దీనిని గురించి మూడు, నాలుగు నెలలకు ఒకసారి చర్చిద్దాం. శాసన సభలో మనం చర్చిస్తున్నామంటే ప్రజలలో కొంత సీరియస్‌నెస్ వస్తుంది. ప్రభుత్వం ఈ విషయంలో దృఢ సంకల్పంతో ఉంది. మీరు ఇచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకుని, యాక్షన్ ప్లాన్ చేసి అవన్నీ ఇంప్లిమెంట్ చేద్దాము. ప్రతి నెలా ఏ పరిస్థితిలో ఉన్నాము? తగ్గిందా లేక పెరిగిందా? అని పరిశీలించుకోవాలి. పోయిన సంవత్సరం కంటే ఈ ఏడాది తగ్గించగలిగాము. అయితే ఈరోజే మారిపోతుంది, ఈ రోజే మనం అంతా చేస్తాము, మొత్తం తగ్గిపోతుంది అని కాదు. కనీసం కర్టెయిల్ చేయవచ్చు. ఎయిడ్స్ వచ్చిన వ్యక్తికి చనిపోయేవరకు అది కంటిన్యూ అవుతుంది. ఒకవేళ అతను స్ప్రెడ్ చేస్తే భయంకరంగా వ్యాపించే పరిస్థితి. అవేర్‌నెస్ ఉంటే చాలావరకు కంట్రోల్ అవుతుంది. ఎయిడ్స్ వచ్చిన వ్యక్తిని అన్‌టచబుల్‌గా చూడడం, ఊరినుంచి వెలివేయడం, ఆ వ్యక్తిని చిత్రహింసలు పెట్టడం, హాస్పిటల్లో అడ్మిట్ చేయకుండా ఉండడం ఇవన్నీ చూస్తున్నాము.

మనం అంతా ముందుండి వీరిని ఆదుకోవలసిన అవసరం ఉంది. వారి పట్ల, వారి కుటుంబాల పట్ల మనం ఉదారంగా ఉంటూ, ఆదుకోవాలి. వారిని అన్ని విధాల ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని, అందరూ సహకరించాలని కోరుతున్నాను. నేను ఒకటే కోరుతున్నాను. ఇంతకుముందు అసెంబ్లీలో ఎయిడ్స్ గురించి స్లోగన్ ఇచ్చాము. **Let us break the silence and talk about AIDS and let us protect our people. This is my request.** తప్పకుండా మీరందరూ ఈరోజు నుండి దాని గురించి మాట్లాడతారని, పూర్తిగా సహకరిస్తారని భావిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.



'స్మార్ట్ గవర్నెన్స్' అమలుపై
సమీక్షా సమావేశం

'స్మార్ట్ గవర్నెన్స్' అమలు - ఫలితాలు

304వ నియమము కింద ప్రస్తావించబడిన అంశము

20 నవంబర్, 2002

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గుడ్ గవర్నెన్స్‌పై ఇటీవల కాంగ్రెస్ పార్టీ కూడా రెండు మీటింగ్స్ పెట్టింది. ఒకటి గౌహతిలో, మరొకటి మౌంట్ అబూలో రెండు మీటింగ్స్ పెట్టి చీఫ్ మినిస్టర్స్ సుపరిపాలన ఇవ్వాలి అని వారు నిర్ణయించారు. అవి చూసిన తరువాత కాంగ్రెస్ పార్టీవారు కూడా రియలైజ్ అయ్యారేమో, పాజిటివ్‌గా పోతున్నారనుకొన్నాను. కానీ ఇక్కడ ఇ-గవర్నెన్స్ సుపరిపాలన ఇలా ఏది మాట్లాడినా బురద చల్లే కార్యక్రమమే తప్ప ఇంకేమీ కనిపించడంలేదు. అధ్యక్షా, ఇక్కడ ఇద్దరు, ముగ్గురు మేధావులు, మహా మేధావులు ఎవరైతే ఉన్నారో వారికి ఏవిధంగా చెప్పాలో నాకు అర్థం కావడంలేదు.

వారికి ఏ భాషలో చెప్పాలో ఏమో? ఈ రోజున ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌లో పాజిటివ్‌గా పోతున్నారు, కొన్ని డెవలప్‌మెంట్స్ జరుగుతున్నాయని ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్‌కు ఎంతో మంది వస్తున్నారు. మేము స్మార్ట్ గవర్నెన్స్ అని మాట్లాడుతున్నప్పుడు అన్నీ చేశాం, బ్రహ్మాండంగా జరిగిపోయింది అని కాదు. ఒక పద్ధతిలో, ఆ ముందుకు పోతున్నాం అని అర్థం. అందుకు మీ సజెషన్స్ ఏమైనా ఇస్తే తీసుకొంటాం.

ఇప్పుడు సౌత్ ఆఫ్రికానుంచి ఒక చీఫ్ మినిస్టర్ వస్తే నేను ఆయనతో మాట్లాడి, తొందరగా పంపించి మనవాళ్ళు ఏమైనా మంచి సజెషన్స్ ఇస్తారేమోనని వెయిట్ చేస్తూ లోపలికి వచ్చాను. కానీ మైసూరారెడ్డిగారు ఎంత వెకిలి చేస్తున్నారంటే, చులకనగా మాట్లాడడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా పాజిటివ్‌గా నాలుగు సజెషన్స్ ఇచ్చే పరిస్థితి కనపడడంలేదు. 10 సంవత్సరాల క్రితం టెక్నాలజీ లేదు. ఈరోజు టెక్నాలజీ వచ్చింది. ఈనాడు ప్రపంచంలో ఎవరు టెక్నాలజీని ఉపయోగించుకొంటారో వారే ముందుకుపోయే పరిస్థితి ఉంది. అందువల్ల మంచి గవర్నెన్సును అందించే ప్రయత్నంలో భాగంగా మనం అనేక కార్యక్రమాలను ప్రారంభించాం. అనేక ఇ-సేవా సెంటర్స్‌ను ఏర్పాటుచేసాం. అనేక చోట్ల ఇ-సేవా సెంటర్స్‌ను పెడితే పోయిన నెలలో 6,43,440 ట్రాన్జాక్షన్స్ జరిగాయి. ప్రభుత్వ ఆఫీసులకు ఎవరూ పోయే పని లేదు.

నేరుగా ఇ-సేవా సెంటర్సు పోతే 31 సర్వీసెస్ అవైలబుల్‌గా ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ బిల్స్, వాటర్ బిల్స్, బి.ఎస్.ఎన్.ఎల్. బిల్స్, టాటా టెలీ సర్వీసెస్ బిల్స్, ప్రాపర్టీ టాక్స్, సిఎస్టీ రిటర్న్స్, ఎ-2 రిటర్న్స్, ఎసిజిఎస్టి రిటర్న్స్, బర్త్ రిజిస్ట్రేషన్స్, డెత్స్ రిజిస్ట్రేషన్స్, ఎపిఎస్ఆర్టిసి టికెట్స్, ఈవిధంగా మొత్తం 31 సర్వీసెస్‌ను అక్కడ పెట్టాం. బిగినింగ్‌లో చాలా మందికి మీ మాదిరిగానే అనుమానం ఉండింది. ఇక్కడ దబ్బు కడితే ఎటుపోతుందో అని ఆలోచించారు. కానీ ఈరోజు చాలా పాపులర్ అయింది. అందరూ నమ్ముతున్నారు. ఈరోజున దేశంలో అందరూ పాజిటివ్ గానే ఆలోచిస్తున్నారు. కానీ, మీరు ఆ వ్యూకు రావడంలేదని ప్రతి ఒక్కరికీ అనుమానం. మేము ఏం మాట్లాడినా దాని గురించి చులకనగా మాట్లాడడం తప్ప, ప్రపంచం ఏవిధంగా పోతోందో చూసి నేర్చుకుందామనే ఆలోచన మాత్రం మీకు కనపడడంలేదు. ఈరోజు భారత దేశంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా మొదలుకొని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు. కంప్యూటర్స్‌ను ఉపయోగించుకోవాలనీ, ఇ-గవర్నెన్స్ ఉండాలనీ అంటున్నారు. ప్రపంచం మొత్తం మీద ఒరాకిల్ అనేది వన్ ఆఫ్ ది బెస్ట్ కంపెనీ 10,11 ప్రాజెక్ట్స్‌ను తయారుచేసి భారతదేశం మొత్తం మీద షోకేస్‌లో చూస్తే "e-seva shows the way for e-govenance in India" అని మొత్తం ప్రపంచంలోనే వారు డాక్యుమెంటేషన్ చేసి "The world global infrastructure for global economy" ఒరాకిల్ కంపెనీ తయారుచేసిన దానిలో ఇ-సేవను వాళ్లు డెమోన్‌స్ట్రేట్ చేస్తూ బెస్ట్ ఇన్ ది వరల్డ్‌గా షోకేస్ తయారుచేసారు.

అంతేకాకుండా ఇంకో ప్రక్క బెస్ట్ ఇ-గవర్నెన్స్ ఇన్ ది స్టేట్ కింద కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా - ఇది న్యూట్రల్ బాడీ - ఆ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు బెస్ట్ ఇ-గవర్నెన్స్ ఇన్ ది స్టేట్ కింద ఆంధ్రప్రదేశ్‌ను సెలక్ట్ చేసారు. ఒక ప్యానల్‌ను పెట్టి, జడ్జెస్‌ను పెట్టి మన ప్రాజెక్ట్స్‌నన్నింటినీ ఎనలైజ్ చేసి వారి ద్వారా some other States such as Maharastra, Gujarat, Delhi also made similar presentations as per the procedure. The judges were free to call for more details or visit any State capital if they feel it necessary. However, the judges have unanimously opined that after seeing these presentations it is not necessary to carry on further

evolutions. 'మేము ఎక్కడా చూడవలసిన పని లేదు, ఆంధ్రప్రదేశ్ ఈజ్ ది బెస్ట్' అని వారు ఒక గంటలో, రెండు గంటలలో చెప్పగలిగారు. కానీ, మీరు 24 గంటలు చూసినా దానికి ఏవిధంగా చిల్లులు పెట్టాలి? ఏవిధంగా బురద చల్లాలి? ఏ విధంగా పర్సనల్‌గా అటాక్ చేయాలి? అనేది తప్ప ఇంకొకటి కనపడడం లేదు. అదే మాదిరిగా Ministry of Personal, Public Grievances and Pension, Department of Administrative Reforms and Public Grievances, Government of India వారు బెస్ట్ వెబ్‌సైట్ కింద ఎ.పి.డాట్‌కామ్‌కు అవార్డ్ ఇచ్చారు. ఇ-గవర్నెన్స్‌కు సంబంధించి ఆరవ నేషనల్ కాన్ఫరెన్స్ చండీఘర్‌లో జరిగితే National Golden Icon Award for best website అవార్డ్‌ను ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈనాడు ఇంటర్నేషనల్ లెవల్లో 'ఇంటెక్' చాలా మంచి కంపెనీ. అలాగే ప్రపంచంలో బెస్ట్ కంపెనీలు మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ మరియు ఇంటెల్ కంపెనీలు. These are the best companies. "It is an honour and privilege to inform you that Great Barrot, C.E.O. of Intel has nominated Government of Andhra Pradesh, Indias e-seva for including the search for new heroes." మళ్ళీ మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఇవన్నీ నాకు తెలియవు, నాకు తెలిసిన భాష వేరే ఉంది అంటే నేను చెప్పలేను. కానీ వారు నమ్మగలిగితే మంచిది. ప్రపంచంలో ఈవిధంగా రెకమండ్ చేసే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా National Geography is the best magazine. ప్రపంచంలో ఇది మంచి మేగజైన్. అది కూడా నాకు తెలియదు అంటే నేను ఇంకేమీ చెప్పలేను. ఇండియాలో హైదరాబాద్ నెక్ట్స్ సిలికాన్ వ్యాలీ, ప్రపంచంలోని అన్ని సిటీస్‌ను ఎనలైజ్ చేసిన తరువాత వాటిలో 5 సిటీస్‌ను ఎనలైజ్ చేసి హైదరాబాద్, ఇండియాస్, నెక్ట్స్ సిలికాన్ వ్యాలీ అని చాలా స్పష్టంగా వ్రాయడం జరిగింది.

ఇండియాలో హైదరాబాద్ నెక్ట్స్ సిలికాన్ వ్యాలీ, ప్రపంచంలోని అన్ని సిటీస్‌ను ఎనలైజ్ చేసిన తరువాత వాటిలో 5 సిటీస్‌ను ఎనలైజ్ చేసి హైదరాబాద్, ఇండియాస్, నెక్ట్స్ సిలికాన్ వ్యాలీ అని చాలా స్పష్టంగా వ్రాయడం జరిగింది.

చాలా స్పష్టంగా వ్రాశారు "Hyderabad these days is on the sunny side of the street. Till 1948 it was the capital of Indias richest princely State, a feudal city of gardens, famed for pearls and palaces and governed with tolerance and culture by dynasty of Muslim rulers called Nizam. Today it is poised to become the Hitech capital of the sub-continent. సబ్ కాంటినెంటులో హైటెక్ కాపిటల్ కాబోతున్నది. మీకు కనపడదు. కానీ ఇండియాలో... They are saying that it will become Hitech capital of the sub-continent. కనీసం హైదరాబాద్‌లో ఉన్నందుకు గర్వపడకుండా విమర్శించే పరిస్థితికి వచ్చారు. ఒవైసీ గారు మీరు కూడా చెప్పాలి. మీరు చెబుతారనే నమ్మకం లేదు. మీరు కూడా నమ్మే పరిస్థితి లేదు. ప్రపంచం మొత్తం

నమ్ముతారు. ఒవైసీగారు తెలుసుకోవాలి. గల్ఫ్ కంట్రీస్ నుంచి ఫ్లైట్సు వస్తున్నాయి. అన్నీ ఫుల్ అవుతున్నాయి. వారంలో 7 డేస్ ఇలాగే వస్తున్నాయి. ప్రపంచం మొత్తం హైదరాబాద్‌కు వస్తున్నారు. కానీ ఇక్కడ ఉండే 5-6 నుంది ఈ శాసనసభ నుంచి బయటకు చూసే పరిస్థితి లేదు. "Not only it is remarkable that all this happened, but it has happened so fast. Chief Minister Naidu is universally given the credit for this dazzling cliff into the future by having clear ideas." మీరు ఎన్ని మాట్లాడినా, మీకు అర్థం కాకపోయినా, తెలుగుదేశం పార్టీకి ఒక క్లియర్ విజన్ ఉంది. దీనిని ఈరోజు చెప్పలేదు పోయిన ఎన్నికల కంటే ముందే చెప్పాము. గుడ్ గవర్నెన్స్ ఇస్తాము - సుపరిపాలన ఇస్తామని చెప్పాము. All isms" are over now. Capitalism, socialism, communism-all other "isms" are over. Nomula Narsimhaiah's "ism" is also over. There is no more communism. Those days are over.

ప్రపంచంలో ఉండే కమ్యూనిస్టులందరూ మారారు. కానీ నోముల నర్సయ్య గారు మాత్రం మారలేదు. మారాలి. చైనా గురించి కూడా చెప్పారు. ఈరోజు అన్ని ఇజమ్స్ అయిపోయాయి. సుపరిపాలన గురించి కాంగ్రెసు పార్టీ మాట్లాడుతుంటే, దేశం కూడా మారుతున్నది అనుకుంటే, మళ్లీ మీరంతా వెనక్కు వస్తున్నారు. ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ప్రపంచం మారుతున్నది. మనం కూడా మారాలి. టెక్నలాజికల్ పాలసీ, పరిపాలన సింప్లిఫై చేయడం చాలా అవసరం. రాష్ట్రప్రభుత్వం అనేక ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నది. అన్నీ పర్ఫెక్ట్‌గా చేశామని అనడం లేదు. వందల - వేల సార్లు చెప్పినా మీరు ఒక్క పర్సెంటు కూడా మారలేదు. ఎన్నో సంవత్సరాలుగా ఉండే అలవాట్లు వారికి ఉన్నవి మారవు. అడ్మినిస్ట్రేషన్‌లో మార్పు తేవాలి. మార్పు తీసుకురావడం చాలా కష్టం అని తెలుసు- మార్పు తీసుకురాకపోతే మనం అనుకున్న పరిపాలనా లక్ష్యాలను సాధించలేము. ఈరోజు స్మార్ట్ గవర్నమెంట్ కింద అన్నీ కంప్యూటరైజ్ చేయాలనే కార్యక్రమానికి పోతున్నాము. నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు. డీటేల్సు ఇస్తున్నాము. స్మార్ట్ గవర్నమెంట్ ప్రాజెక్టును 14 డిపార్టుమెంట్లలో పెట్టాము. ఇంకా ఎంటర్ చేయాల్సిన అవసరం ఉంది ఇ-సేవా సెంటర్సులో ఇంటి దగ్గర కూర్చుని పొందవచ్చు. ఇప్పటికిప్పుడే, ఈ నిముషంలో ఎన్ని ట్రాన్సాక్షన్స్ జరిగాయి, ఏ డిపార్టుమెంటు ఏమిటీ అని చూస్తున్నాము.

రేపు రాబోయే రోజుల్లో స్మార్ట్ గవర్నెన్స్‌లో ఏ ఫైల్సు ఎన్ని ఉన్నాయి? ఈ రోజు ఎన్ని వచ్చాయి? ఎన్ని డిస్పోజ్ చేశారు? ఏ విధంగా డిస్పోజ్ చేశారు? ఎవరినీ అడుగకుండానే నేరుగా తెలుసుకోవచ్చు. రెవ్యూ చేసుకునే పరిస్థితి ఉంది. రెండున్నర సంవత్సరాలు దీనికి కష్టపడ్డాము. సెక్రటేరియట్లో ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ట్రైనింగ్ తీసుకుంటున్నాము. అధికారులకు ట్రైనింగ్ ఇచ్చాము. అందరిని ముందుకు తీసుకుపోతున్నాము. బిగినింగ్‌లో కష్టాలు ఉంటాయి. తొలి నాళ్లలో ఇ-సేవా కేంద్రాలలో వారు కట్టిన డబ్బులు ఆ డిపార్టుమెంట్‌కు పోయేది కాదు. ఎన్నో మీటింగ్సు పెట్టి అంతా సెట్ చేశాం. ఇప్పుడు పాప్యులారిటీ వచ్చింది. ఏపి ఆన్లైన్ ద్వారా ఓఎల్టీ ప్రాజెక్టు ద్వారా టైమ్ డేటా అప్‌డేట్ చేస్తే ఆటోమెటిక్‌గా ఇంటర్‌నెట్‌కు వెళ్లాలి. బ్యాంకులకు

పోయి పొందే సర్వీసులను ఇవ్వాలని, ఇంటర్నెట్ ద్వారా ఇవ్వాలని, ఇ-సేవా సెంటర్లు ద్వారా ఇవ్వాలని అనుకుంటున్నాము మార్చి లోపల 110 మునిసిపాలిటీలలో ఈ కార్యక్రమాలు స్టార్టు చేశాము. 32 సర్వీసులను ఇస్తున్నాము. సింగపూర్ 1,600 సర్వీసులను ఇస్తున్నది.

దానితో కంపేర్ చేసి మనం కూడా అలా పోవచ్చు అనుకుంటున్నాము. ఆ సౌకర్యం విశాఖపట్నంలో పెట్టాము. బ్రహ్మాండంగా చేయగలిగారు. ప్రతి రోజు ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటే ప్రజల్లో అపహాస్యం అవుతాము. ప్రజల్లో చులకన భావం వస్తుంది. అసహ్యించుకునే పరిస్థితి వస్తుంది. దయచేసి, హుందాతనంగా పోదాము. చాలా డీటేల్సు ఉన్నాయి. సమయం తక్కువగా ఉంది. మళ్లీ డిస్కషన్‌కు పెట్టండి, డిబేటు చేస్తాము. ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో అవేర్నెస్ తెస్తే తప్ప వారు కూడా ఇ-సేవను ఉపయోగించుకోలేరని తెలియచేస్తూ ఉన్నాను తప్పు ఉంటే మీరు కూడా చెప్పండి? ట్రాన్స్‌పరెంట్, ఎకౌంటబుల్‌గా, స్పీడ్‌గా అంశాలతో ముందుకు పోతున్నామని. మరొక్కసారి తెలియజేస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.



కృష్ణా జలాలపై
అఖిలపక్ష సమావేశం

కృష్ణా జలాల పంపిణీ విషయంలో ట్రిబ్యునల్ ఏర్పాటు

304వ నియమము కింద ప్రస్తావించనబడిన అంశము

22 నవంబర్, 2002

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఇంత ముఖ్యమైన, మేజర్ ఇష్యూ మీద తమ అభిప్రాయం చెప్పడం జరిగింది. పార్టీ అభిప్రాయం చెప్పిన తర్వాత ఇండివిడ్యువల్ ఒపీనియన్ ఏమిటో నాకర్థంకావడం లేదు. దాని మీద వాళ్ల లీడర్ డిసైడ్ చేస్తే, దానికి ఏవిధంగా రిప్లై ఇవ్వాలో గవర్నమెంటు తరఫున ఆలోచన చేస్తాం. ఇండివిడ్యువల్ ఒపీనియన్ వేరు, పార్టీ ఒపీనియన్ వేరుగా ఉంటాయి. దానికి రెపర్‌కషన్స్ కూడా వేరు. ఇక్కడ అందరమూ సంబంధిత పార్టీ బ్యానర్‌తో ఎన్నికయ్యాం, కాంగ్రెస్ పార్టీ సింబల్‌తో వాళ్లు ఇక్కడికి వచ్చారు. ఒక పార్టీ డిసిప్లిన్‌తో మీరు ముందుకు పోతున్నారు. మీరు ఫ్రీగా మాట్లాడవచ్చు గానీ, ఒక మేజర్ ఇష్యూ మీద, ఇంపార్టెంట్ ఇష్యూ మీద, రాష్ట్ర, భవిష్యత్తు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మీద చర్చ జరుగుతున్నపుడు ఇండివిడ్యువల్ ఒపీనియన్ ఇస్తామని మాట్లాడడం కరెక్ట్ కాదు. ఇంకా ఏమైనా మీలో **difference of opinion** పుంటే, అవసరమైతే నాలుగు రోజులు కూర్చుని మీలో మీరు చర్చించుకుని, ఒక్కో ఏకాభిప్రాయాన్ని ప్రజలకు చెప్పగలిగితే ప్రజలు మిమ్ములను అప్రిషియేట్

చేస్తారు. ఒక్కొక్కరం ఒక అభిప్రాయం చెబుతామంటే ప్రజలు మిమ్ములను అప్రిషియేట్ చేయరు. ఇంత ఇంపార్టెంటు ఫోరమ్, అది కూడా ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ట్రిబ్యునల్‌కు పోయే సమయంలో బాధ్యతారాహిత్యంతో మాట్లాడడం సబబు కాదు. ఇంతకముందు శ్రీహరిగారు చాలా స్పష్టంగా చెప్పారు. కర్ణాటక వాళ్లు ఆలమట్టి డ్యామును కట్టడం వల్ల ఈరోజు మన నాగార్జున సాగర్ కింద ఉన్న కృష్ణా డెల్టా గానీ, మిగతా ప్రాంతాలు గానీ నీటికి నానా అవస్థలు పడుతున్నాయి. ఈరోజు ఆలమట్టిలో నీళ్లు ఉన్నాయి, పైన కూడా నీళ్లున్నాయి. కానీ మనకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు, అలాంటి పరిస్థితులలో మేము వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేస్తామంటే కరెక్ట్ కాదు. ఇప్పుడు చెప్పిందంతా ఇండివిడ్యువల్ అభిప్రాయం అంటే దాన్ని ప్రజలే నిర్ణఇస్తారు. లేదు ఇది పార్టీ అభిప్రాయమంటే దానిపై మేము కూడా సీరియస్‌గా ఆలోచించి ఏదైనా చేయడానికి అవకాశం ఉంటుంది. దయచేసి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ సంవత్సరం నాగార్జునసాగర్లో నీళ్లు లేవు. కృష్ణా నది ఎండిపోయింది, బీడు పడిపోయింది, అందువల్ల దీనిమీద అవసరమైతే మనందరం గట్టిగా ఎగువ రాష్ట్రం మీద పోరాడాలి, రేపు రాబోయే ట్రిబ్యునల్లో దీనిపై గట్టిగా ఫైట్ చేయకపోతే మనకు అన్యాయం జరుగుతుంది. ఈ సంవత్సరం దీనివల్ల ఎంత నష్టం వచ్చిందో కూడా అనలైజ్ చేయాలి. వారి మీద కాంపెన్సేషన్ సూట్ వేసి ఆ నష్టాన్ని వసూలు చేయాలని వారు గట్టిగా చెప్పారు. అది తప్పు కాదు. వారు చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడడానికి తప్ప ఇంకోటి కాదు. మరోవైపు మైసూరారెడ్డిగారు ఏం మాట్లాడారో, గోవర్ధన్‌రెడ్డిగారు ఏం మాట్లాడారో రికార్డ్ చూస్తే క్లారిటీ వస్తుంది. మైసూరారెడ్డిగారు లేచి మాట్లాడితే మేము అబ్జక్షన్ చెప్పలేదు. అయితే వారు మాట్లాడేటప్పుడు, ఇది మా పార్టీ అభిప్రాయం కాదు, పార్టీ బయట ఉంది, ఇక్కడ ఎం.ఎల్.ఏ.లము ఉన్నాం, ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అంటే మాకు అనుమానం వచ్చింది. కాబట్టి మీరందరూ ఆలోచించుకోవాలి. ఇది పార్టీ అభిప్రాయమా లేకుంటే వ్యక్తిగత అభిప్రాయమా? కాంగ్రెస్ పార్టీ మోర్ డెమొక్రటిక్ పార్టీ కాబట్టి మీకు ఏమీ అబ్జక్షన్స్ రావు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో రెండు పార్టీలు ఉన్నట్టు ఉన్నాయి. సి.ఎల్.పి.లో ఎన్ని పార్టీలు ఉన్నాయో నాకు తెలియదు. మీరంతా ఒక ఐకమత్యానికి వస్తే రాష్ట్రానికి మేలు, మీకు మేలు.



ప్రాంతీయ మహిళా సదస్సుల
మహిళా ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి

రాష్ట్రంలో మహిళా సాధికారత.. కార్యక్రమాలు

10 మార్చి, 2003

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: భారతదేశంలో ఏ రాష్ట్రమూ చేయని ఏపీలో ఉమెన్ విధంగా మహిళా ఎంపవర్‌మెంట్ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ రోజు మహిళలను రాజకీయంగా ఎంపవర్ చేయడం, ఇంకొక ప్రక్క సామాజికంగా ఒక అవేర్నెస్‌ని బిల్డప్ చేయడం. అదే విధంగా ఎకనామిక్ డెవలప్‌మెంట్ దిశగా వారిని ప్రోత్సహించటం అందుకు ఉద్యోగాలలో 1/3 రిజర్వేషన్ పెట్టాము. కాలేజ్ సీట్లలో, ఎస్పెషల్లీ ప్రొఫెషనల్ కాలేజీలలో 1/3 రిజర్వేషన్ పెట్టాము. అన్నింటికన్నా ముఖ్యంగా డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాము. ఒక మంచి అవేర్నెస్ తీసుకువచ్చాము. పట్టణ ప్రాంతాలలో డ్వాక్వా గ్రూప్స్ పెట్టాము. రాష్ట్రంలో 4,37,000 సంఘాలు ఉండడం, అడిషనల్‌గా డ్వాక్వా సంఘాలు రావడం, మైనారిటీలకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ రావడం, దీనిని కెపాసిటీ బిల్డింగ్ కింద ఎప్పటికప్పుడు మోటివేట్ చేస్తున్నాము. వీరికి ఇస్తున్నాం. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ వారి శక్తి సామర్థ్యాలు ఏ విధంగా ఉపయోగించుకోవాలో దానికి అన్నీ చేశాము. ఈరోజు చూస్తే, ఐసిడిఎస్‌ని గతంలో కంటే బాగా ఎన్‌హ్యాన్స్ చేశాము.

ఒకప్పుడు చూస్తే, 1993-94లో రూ.72 కోట్లు వీటికి ఖర్చు పెడితే ఈనాడు రు.587 కోట్లు 2003-04 బడ్జెట్‌లో పెట్టి మదర్స్ కమిటిలను, అంగన్వాడీ వర్కర్స్‌ని బాగా స్ట్రెంథెన్ చేశాము. ఈ విధంగా ఆలోచిస్తే, అన్ని యాస్పెక్ట్స్‌లో ఎప్పటికప్పుడు స్ట్రెంథెన్ చేసి ముందుకు పోతున్నాము.

దానివల్ల రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు బలమయిన శక్తిగా తయారయ్యాయి. ఈ రోజు 4,37,198 ఆర్గనైజేషన్స్ మనం ఎస్టాబ్లిష్ చేయడం, 59 లక్షల మంది మహిళలు ఇందులో పని చేయడం, ఇప్పటికి చూస్తే, రు.1,413 కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఎస్టాబ్లిష్ చేయడం, బ్యాంకులతో యాక్సెస్ పెట్టుకోవడం జరుగుతోంది. ఈనాడు వేరే వాళ్ళు అడిగితే డబ్బులు బ్యాంక్ వాళ్లు ఇవ్వడం లేదు. డ్వాక్రా సంఘాల వారు అడిగితే వెంటనే డబ్బులు ఇస్తున్నారు. దానికి కారణం 98 నుండి 99 శాతం రికవరీ ఉంది. ఒక్కసారి వారు డబ్బు తీసుకుంటే, నీతి నిజాయితీతో ముందుకు వచ్చి ఆ డబ్బులు పే చేస్తున్నారు. దీంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్ వడ్డీని 9.5 శాతానికి తగ్గించారు. ఒక్క డ్వాక్రా సంఘాలకే అలా ఇస్తున్నారు. ఈ రోజు దేశంలో ఎన్నో మహిళా సంఘాలున్నాయి, కానీ, అన్నింటికన్నా ఎక్కువగా మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ఇది మనందరికి గర్వకారణం. ఆ విధంగా చాలావరకు గ్రూపులన్నీ ముందుకు పోయాయి. ఈనాడు 4,13,000 గ్రూపులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

ఆ విధంగా మూడు, నాలుగు సార్లు తీసుకోవడం, రీ పేమెంట్ చేయడం జరిగింది. ఆ విధంగా వారు ముందుకు వెళుతున్నారు. వీరు రూ.943 కోట్లను లోన్‌గా తీసుకున్నారు. నేడు బ్యాంకులు ఋణాలు ఇవ్వడం పెద్ద సమస్య కాదు. ఈ సంవత్సరం రూ.5,000 కోట్లు పెట్టుకొన్నాము. డ్వాక్రా మహిళలు రోజుకు రూపాయి చొప్పున సేవ్ చేస్తున్నారు. రాష్ట్రంలో అరవై లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే 60 లక్షల రూపాయలు రోజుకి సేవ్ అవుతోంది. కో-ఆపరేటివ్‌లో కూడా ఇంత షేర్ క్యాపిటల్ లేదు. దీంట్లో రూ.1,500 కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఉందంటే, ప్రతి సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉంది. రాబోయే 4,5 సంవత్సరాల్లో మూడు, నాలుగు వేల కోట్లకు పెరిగే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం వచ్చిన తరువాత, చాలా మంచి లీడర్ షిప్ వీరిలో వచ్చింది. అందుకే, ప్రభుత్వం వేరే ఆలోచించకుండా మిడ్ డే మీల్స్ స్కీమ్‌ని వీరి చేతిలో పెట్టింది. 57వేల పాఠశాలలో మిడ్ డే మీల్స్ స్కీమ్‌ని వీరే చక్కగా రన్ చేస్తున్నారంటే మీరే ఆలోచించండి. వేరే రాష్ట్రాలు ఈ మిడ్ డే మీల్స్ స్కీమ్ సరిగా చేయలేకపోయాయి. మన రాష్ట్రంలో చక్కగా చేయడానికి కారణం ఈ డ్వాక్రా సంఘాలని తెలియజేస్తున్నాను. వీరు 'అక్షర సంక్రాంతి' కార్యక్రమంలో కూడా చక్కగా భాగస్వాములైనారు. కేవలం పది రూపాయలు తీసుకొని, గ్రామాల్లో మిగిలిన వారికి చదువు చెప్పి లిటరసీని ప్రమోట్ చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్‌లో బాగా ఇన్వాల్వ్ అయ్యారు. ఈ గ్రూప్స్‌లోని వారు ప్రతిఒక్కరూ ఆపరేషన్ చేసుకోవడమే కాకుండా, ఆయా గ్రామాల్లోని వారిని కూడా మోటివేట్ చేసి ఆపరేషన్ చేయించుకొనే విధంగా చేశారు. 1991-2001లో ఆంధ్రప్రదేశ్ పాపులేషన్ గ్రోత్ రేటు 10.5కి తగ్గించాము. ఈ కాలంలో భారతదేశంలో 2.5 మాత్రమే తగ్గింది. దీనికి ప్రధాన కారణం ఈ డ్వాక్రా సంఘాలేనని తెలియజేస్తున్నాను.

డ్వాక్రా మహిళలు ఊళ్లల్లో లభించే రిసోర్సెస్‌ని ఆధారంగా తీసుకొని 54 ప్రోడక్టులను తయారు చేస్తున్నారు. 'వెలుగు ప్రాజెక్టు'కి లింకప్ చేసిన తరువాత ఎవరైతే **poorest of the poor** ఉన్నారో, ఒక వేళ డ్వాక్రా సంఘంలో లేకపోతే కొత్తగా సంఘాలను ఏర్పాటు చేసుకొన్నాము. ప్రతి

కుటుంబంలో నుండి ఒకరినైనా డ్వాక్రా సంఘంలో పెట్టాలని అనుకొంటున్నాము. రూ.2500 కోట్లు రాబోయే రోజుల్లో వెలుగు ప్రాజెక్టు కింద అసిస్టెన్స్ ఇచ్చే పరిస్థితి వస్తోంది. ఇది చాలా వరకు ఆర్థిక సహాయమే కాకుండా పావర్టీ ఎరాడికేషన్ చేయడానికి అవకాశం ఉంటుంది. ట్రైనింగ్ కార్యక్రమాలు చేస్తున్నాము. స్కిల్ బిల్డింగ్ కోసం, క్వాలిటీ అవేర్నెస్ తీసుకురావడం కోసం పెద్దఎత్తున చేస్తున్నాము. శ్రీ రామానందతీర్థ ఇనిస్టిట్యూట్‌లో ట్రైనింగ్ కార్యక్రమాలు చేయించడం జరుగుతోంది. 600 స్మాల్ టెక్నాలజీస్‌ని అయిడెంటిఫై చేసుకొని మాడ్యూల్ తయారు చేశాము. జిల్లాలో పెద్ద ఎత్తున ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ పెడుతున్న పరిస్థితికి వచ్చాము. మల్టీనేషన్స్‌తో ఆర్గనైజ్ చేసుకొని వీరు తయారుచేసే ప్రోడక్టులను అమ్మడం వారి, ప్రోడక్టులను కూడా మార్కెటింగ్ చేయడం చేస్తున్నాము. 86,864 గ్రూపులకు కార్పస్ ఫండ్ కింద రూ.80 కోట్లు ఔతోంది. బడ్జెటులో కమ్యూనిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.15 కోట్లు పెట్టాము, వెలుగులో డబ్బు ఉంది.


రాబోయే సంవత్సరంలో ఈ 86,864 డ్వాక్రా గ్రూపులకు కార్పస్ ఫండ్ ఇస్తున్నామని, ఇది సాధ్యమౌతుందని తెలియజేస్తున్నాను. గ్రాస్‌రూట్ లెవెల్లో ధైర్యంగా పనిచేసే సామర్థం వీరికి ఉంది. వీరు ప్రతి విషయంలోనూ ఎప్పటికప్పుడు రిప్రజెంట్ చేస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘం మహిళలు ఎక్కడ మీటింగ్ పెట్టినా వస్తున్నారు. ఏమి జరుగుతోందో తెలుసుకొంటున్నారు. మహిళలను గతంలో బయటకు పంపించే వారు కారు. నేడు వీరు ధైర్యంగా బయటకు వెళ్లే స్ట్రెంథ్‌ని ఈ సంఘాలు ఇచ్చాయని తెలియజేస్తున్నాను. ఇదే విధంగా వీరు ముందుకు వస్తే, వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగి మంచి నాయకత్వం ఇవ్వడంలో కూడా ముందుకు వస్తారని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేపట్టాము. **Girl Child Protection Scheme**ని పెట్టాము. దీనిపై సభలో కూడా డిస్కస్ చేశాము. పెట్టిన డబ్బు ఉంది. **One girlchild** ఉంటే అందరికీ పూర్తిగా ఇవ్వాలని, ఇద్దరు అడ పిల్లలు ఉంటే వారికి ప్రయారిటీ ఇవ్వాలని, ఇంకా సొమ్ము ఉంటే ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్న వారికి మూడవ ప్రయారిటీ కింద ఇవ్వాలని అనుకొంటున్నాము. ఈ స్కీమ్ వల్ల పిల్లల్లో భద్రత వచ్చింది.

ఆల్ ఇండియా లెవెల్లో చూస్తే, **Sex ratio for thousand male**కి 933 ఫీమేల్ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 978 మందికి రాగలిగారు. దీనికి కారణం 7 సంవత్సరాలుగా ఈ విషయమై మాట్లాడుతున్నాము. దీని ప్రజల్లో అవగాహన పెరిగింది. ఆడపిల్లైనా, మగ పిల్లాడైనా ఒకటే అనుకునే పరిస్థితి వచ్చింది. కేరళలో ఇప్పటికీ మగ పిల్లల కంటే అడ పిల్లలే ఎక్కువగా ఉన్నారు. మన రాష్ట్రంలో మగవారితో సమానంగా అడవారుంటే మంచిది. మగవారి కంటే ఎక్కువగా ఆడవారుంటే అది ఐడియల్ సిట్యుయేషన్‌గా ఉంటుందని తెలియజేస్తున్నాను. తప్పకుండా అది సాధించే అవకాశం ఉంది. ఈ ఇంపార్టెన్స్‌ను ఇట్లాగే ఇస్తే, ఈ హౌజ్‌లో తప్పకుండా పురుష ఎమ్మెల్యేల కంటే మహిళా ఎమ్మెల్యేలు ఎక్కువగా వచ్చే రోజు వస్తుంది. ఆడపడుచులే ఉదయం నుండి సాయంత్రం వరకు అంసెబ్లీలో ఎక్కువ సమయం ఉంటున్నారు.

ఆ విధంగా అవేర్నెస్ బిల్డప్ చేయగలుగుతున్నాము. ఫీమేల్ లిటరసీ రేటు 1991లో 32.71 శాతం ఉంటే, 1990-2001లో 51.7 శాతానికి తెచ్చాము. మేల్ కంటే ఫీమేల్ లిటరసీ రేటు

పెరిగింది. ఇది పెరగడానికి కారణం డ్వాక్రా సంఘాలు బాగా ఇంట్రస్ట్ తీసుకోవడమే. ఈ రోజు అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు. వారి జీతాలను 1.4.02 నుండి పెంచడం జరిగింది. పెంచినదాని ప్రకారంగా **Non matriculate**కి రూ.438 నుండి రూ.938కి పెరుగుతుంది. **Non matriculate** అయి ఉండి 5 సంవత్సరాల **honorarium work** చేస్తే రూ.469 నుండి రూ.969 ఇస్తారు. **Non matriculate** అయి ఉండి 10 సంవత్సరాల **honorarium work** చేస్తే, రూ.500 నుండి వెయ్యి రూపాయలు ఇస్తారు. మెట్రిక్ చదివి 5 సంవత్సరాల **honorarium work** చేస్తే రూ.531 నుండి రూ.1031ని ఇస్తారు. **matriculate** ఉండి 10 సంవత్సరాల **honorarium work** చేస్తే, రూ.563 నుండి రూ.1063ని ఇస్తారు. హెల్పర్స్ ఉంటే రూ.260 నుండి రూ.500లు అయింది. దీనికి ఇంత వరకు ట్రెజరీ కంట్రోల్ పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ఈ పరిస్థితి ఉండేది.

రాబోయే సంవత్సరంలో ట్రెజరీ కంట్రోల్ తీసివేసి ఇమ్మీడియట్‌గా ప్రతి నెల హానరోరియం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ విధంగా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. నాకు ఏ మాత్రం అనుమానం లేదు. భారతదేశంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోసం చాలా శ్రద్ధ చూపింది ఆంధ్ర రాష్ట్రమే అని తెలియజేస్తున్నాను. అందుకనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ కూడా ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోసం ఏ విధంగా పనిచేస్తోంది. అనేది రాష్ట్రంలో ఏ ఆడపడుచునడిగిన తప్పకుండా చెబుతుందని తెలియజేస్తున్నాను.



కుప్పంలో ఏర్పాటు చేసిన పైలట్
ప్రాజెక్టులో అధికారులతో ముఖ్యమంత్రి

రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం

304వ నియమము కింద ప్రస్తావించబడిన అంశము

17 మార్చి, 2003

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈరోజు నీటి విషయంలో చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. రెయిన్ ఫాల్ నార్మల్‌గా ఉన్నా పాపులేషన్ పెరిగిపోవడం, వాటర్ యుటిలైజేషన్ పెరగడం, గ్రౌండ్ వాటర్ డిప్లీషన్ చాలా ఫాస్టుగా పెరగడం వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. వాటర్ షెడ్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము మనం పెట్టుకున్నాము. ఎఫారెస్టేషన్ పెద్ద ఎత్తున టేక్‌అప్ చేయాలి. 'నీరు-మీరు' కింద అనేక కార్యక్రమాలు చేశాము. అర్బన్ ఏరియాస్‌లో ఎవేర్నెస్ హారెస్ట్రింగ్ కార్యక్రమం కింద ముందుకుపోతున్నాము. అదే విధంగా వాటర్ కన్జర్వేషన్ పెట్టుకొని వాటర్, ట్రీ, ల్యాండ్ యాక్ట్ కింద చట్టం కూడా తీసుకొచ్చాను. ఇవి అన్నీ ఇంటిగ్రేటి కావాలంటే మైక్రో ఇరిగేషన్ టెక్నాలజీ అప్లికేషన్ ఉంటే తప్ప సాధ్యం కాదనే ఉద్దేశంతో మైక్రో ఇరిగేషన్‌కు ఈ సంవత్సరం బడ్జెటులో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్, మైక్రో స్ప్రేయర్, స్ప్రింక్లర్ ఇవి అన్నీ కూడా వస్తున్నాయి. స్ప్రింక్లర్ ఇరిగేషన్ కూడా ఉంది గ్రావిటీ ఫీడ్, ఫ్యామిలీ డ్రిప్ సిస్టమ్ కూడా పెట్టి డొమెస్టిక్‌గా కూరగాయాలు పండించుకోవాలని దీనిని మనం ప్రమోట్ చేస్తున్నాము. డ్రిప్ ఇరిగేషన్, హార్టీకల్చర్ క్రాప్స్‌లో మ్యాంగో, సపోటా, కోకోనట్, వీటిలో ఎక్కువ డ్రిప్ ఇరిగేషన్‌కు పోతున్నాము.

స్ప్రింక్లర్ ఇరిగేషన్‌లో అగ్రికల్చర్ క్రాప్స్‌లో, అవి అన్నీ స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా మ్యాగ్జిమమ్ పోతున్నది. విజిటబుల్స్‌వాటర్ సఫిషియంట్‌గా ఉన్నచోట విజిటబుల్స్ సాగు గురించి ఆలోచిస్తున్నాము. ఫ్యామిలీ డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్‌లో కూరగాయలు వేసుకోడానికి డ్వాక్రా గ్రూపులను కూడా ప్రమోట్ చేసి ముందుకు పోతున్నాము. అడ్వాన్స్‌డ్ మైక్రో ఇరిగేషన్ ద్వారా చేస్తే 25 శాతం నుంచి నూరు శాతం వాటర్ సేవింగ్ వస్తుంది. కరెంటు సేవింగ్ కూడా ఎక్కువ వస్తుంది. సెలైనిట్ ప్రాబ్లమ్ చాలావరకు స్టార్టు అయ్యే అవకాశం ఉంది. ల్యాండ్ అంతా డిగ్రేడ్ అయిపోవడం, ఎరోషన్‌రావడం జరుగుతోంది. కొత్త టెక్నాలజీతో ఎంప్లాయిమెంటు జనరేషన్ కూడా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. కలుపు మొక్కలు అన్నీ చాలా తగ్గుతూ వస్తున్నాయి. ఫర్టిలైజర్సు వల్ల ఉత్పాదకత పెరుగుతోంది, క్వాలిటీ కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇజ్రాయిల్‌లో 1964లో ఈ మైక్రో ఇరిగేషన్‌ని డిమానిస్ట్రేషన్ చేశారు. 1986లో పెద్ద ఎత్తున మైక్రో ఇరిగేషన్ టేక్‌అప్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ప్రపంచం మొత్తంలో 29.55 లక్షల హెక్టార్‌లో ఈ మైక్రో ఇరిగేషన్ సిస్టమ్ ఉంది. యుఎస్ఎ, స్పెయిన్, ఇండియా, చైనా, ఇజ్రాయిల్ ఇవి అన్ని కలిపి 90 శాతం ఉంటే మిగిలిన అన్నీ దేశాలు కలిపి 10 శాతం మాత్రం ఉంది.

ఇప్పటివరకు ప్రపంచం మొత్తంలో 29.55 లక్షల హెక్టార్‌లో ఈ మైక్రో ఇరిగేషన్ సిస్టమ్ ఉంది. యుఎస్ఎ, స్పెయిన్, ఇండియా, చైనా, ఇజ్రాయిల్ ఇవి అన్ని కలిపి 90 శాతం ఉంటే మిగిలిన అన్నీ దేశాలు కలిపి 10 శాతం మాత్రం ఉంది.

ఈ రోజు అమెరికా చూస్తే వాళ్లకు ఆర్ అండ్ డి క్యాపబిలిటీస్ వంటివి ఎన్నో ఉన్నప్పటికీ 20 సంవత్సరాలలో 10.5 లక్షల హెక్టార్లు వాళ్లు చేశారు. ఇక స్పెయిన్‌లో 5.62 లక్షల హెక్టార్లు, ఇండియాలో 4 లక్షల హెక్టార్లు, చైనాలో 2.67 లక్షల హెక్టార్లు, సౌత్ ఆఫ్రికాలో 2.2 లక్షల హెక్టార్లు, ఇజ్రాయిల్‌లో 1.82 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ఉంది. ఈ రోజు ఇండియాలో చూస్తే 4 లక్షల హెక్టార్లలో 2 లక్షల హెక్టార్లు మహారాష్ట్రలో ఉంది, ఆంధ్రప్రదేశ్‌లో 0.7 లక్షల హెక్టార్లు, కర్ణాటక 0.5 లక్షల హెక్టార్లు, తమిళనాడు 0.4 లక్షల హెక్టార్లు, గుజరాత్ 0.4 లక్షల హెక్టార్లు, ఉన్నది. 13 సంవత్సరాలలో 4 లక్షల హెక్టార్లులో మాత్రమే చేయగలిగాము. ఇటీవల కాలంలో నేను డ్రిప్ ఇరిగేషన్ మీద అందరినీ పిలిపించుకొని మాట్లాడితే ఇప్పటివరకు 4 లక్షల హెక్టార్లు 13 సంవత్సరాలలో చేసినప్పుడు, రాబోయే 2 సంవత్సరాలలో వీలైనంత తొందర్లో ఫేజ్-1 కింద 2.5 లక్షల హెక్టార్లు చేయాలని అనుకుంటున్నాము. 13 సంవత్సరాలలో 70వేల హెక్టార్లు మాత్రమే మనం చేశాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను ఉపయోగించుకున్నాము.

ఇప్పటివరకు ఎంత డబ్బులు ఇచ్చారో అంతా మనం ఉపయోగించడం జరిగింది. 25.60 కోట్ల రూపాయలు సబ్సిడీ గడచిన 3 సంవత్సరాలలో ఇచ్చాము. 10 సంవత్సరాలలో 85.25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 70 వేల హెక్టార్లు చేసుకున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పాలసీలు మార్చారు. 2000 సంవత్సరంలో 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు, 2001లో 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు, 2002 సంవత్సరానికి 20 శాతానికి సబ్సిడీని

తగ్గించారు. ఆ విధంగా ఏ సంవత్సరం కూడా ఒక పద్ధతి లేకుండా పోవడంవల్ల రైతులకు అవగాహన పెరగక ఇబ్బందులు వచ్చాయి. ఈ డిపార్టుమెంట్ సబ్సిడీకోసం పనులు చేశారు తప్ప దీనిని ఒక అవేర్నెస్ కింద తీసుకుపోవాలని అనుకోలేదు. మాస్ అవేర్నెస్ తెస్తే తప్ప ప్రజలకు దీనికై అవగాహన పెరిగే అవకాశం లేదు. డ్రిప్ ఇరిగేషన్ గురించి చాలా సార్లు ఇక్కడ డిస్కస్ చేసుకున్నాము. ఒకసారి డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చిన తరువాత సరిగా మెయిన్‌టేన్ చేయకపోతే మనం పెట్టిన డబ్బు అంతా వేస్ట్ అవుతుంది.

కాబట్టి క్వాలిటీ డ్రిప్ ఇరిగేషన్ చేయడం, కొంత గ్యారెంటీ కూడా ఇచ్చి మెయిన్‌టెయిన్ చేస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ఇప్పటివరకు జరిగిన దానికి క్వాలిటీ కంట్రోల్ చెక్‌అప్ లేకుండా పోవడం, సర్వీసింగ్ లేకపోవడం వంటి కొన్ని సమస్యలు వచ్చాయి. డీలర్‌షిప్ పూర్ నెట్‌వర్క్ ఉంది. ఎక్కడో హైదరాబాద్‌లో ఉంటే మారుమూల ప్రాంతంలో రిపేరు వచ్చినా చేసే ఛాన్స్ లేదు. మైక్రో ఇరిగేషన్ ఏమిటి? ఎట్లా ఉపయోగించాలి? అనే దానిపై టైమ్ టు టైమ్ ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. మనం దీనిపై చాలా తక్కువ ఫోకస్ చేస్తున్నాము. ఈ సంవత్సరం 5 లక్షల హెక్టార్లలో డ్రిప్ట్ ఇరిగేషన్ పెట్టాలని ఈ విజన్‌లో పెట్టడం జరిగింది. ఫేజ్ 1లో 2.5 లక్షల హెక్టార్లు అనుకుంటున్నాము, డబ్బులు కూడా పెద్ద సమస్య కాదు, నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. సంవత్సరంలోనే చేయాలని, ఒకవేళ ఏదైనా సమస్య వస్తే 12 నెలల నుంచి 24 నెలలో చేయాలని అనుకుంటున్నాము.

ఆ విధంగా ఆలోచిస్తే డిపార్టుమెంటు కూడా రఫ్ అగ్రికల్చర్‌కి 4 లక్షల హెక్టార్లు, హార్టీ కల్చర్‌కి 1.3 లక్షల హెక్టార్లు, సెరీకల్చర్‌కి 40 లక్షల హెక్టార్లు, షుగర్ కేన్ 40 లక్షల హెక్టార్లు మనం చేసే అవకాశం ఉంది. దీనికి మొత్తం 1,120 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. కొంతమందికి ఎన్నో అనుమానాలు వచ్చాయి. అనుమానాలు అవసరం లేదు, డబ్బులు నాబార్డు ఆర్ఐడిఎఫ్ కింద ఫైనాన్స్ ఇస్తున్నారు. ఇంతకుమునుపు రోడ్స్‌కు పెట్టుకున్నాము, వాటర్, వేరియస్ కార్యక్రమాలు పెట్టుకున్నాము. ఈసారి అడిగింది ఏమంటే 1,120 కోట్ల రూపాయల్లో సగం డ్రిప్ ఇరిగేషన్ కోసం ఇస్తున్నాం. అందులో 50 శాతం వాళ్లు ఇస్తారు. నాబార్డు ఇచ్చే డబ్బులు 1,120 కోట్ల రూపాయల్లో సగం 560 కోట్ల రూపాయలు సబ్సిడీ అవుతుంది. రైతులు పెట్టుకోవలసింది 560 కోట్ల రూపాయలు అవుతుంది. వారు మనకు డబ్బు ఇచ్చిన తరువాత ఆ డబ్బును, ఎవరైతే మాన్యుఫాక్చరర్స్ వస్తారో వారికి ఇచ్చి, నాబార్డ్ రూల్స్ ప్రకారం, ఆర్.ఐ.డి.ఎఫ్. రూల్స్ ప్రకారం గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చి ప్రతి సంవత్సరం గవర్నమెంట్ తరపున రీపేమెంట్ ఇస్తున్నాము. డబ్బులు 100% టైఆప్ చేశాము. దాంట్లో ఏమాత్రం సందేహం లేదు. 50% ఇవ్వటానికి వారు ఒప్పుకున్నారు. రూ.50,000 బెనిఫిట్ ఒక ఫార్మర్‌కు కలుగచేస్తున్నాము. 50% కాస్ట్ నాబార్డ్ తరుపున సబ్సిడీ, కాగా, మిగిలిన 50% ఫార్మర్‌ను అప్పుతీసుకోమంటున్నాము. ఆ డబ్బు ఫార్మర్ పెట్టగలిగితే అది తగ్గించుకుని వారికి లోన్ ఇస్తాము, వారు పెట్టుకోలేకపోతే ఆ 50%కు కూడా లోన్ సదుపాయం ఉంటుంది. మనం తీసుకున్న డబ్బును 5 సంవత్సరాల డిఫర్డ్ పేమెంట్ కింద నాబార్డుకు డైరెక్ట్‌గా మనమే పే చేస్తున్నాము. ఇందులో రెండు సిస్టమ్స్

పెట్టుకున్నాము. డబ్బు నాబార్డు నుండితీసుకుని డైరెక్ట్‌గా బ్యాంకుకు ఇస్తున్నాము. బ్యాంక్ ద్వారా ఫార్మర్‌కు ఇస్తున్నారు. యూనిట్లని మాన్యుఫాక్చరర్ ఎరక్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడైతే కమాండ్ ఏరియా ఉందో, ఎక్కడైతే మీడియం ఇరిగేషన్‌లో పెద్ద ప్రాజెక్ట్స్ ఉన్నాయో, ఆ ఏరియాస్ తప్ప మిగిలిన ఏరియాస్‌లో దీనిని చేయాలనుకుంటున్నాము. రెండున్నర లక్షల హెక్టార్లలో అంటే 6.25 లక్షల ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ చేసే అవకాశం ఉంది. స్ట్రైప్ మండలాలు, కమాండ్ ఏరియా, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అన్నింటినీ అనుకుంటున్నాము. రఫ్‌గా 700 మండలాలు వస్తున్నాయి. రఫ్‌గా మండలానికి వెయ్యి ఎకరాలు పెట్టగలిగితే ప్రజల్లో ఎవేర్నెస్ వస్తుంది. అక్కడే నెట్‌వర్కింగ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కూడా ఉంటుంది. అప్పటికీ ఇప్పటికీ ఉన్న డిఫరెన్స్ ఏమంటే 5 సంవత్సరాల మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ అడుగుతున్నాము. డ్రిప్ ఇరిగేషన్ పెట్టి వెళ్లిపోవటం కాకుండా మండల హెడ్ క్వార్టర్‌లో వారు డీలర్‌షిప్ పెట్టుకోవాలని, మెకానికల్ షాప్ పెట్టుకోవాలని చెబుతున్నాము. ఎక్కడ రిపెయిర్ వచ్చినా 5 సంవత్సరాలపాటు వారే రిపేర్ చేయాలి.

రెండవ విషయం ఎక్స్‌టెన్షన్. ఇది చాలా ఇంపార్టెంట్. ఎప్పుడు ఏ పంట వేయాలి? ఏ ఎరువు వేయాలి? మందులు ఎట్లా వేయాలనేది చాలా అవసరం. కుప్పంలో ఈనాడు ఒక కన్సల్టెంట్‌కు ఫీజు ఇచ్చి చేయించాము. ఈరోజు అక్కడ ఆ సిస్టమ్ సక్సెస్ అయ్యిందంటే దానికి ప్రధాన కారణం ఎక్స్‌టెన్షన్. ఈనాడు అక్కడనుండి వేరే దేశాలకు కూడా ఎగుమతి చేసే పరిస్థితికి వచ్చామంటే అక్కడ ఎక్స్‌టెన్షన్ సర్వే చాలా సౌండ్‌గా చేశారు. అందువల్లే అది సక్సెస్ అయినది. డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరితో మాట్లాడి 5 సంవత్సరాల ఎక్స్‌టెన్షన్ సర్వీస్, 5 సంవత్సరాల మెయింటెనెన్స్ వారే చేయాలని చెప్పాము. మినిమమ్ గ్యారంటీ కూడా వారే ఇవ్వాలి. ఒక ఎకరానికి ఏ క్రాప్ వేస్తే ఎంత ప్రొడక్షన్ వస్తుంది? కాస్ట్ ఏవిధంగా తగ్గిస్తారు? వాటర్ మరియు పవర్‌లను ఏవిధంగా సేవ్ చేస్తారు? అనే విషయాలన్నీ నెగోషియేట్ చేస్తున్నాము. క్వాలిటి కంట్రోల్ విషయంలో కూడా ఇండిపెండెంట్ ఏజన్సీ ఒకదానిని పెట్టి చేపిస్తున్నాము. స్టేట్ లెవెల్లో 8 నుండి 20వ తేదీవరకు వర్క్ షాప్స్ పెట్టాము. 21 నుండి 30వ తేదీవరకు జిల్లాస్థాయిలలో వర్క్ షాప్స్ పెట్టాము, మండల, డివిజన్, డిస్ట్రిక్ట్ లెవెల్ ఆఫీసెస్, నాన్‌అఫిషియెల్స్, జిల్లాపరిషత్ ఛైర్మన్, ఎమ్.పి, ఎమ్.ఎల్.ఎ, జిల్లాపరిషత్ ఛైర్మన్ అదేమాదిరిగా బ్యాంకర్స్ అందరితో కలిపి మీటింగ్ పెట్టుకున్నాము. ఏప్రిల్‌లో 'నీరు-మీరు' కార్యక్రమం కింద కూడా పెద్ద ఎవేర్నెస్ తీసుకురావాలి. కార్యక్రమంలో భాగంగా దీనిని తీసుకుంటున్నాము. ఇప్పుడు యాక్షన్ ప్లాన్ తయారుచేశాము.

నాబార్డ్ వారు కాన్సెప్ట్ పేపర్ ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నారు. ఆర్.ఐ.డి.ఎఫ్. కింద ఇవ్వటానికి వారు ఒప్పుకున్నారు. మోడల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేశాము. **Scope of work for Drip Irrigation** అనే పేరుతో దీనిని ప్రిపేర్ చేశాము. డ్రాఫ్ట్ ఎం.ఓ.యు కూడా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డ్రిప్ సప్లయర్, బ్యాంకర్స్ అందరితో కలసి తయారుచేశాము. డ్రిప్ ఇరిగేషన్ విషయంలో చాలా మీటింగ్స్ పెట్టుకున్నాము. చాలావరకు క్లారిటి వచ్చింది. 2.5 లక్షల ఎకరాలకు ఉద్దేశించబడిన ఈ స్కీముకు డబ్బుల సమస్య లేదు. దాంట్లో చాలా క్లారిటీ ఇస్తున్నాను. క్రాప్ డిసైడ్ చేస్తున్నాము. ఎన్విరాన్మెంట్, క్లైమేట్, సాయిల్ కండిషన్‌ను బట్టి ఏ ప్రాంతంలో ఏ క్రాపుకు

వెళ్లాలో ఆలోచిస్తున్నాము. అన్నింటికంటే ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. మీరు కూడా దీనిని ఏవిధంగా ఇంప్రూవ్ చేయాలో సజెషన్స్ ఇవ్వండి. అవన్నీ చూసుకుని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసుకుని, ఇంప్లిమెంట్ చేయటానికి ప్రయత్నిస్తాము. అన్నింటికంటే మనకు ఉన్న బిగ్గెస్ట్ ఎస్సెట్ మన్యుఫాక్చర్ యొక్క సమర్థత. వారు దేశంలో ఎన్నో సంవత్సరాలుగా 4,00,000 హెక్టార్లకు పైగా చేశారు. మన రాష్ట్రంలో కూడా రాబోయే 2 సంవత్సరాల్లో 2.5 లక్షల హెక్టార్లలో చేయాలని అనుకుంటున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇటీవల ఒక టాస్క్‌ఫోర్స్ వేశారు. ఆ టాస్క్ ఫోర్స్ చైర్మన్‌ను ఏవిధంగా చేస్తే బాగుంటుందని అడగటం జరిగింది. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా ఇంప్లిమెంట్ చేస్తే వేరే రాష్ట్రాల్లో కూడా ఇదే ఫాలో అవుతారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏవిధంగా సబ్సిడీ ఇవ్వాలి? మనం ఏ విధంగా సబ్సిడీ ఇవ్వగలము? డ్రిప్ ఇరిగేషన్ కాస్ట్ ఏవిధంగా తగ్గిస్తాము? తద్వారా మనం ఇచ్చే సబ్సిడీ ఫార్మర్‌కు ఏవిధంగా అందుతుందో మనం ఆలోచించాలి.

ఈనాడు కరువు చాలా భయంకరంగా ఉంది. రైతులు కూడా నీటి ఎద్దడిని చవిచూస్తున్నారు. వారు కూడా రియలైజ్ అవుతున్నారు. నా లిమిటెడ్ ఎక్స్ పీరియెన్స్‌తో చూస్తే కుప్పంలో 6,000 ఎకరాలు డ్రిప్ ఇరిగేషన్ కింద సాగులోకి వచ్చింది. గతంలో ప్రతి సంవత్సరం 3 పంటలు తీసుకునేవారు. ఈ సంవత్సరం విపరీతంగా కరువు ఉన్నప్పటికీ రెండు పంటలు తీసుకోగలుగుతున్నారు. దానికి కారణం డ్రిప్ ఇరిగేషన్ తప్ప మరొకటి కాదు. కాబట్టి ఈ డ్రిప్ ఇరిగేషన్‌ను మనం సాధ్యమైనంత వరకు మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనిని రాజకీయం చేయడం సమంజసం కాదు. యాభై సంవత్సరాలుగా మనం ఎన్నో సబ్సిడీలు ఇచ్చాము. కానీ రైతాంగం వాటిని సక్రమంగా ఉపయోగించుకోలేకపోయారు. దేనికైనా నాలెడ్జ్ ముఖ్యం. అటువంటి నాలెడ్జ్‌ను మనం అందించగలిగితే అందులో విజయం సాధించడం సులభం అవుతుంది. కాబట్టి అటువంటి నాలెడ్జ్‌ను మనం మన రైతాంగానికి అందించవలసిన అవసరముంది. లేకపోతే, ఈ పదకొండు వందల ఇరవై కోట్ల రూపాయలు కూడా వేస్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి సభ్యులందరూ ఆ డైరెక్షన్‌లో సూచనలివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సంతాప తీర్మానాలు



మరణంలేని మహా మనిషి ఎన్టీఆర్

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారి మృతికి సంతాప తీర్మానం

18 మార్చి, 1996

Chief Minister (Sri N. Chandrababu Naidu): Sir, I beg to move.

"That this House expresses its profound grief at the sudden demise of Sri N.T. Rama Rao, Member of Legislative Assembly, former Chief Minister, National Front Chairman, Pride of Telugu People, an outstanding personality, a versatile genius and a man of masses committed for upliftment of downtrodden.

అధ్యక్షా, ఎన్.టి. రామారావుగారు 1923 మే 28న కృష్ణాజిల్లాలోని నిమ్మకూరులో జన్మించారు. వారు చాలా ఉన్నత విలువలున్న కుటుంబానికి చెందినవారు. వారి విద్యా భ్యాసం అంతా కృష్ణాజిల్లాలో, గుంటూరులో జరిగింది. చిన్నతనం నుండీ వారు చాలా కష్టపడి పనిచేసి, ఎంతో డెడికేషన్‌తో చదువుకోవడం జరిగింది. ఆ రోజులలో విజయవాడలో ఉండి రోజూ ట్రైయిన్‌లో గుంటూరు వెళ్లి చదువుకొని తిరిగి సాయంత్రం విజయవాడ రావడం జరిగేది. ఆ విధంగా ఆయన డిగ్రీ చదవుకొన్న తరువాత ఆయన సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం చేయడం జరిగింది. చదువుకొనే రోజుల నుండీ కూడా వారికి సినిమాలలో యాక్ట్ చేయాలనే కోరిక

ఉండేది. అయినా ముందు చదువు కంప్లీట్ చేయాలనే పట్టుదలతో డిగ్రీ చేసి, ఉద్యోగం చేస్తూ, తరువాత మద్రాస్ వెళ్లి సినిమాలలో నటించారు. అటు రాజకీయంగా, అటు ఫ్యామిలీ పరంగా ఆయనతో నాకు ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. వారికి నేను పరిచయం అయిన నాటి నుంచి వారు చాలా అభిమానంతో చూశారని తెలియజేస్తున్నాను.

వారి వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తే, చిన్నప్పటి నుండీ క్రమశిక్షణ, డిటర్మినేషన్‌తో ఏది సాధించదలచుకున్నారో అది నెరవేరే వరకూ అవిశ్రాంతంగా పోరాడే వ్యక్తి. అని తెలియజేస్తున్నాను. ఆయన జీవితం సక్సెస్ కావడానికి ఆయన కృషే కారణం. ఒక వ్యక్తిగా పట్టుదల, సాధనతో పరిశ్రమ చేస్తూ, మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరుతెచ్చుకున్నారు. సినిమా జీవితంలో సుమారు నాలుగు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో ఉండి ఎన్నో సినిమాలలో యాక్ట్ చేశారు. దర్శకత్వం వహించారు దాదాపు 300 చిత్రాల వరకూ వారు నటించారు. శ్రీకృష్ణునిగా, వెంకటేశ్వర స్వామిగా, శ్రీరాముడిగా ఎంతో గొప్పగా నటించడం జరిగింది, ఇటువంటి పాత్రలే కాకుండా, నిరుపేద పాత్ర నుంచి సమాజంలోని వివిధ పాత్రలను వారు సినిమాలలో పోషించారు. పేద ప్రజలకు రాముడు కృష్ణుడు, వెంకటేశ్వర స్వామి అంటే ఎన్.టి.రామారావు గారే గుర్తుకు వస్తారు. వారు నిరుపేద దగ్గర నుండి రారాజు వరకూ ఎన్నో పాత్రలలో నటించారు. వారు పౌరాణిక పాత్రలో నటించేటప్పుడు ఎంతో నియమనిష్టలతో, మాంసాహారానికి దురంగా, నేల మీదనే పడుకుంటూ ఉండేవారు. అటువంటి పాత్రలు ధరించి వారు పేదవారి గుండెలలో నిలిచిపోయారు. వారు నటించిన సినిమాలలో వారికి ఎంతో పేరు తెచ్చినవి, మల్లీశ్వరి, పాతాళ భైరవి, రక్తసంబంధం, శ్రీకృష్ణ పాండవీయం, సర్దార్ పాపారాయుడు, మేజర్ చంద్రకాంత్, కొండవీటి సింహం వంటి ఎన్నో ఉన్నాయి. చలన చిత్రరంగంలో వారొక చరిత్ర సృష్టించారు. రాబోయే రోజులలో వారు సృష్టించిన చరిత్రను ఇంకెవరూ అధిగమించలేరని తెలియజేస్తున్నాను.

పేద ప్రజానీకం పట్ల అభిమానంతో, పేదప్రజలకు సేవచేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాలలోకి వచ్చారు. 1982 మార్చిలో తెలుగుదేశం పార్టీ స్థాపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం వారు ముందుకు వచ్చి పార్టీ పెట్టడమే కాకుండా, దానిని అధికారంలోకి తేవడం కోసం అవిశ్రాంతంగా పర్యటించి, అధికారంలోకి తెచ్చిన ఏకైక నేత యన్.టి. రామారావుగారు. నేను అదే విధంగా ప్రజలలో ఆ పార్టీని సక్సెస్ చేయడం మనకందరికీ తెలుసు. గ్రామ గ్రామం పర్యటించి, పేదప్రజలలో తిరిగి సంచలనం సృష్టించారు. అప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ఒక్క కాంగ్రెస్ పార్టీయే ఉంది. అలాంటిది దానికి ఆల్టర్నేటివ్‌గా రాష్ట్రంలోనే గాక, దేశంలో కూడా వారికి పోటీగా నిలిచింది యన్.టి. రామారావుగారే. ఇంతేకాకుండా, నేషనల్ ఫ్రంట్ పార్టీ పెట్టి భారతదేశ రాజకీయాలలో కాంగ్రెసేతర పక్షాలను ఏకం చేసినవ్యక్తి కూడా రామారావుగారే. ఒకప్పుడు ఆంధ్రరాష్ట్రం ఎట్లా ఉండేదో మీకు తెలుసు. రామారావుగారు అధికారానికి వచ్చిన తరువాత తెలుగువారి ఆత్మ గౌరవం పెంచడం జరిగింది. వారు తెలుగువారి సెల్ఫ్ రెస్పెక్ట్‌ని పెంచడానికే రాజకీయాలలోకి వచ్చారు. రాజకీయాలు అంటే ఒకప్పుడు ఢిల్లీకి మాత్రమే పరిమితమై ఉండేవి. వాటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చారాయన. నేషనల్ పార్టీ లీడర్లు ఇక్కడికి తరలివచ్చి ఎన్నో కాన్ఫరెన్సులు పెట్టడం జరిగింది. నేషనల్‌ఫ్రంట్‌ను

ఏర్పాటు చేసి, దేశరాజకీయాలలో మొట్టమొదటిసారిగా, జయప్రకాష్ నారాయణ్ తరువాత ఆల్టర్నేటివ్ గవర్నమెంట్ తెచ్చిన ఘనత యన్.టి. రామారావుగారిదే.

అదేవిధంగా 1982, 1984, 1994 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో మూడు సార్లు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. వ్యవసాయదారులకు విద్యుత్ ఛార్జీలలో రాయితీలు, మండల వ్యవస్థా విధానాన్ని ప్రవేశపెట్టడం వంటి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు దగ్గరైన వ్యక్తి శ్రీ రామారావు. ఒకప్పుడు మన రాష్ట్రానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తాయో రావో అనుకునేటటువంటి పరిస్థితులలో మొట్టమొదటి సారిగా రామారావుగారి అంకిత భావం వల్ల నిరంతర కృషి వల్ల, తెలుగుగంగ వంటి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు మన రాష్ట్రానికి రావడం జరిగింది. 1984లో ఆగష్టు సంక్షోభం తర్వాత అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారు ఎన్.టి. రామారావుగారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేశారని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ సభలో ఉన్న అనేక మంది ఎం.ఎల్.ఏ.లకూ ఆ విషయం తెలుసు. 1984 ఆగష్టు సంక్షోభ సమయంలో రామారావుగారికి అన్యాయం జరిగిందనే ఉద్దేశ్యంతో ప్రజలలో ఒక పెద్ద మూవ్‌మెంట్ వచ్చింది. తిరిగి ఆయనను ముఖ్యమంత్రిని చేసే వరకు ఆంధ్రప్రజలు నిద్ర పోలేదు. ఆ సమయంలో రాష్ట్ర ప్రజలు ఎంతో సహకరించారు.

ఈ రోజు మన రాష్ట్రానికి, ముఖ్యమంత్రులుగా పని చేసిన వారెవరూ ఒక ప్రతిపక్ష నాయకుడిగా కూర్చోలేదు. మొట్టమొదటిసారిగా కానీ రామారావుగారు పార్టీ అధ్యక్షునిగా ఉన్నప్పటికి, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని హోదాలో కూర్చొని సమర్థవంతంగా పని చేశారు. ఆయన కేవలం పదవి కోసమనే కాకుండా ఏ పని చేపట్టినా, చిత్త శుద్ధితో పనిచేశారు. ఆ రకంగా పని చేసి ప్రజల మన్ననలు పొందారు. ఆయనతో నాకు సుమారు 14, 15 సంవత్సరాల సన్నిహిత సంబంధం ఉంది. తెల్లవారుజామున లేచి ఆయన దగ్గరకు వెళ్లేవాడిని. ఆయన దినచర్య ఉదయం 3.00 గంటలకు ప్రారంభమైతే, తిరిగి సాయంత్రం 8, 9 గంటల వరకు విశ్రాంతి లేకుండా పని చేసేవారు. ఆయన అవసరమైతే పనిలో మార్పు చేసుకునేవారే తప్ప ఎప్పుడూ విశ్రాంతి తీసుకునేవారు కాదు. ఆయన ఆరోగ్యం చూస్తే, చాలా బ్రహ్మాండమైన ఆరోగ్యం. 1982లో రాజకీయాలలోకి వచ్చినప్పుడు, ఆయనకు బాగా చలి జ్వరం వచ్చినప్పటికీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేటప్పుడు అసలు విశ్రాంతి తీసుకునేవారే కాదు. ఒక 'డిటర్మినేషన్, డెడికేషన్', పట్టుదలతో పని చేసేవారు. ఆయన నాకు చాలా ఆదర్శప్రాయులు, నేను రామారావుగారి దగ్గరకు వచ్చిన తరువాత ఆయన పట్టుదల, డెడికేషన్, హార్డ్‌వర్క్, ఇవన్నీ కూడా నేర్చుకున్నాను.

ఇక్కడ ఉన్న, ఎం.ఎల్.ఏ.లకే కాదు, రాష్ట్రం మొత్తం అందరికీ తెలుసు ఆయనతో నాకున్న సన్నిహిత సంబంధాలు తెలుసు. ఆయన ఏ డెసిషన్ తీసుకున్నప్పటికీ, నేషనల్ ఫ్రంట్ పెట్టినా, రాజకీయ పెద్దలను, నాయకులను పిలవాలన్నా, ఎన్నికల ప్రచారాలతో పాల్గొనాలన్నా, లేక ఆగష్టు సంక్షోభంలోనూ ప్రతి ఒక్క డిసిషన్‌లోనూ వారివెన్నంటి నిలిచాను. నేను ఆయన నన్ను ఎంత అభిమానించారో నేను ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. డ్రైవరుతో మాట్లాడినప్పుడు చంద్రబాబు నాయుడి


'అడ్మినిస్ట్రేషను బాగుంటుంది' అని చెప్పిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆయనకు నా మీద అభిమానం లేకపోతే, ఆయన ఆ విధంగా మాట్లాడే వారు కాదు. తెలుగుదేశం పార్టీలో, వారి కుటుంబంలో కొన్ని ఉన్నతమైన సంప్రదాయాలను, విలువలను తెచ్చిన వ్యక్తి ఆయన. తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే, ఎన్ని క్రైసిస్‌లు వచ్చినా, ఎన్ని బాధలు వచ్చినా, మేము ఒకే కుటుంబంగా వ్యవహరించాము. ఆ రోజు అధికారంలో ఉన్నప్పుడు కానీ, లేక ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాని మేము ఒక యూనిఫైడ్ ఫోర్సుగా పని చేయడం జరిగింది. మనం ఒక ఉన్నతమైన నాయకుడిని పోగొట్టుకున్నాము. ఆంధ్రరాష్ట్రం ఎంతో బాధపడుతోంది. దేశ రాజకీయాలను గురించి ఆలోచిస్తే, ఒక మహానాయకుడిని పోగొట్టుకున్నాము. ఒక వ్యక్తి, ఆయన జీవితంలోకి రావడం వల్ల కుటుంబానికి ఆయన దూరమవడం జరిగింది. అప్పటి నుంచి డిఫరెన్సెస్ వచ్చాయి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం, ఆయన మరణించడానికి 2, 3 రోజుల ముందునుంచి మాట్లాడలేకపోయారు.

అయన మరణానికి ఈ రాష్ట్రంలో ఎవరైనా బాధపడ్డ వారున్నారంటే అది నేనే. అధ్యక్షా, రాష్ట్ర ప్రజలు, ఈనాడు హౌజ్‌లో ఉండే పెద్దలు అందరికీ తెలుసు. నేను కుటుంబ సభ్యుడిగా ఆయనకుండే సెంటిమెంట్స్ చెప్పుకోడానికి వీలులేని పరిస్థితిని కొందరు కల్పిస్తున్నారు. ఇది ఎంత దురదృష్టకరమో చెప్పండి. వారంతా రాజకీయంగా ఆలోచిస్తున్నారు. ఈనాడు మేము కుటుంబ సభ్యులుగా కుటుంబ పెద్దను కోల్పయాము. వారు మాకు పెద్ద అన్న సంగతి గుర్తుంచుకోవాలి. వారి మీద ఉన్న గౌరవాన్ని ఎంతో బాధతో వెలిబుచ్చుతూఉంటే దానిని అడ్డుకోవడానికి కొందరు సభ్యులు ప్రయత్నిస్తున్నారు. మా కుటుంబంలో ఏ రోజూ, చిన్న సమస్య కూడా ఎప్పుడూ తలెత్తలేదు. అది అందరికీ తెలిసిన విషయమే. ఇంత పెద్ద కుటుంబమయినా ఎన్.టి.రామారావుగారు ఎన్నో సెంటిమెంట్స్‌తో కుటుంబ సభ్యులందరినీ కలుస్తూ ఉండేవారు.

ఆ విధంగా కలిసిన రోజున వారెంతో ఆనందంగా ఉండేవారు, మనది ఒక పెద్ద కుటుంబం, మనం అందరం కలిసిమెలిసి ఉండాలి. మీరందరూ ఒకరికి ఒకరు తోడుగా ఉండాలి అంటూ వారు చాలాసార్లు చెప్పారు. అటువంటి మహోన్నత వ్యక్తి కుటుంబానికి దూరమయ్యారు అంటే ఎందుకు అనేది ఆలోచించాలి. ఆయన ఎప్పుడు దూరమయ్యారంటే ఒకే ఒక వ్యక్తి ఆయన జీవితంలో ఎంటరైనప్పుడు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటే మనం డిసిప్లిన్‌తో వారికి నివాళులు అర్పించవలసిన అవసరం ఉంది. ఈనాడు బయట, లోపల ఏమి మాట్లాడుతున్నారో మనం చూస్తున్నాము. ఆ విషయాలు నేను మాట్లాడదలచుకోలేదు. ఆయన ప్రతిపక్ష నాయకులుగా ఈ హౌజ్‌లో 1991లో రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు, రాష్ట్రంలో నిరసన తెలపడం, ఆనాడు జరిగిన విధ్వంసకాండకు ఏ విధంగా నిరసన తెలిపారో అందరికీ తెలుసు. చుండూరులోని హరిజనుల విషయంలో ఆయన ప్రొటెస్ట్ చేయడం, చిలకలూరిపేట రైతులపైన కాల్పులు జరిపినప్పుడు, ఆయన పర్సనల్‌గా వెళ్లి వారికి సంతాపం తెలపడం జరిగింది. పాత బస్తీలో మత కలహాలు చెలరేగితే ఒక రోజు నిరసన చేయడం జరిగింది. ఈ విధంగా ప్రజా సమస్యలు వచ్చినప్పుడు మొదటగా స్పందించిన వ్యక్తి ఎన్.టి.రామారావుగారే. ఆయన జీవితం మనందరికీ

ఆదర్శం కావాలి. ఏ ఆశయాలకోసం ఎన్.టి.రామారావుగారు తెలుగుదేశం పార్టీ పెట్టారో ఆ ఆశయాల కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా తప్పకుండా త్రికరణశుద్ధిగా ఆయన ఆశయాలు పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను.

ఒకసారి ఆలోచిస్తే మనసుకి బాధ అనిపిస్తుంది. ఒక ఉన్నత వ్యక్తి ఆశయాల గురించి మాట్లాడుతున్నప్పుడు, వారంతా నా గురించి ఎన్ని మాట్లాడినా నేను కడుపులో దిగమింగుతున్నాను. ఇప్పుడు మీరు నవ్వుతున్నారు. మీలాంటి వాళ్లు ప్రొవోక్ చేసినా నేను ప్రొవోక్ కాను. తీర్పు ప్రజలే చెపుతారు. శేషగిరిరావుగారు అన్నట్లు ఈ రోజు గొడవ నేను చేస్తున్నానో, వారు చేస్తున్నారో రాష్ట్ర ప్రజలే తెలుసుకోవాల్సి ఉన్నది. రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఆయన రాజీలేని పోరాటం చేశారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క ఆశయాల సాధనకై నేను పనిచేస్తానని తెలియజేస్తున్నాను. వారికి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.



పదవులకు వన్నె తెచ్చిన నేత

మాజీ రాష్ట్రపతి డా॥ నీలం సంజీవరెడ్డి గారి మృతికి సంతాపం

16 జూలై, 1996

Sri N. Chandrababu Naidu: I beg to move "This House places on record its deep sense of sorrow at the demise of Dr. Neelam Sanjeeva Reddy, former President of India, Veteran Freedom Fighter, an able administrater and conveys its deep sense of sympathy to the members of the bereaved family అధ్యక్షా, శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జూన్ ఒకటవ తారీఖున రాత్రి 7.50 గంటలకు బెంగుళూరులో మరణించడం జరిగింది. ఆ వార్త రాష్ట్ర ప్రజలందరినీ కలవరపరిచింది. మహానాయకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. మన రాష్ట్రం నుంచి మొదటిసారిగా అత్యున్నతమైన స్థానాన్ని అలంకరించిన తెలుగుబిడ్డ ఆయన. మే 13, 1913లో అనంతపురం జిల్లాలోని ఇల్లూరు గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించిన సంజీవరెడ్డి గారు నమ్మిన సిద్ధాంతాల కోసం అంకిత భావంతో పనిచేశారు. మన దేశానికి 6వ రాష్ట్రపతిగా, రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా వారు ఎన్నికయ్యారు. మన నాగార్జునసాగర్ డ్యామ్, శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాలువ, వంశధార ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టు, రామగుండం, ఇలాంటివి ఎన్నో ప్రాజెక్టులు ఆయన ప్రారంభించారు.

గ్రామ స్థాయి నుంచి రాజకీయ జీవితం ప్రారంభించి రాష్ట్రపతి పదవిని అలంకరించిన వ్యక్తిగా ఆయన జీవితం మనందరికి ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థను స్థాపించి, దానికి జీవంపోసి, స్ట్రెంగ్దెన్ చేసిన ఘనత కూడా ఆయనదే. తిరుపతి యూనివర్శిటి, అనంతపూర్ ఇంజనీరింగ్ కాలేజి ఆయన కాలంలోనే ప్రారంభించబడ్డాయి. 1931లో దేశ రాజకీయాలలోకి వచ్చిన శ్రీ సంజీవరెడ్డిగారు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, లోకసభ స్పీకర్‌గా, దేశ అధ్యక్షునిగా పనిచేశారు. కాంగ్రెస్ వాదిగా యూత్ కాంగ్రెస్‌లో పనిచేసి, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, ఆ రోజు కాంగ్రెస్ పార్టీతో విభేదించి, జనతా పార్టీలో చేరటం జరిగింది. ఒక మంచి రాజకీయ నాయకుడ్ని కోల్పోవడం జరిగింది. మన రాష్ట్రానికి వన్నె తెచ్చిన వ్యక్తి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు. నిరాడంబరుడు, దేశభక్తిగల నాయకుడు చనిపోయిన సందర్భంలో బాధతో నేను వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తున్నాను. శ్రీ సంజీవరెడ్డిగారి గురించి మన జాతి మరవ కూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. హైదరాబాద్‌లో డా. సంజీవరెడ్డి గారి కోసం మ్యూజియం ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో ఒక విగ్రహం పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఢిల్లీలో కూడా ఆయన విగ్రహం పెట్టాలాని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినాము. శ్రీశైలం ప్రాజెక్టు వారి కాలంలో రావడం జరిగింది కనుక దానికి నీలం సంజీవరెడ్డి సాగర్ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం.

ఆయన పదవిలో ఉన్నప్పుడు ఢిల్లీలో కానీ హైదరాబాద్‌లో కానీ ఉండేవారు. పదవిలేనప్పుడు గ్రామంలో ఉండి వ్యవసాయం చేయించేవారు. పదవులు అన్నీ ఆయనను వెతుక్కొంటూ వచ్చాయి కానీ, ఆయన ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదు. ఆయనకు వ్యవసాయం అంటే ఇష్టం. అందుకే తాను నమ్ముకొన్న వృత్తిని ఎప్పుడూ వదిలి పెట్టలేదు. ఆయనకు రైతులపైన ఉన్న గౌరవానికి గుర్తుగా రాష్ట్రంలో ఐదుగురు మంచి రైతులను ఎన్నిక చేసి వారి పేరిట ఒక అవార్డు ఇవ్వాలని నిర్ణయించాము. ఈ రోజు సంజీవరెడ్డి గారు లేని లోటు చాలా తీవ్రమైనది. అందరం కూడా మన సానుభూతిని వారి కుటుంబానికి, బంధుమిత్రులకు తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి ఆశయాల కోసం పనిచేస్తామని చెప్పి తెలియచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.



విశిష్ట నాయకుడు, రాజకీయ నీతిజ్ఞులు

మాజీ ముఖ్యమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి గారి మృతికి సంతాపం

09 డిసెంబర్, 1996

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లోని చాలామందికి ఆయనతో పరిచయం ఉంది. ఒక విధంగా చెప్పాలంటే మన రాష్ట్రం ఒక మహా నాయకుడిని పోగొట్టుకుంది. మన రాష్ట్రానికి, దేశానికి ఎనలేని సేవ చేసిన మహావ్యక్తిని మనం కోల్పోయాం. వీరు సుమారు ఐదు దశాబ్దాలపాటు రాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంటూ అనేక కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా, తనదైన బాణీలో రాజకీయాలు నడిపిన వ్యక్తి. వీరు 1919, జనవరి 13న రంగారెడ్డి జిల్లాలోని పెద్దమంగళారం గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుండి రాజకీయాల పట్ల ఎంతో ఆసక్తితో ఉండేవారు. ఉస్మానియా యూనివర్సిటీలో యంబిబిఎస్ డిగ్రీలో వీరు డిస్టింక్షన్‌లో పాస్ అయినారు. తదుపరి వారు డాక్టర్‌గా ప్రాక్టీస్ పెట్టారు.

నిజాం కాలంలో చెన్నారెడ్డి గారి పైన ఒత్తిడి వచ్చినప్పుడు, ప్రాక్టీస్ వదులుకొని రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్‌లో భాగంగా వున్న ఆంధ్ర మహాసభ ద్వారా ఆయన క్రియాశీల రాజకీయాలల్లోకి వచ్చి 27 సంవత్సరాల వయస్సులోనే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు. అటు స్వాతంత్ర సమరంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. ఇంతేకాకుండా నిజాం

వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్రవహించారు. కేవలం 31 సంవత్సరల వయస్సులో చెన్నారెడ్డిగారు ప్రొవిజనల్ పార్లమెంట్‌లో సెలెక్ట్ కావడం, పార్లమెంట్ మెంబర్ కావడం పార్టీ విప్‌గా కూడా ఆయన పని చేయడం జరిగింది. ఆనాటి పార్లమెంటులో అతి చిన్న వయసులో మెంబర్ అయిన ఘనత వారిది. 1952నాటి అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారిగా పోటీచేసి వారు గెలవడం జరిగింది. బూర్గుల రామకృష్ణారావుగారి క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు.

1957లో మరలా కాంగ్రెస్ సభ్యునిగా గెలిచారు. నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన క్యాబినెట్‌లోనూ పనిచేశారు. 1964లో, 1967లో కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మరల అనేక కీలక మంత్రిపదవులను వారు నిర్వహించారు. చెన్నారెడ్డిగారిని, సంజీవరెడ్డిగారిని డైరెక్టుగా రాష్ట్రకేబినెట్ నుండి కేంద్ర కేబినెట్‌కు ఇందిరాగాంధీగారు తీసుకున్న విషయం మనం మరచి పోలేము. ఈ విధంగా ఎన్నో పదవుల్లో ఆయన రాణించారు. అంతే కాకుండా 1974లో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌కు ఆయన గవర్నర్ అయినారు. ఆ తరువాత పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల గవర్నర్‌గా పని చేశారు. తమిళనాడు గవర్నరుగా చనిపోయే వరకు సేవలందించారు. 1978లో పీసీసీ ప్రెసిడెంట్ కావడం. ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఆతరువాత 1989లో మారలా పీసీసీ ప్రసిడెంట్, ముఖ్యమంత్రి అయినారు. నాకు వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను మొట్టమొదటిసారిగా ఎంఎల్ఏగా ఉన్నాను. మేము ఒకే పార్టీలో ఉన్నాము.

1989లో వారు రెండవసారి ముఖ్యమంత్రి అయినప్పుడు నేను ప్రతిపక్షంలో ఉన్నాను. ఆ సమయంలో చాలా సందర్భాల్లో మేము ఆయనను క్రిటిసైజ్ చేసినంతగా ఎవరూ క్రిటిసైజ్ చేసి ఉండరు. ఎంత క్రిటిసైజ్ చేసినా ఆయన ఒక స్టేట్స్‌మెన్‌గా, చాలా హుందాగా, ఠీవిగా సమాధానాలు ఇచ్చేవారు. వారు ట్రూ డెమోక్రాట్‌గా వ్యవహరించేవారు. మీరంతా బాగా ఫైట్ చేశారు అని సభ నుంచి బైటకు వచ్చాక చెప్పేవారు. సభ బయట అందరినీ స్నేహితులుగా ట్రీట్ చేసేవారు. చాలా ఓర్పుగా ఉండేవారు. చక్కటి స్టేట్స్‌మన్ స్పిరిట్‌తో రాజకీయాలు నడిపిన వ్యక్తి చెన్నారెడ్డిగారు. 1990-91 లో ఇదే హౌస్‌లో ఆయనపై నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టారు. వారు ఆనాడు ఈ అసెంబ్లీ ఫ్లోర్ నుండి చారిత్రాత్మకమైన స్పీచ్‌ని ఇచ్చారు. వారు సబ్జెక్ట్ విషయంలో చాలా క్షుణ్ణంగా ఉండేవారు. ఏ మీటింగ్ జరిగినా థరోగా ప్రిపేర్ కావడం, ఏ రివ్యూ జరిగినా డిటైయిల్డ్‌గా చేయడం జరిగేది. వారు ఈ రకంగా చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. వారు ఏదైనా రివ్యూ మీటింగ్ పెడితే అధికారులు చాలా భయపడి పూర్తి సన్నద్ధతతో రివ్యూకు వచ్చేవారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, రాజకీయాల్లో ఉన్నపుడు ఎన్నో గొప్ప పనులు చేశారు. 'ఇంటింటికి దీపం, ఊరూరికి బస్సు' అనేది ఆయన ఇచ్చిన స్లోగన్.

1978లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, స్థానిక సంస్థలలో ఓటింగ్ వయస్సు 21 ఉండగా దాన్ని 18 సంవత్సరాలకు తగ్గిస్తూ డిసిషన్ తీసుకున్నారు. అదే విధంగా వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక లక్షా 30 వేల ఎకరాల భూమిని, 75 వేలమంది పేదలకు పంచారు. స్వయం

ఉపాధి పథకం ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతో నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించాలనే ధ్యేయంతో సెట్విన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అంతేకాకుండా 1990లో ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా తుఫాను వచ్చినప్పుడు దాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా, ప్రపంచ బ్యాంకు నుండి రూ.730 కోట్ల రుణం తెప్పించి డ్రైనేజ్ వర్క్స్, కెనాల్ వర్క్స్, రోడ్స్ వర్క్స్ కంప్లీట్ చేశారు. అదే మాదిరిగా ఫిలిం ఇండస్ట్రీ జూబ్లీహిల్స్‌లోని ఫిలింనగర్‌కు రావాలని ఒక డెసిషన్ తీసుకొని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ హైదరాబాద్ రావడం కోసం ఎనలేని కృషి చేశారు.

ఆయన చాలా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. ఆయన 50సంII‌కు పైగానే రాజకీయాల్లో ఉన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రాజీలేని పోరాటం చేశారు. ఆయన ఇందిరాగాంధీ మంత్రి వర్గంలో ఉండగా కూడా, ఎందులోనూ రాజీ పడలేదు. అదే పార్టీలో ఉంటూ ఏవైనా భేదాలు వచ్చినప్పుడు నిర్మొహమాటంగా ఎదుర్కొన్న నేత చెన్నారెడ్డి గారు. నాకు బాగా జ్ఞాపకం.ఆయన చనిపోవడానికి ముందురోజు వారి ఇంట్లో వివాహం జరిగింది. నన్ను, తమిళనాడు ముఖ్యమంత్రి గారిని, జమ్మూకాశ్మీర్ గవర్నర్‌ను, మన గవర్నర్ గారిని వారు మధ్యాహ్న భోజనానికి పిలిచారు. ఆరోజు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ గవర్నర్ గారు 'ఎప్పుడూ కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను డీస్టెబిలైజ్ చేయకూడదు' అని అన్నారు. అందువల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని, జమ్మూ కాశ్మీర్‌లో ఎలక్షన్స్ జరగకపోవడం వల్ల సమస్యలు వచ్చాయని ఆయన చెప్పారు. దానికి చెన్నారెడ్డిగారు స్పందిస్తూ, అది నిజమని, తనను ముఖ్యమంత్రిగా ఉండగా ఎన్నోసార్లు మార్చి డిస్టెబిలైజ్ చేశారని నిర్మొహమాటంగా చెప్పారు.

నాకు ఇప్పటికీ బాగా జ్ఞాపకం. చనిపోయే ముందు రోజు ఆయన చాలా హుషారుగా ఉన్నారు. అలాంటి వ్యక్తికి ఆరోజు గుండెపోటు రావడం, ఆయనను హాస్పిటల్‌లో అడ్మిట్ చేయడం అడ్మిట్ అవుతూనే చనిపోవడం జరిగింది. ఉదయం ఫోన్లు రాగానే నేను అక్కడకు వెళ్ళాను. నేను, మన రాష్ట్ర మంత్రివర్గం వెంటనే ఆయనకు హోమేజ్ పే చేయడం జరిగింది. ఆయనపై ఉండే గౌరవంతో హాస్పిటల్ నుండి నేరుగా కేబినెట్ మంత్రులతో వారి ఇంటికి వెళ్లడం జరిగింది. ఆయనకు గవర్నమెంటు లాంఛనాలతో ఫ్యూనెరల్స్ డిక్లేర్ చేశాం. ఈనెల 12వ తేదీన ప్రభుత్వపరంగా ఆయన సంతాప సభను ఏర్పాటు చేయాలని డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఆరోజునే ప్రభుత్వం ఏమేమి చేయాలో ఆలోచించి, ఆ విధంగా చేస్తాం. ఈ రోజు వారి మృతి రాష్ట్ర రాజకీయాలకే కాకుండా, దేశ రాజకీయాలకు కూడ తీరని నష్టమని తెలియజేసుకొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.



'ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపం'

మాజీ రాష్ట్రపతి డా॥ శంకర్‌దయాళ్ శర్మగారి మృతిపట్ల సంతాపం

15 మార్చి, 2000

స్పీకర్ మేడమ్, మీ అందరికీ తెలుసు. ఈ రోజున డా॥ శంకర్ దయాళ్ శర్మగారి సంతాప తీర్మానం మీద మాట్లాడుతున్నాం. వారు, 1918వ సంవత్సరం, ఆగస్టు 19న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో, భోపాల్ సంస్థానంలోని విదిశలో, ఒక ఆయుర్వేద వైద్యులు కుటుంబంలో జన్మించారు. తండ్రి పేరు కుశీలాల్, తల్లి సుభద్ర వారి సతీమణి పేరు విమల వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. చిన్ననాటి నుండి వారికి సాహిత్యంపైన చాలా ధ్యాస ఉండేది. అలాగే సామాజిక చైతన్యం కూడా ఎక్కువే. ఇంగ్లీషు, హిందీ, సంస్కృతంలో ఎం.ఎ. చదివారు. మూడు భాషల్లో చాలా ఫ్లూయంట్‌గా మాట్లాడేవారు. ఎం.ఎ.తో బాటు ఎల్.ఎల్.ఎం.చేసి, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి కూడా చేశారు. పబ్లిక్ అడ్మిన్‌స్ట్రేషన్‌లో డిప్లొమా పొందారు. లింకన్ విశ్వవిద్యాలయం నుండి 'బార్ ఎట్ లా' తీసుకున్నారు. లింకన్ విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగంలో రీడర్‌గా పనిచేశారు. ఇండియాలోనే కాకుండా విదేశాల్లో కూడా వారు ఒక అకడమిషియన్‌గా పేరు పొందారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యం రాకమునుపు 1946-47లో భోపాల్ స్టేట్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1949లో భోపాల్ సంస్థాన విలీన సమయంలో, సుమారు నెల రోజులు జైలులో

గడిపారు. 34 సంవత్సరాల వయస్సులోనే ఆయన మధ్యప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయ్యారు. 1952-56లో రెండుసార్లు వారు ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగింది. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారని మీకు తెలియచేసుకుంటున్నాను. ఆకాలంలోనే జమీందారీ వ్యవస్థను రద్దు చేస్తూ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇక, 1956లో, మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో వారు విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. తర్వాత 1967-68లో, అక్కడ పీసీసీ అధ్యక్షులుగా పనిచేశారు. 1968లో ఏ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరీగా, 1972-74లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యకులుగా కూడా పనిచేశారు.

ఆ విధంగా జిల్లా కాంగ్రెస్ శాఖ అధ్యక్ష పదవి నుండి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేయడం జరిగింది. 1971 నుండి 1977 వరకు లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. 1974-77 మధ్య కాలంలో కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిగాను సేవలందించారు. ఆ విధంగా వారికి కేంద్రంలో కూడా ఎంతో అనుభవం ఉంది. 1984-85లో వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గాను, 1985లో పంజాబ్ రాష్ట్ర గవర్నర్‌గా, 1986-87లో మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేశారు. ఆ తర్వాత పలు రాష్ట్రాల గవర్నరుగా పనిచేస్తూ, 1987 ఆగష్టు నుండి 1992 జూలై 24 వరకు భారత ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. 1992 జూలై నుండి భారత తొమ్మిదవ రాష్ట్రపతిగా అత్యున్నతమైన స్థానాన్ని అధిష్టించారు. ఇవన్నీ చూస్తే, ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన వ్యక్తి అంచెలంచెలుగా పార్టీలో ప్రభుత్వాల్లో అత్యున్నత స్థానాన్ని అధిష్టించారు. ఇదొక అరుదైన రాజకీయ చరిత్ర. కొంత మందికి కొన్ని పదవులు మాత్రమే వస్తాయి. అయితే ఇన్ని పదవులను పొంది పెద్ద పెద్ద హోదాల్లో ప్రజలకు సేవ చేసిన ఏకైక వ్యక్తి శంకర్ దయాళ్ శర్మగారు.

ఇక, 1996లో కేంద్రంలో యు.ఎఫ్. గవర్నమెంట్ ఉన్నప్పుడు పొలిటకల్ ఇన్‌స్టెబిలిటీ ఉన్నా, వారు రాజ్యాంగ సూత్రాలకు బద్దులై ఎంతో హుందాతనంగా వ్యవహరించారు. అదే విధంగా వారు వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను చవిచూశారు. 1996లో వారి కుమార్తె గీతాంజలి, అల్లుడు లలిత్ మాకెన్‌లను టెర్రరిస్టులు హత్య చేసినపుడు ఎంతో సంయమనంతో వ్యవహరించారు. ఆ విధంగా డాక్టర్ శర్మగారు ప్రముఖ రాజనీతిజ్ఞుడు, పరిపాలనా దక్షత గలవాడు, గొప్ప తాత్వికుడు అని మీకు తెలియచేసుకొంటున్నాను. మన దేశంలో గల స్టేట్స్‌మెన్లలో ఆయన ఒకరు వారు తమ జీవితంలో నైతిక విలువల్ని, ప్రమాణాల్ని పాటించారు. నాకు ఇప్పటికే ఒక విషయం జ్ఞాపకం వస్తూ ఉంటుంది. ఆయన వైస్ ప్రెసిడెంట్‌గా, ప్రెసిడెంట్‌గా, మన రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నప్పుడు, మాజీ రాష్ట్రపతిగా తిరుపతికి రెగ్యులర్‌గా వచ్చేవారు. ఆ విధంగా వారు వెంకటేశ్వరస్వామిని అనేకసార్లు దర్శనం చేసుకున్న వ్యక్తుల్లో ప్రముఖులు అని మీకు తెలియచేసుకొంటున్నాను.

ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో వారు చూపిన విజ్ఞత గురించి ఒకసారి ఆలోచిస్తే.. 1984వ సంవత్సరంలో ఆ రోజున అంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేసినపుడు, అప్రజాస్వామికంగా తొలగించినపుడు, డా॥ శంకర్ దయాళ్ శర్మగారు ఈ రాష్ట్రానికి గవర్నర్‌గా వచ్చి, తిరిగి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన విషయాన్ని మనం ఎవరూ మరచిపోలేమని తెలియచేసుకొంటున్నాను. ఆవిధంగా డెమోక్రసీని కాపాడటం కోసం ఆ రోజున ఎన్.టి. రామారావు గారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేశారు. అ విధంగా వారికి ఈ ఆంధ్ర రాష్ట్రంతోనూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని మీకు తెలియచేసుకొంటున్నాను. ఆయన్ని ఎప్పుడు చూసినా నిగర్విగా, నిరాడంబరంగా ఉండేవారు. ఎప్పుడు చూసినా నవ్వుతూ ఉండేవారు. ఎన్ని కష్టాలను, నష్టాలను చవిచూసినా చాలా సౌమ్యంగా ఉంటూ, నవ్వుతూ మాట్లాడేవారు. న్యాయవాదిగా, జర్నలిస్టుగా, రీడర్‌గా గొప్ప నాయకుడిగా సేవలందించిన శర్మగారు 81వ ఏట 1999 డిసెంబర్, 27వ తేదీన కన్నుమూశారు. ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటు. ఈ రోజున భారత దేశ రాజకీయంరంగంలో ఒక ధృవతారను మనమందరం కోల్పోయాం. 21వ శతాబ్దానికి కొద్ది రోజులముందు వారు మననుండి వెళ్లిపోవడం దురదృష్టకరం. వారి ఆదర్శాలు, విలువలు ఈ శతాబ్దంలో, వచ్చే శతాబ్దంలోనూ మనకు ఒక నూతన ఉత్తేజాన్ని కలిగించి ముందుకు తీసుకొని వెళతాయని భావిస్తున్నాను. ఎప్పుడు ఎన్ని ఇబ్బందులు కలిగినా, కష్టాలు వచ్చినా వారు నైతిక విలువల్ని కాపాడారు. సత్సంప్రదాయాల్ని కాపాడారు. ప్రజలకు సేవ చేశారు. అలాంటి వ్యక్తి మృతిపట్ల ఈ సభ తన సానుభూతిని వ్యక్తం చేస్తున్నది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.



'గొప్ప స్నేహశీలి, ప్రజానాయకుడు'

పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీ ఎ. మాధవరెడ్డి మృతిపట్ల సంతాపం

16 మార్చి, 2000

స్పీకర్ మేడమ్, అందరికీ తెలుసు. నిన్నటివరకు ఈ అసెంబ్లీలో మంత్రిగా ఉంటూ, మన అందరితో ఎంతో సన్నిహితంగా, ఎప్పుడూ అందరితో నవ్వుతూ మాట్లాడుతూ, పాలకపక్షమే కాకుండా, ప్రతిపక్ష సభ్యులతో కూడ సన్నిహితంగా ఉంటూ, వారితో సన్నిహిత సంబంధాలు పెట్టుకొని ముందుకు పోయిన వ్యక్తి ఈరోజున మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. అలాంటి మాధవరెడ్డిగారు ఈరోజు కీర్తి శేషులు కావడం నాకెంతో బాధ కలిగిస్తున్నది. ఎందుకంటే, ఆయన ఎప్పుడూ చాలా హుందాగా వ్యవహరిస్తూ, అదే మాదిరిగా ఎప్పుడు కష్టం వచ్చినా సరే నవ్వుతూ, అందరినీ నవ్వుతూ పలకరిస్తూ, ఉండే వ్యక్తి. విరోధులకు కూడ ఆయన ఎప్పుడూ చెడు చేయలేదు. అంతేకాకుండా తాను నమ్మిన సిద్ధాంతంతో ముందుకు పోయారు. అదేవిధంగా సిద్ధాంతాలే కాకుండా, యాక్షన్‌లో కూడ చాలా ఫర్మ్‌గా ఉంటూ, నిరంతరం పనిచేయడం జరిగింది. ఈరోజు రాష్ట్ర రాజకీయ రంగంలో ఒక ప్రత్యేక ముద్రను ఆయన ఏర్పరచుకున్నారు. ఆయన ఒరవడిని చరిత్ర ఎప్పుడూ మరచిపోదని మీకు తెలియచేసుకొంటున్నాను. ఆయన జీవిత విశేషాలను చూస్తే మాధవరెడ్డి గారు 1949 మే 1న నల్గొండ జిల్లా భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో

తన తల్లిదండ్రులకు ఏడవ సంతానంగా పుట్టారు. తండ్రి ఎలిమినేటి నరసారెడ్డి, తల్లి లక్ష్మమ్మ, ప్రాథమిక విద్యను వడపర్తి గ్రామంలో పూర్తి చేశారు. భువనగిరిలో హైస్కూల్, ఇంటర్మీడియేట్ విద్యను అభ్యసించారు. తరువాత హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి గవర్నమెంట్ ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా స్వశక్తి మీద బ్రతకాలనే ఆలోచనతో ఒక ఫెర్టిలైజర్ షాప్, ట్రాక్టర్, బోర్‌వెల్‌ను బ్యాంకు నుండి తీసుకొన్న లోన్ ద్వారా కొనుగోలు చేసి జీవితంలో సెటిల్ అయ్యారు. 1981లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గ్రామస్థుల ప్రోత్సాహంతో వడపర్తి గ్రామానికి ఏకగ్రీవంగా యంగ్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆ వెంటనే భువనగిరి సమితికి జరిగిన ఎన్నికల్లో సమితి ప్రెసిడెంటుగా కూడా ఎన్నికయ్యారు. ఆవిధంగా అప్పటి నుండి ఆయన రాజకీయాల్లో ముందుకు పోయారు. ఆ విద్యార్థి దశ నుండే క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశించి రాణించారు. ఆ తరువాత 1983లో తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985లో భువనగిరి శాసనసభ నియోజకవర్గం నుండి తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికై ఈ అసెంబ్లీలో అడుగు పెట్టారు.

ఆరోజు నుండి అంటే 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో ప్రతిసారి ఎన్నికవుతూ వచ్చారు. 1989లో ఆయన పట్టుదల, కార్యదక్షతను చూసిన తరువాత, ఇతను ప్రజలకు బాగా సేవ చేయగలరన్న అభిప్రాయంతో ఎన్.టి. రామారావుగారి క్యాబినెట్‌లో హోమ్ మంత్రి పదవిని ఇవ్వడం జరిగింది. 1989-94 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీగా కూడ మాధవరెడ్డి గారు పనిచేశారు. 1989 ఎన్నికల్లో 25 వేలు, 1994 ఎన్నికల్లో 45 వేలు, మెజారిటీ సాధించారు. 1995నుండి మళ్లీ హోమ్ మినిస్టర్ పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. 1999 ఎన్నికల్లో పంచాయితీరాజ్ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలనే ఒక డిటర్మినేషన్ ముందుకు వెళ్లినటువంటి రాజకీయ నాయకుల్లో మాధవరెడ్డిగారు ఒకరు. 'రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉంటే తప్ప ఈ రోజు అభివృద్ధి సాధ్యం కాదు. పేదరిక నిర్మూలన చేయలేము' అని ఆయన పదే పదే అనేవారు.

ఆయన పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా పదవి చేపట్టిన తరువాత పంచాయితీ రాజ్ ఇనిస్టిట్యూషన్స్ బలోపేతానికి ఎన్నో చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న అయిదు అంచెల పంచాయితీ వ్యవస్థ వల్ల డూప్లికేషన్ వస్తున్నదని, కాబట్టి తిరిగి మూడంచెల పంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పి, అన్ని ప్రతిపక్ష పార్టీల వారితో మాట్లాడి ఇదే అసెంబ్లీలో పోయిన సెషన్లో ఒక తీర్మానం పాస్ చేయించారు. ఢిల్లీలో కూడా అన్ని ప్రతిపక్ష పార్టీ ఎం.పి.లతో మాట్లాడి, అందుకు ప్రయత్నం చేయడం జరిగింది. అయితే కేంద్రంలో కొంత డిలే జరిగింది. ఏ విధంగా అయినా సరే త్రీ-టైర్ స్ట్రక్చర్‌ను పునరుద్ధరిస్తేనే ఈ రాష్ట్రానికి బాగుంటుందని భావించి ప్రయత్నించడం జరిగింది. అయితే అది అమలులోకి రాకముందే వారు చనిపోవడం ఎంతో బాధాకరం. నేను, మాధవరెడ్డి గారు చాలా సన్నిహితంగా పనిచేశాం. నాకు సహచరుడిగా పనిచేశాడు. నేను, ఆయన జనరల్ సెక్రటరీలుగా పనిచేశాం. ఎంతో ఉత్సాహంగా ఉండేవారు. పార్టీ కానీ, గవర్నమెంట్‌గానీ ఏ పని చెప్పినా దానిని చిత్తశుద్ధితో అమలుచేశారు. మొన్నటి

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నేను, ఆయన సూర్యాపేటలో కలిసి తిరిగాం. ఆ తరువాత ఆయన అక్కడి నుండి నల్గొండకు వెళ్లగా, నేను వైజాగ్ వెళ్లి తిరిగి హైదరాబాద్ వచ్చాను. రాత్రి 11 గంటలకు డి.జి.పి. నాకు ఫోన్ చేసి మాధవరెడ్డి గారిని బాంబు బ్లాస్ట్ చేసి హత్య చేశారని చెప్పడం జరిగింది. అయిదు నిమిషాల వరకు నాకు ఏమీ అర్థం కాలేదు. ఎందుకంటే అంతకుముందు రోజు వరకు ఇద్దరం సూర్యాపేటలో కలసి ప్రచారం చేశాం. క్యాబినెట్ మీటింగ్ కానీ, బయట గానీ ఆయన చాలా స్పష్టంగా మాట్లాడేవారు. నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడాలని, పేదవాడికి న్యాయం చేయాలని, పేదరిక నిర్మూలన చేయాలని, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఆయన తరచూ చెప్పేవారు. ఇవన్నీ చేయాలంటే, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉంటే తప్ప అది సాధ్యం కాదని, ప్రజాప్రతినిధులు గ్రామాలకు పోకపోతే, అధికార యంత్రాంగం పోకపోతే, అభివృద్ధి చేయలేమని ప్రతి క్యాబినెట్‌లో చెప్పేవారు. ఏవయితే లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నాయో, అది ఎక్స్‌ట్రీమిస్ట్‌ల సమస్య కావచ్చు, ఫ్యాక్షన్ పాలిటిక్స్ కావచ్చు, కమ్యూనల్ పాలిటిక్స్ కావచ్చు, లేకపోతే రౌడీయిజం కావచ్చు, వాటన్నింటినీ నిర్దాక్షిణ్యంగా అణచి వేయవలసిన అవసరం ఉందని, వారు నిరంతరం చెప్పేవారని తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా చాలా సందర్భాల్లో క్యాబినెట్ మీటింగుల్లో మిగతా మంత్రులు మాట్లాడకపోతే, 'ఎందుకు భయపడతారు? మనం నమ్మిన సిద్ధాంతాలు అమలుపరచడంలో భయపడవలసిన అవసరం లేదు' అని గట్టిగా మాట్లాడాలని మిగతా మినిస్టర్స్‌కు చెప్పిన సందర్భాలు నా జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను. ఆ విధంగా రాష్ట్ర భద్రత కోసం తన ప్రాణాలను సహితం లెక్కపెట్టకుండా ముందుకు పోయారు. నాకు అనిపిస్తున్నది. ఈ రాష్ట్రంలో శాంతిని పెంపొందించడం కోసం ఆయన బలయ్యారు. ఇది అరుదైన సంఘటన. ఎవరు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా, ఫైనల్‌గా లైఫ్ త్రెట్ ఉందంటే వెనుకంజ వేస్తారు. కానీ, మాధవరెడ్డి ఎప్పుడూ భయపడకుండా ముందుకు పోయారు. ఆయన్ని హోమ్ మినిస్టర్ పదవి నుండి తప్పించి, పంచాయితీరాజ్ శాఖ అప్పగించినా, హోమ్ మినిస్టర్‌గా ఉండగా ఇచ్చిన సెక్యూరిటినే పెట్టాం. అయినా ఈ సంఘటన జరిగింది. చాలా బాధాకరమైనది. నేను అక్కడి సంఘటనను ప్రత్యక్షంగా చూశాను. ఆ అప్రోచ్ రోడ్డును చూశాను. ఏ విధంగా అక్కడ మందుపాతరలు పెట్టి, మాధవరెడ్డిని హత్య చేసిందీ తెలుసుకున్నారు.

ఈ రోజు రాష్ట్రంలోని తీవ్రవాదులు కూడ ఆలోచించుకోవాలి. ఈ విధంగా మంచి వ్యక్తులను పొట్టన పెట్టుకుంటూ పోతే మరి మనం ఏ విధంగా అభివృద్ధి చేసుకోగలుగుతాము? తుపాకులతో రాజ్యం తేవాలని తీవ్రవాదులు అంటున్నారు. ఇది సాధ్యమా? అని నేనడుగుతున్నాను. ఎందుకు ఈ విధంగా అలోచిస్తున్నారు? ఈరోజు పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ఈరోజు భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇటువంటి ప్రజాస్వామిక దేశంలో తీవ్రవాదులు లా అండ్ ఆర్డర్ సమస్యలను క్రియేట్ చేస్తూ వెపన్స్, గన్స్‌తో రాజ్యం తెస్తామంటున్నారు. కానీ, అది సాధ్యం కాదు. ప్రభుత్వపరంగా చాలాసార్లు అపీల్ చేశాం. ఇది వద్దు. మెయిన్ స్ట్రీమ్‌లోకి రండి, అశాంతిని క్రియేట్ చేయకండి అని. వెనుకబడిన ప్రాంతాలలో ఇలాంటి సమస్యలు

వస్తున్నాయి. ఇందువల్ల అడ్మినిస్ట్రేషన్‌కు పోలేకపోతున్నాము. ప్రజాప్రతినిధులు ఫ్రీగా తిరగలేకపోతున్నారు. అందువల్ల అభివృద్ధి కుంటుపడుతోంది.

ఈ ఘాతుకాన్ని ఏ ఎక్స్‌ట్రీమిస్టులైతే చేశారో దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను, గర్హిస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేస్తున్నారు. ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. ఆ విధంగా ముందుకు పోవాలి గానీ తుపాకులతో అభివృద్ధి వస్తుందని, రాజ్యం వస్తుందని అనుకోవడం భ్రమ. ఇది చాలా బాధాకరం. ఈ రోజు కొన్ని ప్రాంతాలలో మన రాష్ట్రంలో కొంతమంది పోలీసు ఆఫీసర్స్‌ను, మంచి రాజకీయ నాయకులను, ఎవరైతే వారికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారో వారిని చంపారు. ఆ విధంగా అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ఏది ఏమయినప్పటికీ సభాముఖంగా మనందరం అలోచించాల్సిన అవసరం ఉంది. ఈరోజు మనం ఎందువల్ల శాంతిభద్రతలను, అభివృద్ధిని ఇవ్వలేకపోతున్నాం? మరి ఏ విధంగా మనం ముందుకు పోవాలో అనేది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. బాధ్యతతో ఆలోచించి అందరమూ కలిసి పనిచేసి ఈ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పవలసిన బాధ్యత మన మీద ఉంది.

మాధవరెడ్డి గారు ఒక సుప్రీం శాక్రిఫైస్ చేశారు. జీవితానికి 'త్రెట్' ఉందని తెలిసినప్పటికీ, నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడి, శాంతిని ప్రమోట్ చేయడంలో తన జీవితాన్ని పోగొట్టుకున్నారు. అలాంటి మంచి వ్యక్తిని తిరిగి తెచ్చుకోలేము. తిరిగి రాడు. కానీ ఆయన ఏ స్ఫూర్తితో పని చేశారో, ఏ విలువల కొరకు పోరాడారో తెలుసుకుని వాటితో మనం ముందుకు పోవాలి. వారి మరణం ఎంతో బాధాకరమైన సంఘటన. మొన్నటి సమావేశాల్లో నా ప్రక్కన కూర్చుని, నవ్వుతూ మాట్లాడిన వ్యక్తి. ఎవరేమి అడిగినా నవ్వుతూ, హుందాగా సమాధానం చెప్పే అటువంటి వ్యక్తిని కోల్పోవడం ఈ రాష్ట్రానికి, జిల్లాకు చాలా తీవ్రమైన లోటు. వారికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరికీ పెళ్లిళ్లు చేశారు. కుమారుడు చదువుకుంటున్నారు. భార్య చాలా బాధపడే పరిస్థితి. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను. మాధవరెడ్డిగారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ.. ఈ రోజు మనందరం ఆలోచించి, శాంతిభద్రతలను ఏ విధంగా ప్రమోట్ చేసుకుని ముందుకు పోవాలో ఆ విధంగా విలువలతో ముందుకు పోవాలని కోరుకుంటూ బాధాకరమైన మనస్సుతో ఈరోజు వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసుకుంటూ మాధవరెడ్డిగారికి నివాళులు అర్పిస్తున్నాను.



'పేదప్రజల కోసం పాటుపడ్డారు'

గౌరవ సభ్యులు శ్రీ పి. ఇంద్రారెడ్డి గారి మృతికి సంతాపం

09 ఆగస్టు, 2000

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా! రాష్ట్ర మాజీ మంత్రి, చేవెళ్ల శాసన సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ శాసన సభా పక్ష కార్యదర్శి పి.ఇంద్రారెడ్డిగారు ఈ సంవత్సరం ఏప్రిల్ 21వ తారీఖు రాత్రి ఒక మీటింగు చూసుకుని షాద్‌నగర్ నుండి కారులో వస్తూ ఉండగా హైదరాబాద్ దగ్గరలో రంగారెడ్డి జిల్లా పాలమాకుల గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. దానికి ఆ కుటుంబ సభ్యులకు నేను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఇంద్రారెడ్డిగారు 1956వ సంవత్సరం అక్టోబర్ 4వ తేదీన రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మండల పరిధిలో ఉన్న కౌకుంట్ల గ్రామంలో జన్మించారు. 1978వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎ. పూర్తి చేశారు. 1981వ సంవత్సరంలో న్యాయశాస్త్ర విద్యను కూడా అభ్యసించారు. అదే మాదిరిగా 1981వ సంవత్సరంలో కౌకుంట్ల గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఎన్నికవ్వడం జరిగింది.

ఆ తరువాత ఆయన లోక్‌దళ్‌లో కొన్ని రోజులు యాక్టివ్‌గా ఉంటూ తరువాత 1985వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో చేరి మధ్యంతర ఎన్నికలలో తొలిసారిగా శాసన సభ్యుడు అయ్యారు. తరువాత 1989, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలిచారు.

అటు పిమ్మట 1999వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేవెళ్ల నియోజక వర్గం నుంచి ఎన్నిక కానడం జరిగింది. 1985వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు పాఠశాల విద్యాశాఖా మంత్రిగా, కార్మిక, ఉపాధి శాఖామంత్రిగా పని చేశారు. అదే మాదిరిగా 1994వ సంవత్సరంలో హోమ్ శాఖా మాత్యులుగా పని చేయడం జరిగింది. 1999వ సంవత్సరం నుంచి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శిగా కూడా ఉన్నారు. ఆ విధంగా వారు నాకు బాగా పరిచయము, అందరం కలిసి పని చేశాము. ఏ కార్యక్రమాలలో అయినా చాల చురుకుగా పని చేసే వ్యక్తి ఇంద్రారెడ్డిగారు. చాలా చొరవగా కూడా ఉండేవారు. ఏ పని అనుకున్నా అది సాధించే వరకు నిద్ర పోకుండా పని చేసేవారు.

రంగారెడ్డి జిల్లాలో నాకు ఒక అనుభవం ఉన్నది. జిల్లా పరిషత్ ఎన్నికలలో ప్రస్తుత హోమ్ మంత్రిగారు, అప్పుడు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కంటెస్ట్ చేశారు. ఆ ఎన్నికల సమయంలో ఇంద్రారెడ్డి కాలు ఫ్రాక్చర్ అయి చాలా బాధలో ఉన్నా నాతో కలిసి అన్ని మండల హెడ్ క్వార్టర్స్‌లోని గ్రామ, గ్రామానికి తిరిగిన వ్యక్తి అని తెలియజేసుకుంటున్నాను. ఏదయినా ఒక పనిని సాధించాలనుకుంటే, దానికి ఎలాంటి అడ్డంకులు వచ్చినా సాధించాలనే డిటర్మినేషన్‌తో ముందుకు వెళ్లే వ్యక్తి. ఆ విధంగా పార్టీ మీటింగులలోనే గాకుండా చాలాసార్లు కలిసి పని చేశాము. ఆ విధంగా అన్ని కార్యక్రమాలలో కూడా చాలా చురుకుగా పని చేసి ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాకు, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని తెలియజేసుకుంటున్నాను. రూలింగ్‌లో ఉన్నా, అపోజిషన్లో ఉన్నా తాను నమ్మిన సిద్ధాంతం కోసమే గాకుండా, పేద ప్రజల యొక్క అభివృద్ధి కోసం నిరంతరం పని చేయడం జరిగింది. అలాంటి వ్యక్తి అతి చిన్న వయస్సులో 45 సంవత్సరాలకే హఠాత్తుగా మరణించడం మనందరికి బాధాకరం. రాష్ట్రానికి తీరని లోటు. వారు చేసిన సేవలను ఎప్పటికీ మరచిపోలేము. వారు ఎప్పుడు అసెంబ్లీకి వచ్చినా చాలా హుషారుగా నవ్వుతూ అందరితో కలుపుగోలుగా మాట్లాడుతూ ఉండేవారు. అలాంటి వ్యక్తి ఈ అసెంబ్లీలో మనకు లేకుండా పోవడం చాలా బాధాకరం. వారి సతీమణి ఎంఎల్ఏ అయ్యారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.



అందరితో 'పెద్దాయన'గా కొనియాడబడ్డారు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి మృతికి సంతాపం

19 డిసెంబర్, 2001

శ్రీ ఎన్, చంద్రబాబునాయుడు: అధ్యక్షా, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు కర్నూలు జిల్లా లద్దగిరిలో 1920వ సంవత్సరం, ఆగస్టు 16వతేదీన జన్మించారు. ఆయన తండ్రి పెదనాగిరెడ్డి గారు. ఆయన సామాన్య రైతు. విజయభాస్కరరెడ్డి గారు చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో బి.టి. కాలేజీలో బి.ఎ. చదివి, అనంతరం మద్రాసు లా కాలేజీ నుండి బి.ఎల్. పట్టా పొందారు. విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. 'క్విట్ ఇండియా ఉద్యమం'లో కూడా పాల్గొన్నారు. కాలేజీలో ఉన్నప్పుడు హాకీ, ఫుట్‌బాల్ జట్లలకు కెప్టెన్‌గా కూడా ఉన్నారు. బి.ఎల్. పట్టా పొందిన పిమ్మట, ఆయన కొంత కాలం న్యాయవాదిగా కూడా పనిచేశారు. 1950వ సంవత్సరములో శ్యామలాదేవిని వివాహము చేసుకొన్నారు.

ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. 1955వ సంవత్సరంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు. 1959 నుంచి 1967 వరకు కర్నూలు జిల్లా షరిషత్ అధ్యక్షులుగా, 1967 నుంచి 1972 వరకు రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు. 1967 నుంచి 1971 మధ్య కాలంలో బ్రహ్మానందరెడ్డి గారి

మంత్రివర్గములో మొట్టమొదటిసారిగా సహకార శాఖ మంత్రిగా, కొంత కాలం ఆర్థిక, వాణిజ్య శాఖల మంత్రిగా పనిచేశారు. 1977,80,89,91,96, మరియు 1998వ సంవత్సరాల్లో ఆరు పర్యాయాలు కర్నూలు నియోజకవర్గం నుంచి లోక్‌సభకి ఎన్నికైనారు. 1982-83 మరియు 1992-94వ సంవత్సరాల మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పనిచేశారు. 1983-84 మధ్య కాలంలో కేంద్ర మంత్రివర్గములో షిప్పింగ్, రవాణా, పరిశ్రమలు, కంపెనీ అఫైర్స్ శాఖల మంత్రిగా పనిచేయడం జరిగింది. 1991-92వ సంవత్సరంలో పి.వి.నరసింహారావు గారి మంత్రి వర్గంలో లా అండ్ జస్టిస్, కంపెనీ అఫైర్స్ మంత్రిగా పనిచేయడం జరిగింది. సుమారు నాలుగున్నర దశాబ్దాల కాలంలో అనేక సభా సంఘాల సభ్యునిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, కేంద్ర పౌర విమానయాన శాఖ సంప్రదింపుల సంఘం సభ్యునిగా పనిచేశారు.

కోట్ల విజయభాస్కరరెడ్డి గారికి పుస్తకాలు చదవడం, క్రీడలు అంటే ఎంతో ఆసక్తి. ఆయన స్వతహాగా శాంతముగా, మృదుభాషిగా పేరొందారు. జీవితంలో ఎన్నో పదవులు లభించినా, నిరాడంబరులుగా ఉండి, మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకొన్నారు. అందరిచేత 'పెద్దమనిషిగా', 'పెద్దాయన'గా గుర్తించబడ్డారు. అటువంటి సీనియర్ నాయకుణ్ణి పోగొట్టుకోవడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోడానికి గాను, హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే బొటానికల్ గార్డెన్‌కి, కోట్ల విజయభాస్కరరెడ్డి గారి పేరును పెట్టాలని, అక్కడే ఆయన స్టాచ్యూని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. కర్నూలు జిల్లా తుంగభద్రానదీ తీరంలో, కిసాన్‌ఘాట్ వద్ద మంచి గార్డెన్స్‌ని తయారుచేసి, శాశ్వతముగా ఆయన పేరు గుర్తుండేట్లు చేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. యూసుఫ్‌గూడాలో నిర్మించబోయే కొత్త హాకీ స్టేడియంకి ఆయన పేరు పెడుతున్నామని మీకు తెలియజేస్తున్నాను. కోట్ల విజయభాస్కరరెడ్డి గారితో నాకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. అటువంటి మంచి వ్యక్తి చనిపోయినందుకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆశిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.



'కోనసీమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు'

గౌరవ లోక్‌సభ స్పీకర్ శ్రీ గంటి మోహనచంద్ర బాలయోగి గారి మృతికి సంతాపం

04 మార్చి, 2002

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నిన్న చాలా దుర్దినం. విధి వక్రీకరించి ఎంతో ఆప్తుడుగా అందరితో సన్నిహితంగా, అజాత శత్రువుగా మెలిగే బాలయోగి ఈరోజు మన మధ్యన లేరు. ఆయన చివరి క్షణాల్లో కూడా పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, ద్వారకా తిరుమల, భీమవరం, తణుకు ప్రాంతాలలోని ప్రజల మధ్యన ఉండడం పబ్లిక్ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల కోరిక మేరకు అక్కడే నైట్ హాల్ట్ చేయడం జరిగింది. మామూలుగా నిర్ణయించిన కార్యక్రమం మేరకు ఆయన నిడదవోలు నుండి రాత్రి రైలులో బయలుదేరి హైదరాబాద్ రావలసి ఉంది. కానీ అక్కడ ఉండే ఆర్గనైజర్స్ ఆ రాత్రికి అక్కడే ఉండమని, మరుసటి రోజు ఉదయం హెలికాప్టర్‌లో వెళ్లమని వేడుకుంటే కాదనలేక తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకొని అక్కడే ఉండిపోవడం జరిగింది. ఈ సంఘటన జరిగిన సమయంలో నేను పార్టీ ఆఫీసులో ఉన్నాను. నాకు ఉదయం 8.45 తొమ్మిది గంటల సమయంలో విద్యాధరరావు గారు ముందుగా సెక్యూరిటీ అఫీసుకు ఫోన్ చేసి మూడు హెలికాప్టర్లు అక్కడ నుండి బయలుదేరి వెళ్లాయని అందులో ఒకటి క్రాష్ అయ్యిందని, అది బాలయోగి గారిదో కాదో తెలియదని, ఆ విషయం కన్ఫర్మ్ చేసుకోవడానికి డి.ఐ.జి. వెళ్లారని, ఆయన నుండి సమాచారం అందిన వెంటనే మళ్లీ ఫోన్ చేస్తానని చెప్పటం జరిగింది. నేను

మీటింగ్‌లో ఉండగా ఈ సమాచారం తెలిసిన వెంటనే మీటింగ్‌ను అర్ధాంతరంగా ముగించి, ఇంటికి వెళ్లి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది. ఈ లోపున డి.ఐ.జి. అక్కడికి వెళ్లి పరిస్థితిని స్వయంగా గమనించి బాలయోగి గారు, వారి అడిషనల్ పి.ఎస్. మరియు పైలట్ చనిపోవడం జరిగిందని నిర్ధారించడం జరిగింది. ఉదయం ఏడు గంటల నలభై అయిదు నిమిషాల ప్రాంతంలో ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరడం జరిగింది. అక్కడున్న వారు చెప్పిన సమాచారం మేరకు పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఆ హెలికాప్టర్ కొల్లేరు లేక్ ప్రాంతంలో ఉన్నప్పుడు ఇంజిన్ ట్రబుల్ ఇవ్వడం వల్ల హెలికాప్టర్ షేక్ కావడం, దానిని కంట్రోల్ చేయలేని పరిస్థితుల్లో పైలట్ హెలికాప్టర్‌ను అక్కడ ల్యాండ్ చేయాలని చూస్తే అక్కడ వాటర్ ఉండడం మూలంగా చేపల చెరువు గట్టు మీద ల్యాండ్ చేయడానికి ప్రయత్నించడం ఆ ప్రయత్నంలో అది అక్కడున్న ఒక చెట్టుకు గుద్దుకోవడం జరిగిందని ఆ సంఘటన చూసిన వారు చెప్పడం జరిగింది.

ఇదంతా కేవలం పది పదిహేను నిమిషాల వ్యవధిలోనే జరిగిపోయింది. ఘటన తరువాత ఆయన లోక్‌సభ స్పీకర్ కాబట్టి ప్రధానమంత్రికి, వైస్-ప్రెసిడెంటుకు ఈ సమాచారాన్ని అందించటం జరిగింది. యాక్సిడెంటుకు గురైన తరువాత వారిని ఒకసారి చూసినట్లయితే మల్టిపుల్ ఫ్రాక్చర్స్ కావడం జరిగింది. ఇవన్నీ చూస్తుంటే ఎప్పుడు ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితి. ఆయన లోక్‌సభ స్పీకర్‌గా పార్లమెంటు సమావేశాలు పూర్తి కాగానే హైదరాబాద్‌కు వచ్చి ఎవరు ఏ కార్యక్రమాలకు ఆహ్వానించినా కాదనకుండా పాల్గొనడం, మళ్లీ తన నియోజకవర్గంలో పర్యటించి అక్కడి కార్యక్రమాల్లో పాల్గొనడం, ఈ విధంగా ఎప్పుడూ విశ్రాంతి లేకుండా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఏ పార్టీకి చెందిన వారినైనా ఆయన ఆప్యాయంగా పలకరించేవారు. అటువంటి వ్యక్తి ఈనాడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఆయన ఎదుర్లంకలో 1951వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన గంటి గన్నయ్య, సత్యమ్మ దంపతులకు జన్మించారు. 1982 ఏప్రిల్ 16న వారికి విజయకుమారితో వివాహమయ్యింది. వారికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. మొదటి కుమార్తె ఇంటర్మీడియట్ ఫైనలియర్ చదువుతున్నది. రెండవ కుమార్తె ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఇంకొక కుమార్తె తొమ్మిదవ తరగతి, కొడుకు ఏడవ తరగతి చదువుతున్నారు. ఈ విషాద వార్తను వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడానికి ఎంతో బాధపడవలసి వచ్చింది. వారి తండ్రి గారు ఈమధ్యనే చనిపోయారు. వారి మేనమామ మరియు భార్య యొక్క తండ్రి గారు కూడా చనిపోవడం జరిగింది.

ఇంతలోనే వీరి మరణ వార్త తెలిసింది. ఇటువంటి పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులను ఏవిధంగా ఓదార్చాలో తెలియక అగమ్యగోచరంగా ఉంది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చడానికి గాను నేను ఒక గంటసేపు వారింట్లో ఉన్నాను. వారి భార్య ఇల్లు, పిల్లలు తప్ప ఎక్కువగా బయటి ప్రపంచంలోకి రావడం చాల తక్కువ. ఇటువంటి పరిస్థితులో ఆ కుటుంబ సభ్యుల పరిస్థితి చూస్తుంటే హృదయం ద్రవించుకుపోతోంది. బాలయోగి గారు పేద దళిత కుటుంబంలో పుట్టి, పట్టుదలతో చదువుకుని ఎమ్.ఎ., బి.యల్.వరకు చదువుకున్నారు. మేజిస్ట్రేట్‌గా కొద్దికాలం ఉ

ద్యోగం చేసి, దానిని వదలివేసి లాయర్‌గా ప్రాక్టీసు చేయడం జరిగింది. వారు మంచి క్రీడాకారులు కూడా. ఎంతో యాక్టివ్‌గా ఉండేవారు. 1987వ సంవత్సరంలో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమయ్యింది. 1987లో జరిగిన జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల సమయంలో తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ పదవిని రిజర్వ్ సీటుగా ప్రకటించిన సమయంలో ఆ పదవికి పోటీ చేయించడానికి వారిని రామకృష్ణుడు గారు పరిచయం చేయడం జరిగింది.

ఆ విధంగా వారిని తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ పదవికి సెలెక్ట్ చేయడం జరిగింది. 1987 నుంచి 1991 వరకూ జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా పని చేశారు. జిల్లాలో చాలా మంచి కార్యక్రమాలు చేసి, మొదటిసారిగా వచ్చినా, ఒక మంచి పేరు తెచ్చుకున్నారు. అ పదవికే హుందాతనం వచ్చింది. ఆ విధంగా జిల్లాలో కూడా చాలా ముందుకు పోవడం జరిగింది. రాజకీయంగా ఆయన భవిష్యత్తు అక్కడి నుంచే ప్రారంభం అయింది. ఆ అనుభవంతో 1991లో ఆయన 10వ లోక్‌సభ సభ్యుడిగా ఎంపిక కావడం జరిగింది. మంచి మెజారిటీతో గెలిచారు. 10వ లోక్‌సభ తరువాత మళ్లీ శాసన సభకు వస్తామంటే 1996-98లో రాష్ట్ర శాసన సభ్యుడిగా వచ్చి, విద్యాశాఖ మంత్రిగా ఉండడం కూడా జరిగింది. ఆయన ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఉండగా చాలా రిఫార్మ్స్ తెచ్చారు. జంబ్లింగ్ విధానం ఆయన టైంలోనే ప్రవేశపెట్టారు. ఒకసారి ఇంటర్ పరీక్షలలో పేపర్స్ లీక్ అయినట్లు తెలిస్తే ఆయన బాధ్యత తీసుకుని రాజీనామా చేస్తే, నేను వారించాను. 1991లో మొదటిసారిగా లోక్‌సభకు ఎన్నిక అయినారు. 1998 నుంచీ రెండవ సారి ఎంపీగా ఉన్నారు. అప్పుడే, మార్చి 24న లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 1999లో మూడవసారి ఆయన లోక్‌సభకు వచ్చారు. అక్టోబర్ 22న మళ్లీ లోకసభకు ఎంపిక అయి, స్పీకర్ అయ్యారు. 20 రోజులకు తక్కువగా 4 సంవత్సరాలు లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. ఆయన లోకసభ స్పీకర్‌గా ఎంపిక అయినప్పుడు చాలా మందికి చాలా అనుమానాలు వచ్చాయి.

ఆ రోజున తెలుగుదేశం పార్టీ నుండి స్పీకర్‌ను పెట్టాలన్నప్పుడు, ఎవరయితే బాగుంటుంది అనుకుంటూ ఉంటే ఈయన పేరు వచ్చింది. అంతకు ముందు రోజు కలిశారు. ఢిల్లీకి వెళ్లిపోయారు. అప్పటికి కూడా నిర్ణయించలేదు. ఆయన ఫ్లైట్‌లో ఉండగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. మహాజన్‌గారు, రెసిడెంట్ కమీషనర్‌గారు చెబితే ఆయన పేరు నిర్ణయించాము, అంత చిన్న వయసులో స్పీకర్‌గా పెట్టారు, చాలా మంది హేమాహేమీలయిన వారున్నారు. 5 సార్లు, 10 సార్లు ఎం.పిలయిన వారున్నారు. చాలా అనుభవం, నాలెడ్జి ఉన్న వారున్నారు. అటువంటి సమయంలో ఈయన హౌస్‌ను ఎట్లా కండక్ట్ చెయ్యగలుగుతారు? అనే అనుమానాలు వెల్లడి అయినాయి. హిందీ తెలియదని, ఎట్లా కంట్రోల్ చేస్తారనే అనుమానాలు వచ్చాయి. అయితే నాకు ప్రగాఢ విశ్వాసం ఉంది. ఈయనకు ఏ బాధ్యత ఇచ్చినా, రాత్రి పగలు కష్టపడి, ఆ పదవిలో రాణిస్తారు అనే నమ్మకంతో ఉన్నాను. మొదటిసారిగా చరిత్రలోనే స్పీకర్ అయిన దళిత వ్యక్తి. చక్కగా కార్యక్రమాలు చేస్తూ, అనుమానాలు పోగొట్టి, బ్రహ్మాండంగా పని చేశారు. పార్లమెంట్‌లో ఉండి అజాత శత్రువులాగా చాలా చక్కటి పేరు తెచ్చుకుని చక్కగా లోకసభను రన్ చేశారు. ఆ విధంగా మన రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా మంచి పేరు తెచ్చారు.

స్పీకర్‌గా ఉంటూ బిజినెస్ అడ్వయిజరీ కమిటీకి చైర్మన్‌గా, రూల్స్ కమిటీకి చైర్మన్‌గా, జనరల్ పర్పస్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. వివిధ చట్టసభలలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ స్థాయికి చైర్మన్‌గా ఉన్నారు. ఇండియన్ పార్లమెంటరీ గ్రూపుకు, నేషనల్ పార్లమెంటరీ గ్రూపుకు, నేషనల్ గ్రూప్ ఆఫ్ ఇండియన్ పార్లమెంట్ వంటి అసోసియేషన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్స్ ప్రెసిడెంట్, 1999 ఇంటర్ పార్లమెంటరీ అసోసియేషన్‌కు నాయకుడిగా ఉండి చాలా దేశాలు తిరిగారు. ఆ విధంగా చిన్న వయసులోనే చాలా పదవులు నిర్వహించారు. 1998 ఏప్రిల్‌లో నమీబియా మహాసభకు, 1995 సెప్టెంబరులో 100వ ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ మహాసభకు, అదే సంవత్సరంలో న్యూజిలాండ్‌లో కామన్వెల్త్ పార్లమెంటరీ పార్టీ మహాసభలలో, 1999 మార్చిలో బంగ్లాదేశ్‌లోని మూడవ స్పీకర్స్ అండ్ పార్లమెంటరీ మహాసభలో పాల్గొన్నారు. ఇటీవల 2001 సెప్టెంబర్‌లో ఇంటర్ పార్లమెంటరీ మహాసభలో పాల్గొన్నారు.

మన దేశ పార్లమెంటరీ వ్యవస్థను వివిధ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ మహాసభలలో ఆయన ప్రమోట్ చేయగలిగారు. అయనకున్న అడ్వాంటేజ్, చిన్న వయసు. కనుక రెస్ట్ లేకుండా, ఉంటే పార్లమెంట్‌లో లేకపోతే నియోజక వర్గంలో తిరిగేవారు. రాష్ట్రంలో ఎవరయినా పిలిస్తే వెళ్లేవారు. మొదటిసారిగా దేశంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ పెడితే, చట్ట సభలు ఎట్లా నిర్వహించాలి? అనే దానికి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. అదే విధంగా పార్లమెంటులో చూశాము. ఎథిక్స్ కమిటీ పెట్టి ఏ విధంగా వ్యాల్యూస్ పెంచాలి? రాబోయే రోజులలో ఏ విధంగా పార్లమెంటును క్రమశిక్షణతో నిర్వహించాలి? అనే దానిపై అనేక సందర్భాలలో చెప్పడమే కాకుండా కన్సెన్సెస్ తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. ఇటీవల చాలా వరకూ లోక్‌సభలో క్రమశిక్షణను కాపాడిన వ్యక్తి ఆయన. ఆ విధంగా ఆయన కొన్ని విలువలతో ముందుకు పోయే వారు. అంబేద్కర్ అనుకున్న ఆశయాల సాధనకు, ఆ ఉన్నత విలువలను సాధించాలని అనునిత్యం కృషి చేసిన వ్యక్తి ఆయన. లోక్‌సభ సెక్రెటేరియెట్‌కు చెందిన సీనియర్ అధికారిని బాలయోగిగారు మొదటిసారిగా సెక్రెటరీ జనరల్‌గా నియమించి, ఒక చరిత్ర సృష్టించారు.

అదే విధంగా రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా పని చేసుకుని ముందుకు పోయే వారు. వారు స్పీకర్‌గా ఉండడం వల్ల అక్కడి మినిస్టర్‌ను పిలిచే అవకాశం వారికి ఉండేది. నేను రాష్ట్ర సమస్యలను గురించి చెప్పడం, వినగానే వారు రెసిడెంట్ కమీషనర్‌కు, పార్లమెంటరీ పార్టీ నాయకుడికి చెబితే "ఇది మా రాష్ట్రానికి సంబంధించిన అవసరం, దీనిని చెయ్యవలసిన అవసరం ఉంది, చెయ్యాలి" అని ఒప్పించి, ఆ సమస్యలను పరిష్కరించేవారు. ఒక విధంగా వారు ఈ రాష్ట్రానికి పెద్ద ఎసెట్. ఆ విధంగా వారు ఢిల్లీలో ఉండి ఆ పనులను చేయించేవారు. అక్కడ స్పీకర్‌గా ఉండి, అందరితో బాగా ఉండేవారు కనుక వారు ఏది అడిగినా కాదనకుండా పనులు చేసేవారు. ఈ రోజున యానాం – కోటిపల్లి వద్ద బ్రిడ్జి వచ్చేందుకు వారే కారణం. రూ.137 కోట్లతో బ్రిడ్జి శాంక్షన్ అయింది. యానాం నుంచి ఎదుర్లంకకు కనెక్టివిటీ గురించి ఆలోచించి, అమలాపురం నుంచి బిజినెస్ బాగా జరుగుతుంది, మార్కెటింగ్ ప్లేస్ అని రూ.137 కోట్లతో ఈ

కార్యక్రమానికి ఫౌండేషన్ వేశారు. అందరినీ సింక్రనైజ్ చేశారు. ఒ.ఎన్.జి.సి వారిని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను, యానాం గవర్నమెంట్‌ను సింక్రనైజ్ చేసి ఈ కార్యక్రమం తెచ్చారు. ఎప్పుడు వారు మాట్లాడినా వారి వ్యక్తిగత విషయాలు ఉండేవి కాదు. నియోజక వర్గం అభివృద్ధి పనులను గురించి, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి గురించి, నైతిక విలువల గురించి మాట్లాడేవారు. ఆనాడు వరదలు వస్తే, రాత్రి పగలు పని చేసి, ఏ విధంగా ప్రజలను ఆదుకోవాలో ఆ రకంగా ఆదుకున్నారు. కోటిపల్లి రైల్వేలైన్‌కు కేంద్రాన్ని ఒప్పించారు. అది ఒక మంచి రైల్వేలైన్. దానికి కృషి చేశారు. కత్తిపూడి, కాకినాడ, ఎదుర్లంక, అమలాపురం, రాజోలు, పాలకొల్లు, గుడివాడ, మచిలీపట్నం నేషనల్ హైవేస్‌కు సంబంధించి కొంత మార్పు తెచ్చి, అందరికీ ఉపయోగపడే విధంగా చెయ్యాలని ప్రయత్నం చేశారు. ఆ జిల్లాలో కాయర్ ఇండస్ట్రీ పెట్టడానికి డబ్బు తెచ్చారు. కోకోనట్ అక్కడ బాగా వస్తుందని, దానిని ఉపయోగించి, కాయర్ ఇండస్ట్రీ డెవలప్ చేయాలని, కాటేజ్ ఇండస్ట్రీగా డెవలప్ చెయ్యాలని చెప్పి, కేంద్రం నుండి రూ. 40 కోట్లు తెచ్చారు. ఫ్యాషన్ టెక్నాలజీ కింద ఆ జిల్లాలో గార్మెంట్స్ తయారు చెయ్యడానికి కార్యక్రమాలను, దళిత కుటుంబాలకు, బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధికి కార్యక్రమాలను తీసుకువచ్చారు.

నేను కూడా వారికి చెప్పాను. 'మీరు స్పీకర్‌గా ఉన్నారు, ప్రపంచంలో చాలా మంది స్పీకర్స్ ఉంటారు, మీ కౌంటర్ పార్ట్స్ ఉంటారు, కనుక స్మాల్ టెక్నాలజీ, కాటేజ్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చెయ్యాలంటే ఆ టెక్నాలజీని తెస్తే, మన రాష్ట్రం బాగుపడుతుంది, టి.టి.డి.ఎస్ పెట్టాము, జిల్లాలలో ఎంప్లాయిమెంట్‌ను జనరేట్ చెయ్యాలని అనుకుంటున్నాము, డబ్బులు సమస్య కాదు, టెక్నాలజీ తేవడానికి కోఆపరేట్ చెయ్యండి, మీరు టూర్స్‌కు వెళ్లినప్పుడు మంత్రులను, అధికారులను పంపుతాను, అక్కడి వారందరితో మాట్లాడి, కోఆర్డినేట్ చెయ్యండి' అని చెబితే వారు చాలా సంతోషంగా 'తప్పకుండా చేస్తాను' అని చెప్పారు. ఆ కార్యక్రమాలు చేసే సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. రాజమండ్రి – సికింద్రాబాద్‌కు శతాబ్ది ఎక్స్‌ప్రెస్, విజయవాడ– కాకినాడ– విశాఖపట్నంల మధ్యన మినీ సర్వీసెస్‌ను తెచ్చారు.

అంతే గాక, రాష్ట్రంలో జరిగే కార్యక్రమాలు, జిల్లాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొన్నారు. వ్యవసాయంలో అభివృద్ధి తెచ్చి, పేదరికాన్ని అరికట్టేందుకు అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టిన వ్యక్తి. ఒక్క మాటలో చెప్పాలంటే 1987 నుంచీ ఇంత వరకూ నిరంతరం, అనునిత్యం ప్రజల కోసం ఆలోచించి, ఏ విధంగా పనులు చెయ్యాలనేదే కాకుండా, విలువలను ఏ విధంగా రాజకీయాలలో కాపాడాలని ఆలోచించిన వ్యక్తి. చిన్న వయసులోనే ఉన్నత స్థానానికి చేరుకుని, ఎంతో భవిష్యత్తు ఉన్న వ్యక్తిని మనం పోగొట్టుకున్నాము. ఒకసారి ఆలోచిస్తే, విధిని ఎవరం తప్పించుకోలేము. బాధపడడం తప్ప మరొకటి చెయ్యలేమని తెలియచేస్తున్నాను. అటువంటి గొప్ప వ్యక్తి చనిపోవడం పట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు, వారి అనుయాయులకు మనస్థైర్యం కలిగించాలని ముఖ్యంగా వారి కుటుంబ సభ్యులు ఈవిషాదం నుండి బయటపడాలని మరొకసారి కోరుతూ భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.



'ఉన్నత విలువలకు పాటుపడ్డారు'

ఉన్నత విద్యాశాఖా మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు మృతికి సంతాపం

15 జూలై, 2002

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కరణం రామచంద్రరావుగారు 1940 సంవత్సరం జూన్ 10న జన్మించారు. ఆయన జన్మస్థానం మెదక్ జిల్లాలోని కొత్తపల్లి గ్రామం. ఆయన తండ్రి కరణం రామారావు గారు. రామచంద్రరావు మెదక్‌లో బియస్‌సి వరకు చదివారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టడమే కాకుండా వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించారు. వారు 24 సంవత్సరాల వయసులోనే గ్రామీణాభివృద్ధి పట్ల శ్రద్ధ చూపుతూ, 1964లో కొత్తపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనారు. ఆయన యువకుడుగా ఉన్నప్పటి నుండి సామాజిక వికాస కార్యక్రమాల్లోను, గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమాల్లోను ఎంతో చురుకైన పాత్రను పోషించారు. ఆయన హౌస్‌లోను అందరికీ పరిచితులు, ఆయన మృదుభాషిగా, సాత్వికుడుగా ఉంటూ, నిరాడంబర జీవితాన్ని గడిపారు. గాంధీజీ ప్రబోధించిన 'శాంతి, అహింస, నిర్మాణాత్మక కృషి' వీటిని పరమావధిగా చేపట్టి అంచెలంచెలుగా వారు ఈ స్థాయికి చేరారు. ఆయన 'ఏడుపాయల దుర్గాభవాని' ట్రస్ట్ చైర్మన్‌గా, జోగిపేట వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ చైర్మన్‌గా పని చేశారు. కరణం రామచంద్రరావు గారు 1983లో నందమూరి తారక రామారావు గారి ఆశయాలకు, ఆదర్శాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరడం, మెదక్ శాసనసభ్యుడిగా ఎన్నిక కావడం జరిగింది. ఆయన యన్.టి.రామారావు

గారి ప్రభుత్వంలో 9.1.83 నుండి 16.8.84 వరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన 17.9.84 నుండి 9.3.85 వరకు సహకార శాఖ మంత్రిగా పనిచేశారు. 9.3.85 నుండి 8.2.89 వరకు, 12.2.94 నుండి 1.9.95 వరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడే మండల వ్యవస్థను తీసుకొచ్చారు. వారు ఎంతో కష్టపడి పంచాయతీరాజ్ వ్యవస్థను, ముఖ్యంగా మండలి వ్యవస్థను పటిష్టపరిచారు. 1989లో శ్రీ కరణం రామచంద్రరావుగారు ఆరు నెలలపాటు ఎపిఐడిసి చైర్మన్‌గా పనిచేశారు. 1997 నుండి 1999 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థల సమితికి చైర్మన్‌గా పనిచేశారు.

1999 అక్టోబర్ 22 నుండి ఉన్నత విద్యాశాఖ మంత్రిగా వారు పనిచేశారు. అధ్యక్షా, ఆయన విద్యా మంత్రిగా ఉన్నప్పుడు కూడా అనేక సంస్కరణలకు నాంది పలకడం జరిగింది. పరీక్షలను సకాలంలో జరపడం కోసం, యూనివర్సిటీస్‌ను అటానమస్‌గా చేయడం కోసం, వాటిని ఆర్థికంగా పరిపుష్టం చేయడం కోసం ఆయన అనేక విధాలుగా కృషి చేయడం జరిగింది. మెదక్ జిల్లా అభివృద్ధికి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆయన తనవంతు సేవలు అందించి ముందుకు పోయారు. ఆయన ఎప్పుడు ఎక్కడ మాట్లాడినా 'కాలం మారిన కొద్దీ నైతిక విలువలు పడిపోతున్నాయి. వాటిని పునరుద్ధరించడం కోసం నా ఊపిరి ఉన్నంత కాలం పాటుపడతాను. సమాజ సేవే నా లక్ష్యం. విలువలతో కూడిన రాజకీయాల కోసం పోరాడతాను' అని చెప్పడమే కాకుండా, అదే భావాలతో, ఎవరికీ హాని తలపెట్టకుండా, ప్రతిఒక్కరికి సహాయం చేస్తూ ఉండేవారు. చివరివరకు ఒక ఆదర్శ ప్రజానాయకుడుగా వారు తమ మనుగడను కొనసాగించారు. ఆయన ప్రజల మనిషి. వారు నన్ను ఎప్పుడు కలిసినా ప్రజల సమస్యలను గురించే అడిగేవారు.

వారు గత శాసనసభ సమావేశాల్లో మనతో ఉన్నారు. ఇదే అసెంబ్లీలో సమాధానం చెబుతూ, మధ్యలో అనారోగ్యంతో వారు హాస్పిటల్లో చేరారు. ఆయన మంత్రిగా ఉంటూ శాసనసభ జరిగే రోజుల్లో కూడా రాత్రింబవళ్లు టూర్స్ చేయడం, లేట్ నైట్స్ తిరగడం వల్ల వారికి జాండిస్ రావడం జరిగింది. 'అవసరమైతే మరొక రెండు రోజులు శాసనసభ సమావేశాలకు అటెండ్ అయిన తరువాత హస్పిటల్లో చేరతాను' అని వారంటే 'అలా కాదు. మీకు ఆరోగ్యం బాగాలేదు. హాస్పిటల్‌కు వెంటనే వెళ్లండి' అని వారిని హాస్పిటల్‌కు పంపడం జరిగింది. వారు హాస్పిటల్‌లో అడ్మిట్ అయినారు. నేను రెండు, మూడు సార్లు హాస్పిటల్‌కు వెళ్లాను. ఆయన జాండిస్ వల్ల రికవరీ కాలేకపోయారు. డయాబెటిస్ కారణంగా మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్ అయినాయి. జర్మనీ ఎక్విప్మెంట్ కావాలంటే రు.25 లక్షలు పెట్టి ఆ ఎక్విప్మెంట్‌ను తెప్పించాము. అయినా ఆయనను కాపాడుకోలేకపోయినాము. వారు 51 రోజులు మృత్యువుతో పోరాడి, కడకు భగవంతుని నిర్ణయానుసారం పరమపదించారు. చనిపోయేనాటికి వారికి 62 సంవత్సరాలు ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన సతీమణి శ్రీమతి ఉమ.

ఆయన మృతి రాష్ట్రానికి, ముఖ్యంగా మెదక్ జిల్లాకు తీరని లోటు అని తెలియజేసుకుంటున్నాను. ప్రజా జీవితంలో విలువలకు ప్రమాణంగా వారు జీవితాన్ని గడిపారు. చిత్తశుద్ధితో

పనిచేసిన నాయకులు కరణం రామచంద్రరావు గారు. నేడు ఒక మంచి నాయకుడిని మనం కోల్పోవడం జరిగింది. వారి మరణం తర్వాత మెదక్ శాసనసభా స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో వారి సతీమణిని అభ్యర్థిగా నిలబెట్టగా, ఆమె మంచి మెజారిటీతో గెలిచిన విషయం తెలియజేసుకుంటున్నాను. ఆమె మనో నిబ్బరంతో, ఆయన అడుగుజాడలలో నడుస్తూ వారి ఆశయసిద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ పరంగా కూడా రామచంద్రరావు గారి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలియజేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తమ దగ్గర సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.



'విద్యారంగంలో సంస్కరణలకు ఆద్యులు'

మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ మృతికి సంతాపం

16 జూలై, 2002

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, భవనం వెంకట్రామ్ గారు 1931, జూలై 18న గుంటూరు జిల్లా ముప్పాళ్లలో జన్మించారు. భవనం వెంకట్రామిరెడ్డి గారి తండ్రి భవనం చంద్రమౌళి రెడ్డిగారిది గుంటూరు జిల్లా, సత్తెనపల్లి తాలుకా, ముప్పాళ్ల గ్రామం. వెంకట్రామ్ గారు యునైటెడ్ లూథరిన్ చర్చి మిషన్ హైస్కూల్లో పాఠశాల విద్యనభ్యసించారు. ఆ సమయంలో కులమత సామరస్యానికి సంబంధించి ఆయన మనసులో బీజాలు పడ్డాయి. గురజాలలో ఆయన ఎస్ఎస్ఎల్సీ చేశారు. అదే సమయంలో మెట్ట ప్రాంతాల రైతుల కన్నీటి గాథలు, మానసిక వ్యథలను చూసి బాధపడి, అప్పటి నుంచి ఈ మెట్ట ప్రాంతాలకు ఏదైనా చేయాలనే తపన ఆయనలో మొదలైంది.

1946లో గుంటూరులో ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఆయన ఇంటర్మీడియట్ చదువుకున్నారు. అప్పటినుంచి ఆయన ఫ్రీడం మూవ్‌మెంట్స్‌లో పార్టిసిపేట్ చేయడం, ఈ క్రమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఏజిటేషన్స్ చేసి లాఠీ దెబ్బలు కూడా తిన్నారు. ఎన్నోసార్లు జైళ్లకు వెళ్లారు. విదేశీ వస్త్ర బహిష్కరణ కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావడం జరిగింది. బ్రిటీష్ వారు చేసే దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు కండెమ్న్ చేస్తూ, పోరాటాన్ని ఉధృతం చేశారు. 17 సంవత్సరాల

చిన్న వయసులో భవనం వెంకట్రామ్ రెడ్డి గారు అనేక సార్లు జైలుకు వెళ్లారు. 1951 నాటికి ఎంఏ, 1953లో నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. న్యాయవాదిగా పని చేస్తూనే ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో 1970 నుంచి 1978 వరకు పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా పని చేశారు. అదే సమయంలో అదే కళాశాలలో చదువుతున్నటువంటి జయప్రద గారిని కులాంతర వివాహం చేసుకోవడం జరిగింది. ఆమె తర్వాత వినుకొండ శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. భవనం వెంకట్రామ్ గారు మొదటిసారిగా 1978 మార్చిలో మర్రి చెన్నారెడ్డి గారి మంత్రివర్గంలో విద్యాశాఖా మంత్రిగా చేరడం జరిగింది. అప్పుడు ఆయన ఏ హౌస్‌లోనూ సభ్యులు కాదు. తర్వాత ఎంఎంల్‌సిగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత 1980 అక్టోబరులో టంగుటూరి అంజయ్యగారి మంత్రివర్గంలో రవాణా శాఖా మంత్రిగా చేరారు. తర్వాత ఆ మంత్రివర్గంలోనే విద్యాశాఖా మంత్రిగా ఉన్నపుడు, రెండేళ్ల ఇంటర్మీడియేట్ కోర్సుకు సంబంధించి ఇయర్లీ ఎగ్జామినేషన్స్ విధానాన్ని తీసుకొచ్చారు. ప్రవేశపెట్టడం జరిగింది. 1982లో ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి అయిన వెంటనే నాగార్జునసాగర్‌లో బుద్ధ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు.

ఏడు నెలలు ముఖ్యమంత్రిగా ఉండడం, మొట్టమొదటిసారిగా దేశంలో ఓపెన్ యూనివర్శిటీ కాన్సెప్టును తీసుకొచ్చి, ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీని ఆయన హయాంలోనే ప్రారంభించడం జరిగింది. అప్పటి నుంచి రాజకీయాలలో అనేక మార్పులు రావడం, ఆయన వి.పి. సింగ్ నేతృత్వంలో జనతాదళ్‌లో చేరి, ఆ సమయంలోనే పార్లమెంటరీ బోర్డు సభ్యులుగా కూడా పని చేశారు. 2001, మార్చి 23న లోక్ జనశక్తి పార్టీలో చేరి రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారు. ఆయన ఈ సంవత్సరం ఏప్రిల్ 6వ తారీఖున మహావీర్ హాస్పిటల్‌లో కన్నుమూశారు. ఆయనకు చనిపోయే నాటికి ఆయనకు 71 సంవత్సరాల వయసు. ఆయనతో నాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ హౌస్‌లో ఉన్న ప్రతిపక్షనాయకులకు, అదే విధంగా చాలా మందికి ఆయనతో సన్నిహిత సంబంధాలున్నాయి.. ఆయన పేద ప్రజల కోసం, గ్రామీణ ప్రజల కోసం, మెట్ట ప్రాంతాల రైతుల కోసం అనేక సేవలందించారు. అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేరు. విధిని ఎవ్వరూ తప్పించలేరు. ఆయన మృతి ఈ రాష్ట్రానికి, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి చాలా తీరని లోటని తెలియజేసుకుంటున్నాను. ఆ మహనీయుని ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.



'సామాజిక సేవకు ప్రాధాన్యం ఇచ్చిన దేశ భక్తుడు'

భారత ఉప రాష్ట్రపతి శ్రీ కృష్ణకాంత్‌గారి మృతికి సంతాపం

27 జూలై, 2002

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, విధి నిర్ణయం ఏ విధంగా ఉంటుంది అనేదానికి ఇది ఒక ఉదాహరణ. నేను మొన్న ఢిల్లీకి వెళ్లినపుడు ప్రెసిడెంట్‌గా శ్రీ అబ్దుల్ కలామ్ గారు ప్రమాణ స్వీకారం చేసినపుడు ఆయన స్పీచ్‌ని కృష్ణకాంత్ గారు హిందీలోకి ట్రాన్స్‌లేట్ చేసారు. అదే లాస్ట్ టైమ్ నేను వారిని చూడడం. ఆ తరువాత నేను అక్కడ నుంచి వెనుకకు రావడం జరిగింది. అంత తొందరలోనే ఈ వార్తను వింటామని మనం ఎవరూ ఊహించలేదు. ఇది చాలా బాధాకరం. డెస్టినీని మనం తప్పించలేమనే దానికి ఇది ఒక ఉదాహరణ శ్రీ కృష్ణకాంత్‌గారు పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్ జిల్లాలో కాట్ మహ్మద్ ఖాన్ గ్రామంలో 1927, ఫిబ్రవరి 28న జన్మించారు.

ఆయనది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం. వారి తండ్రి లాలా అచింత రామ్ గారు. ఆయన పార్లమెంట్ మెంబరుగా ఉండేవారు. కృష్ణకాంత్ గారు మంచి విద్యావేత్త. ఉర్దూలో మంచి రచయిత, మితభాషి. బెనారస్ యూనివర్శిటీ నుండి ఎమ్.ఎస్.సి. (టెక్నాలజీ) పూర్తి చేసిన తరువాత సి.ఎస్.ఐ.ఆర్.లో సైంటిస్ట్‌గా చేరారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ పాల్గొనడం జరిగింది. 1942వ సంవత్సరంలో లాహోరులో విద్యాభ్యాసం చేసేప్పుడే, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్ట్

అయ్యారు. 1966 నుండి 1977 వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. తిరిగి 1980లో లోక్‌సభ సభ్యునిగా ఎన్నికై, పార్లమెంట్ సభ్యునిగా ఉండి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములై, వివిధ కార్యక్రమాలను చేపట్టారు. విదేశీ విధానం, దేశ రక్షణ, భూ సంస్కరణలు, పత్రికా స్వాతంత్ర్యం, ఎన్నికల సంస్కరణలు తదితర అనేక విషయాలకు రూపకల్పన చేశారు.

ఆయన Chairman, Joint Parliamentary Committee on Environmentగా పనిచేసినప్పుడు, మొట్టమొదటిసారిగా Prevention of Water Pollution Bill ప్రవేశపెట్టడం జరిగింది. ఆయన Science in Parliament అనే అనే త్రైమాసిక పత్రికకు ఎడిటర్‌గా కూడా పనిచేశారు. Servents of People's Societyలో జీవితకాలం సభ్యునిగా ఉన్నారు. భారతదేశం కూడా న్యూక్లియర్ రంగంలో ప్రగతి సాధించాలని, అప్పుడే దేశ ప్రతిష్ఠ పెరగగలదని, ఇది జరిగినప్పుడే, దేశ ప్రతిపత్తిని కాపాడుకోగలమని ఆయన చెప్పడం జరిగింది. ఆయన సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో ఉండి వివిధ పదవులను అధిరోహించారు. కాంగ్రెస్ పార్టీలో ఏ.ఐ.సి.సి. మెంబర్‌గా ఉండి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. తరువాత జనతాపార్టీలో చేరారు. జనతా పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా 1997 నుండి 1998వ సంవత్సరం వరకు పనిచేశారు. జయప్రకాష్ నారాయణ్ 1976లో స్థాపించిన People's Union of Civil Liberties and Democratic Rights, సంస్థకి మొట్ట మొదటి General Secretaryగా పనిచేశారు. ఎమర్జెన్సీ కాలంలో 42వ రాజ్యాంగ సవరణకి వ్యతిరేకంగా ఒక నేషనల్ సెమినార్‌ని పెట్టి ముందుకు వెళ్లారు. జయప్రకాష్ నారాయణ గారు స్థాపించిన మరొక సంస్థ Board of Management of the Gandhian Institute of Studies, Varanasiలో ఆయన సభ్యునిగా పనిచేశారు.

ఆయన గాంధేయవాది. సోషలిస్ట్, సోషలిజాన్ని నమ్మడమే కాకుండా, ఆచరించిన వ్యక్తి అని తెలియజేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు యంగ్ టర్క్‌గా పేరొంది ముందుకు పోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు, గుప్త ధనానికి, ఎన్నికలకి గల సంబంధాలను వివరిస్తూ నాటి ఏ.ఐ.సి.సి. ప్రెసిడెంట్ శ్రీ శంకరదయాళ్ శర్మకి వీరు ఒక లేఖ వ్రాయడం జరిగింది. అనేక పర్యాయాలు, దేశం కోసం, మంచి రాజకీయాల కోసం ఆయన కృషి చేశారు. నేషనల్ ఫ్రంట్ ఏర్పడినప్పుడు అందులో ఈయన మెంబర్‌గా ఉండేవారు. తరచూ మీటింగ్స్‌కు రావడం జరిగేది. అప్పటి నుండి నాకు ఈయనతో బాగా పరిచయం ఏర్పడింది. ఎంతో సింపుల్‌గా ఉండేవారు. అందరినీ గౌరవిస్తూ ముందుకు పోయేవారు. వారు 7.2.1990 నుండి 21.8.1997 వరకు ఏపీ గవర్నర్‌గా పనిచేశారు. మన రాష్ట్రములో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో, సామాజిక కార్యక్రమాల్లో, అనేక సెమినార్లలో పాల్గొనడం జరిగింది. మన రాష్ట్ర గవర్నరుగా పనిచేస్తూనే, భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనారు.

ఆవిధంగా మన రాష్ట్రానికి ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన ఎప్పుడు మాట్లాడినా ఆంధ్ర ప్రదేశ్ అంటే ప్రత్యేక అభిమానం చూపించే వారని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, ఆంధ్ర రాష్ట్రమన్నా, ఇక్కడి ప్రజలన్నా ఎంతో అభిమానముతో ఉండేవారు. ఆయన

ఉపరాష్ట్రపతి అయినా కూడా హైదరాబాద్ రావడమే ఉన్న శ్రీశైలం, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లి, ఒకటి రెండు రోజులు ఉండేవారు. ఆ విధంగా మన రాష్ట్రంతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొన్నారు. ఆయన గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవ చేశారు. ఆయన రాజకీయ జీవితాన్ని ఒకసారి ఎనలైజ్ చేస్తే, చాలా సింపుల్‌గా ఉండడం, వివాదాలకు స్కోప్ ఇవ్వకుండా ముందుకు వెళ్లారని తెలియజేస్తున్నాను. ఇటువంటి వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రావటం, ఆసుపత్రికి తరలించే లోపే చనిపోయినట్లు వార్తలు రావడం జరిగింది. ఇది చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను. ఆయన భోజన అలవాట్లు చాలా సింపుల్‌గా ఉండేవి. ఆయన వెజిటేరియన్. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. ఆయన శ్రీమతి సుమన్ కృష్ణకాంత్ గారు రెడ్ క్రాస్ సొసైటీలో యాక్టివ్‌గా ఉండడం, మహిళా దక్షత సమితిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెంటి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు హైదరాబాద్‌లో, ఢిల్లీలో చేశారు. లాతూర్‌లో భూకంపం వచ్చినప్పుడు అక్కడ ఉన్న బాధితుల పునరావాసానికి అనేక సేవలు చేశారు. కృష్ణకాంత్ గారి మరణం మన రాష్ట్రానికి ఎంతో నష్టం. దేశానికీ తీరని లోటు అని తెలియజేస్తున్నాను. ఆయన మరణానికి నా తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుతున్నాను.

1995-2003లో

శ్రీ చంద్రబాబు నాయుడి సారధ్యంలో రాష్ట్రంలో కీలక రంగాలలో జరిగిన అభివృద్ధి

1995-2003 మధ్య సుమారు 9 సంవత్సరాల పరిపాలనలో చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించారు. రాష్ట్రంలో విలువలతో కూడిన ఒక నూతన రాజకీయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి అభివృద్ధిని సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ, మానవీయ కోణంతో సంస్కరణలు చేపట్టి ప్రజల భాగస్వామ్యంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సాధనంగా రాష్ట్రంలో ప్రజల పేదరికాన్ని సంపూర్ణంగా తొలగించే దిశగా పయనించారు. చంద్రబాబు పరిపాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయి. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, సామాజిక న్యాయం వికేంద్రీకరణలతో అభివృద్ధి వేగవంతం అయింది. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి క్లుప్తంగా..

వ్యవసాయ రంగంలో ప్రగతి

- 1995-2003 మధ్య కాలంలో సంవత్సరాలుగా వ్యవసాయరంగానికి రూ.19,482 కోట్ల మేర విద్యుత్ సబ్సిడీ
- 23 లక్షల వ్యవసాయ పంపుసెట్లు
- 1998-2003 మధ్యకాలంలో రూ.4,369 కోట్లు పెట్టుబడి
- విద్యుత్ యూనిట్‌కు 20 పైసలు మాత్రమే వసూలు; యూనిట్‌కు 161 పైసలు మేర సబ్సిడీ
- వ్యవసాయరంగంలో
  - 2 లక్షల రైతుమిత్ర గ్రూపులు ఏర్పాటు
  - పంటల భీమా పథకం అమలు
  - పంట నష్టానికి పరిహారం - సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు పంపిణీ
  - మార్కెటింగ్ సౌకర్యాలు
  - మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ (100 కోట్లు)
  - వ్యవసాయ విస్తరణాధికారులు (7,879 మంది, 850 మంది వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల నియామకం)
  - 901 మండలాల్లో డ్రిప్ ఇరిగేషన్ (రూ.1157 కోట్లతో)
  - వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యం, అన్ని పురపాలక సంఘాలలో రైతుబజార్ల స్థాపన
- రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి
  - 1995-96లో 116.67 లక్షల టన్నులు
  - 2000-01లో అవి 160.26 లక్షల టన్నులు

- దేశంలో మొదటిసారిగా డ్రిప్ ఇరిగేషన్ అమలు
- డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ పరికరాలపై 90% సబ్సిడీ

నీటిపారుదల– సాధించిన ప్రగతి

- 9 సంవత్సరాలలో రూ.10,286 కోట్లు పెట్టుబడి
- 12.37 లక్షల ఎకరాలకు నూతనంగా నీటి వసతి
- రూ.1,000 కోట్లతో 17.59 లక్షల ఎకరాల స్థిరీకరణ

విద్యుత్ రంగంలో వెలుగులు

- నాణ్యమైన విద్యుత్‌కు అంకురార్పణ
- స్వతంత్రంగా వ్యవహరించే రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు, ట్రాన్స్‌కో నష్టాలు తగ్గుదల
- వినియోగదారులకు 19 లక్షల కనెక్షన్‌ల క్రమబద్ధీకరణ, 66.90 లక్షల కొత్త కనెక్షన్‌లతో మొత్తం 1.5 కోట్ల వినియోగదారులతో రికార్డు
- 1993-94లో 5,626 మెగావాట్లు (వ్యవస్థాపక శక్తి), 2003-04లో 10,635 మెగావాట్లు (5000 మెగావాట్లకు పైగా)
- 1995-96లో 30,918 మిలియన్ యూనిట్‌ల విద్యుత్ పంపిణీ
- 2002-03 నాటికి 43,700 మిలియన్ యూనిట్లు
- డిస్ట్రిబ్యూషన్‌కు 10 వేల కోట్లు ఖర్చు
- తలసరి విద్యుత్ వినియోగం 364 యూనిట్ల నుంచి 520 యూనిట్లు
- 1999-2000లో 36.9 శాతం టి అండ్ డి నష్టాలు
- 2004 జనవరి నాటికి 19.5 శాతం తగ్గుదల
- 7.52 లక్షల కొత్త పంపుసెట్‌లకు కనెక్షన్
- దీనివల్ల రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్ ఉన్న పంప్‌సెట్ల సంఖ్య 23 లక్షలు
- వ్యవసాయ రంగానికి 37.04% విద్యుత్ అందజేత
- రికార్డు స్థాయిలో సబ్‌స్టేషన్ల ఏర్పాటు
- క్రిసిల్/ఇక్రాల రేటింగ్ ద్వారా దేశంలోనే అత్యుత్తమ ఎలక్ట్రిసిటీ బోర్డుగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు
- థర్మల్ పవర్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం, విజయవాడ థర్మల్ ప్రాజెక్టుకు 9సార్లు, రాయలసీమ థర్మల్ ప్రాజెక్టుకు 5సార్లు, కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టుకు 4సార్లు జాతీయ స్థాయిలో బంగారు పథకాలు

పారిశ్రామిక ప్రగతి

- పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రోత్సాహకాలు అందించి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో 3వ స్థానంలో నిలిపారు
- 2.50 లక్షల చిన్నతరహా పరిశ్రమల స్థాపన
- ఎస్‌ఈజెడ్ విధానం ప్రారంభం
- హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో అప్పెరల్ పార్క్, ఇన్సురెన్స్ జోన్ ఏర్పాటు

మానవ వనరుల అభివృద్ధి

విద్య

- పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ, బీసీల హాస్టళ్ళ ఏర్పాటు
- 1994-95లో పాఠశాల విద్య బడ్జెట్ రూ.1,500 కోట్లు. 2002-03కి రూ.3,800 కోట్లకు పెంపుదల
- 1991లో అక్షరాస్యత 44.1%; 2003లో అక్షరాస్యత 73%
- 45 వేల స్కూలు భవనాల నిర్మాణం
- 1.76 లక్షల మంది టీచర్ల నియామకం, లక్షమంది విద్యా వాలంటీర్లు
- విద్యా కమిటీల ఏర్పాటు
- సౌకర్యం కింద బాలికలకు 3 లక్షల సైకిళ్ల పంపిణీ
- 1995-2003 మధ్య కాలంలో జూనియర్ కాలేజీల సంఖ్య 1,576 నుంచి 3,218కి, డిగ్రీ కాలేజీలు 794 నుంచి 1,295కు, బి.ఇడి, కాలేజీలు 48 నుంచి 275కు, ఎం.బి.ఎ. కాలేజీలు 61 నుంచి 206కు, ఎంసిఎ కాలేజీలు 99 నుంచి 276కు, ఇంజనీరింగ్ కాలేజీలు 37 నుంచి 265కు, బీ-ఫార్మసీ కాలేజీలు 11 నుంచి 31కి, వైద్య కళాశాలలు 10 నుండి 27కు, దంత కళాశాలలు 2 నుండి 16కు పెరుగుదల.
- వేసవిలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు

ఆరోగ్యం

- వైద్యవిధాన పరిషత్ స్థాపన
- హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా గాంధీ హాస్పిటల్ నిర్మాణం
- జనాభా పెరుగుదల రేటు 24.3% (1991) నుండి 13.9% (2001)కు తగ్గింపు
- 9 సంవత్సరాలలో 186 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు
- 630 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్వంత భవనాలు
- 127 ముప్పై పడకల ఆసుపత్రులు భవనాల నిర్మాణం

- 4,713 డాక్టర్ల నియామకం
- 16,941 మంది నర్సులు, పారా మెడికల్ సిబ్బంది నియామకం
- ప్రతి మండలానికి ఆరోగ్య కేంద్రం ఏర్పాటు - 844 ఆరోగ్య కేంద్రాలకు సొంత భవనాలు
- 24 గంటల వైద్య సేవలు అందుబాటులోకి

రోడ్లు

- 9 సంవత్సరాలలో గ్రామీణ రోడ్ల మెరుగుదలకు రూ.6,640 కోట్లు వ్యయం
- రాష్ట్రంలో రోడ్ల పొడవు 45,454 కి.మీ. నుంచి 65,163 కి.మీ. పొడిగింపు
- ఎపిఆర్‌డిసి కింద 1,240 కి.మీ. మేర "హై ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్ల" అభివృద్ధి
- 3,482 కి.మీ. గ్రామీణ రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి. నాబార్డ్ సహాయంతో 153 బ్రిడ్జిల నిర్మాణం
- ఏపి స్టేట్ హైవేస్ ప్రాజెక్ట్ కింద 3,132 కి.మీ. కోర్ నెట్‌వర్క్ అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజెక్టు కింద 1,288 కి.మీ. అభివృద్ధి
- కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన 'స్వర్ణచతుర్భుజి' ప్రాజెక్టు క్రింద 4, 6 లైన్ల జాతీయ రహదారులకు రాష్ట్రంలో శ్రీకారం

త్రాగునీరు

- ప్రతి గ్రామానికి రక్షిత మంచి నీటి పథకాలు
- 9 సంవత్సరాల్లో రూ.3,167 కోట్లు
- హైదరాబాద్ జంట నగరాలకు కృష్ణా, గోదావరి నదీ జలాలు

రవాణా

- హైదరాబాద్‌లో ఎంఎంటిఎస్‌కు మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం అంకురార్పణ
- హైదరాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు శ్రీకారం
- హైదరాబాద్ నుండి సింగపూర్, కౌలాలంపూర్, బ్యాంకాక్, దుబాయ్, షార్జా, కువైట్, జెడ్డా, రియాద్, దోహాలకు అంతర్జాతీయ సర్వీసులు, నేరుగా విమానాలు

క్రీడలు

- బడ్జెట్ పెంపుదల రూ.300 కోట్లతో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, అందులో హైదరాబాదులో 7 కొత్త స్టేడియాలు.
- విజయవంతంగా జాతీయ క్రీడలు నిర్వహణ, ఆఫ్రో-ఏషియన్ క్రీడలు నిర్వహణ
- అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్, క్రికెట్, బ్యాడ్మింటన్, చెస్, వాలీబాల్ క్రీడాకారులను అందించే స్థాయికి ఎదిగిన రాష్ట్రం. క్రీడాకారులకు ప్రోత్సాహం.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

- సత్వర అభివృద్ధికి ఐటి వినియోగం
- హైటెక్ సిటీ నిర్మాణం
- అంతర్జాతీయ ఐటి కంపెనీలు హైదరాబాద్ నుంచే కార్యకలాపాలు
- లక్షలాది మందికి ఐటి ఉద్యోగాలు
- ఐటి ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జన
- దేశంలో ఐటి కంపెనీలకు హైదరాబాద్ ప్రధాన గమ్యస్థానం.
- రాష్ట్రవ్యాప్తంగా 'ఇ-సేవా' సౌకర్యాలు, గ్రామీణ సర్వీసు డెలివరీ పాయింట్ల ఏర్పాటు.

విజన్ 2020 డాక్యుమెంట్

- నిర్దిష్ట లక్ష్యాల సాధన కోసం దేశంలోనే మొదటిసారిగా ఓ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ విజన్ 2020 డాక్యుమెంట్ రూపకల్పన

ఉద్యోగాల - ఉపాధికల్పన

- 1995-2003 మధ్య చంద్రబాబు పాలనలో 3,30,000 పోస్టుల భర్తీ
- 1998-2003 మధ్యకాలంలో పారిశ్రామిక రంగంలో 18,52,531 ఉద్యోగాలు
- ఐ.టి. రంగంలో 2 లక్షల ఉద్యోగాలు
- టూరిజం, సేవా రంగాల ద్వారా పరోక్షంగా 2.85 లక్షలు ఉద్యోగాలు
- ఆర్టీసీలో 36,880 ఉద్యోగాలు
- ఎ.పి.ట్రాన్స్‌కోలో 1,370 ఉద్యోగాలు
- సింగరేణి కాలరీస్‌లో 1,511 ఉద్యోగాలు
- విద్యాసంస్థల పెరుగుదల ద్వారా 4,12,305 మందికి ఉపాధికల్పన
- స్వయం ఉపాధికి అత్యధిక ప్రాధాన్యం- సియంఇవై పటిష్టంగా అమలు
- 38,615 సియంఇవై గ్రూపులు - 3.5 లక్షల మంది సభ్యులు
- సియంఇవై గ్రూపులపై 400.98 కోట్లు వ్యయం
- ఏడాదికి కోటి రూపాయలకు పైగా టర్నోవర్ సాధించే స్థాయికి సియంఇవై గ్రూపులు
- మహిళలకు స్వయం ఉపాధి కింద 78 లక్షల మంది సభ్యులతో 5.49 లక్షల డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు
- నగరాల మహిళలకు డామ్‌వా పథకం
- తెలుగుదేశం ప్రభుత్వం 1995-2003 మధ్య కాలంలో 1,60,000లకు పైగా టీచర నియామకం
- పనికి ఆహార పథకం కింద 55 లక్షల టన్నుల బియ్యంతో లక్షలాది మందికి ఉపాధి పనులు

- జన్మభూమి, నీరు-మీరు, రోడ్ల విస్తరణ తదితర కార్యక్రమాల కింద విస్తృతంగా ఉపాధి పనులు
  - రాష్ట్రంలో సక్రమంగా డి.ఎ.
  - అది కూడా కేంద్ర ప్రభుత్వంతో సమానంగా
  - డి.ఎ.లో పెరుగుదలను వేతన సంఘం పరిధిలోకి
  - 5వ వేతన సంఘం సిఫార్సులను యథాతథంగా అమలు
  - వేతన పునర్వ్యవస్థీకరణ సంఘం ఏర్పాటు
  - రాష్ట్ర ఉద్యోగులకు వైద్య సదుపాయాలను హైదరాబాద్‌కే కాక మిగతా చోట్లకు పెంపుదల
- ప్రభుత్వోద్యోగులకు క్వార్టర్లు, ఇళ్ల స్థలాలు కేటాయింపు
  - రిజిస్ట్రేషన్‌లో మినహాయింపు

ఇండ్లు, ఇండ్ల పట్టాలు

- ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో 1995-2003 మధ్య పేదలకు 20 లక్షల ఇండ్ల పట్టాల పంపిణీ
- బలహీన వర్గాలకు 9 సంవత్సరాలలో 26.4 లక్షల ఇండ్ల నిర్మాణం
- బలహీన వర్గాల గృహ నిర్మాణంలో వరుసగా ఏడు 7 రాష్ట్రానికి హడ్కో అవార్డులు

దీపం పథకం

- దేశంలోనే తొలిసారి మహిళలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ - 5 ఏళ్ల 20 లక్షల గ్యాస్ సిలిండర్ల పంపిణీతో రికార్డు

ఆదరణ పథకం

- కుల, వృత్తి దారులకు ఆదరణ ద్వారా అధునిక పనిముట్లు అందజేత
- బీసీలకు 34% రిజర్వేషన్లు

ఎస్సీ ఎస్టీ కమిషన్

- మొట్టమొదటిసారిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు

హజ్‌హౌస్

- దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్‌లో 1999లో హజ్‌హౌస్ నిర్మాణం
- 13 జిల్లాల్లో ఉర్దూ 2వ అధికార భాషగా అమలు
- మైనార్టీలకు దుకాన్ మకాన్, రోషిణీ, షాదీఖానాల పథకాల అమలు
- దేశంలో మొదటిసారిగా వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు
- మౌలానా అబుల్ కలాం ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు

వికలాంగులకు ప్రత్యేక శాఖ

- దేశంలోనే మొట్టమొదటిసారిగా వికలాంగులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు
- నిజాం నగలను రప్పించి సాలాజంగ్ మ్యూజియంలో ప్రదర్శన
- 34 ఎకరాలలో ఎన్టీఆర్ ఘాట్ ఏర్పాటు
- శాటిలైట్ టౌన్‌షిప్‌లకు అంకురార్పణ
- జీనోమ్ వ్యాలీ ఏర్పాటు
- ప్రతిష్టాత్మకంగా 'శిల్పారామం' ఏర్పాటు
- వనసంరక్షణ సమితులు ఏర్పాటు
- మత సామరస్యం కోసం శాంతి సంఘాలు ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌ల ఆధునీకరణ
- జైళ్ల ఆధునీకరణ, అండర్ ట్రయిల్స్ కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ

జాతీయ స్థాయిలో తెలుగుదేశం ప్రభుత్వం సాధించిన కొన్ని ప్రధాన విజయాలు

1. జనాభా నియంత్రణ (1.3%)
2. అక్షరాస్యత - దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానం (74%)
3. ఐ.టి. ఆధారిత సేవలలో మొదటి స్థానం (323%)
4. గృహ నిర్మాణంలో మొదటి స్థానం (26.4 లక్షలు)
5. మహిళా సాధికారతలో మొదటి స్థానం (4.52 లక్షల గ్రూపులు)
6. అడవుల పెంపకంలో మొదటి స్థానం (1,347 చదరపు కిలోమీటర్లు)
7. ఎలక్ట్రానిక్ పాలిత రాష్ట్రంగా అవార్డు
8. జాతీయ క్రీడలలో మొదటి స్థానం (234 పతకాలు)
9. మానవీయ కోణంతో సంస్కరణల అమలులో మొదటి స్థానం
10. 1995-2003 మధ్య వేగంగా పురోగమిస్తున్న రాష్ట్రాలలో మొదటి స్థానం.



ప్రముఖుల ప్రశంసలు

అరుదైన నాయకుడు

ఆంధ్రప్రదేశ్‌కు ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్న చంద్రబాబునాయుడు ఓ అరుదైన నాయకుడు.

– బిల్ క్లింటన్, *అమెరికా అధ్యక్షుడు, 2000 సం॥లో*

ఆదర్శనేత

అక్షరాస్యత, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థికస్వావలంబన, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, విశేషించి – మహిళల, వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధి వంటి పలు కీలకాంశాలలో ఆచరణ సాధ్యమైన ప్రణాళికలను రూపొందించిన ఆధునిక రూపశిల్పి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మిస్టర్ నారా చంద్రబాబునాయుడు. ప్రణాళికలను కాగితాలకే పరిమితం చెయ్యకుండా, అవి వాస్తవరూపం దాల్చేందుకు, సదరు ప్రణాళికలను ఎప్పటికప్పుడు వాస్తవిక దృష్టితో సమీక్షిస్తూ, చిత్తశుద్ధితో పర్యవేక్షిస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి తపన పడుతున్న చంద్రబాబునాయుడు ఒక ఆదర్శ నేత.

– జేమ్స్ ఉల్ఫెన్‌సన్, *వరల్డ్‌బ్యాంక్ ప్రెసిడెంట్*

నిత్య శ్రామికుడు

తూర్పు ఆసియా దేశాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిన సింగపూర్, మలేషియా వంటి కొన్ని దేశాల విజయ గాధలను స్ఫూర్తిగా తీసుకుని, సమాచార రంగంలో చోటుచేసుకున్న విప్లవాత్మకమైన సాంకేతిక ప్రగతిని, ప్రభుత్వ పాలనా యంత్రాంగానికి అనుసంధానించి 8 కోట్ల జనాభా కలిగిన వ్యవసాయక ప్రధాన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా రూపొందించేందుకు అనుదినం శ్రమిస్తున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ప్రపంచం యావత్తూ నిశితంగా, నిశ్శబ్దంగా గమనిస్తోంది.

– **హెరాల్డ్ ట్రిబ్యూన్,** *అంతర్జాతీయ ఆంగ్ల దినపత్రిక*

నవయుగ వైతాళికుడు

భారతదేశంలో 'అత్యుత్తమ కార్యనిర్వహణాధికారి' (సిఇఓ)గా ఎంపికైన మొట్టమొదటి రాజకీయ నాయకుడు చంద్రబాబునాయుడే! క్రియారహితంగా, ఒకవిధమైన స్తబ్ధత ఆవరించి ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి సవ్యమైన దిశను నిర్దేశించి నవ్యత, నాణ్యతలతో కూడిన నడకలను నేర్పిన నవయుగ వైతాళికుడాయన.

– **టైమ్స్ ఆఫ్ ఇండియా,** *జాతీయ ఆంగ్ల దినపత్రిక*

ఆంధ్రప్రదేశ్ ఆమోదనీయం

చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి చెందుతోంది. కనుకనే ఆ రాష్ట్రాన్ని మా లిస్టులో ప్రథమ స్థానంలో చేర్చమని మా వాళ్లకు చెప్పాను.

– **బిల్‌గేట్స్,** *మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు*

నిరంతర శ్రామికుడు

ఈరోజు జరగాల్సిన పని నిన్నే అయిపోవాలంటారు చంద్రబాబునాయుడు. ఆయన ఓ నిరంతర శ్రామికుడు. రాజకీయ రంగంలో అరుదైన లక్షణాలు కలిగిన వ్యక్తి.

– **శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి**



శ్రీ నారా చంద్రబాబునాయుడి గారితో టి.డి. జనార్థన్



శ్రీ నారా చంద్రబాబునాయుడి గారితో విక్రమ్ పూల